శ్రీభగవద్గీతాశాంకరభాష్యతత్త్వబోధిని.

ద్వితీయ కుసుమమ్

"శాస్త్రరత్నాకర" బ్ర॥ వే॥ దెందుకూరి నృసింహశాస్త్రిణాం

ప్రియశిష్యేణ,

బ్ర॥ వే॥ బులుసు వేఙ్కటశాస్త్రిణాం

తనూభవేన,

శ్రీ శేషమాంబాగర్భశుక్తిముక్తాఫలాయమానేన
"తర్కరత్న, న్యాయవేదాన్తవిద్యాపారీణ, దర్శనాలంకార"
గౌతమసగోత్రోద్భవేన,

బులుసు అప్పన్నశాస్త్రిణా

ప్రణీతా సతీ,

ఆస్తికవదాన్యానాం ద్రవ్యసహాయేన,
తత్పుత్రాభ్యాం న్యాయశాస్త్ర కోవిదాభ్యాం,
శ్రీవేఙ్కటశాస్త్రి, మిత్రసత్యనారాయణాభ్యాం
భట్నవిల్లి గ్రామసంస్థాపితే స్వీయ శ్రీశారదాముద్రణాలయే
ముద్రాపితాసతీ విజయతేతరామ్॥

పునర్ముద్రణమ్

గ్రంథప్రాప్తిస్థానమ్ :

శ్రీ శారదా గ్రంథమాలిక

భట్నవిల్లి – 533 222

అమలాపురం తా॥ (తూ॥ గో॥ జిల్లా.)

[మూల్యం : 18–00

సర్వస్వామ్య సంకలితమ్]

—: అంకితము :—

శ్రీకామేశ్వరికి, శ్రీచంద్రమౌళీశ్వరునకు.

శ్రీభగవద్గీతా చతుర్థ, పంచమ, షష్ఠాధ్యాయము శ్లోకములు

అకారాదిసూచిక.

వదాన్యశేఖరులు.

(1) "విద్వత్కల్పతరు" బ్రి॥ వే॥ కె. ఎల్. నారాయణగారు, కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరు.

(2) బ్రి॥ వే॥ జంధ్యాల నారాయణమూర్తిగారు, నారాయణ రేడియోస్టోర్సు, బెజవాడ 2.

(3) బ్రి॥ వే॥ లక్కావఝుల వెంకటేశ్వర్లుగారు, వెంకటేశ్వరాయుర్వేదఫార్మసీ, గాంధీనగర్ బెజవాడ 2.

(4) బ్రి॥ వే॥ కొండూరి అచ్యుతరామయ్యగారు, రాజమండ్రి.

(5) కీ॥ శే. కడిమిశెట్టి చినవీరాస్వామిగారు, అనకాపల్లి వీరిజ్ఞాపకార్థము శ్రీ కడిమిశెట్టి చినవీరాస్వామినాయుడు అనకాపల్లి.

(6) శ్రీ కడిమిశెట్టి యర్రింశెట్టిగారి కుమారులు వెంకటసూర్యనారాయణగారు అనకాపల్లి.

(7) కీ॥ శే. ఉప్పల చినవెంకటరమణయ్యగారు, వీరి జ్ఞాపకార్థము శ్రీ ఉప్పల చినవెంకటరమణయ్యనన్నువారు, అనకాపల్లి

(8) కీ॥ శే॥ మొగలపల్లి వెంకటరాజుగారు, వీరి జ్ఞాపకార్థము శ్రీ మొగలపల్లి సుబ్బారావు అండ్ బ్రదర్సు, అనకాపల్లి.

కృతజ్ఞతాశీర్వాదము

నే నొకానొకసమయమున బ్రః వేః కొంపెల్ల లక్ష్మీనారాయణగారిచే నొనరింపబడిన శ్రీ భాగవత సప్తాహమహోత్సవమునకు ఆహ్వానింపబడి, వారిచే నొనరింపబడిన శ్రీభాగవత సప్తాహమున కాధ్యక్ష్యమును వహించి, నడుపుచుండ పురప్రముఖులతో నాకు పరిచయము కల్గి నే నీభగవద్గీతాశాంకరభాష్యతత్త్వబోధినీ ద్వితీయ సంపుటము పునర్ముద్రణము చేయవలె నని మనవిచేయగా తన్ముద్రణమునకు సరిపడు 60 రీములు కాగితమునకు సంపూర్ణమగు ద్రవ్య సహాయము నొనరించిన నామిత్రులగు (1) కడిమిశెట్టి వీరాస్వామియనువారు, (2) యర్రంశెట్టి వెంకటసూర్యనారాయణగారు, (3) శ్రీ ఉప్పల పెదవెంకటరమణయ్యయనువారు, (4) శ్రీ మొగలపల్లి సుబ్బారావు అండ్ సన్స్‌వార్లకు (అనకాపల్లి)

శ్లో॥ 'చత్వారః ప్రథయంతు విద్రుమలతారక్తాంగుళిశ్రేణయ
శ్శ్రీయ శ్శోణసరోజకోరకరుచ స్తే శార్ఙ్గిణః పాణయః।
ఫాలే వ్యబ్జభువో లిఖంతి యుగప ద్యే పుణ్యవర్ణావళిః
కస్తూరీమకరీః పయోధరయుగే గండద్వయే చ శ్రియః॥'

బ్రహ్మదేవుని నాల్గుమోములం దొక్కసారిగ నాయుర్దాయపంక్తులను, లక్ష్మీదేవి యొక్క గండద్వయ, కుచద్వయములం దొక్కసారిగ కస్తూరీమకరికాపత్రములను నేవి లిఖించుచుండెనో యట్టి పగడపుతీగలవలె నెర్రనైన వ్రేళ్ళపంక్తులు కల శార్ఙ్గియగు శ్రీమహావిష్ణువుయొక్క నాలుగుబాహువులు ధర్మార్థకామమోక్షము లనెడి పురుషార్థచతుష్టయమును, నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధిని ప్రసాదించుగాక! యని శ్రీమత్కృష్ణావతారభూత పార్థసారథిని ప్రార్థించుచున్నాను.

ఇట్లు
గ్రంథరచయిత:
"దర్శనాలంకార, న్యాయవేదాంతవిద్యాపారీణ"
బులుసు అప్పన్న శాస్త్రి

శ్రీమహాగణాధిపతయే నమః ।

శుభమస్తు.

శ్రీభగవద్గీతా
శాంకరభాష్యతత్త్వబోధిని

చతుర్థోఽధ్యాయః
(జ్ఞానకర్మసంన్యాసయోగః)

శ్రీభగవానువాచ:—

గీ॥ ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా న్నహ మవ్యయమ్ ।
వివస్వా న్మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽబ్రవీత్ ॥ ॥౧॥

పదవిభాగము:— శ్రీభగవాన్-ఉవాచ:- ఇమం- వివస్వతే- యోగం- ప్రోక్తవాన్- అహం- అవ్యయమ్- వివస్వాన్- మనవే- ప్రాహ- మనుః- ఇక్ష్వాకవే- అబ్రవీత్ ॥ ॥౧॥

ప్రతిపదార్థము:— శ్రీభగవాన్ = షడ్గుణైశ్వర్యసంపన్నుడగు శ్రీకృష్ణపరమాత్మ; ఉవాచ = చెప్పుచుండెను: అహం = నేను; అవ్యయం = (నాశరహితమగు మోక్షరూపఫలముకలదగుటచే) నాశరహితమైనట్టి; ఇమం = పూర్వమునందుగల యధ్యాయద్వయముచే చెప్పబడిన; యోగం = యోగమును; వివస్వతే = సూర్యునికొరకు; ప్రోక్తవాన్ = బోధించితిని; వివస్వాన్ = సూర్యుడు; మనవే = మనువుకొరకు; ప్రాహ = చెప్పెను; మనుః = మనువు; ఇక్ష్వాకవే = (పుత్రుడగు)ఇక్ష్వాకువుకొరకు; అబ్రవీత్ = చెప్పను.

శాంకరభాష్యమ్:—

యోఽయం యోగోఽధ్యాయద్వయే నోక్తో జ్ఞాననిష్ఠాలక్షణ స్సంన్యాసః కర్మయోగోపాయో యస్మి న్వేదార్థః పరిసమాప్తః ప్రవృత్తిలక్షణో నివృత్తిలక్షణశ్చ, గీతాసు చ సర్వా స్వయమేవ యోగో వివక్షితో భగవతాఽతః పరిసమాప్తం వేదార్థం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ప్రవృత్తిచే దెలిసికొనదగిన కర్మయోగము, నివృత్తిచే దెలిసికొనదగిన జ్ఞానయోగమనెడి వేదార్థ మేకర్మయోగద్వయమునందు పరిసమాప్తమో, కర్మయోగ ముపాయముగాగల యట్టి జ్ఞాననిష్ఠారూప మగు సంన్యాస మనెడి యోగము ప్రథమద్వితీయాధ్యాయములచే

♦ ౪ వ అధ్యాయము ౧ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ఇంతకుపూర్వము జ్ఞానయోగము పేయముగను, (సాధ్యముగను) కర్మయోగ ముపాయముగను, ప్రతిపాదితములైనవి. అట్లైనను "ఏకం సాంఖ్యం చ యోగం చ" అను గీతోక్తరీతిని సాధ్యసాధనములకు ఫలైక్యముచే నుపచారతః ఐక్యమును జెప్పి, సాధనభూతమగు కర్మయోగమును, సాధ్యభూతజ్ఞానయోగమును, యనేకగుణవిధానమునకై వంశకథనరూపమున శ్రీకృష్ణపరమాత్మ

శాంకరభాష్యమ్:—

మన్వాన స్తం వంశకథనేన స్తౌతి శ్రీభగవాన్ — ఇమ మధ్యాయద్వయే నోక్తం యోగం వివస్వత ఆదిత్యాయ సర్గాదౌ ప్రోక్తవా నహం జగత్పరిపాలయితౄణాం క్షత్రియాణాం బలాధానాయ। తేన యోగబలేన యుక్తాః సమర్థా భవన్తి బ్రహ్మ పరిరక్షితుమ్। బ్రహ్మక్షత్రే పరిపాలితే జగ త్పరిపాలయితు మలం। అవ్యయ మవ్యయఫలత్వాత్। నహ్యస్య సమ్యగ్దర్శననిష్ఠాలక్షణస్య మోక్షాఖ్యం ఫలం వ్యేతి। సచ వివస్వా న్మనవే ప్రాహ; మను రిక్ష్వాకవే స్వపుత్రా యాదిరాజా యాబ్రవీత్ ॥ ॥౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జెప్పబడెను. గీతలయందంతట నీజ్ఞానయోగమే శ్రీకృష్ణపరమాత్మచే వివక్షితము (ప్రతిపాదితము.) కాన వేదార్థమును పరిసమాప్తముగ శ్రీకృష్ణపరమాత్మ తలచి యీయోగము కృత్రిమమనెడి శంకను తొలగించుటకు సంప్రదాయోపదేశ (గురుశిష్యపరంపరోపన్యాస) మనెడి వంశకథనముచే నీయోగమును శ్రీకృష్ణపరమాత్మ స్తుతించుచుండెను.

అర్జునునిగూర్చి శ్రీకృష్ణపరమాత్మ ఇట్లు పలికెను ఓయర్జునా! కర్మయోగమనెడి యుపాయముచే బొందదగిన, ప్రథమద్వితీయాధ్యాయములచే బోధింపబడిన యీ జ్ఞానయోగమును సృష్ట్యాదియందు నేను (స్వయముగ) సూర్యునికొరకు బోధించితిని. (ఈచెప్పుటవలన స్వయముగ కృతార్థులు కానివారు తమ ప్రయోజనమునందు వ్యగ్రులైయుండి పరుల కుపదేశింపజాలరు. అట్లుకాక శ్రీకృష్ణభగవానులు పరుల కుపదేశించుటచే దాను కృతార్థుడని, తన కేవిధమగు ప్రయోజనము లేదని స్పష్టమగుచున్నది.) తనకు ప్రయోజనము లేనిచో సూర్యున కుపదేశించు టెందులకు? అనిన ఈయోగము నాశరహితమగు వేదమూలక మగుటచే నవ్యయ

యీ యధ్యాయాదియందు స్తుతించుచున్నాడు— "ఇమం...అబ్రవీత్ "ద్వితీయాధ్యాయ తృతీయాధ్యాయములచే జెప్పబడినదియు, కర్మనిష్ఠారూపోపాయలభ్యమగు జ్ఞాననిష్ఠారూపయోగమును—సర్వజగత్పరిపాలకుడనగు నేను సృష్ట్యాదియందు క్షత్రియులకు బలమునుచేకూర్చి తదధీనముగ సర్వజగత్తును పాలింపనెంచి సమస్తక్షత్రియవంశమునకు మూలపురుషుడగు సూర్యునకు సర్వసందేహనివృత్తిపూర్వకముగ జెప్పియుంటిని. "ఉపదిష్టమగు జ్ఞానయోగముచే బలమెట్లుచేకూరు" ననుశంకను 'అవ్యయం' అను విశేషణవిన్యాసముచే తొలగించుచుండెను— "న వ్యేతీత్యవ్యయం" (నశించకుండునది యవ్యయ మనబడును) అనగా నీజ్ఞానయోగ మవ్యయ (నాశ) రహితమగు వేదము మూలముగా కలదగుటచేతను, నాశరహితమగు మోక్షము ఫలముగా కలదగుటచేతను, స్వీయమగు మోక్షఫలమునుండి వ్యభిచరించనిది (జ్ఞానముకలిగినపుడు నియమముగ మోక్షము సంభవించునను యథార్థజ్ఞానములో కారణరూపముగ విషయమగునది) కాన నవ్యయమనబడును. కాన ఫలావశ్యంభావనియమము కల జ్ఞానయోగముచే బలమును చేకూర్చుట శక్యమే యగు నని భావము) ఆ నా శిష్యుడగు సూర్యుడు— తన పుత్రుడగు వైవస్వతమనువు కుపదేశించెను. ఆమనువు— తన పుత్రుడును, రాజులలో బ్రథముడునగు నిక్ష్వాకున కుపదేశించెను, (ప్రతిమన్వంతరకాలమందును యీభగవదుపదేశము స్వాయంభువమన్వాది సాధారణమే యైనను ప్రస్తుత వైవస్వతమన్వంతరాభిప్రాయముతోడనే సూర్యుని మొదలుకొని గురుశిష్యసంప్రదాయము పరిగణింపబడెను.)

శంకరానందీయము:— ద్వితీయతృతీయాధ్యాయములందు కర్మయోగమే యుపాయముగా గల జ్ఞానయోగమే "ఏషా బ్రాహ్మీ స్థితిః" అనియు, "సంస్తభ్యాత్మాన మాత్మనా" అను మొదలగు వచనములచే మోక్షైకసాధనమని ప్రతిపాదించి, ప్రస్తుతము ఆజ్ఞానయోగము "ఏష పంథా ఏత త్కర్మ। ఏత ద్బ్రహ్మ" అను

శాంకరభాష్యతత్త్వబోధిని:—
మనబడును. అట్టి జ్ఞానయోగబలము కలవారై క్షత్రియులు బ్రాహ్మణత్వమును రక్షించుటకు సమర్థు లగుదురుగాన జగమును రక్షించుక్షత్రియులకు బలము ప్రాప్తించుటకు నేనుసూర్యున కీజ్ఞానయోగము నుపదేశించితిని.

బ్రాహ్మణత్వక్షత్రియత్వములు రక్షింపబడిన బ్రాహ్మణు లుపదేశకులై, క్షత్రియులు పరిపాలకులై నిఖిలజగమును రక్షించుటకు సమర్థు లగుదురు. ఈయోగమున కిట్టి మహిమకలదా? అనినచో నాశరహిత మగు మోక్షమును సమకూర్చుటచే జ్ఞానయోగ మవ్యయము. ఈసమ్యగ్దర్శనయోగప్రాప్త మగు మోక్షమనెడి ఫలమునశింపదు. అనగా నీయోగమువలన మోక్షము ప్రాప్తించును. కాన నీయోగ ముత్కృష్టమైనది. పరమాత్మచే నుపదిష్టుడై సూర్యుడు మనువున కుపదేశించెను. ఆమనువు ఆదిరాజు తన పుత్రుడునగు నిక్ష్వాకున కుపదేశించెను ॥౧॥

శ్రుతిప్రమాణసిద్ధమైనను, సిద్ధపురుషపరంపరాప్రాప్తమగుటచేగూడ పరమప్రమాణస్థ మ ¡ సూచించుటకు వంశకథనమున కృష్ణపరమాత్మ స్తుతించుచున్నాడు. 'అహం' పరమాత్మనగునేను "అవ్యయం" అవ్యయ వేదైకప్రమాణ మగుటచే జ్ఞానయోగ మవ్యయ మనబడును. లేక, "న స పున రావర్తతే" (ముక్తు డగువాడు తిరిగిరాడు) అను శ్రుతి చొప్పున నవ్యయఫలహేతు వగుటచేగాని యవ్యయ మనబడును. (అనగ దనను బ్రహ్మముగ దెలిసికొనుట రూపమగు జ్ఞానయోగముచే లభ్యమగు మోక్షము నాశరహితమయినదగుటచే నవ్యయఫలహేతుత్వము జ్ఞానయోగమునకు సిద్ధించుచున్నది. ఇక సాధ్యమగునది యనిత్య మను యనుభవ ముండుటచే జ్ఞానసాధ్యమగు మోక్ష మనిత్యమను యనుమానము "న స పున రావర్తతే" అను శ్రుతిచే పరాహత మయినది. కాన జ్ఞానయోగము నిత్యమగు మోక్షము ఫలముగా కలదగుటచే నవ్యయ మనంబడునని యర్థము) "ఇమం యోగం" అధ్యాయద్వయప్రతిపాదితము, మోక్షైకప్రయోజనమునగునట్టి జ్ఞానయోగమును సూర్యున కుపదేశించితిని. ఆసూర్యుడును "స్వయం తీర్ణః పరాన్ తారయతి" అనున్యాయానుసారమాతని పుత్రుడగు మనువున కుపదేశించెను. ఆమనువు తనపుత్రుడగు నిక్ష్వాకునకుపదేశించెను.

భాష్యోత్కర్షదీపిక:— ద్వితీయతృతీయాధ్యాయోక్తము, నిష్ఠాద్వయాత్మకము నగు వేదార్థము సమాప్తమయ్యె నని తలచి శ్రీకృష్ణపరమాత్మ- సంప్రదాయ (గురు పరంపరా) ప్రదర్శనపూర్వకముగ నిష్ఠాద్వయమును స్తుతించుచున్నాడు.- "ఇమం యోగం" అధ్యాయద్వయోక్తము, కర్మయోగరూపోపాయసహితము సంన్యాససహిత మగు సాంఖ్యయోగమును, సంధ్యోపాసనాదినిర్వికల్పసమాధ్యనుష్ఠానాంతకర్మయోగమును, పారివ్రాజ్యానధికారులగు క్షత్రియులకు యోగ్యమగు జ్ఞాననిష్ఠోపసర్జనమును, ("అవ్యయ మవ్యయఫలత్వాత్") అను భాష్య ముపలక్షణము. అనగా నాశరహితమగు మోక్షము ఫలముగా కలదగుటచే జ్ఞాననిష్ఠ యవ్యయ మనబడునని భాష్యమునకు యథాశ్రుతార్థము. ఈభాష్యముచే నాశరహితమగు వేదము మూలముగా కలదగుటచేగూడ జ్ఞాననిష్ఠ యవ్యయమని తెలిసికొనదగుననుట) "ఈజ్ఞాననిష్ఠ యవిచ్ఛిన్నసంప్రదాయము (గురుశిష్యపరంపర) కలదిగాన నవ్యయ మనబడును" అని కొందరు వ్యాఖ్యానించిరి. గాని యీవ్యాఖ్యానము- "స కాలేనేహ మహతా యోగో నష్టః పరంతప!" "అట్టి యోగము దీర్ఘకాలమునకు విచ్ఛిన్నసంప్రదాయకమై కనుపడకున్నది" అను వాక్యశేషవిరుద్ధ మగుటచే మపేక్ష్యము. (శిష్టమగు నర్థము వ్యాఖ్యాంతరోక్త రీతిని జూడదగును.)

పరమార్థప్రప:— ద్వితీయతృతీయాధ్యాయములచే జ్ఞానకర్మయోగముల నిరూపించి, ప్రస్తుతమీయధ్యాయమున కర్మము బ్రహ్మార్పణముగ చేయబడినదై మోక్షప్రాపకమగునని నిరూపించుటకుపక్రమించుచుండెను. ఈయధ్యాయమున చెప్పబోవుప్రమేయ మెవనిచే నుపదేశింపబడి పరంపరాప్రాప్తమై యనేకులచే

గీ॥ ఏవం పరంపరాప్రాప్త మిమం రాజర్షయో విదుః ।
స కాలే నేహ మహతా యోగో నష్టః పరంతప! ॥ ॥౨॥

పదవిభాగము:— ఏవం- పరంపరాప్రాప్తం- ఇమం- రాజర్షయః- విదుః- సః- కాలేన- ఇహ- మహతా- యోగః- నష్టః- పరంతప! ॥ ॥౨॥

ప్రతిపదార్థము:—హే పరంతప! = శత్రువులను తపింపజేయు యోయర్జునా!; ఏవం = ఈవిధమున; పరంపరాప్రాప్తం = క్షత్రియపరంపరగా సంప్రాప్తమైన; ఇమం = ఈ యోగమును; రాజర్షయః = రాజర్షులు; విదుః = తెలిసికొనిరి; సః = అట్టి; యోగః = జ్ఞానయోగము; మహతా = గొప్పదైన; కాలేన = కాలముచే; ఇహ = ఈసమయమునందు; నష్టః = నశించిన సంప్రదాయము కలదైనది. ॥౨॥

శాంకరభాష్యమ్:—

ఏవ మితి । ఏవం క్షత్రియపరంపరాప్రాప్త మిమం రాజర్షయో రాజానశ్చ త ఋషయశ్చ రాజర్షయో విదు రిమం యోగమ్ । స యోగః కాలే నేహ మహతా దీర్ఘేణ నష్టః

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈవిధమున క్షత్రియపరంపరాప్రాప్తమైన జ్ఞానయోగమును * రాజర్షులు తెలిసికొనిరి. అటులైనచో సంప్రదాయసిద్ధమగు నీయోగమును నీ వెందుల కుపదేశింపవలయు ననెదవా? శత్రువులను తపింపజేయు యో యర్జునా! ఈజ్ఞానయోగము సంప్రదాయసిద్ధమైనదైనను దీర్ఘ నముష్ఠింపబడినదో యావిషయమును మూడు శ్లోకములచే జెప్పుచున్నాఁడు. "ఇమం యోగం" ఈవక్ష్యమాణ మగు యోగమును అని యర్థము. (పరిశిష్ట మగు నర్థము వ్యాఖ్యాంతరరీతిని గ్రాహ్యము.)

నీలకంఠీయము:— ద్వితీయతృతీయాధ్యాయోక్త మగు నర్థము ప్రమాణమా? అప్రమాణమా? అను శంకను తొలగించుటకు విద్యావంశ సంప్రదాయమును, శ్రీకృష్ణపరమాత్మకు భ్రమయు, విప్రలంభకత్వము అనెడి దోషములను నిరసించుటకు తన కీశ్వరత్వమును, సర్వజ్ఞత్వమును 'ఇమం' అను శ్లోకము మొదలుకొని చెప్పుచుండెను.

'ఇమం' కర్మయోగోపాయసహితము, సంన్యాససహితము నగు సాంఖ్యయోగమును అని శంరభగవత్పాదులు వ్యాఖ్యానించిరి. (మా యభిప్రాయ మేదనిన?) జ్ఞాననిష్ఠ కుపసర్జనము, (అంగము) సంన్యాసమునంద నధికారులగు క్షత్రియులకే యోగ్యమగునట్టి సంధ్యోపాసనాది నిర్వికల్పక సమాధ్యనుష్ఠానాంతకర్మయోగమును- సర్వక్షత్రియులకు మొదటివా డగునట్టియు, మండలాభిమాని యగునట్టి సూర్యునికొరకు "అథ య ఏషోంతరాదిత్యే హిరణ్మయః పురుషోదృశ్యతే హిరణ్యశ్మశ్రుః హిరణ్యకేశ ఆప్రణఖాత్సర్వ ఏవ సువర్ణస్తస్య యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ తస్యోదితినామ" అను శ్రుతిసిద్ధ మగు నాదిత్యాంతర్యామియగు నేను పూర్వమునందు చెప్పితిని. ఈయోగ మెట్టిదనిన? "అవ్యయం" విచ్ఛిన్నము కాని సంప్రదాయము కలది. (ఈచెప్పుటవలన కర్మయోగమున కనాదిత్వ ముపపాదితము.) సూర్యుఁడు తనకుమారుఁడగు మనువుకొరకు చెప్పెను. మనువు తన కొమరుఁడగు నిక్ష్వాకువుకొరకు చెప్పెను. ॥౧॥

— ♦ ౪వ అధ్యాయము ౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— సూర్యుని మొదలు గురుశిష్యపరంపరాప్రాప్తమై స్వపితాది

* ఐశ్వర్యసంపత్తులు, రాజత్వము ఎవరి కుండునో వారికే సూక్ష్మార్థనిరీక్షణసామర్థ్యరూప మగు ఋషిత్వము సంభవించినచో అట్టివారు రాజర్షు లనఁబడుదురు.

॥౨॥

శాంకరభాష్యమ్:—

విచ్ఛిన్నసంప్రదాయ స్సంప్రవృత్తో హేపరంతప! ఆత్మనో విపక్షభూతాః పర ముచ్యంతే తాన్ శౌర్యతేజోగభస్తిభి ర్భాను రివ తాపయతీతి పరంతప శ్శత్రుతాపన ఇత్యర్థః ॥ ॥౨॥

శాంకరభాష్యతత్త్వబోధినీ:—

కాల మగుటచే నిప్పు డీయోగముయొక్క సంప్రదాయము నశించినది. కాన విచ్ఛిన్నసంప్రదాయము కలదగుటచే తిరిగి యుపదేశించుచుంటిని.

తనకు శత్రుభూతులు పరు లనబడుదురు. వారలను శౌర్యముచేతను, తేజస్సుచేతను, కిరణములచేతను సూర్యుడువలె తపింపజేయువాడు పరంతపు డనబడు నని యర్థము. అట్టివాడగుటచేసి యర్జునుని "పరంతప" అని సంబోధించెను. ॥౨॥

ప్రోక్తమగు నీయోగమును సూక్ష్మవస్తునిరీక్షణసమర్థులగు నిమిప్రభృతులగు రాజర్షులు తెలిసికొనిరి. కాన ననాదివేదమూలకమగుటచేతను, అనంతఫలకమగుటచేతను, అనాదిగురుశిష్యపరంపరాప్రాప్త మగుటచేతను, శ్రుతిప్రమత్వశంకానాస్పద మగుటచే నీయోగము మహాప్రభావముకలది, (అని యీ యోగమునెడ శ్రద్ధాతిశయమునకై స్తుతించెను.) శత్రుతాపనుడవగునోయర్జునా! అట్టిమహాప్రయోజనముకలదైనను ఈయోగము దీర్ఘకాలమునకు ధర్మము హ్రస్వించుటచే నీకాలమున దుర్బలులు నజితేంద్రియులునగు ననధికారులబొంది కామక్రోధాదులచే నభిభూయమానమై విచ్ఛిన్నసంప్రదాయముకలది యయ్యెను. (అట్టి యోగమార్గము లేనిదే పరమపురుషార్థము ప్రాప్తింపదు కాన లోకదౌర్భాగ్యమెట్టిది? అయ్యో! అని శ్రీకృష్ణపరమాత్మ పై విధమున దుఃఖమును సూచించెను.) "హేపరంతప!" అను సంబోధనముచే కామక్రోధాదిరూప మగు శత్రుగణమును గొప్పవివేకముచేతను, తపస్సుచేతను తపింపజేయు నోయర్జునా! ఊర్ధ్వబాహ్యపేక్షణాద్యద్భుత కర్మకారివిగాన జితేంద్రియుడవగు నీవీయోగానుష్ఠానమున కధికారి వని సూచింపబడెను.

శంకరానందీయము:— శ్రీకృష్ణపరమాత్మ తనచే చెప్పబడిన జ్ఞానయోగము శిష్టజనపరిగృహీతమే యైనదని ఈశ్లోకమున జెప్పుచున్నాడు. బ్రహ్మనిష్ఠచే కామక్రోధాదిశత్రుగణమును తపింపజేసిన యోయర్జునా! వివస్వదాది విశిష్టజనపరంపరాప్రాప్తమగు నీజ్ఞానయోగమును తరువాతవారగు జనకాదిరాజర్షులు తెలిసికొనిరి. (లేక జనకాదిరాజులు, సనకాదిబుుషులుగూడ తెలిసికొనిరనిగాని యర్థము చెప్పనగును.) "మహానుభావులగు రాజర్షులచే గ్రహింపబడినచో నీయోగమంతటను ప్రసిద్ధమే యైనదికాదా? ప్రసిద్ధమగు నట్టి యోగమును ప్రస్తుత మెందుల కుపదేశించెద" వను నాశంకమీద నుత్తరార్ధమును చెప్పుచున్నాడు— పూర్వకాలమున నాచే నుపదిష్టమైన నీయోగము ప్రస్తుతము కాలదేశవిపర్యాసమువలన ప్రవర్త్యప్రవర్తక జనము లేకుండుటచే నీలోకమున సంప్రదాయవిచ్ఛిత్తిని పొందినది. ॥౨॥

నీలకంఠీయము— ఇక్ష్వాకువుకలన నిమినాభాగాదిక్రమమున రాజర్షులు, జనక, అజాతశత్రు, కేకయప్రభృతిరాజులు, సనకవశిష్ఠాదిబుుషులు (సాక్షాత్కారదర్శులు) తెలిసికొనిరి. లేక రాజర్షులు తెలిసికొనిరని యర్థము. అట్టియోగ మీకాలమునం దదర్శనమును పొందెను. ॥౨॥

గీ॥ స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః ।
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేత దుత్తమమ్ ॥ ॥3॥

పదవిభాగము:— సః- ఏవ- అయం- మయా- తే- అద్య- యోగః- ప్రోక్తః- పురాతనః- భక్తః- అసి- మే- సఖా- చ- ఇతి- రహస్యం- హి- ఏతత్- ఉత్తమమ్ ॥ ॥3॥

ప్రతిపదార్థము:— హి = ఏకారణమువలన; ఉత్తమం = శ్రేష్ఠమైన; ఏతత్ = ఈజ్ఞానము; రహస్యం = గోపనీయమా; తథాపి = (ఈపదమధ్యాహార్యము) అయినను; త్వం = నీవు; భక్తః = భక్తుడవు; సఖాచ = స్నేహితుడవు; మే = నాకు; అసి = అయితివి; ఇతి = ఈకారణమువలన; మయా = నాచేతను; తే = నీకొరకు; అద్య = ఇపుడు; పురాతనః = ప్రాచీనమైన; సఏవ = అ; అయం = ఈ; యోగః = జ్ఞానయోగము; ప్రోక్తః = ప్రకర్షగ జెప్పబడెను. ॥3॥

శాంకరభాష్యమ్:—

దుర్బలా నజితేన్ద్రియా న్ప్రాప్య నష్టం యోగ మిమ ముపలభ్య లోకం చా పురుషార్థ సంబన్ధినం । స ఏవాయమితి। సఏవాయం మయా తే తుభ్య మద్యేదానీం యోగః ప్రోక్తః పురాతనః భక్తోఽసి మే సఖా చాఽసీతి । రహస్యం హి యస్మా దేత దుత్తమం యోగో జ్ఞాన మిత్యర్థః । ॥3॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఏకారణముచే వర్తమానకాలమున జ్ఞానయోగము సంప్రదాయరహితమాయె ననిన, ఇక్కాలమున ప్రజలు కామక్రోధాదిప్రధానులగుటంజేసి దుర్బలులు. అట్టి ప్రజలను పొంది కామక్రోధాదులచే నభిభూయమానమై యోగము విచ్ఛిన్నసంప్రదాయము కలదాయెను. అట్టిదానినిగ యోగమును తెలిసికొని, లోకమునుపరపురుషార్థసంబంధము లేనిదానినిగ గురుతించి శ్రేష్ఠమైన యీజ్ఞానయోగము రహస్యమైనను నీవు నాకు భక్తుడవు (శరణబుద్ధిచే ప్రీతియుక్తుడవు) స్నేహితుడ (సమానవయస్సుకలవాడవై స్నిగ్ధుడవై సహాయ మొనరించువాడ) వగుటంజేసి యీప్రాచీనమైన యోగము నాచే నీ కుపదేశింపబడెను. ॥3॥

౪ వ అధ్యాయము 3 వ శ్లోకవ్యాఖ్యావిశేషములు —

శంకరానందీయము:— "వినష్టసంప్రదాయకమగు నీయోగమును ప్రస్తుతమెందులకు ప్రవర్తింపజేసితి" వందువా? చెప్పెదవినుము. కూటస్థము, అసంగము, చిద్రూపము, అవిషయము, అవిక్రియము నగు నాత్మయందు అనాత్మధర్మముల నారోపించి నేను కర్తను, నేను భోక్తను, నేను సుఖవంతుడను, నేను దుఃఖవంతుడను అని మోహించుచున్నట్టియు, తపించుచున్నట్టి యీలోకమును జూచి ఇట్టి జనమును సంసారసాగరమునుండి యుద్ధరింపనెంచిన నాచే నిన్ను నిమిత్తునిగా జేసుకొని యీ యోగమిపుడు ప్రవర్తింపజేయబడుచున్నది." అను నాశయముతో నీశ్లోకమును చెప్పుచున్నాడు— "స ఏవాయం—పురాతనః" అనాదిశ్రుతిమూలక మగుటచే సనాతనము, సంసారధ్వాంతవిధ్వంసకము నగు నే యోగమును పూర్వము సంప్రదాయప్రవృత్తికై సూర్యున కుపదేశించితినో అట్టి ఆ జ్ఞానయోగమే నాచే- కర్తృత్వభోక్తృత్వభ్రమచే మోహపడుచున్న నీకొరకుపదేశింపబడెను. (బుద్ధిమోహవిచ్ఛేదమునకై యుపదేశింపబడె నని యర్థము.) అర్జునునకు జ్ఞానోపదేశయోగ్యత్వము నుత్తరార్ధముచే జెప్పుచున్నాడు—

అర్జున ఉవాచః — గీ॥ అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః ।
కథ మేత ద్విజానీయాం త్వ మాదౌ ప్రోక్తవా నితి ॥ ॥౪॥

పదవిభాగము:— అర్జునః- ఉవాచ- అపరం- భవతః- జన్మ- పరం- జన్మ- వివస్వతః- కథం- ఏతత్- విజానీయాం- త్వం- ఆదౌ- ప్రోక్తవాన్- ఇతి ॥ ॥౪॥

ప్రతిపదార్థము:— హేకృష్ణ! = (ఈపదమధ్యాహార్యము) ఓశ్రీకృష్ణపరమాత్మ!; భవతః = నీయొక్క; జన్మ = వసుదేవగృహమునందు జనించుట; అపరం = ఈకాలమునం దైనది; వివస్వతః = సూర్యునియొక్క; జన్మ = పుట్టుట; పరం = సృష్ట్యాదియం దైనది; త్వం = (ఈకాలమునందు జనించిన) నీవు; ఆదౌ = సృష్ట్యాదియందు; ప్రోక్తవాన్ = (సూర్యునికొరకు) కుపదేశించితివి: ఇతి = ఈవిధమున; ఏతత్ = దీనిని; కథం = అవిరుద్ధార్థముగ నెట్లు; విజానీయాం = తెలిసికొనెదను; ఇతి = (ఈపదమధ్యాహార్యము) ఈవిధమున; అర్జునః = అర్జునుడు; ఉవాచ = ప్రశ్నించెను. ॥౪॥

శాంకరభాష్యమ్:—

భవతా విప్రతిషిద్ధ ముక్త మితి మాఽభూత్కస్యచి ద్బుద్ధి రితి పరిహారార్థం చోద్య మివ కుర్వన్- అపరమితి । అపర మర్వా గ్వసుదేవగృహే భవతో జన్మ, పరం పూర్వం సర్గాదౌ జన్మోత్పత్తి ర్వివస్వత ఆదిత్యస్య । తత్కథ మేత ద్విజానీయా మవిరుద్ధార్థతయా । య స్త్వ మేవాదౌ ప్రోక్తవా నిమం యోగం స ఏవ త్వ మిదానీం మహ్యం ప్రోక్తవా నసీతి ॥౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

“శ్రీకృష్ణు డీశ్వరుఁడు కానేరడు. కనుక నే సర్గాదియందు సూర్యునకు ద్వాపరావసాన మగు నీసమయమున జన్మించిన తానుపదేశించినట్లు చెప్పియుండె” నని యెవనికైన జ్ఞానము కలుగవచ్చును. అట్టి జ్ఞానము కలుగకుండగ శ్రీకృష్ణునియం దనీశ్వరత్వశంకను తొలగించుటకు ఆశ్చర్యపడువానివలె యర్జునుఁ డీవిధమున ప్రశ్నించెను.

ఓశ్రీకృష్ణా! ద్వాపరావసానమున వసుదేవుని గృహమునందు నీజన్మముకదా! యాసృష్ట్యాదియందుకదా సూర్యుని జన్మము. ఈ కాలమునందు జన్మించిన నీవు సృష్ట్యాదియం దుపదేశించిన జ్ఞానయోగమునే నీవే యిపుడు నా కుపదేశించితి వని యవిరుద్ధార్థముగ నెట్లు గ్రహింపనగును? భిన్న కాలికుల కుపదేశించుట యసంభవము. ॥౪॥

భక్తోసి—ఉత్తమం” “యథా శివమయో విష్ణు రేవం విష్ణుమయ శ్శివః” (ఎట్లు విష్ణువు శివమయుడో, యట్లె శివుడును విష్ణుస్వరూపుడు) అను స్మృత్యుక్తరీతిని శివకేశవుల కభేదము శ్రూయమాణ మగుట వలన శివస్వరూపుడ నగు నన్నే బయటను, లోపలను అవ్యాజమైన శ్రద్ధతో భజించుచున్న నీవు నా కత్యంతభక్తుడవు. మరియు సఖుడవు. (సఖుడ నగు నాదు స్మరణదర్శనశ్రవణాదులచే ద్రవీభూతాంతఃకరణము కలవాడవు) కనుక నే నీకి యోగము నుపదేశించితి నని యర్థము. ఈ యోగోపదేశమునకై పాత్రవిచారణమును చేయవలయునా? అను శంకమీద చెప్పుచున్నాడు. “రహస్యం” ఈజ్ఞానశాస్త్రము అతి గోప్య మైనది. కాన పాత్రాపాత్రవిచారణ లేకుండగ నెవనికో యొకానొకనికి యుపదేశింపదగినదికాదు. “ఉత్తమం” సర్వోత్తమపరబ్రహ్మప్రాప్తికి హేతు వగుటచే నుత్తమమైనది. ॥౩॥

—♦ ౪ వ అధ్యాయము ౪ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

శంకరానందీయము:— “క్షత్రియుడగు వసుదేవుని పుత్రుడగుటవలన కృష్ణుడు రాజసాధారణుడు

శ్రీభగవానువాచ:— గీ॥ బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున। ।
తా న్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప॥ ॥౫॥

పదవిభాగము:— శ్రీభగవాన్- ఉవాచ; బహూని- మే- వ్యతీతాని- తవ- చ- అర్జున!- తాని- అహం- వేద- సర్వాణి- న- త్వం- వేత్థ- పరంతప! ॥ ॥౫॥

ప్రతిపదార్థము:— శ్రీభగవాన్ = శ్రీకృష్ణపరమాత్మ; ఉవాచ = సమాధానము చెప్పెను; హేఽర్జున! = ఓయర్జునుడా!; మే = నాకు; తవచ = నీకును; బహూని = అనేకమైన; జన్మాని = జన్మములు; వ్యతీతాని = అతిక్రమించినవి; హేపరంతప! = శత్రువులను తపింపజేయు యోయర్జునా!; అహం = నేను; సర్వాణి = నిఖిలములగు; తాని = ఆకర్మములను; వేద = ఎరుగుదును; త్వం = నీవు; నవేత్థ = గుర్తెరుగవు.

ఇతనిచే చెప్పబడిన యీగీతాశాస్త్ర మప్రమాణ" మని సర్వులకు గీతాశాస్త్రమునం దవిశ్వాసము సంభవించును. "ఈగీతాశాస్త్రరచయితయగు శ్రీకృష్ణుఁడు భగవంతుడు" అని తెలియబడిన నవిశ్వాసము తొలిగి శ్రద్ధాభక్తులతో సర్వులకు గీతాశాస్త్రమునందు ప్రవృత్తి గలుగును. అందుచే సర్వులు కృతార్థు లగుదు రని శ్రీకృష్ణపరమాత్మయొక్క పరమేశ్వరత్వమును పరమేశ్వరుడగు శ్రీకృష్ణపరమాత్మయొక్క ముఖముచేతనే ప్రకటన చేయించవలె నను యాశయముచే నర్జునుఁడు 'అపరం' అను శ్లోకముచే బ్రశ్నించుచుండెను.

నీలకంఠీయము:—భగవంతుడగు వాసుదేవుడు మనుష్యుడు నసర్వజ్ఞుడు నను మూర్ఖులశంకను తొలగించుట కర్జునుడు "అపరం" అను శ్లోకముచే నాశంకించుచుండెను.

ఓశ్రీకృష్ణా! వసుదేవుని గృహమునందు నీకు శరీరగ్రహణమై స్వల్పకాలమైనది. ఇది మనుష్యజన్మము కాన నికృష్టమైనది. సూర్యుడు సృష్ట్యాదియందు శరీరమును గ్రహించినవాడు. అతనిజన్మ దేవజన్మమగుటచే నుత్కృష్టమైనది (ఇచట యాత్మకు జన్మాభావము పూర్వమునందు చెప్పబడుటచే దేహాభిప్రాయముచేతనే యర్జునుని ప్రశ్నమని గ్రహింపనగును.) కాన సర్వజ్ఞుడు, దేవుడు, సృష్ట్యాదిపురుషుడు నగు సూర్యునకు అసర్వజ్ఞుడవు, మనుష్యుడవు, ద్వాపరాంతమగు నీకాలమునందు జన్మించిననీవు చెప్పితి వను విరుద్ధార్థమును నేనెట్లు గ్రహింపవలయును?

ఇచట నిష్కృష్టాశయ మేమనిన? (1) ఓశ్రీకృష్ణా! యీదేహముతోగూడిననీవు మరియొకదేహముతో గూడిన సూర్యున కాకర్మయోగ ముపదేశించితివా? (2) ఈదేహముతోనే యుపదేశించితివా? దేహాంతరముతోగూడిన యుపదేశించితి ననెదవా? అట్లుపదేశించుగాక. కాని నీవు మనుష్యుడవగుటచే నసర్వజ్ఞుడవు; అసర్వజ్ఞుడు జన్మాంతరానుభూతమును స్మరించుటకు సమర్థుడుకాడు. కాన నసర్వజ్ఞుడవగు నీవు జన్మాంతరానుభూతము నెట్లు స్మరించుచుంటివి? అట్లు స్మరించుటకు, చెప్పుటకు నీకు సామర్థ్యములేదు. అట్లు కానిచో నసర్వజ్ఞుడనగు నాకుగూడ జన్మాంతరానుభూతము స్మృతికిరావలసివచ్చును. కాన జన్మాంతరముచే సూర్యున కుపదేశించితి నను ప్రథమపక్షము సంభవింపదు. సృష్ట్యాదియందు యీవసుదేవగృహమునం దుత్పన్న మగు దేహము లేమింజేసి యీదేహముతోనే యుపదేశించితినను ద్వితీయపక్షముకూడ సంభవింపదు. తేలినయాశయమేమి? శ్రీకృష్ణుడు దేహాంతరముచే సృష్ట్యాదియందుండినను ఆదేహముచే ననుభూతవిషయమే కృష్ణదేహమునందు స్మరణకు సంభవింపనందున సృష్ట్యాదియందు సూర్యునకీయోగము నుపదేశించితి నని యిపుడు నీవు చెప్పుట యెట్లుపపన్న మగునని యొకప్రశ్నము. ఈదేహముతో స్మరణ సంభవించినను సృష్ట్యాదియందీదేహము లేమింజేసి యీదేహముతో సృష్ట్యాదియందీయోగమును సూర్యునకెట్లుపదేశించితివి? అని రెండవ ప్రశ్నము.

॥౪॥

శాంకరభాష్యమ్:—

యా వాసుదేవేఽనీశ్వరాఽసర్వజ్ఞాశంకా మూర్ఖాణాం తాం పరిహరన్ శ్రీభగవా నువాచ యదర్థో హ్యర్జునస్య ప్రశ్నః— బహూనీతి। బహూని మే మమ వ్యతీతా న్యతిక్రాంతాని జన్మాని తవ చ హేఽర్జున! తా న్యహం వేద జానే సర్వాణి; న త్వం వేత్థ జానీషే ధర్మాధర్మాది ప్రతిబద్ధజ్ఞానశక్తిత్వాత్। అహం పున ర్నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావత్వా దనావరణ జ్ఞానశక్తి రితి వేదాహం హేపరంతప! ॥ ॥౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పూర్వశ్లోకమునం దర్జునప్రశ్న మెందులకు జేయబడెను? వాసుదేవు డీశ్వరుడు, సర్వజ్ఞుడు కాడను శంకను తొలగించుటకు కదా! వాసుదేవుని విషయమై మూర్ఖులకు గల "వాసుదేవు డీశ్వరుడు గాడు, సర్వజ్ఞుడు కాడు" అను శంకను పరిహరించుచు శ్రీకృష్ణపరమాత్మ యర్జునుని ప్రశ్నమున కిట్లు సమాధానము జెప్పఁదొడంగెను.

ఓ యర్జునా! నీకును, నాకును అనేకజన్మము లతిక్రమించినవి ఇన్ని దేహములయం దనుస్యూత మగు యాత్మ మణిగణమునం దనుస్యూత మగు సూత్రమువలె నొకటియె. అటులైనను యాజన్మము లన్నిటిని నేను గుర్తెరుగుదును నీవాజన్మములను గుర్తెరుగవు. మణిగణమునం దనుస్యూతమైన సూత్రమువలె యన్నిజన్మములయం దనుస్యూతమైన యాత్మ యొక్కటియే యైనచో నేనెందుల కాజన్మములను యెఱుగను? నీ వెందుల కెఱుగుదువు? అనినచో జీవోపాధిభూత మగు నంతఃకరణధర్మము కదా జ్ఞానశక్తి, అదేవిధమున ధర్మాధర్మములు, రాగలోభములు కూడ నంతఃకరణధర్మములు ఎవనికి ముక్తికాంత చేకూరదో యట్టివానికి ధర్మాధర్మములు తప్పవు. నీవు ముముక్షువవు కాని ముక్తుడవు కావు. అందుచే నీకు ధర్మాధర్మములు తప్పవు అట్టి ధర్మాధర్మములు జ్ఞానశక్తిని ప్రతిబంధించుటచే నీ వా జన్మము లన్నిటిని గుర్తెరుగవు. నేనన్ననో నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావుడ నగుటం జేసి నాజ్ఞానశక్తిని ధర్మాధర్మములు ప్రతిబంధింపనందున నే నాజన్మము లన్నిటిని గుర్తెరుగుదును.

ఇట్లు చెప్పుటవలన వాసుదేవునియం దనీశ్వరత్వాసర్వజ్ఞత్వాశంక తొలగింపబడెను. ॥౫॥

♦ ౪ వ అధ్యాయము ౫ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— లోకదృష్ట్యభిప్రాయముచే లీలాదేహగ్రహణరూపము లగు ననేక జన్మములు సర్వజ్ఞుడనగు నాకును, సూర్యున కుదయమువలె గతించినవి. మరియు నజ్ఞాని వగు నీకును కర్మార్జిత దేహగ్రహణరూపము లగు ననేకజన్మములు గతించినవి. (ఇట 'తవచ' అనునది యర్జునేతరులగు జీవుల కుపలక్షణము. లేక జీవైక్యాభిప్రాయకము. 'అర్జున' అని శ్లేషగ వృక్షనామముచే సంబోధించుచు "నీవు అవృతజ్ఞానము కలవాడ" వని సూచించెను.) అట్టి నాసంబంధమగు లీలాదేహగ్రహణరూపానేకజన్మములను, నీసంబంధమగు కర్మోపార్జిత దేహగ్రహణరూపానేకజన్మములను— సర్వజ్ఞుడను, సర్వశక్తిసంపన్నుడ నగు నే నెరుంగుదును. ఇక నీవన్ననో జీవుడవు. కనుక నే యజ్ఞుడవు తిరోభూతజ్ఞానశక్తివి. అట్టి నీవు నీజన్మములనే తెలియకుందువు. అట్టి యెడ పరకీయజన్మముల నెట్లు తెలిసికొందువు? (తెలిసికొనలేవని

శాంకరభాష్యమ్:—

యా వాసుదేవేఽనీశ్వరాఽసర్వజ్ఞాశంకా మూర్ఖాణాం తాం పరిహరన్ శ్రీభగవా నువాచ యదర్థో హ్యర్జునస్య ప్రశ్నః— బహూనీతి। బహూని మే మమ వ్యతీతా న్యతిక్రాంతాని జన్మాని తవ చ హేఽర్జున! తా న్యహం వేద జానే సర్వాణి; న త్వం వేత్థ జానీషే. ధర్మాధర్మాది ప్రతిబద్ధజ్ఞానశక్తిత్వాత్। అహం పున ర్నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావత్వా దనావరణజ్ఞానశక్తి రితి వేదాహం హే పరంతప! ॥ ॥౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పూర్వశ్లోకమునం దర్జునప్రశ్న మెందులకు జేయబడెను? వాసుదేవు డీశ్వరుడు, సర్వజ్ఞుడు కాడను శంకను తొలగించుటకు కదా! వాసుదేవుని విషయమై మూర్ఖులకు గల "వాసుదేవు డీశ్వరుడు గాడు, సర్వజ్ఞుడు కాడు" అను శంకను పరిహరించుచు శ్రీకృష్ణపరమాత్మ యర్జునుని ప్రశ్నమున కిట్లు సమాధానము జెప్పఁదొడంగెను.

ఓ యర్జునా! నీకును, నాకును అనేకజన్మము లతిక్రమించినవి ఇన్ని దేహములయం దనుస్యూత మగు యాత్మ మణిగణమునం దనుస్యూత మగు సూత్రమువలె నొకటియె. అటులైనను యాజన్మము లన్నిటిని నేను గుర్తెరుగుదును నీవాజన్మములను గుర్తెరుగవు. మణిగణమునం దనుస్యూతమైన సూత్రమువలె యన్నిజన్మములయం దనుస్యూతమైన యాత్మ యొక్కటియే యైనచో నేనెందుల కాజన్మములను యెఱుగను? నీ వెందుల కెఱుగుదువు? అనినచో జీవోపాధిభూత మగు నంతఃకరణధర్మముకదా జ్ఞానశక్తి, అదేవిధమున ధర్మాధర్మములు, రాగలోభములు కూడ నంతఃకరణధర్మములు ఎవనికి ముక్తికాంత చేకూరదో యట్టివానికి ధర్మాధర్మములు తప్పవు. నీవు ముముక్షువవు కాని ముక్తుడవు కావు. అందుచే నీకు ధర్మాధర్మములు తప్పవు అట్టి ధర్మాధర్మములు జ్ఞానశక్తిని ప్రతిబంధించుటచే నీ వా జన్మము లన్నిటిని గుర్తెరుగవు. నేనన్ననో నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావుడ నగుటం జేసి నాజ్ఞానశక్తిని ధర్మాధర్మములు ప్రతిబంధింపనందున నే నాజన్మము లన్నిటిని గుర్తెరుగుదును.

ఇట్లు చెప్పుటవలన వాసుదేవునియం దనీశ్వరత్వాసర్వజ్ఞత్వాశంక తొలగింపబడెను. ॥౫॥

♦ ౪ వ అధ్యాయము ౫ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— లోకదృష్ట్యభిప్రాయముచే లీలాదేహగ్రహణరూపము లగు ననేకజన్మములు సర్వజ్ఞుడనగు నాకును, సూర్యున కుదయమువలె గతించినవి. మరియు నజ్ఞాని వగు నీకును కర్మార్జితదేహగ్రహణరూపము లగు ననేకజన్మములు గతించినవి. (ఇట 'తవచ' అనునది యర్జునేతరులగు జీవుల కుపలక్షణము. లేక జీవైక్యాభిప్రాయకము. 'అర్జున' అని శ్లేషగ వృక్షనామముచే సంబోధించుచు "నీవు ఆవృతజ్ఞానము కలవాడ" వని సూచించెను.) అట్టి నాసంబంధమగు లీలాదేహగ్రహణరూపానేకజన్మములను, నీసంబంధమగు కర్మోపార్జిత దేహగ్రహణరూపానేకజన్మములను— సర్వజ్ఞుడను, సర్వశక్తిసంపన్నుడ నగు నే నేనెరుంగుదును. ఇక నీవన్ననో జీవుడవు. కనుక నే యజ్ఞుడవు తిరోభూతజ్ఞానశక్తివి. అట్టి నీవు నీజన్మములనే తెలియకుందువు. అట్టి యెడ పరకీయజన్మముల నెట్లు తెలిసికొందువు? (తెలిసికొనలేవని

శ్లో॥ అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥ ॥౬॥

పదవిభాగము:— అజః- అపి- సన్- అవ్యయాత్మా- భూతానాం- ఈశ్వరః- అపి- సన్- ప్రకృతిం- స్వాం- అధిష్ఠాయ- సంభవామి- ఆత్మమాయయా ॥ ౬॥

ప్రతిపదార్థము:— హేఽర్జున! = (ఈపద మనువృత్తము) ఓయర్జునుడా!; అహం = (ఈపదమధ్యాహార్యము) నేను; అజోఽపిసన్ = జన్మ లేనివాడనైనను; అవ్యయాత్మా = నశించని జ్ఞానశక్తి కలవాడనైనను; భూతానాం = బ్రహ్మాదిస్తంబపర్యంత మగు భూతములకు; ఈశ్వరోఽపిసన్ = పరిపాలించు స్వభావము కలవాడనైనను; స్వాం = స్వకీయమగు; ప్రకృతిం = సత్త్వరజస్తమోగుణాత్మక మగు మాయను; అధిష్ఠాయ = స్వాధీన మొనరించుకొని; ఆత్మమాయయా = నాసంబంధమగు మాయచే; సంభవామి = దేహవంతునివలె యగుచుంటిని.

౬॥

శాంకరభాష్యమ్:—

కథం తర్హి తవ నిత్యేశ్వరస్య ధర్మాధర్మాభావేఽపి జన్మేత్యుచ్యతే- అజోఽపీతి। అజోఽపి జన్మరహితోఽపి సన్ తథాఽప్యవ్యయాత్మాఽక్షీణజ్ఞానశక్తిస్వభావోఽపి సన్ తథా భూతానాం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జన్మమును గూర్చి ధర్మాధర్మములు కారణములు. నిత్యుడవు, ఈశ్వరుడవు నగు నీకట్టి ధర్మాధర్మములే లేనపుడు జన్మమే సంభవముకాదు. అనేక జన్మము లెట్లు నీకు సంభవించె

భావము.) "పరం శత్రుం భేదదృష్ట్యా పరికల్ప్య హంతుం ప్రవృత్తోఽసీతి పరం తప!" (శత్రువు నొకని భేదదృష్టిచే వేరుగ గల్పించి వాని బరిమార్చుటకు ప్రవర్తించుచుంటివి. ఇట్టి విపరీతదర్శి వగుటచే భ్రాంతుడ వయితి వని పై సంబోధనచే సూచింపబడెను. పై సంబోధనద్వయముచే నావరణవిక్షేపములు రెండును యజ్ఞానిధర్మములుగ జూపబడెను.)

౫॥

శంకరానందీయము:— ఈ నా మాయావిలాసవైభవమునే సత్యమని తెలిసికొనువారు మూఢులే యగుదురు కాని నాతత్త్వమును దెలిసికొను పండితులకు- నాయందీశ్వరస్వభావనయు, శ్రద్ధయు, నావాక్యములయందు ప్రమాణబుద్ధియు కలుగును. నేను స్వయముగ నజుడను, అవ్యయుడను, సర్వభూతముల కీశ్వరుడను, నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావుడను నైయున్నను స్వీయమహిమచే నిత్యసిద్ధజ్ఞానైశ్వర్యశక్తిబలవీర్య తేజస్సంపన్నుడను, లోకనిగ్రహానుగ్రహచికీర్షువును నగు నాకీవిధముగ ననేక జన్మములు కల వని యీశ్లోకమున జెప్పుచున్నాడు—

అప్రమేయస్వభావుడను, అనంతశక్తిమంతుడను పరమేశ్వరుడను అగు నాకు దేవతిర్యఙ్మనుష్యులలో నసంఖ్యాకములగు జన్మములు గతించినవి. నీకు నితరులకు ననేకజన్మములు గతించినవి వీటి నన్నిటిని నేనెరుగుదును, (అనగా "నహి విజ్ఞాతు ర్విజ్ఞాతే ర్విపరిలోపో దృశ్యతే" (విజ్ఞాతకు విజ్ఞానలోపముండదు.) అను శ్రుతిచొప్పున నప్రతిహతవిజ్ఞానశక్తి కలవాడ నగుటచే నతీతానాగతవర్తమానకాలిక మగు సర్వార్థజాతమును నేనెరుగుదునని యర్థము.) నీవైతే వీనిని వేటిని యెరుగకుందువు. అనగా (పాపపుణ్యరాగద్వేషములచే దిరోభూతమైన జ్ఞానశక్తి కలవాడ వగుటచే నతీతానాగతవర్తమానార్థజాతములో కొద్దిగనైన దెలిసికొనలేకుంటి వని యర్థము.)

౫॥

♦ ౪వ అధ్యాయము ౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦ —

మధుసూదనసరస్వతీయము:— "నీ యతీతానేకజన్మవత్త్వమును స్మరించెడి నీవొకజాతిస్మరుడ వగుజీవుడవగుదువు. "శాస్త్రదృష్ట్యా తూపదేశో వామదేవవత్" అనుసూత్రోక్తరీతిని వామదేవుడను యోగి జీవు.

శాంకరభాష్యమ్:—

బ్రహ్మాదిస్తంబపర్యంతానామీశ్వర ఈశనశీలోఽపి సన్ప్రకృతిం స్వాం మమ వైష్ణవీం మాయాం త్రిగుణాత్మికాం యస్యా వశే సర్వం జగద్వర్తతే, యయా మోహితం సత్స్వమాత్మానం వాసుదేవం న జానాతి తాం ప్రకృతిం స్వా మధిష్ఠాయ వశీకృత్య సంభవామి దేహవా నివ భవామి జాత ఇవాత్మ మాయయాఽఽత్మనో మాయయా న పరమార్థతో లోకవత్ । ||౬||

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నశెదవా? జన్మము లేనివాడనైనను, క్షీణముకాని జ్ఞానశక్తిస్వభావము కలవాడనైనను బ్రహ్మాదిస్తంబపర్యంతభూతముల కీశ్వరుడ నైనను, దేని వశమునందు నిఖిలజగత్తుండి దేనిచే మోహపెట్టబడినదై తనను వాసుదేవస్వరూపముగ దెలిసికొనుటలేదో యట్టి సత్త్వరజస్తమో గుణాత్మక మగు నాసంబంధమైన వైష్ణవీమాయను స్వాధీనమొనరించుకొని, పుట్టినవానివలె. దేహవంతునివలె నాసంబంధమగు మాయచే నగుచుంటిని. లోకమువలె నాకు శరీరముల యందు పరమార్థత్వాభిమానము లేదు. అనగా నాజన్మము పారమార్థికము కాదు. మరేమనిన ప్రాతిభాసికమని గ్రహింపవలయును. ||౬||

డయ్యెను 'నేను మనువునైతిని', సూర్యుడనైతిని అని సార్వాత్మ్యాభిమానముచే పరజన్మజ్ఞానము కలవాడయ్యెను. కనుకనే యిట్టి జీవసాధారణసర్వజ్ఞతావంతుడ వగు నీవు సర్వజ్ఞుడగు సూర్యున కెట్లుపదేశించితివి? మఱియు జీవుడు వ్యష్ట్యుపాధికుడుగాన పరిచ్ఛిన్నుడగును. అట్టి జీవునకు సర్వసంబంధిత్వము పొసగదుగాన ముఖ్యమగు సర్వజ్ఞత్వము సంభవింపదు. మఱియు సమష్ట్యుపాధికుడగు విరాట్టుగూడ స్థూలభూతోపాధికుడుగాన నట్టి విరాట్టునకు సూక్ష్మభూతపరిణామవిషయకము, మాయాపరిణామవిషయకము నగు జ్ఞానము సంభవింపనేరదు. ఇటులే సూక్ష్మోపాధికుడగు హిరణ్యగర్భునకు తత్కారణ మాయా పరిణామాకాశాది సర్గక్రమాదివిషయకజ్ఞానము సంభవింపనేరదు. కనుక నీశ్వరుడే కారణోపాధికుడుగాన యతీతాది సర్వార్థజ్ఞానవ తుడై ముఖ్యసర్వజ్ఞు డగును (ఇట కాలత్రయనిబంధితములగు మాయావృత్తులు మూడనిగాని, లేక సర్వము విషయముగాగల మాయావృత్తి యొకటియేయనిగాని యూహింపదగును.) అట్టి సర్వజ్ఞుడు, నిత్యుడు నగు యీశ్వరునకు ధర్మాధర్మములు లేమింజేసి జన్మమే పొసగదుగాన యతీతానేక జన్మవత్త్వ మసలే పొసగనేరదు. ఇట్లగుటచే "జీవత్వ మున్నచో సర్వజ్ఞత్వ మనుపపన్న మగును. ఈశ్వరత్వ మున్నచో దేహగ్రహణ మనుపపన్న మగు" నను శంకాద్వయము నీశ్లోకమున పరిహరించుచు నీశ్వరానిత్యత్వపక్షమును గూడ నిరాకరించుచుండెను—

అపూర్వదేహేంద్రియాదిగ్రహణము జన్మమనబడును. పూర్వగృహీతదేహేంద్రియాదివియోగము వ్యయ (మృతి) మనబడును. ఈరెంటిని తార్కికులు ప్రేత్యభావ మందురు. ఈజన్మవ్యయములే "జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ" అను వచనముచే చెప్పబడినవి. ఈరెండును ధర్మాధర్మ వశమున గలుగుచుండును. ధర్మాధర్మవశత్వము— దేహాభిమానియు నజ్ఞుడు నగు జీవునకు కర్మాధికారమువలన ప్రాప్తించుచుండును. ఇది యిట్లుండ సర్వకారణుడు సర్వజ్ఞుడు నగు ఈశ్వరు డీవిధ మగు దేహమును గ్రహించుట యనుపపన్న మనుట యుక్తము. అట్లు కానిచో శ్రీకృష్ణునియొక్క శరీరము (1) స్థూలభూతకార్యమా? లేక (2) సూక్ష్మభూతకార్యమా? స్థూలభూత కార్యమను ప్రథమపక్షమున (1) వ్యష్టిరూపమా? లేక (2) సమష్టిరూపమా? వ్యష్టిరూప మన్నచో జాగ్రదవస్థయు, అస్మదాదిసామ్యము ననివార్యము. సమష్టిరూపమన్నచో సమష్ట్యుపాధికు డగుటవలన విరాడ్జీవరూప

త్వము శ్రీకృష్ణుని కసంభావ్యము. సూక్ష్మభూతకార్యము శ్రీకృష్ణశరీర మను ద్వితీయపక్షమున నట్టి శరీము (1) వ్యష్టిరూపమా? లేక (2) సమష్టిరూపమా? వ్యష్టిరూప మన్నచో స్వప్నావస్థయు, అస్మదాది తుల్యత్వముసంభవించును. సమష్టిరూపమన్నచో సమష్ట్యుపాధికుండగుటవలన హిరణ్యగర్భజీవస్వరూపత్వము సంభవించును. ఈ చెప్పుటవలన తేలిన యాశయమేమి? పరమేశ్వరునకు జీవావిష్టము కాని భౌతికదేహము సంభవింపదని సిద్ధమగుచున్నది. జీవావిష్టమగు శరీరమునందు శ్రీకృష్ణపరమాత్మ భూతావేశమువలె ప్రవేశించెనని చెప్పుటయు పొసగదు. ఆశరీరమునందు జీవునకు భోగ మంగీకరింపనిచో నంతర్యామిరూపు డగు పరమేశ్వరునకు సర్వశరీరప్రవేశము సిద్ధమగుచుండ శరీరవిశేషము నొప్పుట (భూతావేశమువలె జీవ శరీరమునందు ప్రవేశించెనని చెప్పుట) వ్యర్థ మగును. భోగమే లేదనినచో (భోగాయతనమగు) జీవశరీర త్వమే యనుపపన్న మగును కాన నీశ్వరశరీము భౌతికశరీరము కాదని పూర్వార్ధముచే చెప్పుచుండెను. "అజోఽపిసన్" (పుట్టుకలేనివాడు) అను విశేషణముచే, నీశ్వరుడు పూర్వమునందులేని మరియొకశరీరమును ధరింపడని సూచిత మయ్యెను. "అవ్యయాత్మాసన్" (నాశములేనివాడు) అను విశేషణముచే నీశ్వరునకు పూర్వదేహావిచ్ఛేదము నిరాకృత మయ్యెను. "భూతానా మీశ్వరోఽపిసన్" (బ్రహ్మాదిస్తంబపర్యంత మగు సర్వభూతములకు ప్రభువు) అను విశేషణముచే నీశ్వరుకు ధర్మాధర్మములకు వశవర్తి కాడని సూచిత మైనది. అట్లగుచో నీశ్వరునకు దేహాగ్రహణమెట్లుపపన్న మగు ననుశంకను ఉత్తరార్ధముచే తొలగించు చుండెను "ప్రకృతిం స్వాం" అఘటనఘటనాసమర్థయు విచిత్రానేకశక్తిమతియు స్వోపాధిభూతయునగు మాయను, "అధిష్ఠాయ" చిదాభాసచే వశపరకొని "సంభవామి" ఆ మాయాపరిణామ విశేషములచేతనే దేహవంతుడువలె, పుట్టినవానువలె నయ్యెదను. అనాదియగు మాయయే నాకు ఉపాధియై యెల్లపుడుం డునది. గాన నిత్యయై, జగత్కారణత్వ సంపాదికయై మదిచ్ఛానువర్తినియై, విశుద్ధసత్వమయి యగుటచే నాకు మూర్తియైయుండును. అట్టి మాయావిశిష్టుడనగు నాకు అజత్వము, అవ్యయత్వము, ఈశ్వరత్వము ఉపపన్నము లగును. కాన నట్టి నిత్యమగు దేహముతోడనే నీకును, సూర్యునకును గూడ నుపదేశించితి ననుట యుపపన్నము. "ఆకాశశరీరం బ్రహ్మ" (బ్రహ్మము అవ్యాకృతాకాశ శరీరకము) అను శ్రుతియు "ఆకాశ స్తల్లింగాత్" అను న్యాయము నీశ్వరుడు మాయామాత్రవిగ్రహుడేయని తెల్పుచున్నవి. "ఈశ్వ రుని శరీరము భౌతికశరీరమే కానిచో, భౌతికశరీరధర్మములగు మనుష్యత్వాదుల ప్రతీతి యెట్లు సంభ వించుచున్నది" అను శంకను "ఆత్మమాయయా" అను పదముచే తొలగించుచుండెను. నాసంబంధమగు మాయచేతనే లోకానుగ్రహమునకై నాయందు మనుష్యత్వాదిప్రతీతి కలుగుచున్నది. గాని వస్తుస్థితిచే నాయందు మనుష్యత్వాదిధర్మము లేవియు లేవని భావము. ఈవిషయమునే మోక్షధర్మమున భగవం తుడు నారదున కిట్లుపదేశించెను. "మాయాహ్యేషా మయా సృష్టా య న్మాం పశ్యసి నారద! । సర్వభూత గుణై ర్యుక్తం న తు మాం ద్రష్టు మర్హసి॥" (ఓ నారదా! యీమాయ నాచే సృజింపబడినది. దీనినే నన్నుగా జూచుచుంటివి. కాని సర్వభూతగుణములతో గూడిన (కారణోపాధికుడనగు) నన్ను చర్మ చక్షువుతో జూడజాలవు) మఱియు నీవిషయమునే శ్రీశంకరభగవత్పాదులు గూడ గీతాభాష్యాదియందు "సచ భగవాన్ జ్ఞానైశ్వర్య బల వీర్య తేజోభిః సదా సంపన్న స్త్రిగుణాత్మికాం వైష్ణవీం స్వాం మాయాం ప్రకృతిం వశీకృత్యాఽజోఽవ్యయో భూతానామీశ్వరో నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావోఽపిసన్ స్వమాయయా దేహవా నివ జాత ఇవచ లోకానుగ్రహం కుర్వన్నక్ష్యతే స్వప్రయోజనాభావేఽపి భూతానుజిఘృక్షయా" అని చెప్పియుండిరి. కొందరు వ్యాఖ్యాతలుగూడ పైవిధముగనే స్వేచ్ఛానిర్మితము, మాయామయము దివ్యము నగు స్వరూపముచే నవతరించె నని వ్యాఖ్యానించిరి. "నిత్యో యః కారణోపాధిః మాయాఖ్యోఽ నేకశక్తిమాన్ । స ఏవ భగవద్దేహ ఇతి భాష్యకృతాం మతమ్॥" (మాయాభిధానకము, విచిత్రానేక శక్తులు కలదియు నగు కారణోపాధియే భగవద్దేహ మని భాష్యకారుల యభిప్రాయము.) అను నీశ్లోక ముగూడ నిరుక్తవిషయమును ధృవపరచుచున్నది. మరికొందరు పరమేశ్వరునకు దేహదేహిభావమును దలపక నిత్యుడు, విభువు, సచ్చిదానందఘనుడు, భగవంతుడు, వాసుదేవుడు, పరిపూర్ణుడు, నిర్గుణుడు-

నేపరమాత్మ యగునో యాపరమాత్మయే స్వస్వరూపవిగ్రహము కలవాడగును. స్వేతరమగు- భౌతిక మగునదికాని, మాయికమగునదికాని యగు శరీరము పరమేశ్వరునకు లేదని చెప్పుదురు. ఈపక్షమున నిట్లు యోజింపవలెను. "ఆకాశవ త్సర్వగతశ్చ నిత్యః" "అవినాశీ వా అరేయ మాత్మాఽనుచ్ఛిత్తిధర్మా" అను మొదలగు శ్రుత్యుక్తరీతిని "అసంభవస్తు సతోఽనుపపత్తేః" "ఆత్మా శ్రుతే ర్నిత్యత్వాచ్చ తాభ్యః" ఇత్యాది న్యాయానుసారము వస్తుస్థితి ననుసరించి నేను జన్మవినాశరహితుడను, సర్వావభాసకుడను, సర్వ జగత్కారణ మాయధిష్ఠాన మగుటచే సర్వభూతేశ్వరుడను అయినను "స్వాం ప్రకృతిం" దచ్చిదానందఘ నైకరసస్వరూపమగుస్వభావ (నిజస్వరూప)మును (ఇటప్రకృతిశబ్దముమాయావాచకము. గానతద్వ్యావృత్తి కొరకు 'స్వాం' అని ప్రయోగించెను) "అధిష్ఠాయ" అధిష్ఠించియే (స్వస్వరూపావస్థితుడ నయియే) "సంభవామి" దేహదేహిభావమును విడచియే దేహవంతునివలె వ్యవహరించెదను. అట్లగుచో దేహవం తుడుకాని పరమేశ్వరునియందు దేహప్రతీతి యెట్లు సంభవించుచున్నది? అనునాశంకపై జెప్పుచున్నాడు. "ఆత్మమాయయా" నిర్గుణుడను శుద్ధుడను, సచ్చిదానందరసఘనుడను, వాసుదేవుడను, భగవంతుడను, దేహదేహిభావశూన్యుడను అగు నాయందు దేహప్రతీతి స్వీయమాయచేతనే యగుచున్నది. (మాయా మాత్రకల్పితమే) అని యాశయము. "కృష్ణ మేన మవేహి త్వ మాత్మాన మఖిలాత్మనాం। జగద్ధితాయ సోఽప్యత్ర దేహీవాఽఽభాతి మాయయా" (ఈశ్రీకృష్ణపరమాత్మను సమస్తజనులకు నాత్మనుగ దెలిసికొ నుము. ఆపరమాత్మయే జగములకు మేలుకూర్చువాడై యీభూమియందు స్వీయమాయచే దేహవంతుడు వలె భాసించుచుండెను.) "అహో! భాగ్య మహో భాగ్యం నంద గోప వ్రజౌకసాం। యన్మిత్రం పర మానందం పూర్ణం బ్రహ్మ సనాతనం॥" (నందగోపుని పల్లెయందున్నవారి కెంతభాగ్య మబ్బెను. సనాతన మగు పరిపూర్ణానంద పరబ్రహ్మము వారి కాప్తమిత్రు డయ్యెను. కాన వారికెంత భాగ్య మబ్బెను.) అను నీరెండు శ్లోకములు పైయర్థమును పోషించుచున్నవి. మఱికొందరు— నిత్యుడు, నిరవయవుడు, నిర్వికా రుడు, పరమానందరసస్వరూపుడు నగు పరమాత్మకు అవయవావయవిభావము నొప్పి వాస్తవికదేహము కల దని తలచుచుండిరి. కాన "నిర్వ్యక్తికం బ్రవాణస్తు నాస్మాభి ర్వినివార్యతే" అను న్యాయానుసారము వారి మతమును ఖండింపబూనము. అట్టి వాస్తవికదేహమే సంభవించుచో నది యటులే యగుగాక. విస్తృత వ్యర్థవిచారణతో నేమి ప్రయోజనము? ॥౬॥

శంకరానందీయము:— "కర్మణా బధ్యతే జంతుః కర్మణైవ ప్రలీయతే" (ప్రతిజంతువు కర్మము చేతనే పుట్టుచుండును; గిట్టుచుండును.) అను స్మృత్యుక్తరీతిని జన్మమరణములకు హేతువులగు పుణ్య పాపకర్మలు లేమింజేసి స్వతంత్రుడవగు నీకు జన్మాదులెట్లు సంభవించును? అను నాశంకకు సమాధానముగ నాకీజన్మమరణములు మాయచేతనే కలుగుచున్నవి. కాని, లోకులకువలె పుణ్యపాపకర్మలచే కలుగుటలేదని యీశ్లోకమున జెప్పుచున్నాడు. 'అజః' (ఎప్పుడును, దేనివల్లను పుట్టనివాడు) "న తస్య కశ్చి జ్జనితా న చాధిపః" (ఆపరమేశ్వరునకు జనకుడుగాని, ప్రభువుగాని యెవ్వడును లేడు) అను శ్రుత్యనుసారము జన్మాదిహేతువులగు ఉపాదానాదులు లేమింజేసి జన్మరహితుడనే యగుదును. మఱియు నటులే "అవ్య యాత్మా" నిరవయవుడ నగుటచే వినాశకారణసామగ్రీసంబంధము సంభవింపదు. నాశక్రియలకు విషయము కాని స్వభావముకలవాడను, (అనగా "అజో నిత్యః" అను శ్రుత్యుక్తరీతిని నేనెల్లపుడు నిత్యుడనేగాని, షడ్వికారమగు నాశము కలవాడనుకాను.) "అజః అవ్యయాత్మా" అని విశేషణద్వయముచే తదంతరాళ పతితములైన వికారము లేవియు లేనివాడనని ద్యోతన చేయబడెను. కర్మనిమిత్తజన్మాదికము లేకపోయి నను నీకు ఈశ్వరుడు, నియంతయు వేరొకడు కలడా? యను ప్రశ్నకు సమాధానముగ "భూతానా మీశ్వ రోపి సన్" అని జెప్పుచున్నాడు. "ఏష సర్వేశ్వరః" అను శ్రుతిచొప్పున బ్రహ్మాదిస్తంబపర్యంత మగు సర్వభూతములకు నేనే సన్నిధిమాత్రముచేతనే ప్రభువును, నియంతను యగుదును గాని "న చాధిపః"

అను శ్రుతిచొప్పున నితరుని కెవనికిని నియోగవిషయుడను కాను ఈవిధముగ నజుడను, అవ్యయుడను, సర్వభూతేశ్వరుడనైనను వికారరహిత పరమాత్మ నగుదును. అట్టి నేనే "ప్రకృతిం" "మాయాం తు ప్రకృతిం విద్యాత్" అను శ్రుతిచొప్పున ప్రకర్షతో కృతి (సృష్ట్యాదిక్రియ) దేని సకాశమునుండి యగునో అట్టి త్రిగుణాత్మికయగు మాయ ప్రకృతి యనబడును. "స్వాం" "కార్యోపాధి రయం జీవః కారణోపాధి రీశ్వరః" అను శ్రుత్యుక్తరీతిని తన కుపాధిభూతము, అవ్యక్తసంజ్ఞికము నగునట్టి మాయ నధిష్ఠించి (ఆమాయయందును, మాయాకార్యమునందును "నేను నాది" అను భావనజేసి) "ఆత్మమాయయా సంభవామి" ఆత్మాధీనమగు మాయచే సంభవించెదను. లేక సూర్యునివిడచి కాంతియు, నగ్నిని విడచి ఉష్ణత్వము వేరుగ నుండనట్లు నన్ను విడచి మాయయనునది వేరుగ సంభవింపదు గాన మదభిన్నమాయ "ఆత్మమాయ" యనబడును. ఈవిషయమునే "దేవాత్మశక్తిం స్వగుణై ర్నిగూఢాం" అను శ్రుతియు స్థిరపరచుచున్నది. అట్లుకానిచో (పరమేశ్వరునికంటె మాయ భిన్నముగనే యున్నదనినచో) నద్వైతహానియు, శ్రుతివిరోధము ప్రాప్తించెడిని. కాన దహనశక్తి వహ్న్యభిన్నమైనటుల మదభిన్నము, ప్రకృతిశబ్దితము నగు మాయచేతనే నేను జన్మవంతుడ నగుచుంటిని. కాని వస్తుతః జన్మవంతుడను గాను. ఏమన, పరమార్థతః జన్మవంతుడనే యన్నచో "నిష్కలం నిష్క్రియం శాంతం, న జాయతే మ్రియతేవా విపశ్చిత్" అనుశ్రుతులకు విరోధముసంభవించును. కాన నేనుమాయచేతనే దేవాదులయందు సంభవించుచుంటిని. ఈవిధముగ తత్పదార్థ మగు నీశ్వరుని జన్మాదికము మాయిక మని బోధిత మగుటచే త్వంపదార్థ మగు జీవుడీశ్వరాభిన్ను డగుటవలన జీవుని జన్మాదికము గూడ నావిద్యకమే యని సూచింపబడెను.

భాష్యోత్కర్షదీపిక:— పరమేశ్వరునియందు శరీరశరీరిభావము సంభవింపదు. మరేమనిన? నిత్యుడు, విభువు, సచ్చిదానందఘనుడు, భగవంతుడు వాసుదేవుఁడు (నగు నేను) పరిపూర్ణుఁడు, నిర్గుణుఁడు పరమాత్మ జన్మవినాశాది రహితుడు జగత్కారణు డగుటచేఁ సర్వభూతముల కీశ్వరుఁడనైనను నిజరూప మగు సచ్చిదానందఘనైక రసస్వరూప మగు స్వభావము నధిష్ఠించి (అనగా స్వస్వరూపావస్థితుడనై) శరీరశరీరిభావము లేకుండగనే దేహివలె వ్యవహరించుచుంటిని. అట్లగుచో దేహశూన్యు డగు సచ్చిదానందఘనుని యందు శరీరిత్వప్రతీతి యెట్లుపొసగు నను శంకను తొలగించుటకు "ఆత్మమాయయా" అని చెప్పెను. అనగా నిర్గుణుఁడు, శుద్ధుఁడు, సచ్చిదానందఘనుడు, శరీరశరీరిభావశూన్యుఁడు, భగవంతుడు, వాసుదేవుడు నగు నాయందు శరీరశరీరిభావప్రతీతి మాయామాత్ర మని యర్థము. కనుకనే "కృష్ణమేన మవేహి త్వమాత్మాన మఖిలాత్మనాం। జగద్ధితాయ సోఽప్యత్ర దేహీవాఽఽభాతి మాయయా"అని శ్రీమద్భాగవతమునందు 'దేహీవ' (శరీరముఁకలవాడువలె) అని చెప్పబడెను. శ్రీమద్భాగవతమునందే "అహో! భాగ్యమహో! భాగ్యం నన్దగోపవ్రజౌకసాం। యన్మిత్రం పరమానన్దం పూర్ణం బ్రహ్మ సనాతనం" అని పరిపూర్ణరూపము పరమానందరూపమునగు బ్రహ్మమే శరీరివలె గోపగోపికలకు మిత్రరూపమువలె భాసించెనని చెప్పుచుండెను. అని కొందరు చెప్పుచుండిరి.

ఈవిషయమున కొంత విచారింపదగియున్నది. పరమేశ్వరునియందు శరీరశరీరిభావము లేదనిచెప్పుట "మాయచే శరీరశరీరిభావము పరమేశ్వరునియందు కలదు. వాస్తవికముగ శరీరశరీరభావములేదు" అని యంగీకరించిన భగవద్భాష్యకారుల మతమునకు విరుద్ధ మగుటచే నుపాదేయము కాదు.

నిత్యుడు, అందునను నిర్గుణుడు, "అథాత ఆదేశో నేతినేతి। నేదం యదిద ముపాసతే। ఏక మేవాద్వితీయం। సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ। విజ్ఞానమానన్దం బ్రహ్మ। అస్థూలమన ణ్వహ్రస్వమదీర్ఘం। యత్రనాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా। యోవై భూమా త త్సుఖం। యతో వాచో నివర్తన్తే। అప్రాప్య మనసా సహ। త దేత దపూర్వ మనపర మనన్తర మబాహ్య మయ మాత్మా బ్రహ్మ

సర్వానుభూః॥ నిష్కలం నిష్క్రియం శాన్తం నిరవద్యం నిరంజనం । అపాణిపాదం" ఇత్యాదిశ్రుతితాత్పర్యసిద్ధమగు పరమాత్మయే పరమాత్మవిగ్రహ మని చెప్పుటయు పొసగదు.

ఎందువలననిన? అట్టి విగ్రహము (1) సాకారమా? (2) లేక నిరాకారమా? సాకారమను పక్షమున (1) నిర్గుణమగు పరమాత్మయొక్క పరిణామమా? (2) లేక వివర్తమా? నిర్వికారునకు వికారస్వరూపమగు పరిణామము సంభవింపనందున పరిణామమను పక్షము సంభవింపదు అట్లుకాక నిర్వికారునకు కూడ వికారస్వరూప మగు పరిణామ మంగీకరించినచో నవికారియగు పరమాత్మ కనిత్యత్వము సంభవించెడిని. వివర్తమను పక్షమునందు వివర్తమును సాధించెడి మాయ నవశ్య మంగీకరింపవలెను. అట్లంగీకరించిన నట్టి భగవద్దేహము మాయికమైయుండ "భగవద్దేహము మాయికము కాదు." అని చెప్పుట యసంగతము. కాన భగవద్దేహము సాకారమను ప్రథమపక్షము సమంజసముకాదు. ఇక నిరాకార మను ద్వితీయ పక్షమును విచారింతము. సర్వాకారశూన్యుడని యంగీకరించి తిరిగి విశేషాకారముచే గ్రహింపబడువాడు కాన సవిగ్రహు డని చెప్పుట స్వవచన వ్యాఘాత మగును కాన భగవద్విగ్రహము నిరాకారమని చెప్పుటయు పొసగదు. మరియు అట్టి భగవద్విగ్రహము (1) హస్తపాదాదులు కలదా? లేక హస్తపాదాదులు లేనిదా? హస్తపాదాదులు కలదను ప్రథమపక్షమున నట్టి హస్తపాదాదులు (1) దృశ్యములా? లేక (2) అదృశ్యములా? దృశ్యములను ప్రథమపక్షమున భగవద్విగ్రహము పంచభూతకార్యము కానందున మాయికమని యవశ్య మంగీకరింపవలెను. అదృశ్యమను ద్వితీయపక్షమున భక్తులకు దర్శనాదులు సంభవింపక పోయెడిని. కాన ద్వితీయపక్షము కూడ సంభవింపదు. భగవద్విగ్రహసంబంధ మగు హస్తపాదాదు లదృశ్యములైనను మాయచే దృశ్యము లగును. కాన భక్తులకు దర్శనాదిలోపము సంభవింపదనెదవా? అట్లగుచో నట్టి హస్తపాదాదులు (1) పరమాణ్వాదులవలె యదృశ్యములా? (2) లేక బ్రహ్మస్వరూప మగుటచే నదృశ్యములా? పరమాణ్వాదులవలె నదృశ్యములను ప్రథమపక్షమున పరమాణ్వాదులు యోగులకు యోగబలముచే నక్షిగోచరములు గాన నట్లే భగవద్విగ్రహ సంబంధమగు హస్తపాదాదులు గూడ యోగుల కక్షిగోచరములు కావలసివచ్చును. గాన భగవద్విగ్రహసంబంధ మగు హస్తపాదాదులు పరమాణ్వాదులవలె నదృశ్యము లను ప్రథమపక్షము సమంజసముకాదు. ఇక బ్రహ్మస్వరూపముచే నదృశ్యము లను ద్వితీయపక్షమునందు హస్తపాదాదు లవయవములు. అట్టి యవయవములు కలది భగవద్విగ్రహమనిన స్వశిష్యముఖబంధన (ముఖపిధాన) రూపమగు వచనమాత్రమే యగునుకాని స్వేష్టము సిద్ధింపనేరదు. ఈ చెప్పుటవలన నేతత్పక్షము ననుసరించి క్లిష్టకల్పనచే శ్లోకయోజనకూడ నిరాకృతము.

ఉదాహృతవచనద్వయము గూడ భాష్యకారుల మతమునందు లెస్సగ నుపపన్న మగును. కాన సచ్చిదానందస్వరూపుడు, మాయావిశిష్టుడు, "యతోవా ఇమాని భూతాని జాయంతే । యేన జాతాని జీవంతి । యత్ప్రయంత్యభిసంవిశంతి" "యత స్సర్వాణి భూతాని భవం త్యాదియుగాగమే । యస్మిం శ్చ ప్రలయం యాంతి పునరేవ యుగక్షయే" "జన్మాద్యస్య యతః" ఇత్యాది శ్రుతిస్మృతిన్యాయములచే జగత్కారణప్రతిపాదితుడు, శుద్ధబుద్ధముక్తస్వభావుడు, అశరీరి, సర్వేశ్వరుడు, మాయానియంత యగు పరమాత్మ సాధకానుగ్రహార్థమై తన మాయచే లీలావిగ్రహమును గ్రహించి జన్మించినవాడువలె, విగ్రహవంతుడువలె భాసించుచుండె ననెడి మతము శ్రుతిస్మృతీతిహాసపురాణానుగ్రహీతం బగు మతము. ఈమతమే సర్వజ్ఞులు, భాష్యకర్తలు నగు శ్రీశంకరభగవత్పాదుల మతము. ఈమతమే శరణ బొందదగినది.

'భగవంతునిశరీరము కర్మవలనజనించినదికాదు. కనుకనే 'అజోఽపిసన్' అనిచెప్పబడెను. అట్లగుచో భగవంతుడగు శ్రీకృష్ణునిదేహము జన్మించుటకు కారణమేది? అవిద్య యనెదమా? భగవంతుని కవిద్యయే లేనందున నదియు పొసగదు. జీవావిద్యయే భగవద్దేహమున కుపాదాన మనెదమా?. జీవావిద్యవలన జనించెడి శుక్తిరజతాదులువలె భగవద్దేహముకూడ తుచ్ఛమయ్యెడిని. చిన్మాత్రముభగవద్దేహమున కుపాదానమనిన చిత్తునకు

సాకారత్వము సంభవింపనందున నదియు సంభవముకాదు. చిత్తునకు సాకారత్వము సంభవించు ననినను చిత్తు యింద్రియగోచరము కానందున తదుపాదానక మగు భగవచ్ఛరీరముకూడ యింద్రియగోచరము కాకపోయెడిని. కాన దేవకీగర్భప్రవేశ, జనన, బాల్య, కౌమార, పౌగండ, యౌవనాది ప్రతీతివిషయ మగు భగవద్దేహము దేని నవలంబనము జేసుకొని జన్మించెను? అని ప్రశ్నించిన "ప్రకృతిం స్వాం" జీవాత్మలు పంచభూతాత్మక మగు ప్రకృతిని యాధారముగ జేసుకొని జన్మాదులను పొందుచుండిరి. నేనైతే ప్రత్యగ్రూపముకంటె వేరుకాని "ప్రకృతిం" ప్రత్యక్చైతన్యము నధిష్ఠించి, "ఆత్మమాయయా" స్వీయమాయచే జన్మాదులను పొందుచుంటిని, ఒకానొకమాయావి తాను స్వస్థానమునందే యున్నవాడైనను యస్వశ్వుడైనను, స్థూలసూక్ష్మభూతములను స్వీకరింపకయే కేవలమాయచేత తనతోసమానమగు రెండవమాయావిని సూత్రమార్గముచే గగనము నధిష్ఠించు వానిని యెట్లు సృజియించునో. అట్లే నేనును కూటస్థచిన్మాత్రుడనై, అగ్రాహ్యుడనై నామాయచే చిన్మయమగు నాయొక్క శరీరమును సృజించెదను. అట్టి శరీరమునకు బాల్యాద్యవస్థలు సూత్రారోహణమువలె చూపించెదను. కాని లౌకికమాయావి తన మాయ నుపసంహరించుచు రెండవవాడగు మాయావినికూడ నుపసంహరించును. నేనైతే నామాయ నుపసంహారమొనరింపను. నాదేహమును యుపసంహరించను. ఇదియే లౌకికమాయావికిని, నాకునుగల విశేషము. ఇట్లగుచో హిరణ్యశ్మశ్రుత్వాది లక్షణములుకల విగ్రహముతోగూడిన చేతనుని "అంతస్తద్ధర్మోపదేశాత్" ఇత్యాదిన్యాయసిద్ధమగు వియదాద్యుపాదానలక్షణమగు సర్వేశ్వరత్వ ముపపన్నమగును. మఱియొకవిధమున యుపపన్నము గానేరదు. కాన పరమేశ్వరునకు మాయామయశరీరము నిత్యమని సిద్ధము. "హిరణ్యశ్మశ్రుత్వాదిలక్షణమగు నొక దేహముచేతనే సూర్యున కుపదేశించి నీకుగూడ నుపదేశించుచుంటిని." అని కొందరు వర్ణించుచుండిరి.

ఈ విషయమున కొంచెము చెప్పవలసియున్నది. నియమ్యదేహముకంటె వేరుగ నియామకదేహము లేనందున నొక దేహముచేతనే నుపదేశించుచుంటి ననునది యుపపన్నముగాదు, మఱియు హిరణ్యశ్మశ్రుత్వాది ధర్మవిశిష్టమగు నాదిత్యాంతర్యామిదేహమే శ్రీకృష్ణదేహమగుచో శ్రీకృష్ణదేహమటులే హిరణ్యశ్మశ్రుత్వాదిలక్షణములు కలదియే కనుపించవలసివచ్చును. మేఘశ్యామత్వాదిలక్షణములు కలదిగ కనుపించకపోయెడిని. మాయచే నట్లు కనుపించె ననెదరా! అంతకంటె హిరణ్యశ్మశ్రుత్వాదివిశిష్టదేహములు సవిశేషములు కాన మాయికము లనియు, అందుచే కృష్ణాదివిగ్రహములు పరంపరయామాయికము లని భాష్యవిరుద్ధకల్పనముకంటె పరమేశ్వరుడశరీరుడైనను సాధకానుగ్రహార్థమాదిత్యాంతర్యామిరూపముచే కృష్ణాదిదేహాత్మస్వరూపముచేతను, మాయచే నజస్థానము సంభవించునని వర్ణించుట శ్రేష్ఠము. ఒకానొక లౌకికమాయావి అనునది మొదలుకొని దృష్టాంతపురస్సరముగ జెప్పబడినవిషయముకూడ సమంజసము కాదు. అట్లగుచో భగవంతుడగు వాసుదేవునిచే మొట్టమొదట నాలుగు బాహువులు కల రూపము చూపింపబడి తిరిగి రెండుభుజములు కల రూపము జూపింపబడెను. దానిని యంతర్హిత మొనరించి, తిరిగి యారూపమే ప్రకటితమను ప్రసిద్ధికి విరోధము వాటిల్లును. అట్లుకానిచో ననంతమగు మోహిన్యాది పరమేశ్వరదేహము లొకసారియే కనుపింపవలసివచ్చును. కాన పరమేశ్వరుడు భక్తులనిమిత్తము ఆయా విగ్రహముల నావిర్భవింపజేయును. తిరిగి యాదేహములను తిరోధాన మొదరించునని యవశ్య మంగీకరింపవలయును. "అజోఽపి" ఇత్యాద్యాక్షేపణముచే భాష్యకారోక్త వ్యాఖ్యానముచే పరమేశ్వరుడగు శ్రీకృష్ణపరమాత్మకు జీవునికంటె వైలక్షణ్యము కనుపించుచుండ భాష్యవిరుద్ధము, క్లిష్టము, అప్రసిద్ధమునగు నర్థము కల్పించుట యనుచితము. కాన "ఏతే నాహం" ఇత్యాదికముచే కొందరిచే వర్ణింపబడిన యాశయము నిరాకృతము. కనుకనే యీశ్వర దేహాభిప్రాయముచే నర్జునుడు ప్రశ్నించెనని పూర్వమునందు జెప్పబడిన కొందరి యభిప్రాయము పరమేశ్వరునకు వాస్తవదేహము లేనందున తొలగింపబడెను.

కాన నో శ్రీకృష్ణా! నీవు కూడ సర్వజ్ఞుడవే, జీవుడవే కాదు, అట్టి నీవాదిత్యునిగూర్చి యుపదేశించుట విరుద్ధము అని మూఢాభిప్రాయముచే నర్జునుడు ప్రశ్నించెను "నేను జీవునివలె దగ్మాకర్మాది పరతంత్రుడను కానందున నజుడను, అవ్యయాత్మను, భూతము లీశ్వరుడను. అట్టివాడ నైనను నా ప్రకృతి నధిష్ఠించి స్వమాయచే సంభవించుచుంటిని" అని చెప్పుటచే నీశ్వరుడను, సర్వజ్ఞుండ నగు నేను సర్గాదియం దుపదేశమునకొరకే యోగ్యమగు విగ్రహమును ధరించి, సూర్యునికొరకే యోగము నుపదేశించితినో ఆ నేనే యిప్పుడు కూడ నీకొరకా యోగము నుపదేశించితి నను యుక్తము సమంజసము.

పరమార్థప్రప.— శ్రీకృష్ణపరమాత్మ తన కీశ్వరత్వమును ప్రకటించుచు నిట్లు చెప్పదొడగెను. "అజః" అనుత్పత్తి ధర్మముకలవాడనై, "అవ్యయాత్మా" అవినాశ ధర్మముకలవాడనై, "భూతానామీశ్వరః" భూతములకు ప్రభువునై (కర్మపారతంత్ర్యరహితుడనై) "సంభవామి" లేశ్వరత లోపించని సర్వజ్ఞత్వాది గుణములు కలవాడనై యగుచుంటిని. "శ్రీకృష్ణపరమాత్మ యీశ్వరు డగుచో నీశ్వరునకు లింగదేహాదులు లేనందున జన్మ మెట్లు పొందగును." అను నాశంకను తొలగించుటకు 'ప్రకృతిం' అని చెప్పుచుండెను. 'స్వాం' నాయందధ్యస్తము, శుద్ధసత్త్వాత్మికము నగు ప్రకృతి నధిష్ఠించి అనగా స్వేచ్ఛానిర్మిత శుద్ధసత్త్వాత్మకమూర్తిచే నవతరించుచుంటిని. ఈవిషయమే "సతో హి మాయయా జన్మ జాయతె నతు తత్త్వతః ॥ అసతో మాయయా జన్మ తత్త్వతో నహి యుజ్యతె। వంధ్యాపుత్రో న తత్త్వేన మాయయా నాపి జాయతె" సద్రూపమునకు మాయచే జన్మ సంభవించును. తత్త్వమువలన సంభవింపదు. అసత్తునకు మాయచే జన్మ యథార్థముగ సంభవింపదు. ఈవిషయమున దృష్టాంతము— వంధ్యా (గొడ్డురాలి) పుత్రుడు తత్త్వమువలన నప్రసిద్ధుడు మాయచేతను జన్మింపడు.

నీలకంఠీయము:— "నీవు సర్వజ్ఞుడవైన నేమి? జీవులగు యోగులకు సర్వజ్ఞత్వము ప్రసిద్ధమే కాన నీవుకూడ పూర్వజన్మస్మృతికల జీవుడవె" అను శంకను 'అజః' అను శ్లోకముచే తొలగించుచుండెను. దేవత్వము కంటె వేరుపరుపబడిన యాత్మ కజత్వము, అవ్యయత్వము "నత్వేవాహం జాతునాసం" అను శ్లోకమునందు సాధింపబడెను. ఈశ్లోకమునందు దేహవిశిష్టమగు నీశ్వరున కజత్వము, అవ్యయత్వము "ఈశ్వరోపి సన్" అను దానిచే జెప్పబడుచుండెను. దేహవ్యతిరిక్తాత్మదామునకు కూడ నీశ్వరత్వము "తత్త్వమసి" "అహం బ్రహ్మాస్మి" ఇత్యాదిశ్రుతులవలన బ్రసిద్ధమే. కాన దేహవిశిష్టునకే యజత్వము, నిత్యత్వము యిచట దృఢము జేయబడుచుండెను. అట్లు కానిచో పరమాత్మ కనిత్యత్వము ప్రాప్తించెడిని. ఆదిత్యాంతర్యామి యగు పరమేశ్వరుని హిరణ్యశ్మశ్రుత్వాదివిశిష్టమగు దేహము కర్మవలన జన్మించినది కాదుగాన నుత్పత్తి వినాశములు గలది గాదు. కర్మఫలమునకు పరాకాష్ఠ (చివరిహద్దు) హైరణ్యగర్భశరీరప్రాప్తియే. "పురుషో హ వై నారాయణోఽకామయత అత్యతిష్ఠేయం సర్వాణి భూతాని అహ మేవేదం సర్వం స్యామితి। స ఏతం పురుష మేధం పంచరాత్రం యజ్ఞక్రతు మపశ్యత్" ఇత్యాదివాక్యములచే శతపథబ్రాహ్మణమునందు నారాయణాఖ్య పరమాత్మకు "సహస్రశీర్షాపురుషః సహస్రాక్షః సహస్రపాత్, స భూమిం విశ్వతో వృత్వా। అత్యతిష్ఠద్దశాంగులం" "పాదోస్య సర్వా భూతాని త్రిపాదస్యామృతం దివి" అను పురుషసూక్త ప్రతిపాదితమగునట్టియు, సర్వభూతముల నతిక్రమించి యున్నట్టియు, నీశ్వరునకు గూడ శరీరము పంచరాత్రమనెడి కర్మవిశేషఫలముగ శ్రూయమాణ మగుటవలన నీశ్వరుని దేహము గూడ కర్మాయత్తమగుటంజేసి యనిత్యమేయని శంకింపజనదు. శతపథబ్రాహ్మణముచే జెప్పబడు నారాయణుడు హిరణ్యగర్భుడే. అతనిదేహము పంచరాత్రాఖ్యకర్మవిశేషమువలన జనించినను పరమేశ్వరదేహ మట్టిది కాదు.

కాన నది నిరర్థకము. పూర్ణకాముడు, సర్వము నతిక్రమించియున్నట్టి పరమేశ్వరునకు "సర్వభూతముల నతిక్రమించియుండగలను" అని కోరుగ కామన సంభవింపదు. పరమేశ్వరునియందుగూడ కామన "సోఽకామయత బహుస్స్యాం ప్రజాయేయేతి" అను శ్రుతిప్రసిద్ధమే యనెదవా? నీవెంత శ్లాఘనీయప్రజ్ఞ కలవాడవు సాక్షాత్తు దేవతలకు ప్రభుడవగు నీవు "ఆప్తకామస్య కా స్పృహా" "లోకవత్తు లీలాకైవల్యం" అను శ్రుతిన్యాయములవలన నిస్పృహుడు, లీలచేతనే బ్రహ్మాండకోటులను సృజించునట్టి పరమేశ్వరుడునగు శ్రీకృష్ణపరమాత్మ కర్మకు సామ్యము ప్రార్థించునట్టి కింకరకృతమగు కర్మతో సామ్యము నాపాదించుచుంటివి. కాన భగవంతుని శరీరము కర్మవలన ప్రాప్తించునది కాదు. కనుకనే విరాట్స్వాత్మశరీరునకు భౌతికము సంభవింపదు గాన పరమేశ్వరదేహము భౌతికము కాదు. కాన "అజోపి సన్" అని చెప్పుట న్యాయమే.

పరమేశ్వరదేహము భౌతికము కాదన్నచో నికదాని కుపాదానకారణమేది? పరమేశ్వరునకు అవిద్య సంభవింపదు. కాన నది యీశ్వరదేహమున కుపాదానమగుట యుపపన్నముగాదు. జీవావిద్యోపాదానకము లగు శుక్తిరజతాదులు తుచ్ఛములు. అట్టి జీవావిద్య పరమేశ్వరదేహమున కుపాదానమని, శుక్తిరజతాదులవలె పరమేశ్వరదేహముగూడ తుచ్ఛము కావలసివచ్చును. పరమేశ్వరదేహము చిన్మాత్రమే యనిన దానికి సాకారత్వము పొసగకుండెడిని. అట్లగుచో (సాకారకమే కాదనినచో) నతీంద్రియము కావలసివచ్చును. కాన దేవకీగర్భప్రవేశజననబాల్యకౌమారపౌగండ యౌవనాది ప్రతీతివిషయమగు భగవద్దేహమునకు ఆలంబనమేదనిన వినుము "ప్రకృతిం స్వా మధిష్ఠాయ సంభవా మ్యాత్మమాయయా" దీనికి నిష్కృష్టాశయమిది— జీవాత్మలు అనాత్మభూతము, భౌతికమునగు ప్రకృతినధిష్ఠించి జన్మమును పొందుచుందురు. నేనైతే ప్రత్యక్చైతన్య రూపమగు ప్రకృతినే యధిష్ఠించి (ఇతరమగు యుపాదానమును గ్రహింపకయే) నాసంబంధమగు మాయచే జన్మించుచుంటిని. అదెట్లనిన? ఒకానొక మాయావి స్వయముగ స్వస్థానము నుండి యప్రచ్యుతస్వభావము కలవాడైనను యదృశ్యుడై స్థూలసూక్ష్మభూతములను గ్రహించకయే కేవలమాయచే తనతో సమానుడును, సూత్రమార్గముచే గగనము నధిష్ఠించుచున్నట్టియునగు రెండవ మాయావిని సృజియించును. ఇట్లే నేనును (కూటస్థచిన్మాత్రము) స్వమాయచే చిన్మయమగు శరీరము నాత్మకు సృజించెదను. అట్టి దేహమునకు బాల్యాద్యవస్థలు సూత్రారోహణమువలె చూపించుచుంటిని. ఇంతమాత్రమే విశేషము. లౌకికమాయావి మాయ నుపసంహరించుచు రెండవవాడగు సూత్రస్థమాయావినిగూడ యుపసంహరించును. నేనైతే నామాయ నుపసంహరింపనివాడనై నాదేహమునుకూడ నుపసంహరింపను. ఇట్లగుచో హిరణ్యశ్మశ్రుత్వాది లక్షణములతోగూడిన చైతన్యమునకు "అ తస్తద్ధర్మోపదేశాత్" ఇత్యాద న్యాయసిద్ధమగు నియదామ్యుపాదానత్వ స్వరూపమగు సర్వేశ్వరత్వము సంభవించును. మరియొకతీరున సంభవింపదు. కాన పరమేశ్వరునకు మాయామయమగు శరీరము నిత్యమని సిద్ధమగుచున్నది. కాన, నొకదేహముచేతనే సూర్యున కుపదేశించి యాదేహముచేతనే నీకు నుపదేశించుచుంటిని. మరియొకస్థలమునందుకూడ నాజగన్మూర్తి నిత్యమైనదే యని సాధారణముగ ప్రతిజ్ఞ చేయబడుచుండెను. "దేవానాం కార్యసిద్ధ్యర్థ మావిర్భవతి సా యదా । ఉత్పన్నేతి తదా లోకే సా నిత్యాప్యభిధీయతే" దేవతల కార్యసిద్ధ్యర్థ మెపుడు జగన్మూర్తి యావిర్భవించునో అపుడు లోకమునందు నిత్యమైనదైనను యాజగన్మూర్తి పుట్టెను అని చెప్పబడుచున్నది. సూర్యునకువలె నిత్యమైనను జగన్మూర్తికి యావిర్భావము నపేక్షించి బాల్యాదికము, ఉత్పత్త్యాదికము అంగీకరింపబడుచున్నది. భాష్యమునందైతే తన స్వరూపము ప్రకృతిరూపము వైష్ణవీత్రిగుణాత్మకము అగు మాయను స్వాధీనమొనరించుకొని యాత్మమాయచే దేహవంతునివలె, పుట్టినవానివలె కనబడుచుంటిని. పరమార్థమువలన లోకమువలెగాదు. అని వ్యాఖ్యానింపబడెను.

॥౬॥

గీ॥ యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత! ।
అభ్యుత్థాన మధర్మస్య తదాఽఽత్మానం సృజా మ్యహమ్ ॥ ॥౭॥

పదవిభాగము:— యదా– యదా– హి– ధర్మస్య– గ్లానిః– భవతి– భారత!– అభ్యుత్థానం– అధర్మస్య– తదా– ఆత్మానం– సృజామి– అహమ్ । ।౭॥

ప్రతిపదార్థము:— హే భారత! = ఓ భారతాన్వయసంభూతుఁడ వగు నో యర్జునా!; యదాయదా హి = ఏయేసమయములయందు; ధర్మస్య = వర్ణాశ్రమాచారాదులచే నూహింపఁదగిన ధర్మమునకు; గ్లానిః = హాని; భవతి = అగుచున్నదో; అధర్మస్య = అధర్మమునకు; అభ్యుత్థానం = అభివృద్ధి; భవతి = (ఈ పద మావృత్తము) అగుచున్నదో; తదా = అట్టిసమయములందు; అహం = నేను; మాయయా = (ఈ పద మధ్యాహార్యము) మాయచే; ఆత్మానం = నా స్వరూపమును; సృజామి = సృజియించుచుంటిని. ॥౭॥

శాంకరభాష్యమ్:—

తచ్చ జన్మ కదా కిమర్థం చేత్యుచ్యతే — యదేతి । యదా యదా హి ధర్మస్య గ్లాని ర్హాని ర్వర్ణాశ్రమాదిలక్షణస్య ప్రాణినా మభ్యుదయనిశ్శ్రేయససాధనస్య భవతి భారత! అభ్యుత్థాన ముద్భవోఽధర్మస్య తదాఽఽత్మానం సృజా మ్యహం మాయయా । ॥౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నీకట్టి మాయానిబంధనమగు జన్మ మెపుడు ప్రాప్తించును, యెందులకు ప్రాప్తించును? అనిన వినుము చెప్పెదను. భారతాన్వయసంభూతుడ వగు నో యర్జునా! ధర్మనాశన మగుచో ప్రాణుల కభ్యుదయ నిశ్శ్రేయసములు సమకూరవు. కాన, నభ్యుదయ నిశ్శ్రేయసములకు హేతువు ధర్మము. వర్ణాశ్రమాచారాదులచే నూహింపదగినట్టి యాధర్మమున కెపు డెపుడు హాని సంభవించునో, అధర్మ మెపుడు వృద్ధి నొందునో అపుడు మాయచే నాస్వరూపమును సృజియించెదను (అట్టిసమయమున నేనేనుమాయానిబంధనమగు దేహమును ధరియించెదను ॥౭॥

— ♦ ౪వ అధ్యాయము ౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ఇట్టి సచ్చిదానందఘనుడవగు నీ కెప్పు డెందులకు దేహివలె వ్యవహారము సంభవించునెదవా! వేదవిహితము, ప్రాణుల కభ్యుదయ నిశ్శ్రేయసములకు హేతువు, వర్ణాశ్రమతదాచారములచే వ్యంగ్యము, ప్రవృత్తినివృత్తిరూపము నగు ధర్మమున కెపుడెపుడు హాని సంభవించునో ఇటులే యెపుడెపుడు వేదనిషిద్ధము, నానావిధదుఃఖసాధకము, ధర్మవిరోధియగు నధర్మ ముద్భవించునో అట్టితరి నాస్వరూపమగు దేహము నిత్యసిద్ధ మైనను సృజింపబడినదానివలె మాయచే జూపించుచుండెదను. (ఇట "భారత!" అని సంబోధనచే భరతవంశోద్భవుడవుకాన, లేక జ్ఞానరతుడవు కాన నీవు ధర్మహానిని సహించుటకు సమర్థుడవు కావని యర్థము గ్రహింప నగును.)

భాష్యోత్కర్షదీపి :— నిత్యసిద్ధ మగు నాత్మస్వరూపదేహము ను సృష్టింపబడినదానివలె చూపించెదనని కొందరు (మధుసూదనసరస్వతులు) వ్యాఖ్యానించిరి. ఇట కొంచెము విచారింతము. (1) పరమేశ్వరదేహము పరమేశ్వరునికంటెభిన్నమా? లేక పరమేశ్వరానన్యమా? పరమేశ్వరునికంటె భిన్న మను ప్రథమపక్షమున నట్టి దేహమున కసత్త్వాద్యాపత్తిచే సచ్చిదాదిరూపత్వస్వీకారమునకు విరోధము ప్రాప్తించును.కాన ప్రథమపక్షము

గీ॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥ ॥౮॥

పదవిభాగము:— పరిత్రాణాయ- సాధూనాం- వినాశాయ- చ- దుష్కృతాం- ధర్మసంస్థాపనార్థాయ- సంభవామి- యుగే- యుగే । ॥౮॥

ప్రతిపదార్థము:— సాధూనాం = సన్మార్గమునందు ప్రవర్తించువారలయొక్క; పరిత్రాణాయ = అంతట రక్షించుటకొరకును; దుష్కృతాం = పాపము నాచరించువారలయొక్క; వినాశాయ = నాశముకొరకును; ధర్మసంస్థాపనార్థాయ = ధర్మముయొక్క సంస్థాపనముకొరకును; యుగే యుగే = ప్రతియుగమునందు; మాయయా = (ఈ పదమధ్యాహార్యము) మాయచే; సంభవామి = జన్మించుచుంటిని. ॥౮॥

శాంకరభాష్యమ్:—

కి మర్థం— పరిత్రాణాయేతి । పరిత్రాణాయ పరిరక్షణాయ సాధూనాం సన్మార్గస్థానాం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కృతకృత్యుడగు పరమేశ్వరుడు ధర్మము కృశించినట్టియు, అధర్మము వృద్ధినొందునట్టి

సమంజసము గాదు. పరమేశ్వరదేహము పరమేశ్వరానన్య మను ద్వితీయపక్షమునందు ఆదేహము పరిచ్ఛిన్నమా? లేక అపరిచ్ఛిన్నమా? (సర్వవ్యాపకమా) పరిచ్ఛిన్న మనినచో నీశ్వరునకు పరిచ్ఛిన్నత్వమే సంభవించెడిని. అట్లగుచో నీశ్వర దేహమునకు నిత్యసిద్ధత్వమును జెప్పెడివారలచే పరమేశ్వరున కసత్త్వము సంపాదిత మగును. అట్టి యసత్త్వసంపాదనచే మూలోచ్ఛేదమే సంపాదిత మగును. ఈశ్వరదేహ మపరిచ్ఛిన్న మను ద్వితీయపక్షమున యీశ్వరదేహ మపరిచ్ఛిన్న మని జెప్పి, తిరిగి యవయవసమూహము, పరిమితాకారము నని చెప్పుట స్వవచనవిరోధ మగును.

స్వాభిప్రాయము:— భాష్యోత్కర్షదీపికాకారుల స్వభావ మెన్నడును మారదు. పరమతమును యేదో యొక దోషోద్ఘాటనచే దూషించుట వీరికి స్వభావము. మధుసూదనసరస్వతు లేమి జెప్పిరి? సచ్చిదానంద స్వరూప మగు నాదేహమును స్పష్టమైనదానివలె జూపించెద నని జెప్పిరి. దీని యర్థ మేమి? పరమేశ్వరానన్యమగు దేహము అవయవసంబంధము లేనిదైనను యవయవసంబంధము కలదివలె యపరిచ్ఛిన్నమైనను పరిచ్ఛిన్నమువలె జూపించెద ననియే కదా యర్థము. పరమేశ్వరానన్యము పరమేశ్వరదేహ మని జెప్పుచుండ పరమేశ్వరునికంటె దేహము భిన్నమా? అనన్యమా? అని భాష్యోత్కర్షదీపికాకారుల వికల్ప మెటుల సంభవించును? సంభవింపదు. పరమేశ్వరదేహము సచ్చిదానందపరమేశ్వరస్వరూప మని జెప్పుటచే పరమేశ్వరుడు సర్వవ్యాపకుడు కాన నట్టి దేహము గూడ సర్వవ్యాపకమే యని యర్థము స్పష్ట మగుచుండ నట్టి దేహము పరిచ్ఛిన్నమా? అపరిచ్ఛిన్నమా? అని దీపికాకారుల వికల్పమునకు తా వెక్కడిది! సర్వవ్యాపక మగు నా స్వరూప మైనను నా దేహమును యవయవసంబంధము కలదానినిగను, పరిమితాకారము కలదానినిగను చూపించెద నని జెప్పుటయందు యేమి స్వవచనవిరోధ ముండును? ఒక మాయావి పెద్దదియగు ప్రాసాదమును సూక్ష్మ మగు తన ముఖముచే మ్రింగునట్లు మాయచే జూపించును. అందేమి యాశ్చర్యము? అటులే యీశ్వరుడు తన మాయచే నపరిచ్ఛిన్న మగు తన స్వరూపమును పరిచ్ఛిన్నమైన దానివలె జూపించుటయం దేమియు విరోధ ముండదు. అట్లు జెప్పుటయందును స్వవచనవిరోధము ప్రాప్తింపదని మా యభిప్రాయము. ॥౭॥

— ♦ ౪వ అధ్యాయము — ౮వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ఓ శ్రీకృష్ణా! ధర్మహానియు, అధర్మవృద్ధియు నగు కాలమునం-

శాంకరభాష్యమ్:—

వినాశాయ చ దుష్కృతాం పాపకారిణామ్ । కించ ధర్మసంస్థాపనార్థాయ ధర్మస్య సమ్యక్స్థాపనం తదర్థం సంభవామి యుగే యుగే ప్రతియుగమ్ ॥ ||౮||

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సమయమునందే ప్రయోజనము నుద్దేశించి మాయానిబంధన దేహమును పొందవలయు నని దవా? సత్పురుషులను రక్షించుటకు, పాపాత్ములను నశింపజేయుటకు, ధర్మసంస్థాపనకొరకు, ప్రతియుగమునం దాత్మమాయచే జనించెదను. ధర్మము స్థాపితమైనచో జగము స్థాపితమగును. లేనిచో జగము భిన్నమైన మర్యాదకలదై అసంగత మగును. ||౨||

దావిర్భవింతు ననుచుంటివి అట్లగుచో ధర్మవినాశము, అధర్మవృద్ధి నీ యవతారమునకు హేతువులు కాన నారెండును నీకు సంతోషకారులా? అటులైనచో నీ యవతార మనర్థమును సమకూర్చునదే యను శంకను "పరిత్రాణాయ" అను శ్లోకముచే దొలగించుచుండెను.

ధర్మహానిచే క్షయమును పొందుచుండిన వేదమార్గానుసారులగు పుణ్యపురుషులను సర్వవిధముల రక్షించుటకును, అధర్మవృద్ధిచే నభివృద్ధిని పొందుచున్న వేదమార్గవిరోధులగు పాపకారుల వినాశముకొరకును ప్రతియుగమునం దావిర్భవించెదను. పై రెండును యెట్లగుననిన ధర్మసంస్థాపనచే నగును. గాన నట్టి ధర్మముయొక్క సంస్థాపనకొరకు (లెస్సగ నధర్మమును నివారించి) వేదమార్గపరిరక్షణకొరకు ప్రతియుగమునం దావిర్భవించెదను.

శంకరానందీయము:— ప్రాణము పోవుచున్నను యెవరు స్వధర్మమును పరిత్యజింపరో వారే సాధువు లనబడుదురు. స్వధర్మైకశరణులగు యట్టివారల పరిరక్షణకొరకు (పరిత్రాణ మనగ సాధువులు ప్రార్థింపకుండగనే యిహపరలోకవిచ్ఛిత్తి వారలకు కాకుండగ రక్షించుటయే) ఈచెప్పుటవలన సాధువులు— "ఈశ్వరుడే మనలకు రక్షకుడు" అని ధైర్యముతో స్వధర్మమునం దుండవలయునని సూచింపబడెను. మరియు నెవరు వాఙ్మనఃకాయము లనెడి కరణత్రయముచే యొంతమాత్రము సుకృతము నాచరింపక దుష్కృతమునే యాచరించెదరో అట్టివారలు దుష్కృతు లనుపించుకొందురు. వారు జగద్దూషకులు. అట్టివారలకు పుత్రపౌత్ర కళత్రసోదరులతో గూడ సమూలవినాశముకొరకును, సత్పురుషుల యభ్యుదయ నిశ్శ్రేయసహేతువగు ధర్మమును యధర్మ తిరస్కార పూర్వకముగ సంస్థాపన చేయుటకును కృతత్రేతాదియుగములయందు మాటిమాటికి నామాయచే స్వయముగ నవతరించుచుంటిని. ఈ చెప్పుట వలన దేలిన యాశయమేమి? 1. సాధుపరిపాలనము 2. దుష్టవినాశము 3. ధర్మసంస్థాపనము అనెడి మూడును భగవదవతారమునకు ప్రయోజనములని సూచింపబడెను. యజ్ఞాదిధర్మమును రక్షించిన దానిచే దేవతలు వృద్ధినొందెదరు. అందుచే వర్షములు సంభవించును. అందువలన నన్నము, దానిచే సర్వప్రాణులు జీవించెదరు. కాన ధర్మరక్షణమాత్రముచే నిఖిలప్రపంచము సురక్షిత మగునని భావము.

పరమార్థప్రప:— సర్వులయందు సమానదృష్టికల పరమేశ్వరునకు సాధుసంరక్షణము, దుష్టనిగ్రహము న్యాయమా? యని శంకింపజనదు. "లాలనే తాడనే మాతుర్న వైషమ్యం యథార్భకే । తద్వదేవ మహేశస్య నియంతు ర్గుణదోషయోః" పిల్లవానిని లాలించినను తాడనమొనరించినను తల్లికి వైషమ్యమెట్లు సంభవింపదో అటులే నియంతయగు మహేశునకు గుణదోషములనెపమువైన వైషమ్యము లేదని తెలిసికొననగును. ||౮||

గీ॥ జన్మ కర్మ చ మే దివ్య మేవం యో వేత్తి తత్త్వతః ।
త్యక్త్వా దేహం పున ర్జన్మ నైతి మా మేతి సోఽర్జున ॥ ॥౯॥

పదవిభాగము:— జన్మ- కర్మ- చ- మే- దివ్యం- ఏవం- యః- వేత్తి- తత్త్వతః- త్యక్త్వా- దేహం- పునః- జన్మ- న- ఏతి- మాం- ఏతి- సః- అర్జున! ॥౯॥

ప్రతిపదార్థము:— హేఽర్జున! = ఓ యర్జునుడా!; మే = నాయొక్క; జన్మ = మాయారూపమును; కర్మ చ = సాధుపరిత్రాణాదికర్మమును; దివ్యం = అప్రాకృతైశ్వర్యము; ఏవం = ఈ పూర్వోక్త రీతిని; తత్త్వతః = యథార్థముగ; యః = ఎవఁడు; వేత్తి = తెలిసికొనునో; సః = ఆ పురుషుఁడు; దేహం = (ప్రారబ్ధకర్మాధీనమగు) నీ దేహమును; త్యక్త్వా = విడిచి; పునః = తిరిగి; జన్మ = జన్మమును; నైతి = పొందఁడు; మాం = నన్నును; ఏతి = పొందుచున్నాఁడు. ॥౯॥

శాంకరభాష్యమ్:—

తత్ — జన్మేతి । జన్మ మాయారూపం, కర్మచ సాధుపరిత్రాణాది, మే మమ దివ్యమప్రాకృత మైశ్వర మేవం యథోక్తం యో వేత్తి తత్త్వత స్తత్త్వేన యథావ త్త్యక్త్వా దేహ మిమం పునర్జన్మ పున రుత్పత్తిం నైతి న ప్రాప్నోతి మా మే త్యాగచ్ఛతి స ముచ్యతే హేఽర్జున! ॥౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

భగవంతుని జన్మ కల్పిత మనియు, అతని కర్మ సాధుపరిరక్షణము, దుష్టనిగ్రహము, ధర్మస్థాపనమని నాసంబంధమగు నప్రాకృతైశ్వర్యమును పూర్వోక్తరీతిని యథార్థముగ నెవడు తెలిసికొనునో అట్టివాడీప్రారబ్ధకర్మాయత్తంబగు దేహమును విడచి తిరిగి జన్మమును పొందడు. నన్నును పొందుచున్నాడు. అనగా ముక్తుడగుచున్నాడు. ఎవడు భగవంతునికి జన్మము వాస్తవమైనది, సాధుజనపరిపాలనాదికము మరియొక క్షత్రియుని కర్మయని తెలిసికొనునో అట్టివాడు తత్త్వమును తెలిసికొననివాడగుటచే సంసారమునందే నిమగ్నుడగుచున్నాడని యాశయము. ॥౯॥

—♦ ౪వ అధ్యాయము ౯వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— నిత్యసిద్ధుడను, సచ్చిదానందఘనుడను, అగు నాకు జన్మమనగ నా విలాసచే జన్మించినట్లనుకరించుట. నిత్యసిద్ధేశ్వరస్వరూపుడనగు నాయొక్క కర్మ యనగ ధర్మసంస్థాపన ద్వారమున జగత్పరిపాలనము. ఇది ఇతరులు జేయుటకు శక్యము కానిదని. ఈశ్వరుడనగు నాకు "దివ్యం" అప్రాకృతము, అసాధారణమునగు కర్మము. ఇటులే "అజోపి సన్" ఇత్యాదికముచే జెప్పబడినదానిని భ్రాంతిరహితముగ నెవడు తెలిసికొనునో (అనగా మూఢులు శ్రీకృష్ణునియందు మనుష్యత్వభ్రాంతిచే భగవంతునికిగూడ గర్భవాసాదిరూపమగు జన్మమును, స్వభోగార్థమై కర్మయనియు, నారోపించెదరు. ఇటు లారోపించుటకు కారణమేమి? పరమార్థముగ శ్రీకృష్ణుడు శుద్ధసచ్చిదానందఘనరూపుడని తెలియక పోవుటయే. అట్టి యజ్ఞానమును తొలగించుకొని పరమేశ్వరు డజుడైనను మాయచే జన్మానుకరణము, అకర్తయైనను పరానుగ్రహార్థము కర్మానుకరణము అని యెవడు తెలిసికొనునో) అట్టి వాడాత్మయొక్క

గీ॥ వీతరాగభయక్రోధా మన్మయా మా ముపాశ్రితాః ।
బహవో జ్ఞానతపసా పూతా మద్భావ మాగతాః ॥ ॥౧౦॥

పదవిభాగము:— వీతరాగభయక్రోధాః- మన్మయాః- మాం- ఉపాశ్రితాః- బహవః- జ్ఞానతపసా- పూతాః- మద్భావం- ఆగతాః । ॥౧౦॥

ప్రతిపదార్థము:— బహవః = అనేకులు; వీతరాగభయక్రోధాః, వీత = పోయిన; రాగభయక్రోధాః = కామము, భయము, క్రోధము కలవారై; మన్మయాః = ఈశ్వరాభేదదర్శులై; (బ్రహ్మవేత్తలై) మాం = పరమేశ్వరుడ నగు నన్నును; ఉపాశ్రితాః = ఆశ్రయించినవారై; (కేవలజ్ఞాననిష్ఠులై) జ్ఞానతపసా = పరమాత్మవిషయకమగు జ్ఞానమనెడి తపస్సుచే; పూతాః = పవిత్రమైనవారై; మద్భావం = ఈశ్వరభావమును; (మోక్షమును) ఆగతాః = పొందిరి. ॥౧౦॥

శాంకరభాష్యమ్:—

నైష మోక్షమార్గ ఇదానీం ప్రవృత్తః కింతర్హి పూర్వమపి వీతరాగేతి । వీతరాగభయక్రోధా-రాగశ్చ, భయంచ, క్రోధశ్చ వీతా విగతా యేభ్యస్తే వీతరాగభయక్రోధా మన్మయాః

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ప్రస్తుత మోక్షమార్గము నూతన మగుటంజేసి యవ్యవస్థితము. అనగా నీవు బోధించిన మోక్షమార్గమునకు వ్యతిరిక్తముగ మరియొకడు చెప్పవచ్చును. తద్వ్యతిరిక్తముగ మరియొకడు

తత్త్వస్ఫురణవలన నీదేహమును విడచి తిరిగి జన్మమును పొందడు. మరేమి చేయుననిన? భగవంతుడను, సచ్చిదానందఘనుడను, నగు నన్నే పొందును. సంసారసాగరము నుండి ముక్తుడగు నని యర్థము.

శంకరానందీయము:— దుష్టులను నిగ్రహించుటకొరకును, శిష్టులననుగ్రహించుటకొరకును, ధర్మసంస్థాపనముకొరకును, సూర్యుడు మొదలగు వారలకు యోగోపదేశముకొరకును మాయచే జన్మించిన శరీరములును, అట్టి శరీరములచే నాచరింపబడిన కర్మలును ఇవన్నియు వస్తుతః బ్రహ్మమాత్రస్వరూపమే అని యెవడు తెలిసికొనునో వాడు ముక్తిని పొందుచున్నాడని "జన్మకర్మ" అనుశ్లోకముచే జెప్పుచుండెను.

ఇతరాపేక్ష లేకుండగ స్వాత్మయందు స్వయముగ స్వప్రకాశచే ప్రకాశించునది "దివ్యం" అని యనబడును. అది నిర్విశేషచిదేకరసమగు పరబ్రహ్మము. స్వప్రకాశకము, పూర్ణానందైకఘనము, అద్వితీయము, సర్వాధిష్ఠానము నగు పరబ్రహ్మమునందు యేప్రకృతి ప్రతీతమగుచున్నదో (భాసించుచున్నదో) నాయొక్క యేప్రాకృతజన్మము, ప్రాకృతశరీరము కలదో ఏకర్మ మట్టి శరీరముచే నాచరింపబడెనో వీనినన్నిటిని యథార్థదృష్టిచే పరిశీలించి ఇవన్నియు "దివ్యం దివో బ్రహ్మణస్స్వరూపం" బ్రహ్మయొక్క స్వరూపమగు చైతన్యమాత్రమే యని తెలిసికొనునో "సర్వము బ్రహ్మమాత్రస్వరూపమే" అని తెలిసికొనునట్టి యావిద్వాంసు డీవిద్వద్దేహమును విడచి తిరిగి జన్మమును పొందడు. మరేమగుననిన? సచ్చిదానందైకరసస్వరూపము. బ్రహ్మము నగు నన్నే పొందును. అనగా విదేహముక్తిని పొందునని యర్థము. ౯॥

—♦ ౪ అధ్యాయము ౧౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— "మామేతి సోఽర్జున" అని పూర్వశ్లోకమునందు జెప్పబడెను. ఈ చెప్పుటవలన పరమాత్మ సర్వముక్తప్రాప్య డగుటచే ఈ మోక్షమార్గమునకు పురుషార్థత్వము, అనాదిపరంపరాగతత్వము నిరూపింపబడెను. ఈ విషయమునే "వీతరాగభయక్రోధా" అను శ్లోకముచే గూడ స్పష్టముగ జెప్పుచుండెను.

శాంకర భాష్యమ్:—

బ్రహ్మవిద ఈశ్వరాభేదదర్శినో మామేవ పరమేశ్వర ముపాశ్రితాః కేవలజ్ఞాననిష్ఠా ఇత్యర్థః । బహవోఽనేకే జ్ఞానతపసా జ్ఞాన మేవచ పరమాత్మవిషయం తపస్తేన జ్ఞానతపసా పూతాః పరాం శుద్ధిం గతాస్సన్తో మద్భావ మీశ్వరభావం మోక్ష మాగతాస్సమనుప్రాప్తాః । ఇతరతపోనిరపేక్షజ్ఞాననిష్ఠా ఇత్యస్య లింగం జ్ఞానతపసేతి విశేషణమ్ । ॥౧౦॥

శాంకర భాష్యతత్త్వబోధిని:—

చెప్పవచ్చును. ఎవనికి తోచినట్లు జెప్పిన నది వ్యవస్థితము కాక నవ్యవస్థితమగునని శంకింప జనదు. ఈమోక్షమార్గ మిపుడే ప్రవృత్తమైనది కాదు, మరేమనిన? పూర్వమునందుకూడ ననేకులు రాగభయక్రోధములను విడనాడి బ్రహ్మవేత్తలై (తమను యీశ్వరాభిన్నముగ "బ్రహ్మైవాహ మస్మి" అని తెలుసుకొని) పరమేశ్వరునే యాశ్రయించి, అనగా కేవలజ్ఞాననిష్ఠాపరులై, పరమాత్మవిషయకజ్ఞానమనెడి తపస్సుచే నుత్కృష్టమగు పరిశుద్ధిని పొంది మోక్షమును పొందిరి. ఇట "మా ముపాశ్రితాః" అను వాక్యమునకు (కేవల ఇతరతపోనిరపేక్ష) జ్ఞాననిష్ఠులని యర్థము జెప్పుటకు హేతువు "జ్ఞానతపసా" అనునదియే గ్రహింపనగును. ఈ చెప్పుటచే నీమోక్షమార్గము నూతనముగ ప్రవృత్తము కాన నవ్యవస్థిత మనెడి శంక తొలగింపబడెను. ॥౧౦॥

ఫలతృష్ణయే రాగ మనఁబడును. సర్వవిషయములను త్యజించి కేవల జ్ఞానమార్గమునం దెట్లు జీవింపవలయు నను వృత్తియే భయ మనఁబడును. ఈజ్ఞానమార్గము సర్వవిషయములను భేదించునది. ఇట్టి జ్ఞానమార్గ మెట్లు హిత మగునను ద్వేషవృత్తియే క్రోధ మనఁబడును. ఇట్టి రాగభయక్రోధములను విడచి ట్టి శుద్ధసత్త్వముకలవారై, "మన్మయాః" తత్పదార్థమగు పరమాత్మను త్వంపదార్థ మగు జీవునితో నభిన్నముగ సాక్షాత్కార మొనరించుకొని, లేక ఏకదేశచిత్తులై (పరమేశ్వరునియందే చిత్తముకలవారై) "మా ముపాశ్రితాః" ఏకాన్తప్రేమభక్తిచే నీశ్వరుని శరణుబొందినవారై యనేకులు సర్వకర్మక్షయహేతు వగుటవలన జ్ఞానమే తపస్సు. అట్టి తపస్సుచే నశించిన సర్వపాపములు కలవా రగుచు (అనగా పొంగొట్టబడిన నజ్ఞానతత్కార్యమలములు కలవా రగుచు) విశుద్ధసచ్చిదానందఘనరూపమగు మోక్షము పొందిరి. అని యాశయము. లేక జ్ఞానమనెడి తపస్సుచే జీవన్ముక్తులైనవా రగుచు "మద్భావం" పరమేశ్వరవిషయక మగు రతియను పేరుగల ప్రేమను పొందిరి. అనియైనను భావమును జూచుకొనవలెను. ఈ విషయమునే "తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే" అని శ్రీకృష్ణపరమాత్మయే జెప్పెఁగలఁడు.

శంకరానందీయము:—

"యోగః ప్రోక్తః పురాతనః" అనుదానిచే జెప్పఁబడిన జ్ఞానయోగప్రాశస్త్యమునే యీ శ్లోకమున-సర్వము బ్రహ్మస్వరూపమేయనుజ్ఞానయోగముచే ప్రాచీనులనేకులు ముక్తులైరి. అని ప్రతిపాదించుచుండెను. "వీతరాగభయక్రోధాః" ఉపకారకము లగువానియందును, భోగములయందును రాగము, ఆధ్యాత్మికాద్యుపద్రవములనుండి భయము, తనకపకారకులయందు క్రోధము నివి ప్రతివానికి కలుగుచుండును. వీనిని తీవ్రమగు తపముచేతను, సదసద్వివేక వైరాగ్యములచేతను విడనాడినవారు వీతరాగభయక్రోధు లనఁబడుదురు; అట్టివారు— "జ్ఞానతపసా" బ్రహ్మమునే నేను యను యప్రతిబద్ధముగ

గీ॥ యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజా మ్యహమ్ ।
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ! సర్వశః ॥ ॥౧౧॥

పదవిభాగము.— యే- యథా- మాం- ప్రపద్యంతే- తాన్- తథా- ఏవ- భజామి- అహం- మమ- వర్త్మ- అనువర్తంతే- మనుష్యాః- పార్థ!- సర్వశః । ॥౧౧॥

ప్రతిపదార్థము:— హే పార్థ! = పృథాపుత్రుడ వగు నో యర్జునా!; యే = ఎవరు; మాం = పరమేశ్వరుడ వగు నన్నును; యథా = ఏఫలములను కోరువారై; ప్రపద్యంతే = శరణ జొచ్చుచుండిరో; అహం = నేను; తాన్ = వారలను; తథైవ = తత్ఫలప్రదానముచేతనే; భజామి = అనుగ్రహించుచుంటిని; మనుష్యాః = మనుష్యులు; సర్వశః = సర్వప్రకారములచేతను; మమ = పరమేశ్వరుడ నగు నాయొక్క; వర్త్మ = మార్గమునే; అనువర్తంతే = అనుసరించుచుండిరి. ॥౧౧॥

శాంకరభాష్యమ్:—

తవ తర్హి రాగద్వేషౌ స్తః, యేన కేభ్య శ్చిదేవాత్మభావం ప్రయచ్ఛసి న సర్వేభ్య ఇత్యుచ్యతే— యే యథేతి । యే యథా యేన ప్రకారేణ యేన ప్రయోజనేన యత్ఫలార్థితయా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈశ్వరుడ వగు నీవు సర్వులకు మోక్ష మొసంగెదవా? "జ్ఞానతపసా పూతాః" జ్ఞానమనెడి తపస్సుచే పవిత్రులై మోక్షమును పొందెదరని జెప్పుట వ్యర్థము. సర్వులకొరకు గలుగు బ్రహ్మాత్మత్వదర్శనమే జ్ఞానమనబడును. అట్టి జ్ఞానరూపమగు తపస్సునే- "మనసశ్చేంద్రియాణాంచ హ్యైకాగ్ర్యం పరమం తపః" అను స్మృత్యనుసారము ముముక్షు వగువాడు జేయదగును. అట్టి జ్ఞానతపముచే "పూతాః" లెస్సగ వినష్టమైన యనాత్మస్వభావము కలదగుటచే శుద్ధమైన మనస్సుకలవారును నగు శుద్ధాత్మలగు వాసుదేవాద్యనేక మహర్షులు ముముక్షువులై యెల్లపుడు స్వయముగ 'మాం' అనాదియు, ననంతము, నబాహ్యము, నద్వితీయము నగు పరబ్రహ్మమును (నన్నును) "ఉపాశ్రితా." ఆశ్రయించిన వారలై (అనగా సర్వము బ్రహ్మస్వరూపమే యని వెలుపలను, లోపలను యంతట బ్రహ్మదృష్టిచే సదేకత్వదర్శనము ను జేయుచున్నవారలై) "మన్మయాః" నా (బ్రహ్మ) స్వరూపముచే బూర్ణులై దేహపాతానంతరమున "మద్భావ మాగతాః" బ్రహ్మాత్మస్వరూపావస్థానరూపమగు విదేహముక్తిని పొందిరి.

శ్రీధరీయము:— 'నీజన్మకర్మలను దెలిసికొనుచో నీయైక్యమెట్లు సంభవించును?' అను నాశంకమీద జెప్పుచున్నాడు. నేను శుద్ధసత్వస్వరూపములైన యవతారములతో ధర్మరక్షణమును చేయుచుందును గాన నా సంబంధమగు పరమకారుణికత్వమును తెలిసికొని విక్షోభరహితులై, రాగ, భయ, క్రోధములను విడచినవారై మదేకచిత్తులై నన్నే యాశ్రయించినవారలై మత్ప్రసాదలభ్యమైన యాత్మజ్ఞానముచేతను, తత్పరిపాక హేతువగు తపస్సుచేతను నిర్మూలితమైన అజ్ఞానతత్కార్యమలము కలవారలై పూర్వు లనేకులు నాసాయుజ్యమును పొంది యుండిరి. (ఈభక్తిమార్గము క్రొత్తగ బయలుదేరినది కాదనిభావము) ("తాన్యహం వేద సర్వాణి" ఇత్యాదిగ్రంథముచే-విద్యావిద్యోపాధులచే దత్వంపదార్థములగు నీశ్వరజీవులను ప్రదర్శించి, ఈశ్వరు డవిద్యోపాధికుడు కాడు గాన నిత్యశుద్ధుడగుననియు నందుచే నవిద్యోపాధికుడగు జీవుడు ఈశ్వరానుగ్రహలబ్ధజ్ఞానముచే నజ్ఞానముతొలగి శుద్ధుడగుననియు, నట్టిశుద్ధమగు సత్తునకు చిదంశముతో నైక్యము జెప్పబడెనని తెలిసికొనదగును.) ॥౧౦॥

—♦ ౪వ అధ్యాయము ౧౧వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ఎవరు జ్ఞానతపస్సుచే పవిత్రులో అట్టి నిష్కాములు నీస్వరూప

శాంకరభాష్యమ్:—

మాం ప్రపద్యంతే తాం స్తథైవ తత్ఫలదానేన భజా మ్యనుగృహ్ణా మ్యహ మిత్యేతత్ । తేషాం మోక్షం ప్రత్యనర్థిత్వాత్ । న హ్యేకస్య ముముక్షుత్వం ఫలార్థిత్వం చ యుగప త్సంభవతి । అతో యే ఫలార్థిన స్తా న్ఫలప్రదానేన, యే యథోక్తకారిణ స్త్వఫలార్థినో ముముక్షవశ్చ తాన్ జ్ఞానప్రదానేన, యే జ్ఞానిన స్సంన్యాసినో ముముక్షవశ్చ తాన్మోక్షప్రదానేన, తథాఽఽర్తా నార్తిహరణేనేత్యేవం యథా ప్రపద్యంతే యే తాం స్తథైవ భజామీత్యర్థః । న పునా రాగద్వేషనిమిత్తం మోహనిమిత్తం వా కంచి ద్భజామి । సర్వథాపి సర్వావస్థస్య మమేశ్వరస్య వర్త్మ మార్గ మనువర్తంతే మనుష్యాః, యత్ఫలార్థితయా యస్మిన్కర్మ ణ్యధికృతా యే ప్రయతంతే తే మనుష్యా ఉచ్యంతే హేపార్థ! సర్వశ స్సర్వప్రకారైః । ॥౧౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మోక్ష మొసగక కొంతమందికొరకే మోక్షము నొసగెదవా ? అటులైన నీకు రాగద్వేషములు సంభవించెడిని. అట్టి రాగద్వేషములతోకూడిన నీ కీశ్వరత్వ మెట్లు సిద్ధించును? అని శంకించినచో ఎవ రేఫలము నపేక్షించి నన్ను శరణు బొందెదరో వారలను తత్ఫలప్రదానముచేతనే యనుగ్రహించెదను. ఎవరు మోక్షము నపేక్షించెదరో వారలకు జ్ఞానసంపాదనద్వారమున మోక్షమును, ఎవరు స్వర్గాదిఫలాంతరము నపేక్షించెదరో వారలకు స్వర్గాదిఫలమును ఈశ్వరుడొసగును. స్వర్గాదిఫలమును కోరువారు మోక్షము నపేక్షింపనందున వారలకు మోక్షఫలము నొసగడు కాన, యీశ్వరునికి రాగద్వేషములు సంభవములు కావు. ప్రత్యేకము ఫలమును కోరువారలకు ప్రత్యేకఫలము నొసగుగాక, ఒకడే మోక్షమును, స్వర్గాదిఫలమును కోరినచో నారెంటిని యీశ్వరు డొసగునా యని శంకింపజనదు. స్థితిగతులువలె పరస్పరవిరుద్ధములగు ముముక్షుత్వము, ఫలార్థిత్వ మొకనికి యొక్కసారి సంభవములు కావు. కాన నారెంటిని నొకని కెందుల కొసగ డీశ్వరు డను శంకకు తావులేదు. మొట్టమొదట ఫలార్థియై కర్మ

మును (మోక్షమును) పొందెదరనియు, ఎవర పవిత్రులో సకాలములగునట్టివారు నీస్వరూపమును పొందరనియు చెప్పుచుంటివి. అట్లగుచో ఫలదాతవగు పరమేశ్వరుడవైన నీకు వైషమ్యము, నైర్ఘృణ్యము, నిర్దయత్వము సంభవింపవా? అను శంకను 'యే యథా' అను శ్లోకముచే తొలగించుచుండెను.

పరమేశ్వరునిసేవించువారు నలుగురు. వారెవరనిన? (1) ఆర్తుడు, (2) అర్థార్థి, (3) జిజ్ఞాసువు, (4) జ్ఞాని. యీనలుగురిలో నెవరెవరు సర్వఫలప్రదాతయగు నన్ను కామనచేగాని, నిష్కామనచేగాని సేవించెరో వారలు కోరిన ఫలప్రదానముచే నేను వారల ననుగ్రహించెదను. అంతకు విరుద్ధముగ నుండను. వారలలో ముముక్షువులు కానట్టి యార్తులను వారి యార్తిని తొలగించి యనుగ్రహించెదను. అర్థార్థులను ధనాదుల నొసగి యాదరించెదను "వివిదషన్తి" అను శ్రుతి విహితంబగు నిష్కామకర్మ నాచరించు జిజ్ఞాసువులను జ్ఞానము నొసగి యనుగ్రహించెదను. ముముక్షువులగు జ్ఞానులను మోక్షప్రదానముచే ననుగ్రహించెదను. ఇంతియేకాని యొకదానిని కోరినవారలకు కోరినదానికంటె వేరగుదాని నొసంగను.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ములనాచరించినచో నా కర్మఫలము నొసగుచుండ నతడే మోక్షార్థి యుత్తరకాలమున నగుచో నతనికే కాలాంతరమున నీశ్వరుడు మోక్షము నొసగును. కాన నెవరు ఫలము నపేక్షించెదరో వారి నాఫలప్రదానముచేతను, ఎవరు శాస్త్రోక్తకర్మకారులై ఫలము నపేక్షింపక ముముక్షువులో వారలను జ్ఞానప్రదానముచేతను, ఏజ్ఞానులు సర్వకర్మలను పరిత్యజించి, ముముక్షువులో వారలను మోక్షప్రదానముచేతను, అదేవిధమున నార్తుల నార్తిహరణముచేతను, ఎవరెవరేవిధమున శరణు బొందెదరో వారల నాయావిధముననే నే ననుగ్రహించెదను. రాగనిమిత్తముగ గాని, ద్వేషనిమిత్తముగ గాని మోహనిమిత్తముగ గాని యెవనినిగూడ యనుగ్రహింపను. ఎట్లయినను సర్వవిధములచే మానవులు సర్వత్రయుండిన యీశ్వరుడనగు నాయొక్క మార్గమునే (జ్ఞానకర్మరూపమగు మార్గమునే) యనుసరించుచుండిరి. ఈశ్లోకమున "మనుష్యులు నామార్గమునే యనుసరించుచుండిరి" అని చెప్పుటచే యితరు లీశ్వరమార్గానుసారులుకారని చెప్పినట్లగుచున్నదని శంకింపజనదు. ఎవ రేఫలార్థులై, యేకర్మమునం దధికృతులై ప్రయత్నించెదరో, అట్టివారందరును ఇట జెప్పబడిన మనుష్యశబ్దవాచ్యులే. కాన నోయర్జునా! సర్వప్రాణులు సర్వప్రకారములచే నామార్గమునే యనుసరించుచుండిరి. ॥౧౧॥

"అల్లయిన ఓకృష్ణా! నీవు నీభక్తులకే ఫలము నిచ్చెదవు. ఇతరులకు ఫలము నివ్వనివాడవగుటచే నీకు వైషమ్యముతప్ప" దనుశంకను "మమవర్త్మ" అను నుత్తరార్ధముచే తొలిగించుచుండెను. ఓ యర్జునా! సర్వాత్ముడను, వాసుదేవుడనునగు నాయొక్క భజనమార్గము కర్మరూపము, జ్ఞానరూపము. ఇట్టిమార్గముచే యింద్రాగ్ని వరుణాది దేవతల నుద్దేశించి యజించు వారలందరు కర్మాధికారముచే యనుసరించెదరు. కనుకనే బ్రహ్మసూత్రములయందు గూడ "ఫల మత ఉపపత్తేః" పరమేశ్వరస్వరూపమే సర్వదేవతలగుట వలన పరమేశ్వరునివలననే ఫలము ప్రాప్తించు నని స్పష్టముగ చెప్పబడెను. అనగా సర్వస్వరూపమగుట చేతను ఫలదాత యొక భగవంతుడేయని యర్థము. ఈ విషయమునే శ్రీకృష్ణపరమాత్మ "యేఽప్యన్య దేవతాభక్తాః" అని చెప్పగలడు. కాన మనుష్యులు యెవరిని సేవించినను వారందరు పరమేశ్వరుని సేవించిన వారేయగుదురు. ఎందువలననిన పైనలుగురిలో ప్రతిమనుష్యుడు ఏదోయొకదానిచే అనగా నార్తిచేనో, లేక ధనతృష్ణచేతనో జిజ్ఞాసచేతనో మోక్షకామనచేతనో పరమేశ్వరస్వరూపమగు నింద్రాదిదేవతలను సేవించువారే. కాన మనుష్యులనందరిని వారివారి కోరికల ననుసరించి నేననుగ్రహించువాడనే కాన నాకు వైషమ్యము లేదని యాశయము.

శంకరానందీయము:— సుధాబ్ధియందుండు ప్రాణులవలె సర్వప్రాణులును అద్వితీయ పర బ్రహ్మాశ్రయులే యగుచుండిరి. కాన త్వదాశ్రయము సర్వులకు తుల్యమేయగుచుండ వారిలో కొందరికే ముక్తిని యనుగ్రహించుచుంటివిగాని యందరకు ననుగ్రహించుటలేదు. నీకిపక్షపాతము కాదా? అను నాశంకమీద— 'అమృతాబ్ధివాసులందరకు తద్వాసిత్వము తుల్యమే యైనను అమృతపానము చేసినవారలకే యమరత్వముసిద్ధించునుగాని యితరులకు సిద్ధింపనేరదు. అట్లేనాయాశ్రయముసర్వసమమే యైనను నన్నొకనినిగూర్చియే పరభావమును బొందువారలకు మోక్షముచేకూరునుగాని యపరభావమును పొందువారలకు మోక్షము చేకూరదు.'' అని 'తం యథాయథోపాసతే తథైవ భవతి' అను శ్రుత్యర్థముననుసరించి చెప్పుచున్నాడు.

"ద్వేరూపే వాసుదేవస్య వ్యక్తంచావ్యక్త మేవచ । అవ్యక్తం బ్రహ్మణో రూపం వ్యక్తమేతచ్చరాచరం" (వాసుదేవునకు వ్యక్తమనియు, అవ్యక్తమనియు రెండు రూపములు కలవు. అందున- బ్రహ్మస్వరూప మవ్యక్తము. నిఖిలచరాచరజగత్తు వ్యక్తరూపము) అనుస్మృతిచొప్పున నిర్విశేషపరబ్రహ్మస్వరూపము నవ్యక్తముగను, మాయోపాధికకార్యజాతము వ్యక్తముగను, నాతత్త్వమును శాస్త్రాచార్యోపదేశసంస్కృతస్వస్వ ప్రజ్ఞానరూపముగ దెలిసికొని పరబ్రహ్మవేత్తలు గాని, యపరబ్రహ్మవేత్తలు గాని తత్తత్ఫలార్థులై ద్విధావస్థితుడను పరమాత్మననగు నాజ్ఞానయోగముచే గాని లేక, మరియొకవిధముచే గాని యుపాసించినచో తత్తత్సాధన నిష్ఠులగు ఉపాసకులు యేయే తత్త్వమునందు పరినిష్ఠితులగుదురో యాయాతత్త్వరూపముగనే ప్రత్యక్షమై వారల ననుగ్రహించెదను. (ఆయా ఉపాసనానురూపమగు ఫలమును వారికి చేకూర్చెదనని యర్థము.) "యాదృశీ భావనాయత్ర సిద్ధిర్భవతి తాదృశీ" (దేనియందెట్టి భావనకలుగునో అట్టి ధ్యాను రూపముగనే సిద్ధియు కలుగును.) అను న్యాయానుసారము స్వస్వప్రజ్ఞాబలపరిగృహీతవస్తూపాసనానురూపముగనే యాయాఉపాసకులకు ఫలము సిద్ధించును. గాని మరియొక విధముగ సిద్ధింపనేరదు. కాన నాకెట్టిపక్షపాతమును లేదు నేను జ్ఞానకర్మయోగప్రధాన మగు స్వభావముతో నుంటిని. శాస్త్రార్థజ్ఞులు తదనుసారులు, ముముక్షులు నగు బ్రాహ్మణాదులు- సర్వేశ్వరుడ నగు నాకు హితము, శ్రుతిస్మృతివిహితము నగు కర్మమార్గమునే యనువర్తించుచుండిరి, లేక నేను లోకసంగ్రహార్థము కర్మను జేయుచుందును. అట్టి మత్కృతివిషయభూతమగు కర్మమార్గమునే యనుసరించుచున్నారు. (విశేషించి కర్మనే చేయుచుండి రని యర్థము.)

భాష్యోత్కర్షదీపిక:— తనయందు ప్రసక్తములైన రాగద్వేషముల నీశ్లోకమునందు వారించుచుండెను. "యే యథా మాం ప్రపద్యంతె తాంస్తథైవాహం భజామి" యెవరు యేప్రకారముగ అనగా మోక్షార్థము కాని, అర్థనిమిత్తము కాని, ఆర్తినివృత్త్యర్థము కాని, జ్ఞానమునకై గాని నన్ను సేవించెదరో వారల నావిధముగనే తత్తత్ఫలప్రదానముచే సమస్తఫలప్రదాతను పరమేశ్వరుడను అగు నేను అనుగ్రహించెదను. "యే మనుష్యులు యేఫలమును కోరి యేకర్మయం దధికృతులై యింద్రాది దేవతాంతరముల యజించెదరో వారలు సర్వాత్మ నగు నాయొక్క కర్మమార్గమునే యనుసరించుచుండిరి. అర్థాంతరవర్ణనవ్యగ్రులగు కొంద రీవిధముగ వ్యాఖ్యానించిరి. యేమనుష్యులు సర్వశరీరస్థుడ నగు నన్ను యేప్రకారముగ (అనగ శత్రుత్వముచే గాని, మిత్రత్వముచే గాని) అనుసరించెదరో వారల నావిధముగనే యనుసరించెదను. యెవరు భక్తిధ్యాన ప్రణిధానాత్మక మగు నా మార్గము ననుసరించెదరో వారల నావిధముగనే సర్వవిధముల నేననుసరించెదను. అని. ఈ వ్యాఖ్యానమున "మా ముపాశ్రితాః యజంతె" అని పూర్వోత్తరగ్రంథానుసారియగు "ప్రపద్యంతె భజామి" అను వీనియొక్క యథాశ్రుతార్థము విడువబడెను. 'పార్థ!' అనుసంబోధనముచే— "ఇతరమనుష్యులుగూడ నామార్గము ననుసరించుచుండిరి గాని మత్సంబంధివగు నీవు మాత్రము నన్ననుసరించకుంటివి" అని యాశ్చర్యము సూచింపబడెను.

నీలకంఠీయము:— సాధురక్షణమును, అసాధు వినాశమును చేయునట్టి నీకు వైషమ్యము, దయలేకపోవుట యనెడి దోషద్వయము కలదు. అందువలన నస్మదాదులతో సమానమగు నీ బంధమగు జన్మకర్మస్వరూపముల విచారణచే నేమి ప్రయోజనము? అను నాశంకను "యే యథా" అను శ్లోకముచే తొలగించుచుండెను

ఏ మానవులు సర్వశరీరస్థితుడనగు నన్ను యే ధమున అనగా శత్రుభావముచే గాని, మిత్రభావముచే గాని పొందెదరో వారల నదే భావముచే నేనుకూడ ననుసరించెదను. ఎవరు నామార్గమును (భక్తిధ్యాన ప్రణిధానరూప మగు మార్గము) ననుసరించెదరో నాయాత్మభూతులగు వారలను నేను సర్వవిధములచే ననుసరించెదను జీవుడు ప్రతిబింబస్వరూపుడు. ఈశ్వరుడవగు నేను బింబభూతుడను కాన నేను బింబముగా గల ప్రాణిజాతమునం దెవడు ప్రీతిని గాని, ద్వేషమును కాని చేయునో అట్టి మత్ప్రతిబింబభూతుడగు జీవునియందు నేను కూడ నట్లే ప్రీతిని, ద్వేషమును జేయుదును. బింబమునకు పూజ కాని,

గీ॥ కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః ।
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధి ర్భవతి కర్మజా ॥ ॥౧౨॥

పదవిభాగము:— కాంక్షంతః- కర్మణాం- సిద్ధిం- యజంతే- ఇహ- దేవతాః- క్షిప్రం- హి- మానుషే- లోకే- సిద్ధిః- భవతి- కర్మజా । ।౧౨॥

ప్రతిపదార్థము:— మానుషే లోకే = మనుష్యలోకమునందు; కర్మజా = కర్మవలన జనించెడి; సిద్ధిః = ఫలసిద్ధి; క్షిప్రం = శీఘ్రముగ; హి = ఏ కారణమువలన; భవతి = అగుచున్నదో; అతః = ఆకారణము వలన; ఇహ = ఈమనుష్యలోకమునందు; కర్మణాం = కర్మలయొక్క; సిద్ధిం = ఫలసిద్ధిని; కాంక్షంతః = కోరుచున్నవారై; దేవతాః = ఇంద్రాగ్న్యాదిదేవతలను గూర్చి; యజంతే = యాగమును జేయుచుండిరి ॥౧౨॥

శాంకరభాష్యమ్:—

యది తవేశ్వరస్య రాగాదిదోషాభావా త్సర్వప్రాణి ష్వనుజిఘృక్షాయాం తుల్యాయాం సర్వఫలప్రదానసమర్థేచ త్వయి సతి "వాసుదేవ స్సర్వ" మితి జ్ఞానేనైవ ముముక్షవ స్సంతః కస్మా త్త్వా మేవ సర్వే న ప్రతిపద్యంత ఇతి, శ్రుణు తత్ర కారణమ్— కాంక్షంతః ఇతి.॥ కాంక్షంతోఽభీప్సంతః కర్మణాం సిద్ధిం ఫలనిష్పత్తిం ప్రార్థయంతో యజంత ఇహాస్మి న్లోకే దేవతా ఇంద్రాగ్న్యాద్యాః "అథ యోఽన్యాం దేవతా ముపాస్తేఽన్యోఽసా వన్యోఽహ మస్మీతి న స వేద యథా పశు రేవం స దేవానాం" (బృ॰ 1-4-10) ఇతి శ్రుతేః । తేషాం భిన్న దేవతా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈశ్వరుడవగు నీకు రాగద్వేషాదిదోషములు లేనందున సర్వప్రాణులయం దనుజిఘృక్ష (దయ) సమానమై యుండ, నీవు సర్వఫలప్రదానసమర్థుడవై యుండ "ఈ నిఖిలజగము వాసుదేవస్వరూపమే" అనెడి జ్ఞానముచేతనే ముముక్షువులై నిన్నే యేకారణముచే సర్వులు శరణను పొందరు? అను శంకపై కారణమును జెప్పుచున్నాడు.

చిరకాలమునకు ప్రాప్తించు ఫలముకన్న శీఘ్రముగ బ్రాప్తించు ఫలము నపేక్షించుట ప్రాణిస్వభావము. అది యెట్లనిన? ఒకానొక క్షుధార్తుడై భిక్షునిమిత్తము రాగా వానిని గాంచి యజమాని 'నీవాతురతను పొందకు, రేపు నీకు మృష్టాన్నసోపేతాహారము నిచ్చెద' నన్న నది విని యా భిక్షుకు డేమి సమాధాన మొనరించును? 'రేపటి భోజన మట్లుండనిమ్ము! నేడు గంజియైన పోయు' మని రొదచేయును. అనగా నేమి? ప్రాణిజాతము దీర్ఘకాలభావియగు గొప్పఫలము

పరాభవము కాని చేసినచో నది ప్రతిబింబమునందె సంక్రమించును. కాన వైషమ్య నిర్దయత్వములు నాకు సంభవింపవు ఇవన్నియు ప్రతిబింబగతములే యని గ్రహింపనగును. అందువలన శ్రేయోర్థి సర్వులకు కల్యాణముకొరకే ప్రయత్నింపవలయు నని భావము. ॥౧౧॥

— ♦ ౪వ అధ్యాయము — ౧౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీ యము:— "సర్వేశ్వరుడవగు నిన్నే శరణుబొందక కొందరు యితరోపాసనలను చేయుచుందురు. కారణమేమి? అను నాశంకమీద చెప్పుచున్నాడు 'కర్మణాం సిద్ధిం కాంక్షంతః ఇహ దేవతాః యజన్తే' కర్మలయొక్క ఫలనిష్పత్తిని కోరినవారలై అజ్ఞానప్రతిహతులగుట కొందరు ఇంద్రాది దేవతలను పూజించుచుండిరి గాని నిష్కాములై నన్ను సేవించుటలేదు. కారణమేమన? ఇంద్రాదిదేవతాయాజులగు కర్మఫలకాంక్షులకు- "కర్మజా సిద్ధిః మానుషే లోకే క్షిప్రంభవతి" కర్మజన్యమగు ఫలము మనుష్యలోకమున శీఘ్రముగ సంభవించును. ఇక జ్ఞానఫలమన్ననో శీఘ్రముగ సంభవించునది కాదు. (ఇట మానుష

శాంకరభాష్యమ్:—

యాజినాం ఫలాకాంక్షిణాం క్షిప్రం శీఘ్రం యస్మాన్మానుషే లోకే హి శాస్త్రాధికారః। క్షిప్రం హి మానుషే లోక ఇతి విశేషణా దన్యేష్వపి కర్మఫలసిద్ధిం దర్శయతి భగవాన్। మానుషేలోకే వర్ణాశ్రమాది కర్మాణీతి విశేషః। తేషాం వర్ణాశ్రమాద్యధికారికర్మణాం ఫల సిద్ధిః క్షిప్రం భవతి కర్మజా కర్మణో జాతా ॥

॥౧౨॥

శాంకారభాష్యతత్త్వబోధిని:—

కన్న శీఘ్రభావియగు నల్పఫలమునే యపేక్షించును కాన భిన్నదేవతల నుద్దేశించి యాగాదు లొనరించు ఫలాకాంక్షులకు మనుష్యలోకమున కర్మఫలము శీఘ్రముగ సిద్ధించును. ఇట్లనుటచే నాలస్యముగ లోకాంతరమందుకూడ కర్మఫలము సిద్ధించునని శ్రీకృష్ణపరమాత్మ జెప్పినట్లగుచున్నది. అదియెట్లనిన:వర్ణాశ్రమాదివిభాగము మనుష్యలోకమునందే కలదు 'శాస్త్రం మనుష్యానేవాధికరోతి' అను న్యాయమున వర్ణాశ్రమాదిపురస్సరముగ విధించు "బ్రాహ్మణో యజేత" ఇత్యాదిశాస్త్రము ననుసరించి మనుష్యులే శాస్త్రమునం దధికృతు లగుటంజేసి శాస్త్రోక్తకర్మల నాచరించుటకు మనుష్యులకే యధికారము కలదు. అట్టి కర్మములు రెండువిధములు. శరీరాంతరోపభోగ్యఫలదాయకములు, శరీరోపభోగ్యఫలదాయకములు. అందు మొదటివి జ్యోతిష్టోమాదులు. రెండవవి ఈలోకమునందే వృష్ట్యాదిఫలప్రదానయోగ్యములగు కారీర్యేష్ట్యాదులు. అందు శీఘ్రఫలప్రదానసమర్థములగు కర్మములయందే ప్రాణుల కాసక్తి కలిగి యట్టి వర్ణాశ్రమాద్యధికారి కర్మల నాచరించినచో వాటియొక్క ఫలసిద్ధి శీఘ్రముగ కర్మవలన పుట్టిన దగును. ఇట్టివిధమున దేవతలు వేరు, నేను వేరు. అని యెవడు భిన్నదేవత నుపాసించునో వాడాత్మస్వరూపము తెలిసినవాడు కాడు. మనచే నొసగబడిన తృణజలాదులను గైకొని హాల (నాగలి) వహనాదులచే పశు వెట్లు మనల కుపకరించునో అదే విధమున నీయజ్ఞుడగువాడు కూడ యాగాదులచే దేవతల కుపకరించుటచే వీడు దేవపశు వనబడును. భిన్నదేవతాయజనశీలు రను బృహదారణ్యశ్రుతి నిందించుచున్నది. అట్టివారలై కర్మల ఫలసిద్ధిని కోరుచు నింద్రాగ్న్యాదిభిన్నదేవతలను గూర్చి యీ మనుష్యలోకమునందు యాగములు సలిపెదరు. కాన శీఘ్రఫలాసక్తులై యాగములు సలిపెడివార లగుటంజేసి సర్వఫలప్రదాతనగు నేనుండినను సర్వప్రాణులయందు దయ నాకుండినను "సర్వము వాసుదేవస్వరూపము" అని ప్రాణులు నన్ను శరణపొందరు. ఇందుకు గారణము శీఘ్రఫలాకాంక్షయే యని గ్రహింపనగును. ॥౧౨॥

లోకమున కర్మఫలము శీఘ్రముగ సంభవించునని విశేషించి చెప్పుటవలన మానుషలోక వ్యతిరిక్తస్వర్గాది లోకములయందు గూడ వర్ణాశ్రమధర్మవ్యతిరిక్త కర్మఫలము సిద్ధించునని సూచింపబడెను.) సకాములగు మోక్షవిముఖులు క్షుద్రఫలసిద్ధికై మద్వ్యతిరిక్తులగు దేవతల నారాధించెదరు. కనుకనే వారు ముముక్షువు లారాధించినట్లు నన్నారాధింపకుందురని యర్థము.

గీ॥ చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః ।
తస్య కర్తార మపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్ ॥ ॥౧౩॥

పదవిభాగము:— చాతుర్వర్ణ్యం- మయా- సృష్టం- గుణకర్మవిభాగశః- తస్య- కర్తారం- అపి- మాం- విద్ధి- అకర్తారం- అవ్యయమ్ । ॥౧౩॥

ప్రతిపదార్థము:— మయా = ఈశ్వరుడ నగు నాచే; చాతుర్వర్ణ్యం = బ్రాహ్మణక్షత్రియ వైశ్యశూద్రుల నెడి నాలుగువర్ణములు; గుణకర్మవిభాగశః = గుణవిభాగపూర్వకముగను కర్మవిభాగ పూర్వకముగను; సృష్టం = సృజింపబడెను; తస్య = ఆసృష్టికి; కర్తారమపి = కర్తనైనను; మాం = నన్నును; అకర్తారం = కర్తను కానివానినిగను; అవ్యయం = నాశరహితునిగను; అసంసారిణం = (ఈ పదమధ్యాహార్యము) సంసారరహితునిగను; విద్ధి = తెలిసికొనుము. ॥౧౩॥

శాంకరభాష్యమ్:—

మానుష ఏవ లోకే వర్ణాశ్రమాదికర్మాధికారో నాఽన్యేషు లోకేష్వితి నియమః

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మనుష్యలోకమునందే బ్రాహ్మణాదివర్ణములు, బ్రహ్మచర్యాద్యాశ్రమములు, అవస్థా

శంకరానందీయము:— "ఈ మోక్షమునకు సన్నికృష్టకారణము, ప్రకృష్టమైనదియు, సర్వశ్రుతిసిద్ధము నగు జ్ఞానయోగమును విడిచి పండితులుగూడ కర్మమార్గమునే యాశ్రయించుచుండిరి. ఇట కారణమేమి?" అను నాశంకకు సమాధానముగ— "జ్ఞానయోగము చిత్తశుద్ధ్యైకలభ్య మగుటవలన నట్టి చిత్తశుద్ధి లేకుండగనే సర్వకర్మలను సంన్యసించి జ్ఞానయోగమునందు ప్రవృత్తమైనవానికి జ్ఞాననిష్ఠ సంభవింపవేరదు. అది లేనిచో మోక్షము సంభవింపనేరదు. అందువలన నట్టివానికి జ్ఞానకర్మఫలద్వయమును చెడియు భ్రంశము సంభవించును. కాన మోక్షమునకు ప్రథమకారణ మగు చిత్తశుద్ధినే సత్కర్మవలన సంపాదింపవగునని యూహించి విచక్షణులగు పండితులు తత్కారణ మగు కర్మమునే యనుష్ఠించుచుండిరి." అని యీ శ్లోకమున జెప్పుచున్నాడు- "ఇహ దేవతా యజంతః కర్మణాం సిద్ధిం కాంక్షంతః మనువర్త్మానువర్తన్తే" (ఈ లోకమున ఇంద్రాగ్న్యాదిదేవతలను-వారి యనుగ్రహసిద్ధికై ఆజ్యావహావిస్సుచే నారాధించుపండితులు-శ్రద్ధాభక్తులతో నియమపూర్వకముగ ననుష్ఠితములైన శ్రౌతస్మార్తాది కర్మలచేనైన సత్త్వశుద్ధి రూపసిద్ధిని కోరినవారై నా మార్గము ననుసరించుచుండిరి.) "హఠాదియోగములచేగూడ సత్త్వశుద్ధిని సంపాదించుట శక్యమే యగునుగదా! ఇక కర్మలతో నేమి ప్రయోజనము?" అను నాశంకకు సమాధానముగ— "హఠాదియోగము లవైదికము లగుటచేతను, బ్రాహ్మణులకవిహితమగుటచేతను, అనుష్ఠింపబడినను వాటిచే చిత్తశుద్ధి బహుకాలభావ్య మగుటచేతను, వాటినివిడచి ముముక్షువగు బ్రాహ్మణుడవశ్యము కర్మనే చేయదగునని యుత్తరార్ధముచే జెప్పుచున్నాడు— "హి మానుషే లోకే కర్మజాసిద్ధిః క్షిప్రంభవతి" ఏకారణముచే కర్మభూమియందు వైదికకర్మానుష్ఠానసంపన్నము, చిత్తశుద్ధిరూపమునగు సిద్ధి శీఘ్రకాలములో సంభవించుచున్నదో ఆ కారణముచే పండితులు కర్మనే చేయుచుండిరి. (యజ్ఞములచే నారాధితులగు దేవతల ప్రసాదముచే శీఘ్రముగనే మనస్సు ప్రసన్న మగు నని యర్థము.) "మానుషే లోకే సిద్ధిః" అనుటచే మనుష్యలోకమునందే చాతుర్వర్ణ్యవ్యవస్థయు, చాతురాశ్రమ్యవ్యవస్థయు, కర్మవిధియు సంభవించును గాని ఇతరలోకములలో నివేవియు లేవని సూచితమయ్యెను. ॥౧౨॥

—♦ ౪వ అధ్యాయము ౧౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— "శరీరారంభకములగు గుణముల యొక్క వైషమ్యముచే గూడ జను

శాంకరభాష్యమ్:—

కిం నిమిత్తం ఇతి, అథవా వర్ణాశ్రమాదిప్రవిభాగోపేతా మనుష్యా మమ వర్త్మాఽనువర్తంతే సర్వశ ఇత్యుక్తం కస్మాత్పునః కారణాన్నియమేన తవైవ వర్త్మానువర్తన్తే నాన్యస్యేత్యుచ్యతే — చాతుర్వర్ణ్యమితి। చాతుర్వర్ణ్యం చత్వార ఏవ వర్ణాశ్చాతుర్వర్ణ్యం మయేశ్వరేణ సృష్టముత్పాదితం "బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్" (ఋ॥ 10-9-12) ఇత్యాది శ్రుతేః, గుణకర్మవిభాగశో గుణవిభాగశః కర్మవిభాగశశ్చ గుణాస్సత్త్వరజస్తమాంసి। తత్ర సాత్త్వికస్య సత్త్వప్రధానస్య బ్రాహ్మణస్య శమో దమస్తపః" ఇత్యాదీని కర్మాణి। సత్త్వోపసర్జనరజఃప్రధానస్య క్షత్రియస్య శౌర్యతేజఃప్రభృతీని కర్మాణి। తమ ఉపసర్జనరజఃప్రధానస్య వైశ్యస్య కృష్యాదీని కర్మాణి। రజఉపసర్జనతమఃప్రధానస్య శూద్రస్య శుశ్రూషైవ కర్మేత్యేవం గుణకర్మవిభాగశశ్చాతుర్వర్ణ్యం మయా సృష్టమిత్యర్థః। తచ్చేదం చాతుర్వర్ణ్యం నాన్యేషు లోకేష్వతో మానుషే లోక ఇతి విశేషణమ్। హంత! తర్హి చాతుర్వర్ణ్యసర్గాదేః కర్మణః కర్తృత్వాత్తత్ఫలేన యుజ్యసేఽతో న త్వం నిత్యముక్తో నిత్యేశ్వర ఇతి। ఉచ్యతే। యద్యపి మాయాసంవ్యవహారేణ తస్య కర్మణః కర్తారమపి సంతం మాం పరమార్థతో విద్ధ్యకర్తారమత ఏవావ్యయమసంసారిణం చ మాం విద్ధి। ॥౧౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

విశేషములు. అట్టి వర్ణాశ్రమాదులను పురస్కరించుకొనియే తత్కర్మములు విహితములు. యితర లోకములయందు వర్ణాశ్రమాదివిభాగము లేదు. కర్మవిధానము లేదను నియమమునం దేమి హేతువు?

లేక, వర్ణాశ్రమాదివిభాగముతో గూడిన మనుష్యులు సర్వప్రకారములచే నామార్గమునే యనుసరించుచుండి రని జెప్పితివి. ఏకారణముచే నియమముగ నీ మార్గమునే మనుష్యులు యనుసరించుచుండిరి? ఇతరుల మార్గము నేల యనుసరింపకుండిరి? అను నాశంకమీద జెప్పుచున్నాడు

బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రుల నెడి నాల్గువర్ణములను 'బ్రాహ్మణోస్య ముఖ మాసీత్' అను శ్రుత్యనుసారము సృజించితని. సత్వగుణప్రధానులు. బ్రాహ్మణులు అట్టి వాబ్రాహ్మణులకు లసమానస్వభావులగుదు"రని ఈశ్లోకమున జెప్పుచున్నాడు— "మయా గుణకర్మవిభాగశః చాతుర్వర్ణ్యం సృష్టం" ఈశ్వరుడనగు నాచే గుణవిభాగానుసారముగను, కర్మవిభాగానుసారముగను చాతుర్వర్ణ్యము (నాలుగు వర్ణములు) సృజింపబడెను అనగా బ్రాహ్మణులు సత్త్వప్రధానులు గాన వారలకు శమదమాది సాత్త్వికకర్మము లుండుననియు, ఇట్లే క్షత్రియులు సత్త్వోపసర్జనరజఃప్రధానులు గాన వారలకు సత్త్వోపసర్జనరాజసములగు శౌర్యతేజః ప్రభృతికర్మలుండుననియు, ఇట్లే తమోపసర్జనప్రధానులగు వైశ్యులకు తాదృశములగు కృష్యాదికర్మము లుండుననియు, ఇట్లే తమఃప్రధానులగు శూద్రులకు త్రైవర్ణికశుశ్రూషాదితామసకర్మలుండుననియును మనుష్యలోకమున వ్యవస్థకల్పింపబడెను. "అట్లగుచో విషమస్వభావము కల చాతుర్వర్ణ్యమును సృజించెడి నీకును వైషమ్యము కలదా?" అను ప్రశ్నకు సమాధానముగ నుత్తరార్థమును చెప్పుచున్నాడు. "తస్య కర్తారం— అవ్యయం" (విషమస్వభావముకల చాతుర్వర్ణ్యమునకు వ్యవహారదృష్టిచే కర్తనుగను, పరమార్థదృష్టిచే నకర్తనుగను నిరహంకారుడనగుటచే నక్షీణమగు మహిమ కలవానినిగ నన్ను తెలిసికొనుము.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అంతరింద్రియనిగ్రహము, బహిరింద్రియనిగ్రహము, తపస్సు, శౌచము, క్షాంతి, ఋజుభావము, జ్ఞానము, విజ్ఞానము, ఆస్తికత యను నీ గుణములు విధింపబడెను. సత్త్వ మప్రధానము, రజస్సు ప్రధానముగా గల క్షత్రియునకు శౌర్యము, తేజస్సు, ధృతి, కార్యనిర్వర్తనసామర్థ్యము, యుద్ధమునుండి వెనుకకు తిరుగకుండగ నిలచుట, సత్పాత్రము ప్రాప్తించినపుడు ముక్తహస్తుడగుట, ప్రభుత్వము యను నీ కర్మములు విధింపబడినవి. తమోగుణ మప్రధానముగా గలిగి రజోగుణము ప్రధానముగాగల వైశ్యునకు వ్యవసాయము జేయుట, గోవులను రక్షించుట, వర్తకము జేయుట అను నీ కర్మములు విధింపబడినవి. రజోగుణ మప్రధానముగా గలిగి తమోగుణము ప్రధానముగా గల శూద్రునకు పూర్వవర్ణుల శుశ్రూష యను కర్మము విధింపబడెను. ఈ విధముగ గుణవిభాగపూర్వకముగను, కర్మవిభాగపూర్వకముగను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు నాచే సృజింపబడిరి. ఇచట తత్త్వ మిది:— (పరమేశ్వరుడు చాతుర్వర్ణ్యమును సృజించెను. అనుటచే సృష్టినుండియే చాతుర్వర్ణ్యవిభాగ మేర్పడినట్లు స్థిరపడుచున్నది. ఎట్లు సృజించెను? అనిన గుణకర్మవిభాగపురస్సరముగ సృజించెను. అనగా బ్రాహ్మణాదివర్ణులను సత్త్వరజస్తమోగుణములలో నేదో యొకదానిని ప్రధానముగ జేసుకొని సృజించెను. మరియు నాచే సృష్టమైన నీవర్ణు లాయా కర్మములనే తప్పక నాచరించుచుండవలె నని యా యా వర్ణులు జేయదగిన కర్మములను గూడ వేర్వేరుగ నియమించియే యీ వర్ణులను సృజియించెను. అనియే యీ శ్లోకమువలన దేలిన యాశయము. ఈ శ్లోకమునకు కొందరు ఇందునగల 'సృష్టం' అను పదమును విడిచియొ, లేక దానియర్థము నన్యథా గ్రహించియో గుణకర్మవిభజనపూర్వకముగ వర్ణము లేర్పడు నని వ్యాఖ్యానించి, యంత్యజుడైనను సత్త్వప్రధానుడై, శమదమాది కర్మములు కలవాడై యుండినచో వాడు బ్రాహ్మణు డనియు, బ్రాహ్మణ వర్ణమునందు జనించినను తమఃప్రధానుడై శుశ్రూషాపరుడైనచో నా పురుషుడు చతుర్థుడగు ననియు వచించెదరు. ఇట్టి వాక్యములను పలికి, నిరంతరము ప్రోత్సహించి వర్ణాశ్రమాచారదూరులను జేయుచుండిరి. అట్టివారి వాక్యములను బాగుగ విచారించి యిందుగల "సృష్టం" అను పదమున కేమి గతి యని ప్రశ్నించి, వారి వాక్యములు ప్రమాణాభాసములుగ గ్రహించెదరుగాక. బ్రాహ్మణుడు తన కర్మల నాచరింపనిచో 'బ్రాహ్మణబ్రువుడు, బ్రహ్మబంధువు' అను పదములచే వ్యవహరింపబడునుగాని శూద్రుడు కానేరడు. ఈ విషయమున చాందోగ్యోపనిషత్తునందలి శ్వేతకేతూపాఖ్యానమే సాక్షి యగును. కనుకనే "స్వకర్మణా త మభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః" అని కృష్ణపరమాత్మ స్వకర్మనిరతులకే సిద్ధి గలుగునని జెప్పగలడు.)

శంకరానందీయము:—'మమ వర్త్మానువర్తంతే' అనుస్థలమున మత్కృతివిషయీభూతమగు కర్మమార్గము ను విచక్షణులను సరించుచుండిరి. అనిచెప్పబడెను దానినే ఈశ్లోకమున స్పష్టపరచుచుండెను. 'గుణకర్మ

శ్లో॥ న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా ।
ఇతి మాం యోఽభిజానాతి కర్మభి ర్న స బధ్యతే ॥ ॥౧౪॥

పదవిభాగము:— న- మాం- కర్మాణి- లిమ్పన్తి- న- మే- కర్మఫలే- స్పృహా- ఇతి- మాం- యః- అభిజానాతి- కర్మభిః- న- సః- బధ్యతే । ॥౧౪॥

ప్రతిపదార్థము:— మాం = నన్ను; కర్మాణి = కర్మలు; నలిమ్పన్తి = (దేహారంభకములై) లేప మును చేయవు; మే = నాకు; కర్మఫలే = కర్మఫలమునందు; స్పృహా = కోరిక; న = లేదు; ఇతి = ఈవిధము.; యః = ఎవడు; మాం = నన్ను; అభిజానాతి = తెలిసికొనునో; సః = వాడు; కర్మభిః = కర్మలచే; న బధ్యతే = బంధింపబడడు. ॥౧౪॥

శాంకరభాష్యమ్:—

యేషాం తు కర్మణాం కర్తారం మాం మన్యసే పరమార్థత స్తేషా మకర్తైవాహం యతః- నేతి । న మాం తాని కర్మాణి లిమ్పన్తి దేహాద్యారంభకత్వే నాహంకారాభావాత్ । న చ తేషాం కర్మణాం ఫలేషు మే స్పృహా తృష్ణా! యేషాం తు సంసారిణా మహం కర్తే త్యభి

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈ చాతుర్వర్ణ్య మితరలోకములయందు లేదు. కనుకనే పూర్వశ్లోకమునందు 'మానుషే లోకే' అను విశేషణము విన్యసింపబడెను. అట్లగుచో చాతుర్వర్ణ్యసృష్టికర్త వగుటంజేసి తత్ఫలముకూడ నీకు ప్రాప్తించెడిని. అట్లగుచో నీవు నిత్యముక్తుడవు, నిత్యేశ్వరుడవు కావు. అని నచో మాయాసంబంధమువలన చాతుర్వర్ణ్యకర్తనైనను పరమార్థముగ నన్నును యకర్తనుగ దెలిసినొనుము. కనుకనే నన్ను నాశరహితునిగను, సంసారరహితునిగను దెలిసికొనుము. ॥౧౩॥

ఏకర్మలకు కర్తనుగ నన్ను దలచుచుంటివో పరమార్థమువలన నే నాకర్మల కకర్తను. ఎందువలననిన?

నా కహంకారమమకారములు లేమింజేసి యా కర్మములు దేహాద్యారంభకములై నన్ను బంధింపవు. ఆకర్మములయందు నాకు కోరికయు లేదు.

విభాగశః" (సత్త్వాదిగుణములయొక్కయు। శమాదికర్మలయొక్కయు, విభాగముచే "చాతుర్వర్ణ్యం మయా సృష్టం" నాలుగు వర్ణములు నాచే సృజింపబడినవి. కాన మనుష్యులు నామార్గము ననుసరించుచుండిరి. విశిష్టము వ్యాఖ్యానాంతరోక్తరీతిని జూడదగును. ॥౧౪॥

—♦ ౪వ అధ్యాయము ౧౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— అహంకారము లేమింజేసి కర్తృత్వాభిమానశూన్యుడను, భగవంతుండ వగు నన్ను జగత్సృష్ట్యాదికర్మలు దేహారంభకములై బంధింపవు. (ఈచెప్పుటవలన పరమేశ్వరునకు కర్తృత్వము తొలగింపబడెను.) "ఆప్తకామస్య కా స్పృహా" అను శ్రుత్యనుసారము ఆప్తకాముడనగు నాకు కర్మఫలమునందు తృష్ణయులేదు. కర్తృత్వాభిమానముచేతను, ఫలతృష్ణచేతను కర్మలు బంధకములగును. అట్టి కర్తృత్వాభిమానము, ఫలతృష్ణయు లేమింజేసి నన్నాకర్మలు బంధింపనేరవు. ఇట్లే ఇతరుడు

శాంకరభాష్యమ్:—

మా నః కర్మసు స్పృహా తత్ఫలేషు చ తాన్ కర్మాణి లిమ్పన్తీతి యుక్తం, తదభావాన్న మాం కర్మాణి లిమ్పన్తీత్యేవం యోఽన్యోపి మామాత్మత్వేనాభిజానాతి, నాహం కర్తా న మే కర్మఫలే స్పృహేతి స కర్మభిర్న బధ్యతే। తస్యాపి న దేహాద్యారమ్భకాణి కర్మాణి భవన్తీత్యర్థః। ॥౧౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఏ సంసారులకు "నేను కర్తను" అని కర్మలయం దభిమానము, కర్మఫలములయందు కోరికయు కలదో వారలకు కర్మలు దేహాద్యారంభకములగునని చెప్పుట యుక్తముకాని నాకట్టి యభిమానము, కర్మఫలస్పృహయు లేనందున నాకా కర్మములు దేహాద్యారంభకములు కానేరవు. ఈ విధముగనే యితరుడు నన్నాత్మరూపముగ దెలిసికొనుచో అనగా ("నేను కర్తనుకాను, నాకు కర్మఫలములయందు కోరికలేదు" అని తెలిసికొనునో) అట్టివాడు కర్మములచే బంధింపఁబడడు. అట్టిజ్ఞానికి అహంకారాదులు లేనందున కర్మములు దేహాద్యారంభకములు కానేరవని యర్థము. ॥౧౪॥

కూడ అకర్తను, అభోక్తను యగు నన్నాత్మగ దెలిసికొనునో అట్టివా డకర్త్రాత్మజ్ఞానముచే కర్మలవలన బంధింపఁబడడు మరేమగును? ముక్తుఁ డగునని యర్థము.

శంకరానందీయము:— పరబ్రహ్మస్వరూపుడనగు నాకు మాయాతత్కార్యరూపమగు ఉపాధిద్వయము సంభవింపనేరదు. (బంధకముకానేరదు) ఏమన? కూటస్థుడను, అసంగుడను, చిత్స్వరూపుడను అగు నాకు మాయాతత్కార్య సంబంధమే సంభవింపదు. కాన మాయాకర్తృకమగు జగత్సృష్ట్యాదికర్మములతో సంశ్లేషము నాకు లేకుండును. మరియు నిర్లేపనిత్యగూఢపుడనగు నేనసంగుడను గాన నాకు మాయాకార్యములగు దేహేంద్రియాదులచే చేయబడు కర్మలతోకూడ సంశ్లేషములేదు. ఈ విధముగ కర్తృత్వభోక్తృత్వాది ధర్మశూన్యుడను పరమాత్ముడననగు నన్ను శ్రవణమననాదిజాతమగు విజ్ఞానబలముచే నెవడు స్వస్వరూపునిగ దెలిసికొని కర్మలయందు ప్రవర్తించునో వానిని కర్మలు బంధింపనేరవు" అని ఈశ్లోకమున జెప్పుచున్నాడు. "మే" కూటస్థాసంగచిద్రూపుడనగుటచే బుద్ధ్యాదిసంబంధశూన్యుడను, నిత్యగూఢుడను అగునాకు "కర్మఫలే" కర్మలయందును, కర్మజన్యఫలములయందును "నస్పృహా" స్పృహ (ఇచ్ఛ) బుద్ధిధర్మమగుటచే బుద్ధ్యాది సాక్షియు, అవికారుడను అగు నాకు బుద్ధిధర్మములు సంభవింపవు గాన వానిలోచేరిన కర్మఫలేచ్ఛయు సంభవింపనేరదు. కనుకనే "న మాం కర్మాణి లిమ్పన్తి" "స యథా కామో భవతి తత్క్రతు ర్భవతి యత్క్రతు ర్భవతి తత్కర్మ కురుతే" అను శ్రుత్యుక్తరీతిని కామియగు వానికే కర్మలు, సంకల్పములు, తదారంభములు క్రియమాణమగుటచే కర్మఫలేచ్ఛువగు విజ్ఞుడే కర్మములు జేయునుగాని యకామి చేయనేరడు, కాన బుద్ధ్యాదికృతములగు కర్మలు అకర్తను, అకర్మ, తత్కర్తృసాక్షిని యగు నన్ను స్పృశింపనేరవు. అనగా ఫలేచ్ఛువగువానిచే చేయబడు కర్మము తైలమువలె వానినే స్పృశించునుగాని మరొకనిని స్పృశింపనేరదు. కాన బుద్ధ్యాదికముకంటె వేరగు కర్మకర్తయగువానిని బుద్ధ్యాదికృతకర్మములు స్పృశింపనేరవు. "ఇతి" పరమాత్మనగు నన్ను కర్మాకర్తనుగను అభోక్తనుగను ఆకాశమువలె సర్వగతునిగను, అసంగునిగను, అవిక్రియునిగను బుద్ధి, తద్ధర్మ, తదవస్థాసాక్షినియగు నన్ను పరమాత్మునిగను స్వతత్త్వముగను "యోభిజానాతి" లెస్సగ నాభిముఖ్యముతో "అయ మేవాహ మస్మి" అని సాక్షాత్తు స్వస్వరూపముగ నెవడు తెలిసికొనునో వాడు విద్వాంసుడు, అధికారియు నగును. అట్టివాడు లోకసంగ్రహార్థము తనచే చేయబడిన కర్మలచే బంధింపబడడు. (అనగా నట్టివానికి కర్మములు దేహారంభకములు కావని యర్థము) ॥౧౪॥

గీ॥ ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః ।
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్ ॥ ॥౧౫॥

పదవిభాగము:— ఏవం– జ్ఞాత్వా– కృతం– కర్మ– పూర్వైః– అపి– ముముక్షుభిః– కురు– కర్మ– ఏవ– తస్మాత్– త్వం– పూర్వైః– పూర్వతరం– కృతం । ॥౧౫॥

ప్రతిపదార్థము:— ముముక్షుభిః = మోక్షేచ్ఛకల; పూర్వైరపి = ప్రాచీనులచేతనున్ను; ఏవం = నేను కర్తనుకాను, నాకు కర్మఫలమునందు కోరికలేదని; జ్ఞాత్వా = తెలిసికొని; కర్మ = కర్మము; కృతం = ఆచరింపబడెను; తస్మాత్ = ప్రాచీనులచే నాచరింపబడిన దగుటవలన; త్వం = నీవు; పూర్వైః = ప్రాచీనులచే; కృతం = చేయబడిన; పూర్వతరం = అతిప్రాచీనమైన; కర్మైవ = కర్మమునే; కురు = చేయుము. ॥౧౫

శాంకరభాష్యమ్:—

నాహం కర్తా న మే కర్మఫలే స్పృహేతి— ఏవమితి । ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరప్యతిక్రాన్తైర్ముముక్షుభిః, కురు, తేన కర్మైవ త్వం న తూష్ణీమాసనం నాపి సంన్యాసః కర్తవ్యస్తస్మాత్త్వం పూర్వైరప్యనుష్ఠితత్వాద్యద్యనాత్మజ్ఞస్త్వం తదాఽఽత్మశుద్ధ్యర్థం, తత్త్వవిచ్చేల్లోకసంగ్రహార్థం పూర్వైర్జనకాదిభిః పూర్వతరం కృతం నాధునాతనం నిర్వర్తితమ్ । ॥౧౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

“నీకును, జ్ఞానికిని కర్మతత్ఫలసంబంధము లేనిచో నాకుమాత్రము కర్మముతో నేమి ప్రయోజన” మని శంకింపజనదు. ప్రాచీనులగు ముముక్షువులచే “నేను కర్తనుగాను, నాకు కర్మఫలములయందు కోరికలేదు” అని తెలిసికొని కర్మ మాచరింపబడెను. అట్టి ప్రాచీనులచే నాచరింపబడినదగుటచే పరమప్రాచీనమగు కర్మమునే—ప్రాచీనానుష్ఠితమగుటవలన నీవజ్ఞుడవగుచో చిత్తశుద్ధినిమిత్తము కాని, తత్త్వవేత్తవగుచో లోకసంగ్రహార్థము కాని యాచరింపుము. తూష్ణీంభావముకాని, కర్మసంన్యాసముకాని పొందవలదు. ఈ కర్మము తత్త్వవేత్తలగు జనకాదులచేగూడ నాచరింపబడిన దగుటచే అధునాతనముగ నిర్వర్తితముకాదు.

ఇట “కురు” అని చెప్పుటచే కర్మము విధింపబడుచున్నదని కొందరు చెప్పెదరు. ప్రస్తుత మీయుద్ధకర్మము “తస్మాద్యుధ్యస్వ భారత” అనుచోట “ఇచట తత్త్వమిది”

— ♦ ౪వ అధ్యాయము ౧౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— “నేను కర్తనుగాను, కర్మఫలమునందు స్పృహలేనివాడ” నని తెలిసికొనువాడు కర్మబద్ధుడు కాడు. కనుకనే “ఏవం జ్ఞాత్వా” కర్తృత్వములేని తాము కర్మాలిప్తులమని తెలిసికొని ‘కృతంకర్మ పూర్వైరపి ముముక్షుభిః’ యీ యుగమున యయాతియదుప్రభృతులగు ముముక్షువులచే కర్మచేయబడెను. “కురు... కృతం” కావున నీవుగూడ కర్మనే చేయుము కాని ఊరక కూర్చొనుటను గాని సంన్యసించుటను గాని జేయుకుము. నీవు చేయుకర్మలు తత్త్వవేత్తవుకానిచో నీ కాత్మశుద్ధ్యర్థముఅయో

గీ॥ కిం కర్మ కి మకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః ।
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥ ॥౧౬॥

పదవిభాగము:— కిం- కర్మ- కిం- అకర్మ- ఇతి- కవయః- అపి- అత్ర- మోహితాః- తత్- తే- కర్మ- ప్రవక్ష్యామి- యత్- జ్ఞాత్వా- మోక్ష్యసే- అశుభాత్ । ॥౧౬

ప్రతిపదార్థము:— కర్మ = కర్మము; కిం = ఎట్టిది?; అకర్మ = అకర్మము; కిం? = ఎట్టిది?; ఇతి = ఈ విధమున; కవయోఽపి = బుద్ధిమంతులున్ను; అత్ర = ఈ కర్మాకర్మ విషయమై; మోహితాః = మోహము పొందిరి; యత్ = ఏకర్మాకర్మములను; జ్ఞాత్వా = తెలిసికొని; అశుభాత్ = సంసారమునుండి; మోక్ష్యసే = విడువబడెదవో; తత్ = ఆ; కర్మ = కర్మమును; అకర్మ = అకర్మమును; తే = నీకొఱకు; ప్రవక్ష్యామి = చెప్పగలను. ॥౧౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అనునది మొదలగు గ్రంథభాగమునందు మాచే జూపబడిన విధమునఁనే విధిచే ప్రాప్తము కానందున ననువాదమాత్రమేయని గ్రహింపనగును. అర్జునుడు శోకమోహవ్యాకులుడై క్షాత్రధర్మమునందు ప్రవృత్తుడగుటకు సిద్ధమై స్వధర్మవిముఖుఁడగుటఁజూచి యతనిని స్వధర్మమునందు ప్రోత్సహించుచుండెనే కాని యుద్ధకర్మమును విధించుటలేదని గ్రహింపనగును ॥౧౫॥

గించును. తత్త్వవేత్తవగుచోనవి లోకసంగ్రహార్థమగును. ఈకర్మ ము జనకాదులచే బూర్వయుగమునందు గూడ జేయబడెను. (ఇట్లనుటచే— పూర్వులగు యదుయయాతిప్రభృతులును, అంతకంటె పూర్వులగు జనకాదులు ఈ కర్మము నాచరించిరి. కాననవశ్యము నీవు చేయదగిన దని సూచితమయ్యెను.)

శంకరానందీయము:— "శరీరేంద్రియాదిరూపమగు నుపాధిచే ననుష్ఠింపబడిన కర్మలు బంధకములుకా" వనెడి విద్వాంసుని జ్ఞానమే పరార్థప్రవృత్తియందు ప్రబలమగు సాధనమని సూచించి, ప్రాచీనులుకూడ "నుపాధికృతమగు కర్మలు బంధకములు కా" వనెడి జ్ఞానముచేతనే పరార్థము కర్మలయందు ప్రవృత్తులైరని శిష్టాచారమును ప్రమాణముగ నిచ్చి యోయర్జున! నీవుకూడ శిష్టుఁడగు ప్రాచీనులయాచారమునే యనుసరించుమని యీశ్లోకమున బోధించుచుండెను.

నేను "అహం" అనెడి బుద్ధికి సాక్షియగు ప్రత్యగాత్మస్వరూపుడను. అట్టి నేను దేహేంద్రియాదులకంటె భిన్నుడను. కనుకనే దేహేంద్రియాదికృతమగు కర్మలచే బద్ధుడను కానని యాత్మకు దేహేంద్రియాదిభిన్నత్వమును, దేహేంద్రియాదికృతమగు కర్మల కబంధకత్వమును పై జెప్పినవిధమున దెలిసికొని "ముముక్షుభిః" (ఈపదము గర్భితణిజన్తరూపము.) అవిద్యాబంధమునుండి విడిపించుట కిచ్ఛయించు ప్రాచీనులగు జనకాదులచే లోకహితార్థము కర్మ మాచరింపబడెను. కాన నోయర్జునా! నీవుకూడ ప్రాచీనులు, సత్పురుషులు అగు జ్ఞానవృద్ధులచే నాచరింపబడినట్టి యనాదికాలప్రవృత్తమగు కర్మమునే లోకహితార్థ మాచరింపుము. సన్యాసమునుమాత్రము స్వీకరింపవలదని యర్థము.

శ్రీధరీయము:— "అహంకారాదులు లేకుండగ నాచరింపబడిన కర్మ బంధకముకాదు," అని తెలిసికొని ముముక్షువులగు జనకాదు లంతఃకరణశుద్ధినిమిత్తము యుగాంతరములయందుకూడ చేయబడిన కర్మ నాచరించిరి. కాన నోయర్జునా! నీవుకూడ మొట్టమొదట కర్మ నాచరింపుము. ॥౧౫॥

శాంకరభాష్యమ్:—

తత్ర కర్మ చేత్కర్తవ్యం త్వద్వచనా దేవ కరో మ్యహం కిం విశేషితేన పూర్వైః పూర్వతరం కృత మిత్యుచ్యతే— యస్మా న్మహ ద్వైషమ్యం కర్మణి, కథం?— కిం కర్మేతి। కిం కర్మ? కిం చాఽకర్మేతి కవయో మేధావినో ప్యత్రాస్మి న్కర్మాదివిషయే మోహితా మోహం గతా అత స్తే తుభ్య మహం కర్మాఽకర్మ చ ప్రవక్ష్యామి యద్జ్ఞాత్వాఽవిదిత్వా కర్మాది మోక్ష్యసేఽశుభా త్సంసారాత్ । ॥౧౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"మనుష్యలోకమున కర్మయే చేయదగిన దగుచో నీవాక్యమునను సరించియే దాని నాచరించెదను "పూర్వైః పూర్వతరం కృతం" ప్రాచీనులచే నతి ప్రాచీనమగు కర్మ చేయబడెనని చెప్పుట యెందులకు?" అనెదవా? చెప్పెద వినుము. కర్మయందు మహాద్వైషమ్యము కలదు. అది యెట్టిదనిన? కర్మమనగ నెట్టిది? అకర్మమనగ నెట్టిది? అని బుద్ధిమంతులు కూడ నీకర్మాకర్మవిషయమై మోహమును పొందిరి. కాన, నేకర్మాకర్మములను తెలిసికొని కశ్మలమగు సంసారమునుండి విడువబడెదవో, అట్టి కర్మాకర్మములను నీకొరకు చెప్పెద.

ఈ చెప్పుటవలన (మేధావులకు గూడ నీకర్మవిషయమై వ్యామోహము సంభవించుచుండ నీకు వ్యామోహము కలుగకతప్పదు. అట్టి వ్యామోహ నిరాసార్థమై ఆప్తవాక్య మపేక్షితము, కర్మమునందు వైషమ్యము కలదు. కాన నతిప్రాచీనమగు కర్మము ప్రాచీనులచే నాచరింపబడెనని పైప్రశ్నకు సమాధాన మీయబడెను.) ॥౧౬॥

— ♦ ౪వ అధ్యాయము — ౧౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— "పూర్వైః పూర్వతరం కృతం" అని కర్మ నాచరించుటయందు మిక్కిలి నిర్బంధము చేయుచుంటివి. ఇంక నీకర్మవిషయమున నేమి సందేహము కలదనెదవా? ఓయర్జునా! ఈకర్మవిషయమున సందేహము కలదని "కిం కర్మ" అను శ్లోకముచే జెప్పుచుండెను.

క్రియారహితమగు నొడ్డుయందుండు వృక్షములయందు నావలో నుండు పురుషునకు గమనభ్రమయగుటవలనను, అట్లే చక్షురింద్రియసంబంధము కలిగిన దూరప్రదేశమున నడచుచున్నట్టి పురుషు యందుం దూరదోషమువలన గత్యభావభ్రమ గల్గుటవలనను పరమార్థముగ "నేదికర్మ? యేది యకర్మ" యని బుద్ధిమంతులుకూడ నత్యంతము నిరూపించుటకు శక్యము కానందున నీవిషయమున మోహమును పొందిరి, అనగా నిర్ణయించుటకు సామర్థ్యము లేకుండిరి. కాన నోయర్జున ! నీకొరకు కర్మస్వరూపమును, అకర్మస్వరూపమును సందేహము లేకుండగ జెప్పెద. ఈకర్మాకర్మస్వరూపములను దెలిసికొని సంసారమునుండి విడువబడెదవు.

శంకరానందీయము:— "కర్మణా బధ్యతే జంతుః" (జీవుడు కర్మముచే బంధింపబడును.) అనెడి స్మృతివలన కర్మలకు బంధకత్వమే సిద్ధించుచున్నదని శంకింపజనదు "కర్మణా బధ్యతే జంతుః" అను స్మృతివాక్య మవిద్యావంతునిచే నాచరింపబడిన కర్మలకే బంధకత్వము బోధించును. "తం విదిత్వా న లిప్యతే కర్మణా పాపకేన" (సచ్చిదానందాత్మస్వరూపమును దెలిసికొనినచో పాపకర్మచే లేపమును పొందడు.) అను

గీ॥ కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః ।
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥ ॥౧౭॥

పదవిభాగము:— కర్మణః- హి- అపి- బోద్ధవ్యం- బోద్ధవ్యం- చ- వికర్మణః- అకర్మణః- చ- బోద్ధవ్యం- గహనా- కర్మణః- గతిః । ॥౧౭॥

ప్రతిపదార్థము:— కర్మణోహ్యపి = శాస్త్రవిహితకర్మము యొక్కయు; తత్త్వం = తత్త్వము; బోద్ధవ్యం = తెలిసికొనదగినది; అస్తి = కలదు; వికర్మణః = శాస్త్రనిషిద్ధము యొక్కయు; తత్త్వం = తత్త్వము; బోద్ధవ్యం = తెలిసికొనతగినది; అస్తి = కలదు; అకర్మణశ్చ = తూష్ణీంభావము యొక్కయు; తత్త్వం = తత్త్వము; బోద్ధవ్యం = తెలిసికొనదగినది; అస్తి = కలదు; ("తత్త్వం, అస్తి" అను ఈ రెండు పదములు పైమూడుస్థలములయందు నధ్యాహార్యములు) కర్మణః = (ఈపద ముపలక్షణము, ఉపలక్షణ మనగ నక్తవ్యార్థమున దేకదేశకథనము) కర్మాకర్మవికర్మములయొక్క; గతిః = తత్త్వము; గహనా = విషయమును తెలిసికొనుటకు శక్యమైనది కాదు. ॥౧౭॥

శాంకరభాష్యమ్:—

నచైతత్త్వయా మన్తవ్యం, కర్మనామ దేహాదిచేష్టా లోకప్రసిద్ధ మకర్మ తదక్రియా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"కర్మ మనగ లోకప్రసిద్ధమగు దేహాదిచేష్టకదా. అకర్మమనగ తూష్ణీంభావముగ నుం

శ్రుతి విద్వాంసునకు పాపకర్మసంబంధము లేదని బోధించుచున్నది. కాన బూహ్యోదాహృతస్మృతి యజ్ఞాని విషయకమేయని దెలిసికొననగును.

అందువలన కర్మాకర్మలతత్త్వమును లెస్సగ దెలిసికొనిన విద్వాంసునిచే నాచరింపబడినకర్మ యకర్మయేయై బంధముకొఱకుకాదు. అవిద్వాంసునిచే చేయబడిన యకర్మయు కర్మయేయై బంధముకొఱకగును.

"నీవుజెప్పిన రీతిని కర్మ యకర్మస్వరూపము, అకర్మ కర్మస్వరూపము నగుచో కర్మాకర్మల లక్షణ మేది?" యని శంకించెదవా? చెప్పెదవినుమని "కింకర్మ" అనుశ్లోకముచే శ్రీకృష్ణపరమాత్మ చెప్పదొడగెను.

శ్రుతిస్మృతులచే విహితమైనదియే కర్మ. శ్రుతిస్మృతులచే విహితముకానిది యకర్మయని కొందరు పండితులు జెప్పిరి. మరికొందఱు శ్రౌతస్మార్తము లన్నియు కర్మలు, అట్టి శ్రౌతస్మార్తకర్మల సంన్యాస మకర్మ యనియు, చలనాత్మకమగునదంతయు కర్మ, తూష్ణీంభావముగ నుండుట యకర్మ యని మఱికొందఱు జెప్పుచుండిరి. మఱికొందరు కర్మశబ్దవాచ్య మేది? అకర్మశబ్దవాచ్య మేది: అని కర్మాకర్మతత్త్వనిర్ణయమునందు మూఢభావమునుపొంది కర్మాకర్మతత్త్వమును నిర్ణయించుట కసమర్థులైరి. కాన కర్మాకర్మస్వరూపమును తెలియని నీకొరకు కర్మాకర్మల లక్షణము నుపదేశించెదను. ఇట్టి కర్మాకర్మల తత్త్వమును తెలిసికొనినచో నీవు ముక్తుడవు కాగలవు.

శ్రీధరీయము:— అట్టికర్మ తత్త్వవేత్తలతోగూడి విచారించి చేయదగినదని 'కింకర్మ' అనుశ్లోకముచే బోధించుచుండెను, కర్మనాచరించుట యెట్టిది? కర్మాకరణమెట్టిది? అను విషయమై వివేకులుకూడ మోహమును పొందిరి. కాన నేకర్మను చేయుటవలన సంసారముచే విడువబడెదవో అట్టికర్మాకర్మలను నీకొరకు బోధించెదను వినుము. ।౧౬॥

—♦ ౪వ అధ్యాయము ౧౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— దేహేంద్రియాదివ్యాపారము కర్మయనియు, తూష్ణీంభావము

శాంకరభాష్యమ్:—

తూష్ణీ మాసనం కిం తత్ర బోద్ధవ్య మితి । తస్మా దుచ్యతే- కర్మణ ఇతి । కర్మణ శ్శాస్త్ర విహితస్య హి యస్మా దప్యస్తి బోద్ధవ్యం చాస్త్యేవ వికర్మణః ప్రతిషిద్ధస్య బోద్ధవ్యమ్ । తథాఽకర్మణశ్చ తూష్ణీంభావస్య బోద్ధవ్య మస్తీతి త్రిష్వప్యధ్యాహారః కర్తవ్యో యస్మా ద్గహనా విషమా దుర్జ్ఞానా, కర్మణ ఇత్యుపలక్షణార్థం కర్మాదీనాం కర్మాకర్మవికర్మణాం గతి ర్యాథాత్మ్యం తత్త్వమిత్యర్థః । ॥౧౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఉండుటయేకదా, కట్టి కర్మాకర్మవికర్మలవిషయమై తెలిసికొనదగిన దేదికల'' దనినీవుతలవరాదు. యెందువలన ననెదవా? శాస్త్రవిహితకర్మవిషయమై, శాస్త్రనిషిద్ధమగు వికర్మవిషయమై, అకర్మవిషయమై (తూష్ణీంభావవిషయమై) తెలిసికొనదగినది కలదు. కాన నాప్రవచన మర్థవత్తగును. (ఇటగల "కర్మ'' అనుపద ముపలక్షణము. అనగా తాను చెప్పదగిన యంశమున నేకదేశమును చెప్పుట) ఇచట కర్మాకర్మవికర్మలు చెప్పదగియుండ తదేకదేశమగు కర్మను బోధించు కర్మపదమునుమాత్రమే ప్రయోగించుట. అనగా నిచట కర్మపదముచే కర్మాకర్మవికర్మలు గ్రహింపనగును.) (కర్మాకర్మవికర్మముల తత్త్వము తెలిసికొనుటకు శక్యముకాదు. కాన నేనాతత్త్వమును జెప్పెద వినుము.) ॥౧౭॥

పొందియుండుట అకర్మయనియు సర్వలోకప్రసిద్ధమే. ఈవిషయమును నేనే యెరుగుదును. ఈవిషయమున నీవు బోధింపదగిన దేమికలదను శంకను "కర్మణః" అను శ్లోకముచే దొలిగించుచుండెను.

శాస్త్రవిహితకర్మయొక్క దెలియదగిన తత్త్వముకలదు. శాస్త్రనిషిద్ధకర్మయొక్క దెలియదగిన తత్త్వము కలదు. తూష్ణీంభావరూపమగు అకర్మయొక్క దెలియదగిన తత్త్వము గలదు. కర్మాకర్మవికర్మల తత్త్వము దెలిసికొనుట శక్యమైనది కాదు. అందుచే "కర్మాకర్మవికర్మలు లోకప్రసిద్ధములే. అందు దెలిసికొనదగిన దేదికల" దని శంకింపజనదని యాశయము. ॥౧౭॥

శంకరానందీయము :—కర్మాకర్మవికర్మల తత్త్వ మారురుక్షువు దెలిసికొనదగినదా? లేక ఆరూఢుడు దెలిసికొనదగినదా? "ఆరురుక్షువే కర్మాకర్మవికర్మలయం దధికారము కలవాడు. కర్మాకర్మవికర్మలు దురవగాహము లగుటవలన నతడే ప్రయత్నపూర్వకముగ కర్మాకర్మవికర్మల తత్త్వమును దెలిసికొనవలయును. ఆరూఢుడు తెలిసికొననవసరములేదు" అను నాశయముచే "కర్మణః" అను శ్లోకమును జెప్పదొడగెను.

శాస్త్రము లనేకములు. శాస్త్రప్రవర్తకు లనేకులు. అట్టి శాస్త్రప్రవర్తకులచే బోధింపబడిన కర్మ గూడ దేశభేదముచేతను, కాలభేదముచేతను, యుగభేదముచేతను, అధికారిభేదముచేను, బ్రాహ్మణాది వర్ణభేదముచేతను, బ్రహ్మచర్యాద్యాశ్రమభేదముచేతను, బాల్యయౌవ్వనాది వయోభేదముచేతను, అవస్థాభేదముచేతను సంకోచము, వికాసము గలిగి కర్మవిధి యనేకరూపములగును. కాన అట్టి కర్మయొక్క తత్త్వము నారురుక్షువు దెలిసికొనిన యథాశాస్త్రముగ కర్మ నాచరించుటకు సమర్థుడగును. అట్టి కర్మతత్త్వమును దెలిసికొననివాడు యథాశాస్త్రముగ కర్మల నాచరింపనేరడు. అందుచే కర్తవ్యమగు కర్మయొక్క తత్త్వము నారురుక్షువు లెస్సగ దెలిసికొనవలయును. అట్లే అనన్తకర్మసంబంధముగల విధివాక్యముచే విహిత

మగు కర్మకు విపరీతముగ విధింపబడునది వికర్మ యనఁబడును. అట్టి వికర్మయే ప్రతిషిద్ధకర్మ యనియు జెప్పఁబడును. అట్టి నిషిద్ధకర్మ యుపదేశకాలాదిభేదముచే ననేకవిధములు. అట్టినిషిద్ధకర్మతత్త్వమును దెలిసికొనిన యానిషిద్ధాంశము బరిత్యజించుటకు వీలగును నిషిద్ధమును దెలిసికొననిచో బరిత్యజించుట వలను పడదు కాన శాస్త్రనిషిద్ధమగు నిందితకర్మయొక్క తత్త్వముమకూడ తెలిసికొనవలయును. అకర్మ యనగ కర్మసంన్యాసము. ఈ కర్మసంన్యాసము కామ్యకర్మ పరిత్యాగమనియు, నిషిద్ధకర్మ పరిత్యాగమనియు, కర్మఫలపరిత్యాగమనియు, సర్వకర్మపరిత్యాగమనియు ననేకవిధములు. కాన నట్టి కర్మసంన్యాసరూపమగునట్టి యకర్మయొక్క తత్త్వము తెలిసికొనతగినదే. కర్మాకర్మవికర్మలయొక్క గతి అనగా ఇతికర్తవ్యతానిశ్చయము విద్వాంసులకుకూడ తెలిసికొనుటకు శక్యమైనది కాదు. కాన ఆరురుక్షువు కర్మాకర్మవికర్మల స్వరూపమును, లక్షణమును, రహస్యమును, శాస్త్రమువలన, ఆచార్యునివలన లెస్సగ దెలిసికొనవలయును. ।౧౭॥

పరమార్థప పా:— కర్మాకర్మవికర్మల తత్త్వము తెలిసికొనుట శక్యమైనది కాదని "కర్మణః" అను శ్లోకముచే బోధించుచుండెను.

మోక్షనిరూపణమున కర్మాకరణమునందు వికర్మ యుపక్రాంతము కాలేదు. కాన వేదవిహితమగు కర్మవలన నేది ప్రాప్తించునో తత్త్వమువలన నట్టిది తెలియనగును. కర్మను "కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి చ కర్మ యః" అను నుత్తరశ్లోకముచే రెండువిధములుగ చెప్పఁబడును. అట్లు రెండువిధముల ననుసరించి స్వర్గప్రాపక మగు కర్మము నశించుఫలము కలదగుటచే వికర్మమనఁబడును. అట్టిదానివలన నేమి ప్రయోజనము ప్రాప్తించు నని దెలిసికొనవలయును. అట్లే "అకర్మణః" కర్మపరిసమాప్తిరూప మగు నైష్కర్మ్యమువలన నేమి సంభవించుననియు దెలిసికొనవలయును. ఎందులకు తెలుసుకొనుటయనెదవా? కర్మయొక్కగతి (తత్త్వము) గహనము (తెలిసికొనుట) క్లిష్టమైనది. ఈ విషయమే "కర్మాకర్మవికర్మమర్మ సుధియా బోద్ధవ్య మేవాదితః, కర్మ స్యా ద్విధిపూర్వకం తు మనసా సరేన్ద్రియవ్యాపృతిః । తద్ద్వేధా సఫలం ఫలేన రహితం త్వాద్యం వికర్మ స్మృతం, బన్ధా దన్య దకర్మ శుద్ధి రతా నైష్కర్మ్యతా మాగతమ్" యోగ్యమైన బుద్ధిగల పురుషుకు ప్రప్రథమమున కర్మాకర్మవికర్మల రహస్యమును తెలిసికొనవలయును. ఈ మూటిలో కర్మయనగ నేదియనిన? "అహ రహ స్సంధ్యా ముపాసీత" ఇత్యాదివిధిపూర్వకముగ సత్వప్రధానమగు మనస్సుతో గూడ త్వక్చక్షుశ్శ్రోత్రరసనఘ్రాణములనెడి జ్ఞానేంద్రియములయొక్కయు, వాక్పాదపాణిపాయూపస్థ లనెడి కర్మేంద్రియములయొక్కయు వ్యాపారమే యనఁబడును. అనగా యజ్ఞోపకరణము, దర్శనము, (శాస్త్రము) శాస్త్రప్రతిపాద్యము, వేదశ్రవణము, హోమధూమాఘ్రాణనము, యజ్ఞపాత్రల దర్శనము, పురోడాశభక్షణము, యజ్ఞసామగ్రిసంపాదనిమిత్తము హస్తపాదములక్రియ, ఋతుకాలమున భార్యాగమనము, దక్షిణదిక్కునందు మలోత్సర్జనము, మొదలగు విధ్యుక్తమగు నింద్రియవ్యాపారము కర్మ యనఁబడును ఇట్టికర్మ స్వర్గమును పొందించుచున్నదై సఫలమనియు, మోక్షప్రాపకమై ఫలరహితమనియు రెండువిధములు. రెండువిధముల కర్మల విషయమై విధిసమానమే. విధి సమానమైనపు డేకవిధమే యగునుకాని రెండువిధము లెట్లగుననెదవా? ఈ ద్వైవిధ్యము సంకల్పకృతము. (అనగా ఫలసంకల్పముచే ననుష్ఠించిన నది సఫలకర్మ యనఁబడును. సంకల్పరహితమైనకర్మ ఫలరహితమనఁబడును) ఆ రెండుకర్మలలో మొట్టమొదటిది యగు సఫలకర్మ స్వర్గప్రాపకమై వినశ్వరఫలము కలది. అందుచే నట్టి కర్మ బంధకమగుటవలన వికర్మ యనఁబడును. ఫలరహితకర్మను చిత్తశుద్ధి నొనరించినపిదప యుపరతిని (శాంతిని) బొంది జ్ఞానప్రదత్వమును పొంది మోక్షప్రాపకమగును. కావ ఫలరహితకర్మ అకర్మ మనఁబడును. ।౧౮॥

గీ॥ కర్మ ణ్యకర్మ యః పశ్యే దకర్మణి చ కర్మ యః ।
స బుద్ధిమా న్మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ ॥ ॥౧౮॥

పదవిభాగము:— కర్మణి- అకర్మ- యః- పశ్యేత్- అకర్మణి- చ- కర్మ- యః- సః- బుద్ధిమాన్- మనుష్యేషు- సః- యుక్తః- కృత్స్నకర్మకృత్ ॥౧౮॥

ప్రతిపదార్థము:— యః = ఎవడు; *కర్మణి = కర్మమును; అకర్మ = అకర్మమునుగ; పశ్యేత్ = తెలిసికొనునో; అకర్మణిచ = అకర్మమును; కర్మ = కర్మముగ; యః = ఎవడు; పశ్యేత్ = తెలిసికొనునో; సః = వాడు; మనుష్యేషు = మనుష్యులలో; బుద్ధిమాన్ = బుద్ధిమంతుడు; సః = వాడు; యుక్తః = యోగి; కృత్స్నకర్మకృత్ = నిఖిలకర్మల నాచరించినవాడు, ॥౧౮॥

శాంకరభాష్యమ్:—

(1) కిం పునస్తత్త్వం కర్మాదేర్యద్బోద్ధవ్యం వక్ష్యామీతి ప్రతిజ్ఞాత ముచ్యతే-కర్మణీతి। కర్మణి కర్మ క్రియత ఇతి వ్యాపారమాత్రం తస్మి న్కర్మ ణ్యకర్మ కర్మాభావం యః పశ్యే దకర్మణి చ కర్మాభావే కర్తృతన్త్రత్వా త్ప్రవృత్తినివృత్త్యో ర్వస్త్వప్రాప్యైవ హి సర్వ ఏవ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(1) "కర్మాకర్మవికర్మల యేతత్త్వము దెలిసికొనదగినదో దానిని చెప్పెదనని నీచే ప్రతిజ్ఞ చేయబడెను. అట్టి తత్త్వ మేది" యందువా? చెప్పెద వినుము.

చేయబడు వ్యాపారమాత్రమెల్ల కర్మ యనఁబడును. అట్టికర్మమునందు 'అకర్మ' కర్మాభావము నెవడు చూచునో "అకర్మణి" కర్మాభావమునందు కర్మము నెవడుచూచునో అనగా ఇట ప్రవృత్తి యనగా కర్మరూపము, నివృత్తి యనగా కర్మాభావరూపము నగును. కాన నివృత్తిరూపకర్మాభావమునందు కర్మదర్శన మెట్లు పొసగుననెదవా ? ప్రవృత్తిరూపకర్మ మెట్లు కర్త్రధీనమో అట్లే నివృత్తియు కర్త్రధీనమేయగును. కాన ప్రవృత్తియందువలె నివృత్తియందుకూడ కర్మదర్శనము విరుద్ధముకాదు. నివృత్తి వస్త్వధీనమగుటచే కర్తృనిబంధనము లేదు.

— ♦ ౪వ అధ్యాయము ౧౮వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ఒకానొకడు నావ నధిష్ఠించి నదియందు ప్రయాణముచేయుచుండ నాపురుషుడు నదీతటము (వడ్డు) నందుండు వృక్షములవైపు చూచిన వృక్షములు పరుగిడుచున్నట్లు తలచును. అట్లే శరీరేంద్రియాదులు వ్యాపారము (కర్మ) కలవై యుండ 'నేనుమనుష్యుడను, గ్రుడ్డివాడను, స్థూలుడను, బ్రాహ్మణుడను' అని యాత్మయందు శరీరేంద్రియాదితాదాత్మ్యాధ్యాస (భ్రమ) కలవాడగుటవలన శరీరేంద్రియాదినిష్ఠమగు వ్యాపార (కర్మ) మాత్మనిష్ఠమే యని తలచును. అట్లాత్మనిష్ఠముగ దలచిన కర్మయందు— క్రియాశూన్యమగు నదీతటమునందుండు వృక్షములయందు చలనక్రియ యున్నదని తలచుచున్నను తత్త్వము పరిశీలించి యాక్రియ నదీతటస్థవృక్షములయందు లేదు, నదీతటస్థములయందకర్మ కలదని తలచినట్లు అకర్త్రాత్మస్వరూపమును చక్కగ బరిశీలించి వాస్తవముగ శరీరేంద్రియాదినిష్ఠ

*ఈశ్లోకమునందు "పశ్యేత్" అను క్రియాపదమునకు జ్ఞాన మర్థమగుటఁజేసి 'కర్మణి' అను స్థలమునందుగల సప్తమికి విషయత్వ మర్థము గ్రహింపవలయును కనుక నీప్రతిపదార్థ నిరూపణమునందు ద్వితీయార్థముగ జెప్పఁబడెను. (కర్మ నకర్మగను, అకర్మను కర్మగను నెవఁడు తెలిసికొనునో యని యర్థము.)

శాంకరభాష్యమ్:—

క్రియాకారకాదివ్యవహారోఽవిద్యాభూమా వేవ కర్మ యః పశ్యే త్పశ్యతి స బుద్ధిమా న్మనుష్యేషు స యుక్తో యోగీ కృత్స్నకర్మకృ త్సమస్తకర్మకృచ్చ స ఇతి స్తూయతే కర్మాకర్మణో రితరేతరదర్శీ।

(2) నను కి మిదం విరుద్ధ ముచ్యతే-కర్మ ణ్యకర్మ యః పశ్యే ది త్యకర్మణి చ కర్మేతి। నహి కర్మాఽకర్మ స్యా దకర్మ వా కర్మ, తత్ర విరుద్ధం కథం పశ్యే ద్ద్రష్టా।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కాన నివృత్తిరూపకర్మాభావమునందు కర్మదర్శనము సంభవింపదని శంకింపవలదు కర్మయని, కర్తయని, ఫలమనెడి వ్యవహార మవిద్యావస్థయందే సర్వులకు సంభవించును. ఎందువలననిన? నవిద్యావస్థయందు సత్యవస్తుసందర్శనము లేదు కనుకనే యవిద్యావస్థయందే క్రియాకారక ఫలభేదము. కాన నట్టి యవిద్యావస్థయందు ప్రవృత్తియందువలె నివృత్తియందుకూడ నెవడు కర్మను తెలిసికొనునో (యని యర్థము.) వాడు బుద్ధిమంతుడు, మనుష్యులలో వాడు యోగి, సమస్తకర్మముల నాచరించినవాడు. (ఈశ్లోకమున కర్మమునం దకర్మమును అకర్మయందు కర్మమును చూచువాడు నుతింపబడెను.)

(2) ఇంతవరకు "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను శ్లోకమునందుగల శబ్దములకు యథాశ్రుతార్థము నిరూపింపబడెను. ఇంతమాత్రమునే తెలిసికొని శ్లోకతాత్పర్యజ్ఞానము లేనివాడై వాది శంకించుచుండెను. కర్మయం దకర్మమును, అకర్మయందు కర్మము నెవడు తెలిసికొనునో యని విరుద్ధముగ బలుకుచుంటివేమి? ఏమివిరోధమనెదవా? ఇట్టి కర్మణి, అకర్మణి" అనుస్థలములయందుగల సప్తమికి విషయత్వ మర్థమా? అధికరణత్వ మర్థమా? విషయత్వ మనెదవా? కర్మవిషయకము, అకర్మప్రకారకము దర్శన మగును అది యెట్లనిన? మృత్తు

మగు నీకర్మ అకర్మమే. అనగా నకర్తయగు నాత్మయందు లేదు. అని యెవడు తెలిసికొనునో— (అనగా దేహేంద్రియాదులు వ్యాపారములు కలవై యుండ దేహేంద్రియాదులే నేనను భ్రాంతివలన దేహేంద్రియాదులయందుండు వ్యాపారము నాత్మయం దధ్యసించి నేను చేయుచుంటినని భ్రమించుచుండెను. అట్లు దేహేంద్రియాదినిష్ఠవ్యాపారము కలవాడుగ భ్రమించుచు యాత్మస్వరూపమునందు కర్మాభావమును యెవడు తెలిసికొనునో) యని "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను పాదమున కర్థము. మఱియు దూరముగ కొందఱు మనుజులు నడచి వెళ్ళుచుండ వారలు కంటికి కనుపించుచుండ దూరదోషముచేత యా పురుషులు నడచుటలేదని తలచును తత్త్వమును విచారించి యాపురుషులు నడచుచుండిరని తెలిసికొనును. అట్లే దేహేంద్రియాదులు త్రిగుణమాయాపరిణామము లగుటవలన నెల్లపుడు వ్యాపారములు కలవై యుండ నేను నిర్వ్యాపారినై సుఖముగ నుంటి నను యభిమానముచే నాత్మయం దారోపితమగు వ్యాపారోపరమమునందు (అకర్మయందు) వ్యాపారయుక్త దేహేంద్రియాదుల స్వరూపపర్యాలోచన చేసి వస్తుతః నీవ్యాపారోపరమము (అకర్మ) నివృత్తియనెడి ప్రయత్నస్వరూపమగు వ్యాపారమే యని యెవడు తెలిసి

శాంకరభాష్యమ్:—

(3) న హ్యకర్మైవ పరమార్థతః సత్కర్మవ దవభాసతే మూఢదృష్టేః లోకస్య । తథా కర్మైవాకర్మవత్, తత్ర యథాభూతదర్శనార్థ మాహ భగవాన్ "కర్మ ణ్యకర్మ యః పశ్యే"

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నకు, ఘటమునకు తాదాత్మ్యము సంబంధము. అనగా ఘటము మృత్స్వరూపమనుట. అట్టి మృద్ఘటములకగు "మృత్తు ఘటము" అను దర్శనము మృద్విషయకముఘటప్రకారకమున గును. అట్లే కర్మాకర్మలకు తాదాత్మ్యముండినచో "కర్మ మకర్మము" అనెడి దర్శనముకూడ కర్మవిషయకము, అకర్మప్రకారకము నగును. కాని ప్రవృత్తినివృత్తిరూపములగు కర్మాకర్మల కెన్నడును తాదాత్మ్యము పొసగదు. అనగా నెన్నడును కర్మ మకర్మముకాని, అకర్మము కర్మము కాని కానేరవు. అందుచే కర్మము నకర్మముగను, అకర్మమును కర్మముగను తెలిసికొనుమని చెప్పుట విరుద్ధము "కర్మణి, అకర్మణి" అను స్థలములయందుకల సప్తమీవిభక్తి కధికరణత్వ మర్థమనెదవా? అట్లైనను కర్మ భావరూపము, అకర్మ యభావరూపము. కాన నట్టి భావాభావరూపములగు కర్మాకర్మముల కాధారాధేయభావము సుతరాం విరుద్ధమగుటంజేసి కర్మమునం దకర్మమును, అకర్మమునందు కర్మమును జూడుమని చెప్పుటయు నత్యంతవిరుద్ధమే యగును.

(3) "కర్మణి, అకర్మణి" అనుస్థలములయందుకల సప్తమీవిభక్తికి విషయత్వార్థము నంగీకరించి వాదిచే నుడువబడిన పూర్వపక్షమును పరిహరించుచుండెను. అదియెట్లనిన?

ఆత్మానాత్మలకు పరస్పరాధ్యాస మనాదిసిద్ధము. అనగా నాత్మానాత్మవివేకములేని ప్రాణికోటి నిష్క్రియమగు నాత్మయు, సక్రియమగు ననాత్మయు (శరీరాదులు) యొక్క భేదము తెలియని

కొనునో అట్టి పరమార్థదర్శి బుద్ధిమంతుడనియు, యోగయుక్తుడనియు, సర్వధర్మముల నాచరించినవాడనియు ద్వితీయచరణముచే స్తుతింపబడెను. ఈ శ్లోకమునందుగల "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను పాదమునందుగల కర్మశబ్దమునకు కర్మవికర్మ లర్థము. కాన ప్రథమపాదముచే కర్మవికర్మల తత్త్వము చెప్పఁబడెను. "అకర్మ ణి చ కర్మయః" అను ద్వితీయపాదముచే అకర్మ యొక్క తత్త్వము చెప్పఁబడెను. అని తెలిసికొనవలయును

కర్తృత్వాభిమానము లేనిచో శాస్త్రవిహితకర్మకాని, శాస్త్రనిషిద్ధకర్మముగాని బంధహేతువు కాదు. కాన నోయర్జునా! కర్మ బంధహేతువుకావ "నే నేకర్మను చేయక నుదాసీనుడనై సుఖముగ నుండెద" నని నీవు తలచుట మృష (మిథ్యయే). కర్తృత్వాభిమానమును పరిత్యజించినవానిని కర్మ బంధింపనేరదని "న మాం కర్మాణి లింపంతి" అనుశ్లోకముచే జెప్పఁబడెను. వస్తుతత్త్వమును తెలిసికొననిచో "తూష్ణీంభావముచే నుంటి" నను యౌదాసీన్యాభిమానస్వరూపమగు కర్మయు బంధహేతువే యగును. అందువలన కర్మవికర్మాకర్మల తత్త్వమును పైనబోధించిన విధమున నెరిగి వికర్మను, అకర్మను పరిత్యజించి కర్తృత్వాభిమానమును ఫలాభిసంధిని వదలి యోయర్జునా! విహితకర్మము నాచరింపుమని యభిప్రాయము.

ఈశ్లోకమును మఱియొకతీరున వ్యాఖ్యానింపవచ్చును. అదియెట్లనిన? 'కర్మణి' జ్ఞానకర్మయందు అనగా దృశ్యమగు జడప్రపంచమునందు సద్రూపముచేతను స్ఫురణరూపముచేతను అనుస్యూతము, సర్వభ్రమాధిష్ఠానము అగు "అకర్మ" అవేద్యము, స్వప్రకాశచైతన్యము అని పరమార్థదృష్టిచే నెవడు తెలిసి

శాంకరభాష్యమ్:—

దిత్యాది। అతో న విరుద్ధమ్। బుద్ధిమత్త్వాద్యుపపత్తేశ్చ "బోద్ధవ్య" (గీ 4-17) మితి చ యథాభూతదర్శన ముచ్యతే।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

భ్రమనొందుచుండుట యనాదిసిద్ధమే. కనుకనే మూఢుడు సక్రియమగు శరీరము నడచుచుండ 'నేను నడచుచుంటిని' అని నిష్క్రియాత్మయందు గమనాదులను, సక్రియమగు నంతఃకరణము కామనాదులు కలదై యుండ నిష్క్రియమగు నాత్మయందా కామనాదుల నారోపించి 'నేనిచ్ఛయించుచుంటిని' అనియు భ్రమయుట యితరేతరావివేకముచేతనే కలుగుచుండుట యనుభవసిద్ధము. మరియు నిల్లే తనకంటే వేరుగ గన్పట్టుచున్న పుత్రాదులు వికలులైనచో "నేను వికలుడ"ననియు, సకలులైనచో 'నేను సకలుడ'ననియు భ్రమయుట లోకసిద్ధము. ఇంతియే కాదు. నేత్రమున గ్రుడ్డితనము ప్రాప్తించినచో "నేను గ్రుడ్డివాడను" అనియు, శ్రోత్రమునకు బధిరత్వము ప్రాప్తించినచో "నేను బధిరుడ" ననియు ఇంద్రియధర్మములను తనయందారోపించుటయు, ఇంద్రియాదులతో పరస్పరాధ్యాసమువలననే యని గ్రహింపనగును. కాన పరస్పరాధ్యాసమువలన నవివేకి నిష్క్రియమగు కూటస్థబ్రహ్మమును క్రియావంతముగ దెలిసికొనుకొనునో, అట్లే "అకర్మణి" వ్యవహారకాళమగు దృగ్వస్తువునందు కల్పితము "కర్మ" మాయామయమగు దృశ్యము (జడము) పరమార్థమున సత్తు కాదు. ఎందువలననిన? దృక్కునకు, దృశ్యమునకు పరస్పరసంబంధములేకుండున అది హేతువును సమన్వయింపవలెను. ఈవిషయమే "యస్తు సర్వాణి భూతా న్యాత్మన్యేవానుపశ్యతి। సర్వభూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే॥" అని ఈశావాస్యోపనిషత్తునందు చెప్పబడెను. ఇట్టి దృక్కునకు దృశ్యమునకు పరస్పరాధ్యాస యుండినను శుద్ధమగు నాత్మవస్తువును పై జెప్పిన విధమున నెవడు తెలిసికొనునో అట్టివాడు పరమార్థదర్శి యగుటవలన యితరుడు కాడందున యితడే బుద్ధిమంతుడు యితరుడు కాడు. ఇట్టివాడే బుద్ధిసాధనమగు యోగముతోగూడినవాడు. అంతఃకరణపరిశుద్ధిచే నేకాగ్రచిత్తుడు. అందుచేతనే యిట్టివా డంతఃకరణపరిశుద్ధిసాధనమగు నిఖిలకర్మల నాచరించినవాడని శాస్త్రవధర్మములచే స్తుతింపబడుచుండెను. కావ నోయర్జునా! నీవుకూడ పరమార్థదర్శివగుము. పరమార్థదర్శనముచేతనే నీవు నిఖిలకర్మల నాచరించినవాడ వగుదువని యభిప్రాయము. కావ దీనిని తెలిసికొనుటచే సంసారమువలన విడువబడెదవు. కర్మాకర్మవికర్మల తత్త్వము తెలిసికొనదగినది. అట్టి తత్త్వమును దెలిసినవాడు బుద్ధిమత్త్వాది ధర్మములు కలవాడని స్తుతియు యేదిచెప్పబడెనో అదంతయు పరమార్థదర్శనమునందు సంగతమగును. పరమార్థతత్త్వముకంటె భిన్నమగు దానియొక్క జ్ఞానముచే నశుభరూపసంసారమునుండి మోక్షణము సంభవింపదు. కాన నశుభరూపసంసారమోక్షకమగు తత్త్వజ్ఞానమే యిచట వివక్షితము. కాన నోయర్జునా! నీవుకూడ నితరమగు దానిని తెలిసికొనవలదు. అట్టి యితరజ్ఞానమువలన బుద్ధిమత్త్వము కుదరదని పరమార్థదర్శులవ్యాఖ్యానము యుక్తమైనదే.

మఱికొంద రీశ్లోకము నన్యరీతిని వ్యాఖ్యానించిరి. అదియెట్లనిన? 'కర్మణి' పరమేశ్వరాజ్ఞ మాచరింపబడు నిత్యకర్మ బంధహేతువు కానందున నట్టి నిత్యకర్మ మకర్మమే యని యెవడు తెలిసికొనునో, అట్లే "అకర్మణి" నిత్యకర్మల నాచరించకపోవుట ప్రత్యవాయజనకమగుటచే బంధహేతువగును. కాన అట్టి నిత్యకర్మల నాచరింపకపోవుట (అకర్మము) కర్మమేయని యెవడు తెలిసికొనునో అని "కర్మణ్యకర్మ య

శాంకరభాష్యతత్త్వబోధిని:—

టచే నాబుద్ధిని తొలగించుటకు శ్రీకృష్ణపరమాత్మ 'కర్మ ణ్యకర్మ యః పశ్యేత్' అని చెప్పమొదలిడెను. అనగానేమి? ఏనిష్క్రియమగు కూటస్థబ్రహ్మమును క్రియావత్తుగ మూఢులు దెలిసికొనుచుండిరో అట్టి క్రియావత్తుగ మూఢదృష్టికి భాసించుదానిని 'అకర్మ' నిష్క్రియాత్మనుగ దెలిసికొనును. అని కర్మ ణ్యకర్మ యః పశ్యేత్' అనుదాని కర్థము. ఏవిధమున నిష్క్రియకూటస్థబ్రహ్మము మూఢునకు సక్రియముగ భాసించుచున్నదో అట్లే 'కర్మ' సక్రియమగు ద్వైతము 'అకర్మణి' అధిష్ఠానమగు నిష్క్రియకూటస్థబ్రహ్మమునందు సంసృష్టమై భాసించుచున్నదని ఎవఁడు తెలిసికొనునో అని ద్వితీయపాదమగు 'అకర్మణి చ కర్మ యః' అనుదాని కర్థము. సక్రియమగు ద్వైతప్రపంచమునకు, నిష్క్రియమగు కూటస్థబ్రహ్మమునకు పరస్పరాధ్యాస (ఆత్మానాత్మలొకటియే యని భ్రమ) సిద్ధించియుండ నట్టి భ్రమను పొంగొట్టి సమ్యగ్దర్శనము సిద్ధించుటకు భగవంతుని "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అనువాక్య ముచితమే యగును. ఎట్లు ముఖ్యప్ర

పశ్యే దకర్మణి చ కర్మ యః" అను చరణమును వ్యాఖ్యానించిరి ఇట్టి వ్యాఖ్యా మసంగతము. ఏల వనిన? "నిత్యకర్మ మకర్మమే" అను జ్ఞానము భ్రమాత్మకము, అశుభరూపము. ఇట్టి యశుభరూపమగు జ్ఞానమున కశుభరూపసంసార మోక్షహేతుత్వము సంభవింపదు కాన పై వ్యాఖ్య యసంగతమని యెఱుఁగవలెను.

తెలిసికొనదగిన కర్మాకర్మలతత్త్వ మిట్టి మిథ్యాజ్ఞానము కాదు. కర్మమకర్మ మనెడిజ్ఞానము మిథ్యాజ్ఞానము (భ్రమజ్ఞానము). అట్టి భ్రమాత్మకజ్ఞానము కలవానికి "స బుద్ధిమాన్ మనుష్యేషు" అనియుత్తరార్ధముచే బుద్ధిమత్త్వాదులచే స్తుతియు సమంజసము గాదు. నిత్యకర్మానుష్ఠానము అంతఃకరణపరిశుద్ధిద్వారమున బ్రహ్మజ్ఞానమునకుపయుక్తము. ఇంతియేకాని నిత్యకర్మ లకర్మ లను జ్ఞానము శాస్త్రముచే నామాదుల దృష్టి "నామబ్రహ్మే త్యుపాసీత" అని విధించినట్లెచటను విధింపబడనందున నెచటను యుక్తము కాదు. ఉపక్రమవిరోధము ప్రాప్తించును. కాన "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను వాక్యమే కర్మ మకర్మమను జ్ఞానమును విధించుచున్నదని చెప్పుటకు వలనుపడదు. నిత్యకర్మాకరణముగూడ స్వరూపముచే నిత్యకర్మకు విరుద్ధమగు కర్మకు ద్యోతకము. అనగా నొకపురుషుడు నిత్యకర్మల నాచరించుట లేదు. అట్టి నిత్యకర్మల నాచరింపకపోవుటవలన నీపురుషుడు నిత్యకర్మలకు విరుద్ధమగు పాపకర్మల నాచరించుచుండెనని యూహింపనగును. అంతియే కాని "నిత్యకర్మాకరణము పాపహేతు వగుటచే కర్మమే" యను జ్ఞానమెచటను యుపయుక్తము కాదు. అభావమువలన భావపదార్థము పుట్టునని యంగీకరించినచో సర్వప్రమాణములకు విరోధము వాటిల్లును. కాన నిత్యకర్మాకరణమనెడి యభావమువలన ప్రత్యవాయమనెడి భావపదార్థము పుట్టనేరదు. అట్లు కాక నభావమువలన భావమే జనించినచో నభావమనునది సర్వత్రసాధారణముగ సంభవించుచునేయుండును. కాన సర్వత్రసర్వదా కార్యము జనించుచునే యుండవలసివచ్చును. అందువలన నభావమువలన భావము పుట్టనేరదు. "కర్మశబ్దము భావార్థకము. అట్టి కర్మశబ్దమువలన క్రియ ప్రతీయమానమగును. ఈయర్థమే విధింపబడుచున్నది." అను న్యాయానుసారము భావార్థమే యపూర్వజనకము. "అతిరాత్రే షోడశినం గృహ్ణాతి" అను స్థలమున షోడశిగ్రహాగ్రహణ మపూర్వజనకము కాదు. మఱేమనిన? యజమానిసంకల్పవిశేషమే యపూర్వజనకమని "నేక్షేతోద్యంతమాదిత్యం" ఉదయించుచున్న సూర్యుని చూడకూడదని చెప్పియుండిరి. అచట సూర్యదర్శనాభావ మపూర్వజనకము కాదు. ప్రజాపతివ్రతమునందు సూర్యదర్శనము నిషేధింపబడెను. అట్టి సూర్యదర్శనాభావోపలక్షితసంకల్పమే యపూర్వజనకమైనటుల

శాంకరభాష్యతత్త్వబోధిని:—

చిప్పనుచూచి రజితమని భ్రమనొందినవానినిగూర్చి "ఏ వస్తువు యింతవరకు రజితమని దెలిసికొంటివో దానినిపుడు శుక్తిశకలముగ (ముత్యపుచిప్పనుగ) తెలిసికొనుమని" ప్రసిద్ధమగు రజితాదివిషయానువాదపురస్సరముగ శుక్తిశకలము నుపదేశించినటుల కర్త్రాదిస్వరూపవిషయానువాదపురస్సరముగ తదధిష్ఠానము, కర్త్రాదిరహితము, కూటస్థము అగు బ్రహ్మమిచట శ్రీకృష్ణునిచే బోధింపబడుటవలన భగవద్వచనమునకు విరోధము లేదు మఱియు కూటస్థబ్రహ్మముకంటె వేరుగ భాసించు నిఖిలప్రపంచము మాయామాత్ర మగుటజేసి అట్టి మాయామాత్రప్రపంచజ్ఞానమువలన బుద్ధిమత్త్వయుక్తత్వకృత్స్నకర్మకృత్త్వము లుపపన్నములు కానందున నీశ్లోకమునందు "స బుద్ధిమాన్" అనుదానిచే బుద్ధిమత్త్వాదినిర్దేశమువలనను, బ్రహ్మజ్ఞానముచేతనే బుద్ధిమత్త్వాదిక ముపపన్న మగుటచే నిచట సర్వక్రియారహితబ్రహ్మజ్ఞానమే వివక్షితము. కాన అధ్యారోపితకర్త్రాదుల యనువాదపూర్వకముగ తదధిష్ఠానము, కర్త్రాదిరహితము, నిర్విశేషము నగు బ్రహ్మము బోధ్యమాన మగుటవలన నీ శ్లోకమున విరోధాశంకావకాశము లేదు.

మఱియు "కర్మణోహ్యపి బోద్ధవ్యం" అనుచోటనుండు బోధశబ్దమునకు సమ్యగ్జ్ఞానమే ప్రసిద్ధమగు యర్థము కర్మాకర్మవికర్మముల స్వరూపము బోద్ధవ్యమని జెప్పుచుండెడి శ్రీకృష్ణునిచే సమ్యగ్జ్ఞానోపదేశమే వివక్షితమగుటంజేసి నిచట కూటస్థబ్రహ్మమే వివక్షితము. కాన నేవిరోధ మిచట ప్రాప్తింపదు

యంగీకరించిరి కనుకనే "అకుర్వ న్విహితం కర్మ" అను స్థలమునను౦డిన శతృప్రత్యయము లక్షకమని వ్యాఖ్యానించిరి. శతృప్రత్యయము "లక్షణహేత్వోః క్రియాయాః" అను పాణినిసూత్రమువలనయవిశేషముగ లక్షణార్థమునందు హేత్వర్థమునందు ప్రాప్తించుచున్నను 'అకుర్వన్' అనుస్థలమునవిహితకర్మాకరణరూపాభావమునకు ప్రత్యవాయరూపభావహేతుత్వము సంభవింపనందున లక్షణార్థకముగ వ్యాఖ్యానించిరి. కాన ప్రస్తుతము మిథ్యా (భ్రమ) దర్శనము తొలగింపవలసియుండ "కర్మ యకర్మ, అకర్మ కర్మ" యని వ్యాఖ్యానించుట యెంతమాత్రము మంచిది కాదు. మఱియు "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను వాక్యము నిత్యకర్మానుష్ఠానపరమే యని చెప్పుటయు సంగతము కాదు అట్లగుచో శ్రీకృష్ణపరమాత్మ "నిత్యాని కుర్యాత్" (నిత్యకర్మల నాచరింపుము) అని చెప్పవలయును. అట్లుచెప్పక నిత్యకర్మాచరణబోధకమగు వాక్యమును ప్రయోగింపక "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అని నిత్యకర్మాచరణమును బోధింపని వాక్యమును ప్రయోగించుటచే శ్రీకృష్ణపరమాత్మ జగద్వంచకుడని చెప్పవలసివచ్చు ననెడి దోషము నీ వ్యాఖ్యయందు భాష్యకారులు భాష్యమున విస్తారముగ జూపియుండిరి. కాన నేనిచట యి తకంటె విస్తారముగ జూప నవసరములేదని విరమించుచుంటిని.

శంకరానందీయము:— కర్మాకర్మవికర్మలతత్త్వమారూఢుడు తెలిసికొన నవసరము లేదు. ఆరురుక్షువే అశుభసంసారమోక్షణము కొరకు వాని తత్త్వమును తెలిసికొనవలయును. అట్టి తత్త్వమునే చెప్పెద నని పూర్వమునందు ప్రతిజ్ఞ చేయబడెను. అట్టి ప్రతిజ్ఞాత మగు కర్మాకర్మలతత్త్వమునే "కర్మణ్యకర్మ" అను శ్లోకముచే చెప్పుచుండెను.

'క్రియత ఇతి కర్మ' దేహేంద్రియాదులచే చేయబడున దెల్లను కర్మ యనబడును. అది లౌకికకర్మయు, వైదికకర్మయు కూడ నగును. అది శరీరాద్యుపాధి సంబంధమైనది. అట్టి చేష్టామాత్రస్వరూపమగు లౌకిక వైదిక

శాంకరభాష్యమ్:—

(4) నచ విపరీతజ్ఞానా దశుభా న్మోక్షణం స్యాత్ "య జ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభా" (గీ 4-16) దితి చోక్తమ్। తస్మా త్కర్మాకర్మణీ విపర్యయేణ గృహీతే ప్రాణిభి స్తద్విపర్యయగ్రహాణనివృత్త్యర్థం భగవతో వచనం 'కర్మ ణ్యకర్మ యః' ఇత్యాది। నచాత్ర కర్మాధికరణ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(4) ఫలమునుబోధించెడి వాక్యముయొక్క విచారముచేగూడ నిచట కూటస్థబ్రహ్మమే యభిప్రేతము. అది యెట్లనిన ? పూర్వశ్లోకమునందు ఫలమును బోధించెడి "యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్" అను వాక్యము కలదు. దాని కర్థ మేమి? ఏ కర్మాకర్మవికర్మముల తత్త్వజ్ఞానమువలన సంసారమునుండి విముక్తుడ వగుదువో యనికదా యర్థము. దీనివలన దేలిన యాశయ మేమి? కర్మాకర్మవికర్మల తత్త్వజ్ఞానము మోక్షసాధనమనియే నిర్ణయింపవలయును. అది కర్మమునం దకర్మజ్ఞాన మనెదవా? ఇది విపరీతజ్ఞానము. ఇట్టి విపరీతజ్ఞానమువలన మోక్ష మెట్లుప్రాప్తించును ? ప్రాప్తింపనేరదు. కనుకనే "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అనుచోట

కర్మయందు "అకర్మ" కర్మాభావమును— ఆత్మయాథాత్మ్యమును దెలిసి యే విద్వాంసుడు చూచునో, అట్లే "అకర్మణి" దేహేంద్రియవ్యాపారోపరమరూపమగు తూష్ణీంభావావస్థయందు "కర్మ" క్రియను యెవడు చూచునో యని యర్థము.

క్రియారూప మగు వ్యాపారము చూడబడుటవలన కర్మ మకర్మము కాదు. అకర్మ మనగ తూష్ణీంభావము. అదియు స్థాణువువలె ప్రత్యక్షము చూడబడుటవలన కర్మము కాదు. అట్లగుచో ప్రత్యక్షమునకు విరోధము వాటిల్లును. కాన భావ మభావరూపము, అభావము భావరూపము కానేరదు. కాన కర్మను అకర్మనుగాను, అకర్మను కర్మనుగాను తెలిసికొనుట సంభవింపదని శంకింపజనదు.

యోగ్య మగు బుద్ధిచే విచారించిన కర్మ నకర్మముగాను, అకర్మమును కర్మముగాను దెలిసికొనుట సంభవించును. అది యెట్లనిన: మేఘములు పరిగిడుచుండునపుడు చంద్రుడుకూడ పరిగిడుచుండునట్లుకనిపించును. కాన చంద్రునియందు క్రియ లేకున్నను మేఘములచే చంద్రుడు క్రియకలవా డగును. మరియు ఆతపము క్రియాశూన్యమైనను దర్పణాదులను చలింపజేసినచో దర్పణాదిచాలనక్రియచే ఆతపము క్రియకల దగును. అట్లే సర్వజీవులు స్వయముగ క్రియలేనివారైనను దేహేంద్రియతాదాత్మ్యముచే దేహాదులక్రియచే క్రియావంతు లగుదురు. అట్లైనను బ్రహ్మవేత్త "నేను బ్రహ్మస్వరూపమునే" అని బ్రహ్మమునందే యాత్మత్వవిజ్ఞాము కలవా డగును. అట్టి విజ్ఞానముచే తనకు దేహాదిసంబంధము లేమింజేసి దేహాదికర్తృకమగు కర్మను "నాది, నా సంబంధమైనది" అనెడి స్వత్వము లేనందున అకర్మగ దెలిసికొనును. అన్యకర్తృక మగు కర్మయం దన్యున కెన్నడు స్వత్వ ముండదు. కాన దేహాదికర్తృకమగు కర్మ జీవునకు బంధకము కానందున బంధకముగానట్టి యకర్మతో తుల్య మగుటంజేసి యకర్మయే యగును. అందువలన బ్రహ్మవేత్త దేహేంద్రియాదికర్తృకమగు కర్మమ యకర్మగనే తెలిసికొనును. ఇంతియే కాని తనయందు కర్మ నకర్మగ తెలిసికొనడు. ఎందువలన? తాను నిరవయవుడు కాన నిరవయవమునందు కర్మసంభవింపనందున మేఘములు చలించు (పరుగిడు) చుండ చంద్రుని నిష్క్రియునిగ నెట్లుచూచునో, అట్లే దేహేంద్రియాదులు స్వేచ్ఛగ విషయములయందు ప్రవర్తించుచుండ విద్వాంసుండు తనను నిష్క్రియునిగ తెలిసికొనును. కాన "నిష్కలం నిష్క్రియం" అనుశ్రుతిప్రామాణ్యమువలన కూటస్థము, అసంగము,

శాంకరభాష్యమ్:—

మకర్మాస్తి కుండే బదరాణీవ, నాప్యకర్మాధికరణం కర్మాస్తి। కర్మాభావత్వా దకర్మణః । అతో విపరీతగృహీత ఏవ కర్మాకర్మణీ లౌకికై ర్యథా మృగతృష్ణికాయా ముదకం శుక్తికాయాం వా రజతమ్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కూటస్థబ్రహ్మమే బోధింపఁబడును. అట్టి కూటస్థబ్రహ్మముయొక్క దర్శనము మోక్షకారణమే యగును కాన ప్రాణులు కర్మాకర్మలను విరుద్ధముగ గ్రహించుచుండిరి. అట్టిప్రాణుల విపరీతగ్రహణనివృత్తికొఱకే శ్రీకృష్ణపరమాత్మ 'కర్మ ణ్యకర్మ యః పశ్యేత్' అని చెప్పమొదలిడెను.

ఇట వ్యవహారభూమియందు కుండమునందు బదరీబీజములవలె కర్మ మధికరణముగా గలది యకర్మముకాదు. అకర్మయనగ కర్మాభావము అభావము తుచ్ఛమగుటంజేసి దానియం దాధారత్వముగాని, యాధేయత్వముగాని యుండనేరదు. కనుకనే అకర్మమధికరణముగాగల కర్మము సంభవింపదు. అందుచే కర్మాకర్మలు మృగతృష్ణిక (ఎండమావుల) యందు జలమువలె శుక్తిక (ముత్యపుచిప్ప) యందు రజతమువలె లౌకికులచే విపరీతముగ గ్రహింపబడెను.

చిద్రూపము నగు యాత్మ తనరూపముగ తెలిసికొనిన విద్వాంసునకు దేహేంద్రియాది కర్తృకమగు కర్మ నకర్మగ దెలిసికొనుట సమంజసమే యగును. ఇట్టిజ్ఞానము విద్వత్ప్రత్యక్షము. "అకర్తారం స పశ్యతి" అను స్మృతిసిద్ధమగుటవలన ప్రామాణ్య ముపపన్నము.

మఱియు అశ్వమునధిష్ఠించి ప్రయాణముచేయువా డశ్వమాగినపుడు తా నాగినటుల తెలిసికొనును. నడుచుచున్న సూర్యుని నడవనివానినిగ దెలిసికొనును అట్లే మూఢుడు (అజ్ఞాని) తనయందు దేహాదుల నధ్యసించి (దేహాదులే యాత్మయని భ్రమించి) దేహాదులవ్యాపారోపరమము సంప్రాప్తించినపుడు "నేను తూష్ణీంభావముగ నుంటిని, దుఃఖకరమగు నేకర్మను చేయుటలేదు" అని యసుఖరూపమగు దేహేంద్రియ నిరోధముఁజెందుసుఖబుద్ధిచే దేహేంద్రియాదుల క్రియచేతన నక్రియునిగా తెలిసికొనును. (చూచుచుండును) విద్వాంసుఁడట్లు తెలిసికొనడు. మఱియెట్లుచూచును? దేహేంద్రియవ్యాపారోపరమరూపమగు నకర్మను కర్మస్వరూపముగనే తెలిసికొనును, ఒకానొకడు వ్రేళ్లుముడిచి పిడికెలి పట్టెనను కొనుడు. అట్టి పిడికెల యందు వెలుపల క్రియలేకున్నను పిడికిడిలోపల వ్రేళ్ళముకుళీభావమునకు కారణమగు వ్రేళ్ళయొక్క నిరోధక్రియ కలదు చక్షుస్సు మూసుకొనినను వెలుపల దర్శనక్రియ లేకున్నను కనురెప్పల నిరోధనక్రియ కలదు. అట్లే "నేను దేనిని చేయను" అని తూష్ణీంభావావస్థయందు కూడ వెలుపల దేహేంద్రియాదుల చలనక్రియ లేకున్నను లోపల "నేను యేకర్మను చేయను" అని కర్తకాగ్రహరూపమగు మానసక్రియ కలదు. సర్వార్థసిద్ధులు మనోవ్యాపారమూలకములు గాన లోపల నిగ్రహక్రియలేనిచో వెలుపల హస్తాదుల నిరోధమే సంభవింపదు. ఇంద్రియముల నిగ్రహక్రియచేతనే దేహము నిశ్చలమగుచున్నది. ఇంద్రియ నిగ్రహక్రియలేనియెడల దేహచలనము కాని, ఇంద్రియచలనముకాని సంభవించెడిని. అందువలన తూష్ణీమవస్థాన మకర్మయైనను అది కర్తయొక్క యాగ్రహరూపమానసక్రియయే. కాన నట్టి యకర్మను కర్మముగ దెలిసికొనుట న్యాయసిద్ధము, దృష్టాంతసిద్ధము, అనుభవసిద్ధము. అందువలన నకర్మను కర్మగ తెలిసికొనుట విరుద్ధముకాదు. ప్రామాణికమేయగును. భావము నభావముగను, అభావమును భావముగను శంకింపఁజనదు. దేహేంద్రియాదులచేష్ట భావరూపమయినను అవి యబంధకమగుటవలన నభావతుల్యమే.

శాంకరభాష్యమ్:—

(౫) నను కర్మ కర్మైవ సర్వేషాం న క్వచి ద్వ్యభిచరతి-తన్న, నౌస్థస్య నావి గచ్ఛన్త్యాం తటస్థే ష్వగతిషు నగేషు ప్రతికూలగతిదర్శనా ద్దూరస్థేషు చక్షుషాఽసన్నికృష్టేషు గచ్ఛత్సు గత్య

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(౫) సర్వప్రాణులకు కర్మము కర్మముగనే భాసించుచున్నది. ఎచటను వ్యభిచరించుట లేదు. అదేవిధమున నకర్మ మకర్మముగనే భాసించుచున్నదికాని యదియు వ్యభిచరించుటలేదు. కాన వివాదవిషయమగు కర్మాకర్మములు అవ్యభిచారు లగుటంజేసి సత్యములు అని శంకింపఁ జనదు.

నావయందుండువానికి నావ వెళ్లుచుండ ఒడ్డునందుండు గతిశూన్యమగు వృక్షముల యందు ప్రతికూలముగ గమనము కన్పించుటచేతను, చక్షురింద్రియమునకు సన్నికృష్టముకాక అందువలన కర్మను అకర్మనుగ దెలిసికొనుట యుక్తమే. కనుకనే భావము నభావముగ దెలిసికొనుట యుపపన్నమే. తూష్ణీంభావావస్థానరూపమగు నకర్మయందును పైనచెప్పినవిధమున కర్మదర్శనమువలన నకర్మయందు కర్మదర్శనమున్ను యుపపన్నతరమే. కాన నేమియు విరోధములేదు.

విద్వాంసునకు — కర్మయందు కర్మదర్శన మతీతానాగతవర్తమానసర్వకర్మనాశహేతు వగుటచే జన్మాది బంధనివర్తకమగుటవలన నవశ్యము కర్తవ్యమే. అకర్మయందు కర్మదర్శనమునకు ప్రయోజనము లేనందున "అకర్మణి చ కర్మ యః పశ్యేత్" అని యకర్మయందు కర్మదర్శనమును విధించుట వ్యర్థమని శంకింపజనదు.

అకర్మయందు కర్మదర్శనముగూడ విధించుట నిష్క్రియము, అస్పష్టము నగు నాత్మయొక్క దర్శనమునకు సాధనమగుటచే సఫలమగును. "నిష్కలం, నిష్క్రియం శాంతం" అను శ్రుతివలన నిష్క్రియత్వ శాంతత్వములు బ్రహ్మలక్షణములుగ శ్రూయమాణములగుటవలన నిష్క్రియత్వశాంతత్వములు కల దేహేంద్రియవ్యాపారోపరమరూపమగు తూష్ణీమవస్థానమునందు స్వరూప (ఆత్మ) భ్రమ సంభవించును. అనగా దేహేంద్రియాదులయందున్న తూష్ణీమవస్థానరూపమగు వ్యాపారోపరమును. "నేను తూష్ణీంభావమును పొందియుంటి" నని ఆత్మసంబంధమైనదానినిగ భ్రమించును. అట్టిభ్రమ లేకుండుటకు "అకర్మణి చ కర్మ యః" అని యుపదేశింపఁబడెను. కర్మవలె యకర్మయు యౌపాధికమగుటవలన, పురుషతంత్రమగుటవలన, దృశ్యమగుటవలన, విచారింపఁగ సక్రియమగుటవలన స్వయముగ ననాత్మయే యగును. "అట్టి యకర్మను చూచువాడే యాత్మ యని దెలిసికొనవలయునని సూచించుటకు 'అకర్మణి చ కర్మ యః" అని చెప్పఁబడెను.

మఱియు "అకర్మయు కర్మవలె కర్మస్వరూపమే" అను జ్ఞానముచే కర్మాకర్మల రెండింటి కనాత్మత్వము సిద్ధించును. అట్టి నిశ్చయముండిన విద్వాంసుకు తూష్ణీంభావమును పొందియుండవలెనా? లేక కర్మలను చేయవలయునా? అని విచారించిన అకర్మ నిష్ఫల మగుటవలన నకర్మాపేక్షయా లోకోపకారకమగుటవలన విద్వాంసునకు కర్మయందు ప్రవృత్తి సఫలమని "అకర్మణి చ కర్మ యః" అను వాక్యముచే శ్రీకృష్ణపరమాత్మ సూచించుచుండెను. కాన "అకర్మణి చ కర్మ యః పశ్యేత్" అను విధివాక్యము సర్వదా అన్నివిధములచేతను సఫలమే యగును.

"నహి వస్తు" దృశ్యమగు ద్వైతమేలేదని జ్ఞానముకల విద్వాంసునకు దేహేంద్రియాదులు మిథ్యారూపములు. కాన దేహేంద్రియాదులయందుండు కర్మకూడ మిథ్యయే యను జ్ఞానము సంభవించును. ఇట్టి జ్ఞానికి కర్మయందు కర్మదర్శనము సంభవింపదు. ఎందువలననిన దేహాదులు సత్యమైనపుడు కదా దేహా

శాంకరభాష్యమ్:—

భావదర్శనాత్ । ఏవ మిహా ప్యకర్మ ణ్యహం కరోమీతి కర్మదర్శనం, కర్మణి చాకర్మదర్శనం, విపరీతదర్శనం యేన తన్నిరాకరణార్థ ముచ్యతే "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" ఇత్యాది ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దూరమునందుండు పురుషులు నడచుచుండ వారియందు గమనము కాన్పింపకపోవుటవలనను నౌకస్థాకర్మములు వ్యభిచారులు కాన నివి సత్యములని చెప్పుటకు వీలుకాదు. ఆదేవిధమున గతిశూన్యమగు తటస్థవృక్షములయందు గతిదర్శనమువలె నిష్క్రియమగు కూటస్థబ్రహ్మమునందు "అహం కరోమి" నేను చేయుచుంటిని అని కర్మదర్శనము—నడచుచుండెడి దూరస్థపురుషులయందు కర్మాభావదర్శనమువలె సక్రియమగు ద్వైతప్రపంచమునం దకర్మదర్శనము విపరీతదర్శనము లనంబడును. అట్టి విపరీతదర్శనమును తొలగించుటకే శ్రీకృష్ణపరమాత్మ 'కర్మ ణ్యకర్మ యః పశ్యేత్' అని చెప్పుచుండెను.

శ్రితమగు నకర్మకు సత్యత్వము, కర్మరూపత్వము సిద్ధించుట. అకర్మయందు కర్మత్వజ్ఞానము గలుగునపుడు కర్మయం దకర్మత్వజ్ఞానము మిథ్యాజ్ఞానసంబంధమగుటవలన కర్మయం దకర్మత్వజ్ఞానము సిద్ధించును. ఇట్లు పరస్పరవిరుద్ధ మగు కర్మయం దకర్మదర్శనము, అకర్మయందు కర్మదర్శనము ఒక పురుషునకు సంభవింపవు. ఈ శ్లోకమునందు "యః" అను యచ్ఛబ్ద ద్వయముండుటచే కర్మయం దకర్మదర్శనము, అకర్మయందు కర్మదర్శనము. భిన్నపురుషాశ్రితములే అని శంకింపఁజనదు. ఈస్థలమున విద్వాంసునకు కర్మాకర్మలయందు మిథ్యాత్వదర్శనమే వివక్షితము. అదియెట్లనిన ? దేహేంద్రియాదులకు, దేహాదియాశ్రితకర్మకు మిథ్యాత్వము ఎట్లు తెలిసికొనదగినదో అట్లే దేహేంద్రియాదుల వ్యాపారోపరమరూపమగు నకర్మకుకూడ మిథ్యాత్వము తెలిసికొనదగినది కర్మాకర్మలు రెండును యవిద్యాకార్యములగు దేహాదుల నాశ్రయించినవే. కాన కర్మాకర్మలు రెండును అవస్తువులే అవస్తువులు కనుకనే మిథ్యాభూతములు. అట్లుకానిచో భేదజ్ఞానము కలవాని కశుభమగు సంసారమునుండి మోక్షము (ముక్తి) సంభవింపదు. కాన కర్మాకర్మలు రెండును అవస్తువులే. అందువలననే యారెండును మిథ్యలని తెలిసికొనదగినవి. ఎవడు కర్మాకర్మలను, ఆ కర్మాకర్మల కాశ్రయమగు దేహేంద్రియాదులను మిథ్యాభూతములుగ నిశ్చయించుకొని, ఇట్టి కర్మాకర్మలకు దేహేంద్రియాదులకు అధిష్ఠానము, నిష్కలము, నిష్క్రియము, శాన్తము, దేశమువలన కాలమువలన వస్తువువలన ననంతము, అఖండాకారైకరసము నగు పరమాత్మస్వరూపమే 'నేను' అని తనస్వరూపముచే దెలిసికొని పరమాత్మస్వరూపమున నుండునో అట్టివాడె సంసారమునుండి ముక్తుడగును. 'పరమాత్మవేఱు, నేను వేరు. నేనుకర్తను, భోక్తను,నాకు పరలోక సంబంధము కలదు. నాచే నాచరింపబడిన కర్మలకు ఫలప్రదాత ఈశ్వరుడు'అని దెలిసికొను వాడు సంసారమునుండి ముక్తుడు కాడు. కాన, కర్మయం దకర్మజ్ఞానము, అకర్మయందు కర్మజ్ఞానము, ఈరెండును యేకపురుషాశ్రితములే. అనేకపురుషాశ్రితములుకావు 'కర్మ ణ్యకర్మ యః పశ్యే దకర్మణి చ కర్మ యః' అనుస్థలమున 'యః' యచ్ఛబ్దములు రెండుండుటచే కర్మయం దకర్మదర్శి యొకడు, అకర్మయందు కర్మదర్శి మరియొకడనియు శంకింపఁజనదు. 'యతో వా [illegible] జాయన్తే యేన జాతాని జీవన్తి యత్ప్రయన్త్యభిసంవిశన్తి' అను స్థలమున యతః, యేన, [illegible] అని యచ్ఛబ్దములు మూడుండలేదా? అంతమాత్రముచే భిన్నపురుషజ్ఞానము గలుగునా? [illegible] పరమాత్మ

శాంకరభాష్యమ్:—

(6) తదేత దుక్తప్రతివచన మప్యసకృ దత్యన్తవిపరీతదర్శనభావితతయా మోముహ్యమానో లోక శ్శ్రుత మప్యసకృ త్తత్త్వం విస్మృత్య మిథ్యాప్రసంగ మవతా ర్యావతార్య చోదయతీతి పునఃపున రుత్తర మాహ భగవా న్దుర్విజ్ఞేయత్వం చాలక్ష్య వస్తునః 'అవ్యక్తోఽయ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(6) ఈ శ్లోకమునందు కర్మ తదభావము లారోపితములుకాన నవిక్రియమగు బ్రహ్మము యొక్క జ్ఞానమే వివక్షచేయబడినచో 'అవ్యక్తోఽయ మచిన్త్యోఽయం, న జాయతేమ్రియతేవా' అనుస్థలములయందుకూడ నవిక్రియబ్రహ్మమే చెప్పఁబడుటవలన పునరుక్తిదోషము ప్రాప్తించు నని శంకింపవలదు.

ఆత్మయందు సక్రియత్వము శంకింపబడి, యనేకసారు లాత్మ సక్రియముకాదు, నిష్క్రియమేయని సమాధానము చెప్పఁబడినను నిర్వికారాత్మవస్త్వపేక్షకలిగెడి యత్యంతవిపరీతదర్శనరూపమిథ్యాజ్ఞానజనితమగు సంస్కారప్రచయమువలన నత్యంతము మోహమునుపొందుచుండిన లోకమనేకసారు లాత్మతత్త్వమును వినుచుండినను యట్టి యాత్మతత్త్వమును మరచి తిరిగి యేదోయొకప్రసక్తిని కలుగజేసి యాత్మయందు సక్రియత్వమునే శంకించుచుండును కాన శ్రీకృష్ణపరమాత్మయు — ఆత్మవస్తువు తెలిసికొనుటకు శక్యముకాదని దెలిసికొని ప్రాణిజాతమున కెటుల తెలియునోయని (కరుణచే) మాటిమాటికి యాత్మతత్త్వమును బోధించుచుండెను.

వైవాక్యమువలన కలుగుట లేదా! అట్లు కానిచో ప్రదర్శిత స్థలమునందు గూడ జగత్తునకు కర్త యొకడని, లయకర్త మఱియొకడని నిశ్చయింపవలయునుకదా? అట్లుజగజ్జన్మకర్త యొకడు,లయకర్త మఱియొకడు.అని యొప్పుకొనిన వారిరువురు స్వతంత్రులే గాని యస్వతంత్రులుకారుకదా! అట్లు స్వతంత్రకర్త లిరువురు జగజ్జన్మ లయహేతువు లగుచో నొకడు సృష్టిని ప్రారంభించిన, వెంటనే మఱియొకడు లయమునకు సంకల్పించిన జగత్స్థితి యేమి గావలయును. జగ మవ్యవస్థితము గావలసివచ్చునుగదా! స్వతంత్రులగు జగజ్జన్మకారకుని, లయకారకుని యిట్లు మీరిరువురు ఏక కాలమున సంకల్పింపవద్దని వాదించెడివారెవరు? మరియు "బ్రహ్మవిదాప్నోతి పరం" అని బ్రహ్మవల్లిప్రారంభమున సూత్రభూతమగు పైవాక్యముచే పరమాత్మజ్ఞానము కలవానికి అవిద్యానివృత్తిరూపమగు పరమేశ్వరస్వరూపముతో నవస్థితిరూపమగు పరప్రాప్తి చెప్పఁబడెను. అనంతర గ్రంథము నామూత్రస్థానీయ మగు "బ్రహ్మవిదాప్నోతిపరం" అను వాక్యమునకు వృత్తిస్థానీయముగ చెప్పబడెను. అందుపరమాత్మవలన నాకాశాది నిఖిలజగత్తుయొక్క సృష్టియగుచున్న దని చెప్పబడెను. తనచే సృష్టమగు కార్యమునందు పరమాత్మయే ప్రవేశించెనని చెప్పి బుద్ధిరూప గుహాయందుండు పరమాత్మవిజ్ఞానము కొఱకు పంచకోశముల నుపన్యసించెను. అనంతరము భేదదర్శన మభయహేతు వొక పురుడేయైనచో బ్రహ్మజగదుపాదానము, ఉపాదానము కంటె యుపాదేయమనది వేఱుగ లేదు. ఈ దృశ్యమగు జగమంతయు బ్రహ్మ కార్యమగుటచే నీజగము ఉపాదానమగు బ్రహ్మముకంటె వేఱుగలేదు. ఈజగమంతయు మిథ్యయే. అని జగమును మిథ్యాస్వరూపముగ నెఱిఁగి సత్యస్వరూపమగు బ్రహ్మస్వరూపమే "నే" నని తెలిసికొనును. అట్టి జ్ఞానిముక్తుడగును. లయకర్త వేరు. సృష్టికర్త వేరనినచో

శాం. భాష్యము:—

మచిన్త్యోఽయం' (గీ 2-25) న జాయతే మ్రియతే వా' (గీ 2-20) ఇత్యాదినాఽఽత్మని కర్మాభావ శ్శ్రుతిస్మృతిన్యాయప్రసిద్ధ ఉక్తో వక్ష్యమాణశ్చ తస్మి న్నాత్మని కర్మాభావేఽకర్మణి కర్మవిపరీతదర్శన మత్యన్త నిరూఢమ్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అదెట్లనిన ? "అవ్యక్తోఽయ మచిన్త్యోఽయం; న జాయతే మ్రియతే వా కదాచిత్" ఇత్యాదిగ్రంథముచే నాత్మయందు కర్మాభావము శ్రుతిస్మృతి న్యాయసిద్ధమని చెప్పఁబడెను. ముమ్ముందా విషయమునే "సర్వకర్మాణి మనసా సంన్యస్యాస్తే" అను గ్రంథముచే స్పష్టముగ జూపించును.

కర్మమనునది దేహాదినిర్వర్త్యమగుటచే కాయిక, వాచిక, మానసికభేదముచే మూఁడువిధములు. కూటస్థస్వభావముగు నాత్మ యసంగతమగుటవలన నట్టియాత్మచే నిర్వర్త్యమగుకర్మమే యప్రసిద్ధము. కాన నిస్సంగము, నిష్క్రియము నగు నాత్మయందు విపరీతమగు కర్మయొక్క దర్శన మెట్లు సిద్ధించు నని శంకింపవలదు.

"అహం కర్తా" నేను కర్తను అనెడి యాత్మసమానాధికరణముగ భాసించెడి వ్యాపార మాత్రముయొక్క యనుభవమువలన నిష్క్రియాత్మయందు కర్మభ్రమ యత్యంతము నిరూఢము

బ్రహ్మమునకు జగదుపాదానత్వము సిద్ధింపదు. అట్లైన జగమునందు మిథ్యాత్వజ్ఞానము సంభవింపదు. మనభేదజ్ఞానమే సంభవించును. అట్టిభేదజ్ఞాన ముండిన జీవబ్రహ్మైకభేదజ్ఞానము సంభవము కాదు. అట్లగుచో బ్రహ్మవేత్త బ్రహ్మస్వరూపమును పొందునని చెప్పుట యసంగతము. కాన బ్రహ్మమున కభిన్ననిమిత్తోపాదానత్వము చెప్పుటకు భృగువల్లి ప్రారంభమై "యతో వా ఇమాని భూతాని జాయన్తే, యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి" అని చెప్పెను. ఈ వాక్యములు బ్రహ్మ కభిన్ననిమిత్తోపాదానత్వమును చెప్పుటకు ప్రవర్తించినవి. జగజ్జన్మకర్త యొకడు, లయకర్త మరియొకడనిన బ్రహ్మమున కభిన్ననిమిత్తోపాదానత్వము పొసగదు అందుచే నిచటనుండు యచ్ఛబ్దత్రయము యొకబ్రహ్మమునే చెప్పును. అట్లే "కర్మ ణ్యకర్మ యః పశ్యే దకర్మణి చ కర్మయః" అనుచోట నుండు యచ్ఛబ్దద్వయము కర్మయం దకర్మదర్శియు, అకర్మయందు కర్మదర్శియు వేఱని బోధింపదు. మఱేమనిన? వారిరువురు నొకరే యని పూర్వమునందు చెప్పిన విధమున బోధించును. కాన, కర్మయం దకర్మదర్శనము, అకర్మయందు కర్మదర్శనము భిన్నకర్తృకములు కావు. అట్లగుచో నొక యచ్ఛబ్దము ప్రయోగించిన చాలదా? రెండుయచ్ఛబ్దము లెందులకు ప్రయోగింపవలె ననెనవా? జ్ఞానసౌకర్యము నిమిత్తమట్లు యచ్ఛబ్దములు ప్రయోగింపబడెను గాని, అట్లు గ్రహీతలిద్దరని బోధించుటకు ప్రయోగింపబడలేదు. మఱియు "సబుద్ధిమాన్" అను యుత్తరవాక్యమునందు "సః" అనెడి తచ్ఛబ్దమొకటియే ప్రయోగింపబడెను. కాన కర్మయం దకర్మజ్ఞానము, అకర్మయందు కర్మజ్ఞాన మొకనికే చెప్పబడెనని గ్రహింపవనగును.

ఇట్లు కర్మ నకర్మనుగాను, అకర్మను కర్మనుగాను యెవడు శాస్త్రమువలన, ఆచార్యునివలన, అనుభవమువలన దెలిసికొనునో, అట్టివాడే మనుష్యులలో సర్వశాస్త్రములయం దధికారి. వాడే యాత్మతత్త్వమును తెలిసినవాడు. అట్టివాడే యోగి. అట్టివాడే శాస్త్రసమ్మతరూపమగు నిఖిలపుణ్యకర్మ నాచరించినవాడు "యథాకృతాయవిజితా యాధరేయాః సంయన్త్యేవ మేనగ్ం సర్వం తదభిసమేతి

శాంకరభాష్యమ్:—

(7) యతః "కిం కర్మ కి మకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః" (గీ 4-116) దేహాద్యాశ్రయం కర్మాత్మ న్యధ్యారోప్యాహం కర్తా మమైత త్కర్మ మయాఽస్య ఫలం భోక్తవ్య మితి చ। తథాహం తూష్ణీం భవామి యేనాహం నిరాయాసోఽకర్మా సుఖీ స్యా మితి కార్యకరణాశ్రయవ్యాపారోపరమం తత్కృతం చ సుఖిత్వ మాత్మ న్యధ్యారోప్య న కరోమి కించి త్తూష్ణీం సుఖ మాస మిత్యభిమన్యతే లోక స్తత్రేదం లోకస్య విపరీతదర్శనాపనయనాయాహ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(7) ఏదికర్మము ? అకర్మమేది ? అని బుద్ధిమంతులుగూడ మోహమును పొందుచుండిరి. కాన నిష్క్రియమగు యాత్మయుందు కర్మకలదని భ్రాంతి సర్వులకు కలదు ఆత్మ నిష్క్రియముకదా। అట్టియాత్మయందు కర్మవిభ్రమ మెటుల సంభవించుననెదవా? కర్మమున కాశ్రయము దేహాదులు. అట్టి దేహాదులకునాత్మకు ఐక్యాధ్యాసమువలన దేహాదులయందుండు కర్మము నాత్మయం దారోపించి "నేనుకర్తను, ఈకర్మము నాసంబంధమైనది, నేనికర్మఫలము ననుభవింపవలెననియు, అట్లే కార్యకరణములయందుండు వ్యాపారోపరమరూపమగు నకర్మమును ఏతూష్ణీంభావముచే నిరాయాసుడనై కర్మరహితుఁడనై సుఖముకలవాడనగుదునో అట్టి తూష్ణీంభావమును పొందెదను" అని కార్యకరణములయందుండు వ్యాపారోపరమమును, అట్టి వ్యాపారోపరమనిమిత్తమగు సుఖిత్వమును యాత్మయం దారోపించి నేనేమియు

యత్కించ ప్రజా స్సాధు కుర్వన్తి యస్త ద్వేద య త్స వేద" ద్యూతమునందు జయముపొందినవానికి పరాజితులు తమపందెము నిచ్చునటుల యెవడాత్మస్వరూపమును దెలిసికొనునో వానిని ప్రజ లేయేసుకృతముల నాచరించెదరో అవన్నియు పొందుచున్నవి.) అను శ్రుతివలన మనుష్యులందరిచే నాచరింపబడిన పుణ్యకర్మలన్నియు నాత్మజ్ఞానిచే నాచరింపబడినవే యగుచున్నవి. కాన కర్మయం దకర్మను, అకర్మయందు కర్మను దెలిసికొనినవాడు జ్ఞానియగుటవలన నతని "కృత్స్న కర్మకృత్" (నిఖిలకర్మల నాచరించినవాడని స్తుతించుట యుక్తమే.

లేక "కిం కర్మ కి మకర్మేతి" అను శ్లోకవ్యాఖ్యావిశేష మిచట వ్రాయబడుచుండెను. కర్మాకర్మల తత్త్వమును లెస్సగ దెలిసికొని యశుభమగు సంసారమునుండి ముక్తుడవు కాగలవు.

"తమేవం విదిత్వాఽతిమృత్యుమేతి" అనుశ్రుతి ఆత్మతత్త్వజ్ఞానమువలననే మోక్షము సంభవించునని బోధించుచున్నది. కర్మాకర్మలతత్త్వజ్ఞానమువలన మోక్షము ప్రాప్తించునని బోధించుటలేదని యనెదవా? సత్యము. ఆత్మజ్ఞానమువలననే మోక్షము ప్రాప్తించును. అయినను 'తదా విద్వా న్పుణ్యపాపే విధూయ' అనుశ్రుతి పుణ్యపాపముల విధ్వంస మొనరించుకొనిన విద్వాంసునకే ముక్తి ప్రాప్తించునని బోధించుచున్నది. కాన ముముక్షువు కర్మాకర్మవికర్మల తత్త్వముయొక్క జ్ఞానముచే జన్మమరణాదులకు హేతువగు కర్మాకర్మ కర్మలవలన విముక్తుఁడు కావలయును. అందునిమిత్తమై కర్మాదుల తత్త్వము దెలిసికొనదగినదని "కర్మణో హ్యపి బోద్ధవ్యం" అనువాక్యమును శ్రీకృష్ణపరమాత్మ జెప్ప మొదలిడెను.

మనుష్యునకు కర్తవ్యమని శాస్త్రముచే బోధింపఁబడిన స్వర్గాదులకు హేతువగుకర్మయొక్క తత్త్వము సద్గురువువలన ముముక్షువుచే దెలిసికొనదగినది. నరకాది దుర్గతికి హేతువగు శాస్త్రనిషిద్ధకర్మయొక్క

శాంకరభాష్యమ్:—

భగవాన్ 'కర్మ ణ్యకర్మ యః పశ్యేత్' ఇత్యాది। అత్ర చ కర్మ కర్మైవ సత్కార్యకరణాశ్రయం కర్మరహితేఽవిక్రియ ఆత్మని సర్వైరధ్యస్తం యతః పండితోఽప్యహం కరోమీతి మన్యతే। అత ఆత్మసమవేతతయా సర్వలోకప్రసిద్ధే కర్మణి నదీకూలస్థేష్వివ వృక్షేషు గతిః

శాంకరభాష్యతత్త్వబోధిని:—

చేయను, తూష్ణీంకారముగ సుఖమును పొందితినని లోక మభిమానమును పొందుచుండెను. వ్యవహారభూమియందు లోకముయొక్క యిట్టి విపరీతదర్శనమును తొలగించుటకు శ్రీకృష్ణపరమాత్మ "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అని చెప్పుచుండెను.

ఈ వ్యవహారభూమియందు కార్యకరణము (శరీరేంద్రియాదు) లాశ్రయముగా కలదై కర్మము కర్మస్వరూపముగనే నున్నదై కర్మరహితము, అవిక్రియమునగు నాత్మయందు కార్యకరణా (శరీరేంద్రియా) రోపణద్వారమున సర్వులచే నధ్యస్తమగుచున్నది. (ఆరోపింపబడుచున్నది. అనగా జపాకుసుమస్ఫటికములకు సాన్నిధ్యమున్నపు డారెంటికి భేదజ్ఞానములేనితరి యాజపాకుసుమమునందుండు లౌహిత్యమును (యెరుపును) స్ఫటికమునం దారోపించి స్ఫటికము లోహితమని భ్రమనొందినటుల కార్యకరణములకు ఆత్మకు భేదజ్ఞానము లేనందున కార్యకరణముల (శరీరేంద్రియాదుల) యందాత్మతాదాత్మ్యమును, ఆత్మయందు కార్యకరణములనుఅధ్యసించు (ఆరోపించు)ను. ఇదియే పరస్పరాధ్యాస మనబడును.

తత్త్వము సద్గురువువలన దెలిసికొనదగినది. అటులనే యనర్థహేతువు, శాస్త్రనిషిద్ధమును, విహితాకరణరూపమునగు నకర్మయొక్కయు తత్త్వము సద్గురువువలన దెలిసికొనదగినది. చలనమే కర్మయొక్కతత్త్వము. ఇంతకంటె కర్మయొక్క తత్త్వము దెలిసికొనదగిన దేమికలదని శంకింపజనదు. కర్మాకర్మవికర్మల తాదాత్మ్యగతి సద్గురూపదేశములేనిదే మూఢులచే దెలిసికొనుటకు శక్యమైనదికాదు,

కర్మాకర్మవికర్మలతత్త్వము సద్గురువుచే దెలిసికొనదగినదగుచో లోకగురుడవగునీవే యాకర్మాకర్మవికర్మల తత్త్వము నుపదేశించుమనెదవా ? అట్లగుచో నుపదేశించెద వినుము. కర్మాకర్మవికర్మలకు, ఆకాశాదినిఖిలప్రపంచమునకు తత్త్వము బ్రహ్మమే. అట్టి బ్రహ్మము దెలియబడిన సర్వముయొక్క తత్త్వము దెలియబడును. "సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని। సంపశ్య న్బ్రహ్మ పరమం" (ఆత్మను సర్వభూతములయందుండుదానిగను సర్వభూతము లాత్మయందుండువాటినిగను తెలిసికొనినవాడు.) అనుశ్రుతిప్రమాణముగాకల నిశ్శేషసంసారవిభ్రమ విధ్వంసక మగు పరాపరైకత్వజ్ఞానమును "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను శ్లోకముచే శ్రీకృష్ణపరమాత్మ యుపదేశించుచుండెను.

"క్రియతే సృజ్యత ఇతి కర్మ" సృజింపబడునది కర్మ యనబడును. అది బ్రహ్మ కార్యమగు మహత్తత్త్వము మొదలు స్థూలము వరకు నగు జగత్తు. దానియం "న విద్యతే యత్ర కర్మ తదకర్మ" దేనియందు కర్మలేదో అది యకర్మ యనబడును. "నిష్కలం నిష్క్రియం" అనుశ్రుతిసిద్ధమగు అట్టి యకర్మస్వరూపమగు పరబ్రహ్మమును యెవడు తెలిసికొనునో అనగా ప్రతీతమగు ప్రపంచమును పరబ్రహ్మరూపముగ నెవడు తెలిసికొనునో అని "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను పాదమున కర్థము.

శాంకరభాష్యమ్:—

ప్రాతిలోమ్యే నాకర్మ కర్మాభావం యథాభూతం గత్యభావ మివ వృక్షేషు యః పశ్యేద కర్మణి చ కర్మ కరణవ్యాపారోపరమే కర్మ తదాత్మ న్యధ్యారోపితే తూష్ణీ మకుర్వ న్సుఖ మాస

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇట్టి యధ్యాసమూలముననే శరీరేంద్రియాదులకన్న తాను వాస్తవముగ వేరైనను "నేను మనుష్యుడను, నేను గ్రుడ్డివాడను, నేను బధిరుడను, నేను కర్తను" శరీరేంద్రియ మనోధర్మము లగు గమనక్రియ, అంధత్వ, బధిరత్వ, మూకత్వ, కర్తృత్వాదులను స్ఫటికము నందు లౌహిత్యమునువలె తనయం దారోపించుకొనును. ఇట్టి యధ్యాస మనాదికాలమునుండి ప్రస్ఫుట మగుటచేతనే బండితుడుగూడ 'నేను జేయుచుంటిని' అని కర్తృత్వమును తనయం దారోపించుకొనును. ఇక మూఢునివిషయ మేమి జెప్పవలెను? కాన కర్మ మాత్మసమవేత ముగ సర్వలోకప్రసిద్ధము. అట్టి కర్మమును నదీకూలస్థములగు వృక్షములయందు ప్రాతిలోమ్య ముగ ననుభవసిద్ధ మగు గమనము వృక్షములయందుండు గమనము గాదు. (అనగా నదీతీరము నందుండు వృక్షములయందు గమనము లేదు) అని తెలిసికొనునటుల కర్మము గాదు (అనగా నిష్క్రియ మగు నాత్మయందు గమనాదులు లేవని) యథాభూతమగు గత్యభావము నెవడు దెలిసికొనునో, నడచుచున్నట్టి దూరస్థపురుషులయందు భాసించు గత్యభావము (గమనక్రియ

పూర్వపక్షము:— జగత్తు సవిశేషము, బ్రహ్మ నిర్విశేషము. (విశేషములులేనిది) గాన గోవు, అశ్వమువలె బ్రహ్మము, జగత్తు పరస్పరము విరుద్ధములు. విరుద్ధములగు గవాశ్వములను పరస్పరము గోవును అశ్వముగను, అశ్వమును గోవుగను తెలిసికొనుట యెట్లు సంభవముకాదో అట్లే విరుద్ధమగు జగత్తును బ్రహ్మముగ విద్వాంసు డెట్లు తెలిసికొనును? తెలిసికొనలేడని శంకింపజనదు.

సిద్ధాంతము:— గవాశ్వములకు కార్య కారణభావము లేనందున, జాతిమతభేదమువలనను గవాశ్వములకు వైలక్షణ్యముండును. జగద్బ్రహ్మము లైతే కార్య కారణభావమును పొందినవగుటంజేసి వైలక్షణ్యము సిద్ధింపదు. కనుకనే విద్వాంసుడు జగమును బ్రహ్మముగ దెలిసికొనును.

పూర్వపక్షము:— జగము నామమువలన, గుణమువలన, జాతివలన, నామ, రూప, జాతిగుణశూన్యమగు బ్రహ్మముకంటె వేఱగును. అట్టిభేదము ప్రత్యక్షసిద్ధమే. ఇట్లు ప్రత్యక్షసిద్ధమగు భేదముచే భిన్నమగు జగమును బ్రహ్మముగ నెట్లు విద్వాంసుడు దెలిసికొనును?

సిద్ధాంతము;— ఉదకమొక్కటైనను ఉదకమునందు తరంగములని, నురగయని, బుద్బుదము లనియు యెట్లు భేదకల్పనయో, భూమి యొక్కటైనను భూమియందు వృక్షములని, క్షేత్రములని, గృహములనియు యెట్లు భేదకల్పనయో అట్లే ఒక్కబ్రహ్మమునందు నామరూపాదిభేదకల్పన భ్రమమూలకమైనది. వాస్తవమైనదికాదు, జలమునందుండు మధురత్వము. ద్రవత్వము, శీతత్వము, శుక్లత్వము, మొదలగు ధర్మములు ఫేనతరంగాదులయందు లోపల వెలుపల అనుభూయమానమగుటచే ఫేనతరంగాదులును జలముకంటె వేరు కానటుల జలసత్తకంటె వేఱగు సత్త ఫేనతరంగాదులయందు కాన్పించనందున ఫేనతరంగాదులు జలస్వరూపమే యగునటుల జగమునందంతటను వెలుపల లోపల విచ్ఛేదము లేకుండగ బ్రహ్మధర్మములగు సత్తచిత్త్వాదులె కన్పట్టుటవలన, జగమునందు బ్రహ్మసత్తకంటె వేరగు సత్త

శాంకరభాష్యమ్:—

ఇత్యహంకారాభిసంధిహేతుత్వా త్తస్మి న్నకర్మణి చ కర్మ యః పశ్యేత్ య ఏవం కర్మాకర్మ విభాగజ్ఞ స్స బుద్ధిమా న్పండితో మనుష్యేషు స యుక్తో యోగీ కృత్స్నకర్మకృచ్చ సోఽశుభా న్మోక్షితః కృతకృత్యో భవతీత్యర్థః ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

లేమి) గత్యభావము గాదు మఱేమనిన నది గమనమే. అనగా నాపురుషులయందు గమనము గలదు. అని దెలిసికొనినటుల శరీరేంద్రియాదుల వ్యాపారోపరమము కర్మమువలె "నేను తూష్ణింకారముగ నేమియు చేయనివాడనై సుఖముగ నుంటిని" అనెడి యహంకారాభిసంధివలన నాత్మయం దారోపితము. అట్టి శరీరేంద్రియాదుల వ్యాపారోపరమరూప కర్మాభావము నెవడు కర్మగ దెలిసికొనునో (అనగా నీ వ్యాపారోపరమము ఆత్మధర్మము గాదు. మఱేమనిన శరీరము నందుండు కర్మవిశేషమే యని యెవడు దెలిసికొనునో) అనగా నిట్టి కర్మాకర్మవిభాగమును దెలిసికొనినవాడు జ్ఞాని, మనుష్యులలో వాడే యోగియనియు, నిఖిలకర్మల నాచరించినవాడనియు జెప్పనొప్పును. అట్టి పురుషుండే సంసారసాగరమునుండి విముక్తుండై కృతకృత్యుం డగునని యర్థము.

లేనందునను "చిద్దీదం సర్వం సద్దీదం సర్వం । సర్వం ఖల్విదం బ్రహ్మ । బ్రహ్మైవేదం సర్వం" (ఈనిఖిల ప్రపంచకము చిత్స్వరూపము, సత్స్వరూపము, బ్రహ్మస్వరూపము, ఈనిఖిలప్రపంచకము బ్రహ్మస్వరూపమే) అనుశ్రుతులచేతను మృత్కార్యమగు ఘటాదులు మృత్స్వరూపములే అయినట్లు బ్రహ్మకార్యమగు నిఖిలప్రపంచము బ్రహ్మమే. శుక్తియం దారోపింపబడిన రజతమువలె బ్రహ్మమునం దారోపితము అను నట్టి యుక్తులచేతను, మృదాది దృష్టాంతములచేతను లెస్సగవిచారించినచో నిఖిలజగము బ్రహ్మమే యగును. కనుక నే పరిశుద్ధమైన యంతఃకరణముకల బ్రహ్మవేత్త నిఖిలజగమును బ్రహ్మముగ దెలిసికొనునని యర్థము.

విచారింపంగ పూర్వమునందు జూపంబడిన శ్రుతియుక్తిదృష్టాంతానుభవములచే జగత్తునకు బ్రహ్మమాత్రత్వము సిద్ధింప జగత్తునకు కార్యత్వము నివృత్తమగును. జగత్తునకు కార్యత్వము నివర్తింప "**నిమిత్తాపాయే నైమిత్తికస్యాప్యపాయః**" కార్యము లేనిచో (నివృత్తమైనచో) కారణము లేనిదే (నివృత్తమే) అను న్యాయానుసారము బ్రహ్మమునకు కారణత్వము కూడ నివృత్తమగును. ఎందువలననిన? ఒకదానికి కార్యత్వ ముండునపుడే మఱియొకదానికి కారణత్వము సంభవించును. జగత్తునకు కార్యత్వమే లేనపుడు కార్యత్వాపేక్షితమగు కారణత్వము బ్రహ్మమున కెటుల సంభవించును? సంభవింపదు. పైన జెప్పిన విధమున జగత్తునకు కార్యత్వము బ్రహ్మమునకు కారణత్వము నివర్తించుటచే కార్యకారణభావశూన్యము, నద్వితీయము నగుబ్రహ్మము సిద్ధించును. అయినను ఇపుడు విచారించుటచే నద్వితీయత్వము బ్రహ్మమునకు సిద్ధించినను—ఇట్టి విచారమునకు పూర్వమునందు జగత్తనియు, బ్రహ్మమనియు, ద్వైతమే కలదని శంకింపజనదు. పూర్వమునందు రజ్జువే (త్రాడే) సర్పముగను, సర్పశిరస్సుగను; పుచ్ఛముగను ఎట్లు భాసించెనో; నిర్జలప్రదేశమే జలతరంగఫేనబుద్బుదరూపముగ నెట్లు భాసించెనో; అట్లే బ్రహ్మమే భ్రాంతిచే ద్రవ్యగుణకర్మాది భేదములచే వేఱగు జగదాత్మకముగ భాసించెను. వాస్తవముగ జగత్తునది లేదు కాన మునుపు బ్రహ్మమునకు కాలత్రయమునం దద్వితీయత్వము సిద్ధించుటకు బ్రహ్మమునందు బ్రహ్మ

శాంకరభాష్యమ్:—

(8) అయం శ్లోకోఽన్యథా వ్యాఖ్యాతః కైశ్చిత్ । కథం నిత్యానాం కిల కర్మణా మీశ్వరార్థేఽనుష్ఠీయమానానాం తత్ఫలాభావా దకర్మాణి తా న్యుచ్యన్తే గౌణ్యా వృత్త్యా, తేషాం చాకరణ మకర్మ, తచ్చ ప్రత్యవాయఫలత్వా త్కర్మోచ్యతే గౌణ్యైవ వృత్త్యా। తత్ర నిత్యే కర్మ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(8) శుక్తియందు రజతమువలె నాత్మయందు కార్యకరణసంఘాతసమారోపద్వారమున కార్యకరణసంఘాతవ్యాపారరూపమగు కర్మ మారోపితము. శుక్తికయం దారోపితమగు రజతమును రజతాభావమునుగ దెలిసికొనినటుల యాత్మయం దారోపితమగు కర్మము నెవఁ డిది యాత్మనిష్ఠకర్మము గాదు. కర్మాభావమేయని దెలిసికొనునో, 'అకర్మణి' కార్యకరణసంఘాతవ్యాపారోపరమము కార్యకరణసంఘాతద్వారమున నాత్మయం దారోపితము. అట్టి కర్మాభావమును "కర్మ" ఈ వ్యాపారోపరమ మహంకారహేతుకమని యెవఁడు దెలిసికొనునో అట్టి రూప్యతదభావవిభాగము లేనిశుక్తిమాత్రమువలె కర్మాకర్మవిభాగశూన్యము, కూటస్థము అగు బ్రహ్మమును దెలిసికొనినవాఁడు బుద్ధిమంతుడు, యోగి, నిఖిలకర్మలనాచరించినవాఁడని, స్తుతికి పాత్రుఁడని "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను శ్లోకమున కాశయము. ఈ శ్లోకమును వృత్తికారు లన్యథా వ్యాఖ్యానించిరి. అది యెట్లనిన —

— ♦ వృత్తికారమతము ♦ —

శబ్దముచే నర్థమును గ్రహింపవలయు ననిన వృత్తి యనుసాధనపురస్సరముగనే దెలిసికొనవలయును. అట్టివృత్తి శక్తియని, లక్షణ యని రెండువిధములు. అందు లక్షణావృత్తి ముఖ్యయనియు, గౌణయనియు రెండువిధములు. "గంగాయాం ఘోషః" అనుచోట గంగాపదము శక్తియను సాధనముచే ప్రవాహమును బోధించును. అట్టిప్రవాహమునకు తీరమునకు

వివర్తముగ జగత్తు యున్నదని తెలిసికొనవలయు నని వ్యతిరేకముఖముగ జెప్పిన దర్శనమునే జగత్తు బ్రహ్మస్వరూపమగుటయందు సందేహనివృత్తికొఱకు "అకర్మణి చ కర్మ యః" అను వాక్యముచే దృఢపరచుచుండెను. "అకర్మణి" చెప్పబడినలక్షణముకల బ్రహ్మమునందు జగత్తును "యః పశ్యేత్" జగత్తు బ్రహ్మవివర్తము కాన స్వతః సత్తలేమింజేసి రజతమును శుక్తివలె, ఉదకమును మరుప్రదేశమువలె నిఖిల జగత్తు బ్రహ్మమేయని ఎవడు తెలిసికొనునో యని యర్థము. "సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనః సర్వం వేద" బ్రహ్మముకంటె వేఱగుసత్త కలదానినిగ నామరూపాది జగత్తును తెలిసికొనువాడు అనర్థమును పొందునని శ్రుతి చెప్పుచున్నది. కాన, నామరూపాదిద్వైతదర్శనమును విడిచి మోక్షార్థి సర్వశ్రుతిః హితమగునటుల నామము, రూపము, గుణము, కర్మ అను సర్వప్రపంచము బ్రహ్మస్వరూపమే యని తెలిసికొనవలయును.

ఇట్లు సందిగ్ధము, విపర్యస్తము కానటుల సర్వమును ప్రత్యగ్దృష్టిచే బ్రహ్మయేయని యెవడు దెలిసికొనునో వాడే బ్రహ్మవేత్త; వాడే బ్రహ్మనిష్ఠుడు; వాడే "కృత్స్నకర్మకృత్—కృత్స్నాని సర్వాణ్యనేకకల్పార్జితాని సంచితా న్యాధునికజన్మకృతా న్యప్రవృత్తఫలాని కర్మాణి నానాయోనిప్రాపకాణి స్వయ-

శాంకర భాష్యమ్:—

న్యకర్మ యః పశ్యే త్ఫలాభావా ద్యథా ధేనురపి గౌరగౌ రుచ్యతే క్షీరాఖ్యం ఫలం న ప్రయచ్ఛతీతి తద్వత్ । తథా నిత్యాకరణే త్వకర్మణి కర్మ యః పశ్యే న్నరకాదిప్రత్యవాయఫలం ప్రయచ్ఛతీతి ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సాక్షాత్సంబంధము సంయోగము అట్టిప్రవాహసంబంధమగు సంయోగముచే తీరబోధ కలుగును కాన నాసంయోగరూపసాక్షాత్సంబంధము ముఖ్యలక్షణయని పేర్కొనఁబడును. గోవు క్షీరములనెడి ఫలము నివ్వజాలనినాఁడు 'ఇయం గౌ రగౌః' అని యొకఁడు పలికెను. దానివలన నెట్టిజ్ఞానముకలుగును? క్షీరమనెడిఫలము నివ్వనేరని వృషభమువలె నీగోవుకూడ క్షీరఫలము నివ్వనందున గోవుకాదు, మఱేమనిన వృషభమేయగును. అనగా క్షీరఫలము నివ్వజాలనందున వృషభసాదృశ్యముకలదు. కాన సాదృశ్యవిశిష్టమునందు సాదృశ్యమనెడి సంబంధద్వారమున నర్థబోధ కలిగించు లక్షణ గౌణీలక్షణయనఁబడును. కాన గౌణీవృత్తిచే గోవు గోవుకాదు అనినట్లు ఈశ్వరార్థమనుష్ఠింపబడు నిత్యకర్మములు ఫలములేమింజేసి యకర్మములనఁబడును, అట్టి నిత్యకర్మముల యకరణము ప్రత్యవాయఫలముకలదగుటచే గౌణీవృత్తిచే కర్మమనఁబడును. ధేనువు క్షీరమనెడిఫలము నివ్వజాలనితరి యధేనువనఁబడినటుల యీశ్వరార్థ మనుష్ఠింపఁబడు నిత్యకర్మములు ఫలము లేమింజేసి యకర్మలనియు, అట్టి నిత్యకర్మముల యకరణము ప్రత్యవాయఫలము కలదగుట కర్మమని యెవఁడు దెలిసికొనునో వాఁడు బుద్ధిమంతుడు, యోగి, నిఖిలకర్మకృత్ అని వృత్తికారు లీశ్లోకమును వ్యాఖ్యానించిరి.

ఆత్మయాథాత్మ్యవిజ్ఞానఖడ్గేన కృంతతి ఛినత్తీతి కృత్స్నకర్మకృత్'' నానాయోనిప్రాపకములగు సంచితములైన అనేకజన్మార్జితములు అపరివృత్తఫలములునగు యీజన్మార్జితములగు నానాకర్మలను తన యాథాత్మ్యజ్ఞానఖడ్గముచే ఛేదించెడివాఁడగుచున్నాఁడు. "సర్వం పాప్మానం తరతి'' (ఎవఁడాత్మజ్ఞానియో వాఁడు నిఖిలపాపములను తరించువాఁడగుచున్నాఁడు). అను శ్రుతిప్రామాణ్యమువలన నెవఁడిట్టి ఆత్మయాథాత్మ్యము కలవాఁడో వాఁడశుభమగు సంసారమునుండి ముక్తుఁడగుచున్నాఁడని యర్థము.

నీలకంఠీయము :— ఏకర్మాకర్మల తత్త్వమును చెప్పెదనని ప్రతిజ్ఞ చేసెనో, అట్టితత్త్వమును 'కర్మణ్యకర్మ' అనుశ్లోకముచే చెప్పుచుండెను 'కర్మణి' కర్మాకర్మవికర్మస్వరూపము దేహేంద్రియాదివ్యాపారము ప్రత్యగాత్మయందు దవిద్యచే నారోపితమైయుండ అట్టికర్మను 'అకర్మ' కర్మాభావమును—నావయందున్న పురుషుడు తీరమునందుండు వృక్షమునందు చలనము నారోపించియుండ తత్త్వబుద్ధిచే నాచలనమును చలనాభావమునువలె నెవడు తెలిసికొనునో, అట్లే త్రిగుణాత్మకములగు దేహేంద్రియాదులు నిత్యకర్మలు కలవైయుండ నెవడు చంద్రతారకాదులయందు గత్యభావమునువలె నేను తూష్ణీంభావుఁడనైతిని. దేనిని చేయుట లేదని యధ్యసించుచుండెనో (భ్రమను పొందుచుండెనో) అట్టి తూష్ణీంభావమే యకర్మ. అట్టి యకర్మను 'కర్మ' నిగ్రహమనెడి ప్రయత్నరూపముగ నెవడు తెలిసికొనునో అట్టివాడు మనుష్యులలో తత్త్వదర్శి. ఇట్టిజ్ఞానముచే ఆత్మయందు భ్రాన్తిజనితవ్యాపారము, అనాత్మయందు తూష్ణీమానసరూపవిన్యాపారత్వము బాధితమగుటచే

శాంకరభాష్యము:—

(9) నైత ద్యుక్తం వ్యాఖ్యానమేవం జ్ఞానా దశుభా న్మోక్షానుపపత్తేః "య జ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభా" (గీ 4-16) దితి భగవతోక్తం వచనం బాధ్యేత । కథం నిత్యానా మను

శాంకరభాష్యతత్త్వబోధిని:—

—♦ భగవద్భాష్యకారసిద్ధాంతము ♦—

(9) ఈశ్వరార్థమనుష్ఠీయమానము లగు నిత్యకర్మములు ఫలము లేమింజేసి యకర్మములే. మఱియు అట్టి నిత్యకర్మముల యకరణరూపాకర్మము ప్రత్యవాయఫలజనకమగుటంజేసి కర్మమేయనుజ్ఞానమువలన నశుభరూపసంసారముయొక్క మోక్షణము సంభవింపనందున "య జ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్" అనుభగవద్వచనము బాధింపఁబడును కాన నిట్టివృత్తికారవ్యాఖ్యానము యుక్తముకాదు 'ధర్మేణ పాప మపనుదతి' (ధర్మముచే పాపమును నశింపజేయును) అనుశ్రుతివలన నిత్యకర్మానుష్ఠానమువలన పాపక్షయరూపఫలము సంభవించినను ఫలాంతరము నిత్యకర్మలకు లేదని తెలిసికొని నిత్యకర్మల నాచరించినచో నశుభక్షయమెందులకు కాదని శంకింపజనదు. "క్షేత్రజ్ఞ స్యేశ్వరజ్ఞానా ద్విశుద్ధిః పరమా మతా" (క్షేత్రజ్ఞునకీశ్వరజ్ఞానమువలన నుత్కృష్టమగు విశుద్ధి (సంసారమోక్షణము) కలుగును. అను స్మృత్యుక్తరీతిని యాత్యంతికసంసారోపరమమునుకూర్చి యీశ్వరజ్ఞానము కారణము. కాని నిత్యకర్మానుష్ఠానము కారణముకాదు అయినను నిత్యకర్మానుష్ఠానముకూడ నాత్యంతికసంసారమోక్షణమునకు కారణమని యంగీకరించినను నిత్యకర్మానుష్ఠానమువలన నశుభరూప సంసారముయొక్క

నిట్టిజ్ఞానియే యోగియనియు, కర్మయోగఫలమగు తత్త్వజ్ఞానము ప్రాప్తించుటవలన కృత్స్నకర్మకృత్ అనియు స్తుతిమాత్రము. ఆత్మకకర్తృత్వమును, కార్యకరణసంఘాతమునకు కర్తృత్వమును తలచువాడుకర్మలనాచరించవలయును. అని యర్థము. ఈవిషయము "అవ్యక్తోఽయం" అను శ్లోకవ్యాఖ్యావసరమునందు విస్తారముగ వ్రాయబడెను. అయినను తత్త్వము దుర్బోధమగుటవలనమాటిమాటికాత్మతత్త్వము సుబోధమగుటకై చెప్పబడుచుండెనని ప్రాచీనుల యాశయము

మఱికొందరు— నిత్యకర్మను పరమేశ్వరార్థ మనుష్ఠించుచుండ యట్టి నిత్యకర్మ బంధహేతువు కానందున "ఇట్టి నిత్యకర్మ మకర్మ" మనియు, అట్లే నిత్యకర్మాకరణము ప్రత్యవాయహేతువగుటచే "నిత్యకర్మాకరణము కర్మయే" యనియు నెవడు తెలిసికొనునో వాడు బుద్ధిమంతుడని చెప్పుచుండిరి. నిత్యకర్మ లకర్మలను జ్ఞానము మిథ్యాజ్ఞానము కాన నదియే యశుభరూపమగుటవలన నట్టిజ్ఞానమునకు శుభరూపమోక్షహేతుత్వము లేమింజేసి పై వ్యాఖ్యానమసంగతమని తెలియనగును. ఇట్టి మిథ్యాజ్ఞానము బోద్ధవ్యమగు తత్త్వము కాదు. ఇట్టి జ్ఞానముకల వానికి బుద్ధిమత్త్వాదిస్తుతి యుపపన్నము కాదు.

మఱికొందరు— "కర్మణి" జ్ఞాధాత్వర్థకర్మభూత (దృశ్య) మగు జడమును "అకర్మ" సదూప్రముచే యనుస్యూతము, సర్వభ్రమాధిష్ఠానము, నిష్క్రియము, అవేద్యము అగు స్వప్రకాశచైతన్యరూపముగ నెవడు తెలిసికొనునో, అట్లే "అకర్మణి" స్వప్రకాశమగు దృగ్వస్తువునందు 'కర్మ' దృశ్యమును కల్పితము

శాంకరభాష్యమ్:—

ష్ఠానా దశుభా త్స్యాన్నామ మోక్షణం, న తు తేషాం ఫలాభావజ్ఞానాత్ । నహి నిత్యానాం ఫలాభావజ్ఞాన మశుభముక్తిఫలత్వేన చోదితం, నిత్యకర్మవిజ్ఞానం వా న భగవతేహోక్తం ।

(10) ఏతే నాకర్మణి కర్మదర్శనం ప్రత్యుక్తం । న హ్యకర్మణి కర్మేతి దర్శనం కర్తవ్యతయేహ చోద్యతే, నిత్యస్య తు కర్తవ్యతామాత్రం । న చ కరణా న్నిత్యస్య ప్రత్యవాయో భవ

శాంకరభాష్యతత్త్వబోధని:—

మోక్షణము ప్రాప్తించుగాక, కాని నిత్యకర్మలకు ఫలము లేదనుజ్ఞానమువలన నశుభమోక్షణముమాత్రము ప్రాప్తింపదు. నిత్యకర్మానుష్ఠానమువలన నశుభక్షయము ప్రాప్తించినను యీ ప్రకరణమునందు జ్ఞానమువలన నశుభక్షయము "యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్" అను దానిచే ప్రతిజ్ఞాతము కాన నిత్యకర్మలకు ఫలము లేదు కాన నవి యకర్మలను జ్ఞానము సంసారరూపాశుభమోక్షఫలకముగ శ్రుతియందెచ్చటను విధింపఁబడలేదు. మఱియు నతీంద్రియార్థము శాస్త్రమువలన దెలియనగును కాన నట్టిశాస్త్రము యెచటను నిత్యకర్మవిజ్ఞానమునకు మోక్షఫలమును చెప్పుటలేదు. ఈ విషయమున భగవద్వచనమే ప్రమాణమనెదవా? అట్టితీరున శ్రీకృష్ణపరమాత్మ యెచటను యీగీతలయందు చెప్పియుండలేదు.

(10) అశుభమోక్షణాసంభవప్రదర్శనముచే కర్మమునం దకర్మదర్శనము నిరాకరింపబడెను. ఈ న్యాయముచేతనే యకర్మమునందు కర్మదర్శనముకూడ నిరాకరింపబడెను "నామ బ్రహ్మే త్యుపాసీత, మనో బ్రహ్మే త్యుపాసీత" (నామమునందు బ్రహ్మదృష్టినుంచి యుపాసింపవలెను. మనస్సునందు బ్రహ్మదృష్టినుంచి యుపాసింపవలెనని) నామాదులయందు బ్రహ్మదృష్టిని విధించినటుల ఫలార్థమై యకర్మమునందు కర్మదృష్టిని విధించుటచే నశుభరూపసంసారమునుండి మోక్షణరూపమగు ఫలము ప్రాప్తించు నని శంకింపజనదు. ఈ శ్లోకమునందు పరమతమున నిత్యకర్మలకు కర్తవ్యతామాత్రమే వివక్షితము. కాన నశుభమోక్షణరూపఫలము కొఱ కకర్మమునందు కర్మదర్శనము విధింపఁబడుటలేదు. కాన పూర్వోక్తాశంకకిందవకాశము లేదు. ఇచట యట్టివిధిలేకున్నను యట్టివిధి కల్పించెదమనెదవా? నిత్యకర్మల కిచట కర్తవ్యతామాత్రము చెప్పబడుటవలన నట్టికల్పనయు (అనగా నకర్మమునందు కర్మదృష్టి విధింపబడుచుండెనను కల్పనయు) పరుని (వాది) యొక్క సిద్ధాంతమునకు విరుద్ధము.

గను, మాయామయముగను, పరమార్థసద్రూపభిన్నమునుగ నెవడు దెలిసికొనునో వాడు పరమార్థమును దెలిసికొనినవాడగుటవలన బుద్ధిమంతుడు. అని వాస్తవికగుణముల చేతనే యట్టివాడు స్తుతింపఁబడుచుండెను అనియు నీశ్లోకమును వ్యాఖ్యానించిరి. "కర్మకురు" "కర్మప్రవక్ష్యామి" అని యనుష్ఠేయ కర్మప్రస్తావమునందు తత్త్వజ్ఞాన మనవసరముగాననట్టి వ్యాఖ్యానముకూడనసంగత మేయగును. "కర్తురీప్సితతమం కర్మ" అనునది పారిభాషికము. అట్టిపారిభాషిక మాగమార్థనిర్ణయానర్హమగుటవలన నట్టిపారిభాషికముచే కర్మశబ్దమునకు దృశ్య మర్థమని గ్రహించుటయు సంభవింపదు.

శాంకరభాష్యమ్:—

తీతి విజ్ఞానాత్కించిత్ఫలం స్యాత్ । నాపి నిత్యాకరణం జ్ఞేయత్వేన చోదితం । నాపి కర్మాకర్మేతి మిథ్యాదర్శనాదశుభాన్మోక్షణం, బుద్ధిమత్త్వం, యుక్తతా, కృత్స్నకర్మకృత్త్వాదిచ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

వాది మతమున నీ శ్లోకమునందు నిత్యకర్మలకు కర్తవ్యత్వము గూడ నవివక్షితమే మరే మనిన ? నిత్యకర్మానుష్ఠానమునందు ప్రవృత్తిగలుగుట కిచట 'నిత్యకర్మల నాచరింపనిచో ప్రత్యవాయము సంభవించును' అనెడి జ్ఞానము కర్తవ్యముగ మాత్రమే వివక్షిత మనెదవా? ఇచట వాదిని ప్రశ్నింపవలసియున్నది. "నిత్యకర్మలు విహితములుగాన నిత్యకర్మలయందు ప్రవృత్తి కలుగునా? లేక నిత్యకర్మల నాచరింపనిచో ప్రత్యవాయము (పాపము) ప్రాప్తించు నను జ్ఞానమువలన నిత్యకర్మలయందు ప్రవృత్తి కలుగునా? నిత్యకర్మల నాచరింపనిచో ప్రత్యవాయము కలుగునను జ్ఞానమువలననే నిత్యకర్మలయందు ప్రవృత్తి కలుగున నెదవా? అటులైన "అహ రహ స్సంధ్యా ముపాసీత" అనెడి నిత్యకర్మవిధానమున కానర్థక్యము ప్రాప్తించును. ఇట్టి శ్రుతికి వైయర్థ్యము నంగీకరించుట న్యాయము కాదు. అటులైన వేదమునకే యప్రామాణ్యము ప్రాప్తించెడిని. కాన 'అహ రహ స్సంధ్యా ముపాసీత' యనెడి విధులవలననే నిత్యకర్మల యందు ప్రవృత్తి గలుగుచుండ నిత్యకర్మముల నాచరింపనిచో ప్రత్యవాయము ప్రాప్తించున నెడి జ్ఞానమునకు నిత్యకర్మలయందు ప్రవృత్తియే ఫలమని జెప్పుట వీలుపడదు. ఇట్టి జ్ఞానమునకు ఫలాంతరముగూడ గాన్పింపనందున 'నిత్యకర్మల నాచరింపనిచో ప్రత్యవాయము ప్రాప్తించు' ననెడి జ్ఞానము నిష్ఫలమే యగును.

మఱియు నిత్యకర్మాకరణమునందు కర్మదృష్టి విధింపబడినచో నిత్యాకరణ మాలంబన మగును. ఏది యాలంబనమో యది ప్రధాన మగుటచే దానికే జ్ఞేయత్వము జెప్పవలయును.

యథార్థమును విచారించుచో 'కర్మణ్యకర్మ' యను శ్లోకము యర్థ మిట్లు దెలిసికొననగును, 'కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః । అకర్మణశ్చ బోద్ధవ్యం' యనుశ్లోకమునందు కర్మాకర్మవికర్మల యొక్క పర్యవసానము గహన మగుటవలన బోద్ధవ్యము (తెలిసికొనదగినవి) అని జెప్పబడెను. ఆశ్లోకమునకే "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్... బుద్ధిమాన్మనుష్యేషు" అను శ్లోకము వ్యాఖ్యానము అదియెట్లని? "కర్మణి" యనుపదముచే కర్మాకర్మవికర్మలు గ్రహింపవలెను. వాటియందు శాస్త్రమువలన తద్విపరీతత్వము చూడబడును. ఎట్లనిన? శ్రద్ధారహితునిచే నాచరింపబడిన క్రతువు శ్రద్ధారహితుడగు నతనికి యకృతమైనదియగును. కాన నట్టి క్రతువు వక్రతువే యని శాస్త్రమువలన ననిపించుకొనును దాంభికునిచే క్రతువాచరింపబడినచో నట్టి క్రతువు దాంభికునకు వికర్మ యని యనిపించుకొనును ఈ విషయమే శ్రీకృష్ణపరమాత్మచే "అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ । అస దిత్యుచ్యతే పార్థ" (శ్రద్ధచే హుతము, దత్తము, తపింపబడిన తపస్సు ఇట్టి కృతము లన్నియు యసత్తులే యని) జెప్పబడెను. మఱియు మరియొకస్థలమునందు "చత్వారి కర్మాణ్యభయంకరాణి భయం ప్రయచ్ఛన్త్యయథా కృతాని । మానాగ్నిహోత్ర ముతమానమౌనం మానేనాధీత ముతమానయజ్ఞః" (మానాగ్నిహోత్రము, మానమౌనము, మానముచే నధీతము, మానయజ్ఞము అను నీనాలుగుకర్మలు శాస్త్రము చెప్పిన విధమున

శాంకరభాష్యమ్:—

ఫల ముపపద్యతే స్తుతి ర్వా। మిథ్యాజ్ఞాన మేవ హి సాక్షా దశుభరూపం కుతోఽన్యస్మా దశుభా న్మోక్షణం, న హి తమ స్తమసో నివర్తకం భవతి।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నిత్యకర్మాకరణ మభావరూప మగుటవలన నది తుచ్ఛమగుటచే నద్దానికి జ్ఞేయత్వము సంభవింపదు. కాన నిత్యకర్మాకరణము జ్ఞేయమనియు విధి సంభవము కాదు.

నిత్యకర్మాకరణ మభావరూపమగుటచే నసత్తనంబడును. అట్టి యసత్తు నాలంబనముగ జేసికొనినామాదులయందు బ్రహ్మదృష్టివలె జ్ఞానము సంభవింపకున్నను 'ఇది రజతము' అను జ్ఞానమువలె 'అకర్మ కర్మ' అను జ్ఞానము సంభవించుననెదవా? 'కర్మ అకర్మ' అనెడి జ్ఞానము కాని 'అకర్మ కర్మ' అనెడి జ్ఞానము కాని మిథ్యాజ్ఞాన మగును. అట్టిజ్ఞానమాత్రమువలన నశుభమోక్షణము ప్రాప్తింపనేరదు. మరియు అట్టి జ్ఞానికి బుద్ధిమత్త్వము, యుక్తత్వము, నిఖిలకర్మకృత్త్వము అనెడి ఫలముకాని, స్తుతికాని ప్రాప్తింపనేరదు.

స్వప్నమునందు గలిగెడి మిథ్యాజ్ఞానమునకు లోకమున ఫల మనుభవసిద్ధమే. అట్లే 'కర్మ అకర్మ' అనెడి జ్ఞానము మిథ్యాజ్ఞాన మైనను యిట్టి జ్ఞానమునకు ఫలము ప్రాప్తింపవచ్చునని శంకింపజనదు. అట్టిమిథ్యాజ్ఞానము సాక్షాత్తు అశుభరూపము. అట్టి యశుభరూప మగు మిథ్యాజ్ఞానమువలన నశుభరూపసంసారమోక్షణ మెట్లు ప్రాప్తించును? (ప్రాప్తింపదనియే భావము.)

అశుభరూపమిథ్యాజ్ఞానమువలన యశుభనివృత్తి యేల కాదనెదవా? తమస్సు తమోనివర్తకము కానటుల యశుభమువలన యశుభము నివర్తింపనేరదు.

నాచరింపనిచో నభయము నొసంగును. అట్లు కానిచో భయము నే యొసగును.) అని చెప్పబడెను. అట్లే యార్తపరిత్రాణమునందు శక్తుడైనవా డార్తపరిత్రాణ మొనరింపక యుదాసీనుడైనచో నట్టివాని యౌదాసీన్యరూపమగు నకర్మము ఆర్తత్రాణము లేమి చేసి వికర్మ యని యనిపించుకొనును. అగ్న్యాధాన మొనరించిన దీక్షితులుకాని, భగవద్ధ్యానాసక్తుడుకాని సకాలమునందు పంచయజ్ఞముల నాచరింపనిచో నట్టి పంచయజ్ఞాకరణము "దీక్షితో న దదాతి" "సర్వధర్మా న్పరిత్యజ్య" అనువచనములవలన నిత్యకర్మకాలమున ప్రత్యవాయహేతువు, అవిహితము నగు నన్యము నాచరించినందున కర్మయే యనిపించుకొనును. అట్లే హింస వికర్మ (నిషిద్ధకర్మ) యైనను "అగ్నీషోమీయం పశు మాలభేత" అను వాక్యమువలన యజ్ఞమునందు శాస్త్రవిహితమగు కర్మయేయని యనిపించుకొనును. పశువు వృథానష్టమైనచో ఆహింసయే విహ్యర్థాప్రవృత్తి వలన కర్మయని యనిపించుకొనదు. కామకారముచే చేసినది కావున వికర్మయనియు యనిపించుకొనదు. మరేమనిపించుకొనును? పరిశేషమువలన కృతమైనను యకృతమే కాన నకర్మయని యనుపించుకొనును. కొందరుదొంగలలో నొకదొంగవానిని రాజు శిక్షింపక విడిచినచో రాజుయొక్క యట్టికర్మము 'స్తేనః ప్రముక్తో రాజని పాపం మార్ష్టి" (రాజు దొంగవానిని శిక్షింపక విడిచినచో రాజు యును పాపమూనహించును)

శాంకరభాష్యమ్:—

(11) నను కర్మణి యదకర్మదర్శనమకర్మణి వా కర్మదర్శనం న తన్మిథ్యాజ్ఞానం కిం? తర్హి గౌణం ఫలభావాభావనిమిత్తమ్ । న కర్మాకర్మవిజ్ఞానాదపి గౌణాత్ఫలస్యాశ్రవణాత్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(11) "ఇదం రజతం" (ఇది రజతము) అనెడిజ్ఞానము సదసత్తులకు సామానాధికరణ్యమవగహించుటచే శుక్త్యవివేకపూర్వక మగుటంజేసి మిథ్యాజ్ఞాన మగును. "సింహో మాణవకః" (మాణవకుడుసింహము) అనుజ్ఞానము మాణవకావివేకపూర్వకము కాదు. మఱియు సదసత్తుల సామానాధికరణ్య మవగహించుటయు కాదు. కాన నీజ్ఞానము గౌణప్రత్యయ మనబడును. ఇట్టి ప్రత్యయమునకు ఫలము శౌర్యధైర్యములు కలవాడు మాణవకు డని తెలియుటయే అట్లే కర్మమునం దేయకర్మదర్శనము, అకర్మమునం దేకర్మదర్శనము కలవో యా

అనువాక్యములవలన నిషిద్ధకర్మయే (వికర్మయే) యని యనుపించుకొనును. యతీశ్వరుఁడు దొంగను శిక్షింపక నుపేక్షించినచో నాయతియొక్క యాకర్మ యకర్మ యనుపించుకొనును. అట్లే ఒకానొకడు మరియొకని భార్య వ్యభిచరించుచుండ నద్దానిఁజూచి యజమానునితో నీభార్య వ్యభిచరించుచుండె నని చెప్పిన నది సత్యమైనను యజమాని తనభార్యను హింసించుటవలన నాసత్యము హింసాఫలకమగుటంజేసి వికర్మయని యనిపించుకొనును. నిరక్షరకుక్షికాని, కొంచెము చదివినవాడుకాని రాజసభకు రాగా వానిని సత్కరించి యాస్థానవిద్వాంసుఁడు వీడు గొప్పవిద్వాంసుఁడని ప్రభువుతో పలికిన నామాటలు కనృతమైనను యావిద్వాంసునివాక్యమువలన యానిరక్షరకుక్షికి గొప్పదాన మొనరించుటవలన నాయనృతము శాస్త్రవిహితకర్మయే యగును. కాన 'కర్మణి' అనుపదముచే చెప్పఁబడు కర్మాకర్మవికర్మలయందు 'అకర్మ' పూర్వోక్తవిధమున తద్వైపరీత్యమును యెవఁడు తెలిసికొనునో అట్టి కార్యాకార్య విభాగజ్ఞుడు బోద్ధవ్యమును తెలిసికొనుటచే 'బుద్ధిమాన్' బుద్ధిమంతుడని చెప్పఁబడుచున్నాడు.

అట్లే 'కింకర్మ' అనుశ్లోకమునందు దేనియందు కవులకు కూడా (క్రాంతదర్శులకు కూడ) మోహము కలదో ఏ కర్మాకర్మజ్ఞానము అశుభమోక్షహేతువో అట్టికర్మాకర్మలను చెప్పెదనని ప్రతిజ్ఞ చేయబడెనో దానికి "అకర్మణి చ కర్మ యః పశ్యేత్సయుక్తః" అనునది వ్యాఖ్యానము. ఇట చకారము జ్ఞానద్వయరూపసముచ్చయమును బోధించును. ఈచెప్పుటవలన నెవడు బుద్ధిమంతుడు, యుక్తుఁడు నగునో వాడు నిఖిలకర్మకృత్తగును. కాని కేవల బుద్ధిమంతుడు కాని, కేవలయుక్తుఁడు కాని నిఖిలకర్మకృత్తు కాడని తెలిసికొనవలెను, అది ఎట్లనిన? 'అకర్మణి' క్రియాశూన్యము, కూటస్థము నగు వస్తువునందు 'కర్మ' స్పందతోఁగూడిన బాహ్య గగనాదులను, అభ్యంతర ప్రమాత్రాదికమును ఆధారాధేయభావముచే గాని, ఉపాదానోపాదేయభావముచే గాని, అధిష్ఠానాధ్యస్తభావముచే గాని చూచునట్టి శాస్త్రవేత్తలు కర్మల నాచరించెదరు. అందు ఆధారాధేయభావముచే జూచువాడు సాంఖ్యుడు. అసంగుడనగు నాయందు కార్యకరణసంఘాతధర్మమగు కర్తృత్వాదికము అవివేకమువలన స్ఫటికమునందు లౌహిత్యమువలె భాసించుచున్నదని సాంఖ్యుడు తలచును. రెండవవాడు కనకకుండలములవలె బ్రహ్మవలన జనించునట్టి యీసర్వము బ్రహ్మస్వరూపమే యని కర్మయు, తత్సాధనములు, నేను బ్రహ్మస్వరూపమే యని తలచుచు కర్మల నాచరించును. వీరిరువురు యుక్తులైనను అతిబుద్ధిమంతుఁడగు నయుక్తుఁడు కూడ కర్మల నాచరించును. అట్టి యయుక్తునిచే నాచరింపబడినదంతయు యనదూహ్యమే యగును కాని యశుభమోక్షణము కొఱకు కానేరదు. ఈవిషయమునే "యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మిఁల్లోకే యజతి, దదాతి, తపస్తప్యతేఽపి బహూని

శాంకరభాష్యమ్:—

నాపి శ్రుతహాన్యశ్రుతపరికల్పనయా కశ్చి ద్విశేషో లభ్యతే। స్వశబ్దేనాపి శక్యం వక్తుం నిత్య కర్మణాం ఫలం నాస్త్యకరణాచ్చ తేషాం నరకపాత స్స్యా దితి। తత్ర వ్యాజేన పరవ్యామోహరూపేణ "కర్మ ణ్యకర్మ యః పశ్యే" దిత్యాదినా కిమ్?

శాంకరభాష్యతత్త్వబోధిని:—

రెండును మిథ్యాజ్ఞానములు కావు. మరేమనిన? గౌణప్రత్యయములు. ఈ ప్రత్యయములలో మొదటిది నిత్యకర్మలకు ఫలము లేమింజేసి తన్నిమిత్తకమగు నకర్మదర్శనము. రెండవది నిత్యాకరణరూపమగు నకర్మము ప్రత్యవాయఫలనిమిత్తకము నెవవా? అదియు నసంగతమే. ఏలన: గౌణమగు "కర్మ మకర్మము, అకర్మము కర్మము" అనెడి విజ్ఞానమువలన ఫలము శ్రూయమాణమగుటలేదు. కాన కర్మాకర్మవిజ్ఞానము గౌణప్రత్యయమన్నను ప్రయోజనము లేదు

"కర్మ మకర్మ" మను గౌణవిజ్ఞానోపన్యాసవ్యాజముచే నిత్యకర్మలు కర్తవ్యములుగ వివక్షితములగుటవలన గౌణజ్ఞానమునకు ఫలము లేదనునది దూషణముకానేరదని శంకింపఁ జనదు. అట్లయినచో శ్రుతహాన్యశ్రుతకల్పన సంభవించెడిని. అనగా శ్రుతమగు జ్ఞానమువలన నశుభమోక్షణరూపార్థమును పరిత్యజించుట, అశ్రుతార్థమును నిత్యకర్మానుష్ఠానమును కల్పించుట. అట్టికల్పనముచే విశేష మేమియు లేదు. నిత్యకర్మములకు ఫలము లేదు అట్టి కర్మముల నాచరింపనిచో నరకపాతము తప్పదు. అనెడి స్వశబ్దములచేతనే చెప్పుటకు శక్యమైనదికదా, అట్లుచెప్పక పరవ్యామోహరూపమగు "కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను వ్యాజోక్తిచే జెప్పుట యెందులకు?

వర్ష సహస్రాణ్యంతవ దేవాస్య తద్భవతి" అను శ్రుతియు బోధించుచున్నది. ఎవడు యుక్తుడైనను జ్ఞానవిహీనుఁడగుటవలన నకార్యమునుకూడ చేయునో అట్టివాడు పాపసంబంధము లేకుండ జేయునట్టి యపరోక్షజ్ఞానముయొక్క లేమింజేసి ప్రత్యవాయము కలవాడగును అవిద్యావిద్యాశబ్దములచే జెప్పఁబడు నీకర్మ పరోక్షజ్ఞానములకు సముచ్చయమును "విద్యాం చావిద్యాం చ" అను శ్రుతి బోధించుచున్నది.

లేక, కర్మయం దకర్మదర్శనము రెండువిధములు. ఒకటి పరోక్షరూపము, రెండవది యపరోక్షరూపము. ఆరెంటిలో పరోక్షజ్ఞానముకలవాడు జ్ఞానకర్మసముచ్చయము ననుష్ఠించువాడు బుద్ధిమంతుడు నని పించుకొనును, అపరోక్షరూపము రెండువిధములు. ఒకటి యుపాస్యసాక్షాత్కారరూపము; రెండవది తత్త్వసాక్షాత్కారరూపము. అందు ఉపాస్యసాక్షాత్కారము. వ్యాకృతోపాస్యసాక్షాత్కార మనియు, అవ్యాకృతోపాస్య సాక్షాత్కారమనియు రెండువిధములు. వ్యాకృత మన కార్యమనియు, అవ్యాకృత మనగ కారణమనియు గ్రహింపనగును. వ్యాకృత (సూత్రకార్య) మగు నుపాస్యసాక్షాత్కారముకలవాడు దేహాద్యనందవాహంకారము లేనివాడగుటవలన యోగశాస్త్రమునందు 'విదేహుడు' అని చెప్పఁబడును. కారణ (అవ్యాకృత) మగు నుపాస్యసాక్షాత్కారము కలవాడు 'ప్రకృతియందు లయముకలవాడు' అని చెప్పఁబడును. ఈ వ్యాకృతావ్యాకృతోపాసనలు సంభవాసంభవసంజ్ఞలు కలవై వీటిసముచ్చయము "అన్య దేవాహు స్సంభవాదన్యదాహు రసంభవాత్। ఇతి శుశ్రుమ పూర్వేషాం యేన స్తద్వ్యాచచక్షిరే॥ సంభూతిం చ వినాశం చ

శాంకరభాష్యమ్:—

(12) తత్రైవం వ్యాచక్షాణేన భగవతోఽక్తం వాక్యం లోకవ్యామోహార్థ మితి వ్యక్తం కల్పితం స్యాత్ । న చైత చ్ఛద్మరూపేణ వాక్యేన రక్షణీయం వస్తు, నాపి శబ్దాన్త

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(12) ఈశ్లోకమునందు వృత్తికారులు చెప్పిన విధమున శ్రీకృష్ణపరమాత్మచే నీవాక్యము చెప్పబడినచో లోకవ్యామోహార్థ మిది కల్పింపబడిన దని సువ్యక్తమే. అట్లగుచో పరమాప్త యగు శ్రీకృష్ణపరమాత్మకు వంచకత్వ మాపాదిత మగును. కాన నీవృత్తికారవ్యాఖ్యాన ముపేక్షణీయము.

నిత్యకర్మానుష్ఠానసిద్ధ్యర్థము వ్యాజరూపమైనను భగవద్వచన ముచితమే యని శంకింప జనదు. "నిత్యకర్మ లాచరింపవలయు" నను స్వశబ్దముచేతనే నిత్యకర్మానుష్ఠానము సిద్ధించు చుండ ఇట్టి వ్యాజరూపమగు వాక్యముచే రక్షింపదగినది కాదు. నిత్యకర్మానుష్ఠానరూపమగు వస్తువు- సుబోధత్వసిద్ధ్యర్థ మాత్మప్రతిపాదన తిరిగి తిరిగి యెట్లుచేయబడునో, అట్లే నిత్యకర్మల యనుష్ఠానము యోగ్యముగ దెలియబడుటకు "కర్మ ణ్యకర్మ" అని భ గ వం తు డు శబ్దాంతరముచే జెప్పుట న్యాయమే యని యనెదవా? "కర్మ ణ్యకర్మ" అను వాక్యమునకు నిత్య కర్మానుష్ఠానవాచకత్వము లేమిం జేసి శబ్దాంతరముచే తిరిగి తిరిగి చెప్పబడినచో సుబోధ మగు ననియు జెప్పుటకు వీలుపడదు.

యస్త్వద్వేదోభయగ్ం సః । వినాశేన మృత్యుం తీర్త్వా స భూత్యాఽమృత మశ్నుతే" అను నీశావాస్యశ్రుతిచే చెప్పబడుచున్నది. ఇట్టి యవ్యాకృతోపాస్యసాక్షాత్కారముకలవాడు "యుక్తుడు" అని చెప్పబడును. ఇట్టి వానికికూడ ముందుకర్తవ్యము కలదు కాన నితడుకూడ కృత్స్నకర్మకృత్తు కాడు. మఱి యెవడు కృత్స్న కర్మకృత్తు? అనిన నెవనికి కర్మబాధపురస్సరముగ ముఖ్యమగు నకర్మదర్శనముకలదో యట్టివాడే కృత కృత్యుడగుటవలన ముఖ్యమగు కృత్స్నకర్మకృత్తగును. ఈముగ్గురిలో మొదటివాడు దేహాభిమానముకల మనుష్యులలో బుద్ధిమంతుడు, క్రాంతదర్శికాడందున కవికాడు. (కవియనగ క్రాంతదర్శియని యర్థము.) మిగిలిన యిరువురు అనగా వ్యాకృతోపాస్యసాక్షాత్కారము కలవాడు, అవ్యాకృతోపాస్యసాక్షాత్కారము కలవాడు క్రాంతదర్శులయినను తత్త్వవిషయమున మూఢులగుటంజేసి కవు లయినను ఆత్మతత్త్వమున మోహితు లనబడుదురు. వీరలకు వ్యవధానముగ (ఆలస్యముగ) సంసారమునుండి ముక్తికలుగును, ఉత్తముడు (తత్త్వసాక్షాత్కారవంతుడు) జీవించియుండగనే సంసారమునుండి ముక్తుడగును. అని 'కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అను శ్లోకమున కర్థమని నాకు దోచుచున్నది. "వ్యాఖ్యాతు రపి మే నాస్తి భాష్య కారేణ తుల్యతా । గుహావద్ద్యోతినోఽప్యస్తి కిం దీపస్యార్కతుల్యతా" (వ్యాఖ్యాత నగు నాకు భాష్య కారులగు శ్రీమచ్ఛంకరభగవత్పాదులతో సామ్యము లేదు. గుహామాత్రము ప్రకాశింపజేయు దీపము నకు జగదవభాసకుండగు సూర్యునితో సామ్య మెన్నడైన సంభవించునా? సంభవింపదు.)

లేక కర్మాకర్మలను వక్తవ్యములుగను, బోద్ధవ్యములుగను ప్రతిజ్ఞ జేసినందున నీశ్లోకమునం దాక ర్మాకర్మల లక్షణములను ప్రదర్శించుట యుక్తమని వ్యాఖ్యానింపబడినది. కాన ఏది యకర్మవిశేషితమో యదియేకర్మ, ఇతరమైనది కాదని కర్మలక్షణము. అట్లే యేది కర్మవిశేషితమో యది యకర్మ. ఇతర

శాంకర భాష్యమ్:—

రేణ పునః పున రుచ్యమానం సుబోధం స్యా దిత్యేవం వక్తుం యుక్తం 'కర్మ ణ్యేవాధికారస్తే' (గీ 2-47) ఇత్యత్ర హి స్ఫుటతర ఉక్తోఽర్థో న పున ర్వక్తవ్యో భవతి । సర్వత్ర చ ప్రశస్తం బోద్ధవ్యం చ కర్తవ్య మేవ న నిష్ప్రయోజనం బోద్ధవ్య మిత్యుచ్యతే ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మఱియు "కర్మణ్యేవాధికార స్తే" అనుచోట స్పష్టముగ నీ నిత్యకర్మానుష్ఠానము చెప్పఁబడుటచే తిరిగి చెప్పదగిన విషయ మేదియు లేదు.

ఇంతవర కగు గ్రంథముచే కర్మాకర్మవిజ్ఞానవ్యాజమున నిత్యకర్మానుష్ఠానకర్తవ్యత యందు తాత్పర్య మను వృత్తికారమతము నిరాకృతము. "కర్మ మకర్మము" అను జ్ఞానము గౌణ మను పక్షము కూడ సంభవము కాదు. ఏలన? లోకమునందు, వేదమునందు ప్రశస్త మగు దేవతాదితత్త్వము, అనుష్ఠానార్హ మగు నగ్నిహోత్రాదికము దెలిసికొనదగినది. నిష్ఫల మగు కాకదంతాదికము దెలిసికొనదగినది కాదు. కాన కర్మయం దకర్మదర్శనము, అకర్మము నందు కర్మదర్శనము గౌణ మగుటచే ప్రశస్తము కాదు. కర్తవ్యము కాదు కాన నీగౌణ దర్శనము బోద్ధవ్య మని చెప్పుటకు తగదు.

మైనది కాదని యకర్మలక్షణము. అని వ్యాఖ్యానింపదగును. శ్లోకమునందలి యక్షరార్థ మేమనఁ? 'కర్మణి' సాధనములతోకూడిన యజ్ఞాదికమునందు "అకర్మ" క్రియాశూన్యము, కూటస్థము నగు బ్రహ్మస్వరూప మును "యః పశ్యేత్" ఎవఁడు చూచునో, అనఁగా కర్మయందు, కర్మాంగములయందు బ్రహ్మదృష్టి నభ్య సింపవలయుననుట అదియెట్లనఁ? "అహం క్రతు రహం యజ్ఞ స్స్వధాఽహ మహ మౌషధం । మన్త్రోఽహ మహ మేవాజ్య మహ మగ్ని రహం హుతమ్" క్రతువు, యజ్ఞము, స్వధాకారము, సోమరసము, మంత్రము, ఆజ్యము, అగ్నియు, హోమముచేయబడు చరుపురోడాశాదికము నేనే) అని చెప్పినరీతిని యజ్ఞ తదంగములయందు బ్రహ్మదృష్టి నభ్యసింపవలయును. అనగా యజ్ఞ తదంగములు బ్రహ్మస్వరూపమే యని యుపాసన చేయవలెను. అట్లుకానిచో నేది చేయబడునో యది వృథాచేష్టారూపమే యగును. కనుకనే శ్రీకృష్ణపరమాత్మ "గహనా కర్మణో గతిః" కర్మయొక్కగతి గహనము. దుర్బోధము (దెలిసికొనుట శక్యము కానిది) అని చెప్పియుండెను.

కర్మయం దధ్యసింపఁబడునట్టి యకర్మ యనునది యేది? అని ప్రశ్నించెదవా? (అవిద్యావస్థయందు) ఏ యాత్మయం దీపుణ్యపాపాత్మకమగు కర్మ చూడబడుచుండెనో 'పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేన' (పుణ్యముకలవాఁడు పుణ్యకర్మచేతను, పాపముకలవాఁడు పాపకర్మచేతను పుట్టుచుండెను.) అని శ్రుతియు చెప్పుచుండెనో అట్టి పుణ్యపాపకర్మల ఫలమగు సుఖదుఃఖములుగూడ "నేను సుఖవంతుఁడను, నేను దుఃఖవంతుఁడను' అని దేనియం దనుభూయమానములగుచున్నవో, అట్టి ప్రత్యక్చేతనుఁడగు నాత్మయే 'అకర్మ' అనుశబ్దార్థము. అట్టియాత్మయందే యీకర్మ స్పంద (చలన) రహితమగునట్టియుసర్పరూపము కానట్టిరజ్జువు (త్రాడు) నందు చలనక్రియగల సర్పమువలె నధ్యస్తమని యెవఁడు దెలిసికొనునో యని శ్లోకస్థమగు నక్షరముల యర్థము, దీనిభావ మేమనిన? ఎట్లు రజ్జువునం దధ్యస్తమగు సర్పమును చూచుచు 'ఇది సర్పముకాదు మరేమనిన రజ్జువు' అని యుపదేశించినను విశేషశక్తిప్రాబల్యమువలన పురోవర్తివస్తువునందు రజ్జుత్వమును దెలిసికొనని మానవునికూర్చి 'ఈసర్పమును రజ్జుదృష్టిచేనుపాసించుము' అని నియోగించిన నామానవుఁడట్లే రజ్జుదృష్టిచేనుపా

శాంకరభాష్యమ్:—

(13) నచ మిథ్యాజ్ఞానం బోద్ధవ్యం భవతి, తత్ప్రత్యుపస్థాపితం వా వస్త్వాభాసం। నాపి నిత్యానా మకరణా దభావా త్ప్రత్యవాయభావోత్పత్తిః 'నాఽసతో విద్యతేభావ' (గీ 2-16) ఇతి వచనాత్ 'కథ మసత స్సజ్జాయేతే' తి చ దర్శితమ్ । అసత స్సజ్జన్మప్రతిషేధా దసత స్సదుత్పత్తిం బ్రువతాఽసదేవ సద్భవేత్సచ్చాఽస ద్భవే దిత్యుక్తం స్యాత్ । తచ్చాఽయుక్తం సర్వప్రమాణవిరోధాత్ ।

(14) నచ నిష్ఫలం విదధ్యా త్కర్మశాస్త్రం దుఃఖస్వరూపత్వా ద్దుఖస్య చ బుద్ధిపూర్వకతయా కార్యత్వానుపపత్తేః । తదకరణే చ నరకపాతాభ్యుపగమేఽనర్థాయైవోభయథాపి కరణేఽ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(13) కర్మాదులు మాయామాత్రములు కాన తద్విషయకజ్ఞానము గౌణమైనను మిథ్యాజ్ఞానమే యగును కాన నట్టి మిథ్యాజ్ఞానము దెలిసికొనదగినది కాదు అట్టిజ్ఞానము తెలిసికొనదగినది కాకున్నను యాజ్ఞానవిషయము బోద్ధవ్య మగునని శంకింపజనదు. అట్టి జ్ఞానముచే సిద్ధించునది వస్త్వాభాసమే యగును కాన నాభాసమునకు వస్తుత్వము లేమింజేసి నదియు బోద్ధవ్యము కానేరదు నిత్యకర్మముల యకరణము ప్రత్యవాయహేతు వగుటంజేసి యకర్మ కర్మ మనబడును. గౌణీవృత్తిచే నని జెప్పుటయు సమంజసము కాదు. "నాఽసతో విద్యతే భావః" అను గీతావచనముచేతను, "కథ మసత స్సజ్జాయేత" అను ఛాందోగ్యషష్ఠప్రపాఠక శ్రుతిచేతను యసత్తువలన సత్తు పుట్టదని నిషేధించుటవలన నిత్యకర్మాకరణమనెడి యభావము వలన ప్రత్యవాయ మనెడి భావపదార్థము పుట్టనేరదు. అట్లు కాక యసత్తువల్ల సత్తు జనించునని చెప్పినచో నీవు యసత్తు సత్తగుననియు, సత్తు యసత్తగుననియు చెప్పినవాడవగుదువు. నిరస్త సమస్తతత్త్వములుకలదానికి యత్కించిత్తత్త్వము నంగీకరించినచో, సర్వప్రమాణముల కప్రామాణ్యము ప్రాప్తించెడిని. (అదియెట్లనిన? ప్రత్యక్షానుమానోపమానశబ్దార్థాపత్త్యనుపలబ్ధులనునవి ప్రమాణములు. ఇట్టి ప్రమాణములకుకూడ గోచరము కానట్టియు, నిరస్తసమస్త తత్త్వములు కల వంధ్యాపుత్ర, శశశృంగ, గగనారవిందములకు కూడ తత్త్వమంగీకరించినపైప్రమాణముల కచట ప్రవృత్తిలేమింజేసి ప్రమాణము లప్రమాణములు కావలసివచ్చును.)

(14) నిత్యకర్మానుష్ఠానము దుఃఖరూపమగుటవలన నట్టినిత్యకర్మములను నిష్ఫలముగ కర్మశాస్త్రము విధింపదు నిత్యకర్మము దుఃఖరూపమైనను సాధ్యమగుటచే కార్యము. కాన నట్టి దానిని విధించు విధియు సంభవించుననెదవా? అట్లగుచో దుఃఖరూపము నెవడును బుద్ధి

సించిన నట్టియుపాసనాదార్ఢ్యముచే సర్పమునుమరచి రజ్జుతత్వమునే దెలిసికొనునో, ఎవడు "ఇదె సర్పము కాదు రజ్జువు" అను వాక్యమువలననే రజ్జుతత్త్వము దెలిసికొనునో యట్టివానికిప్రత్యయావృత్తిరూపమగునుపాసనతో పని లేదు. అట్లే యకర్మశబ్దార్థమగు నాత్మయందధ్యస్తమగు కర్త్రాదికమును 'తత్త్వమసి' అనువాక్యమువలన బాధింపజేసి యాత్మప్రతిపత్తి (జ్ఞానము) శుద్ధసత్త్వునకు కలుగును. మఱియొకనికి ('తత్త్వమసి'

శాంకరభాష్యమ్:—

కరణే చ శాస్త్రం నిష్ఫలం కల్పితం స్యాత్ । స్వాభ్యుపగమవిరోధశ్చ నిత్యం నిష్ఫలం కర్మే త్యభ్యుపగమ్య మోక్షఫలాయేతి బ్రువతః । తస్మా ద్యథాశ్రుత ఏవార్థః 'కర్మ ణ్యకర్మ యః' ఇతిత్యాదేః । తథా చ వ్యాఖ్యాతోఽస్మాభిః శ్లోకః । ॥౧౮॥

శాంకరభాష్యతత్త్వబోధినీ:—

పూర్వకముగ నాచరింపడు కాన నట్టి కర్మమునకు కార్యత్వము సంభవింపనందున దానిని విధించు విధి వ్యర్థము.

నిత్యకర్మలకు స్వర్గాదిఫలములు లేకున్నను అట్టి కర్మముల నాచరింపనిచో నరకపాత మావశ్యకమగుటచే యట్టి నరకపాతము సంభవింపకుండుటకు నిత్యకర్మము లావశ్యకములు. కాన వాటిని విధించు విధివాక్యము వ్యర్థము కానేరదందువా ? అటులైన నిత్యకర్మము లాచరించుట వలన దుఃఖము ప్రాప్తించును. ఆచరింపనిచో నరకపాతము తప్పదుకాన నుభయథా అనగా నిత్యకర్మానుష్ఠానమునందును, నిత్యకర్మాననుష్ఠానమునందును యనర్థమే కల్పింపబడుటవలన శాస్త్రము నిష్ఫలమైన దని కల్పించిన ట్లగును. నిత్యకర్మలకు స్వర్గాదిఫలము లేకున్నను మోక్ష ఫలము సంభవించునుగాన నిత్యకర్మము లావశ్యకములు. ముముక్షువుచే నాచరణీయములు కాన వాటిని విధించుట సమంజసమే యనెదవా? అట్లు నీవు చెప్పినయెడల నిత్యకర్మలకు ఫలము లేదని నీవు ప్రథమమున జెప్పి, యనంతరమున మోక్షము ఫల మని జెప్పినచో నీ మతమునకే విరోధము వాటిల్లును. (కాన నిత్యకర్మములకు ఫలము లేనందున నట్టి కర్మముల నకర్మములుగను, నిత్యకర్మాకరణము ప్రత్యవాయఫలక మగుటచే నాయకర్మము కర్మముగను నెవడు దెలిసి కొనునో వాడు బుద్ధిమంతుడు, యోగి, నిఖిలకర్మకృత్తు, అని వ్యాఖ్యానించిన వృత్తికార వ్యాఖ్యాన మెటుల చూచినను సరిపడనందున నది యుపేక్షణీయము. కాన నీ 'కర్మ ణ్యకర్మ యః పశ్యేత్'' అను శ్లోకమునకు యథాశ్రుతార్థమునే గ్రహించుడు. ఈ శ్లోకమునకు యథా శ్రుతార్థ మేదనిన? ఎట్టితీరున విరోధములు వాటిల్లవో యావిధమున వృత్తికారమతనిరాసకు పూర్వమునందే యీ శ్లోకము మాచే వ్యాఖ్యానింపబడెను. (దానిని చూడుడు) ॥౧౮॥

అనువాక్యములవలన నాత్మజ్ఞానము కలుగని వానికి) కర్త్రాదుల నకర్మ (బ్రహ్మ) దృష్టిచే నుపాసించువాని కుపా సనాదార్ఢ్యమువలన కర్త్రాదికము తిరోహితమై యకర్మ (బ్రహ్మ) తత్త్వజ్ఞానము సంభవించును. అనిభావము.

లేక, కర్మయం దకర్మదృష్టివలె నిషిద్ధకర్మసహితమగు విహితాకరణరూపమగు నకర్మయందుకూడ 'నకర్మ' (బ్రహ్మ) దృష్టిని చేయదగదని యాశంకించి "కర్మ ణ్యకర్మ" అని చెప్పెను. విహితాకరణము నందు, నిషిద్ధాచరణమునందు కర్మదృష్టియే చేయవలెను. విహితాకరణరూపమగు నకర్మవలన భయపడెడి వాడు శాస్త్రవిహితకర్మను బ్రహ్మదృష్టిచే చేయవలెను. అట్లే విహితాకరణము, నిషిద్ధకర్మయు బ్రహ్మ దృష్టిచే చేయరాదు. అని అర్థము.

గీ॥ యస్య సర్వే సమారమ్భాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం త మాహుః పండితం బుధాః ॥ 19

పదవిభాగము:— యస్య- సర్వే- సమారమ్భాః- కామసంకల్పవర్జితాః- జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం- తం- ఆహుః- పండితం- బుధాః । ॥19॥

ప్రతిపదార్థము:— యస్య = ఎవనియొక్క; సర్వే = నిఖిలమైన; సమారమ్భాః = కర్మములు; కామసంకల్పవర్జితాః, కామ = కామముచేతను; సంకల్ప = కామమునకు గారణ మగు సంకల్పముచేతను; వర్జితాః విడిచిపెట్టబడినవై; భవంతి = (ఈ పద మధ్యాహార్యము) అగుచున్నవో; జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం, జ్ఞాన = కర్మమునం దకర్మాది దర్శనరూప మగు జ్ఞానమనెడి; అగ్ని = అగ్నిహోత్రముచే; దగ్ధ = తగులబెట్టబడిన; కర్మాణం = కర్మములు కల; తం = ఆ పురుషుని; పండితాః = బ్రహ్మవేత్తలు; పండితం = ఆత్మజ్ఞానినిగ; ఆహుః = చెప్పుచున్నారు. ॥19॥

శాంకరభాష్యమ్:—

తదేత త్కర్మ ణ్యకర్మాదిదర్శనం స్తూయతే— యస్యేతి । యస్య యథోక్తదర్శిన స్సర్వే యావన్త స్సమారమ్భాః కర్మాణి సమారభ్యన్త ఇతి సమారమ్భాః కామసంకల్పవర్జితాః కామై స్తత్కారణై శ్చ సంకల్పై ర్వర్జితా ముధైవ చేష్టామాత్రా అనుష్ఠీయన్తే ప్రవృత్తేనచే ల్లోక

శాంకరభాష్యతత్త్వబోధిని:—

'యస్య సర్వే' అను శ్లోకముచే పూర్వమునందు చెప్పబడిన కర్మమునం దకర్మాది దర్శనమును స్తుతించుచుండెను. కర్మమునం దకర్మాదిదర్శనముకల యే పురుషునియొక్క నిఖిల కర్మములు కోరికచేతను, అట్టి కోరికకు పూర్వాంగ మగు సంకల్పముచేతను వర్జితములో–ఇట కామసంకల్పవర్జితము లగుచో నతడాకర్మల నెందుల కాచరించున నెదవా? వ్యర్థముగ చేష్టామాత్ర

(అనగా విహితమగు కర్మలను విసర్జించుట యు బ్రహ్మస్వరూపము, పరదారాభిమర్శన పరద్ర వ్యాపహారణము బ్రహ్మమే, అనృతవదనము బ్రహ్మస్వరూపమే, కలంజభక్షణము బ్రహ్మస్వరూపమే, లశున పలాండుభక్షణము బ్రహ్మస్వరూపమే యని బ్రహ్మదృష్టిచే పరదారాభిమర్శన, పరద్రవ్యాపహారణ, అనృత వదన, అభక్ష్యభక్షణాదిక మాచరింపవలదు. పరదారాభిమర్శనాదికము కర్మయే ఇట్టి కర్మ ము నిషిద్ధమను దృష్టినాలోచించి పరదారాభిమర్శనాదికమును పరిత్యజింపుడు. ఇక శాస్త్రవిహితమగు కర్మము బ్రహ్మస్వరూపము, తదంగములు బ్రహ్మస్వరూపము, కర్త్రాదికము బ్రహ్మస్వరూపము అను బ్రహ్మదృష్టిచే నుపాసించుచు నట్టి కర్మలనాచరింపుడు. అట్లైన నుపాసనాదార్ఢ్యమువలన కర్తృత్వాదికము నివృత్తమై బ్రహ్మతత్త్వసాక్షాత్కారము కలిగి ముక్తు లగుదురు, ఇట్టివారే బుద్ధిమంతులు, యుక్తులు అగుదురు కనుకనే వారు నిఖిలకర్మలనాచరించిన వారగుదురని జ్ఞానిని స్తుతించెను. ॥18॥

— ♦ 4వ అధ్యాయము — 19వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— పూర్వమునందు జెప్పబడిన విధమున యెవడు పరమార్థదర్శియో అట్టివానికి కర్తృత్వాభిమానము లేమింజేసి కర్మలేపము (కర్మసంబంధము) సంభవింపదని 'యస్య సర్వే' అనుశ్లోకము మొదలుకొని 'బ్రహ్మార్పణం...బ్రహ్మకర్మసమాధినా' అను శ్లోకమువరకు విస్తారముగ జెప్పబడుచుండెను.

పూర్వమునందు జెప్పబడిన యేపరమార్థదర్శియొక్క లౌకిక వైదికకర్మలు ఫలతృష్ణారహితములు, నేను చేయుచుంటి నను కర్తృత్వాభిమానరహితములు నగునో అట్టివానిని కర్మాదులయం దకర్మాదుల దర్శనమనెడి జ్ఞానాగ్నిచే దగ్ధమైన శుభాశుభకర్మలు కలవానినిగను పరమార్థదర్శినిగను బ్రహ్మవేత్తలు చెప్పుదురు. పరమార్థదర్శికి శుభాశుభకర్మలు జ్ఞానాగ్నిచే దగ్ధమగునని "తదధిగమ ఉత్తరపూర్వాఘయో

శాంకరభాష్యమ్:—

సంగ్రహార్థం నివృత్తేన చే జీవనమాత్రార్థం తం జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం కర్మాదా వకర్మాది దర్శనం జ్ఞానం తదేవాగ్ని స్తేన జ్ఞానాగ్నినా దగ్ధాని శుభాశుభలక్షణాని కర్మాణి యస్య త మాహుః పరమార్థతః పణ్డితం బుధా బ్రహ్మవిదః । ‖౧౯‖

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ములే యాకర్మములగును. అందున ప్రవృత్తికలవాడై చేసినచో యాకర్మము లోకసంగ్రహార్థ మగును. నివృత్తుండై యాచరించినచో జీవనమాత్రార్థమగును కాన పూర్వోక్తమగు కర్మమునం దకర్మదర్శనమనెడి యాత్మజ్ఞానరూపమగు నగ్నిచే నాశనమొనరింపబడిన శుభాశుభములనెడి కర్మములుకల యాపురుషుని బ్రహ్మవేత్తలు పరమార్థముగ నిత డాత్మజ్ఞానియని చెప్పుచుండిరి ‖౧౯‖

రి శ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్" బ్రహ్మజ్ఞానము కలిగినచో ఆగామికర్మలసంబంధముండదు. సంచితమగు పాపకర్మలు నశించునని బ్రహ్మసూత్రము స్పష్టముగ బోధించుచున్నది

శంకరానందీయము ;— "యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యన్తే" తామరాకు నందుంచిన యుదకము తామరాకున కంటనటుల యెవడు కర్మయం దకర్మత్వదర్శనముచే శరీరయాత్ర కుపయుక్తములు, జ్ఞానసమానకాలీనములునగు సర్వకర్మలను విశ్లేషను పొందించుకొనునో (నశింపజేసుకొనునో) అట్టిపురుషుడే పండితుడని "యస్యసర్వే" అనుశ్లోకముచే బోధించుచుండెను.

ఏబ్రహ్మవేత్త యొక్క "సమారంభాః సమ్యగ్దేహేంద్రియాదిభిరేవారభ్యన్తే క్రియన్త ఇతి" ప్రారంభ క్షణమాత్రోపయోగులగు దేహేంద్రియాదులచే చేయబడు నిఖిలకర్మలు "కామసంకల్పవర్జితాః" దీనిచే కాదగినదను యిచ్ఛావేగమునకు కారణమగు సమ్యక్త్వబుద్ధి (మంచిదనుబుద్ధి) అట్టివాటిచే శూన్యమైనవగ నజ్ఞానికర్మలు ఆకలి మొదలగువాటివలె తాత్కాలిక మగునో "జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం" "నేను కూటస్థాసంగ చిదూప్రుడను, కర్తను, భోక్తను, శ్రోతను, ద్రష్టను వక్తను కాను" అనెడి యాత్మయం దాత్మభావా పత్తిచే దేహ, తద్ధర్మ, తత్కర్మసుఖముల నసంగత్వదర్శన మనెడియగ్నిచే దగ్ధమైన విహితావిహితములు, ఔపాధికములు నగు నిఖిలకర్మలుకల యావిద్వాంసుని శాస్త్రజ్ఞులు జీవన్ముక్తునిగను, మహాపురుషునిగను చెప్పుచుండిరి. "పండితః" అనగా "పండా = కల్యాణీ సర్వత్ర బ్రహ్మమాత్రావగాహి అఖండాత్మికా వృత్తి రస్య సంజాతేతి పండితః" అనగా మంగళప్రదమైనట్టియు, నిఖిలమునందు బ్రహ్మమాత్రస్వరూపము నవగహించిన నఖండాత్మకవృత్తికలవాడు పండితుడు.

ఇచట "కామసంకల్పవర్జితాః" అనిచెప్పుటచే "యద్యద్ధి కురుతే జంతు స్తత్త త్కామస్యచేష్టితమ్" (జీవుడు దేనిఁ జేయునో అదెల్లయు కాముని చేష్టితమే) అను న్యాయానుసారము కర్మలయందు ప్రవృత్తికి కారణము కాముడు. అట్టి కామునకు కారణము కార్యముల సంకల్పమే. అట్టిసంకల్పమే లేనిచో స్వార్థ మునకుకూర్చికాని, పరార్థమునుకూర్చిగాని విద్వాంసునకు ప్రవృత్తి యనుపపన్నమై శరీరయాత్రావశిష్టమై తాత్కాలిక మగును. అందుకూడ కామాదులు లేమింజేసి వేగవర్జితమై జ్ఞానాగ్నిచే నిర్దగ్ధ మగునని సూచింపబడెను.

నీలకంఠీయము;— అజ్ఞానులకు కర్మయం దకర్మభావనను దృఢపరచుటకు విద్వాంసుల కర్మదర్శనమును స్తుతించుచుండెను. ఏవిద్వాంసుని కర్మలు ఫలేచ్ఛచేతను, "నేను దీనిని చేయుచుంటిని" అనెడి యభిమానముచేతను వర్జితములో అట్టి విద్వాంసుని కర్మాదులయం దకర్మదర్శనముచే అంకురీభావములేనివాటిగ చేయబడిన శుభాశుభకర్మలు కలవానినిగను, పండితునిగను విద్వాంసులు చెప్పుచుండిరి. ‖౧౯‖

గీ॥ త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మ ణ్యభిప్రవృత్తోఽపి నైవ కించి త్కరోతి సః ॥ ॥౨౦॥

పదవిభాగము:— త్యక్త్వా– కర్మఫలాసంగం– నిత్యతృప్తః– నిరాశ్రయః– కర్మణి– అభిప్రవృత్తః– అపి– న– ఏవ– కించిత్– కరోతి– సః । ॥౨౦॥

ప్రతిపదార్థము:— యః = ఏపురుషుఁడు; కర్మఫలాసంగం, కర్మ = కర్మములయం దభిమానమును; ఫలాసంగం = ఫలమునం దాసక్తిని; త్యక్త్వా = విడచి; జ్ఞానేన = (ఈ పద మధ్యాహార్యము) యథోక్తమగు జ్ఞానముచే; నిత్యతృప్తుఁడై, (అనగా విషయములయందు కోరిక లేనివాఁడై); నిరాశ్రయః = దృష్టమగునిష్ట ఫలమును, అదృష్ట మగు నిష్టఫలములకు యేది సాధనమో యట్టి సాధనరహితుఁడై; వర్తతే = (ఈ పద మధ్యాహార్యము) ఉండునో; సః = అట్టివాఁడు; కర్మణి = కర్మమునందు; అభిప్రవృత్తోఽపి = అంతట ప్రవృత్తుఁడైనను; కించిత్ = కొంచెము కర్మము నైన; నకరోత్యేవ = చేయనివాఁడే యగుచున్నాఁడు. ॥౨౦॥

శాంకరభాష్యమ్:—

(1) యస్త్వకర్మాదిదర్శీ సోఽకర్మాదిదర్శనా దేవ నిష్కర్మా, సంన్యాసీ జీవనమాత్రార్థచేష్టస్స న్కర్మణి న ప్రవర్తతే యద్యపి ప్రాగ్వివేకతః ప్రవృత్తః । యస్తు ప్రారబ్ధకర్మా స న్నుత్తరకాల ముత్పన్నాత్మసమ్యగ్దర్శన స్స్యాత్స కర్మణి ప్రయోజన మపశ్య న్ససాధనం కర్మ పరిత్యజత్యేవ । స కుత శ్చి న్నిమిత్తా త్కర్మపరిత్యాగాసంభవేసతి కర్మణి త త్ఫలేచ సంగరహిత

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(1) ఆత్మజ్ఞానముకలుగుటకుపూర్వమునం దభినివేశముచే కర్మయందు ప్రవృత్తుఁడైనను ఎవఁడు కర్మాదులయం దకర్మమును చూచునో యట్టివాఁ డకర్మాదిదర్శనమువలన నభినివేశము లేమిఁ జేసి ప్రవృత్తి సంభవింపనందున నిష్కర్ముఁడై సంన్యాసియైనను జీవనమాత్రనిమిత్తమగు చేష్టకలవాఁడై కర్మమునందు ప్రవర్తింపఁడు జీవనమాత్రము నుద్దేశించి ప్రవృత్త్యాభాసము మాత్రము వానికి ప్రాప్తించును.

వివేకముండినను తత్త్వసాక్షాత్కారము లేమింజేసి కర్మలయందు ప్రవృత్తుఁడైనవాని కెట్లు కర్మత్యాగము సంభవించునని శంకింపఁజనదు. ఎవఁడు ప్రారబ్ధకర్మకలవాఁడై యుత్తరకాలమున జనించిన సమ్యగ్దర్శనము కలవాఁ డగునో అట్టివాఁడు కర్మమునందు ప్రయోజనమును కానక

— ♦ ౪ అధ్యాయము ౨౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ఆరంభింపబడిన ఫలములుకల ప్రాగ్జన్మకృతములగు సంచితకర్మలు జ్ఞానాగ్నిచే నశించుగాక, ఆగాములఁ జేయకుండుఁగాక, జ్ఞానోత్పత్తికాలమునం దాచరింపబడినకర్మ లాగామి సంచితములయం దంతర్భావముకానందున నట్టికర్మలవలన జ్ఞానికికూడ నవశ్యము ఫలము సంభవించు ననుశంకను "త్యక్త్వా" అనుశ్లోకముచే తొలగించుచున్నాడు.

శాంకరభాష్యమ్:—

తయా స్వప్రయోజనాభావా ల్లోకసంగ్రహార్థం పూర్వవ త్కర్మణి ప్రవృత్తోఽపి నైవ కించి త్కరోతి జ్ఞానాగ్నిదగ్ధకర్మత్వా త్తదీయం కర్మాఽకర్మైవ సమ్పద్యత ఇత్యేత మర్థం దర్శ యిష్యన్నాహ — త్యక్త్వేతి ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సాధనములతో కూడ కర్మమును పరిత్యజించును. ఎంతమాత్రము కర్మముల నాచరింపడు. అట్టి సమ్యగ్దర్శికి యేదోయొక కారణముచే కర్మపరిత్యాగము సంభవింపకున్నను అతడు కర్మమునందు, తత్ఫలమునందును సంగరహితుఁడగుటచే స్వప్రయోజనము లేనందున లోకసంగ్రహార్థము కర్మమునందు ప్రవృత్తుడైనను యేకర్మమును చేయనివాడే యగుచున్నాడు. అట్టివాడు జ్ఞానాగ్నిదగ్ధకర్మము కలవాడగుటవలన వానిసంబంధమగు కర్మ మకర్మమే యగుచున్నదను యీ విషయమును చూపదలచి శ్రీకృష్ణపరమాత్మ 'త్యక్త్వా కర్మఫలాసంగం' అని చెప్పుచుండెను.

అకర్త, అభోక్తయగు నాత్మయొక్క దర్శనము నఖిలము బాధితమగుటవలన కర్మలయందు కర్తృత్వాభిమానమును, కర్మఫలములయందు భోగాభిలాషను విడచి పరమానందస్వరూపలాభముచే సర్వత్ర కోరికలేనివాడై, అద్వైతదర్శనముచే దేహాద్యాశ్రయము లేనివాడైన * (దేహేంద్రియాద్యభిమానశూన్యుఁడై) జీవన్ముక్తుడు సమాధివ్యుత్థాన కాలమునందు ప్రారబ్ధకర్మవశమువలన వైదికకర్మయందుకాని, లౌకికకర్మయందుకాని లోకదృష్టిచే సాంగోపాంగానుష్ఠానముకొరకు ప్రవృత్తుఁడైనను నిష్క్రియాత్మదర్శనముచే నిఖిలము బాధితమగుటవలన తన దృష్టిచే దేనిని చేయనివాడే యగుచున్నాడు.

శంకరానందీయము:— సర్వమును బ్రహ్మముగ దెలిసికొనిన విద్వాంసునకు స్వార్థముగాని, పరార్థముగాని ప్రవృత్తి సంభవింపదు. ఒకానొకప్పుడు వాసనావశమున యాహారాదులయందు ప్రవృత్తుడైనను యట్టివాడు స్వభావముగ నకర్తయే యగును. అని యీ శ్లోకమున జెప్పుచున్నాడు. బ్రహ్మవేత్త 'నిత్యతృప్తః' నిత్యము, బ్రహ్మనందైకరసము, స్వస్వరూపముచే సాక్షాత్కృతము నగు బ్రహ్మముచేతనే తృప్తినొందినవాడగును. (స్వస్వరూపసుఖసంపన్నుఁడగును) కనుకనే "నిరాశ్రయః." కామముచే బుముక్షువు సాధనసహితమగు కర్మము నాశ్రయించునుగాన కామము ఆశ్రయమనఁబడును. బ్రహ్మవేత్త నిరాశ్రయుడగును. (నిష్కాముడగును) కర్మలయందును ప్రవర్తింపడు, ప్రవృత్తి కామమూలకముగాన కామశూన్యుడగు బ్రహ్మవేత్తకు కర్మప్రవృత్తియు సంభవింపదని యర్థము. అట్టిబ్రహ్మవేత్త యొకానొకప్పుడు వాసనావశమున భిక్షాటనాదులయందు ప్రవర్తించినను అనగా "కర్మఫలాసంగం త్యక్త్వా" (శుభాశుభరూపకర్మలు దేహమునందు ఫలించునుగాన దేహము కర్మఫలమనఁబడును. లేక దేహము కర్మవలనపుట్టినదిగాన కర్మఫలమనఁబడును) అట్టిదేహమునందు "నేనుకర్తను, భోక్తను, వక్తను, శ్రోతను, ద్రష్టను" అనెడి దేహాత్మాభిమానము విడచి స్వోచితకర్మమునందు ప్రవర్తించినను అట్టిబ్రహ్మవేత్త ఇతరదృష్టిచే చేయుచున్నవాడైనను స్వీయ

* అనగా నిత్యతృప్తుడుకనుకనే ఫలకామునలేనివాడు, దేహేంద్రియాద్యభిమానము లేనివాడు కనుకనే కర్తృత్వాభిమానములేనివాడని క్రమముగ నిత్యతృప్తుడు, నిరాశ్రయుడు అనురెంటిని ఫలకామన కర్తృత్వాభిమానములు లేకుండుటయందు హేతువులుగ సమన్వయించుకొనవలెను.

శాంకరభాష్యమ్:—

(2) త్యక్త్వా కర్మస్వభిమానం ఫలాసంగం చ యథోక్తేన జ్ఞానేన నిత్యతృప్తో నిరాకాంక్షో విషయేష్విత్యర్థః। నిరాశ్రయ ఆశ్రయరహితః। ఆశ్రయో నామ యదాశ్రిత్య పురుషార్థం సిసాధయిషతి। దృష్టాదృష్టేష్టఫలసాధనాశ్రయరహిత ఇత్యర్థః। విదుషా క్రియమాణం కర్మ పరమార్థతోఽకర్మైవ తస్య నిష్క్రియాత్మదర్శనసంపన్నత్వాత్ ।. తేనైవంభూతేన ప్రయోజనాభావాత్ససాధనం కర్మ పరిత్యక్తవ్యమేవేతి ప్రాప్తే తతో నిర్గమాసంభవాల్లోకసంగ్రహచికీర్షయా, శిష్టవిగర్హణాపరిజిహీర్షయా వా పూర్వవత్కర్మణ్యభిప్రవృత్తోఽపి నిష్క్రియాత్మదర్శనసంపన్నత్వాన్నైవ కించిత్కరోతి సః। ॥20॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(2) కర్మములయందు కోఱికను, తత్ఫలములయం దాసక్తిని వదలి కర్మాదులయందకర్మాదిదర్శనరూపమగు నాత్మవిజ్ఞానముచే నిత్యతృప్తుఁడై (అనగా స్రక్చందనవనితాది భోగములయందు కోరికలేనివాఁడై) ఆశ్రయరహితుఁడై (అనగా దేని నాశ్రయించి పురుషార్థమును సాధింపనిచ్ఛగలవాడగునో యట్టిదృష్టాదృష్టేష్టఫలములకుసాధనమగు కర్మయనెడియాశ్రయములేనివాఁడై యెవడుండునో- విద్వాంసునిచే చేయబడుకర్మము విద్వాంసుఁడు నిష్క్రియాత్మదర్శియగుటవలన పరమార్థముచే నకర్మమే యగును. ఇట్టివిద్వాంసుడు ప్రయోజనములేనందున సాధనముతోఁగూడినకర్మము పరిత్యజింపవలసినదేయని ప్రాప్తించినను అట్టి కర్మములవలన నిర్గమముసంభవింపనందున లోకసంగ్రహచికీర్షచేగాని శిష్టులుచేయు నిందనుపరిహరించుయిచ్ఛచేగాని అజ్ఞానావస్థయందువలె కర్మమునందు ప్రవృత్తిగలయట్టివాఁడు దేనిని చేయనివాఁడే యగుచున్నాడు. ॥20॥

దృష్టిచే నేమియు చేయనివాడే యగును. (కర్మయం దకర్మత్వమునుచూచువాడగుటచే నట్టిబ్రహ్మవేత్త యుపాధికృతమగు కర్మచే లేపమును బొందడని యర్థము.)

నీలకంఠీయము:— "ప్రాయశ్చిత్తముచే పాపకర్మ నశించునట్లు జ్ఞానాగ్నిచే పూర్వకర్మ నశించినను వర్తమానకాలమున చేయుచుండెడి కర్మ ఫలము నుత్పన్నము (జ్ఞానికి) నిచ్చును" అనుశాంకను "త్యక్త్వా" అను శ్లోకముచే తొలగించుచుండెను.

ఆత్మలాభముచే జ్ఞాని నిత్యతృప్తుడగుటవలన ఫలమునం దాసక్తిని వదలి, అహంకారము నాశ్రయముగ జేసుకొనియే ప్రతిమానవుడు కర్మను చేయును. ఈ జ్ఞానియన్ననో "నిరాశ్రయః" అహంకారరహితుడై, మదాజ్ఞారూపమగుటచే కర్మయం దంతట ప్రవృత్తుడైనను దేనిని చేయనివాడే యగును. కాన జ్ఞానిచే నాచరింపబడు కర్మ ఫలముకొఱకు సమర్థమైనది కాదు.

గీ॥ నిరాశీ ర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్ ॥ ॥౨౧॥

పదవిభాగము:— నిరాశీః– యతచిత్తాత్మా– త్యక్తసర్వపరిగ్రహః– శారీరం– కేవలం– కర్మ– కుర్వన్– న– ఆప్నోతి– కిల్బిషమ్ । ॥౨౧॥

ప్రతిపదార్థము:— నిరాశీః = తృష్ణావిశేషములగు ప్రార్థనాభేదములు (విశేషములు) లేనివాడై; యతచిత్తాత్మా, యత = నియమింపబడి ; చిత్త = అంతఃకరణము; ఆత్మా = బాహ్యేంద్రియములు శరీరముకలవాడై; త్యక్త సర్వపరిగ్రహః, త్యక్త = విడిచిపెట్టబడిన; సర్వపరిగ్రహః = నిఖిలప్రతిగ్రహములు కలవాడై; కేవలం = ఒక్క; శారీరం = శరీరస్థితిమాత్రప్రయోజకమగు; కర్మ = కర్మమును; కుర్వన్ = చేయునట్టివాడు; కిల్బిషమ్ = పాపమును; నాప్నోతి = పొందడు. ॥౨౧॥

శాంకరభాష్యమ్:—

(1) యః పునః పూర్వోక్తవిపరీతః ప్రాగేవ కర్మారమ్భా ద్బ్రహ్మణి సర్వాన్తరే ప్రత్యగాత్మని నిష్క్రియే సంజాతాత్మదర్శన స్స దృష్టాదృష్టేష్టవిషయాశీర్వివర్జితతయా దృష్టాదృష్టార్థే కర్మణి ప్రయోజన మపశ్య న్ససాధనం కర్మ సంన్యస్య శరీరయాత్రామాత్రచేష్టో యతి ర్జ్ఞాననిష్ఠో ముచ్యత ఇత్యేత మర్థం దర్శయితు మాహ–నిరితి । నిరాశీర్నిర్గతా ఆశిషో యస్మాత్స నిరాశీః, యతచిత్తాత్మా చిత్త మన్తఃకరణ మాత్మా బాహ్యః కార్యకరణసంఘాత స్తావుభావపి యతౌ సంయతౌ యేన స యతచిత్తాత్మా, త్యక్త స్సర్వః పరిగ్రహో యేన స త్యక్తసర్వపరిగ్రహః, శారీరం శరీరస్థితిమాత్రప్రయోజనం కేవలం తత్రాపి ప్యభిమానవర్జితం కర్మ కుర్వ న్నాప్నోతి న ప్రాప్నోతి కిల్బిష మనిష్టరూపం పాపం ధర్మం చ । ధర్మోఽపి ముముక్షోః కిల్బిష మేవ బంధాపాదకత్వాత్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(1) విక్షేపకమగు కర్మముండినను కూటస్థాత్మానుసంధానముసిద్ధించినచో నది కైవల్యహేతువగును. విక్షేపములేనిచో కూటస్థాత్మానుసంధానము తప్పక మోక్షహేతువగును కానఁ నెవడు పూర్వోక్తమగు లోకసంగ్రహాదులయందు నిరపేక్షుడై (శిష్టవిగర్హణాదులను లెక్కసేయక కర్మారంభమునకు పూర్వమునందే సర్వాంతర్యామియు, ప్రత్యగాత్మయు, నిష్క్రియము నగు బ్రహ్మమునందు జనించిన యాత్మదర్శనము కలవాడో, (అనగా నిష్క్రియము, సర్వాంతర్యామియు అగు కూటస్థబ్రహ్మస్వరూపుడను నేను అను బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానముకల

— ♦ ౪వ అధ్యాయము — ౨౧వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦

మధుసూదనసరస్వతీయము–: "అత్యంతవిక్షేపహేతువైనను జ్యోతిష్టోమాదికమే సమ్యగ్జ్ఞానవశమున బంధజనకము కాదన్నచో నిక శరీరస్థితిమాత్రహేతువు అవిక్షేపకరము నగు భిక్షాటనాదికము విజ్ఞానికి బంధహేతువెట్లగును?" అని కైముతికన్యాయముచే నిట్టి కర్మము బంధకము కానేరదని చెప్పుచున్నాడు– నిరాశీః–

శాంకరభాష్యమ్:—

(2) కించ శారీరం కేవలం కర్మేత్యత్ర కిం శరీరనిర్వర్త్యం శారీరం కర్మాభిప్రేతమాహో స్విచ్ఛరీరస్థితిమాత్రప్రయోజనం శారీరం కర్మేతి। కించాతో? యది శరీరనిర్వర్త్యం శారీరం కర్మ, యదివా శరీరస్థితిమాత్రప్రయోజనం శారీర మితి; ఉచ్యతే-యదా శరీరనిర్వర్త్యం కర్మ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

వాడో) అట్టి దృష్టవిషయములగు స్రక్చందనవనితాదులయందు, అదృష్టవిషయములగు స్వర్గాదులయందు తృష్ణలేనివా డగుటచే దృష్టాదృష్టములు ప్రయోజనములుగా గల కర్మల యందు ప్రయోజనములేదని తెలిసికొని సాధనసహితమగు కర్మను సంన్యసించి శరీరయాత్రా మాత్రచేష్ట కలవాడై యుండు జ్ఞాననిష్ఠుడగునట్టి యతి మోక్షమును పొందున నెడి విషయమును చూపుటకు శ్రీకృష్ణపరమాత్మ 'నిరాశీః' అని చెప్ప మొదలిడెను.

ఎవఁడు చిత్తమును, (అంతఃకరణమును బాహ్యమగు కార్యకరణసంఘాతమును (శరీరేంద్రియాదులను) నియమించుకొని (అనగా నంతఃకరణమును సంకల్పరహిత మొనరించిన నది విషయకామనారహిత మగును. అట్లు విషయకామనారహిత మంతఃకరణమగుచో బాహ్యము లగు శరీరేంద్రియములు విషయములయందు ప్రవర్తింపవు. అట్లుశరీరేంద్రియాదులను చిత్త మును నియమించుకొని) కనుకనే యైహికములగు స్రక్చందనవనితాదులయందుకాని, శబ్దస్పర్శ రూపరసగంధములయందుగాని, ఆముష్మికములగు స్వర్గాదులయందుగాని తృష్ణ జనింపదు. అట్టి తృష్ణారహితుఁడై, సర్వప్రతిగ్రహములను వీడి శరీరస్థితిమాత్రమునకు ప్రయోజనమగు నట్టియు, అభిమానవర్జితము నగు కర్మముచేయునో అట్టివా డనిష్టరూపమగు నధర్మరూపపాప మును, ధర్మమును పొందడు. అధర్మ మనిష్టరూప మగును. కాని ధర్మ మనిష్టరూప మెట్లగు నని శంకింపఁజనదు. ధర్మముకూడ బంధహేతు వగుటవలన ముముక్షువున కనిష్టరూపమే యగును అనగా నిట్టి యతి శరీరయాత్రకు దగు కర్మము నభిమానవర్జితముగ నాచరించినను బంధమునకు కారణమగు పుణ్యపాపములను పొందక ప్రారబ్ధకర్మక్షయానంతరము ముక్తు డగు నని యాశయము.

(2) ఈ శ్లోకమునందు 'శారీరం' అనుపదముకలదు. దానికి శరీరనిర్వర్త్యంకర్మ శారీరం' (శరీరముచే జేయబడు కర్మమాత్ర) మెల్ల "శారీరం" అని యిచట చెప్పనొప్పునా? శరీరస్థితికి

పరిగ్రహః" తృష్ణారహితుడు, నియమితాంతఃకరణ బాహ్యేంద్రియ సహిత దేహము కలవాడును, కనుకనే త్యక్తములగు భోగోపకరణములు కలవాడును అగు జ్ఞాని ప్రారబ్ధకర్మవశమున 'శారీరం-కిల్బిషం' శరీరస్థితిమాత్రోపయోగియగు కౌపీనాచ్ఛాదనాదిగ్రహణ, భిక్షాటనాదిరూపమగు (యతిగూర్చి శాస్త్రముచే నభ్యనుజ్ఞాతమగు కాయిక, వాచిక, మానసికాన్వితమును, అందునను కేవలము కర్తృత్వాభిమానశూన్యమునగు) కర్మమును పరాధ్యారోపితకర్తృత్వముచే చేయుచున్నను, అట్టిజ్ఞాని

శాంకరం భాష్యమ్:—

శారీర మభిప్రేతం స్యాత్తదా దృష్టాదృష్టప్రయోజనం కర్మ ప్రతిషిద్ధ మపి శరీరేణ కుర్వ న్నాప్నోతి కిల్బిష మితి బ్రువతో విరుద్ధాభిధానం ప్రసజ్యేత। శాస్త్రీయం చ కర్మ దృష్టాదృష్ట ప్రయోజనం శరీరేణ కుర్వ న్నాప్నోతి కిల్బిష మిత్యపి బ్రువతోఽప్రాప్తప్రతిషేధప్రసంగః।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ప్రయోజకమగు కర్మమాత్రమే 'శారీరం' అని యీ స్థలమునందు చెప్పనొప్పునా? శరీర ముచే నాచరింపదగిన కర్మము 'శారీరం' అిననేమి? శరీరస్థితికి హేతువగు కర్మము శారీరం అిననేమి ? ఎట్లనిననేమి యనినచో— ఈ శ్లోకమునందుగల "శారీరం" అను పదమునకు "శరీరముచే జేయదగిన కర్మము" అని యర్థము జెప్పినచో నట్టికర్మము శాస్త్రనిషిద్ధమా? శాస్త్రసిద్ధమా? శాస్త్రనిషిద్ధ మన్నచో దృష్టాదృష్టప్రయోజనకము శాస్త్రనిషిద్ధమునగు శరీర నిర్వర్త్యకర్మము నాచరించువాడు. "నాప్నోతి కిల్బిషం" కిల్బిషమును (పాపమును) పొందడని చెప్పువాడు విరుద్ధమును చెప్పినవాడే యగుచున్నాడు. దృష్టాదృష్టప్రయోజనమగు శాస్త్రీయ కర్మమును శరీరముచే జేయువాడు పాపమును పొందడని 'శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషం' అను వాక్యము కర్థమనెదవా? ఇట్లు చెప్పువాని కప్రాప్తప్రతిషేధ మను దోషము ప్రాప్తించెడిని. అది యెట్లనిన: ఒకానొకడు యజమానికడకేగి అయ్యా! నేనిభోజన మీయిం టివద్ద భోజనముచేసెద నని చెప్ప యదివిని యజమాని మాయింటివద్ద నీకు భోజనము పెట్టుట వీలుపడదని జెప్పుట ప్రసక్తమగు భోజనమునకు నిషేధము– ఇది ప్రసక్తప్రతిషేధ మనబడును. కాని యాపురుషుడే యజమాని కడకేగక భోజనము నీయింట చేసెదనని చెప్పక తాను మార్గము ననుసరించిపోవుచుండ యజమాని యాపురుషుని పిలిచి నీకీభోజన నేను భోజనము

అకర్త్రాత్మదర్శియగుటచే ధర్మాధర్మఫలభూతము, అనిష్టమగు సంసారమును పొందనేరడు పాపమువలె బుణ్యముగూడ యనిష్టసంసారఫలకమే గాన కిల్బిషమే యిగును. ఇటకొందరు 'శారీరం' శరీరముచే నిర్వర్త్యమగు కర్మ యని వ్యాఖ్యానించిరి. కాని వారిమతమున "కర్మ కుర్వన్" అనుదానివలననే యీ యర్థము ప్రాప్తించుచుండ "శారీరం" అనుపదము వ్యర్థమగును. ఇంకను ఈ విషయము పచర్య భాష్యమునందు విస్తరముగనున్నది

శంకరానందీయము:— ఏయతీశ్వరుడు వివేకవైరాగ్యశమదమాదిసాధనసంపత్తిచే సర్వకర్మలను విడచి (సంన్యసించి) శ్రవణమననములచే నాత్మతత్త్వమును దెలిసికొని, నిధిధ్యాసనాపరుడై యుండునో అట్టి యతీశ్వరుడు శరీరయాత్రామాత్రాత్మకమగు కర్మను చేసియు బ్రహ్మనిష్ఠచే నిర్మూలింపబడిన బంధము కలవాడై (బంధమును నిర్మూలించుకొనినవాడై) ముక్తుడగునని "నిరాశీః" అను శ్లోకముచే జెప్పుచుండెను. నిఖిలవైషయిక కామనలను బరిత్యజించి కనుకనే కౌపీనకంథాతిరిక్త సర్వపరిగ్రహములను పరిత్యజించి, యోగనిష్ఠాపరుడైన యతి స్వయముగ చిత్తమును, దేహమును, నిరోధించి లేక "యతం సంస్థాపితం చిత్త మాత్మన్యేవ న క్వచి దనాత్మని యేన సః" అంతఃకరణను యనాత్మలయందుంచక కేవల మాత్మయందే యుంచినవాడై ప్రాణసంరక్షణమే ప్రయోజనముగా కల– అందునను "కేవలం" నేను యతిని, జ్ఞానిని, నేనుభిక్షుకువచ్చియుంటిని అనెడి కర్తృత్వాభిమానమును విడచి భిక్షాటనాదికర్మను చేయునో అట్టి యతి కిల్బిష (పాప) మును పొందనేరడు.

శాంకరభాష్యమ్:—

శారీరం కర్మ కుర్వ న్నితి విశేషణా త్కేవలశబ్దప్రయోగా చ్చ వాఙ్మనోనిర్వర్త్యం కర్మ విధిప్రతిషేధవిషయం ధర్మాధర్మశబ్దవాచ్యం కుర్వ న్నాప్నోతి కిల్బిష మిత్యుక్తం స్యాత్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పెట్టను. అని చెప్పుట యప్రసక్తమగు భోజనమునునిషేధించుటచే యిది యప్రసక్తప్రతిషేధ యను దోషము. అట్లే శాస్త్రీయమగు కర్మముల నాచరించువానికి పాపము ప్రాప్తించుచో నీగీతావాక్యముచే నట్టివానికి పాపము ప్రాప్తించదని నిషేధింపవచ్చును. కాని శాస్త్రసిద్ధమగు కర్మముల నాచరించువానికి పాపమే ప్రాప్తించనపుడు 'నాప్నోతి కిల్బిషం' పాపమును పొందడని నిషేధించుట యప్రాప్తప్రతిషేధ యను దోషము ప్రాప్తించును.

'శారీరం కేవలం కర్మ కుర్వన్' అని కర్మకు శారీరం అను విశేషణమువలనను, కేవలశబ్దప్రయోగస్వారస్యమువలనను వాఙ్మనస్సులచే నాచరింపబడుకర్మ ప్రతిషేధవిషయము, అనగా వాఙ్మనస్సులచే ధర్మమునుకాని అధర్మమునుగాని చేయరాదు. అట్లు వాఙ్మనస్సులచే ధర్మమునుకాని అధర్మముకాని చేసినయెడల పాపమును పొందును. అనిచెప్పినట్లగును అందునను వాఙ్మనస్సులచే శాస్త్రవిహితమగు కర్మము నాచరించినచో పాపమును పొందునని చెప్పుట విరు

పూర్వపక్షము :— "వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి" (సంన్యసించి భిక్షాటనము నాచరించెదరు.) అను శ్రుతిచే ప్రాణసంరక్షణకు హేతువగు భిక్షాటనము యతీశ్వరునకు విహిత మగుటవలన విహితమగు భిక్షాటనము నాచరించిన పాపమే సంభవము కాదుకదా. సంభవింపనిపాప మప్రాప్తమైనపుడు "పాపమును పొందడు" అని నిషేధించుటవలన యప్రాప్త ప్రతిషేధ మనెడి దోషము గీతావాక్యమునందు సంభవించునని శంకింపరాదు

సిద్ధాంతము:— "యతచిత్తాత్మా" అని చెప్పుటచే వాగింద్రియముకూడ నిరుద్ధమైనదగుటవలన నట్టి యతి "అభిశస్తపతితవర్జ" అను శ్రుతిచే నిషేధింపబడిన అభిశస్తపతితులవలన గూడ భిక్షను పొరబాటుచే గ్రహించిన కిల్బిషమును పొందును. అట్టి జ్ఞానప్రతిబంధకమగు కిల్బిషము(పాపము)ను కర్మయం దకర్మత్వ దర్శనమనెడి జ్ఞానాగ్నిచే నశింపజేసికొని ముక్తిని పొందునను యాశయముచే 'కుర్వన్నాప్నోతి కిల్బిషమ్' అని చెప్పెను కావున యప్రాప్తప్రతిషేధమనెడి దోషము ప్రాప్తించదు,

లేక 'మధు మాంసంచ మద్యంచ తాంబూలం తైల మౌషధమ్। త్యాజ్యాన్యష్టౌ యతే ర్దారాంస్తథా కన్యాంచ కాంచనమ్' యతి మధువును, మాంసమును, మద్యమును తాంబూలమును, నూనెను, ఔషధమును, కన్యను, బంగారమును మూలముగ విడవవలెనుటచే స్వప్నమునందైన తలవరాదని యర్థము. అని స్మృతిచే నిషిద్ధమగు నవి కూడ శరీరస్థితికి హేతువగును. ఏవి లేకపోయినచో శరీరముపోవునో (నశించునో) శ్రవణాదికము సిద్ధి వదో అది శారీరకర్మ యనిపించుకొనును. పాముకాటు, నేత్రరోగము, ఉదరశూల, మొదలగు మహారోగవములు వ్యాపించినప్పుడు "ఔషధవ దశన మాచరేత్" (ఔషధమువలెనే భోజనమును చేయవలె) నను శ్రుతివలన నప్రయత్నముగ ప్రాప్తించిన శరీరస్థితిమాత్రమునకు కారణమగుకర్మము యతీశ్వరుడాచరించినను శ్రవణమనననిదిధ్యాసనతత్పరుడైనచో పాపమును పొందడు. కావున నప్రాప్తప్రతిషేధమనెడి దోషము సంప్రాప్తించదు.

తే. "నిరాశీః" నిత్యానిత్యవివేక వైరాగ్య తీవ్రమోక్షేచ్ఛలచే తుచ్ఛవిషయములుగల ఐహికాముష్మిక సుఖాశలు విడిచినట్టియు, అట్టివాడు గనుకనే "త్యక్త సర్వపరిగ్రహః ధర్మప్రజాసంపత్త్యర్థం పరిగృహ్యత ఇతి పరిగ్రహః దారాదిః త్యక్తః సర్వపరిగ్రహః యేన సః" ధర్మప్రజాసంపత్త్యర్థము పరిగ్ర

శాంకరభాష్యమ్:—

తథాపి వాఙ్మనసాభ్యాం విహితానుష్ఠానపక్షే కిల్బిషప్రాప్తివచనం విరుద్ధ మాపద్యేత । ప్రతిషిద్ధసేవాపక్షేపి భూతార్థానువాదమాత్ర మనర్థకం స్యాత్ ।

యదా తు శరీరస్థితిమాత్రప్రయోజనం శారీరం కర్మాభిప్రేతం భవేత్తదా దృష్టాదృష్టప్రయోజనం కర్మ విధిప్రతిషేధగమ్యం శరీరవాఙ్మనోనిర్వర్త్య మన్య దకుర్వాం స్తైరేవ శరీరాదిభిశ్శరీరస్థితిమాత్రప్రయోజనం కేవలశబ్దప్రయోగాదహం కరోమీత్యభిమానవర్జితః శ్శరీరాదిచేష్టామాత్రం లోకదృష్ట్యా కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్। ఏవం భూతస్య పాపశబ్దవాచ్యకిల్బిషప్రాప్త్యసంభవా త్కిల్బిషం సంసారం నాప్నోతి జ్ఞానాగ్నిదగ్ధసర్వకర్మత్వా దప్రతిబంధేన ముచ్యత ఏవేతి పూర్వోక్తసమ్యగ్దర్శనఫలానువాద ఏవైషః । ఏవం శారీరం కేవలం కర్మే త్యస్యార్థస్య పరిగ్రహే నిరవద్యం భవతి ॥ ॥౨౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ద్ధమే యగును శాస్త్రనిషిద్ధకర్మము నాచరించినచో పాపమునుపొందునని చెప్పుట భూతార్థానువాదమే యగును అనగా నిషిద్ధకర్మము నాచరించువానికి పాపము సిద్ధమైయుండ అట్లు వాడు పాపమును పొందునని చెప్పుట వ్యర్థమని యాశయము

శరీరస్థితిమాత్రము ప్రయోజనముగాగల కర్మమే "శారీరం" అనుపదమున కర్థమని యభిప్రాయమన్నచో విధిప్రతిషేధగమ్యము, దృష్టాదృష్టప్రయోజనకము శరీరవాఙ్మనోనిర్వర్త్యమునగు కర్మమునాచరింపక యాశరీరవాఙ్మనస్సులచేతనే శరీరస్థితిమాత్రము ప్రయోజనముగాకల "కేవలం" అను శబ్దప్రయోగమువలన నేను చేయుచుంటినను యభిమానరహితుఁడై లోకదృష్టిచే చేయుచున్నను పాపమునుపొందడు. ఇట్టివానికి పాపశబ్దవాచ్య కిల్బిషప్రాప్తియే సంభవింపనందున యట్టియతి సంసారమును పొందడు. జ్ఞానాగ్నిచే దగ్ధమైన సర్వకర్మలుకలవాఁడగుటవలన మోక్షమునే పొందునని పూర్వమునందు చెప్పబడిన సమ్యగ్దర్శనఫలమే. యనువదింపబడెను "శారీరం కేవలం కర్మ" అనుదాని కీయర్థమునేగ్రహించినచో నిరవద్యమగును

హింపబడు భార్యాదులను మోక్షేచ్ఛచే విడచునట్టి, అనగా సంన్యసింపబడిన సర్వ [illegible] ... యతీశ్వరుఁడు స్వయముగ బాహ్యాప్రవృత్తివలన మరలించిన యంతఃకరణము, శరీరము కలవాఁడై "శారీరమ్" శరీరమే యుపాధిగాగల యాత్మను పొందించు శ్రవణాదికర్మను అనగా బాహ్యమగు జపాదికమును విడచి యాంతరమగు కేవలశ్రవణాది కర్మను జేయువాడే "కిల్బిషం న ప్రాప్నోతి" దుఃఖప్రదమగు సంసారబంధమును పొందడు. "కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్" అని చెప్పుటవలన జపాది కర్మయు శ్రవణముకాదుకాన శ్రవణాదులను విడచి తద్వ్యతిరిక్తమగు జపాదులను జేయు యతీశ్వరుడు సంసారబంధమును పొందునని సూచింపబడెను. ఈ చెప్పుటవలన యతీశ్వరుడు సర్వదా శ్రవణాదికమునే యాచరించవలెను. యితరమగు స్తోత్రపాఠము, మంత్రజపాదుల నాచరింపవలదని యీశ్లోకముచే సిద్ధమైన యర్థము యీవిషయమునే "యమా నభీక్ష్ణం సేవేత నియమా న్మత్పరస్త్యజేత్ । జిజ్ఞాసాయాం సంప్రవృత్తో నాద్రియే త్కర్మచోదనామ్" "సంన్యస్య శ్రవణం కుర్యా న్నాన్య త్కుర్యా ద్యతిః క్వచిత్" (యతీశ్వరుఁడు యమముల నత్యంతము సేవించవలెను. పరమాత్మపరుఁడై నియమమును బరిత్యజించవలెను. బ్రహ్మజిజ్ఞాసయందు ప్రవృత్తుఁడై కర్మలను విధించు విధివాక్యములను యెన్నడాదరింపవలదని స్మృతియు బోధించుచున్నది.

శ్లో॥ యదృచ్ఛాలాభసన్తుష్టో ద్వన్ద్వాతీతో విమత్సరః ।
సమస్సిద్ధావసిద్ధౌ చ కృత్వాఽపి న నిబధ్యతే ॥ ॥ 22 ॥

పదవిభాగము:— యదృచ్ఛాలాభసంతుష్టః- ద్వంద్వాతీతః- విమత్సరః- సమః- సిద్ధౌ- అసిద్ధౌ- చ- కృత్వా- అపి- న- నిబధ్యతే ।

ప్రతిపదార్థము:— యదృచ్ఛాలాభసంతుష్టః- యదృచ్ఛాలాభ = యాచింపకుండగ పొందబడిన లాభముచేత; సంతుష్టః = పుట్టిన యలంప్రత్యయముకలవాడై; (చాలుననుజ్ఞానముకలవాడై) ద్వన్ద్వాతీతః = శీతోష్ణాదిద్వంద్వములచే కొట్టబడినవాడైనను ఖేదమును పొందనిచిత్తముకలవాడై, విమత్సరః = వైరములేని బుద్ధికలవాడై; యదృచ్ఛాలాభస్య = (ఈపదము అధ్యాహార్యము) యదృచ్ఛాలాభము యొక్క; సిద్ధౌ = సిద్ధియందును; అసిద్ధౌ = అసిద్ధియందును; సమః = హర్షవిషాదరహితుడై; కర్మ = (ఈపదము అధ్యాహార్యము) శరీరస్థితిప్రయోజకకర్మమును; కృత్వా ఽపి = చేయువాడైనను; న నిబధ్యతే = బంధింపబడడు.

శాంకరభాష్యమ్:—

త్యక్తసర్వపరిగ్రహస్య యతే రన్నాదే శ్శరీరస్థితిహేతోః పరిగ్రహ స్యాభావాద్యాచ నాదినా శరీరస్థితౌ కర్తవ్యతాయాం ప్రాప్తాయాం "అయాచిత మసంక్లుప్త ముపపన్నం యదృ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పరిగ్రహములనెల్ల విడిచిన యతికి శరీరస్థితికి హేతువగు నన్నాదుల ప్రతిగ్రహము సంభ

శ్రీధరీయము:— "శారీరమ్" యోగారూఢుడు శరీరనిర్వాహ (స్థితి) మాత్రప్రయోజకమగు పాతఃకాలిక స్నానభోజనాది కర్మను చేయువాడైనను "కిల్బిషమ్" శాస్త్రవిహితకర్మల నాచరించినందున ప్రాప్తించెడి పాపమును పొందడు.

శాంకరీయము:— జ్ఞానికి కర్మాచరణము గౌణము. (ముఖ్యముకాదు) కర్మ నాచరించకపోవుటయే ముఖ్యమని యాజ్ఞవల్క్యాదిగృహస్థునకు కర్మ నాచరించకపోవుట ప్రత్యవాయజనక మని వ్యతిరేక ముఖమున 'నిరాశీః' అను శ్లోకముచే చెప్పుచుండెను.

ఎవడు త్యక్తసర్వపరిగ్రహుడో (సంన్యాసియో) అట్టివాడు యోగైశ్వర్యమును కోరనివాడై నిగృహీతమగు బుద్ధియు, దేహేంద్రియాది సంఘాతముకలవాడై అనగా సమాధికాలమునందు దరిద్రించిన బాహ్యేంద్రియ వృత్తులు కలవాడై యుండునో అట్టివాడు సమాధినుండి లేచిన కాలమున శరీరస్థితిమాత్ర ప్రయోజకమగు భిక్షాటనాదికమును, అందుకూడ కర్తృత్వాభిమానశూన్యముగను, పరులచే నారోపింపబడిన కర్తృత్వపురస్సరముగ నాచరించినను "యావజ్జీవ మగ్నిహోత్రం జుహుయాత్" అను శ్రుతివిహితమగు కర్మలను విధివలన పరిత్యజించుటచే నట్టి కర్మల నాచరించకపోవుటవలన ప్రాప్తించెడి ప్రత్యవాయమును పొందడు. ఎవడు సర్వపరిగ్రహముకలవాడో అట్టివాడు యోగైశ్వర్యమును కోరనివాడైనను, నిగృహీతమగు బుద్ధి దేహేంద్రియాదులు కలవాడైనను కేవలము శరీరస్థితిమాత్రప్రయోజకమగు కర్మను చేయునో యావజ్జీవశ్రుతిచోదితమగు కర్మల నాచరింపనందున కిల్బిషమును (పాపమును) తప్పక పొందును. ॥ 21 ॥

—♦ 4 అధ్యాయము 21వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— పూర్వశ్లోకమునందు త్యక్తసర్వపరిగ్రహములుకల యతీశ్వరుడు శరీరస్థితిమాత్రప్రయోజకమగు కర్మ నాచరింపవచ్చునని యభ్యనుజ్ఞ యొసగబడెను. అందున అన్నము...

శాంకరభాష్యమ్:—

చ్ఛయా) (భా 2'-8-12) ఇత్యాదినా వచనే నానుజ్ఞాతం యతే శ్శరీరస్థితిహేతో రన్నాదేః ప్రాప్తిద్వార మావిష్కుర్వన్నాహ—యదృచ్ఛేతి । యదృచ్ఛాలాభసంతుష్టోఽప్రార్థితోపనతో లాభో యదృచ్ఛాలాభ స్తేన సంతుష్ట స్సంజాతాలంప్రత్యయో ద్వన్ద్వాతీతో ద్వంద్వై శ్శీతోష్ణాదిభి

శాంకరభాష్యతత్త్వబోధిని:—

వింపనందున యాచనాదులచే శరీరస్థితి కర్తవ్యమైయుండ * "అయాచిత మసంక్లుప్త ముపపన్నం యదృచ్ఛయా" యాచింపకుండగను, ఒకానొకస్థలమునందే యని సంక్లుప్తము కాకుండగ యాదృచ్ఛికముగ బ్రాప్తమగు దానినే భుజింపవలయునని వచనముచే ననుజ్ఞాతము, యతి యొక్క శరీరస్థితికి హేతువునగు నన్నముయొక్కయు, కౌపీనాదులయొక్కయు, ప్రాప్తిద్వారమును ప్రకటనచేయుచు "యదృచ్ఛాలాభసంతుష్టః" అని శ్రీకృష్ణపరమాత్మ చెప్పమొదలిడెను.

ఆచ్ఛాదనము మొదలగునవి లేనియెడల శరీరముండనేరనందున యాచ్ఞాదులచేతను, స్వప్రయత్నముచే తను అన్నాదికము సంపాదింపవలసియుండ 'యదృచ్ఛయా' అనుశ్లోకముచే నియమములను చెప్పుచుండెను.

"యదృచ్ఛయా" శాస్త్రానుమతముకాని ప్రయత్నముకంటె వేరగునది యదృచ్ఛ యనబడును. అట్టి యదృచ్ఛచే శాస్త్రానుమతమగు నన్నాదుల సంప్రాప్తిచే సంతుష్టుడైనట్టియు, ఈవిషయమునే "భైక్షం చరేత్" (భిక్షాటనను ఆచరింపవలయునని) భిక్షాటనను ప్రకృతముగ జేసికొని "అయాచిత మసంక్లుప్త ముపపన్నం యదృచ్ఛయా" (యాచింపకుండగను, నియమితము కాకుండగను యదృచ్ఛచే సంప్రాప్తమగు నన్నాదులను యతి గ్రహింపవలయును) అను శాస్త్రము బోధించుచు యతీశ్వరులకు యాచ్ఞాసంకల్పాదులు కూడవని బోధించుచున్నది. మనువున్ను "న చోత్పాతనిమిత్తాభ్యాం న నక్షత్రాంగవిద్యయా। నానుశాసనవాదాభ్యాం భిక్షాం లిప్సేత కర్హిచిత్" ఉత్పాతనిమిత్తములచేతను, జ్యోతిశ్శాస్త్రముచేతను, అనుశాసనవాదములచేతను యతీశ్వరుడు యెన్నడు భిక్షను కోరరాదని బోధించుచుండెను. "యతయో భిక్షార్థం గ్రామం విశన్తి" అనుశ్రుతి (యతీశ్వరులు భిక్షనిమిత్తము గ్రామమును ప్రవేశించుటకు తగు ప్రయత్నము నందభ్యనుజ్ఞ నిచ్చుటవలన నట్టిప్రయత్నము యతీశ్వరునకు శాస్త్రవిహితమే. ఇట్లే పరులవలన శాస్త్రసిద్ధమైనది పొందతగినవి యతి స్వీకరింపవచ్చును. అవి యేవనిన— "కౌపీనయుగలం వాసః కన్థాం శీతనివారిణీం, పాదుకే చాపి గృహ్ణీయా త్కుర్యా న్నాన్యస్య సంగ్రహమ్" (రెండుకౌపీనములు, ఒ వస్త్రము, చలిబాధను నివారించు ఒకకంథ (బొంతయు, పాదుకలు యతీశ్వరుడు స్వీకరింపవచ్చును. ఇతరమైనదానిని దేనిని స్వీకరింపవలదు. అని యతి స్వీకరించవలసినవాటిని స్మృతి బోధించుచున్నది.

* "అయాచితం" భిక్షాటనార్థము ప్రయత్నము చేయుటకు పూర్వమునందే యొకానొక యోగ్యునిచే సమర్పింపబడిన భైక్షము అయాచిత మనబడును. "అసంక్లుప్తం" అభిశప్తుని, పతితుని విడచి సంకల్పము లేకుండగనే నయిదు గృహములనుండి గాని, యేడు గృహములనుండి తీసుకొనిరాబడిన భైక్ష మసంక్లుప్త మనబడును. "ఉపపన్నమ్" భక్తజనులచే తన సమీపమును గూర్చి తీసుకురాబడిన యన్నము ఉపపన్న మనబడును. అదియు తన ప్రయత్నము లేకుండగనే యుండవలయును. మరియు, మాధుకరము, అసంక్లుప్తము, ప్రాక్ప్రణీతము, అయాచితము, తాత్కాలికోపపన్నము" అని భైక్షము ఐదువిధములు. ఈ ఐదువిధములయిన భైక్షము యతికి దగినదని గ్రహింపనగును.

శాంకరభాష్యము:—

హ్యమానో ప్యవిషణ్ణచిత్తో ద్వన్ద్వాతీత ఉచ్యతే। విమత్సరో విగతమత్సరో నిర్వైరబుద్ధి స్సమ స్తుల్యో యదృచ్ఛాలాభస్య సిద్ధా వసిద్ధౌ చ। య ఏవం భూతో యతి రన్నాదే శ్శరీరస్థితిహేతో ర్లాభాలాభయో స్సమో హర్షవిషాదవర్జితః కర్మాదా వకర్మాదిదర్శీ యథాభూతాత్మ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

తన ప్రార్థనలేనిదే ప్రాప్తమగు లాభము (భిక్ష)చే చాలునను జ్ఞానముకలవాడై శీతోష్ణాది ద్వంద్వములచే కొట్టబడుచుండినను ఖేదమునుపొందని చిత్తముకలవాడై, యెవరియందును వైరములేనివాడై, యదృచ్ఛాలాభముయొక్క సిద్ధియందు హర్షరహితుడై, అట్టి యదృచ్ఛాలాభముయొక్క యసిద్ధియందు విషాదరహితుడై యేయతియుండునో, కర్మాదులయం దకర్మాదిదర్శియు, యథాభూతాత్మదర్శననిష్ఠుడునగు నాయతి శరీరస్థితిమాత్రప్రయోజనకము, శరీరాది

వ్యాప్రియత్నము లేనిదే కౌపీనకంథాదులు లభించనిచో శీతోష్ణాదిపీడితుడై యతీశ్వరు డెట్లుజీవించవలయునను శంకను "ద్వన్ద్వాతీతః" అనుపదముచే నివారించుచుండెను. క్షుత్పిపాసాశీతోష్ణవర్షాముల నతిక్రమించినవాడై (క్షుత్పిపాసలను, శీతోష్ణాదులను, వర్షవాతాదులను సహించినవాడై) అనగా సమాధి కాలమునందు క్షుత్పిపాసాదులస్ఫురణయే యుండదు. సమాధివ్యుత్థాన కాలమునందున్ననో క్షుత్పిపాసాదుల స్ఫురణయున్నను పరమానందము, అద్వితీయము, అకర్తృరూపము, అభోక్తృరూపము, అగు నాత్మయొక్క జ్ఞానముచే క్షుత్పిపాసాదులు బాధితమగుటవలన (రజ్జుతత్త్వసాక్షాత్కారముచే బాధితమగు సర్పముచే కరపబడినను యత్కారణము క్షోభించనటుల) క్షుత్పిపాసాదులచే బాధింపబడుచున్నను క్షోభించబడని మనస్సుకలవాడై యుండును కనుకనే పరులకు లాభించినప్పుడు, తనకు లాభించనివాడు * మత్సరములేనివాడై (అద్వితీయాత్మదర్శనముచే వైరబుద్ధి లేనివాడై) కనుకనే యదృచ్ఛాలాభము యొక్క సిద్ధ్యసిద్ధులయందు, తుల్యుడై అనగా సిద్ధియందు సంతోషము, అసిద్ధియందు విషాదము లేనివాడై స్వానుభవముచేత యకర్తయై పరులచే నారోపింపబడిన కర్తృత్వముకలవాడై శరీరస్థితిమాత్రప్రయోజక భిక్షాటనాది కర్మను చేయువాడైనను బంధహేతువగు కర్మ మవిద్యతోకూడ జ్ఞానాగ్నిచే దగ్ధమగుటవలన భిక్షాటనాదికర్మచే బంధింపబడడు.

శంకరానందీయము:— పరావరైకత్వ (జీవబ్రహ్మైక్య) విజ్ఞానముచే నత్యంతము దగ్ధమైన యవిద్యయు తత్కార్యగ్రంథులు కలిగిన జీవన్ముక్తుడగు విద్వాంసునకు శరీరయాత్రకంటె నతిరిక్తమగు కర్తవ్యమైన కర్మలేదనిచెప్పి నిధిధ్యాసగల యతియగు మౌనికి అన్నముయొక్కయు, అన్నదాతయొక్కయు, విచారమును విడచి శరీరయాత్రను చేయువానికికూడ ముక్తిసంభవించునని చెప్పి జీవన్ముక్తుడై యజగర (కొండచిలువ) వృత్తినవలంబించి యదృచ్ఛాప్రాప్తిచే జీవనముచేయు యతికి యేవృత్తి చెప్పబడెనో అట్టిశరీరస్థితిమాత్రప్రయోజకమగు వృత్తి (కర్మ) ముక్తిప్రతిబంధకము కాదని శ్రీకృష్ణపరమాత్మ "యదృచ్ఛాలాభసంతుష్టః" అను శ్లోకముచే చెప్పుచుండెను.

నీవు, నేను, ఇది, అది, ఇష్టము, అయిష్టము, శుద్ధము, అశుద్ధము, ద్వైతము, అద్వైతము అనునవి మొదలుగాగల విపరీతజ్ఞానములు అంతట బ్రహ్మదృష్టిచే నశింప యట్టి ద్వంద్వరూపమగు విపరీతజ్ఞానము లేనివాడై, కనుకనే "ఈసర్వము నేనే" అని సర్వమును తనరూపముగ దెలిసికొనుటవలన నుత్కృష్టత్వాపకృష్టత్వ భావన సంభవింపనందున సర్వత్ర ఆత్మబుద్ధి కలుగుటచే నశించిన మత్సర (కోప)ము కలవాడై కనుకనే "యదృచ్ఛాలాభసంతుష్టః" ప్రారబ్ధకర్మవశమున ప్రయత్నములేకుండగ ప్రాప్తించినది యదృచ్ఛాలాభమనబడును. సత్పురుషునిచేగాని, దుర్మార్గునిచేగాని యివ్వబడినది పవిత్రమైనదిగాని అపవిత్ర

* మత్సరమనగ పరోత్కర్షాసహనపూర్వకమగు స్వోత్కర్షవాంఛయే.

శాంకరభాష్యమ్:—

చర్మశ్చనివ్య శ్శరీరస్థితిమాత్రప్రయోజనే భిక్షాటనాదికర్మణి శరీరాదినిర్వర్త్యే "నైవ కించిత్కరోమ్యహ్యం" (గీ 5-8) "గుణా గుణేషు వర్తన్తే" (గీ 2-28) ఇత్యేవం సదా సంపరిచక్షాణ ఆత్మనః కర్తృత్వాభావం పశ్య న్నైవ కించి ద్భిక్షాటనాదికం కర్మ కరోతి। లోకవ్యవహార సామాన్యదర్శనేన తు లౌకికై రారోపితకర్తృత్వే భిక్షాటనాదౌ కర్మణి కర్తా భవతి। స్వానుభవేన తు శాస్త్రప్రమాణాదిజనితే నాకర్తైవ। స ఏవం పరాధ్యారోపితకర్తృత్వం శరీరస్థితిమాత్రప్రయోజనం భిక్షాటనాదికం కర్మ కృత్వాఽపి న నిబధ్యతే బన్ధహేతోః కర్మణః సహేతుకస్య జ్ఞానాగ్నినా దగ్ధత్వాదిత్యుక్తానువాద ఏవైషః ॥ ॥౨౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నిర్వర్త్యము నగు భిక్షాటనపాదుకాచ్ఛాదనములయందు "నేను కొంచమైన చేయునదిలేదు. "గుణా గుణేషు వర్తన్తే" ఇంద్రియములు విషయములయందు వర్తించుచున్నవికాని నేను ప్రవర్తించుటలేదు" అని చెప్పుచున్నట్టి యాయతి తనకు కర్తృత్వాభావమును దెలిసికొనుచున్నవాడై యేదో యొక భిక్షాటనాదికమును చేయుచున్నాడు లోకవ్యవహారదృష్టిచే లౌకికులచే భిక్షాటనాది కర్మమునం దారోపితకర్తృత్వముండుటచే భిక్షాటనాదికర్మమునందు కర్తయగుచున్నాడు. శాస్త్రప్రమాణమువలన పుట్టిన స్వానుభవముచే నకర్తయే యగుచున్నాడు.

ఈ విధమున పరులచే నారోపిత కర్తృత్వముగల శరీరస్థితిమాత్రప్రయోజకమగు కర్మము నాచరించినను బంధహేతువగు కర్మము యజ్ఞానముతోగూడ జ్ఞానాగ్నిదగ్ధమగుటవలన నట్టి కర్మముచే బంధింపబడడని యిది పూర్వమునందు చెప్పబడిన విషయముయొక్క యనువాదమే అని గ్రహింపనగును. ॥౨౨॥

మైనదగాని, స్వల్పముగాని, విస్తారముగాని యగు నన్నాదములచే విరతృప్తినిపొందినవాడై "సిద్ధా వసిద్ధౌ చ సమః" ఆహారము సిద్ధించినను, సిద్ధించకున్నను బ్రహ్మానందానుభూతిచే స్వయముగ హర్షవిషాదవైవర్ణ్యాదులు లేనివాడై శరీరయాత్రను చేసినను అజగరవ్రయాపుడు. బ్రహ్మవిత్తు నగు యతీశ్వరుడు "న నిబధ్యతే" ముక్తికి ప్రతిబంధకమును పొందడు. లోకదృష్టిచే ఆహారాదివైషమ్యముచే ప్రతిబంధకకర్తృగుదోషముతో కాన్పించుచున్నను విద్వాంసుడు "ఈ కంజాత్తు నేను బ్రహ్మమే" అని భోక్తయు, భోగ్యము, దాతయు, దేయము మొదలగునవి బ్రహ్మమాత్రమున ప్రవిలాపితమగుటవలన నద్వితీయమగు పరబ్రహ్మమునందు బ్రతిబంధకమగు నన్యము సంభవింపనందున నిర్ద్వంద్వదేహము పతితమైనవెంటనే విదేహముక్తిని పొందునని యర్థము. ॥౨౨॥

నీలకంఠీయము:— "స్త్రీదిపరిగ్రహముగలవాడు కుటుంబపోషణయందు వ్యగ్రుడగును. గాన నట్టివాడు ధనవ్యయముచేతను, శరీరాయాసముచేతను సాధ్యమగు నగ్నిహోత్రాదుల నెటుల ననుష్ఠించును." అను నాశంకను "యదృచ్ఛాలాభసంతుష్టః" అను శ్లోకముచే తొలిగించుచుండెను.

ప్రార్థింపకుండగ సంప్రాప్తమగు లాభముచే సంతుష్టుడై అనగా బ్రాహ్మణునకు ఋతామృతములచే జీవనము విహితము. అట్టి జీవనము కలవాడై ఋత మనగ నుంఛశిలావృత్తులు. అమృతమనగ యాచింపకుండగ సంప్రాప్తమైనది యని గ్రహింపనగును. ఈవిషయమే 'ఋత ముంఛశిలం ప్రోక్త మమృతం స్యాదయాచితమ్' అను స్మృతిచే చెప్పబడెను విస్తారముగ ప్రాప్తించినను, ప్రాప్తింపకున్నను, సుఖదుఃఖములు లేనివాడై పరుని లాభమును జూచి సంతాపములేనివాడై, సముడై, యదృచ్ఛాలాభముచేతనే యిష్టి, పశు, చాతుర్మాస్యాది నిత్యకర్మల సిద్ధియందును, అసిద్ధి యందును సముడై అనగా నిర్వికారుడై యిష్ట్యాదులను చేయు

గీ॥ గతసఙ్గస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥ ॥౨౩॥

పదవిభాగము:— గతసఙ్గస్య- ముక్తస్య- జ్ఞానావస్థితచేతసః- యజ్ఞాయ- ఆచరతః- కర్మ- సమగ్రం- ప్రవిలీయతే । ॥౨౩॥

ప్రతిపదార్థము:— గతసఙ్గస్య- గత = నివృత్తమైన; సఙ్గస్య = ఆసక్తి కలిగినట్టియు; ముక్తస్య = నివృత్తమగు ధర్మాధర్మాదిబంధము కలిగినట్టియు; జ్ఞానావస్థితచేతసః- జ్ఞాన = బ్రహ్మాత్మైక్య జ్ఞానము నందే; అవస్థిత = ఉంచబడిన: చేతసః = చిత్తము కలిగినట్టియు; యజ్ఞాయ = పరమేశ్వరునినిమిత్తము; ఆచరతః = (కర్మమును) చేయువాని యొక్క; కర్మ = కర్మము; సమగ్రం = (అగ్రేణ, ఫలేన, సహావర్తత ఇతిసమగ్రం) ఫలముతోగూడ; ప్రవిలీయతే = నశించుచున్నది. ॥౨౩॥

శాంకరభాష్యమ్:—

"త్యక్త్వా కర్మఫలాసఙ్గం" (గీ 4-20) ఇత్యనేన శ్లోకేన యః ప్రారబ్ధకర్మా సన్ యదా నిష్క్రియబ్రహ్మాత్మదర్శనసంపన్నస్స్యాత్ తదా తస్యాత్మనః కర్తృకర్మప్రయోజనాభావదర్శినః కర్మపరిత్యాగే ప్రాప్తే కుతశ్చిన్నిమిత్తాత్తదసంభవే సతి పూర్వవత్తస్మిన్ కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః (గీ 4-20) ఇతి కర్మాభావః ప్రదర్శితః । యస్యైవం కర్మాభావో దర్శితస్తస్యైవ—గతసంగస్య సర్వతో నివృత్తాసక్తేర్ముక్తస్య నివృత్తధర్మాధర్మాదిబంధస్య జ్ఞానా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"త్యక్త్వా కర్మఫలాసంగం" అను శ్లోకముచే నేసమయమున నేపురుషుఁడు నిష్క్రియాత్మ జ్ఞానము కలవాఁడగునో అట్టి సమయమున క్రియాకారక ఫలాభావజ్ఞానము కల యట్టిపురుషునకు కర్మపరిత్యాగము ప్రాప్తించినను, యేదో యొక నిమిత్తమువలన కర్మపరిత్యాగము ప్రాప్తింపకున్నను యజ్ఞానావస్థయందువలె నిత్యనైమిత్తికకర్మములయందు ప్రవృత్తుఁడైనను వాడు దేనిఁ

వాడైనను ఆయిష్ట్యాదుల ఫలమగు స్వర్గాదులచే బంధింపబడడు. "కృత్వాఽపి" అనుచోటనుండు అపి శబ్దమువలన బంధహేతువగు కర్మ తత్త్వజ్ఞానముచే దగ్ధమగుటంచేసి పాపముచేగూడ బంధింపడడని గ్రహింపనగును. ఈవిషయమునే "న్యాయాగతధనస్తత్త్వజ్ఞాననిష్ఠోఽతిథిప్రియః । శ్రాద్ధకృత్సత్యవాదీ చ గృహస్థోఽపి విముచ్యతే" (న్యాయముగ సంపాదించ ధనముకలవాడై తత్త్వజ్ఞాననిష్ఠుఁడై అతిథులయందు ప్రీతికల్గి పితృకార్యములను చేయువాడై, సత్యమునే పలుకునట్టి గృహస్థుకూడ ముక్తుఁడగును.) అని స్మృతి చెప్పుచున్నది. భాష్యమునందైతే యీశ్లోకము సన్న్యాసిపరముగ శ్రీమచ్ఛంకర భగవత్పాదులచే వ్యాఖ్యానింపబడెను. ॥౨౩॥

— ♦ ౪ అధ్యాయము ౨౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— త్యక్తసర్వపరిగ్రహుఁడు, యదృచ్ఛాలాభసంతుష్టుఁడు నగు యతీశ్వరుఁడు శరీరస్థితిప్రయోజనమగు భిక్షాటనాదికర్మ నాచరించినను, అట్టికర్మచేతను యతి బంధింపబడడని చెప్పుటవలన గృహస్థులు బ్రహ్మవేత్తలు నగు జనకాదుల యజ్ఞరూపమగు కర్మ వారలకు బంధహేతువగునన

శాంకరభాష్యమ్:—

వస్థితచేతసో జ్ఞాన ఏవావస్థితం చేతో యస్య సోఽయం జ్ఞానావస్థితచేతా స్తస్య యజ్ఞాయ యజ్ఞనిర్వృత్త్యర్థ మాచరతో నిర్వర్తయతః కర్మ సమగ్రం సహాగ్రేణ ఫలేన వర్తత ఇతి సమగ్రం కర్మ తత్సమగ్రం ప్రవిలీయతే వినశ్యతీత్యర్థః ॥ ॥౨౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యాచరింపనివాడే యగునని (వానికి) కర్మాభావము చూపబడెను. ఎవని కీవిధమున కర్మాభావము చూపఁబడెనో, ప్రతివస్తువుయందు నివృత్తమైన యాసక్తి కలిగినట్టియు, ధర్మాధర్మ రాగ ద్వేషాది బంధమువలన నివృత్తుడైనట్టి బ్రహ్మాత్మైక్యజ్ఞానము నందు దృఢముగ నుంచబడిన నంతఃకరణము కలిగి యీశ్వరార్థము కర్మల నాచరించు యా పురుషునియొక్క కర్మము ఫలముతోఁగూడ నశించుచున్నది. (అనగా నట్టివానిచే నాచరింపఁబడిన కర్మము భర్జితబీజమువలె జ్ఞానాగ్నిచే భర్జితమగుటఁజేసి ఫలము నివ్వజాలదు. అతడుముక్తుడగునని యాశయము.) ॥౨౩॥

శంకను తొలగించుటకు "త్యక్త్వా కర్మఫలాసంగం" ఇత్యాదికముచే చెప్పబడినవిషయమునే "గతసంగస్య" అను శ్లోకముచే వివరించుచుండెను.

కర్మఫలమునందాసక్తి లేనట్టియు, 'ముక్తస్య' కర్తృత్వభోక్తృత్వాద్యధ్యాసశూన్యుడై నట్టియు నిర్వికల్పబ్రహ్మాత్మైక్యబోధయందే యుండిన చిత్తముకల స్థితప్రజ్ఞుడగు అనగా స్థితప్రజ్ఞుడు కనుకనే కర్తృత్వభోక్తృత్వాద్యధ్యాసశూన్యుఁడు, కనుకనే కర్మఫలమునం దాసక్తిలేనివాడు. అట్టివాడైనను ప్రారబ్ధకర్మవశమున యజ్ఞసంరక్షణార్థము. లేక శిష్టాచారమగుటచే జ్యోతిష్టోమాదియజ్ఞమునందు లోక ప్రవృత్తినిమిత్తముకాని విష్ణుప్రీతినిమిత్తముకాని యాచరించునట్టి బ్రహ్మవేత్తయొక్క యజ్ఞదానాది కర్మము "సహాగ్రేణ ఫలేన న విద్యతే ఇతి సమగ్రం" ఫలముతోకూడ తత్త్వదర్శనమువలన కారణమగు నవిద్యానాశపూర్వకముగ నశించుచున్నది.

శంకరానందీయము:— "ఈనిఖిలజగత్తు, నేను పరబ్రహ్మస్వరూపమే" అని నిఖిలజగత్తును, తనను ప్రత్యగ్దృష్టిచే బ్రహ్మముగ నెల్లపుడు చూచునట్టి బ్రహ్మవేత్తలగు జీవన్ముక్తుల శరీరయాత్రాత్మకమగు కర్మము బ్రహ్మదృష్టిచే ప్రవిలాపితమగుట (లయమును పొందింపబడినదగుట)చేత సత్తునలేనిదై జీవన్ముక్తుల ముక్తికి ప్రతిబంధకము కాకుండు గాక, లోకానుగ్రహ కామనచే కర్మయందు ప్రవృత్తమైన యాధికారికుఁడు కాని, అవిద్వాంసుఁడగు నన్యుడుగాని "నేనుకర్తను, నాచే నిది కర్తవ్యము." అనెడి క్రియాకారకభేద దృష్టి నాశ్రయించి కర్మనాచరించినచో నట్టికర్మము ముక్తిని ప్రతిబంధించును. ఈవిషయమునే "నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి" అనేక కల్పకోట్లు గతించినను తనచే నాచరింపబడిన కర్మ మనుభవింపనిదే నశించదని స్మృతియు బోధించుచున్నది. అను యాశంకను బ్రహ్మవేత్తలగు మహాపురుషులచే ననుష్ఠింపబడు లౌకికకర్మకాని, వైదికకర్మకాని, క్రియాకారకాదిభేదముచే నేదైనను సర్వము బ్రహ్మమే అని సర్వత్ర బ్రహ్మదృష్టిచేతనే యాచరింపబడును. కాని "ఇది నాచే నాచరింపబడుచున్నది." అను భేద దృష్టిచే నాచరింపబడదు. అందువలన బ్రహ్మవేత్తలచే నాచరించబడు కర్మ మెట్టిదైనను యట్టివారలకు ముక్తినిప్రతిబంధించుటకు సమర్థము కాదని యాశయముచే శ్రీ కృష్ణపరమాత్మ "గతసంగస్య" అని చెప్పుచుండెను.

ముక్తుడు బ్రహ్మమునందే యాత్మభావాపత్తిచే "నేను, నాది" అనెడి యభిమానశూన్యుఁడు, అహంకారరహితుడు, గనుకనే "గతసంగస్య—సజ్యతే పుమా ననేన కర్మస్వితి సంగః కామః" దేనిచే కర్మలయందు పురుషుడు కట్టబడునో అట్టికామము లేనివాడు, కనుకనే యంతటను బ్రహ్మదర్శనరూపమగు జ్ఞానమునందు సమకూర్పబడిన చిత్తముకలవాడు, అనగా విషయావగాహియగు నంతఃకరణవృత్తిని యెల్లపుడు బ్రహ్మాకారత్వమును పొందించునట్టివాడు, విష్ణుప్రీతికొఱకు లేక "దేవాన్యజన్తీతి యజ్ఞాః బ్రాహ్మణాదయః" శ్రౌతకర్మలచేతను, స్మార్తకర్మలచేతను దేవతలనుగూర్చి యాగముచేయు బ్రాహ్మణాదులు యజ్ఞశబ్దముచే జెప్పఁబడుదురు. (ఇచట "యజ్ఞాయ" అనుశబ్ద మేకవచనాంతమైనను జాతియం దేకవచనప్రయోగమనిన బ్రాహ్మణాదులర్థము సంభవించును. అట్టి బ్రాహ్మణాదులకొఱకు లోకహితమునిమిత్తము కర్మల నాచరించువారలైనను అట్టి యాధికారికులకు నిత్యమనుష్ఠీయమానమగు కాయక వాచక మానసిక కర్మము, లేక, కర్మాకర్మా రూపమగు సర్వముబ్రహ్మదృష్టిచేప్రవిలాపితమై మూలాజ్ఞానముతోకూడనశించి జన్మాదిఫలముకొఱకు సమర్థముకాదు. ౹౼౨౩।

నీలకంఠీయము:— "త్యక్త్వా కర్మ ఫలాసంగమ్" అను శ్లోకము మొదలు మూడుశ్లోకములచే విద్వాంసుడు కర్మలను చేయువాడైనను చేయనివాడే, కనుకనే కర్మలతో లేపమును పొందడు. కర్మలేపము లేనందుననే బద్ధుడుకాడని చెప్పఁబడును. ఇచట నొక సంశయము కలదు. జ్ఞానముచే కర్మల ఫలదానశక్తి ప్రతిబంధము జేయఁబడునా? లేక కర్మలు (సమూలము) నశింపజేయఁబడునా? అని యాశంకించి మొదటి పక్షమున ముక్తునకు కూడ తిరిగి సంసారము సంభవించవలసివచ్చునని తలచి ద్వితీయపక్షమును "గతసంగస్య" అను శ్లోకముచే నంగీకరించు చుండెను.

విద్వాంసుఁడు గతసంగుడు (కర్తృత్వాభిమానశూన్యుడు.) కనుకనే దేనిని చేయడనిచెప్పఁబడెను. విద్వాంసుడు ముక్తుడు. (ఫలకామనను విడచినవాడు) కనుకనే కర్మలచే లేపమును పొందడని చెప్పఁబడెను. విద్వాంసునకు పొందదగిన దేదియు లేనందున ఫలాంతరము నిమిత్తము విద్వాంసుఁడు కర్మల నాచరింపడు. మరేమనిన? యజ్ఞేశ్వరప్రీత్యర్థమే కర్మల నాచరించును. కాన యజ్ఞేశ్వరప్రీతి జనింపజేసి కృతార్థములయిన కర్మలచే విద్వాంసుఁడు బాధింపఁబడఁడని చెప్పఁబడెను. విద్వాంసుఁడు సమ్యగ్దర్శనమునందు ప్రతిష్ఠితమైన ప్రజ్ఞకలవాఁడగుటవలన నీశ్వర ప్రీతిఫలకమగు జ్ఞాననిష్ఠాప్రాప్తి పూర్వమునందే ప్రాప్తించినదగుటవలన గతసంగుడు (కర్తృత్వాభిమానశూన్యుఁడు) ముక్తుడు (ఫలకామనను విడచినవాడు) పరమేశ్వరప్రీతినిమిత్తము కర్మల నాచరించునట్టియు, జ్ఞానావస్థితుఁడును అగు నీవిద్వాంసునకు క్రియమాణములగు సర్వకర్మలు సర్వవిధములచేతను నిష్ప్రయోజనమై సమగ్రముగ (ఫలముతోగూడ) లేక వాసనతోగూడ నశించును. గాన ఎన్నడును ఫలము నివ్వజాలవు. వహ్నికి నౌష్ణ్యము స్వాభావికము. అట్టి స్వాభావికమగు నౌష్ణ్య మెవ్వరిచేతను ప్రత్యాఖ్యానము చేయుటకు వీలుకానటుల కర్మలకు ఫలజనన సామర్థ్యము స్వాభావికము. అట్టి స్వాభావికధర్మమును ప్రత్యాఖ్యానము జేయుటకు వీలుకానందున నీకర్మప్రలయము (కర్మనాశనము) విద్వద్దృష్టిచే చెప్పబడెనని గ్రహింపనగును. కనుకనే జ్ఞానముచే పూర్వకర్మల దాహము (నాశము) ఆగామికర్మల యసంబంధము "తద్యథైషీకాతూల మగ్నౌప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే" ఇషీకాతూలము (దూది) అగ్నియందుంచబడి యెటుల నశించునో అట్లే జ్ఞాననిష్ఠుని సంచితకర్మలు జ్ఞానాగ్నిచే నశించును.) "తం విదిత్వా న కర్మణా లిప్యతే పాపకేన" (నాత్మ స్వరూపమును దెలిసికొనిన జ్ఞాని ఆగామిపాపకర్మముచే లేపమును పొందడు) అను శ్రుతులచే బోధింపబడుచుండెను. మఱియు "తస్య పుత్రా దాయ ముపయంతి సుహృద స్సాధుకృత్యాం ద్విషన్తః పాపకృత్యాం" (జ్ఞానియొక్క దాయమును పుత్రులు, సాధుకర్మను మిత్రులు, పాపకర్మను

గీ॥ బ్రహ్మార్పణం బ్రహ్మ హవి ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥ ॥౨౪॥

పదవిభాగము:— బ్రహ్మ– అర్పణం– బ్రహ్మ– హవిః– బ్రహ్మాగ్నౌ– బ్రహ్మణా– హుతం– బ్రహ్మ– ఏవ– తేన– గన్తవ్యం– బ్రహ్మకర్మసమాధినా । ॥౨౪॥

ప్రతిపదార్థము:— అర్పణం = హవిస్సును సమర్పించుటకు సాధనము; బ్రహ్మ = బ్రహ్మస్వరూపమే; హవిః = ఆజ్యాదిహవిస్సు; బ్రహ్మ = బ్రహ్మస్వరూపమే; బ్రహ్మాగ్నౌ = బ్రహ్మస్వరూపమగు నగ్నియందు; బ్రహ్మణా = బ్రహ్మస్వరూపమగు కర్తచే నిర్వర్తింపఁబడు; హుతం = హవనక్రియయు; బ్రహ్మైవ = బ్రహ్మస్వరూపమే; బ్రహ్మకర్మసమాధినా = బ్రహ్మమనెడి కర్మమునందుచిత్తసమాధానము గల; తేన = ఆపురుషునిచే; గన్తవ్యం = పొందదగినఫలము; బ్రహ్మైవ = బ్రహ్మమేయై; భవతి = (ఈపద మధ్యాహార్యము) యగుచున్నది. ॥౨౪॥

శాంకరభాష్యమ్:—

(i) కస్మాత్పునః కారణాత్క్రియమాణం కర్మస్వకార్యారమ్భమకృత్వైవ సమగ్రం ప్రవిలీయత ఇత్యుచ్యతే యతః– బ్రహ్మేతి । బ్రహ్మార్పణం యేన కరణేన బ్రహ్మవిద్ధవిరగ్నావర్పయతి తద్బ్రహ్మైవేతి పశ్యతి తస్యాత్మవ్యతిరేకేణాభావం పశ్యతియథా శుక్తికాయాం రజతాభావం పశ్యతి తదుచ్యతే బ్రహ్మైవార్పణమితి । యథా యద్రజతం తచ్ఛుక్తికైవేతి ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(1) "నాఽభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి" (తాను చేసిన కర్మమనేకకోట్ల కల్పములు గడచినను తానాకర్మఫలము ననుభవింపనిదే నశించదను స్మృతివలన కర్మము ఫలమివ్వనిదే నివృత్తము కాదని) స్మృతి ఘోషించుచుండ నేకారణమువలన విద్వాంసునిచే ననుష్ఠింపఁబడిన కర్మము తన కార్యమగు ఫలమును పుట్టించక ఫలముతోఁగూడ నశించుననెదవా? (వినుము) చెప్పెద.

'అర్పణం=అర్పయత్యనేనేత్యర్పణమ్' ఏ సాధనముచే నాజ్యాదిహవిస్సుల నగ్నియందుం చునో యట్టి యాజ్యాదుల యర్పణమునకు సాధనములగు స్రుక్స్రువాదిక మర్పణమనఁబడును.

శత్రువులు, పాందెదరు) అను శ్రుతియు విద్వాంసునిధనము పుత్రులను పొందినట్లు కర్మలుకూడ నన్యులను పొందునని బోధించుటవలన విద్వత్కృతమగు కర్మలకు వాస్తవముగ నాశములేదు. (మఱేమనిన విద్వాంసులకు ఫలారంభకములుగాక సుహృత్తులకు, శత్రువులకు ఫలారంభకములగునని గ్రహింపనగును. ఈచెప్పుట వలన కర్మస్వభావము ఫలజననసామర్థ్యము స్థిరమనియు, నదియన్యులకు ఫలజనకమనియు, జ్ఞానికి ఫలజనకమై బంధకము కావేరదనియు తేలిన యాశయము. ॥౨౩॥

—♦ ౪వ అధ్యాయము — ౨౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— చేయబడుకర్మము ఫలమునివ్వక యెట్లునశించును ? అనుశంకనుబట్టి కర్మమునకు కారణమగు నజ్ఞానము బ్రహ్మజ్ఞానమున కార్యమగు కర్మయు నశించునని "బ్రహ్మార్పణం" అను శ్లోకముచే జెప్పుచుండెను.

యజ్ఞాదిక్రియ యనేక కారకసాధ్యము. యాగమనగ దేవత నుద్దేశించి చరుపురోడాశాది ద్రవ్యత్యాగమే. అగ్నియందట్టిద్రవ్యముయొక్క ప్రక్షేపమువలన నట్టి ద్రవ్యత్యాగమే హోమమనఁబడును. అట్టి హోమ–

శాంకరభాష్యమ్:—

బ్రహ్మ, అర్పణ మిత్యసమస్తే పదే । యదర్పణబుద్ధ్యా గృహ్యతే లోకే తదస్య బ్రహ్మవిదో బ్రహ్మైవే త్యర్థః ॥

(2) బ్రహ్మ హవి స్తథా య ద్ధవిర్బుద్ధ్యా గృహ్యమాణం త ద్బ్రహ్మైవాస్య । తథా బ్రహ్మాగ్నావితి సమస్తం పదం । అగ్ని రపి బ్రహ్మైవ యత్ర హూయతే బ్రహ్మణా కర్త్రా బ్రహ్మైవ కర్తేత్యర్థః । య త్తేన హుతం హవనక్రియా తద్బ్రహ్మైవ । య త్తేన గన్తవ్యం ఫలం తదపి బ్రహ్మైవ । బ్రహ్మకర్మసమాధినా బ్రహ్మైవ కర్మ బ్రహ్మకర్మ తస్మిన్సమాధి ర్యస్యస బ్రహ్మకర్మసమాధి స్తేన బ్రహ్మకర్మసమాధినా బ్రహ్మైవ గన్తవ్యం । ఏవం లోక సంగ్రహం చికీర్షుణాఽపి క్రియమాణం కర్మ పరమార్థతోఽకర్మ బ్రహ్మబుద్ధ్యుపమృదిత

శాంకరభాష్యతత్త్వబోధిని:—

బ్రహ్మవేత్త యట్టి స్రుక్స్రువాదికమును బ్రహ్మముగ దెలిసికొనును. అనగా; "య ద్రజితం త చ్ఛుక్తికైవ" ఏది రజితమై యింతవరకు భాసించినదో యదిముత్యపుచిప్ప" అనుచోట బాధ యందు సామానాధికరణ్యము బాధయందు సామానాధికరణ్యమనగ నింతవరకు భాధించిన రజితము రజితముకాదు. మరేమనిన? శుక్తికయే అని శుక్తియందు రజితాభావమునుచూచుట అట్లే యేస్రుక్స్రువాదికము కలదో యది వాస్తవముగ స్రుక్స్రువాదికముకాదు. మరేమనిన బ్రహ్మమేయని బహ్మభిన్నముగ నాస్రుక్స్రువాదికముయొక్క యభావమును దెలిసికొనును (అనగా బ్రహ్మముకంటె వేరుగ నర్పణాదికము లేదని దెలిసికొనునని యాశయము) మూలము నందుగల "బ్రహ్మార్పణం" అనుచోటబ్రహ్మ-అర్పణం అనునవియసమస్తమగు పదద్వయము. (పర్యవసితమేమి) ఏది లోకమునందర్పణబుద్ధిచే గ్రహింపబడునో నట్టి యాజ్యాది హవిర్దాన సాధనముగు స్రుక్స్రువాదికమెల్ల యీ బ్రహ్మవేత్తకు బ్రహ్మస్వరూపమే యని యర్థము.

(2) అట్లే యేది హవిర్బుద్ధిచే గ్రహింపబడుచున్నదో అట్టి యాజ్యాది హవిస్సున్ను యీబ్రహ్మవేత్తకు బ్రహ్మస్వరూపమే "బ్రహ్మార్పణం" అనునది యసమస్తపదముగున టుల (బ్రహ్మాగ్నౌ) అనుపద మసమస్తముకాదు మరేమనిన? సమస్తపదమని గ్రహింప నగును. దేనియం దాజ్య పురోడాశాదికమును హోమముచేసెదరో అట్టియగ్నియు బ్రహ్మమే. అట్టి కర్తచే సలుపబడు హవనక్రియయు బ్రహ్మమే. బ్రహ్మమనెడి కర్మమునందు చిత్తసమా ధానముకలవానిచే పొందదగిన ఫలమున్ను బ్రహ్మమే. ఈవిధమున లోకసంగ్రహము చేయ నిచ్ఛకలవానిచే నాచరింపబడు కర్మము, హవనసాధనములగు స్రుక్స్రువాదులు, హవిస్సు మున కుద్దేశ్యమగు దేవతయే సంప్రదానము. అగ్నియందుంచబడు చరుపురోడాశాదద్రవ్యముహవిస్సనం బడును, అట్టి హవిస్సే సాక్షాత్ 'హు' ధాత్వర్థకర్మ దానికి (అట్టిహోమమునకు) ఫలము కాలాంతరమునందు ప్రాప్తించు స్వర్గాదికము. ఈఫలమునే భావనాకర్మమనెదరు 'హూ' అనునది మొదలగు పాత్రవిశేషము

శాంకరభాష్యమ్:—

త్వాత్ । ఏవం సతి నివృత్తకర్మణోఽపి సర్వకర్మసంన్యాసిన స్సమ్యగ్దర్శనస్తుత్యర్థం యజ్ఞత్వ సంపాదనం జ్ఞానస్య సుతరా ముపపద్యతే యదర్పణా ద్యధియజ్ఞే ప్రసిద్ధం తదస్యాధ్యాత్మం బ్రహ్మైవ పరమార్థదర్శిన ఇతి ।

(౩) అన్యథా సర్వస్య బ్రహ్మత్వేఽర్పణాదీనా మేవ విశేషతో బ్రహ్మత్వాభిధాన మనర్థకం స్యాత్ । తస్మా ద్బ్రహ్మైవేదం సర్వ మిత్యభిజానతో విదుష స్సర్వకర్మాభావః । కారక

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అగ్నియు, హోమకర్తయు పొందదగిన ఫలమున్ను బ్రహ్మమే. యనెడి బ్రహ్మజ్ఞానముచే నుపమర్దిత మగుటవలన పరమార్థముగ కర్మమే యగును. ఇట్లగుచో యజ్ఞమునను సరించి ప్రసిద్ధ మగు నేయర్పణాదికముకలదో యదియు నీబ్రహ్మవేత్త యగు పరమార్థదర్శి కధ్యాత్మమగు బ్రహ్మమే యని నివృత్తసర్వకర్మలుకల సర్వకర్మ సంన్యాసియొక్క జ్ఞానమునకు యజ్ఞత్వ సంపాదనము సమ్యగ్దర్శనస్తుతినిమిత్తము సుతరాం ఉపపన్న మగును.

(3) 'బహ్మర్పణం' అను శ్లోముచే జ్ఞానమునకు యజ్ఞత్వ ముపపాదితము. అట్లుకానిచో ప్రపంచమంతయు బ్రహ్మస్వరూపమే యైయుండ విశేషముగ నర్పణాదులకే బ్రహ్మస్వరూపత్వము జెప్పుట నిరర్థక మయ్యెడిని. కాన జ్ఞానస్తుతినిమిత్తము జ్ఞానమునకు యజ్ఞత్వసంపాదనము చేయుటకే యర్పణాదులకు బ్రహ్మత్వ ముపపాదితము. అందువలనను 'బ్రహ్మైవేదం సర్వం' (ఈ ప్రపంచమంతయు బ్రహ్మమే) అనెడి యాత్మవ్యతిరేకముగ బ్రపంచమున కసత్త్వమును దెలిసికొనిన విద్వాంసునకు కారణబుద్ధి లేమింజేసియు సర్వకర్మాభావమే సిద్ధించుచున్నది. యజ్ఞమునందు 'ఇంద్రాయ వ్రీహిభి ర్జుహోతి' అను స్థలమునందు 'ఇంద్రాయ'అను పదముచే జెప్పఁబడు ఇంద్రదేవతావిశేషము చతుర్థీకారక మనఁబడును. 'వ్రీహిభిః' అను పదముచే జెప్పఁబడు వ్రీహులు (ధాన్యము) కరణకారక మనఁబడును. అగ్నిహోత్రాది నిఖిలకర్మములు "ఇంద్రాయ" అను శబ్దసమర్పిత మగు నింద్రాగ్న్యాది దేవాతావిశేషసంప్రదానకారక బుద్ధికలవై 'వ్రీహిభిః' అనెడి శబ్దసమర్పిత వ్రీహ్యాదిరూప కరణకారకబుద్ధి కలవై "నేనుకర్తను, నాచే నీఫలము పొందదగినది" అనెడి కర్త్రభిమానఫలాభిసంధి కలవై లోకవేదములయందు ప్రసిద్ధముగ చూడబడుచున్నవి. కాని "ఇంద్రాయ" అను శబ్దసమర్పిత మగు నింద్రాగ్న్యాది దేవతావిశేషరూప మగు సంప్రదానకారకముయొక్క జ్ఞానముతో శూన్యమై 'వ్రీహిభిః' అనెడి శబ్దసమర్పిత వ్రీహ్యాదికరణకారకశూన్యమై "నేను కర్తను"అనెడి కర్తృత్వాభిమానశూన్యమై "నాచే యీ ఫల మనుభవింపదగినది" అనెడి ఫలాభిసంధివర్జితమై యే యజ్ఞరూపకర్మములోక

చిందగుటచేతను;హవిస్సును అగ్నియందుంచుటలో యధికసాధనమగుటచేతను "కరణము" అని యనిపించుకొనును. మంత్రాదికముకూడ దేవతాదిప్రకాశకమగుటచే "కరణములే" యని యనిపించుకొనును.

శాంకరభాష్యమ్:—

బుద్ధ్యభావాచ్చ। నహి కారకబుద్ధిరహితం యజ్ఞాఖ్యం కర్మదృష్టం। సర్వమేవాగ్నిహోత్రాదికం కర్మశబ్దసమర్పిత దేవతావిశేషసంప్రదానాదికారకబుద్ధిమ త్కర్త్రభిమానఫలాభిసంధిమచ్చ దృష్టం నోపమృదితక్రియాకారకఫలభేదబుద్ధిమ త్కర్తృత్వాభిమానఫలాభిసంధిరహితం వా। ఇదం తు బ్రహ్మబుద్ధ్యుపమృదితార్పణాదికారకక్రియాఫలభేదబుద్ధికర్మతోఽకర్మైవ తత్।

(4) తథా చ దర్శితం 'కర్మణ్యకర్మ యః పశ్యేత్' (గీ-4-18) కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః, (గీ-4-20) గుణా గుణేషు వర్తంతే, (గీ-3-28 నైవ కించిత్కరోమీతి

శాంకరభాష్యతత్త్వబోధిని:—

వేదములయందు చూడబడలేదు. బ్రహ్మవేత్తచే నాచరింపబడు కర్మము బ్రహ్మబుద్ధిచే నుపమర్దిత మగు నర్పణాదికారకక్రియాఫలభేదబుద్ధి కలది. అనగా నీబ్రహ్మవేత్తకు "సర్వము బ్రహ్మమే" అను జ్ఞానము కలదు. అట్టి జ్ఞానముచే నేనీ కర్మమునకు కర్తను, నాచే నీఫల మనుభవింపదగినది. అనెడి ఇంద్రాగ్న్యాదులకొఱకు నీహోమముచేయుచుంటిని. అనెడిసంప్రదానకారకబుద్ధియు, వ్రీహులచే హోమముచేయుదగినది. అనెడి కరణకారకబుద్ధియు నుపమర్దితము. (అనగా బ్రహ్మజ్ఞానముకలవాని కిట్టి క్రియాకారకఫలభేదజ్ఞాన ముండదు. అందువలన నట్టివానిచే నాచరించబడు కర్మము కర్మాభాసమే యగును. పర్యవసిత మేమనిన ? బ్రహ్మవేత్తయొక్క కర్మము "బ్రహ్మైవాహ మస్మి" అనెడి బ్రహ్మజ్ఞానముచే నిరాకృత మగుక్రియాకారకాదిభేదబుద్ధి కల దగుటచే నట్టి కర్మ మకర్మమే యగును. ఎందువలననిన ? కర్మమునకు వ్యాపకము కారకాదికము. (అనగా నెచట కర్మము ప్రసక్త మగునో యచట ఇంద్రాదిసంప్రదాన కారకము వ్రీహ్యాదికరణకారకాదులు నియమితములు ఎట్లనిన ? ధూమ ముండిన స్థలమునందెల్ల నగ్నియుండునటుల యని గ్రహింపనగును. ఇట ధూమము వ్యాప్యము, అగ్ని వ్యాపక మనఁబడును. అట్లే కర్మము వ్యాపకము దేవతాదికారకము వ్యాప్యమగును. వ్యాప్యమగుధూమము నివర్తించినచో వ్యాపకమగు నగ్ని నివర్తించునటుల "బ్రహ్మ మే సర్వము" అను జ్ఞానముచే నింద్రాదికారకము నివృత్త మగుచో వ్యాప్యమగు కర్మము గూడ నివర్తించును కాన నిద్రించువానిచేష్టవలె బ్రహ్మవేత్తయొక్క శరీరాదిచేష్ట కర్మవ్యాపక మగు నింద్రాది కారకవ్యావృత్తివలన కర్మాపావమే యగునని యర్థము.

(4) జ్ఞానిచే ననుష్ఠింపబడిన కర్మ మకర్మమే యని "కర్మణ్యకర్మ యః పశ్యేత్, గుణా గుణేషు వర్తన్తే. నైవకించి త్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్" అను గీతావాక్య

యీకరణములు కారకములని, జ్ఞాపకములని రెండువిధములు క్రియయు అగ్నియందు త్యాగమనియు ప్రక్షేపమనియు రెండువిధములు. ఆరెంటిలో మొదటిదగు త్యాగమనెడిక్రియయందు యజమానిస్వాత్తు కర్తయగును. ప్రక్షేపమనెడి క్రియయందు యజమానిచే క్రీతమైన (ధనపూర్వకముగకొనబడిన) యధ్వర్యుడు

శాంకరభాష్యమ్:—

యుక్తో మన్యేత తత్త్వవిత్ (గీ-౫-౮)'' ఇత్యాదిభిః। తథా చ దర్శయం స్తత్ర తత్ర క్రియాకారక ఫలభేదబుద్ధ్యుపమర్దం కరోతి। దృష్టా చ కామ్యాగ్నిహోత్రాదౌ కామోపమర్దేన కామ్యాగ్ని హోత్రాదిహానిః। తథా మతిపూర్వకాఽమతిపూర్వకాదీనాం కర్మణాం కార్యవిశేష స్యారమ్భ కత్వం దృష్టమ్। తథేహాపి బ్రహ్మబుద్ధ్యుపమృదితార్పణాది కారకక్రియాఫలభేదబుద్ధే ర్బాహ్య చేష్టామాత్రేణ కర్మాపి విదుషోఽకర్మ సమ్పద్యతే। అత ఉక్తం సమగ్రం ప్రవిలీయత ఇతి।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ములచే శ్రీకృష్ణపరమాత్మ చూపియే యుండెను. బ్రహ్మవేత్తకు దృష్ట మగు కర్మము లేదని చెప్పినను, అట్టి కర్మకారణ మగు క్రియాకారక ఫలభేదజ్ఞానము నశించినచో నదియెట్లునశించు ననియు, యెట్లు సమంజస మగునని శకింపఁజనదు. బ్రహ్మవేత్తకు కర్మము లేదని శ్రీకృష్ణపర మాత్మ చూపుచు 'ఈకర్మము నాచే జేయదగినది. ఈకర్మకు నేను కర్తను, ఈకర్మఫలము నాచే యనుభవింపదగినది, ఈదేవతకొరకు కీహవిస్సు నర్పణము జేయవలెను'' అనెడి క్రియా కారకఫల భేదబుద్ధియొక్క యుపమర్దమును (నాశమును, లేక నివృత్తిని) జేయుచునే యుం డును. కాన కారణమగు క్రియాకారకఫలభేదజ్ఞానము సంభవింపనందున తత్కార్యమగు కర్మయు విద్వాంసునకు సంభవింపనేరదు.

అది యెట్లనిన ? కామనచే ననుష్ఠింపఁబడిన యగ్నిహోత్రము కామ్యాగ్నిహోత్రమై యది యపూర్వద్వారమున నాకామనానుగుణమగు స్వర్గాదులనుకలుగజేయును. కామనారహి తముగ నాయగ్నిహోత్రము నాచరించినచో నాయగ్నిహోత్రము కామ్యాగ్నిహోత్రము గాక నిత్యాగ్నిహోత్ర మనంబడి స్వర్గాదులకు సాధనము గాక నంతఃకరణమును సత్త్వప్రధాన మొనరించి శ్రవణాది ద్వారమున బ్రహ్మజ్ఞానమునకు సాధనమై మోక్షమునకు ప్రయోజనమగు చున్నది అట్లే ''ఈకర్మ మిట్లాచరింపఁదగినది. నాచేనీకర్మముయొక్క ఫలమనుభవింపఁ దగినది'' అను జ్ఞానపూర్వకముగ నాచరింపఁబడిన కర్మలకు ఫలవిశేషరూపకార్యజనకత్వము, అట్టి జ్ఞానము లేకుండగ నాచరింపఁబడిన కర్మలకు ఫలవిశేషరూప కార్యారంభకత్వము లోకమున యనుభవసిద్ధమే కాన నిచటగూడ ''క్రియాకారకఫలము లన్నియు బ్రహ్మమే'' అను బుద్ధిచే

కర్తయగును. ద్రవ్యప్రక్షేపమున కధికరణ మగ్నియగును. ఇట్లే దేశకాలాదికముగూడసర్వక్రియాసాధా రణము అధికరణరూపమగును. ఇట్టి నిఖిలక్రియాకారకాదివ్యవహారములు రజ్జ్వజ్ఞానముచే పరికల్పితమగు సర్పధారవలె బ్రహ్మాజ్ఞానముచే పరికల్పితములై రజ్జుతత్వసాక్షాత్కారముచే సర్పధారా బాధితమైనట్టుల బ్రహ్మతత్త్వజ్ఞానముచే క్రియాకారకాది నిఖిల వ్యవహారములు బాధితము లగును అట్లు బాధితములైనను (ప్రారబ్ధకర్మవశమున) తిరిగి యనువృత్తములై యవి వ్యవహారాభాసములుగ గోచరించుచున్నను దగ్ధ పటన్యాయమున ఫలముకొరకు సమర్థము కానేరవని యీశ్లోకమున చెప్పుచుండెను.

శాంకరభాష్యమ్:—

(౫) అత్ర కేచి దాహు ర్యద్బ్రహ్మ తదర్పణాదీని బ్రహ్మైవ కిలార్పణాదినా పంచవిధేన కారకాత్మనా వ్యవస్థితం స త్తదేవ కర్మ కరోతి, తత్ర నార్పణాదిబుద్ధిర్నివర్త్యతే, కింత్వర్పణాదిషు బ్రహ్మబుద్ధి రాధీయతే। యథా ప్రతిమాదా విష్ణ్వాదిబుద్ధి ర్యథా వా నామాదా బ్రహ్మబుద్ధి రితి।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నుపమృదితము (అనగా నర్పణాది రూప క్రియాకారక ఫలము లన్నియు బ్రహ్మమే యను జ్ఞానము గలవానికి "ఈ కర్మము నాచే జేయదగినది; ఇంద్రాదులకొరకు హవిస్సు నర్పింపవలయును; ఈకర్మఫలము నాచే ననుభవింపదగినది" అనెడి జ్ఞానముండదనుట) అట్టి విద్వాంసుని కర్మము బాహ్యచేష్టామాత్రముచే కర్మరూపమైనను యది యకర్మమే యగుచున్నది; కనుకనే పరమేశ్వరార్థమాచరించు విద్వాంసుని కర్మము ఫలముతోగూడ నశించునని యీ శ్లోకము నందు చెప్పబడెను.

(౬) ఈ శ్లోకమును కొందరు మఱియొకవిధముగ వ్యాఖ్యానించుచుండిరి. అది యెట్లనిన? "ఏ బ్రహ్మము కలదో యది యర్పణాదిరూపము" అని ఇచట ప్రసిద్ధము నుద్దేశించి యప్రసిద్ధవిధానము న్యాయముకాని, యప్రసిద్ధమునుద్దేశించి ప్రసిద్ధవిధానమును విధించుట న్యాయముకాదని శంకింపఁజనదు. కర్మ, కర్తృ, కరణము సంప్రదానము, అధికరణ మనెడి యయిదు విధములగు కారక రూపముగ బ్రహ్మమే యున్నదై కర్మమును చేయుచున్నది అని యంగీకరించుటచే బ్రహ్మమున కప్రసిద్ధి లేదు. కాన నట్టి బ్రహ్మానువాదపురస్సరముగ నర్పణాదులయందు బ్రహ్మదృష్టి విధింపబడుచుండెను. ప్రాతిభాసికరజతానువాద పురస్సరముగ నేది రజతమో యది శుక్తిక యనుజ్ఞానముచే రజతబుద్ధి నివర్తించునటుల ఇచట యేది యర్పణాదికమో యది బ్రహ్మమే. యనుజ్ఞానముచే నర్పణాబుద్ధి నివర్తింపజేయుటలేదు. మఱేమన? ప్రతిమాదులయందు విష్ణుబుద్ధివలెను, నామాదులయందు బ్రహ్మబుద్ధివలె నర్పణాదులయందు బ్రహ్మబుద్ధి యుంచ బడుచున్నది. (అనగా నర్పణాదులు బ్రహ్మమేయని యుపాసింపవలెనని యీశ్లోకము నుపాసనాపరముగ వ్యాఖ్యానించిరి)

అదియెట్లనిన:— "అర్ప్యతే అనే నేతి కరణవ్యుత్పత్త్యా అర్పణం జుహ్వాది, మంత్రాదిచ" దేనిచే ఆజ్యాది హవిస్సు లర్పింపబడునో అట్టి జుహూ మొదలగుపాత్రవిశేషములు, మంత్రములు కరణవ్యుత్పత్తిచే అర్పణము లనిపించుకొనును. "అర్ప్యతే అస్మై ఇతి వ్యుత్పత్త్యా" దేనికొఱ కాజ్యాది హవిస్సు లర్పింపబడునో అట్టి దేవతావిశేషముకూడ "అర్పణం" అనుశబ్దముచే జెప్పఁబడును. 'అర్ప్యతే అస్మిన్నితివ్యుత్పత్త్యా' దేనియం దాజ్యాదిహవిస్సు లర్పింపబడునో అట్టి యధికరణమగు దేశకాలాదులు "అర్పణం" అనుశబ్దముచే జెప్పబడును. ఇట్టి యర్పణశబ్దముచే జెప్పఁబడు జుహూ మొదలగు పాత్రవిశేషములు, మంత్రాదులు,

శాంకరభాష్యమ్:—

(6) సత్య మేవ మపి స్యా ద్యది జ్ఞానయజ్ఞస్తుత్యర్థం ప్రకరణం న స్యాత్ । అత్ర తు సమ్యగ్దర్శనం జ్ఞానయజ్ఞశబ్దిత మనేకా న్యజ్ఞశబ్దితా న్క్రియావిశేషా నుపన్యస్య "శ్రేయా న్ద్రవ్యమయాద్యజ్ఞా జ్జ్ఞానయజ్ఞః" ఇతి జ్ఞానం స్తౌతి। అత్ర చ సమర్థ మిదం వచనం బ్రహ్మార్పణ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(6) అర్పణాదులయందు బ్రహ్మదృష్టిని విధించుచో విధింపబడు దృష్టి మానసక్రియా రూప మగుటచే సమ్యగ్జ్ఞానము కానేరదు. ఇచట యజ్ఞశబ్దవాచ్యములగు ననేకక్రియావిశేష ముల నుపన్యసించి "శ్రేయా న్ద్రవ్యమయా ద్యజ్ఞా జ్జ్ఞానయజ్ఞః" అని జ్ఞానమునే నుతించు చుండెను. అట్టి జ్ఞానమే జ్ఞానయజ్ఞశబ్దితము కాన నీప్రకరణము జ్ఞానయజ్ఞస్తుతినిమిత్తము

దేవతాస్వరూపములు, అధికరణమగు దేశకాలాదులు బ్రహ్మమే. త్యాగమునకు, ప్రక్షేపమునకు సాక్షాత్తు కర్మయగు నాజ్యాదిహవిస్సులు బ్రహ్మమే. ఏయగ్నియం దాజ్యాదిహవిస్సు లుంచబడునో ఆయగ్నియు బ్రహ్మమే. "బ్రహ్మాగ్నౌ" అనునది సమాసపదము. అట్లే యేయజమానిచేతను, యేయధ్వర్యునిచేత నాజ్యాదిహవిస్సు అగ్నియందుంచబడునో ఆ యజమానుడు, అధ్వర్యుడు కర్తృకారకము లనబడును. ఆ ఇరువురిని కర్తృవాచకముగ విధింపబడిన తృతీయావిభక్తి ననుసరించి వారిరువురు బ్రహ్మమే యని "బ్రహ్మణా" అను శబ్దముచే బోధించుచుండెను. అనగా యజమానియు, అధ్వర్యుడు బ్రహ్మమేయని యర్థము. బ్రహ్మస్వరూపమగు యజమానిచేతను, అధ్వర్యునిచేతను జేయబడిన హవనము అనగా త్యాగక్రియయు, ప్రక్షేపక్రియయు బ్రహ్మమే. అట్టి హవనముచే పొందదగిన స్వర్గాదికర్మయు బ్రహ్మమే. ఈచెప్పినవిధమున కర్మయందు బ్రహ్మజ్ఞానముకల బ్రహ్మవేత్త కర్మానుష్ఠాతయైనను అతనిచే పొందదగినది పరమానందాద్వయమే. ॥౨౪॥

శంకరానందీయము:— కర్మల ప్రతిబంధకపరిహారమును "బ్రహ్మార్పణం" అను శ్లోకముచే జెప్పు చుండెను. "హవిరర్ప్యతే౽నేనేత్యర్పణమ్" మేటిచే హవిస్సు మొదలగునవి వర్పింపబడునో యట్టి చమస్సు, స్రుక్కు, స్రువాది పాత్ర లర్పణము లనబడును. అట్టి పాత్రవిశేషము లన్నియు బ్రహ్మమేయని ప్రత్యగ్దృష్టిచే బ్రహ్మవేత్త చూచుచును, (మూఢదృష్టికి యేది రజతమై భాసించుచున్నదో, అదియే వివేకదృష్టికి శుక్తియైనట్లు అజ్ఞుని దృష్టికి యే చమసాది పాత్రలు యజ్ఞసాధనములో అవియే బ్రహ్మవేత్తయొక్క దృష్టికి బ్రహ్మమే యగునని యర్థము.) "బ్రహ్మహవిః" యజ్ఞసంబంధము, హోమము జేయదగిన యే చరుపురోడాశాదిహవిస్సు కలదో ఆహవిస్సు మొదలగువాటిని బ్రహ్మముగ బ్రహ్మవేత్త తెలిసికొనును, 'బ్రహ్మని ద్రవ్యబ్రహ్మావభజతి' అను శ్రుత్యుక్తరీతిని హోమము చేయు బ్రహ్మవేత్తయు బ్రహ్మమే. బ్రహ్మ స్వరూపమగు యజమానిచే బ్రహ్మస్వరూపమగు నగ్నియందు అనగా బ్రహ్మవేత్త హోమాధికరణమగు యగ్నిని బ్రహ్మముగ జూచును. ఆయగ్నియందు హోమము జేయబడిన హవనక్రియయు బ్రహ్మమేయని బ్రహ్మవేత్త తెలిసికొనును. సర్వము బ్రహ్మస్వరూపమేయని దెలిసికొనుటయే బ్రహ్మకర్మము. అట్టి బ్రహ్మ కర్మమునందు స్థాపింపబడిన చిత్తగల (సర్వము బ్రహ్మస్వరూపమే యని జూచు) బ్రహ్మవేత్తచే బ్రహ్మము జ్ఞానఫలముగ పొందదగినది బ్రహ్మమే యగును.

ఇట్లు లోకహితమునిమిత్తము ప్రవృత్తమైన యధికారియగు బ్రహ్మవేత్తయొక్క సాధనములతోగూడిన నిఖిలకర్మలు బ్రహ్మవృత్తిచే బ్రహ్మమాత్రముగ లయమును పొందింపబడినవగుటచే శక్తిలేనివై యకర్మము లైయై బంధముకొఱకు సమర్థములు కావని తేలిన యాశయము.

శాంకరభాష్యమ్:—

మిత్యాదిజ్ఞానస్య యజ్ఞత్వసంపాదనేఽన్యథా సర్వస్య బ్రహ్మత్వేఽర్పణాదీనా మేవ విశేషతో బ్రహ్మత్వాభిధాన మనర్థకం స్యాత్ ।

(7) యేత్వర్పణాదిషు ప్రతిమాయాం విష్ణుదృష్టివ ద్బ్రహ్మదృష్టిః క్షిప్యతేనామాదిష్వివ చేతి బ్రువతే, న తేషాం బ్రహ్మవిద్యోక్తేహ వివక్షితా స్యా దర్పణాదివిషయత్వా జ్జ్ఞానస్య। నచ దృష్టిసంపాదనజ్ఞానేన మోక్షఫలం ప్రాప్యతే, "బ్రహ్మైవ తేన గన్తవ్యం" ఇతి చోచ్యతే। విరుద్ధం చ సమ్యగ్దర్శన మన్తరేణ మోక్షఫలం ప్రాప్యత ఇతి ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ప్రారంభింపఁబడెను. అట్లు గానిచో యర్పణాదులయందు బ్రహ్మదృష్టియనునది సత్యమే యయ్యెడిని మరియు "బ్రహ్మార్పణం" అను మంత్రము జ్ఞానమునకు యజ్ఞత్వసంపాదనయందే సమర్థ మగుచున్నది. అట్లు కానిచో ప్రపంచమంతయు బ్రహ్మస్వరూపమైయుండ విశేషముగ నర్పణాదులకే బ్రహ్మత్వము జెప్పుట యనర్థకమయ్యెడిని (కాన యజ్ఞగతములగు నర్పణాదులకే బ్రహ్మస్వరూపత్వమును జెప్పుటచే నీప్రకరణము జ్ఞానమునకుయజ్ఞత్వసంపాదనద్వారమున జ్ఞానస్తుతినిమిత్తమే యని నిర్ధారింపవలయును. కాని యర్పణాదులయందు బ్రహ్మదృష్టివిధాయకము కానేరదని గ్రహింపనగును.

(7) అర్పణాదులయందు బ్రహ్మదృష్టిని చేయువారలకు కూడ నిచట బ్రహ్మజ్ఞానమే వివక్షితము. కాన మతభేద మేమియు లేదనిశంకింపవలదు. ఎట్లు నామాదికము బ్రహ్మదృష్టిచేతను, ప్రతిమాదికము విష్ణుదృష్టిచేతను ఉపాస్యమో అట్లే యర్పణాదికమునందు బ్రహ్మదృష్టినుంచవలెనని చెప్పువారికి నీస్థలమున బ్రహ్మవిద్య వివక్షితము కాదు. ఎందువలననిన? అర్పణాదికమునందు బ్రహ్మదృష్టినుంచినచో నాజ్ఞాన మర్పణాదివిషయకమగుటచే ప్రధానముగ జేయు నర్పణాదికమే యగును. కాన బ్రహ్మవిద్య వివక్షితముకాదు. మరియు "బ్రహ్మైవ తేన గన్తవ్యం" అని యిట్టిజ్ఞానము కలవారికి మోక్షప్రాప్తి చెప్పబడుచున్నది. అర్పణాదులయందు బ్రహ్మదృష్టి సంపాదనమాత్రముచే మోక్షఫలము పొందబడదు. అట్లు కాక యిట్టి దృష్టిసంపాదనచే గూడ మోక్షము ప్రాప్తించుననిన సమ్యగ్దర్శనము లేనిదే మోక్షము ప్రాప్తించుననుట విరుద్ధము.

ఈచేష్టచే చలనాత్మకమగు ప్రవృత్తి నిరోధించుటకు శక్యము కానందున యెల్లపుడు విద్వాంసుడు గూడ యేదోయొక కర్మయందు ప్రవర్తింపవలసియుండ యితరకర్మల నాచరింపక వైదికకర్మలయందుప్రవర్తించుట యలంకారముకొరకు, మనస్సంతోషముకొరకు, లోకహితవుకొరకు, అంతతః బంధములేకుండుటకు నగుచున్నది కాన సద్బ్రహ్మవేత్తలు బ్రహ్మదృష్టిచే వైదికకర్మలందు ప్రవర్తింపదగినదని సూచితము.

పరమార్థప్రపా:— ఉపక్రాంతజ్ఞానరూపవిషయమును "బ్రహ్మార్పణం" అనుశ్లోకముచే నుపసంహరించుచుండెను. చిత్తసంబంధ మగు దానసంకల్ప మర్పణ మనిపించుకొనును. అట్టి యర్పణము బ్రహ్మరూప

శాంకరభాష్యమ్:—

(8) ప్రకృతవిరోధశ్చ। సమ్యగ్దర్శనం చ ప్రకృతం 'కర్మణ్యకర్మ యః పశ్యేత్' (గీ-4-48) ఇత్యత్రాంతే చ సమ్యగ్దర్శనం తస్యైవోపసంహారాత్। 'శ్రేయాన్ ద్రవ్యమయా ద్యజ్ఞాజ్జ్ఞానయజ్ఞః' (గీ-4-33) 'జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిం' (గీ-4-39) ఇత్యాదినా సమ్యగ్దర్శనస్తుతి మేవ కుర్వన్నుపక్షీణోఽధ్యాయః। తత్రాకస్మా దర్పణాదౌ బ్రహ్మదృష్టి రప్రకరణే ప్రతిమాయా మివ విష్ణుదృష్టి రుచ్యత ఇత్యనుపపన్నం। తస్మా ద్యథావ్యాఖ్యాతార్థ ఏవాయం శ్లోకః॥ ॥౨౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(8) అర్పణాదులయందు బ్రహ్మదృష్టివిధానబలముచే మోక్షము ప్రాప్తించుననుటయు ప్రకృతవిరుద్ధమే. "కర్మణ్యకర్మ యః పశ్యేత్" అనుస్థలమునందును, అంతమునందును సమ్యగ్దర్శనములోనే యుపసంహరించుటవలనను సమ్యగ్దర్శనమే ప్రకృతము. మరియు, "శ్రేయాన్ద్రవ్యమయా ద్యజ్ఞాజ్జ్ఞానయజ్ఞః; జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తిం" అనునవి మొదలగు గీతావాక్యములచే సమ్యగ్దర్శనస్తుతిని చేయుచునే యీ యధ్యాయము సమాప్తిని పొందెను. ఇట్లీయధ్యాయము జ్ఞానప్రకరణమై యుండ నకస్మాత్తుగ ప్రతిమయందు విష్ణుదృష్టివలె నర్పణాదులందు బ్రహ్మదృష్టి చెప్పబడుచున్నదని యప్రకరణమున జెప్పుట యుపపన్నము కాదు. కానప్రకృతమునకు విరోధము. అందువలన నీశ్లోకము మాచే వ్యాఖ్యానింపబడిన యర్థమే కలది ॥౨౪॥

మగుటచే బ్రహ్మమే యగును. సమిత్తులు, తిలలు, ఆజ్యము మొదలగు హవిస్సులు విరాడ్బ్రహ్మముయొక్క వ్యష్టిరూపమగుటచే బ్రహ్మమే. అగ్నియు వైశ్వానరాపరపర్యాయమగు బ్రహ్మమే. అట్టి యగ్నియందు యేపురుషుడు హోమము చేయునో యట్టి పురుషుడు బ్రహ్మమే. అని దెలిసికొని యెవనిచే కర్మ చేయబడునో యట్టి బ్రహ్మార్పణ మనెడి బ్రహ్మకర్మయం దుంచబడిన చిత్తైకాగ్ర్యము కలవానిచే పొందదగినది బ్రహ్మమే. ॥౨౪॥

నీలకంఠీయము:— ఏకారణమువలన విద్వాంసుల కర్మలు నశించును? అను నాశంకను "బ్రహ్మార్పణం" అనుదానిచే తొలగించుచుండెను. విద్వాంసులు సవికల్పకసమాధియందు నిఖిలప్రపంచమును ప్రత్యగాత్మశక్తిచే నిర్మింపబడినదానినిగ దెలిసికొనెదరు. ఈవిషయమునే "కిం కారణం" (ఈజగత్తు జన్మించుటయందు కారణ మేది?) అని యుపక్రమించి "కాలః స్వభావః" కాలము కారణము, స్వభావము కారణము అని లోకదృష్టిచే కాలాదులను కారణములుగ జెప్పి, కారణమును నిర్ణయించి "తే ధ్యానయోగానుగతా అపశ్య న్దేవాత్మశక్తిం స్వగుణై ర్నిగూఢామ్" (జ్ఞానులు ధ్యానయోగమును పొందినవారై తన గుణములచే నిగూఢాత్మశక్తిని జగత్కారణముగ దెలిసికొనిరి.) అనుశ్రుతియు జ్ఞానులు సవికల్పకసమాధిచే పరమాత్మశక్తియే జగత్కారణమని దెలిసికొనిరని బోధించుచున్నది. కాన సవికల్పకసమాధిచే సర్వము బ్రహ్మమందు కల్పితమని దెలిసికొనెడి విద్వాంసులకేది యర్పణసాధనమో యట్టి జుహూ (యజ్ఞమందుపయోగించుపాత్ర) మంత్రాదికము బ్రహ్మస్వరూపమే, కర్మయం దివ్వదగిన హవిస్సుయు బ్రహ్మస్వరూపమే, ఏది హుతమో అనగా హవనక్రియచే దర్పితమగు దేవబ్రాహ్మణాదికము బ్రహ్మస్వరూపమే. ఏది అగ్నియందు హుతమో అదియు బ్రహ్మమందే హుతము, ('బ్రహ్మణి' అను పద మధ్యాహార్యము) ఏది యజమానిచే హుతమో

శ్లో॥ దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే ।
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి ॥ ॥ ౨౫॥

పదవిభాగము:— దైవం-ఏవ-అపరే-యజ్ఞం-యోగినః-పర్యుపాసతే-బ్రహ్మాగ్నౌ-అపరే-యజ్ఞం యజ్ఞేన-ఏవ-ఉపజుహ్వతి. ॥ ౨౫॥

ప్రతిపదార్థము:— అపరే = కొందరగు; యోగినః = కర్మానుష్ఠానపరులు; దైవం = ఇంద్రాది దేవతాసంబంధమగు; యజ్ఞమేవ = యజ్ఞమునే; పర్యుపాసతే = ఉపాసించుచుండిరి; అపరే = మరికొందరగు; బ్రహ్మవేత్తలు; బ్రహ్మాగ్నౌ = బ్రహ్మ మనెడి యగ్నిహోత్రమునందు; యజ్ఞేనైవ = అశనాది సర్వసంసారధర్మవర్జితమగు నాత్మస్వరూపముచేతనే; యజ్ఞం = అధ్యస్త సర్వోపాధికమగు నాత్మరూపమగు నాహుతిని; ఉపజుహ్వతి = హోమమును చేయుచుండిరి. ॥ ౨౫॥

శాంకరభాష్యమ్:—

తత్రాధునా సమ్యగ్దర్శనస్య యజ్ఞత్వం సమ్పాద్య తత్ స్తుత్యర్థ మన్యేపి యజ్ఞా ఉపక్షిప్యన్తే దైవ మేవేత్యాదినా । దైవ మేవ దేవా ఇజ్యన్తే యేన యజ్ఞే నాసౌ దైవో యజ్ఞ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"బ్రహ్మార్పణం" అను శ్లోకముచే జ్ఞానమునకు యజ్ఞత్వము సంపాదింపబడెను. అది యట్లుండ యిపుడు తిరిగి సమ్యగ్దర్శనమునకు యజ్ఞత్వమును సంపాదించి జ్ఞానముయొక్క స్తుతినిమిత్త మితర మగు యజ్ఞములు జెప్పఁబడుచుండెను.

అదియు బ్రహ్మముచేతనే హుతము. ఏది ఆకర్మచే పొందదగినఫలమో అట్టిఫలము బ్రహ్మస్వరూపమే. విస్తారముగ జెప్పుటచే నేమిలాభము? విద్వాంసు డేయే కర్మ నాచరించునో అనగా పరుండుట, కూర్చుండుట మొదలగు నిఖిలము బ్రహ్మమే. అందు కారణ మేమన? సవికల్పకసమాధిచే గలిగిన యాత్మసాక్షాత్కారమే యని గ్రహింపనగును. కాన విద్వాంసునకు సకలము బ్రహ్మస్వరూపమే యగుటవలన బ్రహ్మముప్రత్యక్స్వరూపమే. కాన నివ్వదగినఫలము లేమింజేసి కట్టెలయందుంచబడిన యగ్ని కట్టెలను భస్మముగ నొనరించిన పిదప దహింపఁజేయదగినవస్తువులేనందున స్వయముగ నశించునట్లు కర్మలు నశించునని యాశయము.

కొందరు కర్మలయందు, తదంగములయందు, నామాదులయందు బహ్మదృష్టివలె నిట బ్రహ్మదృష్టి విధింపబడెనని (నీశ్లోకమందు కర్మ తదంగములను బ్రహ్మదృష్టిచే నుపాసించుట విధింపబడెనని) వ్యాఖ్యానించిరి. ఇటు బ్రహ్మవిద్య ప్రకృతముకాన నుపక్రమాదులకు విరుద్ధమగుటఁజేసి నిట్టివ్యాఖ్యాన మసంగతమని భాష్యమునందే యావ్యాఖ్యానము నిరసింపబడెను.

ఈ శ్లోకమున కర్మయందు, కర్మాంగముల యందు యథార్థమగు బ్రహ్మదృష్టి చెప్పఁబడెను. అట్టి బ్రహ్మదృష్టి స్థితప్రజ్ఞలక్షణము లెట్లు జ్ఞానుల కనుష్ఠేయములో యట్లే యజ్ఞానుల కనుష్ఠేయము లని ఫలముచే సిద్ధించుచున్నది. ॥ ౨౪॥

— ♦ ౪వ అధ్యాయము — ౨౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— సమ్యగ్దర్శనము యజ్ఞస్వరూప మగుటచే నద్దానిని "బ్రహ్మార్పణం" అను శ్లోకముచే స్తుతిజేసి తిరిగి జ్ఞాన యజ్ఞ స్తుతినిమిత్త మితరయజ్ఞములను "దైవమేవ" అను శ్లోక

శాంకరభాష్యమ్:—

స్త మేవాపరే యజ్ఞం యోగినః కర్మిణః పర్యుపాసతే కుర్వంతీ త్యర్థః । బ్రహ్మాగ్నౌ "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ" (తై 2-1) విజ్ఞాన మానన్దం బ్రహ్మ" (బృ 3-9-28) "యత్సాక్షా దపరోక్షా ద్బ్రహ్మ । య ఆత్మా సర్వాన్తరః" (బృ 3-4-1) ఇత్యాది వచనోక్త మశనా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

శ్రేయస్సాధనములగు సర్వమునకు ముఖ్యవృత్తిచే గాని, గౌణవృత్తిచే కాని యజ్ఞత్వమును చూపించుచు మొట్టమొదట "దైవమేవ" అనుశ్లోకముచే రెండుయజ్ఞములను చూపించుచుండెను.

వేనిచే ఇంద్రాదిదేవతలగూర్చి యాగము చేయుదురో అవి దైవములనఁబడును (అట్టి యజ్ఞములు పంచపాకయజ్ఞములు, సోమము, అతిరాత్రము, ఆప్తోర్యామము, వాజపేయము, బృహస్పతిసవనము అనునవి మొదలగు యజ్ఞములు) అట్టి యజ్ఞముచు కొందరు కర్మనిష్ఠాపరు స్తుతించుచుండెను. కొందరు కర్మాచరణతత్పరులు జ్ఞానయజ్ఞము నాచరింపక యింద్రాగ్న్యాదిదేవతల నుద్దేశించి దర్శపూర్ణమాసజ్యోతిష్టోమాది యజ్ఞములనే చేయుచుండిరి. ఇట్లు కర్మయజ్ఞమును జెప్పి యంతఃకరణపరిశుద్ధిద్వారమున కర్మయజ్ఞఫల మగు జ్ఞానయజ్ఞమును "బ్రహ్మాగ్నౌ" అను నుత్తరార్థముచే జెప్పుచుండెను. సత్యజ్ఞానానందరూపము, నిరస్తసమస్తవిశేషము, తత్పదార్థము నగు బ్రహ్మ మనెడి యజ్ఞమునందు త్వంపదార్థ మగు ప్రత్యగాత్మ యనెడి*యజ్ఞముచే హోమము నాచరించుచుండిరి. అనగా "యజ్ఞేనైవ" అనుచోట నుండు తృతీయావిభక్తి "ఇత్థం భూతలక్షణే తృతీయా" అను సూత్రముచే సంప్రాప్తము. ఏవకారము భేదాభేదములను వ్యావృత్తిచేయును (తొలగించును). అనగా త్వంపదార్థాభేదముగనే పరమాత్మను దెలిసికొందురని యర్థము. "అపరే" అనగ కర్మలకంటె వేరగు బ్రహ్మదర్శులైన సంన్యాసులని యర్థము. ముమ్ముందు జీవబ్రహ్మాభేదజ్ఞానమును యజ్ఞముగ జెప్పినద్దానిని స్తుతించుటకు జీవబ్రహ్మాభేదయజ్ఞసాధనములగు యజ్ఞములమధ్య "శ్రేయాన్ద్రవ్య మయాద్యజ్ఞాత్" అని జెప్పుచుండెను.

శంకరానందీయము:— పూర్వమునందు "బ్రహ్మార్పణం" అను శ్లోకముచే జుహూచమసాది పాత్రవిశేషాదులు బ్రహ్మస్వరూపములే యను జ్ఞానమునుయజ్ఞమురూపముగ వర్ణించియట్టి జ్ఞానయజ్ఞముసాక్షాత్తు మోక్షసాధన మగుటచే దైవాదియజ్ఞములకంటె సర్వోత్తమమని చెప్పుటకు మోక్షమునకు వ్యవహితముగ సాధనములగు దైవాదియజ్ఞములను ముముక్షువులు స్వాధికారానుసారముగ చిత్తశుద్ధి నిమిత్తమాచరింపవలయునని సూచించుటకున్ను 'దైవం' అను శ్లోకముచే కొన్ని దైవాదియజ్ఞముల జెప్పుచుండెను

ఇంద్రాదిదేవతల నుద్దేశించి యాచరించు యజ్ఞములు దైవము లనఁబడును. అట్టి శ్రౌతస్మార్త కర్మలను మోక్షకాములు కర్మయోగులు నగు గృహస్థులు యంతఃకరణశుద్ధినిమిత్త మాచరించుచుండిరి. వైదిక మగు దైవయజ్ఞమే గృహస్థుల కాచరింపదగినదని సూచించి బ్రహ్మవేత్తలగు యతీశ్వరులకు ముక్తినిమిత్తము జ్ఞానయజ్ఞమే చేయతగినదని జ్ఞానయజ్ఞమును మరియొకవిధమున "బ్రహ్మాగ్నౌ" అను నుత్తరార్థముచే వర్ణించుచుండెను.

గృహస్థులకంటెయితరులగు యతీశ్వరులు శ్రవణాదులచే దెలిసికొనిన యాత్మతత్త్వముకలవారై 'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ । ఆనందో బ్రహ్మ । తదేత ద్బ్రహ్మాపూర్వ మనపరం" ఇత్యాది శ్రుతులచే ప్రసిద్ధము, నిరస్తాశేషవిశేషములు కలిగినట్టియు, సచ్చిదానందాత్మకము నగు పరబ్రహ్మ మవిద్యాతత్కార్యముల దహింపఁ

*యాస్కముని యజ్ఞశబ్దమును ఆత్మనామములయందు పఠించుటవలన నిచట యజ్ఞశబ్దమునకు ప్రత్యగాత్మ యర్థము జెప్పుట సమంజసమే.

శాంకరభాష్యమ్:—

యాది సర్వసంసారధర్మవర్జితం 'నేతి నే' (బృ 4-4-22) తీతి నిరస్తాశేషవిశేషం బ్రహ్మశబ్దే నోచ్యతే। బ్రహ్మ చ త దగ్నిశ్చ స హోమాధికరణత్వవివక్షయా బ్రహ్మాగ్ని స్తస్మిన్ బ్రహ్మాగ్నా వపరేఽన్యే బ్రహ్మవిదో యజ్ఞం యజ్ఞశబ్దవాచ్య ఆత్మాఽఽత్మనామసు యజ్ఞశబ్దస్య పాఠా త్తమాత్మానం యజ్ఞం పరమార్థతః పరమేవ బ్రహ్మ సన్తం బుద్ధ్యాద్యుపాధి

శాంకరభాష్యతత్త్వబోధిని:—

లాచరించెదరు. అని యీశ్లోకపూర్వార్థమున కర్థము. "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ, విజ్ఞాన మానన్దం బ్రహ్మ, య త్సాక్షాదపరోక్షా ద్బ్రహ్మ, య ఆత్మా సర్వాన్తరః" అనునవి మొదలగు శ్రుతులచే బోధింపఁబడునట్టి యశనాయాది సర్వసంసారధర్మశూన్యుఁడు, 'నేతినేతి' వాక్యములచే నిరస్తమగు నిశ్శేషవిశేషములు కల శుద్ధబ్రహ్మమే 'బ్రహ్మాగ్నా' అను స్థలమునందు గల బ్రహ్మశబ్దముచే చెప్పఁబడును. అట్టి బ్రహ్మమునకు హోమాధికరణత్వము వివక్షచేయుటచే నాబ్రహ్మ యగ్నియనఁబడును. అట్టి బ్రహ్మాగ్నియందు, (ఆత్మనామముల యందు పఠింపబడుటవలన యజ్ఞశబ్దవాచ్య మాత్మయగును) అట్టియాత్మ పరమార్థముగ

జేయుటవలనను సోపాధికాత్మ (జీవాత్మ, యనెడి యాహుతి) యొక్క ప్రక్షేపమున కాధార మగుటవలన నగ్ని యనఁబడును పామరులచే "నేను భోక్తను" అని విషయోపభోగములచే యాగముచేయబడు సోపాధిక మగు జీవాత్మ యజ్ఞ మనఁబడును. అట్టి బ్రహ్మాగ్నియందు యజ్ఞరూప మగు జీవుని హోమము జేయుచుండిరి. వాస్తవికముగ నాత్మ నిర్విశేషమైనను అధ్యాసవలన బుద్ధ్యాద్యుక్త మగు నాత్మ (జీవాత్మ)ను యాహుతినిక్షేపణకాలమునందు నిర్విశేషాత్మస్వరూపముగ హోమము చేయుచుండిరి. "నేను బ్రహ్మనే" అని సోపాధికముగ గోచరించుచున్న అహంపదార్థమును వివేకవృత్తిచే నిర్విశేషబ్రహ్మమునుగ భావనచేసి (తలచి) బ్రహ్మాభిన్నముగ తనను యనుభవించుచున్నారు

లేక, యతీశ్వరులు "యజ్ఞం" సోపాధికమగు నాత్మ (జీవాత్మ)ను "యజ్ఞేన" "యజ్ఞోవైవిష్ణు" అను శ్రుతిబోధితమగు సోపాధికమైన యీశ్వరస్వరూపముతోకూడ హోమముచేయుచుండిరి. అనగా సోపాధికమగు నీశ్వరుని, సోపాధికమగు జీవుని, యీశ్వరోపాధియగు మాయను జీవోపాధియగు నంతఃకరణమును తొలగించి తరంగబుద్బుదములను, వాటి నామరూపములను తొలగించి వాటి యాధారమగు సముద్రముతో యభిన్నముగ చూచునట్లు యధిష్ఠానము, నిర్విశేషము, తురీయము నగు బ్రహ్మముతో నభిన్నముగ చూచెదరు. ॥౨౫॥

పరమార్థప్ర:— "ఇ జ్యతే యస్మిన్నితి యజ్ఞః" (దేనియందు యాగముచేయబడునో అదియజ్ఞమనిపించుకొనును.) అను వ్యుత్పత్తిచే యజ్ఞముగ నుపపాదితము బ్రహ్మముఖరూపమగు జ్ఞానము ఈజ్ఞానయజ్ఞమే సర్వయజ్ఞములకంటె నుత్కృష్టము. అని బోధించుటకు అట్లే యాయజ్ఞ మధికారిభేదముచే ననేకవిధములని చెప్పుటకు "దైవమేవ" అనుశ్లోకము మొదలుకొని యెనిమిదిశ్లోకములచే పన్నెండుయజ్ఞములను చెప్పుచుండెను

కర్మకుశలులగుకొందఱు యింద సూర్యాదిదేవతలనుకూర్చి యాగముచేయు యజ్ఞములను దేవతల యందు బ్రహ్మబుద్ధిలేనివారై యుపాసించుచుండిరి. జ్ఞానయోగులైతే జ్ఞానయజ్ఞముచే కర్మరూపమగు యజ్ఞమునుచేసి బ్రహ్మస్వరూపమగు యగ్నియందు యట్టికర్మను లయమునుపొందించుచుండిరని యర్థము.

నీలకంఠీయము:— ఇట్లు సమ్యగ్దర్శనమునకు యజ్ఞత్వమును సంపాదించి జ్ఞానయజ్ఞస్తుతినిమిత్తము మఱికొన్ని యజ్ఞములను "దైవమేవాపరే" అనుశ్లోకము మొదలుకొని చెప్పుచుండెను.

శాంకరభాష్యమ్:—

సంయుక్త మధ్యస్తసర్వోపాధిధర్మకమాహుతిరూపం యజ్ఞేనైవాత్మనైవాత్మనైవోక్తలక్షణేనోపజుహ్వతి ప్రక్షిపన్తి; సోపాధికస్యాత్మనో నిరుపాధికేన పరబ్రహ్మస్వరూపేణైవ యద్దర్శనం స తస్మిన్హోమస్తం కుర్వన్తి బ్రహ్మాత్మైకత్వదర్శననిష్ఠాస్సంన్యాసిన ఇత్యర్థః। సోఽయం సమ్యగ్దర్శనలక్షణో యజ్ఞో దైవయజ్ఞాదిషు యజ్ఞేషూపక్షిప్యతే "బ్రహ్మార్పణ" మిత్యాదిశ్లోకైః। "శ్రేయాన్ద్రవ్యమయాద్యజ్ఞాజ్జ్ఞానయజ్ఞః పరన్తప" ఇత్యాదినా స్తుత్యర్థమ్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పరబ్రహ్మస్వరూపమైనను బుద్ధ్యాద్యుపాధి సంయుక్తమై, తనయం దధ్యస్తసర్వోపాధిధర్మములుగలదై యాహుతిరూపమగుచున్నది అట్టి బుద్ధ్యాద్యుపాధిసంయుక్తమగు నాత్మను నిరస్తసర్వోపాధులు కల యాత్మస్వరూపముచేతనే బ్రహ్మవేత్తలు హోమము జేయుచుండిరి. (ఇట హోమమనగ బుధ్యాద్యుపాధులతోగూడిన యాత్మను నిరుపాధికమగు పరబ్రహ్మస్వరూపముగ తెలిసికొనుటయే బ్రహ్మాగ్నియందు హోమమనఁబడును.) అట్టి హోమమును జీవబ్రహ్మైక్యదర్శననిష్ఠులగు సంన్యాసులు జేయుచుండిరని యీ శ్లోకోత్తరార్ధముయొక్క యర్థము. ఇట్టి సమ్యగ్దర్శనరూపయజ్ఞము 'శ్రేయాన్ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరన్తప' అనుదానిచే జేయబడుజ్ఞానస్తుతినిమిత్తము "బ్రహ్మార్పణం" ఇత్యాదిశ్లోకములచే దైవయజ్ఞాదిరూపయజ్ఞములందుంచబడుచున్నది. (దైవయజ్ఞాదులలో జ్ఞానయజ్ఞముకూడ పరిగణింపబడుచున్నది.) ॥ ౨౫॥

కర్మయోగులు దేవతయే ప్రధానముగాఁగల దర్శపూర్ణమాసాదియజ్ఞములనే సేవించుచుండిరి. మఱియొక యజ్ఞమును వారు సేవించరు. మఱికొందరు సత్యజ్ఞానానందాత్మకము, అఖండైకరసము నగు వస్తువే దెలియబడినదై సర్వకర్మలను దహించుటవలన నగ్నివంటిదగును. కాన అట్టిబ్రహ్మమే యగ్నియనఁబడును. అట్టి బ్రహ్మాగ్ని యందు 'యజ్ఞం' సోపాధికమగు జీవరూపమును 'యజ్ఞేనైవ' నిరుపాధికమగు నాత్మస్వరూపముచే "ఉపజుహ్వతి" మహాకాశమునందు ఘటాకాశమువలె నుపాధియగు లింగదేహప్రహాణ (నాశ) పురస్సరముగ లయింపఁజేసుకొనెదరు (అనగా ఆకాశ మొకటియైనను ఘటమనెడి యుపాధిభేదమువలన ఘటాకాశమనియు, మహాకాశమనియు రెండువిధముల వ్యవహరించబడుచుండెను. అట్లే యాత్మయొకటియైనను అంతఃకరణరూపమగు నుపాధిభేదమువలన జీవపరశబ్దములచే వ్యవహరించబడుచుండెను. ఘటమనెడి యుపాధి నశించినచో మహాకాశమే యని వ్యవహరింపబడినట్లు అంతఃకరణమనెడి యుపాధి యవిద్యాపరిణామియగుటవలన నది జ్ఞానమనెడి విద్యకు విరోధి. అట్టి యవిద్య తనకువిరోధియగు విద్య జనించినతోడనే ప్రదీపమువలన తిమిరము నశించునటుల నశించును. విద్యవలన కారణమగు నవిద్య నశించినతోడనే యవిద్యాపరిణామియగు నంతఃకరణము గూడ నశించును. అంతఃకరణము నశించినవెంటనే యంతఃకరణమువలన జనించి యంతఃకరణ మాశ్రయముగాఁగలవిద్యయు కట్టెలను దగులబెట్టునట్టి యగ్ని యాశ్రయములేమిఁజేసి స్వయముగా శాంతించినట్లు స్వయముగనే నశించును మహాకాశభేదకమగు ఘటాద్యుపాధులు లేనితరి ఘటాకాశము, మహాకాశమని వ్యవహారద్వయ మెట్లుసంభవింపదో అట్లే యాత్మకు జీవుడు, పరుడుఅనెడి భేదవ్యవహారద్వయమునకు కారణమగు నంతఃకరణరూపమగు నుపాధి విద్యవలన నశించినతరి జీవ, పరభేదవ్యవహారములు సంభవించవు అని యాశయము) ఇదియే జ్ఞానయజ్ఞము. ఈ జ్ఞానయజ్ఞమే ముఖ్యమైనది. ॥ ౨౫॥

గీ॥ శ్రోత్రాదీ నీన్ద్రియా ణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।
శబ్దాదీ న్విషయా నన్య ఇన్ద్రియాగ్నిషు జుహ్వతి ॥ ॥౨౬॥

పదవిభాగము:— శ్రోత్రాదీని- ఇన్ద్రియాణి- అన్యే- సంయమాగ్నిషు- జుహ్వతి- శబ్దాదీన్- విషయాన్- అన్యే- ఇన్ద్రియాగ్నిషు-జుహ్వతి । ॥౨౬॥

ప్రతిపదార్థము:— అన్యే = కొందరు యోగులు; శ్రోత్రాదీని = శ్రోత్రము మొదలగు; ఇంద్రియాణి = ఇంద్రియములను; సంయమాగ్నిషు = సంయమములనెడి యగ్నులయందు; జుహ్వతి = హోమము చేయుచుండిరి; అన్యే = మరికొందరు; శబ్దాదీన్ = శబ్దము మొదలగు; విషయాన్ = విషయములను; ఇంద్రియాగ్నిషు = ఇంద్రియములనెడి యగ్నులయందు; జుహ్వతి = హోమము జేయుచుండిరి ॥౨౬॥

శాంకరభాష్యమ్:—

శ్రోత్రాదీ నీతి । శ్రోత్రాదీ నీన్ద్రియా ణ్యన్యే యోగిన స్సంయమాగ్నిషు ప్రతీన్ద్రియం సంయమో భిద్యత ఇతి బహువచనం । సంయమా ఏవాగ్నయ స్తేషు జుహ్వతీన్ద్రియసంయమ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కొందరు యోగులు త్వక్చక్షు శ్శ్రోత్రజిహ్వాఘ్రాణములనెడి యింద్రియములను సంయమము లనెడి యగ్నులయందు హోమము చేయుచుండిరి. (అనగా ఇంద్రియములను విషయములనుండి మరల్చుటయె యింద్రియసంయమము; అట్టిసంయమమును జేయుచుండిరని యర్థము) ఇట "సంయమమొకటియే యైయుండ "సంయమాగ్నిషు" అని బహువచన మెందులకు ప్రయోగింపబడెననిన? ప్రతీంద్రియముల సంయమము యింద్రియభేదము ననుస రించి భిన్నమగుటచే ప్రతీంద్రియసంయమము భిన్నమే యగునని "సంయమాగ్నిషు" అను చోట బహువచనము ప్రయోగింపఁబడెను.

♦ ౪వ అధ్యాయము. — ౨౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:—పూర్వశ్లోకమునందు ముఖ్యములు, గౌణములనను రెండుకముల యజ్ఞములు జెప్పఁబడెను శ్రేయస్సాధనమగు నిఖిలవైదికకర్మలను యజ్ఞములుగ బోధించుచుండెను.

కొందఱు త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణము లనెడి జ్ఞానేంద్రియములను శబ్దస్పర్శరూపరసగంధము లనెడి విషయములనుండి మరలించి ప్రత్యాహారపరులై ధారణాధ్యాన సమాధిరూప సంయమమనెడి యగ్నియందు హోమముచేయుచుండిరి. ఈవిషయమునే భగవత్పతంజలి యోగసూత్రములయందు "త్రయమేకత్రసంయమః" అని జెప్పెను. హృత్పుండరీకమునందు మనస్సును చిరకాలము స్థాపనచేయుట ధారణ యనఁబడును. ఒకచోట స్థాపనచేయఁబడిన చిత్తమునకు భగవదాకారవృత్తిప్రవాహము మధ్యమధ్య యితరాకారప్రత్యయవ్యవహితమైనపుడు ధ్యాన మనఁబడును అన్నివిధములచేతను మధ్యమధ్య యితరప్రత్యయశూన్యమైన భగవదాకారప్రత్యయములప్రవాహము సమాధి యనుపించుకొనును. అట్టి సమాధి చిత్తభూమిభేదముచే సంప్రజ్ఞాత మని, అసంప్రజ్ఞాత మని రెండువిధములు. చిత్తమునకు క్షిప్తము, మూఢము, విక్షిప్తము, ఏకాగ్రము, నిరుద్ధము యని అయిదుభూములు. అందు చిత్తము రాగద్వేషవశమున విషయములయందభినివిష్టమైనపుడు క్షిప్తము. తంద్రాదిగ్రస్తమైనపుడు మూఢము. ఎల్లపుడు విషయాసక్తమైనను యొకా

శాంకరభాష్యమ్:—

మేవ కుర్వన్తీత్యర్థః । శబ్దాదీన్విషయా నన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి ఇన్ద్రియా ణ్యేవాగ్నయ స్తేష్విన్ద్రియాగ్నిషు జుహ్వతి శ్రోత్రాదిభి రవిరుద్ధవిషయగ్రహణం హోమం మన్యన్తే ॥ ॥ ౨౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కొందరు యోగులు శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములను యింద్రియము లనెడి యగ్నులయందు హోమముచేయుచుండిరి. (అనగా-రాగద్వేషములను విడిచి నిషిద్ధ ములగు విషయములను పరిత్యజించి సంప్రాప్తమగువిషయముల శ్రోత్రాదులచే ననుభవించు టయే యింద్రియాగ్నులయందు విషయముల హోమము అని తలచెదరు.) ॥౨౬॥

నొకప్పుడు ధ్యానసిద్ధ మైనపుడు క్షిప్తముకంటె వేఱగుటవలన విక్షిప్తమనఁబడును. అందుక్షిప్తము, మూఢము సమాధులా? అను యాశంకయైన లేదు. ఎందువలన? క్షిప్తము రాగద్వేషాదివశమున విషయములయం దభి నివిష్టము, మూఢము తంత్రాగ్రస్తము కనుకనే సమాధిశబ్దమెన్న డా యవస్థలయందు వర్తింపదు. చిత్తము విక్షిప్త మైయుండ కాదాచిత్కముగ సమాధి విక్షేపప్రధాన మగుటవలన యోగపక్షమునందు వర్తింపదు. అనగా యోగమనఁబడదు. మరేమనిన? తీవ్రమగువాయువుచే విక్షిప్తమగు ప్రదీపమువలె స్వయ ముగనే నశించును ఏకవిషయకధారావాహికవృత్తి సముద్గము, సత్త్వోద్రేకముచే తమోగుణ కృతతంత్రా దిలయము లేమింజేసి ఆత్మాకారమగు వృత్తియే కాగ్రతయనెడి భూమిక, ఆయేకాగ్రతయే రజోగుణకృత చాంచల్యరూపవిక్షేపము లేమింజేసి ఏకవిషయకమై సత్త్వము శుద్ధమైనపుడు చిత్తమేకాగ్రమగును. ఈభూ మికయందు సంప్రజ్ఞాతసమాధి ప్రాప్తించును. అందు ధ్యేయాకారమగు వృత్తియు భాసించును ఆవృత్తి యొక్కయు నిరోధము ప్రాప్తించినపుడు చిత్తము నిరుద్ధమై యసంప్రజ్ఞాతసమాధి భూమి యనుభవించు కొనును. ఈవిషయమునే "తస్యాఅపి నిరోధే సర్వవృత్తి నిరోధా న్నిర్బీజ స్సమాధిః" అను సూత్రము బోధించుచున్నది. ఈసమాధియే సర్వమునుండి విరక్తుడైనట్టియు, సమాధిఫలమగు సుఖమునపేక్షించినట్టి యోగికి దృఢభూమియై "ధర్మమేఘము" అని యనఁబడును. ఈవిషయమునే "ప్రసంఖ్యానేఽప్యకుశీదస్య సర్వథా వివేకఖ్యాతే ర్ధర్మమేఘ స్సమాధిః । తతః క్లేశకర్మనివృత్తిః" (సర్వసిద్ధులు కరస్థితములై లెక్కిం చుటకు వీలైయున్నను, వాటివిషయమై యాసక్తిలేనట్టి యోగి వివేకముకలవాడగుట వలన వాని సమాధి ధర్మమేఘ మనఁబడును.) అట్టి ధర్మమేఘభూమి నధిరోహించినవానికి క్లేశములు నివృత్తము లగును. పైవి ధముగ సంయమము లనేకవిధములుగాన "అగ్నిషు" అని బహువచనమున ప్రయోగింపబడెను. ఈ సంయ మాగ్నులయం దింద్రియములను హోమముచేయుదురు. (అనగా ధారణాధ్యాన సమాధులు సిద్ధించుటకై యన్ని యింద్రియములను వాటి వాటి విషయములనుండి మరలింపవలెనని యర్థము.) "స్వస్వవిషయ సం ప్రయోగే చిత్తస్వరూపానుకార ఇవేంద్రియాణాం ప్రత్యాహారః" "ఇంద్రియములకు స్వస్వవిషయములతో సంబంధము లేనపు డట్టి ప్రత్యాహారము చిత్తస్వరూపానుకరణమువలె నుండును) అను వచనానుసారము నిగృహీతము లగు యింద్రియములు చిత్తస్వరూపములే యగును. అట్లగుటచే చిత్తము విక్షేపము లేమింజేసి ధారాణాకదిమును నిర్వహించును ఈ వివరణచే ప్రత్యాహార ధారణా ధ్యాన సమాధులను యోగాంగ చతుష్టయము నిరూపింపఁబడెను. ఈ విధముగ సమాధ్యవస్థయందు సర్వేంద్రియ వృత్తినిరోధము యజ్ఞ ముగ జెప్పఁబడెను. ఇకవ్యుత్థానావస్థయందు రాగద్వేషరహితముగ నగు విషయభోగముకూడ మరియొక యజ్ఞముగ నిరూపించుచుండెను. "శబ్దాదీ న్విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి" (వ్యుత్థితులగు మరి కొందరు నితరసాధారణములు నవిరుద్ధములు నగు విషయములను శ్రోత్రాదులచే నిస్పృహతో గ్రహించు చుండిరి.) ఇదియే వారికిగల మోహము.

శంకరానందీయము:— వైవిధముగ బ్రహ్మవేత్తలుచేయదగు జ్ఞానయజ్ఞమును జెప్పి యబ్రహ్మవేత్తలు జేయదగు యజ్ఞాంతరముల నీశ్లోకమున జెప్పుచున్నాడు— "అన్యే" ఇంతకుపూర్వము జెప్పబడినవారికంటె నితరులగు నబ్రహ్మవేత్తలగు నైష్ఠికబ్రహ్మచార్యాది ముముక్షువులు— "శ్రోత్రాదీనీ న్ద్రియాణి సంయమాగ్నిషు జుహ్వతి" శ్రోత్రాదీంద్రియములను, వాగాదీంద్రియములను సంయమములనెడి (అనగా ఇంద్రియములను వాటి వాటి విషయముల నుండి మరలించి వాటివాటి స్థానమునందె నిగ్రహించుట సంయమమనబడును. ఇంద్రియములనేకముగాన సంయమములనేకములని జెప్పబడెను.) యగ్నులయందు హోమముచేయుచుండిరి. (ఇంద్రియనిగ్రహరూపమగు యజ్ఞమునుచేయుచుండిరని యర్థము) "అన్యే" వీరికంటెనితరులు, ముముక్షువులనగు గృహస్థులు స్వధర్మనిష్ఠులై యనిషిద్ధములగు శబ్దాదివిషయములను యోగ్యకాలమున "ఇంద్రియాగ్నిషు జుహ్వతి" ఇంద్రియములనెడి యగ్నులయందు హోమముచేయుచుండిరి. విషయానుభవనియమమే వీరికి యజ్ఞమగునని యర్థము. ॥౨౬॥

నీలకంఠీయము:— మఱికొందరు— సంయమములనెడి యగ్నులయందు శ్రోత్రాదీంద్రియములను హోమము జేసెదరు. ఈ సంయమముల కనేకవిషయములు కలుగుటవలనను, వేరువేరు ఫలములు కలవగుట వలనను అనేకములని జెప్పుటకు "సంయమాగ్నిషు" అని బహువచనము ప్రయోగింపబడెను. ఈ విషయమే "భువనజ్ఞానంసూర్యసంయమాత్, చంద్రేతారావ్యూహజ్ఞానాత్ కంఠకూపె క్షుత్పిపాసా నివృత్తిః" సూర్యసంయమమువలన భువనజ్ఞానము కలుగును. చంద్రునియందు తారావ్యూహజ్ఞానమువలన కంఠకూపమునందు క్షుత్పిపాసలు నివర్తించును. అని యోగసూత్రకారులచే చెప్పబడెను. అట్టిసంయమములే— యింద్రియములనెడి యింధన (కట్టెల) సంహారహేతువులగుటవలన నగ్నులనబడును. అట్టి సంయమాగ్నులయందు శ్రోత్రాదీంద్రియములను "జుహ్వతి" హోమముచేయుచుండిరి. అందుకూడ శ్రోత్రేన్ద్రియమునానాహతధ్వనియందు లెస్సగ నియమము మొనరించి హంసోపనిషత్తునందు చెప్పిన విధమున ఘంటానాదము మొదలగు యుపనాదము లనుభవించుచుందరు. అనాహతధ్వనియందు చిత్తము నరికట్టినచో నట్టి సమయమున ఘంటానాదాది దశవిధశబ్దములకంటె వేరగు శబ్దములు గ్రహింపబడవు. ఇదియే శ్రోత్రేన్ద్రియమునకు సంయమాగ్నియందు హోమమని దెలియనగును. ఇట్లే యితరేంద్రియములకు గూడ సంయమాగ్నియందు హోమమును దెలిసికొనవలెను. ఇట్లు సంయమాగ్నులయందు ఇంద్రియముల హోమము మొనరించిన తద్ద్వారమున నిష్కలమగు తత్త్వమును పొందెదరు.

మరికొందరు శబ్దస్పర్శరూపరసగంధాదివిషయముల నింద్రియాగ్నులయందే హోమముచేసెదరు. అనగా శబ్దాదివిషయములనుండి శ్రోత్రాదీంద్రియముల నరికట్టిన (శ్రోత్రాదీంద్రియములు విషయములయందు ప్రవేశింపకుండగ నింద్రియముల నరికట్టినవారు) కాని వీరు ధారణాధ్యానసమాధ్యాత్మకమగు మనస్సుయొక్క సంయమమును— మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూర, అనాహత, విశుద్ధ, సహస్రారాత్మకమగు షట్చక్రములలో నేదోయొక చక్రమునందు చేయుట కశక్తులు. తగులబెట్టబడిన కట్టెలుగల యగ్ని విషయవియోగమువలన స్వయముగ శాంతించినట్లు శబ్దాదివిషయవియోగమువలన మనస్సుతో గూడిన నింద్రియములు స్వయముగ విలీనమగును. అట్టి యింద్రియములయందు యెవరికి సమాధిబుద్ధి కలుగునో వారలు యింద్రియములయందు విషయములనే యుపసంహరించినవార లగుదురు. కాని యింద్రియాదులను మనస్సు మొదలగువాటియం దుపసంహరించినవారు కారు. ఇట్టియింద్రియచింతకుల నుద్దేశించి వాయుపీయమునందు "దశమన్వంతరాణి తిష్ఠంతీంద్రియచింతకాః" విషయములయందు యింద్రియములు పోకుండగ నరికట్టుటయే సమాధియనుకొనెడి యింద్రియచింతకు లీలోకమునందు పదిమన్వంతములు విగతజ్వరులై యుండెదరని చెప్పబడెను. ॥౨౬॥

గీ॥ సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥ ॥౨౭॥

పదవిభాగము:— సర్వాణి- ఇన్ద్రియకర్మాణి- ప్రాణకర్మాణి-చ-అపరే-ఆత్మసంయమయోగాగ్నౌ -జుహ్వతి-జ్ఞానదీపితే ॥

ప్రతిపదార్థము:— అపరే = మరికొందరు; సర్వాణి = సమస్తమైన; ఇంద్రియకర్మాణి- ఇంద్రియ = త్వక్చక్షుః శ్రోత్ర జిహ్వాఘ్రాణముల యొక్క; కర్మాణి = శ్రావణస్పార్శనచాక్షుషరాసనాది రూపకర్మలను; ప్రాణకర్మాణి చ- ప్రాణ = ఆధ్యాత్మిక వాయువు యొక్క; కర్మాణి చ = ఆకుంచనప్రసారణాది కర్మములను; జ్ఞానదీపితే = విజ్ఞానముచే నుజ్జ్వలభావమును పొందింపఁబడిన; ఆత్మసంయమయోగాగ్నౌ- ఆత్మ = ఆత్మయందు; సంయమ = ధారణాధ్యానసమాధిరూపసంయమమనెడి; యోగాగ్నౌ = యోగాగ్నియందు; జుహ్వతి = హోమము జేయుచుండిరి. ॥౨౭॥

శాంకరభాష్యమ్:—

కించ — సర్వాణీతి । సర్వాణీన్ద్రియకర్మాణీన్ద్రియాణాం కర్మాణీన్ద్రియకర్మాణి తథా ప్రాణకర్మాణిప్రాణోవాయు రాధ్యాత్మిక స్తత్కర్మాణ్యాకుంచనప్రసారణాదీని తానిచాపర

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మరియు "సర్వాణి" అనుశ్లోకముచే మరియొకయజ్ఞమును చెప్పుచుండెను. చాక్షుష స్పార్శనశ్రౌత్రరాసనాదిరూపమగు నిఖిలేంద్రియకర్మములను, అట్లే యాకుంచనప్రసారణగమ

— ♦ ౪వ అధ్యాయము — ౨౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— పంతజలిమతానుసారములయపూర్వకసమాధియు, వ్యుత్థానము అను యజ్ఞద్వయమును జెప్పి బ్రహ్మవాదిమతానుసారముగ బాధపూర్వకముగ, కారణనాశముచే వ్యుత్థానశూన్యము, సర్వఫలభూతము నగు సమాధియజ్ఞము నీశ్లోకముచె ప్పుచున్నాడు-సమాధి లయపూర్వకమని, బాధపూర్వకమని రెండువిధములు. అందు-"తదనన్యత్వ మారంభణశబ్దాదిభ్యః" అను న్యాయానుసారము కారణముకంటె వ్యతిరేకముగ కార్యముండదుగాన వ్యష్టిరూపము పంచీకృత పంచభూతకార్యము సమిష్టిరూపవిరాట్కార్యమగుట విరాడ్వ్యతిరేకముగ నది లేనిదే యగును. అట్లే పంచీకృత పంచభూతాత్మకము, సమిష్టిరూపము నగు కార్య మపంచీకృతపంచమహాభూతకార్య మగుటచే తద్వ్యతిరేకముగ నది యుండనేరదు. అందునను శబ్దస్పర్శరూపరసగంధాఖ్యపంచగుణమగు పృథివి శబ్దస్పర్శరూపరసము లను నాల్గుగుణములు కల జలము కారణముగా కలదికాన నట్టి జలము కంటె వ్యతిరేకముగ పృథివి లేనిదే యగును. ఆజలముకూడ గంధరసేతరత్రిగుణాత్మక తేజస్సు కారణముగ కలదికాన తద్వ్యతిరేకముగ నదియు లేనిదే యగును. అత్రిగుణాత్మకమగు తేజస్సుకూడ గంధరసరూపేతర ద్విగుణవాయుకార్యమగుట వాయువు కంటె వ్యతిరేకముగ నదియులేనిదే యగును. ద్విగుణాత్మకమగు వాయువుకూడ శబ్దమాత్రగుణాకాశ కార్యమగుట నాయాకాశముకంటె వ్యతిరేకముగ నదియులేనిదే యగును. అట్టిశబ్దమాత్రగుణ మగునాయాకాశముగూడ 'బహుస్యాం' అను పరమేశ్వర సంకల్పాత్మకాహంకారకార్యమగుటచే నట్టి యహంకారము కంటె వ్యతిరేకముగ నదియు లేనిదే యగును. ఆ సంకల్పాత్మకమగు నహంకారముగూడ మాయేక్షణరూపమహత్తత్త్వకార్య మగుటచే మహత్తత్త్వము

శాంకరభాష్యమ్:—

ఆత్మసంయమయోగాగ్నౌ వాత్మని సంయమ ఆత్మసంయమ స్స ఏవ యోగాగ్నిస్తస్మి న్నాత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి ప్రక్షిపన్తి జ్ఞానదీపితే స్నేహేనేవ ప్రదీపితే వివేకవిజ్ఞానేనోజ్జ్వలభావ మాపాదితే ప్రవిలాపయన్తీత్యర్థః ॥ ॥౨౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నాదిరూపమగు నాధ్యాత్మికవాయుకర్మములను తైలముచే నుద్దీపితమగు నగ్నియందువలె వివేకవిజ్ఞానముచే నుజ్జ్వలభావమును పొందింపఁబడిన యాత్మయందు ధారణాధ్యానసమాధులనెడి యోగాగ్నియందు కొందరు హోమముచేయుచుండిరి. అని యాశయము. ॥౨౭॥

కంటె వ్యతిరేకముగ నదియు లేనిదే యగును. ఆ యీక్షణరూపమగు మహత్త్వముగూడ మాయాపరిణామమగుట మాయకంటె వ్యతిరేకముగ నదియు లేనిదే యగును. ఆ మాయాఖ్యమగు కారణము జడమగుటచే చైతన్యమునం దధ్యస్తముగాన చైతన్యముకంటె వ్యతిరేకముగ నదియు లేనిదే యగును. ఈనీ విధముగ ననుసంధానముచే కార్యకారణాత్మకము, విద్యమానము నగు ప్రపంచమునందు చైతన్యమాత్ర గోచరమగు సమాధియే లయపూర్వక సమాధి యనఁబడును. ఈ సమాధియందు తత్త్వమస్యాది మహావాక్యార్థజ్ఞానము నిరూఢము కానందున యవిద్యాతత్కార్యములు క్షీణింపవుగాన పై విధముగ చిత్తము చున్నను కారణ ముండుటచే తిరిగి కృత్స్నప్రపంచక ముత్థిత మగుచుండును. గాన నీ సమాధి సుషుప్తివలె సబీజమై యముఖ్య మగును. తత్త్వమస్యాదిసాక్షాత్కారముచే నవిద్య నివర్తించిన సర్గక్రమమున తత్కార్యమగు యనాద్యవిద్యకుగూడ పునరుత్థాన ముండదుగాన తత్కార్యమునకుగూడ పునరుత్థాన ముండదు. కాన నీ సమాధి నిర్బీజమై బాధపూర్వక మనఁబడును. ఇది ముఖ్యసమాధి యనఁబడును. ఈ సమాధినే యీ శ్లోకమున జూపుచుండెను.

"సర్వాణి" నిఖిలములగు స్థూలరూపములగు సంస్కారములను, "ఇన్ద్రియకర్మాణి" త్వక్చక్షు శ్శ్రోత్రజిహ్వాఘ్రాణములను నైదుయింద్రియములయొక్కయు, వాక్పాణిపాదపాయూపస్థలనుబాహ్యేంద్రియములయొక్కయు, అంతరములగు మనోబుద్ధులయొక్కయు; స్పర్శన దర్శన శ్రవణ రసగ్రహణ గంధగ్రహణములను, వచనాదాన విహరణోత్సర్గానందములను, ఇష్టే సంకల్పాధ్యవసాయములను "ప్రాణకర్మాణి" ప్రాణాపానవ్యానోదానసమానముల బహిర్నిర్గమనాధోనియమనాకుంచన ప్రసరణాదులను (ఈచెప్పుటచే పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, పంచప్రాణములు, మనస్సు, బుద్ధి యనెడు సప్తదశాత్మకమగు లింగశరీరము నిరూపింపబడెను.) మరియు, సూక్ష్మభూతసమిష్టిరూపమగు హిరణ్యగర్భాఖ్యలింగ మిట విలీనఁజేయబడెనని జెప్పుటకు "సర్వాణి" అను విశేషణ ముపయుక్తమైనది. "ఆత్మసంయమ యోగాగ్నౌ" ఆత్మవిషయకమగు ధారణాధ్యాన సంప్రజ్ఞాత సమాధిరూపమగు సంయమము పరిపక్వమైనచో నిరోధ సమాధిరూపమగు యోగము సిద్ధించును. దీనినిపతంజలి యీవిధముగ సూత్రించెను "వ్యుత్థాన నిరోధసంస్కారయో రభిభవప్రాదుర్భావౌ నిరోధక్షణ చిత్తాన్వయో నిరోధపరిణామః" వ్యుత్థానము క్షిప్తమనియు, మూఢమనియు విక్షిప్తమనియు త్రిభూమి లుగనున్నది. ఈభూమిత్రయ సంస్కారములు సమాధికి ప్రతిబంధకములై యున్నవి. కాన వాటిని యోగులు ప్రయత్నపూర్వకముగ ప్రతిదినము, ప్రతిక్షణముగూడ తిరస్కరించుచుందురు. అట్టి యోగులకు, ఈ భూమిత్రయ సంస్కారములకు విరోధులగు నిరోధసంస్కారములు పుట్టుచుండును. అనంతరమున నిరోధమాత్రక్షణముననే చిత్తాన్వయము నిరోధ

పరిణామము కలుగును. "తతః ప్రశాంతవాహితా సంస్కారాత్" తమోరజస్సులు క్షయమగుటచే, విక్షేప శూన్యమగుటచే శుద్ధసత్త్వస్వరూపమగు చిత్తము ప్రశాంత మనబడును. పూర్వపూర్వప్రశమసంస్కార సామర్థ్యముచే నగు చిత్తాధిక్యము ప్రశాంతవాహిత యనబడును. ఇట్టి ప్రశాంతవాహిత్వమే నిరోధ సమాధివలన కలుగుఫలము. "విరామప్రత్యయాభ్యాసపూర్వః సంస్కారశేషోఽన్యః" వృత్త్యుపరమనిమిత్త మైన పురుషప్రయత్నము విరామప్రత్యయ మనబడును. తదభ్యాసముచేనైన సంప్రజ్ఞాతవిలక్షణమగు యసంప్రజ్ఞాతసంస్కారశేషము ప్రశాంతవాహిత్వమునకు కారణమగును. ఇట్టి ఆత్మసంయమయోగరూపము (జ్ఞానదీపితము వేదాంతవాక్యజన్యమగు బ్రహ్మాత్మైక్యసాక్షాత్కారముచే అవిద్యాతత్కార్యనాశ ద్వారమున అత్యంతోజ్జ్వలితమగు) బాధపూర్వకసమాధిరూపమునగు నగ్నియందు హోమమును (ప్రవిలాపమును) జేయుచుండిరి. ॥౨౭॥

శ్రీధరీయము:— "అపరే" ధ్యాననిష్ఠులగు మరికొందరు 'ఇంద్రియకర్మాణి' జ్ఞానేంద్రియములగు శ్రోత్రాదులయొక్క శ్రవణదర్శనాదికర్మలను. కర్మేంద్రియములగు వాక్పాణ్యాదుల వచనోపాదానాది కర్మలను "ప్రాణకర్మాణి" (అనగా ప్రాణవాయువునకు వెలుపలకు వెడలుట, అపానవాయువునకు మలమును క్రిందకు తీసుకువెళ్ళుటయు, వ్యానవాయువునకు వ్యాకుంచనాకుంచనప్రసారణాదికము, సమానవాయువునకు భక్షించిన యాహారమును, త్రాగిన పానీయమును వాటివాటి స్థానములకు తీసుకువెళ్ళుట, ఉదానవాయువునకూర్ధ్వభాగములకు కావలసిన పదార్థమును తీసుకువెళ్ళుట ఇవి పంచవాయువులయొక్క కార్యములు. "ఉద్గారే నాగ ఆఖ్యాతః కూర్మ ఉన్మీలనే స్మృతః । కృకరః క్షుతకృత్ జ్ఞేయో దేవదత్తో విజృంభణే । న జహాతి మృతం చాపి సర్వవ్యాపీ ధనంజయః ।" (నాగవాయువు వమనముచేయుటను, కూర్మవాయువు మేల్కొనుటను, కృకరవాయువు తుమ్ముటను, దేవదత్తవాయువు ఆవలించుటను జేయించును. ధనంజయవాయువు మృతశరీరమునుగూడ విడిచిపెట్టకుండును.) పై జెప్పబడిన దశవిధప్రాణాది వాయువులయొక్క కర్మములను "జ్ఞానదీపితే ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి ।" ధ్యేయవిషయముచే ప్రజ్వలితము, ఆత్మసంయమయోగధ్యానమైన కాగ్ర్యమనెడి యగ్నియందు హోమముజేయుచుండిరి. (అనగా ధ్యేయమగు బ్రహ్మమును లెస్సగ దెలిసికొని దానియందు మనస్సును లగ్నముజేసి సర్వకర్మములను యుపరమింపజేయుదురని యర్థము.) ॥౨౭॥

నీలకంఠీయము:— పూర్వమునందు చెప్పబడిన యోగముకంటె నుత్కృష్టమగు యోగమును "సర్వాణి" అను శ్లోకముచే చెప్పుచుండెను.

మఱికొందరు యోగులు దేహేంద్రియప్రాణమనస్సులకంటె నాత్మ వేరను జ్ఞానముచే ప్రకాశింపజేయబడిన బుద్ధియందు సంశయమనెడి యోగాగ్నియందు సమస్తమగు నింద్రియకర్మలను (ఇంద్రియముల యొక్క కర్మలనగా శబ్దాదిగ్రహణములు) ప్రాణకర్మలగు ఆకుంచన ప్రసారణ శ్వాసప్రశ్వాసాదులను ప్రవిలయమును జేయుచుండిరి.

ఇంద్రియయోగులకు సుషుప్తియందువలె ప్రాణ ముపసంహృతముకాదు. ఎందువలననిన? ప్రాణ సహచరమగు మనస్సున కుపసంహారము లేనందున ప్రాణముకూడ నుపసంహృతముకాదు. బుద్ధియోగుల కన్ననో మనస్సు యుపసంహృతమగుటవలన తదాయత్తమగు ప్రాణముకూడ నుపసంహృతమగును. ఇదియే యింద్రియ యోగులకు, బుద్ధియోగులకుగల విశేషము. ఇట్టిబుద్ధియోగులకుగూడ తెలిసికొనదగిన దేదియు లేనందున బుద్ధి పూర్వమునందువలె లీనమైయుండ సమాధిబుద్ధిమాత్రము కలదు. ఇట్టిబుద్ధి యోగులుకూడ బుద్ధికంటె వేరుగా నాత్మను తెలిసికొనువారు కారు. ఆత్మయందు బుద్ధి యుపసంహృతము కాదు. కనుకనే ఇట్టివారలనుద్దేశించి వాయవీయమునందు "బౌద్ధా దశసహస్రాణి తిష్ఠంతి విగతజ్వరాః" బుద్ధియందు లీనమైనవారు పదివేలమన్వంతరములు విగతజ్వరులై సుఖముగ నుండెదరని చెప్పబడెను. ॥౨౭॥

గీ॥ ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞా యోగయజ్ఞా స్తథాఽపరే ।
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయ స్సంశితవ్రతాః ॥ ॥౨౮॥

పదవిభాగము:— ద్రవ్యయజ్ఞాః– తపోయజ్ఞాః– యోగయజ్ఞాః– తథా– అపరే– స్వాధ్యాయజ్ఞానయజ్ఞాః– చ– యతయః– సంశితవ్రతాః । ॥౨౮॥

ప్రతిపదార్థము:— అపరే = కొందరు; ద్రవ్యయజ్ఞాః = తీర్థాదులయందు యజ్ఞబుద్ధిచేత ద్రవ్యమును వినియోగించువారు ద్రవ్యయజ్ఞులు; అపరే = కొందఱు; తపోయజ్ఞాః = తపస్సే యజ్ఞముగాకలవారు; అపరే = కొందఱు; తథా = అట్లే; యోగయజ్ఞాః = ప్రాణాయామప్రత్యాహారధ్యానధారణాసమాధియమనియమాసనరూపయోగమే యజ్ఞముగాకలవారు: అపరే = మరికొందఱు; స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ = యథా విధిగ ఋగ్యజుస్సామాథర్వణవేదాభ్యాసమనెడి యజ్ఞము, శాస్త్రార్థపరిజ్ఞానమనెడి యజ్ఞములు కలవారు; యతయః = యతీశ్వరులు; సంశితవ్రతాః = లెస్సగ నతిదృఢత్వమును పొందింపఁబడిన వ్రతములు కలవారు ॥౨౮॥

శాంకరభాష్యమ్:—

ద్రవ్యేతి । ద్రవ్యయజ్ఞా స్తీర్థేషు ద్రవ్యవినియోగం యజ్ఞబుద్ధ్యా కుర్వన్తి, యేతే ద్రవ్యయజ్ఞాః, తపోయజ్ఞా యే తపస్విన స్తే తపోయజ్ఞాః, యోగయజ్ఞాః ప్రాణాయామ ప్రత్యాహారాదిలక్షణో యోగయజ్ఞో యేషాం తే యోగయజ్ఞా స్తథా పరే స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ స్వాధ్యాయో యథావిధి ఋగాద్యభ్యాసో యజ్ఞో యేషాం తే స్వాధ్యాయయజ్ఞాః జ్ఞానయజ్ఞా జ్ఞానం శాస్త్రార్థపరిజ్ఞానం యజ్ఞో యేషాం తే జ్ఞానయజ్ఞాశ్చ యతయో యతనశీలాః సంశితవ్రతా స్సమ్యక్శితాని తనూకృతాని తీక్ష్ణీకృతాని వ్రతాని యేషాం తే సంశితవ్రతాః ॥౨౮॥

శాంకరభాష్యతత్త్వబోధని:—

'ద్రవ్యయజ్ఞాః' అను శ్లోకముచే నారుయజ్ఞముల నుపపాదించుచుండెను– కొందరు తీర్థాదులయందు, పుణ్యస్థలములయందు యజ్ఞబుద్ధిచే ద్రవ్యమును వినియోగించెదరు. వారు ద్రవ్యమే యజ్ఞముగాకలవారలు. మఱికొందరు తపమునే యజ్ఞబుద్ధిచే ననుష్ఠించెదరు. వారు

— ♦ ౪వ అధ్యాయము – ౨౮వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦

మధుసూదనసరస్వతీయము:— పై మూడుశ్లోకములచే బంచయజ్ఞములను జెప్పి ప్రస్తుతమీశ్లోకమున నితరములగు యారుయజ్ఞములను జెప్పుచున్నాడు. 'అపరే' కొందరు "ద్రవ్యయజ్ఞాః" యథాశాస్త్రముగ ద్రవ్యత్యాగమే యజ్ఞముగకలవారు, (అనగ "వాపీకూపతటాకాది దేవతాయతనానిచ । అన్నప్రదానమారామాః పూర్తమిత్యభిధీయతే॥ శరణాగతసంత్రాణం భూతానాం చాప్యహింసనం । బహిర్వేదిచ యద్దానం దత్తమిత్యభిధీయతే ॥" వాపీకూపతటాకాదులను నిర్మించుట, దేవాలయనిర్మాణము, అన్నప్రదానము, ఆరామనిర్మాణము, ఇవి పూర్తములనబడును. శరణాగతసంరక్షణము, భూతములఁ హింసించక పోవుట, (ప్రఖ్యాతివడయునట్లు దానమొసంగుట నిని దత్తములనబడును. అంతర్వేది దానముగూడదీని లోనే యంతర్భావముగును. ఇట్టి పూర్తదత్తాఖ్యస్మార్తకర్మతత్పరులు) ద్రవ్యయజ్ఞులనబడుదురు. "తపోయజ్ఞాః" మరికొందరు కృచ్ఛ్రచాంద్రాయణాదితపస్సే యజ్ఞముగకలవారు. మరికొందరు "యోగయజ్ఞాః" యోగయజ్ఞులనబడుదురు. యమ, నియమాసన ప్రాణాయామ ప్రత్యాహారధారణాధ్యాన సమాధులు యోగమున కష్టాంగములు. వీటిలో ప్రత్యాహారము "శ్రోత్రాదీనీంద్రియాణి" అనుశ్లో మున నిర్వచింపబడెను. ధారణాధ్యానసమాధులు "ఆత్మసంయమయోగాగ్నౌ" అనుస్థలమున జెప్పబడెను. ప్రాణాయామము "అపానే జుహ్వతిప్రాణం" అనుముందుశ్లోకమున జెప్పబడును. యమనియమాసనము లీశ్లోకమున జెప్పబడుచుండెను. అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము యను

శాంకరభాష్యతత్త్వబోధిని:—

తపస్సే యజ్ఞముగాకలవారు. మరికొందరు యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధ్యాన ధారణాసమాధులనే యజ్ఞబుద్ధిచే ననుష్ఠించెదరు. వారు యోగమే యజ్ఞముగా కలవారు. అట్లే మరికొందరు గురుగృహమున కేగి సాష్టాంగవందనము లర్పించి ప్రాఙ్ముఖులై పవిత్రమును హస్తమున ధరియించి ఋగ్యజుస్సామాధర్వణ వేదముల నభ్యసించును. అట్టివారు స్వాధ్యాయమే యజ్ఞముగాకలవారు మరికొందరు యథావిధిగ శాస్త్రాదుల నభ్యసించి శాస్త్రార్థపరిజ్ఞానము

నీయైదును యమము లనబడును. శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము అను నీయైదును నియమములనబడును. స్థిరసుఖముగల యాసనము పద్మకస్వస్తికాద్యనేక విధము. శాస్త్రవర్జిత మగు ప్రాణివధము హింస యనబడును. ఇయ్యది కృతమనియు, కారితమనియు, అనుమోదితమనియు మూడువిధములు. ఇట్లే అయథార్థభాషణము, హింసింపతగనివారిని హింసించుటకు కారణమగు యథార్థ భాషణము నీరెండును యనృతము లనబడును. అశాస్త్రీయమార్గమున బరద్రవ్యమును స్వీకరించుట స్తేయ మనబడును. అశాస్త్రీయమగు స్త్రీపురుషసమాగమము మైథున మనబడును. దేహయాత్రకు సరిపడుదాని కంటె నధికభోగసాధనముల నశాస్త్రీయ మార్గమున స్వీకరించుట పరిగ్రహ మనబడును. ఇట్టిహింస, స్తేయము, మైథునము, అస్పృశము, పరిగ్రహము అను వీటి నివృత్తిరూపములగు యుపరమములు వైరాగ మము లనబడును. మరియు, నిట్లే బాహ్యమనియు, అభ్యంతర మనియు శౌచము రెండువిధములు. అందు మృత్తు, జలము మొదలగువాటిచే శరీర క్షాలనము, హితము మితము పవిత్రమునగు దానిని భుజించుట మొదలగునది బాహ్యశౌచము. స్నేహము మోదము మొదలగువాటిచే మదము మానము మొదలగు చిత్తమలములను క్షాలనచేయుట యాభ్యంతరశౌచము. సిద్ధమైయున్న భోగోపకరణములకంటె నధికమగు యుపకరణముల సంపాదింపరాదను ఇచ్ఛాభావరూపమగు చిత్తవృత్తి సంతోష మనబడును. ఆకలిదప్పు లను, శీతోష్ణాదిద్వంద్వములను సహించుట, కాష్ఠమౌనము, ఆకారమౌనము మొదలగు వ్రతములు తపస్స నబడును. ఇంగిత (చేష్టమాత్ర)ము చేనైనను స్వాభిప్రాయమును దెలుపకుండుట కాష్ఠమౌనమనియు, మాట్లాడకుండుట యాకారమౌనమనియు భేదము. మోక్షశాస్త్రాధ్యయనముగాని, ప్రణవజపముగాని స్వాధ్యాయమనబడును. ఫలాభిసంధిరహితముగ సర్వకర్మలను పరమేశ్వరున కర్పించుట యీశ్వరప్రణి ధాన మనబడును. ఇవి విధిరూపములగు నియమములు. పురాణములయం దింతకంటె నెక్కువగ జెప్ప బడినవాటిని యీ యమ నియమములలో నంతర్భావము జేయదగును ఇట్టి యమనియమాభ్యాసపరులు యోగయజ్ఞులనబడుదురు. "స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ" యథావిధిగ వేదమునభ్యసించినవారు స్వాధ్యాయ యజ్ఞు లనబడుదురు. న్యాయముగ వేదార్థ నిశ్చయపరులు జ్ఞానయజ్ఞు లనబడుదురు. "యతయః" యత్న శీలురై "సంశితవ్రతాః" లెస్సగ తీక్ష్ణమైన వ్రతము కలవారు. ఈవిషయమును పతంజలిభగవాను లిట్లు సూత్రించెను. "తే జాతిదేశకాల సమయావచ్ఛిన్నాః సార్వభౌమా మహావ్రతం" పూర్వమునందు జెప్ప బడిన యహింసాదిపంచయమములే - జాతి, దేశ, కాల, సమయావచ్ఛిన్నములై, దృఢభూములై మహావ్రత శబ్దవాచ్యములగుచున్నవి. అనగా- నరణ్యమునందు శాఖామృగములు, (వానరములు) వరాహఖడ్గాది మృగములు యున్నపుడు వేటకేగిన క్షత్రియుడు వరాహఖడ్గాది మృగములహింసించుచు తదతిరిక్తములగు శాఖామృగముల హింసింపననిదలచి, వాటినిహింసింపకుండుట జాత్యవచ్ఛిన్నమగు యహింస యనబడును. ఇట్లే అట్లు వేటకేగిన క్షత్రియుడు పుణ్యతీర్థమునందున్న మృగములను హింసింపననిదలచివాటిని హింసింప కుండుట దేశావచ్ఛిన్నమగు యహింస యనబడును. ఇట్లే క్షత్రియుడు చతుర్దశి మొదలగు పర్వదినముల యందు మృగములను హింసింపరాదను యూహతో నట్లు హింసింపకుండుట కాలావచ్ఛిన్న మగు యహింస యనబడును. క్షత్రియుడు దేవబ్రాహ్మణప్రయోజనము లేకుండగ హింసింపననుబుద్ధితో హింసింపకుండు టయు, యుద్ధరూపప్రయోజనములేకుండగ వ్యర్థముగ మరియొకని వధింపననుయూహతో వధింపకుండు టయు నివి ప్రయోజనవిశేషరూపసమయావచ్ఛిన్నమగు యహింసయనబడును ఈరీతిగ యహింస జాతి, దేశ, కాల సమయావచ్ఛిన్నముగ నాలుగువిధములగును. ఇట్లే 'వివాహాదిప్రయోజనము లేనిదే యసత్యమాడను'

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కలవారు. అట్టివారు జ్ఞానమే యజ్ఞముగాకలవారు. మరికొందరు యతులు లెస్సగ తీక్ష్ణీకృతమగు (అతిదార్ఢ్యమును పొందింపబడిన) కృచ్ఛ్రచాంద్రాయణాదివ్రతములు కలవారు అని యీశ్లోకమున 1 ద్రవ్యయజ్ఞము, 2 తపోయజ్ఞము, 3 యోగయజ్ఞము 4 స్వాధ్యాయయజ్ఞము, 5 జ్ఞానయజ్ఞము, 6 నిశితవ్రతయజ్ఞము అనెడి యారుయజ్ఞము లుపపాదితములు. ॥ ౨౮॥

అనుయూహతో నసత్యమును పలుకకుండుట ప్రయోజనవిశేషరూపసమయావచ్ఛిన్నసత్య మనబడును. ఇట్లే యపత్కాలమునువిడిచి క్షుద్బాధాపీడితుడనయ్యు పరద్రవ్యము నపహరింపను అను యూహతో నట్లపహరింపకుండుట కాలావచ్ఛిన్నమగు నస్తేయ మనబడును. ఇట్లే ఋతుకాలమునువిడచి తద్వ్యతిరిక్తకాలమున పత్నితో కూడరానితలచి, యట్లు కూడకుండుట కాలావచ్ఛిన్నబ్రహ్మచర్యమనబడును. ఇట్లే గుర్వాది ప్రయోజనములకంటె నితరప్రయోజనములకై పరిగ్రహింపనను యూహతో యట్లు పరిగ్రహింపకుండుట ప్రయోజనవిశేషసమయావచ్ఛిన్నమగు యపరిగ్రహ మనబడును ఇట్లే యథాయోగ్యముగ వాటివాటి యవచ్ఛేదకముల నూహింపనగును. ఇట్టి యవచ్ఛేదపరిహారపూర్వకముగ సర్వజాతి సర్వదేశ సర్వకాల సర్వప్రయోజనములయందు నాచరింపబడు నహింసాసత్యాస్తేయబ్రహ్మచర్యాపరిగ్రహములు అధిక ప్రయత్నముచే పరిపాలింపబడునవిగాన సార్వభౌమము లనబడును. ఇవి యట్లాచరింపబడు కాలమున మహావ్రతశబ్దవాచ్యములగును. ఇట్లే కాష్ఠమౌనాది వ్రతమునుగూడ నూహింపనగును. ఇట్టి వ్రతదార్ఢ్యము సంపన్నమైనపుడు నరకద్వారభూతములగు కామక్రోధలోభమోహములు నివృత్తము లగును. అందున నహింసచేనగు క్షమ క్రోధముయొక్కయు, బ్రహ్మచర్యముచేనగు వస్తువిచారముచే కామముయొక్కయు, అస్తేయాపరిగ్రహరూపమగు సంతోషముచే లోభముయొక్కయు, సత్యముచేనగు యథార్థజ్ఞానరూపమగు వివేకముచే మోహముయొక్కయు, తన్మూలమగు సర్వముయొక్కయు నివృత్తి యగును. ఇట్టి వ్రతానుష్ఠాతలగుసకాములకు యోగశాస్త్రమున ఇతరములగు ననేకఫలములు జెప్పబడినవి.

శంకరానందీయము:— ముముక్షువులు యీచెప్పబోవు యజ్ఞములనుగూడ జేయదగునని యీ శ్లోకమున యజ్ఞాంతరముల కొన్నిటిని జెప్పుచున్నాడు.

"అపరే" కొందరు ద్రవ్యయజ్ఞాః" నియమముగ సత్పాత్రలయందు ద్రవ్యనిక్షేపణమే మనకు యజ్ఞమని తలచి ద్రవ్యవ్యయమునే చేయుదురు. అట్టివారు ద్రవ్యయజ్ఞులనబడుదురు. మరికొందరు— "తపోయజ్ఞాః" చాంద్రాయణప్రాజాపత్యోపవాసాదిరూపమగునదియే యజ్ఞమనితలచి యట్టితపస్సును జేయుచుందురు. వీరు తపోయజ్ఞులనబడుదురు. మరికొందరు "యోగయజ్ఞాః" ఆసనప్రాణాయామాద్యంగములతో గూడిన యోగమే (చిత్తస్థైర్యమే) యజ్ఞమనితలచి దాని ననుష్ఠించెదరు. అట్టివారు యోగయజ్ఞులు లనబడుదురు. అట్లే మరికొందరు— "స్వాధ్యాయజ్ఞానయజ్ఞాః" ఈపదమున యజ్ఞశబ్దము వేరువేరుగ సంబంధించును. "తస్యావా ఏతస్య యజ్ఞస్య ద్వావనధ్యాయౌ యత్పఠనాత్మారుచి ర్యద్దేశః" అనుశ్రుత్యుక్తానధ్యాయద్వయమును విడచి యెల్లపుడు వేదపారాయణమే మనకు కర్తవ్యమను యూహతో నధ్యయనవిధిని నియమముగ జేయుదురు. కాన వారు స్వాధ్యాయయజ్ఞులనబడుదురు, మరికొందరు— జ్ఞానశాస్త్రపరిశీలనమే యజ్ఞమనితలచి అట్టి పరిశీలనమును జేయుదురు. అట్టివారు జ్ఞానయజ్ఞులనబడుదురు. ఈవిధముగ మోక్షనిమిత్తమై యత్నశీలురు వారివారి నిష్ఠలయందతితీక్ష్ణమగువ్రత (నియమ) ముగలవా రక్కడక్కడ యనేకులు గలరు. ఈవిధముగ ద్రవ్యత్యాగమును, తపస్సును, యోగమును, స్వాధ్యాయవృత్తిని, శాస్త్రపరిశీలనమును యజ్ఞముగ పరిశీలించెదరు. ॥ ౨౮॥

నీలకంఠీయము:— ఇట్లు యజ్ఞపంచకమును మూడుశ్లోకములచేతచెప్పి "ద్రవ్యయజ్ఞాః" అను శ్లోకముచే నయిదు యజ్ఞములను చెప్పుచుండెను.

(1) ద్రవ్యముచే సాధింపదగినయజ్ఞములు. అవియేవనిన?— శ్రౌతయజ్ఞములు పూర్వమునందే చెప్ప

గీ॥ అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాఽపరే ।
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ॥ ॥౨౯॥

పదవిభాగము:— అపానే- జుహ్వతి- ప్రాణం- ప్రాణే- అపానం- తథా- అపరే- ప్రాణాపానగతీ- రుద్ధ్వా- ప్రాణాయామపరాయణాః । ॥౨౯॥

ప్రతిపదార్థము:— అపరే = కొందరు; అపానే = అపానవృత్తియందు; ప్రాణం = ప్రాణవృత్తిని; జుహ్వతి = హోమముచేయుచుండిరి; (అనగా పూరకమనెడి ప్రాణాయామమును చేయుచుండిరి) ప్రాణే = ప్రాణవృత్తియందు; తథా = అట్లే; అపానం = అపానవృత్తిని; జుహ్వతి = హోమముచేయుచుండిరి; (అనగా రేచకమనెడి ప్రాణాయామమును చేయుచుండిరి) ప్రాణాపానగతీ = ప్రాణాపానములగమనములను; రుద్ధ్వా = అరికట్టి; ప్రాణాయామపరాయణాః = ప్రాణాయామమునందాసక్తికలవారలై; భవన్తి = (ఈవిధముగ వ్యాహోర్యము) అగుచున్నారు; (అనగా కుంభకమనెడి ప్రాణాయామమును చేయుచుండిరి.)

శాంకరభాష్యమ్:—

కించ- అపానఇతి । అపానేఽప్రానవృత్తౌ జుహ్వతి ప్రక్షిపన్తి ప్రాణం ప్రాణవృత్తిం, పూరకాఖ్యం ప్రాణాయామం కుర్వన్తీత్యర్థః । ప్రాణేఽపానం తథాఽపరే జుహ్వతి, రేచకాఖ్యంచ ప్రాణాయామం కుర్వన్తీత్యేతత్ । ప్రాణాపానగతీ ముఖనాసికాభ్యాం వాయోర్నిర్గమనం ప్రాణస్య గతిః, తద్విపర్యయేణాధోగమనమపానస్య తే ప్రాణాపానగతీ ఏతే రుద్ధ్వా నిరుధ్య ప్రాణాయామపరాయణాః ప్రాణాయామతత్పరాః కుంభకాఖ్యం ప్రాణాయామం కుర్వన్తీత్యర్థః । ॥౨౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మరియు 'అపానే' అనుశ్లోకముచే ప్రాణాయామమనెడి యజ్ఞము నుదాహరించుచుండెను. కొందరపానవృత్తియందు ప్రాణవృత్తిని హోమముచేయుచుండిరి. అనగా పూరకమనెడి ప్రాణాయామమును చేయుచుండిరని యర్థము. అట్లే కొందరు ప్రాణవృత్తియందపానవృత్తిని హోమము చేయుచుండిరి. అనగా రేచకమనెడి ప్రాణాయామమును చేయుచుండిరి యని యర్థము. ముఖమునుండియు, నాసికనుండియు వాయువుయొక్క నిర్గమనము ప్రాణగతి యనఁబడును అట్టిప్రాణగతికి విరుద్ధముగ వాయువుయొక్కయధోగమనమపానముయొక్క గతియనఁబడును. (అనగా ముఖనాసికలచే వాయువును బయటకు వదలుట ప్రాణముయొక్క గతియనియు, తద్విరుద్ధముగ ముఖనాసికలచే వాయువును శరీరములోనికి పీల్చి క్రిందుగా నడిపించుట యపానముయొక్క గతియని యనఁబడును. అట్టి ప్రాణాపానగమనముల నరికట్టి ప్రాణాయామతత్పరులై కుంభక మనెడి ప్రాణాయామమును చేయుచుండిరని యర్థము (అనగా ప్రాణాయామపరాయణులై రేచకము, పూరకమునుచేసి కుంభకమును చేయుచుండి రని భావము. ॥ ౨౯॥

బడుటవంటి నిచట ద్రవ్యసాధ్యములగు యజ్ఞములు తీర్థమునందు వాపీకూపారామములు, బహిర్వేదికాదానమని గ్రహింపవలయును. అట్టియజ్ఞముచేయువారు, అట్లే- (౨) తపస్సు, కృచ్ఛ్రవ్రతము, చాంద్రాయణము, మాసముపవాసముండుట, ఇవి తపోయజ్ఞములు. ఇట్టితపోయజ్ఞములుకలవారు కొందరు, (౩) అట్లే సంధ్యోపాసన మొదలు నిర్వికల్పసమాధిపర్యంతమగు కర్మలను ఫలపరిత్యాగ మొనరించి యీశ్వరార్పణముగ ననుష్ఠించుట యోగయజ్ఞమనబడును. ఇట్టియజ్ఞములుకలవారు కొందరు. లేక యమనియమాసనప్రాణా

గీ॥ అపరే నియతాహారాః ప్రాణా న్ప్రాణేషు జుహ్వతి ।
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః ॥ ॥30॥

పదవిభాగము:— అపరే- నియతాహారాః- ప్రాణాన్- ప్రాణేషు- జుహ్వతి- సర్వే- అపి- ఏతే- యజ్ఞవిదః- యజ్ఞక్షపితకల్మషాః । ॥30॥

ప్రతిపదార్థము:— అపరే = కొందఱు; నియతాహారాః = పరిమితమైన ఆహారము కలవారై; ప్రాణేషు = ప్రాణవాయువిశేషములయందు; ప్రాణాన్ = ప్రాణవాయువిశేషములను; జుహ్వతి = హోమముచేయుచుండిరి; ఏతే = ఈ; సర్వేఽపి = అందరున్ను; యజ్ఞవిదః = యజ్ఞమును తెలిసినవారై; యజ్ఞక్షపితకల్మషాః, యజ్ఞ = యజ్ఞముచే; క్షపిత = నశింపజేయబడిన; కల్మషాః = పాపముకలవారలై; భవన్తి = (ఈపదమధ్యాహార్యము) అగుచుండిరి. ॥30॥

శాంకరభాష్యమ్:—

కించ- అపర ఇతి । నియతాహారా నియతః పరిమిత ఆహారో యేషాం తే నియతాహారా స్సన్తః ప్రాణా న్వాయుభేదా న్ప్రాణేష్వేవ జుహ్వతి యస్య యస్య వాయోర్జయః క్రియత ఇతరా న్వాయుభేదాం స్తస్మింస్తస్మి న్జుహ్వతి తే తత్ర ప్రవిష్టా ఇవ భవన్తి సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషా యజ్ఞై ర్యథోక్తైః క్షపితో నాశితః కల్మషో యేషాం తే యజ్ఞక్షపితకల్మషాః ॥ ॥30॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మఱికొందరు— ఉచ్ఛ్వాస నిశ్శ్వాస నిరోధరూపమగు కుంభకము నాచరించి పరిమితము, ఇష్టము, పవిత్రము నగు నాహారముకలవారై యేయేప్రాణవాయుజయ మాచరించెదరో అట్టిప్రాణవాయువులయం దజితప్రాణవాయువులను హోమముచేయుచుందురు. (జితప్రాణవాయువులయం దజితప్రాణవాయువులు ప్రవిష్టములువలె నగుననుట) ఇట్టివీరందఱు యజ్ఞవేత్తలై యజ్ఞముచే నశింపఁజేయబడినపాపములు కలవారై యగుచుండిరి ॥30॥

యామప్రత్యాహారధ్యానధారణసమాధిరూపమగు నష్టాంగములతోగూడి. "యోగ శ్చిత్తవృత్తినిరోధః" అను పాతంజలిసూత్రముచే చెప్పఁబడు చిత్తవృత్తినిరోధమే యిట యోగమనబడును. అట్టియోగమనెడి యజ్ఞముకలవారుకొందరు. (4) నిత్యము వేదాధ్యయనము స్వాధ్యాయయజ్ఞ మనఁబడును. అట్టివేదాధ్యయనమునం దాసక్తికలవారుకొందరు. (5) స్వాధ్యాయార్థముయొక్క పూర్వోత్తరమీమాంసా విచారము జ్ఞానయజ్ఞము. అట్టిజ్ఞానయజ్ఞరతులుకొందరు. వీరందరునుయతనశీలురు. లెస్సగ తీక్ష్ణమగు నహింసాదికము కలవారు. అని 'యతయః, సంశితవ్రతాః' అనియు యీ రెండువిశేషణములు పైయయిదుగురియందు నన్వయింపవలెను. ॥౨౮॥

— ♦ ౪వ అధ్యాయము— ౨౯-30-3౧ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ప్రాణాయామయజ్ఞమును ౨౯శ్లోకము, ౩౦వ శ్లోకపూర్వార్ధము తోను చెప్పుచుండెను. "అపానే జుహ్వతిప్రాణం" కొందరు అపానవృత్తియందు ప్రాణవృత్తిని హోమము చేయుచుండిరి. (బాహ్యవాయువును శరీరాభ్యంతరమున బ్రవేశపెట్టి పూరకమను ప్రాణాయామము జేయుచుండిరి.) "ప్రాణేఽపానం తథాపరే" ప్రాణవృత్తియం దపానవృత్తిని హోమముజేయుచుండిరి. (శరీరస్థ వాయువును వెలుపలకు విడచి రేచకాఖ్యప్రాణాయామమును జేయుచుండిరి.) పూరక రేచకములతో నవినాభూతముగనుండు కుంభకము ప్రత్యేకము చెప్పబడకపోయినను చెప్పబడినట్లెయగును. కుంభకము-

గీ॥ యజ్ఞశిష్టామృతభుజో యాన్తి బ్రహ్మ సనాతనమ్ ।
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ ॥ ॥౩౧॥

పదవిభాగము:— యజ్ఞశిష్టామృతభుజః- యాన్తి- బ్రహ్మ- సనాతనం- న- అయం- లోకః- అస్తి- అయజ్ఞస్య- కుతః- అన్యః- కురుసత్తమ! । ॥౩౧॥

ప్రతిపదార్థము:— హేకురుసత్తమ = ఓయర్జునా!; యజ్ఞశిష్టామృతభుజః- యజ్ఞ = యజ్ఞసంబంధమగు; శిష్ట = మిగిలిన; అమృత = అమృతరూపమగు నన్నమును; భుజః = అనుభవించువారు; సనాతనం = చిరంతనమగు; బ్రహ్మ = బ్రహ్మమును; యాన్తి = పొందుచుండిరి; అయజ్ఞస్య = ఈచెప్పబడిన యజ్ఞములలో నేదైన నొకదానినైన యాచరింపనివానికి; అయం = సర్వప్రాణిసాధారణమగు; లోకః = లోకము; నాస్తి = లేదు; అన్యః = యజ్ఞసాధ్యమగు లోకము; కుతః = ఎట్లుప్రాప్తించును? ప్రాప్తింపదు ॥౩౧॥

శాంకరభాష్యమ్:—

ఏవం యథోక్తాన్యజ్ఞా న్నిర్వర్త్య-యజ్ఞశిష్టామృతభుజో యజ్ఞానాం శిష్టంయజ్ఞశిష్టం యజ్ఞశిష్టం చ తిదమృతంచ యజ్ఞశిష్టామృతం తద్భుంజన్త ఇతి యజ్ఞశిష్టామృతభుజో యథోక్తాన్యజ్ఞాన్కృత్వా తచ్ఛిష్టేనకాలేన యథావిధిచోదిత మన్నమమృతాఖ్యం భుంజన్త ఇతి యజ్ఞశిష్టామృత

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈ చెప్పఁబడిన యజ్ఞముల నాచరించిన పిమ్మట పాపము నశించుచుకదా! అటుపిమ్మట ఏమి జరుగును? అనిన-ఈపూర్వోక్తమగు యజ్ఞముల నాచరించినపిమ్మట పూర్వోపదర్శితమగు యజ్ఞములనుచేసి మిగిలినకాలముచే యథావిధిచోదితమగు నన్నమమృతమను పేరుగలదానిని భుజించువారు చిరంతనమగు బ్రహ్మమును పొందుచుండిరి. పూర్వోక్తయజ్ఞముల నాచరించి యజ్ఞశిష్టకాలమున విహితాన్నభోక్తలకెట్లు బ్రహ్మప్రాప్తి? యన్నచో నట్టివారు ముముక్షువులగుచో

యథాశక్తివాయువును లోపలకుపిల్చి శ్వాసప్రశ్వాసముల నిరోధించుట యంతఃకుంభకమనియు, యథాశక్తిగా లోపలివాయువును వెలుపలకు విడిచి లోపలకు రాకుండ నిరోధించుట బహిఃకుంభకమనియు రెండు విధములు. ఈ ప్రాణాయామత్రయానువాదపూర్వకముగ నాల్గవదియగు కుంభకమును "ప్రాణాపానగతీరుద్ధ్వా" అనుదానిచే చెప్పుచున్నాడు. ముఖముయొక్కయు, నాసికయొక్కయు లోపలనుండువాయువు వెలుపలకు వెడలుట ప్రాణగతియనబడును. బహిర్నిర్గతమైనవాయువు లోపలప్రవేశించుట యపానగతి యనబడును. పూరకమున ప్రాణగతినిరోధము, రేచకమున యపానగతినిరోధము, కుంభకమునందు ప్రాణాపానగతుల నిరోధము అగునుగాన క్రమముగను యొకేసమయమునను శ్వాసప్రశ్వాసముల నిరోధించి ప్రాణాయామపరాయణులగుదురు. "అపరే" మరికొందరు "నియతాహారాః ప్రాణాన్ప్రాణేషుజుహ్వతి" ఆహారాది యోగసాధనవిశిష్టులై బాహ్యాంతరకుంభకాభ్యాసనిగృహీతములగు ప్రాణములయందు జ్ఞానేంద్రియకర్మేంద్రియరూపములగు ప్రాణములను హోమముచేయుచుండిరి (చతుర్థకుంభకాభ్యాసముచే దశవిధేంద్రియములను ప్రవిలాపనముచేయుచుండిరి) ఈ విషయమును సర్వమును పతంజలి సంక్షేపముగను విస్తృతముగను సూత్రించిరి-అందు సంక్షేపసూత్రము:-'తస్మిన్సతి శ్వాసప్రశ్వాసయోర్గతివిచ్ఛేదలక్షణః ప్రాణాయామః" ఆసనము స్థిరమైనతోడనే ప్రాణాపానధర్మములగు శ్వాసప్రశ్వాసలయొక్క గతి విచ్ఛేదరూపమగు (పురుషప్రయత్నమును విడచి స్వాభావికముగ ప్రవహించుట, క్రమముగను, యుగపత్తుగను

శాంకరభాష్యమ్:—

భుజో యాన్తి గచ్ఛన్తి బ్రహ్మ సనాతనం చిరన్తనం ముముక్షవశ్చేత్ కాలాతిక్రమాపేక్ష యేతి సామర్థ్యాద్గమ్యతే। నాయం లోకస్సర్వప్రాణిసాధారణోఽప్యస్తి యథోక్తానాం యజ్ఞానామేకోఽపి యజ్ఞో యస్య నాస్తి సోఽయజ్ఞస్తస్య కుతోఽన్యో విశిష్టసాధనసాధ్యః కురుసత్తమ। ॥౩౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

చిత్తశుద్ధిద్వారమున కాలాతిక్రమాపేక్షచే అనగా చిత్తశుద్ధిగలిగి దానివలన వివిదిష. దానివలన శ్రవణ మననద్వారమున నాత్మజ్ఞానమునుపొంది మోక్షమును పొందుదురని సామర్థ్యమువలన తోచుచున్నది. ఈయజ్ఞములలో నేదోయొకయజ్ఞమునైన నాచరింపనివానికి సర్వప్రాణిసాధారణమగు నీలోకమే ప్రాప్తింపదు. విశిష్టసాధనసాధ్యమగు లోకాంతర మెట్లు ప్రాప్తించును? ప్రాప్తించదు. ఇట 'కురుసత్తమ!' అనుసంబుద్ధి-కురుకులప్రధానుడగు నర్జుననకీయర్థమునందు బుద్ధిసమాధాన మనాయాసలభ్యమని చెప్పుటకు చెప్పబడెను. ॥౩౧॥

పురుషప్రయత్నవిశేషముచే నిరుద్ధమైనచో నట్టి నిరోధరూపమగు) ప్రాణాయామము అనుష్ఠేయము. వివరణ సూత్రము:- "బాహ్యాభ్యంతరస్తంభవృత్తిర్దేశకాలసంఖ్యాభిః పరిదృష్టో దీర్ఘసూక్ష్మః" బాహ్యవృత్తి బాహ్యగతినిరోధరూపముగాన పూరకమనబడును. ఆంతరవృత్తి అంతరగతినిరోధరూపముగాన రేచకమనబడును. ఈసూత్రమునందున బాహ్యశబ్దముచే రేచకము, ఆంతరశబ్దముచే పూరకము చెప్పబడునని కొందరిచే వ్యాఖ్యానింపబడెను. ఒకే సమయమున బాహ్యాభ్యంతరగతినిరోధము స్తంభవృత్తియై కుంభకమనబడును విధారకమను ప్రయత్నమువలన శ్వాసప్రశ్వాసములు రెండును యుగపత్తుగలేకపోవుట సిద్ధించును. ఇయ్యది పూర్వమువలె యాపూరణప్రయత్నాఘునిధారకముగాని, రేచనప్రయత్నాఘునిధారకముగాని గానేరదు. ఇకనేమనః?- ఎట్లు తప్తోపలమునందుంచబడిన జలముకప్పించినదియై యంతటను సంకోచము పొందునో యట్లే సహనశీలమగు వాయువు బలవద్విధారకప్రయత్నముచే నవరుద్ధక్రియకలదై శరీరమునందే సూక్ష్మభూతమై యుండును. ఇయ్యది పూరించునది గాదుగాన పూరకముగాదు. రేచించునదికాదుగాన నిది రేచకము కాదు. ఈవిధముగా ప్రాణాయామము మూడువిధములు. ఇవి దేశముచేతను, కాలముచేతను, సంఖ్యచేతను, పరీక్షితమై దీర్ఘసూక్ష్మసంజ్ఞ కలదియై యుండును. అనగ ఘనీభూతము, స్థూలమునగు పిండము (ముద్ద) ప్రచార్యమాణమై పల్చనై దీర్ఘము సూక్ష్మము నగును. అట్లే ప్రాణముకూడ దేశకాలసంఖ్యాధిక్యముచే నభ్యస్యమానమై దీర్ఘము సూక్ష్మమునగును. శ్వాసము హృదయమునుండి బయలువడలి నాసాగ్రసమ్ముఖమున ద్వాదశాంగుళపరిమితదేశమున సమాప్తమగును. అక్కడనుండియే తిరిగి హృదయముకొరకు ప్రవేశించునుగాన ప్రాణాపానగతి స్వభావసిద్ధము. అభ్యాసముచే గ్రమముగనాభివద్దనుండి యాధారచక్రద్వారమున బయల్వెడలి నాసికాంతమునకు ఇరువదినాలుగుయంగుళముల పరిమితిగాని, లేకముప్పదియారంగుళముల పరిమితిగాని కలప్రదేశమున పరిసమాప్తమగును. ఈవిధముగనె ప్రవేశముగూడ నంతపరిమితముగనే యగును. నాసికనుండి బయలువెడలువాయువు ప్రసరించు ప్రదేశమును తెలిసికొనుటకు వాయువులేని ప్రదేశమున నాసికాగ్రమునకు కొంతదూరమున సూక్ష్మమగుదూదిని యుంచి దానిచలనముబట్టి యాప్రదేశపరిమితిని తెలిసికొననగును. ఇట్లే లోపలకూడా పిపీలికాస్పర్శసదృశమగు స్పర్శచే నాపరిమితియునూహింపనగును. ఇదిదేశపరీతయనబడును. అట్లే రెప్పపాటుకాలములో నాల్గవవంతు కాలము క్షణమనబడును. ఈక్షణముల యొక్క పరిమాణము నిశ్చయింపనగును, స్వజానుమండలపర్యంతము మూడుమారులస్పృశించిన యా కాలము ఛోటికావచ్చిన్న కాలమగును. అదియే మాత్రాకాలము. అట్టి ముప్పదియారుమాత్రలచేనగు

కాలము ప్రథమోద్ఘాతమను మందకాలము. అట్టి కాలమును ద్విగుణీకృతము చేసినచో నాకాలము ద్వితీయోద్ఘాతమను మధ్యమకాలము. ఆకాలమే త్రిగుణీకృతమగుచో తృతీయమగు నాకాలము తీవ్రమనబడును. నాభిమూలమునుండి ప్రేరితమైన వాయువు విరిచ్యమానమై శిరస్సునందభిహతమగుట నుద్ఘాత మనబడును. ఇయ్యది కాలపరీక్ష యనబడును. ప్రణవజపావృత్తిభేదముచేగాని, శ్వాసప్రవేశగణనచేగాని సంఖ్యాపరీక్ష జేయదగును. కుంభకమునందు దేశవ్యాప్తి తెలియబడకపోయినను కాలసంఖ్యావ్యాప్తి తెలియబడును, పైవిధముగ నిరూపింపబడిన ప్రాణాయామము—ప్రతిదిన మభ్యసింపబడినదియై, దివస మాసక్రమముచే దేశకాల ప్రచయవ్యాపి యగుటచే దీర్ఘమై, పరమనైపుణ్యముగల సమాధిని పొందించునదగుటచే సూక్ష్మమని నిరూపింపబడెను. ఫలభూతమగు నాల్గవప్రాణాయామమును సూత్రించుచుండెను. "బాహ్యాభ్యంతర విషయాపేక్షీ చతుర్థః" బాహ్యవిషయమగు శ్వాసము రేచకము. ఆభ్యంతరవిషయమగు ప్రశ్వాస పూరకము. ఆరెంటికంటె యుగపత్తుగ బలవద్విధారకప్రయత్నమువలన నగునది కుంభకము. ఇదియు బాహ్యాభ్యంతరభేదముచే రెండువిధములు. ఆరెంటిని (పూరకరేచకముల) యపేక్షింపక కేవల కుంభకాభ్యాస పాటవముచే ననేకమారు లాయా ప్రయత్నములచే నగునది నాల్గవదియగు కుంభకము. ఇయ్యది బాహ్యాభ్యంతరవిషయము నాక్షేపించునది గాన తదనపేక్షమనబడును. ఈసూత్రమునకు వ్యాఖ్యాంతరము:— ద్వాదశాంగుళ పరిమితత్వాదికము బాహ్యవిషయ మనబడును. హృదయనాభిచక్రాదికము ఆభ్యంతర విషయ మనబడును. ఆరెంటిని యాక్షేపించి ప్రవృత్తమగు స్తంభరూపమగు గతివిచ్ఛేదము నాల్గవదియగు కుంభకమను ప్రాణాయామము. మూడవదియగు కుంభకము బాహ్యాభ్యంతరవిషయములను పర్యాలోచన చేయకయే సంభవించును. ఇదియే నీరెంటికి భేదము. పైవిధముగ చతుర్విధమగు ప్రాణాయామము 'అపానే జుహ్వతి ప్రాణం' అను సార్ధశ్లోకముచే నిరూపించబడెను. ఇంతవరకునైన గ్రంథముచే చెప్పబడిన ద్వాదశయజ్ఞవేత్తలకు కలుగు ఫలమును జెప్పుచున్నాడు. "సర్వే ప్యేతే యజ్ఞవిదః...బ్రహ్మసనాతనం" పన్నెండువిధములగు యజ్ఞములను తెలుసుకొనినవారు, యజ్ఞములను చేసినవారును, యజ్ఞములచే నశింపజేయబడిన కల్మషముకలవారు. యజ్ఞములను జేయగామిగిలిన కాలమునయున్న యన్నమమృతమనబడును. అట్టి యన్నమును భుజించువారును, వీరందరును సత్త్వశుద్ధిపూర్వకజ్ఞానప్రాప్తిద్వారమున సనాతనమగు బ్రహ్మమును బొందెదరు. సంసారమునుండి ముక్తులగుదురని యర్థము. ఈవిధముగ యజ్ఞముల నాచరించిన వారికి ఫలమును చెప్పి యజ్ఞముల నాచరింపనివారికి దోషమును జెప్పుచున్నాడు—"నాఽయం...... ......కురుసత్తమ" నిరుక్తములగు యజ్ఞములలో నొక యజ్ఞమైన నాచరించనివాడు సర్వనింద్యుడగుట వలన నట్టివానికి స్వల్పసుఖముకల యీమనుష్యలోకమే ప్రాప్తింపదు అట్టిచో ననేకసుకృతసాధనములచే సాధింపదగిన స్వర్గాదిలోకము అట్టివారికి యెటులప్రాప్తించును ? ప్రాప్తించనేరదు. ॥౩౧॥

శంకరానందీయము:— పాపక్షయమును కోరునట్టి ముముక్షువునకు ప్రాణాయామముగూడ యజ్ఞరూపమే. కాన నదియు ముముక్షువునకు కర్తవ్యమని సూచించుటకు "అపానే జుహ్వతి" అనుశ్లోకముచే జెప్పుచుండెను.

కొందరు ముముక్షువులు వాయుప్రవేశనాడియందు ప్రాణవృత్తిని హోమముచేయుచుండిరి. అనగా నాసికాద్వయమునందు తత్తత్కాలమును దెలిసికొని పూరకమనెడి ప్రాణాయామమును చేయుచుండిరని యర్థము. అట్లేవ కొందరు వాయునిర్గమననాడియందపానవృత్తిని హోమము చేయుచుండిరి. (రేచకమను ప్రాణాయామమును చేయుచుండిరని యర్థము. ముఖనాసికలచే వెలుపలకు వాయువుయొక్క గమనము ప్రాణగతియనియు, ముఖనాసికలచే లోపలకు వాయువుయొక్క గమనము అపానగతియనియు జెప్పబడును. కొందరు అట్టి ప్రాణాపానగతులను నిరోధించి కేవలము కుంభకమనెడి ప్రాణాయామమును చేయుచుండిరని యర్థము.

లేక మఱికొందరు ప్రాణగతి యనగ ముఖనాసికలచే వాయువుయొక్క నిర్గమనము (వెలుపలకు వచ్చుట) ప్రాణగతియనియు, ముఖనాసికలచే వాయువుయొక్క అంతఃప్రవేశ మపానగతియనియు, ఇట్టి ప్రాణాపానగతులను త్రికూటమునందు (భ్రూమధ్యదేశమునందు, నిరోధించి పిదప హృదయమున ప్రాణమునం దపానమును, అట్లే అపానమునందు ప్రాణమును హోమముచేయుచుండిరి.) అనగా ప్రాణముతో అపానమును, అపానముతో ప్రాణమును ఏకీభావమును పొందించుచుండిరి. అట్లు పొందించుటచే సర్వనాడులయందుండు సర్వపాపములు భస్మమగునని యర్థము.

మరికొందరు ముముక్షువులు స్వల్పాహారముకలవారై క్షీరాద్యల్పాహారముచే నంతర్వాయువుల యొక్క వశ్యత్వమును సంపాదించుట కంతర్వాయువులను వాయుభేదములయందు హోమమును జేయుచుండిరి. అనగా వస్తి, ధౌతి మొదలగు క్రియలచే నంతశ్శోధనను జేయుచుండిరని యర్థము. ఇట్లే దైవాదియజ్ఞముల నియతముగ నాచరించెడివారలకు ఫలమును "సర్వేపి" అనుదానిచే చెప్పుచుండెను. ఈ జెప్పబడిన వారందరు దైవాదియజ్ఞముల నమష్ఠించినవారును, యజ్ఞానుష్ఠానానంతరభావియగుటవలన వీరియన్నము యజ్ఞశిష్టమనబడును. కనుకనే ఆయన్న మమృతమనబడును. అట్టి యన్నము భుజించువారలు యజ్ఞశిష్టామృత భుక్కులనబడుదురు. లేక యజ్ఞానుష్ఠానముచే మిగిలినయన్నము నిత్యమగుటవలన భోజనసంబద్ధమగుటవలన నమృతశబ్దముచే జెప్పబడును. అట్టి కాలమునందు భుజించువారలై అనగా యజ్ఞానుష్ఠానముచే జ్ఞానప్రతిబంధకములగు నిఖిల పాపముల నశింపజేసుకొనినవారై సద్గురువుయొక్క సకృదుపదేశమాత్రముచేతనే సనాతనము, నిత్యము, సచ్చిదానందైకరసము నగు బ్రహ్మమును పొందుచుండిరి. ఏదో యొక ప్రతిబంధకవశమున జ్ఞానము కలుగనిచో క్రమముగ ముక్తులగుదురని యభిప్రాయము. ఈ చెప్పబడినయజ్ఞములలో నేదోయొకయజ్ఞమునైన నాచరించనట్టిదుశ్శీలుడు, దుర్భగుడు నగునట్టివానికి "నాయం" అనుశ్లోకముచే మోక్షసాధనమగు ఈచెప్పబడినయజ్ఞములలో నొకదానినైన నాచరించని మోక్షధర్మ శూన్యుడగుదుర్బుద్ధికలవానికి మోక్షసంపాదనయోగ్యమగు యీమనుష్యజన్మమే ప్రాప్తించదు. అట్టి అధర్మనిష్ఠున కసాధారణకారణసాధ్యమగు దైవ (దేవలోక)జన్మముగాని, బ్రాహ్మ (బ్రహ్మలోక)జన్మముగాని, శైవ (శివలోక)జన్మముగాని యేకారణమువలన ప్రాప్తించును ? ప్రాప్తించనేరదని యర్థము.

శ్రీధరీయము:- "అపానే జుహ్వతిప్రాణం ప్రాణేఽపానం తథాపరే" పూరకరేచకములు ఆవర్త్యమానములగుచుండ "హంసః-సోహం" అని యనులోమముగను, ప్రతిలోమముగను యభివ్యజ్యమానమగు యజపామంత్రముచే దత్త్వంపదార్థైక్యమును భావించుచుండిరని యర్థము. ఈ విషయము యోగశాస్త్రమున నీవిధముగ జెప్పబడెను "సకారేణ బహిర్యాతి హకారేణ విశేత్పునః । ప్రాణస్తత్ర స ఏవాహం హంస ఇత్యనుచింతయేత్॥" (ప్రాణవాయువు సకారోచ్చారణమున బయలకు వెడలును. హకారోచ్చారణమున లోనికి బ్రవేశించును. ఆ సమయమున "స ఏవాహం సోహం" అని ధ్యానించవలెను.) "ప్రాణాయామపరాయణాః" అను శ్లోకముచే ప్రాణాయామయజ్ఞులు చెప్పబడుదురు. అనగా- "ద్వౌభాగౌ పూరయేదన్నైస్తోయేనైకం ప్రపూరయేత్ । మారుతస్య ప్రచారార్థం చతుర్థ మవశేషయేత్॥" (రెండుభాగములు అన్నముతోను యొకభాగము యుదకముతోను పూరించి మారుతప్రచారమునకు నాలుగవభాగమును మిగల్చవలెను) అనువచనోక్తమగు నియతాహారము కలవారు ప్రాణాపానగతుల నిరోధించి ప్రాణాయామపరాయణులై "ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి" ఇంద్రియములను ప్రాణములయందు హోమము చేయుచుండిరి. అనగా కుంభకమునందు సర్వప్రాణములు ఏకీభావమును పొందును గాన నట్టికుంభకమున యింద్రియములు లీనములై యుండ దానినే హోమముగ దలచెదరని యర్థము. ఈ విషయము యోగశాస్త్రమున యిట్లు చెప్పబడెను:— "యథాయథా సదాభ్యాసాన్మనసః స్థిరతా భవేత్ । వాయువాక్కాయదృష్టీనాం స్థిరతాచ తథాతథా" (సదాభ్యాసవశమునమనస్సునకు స్థిరత్వము

చేకూరినకొలది అట్టి ఆస్థైర్యమునుబట్టి వాయువు, వాక్కు, దృష్టి వీటికి స్థైర్యము చేకూరుచుండును. ఈ విధముగ నిరూపించబడిన ద్వాదశయజ్ఞములకు ఫలమును జెప్పుచున్నాడు "సర్వేప్యేతే... ....యాంతి బ్రహ్మ సనాతనం" ఈ యజ్ఞములను తెలిసికొనినవారును, లేక యజ్ఞములను జేయువారును, యజ్ఞములచే నశింపజేయబడిన పాపములు కలవారును, (యజ్ఞశిష్టాన్నమమృత మనబడును.) అట్టియన్నమును భుజించువారును జ్ఞానప్రాప్తిద్వారమున నిత్యమగు బ్రహ్మను పొందుదురు. ॥౩౧॥

పరమార్థప్రప:— మరియు మూడు యజ్ఞముల నీశ్లోకమున జెప్పుచున్నాడు-కొందరు "అపానే... పరాయణాః" అధోవృత్తియం దూర్ధ్వవృత్తిని పూరకమను హోమము జేయుచుండిరి. (అనగా పూరక కాలమున ప్రాణము నపానముతో నేకము చేయుచుండిరని యర్థము. అట్లే కుంభకముచే ప్రాణాపానముల నూర్ధ్వాధోగతుల నిరోధించి రేచక కాలమున యపానమున, ప్రాణములను హోమముచేయుచుండిరి. ఈ విధముగ రేచక పూరక కుంభకములచే ప్రాణవాయువును వశముజేసుకొని ప్రాణాయామమే గతి కలవారగుదురు. పైవిషయమునే యాథర్వవల్లీశ్రుతియు నిట్లు జెప్పుచున్నది:— "ఆత్మా దేవానాం భువనస్య గర్భో యథావశం చరతి ఏష దేవః ఘోషా ఇదం యస్య శృణ్వేత రూపం తస్మై వాతాయ హవిషా విధేమ" దీనికి భాష్యము — "తస్మై వాతాయ ప్రాణముఖ్యాయ" వాయుర్వై గౌతమ సూత్రం, తథా వాయుర్వై క్షేపిష్ఠా దేవతా, తథా వాయో త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి" ఇత్యాది శ్రుతేః వాతాయ హిరణ్యగర్భాయ హవిషా హవిర్ద్రవ్యేణ యథోచితాహారరూపేణ విధేమ పరిచరేమ. తస్మై। కస్మై? యస్య ఇదమనుభూయమానం రూపం ఘోషా అనాహతధ్వనయః శృణ్వేత శ్రవణవిషయీక్రియేత। య ఏష ప్రాణలక్షణో దేవో వశంచరతి వశవర్తీ భవతి। కింభూతో దేవః దేవానామాత్మా అంతర్యామీ న కేవలం దేవానాం, భువనస్య గర్భో బీజరూపః" (యే ప్రాణవాయువుయొక్క యనాహతధ్వని వినబడుచున్నదో, ప్రాణరూపుడైనదేవుడు వశవర్తియగుచున్నాడో, సర్వదేవతలకు నంతర్యామియేగాక భువనమునకు బీజరూపుడో, అట్టి ప్రాణముఖ్యుడు. హిరణ్యగర్భరూపుడునగు వాయువుకొరకు యథోచితాహారరూపమగు హవిస్సుచే పరిచర్య చేయుదుము. అని సముదితార్థము.) ॥౩౧॥

శాంకరీయము:— పదునొకొండవయజ్ఞము నీశ్లోకమున జెప్పుచుండెను. మరికొందర రపానవృత్తియందు ప్రాణవృత్తిని యుంచెదరు. అనగా పూరకమనెడి ప్రాణాయామము ననుష్ఠించెదరు. అట్లే ప్రాణవృత్తియం దపానవృత్తిని యుంచెదరు అనగా రేచకమనెడి ప్రాణాయామము ననుష్ఠించెదరు. ముఖమువలన, నాసికవలన వాయునిర్గమనము ప్రాణగతియనబడును. దానికి తల్లకిందుగ నధోనిర్గమన మపానగతియనబడను అట్టి ప్రాణాపానగతుల నరికట్టినవారు కుంభకప్రాణాయామతత్పరులగుదురు.

పండ్రెండవయజ్ఞము నీశ్లోకముచే చెప్పుచుండెను. మరికొందరు విషయభోగములను నిగ్రహించినవారై "ప్రాణాన్" మనస్సుతోగూడిన యింద్రియములను "ప్రాణేషు" మనశ్చిత్తాహంకారముల యందు ప్రవిలాపనము ను జేయుచుండిరి. పూర్వమునందు బుద్ధిని గ్రహించుటవలన నిచట బుద్ధిని గ్రహించ నవసరము లేదు. కనుకనే యిచట "ప్రాణేషు" అనుశబ్దమునకు మనశ్చిత్తాహంకారములే యర్థము. అనగా నింద్రియములను సంకల్పాత్మక మనస్సునందు లయింపజేసి యట్టిమనస్సును స్మరణాత్మక చిత్తమునందు, అట్టి త్తము నహంకారమునం దుపసంహరించుదురు, అట్టి యభిమానరూపమగు నహంకారము- కట్టెల నన్నిటిని తగులబెట్టి భస్మమొనరించినయగ్ని తగులబెట్టదగినదేదియు లేనితరి స్వయముగా శాంతించినట్లు యభిమంతవ్యమేదియు లేనందున స్వయముగ లయమును పొందును. అట్టి యహంకార లయమునందెవరికి సమాధిబుద్ధికలదో వారాభిమానికు లనబడుదురు. అట్టి యాభిమానికులు పూర్వమునందు చెప్పబడిన బుద్ధియోగులుకంటె నికృష్టులు (తక్కువవారు). ఇట్టి యాభిమానికుల నుద్దేశించి వాయువీయమునందు "సహస్రం త్వాభిమానికాః" అభిమానికులు వెయ్యిమన్వంతరములు

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే ।
కర్మజాన్విద్ధి తాన్సర్వా నేవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥ ॥౩౨॥

పదవిభాగము:— ఏవం-బహువిధాః- యజ్ఞాః- వితతాః- బ్రహ్మణః- ముఖే- కర్మజాన్- విద్ధి- తాన్- సర్వాన్- ఏవం- జ్ఞాత్వా-విమోక్ష్యసే.

ప్రతిపదార్థము:— ఏవం=పూర్వమునందు చెప్పబడిన; బహువిధాః=అనేకప్రకారములైనః యజ్ఞాః =యజ్ఞములు; బ్రహ్మణః = వేదముయొక్క; ముఖే = ద్వారమునందు; వితతాః = విస్తీర్ణమైనవి; తాన్ = ఆ; సర్వాన్ = నిఖిలయజ్ఞములను; కర్మజాన్ = కాయిక వాచిక మానసికకర్మలవలన జనించిన వానిగ; విద్ధి = తెలిసికొనుము; ఏవం = ఇట్లు; (యజ్ఞములు కర్మలవలన జనించునవి. నేను వ్యాపార రహితుడనని; జ్ఞాత్వా = తెలిసికొని,) అశుభాత్ = (ఈపదమధ్యాహార్యము) అశుభరూపమగు సంసారమునుండి విమోక్ష్యసే = విడువబడగలవు. ॥౩౨॥

శాంకరభాష్యమ్.—

ఏవమితి । ఏవం యథోక్తా బహువిధా బహుప్రకారా యజ్ఞా వితతా విస్తీర్ణా బ్రహ్మణో వేదస్య ముఖే ద్వారే వేదద్వారేణావగమ్యమానా బ్రహ్మణో ముఖే వితతా ఉచ్యంతే । తద్యథా — 'వాచి హి ప్రాణం జుహుమః' ఇత్యాదయః। కర్మజా న్కాయికవాచికమానస

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈ చెప్పఁబడిన యజ్ఞములను నీవూహించి చెప్పుచుంటివా? అనుశంకను తొలగించుటకు ఈయజ్ఞములు వేదమూలకములగుటచే నుత్ప్రేక్షామూలకములు కావని 'ఏవం' అనుశ్లోకముచే చెప్పుచుండెను.

విగతజ్వరులై యుండెదరని చెప్పఁబడెను. ఇచ్చట భౌతికమగు యాగము చెప్పబడలేదు. భౌతికయోగానుష్ఠాతల నుద్దేశించియే వాయవీయమునందు "భౌతికాస్తు శతంపూర్ణం" భౌతికయోగానుష్ఠాతలు నూరు మన్వంతరములు విగతజ్వరులై యుండెదరని చెప్పఁబడెను వీరందరును యజ్ఞానుష్ఠాతలే. యజ్ఞముచే నశింపఁజేయబడిన కిల్బిషము కలవారు సర్వయజ్ఞములు పాపనాశనముకొరకే సమర్థమైనవి. కాని సాక్షాత్తు మోక్షముకొఱకు సమర్థమైనవికావని యర్థము

ఈచెప్పఁబడిన యజ్ఞములలో నేదైన నొకయజ్ఞమునైన నాచరించుట కశక్తులనుకూర్చి చెప్పుచుండెను. పంచయజ్ఞ మహాయజ్ఞముల నాచరించగ మిగిలినయన్నము అమృతమనఁబడునును. అట్టి యన్నమును యెవరుభుజించెదరో వారును చిత్తశుద్ధిద్వారమున సనాతనమగు బ్రహ్మమును పొందెదరు పూర్వమునందు చెప్పబడిన 12 యజ్ఞములలో నేదోయొక యజ్ఞముకాని, పంచమహాయజ్ఞములుకాని లేనివాని కిలోకమే లేదు. అనగా నీలోకమునందు ప్రాప్తించు సుఖమే లేదు. ఇక నాత్మలోక మెట్లు ప్రాప్తించును? ఎట్లును ప్రాప్తించనేరదు. ॥౪౦॥

— ♦ ౪వ అధ్యాయము — ౩౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:- "ఈయజ్ఞము లన్నియు నూహాకల్పితములుగావు. వేదప్రమాణకములు అని యీశ్లోకమున జెప్పుచున్నాడు. "ఏవం.........ముఖే "పూర్వోక్తములు బహుప్రకారములుగల యజ్ఞములు (బ్రహ్మముఖమునందు) వేదద్వారమున విస్తృతములైనవని తెలియబడినవి. (ఆవేద

శాంకరభాష్యమ్ :—

కర్మోద్భవాన్ విద్ధి తాన్ సర్వా ననాత్మజాన్ । నిర్వ్యాపారో హ్యాత్మా । అత ఏవం జ్ఞాత్వా విమోక్ష్యసేఽశుభాత్ । న మద్వ్యాపారా ఇమే నిర్వ్యాపారోఽహ ముదాసీన ఇత్యేవం జ్ఞాత్వాఽస్మా త్సమ్యగ్దర్శనా న్మోక్ష్యసే సంసారబంధనా దిత్యర్థః । ౩౨

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ఈవిధముగ ననేకవిధములగు యజ్ఞములు వేదముయొక్క ముఖమునందు విస్తీర్ణమైనవి. అనగా (వేదద్వారమున తెలియబడుటవలన వేదముఖమున విస్తీర్ణమైనవి) అని చెప్పఁబడుచున్నవి. అది యెట్లనిన "ఏతద్ధస్మ వై తత్పూర్వే విద్వాంస ఆహుః" (దీనిని ప్రాచీనవిద్వాంసులు చెప్పిరి, అని యుపక్రమించి "వాచి హి ప్రాణం జుహుమః" (వాక్కునందు ప్రాణమును హోమముచేయుచుంటిమి) అని జ్ఞానశక్తిగల విషయమునందు (వాక్కునందు) క్రియాశక్తిగల విషయప్రాణముయొక్క యుపసంహార మిశ్రుతియందు వివక్షితము. జ్ఞానశక్తికల వాగాదులు, క్రియాశక్తిగల ప్రాణాదులు పరస్పర ముత్పత్తిప్రళయములుకలవగుటచే నవి లేనిచో యధ్యయనమే సిద్ధించదని యర్థము. కాయికవాచికమానసరూపమగు కర్మములవలన నీయజ్ఞములు జనించునని తెలిసికొనుము. అనగా కర్మము లనాత్మరూపములు. అట్టియనాత్మరూపములగు కర్మములవలననే నీయజ్ఞములు జనించును. ఆత్మయన్ననో వ్యాపారశూన్యము (క్రియారహితము) కాన నిట్లు తెలిసికొనిన సంసారబంధనమువలన నీవు ముక్తుడవగుదువు. (అనగా "ఇవన్నియు నా వ్యాపారములు కావు. నేను నిష్క్రియుఁడను. ఉదాసీనుఁడను" అని తెలిసికొనినచో నిట్టి సమ్యగ్దర్శనమువలన సంసారబంధమునుండి విడవబడుదువు.) ముక్తుడ వగుదువనుట. ॥౩౨॥

వాక్యములనిట గ్రంథవిస్తరభీతిచే నుదాహరించుటలేదు.) "కర్మజాన్విద్ధి తాన్సర్వాన్" ఆయజ్ఞములను కాయిక వాచక మానసిక కర్మలవలన జనించువానిగను, ఆత్మ నిర్వ్యాపారమైనది గాన యాత్మజన్యములు గావనియును తెలిసికొనుము. ఇట్లాత్మస్వరూపుడనగు నే నుదాసీనుడనని దెలిసికొనిన యీసంసారసాగరమునుండి విముక్తుడవు కాగలవు. ॥౩౨॥

శంకరానందీయము :— పూర్వోక్తములగు యజ్ఞములన్నియు వేదప్రతిపాదితములు. "యజ్ఞవిదో యాంతిసనాతనం" (యజ్ఞవేత్తలు బ్రహ్మమును పొందెదరు.) అను ప్రమాణవాక్యము ననుసరించి యజ్ఞములకుకూడ సాక్షాన్మోక్షసాధనత్వము ప్రతీయమానమగుచున్నది. కాన నిక జ్ఞానసాధనప్రయాసమెందులకు?" అను నాశంకమిద జెప్పుచున్నాడు. "కర్మజాన్.........విమోక్ష్యసే" యజ్ఞాదికర్మలు- "న కర్మణా న ప్రజయా" అను బహుశ్రుతివిరోధము వాటిల్లును గావ నిత్యమగు మోక్షఫలమునిచ్చునని జెప్పుట యసంగతమగును. ఇక ననిత్యములగు యజ్ఞాదులు యనిత్యఫలమునే యొసంగును. "క్రియా కుర్వద్ధి కారకం" అను స్మృత్యనుసారము యజ్ఞములను కర్మలవలనను, కర్మకారకములవలనను పుట్టునవిగా దెలిసికొనుము. "యజ్ఞములు వాగాదీంద్రియవ్యాపారజన్యములేయైనను యపూర్వము" లందువా? యవి యపూర్వములైనను, పూర్వములైనను కర్మలుగాన వాటినుండి కర్మత్వము తొలగనేరదు. కనుకనే యనిత్యఫలకములేగాని నిత్యఫలప్రదములు కానేరవు. అని పైవిధమున తెలిసికొని నిత్యఫలప్రదమగు జ్ఞానమును సంపాదించినచో సంసారబంధమునుండి ముక్తుడవు కాగలవు. ॥౩౨॥

గీ॥ శ్రేయాన్ ద్రవ్యమయా ద్యజ్ఞా ద్జ్ఞానయజ్ఞః పరన్తప! ।
సర్వం కర్మాఖిలం పార్థ! జ్ఞానే పరిసమాప్యతే ॥ ॥33॥

పదవిభాగము:— శ్రేయన్- ద్రవ్యమయాత్- యజ్ఞాత్- జ్ఞానయజ్ఞః- పరన్తః! సర్వం- కర్మ- అఖిలం- పార్థ! జ్ఞానే- పరిసమాప్యతే । ॥33॥

ప్రతిపదార్థము :— హే పరన్తః! = శత్రువులను తపింపజేయు నోయర్జునా!; ద్రవ్యమయాత్ = ద్రవ్యమనెడి సాధనములచే సాధింపదగిన; యజ్ఞాత్ = యజ్ఞముకంటె; జ్ఞానయజ్ఞః = జ్ఞానమనెడి యజ్ఞము; శ్రేయన్ = ప్రశస్యతరము; హేపార్థ = కుంతీపుత్రుడవగు నోయర్జునా!; సర్వం = సమస్తమైన; అఖిలం = నిఖిలమగు; కర్మ = కర్మము జ్ఞానే = (సర్వతస్సంప్లుతోదకస్థానీయమగు) జ్ఞానమునందు; పరిసమాప్యతే = అంతర్భవించుచున్నది. ॥33॥

శాంకరభాష్యమ్:—

బ్రహ్మార్పణమిత్యాదిశ్లోకేన సమ్యగ్దర్శనస్య యజ్ఞత్వం సమ్పాదితం, యజ్ఞాశ్చానేక ఉపదిష్టా స్తైస్సిద్ధపురుషార్థప్రయోజనైః జ్ఞానం స్తూయతే। కథం? శ్రేయానితి । శ్రేయాన్ద్రవ్యమయా ద్ద్రవ్యసాధనసాధ్యా ద్యజ్ఞా ద్జ్ఞానయజ్ఞః హే పరన్తప! ద్రవ్యమయోహి యజ్ఞః

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇంతవరకగు గ్రంథముచే కర్మయోగ మనేకధా చెప్పబడెను అది విని యర్జునుడు శ్రేయస్సాధనమెల్ల కర్మమే యనుజ్ఞానముచే కేవల జ్ఞానము నాదరింపకుండెనని శ్రీకృష్ణపరమాత్మ యూహించి 'బ్రహ్మార్పణం' అను శ్లోకముచే సమ్యగ్దర్శనమునకు యజ్ఞత్వమును సంపాదించెను అనంతరమున ననేకయజ్ఞముల నుద్దేశించెను. ఆయజ్ఞములన్నిటికి పురుషార్థమనెడి ప్రయోజనము సిద్ధమే. అట్టి సిద్ధమైన పురుషార్థముకల యజ్ఞములచే సమ్యగ్జ్ఞానమును స్తుతిచేయుచుండెను. అది యెట్లనిన? ద్రవ్యము, స్వాధ్యాయము అనెడి సాధనములచే సాధింపదగిన యజ్ఞముకంటె ఓయర్జున ! జ్ఞానయజ్ఞము శ్రేష్ఠతరము. ఎందువలననెదవా? ద్రవ్యసాధ్యమగు యజ్ఞము ఫలజనకము. జ్ఞానయజ్ఞమన్ననో ఫలజనకముగాదు. ఏది ఫలజనకమో అది ఫలమును పుట్టించి నశించును. ఫలమన్ననో జన్యమగుటచే ఏది జన్యమో యది యనిత్యమను వ్యాప్తిచే ఫలమున్ను యనిత్యమే. మోక్షమన్ననో స్వస్వరూపముగ నవస్థానము. అది నిత్యసిద్ధము. నిత్యసిద్ధమైనను యవిద్యచే గప్పబడినది. యట్టి ప్రతిబంధకమగు నవిద్యను తొలగించి నిత్యసిద్ధమగు స్వస్వరూపము నభివ్యక్తపరచుటచే జ్ఞానయజ్ఞ మభివ్యంజకముకాని, మోక్ష

—♦ ౪ వ అధ్యాయము — ౩౩శ్లోక వ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— అన్నివిధములగు యజ్ఞములకుతుల్యావన్ని ర్దేశమువలన కర్మజ్ఞానములకు సామ్యము ప్రాప్తించుచుండ జ్ఞానమునకు ప్రాశస్త్యసంపాదనమునకై యీ శ్లోకమును జెప్పుచున్నాడు. "శ్రేయాన్...—పరంతప" ద్రవ్యోపలక్షితము, జ్ఞానశూన్యము, సంసారఫలకమునగు యజ్ఞముకంటె సాక్షాన్మోక్షఫలము కలదగుటచే జ్ఞానయజ్ఞమే ప్రశస్యతరమైనది. అట్లగుటవలన 'సర్వంకర్మ" ఇట్టి

శాంకరభాష్యమ్ —

ఫలస్యారమ్భకో జ్ఞానయజ్ఞో న ఫలారమ్భకోఽతః శ్రేయాన్ ప్రశస్యతరః । కథం ? యతస్సర్వం కర్మ సమస్తమఖిలమప్రతిబద్ధం పార్థ ! జ్ఞానే మోక్షసాధనే సర్వతస్సంప్లుతోదకస్థానీయే పరిసమాప్యతేఽన్తర్భవతీత్యర్థః । 'యథా కృతాయవిజితాయాధరేయాస్సంయన్త్యేవ మేనం సర్వం తదభిసమేతి యత్కించిత్ప్రజాస్సాధు కుర్వన్తి యస్తద్వేద యత్స వేద ।' (ఛాం-4-1-4) ఇతిశ్రుతేః । ॥33॥

శాంకరభాష్యతత్త్వబోధినీ —

మును పుట్టించునదిగాదు. కాన ననిత్యఫలజనకమగు ద్రవ్యయజ్ఞముకంటె నిత్యసిద్ధమోక్షాభివ్యంజకమగు జ్ఞానయజ్ఞము శ్రేష్ఠతరము. అదిఎట్లనిన? ఓ యర్జునా! అగ్నిహోత్రాది సమస్తకర్మము 'అవిద్యమానం ఖిలం శేషోఽస్యేత్యఖిలం' అను వ్యుత్పత్తిచే సిద్ధమగు మహత్తరకర్మము. అనగా ప్రతిబద్ధములుకాని యావత్కర్మములు సర్వతస్సంప్లుతోదకస్థానీయమును, మోక్షసాధనము నగు జ్ఞానమునం దంతర్భవించుచున్నవి. ఈవిషయమై ఛాందోగ్యశ్రుతియే ప్రమాణము.

ఆశ్రుతియేదనిన ? "యథా కృతాయవిజితాయాధరేయాస్సంయన్త్యేవమేవ సర్వం తదభిసమేతి యత్కించిత్ప్రజాస్సాధు కుర్వన్తి యస్తద్వేద యత్స వేద" జానశ్రుతి యను యొక రాజు సర్వదా అన్నదానరతుడై యొకానొక సమయమున "నేనీ యన్నదానమువలన కృతార్థుడను" అని గర్వించి ప్రాసాదమున కూర్చుండియుండ యీయన్నదానమునకు సత్తుమహర్షులు సంతసించి యీజానశ్రుతి యన్నదానమువలననే కృతార్థుడనుకొనుచుండెను. ఇంతమాత్రముచే నితడు కృతార్థుడు కానేరడని తలంచి యీజానశ్రుతిని కృతార్థునిగ జేయదలచి హంసరూపము నామహర్షులు దాల్చి జానశ్రుతి ప్రాసాదము మీదుగ గమనము కలవారై "ఈజానశ్రుతిరైక్వుడా" అనిమాత్రము పలికి తామేగిరి. ఆవాక్యమును జానశ్రుతి విని నాకన్న గొప్పవాడు రైక్వుడను వాడొకడు కలడు ? అని చింతించుచు నారైక్వుని వెదకి శిష్యభావమును

పశుసోమచయనాది రూపమగు అఖిల శ్రౌతకర్మము, ఉపాసనాదిరూపమగు నఖిలస్మార్తకర్మముకూడ బ్రహ్మాత్మైక్య సాక్షాత్కారరూపమగు జ్ఞానమునందు ప్రతిబంధక్షయద్వారమున పర్యవసించును. "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన, ధర్మేణ పాప మపనుదతి" అను శ్రుతులుగూడ నీ యభిప్రాయమునే చెప్పుచున్నవి. నీవిషయమునే "సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవత్" (అశ్వము దుక్కిదున్నుట కుపయోగించుక దైనను యోగ్యతావశమున రథములాగుట కుపయోగింపబడునటుల యజ్ఞదానాద్యాశ్రమోచితకర్మలు జ్ఞానోత్పాదనమునకై యపేక్షితము లగుచున్నవి కాన జ్ఞానమున కాశ్రమోచిత కర్మాపేక్ష నీవిధమునకలదు.) అను న్యాయముకూడ జెప్పుచున్నది.

శంకరానందీయము;- అనిత్యఫలదములు, వ్యవహితసాధనములు నగు దైవాదియజ్ఞముల కంటె సాక్షాన్మోక్షసాధనమగుటవలన "బ్రహ్మార్పణం" అనుమంత్రముచే వర్ణింపబడిన జ్ఞానయజ్ఞ మెక్కు

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పొంది యతనిని తాను దేనివలన కృతార్థుఁడగునో దానినుపదేశింపుమని వేడ నారైక్వ్యుఁడనుగ్రహము కలవాఁడై యాజానశ్రుతికి బ్రహ్మజ్ఞానము నుపదేశించి పైనుదహరించిన శ్రుతిని చెప్పెను. ద్యూతమునందుండొక యయఃఖండమునకు (వినుపగుండునకు) నాలుగు పలుకలుండును. ఒక పలకయందు నాలుగు గీటులుండును. అట్లు నాలుగు గీట్లుకల పలకకు కలియని పేరు. రెండవపలకయందు మూడుగీట్లుండును. మూడుగీట్లుగలపలకకు 'త్రేత'' అనియు, అట్లే రెండు గీట్లుగల పలకకు 'ద్వాపర' అనియు, ఒక గీటుకల పలకకు 'కృత' యనియు పేరు. ద్యూతమాడువారాగుండును త్రిప్పి నేలపైచినచో నాలుగీట్లుకల పలక యెవరివలన పైకి తిరుగపడునో వారాద్యూతమునం దితరులను జయించినవారగుదురు. అదియెట్లనిన? ఒకటి రెండులోను, రెండు మూడులోను. మూడు నాలుగులో నంతర్భవించుటచే, మూఁడు, రెండు, ఒకటి యగునంకములు తిరిగినవారు జయించబడిన వారగుదురు. అట్టి కృతాయమనెడి ద్యూతమునందు జయముకలవానికొరకు మూఁడు, రెండు, ఒకటి యంకములుకల త్రేతా, ద్వాపర కలియను సంజ్ఞలు కల ద్యూతములు మహాసంఖ్యయం దవాంతరసంఖ్య లంతర్భావమును తప్పక పొందుటవలన నంతర్భావమును పొందును. అట్లే జ్ఞానముకల పురుషుని నిఖిలప్రజలేసాధుకర్మము నాచరించిరో యాసర్వము పొందుచున్నది. నిఖిలప్రాణికృతపుణ్యకర్మఫలభాక్కగు జ్ఞాని యెవరనెదవా? ఆరైక్వుఁడేతత్త్వమును తెలిసికొనెనో ఆతత్త్వము నెవఁడు తెలిసికొనునో అట్టిపురుషుని ఇతరులచే నాచరించబడిన పుణ్యకర్మలు పొందునని శ్రుతికూడ బోధించుచున్నది. కాన జ్ఞానమునందు నిఖిలకర్మము లంతర్భావమును పొందుచున్నవి ॥33॥

నదియని ఈశ్లోకమున జెప్పుచున్నాడు. ద్రవ్యమంత్రతంత్రక్రియాశ్రమసాధ్యము, అనిత్యాల్పస్వర్గాదిఫలమునకు హేతువు నగు దైవాదియజ్ఞజాతముకంటె జ్ఞానయజ్ఞము, నిత్యనిరంతరానందరూపమోక్షఫలము నిచ్చునదగుటవలన శ్రేష్ఠతరమైనది. పురుమునకు కర్తవ్యమగు శ్రౌతము, స్మార్తము, లౌకికము నగు సర్వకర్మ నిశ్శేషముగ జ్ఞానమునందు సమాప్తమగును. (నదినిదాటి అవలియెడ్డునకు వెళ్లనిచ్ఛగించువాఁ డావలియొడ్డుఁజేరినచో వానికి వెళ్లదగిన ప్రదేశములేనటున జ్ఞానముపొందినవానికి చేయదగిన కర్మమేదియు లేదని యర్థము)

లేక, "జ్ఞానే సంప్రాప్తే" జ్ఞానము ప్రాప్తించగనే "సర్వం కర్మ" బ్రహ్మకల్పశతములనుండియు నార్జించినదియు సంచితరూపము, ఆగామిరూపము, ప్రవృత్తఫలకము, అప్రవృత్తఫలకమునగు సర్వకర్మము "అఖిలం సమాప్యతే" సూర్యప్రభచే చీకటివలె జ్ఞానశక్తిచే నిశ్శేషముగ నిర్మూలించబడును.

లేక "యథా కృతాయవిజితాయాధరేయాః సంయన్తి" (జూదమునందు గెలుపొందినవానికి ఓడినవారు ధనమునిచ్చునటుల) అనుశ్రుత్యుక్తరీతిని పుణ్యాత్ములచే చేయబడిన యజ్ఞదానతపోవ్రతాదిరూపమగు సమస్తపుణ్యము-జ్ఞానము ప్రాప్తించినచో నాజ్ఞానిచే నిశ్శేషముగ పొందబడును. (జ్ఞానప్రాప్తిచే విద్వాంసుఁడు సర్వకర్మానుష్ఠాతయే యగునని యర్థము.) ॥33॥

గీ॥ తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।
ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః ॥ ॥3౪॥

పదవిభాగము:— తత్- విద్ధి- ప్రణిపాతేన- పరిప్రశ్నేన- సేవయా- ఉపదేక్ష్యన్తి- తే- జ్ఞానం- జ్ఞానినః- తత్త్వదర్శినః ॥ ॥3౪॥

ప్రతిపదార్థము:— హేఅర్జున! = (ఈపద మధ్యాహార్యము) ఓయర్జునుడా!; తత్త్వదర్శినః = బ్రహ్మముయొక్క యాథార్థ్యమును తెలిసికొనిన; జ్ఞానినః = జ్ఞానులు; తే = నీకొరకు; ప్రణిపాతేన = సాష్టాంగనమస్కారముచేతను; పరిప్రశ్నేన = బంధ మనగనేది? మోక్షమనగనేది? విద్యయనగనేది? అవిద్యయనగనేది? అనెడి ప్రశ్నచేతను; సేవయా = శుశ్రూషచేతను; తత్ = ఆ; జ్ఞానం = జ్ఞానమును; ఉపదేక్ష్యంతి = ఉపదేశింపగలరు; ఇతి = ఇట్లు; విద్ధి = తెలిసికొనుము ॥3౪॥

శాంకరభాష్యమ్—

తదేత ద్విశిష్టం జ్ఞానం తర్హి కేన ప్రాప్యత ఇత్యుచ్యతే-తద్విద్ధీతి । తద్విద్ధి విజానీహి యేన విధినా ప్రాప్యత ఇత్యాచార్యా నభిగమ్య ప్రణిపాతేన ప్రకర్షేణ నీచైః పతనం ప్రణిపాతో దీర్ఘనమస్కార స్తేన, కథం బంధః, కథం మోక్షః, కా విద్యా? కా చా విద్యేతి? పరిప్రశ్నేన, సేవయా గురుశుశ్రూష యైవమాదినా ప్రశ్రయే ణావర్జితా ఆచార్యా ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం యథోక్త విశేషణం । జ్ఞానినో జ్ఞానవన్తోఽపి కేచి ద్యథావ త్తత్త్వ దర్శనశీలా అపరే నాతో విశినష్టి- తత్త్వదర్శిన ఇతి । యే సమ్యగ్దర్శిన స్తైరుపదిష్టం జ్ఞానం కార్యక్షమం భవతి । నేతర దితి భగవతో మతమ్ ॥ ॥3౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇట్టి శ్రేష్ఠతరమగు జ్ఞాన మేయుపాయముచే ప్రాప్తించును? అనుశంకను తొలిగించుటకు జ్ఞానప్రాప్త్యుపాయమును 'తద్విద్ధి' అనుశ్లోకముచే జెప్పుచుండెను.

"తద్విజ్ఞానార్థం స గురు మేవాభిగచ్ఛే త్సమిత్పాణి శ్శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్" అనుశ్రుత్యుక్త ప్రకారము బ్రహ్మనిష్ఠుని కడకేగి ప్రకర్షగ నీచైః పతనము అనగా దండవత్ప్రణామమును చేయవలెను. అటుపిమ్మట బంధమనగ నట్టిది? మోక్షమనగ నట్టిది? విద్యయనగనేది? అవిద్యయనగనేది? అనునిట్టి ప్రశ్నములు చేయవలెను. అటుపిమ్మట గురుశుశ్రూష. అనగాపాదసంవాహనవస్త్రక్షాళనాది శుశ్రూష నాచరించవలయును. ఇట్టి

—• ౪ వ అధ్యాయము 3౪ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— "మోక్షఫలప్రదానసమర్థమగు జ్ఞానముకలుగుటకు (సన్నిహితమగు) నుపాయమేద్ది?" అనునాశంకమీద జెప్పుచున్నాడు. "తద్విద్ధి—సేవయా" గురువుల యొద్దకువెళ్ళి ప్రణిపాత (దీర్ఘనమస్కార) పూర్వకముగ "నేనెవడను? ఎట్లుబుద్ధుడనైతిని? ఏ యుపాయముచే ముక్తుడనగుదును?" ఇత్యాది ప్రశ్నపూర్వకముగను, నన్నివిధముల గురువుల కనుకూల కార్యములను చేయుచు సర్వకర్మవిలక్షణము, సర్వఫలదమునగు జ్ఞానమును పొందుము. "ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః" నైవిధముగ భక్తిశ్రద్ధాతిశయపూర్వకమగు ప్రణిపాతవిశేషముచే ప్రసన్నులై— పదవాక్యన్యాయ ప్రమాణనిపుణులు, కృతసాక్షాత్కారులునగు జ్ఞానులు పరమాత్మవిషయకమగు జ్ఞానమును నీకై ఉపదేశింపగలరు. ఇట- ఆత్మవిషయకసాక్షాత్కారముగల జ్ఞానులచే నుపదేశింపబడినదే ఫలపర్యవసాయి యగును గాని కేవల పదవాక్యప్రమాణనిపుణులచే చేయబడు యుపదేశము ఫలపర్యవసాయి కానేరదని భగవన్మతము.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

గురుశుశ్రూష, దండవత్ప్రణామము, ప్రశ్నలు వీటిచే బ్రహ్మతత్త్వమును దెలిసిన జ్ఞానులగు గురువులు నీకు యథోక్తవిశేషణవిశిష్టజ్ఞానము నుపదేశించెదరు. ఈ విధముచేతనే యాజ్ఞానము పొందబడునని తెలిసికొనుము. జ్ఞానవంతులలో కొందరే యథావత్తత్త్వదర్శనసమర్థులు, కొందరు కారు. కనుకనే "జ్ఞానినః" అనుదానికి "తత్త్వదర్శినః" అను విశేషణ మీయబడెను. దీనివలన లిదేన యాశయమేమి? తత్త్వదర్శులు కాని జ్ఞానులుపదేశించినను నది సమ్యక్ జ్ఞానమనంబడదు. కార్యక్షమముగాదు. అట్లుకాక తత్త్వదర్శులగు జ్ఞానులుపదేశించిన నదిసమ్యగ్జ్ఞానమై కార్యక్షమమగును. అని భగవన్మతము. అట్టిసమ్యక్ జ్ఞానము తత్త్వదర్శులగు జ్ఞానులీయుపాయముచే స్వాధీనులై యుపదేశింతురని భావము.

"ఇట "జ్ఞానినః తత్త్వదర్శినః" అనుబహువచనము ఆచార్యవిషయకము. అనగా అనేకులగు నాచార్యులవలన శ్రవణమనేక విధము లాచరింపవలయునను యాశయముతో ప్రయుక్తమే కాని యాత్మజ్ఞానము నుద్దేశించి యాచార్యబహుత్వము వివక్షితముకాదు. ఎందువలననగిన? అట్టితత్త్వసాక్షాత్కారము తత్త్వసాక్షాత్కారవంతుడగు నొకయాచార్యుని యుపదేశమాత్రమువలననే జనించునుకాన తత్త్వసాక్షాత్కారోపదేశమునకాచార్యులనేకు లక్కరలేదు.

యీమతము 'తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం' అను శ్రుతిసమ్మతము. ఈశ్రుతియందును" శ్రోత్రియం—అధీతవేదుడు; బ్రహ్మనిష్ఠం—బ్రహ్మసాక్షాత్కారము కలవాడు." అనియే వ్యాఖ్యానింపబడెను. ఇట 'తత్త్వదర్శినః' అనుబహువచనము—ఆచార్యుడు ఒకడైనను గౌరవాతిశయద్యోతనార్థము ప్రయుక్తము. అట్లుకాక యనేకాచార్యద్యోతకమే యన్నచో—తత్త్వసాక్షాత్కారముకల యొకయాచార్యునివలననే తత్త్వజ్ఞానోదయమగుచుండ నిక యాచార్యాన్తరాపేక్ష వ్యర్థమగును

శంకరానందీయము:— పూర్వోక్తవిధమున నుత్కృష్టమగు తత్త్వజ్ఞానమునాకెట్లుసిద్ధించును? అను నాశంకమీద జెప్పుచున్నాడు. "తద్విద్ధి" ద్రవ్యాదియజ్ఞములకంటె నుత్కృష్టము సాక్షాన్మోక్షఫలకమునగు జ్ఞానమును గురువులనుండి తెలిసికొనుము. (గురువులను బ్రసన్నులనుగ జేసికొని వారివలన దెలిసికొనుమని యర్థము) "గురువులేవిధమున బ్రసన్నులై నాకు జ్ఞానము నుపదేశింతురు." అను నాకాంక్షమీద జెప్పుచున్నాడు— "ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా" సాష్టాంగనమస్కారముచేతను, భక్తిశ్రద్ధాపురస్సరముగ యుక్తకాలములయందు చేయుశుశ్రూషచేతను, యోగ్యసమయమున సవినయముగ గురుసమీపము జేరి— "కథం బన్ధః కథం మోక్షో విద్యాఽవిద్యే చ కే ఉభే। క ఆత్మా కః పరాత్మా చ తయో రైక్యం కథం వద ॥" (బంధమెట్లుప్రాప్తించును? మోక్షమెట్లుప్రాప్తించును? విద్యావిద్యలన నెట్టివి? జీవాత్మయనగ నెవడు? పరమాత్మయన నెవడు ? ఆజీవాత్మపరమాత్మల కైక్యమెట్లు తెలియనగునో దెలియజెప్పుడు) అను నీవిధములగు ప్రశ్నములచేతను గురువులయొద్ద నాత్మజ్ఞానము నార్జించుము. పైవిధమున ప్రణిపాత, శుశ్రూష, వివేకప్రశ్నములచే నీయందు శ్రద్ధా, భక్తి, పాండిత్య ఉపదేశయోగ్యత్వములను గ్రహించి ప్రసన్నులై "జ్ఞానినః" శాస్త్రజన్యజ్ఞానసంపన్నులును "తత్త్వదర్శినః" సాక్షాత్కారజన్యమగు వస్తుయాథాత్మ్యజ్ఞానముకల గురువులు నీకై 'జ్ఞానం' బ్రహ్మాత్మైకత్వావగమకము, నిశ్శేషసంసారభ్రమాపనోదకమునగు జ్ఞానము నుపదేశింపగలరు. "శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం" అను శ్రుత్యనుసారము 'జ్ఞానినః' అనుపదముచే సర్వశాస్త్రార్థపరిజ్ఞానము, "తత్త్వదర్శినః"అనుపదముచే వస్తువిషయకాప్రతిబద్ధానుభవసంపత్తియు గురువుల

గీ॥ యజ్జ్ఞాత్వా న పునర్మోహ మేవం యాస్యసి పాణ్డవ।
యేన భూతా న్యశేషేణ ద్రక్ష్యస్యాత్మ న్యథో మయి॥ ॥౩౫॥

పదవిభాగము:—యత్-జ్ఞాత్వా-న-పునః- మోహం-ఏవం- యాస్యసి- పాండవ-యేన-భూతాని-అశేషేణ-ద్రక్ష్యసి-ఆత్మని-అథో-మయి- ॥౩౫॥

ప్రతిపదార్థము:—హేపాండవ! = పాండురాజుకొరుడవగు నోయర్జునా! యత్ = ఏజ్ఞానమును; జ్ఞాత్వా=పొంది; పునః=తిరిగి; ఏవం=ఈవిధమగు; మోహం=మోహమును; నయాస్యసి=పొందవు; యేన=ఏజ్ఞానముచే; అశేషేణ=బ్రహ్మాదిస్తంబపర్యంతమగు; భూతాని=భూతములను; ఆత్మని=నీస్వరూపమునందు; అథో=మఱియు; మయి=నాస్వరూపమునందును: ద్రక్ష్యసి=చూడగలవు; ॥౩౫॥

శాంకరభాష్యమ్—

తథాచ గతీద మపి సమర్థం వచనం- యదితి। య జ్జ్ఞాత్వా య జ్జ్ఞానం తైరుపదిష్ట మధిగమ్య ప్రాప్య పున ర్భూయో మోహ మేవం యథేదానీం మోహం గతోఽసి పున రేవం న యాస్యసి హేపాణ్డవ! కించ యేన జ్ఞానేన భూతా న్యశేషేణ బ్రహ్మాదీని స్తమ్బ పర్యన్తాని ద్రక్ష్యసి సాక్షాదాత్మని మత్సంస్థా నీమాని భూతానీతి అథో అపి మయి వాసుదేవే పరమేశ్వరే చేమానీతి క్షేత్రజ్ఞేశ్వరైకత్వం సర్వోపనిషత్ప్రసిద్ధం ద్రక్ష్యసీత్యర్థః॥ ॥౩౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

తత్త్వదర్శులచే నుపదిష్టమై జ్ఞాన మజ్ఞాననాశకమగుచుండ "యజ్జ్ఞాత్వా" అను వచనముకూడ యోగ్యవిషయమై యర్థవత్తగును. కాన నీసంబంధమగు మోహమును పొంగొట్టుటకు సమర్థమగునట్టి తత్త్వజ్ఞానమునందు నీవు నిష్ఠావంతుఁడవై కాదగియున్నది. ఓ యర్జునా! ఏ జ్ఞానమును నీవు పొంది తిరుగ నీవిప్పుడెట్టి మోహమును పొందితివో యట్టిమోహమును పొందవు. మఱియు బ్రహ్మాది తృణపర్యంతమగు సమస్తభూతముల ప్రత్యగాత్మస్వరూపమగు నీస్వరూపమునందు సాక్షాత్తు జూడగలవు. మరియు వాసుదేవుఁడు పరమేశ్వరుఁడు అగు నాయందుగూడ నీ నిఖిలభూతములను చూడగలవు. సర్వోపనిషత్ప్రసిద్ధమగు క్షేత్రజ్ఞేశ్వరైకత్వమును చూడగలవని యర్థము. ఈచెప్పుటవలన మూలమున జీవునియందు, ఈశ్వరునియందు భూతముల ప్రతిష్ఠితత్వనిర్దేశముచే జీవేశ్వరభేదానువాద మనుమతిమే యనుశంక తొలగించఁబడెను.

కుండవలెనని సూచింపఁబడెను. ఇట గురువిషయకమగు బహువచనము- "బహుభ్యశ్శ్రోతవ్యం బహుధా" అను న్యాయానుసారము గురువులనేకులనాశ్రయించినచో వారిలో బ్రహ్మవేత్తయగు నొకగురువు లభించిన యాగురువువలన సంసారభ్రమాపనోదకమగు జ్ఞానము లభించుననుయభిప్రాయముతో చెప్పబడెనే కాని అనేక గురువులనుండి జ్ఞానముసంపాదింపవలెనని చెప్పుటకాదు "శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం" అను ఏక గురుబోధకమగు శ్రుతికివిరోధము వాటిల్లును. మరియు 'ఉపసీదేదేకమేవ సద్గురుం బ్రహ్మవిత్తమం' అను న్యాయమొకేగురువు నాశ్రయించవలెనని బోధించుచున్నది. కాన నొకేసద్గురువునాశ్రయించవలెను.

— ♦ ౪వ అధ్యాయము — ౩౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:—"పూర్వోక్తరీతిని శ్రమించి జ్ఞానమును సంపాదించినతరువాత నేమగును?" అనుశంకకు సమాధానము నీశ్లోకమున జెప్పుచున్నాడు. "యజ్జ్ఞాత్వా...పాండవ!?" ఓపాండవా! ఆచా

గీ॥ అపిచేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః ।
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సన్తరిష్యసి ॥ ॥౩౬॥

పదవిభాగము:— అపి- చేత్- అసి- పాపేభ్యః- సర్వేభ్యః- పాపకృత్తమః- సర్వం- జ్ఞానప్లవేన- ఏవ- వృజినం- సన్తరిష్యసి ॥ ॥౩౬॥

ప్రతిపదార్థము:— హే అర్జున! = (ఈపదమధ్యాహార్యము) ఓయర్జునుఁడా!; త్వం = (ఈపదమధ్యాహార్యము) నీవు; సర్వేభ్యః = సమస్తమైన; పాపేభ్యః = పాపముల నాచరించువారలకంటె; పాపకృత్తమోపి = పాపముల నాచరించువారలలో నుత్కృష్టుడవు; అపిచేత్ = అయినవాడనైనను; తత్ = (ఈపదమధ్యాహార్యము) ఆ; సర్వం = సమస్తమైన; వృజినం = పాపమును; జ్ఞానప్లవేనైవ = జ్ఞానమనెడి తెప్పచేతనే; సన్తరిష్యసి = దాటగలవు. ॥౩౬॥

ర్యోపదిష్టమగు జ్ఞానమును తెలిసికొని (ఇట జ్ఞానంజ్ఞాత్వా" అని జ్ఞాధాతువునకు "ఓదనపాకం పచతి" అను స్థలమునందువలె సామాన్యవివక్షచేనైన ప్రయోగము) బంధువధాది కారణకమగు నీ విధమగు మోహమును పొందనేరవు. కనుక "యేన...మయి" ఇట్టిజ్ఞానముచే పితృపుత్రాదిరూపము, బ్రహ్మాది స్తంభపర్యంతము నగు స్వావిద్యావిజృంతములగు భూతములను త్వంపదార్థమగు నీయందును. అనంతరము తత్పదార్థము పరమార్థతః భేదరహితము, అధిష్ఠానభూతము నగు నాయందును (వాసుదేవునియందును) అధిష్ఠానాతిరేకముగ కల్పితమగునది యుండదు గాన యభేదరూపముగనే జూడగలవు. (భగవంతుడవగు) నన్ను సాక్షాత్కరించుకొనినచో సర్వాజ్ఞాన నాశ మగును. అందుచే తత్కార్యరూపములగు సర్వభూతములు లేకుండు నని భావము. ॥౩౫॥

శంకరానందీయము:— సద్గురూపదేశమున ప్రాప్తించిన జ్ఞానమునకు ఫలము నీశ్లోకమున జెప్పుచున్నాడు. "యజ్జ్ఞాత్వా......పాండవ !" ప్రసన్నులగు గురువులచే నుపదేశింపబడిన జ్ఞానమును పొందిన నీవు "నేను. వీరునావారు" అని యద్వితీయాత్మయం దనేకత్వభ్రమను పొందనేరవు. (నీవు, నేను, ఇది, అది) అనెడి మిథ్యాజ్ఞానము విడువగలవని యర్థము. ద్వైతజ్ఞాన హేతువగు భూతసముదాయమునందు నాత్మకద్వితీయత్వ మెట్లు ప్రాప్తించుననుశంకను "యేనభూతాని" అను నుత్తరార్ధముచే దొలగించుచుండెను-ఘట, కలశ, శరావాదికమంతయు బుద్ధి సౌక్ష్మ్యముచే మృణ్మాత్రమని యెట్లు గ్రహించెదవో అట్లే "ఆత్మైవేదంసర్వం" (ఈనిఖిల మాత్మస్వరూపమే) అని సర్వభూతసముదాయమున కాత్మ మాత్రత్వగ్రాహకము, సూక్ష్మబుద్ధిచేనగు సమధిగతజ్ఞానముచే బ్రహ్మాదిస్తంబపర్యంతమగు నిఖిల భూతములను "సాక్షాదహమే వేదంసర్వం" (ప్రత్యక్షముగ నీ నిఖిలము నేనే) అని స్వస్వరూపముగ చూడగలవు. సర్వభూతములను నాస్వరూపముగ చూచుగాక "బ్రహ్మమని, ఆత్మయని" భేదము కలిగియుండ యెట్ల ద్వైతము సిద్ధించును ? అనుశంకను "అథోమయి" అనువాక్యముచే తొలగించుచుండెను. అభూతములను నిర్విశేషపరబ్రహ్మస్వరూపమగు నాయందు వెంటనే జూడగలవు. ఈవిధముగ నీకును నాకును సర్వాత్మకత్వమును జూచి యిద్దరకు నేకత్వమును "తత్త్వమసి" యనుశ్రుతిచొప్పున జూడగలవని యర్థము. లేక సర్వభూతాత్మకమగు వాత్మనుజూచి ఆయాత్మను-నిర్విశేషము, సర్వాధిష్ఠానము, పరబ్రహ్మమునగు నాయందు జూడగలవు (ఆత్మను బ్రహ్మభిన్నము జూడగలవని యర్థము. ॥౩౫॥

-— ౪వ అధ్యాయము — ౩౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు: —

మధుసూదనసరస్వతీయము:— ఈశ్లోకమున జ్ఞానమాహాత్మ్యమును చెప్పుచున్నాడు— "అపి, చేత్" అను నిపాతములు అసంభావితార్థాభ్యుపగమ ప్రదర్శనార్థకములు— ఈచెప్పబోవుయర్థము సంభవింపనే సంభవింపదు. అట్లైనను జ్ఞానఫలమును చెప్పుటకై అట్టి యసంభావితార్థము నంగీకరించి చెప్పబడు

శాంకరభాష్యమ్:—

కిం చైతస్య జ్ఞానస్య మాహాత్మ్యం.... అపీతి। అపి చేదసి పాపేభ్యః పాపకృద్భ్యః సర్వేభ్యోఽతిశయేన పాపకృత్తమః సర్వం జ్ఞానప్లవేనైవ జ్ఞానమేవ ప్లవం కృత్వా వృజినం వృజినార్ణవం పాపం సన్తరిష్యసి। ధర్మోఽపీహ ముముక్షోః పాపముచ్యతే। ॥౩౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మఱియు యీ జ్ఞానముయొక్క మాహాత్మ్య మేమనిన? ఓయర్జున! పాపముల నాచరించెడి సర్వులకంటె నతిశయముగ పాపముల నాచరించువాడవైనను యీనిఖిల పాపములను జ్ఞానమనెడి తెప్పనాధారముగ జేసుకొని నీవు తరించగలవు. పాపమును దాటినను ధర్మముండునుకదా? దానిఫల మవశ్య మనుభోక్తవ్యమగుచుండ జ్ఞానికెట్లు మోక్షము ప్రాప్తించుననెదవా? ఈ యధ్యాత్మశాస్త్రమునందు ముముక్షువునకు సంసారహేతువగుటంజేసి ధర్మముకూడ పాపరూపమే యగును. కాన ధర్మాధర్మరూపమగు పాపార్ణవమును ముముక్షువు జ్ఞానమనెడి నావచే తరించునని చెప్పుట సంగతమేయగును. పాపముల నాచరించెడి నిఖిలపాపులకంటె నతిశయముగ పాపముల నాచరించుట యొకనియందెట్లు సంభవమగునని శంకింపఁజనదు. జ్ఞానమాహాత్మ్యప్రసిద్ధినిమిత్త మట్లొకనియందు నిఖిలపాపకారిత్వము నంగీకరించి యభ్యుపగమవాదముచే నట్లు చెప్పుటవలన విరోధములేదు. కాన నట్లు నుడువుట సమంజసమే. ॥౩౬॥

చున్నది. నీవు పాపకారుల అందరికంటెను గూడ పాపకారివైనను — దుస్తరమగుటచే సముద్రసదృశమగు సర్వపాపమును జ్ఞానమను తెప్పచే లెస్సగ దాటగలవు. ముముక్షువునకు పాపమువలెపుణ్యముగూడ ననిష్టఫలసాధనమేగాన నిట వృజిన శబ్దముచే సంసారఫలకమగు ధర్మాధర్మరూపకర్మము వివక్షితము.

శంకరానందీయము:— పూర్వోక్తమగు నిట్టి జ్ఞానము బొందియు భీష్మద్రోణాదిగు సర్వజనవధజనితమగు పాపమునుండి ముక్తుడను కానను శంకపై యర్జునుని జూచి యీశ్లోకమున జెప్పుచున్నాడు. మహాపాపోపపాతక తత్సమపాపసంకరీకరణ మలినీకరణాదికములు, ఉక్తములు, అనుక్తములు, భూతభవిష్యద్వర్తమానకాలీనములు నగు సర్వపాపములను జేసినవారికంటెకూడ నీవు పాపకృత్తముడవగుచో (అనగా నీవొక్కడవే యాసమస్తపాపములను జేసినవాడవగుచో) నట్టి సర్వపాపములనెడి సముద్రమును జ్ఞానమనెడి తెప్పతో "కూటస్థా సంగచిదాత్ముడవగుట క్రియ సంభవించదుగాన నేను కర్మలకు కర్తనుగాను, ఎల్లప్పుడు నిష్క్రియుడనే యైతిని" అను యవిక్రియాత్మజ్ఞానముచే సంతరించగలవు. ఇట్లగుటచే భీష్మాదివధజనితమగు పాపమును తరించగలవని యేమి చెప్పవలెను. (అనగ నల్పమగు నీ పాపము ననాయాసముగ తరింగలవని యర్థము) ॥౩౬॥

పరమార్థప్రపా:— "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" (బ్రహ్మము సత్యజ్ఞానానంతస్వరూపము) అను శ్రుతిచొప్పున జ్ఞానము పరమాత్మస్వరూపము. అదిసత్యము. దానికంటె నితరమగునది యనిత్యము ఇట్లే పితృపుత్రసుహృద్బంధ్వాది సకలప్రపంచము మిథ్యయగుటవలన జ్ఞానైకనాశ్యము. ఎట్లు స్వాప్నికబ్రహ్మహత్య జాగ్రదవస్థయందు మిథ్యగుటవలననే దానికి ప్రాయశ్చిత్తము విధించబడతేదో అట్లే జ్ఞానావస్థయందు సర్వప్రపంచము మిథ్యయగుటవలన యజ్ఞానావస్థయందాచరింపబడిన కర్మము అంటనేరదు. ॥౩౬॥

గీ॥ యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున ।
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా ॥ ॥౩౨॥

పదవిభాగము:— యథా- ఏధాంసి- సమిద్ధః- అగ్నిః- భస్మసాత్- కురుతే -అర్జున- జ్ఞానాగ్నిః- సర్వకర్మాణి- భస్మసాత్- కురుతే- తథా । ॥౩౨॥

ప్రతిపదార్థము:— హేఅర్జున! = ఓయర్జునా!; సమిద్ధః = లెస్సగ ప్రజ్వలింపఁజేయబడిన; అగ్నిః = అగ్నిహోత్రము; ఏధాంసి = కట్టెలను; యథా = ఎట్లు; భస్మసాత్ = భస్మీభావమును; కురుతే = చేయున్నదో; తథా = అట్లే; జ్ఞానాగ్నిః = జ్ఞానమనెడి యగ్నిహోత్రము; సర్వకర్మాణి = నిఖిలకర్మములను; (ప్రారబ్ధవ్యతిరిక్తనిఖిలకర్మములను) భస్మసాత్ = నిర్బీజములనుగ; కురుతే = చేయుచున్నది ॥౩౨॥

శాంకరభాష్యమ్.—

జ్ఞానం కథం నాశయతి పాపమితి దృష్టాంతముచ్యతే— యథేతి । యథైధాంసి కాష్ఠాని సమిద్ధస్సమ్యగిద్ధో దీప్తోఽగ్నిర్భస్మసాద్భస్మీభావం కురుతేఽర్జున! జ్ఞానమేవాగ్నిర్జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా నిర్బీజీకరోతీత్యర్థః । నహి సాక్షాదేవ జ్ఞానాగ్నిః కర్మాణీన్ధనవద్భస్మీకర్తుం శక్నోతి, తస్మాత్సమ్యగ్దర్శనం సర్వకర్మణాం నిర్బీజత్వే కారణమిత్యభిప్రాయః । సామర్థ్యాద్యేన కర్మణా శరీరమారబ్ధం తత్ప్రవృత్తఫలత్వాదుపభోగేనైవ క్షీయతేఽతో యాన్యప్రవృత్తఫలాని జ్ఞానోత్పత్తేః ప్రాక్కృతాని జ్ఞానసహభావీని చాతీతానేకజన్మకృతాని చ తాన్యేవ సర్వాణి భస్మసాత్కురుతే ॥ ॥౩౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జ్ఞానముండినను ధర్మాధర్మములు ప్రత్యక్షసిద్ధమైయుండ జ్ఞానమెట్లు ధర్మాధర్మరూపమగు పాపమును నశింపఁజేయును? అనెదవా వినుమీవిషయమున దృష్టాంతమును చెప్పెద. ఓయర్జునా! ప్రతిబంధరహితమై ప్రజ్వలింపఁజేయబడిన యగ్నియెట్లు యెండినకట్టెలను భస్మమొనరించునో, అట్లేజ్ఞానమనెడి యగ్నియు సర్వకర్మములను నిర్బీజముల నొనరించును. అని యర్థము. జ్ఞానము సాక్షాత్తు కర్మములను దహింపఁజేయునని చెప్పక నిర్బీజముల నొనరించునని చెప్పుట యెందులకనెదవా? శుక్తిజ్ఞానము శుక్తివిషయకాజ్ఞాననివర్తకమై లోకమున యనుభవసిద్ధము. అట్లే యాత్మజ్ఞానము స్వవిషయాత్మాజ్ఞాననివర్తకమగును. కర్మబీజభూతా

—• ౪ వ అధ్యాయము ౩౨ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— వెనుకటిశ్లోకమున సముద్రతరణమువలె పాపతరణము చెప్పబడెను. అట్లగుటచే సముద్రస్థానీయములగు కర్మలకు నాశముప్రతీయమానమగుటలేదనుయూహతో నీశ్లోకమున మరియొక దృష్టాంతమను జెప్పుచున్నాడు. "యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున!" (ఓయర్జునా! ఎట్లు ప్రజ్వలితమగుయగ్ని కాష్ఠములను భస్మావశేషముగ జేయునో "జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతేతథా" అట్లేజ్ఞానమనెడి అగ్ని ప్రారబ్ధభిన్నములగు పుణ్యపాపకర్మలనన్నిటిని, యాకర్మలకు కారణమగు నజ్ఞానమును నశింపజేయునది యగుటచే భస్మముగ జేయును. దీనినే"భిద్యతే హృదయగ్రంధిశ్ఛిద్యంతే సర్వసంశయాః । క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్దృష్టే పరావరే॥" (పరమాత్మ తెలియబడినచో

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జ్ఞానజన్యకర్తృత్వాభిమను నివర్తింపజేయును. అట్టి కర్తృత్వాభిమ నివర్తింప కర్మములుండుటకు సమర్థములు గావు. కాన జ్ఞానమజ్ఞానమునే నివర్తింపజేయును. దీనివ్యాప్తివలన జ్ఞానము —కట్టెల నగ్ని భస్మముచేయునటుల కర్మములను సాక్షాత్తు నివర్తింపజేయదు. అజ్ఞానము నివర్తింపనిచో తిరుగ కర్మము లుద్భవించును. అందువలన సమ్యగ్జ్ఞానము మూలాజ్ఞాననివర్తకమైతద్ద్వారమున సర్వకర్మలను నిర్బీజములుగ నొనరించును. అనియే యభిప్రాయము.

జ్ఞానము మూలాజ్ఞాననివృత్తిద్వారమున సర్వకర్మలను నిర్బీజమొనరించుచో సర్వకర్మాంతర్గత మగుప్రారబ్ధకర్మముకూడ నివర్తింపవలసివచ్చును. అట్లగుచో జ్ఞానోదయసమకాలమునందే జ్ఞానికి శరీరపాతము సంభవించెడిని. అని శంకింపజనదు. జ్ఞానోదయ సమకాలమునందే జ్ఞానికి శరీరపాత మంగీకరించినచో "తత్త్వదర్శులచేనుపదిష్టమగు జ్ఞానముఫలవత్తగును" అని చెప్పిన శ్రీకృష్ణపరమాత్మయొక్క వాక్య మసమంజస మయ్యెడిని. మరియొక విధమున తత్త్వదర్శియగు నాచార్యుడు లభింపనందున ప్రారబ్ధకర్మసంపాదకమగు యజ్ఞానలేశము జ్ఞానమువలన నశింపదనియొప్పుకొనవలయును. కాన, ఏకర్మముచే శరీరము ప్రారబ్ధమైనదో యట్టి కర్మము ప్రవృత్తమైన ఫలము కలదగుట వలన నుపభోగము చేతనే నశించును.

హృదయగ్రంధి భేదింపబడును. సర్వసంశయములు ఛేదింపబడును. సర్వకర్మలు నశించును) అను శ్రుతి సర్వకర్మయ వినాశమును తెల్పుచున్నది. "తదధిగమ ఉత్తరపూర్వాఘయో రశ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్ తథా పుష్కరపలాశ ఆపోన శ్లిష్యంత ఏవమేవంవిదిపాపంకర్మనశ్లిష్యతే" (తామరాకునందలి యుదకము తామాకుతో సంశ్లేషనెట్లు పొందనేరదో యట్లే బ్రహ్మవేత్తయందు పాపకర్మ సంశ్లేషను పొందనేరదు) అను ఛాందోగ్యశ్రుతి యాగామి పాపకర్మము బ్రహ్మవేత్తనుబంధించదనియు "తద్యథేషీకాతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయంతే" (యెట్లు ఇషీకాతూల మగ్నియందుంచబడినదై నశించునో అట్లే ఈబ్రహ్మవేత్త సర్వపాపములునశించును.) అనుశ్రుతిబ్రహ్మవేత్తయొక్క సంచితపాపకర్మాన్నియు నశించుననియు, "ఇతరస్యాప్యేవ మసంశ్లేషః పాతేతు" (పాపమువలెనే యాగామి పుణ్యకర్మయొక్క యసంశ్లేషము.) సంచితమగు పుణ్యకర్మయొక్క వినాశము యీసూత్రముచే చెప్పబడుచున్నది. పైనుదాహరింపబడిన శ్రుతిసూత్రముల లెస్సగా విచారించినచో బ్రహ్మజ్ఞానియొక్క పుణ్యపాపములునశించునని యర్థము సంభవించునుగాన యాగామిసంచితములకే యశ్లేషవినాశములనియు, ప్రారబ్ధమునకుగాదనియు, యర్థము సంభవించును. కాన జ్ఞానికి ప్రారబ్ధముగూడ నశించుననుశంకను యీసూత్రము తొలగించుచున్నది. "తస్య తావదేవ చిరం యావన్నవిమోక్ష్యేఽథసంపత్స్యే" అను శ్రుతిచెప్పిన యేశరీరముచే శ్రేయఃప్రాప్తికి సాధనమగు జ్ఞానము ప్రాప్తించెనో యట్టి శరీరపాతసమకాలమునందు సత్సంపత్తి కలుగునని చెప్పబడుటవలన శరీరపాతము ప్రారబ్ధకర్మక్షయమునకు యవధిచేయబడెను. అందువలన పూర్వోదాహృత శ్రుతిసూత్రము లనారబ్ధకార్య సుకృతదుష్కృత విషయములని స్పష్టమగుచున్నది అనగా పూర్వోదాహృతశ్రుతిసూత్రములవలన యాగామిసంచితములగు పుణ్యపాపములకే యసంశ్లేషవినాశములనియు "అనారబ్ధకార్యే ఏవతు పూర్వే తదవధేః" "తస్యతావదేవచిరం" అను శ్రుతులవలన "భోగేన త్వితరేక్షపయిత్వాసంపద్యతే" అనుటచేజ్ఞానియొక్క ప్రారబ్ధములగు పుణ్యపాపకర్మలు భోగములచే నశించునని

శాంకరభాష్యతత్త్వబోధిని:—
అట్లగుచో "జ్ఞానాగ్ని సర్వకర్మములను భస్మముచేయును" అని చెప్పుట యెట్లు సమంజసమగునని శంకింపఁజనదు. అందువలననే అనగా జ్ఞానమువలన నారబ్ధఫలకములగు కర్మలు నశించనందుననే ప్రారబ్ధఫలకముకానట్టి జ్ఞానోత్పత్తికి పూర్వమునందు ఈజన్మమునం దాచరింపబడిన కర్మములు జ్ఞానముతోకూడ సహభావులగు ప్రాచీనానేకజన్మార్జితసంచితకర్మములన్నిటిని జ్ఞానమజ్ఞానమును నశింపజేసి తద్ద్వారమున నశింపజేయును. (నిర్బీజములుగ నిఖిలకర్మలను చేయునదియే 'జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా" అనువాక్యమునకర్థము.) ॥౩౭॥

స్పష్టమగుచున్నది. అట్టిభోగ మొకదేహముచేగాని, యనేకదేహములచేగాని, సంభవించును. కనుకనే బలవత్ప్రారబ్ధకర్మము వశిష్టాద్యాధికారికపురుషుల కనేక దేహారంభమగుచున్నది. కనుక వారికుండు ప్రారబ్ధకర్మ మధికార ముండువరకుండునదియే. అట్టి యధికారోపభోగముచే గాని వారిప్రారబ్ధకర్మము నశింపనేరదు. ఇట్టి బలవత్ప్రారబ్ధ ముపాసకులకేగాని యితరులకు సంభవింపనేరదు. కాన జ్ఞానాగ్ని ప్రారబ్ధభిన్నకర్మలను భస్మమొనరించునని యీశ్లోకతాత్పర్యము. అధికాంశముల భాష్యమున జూడదగును.

శంకరానందీయము:— మేరుపర్వతలంఘనసమర్థునకు సికతారేణులంఘనమువలె జ్ఞానసాధనముతో యనంతపాపార్ణవమును తరించెడినీకు భీష్మాదివధజన్యమగు పాపమనెడి పల్వలమును దాటుట యశక్యమగునదికాదు. కాన ధర్మాధర్మతత్కార్యమహార్ణవము దాటనిచ్ఛకలవాడు జ్ఞానమునే సంపాదింపదగును. అట్టి జ్ఞానముచేతనే విద్వాంసుడు శతకోటికల్పార్జితమగు పాపమును తరించును. "నైనం పాప్మా తరతి సర్వం పాప్మానం తరతి" అనుశ్రుతియు నీవిషయమునే జెప్పుచున్నది. సముద్రమును దాటునపుడు సాధనమగు నౌక కొంతకాలవిలంబము నపేక్షించునటుల పాపమును నశింపజేయుటకు జ్ఞానమట్టి కాలవిలంబము నపేక్షింపక నొక క్షణములోనే సర్వపాపముల నశింపజేయునని సదృష్టాంతముగ నీశ్లోకమున జెప్పుచున్నాడు. "యథైధాంసి......భస్మసాత్కురుతేతథా" చిన్నచిన్నపుల్లలచే ప్రజ్వలితమైన యగ్ని కాష్ఠములనెట్లు భస్మముగ జేయునో యట్లే నిరంతరధ్యానసమాధులచే ప్రవృద్ధమైనజ్ఞానాగ్ని పుణ్యపాప మిశ్రరూపములగు సర్వకర్మలను భస్మముగజేయును లేక ప్రారబ్ధకర్మము భోగముచేతనే నశించునదికావున దానిని విడిచి. జ్ఞానోత్పత్తికి పూర్వమునందును, పరమునందును గలుగు సహసంచితములగు సర్వకర్మములను భస్మముగ జేయును. యెట్లు చీకటియందున్న స్థాణువును స్థాణ్వజ్ఞానముచే చోరుడనికాని, భూతమనికాని భ్రమపడి యనంతరము ప్రాజ్ఞపురుషోపదిష్టుడై దానిని నిజముగ స్థాణువని తెలిసికొనిన యట్టి స్థాణుజ్ఞానము తత్స్వరూపావరకాజ్ఞాననివృత్తిపూర్వకముగ చోరభూతాదిభ్రమను నశింపజేసి, యట్టి భ్రమకార్యమగు భయకంపాదులను నశింపజేయునో యట్లే నిష్క్రియబ్రహ్మాత్మైక్యజ్ఞానముకూడ తదావరకాజ్ఞాననివృత్తితోకూడ విద్వాంసునకు నజ్ఞానోద్భావిత కర్తృత్వభ్రమమూలములగు సకలకర్మలనుగూడ తత్క్షణముననే నశింపజేసి, నిష్క్రియబ్రహ్మాత్మత్వవిజ్ఞానవంతుని జేయును. అజ్ఞాననివృత్తిరూప కార్యము నుగూర్చి మాత్రమే జ్ఞానము కారణమగును, కానికర్తృత్వభ్రాంత్యాది నివర్తకమెట్లగునని శంకింపరాదు. యెట్లు బ్రహ్మాస్త్రపాతమునకు రావణవక్షచ్ఛేదము, ప్రాణనిర్గమనము, దేహపాతముగూడ కార్యములగుచున్నవో, అట్లే నొకే క్రియవలన ననేకకార్యములు సంభవించుట యనుభవసిద్ధమగుటచే బ్రహ్మాత్మైక్యజ్ఞానమువలన అజ్ఞాననివృత్తియు, భ్రమాదినివృత్తియు, సంభవింపవచ్చును. కర్మమాత్రము యజ్ఞానమువలన జనించునదగుచో జ్ఞానమువలన నజ్ఞానము నశించిన యట్టియజ్ఞానకార్యమగుప్రారబ్ధకర్మము కూడ సంచితాగామికర్మలవలెనశించెడినని శంకింపరాదు. భోజనపూర్వ కాలికము భోజనానంతర కాలికము నగుయన్నముయొక్క పరిత్యాగమువ

గీ॥ నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విన్దతి ॥ ॥౩౮॥

పదవిభాగము:— న-హి-జ్ఞానేన-సదృశం-పవిత్రం-ఇహ- విద్యతే- తత్-స్వయం- యోగసంసిద్ధః- కాలేన-ఆత్మని-విన్దతి ! ॥౩౮॥

ప్రతిపదార్థము:— ఇహ = ఈ వ్యవహారభూమియందు; జ్ఞానేన = జ్ఞానముతో; సదృశం = సమానమైన; పవిత్రం = పవిత్రకరమగునది; నహి విద్యతే = లేదుగదా. తత్ = అజ్ఞానమును; యోగసంసిద్ధః- యోగ=కర్మయోగముచే; సంసిద్ధః=యోగ్యతను పొందిన ముముక్షువు; కాలేన=దీర్ఘకాలముచే ఆత్మని = ఆత్మయందు; స్వయం=స్వయముగ; విన్దతి=పొందుచున్నాడు. ॥౩౮॥

శాంకరభాష్యమ్.—

యత ఏవ మతః— నహీతి। నహి జ్ఞానేన సదృశం తుల్యం పవిత్రం పావనం శుద్ధికరమిహ విద్యతే। తజ్జ్ఞానం స్వయమేవ యోగసంసిద్ధో యోగేన కర్మయోగేన సమాధియోగేన చ సంసిద్ధః సంస్కృతో యోగ్యతామాపన్నో ముముక్షుః కాలేన మహతా ఆత్మని విన్దతి లభత ఇత్యర్థః।

శాంకరభాష్యతత్త్వబోధిని.—

పరిశుద్ధికరమగు యశ్వమేధాదియాగములచేతనే పరమపురుషార్థమగు మోక్షము సిద్ధించుచుండ జ్ఞానముచే నేమిప్రయోజనమని శంకింపజనదు. పూర్వోక్తవిధమున జ్ఞానముత్కృష్టమగు మహిమకలదగుట జ్ఞానముతో సమముగ శుద్ధికరమగున దీవ్యవహారభూమియం దింకొకటిలేదు.

అట్లగుచో నట్టి యాత్మజ్ఞాన మెందుచే సర్వులకు కలుగదనెదవా? అట్టిజ్ఞానమును కర్మయోగముచేతను, సమాధియోగముచేతను, సంస్కృతుడు అనగా యోగ్యతను పొందిన ముముక్షువు చిరకాలముచే నాత్మవిషయకముగ పొందును. అనగా నీశ్వరార్పణముగ కర్మల నాచరించినచో చిత్తశుద్ధిని పొందును. దానివలన ముముక్షు కలుగును. తీవ్రముముక్షువలన

పన్నమగును కాని భుజింపదగినయున్నమును పరిత్యజించుట యెట్లు శక్యము కాదో అట్లే ఫలదానమునకొరకభిముఖమైన ప్రారబ్ధ కర్మముగూడ జ్ఞానమువలన నశింపనేరదు.

అజ్ఞానకార్యమగు ప్రారబ్ధకర్మముగూడ నశించనిచో తత్కారణమగు నజ్ఞానముగూడ నుండవలసి వచ్చునని శకింపజనదు. నిర్జలప్రదేశమునందు జలబుద్ధి నశించినను. తిరిగియచటనే జలాభాసప్రతీతి సంభవించుటవలనను ప్రతిచ్ఛాయ (నీడ) యందుసత్యత్వబుద్ధిలేకున్నను, చేష్టాదివ్యవహారము సంభవించినట్లు దేహాదులయందాత్మత్వ, సత్యత్వ మమత్వాదిబుద్ధిలేకున్నను విద్వాంసునకు కర్మతత్ఫలాభాసలు సంభవించును. కాన నిష్క్రియబ్రహ్మాత్మవిజ్ఞానముకలవిద్వాంసునకుసమాధిచేనప్రతిబద్ధత్వమును పొందించబడినట్టివిద్వాంసు జ్ఞానమువలన నిశ్శేషముగ నజ్ఞానము నశించుట యుక్తమేయగును అట్లుకానిచో విద్వాంసునకు "ఇది ఘటము" అని చెప్పినంతమాత్రమున బ్రహ్మావరణజ్ఞానముకూడ నుండవలసి వచ్చును. అట్లుండుట యనుభవవిరుద్ధము. కాన విద్వాంసునకు కలుగు "ఈనిఖిలప్రపంచము, నేనుబ్రహ్మస్వరూపమే" అనువిజ్ఞానము కార్యముతోగూడ నిఖిలాజ్ఞానమును నిర్మూలించునని సిద్ధించుచున్నది, ॥౩౭॥

— ♦ ౪ వ అధ్యాయము — ౩౮శ్లోక వ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— 'నహిజ్ఞానేన...విద్యతే' ఈలోకవ్యవహారమునగాని వేదమునగాని జ్ఞానముతో సమానమగు శుద్ధికరమగునది వేరొకటిలేదు. జ్ఞానముకంటె భిన్నమగునది యజ్ఞానవినివర్తకము కాదుకాన జ్ఞానముకంటెనితరమగునది పాపములను నిర్మూలింప జాలదు. అజ్ఞానరూపకారణముండు

శాంకరభాష్యతత్త్వబోధిని:—

వైరాగ్యము అనగా ఇహాముత్ర ఫలభోగవిరాగము కలిగి సద్గురువు నాశ్రయించి ప్రణిపాతాదులచే గురువును స్వాధీన మొనరించుకొని వేదాంతశ్రవణ మొనరించును. అటుపిమ్మట గురూపదిష్టార్థమును శ్రుతులచే సమన్వయముగ యుక్తులచే నాచరించును. ఇదియే మననము. ఈ మననరూపమంతయు సూత్రభాష్యమునందు స్పష్టము. కాన మననార్థమగుటచే సూత్ర తద్భాష్యములు గౌణీవృత్తిచే మననరూపము లనంబడును. అనంతరము నిదిధ్యాస మొనరించి క్రమక్రమమున ననేక జన్మములకు త్రిపుటిని నశింపజేసుకొని యసంప్రజ్ఞాతసమాధినిష్ఠుడై యాత్మజ్ఞానమును పొందును. గాన సర్వులకు శీఘ్రముగా నాత్మజ్ఞానము కలుగనేరదు. అని భావము ॥౩౮॥

టచే పాపములు కలుగుచుండుటవలనను యట్టియజ్ఞానము జ్ఞానమువలన తొలగునదియగుటచే సమూలపాపనివృత్తి యగును గాన జ్ఞానముతో సమమగు పవిత్రవస్తువు వేరొండు లేదని యర్థము. అట్టియాత్మవిషయకజ్ఞానమందరకు నెందులకుత్వరలో కలుగదు" యనుయాశంక మిద జెప్పుచున్నాడు "తత్స్వయం... విందతి" యట్టిజ్ఞానమును చాలకాలమునకు కర్మయోగముచే సంస్కృతుడైనట్టివాడు యోగ్యతనుపొందినవాడై, స్వయముగ నంతఃకరణమునందు పొందుచున్నాడు. యోగ్యతకలవాడు అన్యదత్తమైనజ్ఞానమును స్వనిష్ఠముగ గాని, లేక పరనిష్ఠమైనదానిని స్వీయముగా గాని పొందనేరడని యర్థము. ॥౩౮॥

శంకరానందీయము:— "రాజసూయము, అశ్వమేధము మొదలగు క్రతువులచేతను, కన్యాదానాదులచేతను, కృచ్ఛ్రచాంద్రాయణాదితపస్సులచేతను సర్వపాపములు నివర్తించుచుండ, సర్వపరిగ్రహత్యాగమూలకము, శమదమాదిసాధనపూర్వకము నగు సంన్యాసాశ్రమము బొంది యాత్మజ్ఞానమును సంపాదించుటచే నేమి ప్రయోజన" మనిశంకింపరాదు. ఏయేరోగమున కేయేయౌషధము జెప్పబడునో యాయాయౌషధసేవనమున నాయారోగములు మాత్రమే నివర్తించునట్లు "తరతి తరతి బ్రహ్మహత్యాం యోఽశ్వమేధేన యజతే" (ఎవ డశ్వమేధక్రతువు నాచరించునో వానికి బ్రహ్మహత్యాపాపమునశించును) అనునట్టి శ్రుత్యాదులచే నేయేపాపమున నేయేప్రాయశ్చిత్తమువిహితమో యట్టిరాజసూయాదు లట్టిపాపములకునివర్తకము లగునుకాని సంచితాగామివర్తమానములగు యనేకజన్మాంతరార్జిత సర్వపాపములకు నివర్తకములుగానేరవు. మరియు రాజసూయాదిక్రత్వాదులుసర్వపాపములకు నివర్తకములైననుసంచితాగామివర్తమానరూపములు బహుజన్మసంపాదకములునగు పుణ్యకర్మలకుమాత్రము నివర్తకములు కానేరవు. ఆత్మజ్ఞానమన్ననో నికృష్టోత్కృష్టములగు ననేకజన్మలకు కారణములగు సంచితాగామి వర్తమానరూపములగు యనేకపాపపుణ్యకర్మలను విధ్వంసన మొనరించుటయందు పరమకారణము పవిత్రతమమునగును. ఇట్టిజ్ఞానముతో సమానమయినది మరియొకటేదియు ముముక్షువునకుప్రయత్నముతో సంపాదింపదగినది లేదు" అని సూచించుట కీశ్లోకమును జెప్పుచున్నాడు—"న హిజ్ఞానేన... విందతి" అనేకవిధములగు యోగులయందు నానావిధజన్మమరణాది మహాదుఃఖపరంపరాప్రాపకములు ననేకకల్పశతసంపాదితములునగు నిఖిలపుణ్యపాపమిశ్రాత్మకములైన నిఖిలకర్మములను సమూలముగ నశింపజేయునదొకయాత్మజ్ఞానమే. కాన నట్టిజ్ఞానముతో—"సదృశం" పైనచెప్పబడిన ధర్మములతో సమానము అత్యంతశుద్ధికరము, పరమపురుషార్థసాధనతమము నగునదిలోకమునందుగాని, లోకాంతరములయందు గాని శాస్త్రము నందుగాని సంభవింపదు ఆనాద్యవిద్యాతత్కార్యములను విధ్వంస మొనరించు నిట్టిజ్ఞానమును అధికారియగు యతి అనేకపర్యాయములు శ్రవణమనననిదిధ్యాసముల నాచరించినవాడై దీర్ఘకాలమునకు జ్ఞానయోగముచే నిత్యనిరంతరసమాధినిష్ఠచే నిశ్శేషవినష్టసర్వబాహ్యవాసనతారూపసంసిద్ధిని స్వయముగ దనయంతఃకరణమునందె పొందును. అనగా జ్ఞానముచే నప్రతిబద్ధమగుబ్రహ్మాకారవృత్తిని తనబుద్ధి యందె పొందునని యర్థము. ॥౩౮॥

గీ॥ శ్రద్ధావా న్లభతే జ్ఞానం తత్పర స్సంయతేన్ద్రియః ।
జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తి మచిరే ణాధిగచ్ఛతి ॥ ౩౯ ॥

పదవిభాగము:—శ్రద్ధావాన్-లభతె-జ్ఞానం-తత్పరః- సంయతేన్ద్రియః- జ్ఞానం- లబ్ధ్వా- పరాం-శాన్తిం-అచిరేణ-అధిగచ్ఛతి-

ప్రతిపదార్థము:— శ్రద్ధావాన్ = శ్రద్ధాళువైనట్టియు; తత్పరః = గురూపాసనశ్రవణాదులయం దాసక్తిగల; సంయతేన్ద్రియః- సంయత = విషయములనుండి మరల్పబడిన; ఇన్ద్రియః = త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వా ఘ్రాణాది రూపమగు నిన్ద్రియములుగలవాడు; జ్ఞానం = జ్ఞానమును; లభతే = పొందుచున్నాడు; లబ్ధ్వా = పొంది; అచిరేణ = శీఘ్రముగ; పరాం = మోక్షమనెడి పేరుగల; శాంతిం = ఉపరతిని (మోక్షమును); అధిగచ్ఛతి = పొందుచున్నాడు. ॥౩౯॥

శాంకరభాష్యమ్:—

యేనై కాన్తేన జ్ఞానప్రాప్తి ర్భవతి స ఉపదిశ్యతే శ్రద్ధావానితి । శ్రద్ధావాం ఛ్రద్ధాలు ర్లభతే జ్ఞానం శ్రద్ధాలుత్వేఽపి భవతి కశ్చిన్మందప్రస్థా నేఽత ఆహ-తత్పరో గురూపాసనాదా వభియుక్తో జ్ఞానలబ్ధ్యుపాయే శ్రద్ధావాం స్తత్పరోఽప్యజితేన్ద్రియ స్స్యాదిత్యత ఆహ-సంయతేన్ద్రియ స్సంయతాని విషయేభ్యోనివర్తితాని యస్యేన్ద్రియాణి స సంయతేన్ద్రియః । య ఏవం భూతశ్శ్రద్ధావాం స్తత్పర స్సంయతేంద్రియశ్చ సోఽవశ్యం జ్ఞానం లభతే। ప్రణిపాతాదిస్తు

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కర్మయోగసమాధియోగములతో గూడినవానికి ఏయంతరంగసాధనముచే జ్ఞానప్రాప్తియో అట్టిజ్ఞానోత్పత్తియం దంతరంగసాధనము 'యేన' అనుశ్లోకముచే నుపదేశింపబడుచుండెను. శ్రద్ధకలవాడు జ్ఞానమును పొందును. ఒకానొకడు శ్రద్ధాలువైనను గురూపాసనాదులయందు నిష్ఠలేనివాడగును. కాన 'తత్పరః' అనిచెప్పబడెను. శ్రద్ధాలువై జ్ఞానప్రాప్త్యుపాయమగు గురూపాసనాదులయందు నిష్ఠకలవాడై యుండవలెను. శ్రద్ధాలువైనను, నిష్ఠకలవాడైనను యజితేంద్రియు డగుచో జ్ఞానమునుపొందనేరడు. కాన'సంయతేంద్రియః' అనిచెప్పబడెను. శ్రద్ధాలువై, గురూపాసనాదులయందు నిష్ఠకలవాడై, శబ్ద స్పర్శరూపరసగంధములనెడి విషయములనుండి మరలించబడిన త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణము లను యింద్రియములుకలవాడై యుండవలెను. ఎవడు శ్రద్ధాలువై,గురూపాసనశ్రవణాదులయందు నిష్ఠకలవాడైశబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములనుండి యాయాయింద్రియములను మరలించినవాడై యుండునో అట్టిపురుషుం డవశ్యము జ్ఞానమును పొందుచున్నాడు.

పరమార్థప్రపా:—"రాహు రదృశ్యోపి సదా శశిబింబస్థః ప్రకాశతేజగతి । తద్వద్విశుద్ధాత్మా చిత్తే ప్రకాశమేతి స్వయం హ్యాత్మా" యెల్లప్పుడు రాహువుయదృశ్యుడైనను చంద్రబింబసంబంధమున జగమునందు ప్రకాశించునట్లు కర్మయోగముచే పరిశుద్ధమైన యంతఃకరణమునందు విశుద్ధాత్మ స్వయముగ ప్రకాశించును. అనిపంచాశీతియు నీశ్లోకతాత్పర్యమునే తెల్పుచున్నది. ॥౩౮॥

—• ౪ వ అధ్యాయము —౩౯ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— పూర్వమునందు జ్ఞానము ప్రాప్తించుటకు "తద్విద్ధి ప్రణిపాతేన" అను

శాంకరభాష్యమ్.—

బాహ్యోఽనైకాన్తికోఽపి భవతి మాయావిత్వాదిసంభవా న్నతు తచ్ఛ్రద్ధావత్త్వాదా విత్యైకాన్తికో జ్ఞానలబ్ధ్యుపాయః, కిం పునర్జ్ఞానలాభా త్స్యాదిత్యుచ్యతే- జ్ఞానంలబ్ధ్వా పరాం మోక్షాఖ్యాం శాన్తి ముపరతి మచిరేణ క్షిప్ర మేవాధిగచ్ఛతి। సమ్యగ్దర్శనా త్క్షిప్రమేవ మోక్షో భవతీతి సర్వశాస్త్రన్యాయప్రసిద్ధ స్సునిశ్చితోర్థః ॥ ॥౩౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

విచారింప 'తద్విద్ధి ప్రణిపాతేన'' అనుశ్లోకముచేతనే సాష్టాంగ నమస్కారాదికము జ్ఞానహేతువుగ నుపదేశింపఁబడెను. అయినను నాసాష్టాంగ నమస్కారాదికము వంచకుని యందు గూడ సంభవించుటచే నవి బాహ్యసాధనములై నియమముగ జ్ఞానసాధకములుకానేరవు. శ్రద్ధా గురుపాసనాశ్రవణాదులయందు నిష్ఠ, విషయములనుండి యింద్రియములను మరలించుట యను నవి మాయావంతునికి సంభవములు కానందున నంతరంగసాధనములై నియమముగ జ్ఞానసాధనములగునని బహిరంగసాధనములకంటె వేరుగ నీయంతరంగసాధనము లుపదిష్టములు. ఇట్టి సాధన సంపన్నజ్ఞానికి జ్ఞానము ప్రాప్తించినచో నేమి ఫలము ప్రాప్తించు ననెదవా? వినుము చెప్పెద- జ్ఞానమునుపొంది మోక్షమనెడి యుపరతిని శీఘ్రముగనే పొందును. సమ్యగ్దర్శనము వలన మోక్షము శీఘ్రముగ ప్రాప్తించు నను విషయము సర్వశాస్త్రములయందును, న్యాయములయందును ప్రసిద్ధమై సునిశ్చితమగు విషయము.

అట్టి విషయమును బోధించు శాస్త్రమేదనిన? ''శాస్తీతి శాస్త్రం వేదః'' శాసించునది వేదము ''తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి'' జ్ఞానా దేవ తు కైవల్యం'' అనునట్టి వేదములే జ్ఞానమువలన మోక్షము ప్రాప్తించునని బోధించుచున్నవి. మరియు జ్ఞానమువలన యజ్ఞాన నివృత్తి రజ్వాదులయందు ప్రసిద్ధమగుటవలనను, బ్రహ్మజ్ఞానమువలన నజ్ఞాన తత్కార్యనివృత్తి రూపమోక్షముకూడ సంభవించునను న్యాయమువలనకూడ బ్రహ్మజ్ఞానమువలన మోక్షము సిద్ధించుచున్నది ॥౩౯॥

శ్లోకముచే గురువునకు సాష్టాంగనమస్కారమును, సేవయు, ప్రశ్నయు అనెడి ఉపాయములు చెప్పబడెను. వాటికంటె అత్యాసన్నతరము, నియమముగ జ్ఞానప్రాప్తి సాధనమునగు నుపాయ మీశ్లోకమునందు చెప్పుచుండెను. గురువాక్యములయందు, వేదాంతవాక్యములయందు "ఇదిఇట్లే" అను యథార్థరూపమైన యాస్తిక్యబుద్ధి శ్రద్ధయనిపించుకొనును. అట్టి శ్రద్ధకలపురుషుడు బ్రహ్మైకాత్మ్య జ్ఞానమును పొందును. ఇట్టి శ్రద్ధావంతుడైన. యొకానొక డలసుడైనచో వానికెట్లాత్మజ్ఞానము సంభవించుననుశంకమ" తత్పరః" అనుపదముచే దొలగించుచుండెను. శ్రద్ధావంతుడై గురూపాసనాదులయందు, జ్ఞానోపాయమునందు అత్యంతమాసక్తికలవాడై యుండవలెను. ఇట్టివాడైనను, ఒకానొక డజితేంద్రియుడైనచో వానికెట్లాత్మజ్ఞానము సంభవించుననుశంకను "సంయతేంద్రియః" అనుపదముచే దొలగించుచుండెను. శబ్దస్పర్శరూపరసగంధము లనెడి సర్వవిషయములనుండి సర్వేంద్రియములను మరలించినవాడై యుండవలెను. ''అనగా

(1) గురువేదాంతవాక్యములయందు విశ్వాసమనెడిశ్రద్ధయు, (2) గురూపాసనాదులయందు జ్ఞానోపాయమునందత్యాసక్తియు, (3) సర్వవిషయలనుండి సర్వేంద్రియములను మరలించుటయు అనెడి మూడు విశేషణములు కలవాడవశ్యము జ్ఞానమును పొందును. మాయావంతుడు (కపటి) కూడ గురువునకు నమస్కారాదుల నాచరించును. కాన బాహ్యమగు నమస్కారాదులు నియమముగ బ్రహ్మజ్ఞానమును కలిగించునని చెప్పుటవీలుపడదు. శ్రద్ధ, గురుపాసనాదులయం దత్యంతాసక్తి, విషయములనుండి ఇంద్రియములనుమరలించుటయనునీమూడును జ్ఞానమును నియమముగ గలుగజేయుటయందు దగు నుపాయము. ఇట్టియుపాయముచే జ్ఞానమునుపొంది శీఘ్రముగ నవిద్యాతత్కార్య నివృత్తిరూపమగు మోక్షమును పొందును. దీపము తానుజనించినంత మాత్రముననే ఇతరకారణము నపేక్షించక యంధకారమును తొలిగించినట్లు ఆత్మజ్ఞానము కూడ తానుజనించినంతమాత్రముననే మరయేయితరకారణము నపేక్షింపక యజ్ఞానమును దొలగించు నిభావము. ॥౩౯॥

శంకరానందీయము:— ఇట్లు జ్ఞానమాహాత్మ్యమును దత్ప్రసిద్ధిప్రకారమును బ్రతిపాదించి జ్ఞానయోగసిద్ధి కంతరంగ సాధనములను "శ్రద్ధావాన్" అను శ్లోకముచే జెప్పుచుండెను—

"తత్త్వమసి" అనుశ్రుతిచే బ్రహ్మాత్మైకత్వము జెప్పబడెను అట్టి బ్రహ్మాత్మైకత్వమే గురువుచే నుపదేశింపబడును. అట్టిశ్రుతివాక్యమునందు, గురువాక్యమునందు సత్యత్వబుద్ధి శ్రద్ధయనబడును. ముముక్షువు అట్టి శ్రద్ధావంతుడై యుండవలెను. శ్రద్ధయేలేనిచో నేదియు సంభవింపనేరదు. కాన ప్రయత్నపూర్వకముగ శ్రద్ధను సంపాదింపదగునని యర్థము. శ్రద్ధావంతుడైనను బహిర్ముఖునకు జ్ఞానము సిద్ధింపనేరదు. అందుచే ముముక్షువెన్నడును బహిర్ముఖుడు కారాదని "సంయతేంద్రియః" అనుపదముచే జెప్పుచుండెను. శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములందు ప్రవృత్తమగు శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణములనెడిపంచ జ్ఞానేంద్రియములు—వక్తవ్య, గంతవ్య, ఆదాతవ్య, విసర్జయితవ్య, ఆనందయితవ్యములనెడి యైదువిషయములయందు బ్రవర్తింపని వాక్పాదపాణిపాయూపస్థలనెడి పంచకర్మేంద్రియములు కలవాడై బహిఃప్రవృత్తిశూన్యుడై యెల్లపుడు యతిధర్మములు కలిగియుండువానికి జ్ఞానముసిద్ధించును. యాజ్ఞానము వానిచేతనే రక్షింపతగును. లేనిచో నదియుండునేరదు. ఇట్లు శ్రద్ధావత్త్వసంయతేంద్రియత్వములు సిద్ధించినను లోపల విషయములను ధ్యానించుయతికి జ్ఞానము సిద్ధించదు. కాన యతి లోపలగూడ విషయములను మనస్సుచే ఎన్నడు చింతింపవలదని నియమించుటకు మూలమునందు "తత్పరః" అను పదమును ప్రయోగించెను. యెల్లపుడు బ్రహ్మాకారవిషయకమైన వృత్తికిలోపలను, వెలుపలను బ్రహ్మాకారత్వాపాదనమునందే యాసక్తమైనచిత్తముకలవాడై యుండవలెను. బ్రహ్మాకారవృత్తి పరత్వమే యసాధారణకారణము. దానిచేతనే విపరీతజ్ఞానములన్నియు నశించును. జ్ఞానమున కప్రతిబద్ధత్వము సిద్ధించును. కాన నట్టి బ్రహ్మాకారత్వమునే మోక్షైకకామి సంపాదింపదగును. కాన శ్రద్ధా సంయతేంద్రియత్వము, తత్పరత్వము నెడి నియతవిశేషణత్రయముతోగూడిన యతియే "నేను బ్రహ్మస్వరూపుడనైతిని" అనెడి యప్రతిబద్ధమగు జ్ఞానమునుబొందుచున్నాడు. అనేకవిధముల శ్రుతశాస్త్రితవేదాంతములుకలవాడైనను మరియొకవిద్వాంసుడెవడును యట్టి జ్ఞానమును పొందనేరడు. ఇట్లు శ్రద్ధావత్వ, సంయతేంద్రియత్వ తత్పరత్వాది సాధనసంపత్తిచే దీర్ఘకాలికమగు నిత్యనిరంతరబ్రహ్మనిష్ఠచే నిష్ఫలమైనట్టియు, జగత్తును తనను బ్రహ్మస్వరూపముగ నుపలభ్యమానత్వాపాదకమగు జ్ఞానమునుబొంది యతి యుత్తరక్షణమునందే సంశయవిపరీతభావనావినిర్ముక్తజ్ఞానావభాసితమగుటవలనను, వస్తుస్వభావమువలనను, అవిద్యాతత్కార్యాభాసశూన్యము, నిరతిశయసుఖాత్మకము, బ్రహ్మాత్మనా అవస్థానలక్షణమునగు విదేహముక్తిని బొందుచున్నాడు. ॥౩౯॥

గీ॥ అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి।
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥౪౦॥

పదవిభాగము:—అజ్ఞః–చ–అశ్రద్ధధానః–చ–సంశయాత్మా–వినశ్యతి–న–అయం–లోకః–అస్తి–న–పరః–న–సుఖం–సంశయాత్మనః–

ప్రతిపదార్థము:—అజ్ఞశ్చ=ఆత్మజ్ఞానరహితుండును; లేక అనాత్మ నాత్మరూపముగ తెలిసికొనినవాడును; అశ్రద్ధధానశ్చ=శ్రద్ధలేనివాడును; సంశయాత్మా=సంశయాత్మకమగునంతఃకరణముకలవాడును; వినశ్యతి=నశించుచున్నాడు. (ఇట వినశ్యతి అను నేక వచనక్రియాపదమును ప్రత్యేకము "అజ్ఞశ్చవినశ్యతి, అశ్రద్ధధానశ్చ వినశ్యతి, సంశయాత్మావినశ్యతి" అని యన్వయించుటచేత–"అజ్ఞః, అశ్రద్ధధానః, సంశయాత్మాచ 'వినశ్యన్తి' అని యుండవలెను. కాని 'వినశ్యతి' అని ఏకవచనాంతప్రయోగ మెట్లుపపన్నమగునను శంక తొలగించబడెను.) సంశయాత్మనః=సంశయాంతఃకరణునకు; అయం=ఈపరిదృశ్యమానలోకము; నాస్తి=లేదు; సుఖం=సుఖము; నాస్తి=లేదు ॥౪౦॥

శాంకరభాష్యమ్—

అత్ర సంశయో న కర్తవ్యః, పాపిష్ఠో హి సంశయః । కథముచ్యతే—అజ్ఞశ్చేతి । అజ్ఞశ్చానాత్మజ్ఞోఽశ్రద్దధానశ్చ సంశయాత్మా చ వినశ్యతి । అజ్ఞాశ్రద్దధానౌ యద్యపి వినశ్యతస్తథాపి న తథా యథా సంశయాత్మా, సంశయాత్మాతు పాపిష్ఠస్సర్వేషాం । కథం, నాయం సాధారణోఽపి లోకోఽస్తి, తథా న పరో లోకో, న సుఖం–తత్రాపి సంశయోపపత్తేస్సంశయాత్మనస్సంశయచిత్తస్య । తస్మాత్సంశయో న కర్తవ్యః॥ ॥౪౦॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పూర్వమునందు చెప్పఁబడిన సాధనములు గలవాడుపదేశమాత్రముచేతనే బ్రహ్మమును సాక్షాత్కరింపఁజేసికొనును. ఎపుడు బ్రహ్మమును సాక్షాత్కరింపజేసికొనునో ఆక్షణమునందే అనగా శీఘ్రకాలమునందే మోక్షమును పొందును. ఈవిషయమున సంశయింపవలదు. సంశయము పాపిష్ఠము. ఎట్లనెదవా! చెప్పెద వినుము. ఆత్మజ్ఞానములేనివాడు, శ్రద్ధాళువు కానివాడు, సంశయాత్మ వీరు నశించువారలు. విచారింప అజ్ఞుడు, శ్రద్ధారహితుడు వీరిరు

— ♦ ౪వ అధ్యాయము — ౪౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— "పైనచెప్పబడినవిషయమై సంశయింపరాదు. అని యీశ్లోకమున చెప్పుచున్నాడు, "అజ్ఞశ్చ వినశ్యతి" అధీతముకాని శాస్త్రముకలవాడాత్మజ్ఞానశూన్యుడగును. అట్టివాడును, గురు, వేదాంతవాక్యార్థమునందు "ఇది యిట్లు కానేరదు" అను విపర్యయరూపమగు నాస్తికత్వబుద్ధి యశ్రద్ధయనబడును, అట్టియశ్రద్ధావంతుడును, "ఇది యిట్లగునా కాదా?" అను సంశయాక్రాంతచిత్తుడును వీరుస్వార్థమునుండి భ్రష్టులగుదురు. ఇట సంశయాత్మునికంటె యజ్ఞుడు, అశ్రద్ధావంతుడు తక్కువవారు" అని తెల్పుటకై "అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ" అనిపదములతో 'చ' కారముతో ప్రయోగించెను.) సంశయాత్మ యందరికంటెనేల పాపాత్ముడనెదవా? ధనార్జనాదులు లేమిఁజేసి సంశయాత్మ కీమనుష్యలోకములేదు. ధర్మము లేమింజేసి స్వర్గాదిలోకములు లేవు. జ్ఞానము లేమింజేసి మోక్షముసంభవముకాదు. అంతటసంశయాక్రాంతచిత్తుఁడు కాన భోజనాదులవలన ప్రాప్తించెడి సుఖము ప్రాప్తించదు. అశ్రద్ధధానునకు ధర్మము లేమింజేసి పరలోకము ప్రాప్తించకున్నను మనుష్యలోకమున కలిగెడిసుఖముప్రాప్తించును. ॥౪౦॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

వరు నశించువారలయినను సంశయాత్మ నశించునట్లు నశింపరు. పైముగ్గురిలో సంశయాత్మ పాపిష్ఠుడు. అదియెట్లనిన సంశయాత్మ యొక కార్యమును మొదలిడిన నా డీకార్యము తుద ముట్టునా ముట్టదా ? యని సంశయించును. భార్యయందీ మంచిగుణము గలదా ? లేదా ? యనియు, పుత్రునియందు వీడు నమ్మతగినవాడా ? కాడా ? యనియు, మిత్రునియందు వీడు ద్రోహము జేయునా ? చేయడా ? యనియు, నేను పోవు త్రోవ సరియైనది యగునా? కాదా ? యనియు, నాగుణములు మంచివా ? కావా ? యనియు, ఇంతయేల నేను నేనగునా? కాదా ? యనియు కూడ సంశయము కలవాడగును. ఇట్లు సంశయములుకల యంతఃకరణకల వాడే సర్వప్రాణిసాధారణమగు లోకమున నెట్లు చలించును ? ఎంతమాత్రమీలోకమున చలింపజాలడు, కాన వానికి సాధారణలోకము గూడ ప్రాప్తించదు. (అనగా నీకలోమున దేహయాత్రకూడ చేయజాలక నశించును.) అట్టి సంశయాత్మ కీలోకముననే దేహయాత్ర సమకూరనిచో పరలోక మెట్లు ప్రాప్తించును ? ప్రాప్తించదు. (అనగా నట్టి సంశయాత్మ పరలోకము లున్నవా ? లేవా ? వేదము ప్రమాణమా ? అప్రమాణమా ? పరలోకమున కేగి కర్మఫలము ననుభవించునా ? యనుభవించడా ? కర్మఫలప్రదాత కలడా ? లేడా ? యనియిట్లనేక విధముల సంశయించును. అట్టి వాడెట్లు యాగముల నొనరించును ? సుకృతములాచరించనిచో వానికెట్లు పరలోకము ప్రాప్తించును? ప్రాప్తించనేరదు. అని యాశయము.) ఇన్నివిధముల సంశయముగలవానికి సుఖమునందు గూడ సంశయమే గలుగుటవలన లోకద్వయమునందును ప్రాప్తించు సుఖము. ప్రాప్తించదు. కాన నోయర్జునా! సంశయము చేయుదగదు. ౹౪౦౹

శంకరానందీయము:—"బ్రహ్మవిదాప్నోతి పరం, జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః జ్ఞాత్వా శివం శాన్తిమత్యన్తమేతి, తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి, య ఏతద్విదు రమృతాస్తే భవన్తి." యేవిదరాన్విత్తే పరం. తతోమాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరం" "బ్రహ్మ విన్ముక్తో భవతి జ్ఞానవత్వాద్వామదేవవత్" ఇత్యాది శ్రుతిస్మృతిశతములవలన జ్ఞానమువలన మోక్షముప్రాప్తించునని తెలినయాశయము. అట్టి పరమపురుషార్థమగు మోక్షమునందు మోక్షైకకాముడగు బ్రాహ్మణుడశ్రద్ధనుగాని, సంశయమునుగాని, ఆత్మజ్ఞానసంపాదనయందు ప్రయత్నించకపోవుటగాని చేయరాదు. అట్లశ్రద్ధనుకాని సంశయముకాని ఆత్మజ్ఞానసంపాదన యందప్రయత్నమును కాని చేసినచో మోక్షముపొందబడదని "అజ్ఞశ్చ" అనుశ్లోకముచే జెప్పుచుండెను. ఎవడు సర్వకర్మలను మోక్షార్థియై సన్యసించి మోక్షకారణమగు శ్రవణాదులయందును, శ్రవణాదికారణమగు గురుశుశ్రూషా, శమ, తితిక్షా, తత్ప్రశస్త్యాములయందు బ్రియత్నముంజేయక నాత్మజ్ఞానమును సంపాదింపడో యట్టివాడే మోక్షశాస్త్రమునందజ్ఞుడని జెప్పబడును. అట్టియజ్ఞుడును—ఎవనికి సంన్యాసమందును వేదాంతశ్రవణాదులయందును, గురువునందును, మోక్షముకలుగునను విషయమునందును, విశ్వాసముండదో వాడు శ్రద్ధాశూన్యుడనబడును. అట్టియశ్రద్ధధానుడును,— "అపామసోమమమృతా అభూమ" అను మొదలగు శ్రుతులవలన కర్మలుముక్తిహేతువులని తెలియబడుచున్నవి. "తరతి శోక మాత్మవిత్, జ్ఞానాదేవ తుకైవల్యం, కర్మణా బధ్యతే జన్తు ర్విద్యయా తు విముచ్యతే"

శ్లో॥ యోగసంన్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ।
ఆత్మవన్తం న కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ! ॥ ౪౧॥

పదవిభాగము:— యోగసంన్యస్తకర్మాణం— జ్ఞానసంఛిన్నసంశయం— ఆత్మవన్తం—న— కర్మాణి— నిబధ్నన్తి—ధనఞ్జయ!

ప్రతిపదార్థము:— యోగసంన్యస్తకర్మాణం = యోగపరమార్థదర్శన (ఆత్మతత్త్వజ్ఞాన) మనెడి యోగముచే; సంన్యస్త = సంన్యసింపఁబడిన; కర్మాణం = ధర్మాధర్మరూపనిఖిలకర్మములుకలిగినట్టియు; జ్ఞానసంఛిన్నసంశయం = జ్ఞాన = జ్ఞానముచే; సంఛిన్నసంశయం = నశింపఁజేయబడిన సంశయములు కలిగినట్టి; ఆత్మవన్తం = ఆత్మజ్ఞానమునం దప్రమత్తుఁడగు వానిని; హేధనంజయ! = ఓ యర్జునా!; కర్మాణి = పుణ్యపాపకర్మములు; న నిబధ్నన్తి = బంధించవు. (అనగా నట్టి జ్ఞానికి పుణ్యపాపకర్మములు ఫలారంభకములై సుఖదుఃఖమోహాత్మకమగు సంసారము నివ్వనేరవు.) ॥౪౦॥

అను మొదలగు శ్రుతిస్మృతులుజ్ఞానమువలననే ముక్తిప్రాప్తించునని తెలుపుచున్నవి. కాన "ముక్తిని గూర్చి కర్మలు కారణమా? లేక జ్ఞానము కారణమా?" అను సంశయగ్రస్తుఁడు సర్వశాస్త్రజ్ఞుఁడైనను సంశయాత్మయనబడును. అట్టివాడును యీ ముువ్వురును జ్ఞానఫలమునుండి భ్రంశమునొందెదరు. అనగా వీరు ముువ్వురును యెప్పుడను ముక్తిని పొందనేరరని యర్థము. ఈముువ్వురిలోను దోషాధిక్యముకలవాడగుటచే సంశయాత్మను విశేషించి జెప్పుచున్నాఁడు:— "నాయం......సంశయాత్మనః" సంశయాత్మకు మోక్షము సంభవింపకపోవుటయే కాదు. మరేమన భావిజన్మయందు మానవదేహముగూడ ప్రాప్తింపనేరదు. మరియు స్వర్గాద్యుత్తమలోకములుగూడ ప్రాప్తింపనేరవు. పురుషునకు మహాపాపమువలన కలుగు సంశయమే సర్వానర్థములకు మూలమగును. ఏమన "ఈ వైదికకర్మ యవశ్యముచేయదగును. దానిచే నేను తరించగలను" అని వైదికకర్మయందు శ్రద్ధసంభవించనిచో నట్టి శ్రద్ధావైధుర్యముతో చేయబడిన కర్మలకు స్వఫలదానసామర్థ్యముండడుగాన యాయాకర్మానుగుణములగు లోకములు సంభవింపనేరవు. కాన సంశయాత్మునకు మోక్షముగాని, స్వర్గాదిలోకములుగాని సంభవింపనేరవని యాశయము. మరియు నట్టి సంశయి త్మున కాహారాదులయందుగూడ సంశయమే యుండునుగాన నరలోక పరలోక సుఖములుగూడ దూరమగునని యర్థము. ఈ చెప్పుటచే ముముక్షునగుయతి ప్రయత్నపూర్వకముగ నాత్మజ్ఞత్వమును, సంన్యాసగురువాక్యములయందు శ్రద్ధావత్వమును వీటిని సంపాదింపదగునని సూచితమయ్యెను ॥౪౦॥

—• ౪ వ అధ్యాయము—౪౧ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— సర్వానర్థమూలమగు నిట్టిసంశయమును నిరాకరించుటకై యాత్మనిశ్చయరూపమగు నుపాయమును జెప్పుచు ద్వితీయ తృతీయాధ్యాయములచే జెప్పబడినదియు. పూర్వాపరభూమికాభేదమున కర్మజ్ఞానరూపముగ ద్వివిధమునగు బ్రహ్మనిష్ఠను యీశ్లోకమున నుపసంహరించుచుండెను:— భగవదారాధనరూపమగు సమత్వబుద్ధిచే భగవత్సమర్పితములగు కర్మలుకలవాఁడు యోగసంన్యస్తకర్ముఁ డనఁబడును. లేక పరమార్థదర్శనరూపమగు యోగముచే సంన్యసింపబడిన కర్మలుకలవాడు యోగసంన్యస్తకర్ముఁడనఁబడును. అట్టివాఁడును, "సంశయమున్నచో యోగసంన్యస్తకర్మత్వ మెట్లుపపన్నమగు" నను, యాశంకపై జెప్పుచున్నాడు. "జ్ఞానసంఛిన్నసంశయః" ఆత్మనిశ్చయరూపమగు జ్ఞానముచే విచ్ఛిన్నసంశయములుకలవాఁడును:— "విషయములయందుకల్గు పారవశ్యరూపమగు ప్రమాదములు సంభవించునపుడు జ్ఞానమెట్లుకలుగును" అను నాశంకపై జెప్పుచున్నాఁడు. "ఆత్మవంతం" ప్రమాదరహితుఁడై యెల్లప్పుడుసావధానుఁడగునట్టివానిని "కర్మాణి" లోకసంగ్రహము నిమిత్త మాచరింపబడునవిగాని వృథాచేష్టారూపములు యగును కాని శరీరకర్మలు "ననిబధ్నంతి" ఇష్టానిష్టమిశ్రశరీరములనారంభింపవు.

శాంకరభాష్యమ్.—

కస్మాత్-యోగేతి। యోగసంన్యస్తకర్మాణం పరమార్థదర్శనలక్షణేన యోగేన సంన్యస్తాని కర్మాణి యేన పరమార్థదర్శినా ధర్మాధర్మాఖ్యాని తం యోగసంన్యస్తకర్మాణం। కథం? యోగసంన్యస్తకర్మేత్యాహ- జ్ఞానేనాత్మేశ్వరైకత్వదర్శనలక్షణేన సంఛిన్నస్సంశయో యస్య స జ్ఞానసంఛిన్నసంశయః। య ఏవంయోగసంన్యస్తకర్మా తమాత్మవన్తమప్రమత్తం గుణచేష్టారూపేణ దృష్టాని కర్మాణి న నిబధ్నన్త్యనిష్టాదిరూపం ఫలం నారభన్తే హే ధనఞ్జయ ॥౪౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

విచారింప సర్వానర్థహేతువగుటవలన సంశయము చేయదగినది కాదు. అయినను సంశయమును నివర్తింపజేయునది లేనితరి సంశయమును చేయకపోవుట యస్వాధీనమని శంకింపజనదు. శ్రుతి, యుక్తిప్రయుక్తమగు నైక్యజ్ఞానము సంశయనివర్తకము. అట్టిపరమార్థదర్శనరూపజ్ఞానమనెడి యోగముచే సంన్యసింపబడిన ధర్మాధర్మరూపనిఖిలకర్మములు కలిగినట్టియు, జ్ఞానముచే నివర్తింపఁజేయబడిన నిఖిలసంశయములు గలిగినట్టియు, విషయపరవశు (ప్రమత్తు) డెవడుకాడో అట్టి పురుషుని కర్మములు బంధింపవు. ఈశ్లోకమున "పాఠక్రమము కంటె యర్థక్రమము బలీయము" అను న్యాయమున జ్ఞానసంఛిన్నమగు సంశయముకలవాడు కనుకనె యోగముచే సంన్యసింపబడిన నిఖిలకర్మములు కలవాడు. అని యన్వయింపనగును. ఇట్లన్వయించుటచే సంశయవంతున కాత్మజ్ఞానమే సంభవింపనందున పరమార్థదర్శనమనెడి యోగముచే నిఖిలకర్మలను సంన్యసించుటయే సంభవింపదను శంక తొలగించబడెను. జీవేశ్వరైకత్వజ్ఞానము కలవానిని కర్మములు బంధింపవనగ బరమార్థదర్శికి సంశయము తొలగ సంశయోచ్ఛేదకజ్ఞానమాహాత్మ్యముచే కర్మములు నివర్తింప నప్రమత్తునకు (విషయపరవశుడుకానివానికి) గుణచేష్టారూపముచే ప్రాతిభాసికములగు కర్మములు యనిష్టరూపఫలమును పుట్టించనేరవు. ॥౪౧॥

శంకరానందీయము:—"సంశయము సర్వానర్థహేతువగుచో నదినిశ్చయముగ నెట్లు నివర్తించును?" అను నాశంకపై శ్రుతి, యుక్తి, సముత్పన్న బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానముచేత నట్టి సంశయము విచ్ఛిన్నమగునుగాని మరియొక విధమున నివృత్తముగానేరదని సూచించుటకును పరావరైకత్వవిజ్ఞానసంఛిన్న సర్వసంశయములు గలవాడగుటచేతనే బ్రహ్మవేత్త కర్మలచే బంధింపబడడని యీశ్లోకమున ప్రతిపాదించుచున్నాడు:— "జ్ఞాన సంఛిన్నసంశయం" పరావరాఖండైకరసత్వసందర్శనరూపము. నిరంతరసమాధినిష్పన్నమగుటచే సప్రతిబద్ధస్వభావముకల జ్ఞానముచే సంఛిన్నములగు— "మోక్షము కర్మచే సిద్ధించునా? లేక జ్ఞానముచే సిద్ధించునా? అందును మోక్షమునుగూర్చి పరోక్షజ్ఞానము కారణమా లేక, అపరోక్షజ్ఞానముకారణమా? అను మొదలగు సంశయములుకలవాడును, కనుకనే "యోగసంన్యస్తకర్మాణం" ఈసర్వము నేను బ్రహ్మస్వరూపమే అని సర్వజగత్తును తననుగూడ బ్రహ్మముగ దెలిసికొనుట యోగమనబడును. అట్టి యోగముచే సంన్యస్తములైన (విశ్లేషితములై లెస్సగా బ్రహ్మమునందు బ్రహ్మజ్ఞానముచే లయముపొందించబడిన) సంచితాగామిరూపములగు సర్వకర్మలుకలవాడును, "ఆత్మవంతం" అప్రమత్తుడును; లేక— "ఆత్మైవబహిరంతస్సర్వవృత్తేర్విషయత్వేనాస్యాస్తీత్యాత్మవాన్ తం" (ఆత్మయే లోపలను వెలుపలను యంతటను సర్వవృత్తులకు విషయమైయుండువాడును నగు బ్రహ్మవేత్తను) "కర్మాణి" స్వప్నమువలెనాభాసరూపములు, శరీర

గీ॥ తస్మా దజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాఽఽత్మనః ।
ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత! ॥౪౨॥

ఇతి శ్రీ మహాభారతే శతసాహస్ర్యాం సంహితాయాం వైయాసిక్యాం భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే జ్ఞానకర్మసంన్యాసయోగో నామ చతుర్థోఽధ్యాయః ॥

పదవిభాగము:— తస్మాత్ - అజ్ఞానసమ్భూతం - హృత్స్థం - జ్ఞానాసినా - ఆత్మనః - ఛిత్త్వా - ఏనం - సంశయం - యోగం - ఆతిష్ఠ - ఉత్తిష్ఠ - భారత! । ॥౪౨॥

ప్రతిపదార్థము:— హే భారత! = భరతాన్వయసంభూతుఁడవగు ఓయర్జునా!; త్వం = (ఈపద మధ్యాహార్యము) నీవు; తస్మాత్ = ఆ కారణమువలన; (అనగా జ్ఞానసంఛిన్నసంశయముకలవాఁడు కర్మములచే బంధింపఁబడనందున) అజ్ఞానసమ్భూతం = అజ్ఞాన = అవివేకమువలన; సంభూతం = జనించినట్టియు, హృత్స్థం = బుద్ధియందున్న; ఏనం = ఈ; సంశయం = సంశయమును; జ్ఞానాసినా = జ్ఞానమనెడి ఖడ్గముచే; ఛిత్త్వా = ఛేదించి; యోగం = సమ్యగ్దర్శనోపాయమగు కర్మానుష్ఠానమును; ఆతిష్ఠ = చేయుము; ఇదానీం (ఈ. ప. అ.) ఇప్పుడు; యుద్ధాయ = (ఈ. ప. అ.) యుద్ధముకొఱకు; ఉత్తిష్ఠ = సన్నద్ధుఁడవగుము. ॥౪౨॥

శాంకరభాష్యమ్—

యస్మాత్కర్మయోగానుష్ఠానా దశుద్ధిక్షయహేతుక జ్ఞాన సంఛిన్నసంశయో న నిబధ్యతే కర్మభి ర్జ్ఞానాగ్నిదగ్ధకర్మత్వాదేవ, యస్మాచ్చ జ్ఞానకర్మానుష్ఠానవిషయే సంశయవా న్వినశ్యతి-

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కర్మయోగానుష్ఠానమువలన నశుద్ధినాశనమునకు హేతువగు జ్ఞానముచే నశింపఁజేయఁబడిన కర్మములు కల పురుషుండు జ్ఞానముచే దగ్ధమైన కర్మములు కలవాఁడగుటంబట్టి కర్మములచే బంధింపబడ నందునను, జ్ఞాన కర్మానుష్ఠానవిషయమున సంశయముకలవాఁడు నశించుటవలనను, యవివేకమువలన జనించునట్టి, బుద్ధియందుండునట్టి యీ పాపిష్ఠమగు సంశయ మాత్మవిషయ మగుటవలన స్వకీయమైన సంశయమును శోకమోహాది దోషములను హరించు సమ్యగ్దర్శనమనెడి ఖడ్గముచే ఛేదించును. ఇది స్థాణువా? పురుషుఁడా? అను దేవదత్తనిష్ఠసంశయము దేవదత్తనిష్ఠమగు 'నిది స్థాణువు' అను జ్ఞానముచేతనే నివర్తించినట్లాత్మనిష్ఠము, ఆత్మవిషయక

యాత్రామాత్రప్రయోజనములు దేహచేష్టారూపములు. యోగాగ్ని నిర్దగ్ధములగుటవలన నిర్వీర్యములునగు కర్మలు బంధింపనేరవు. (శుక్తిజ్ఞానముచే రజతజ్ఞానమువలె బ్రహ్మజ్ఞానముచే గర్మలు నశించునని యర్థము.) ఈచెప్పుటచే- బ్రహ్మవేత్తలగు యతులు- కర్మలు బంధకములు కాకుండుటకై యోగముచేతనే సర్వకర్మ సంన్యాసము చేయదగునని సూచింపబడినది. ॥౪౧॥

—• ౪వ అధ్యాయము —౪౨ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— 'అజ్ఞానసంభూతం' అవివేకమువలన బుట్టినదియు. 'హృత్స్థం' బుద్ధిస్థితమునగుజ్ఞానము. ఆశ్రియమగు బుద్ధియు దెలియబడినచో సంశయోచ్ఛేదము సుకరమగునని కారణాశ్రియముల రెంటిని యుపన్యసించెను. "ఏనంసంశయం" ఈసంశయమును "ఆత్మనోజ్ఞానాసినా" ఆత్మవిషయకమగు జ్ఞానమనెడి కత్తిచే ఛేదించి "యోగ మాతిష్ఠ" నిష్కామ కర్మ యోగ మునాచరించుము "ఉత్తిష్ఠభారత" కాన నోభరతవంశోద్భవ! యుద్ధమునకై సన్నద్ధుఁడవుకమ్ము. (భరత

శాంకరభాష్యమ్.—

తస్మాదితి । తస్మాత్పాపిష్ఠ మజ్ఞానసమ్భూత మజ్ఞానా దవివేకా జ్జాతం హృత్స్థం హృది బుద్ధౌ స్థితం జ్ఞానాసినాశోకమోహాదిదోషహరం సమ్యగ్దర్శనం జ్ఞానం తదేవాసిః ఖడ్గ స్తేన జ్ఞానాసినా ఆత్మనస్స్వస్యాత్మవిషయత్వా త్సంశయస్య । నహి పరస్య సంశయః పరేణ ఛేత్తవ్యతాం ప్రాప్తో యేన స్వస్యేతి విశేష్యేత । అత ఆత్మవిషయోఽపి స్వస్యైవ భవతి । ఛిత్త్వైనం సంశయం స్వవినాశహేతుభూతం యోగం సమ్యగ్దర్శనోపాయకర్మానుష్ఠాన మాతిష్ఠ కుర్విత్యర్థః । ఉత్తిష్ఠేదానీం యుద్ధాయ భారతేతి । ।౪-౪౨।

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యగోవిన్ద భగవత్పూజ్యపాదశిష్య
శ్రీమచ్ఛంకరభగవతః కృతౌ శ్రీమద్భగవద్గీతాభాష్యే బ్రహ్మయజ్ఞ
ప్రశంసా నామ చతుర్థోఽధ్యాయః॥

శాంకరభాష్యతత్త్వబోధిని.—

మునగు సంశయ మాత్మనిష్ఠజ్ఞానముచేతనే నివర్తించును. కాన విష్ణుదత్తునియందుండు సంశయము దేవదత్తుడు ఛేదించుటకు వీలుకాదు. కనుకనే మూలమునందు "ఆత్మనః" అను విశేషణము విన్యసింపబడెను. కాననాత్మవిషయకమగు సంశయ మాత్మసంబంధియే యగును. అట్టి స్వవినాశమునకు హేతుభూతమైన యీసంశయమును జ్ఞానాసిచే ఛేదించి సమ్యగ్దర్శనోపాయమగు కర్మానుష్ఠానమునాచరించుమని యర్థము. అట్లగుచో నీయాజ్ఞచేఅగ్నిహోత్రాదికర్మములనాచరించెదను. యుద్ధమునుండి విరమించెదను. అనెదవా ? నీవు భరతాన్వయసంభూతుడవు. అట్టిక్షత్రియులు నిత్యకర్మానుష్ఠానపరులు. యుద్ధమనునది క్షత్రియులకు నిత్యకర్మము. అట్టి నిత్యకర్మమును వదలుట నీకు దగదు. కాన నోయర్జునా ! యిపుడు యుద్ధము కొరకు లెమ్ము.

ఈయధ్యాయముచే యోగము కృత్రిమ మనుటయు, శ్రీకృష్ణుడగు భగవంతు డనీశ్వరుండనియు, అనెడి శంకను తొలగించి బహిరంగసాధనములగు సాష్టాంగనమస్కార పరిప్రశ్న సేవలవలనను, అంతరంగసాధనములగు శ్రద్ధా తత్పరత్వ సంయతేంద్రియత్వములవలనను గలి

వంశోద్భవుని యుద్ధోద్యమము నిష్ఫలముకాదని భావము 'శ్లో॥ స్వస్మిన్నీశత్వబోధేన భక్తిశ్రద్ధే దృఢీకృతే ॥ ధీహేతుః కర్మనిష్ఠాచ హరిణేహోపపాదితా॥ ఈయధ్యాయమునందు శ్రీకృష్ణపరమాత్మచే తనను పరమేశ్వరునిగా బోధించి, భక్తిశ్రద్ధలు దృఢపరచబడెను. కర్మనిష్ఠయాత్మజ్ఞానహేతువుగనుపన్యసింపబడెను.

ఇట్లు శ్రీమధుసూదనసరస్వతీవిరచిత శ్రీమద్భగవద్గీతాచతుర్థాధ్యాయగూఢార్థదీపికకు
"తర్కరత్న, న్యాయవేదాన్తవిద్యాపారీణ, దర్శనాలంకార" బిరుదను అప్పన్నశాస్త్రి
విరచిత తాత్పర్య బోధిని సమాప్తము.

శంకరానందీయము: — "ఎట్లు జ్ఞానవంచిన్నసంశయుడగుటచే యోగసన్న్యస్తసర్వకర్ముడే బ్రహ్మవిద్వరిష్ఠుడు, కర్మబంధవినిర్ముక్తుడు నగుచుండెనో యట్లే నీవుగూడ జ్ఞానసంఛిన్న సంశయములు

శాంకరభాష్యతత్త్వబోధిని:—
గిన సమ్యగ్దర్శనమువలన నశేషానర్థ నివృత్తిపూర్వకముగ జీవునకు బ్రహ్మభావమును బోధించి, సర్వోత్కృష్టమగు నాత్మస్వరూపమునందు సంశయములేనివాని కధికారముండుటవలన నశేష దోషసహిత సంశయములను వీడి యుత్తముడు, జ్ఞాననిష్ఠాపరుడు నగువానికి కర్మనిష్ఠ స్థాపించబడెను. ॥౪౨॥

ఇట్లు నూరువేలసంఖ్యగలిగి, వ్యాసప్రోక్తము, సంహితారూపము నగు మహాభారతము నందంతర్గతమైన భీష్మపర్వము నందున్న యుపనిషద్రూపము, బ్రహ్మవిద్యారూపమును, యోగశాస్త్రము నగు భగవద్గీతలయందున్న శ్రీకృష్ణార్జున సంవాదమునందుగల జ్ఞాన కర్మ సంన్యాసయోగమను పేరి చతుర్థాధ్యాయమునకు గౌతమసగోత్రుండగు "తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ, దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రిచే రచయింపబడిన యానందగిరీయ వ్యాఖ్యానుసృత శ్రీభగవద్గీతా శాంకరభాష్యతత్త్వబోధిని సమాప్తము హరిః ఓమ్ తత్సత్ । శ్రీః శ్రీః శ్రీ.

కలవాడవై యోగముచే సర్వకర్మలనువిడచినవాడవై కర్మనిష్ఠుడవుకమ్ము" అని యీ శ్లోకమున జెప్పుచున్నాడు:- సంశయములుకలవానికి కర్మజ్ఞానయోగములలో నొకదానియందును బ్రవృత్తిసంభవింపదు. కాన నుభయభ్రష్టుడగును. అందుచే నో భరతవంశోద్భవుడవగు యర్జునా! నీవు అవిక్రియ బ్రహ్మాత్మత్వాదర్శనరూపమగునజ్ఞానముచే బుట్టునదియు, నీహృదయమునందుండునదియునగుసంశయమును ("మోక్షసాధనము జ్ఞానమా? మరొకటియా? జ్ఞానమేయైననది పరోక్షమా? కాక నపరోక్షమా? జ్ఞానముచేనవిద్యాతత్కార్యముల నిశ్శేషనివృత్తియగునా; కాదా? అను మొదలగుసంశయము) "బ్రహ్మనేనేను" అనెడి బ్రహ్మాత్మైక్య స్వరూపమగు జ్ఞానమనెడి ఖడ్గముచే ఛేదించి కర్మయోగమునాచరింపుము. (యుద్ధముచేయుము.)

ఇట్లు శ్రీశంకరానంద సరస్వతీవిరచిత శ్రీమద్భగవద్గీతా చతుర్థాధ్యాయగీతాతాత్పర్య బోధినికి "తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రిచే రచియింపబడిన తాత్పర్యబోధిని సమాప్తము.

శ్రీధరీయము:—ఓ భరతవంశోద్భవుడవగు నర్జునా! అజ్ఞానసంభూతము, హృదయసంస్థితము, శోకమోహాదికము నగు సంశయమును దేహాత్మవివేకరూపమగు ఖడ్గముచే ఛేదించి పరమాత్మజ్ఞానోపాయమగు కర్మయోగమునాచరింపుము. అందునను ప్రథమమున ప్రస్తుతమగుయుద్ధము నాచరింపుము. (ఇట "భారత" అను సంబోధనముచే క్షత్రియుడవగు నీకుయుద్ధముచేయుట స్వధర్మమని సూచింపబడెను.) శ్లో॥ పుమవస్థావిభేదేన కర్మజ్ఞానమయీ ద్విధా। నిష్ఠోక్తా యేన తంవందే శౌరిం సంశయసంఛిదం" (ముముక్షువగుపురుషునియవస్థానభేదముచే (అధికారమునుబట్టి) రెండువిధములుగ (కర్మజ్ఞానరూపముగ) నిష్ఠనుపదేశించిసంశయవిచ్ఛిత్తి నొనరించిన శ్రీకృష్ణభగవానునకు నమస్కారము.)

ఇట్లు శ్రీధరస్వామికృత చతుర్థాధ్యాయసుబోధికి "తర్కరత్న, న్యాయవేదాంత విద్యాపారీణ దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రి విరచిత తాత్పర్యబోధిని సమాప్తము.

సదానందీయము:— శ్లో॥ స్వస్మిన్నీశత్వబోధా ద్భగవతి సుతనౌ భక్తి రాపాదితాస్యా, ధీహేతుః కర్మనిష్ఠా క్రతుభిరపి తథా జ్ఞాననిష్ఠోత్త మోక్తా। సత్యం బ్రహ్మైక్యతత్త్వం ప్రతిపద ముదితం దృశ్య మిథ్యాత్వమేవం, యేన శ్రీకాంతధామ్నా తమిహ మురరిపుం కృష్ణమేవాశ్రయేమ్యే ॥ (యే శ్రీకృష్ణ పరమాత్మచే సూక్ష్మరూపుడగు (నిర్గుణస్వరూపుడగు) తనను పరమేశ్వరునిగ బోధించి దృఢముగ భక్తి ప్రతి పాదింపబడెనో, మరియు ఫలాభిసంధి రహితముగ చేయబడిన యజ్ఞాదికర్మలు చిత్తనైర్మల్య జననద్వార మున జ్ఞానహేతువులగును. గాన కర్మనిష్ఠ వైవిధమున జ్ఞానకారణమనియు, అధికారియగు ముముక్షువు కర్మలను సంన్యసించి జ్ఞాననిష్ఠ వాశ్రయింపదగుననియు, నవి సాక్షాద్జ్ఞానసాధనముగాన యుత్తమనిష్ఠ యనియు, బ్రహ్మాత్మైక్యతత్త్వము సత్యమనియు, దృశ్యమగు సర్వము మిథ్యయని యు నుపదేశింపబడెనో యట్టి శ్రీకృష్ణపరమాత్మనే నేనాశ్రయించెదను.)

ఇట్లు శ్రీసదానందసరస్వతీవిరచిత చతుర్థాధ్యాయ భావప్రకాశకు
"తర్కరత్న, న్యాయవేదాంత విద్యాపారీణ, దర్శనాలంకార"
బులుసు అప్పన్నశాస్త్రివిరచిత తాత్పర్యబోధిని
స మా ప్త ము.

భాష్యోత్కర్షదీపిక:— ఆత్మజ్ఞానము చిత్తశుద్ధిలక్షణమగునది యగుటవలనను, సంశయాత్మ నశించును గనుకను జ్ఞానసంఛిన్నసంశయుడు కర్మలచే బంధింపబడడు కావునను సంశయము అతిపాపిష్ఠము అజ్ఞాన సంభవమగు అట్టి సంశయమును శోక మోహాది దోషహారమగు సమ్యగ్దర్శనమను ఖడ్గముచే ఛేదించి యాత్మ జ్ఞానోపాయభూతమగు కర్మయోగము నాచరింపుము. ప్రస్తుతము స్వధర్మమగు యుద్ధముచేయుటకై లెమ్ము (ఇట "భారత!" అను సంబోధనముచే యుద్ధముచేయుటకు తగుదువని సూచింపబడెను.) ఈ చతు ర్థాధ్యాయమున యోగము సంప్రదాయ సిద్ధమనియు, శ్రీకృష్ణభగవానుడు సర్వజ్ఞుడనియు, పరమేశ్వరు డనియు ప్రతిపాదించి యోగ్యతాసంపత్తికై కర్మనిష్ఠను, తత్సాధ్యమగు జ్ఞాననిష్ఠను అత్యుత్తమమగు దానిగను ప్రతిపాదించి జ్ఞాననిష్ఠావిషయమై ప్రణిపాతాదికమును బహిరంగసాధనముగను శ్రద్ధాదికము నంతరంగసాధనముగను నిరూపించి జ్ఞాననిష్ఠకు సర్వానర్థనివృత్తిచేయగు బ్రహ్మభావమును ఫలముగ జెప్పి సంశయము నతిపాపిష్ఠమగు దానిగ జెప్పి యట్టి యశేషదోష భూయిష్ఠమగు సంశయమును విడనాడ యుక్త మాధికారి జ్ఞాననిష్ఠనాశ్రయింపదగుననియు, అనధికారి కర్మనిష్ఠనాశ్రయింపదగుననియు నిరూపింపబడెను.

ఇట్లు శ్రీధనపతిసూరివిరచిత భాష్యోత్కర్షదీపికకు "తర్కరత్న న్యాయవేదాంత
విద్యాపారీణ, దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రి
విరచిత తాత్పర్యబోధిని స మా ప్త ము.

పరమార్థప్రపా:— శ్లో॥ బాహ్యం కర్మాగమోక్తం ద్వివిధమపి వినశ్యత్ఫలం తద్వికర్మ
స్యాత్తచ్చాఽకర్మ యత్స్యా ద్దమృతఫల మతః కర్మనైష్కర్మ్యయోస్తు।
అన్యోన్యం సాహచర్యం భవతి తదఖిలం మామిహోద్దిశ్య కార్యం
తద్ధ్యై బ్రహ్మార్పణంస్యా ద్ద్వివిధయజనతః ప్రాహ పార్థం చతుర్థే ॥

వేదోక్తమగు బాహ్యమైన రెండువిధములగు కర్మలు నశించు ఫలముకలవై వికర్మ యనుపించు చున్నను. కర్మయే యకర్మయగుచో మోక్షమే ఫలము కలదగును. కాన కర్మనైష్కర్మ్యములకన్యోన్యము సాహ చర్యము సంభవించుచున్నది.నిఖిల కర్మలునన్నుద్దేశించిచేయదగినవి.అట్లుచేయుటయే నిఖిలయాగములనాచ రించువానికిబ్రహ్మార్పణమనిపించుకొనునని ఈ యధ్యాయమునందర్జునునకు శ్రీకృష్ణపరమాత్మ బోధించెను.

ఇట్లు పరమార్థప్రపకు "దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రి విరచిత
తాత్పర్యబోధిని స మా ప్త ము.

శుభమస్తు.

శ్రీభగవద్గీతా శాంకరభాష్యతత్త్వబోధిని

శ్రీ భగవద్గీతా శాంకరభాష్యమ్.

పంచమోఽధ్యాయః

సంన్యాసయోగః

అర్జున ఉవాచ:—

శ్లో॥ సన్న్యాసం కర్మణాం కృష్ణ! పున ర్యోగం చ శంససి।
యచ్ఛ్రేయ ఏతయో రేకం త న్మే బ్రూహి సునిశ్చితమ్॥

పదవిభాగము:—అర్జునః-ఉవాచ-సంన్యాసం-కర్మణాం-కృష్ణ!-పునః-యోగం-చ-శంససి-యత్-శ్రేయః-ఏతయోః-ఏకం-తత్-మే-బ్రూహి-సునిశ్చితమ్॥ ॥౧॥

ప్రతిపదార్థము:— అర్జునః=అర్జునుడు; ఉవాచ=పలికెను; (ప్రశ్నించెను.) హేకృష్ణ=ఓశ్రీకృష్ణ పరమాత్మా!; కర్మణాం=కర్మలయొక్క; సంన్యాసం=పరిత్యాగమును; శంససి=చెప్పుచుంటివి; పునః=తిరిగి; యోగంచ=కర్మానుష్ఠానమును; శంససి=(ఈపదమావృత్తము) చెప్పుచుంటివి; ఏతయోః=ఈకర్మానుష్ఠాన, కర్మసంన్యాసములలో; యత్=ఏది; శ్రేయః=శ్రేష్ఠమైనదో; తవ=(ఈపదమధ్యాహార్యము) నీకు; సునిశ్చితం=అభిప్రేతమైన; తత్=ఆ; ఏకం=ఒకదానిని; మే=నాకు; బ్రూహి=చెప్పుము. ॥౧॥

—♦ ౫వ అధ్యాయము — ౧వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మాధుసూదనసరస్వతీయము:— ఇంతకుపూర్వము తృతీయచతుర్థాధ్యాయములయందు కర్మ, జ్ఞానములు నిర్ణయింపబడినవి. ప్రస్తుతము పంచమషష్ఠాధ్యాయములచే కర్మతత్త్యాగములు నిర్ణయింపబడుచున్నవి. తృతీయాధ్యాయమున "జ్యాయసీచేత్కర్మణస్తే" అను మొదలగుదానిచే నర్జునునిచే ప్రశ్నింపబడి శ్రీకృష్ణపరమాత్మ- జ్ఞాన, కర్మలు వికల్పముగగాని, సముచ్చయముగగాని, మోక్షకారణములు కానేరవు. కాన యధికారిభేదముననుసరించి జ్ఞాననిష్ఠయు, కర్మనిష్ఠయు నాశ్రయింపదగునని "లోకేస్మిన్ద్వివిధా నిష్ఠా" అనుదానిచే నిర్ణయించెను. అజ్ఞానాధికారికమగు కర్మ జ్ఞానముతో సముచ్చయమును పొందనేరదు, (జ్ఞానము, కర్మ రెండునుకలసి మోక్షమునుగూర్చి కారణముకావనుట) యేమన ? జ్ఞానము కర్మాధికారహేతువగు భేదబుద్ధిని పోగొట్టునదగుటచే తేజస్తిమిరములవలె పరస్పరవిరుద్ధములగు జ్ఞానకర్మలు రెండును ఒకేమారు సంభవించుటకుదురదు గాన నారెండునుకలసి మోక్షమునకు కారణమనుట యనుపపన్నము. అజ్ఞానమువలె కర్మ స్వతంత్రముగ కారణముకాదు. జ్ఞానకార్యమగు నజ్ఞాననాశము కర్మలచే చేయుట యశక్యముగాన

శాంకరభాష్యమ్:—

(1) "కర్మణ్యకర్మయః పశ్యేత్" గీ-4-18 ఇత్యారభ్య "స యుక్తః కృత్స్నకర్మకృత్" (గీ-4-18) జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం" (గీ-4-19) "శారీరం కేవలం కర్మ కుర్వన్" (గీ-4-21) "యదృచ్ఛాలాభసంతుష్టః" (గీ-4-22) బ్రహ్మార్పణం బ్రహ్మ హవిః" (గీ-4-24) "కర్మజాన్విద్ధితాన్సర్వాన్" (గీ-4-32) "సర్వంకర్మాఖిలంపార్థ!" (గీ-4-33) "జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి" (గీ4-37) "యోగసంన్యస్త కర్మాణం" (గీ-4-41) ఇత్యన్తైర్వచనైః సర్వకర్మసంన్యాస మవోచ ద్భగవాన్। "ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠ" (గీ-4-42) ఇత్యనేన వచ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(1) 'కర్మ ణ్యకర్మ యః పశ్యేత్" అనుశ్లోకము మొదలు కర్మయం దకర్మదర్శనమును చెప్పి 'స యుక్తః కృత్స్నకర్మకృత్' అనుదానిచే అట్టి జ్ఞాని యోగియనియు, నిఖిలకర్మల నాచరించువాడని జ్ఞానప్రశంస ప్రతిపాదితము. అనంతరము 'జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం' అనుదానిచే లోకసంగ్రహార్థము నిఖిలకర్మముల నాచరించుజ్ఞాని జ్ఞానాగ్నిదగ్ధమగు నిఖిలకర్మములు కలవాడగుటచే నట్టిజ్ఞానిని కర్మప్రాప్త బంధరహితునిగ వివేకవంతులు చెప్పుచున్నారని జ్ఞానవంతునకు జ్ఞానఫలభూతమగు సంన్యాసమును వివక్ష చేయుచు, వివిదిషువునకు సాధనరూపమగు సంన్యాసమును శ్రీకృష్ణపరమాత్మ వివక్షచేసెను. 'నిరాశీ ర్యతచిత్తాత్మా, శారీరం కేవలం కర్మ కుర్వన్' అనుదానిచే శరీరస్థితిమాత్ర ప్రయోజనకమగు కర్మమును శరీరస్థితి యందుగూడ సంగరహితుడై చేయునట్టివాడు ధర్మాధర్మఫలభాక్ కాడని పూర్వోక్తవాక్యములచే వివిదిషా సంన్యాస, విద్వత్సంన్యాసము లనెడి రెండువిధముల సంన్యాసమును సూచించెను. 'యదృచ్ఛాలాభసంతుష్టః' అను స్థలమునందుగూడ సంన్యాసిధర్మకలాపోపదేశమువలన సంన్యాసము సూచించబడెను. 'బ్రహ్మార్పణం' అనుశ్లోకముచే జ్ఞానమునకు యజ్ఞత్వసంపాదనపూర్వకముగ ప్రశంసావాక్యమువలన జ్ఞాననిష్ఠునకు కర్మసంన్యాసము చూపబడెను. 'కర్మజాన్విద్ధి తాన్సర్వాన్' అనుశ్లోకముచే-జ్ఞానయజ్ఞస్తుతినిమిత్తము నానావిధములగు యజ్ఞములను చెప్పి యట్టి యజ్ఞములకు దేహాదివ్యాపారజన్యత్వవాక్యముచే నాత్మకు నిర్వ్యాపారత్వవిజ్ఞానఫలాభిలాషలవలనను పూర్వోక్తాత్మను తెలిసికొనగోరినవానికి సర్వకర్మసంన్యాసమునందధికారము సూచితము. 'సర్వం కర్మాఖిలం పార్థ!' అనుదానిచే నిఖిలకర్మలకు జ్ఞానమునందు పర్యవసానము

వికల్ప ముపపన్నముగాదు. "తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ" (పరమాత్మ స్వరూపమును దెలిసికొని సంసారమును దాటును. (అనగా మోక్షమునుబొందును.) మోక్షమునకింతకంటె వేరుమార్గములేదు.) అనుశ్రుతి మోక్షమునకు జ్ఞానమే కారణమని బోధించుచున్నది. మఱియు జ్ఞానముకలిగినచో కార్యమగుకర్మ మపేక్షింపబడదని "యావా నర్థ ఉదపానే" అనుశ్లోకమునందు జెప్పబడెను. ఈ చెప్పుటవలన జ్ఞానికి కర్మయందనధికారము నిశ్చితమగుటచే ప్రారబ్ధకర్మవశమున వృథా చేష్టారూపముగ కర్మానుష్ఠానముగాని, సర్వకర్మసంన్యాసముకాని చతుర్థాధ్యాయమునందు నిర్వివాదముగ నిశ్చయించబడెను. అజ్ఞాని యన్నచో యంతఃకరణశుద్ధిద్వారమున జ్ఞానముకొఱకు కర్మల ననుష్ఠించ

శాంకరభాష్యమ్:—

నేన యోగంచ కర్మానుష్ఠానలక్షణ మనుతిష్ఠేత్యుక్తవాన్। తయోరుభయోశ్చకర్మానుష్ఠానకర్మసంన్యాసయోస్స్థితిగతివ త్పరస్పరవిరోధాదేకేన సహాకర్తు మశక్యత్వా త్కాలభేదేనచానుష్ఠానవిధానాభావా దర్థాదేతయో రన్యతరక ర్తవ్యతాప్రాప్తౌ సత్యాం యత్ప్రశస్యతర మేతయోః కర్మానుష్ఠాన కర్మసంన్యాసయో స్తత్క ర్తవ్యం నేతరదిత్యేవం మన్యమానః ప్రశస్యతరబుభుత్సయాఽర్జున ఉవాచ 'సంన్యాసం కర్మణాం కృష్ణ !' (గీ–5–1) ఇత్యాదినా ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

చెప్పుటవలన జిజ్ఞాసువునకు సర్వకర్మసంన్యాసము సూచింపఁబడెను. 'జ్ఞానాగ్నిః' అనుదానిచే-'తద్విద్ధి ప్రణిపాతేన' అనుశ్లోకమునందు జ్ఞానప్రాప్త్యుపాయమగు సాష్టాంగనమస్కారాదికమును చెప్పి పొందబడిన జ్ఞానముచే నతిశయమాహాత్మ్యముకలవానిచే సర్వకర్మల నివృత్తియే యనుసరింపదగినదని చెప్పుచుండెడి శ్రీకృష్ణపరమాత్మచే జ్ఞానమును కోరెడువానికి సంన్యాసమునందే యధికారమని చూపఁబడెను. 'యోగసంన్యస్తకర్మాణం' అనుదానిచే-జ్ఞానముచే సంఛిన్నమైన నిఖిలసంశయములు కలిగినట్టియు, అట్టి జ్ఞానమువలననే సర్వకర్మలను సంన్యసించినట్టియు, వశీకృత మగు కార్యకరణసంఘాతముకల పురుషుని ప్రాతిభాసికమగు కర్మములు బంధించవని రెండు విధములగు సంన్యాసములు శ్రీకృష్ణునిచే చెప్పఁబడెను.

అట్లగుచో కర్మసంన్యాసమే జిజ్ఞాసువుచేతను జ్ఞానిచేత నాచరణీయమైనదగుటవలన కర్మానుష్ఠానముపాదేయము కాదని శంకింపఁజనదు. "ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత!" అనుదానిచే కర్మానుష్ఠానరూపమగు యోగము ననుష్ఠింపుమని శ్రీకృష్ణపరమాత్మయే చెప్పెను.

ఇట్లు శ్రీకృష్ణపరమాత్మ కర్మ, కర్మసంన్యాసములను చెప్పినచో నారెండు నేకపురుషునిచే ననుష్ఠింపదగినవగుటవలన విరోధ మేమియు లేదని శంకింపజనదు. నారెండును యేకపురుషానుష్ఠేయములనగ (1) నొకసమయముననే యేకపురుషానుష్ఠేయములా? లేక (2) ముందుగ కర్మయోగము ననుష్ఠించి యనంతరమున కర్మసంన్యాసమనుష్ఠేయమా? కర్మానుష్ఠానకర్మసంన్యాసము లనెడి రెండును స్థితిగతులవలె పరస్పరవిరుద్ధము లగుటవలన నొకపురుషునిచే నేకకాలమున ననుష్ఠించుటకు శక్యము కానందున ప్రథమపక్షము సంభవింపదు. కర్మానుష్ఠానానంతరమున కర్మసంన్యాసమనుష్ఠేయమని విధింపనందున ద్వితీయపక్షము సంభవింపదు.

వలెను. ఈ విషయమునే "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన" (వేదానువచనముచేతను, యజ్ఞములచేతను, దానములచేతను, తపస్సుచేతను, నిరశనవ్రతములచేతను బ్రాహ్మణులీయాత్మస్వరూపమును తెలిసికొనుటకిచ్ఛగించుచుండిరి.) అని శ్రుతిబోధించుచుండెను. "సర్వంకర్మాఖిలం పార్థ జ్ఞానేపరిసమాప్యతే" అను భగవద్వచనముగూడ నీవిషయమునే బోధించుచున్నది. ఈవిధముగనే సర్వకర్మలు జ్ఞాననిమిత్తము, సర్వకర్మసంన్యాసము జ్ఞానార్థమని యు

శాంకరభాష్యమ్:—

(2) నను చాత్మవిదో జ్ఞానయోగేన నిష్ఠాం ప్రతిపిపాదయిషుః పూర్వోదాహృతై ర్వచనై ర్భగవా న్సర్వకర్మ సంన్యాస మవోచ న్న త్వనాత్మజ్ఞ స్యాతశ్చ కర్మానుష్ఠాన, కర్మ సంన్యాసయో ర్భిన్నపురుషవిషయత్వా దన్యతరస్య ప్రశస్య తరత్వబుభుత్సయా ప్రశ్నోఽనుపపన్నః । సత్యమేవ, త్వదభిప్రాయేణ ప్రశ్నో నోపపద్యతే-ప్రష్టుః స్వాభిప్రాయేణపునః ప్రశ్నో యుజ్యత ఏవేతి వదామః । కథం ? పూర్వోదాహృతై ర్వచనై ర్భగవతా కర్మసంన్యాసస్య కర్తవ్యతయా వివక్షితత్వా త్ప్రాధాన్య మన్తరేణచ కర్తారం తస్య కర్తవ్యత్వాసంభవాత్ । అనాత్మవిదపి కర్తా పక్షే ప్రాప్తోఽనూద్యత ఏవ, న పున రాత్మవిత్కర్తృకత్వమేవ సంన్యాసస్య వివక్షిత మితి ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నేమిచేయవలెననినఅర్థాత్తు యీకర్మయోగకర్మసంన్యాసములలో నేదో యొకటి కర్తవ్యమగునని యన్యతరమునకుకర్తవ్యత్వము ప్రాప్తించును. అదియెట్లననిన? (ఋన్నివృత్తికి కారణములురెండు స్వతంత్రముగ నుండునపుడు అవి వైద్యశాస్త్రముచే పరస్పరవిరుద్ధములైన, నారెంటిలో నొక దానినే స్వీకరించవలెను. అందుదేనిని స్వీకరించవలెననిన ? ఆరెంటిలో నేది ప్రశస్యతరమో యది స్వీకార్యమగునని ప్రశస్యతరమును తెలిసికొనుటకుప్రశ్నించినటుల) శ్రేయఃప్రాప్తికి సాధనములుగ శ్రీకృష్ణపరమాత్మచే నుపదిష్టమైన పరస్పరవిరుద్ధములగుటచే నొకేకాలమం దేక పురుషానుష్ఠేయములు కాని, విధిలేమింజేసి భిన్నకాలమునం దనుష్ఠేయములు కాని కానట్టి కర్మయోగ, కర్మసంన్యాసములలో నేది ప్రశస్యతరమో యది యనుష్ఠేయము, ఇతర మగునదనుష్ఠేయము కాదని తలచి ప్రశస్యతరమగుదానిని తెలిసికొనువిచ్ఛచే నర్జునుడు 'సంన్యాసంకర్మణాంకృష్ణ పున ర్యోగంచ శంససి । య చ్ఛ్రేయ ఏతయో రేకం త న్మే బ్రూహిసునిశ్చితమ్'' అని ప్రశ్నించెను.

పూర్వపక్షము:— (2) ఆత్మవేత్తకు జ్ఞానయోగముచే నిష్ఠను చెప్పదలచినవాడై, శ్రీకృష్ణపరమాత్మ 'స యుక్తః కృత్స్నకర్మకృత్, జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం'' ఇత్యాది పూర్వోదాహృతవచములచే సర్వకర్మసంన్యాసమును జెప్పెను. అనాత్మజ్ఞున కట్టి సంన్యాసమును చెప్పలేదు. కాన, కర్మానుష్ఠాన మజ్ఞానికి, కర్మసంన్యాసము జ్ఞానికి యగుటవలన (రెండు నొక పురుషునకు ప్రాప్తించనందున) కర్మ, కర్మసంన్యాసములలో నేదో యొకటి ప్రశస్యతరమగు దానిని తెలిసికొను నిచ్ఛచే యర్జునుడు ప్రశ్నించెనని చెప్పుట యుపపన్నము కాదు.

సిద్ధాంతము:— సత్యమే. వాదివగు నీయభిప్రాయానుసారముగ యర్జునప్రశ్నము సరిపడదు. ప్రశ్నయనునది ప్రాశ్నికుని యభిప్రాయముచే నుడువబడునుకాని వాది యభిప్రాయముచే ప్రాశ్నికుడు ప్రశ్నింపడు. ప్రాశ్నికుని యభిప్రాయముచే నగుచో యీ యర్జున ప్రశ్న ముపపన్నమే యగును. ప్రష్టయొక్క యభిప్రాయ మెట్టిదనిన? పూర్వోదాహృతమగు

శాంకరభాష్యమ్—

(3) ఏవం మన్వానస్యార్జునస్య కర్మానుష్ఠాన, కర్మసంన్యాసయో రవిద్వత్పురుషకర్తృకత్వ మప్యస్తీతి పూర్వోక్తేన ప్రకారేణ తయోః పరస్పరవిరోధా దన్యతరస్య కర్తవ్యత్వే ప్రాప్తే ప్రశస్యతరంచ కర్తవ్యం నేతరదితి ప్రశస్యతరవివిదిషయా ప్రశ్నో నానుపపన్నః ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సయుక్తః కృత్స్నకర్మకృత్, జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం' ఇత్యాదులచే కర్మసంన్యాసము కర్తవ్యముగ భగవద్వివక్షితమగుటచే నట్టి కర్మసంన్యాసమునకు ప్రాధాన్యములేనిదే కర్తనుగూర్చి యాసంన్యాసము కర్తవ్యము కానందున జ్ఞాని అట్టిసంన్యాసమున కధికారియగు నట్లజ్ఞానికూడ కర్తగ పక్షమునందు ప్రాప్తించుచుండును. అట్టి యజ్ఞానికూడ నిక్లే యనువదించబడును. పూర్వోక్త వచనములచే నాత్మవిత్తే సంన్యాసమునకు గర్తగ వి.క్ష చేయబడలేదు. ఆత్మవేత్తయే సంన్యాసమునకు కర్తగ పూర్వోక్తవచనములచే వివక్షచేయబడినచో కర్త్రంతరపర్యుదాసయు సంన్యాసవిధియు అని అర్థభేదముచే వాక్యభేదము సంభవించెడిని.

(3) కర్మానుష్ఠాన, కర్మసంన్యాసముల కవిద్వత్కర్తృకత్వముగూడ కలదని తలచుచున్న యర్జునుని ప్రశ్న ("కర్మానుష్ఠాన కర్మసంన్యాసములకు పరస్పర విరోధమువలన నేక కాలమునం దేకపురుషానుష్ఠేయత్వము లేనందునను, భిన్నకాలమున ననుష్ఠానవిధి లేనందున నేకపురుషానుష్ఠేయత్వము సంభవింపనందునను, కర్మానుష్ఠాన, కర్మసంన్యాసములలో నేదో యొక టనుష్ఠేయమని ప్రాప్తించుచుండ నారెంటిలో నేది ప్రశస్యతరమో యది యనుష్ఠేయము, ఇతరమగున దనుష్ఠేయముకాదు" అని ప్రశస్యతరమును తెలుసుకొనునిచ్ఛచేనైన ప్రశ్న) మనుపపన్నము కాదు (యుపపన్నమే యగును.)

"ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి" 'శాంతోదాన్త ఉపరత స్తితిక్షు స్సమాహితో భూత్వాత్మన్యేవాత్మానం పశ్యేత్" 'త్యక్త్వైవ హి తజ్జ్ఞేయం త్యక్తుః ప్రత్యక్పరంపదం' "సత్యానృతే సుఖదుఃఖే వేదా నిమం లోకమముంచ పరిత్యజ్యాత్మానమన్విచ్ఛేత్" ఇత్యాదిశ్రుతులు బోధించుచున్నవి. అందున ఆరాదుపకారక, సన్నిపత్యోపకారక ప్రయాజావఘాతములకు సముచ్చయము సంభవించనట్లు విరుద్ధములగుటచే యాగపద్యము సంభవించనందున కర్మ, కర్మసంన్యాసములకు సముచ్చయము సంభవింపదు. 'అతిరాత్రే షోడశినం గృహ్ణాతి, నాతిరాత్రే షోడశినం గృహ్ణాతి' అని షోడశి గ్రహణాగ్రహణము లేకార్థములగుటచే వాటి కతిరాత్రయాగమునందు వికల్పము (కొందరు షోడశిగ్రహణముచేయుట, కొందరు మానుట) సంభవించునట్లు కర్మ కర్మసంన్యాసములు రెండును ఆత్మజ్ఞానమేఫలముగా కలవగుటచే వికల్పము (కర్మాచరణముచేగాని, కర్మసంన్యాసముచేగాని, జ్ఞానమునుపొందవచ్చుననియు) చెప్పుటకు వీలుపడదు. ఎందువలననిన? కర్మకు పాపక్షయరూపమగు నదృష్టమే ద్వారము. కర్మసంన్యాసమునకు సర్వవిక్షేపరాహిత్యముగ వేదాన్తవిచారమునకు తగుసమయమునొసగుటయే. ఇదిదృష్టార్థము. ఇట్టి దృష్టార్థమే కర్మసంన్యాసమునకు జ్ఞానమును బొందుటయందు ద్వారము. కాన నవఘాతాదు లారాదుపకారకములైనను పండాపూర్వమునకు కారణ

శాంకరభాష్యమ్:—

(1) ప్రతివచనవాక్యార్థనిరూపణేనాపి ప్రష్టు రభిప్రాయ ఏవేతి గమ్యతే। కథం? "సంన్యాసకర్మయోగౌ నిశ్శ్రేయసకరౌ తయోస్తు కర్మయోగో విశిష్యత" (గీ3-22) ఇతి ప్రతివచన మేతన్నిరూప్యం కిమనేనాత్మవిత్కర్తృకయో స్సంన్యాసకర్మయోగయో ర్నిశ్శ్రేయసకరత్వం ప్రయోజన ముక్త్వా తయో రేవ కుతశ్చిద్విశేషా త్కర్మసంన్యాసా త్కర్మయోగస్య విశిష్టత్వ ముచ్యతే? ఆహోస్వి దనాత్మవిత్కర్తృకయో స్సంన్యాసకర్మయోగయో స్తదుభయ ముచ్యత ఇతి। కించాతో యద్యాత్మవిత్కర్తృకయో స్సంన్యాసకర్మయోగయో ర్నిశ్శ్రేయసకరత్వంతయోస్తు కర్మసంన్యాసా త్కర్మయోగస్య విశిష్టత్వ ముచ్యతే? యదివాఽనాత్మవిత్కర్తృకయో స్సంన్యాసకర్మయోగయో స్తదుభయ ముచ్యత ఇతి?

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(4) అర్జునుని ప్రశ్నకు ప్రతివచనముగ చెప్పఁబడిన శ్రీకృష్ణునివాక్యముయొక్క యర్థపర్యాలోచనచేగూడ ప్రష్టయగు యర్జునునియొక్క యభిప్రాయ మవిద్వత్కర్తృకకర్మయోగ, కర్మసంన్యాసములలో నేది శ్రేయస్సాధనమను ప్రశ్నయే తోచుచున్నది. శ్రీకృష్ణుని ప్రతివచన మేది? ఎట్లు తన్నిరూపణము? అనెదవా? "సంన్యాసకర్మయోగౌ నిశ్శ్రేయసకరౌ తయోస్తు కర్మయోగో విశిష్యతే" అనునదియే శ్రీకృష్ణుని ప్రతివచనము. ఈ వాక్యముచే ఆత్మవిత్కర్తృక కర్మసంన్యాస కర్మయోగములకు నిశ్శ్రేయసకరత్వమను ప్రయోజనమును చెప్పి యారెంటిలో నేదో యొక విశేషమువలన కర్మసంన్యాసముకంటె కర్మయోగమునకు గొప్పదనము చెప్పబడెనా? లేక యనాత్మ విత్కర్తృక కర్మసంన్యాస కర్మయోగములకు నిశ్శ్రేయసకరత్వమును చెప్పి యేదో యొక విశేషమువలన నారెంటిలో కర్మయోగమున కుత్కృష్టత్వము చెప్పఁబడెనా? ఆత్మవిత్కర్తృకకర్మసంన్యాసకర్మయోగములకు నిశ్శ్రేయసకరత్వమును చెప్పి యేదో యొకవిశేషమువలన కర్మసంన్యాసముకంటె కర్మయోగమునకే యుత్కృష్టత్వము చెప్పఁబడెను. లేదా యనాత్మవిత్కర్తృకకర్మసంన్యాస, యోగములకు నిశ్శ్రేయససాధనత్వమును చెప్పి యేదో యొకవిశేషముచే కర్మసంన్యాసముకంటె కర్మయోగమునకే యుత్కృష్టత్వము చెప్పఁబడెను. అననేమి? యెటుల చెప్పిననేమి? దీనివలన నేమిప్రయోజనము అనెదవా?

మైనటుల కర్మ నియమాపూర్వమగుటచే దృష్టసమవాయియే యగుటవలన (కర్మసంన్యాసమునకు ద్వారమగు వేదాంతవిచారావసరదానరూపమగు దృష్టార్థమునకే కారణమగుటవలన) జ్ఞానమునకు సాధనము కానందున కర్మ, కర్మసంన్యాసముల కేకార్థత్వము సంభవము కాదు. కాన కర్మవలనైనను, లేక కర్మసంన్యాసమువలనైనను జ్ఞానముసంభవించునను వికల్పపక్షము సంభవించదు. మరియు ఆరాదుపకారకము సంనిపత్యోపకారకము ఇక ప్రధానార్థమైనను వాటికివికల్పము సంభవించదు. అట్లైనచో ఆరాదుపకారకసంన్నిపత్యోపకారకములగు ప్రయాజావఘాతములకుకూడ వికల్పముసంభవించవలసివచ్చును. అట్లెవరు నంగీరించుట లేదు. కాన కర్మ, కర్మసంన్యాసములు రెండును క్రమముగ ననుష్ఠింపదగినవి.

శాంకరభాష్యమ్:—

(5) అత్రోచ్యతే, ఆత్మవిత్కర్తృకయోః సంన్యాసకర్మయోగయో రసంభవాత్తయో ర్నిశ్శ్రేయసకరత్వవచనం, తదీయాచ్చ కర్మసంన్యాసా త్కర్మయోగస్య విశిష్టత్వాభిధాన మిత్యేత దుభయ మనుపపన్నమ్। యద్యనాత్మవిదః కర్మసంన్యాస స్తత్ప్రతికూల శ్చ కర్మానుష్ఠానలక్షణః కర్మయోగస్సంభవేతాం తదా తయో ర్నిశ్శ్రేయసకరత్వోక్తిః, కర్మయోగస్య చ కర్మసంన్యాసా ద్విశిష్టత్వాభిధాన మిత్యేతదుభయ ముపపద్యతే। ఆత్మవిదస్తు సంన్యాసకర్మయోగయో రసంభవా త్తయో ర్నిశ్శ్రేయసకరత్వాభిధానం, కర్మసంన్యాసాచ్చ కర్మయోగో విశిష్యత ఇతి చానుపపన్నమ్। అత్రాహ—కిమాత్మవిద స్సంన్యాసకర్మయోగయో రప్యసంభవః, ఆహోస్వి దన్యతరస్యాసంభవః? యదా చాన్యతరస్యాసంభవ స్తదా కిం కర్మసంన్యాసస్యోత కర్మయోగస్యే త్యసంభవే కారణంచ వక్తవ్యమితి।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈవిషయమున చెప్పెద వినుము. ఆత్మవిత్కర్తృకసంన్యాస, కర్మయోగములు సంభవించనందున కర్మసంన్యాస, కర్మయోగములకు నిశ్శ్రేయసకరత్వమును జెప్పుట, ఆత్మవిత్కర్తృక కర్మసంన్యాసముకంటె కర్మయోగమున కుత్కృష్టత్వమును జెప్పుటయు ననుపపన్నమే. అనాత్మవేత్తునకే కర్మసంన్యాసము, తద్విరుద్ధమగు కర్మయోగము కర్మానుష్ఠానరూపము సంభవించుచో నపుడా రెంటికి నిశ్శ్రేయసకరత్వమును జెప్పుట కర్మసంన్యాసముకంటె కర్మయోగమున కుత్కృష్టత్వాభిధాన మనెడి యీ రెండును యుపపన్నమగుగును. ఆత్మజ్ఞునకు కర్మసంన్యాస కర్మయోగముల యసంభవ మింతకు పూర్వమునందు చూపించబడెను. అందుయిది యిట్లుండ ఆత్మవేత్తకు కర్మసంన్యాస, కర్మయోగములు రెండును సంభవించవా? లేక ఈరెంటిలో నేదో యొకటి సంభవించదా? యేదో యొకటి సంభవించదనినచో నందు కర్మసంన్యాసము సంభవించదా ? లేక కర్మయోగము సంభవించదా? అసంభవమునందు కారణము కూడ జెప్పవలసియున్నది

అందుచేత (1) కర్మసంన్యాసానంతరమున కర్మయాచరించదగినదా (2) కర్మానుష్ఠానానంతరమున కర్మసంన్యాసమా! కర్మసంన్యాసానంతరమున కర్మాచరణమున్నచో పరిత్యజించబడిన పూర్వాశ్రమమును తిరిగి స్వీకరించుటచే నారూఢపతితుడగుటవలన కర్మానధికారిత్వము, ప్రాచీనమగు కర్మసంన్యాసమునకు వైయర్థ్యము ప్రాప్తించును. కాన కర్మ దృష్టార్థముకానందున మొదటస్వీకరించిన సంన్యాసముచేతనే జ్ఞాన సాక్షాత్కారము లభించుచుండ కర్మసంన్యాసానంతరము కర్మానుష్ఠానము వ్యర్థము. మొదటనే భగవదర్పణబుద్ధిచే నిష్కామకర్మానుష్ఠానమువలన నంతఃకరణశుద్ధిని పొంద తీవ్రవైరాగ్యముచే వివిదిష దృఢమగుచుండ శ్రవణమననాదిరూపవేదాంత విచారముకొరకు సంన్యాసము కర్తవ్యమని శ్రీకృష్ణపరమాత్మ మతము

ఈవిషయమే 'న కర్మణా మనారంభా న్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే' (కర్మలనాచరించనిదే పురుషుడు నైష్కర్మ్యసిద్ధిని పొందడు) అని శ్రీకృష్ణపరమాత్మ చెప్పియుండెను. మఱియు "ఆరురుక్షోర్మునేర్యోగం కర్మకారణ ముచ్యతే। యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే" ఆరురుక్షువునకు యోగమును గూర్చి కర్మకారణమనియు, యోగారూఢుడగు యతనికే శమము కారణమనియు, శ్రీకృష్ణపరమాత్మ చెప్ప

శాంకర భాష్యమ్:—

(6) అతోఽభిధీయతే, ఆత్మవిదో నివృత్తమిథ్యాజ్ఞానత్వా ద్విపర్యయజ్ఞానమూలస్య కర్మయోగ స్యాసంభవ స్స్యా జ్జన్మాదిసర్వవిక్రియారహితత్వేన నిష్క్రియ మాత్మాన మాత్మత్వేన యో వేత్తి తస్యాత్మవిద స్సమ్యగ్దర్శనే నాపాస్తమిథ్యాజ్ఞానస్య నిష్క్రియాత్మ స్వరూపావస్థానలక్షణం సర్వకర్మసంన్యాసముక్త్వా తద్విపరీతస్య మిథ్యాజ్ఞానమూలకర్తృత్వాభిమానపురస్సరస్య సక్రియాత్మస్వరూపావస్థానరూపస్య.కర్మయోగస్యేహ శాస్త్రే తత్ర తత్రాత్మస్వరూపనిరూపణప్రదేశేషు సమ్యగ్జ్ఞానమిథ్యాజ్ఞాన తత్కార్యవిరోధా దభావః ప్రతిపాద్యతే యస్మాత్తస్మా దాత్మవిదో నివృత్తమిథ్యాజ్ఞానస్య విపర్యయజ్ఞానమూలః కర్మయోగో న సంభవతీతి యుక్త ముక్తం స్యాత్ । కేషు కేషు పున రాత్మస్వరూపనిరూపణప్రదేశే ష్వాత్మవిదః కర్మాభావః ప్రతిపాద్యత ఇతి ? అతోఽభిధీయతే, "అవినాశి తు తద్విద్ధి ' తి ప్రకృత్య "య ఏనం వేత్తి హంతారం" (గీ 2-9) "వేదావినాశినం నిత్యం" (గీ 2-21) ఇత్యాదా తత్ర తత్రాత్మవిదః కర్మాభావ ఉచ్యతే ॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(6) ఇట జెప్పెద వినుము. నివృత్తమిథ్యాజ్ఞానుడగుటవలన నాత్మవేత్తకు భ్రమమూలకకర్మయోగము సంభవింపదు. షడ్భావవికార రహితమగుటచే నిష్క్రియ మగు నాత్మను యాత్మస్వరూపముగ నెవడు తెలిసికొనునో సమ్యగ్దర్శనముచే నపాస్తమిథ్యాజ్ఞానము కల యా యాత్మవేత్తకు నిష్క్రియాత్మస్వరూపముచే నవస్థానరూపమగు సర్వకర్మసంన్యాసమును జెప్పి మిథ్యాజ్ఞానమూలక కర్తృత్వాభిమానపురస్సరముగా కలిగినట్టి యు సంన్యాసవిరుద్ధమగునట్టి సక్రియాత్మస్వరూపావస్థానరూపమగు కర్మయోగము యొక్క యభావ మీ గీతాశాస్త్రమునం దచ్చటచ్చట యాత్మస్వరూప నిరూపణప్రదేశములయందు సమ్యగ్జ్ఞానమిథ్యాజ్ఞానతత్కార్యవిరోధమువలన జెప్పంబడుచుండెను. కాన నివృత్తమిథ్యాజ్ఞానముగల యాత్మజ్ఞానికి భ్రమజ్ఞానము కారణముగా కల కర్మయోగము సంభవించదని జెప్పుట యుక్తమే యగును. ఏయే యాత్మస్వరూపనిరూపణ ప్రదేశములయం దాత్మవేత్తకు కర్మాభావము చెప్పబడెననెదవా? ఈవిషయమున 'అవినాశితుతద్విద్ధి' అబ్రిహ్మ మవినాశిఅని యాత్మస్వరూపమును ప్రకృతముగ జేసుకొని 'య ఏనం వేత్తిహంతారం" "వేదావినాశినంనిత్యం" ఇత్యాది స్థలములయం దాత్మవేత్తకుకర్మాభావము జెప్పబడెను.

గలడు. యోగమనగా తీవ్రవైరాగ్యపూర్వకమగు వివిదిషయేయని గ్రహింపవగును. ఈవిషయము నే వార్త్తికకారులు "ప్రత్యగ్వివిదిషాసిద్ధ్యై వేదానువచనాదయః । బ్రహ్మవాప్త్యైతు తత్త్యాగ మీప్సన్తీతి శ్రుతేర్బలాత్" (ఆత్మవివిదిష సిద్ధించుటకు వేదానువచనము, యజ్ఞము మొదలగువాటినాచరించవలయును. వివిదిష దృఢమైనపిదప కర్మపరిత్యాగమును శ్రుతిబలమువలన నిచ్ఛయించుచుండిరని స్పష్టపరచెను. స్మృతియు "కషాయపక్తిః కర్మభ్యః జ్ఞానం తు పరమా గతిః । కషాయే కర్మభిః పక్వే తతో జ్ఞానం ప్రవర్తతే" (కర్మలవలన నంతఃకరణము పక్వమగును. దీనికి పరమగతి జ్ఞానమే. కర్మలవలన

శాంకరభాష్యమ్:—

(7) నను చ కర్మయోగో ప్యాత్మస్వరూపనిరూపణప్రదేశేషు తత్ర తత్ర ప్రతిపాద్యత ఏవ, తద్యథా "తస్మా ద్యుధ్యస్వ భారత!" (గీ2-18) "స్వధర్మ మపి చావేక్ష్య" (గీ2-31) 'కర్మణ్యేవాధికారస్తే' (గీ2-47) ఇత్యాదౌ అతశ్చ కథ మాత్మవిదః కర్మయోగస్యాఽసమ్భ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(7) ఆత్మస్వరూపనిరూపణప్రదేశములయందు సంన్యాసము చెప్పబడుటవలన యాత్మజ్ఞానికి సంన్యాసము వివక్షిత మగుచో నట్టి యాత్మస్వరూపనిరూపణప్రకరణములయందే యచ్చటచ్చట కర్మయోగముకూడ చెప్పఁబడెను. అదియెట్లనిన? "తస్మాద్యుధ్యస్వభారత!, స్వధర్మమపి చావేక్ష్య, కర్మణ్యేవాధికారస్తే" ఇత్యాది స్థలములయందు ఆత్మస్వరూపనిరూపణప్రకరణములయందే కర్మయోగముకూడ చెప్పఁబడుటవలన ప్రకరణ మను ప్రమాణముచే నాత్మవేత్తకు కర్మయోగము సంభవించుచుండ నాత్మవిత్తునకు కర్మయోగము సంభవము కాదని

సంతఃకరణము పక్వమైనచో జ్ఞానము ప్రాప్తించును.) అనిబోధించుచున్నది. మోక్షధర్మములయందుగూడ "కషాయంపాచయిత్వాతు శ్రేణీస్థానేషు చ త్రిషు । ప్రవ్రజేచ్చ పరం స్థానం పారివ్రాజ్యమనుత్తమమ్ ॥ భావితైః కారణైశ్చాయం బహుసంసారయోనిషు । ఆసాదయతి శుద్ధాత్మా మోక్షంవై ప్రథమాశ్రమే । తమాసాద్యతు ముక్తస్య దృష్టార్థస్య విపశ్చితః । త్రిష్వాశ్రమేషు కోన్వర్థో భవేత్పర మభీప్సతః ॥" (బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థాశ్రమములయం దంతఃకరణను పరిపక్వ మొనరించి ఉత్కృష్టమగు పారివ్రాజ్యమను పొందవలసినది. అనేక సంసారయోనులయందు భావితమగు కారణములచే శుద్ధమైన యంతఃకరణము కలవాడు ప్రథమాశ్రమమునందే మోక్షము (వైరాగ్యము)ను పొందును. అట్టి విద్వాంసునకు బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థాశ్రమములతో నేమి ప్రయోజనము?) అని బోధించుచున్నది. ఈ చెప్పుటవలనదేలిన యాశయమేమి? క్రమసంన్యాసమని, అక్రమసంన్యాసమని, సంన్యాసములు రెండువిధములని చూపఁబడెను. "బ్రహ్మచర్యం సమాప్య గృహీభవే ద్గృహీ ద్వనీ భూత్వా ప్రవ్రజే ద్యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజే ద్గృహాద్వా, వనాద్వా యదహరేవ విరజేత్త దహరేవ ప్రవ్రజేత్" (బ్రహ్మచర్యాశ్రమమునుండి గార్హస్థ్యమును, దానినుండి వానప్రస్థాశ్రమమును, దానినుండి సంన్యాసమును స్వీకరించవలెను.) అను నీశ్రుతివాక్యము క్రమసంన్యాసమును బోధించుచున్నది. లేక (బ్రహ్మచర్యమునుండియే సంన్యాసము స్వీకరించవలెను. లేక గార్హస్థ్యమునుండియైన సంన్యాసమును స్వీకరించవలెను.) అనుశ్రుతివాక్యమక్రమసంన్యాసమును బోధించుచున్నది (లేక వానప్రస్థాశ్రమమునుండియైన సంన్యాసమును స్వీకరించవలెను.) ఈవాక్యము మాత్రము క్రమసంన్యాసబోధకము. (ఏదివసమునందు వైరాగ్యముప్రాప్తించునో ఆ దివసమునందే సంన్యసింపవలయును.) ఈ వాక్య మక్రమసంన్యాసమును బోధించుచున్నది. క్రమసంన్యాసమనగ బ్రహ్మచర్యాశ్రమము మొదలు నుత్తరోత్తరాశ్రమక్రమముగ చివరకు సంన్యాసమును స్వీకరించుటయే. అక్రమసంన్యాసమునగ వానప్రస్థాశ్రమమువరకు పోవక బ్రహ్మచర్యాద్యాశ్రమముల యనంతరమే సంన్యాసమును స్వీకరించుట. కాన నజ్ఞాని వైరాగ్యము సంభవించనికాలమున కర్మనే యాచరించవలయును. ఆవైరాగ్యము సంభవించిన శ్రవణాముల కవకాశ మొసంగుటకై జ్ఞానార్థము సంన్యాసమును స్వీకరించవలయును. కాలభేదముచే నజ్ఞాని నుద్దేశించియే కర్మయు, కర్మసంన్యాసము-

శాంకరభాష్యమ్:—

వస్యాదితి। అతోఽభిధీయతే, సమ్యగ్జ్ఞాన మిథ్యాజ్ఞాన, తత్కార్య, విరోధాత్। 'జ్ఞానయోగేన సాంఖ్యానాం' (గీ3-3) ఇత్యనేన సాంఖ్యానా మాత్మతత్త్వవిదామనాత్మవిత్కర్తృక కర్మయోగ నిష్ఠాతో నిష్క్రియాత్మస్వరూపావస్థానలక్షణాయా జ్ఞానయోగనిష్ఠాయాః పృథక్కరణా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

చెప్పుట యెట్లుపొసగును. ఈవిషయమున చెప్పెద వినుము-సమ్యగ్జ్ఞాన, మిథ్యాజ్ఞాన తత్కార్య ములకు విరోధమువలన నాత్మజ్ఞాని కర్మయోగము సంభవింపదు. అది యెట్లనిన? "జ్ఞానయోగేన సాంఖ్యానాం" అనుదానిచే నాత్మతత్త్వవేత్తలగు సాంఖ్యుల కనాత్మవిత్కర్తృక కర్మయోగముకంటె నిష్క్రియాత్మస్వరూపావస్థానరూపమగు జ్ఞానయోగనిష్ఠయొక్క పృథక్కరణము వలన నాత్మవేత్త కృతకృత్యుఁడగుటచే ప్రయోజనాంతరము లేనందున 'తస్య కార్యం న విద్యతే,

అని వ్యాఖ్యానించుటకు పంచమాధ్యాయము, ఆరవయధ్యాయము లారంభింపఁబడుచుండెను. ఇంతవరకు చెప్పఁబడిన సంన్యాసము వివిదిషాసంన్యాసము, విద్వత్సంన్యాసమన్నదో జ్ఞానబలమువలననే యర్థాత్తు సిద్ధము. కాన దానివిషయమై సందేహము లేమిఁజేసి ఇచట విద్వత్సంన్యాసము విచారింపబడదు

జిజ్ఞాసువు, అజ్ఞుఁడు అగునొక యర్జునునిగూర్చియే జ్ఞానార్థమై కర్మ, కర్మసంన్యాసములు విధించుట వలన నాకర్మ కర్మసంన్యాసములు విరుద్ధములగుటవలన నొకనిచే నేక కాలమునం దాచరించుట శక్యము కానందున జిజ్ఞాసువునగు నేను యిపుడు కర్మనాచరించవలయునా? లేక కర్మసంన్యాసము నాచరించ వలయునా? అని సందేహముకలవాఁడై యర్జునుండు "సంన్యాసం" అని ప్రశ్నించుచుండెను.

"ఏతమేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛన్తి" (ఈ యాత్మలోకమునే కోరెడివారై పరివ్రాజకులు కర్మసంన్యాసమును పొందుచుండిరనియు). "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన" బ్రాహ్మణులు వేదానువచనము, యజ్ఞము మొదలగుకర్మలచేతనే యాత్మస్వరూపమును తెలిసికొనుటకిచ్ఛ యించుచుండిరనియు. వేదముఖముచేతనే యోసదానందరూప! భక్తదుఃఖకర్షక! శ్రీకృష్ణ! యావజ్జీవశ్రుతి చోదితమగు నిత్యనైమిత్తికకర్మల త్యాగరూపమగు సంన్యాసమును, అట్టి కర్మసంన్యాసమునకు విరుద్ధమగు కర్మయోగమును జిజ్ఞాసువగు యర్జునునకు దెలుపుచుంటివి. లేక "నిరాశీర్యతచిత్తాత్మా......కిల్బిషం॥" అను గీతా వాక్యముచే కర్మసంన్యాసమును, "ఛిత్త్వైనం......భారత!" అను గీతావాక్యముచే కర్మయోగమును జిజ్ఞాసువగు యర్జునకే దెలుపుచుంటివి. ఒక యర్జునునిగూర్చియే కర్మ, కర్మసంన్యాసములు విధింపఁబడినవి. ఈ రెండును ఒక పురుషుడొక కాలమునందే యాచరించుట సంభవించదు. కాన నీకర్మ, కర్మసంన్యాసము లలో నేది ప్రశస్తతరమో, అనుష్ఠానముకొరకు నీకు సమ్మతమో అట్టికర్మ యోగమునుగాని కర్మసంన్యాసమునుగాని యేదోయొకదానిని నాకొఱకు చెప్పుము. ॥౧॥

శంకరానందీయము:— "కర్మణ్యకర్మ" అనుమొదలుకొని కర్మసంన్యాసము నుపక్రమించి "జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం, శారీరం కేవలం కర్మ, యదృచ్ఛాలాభసంతుష్టః, సర్వం కర్మాఖిలం పార్థ! జ్ఞానాగ్నిః సర్వకర్మాణి, యోగసంన్యస్తకర్మాణం' అనువాక్యముచే బ్రహ్మవేత్త సర్వకర్మసంన్యాసమే చేయదగినదనిబోధించి, కర్మసంన్యాస కర్మయోగము లేకైక పురుషానుష్ఠేయములనియు (అనగా కర్మయోగ మేకపురుషానుష్ఠేయము, కర్మసంన్యాస మన్య పురుషానుష్ఠేయము కావనియు), కర్మ, కర్మసంన్యాసముల కవ్యవహితవ్యవహితసాధనభావముచే నేకార్థోపయోగిత్వము, ఫలమేకమైనను కర్మ కర్మసంన్యాసములకు సాధ్య

శాంకరభాష్యమ్.—

తస్యాత్మవిత్త్వాదాత్మవిదః ప్రయోజనాన్తరాభావాత్ "తస్య కార్యం న విద్యతే"(గీ3-17) ఇతి కర్తవ్యాన్తరాభావవచనాచ్చ। 'నకర్మణామనారమ్భాత్' (గీ3-4) 'సన్న్యాసస్తుమహాబాహో దుఃఖమాప్తుమయోగతః' (గీ5-6) ఇత్యాదినా చాత్మజ్ఞానాంగత్వేన కర్మయోగస్య విధానాత్। 'యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే' (గీ6-3) ఇత్యనేన చోత్పన్నసమ్యగ్దర్శనస్య కర్మయోగాభావవచనాత్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని.—

(అట్టివానికి చేయదగిన కార్యమేమియులేదు) అని కర్తవ్యాంతరము లేదనిచెప్పెడి వాక్యము వలనను, "నకర్మణా మనారమ్భాత్, సంన్యాసస్తు మహాబాహో దుఃఖ మాప్తు మయోగతః" ఇత్యాదివాక్యములచే జిజ్ఞాసువున కాత్మజ్ఞానాంగముగ కర్మయోగముయొక్క విధానము వలన "యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే" అనుదానిచే సంప్రాప్తమైన సమ్యగ్దర్శనముకలవానికి కర్మయోగాభావవచనమువలనను,

నాల్గవయధ్యాయమునందు పూర్వాపరభావిత్వము, కర్మమనెడి సాధనముచే సాధ్యమగు జ్ఞానము ప్రాప్తించిన బ్రహ్మవేత్తకు సర్వకర్మసంన్యాసమే చేయదగినది అను మొదలగువిషయనిరూపణముకొరకయి నవయధ్యాయము ప్రారంభింపబడుచున్నది అందు మొదట 'లోకసంగ్రహ మేవాపి' అనుదానిచే విద్వాంసునకు లోకహితముకొరకై కర్మ కర్తవ్యమని కర్మయోగమునుపక్రమించి 'వర్త ఏవచ కర్మణి' అనుదానిచేనుపక్రాంతకర్మయోగమునతనననుష్ఠితముగ జెప్పి 'గుణా గుణేషు వర్తన్తే' అను న్యాయముచేననుష్ఠానముచేయదగినదని యనుష్ఠానప్రక్రియను సూచనచేసి, పూర్వైః పూర్వతరం కృతం' అను దానిచే శిష్యులు యభ్యమజ్ఞను చూపకర్మయోగమే "కురు కర్మైవ తస్మాత్త్వం" "యోగమాతిష్ఠోత్తిష్ఠ" అనువాటిచే సంన్యాసముతో గూడ విహితమైయుండ కర్మసంన్యాస కర్మయోగములు రెండును యేకకాలముననే కర్తవ్యములై ప్రాప్తించుచుండ నేతిమేలయస్మిన్నీన నిమీలనములువలె పరస్పరవిరోధములవలన నేకపురుషునిచే నేకకాలమున ననుష్ఠించుట శక్యముగుటవలన నా రెంటిలో నేదో యొకటి కర్తవ్యమైయుండ నా రెంటిలో నేదిశ్రేష్ఠతరమో పరమపురుషార్థసాధనమో దానిని తెలిసికొని యొకటియే చేయుటకు శక్యమైదని ఆరెంటిలో శ్రేష్ఠమైన దానినినే తెలుసుకొనుకోరికచే "సంన్యాసం" అని యర్జునుడు ప్రశ్నించుచుండెను.

ఇచట "కర్మసంన్యాస కర్మయోగములలో నేదిశ్రేష్ఠతరమో దానినినాకు జెప్పు" మనెడి యర్జునుని ప్రశ్నము (1) విద్వత్కర్తృకకర్మసంన్యాస కర్మయోగవిషయకమైనదా ? (2) అవిద్వత్కర్తృక కర్మసంన్యాస కర్మయోగవిషయకమైనదా? (3) విద్వదవిద్వత్కర్తృక కర్మసంన్యాస కర్మయోగవిషయకమైనదా? నిరంతరసమాధిమున్నున్న సమ్యగ్జ్ఞానముచే 'నేను బ్రహ్మమునే' అని నిష్క్రియమగు పరబ్రహ్మమునందే యాత్మభావమును పొంది యెల్లపుడు పరమాత్మరూపముచేనుండు బ్రహ్మవేత్తకు జ్ఞానమునకు విరుద్ధమగు నాత్మజ్ఞానము కారణముగాగల యనాత్మతాదాత్మ్యము సంభవింపమి అహంకారమే ముఖ్యకారణముగ గల కర్మయోగ మెట్లును సంభవింపదు. తనకు విరోధియగు సమ్యగ్జ్ఞానము విజృంభించుచుండ సూర్యుడు విజృంభించుచుండ తమస్సువలె నజ్ఞానము సంభవింపనందున విద్వాంసున కనాత్మతాదాత్మ్యము సంభవింపదు. అట్టితరి తత్కారణమగు యహంకారము సంభవము కాదు కాన యహంకారమే ముఖ్యమగు నిబంధనముగాగల కర్మయోగము విద్వాంసునకు సుతరాం సంభవముకాదు. జాగ్రదవస్థను బొందినవానికి స్వప్నాధ్యాససంబంధమెట్లుండదో అట్లు బ్రహ్మవిద్యయందు మెలుకవగాంచిన బ్రహ్మవేత్త కనాత్మతాదాత్మ్యము

శాంకరభాష్యమ్.—

(8) "శారీరం......కిల్బిషమ్" (గీ4-21) ఇతి చ శరీరస్థితికారణాతిరిక్తస్య కర్మణో నివారణాత్ "నైవ కించిత్కరోమీతియుక్తో మన్యేత తత్త్వవిత్" (గీ5-8) ఇత్యనేన చ శరీరస్థితిమాత్రప్రయుక్తేష్వపి దర్శనశ్రవణాదికర్మసు ఆత్మయాథాత్మ్యవిదః కరోమీతి ప్రత్యయస్య సమాహితచేతస్తయా సదా౽కర్తవ్యత్వోపదేశా దాత్మతత్త్వవిద స్సమ్యగ్దర్శనవిరుద్ధో మిథ్యాజ్ఞానహేతుకః కర్మయోగ స్స్వప్నేపి న సంభావయితుం శక్యతే।

శాంకరభాష్యతత్త్వబోధిని.—

"శారీరం ......కిల్బిషమ్" అనుదానిచే సమ్యగ్జ్ఞానికి కర్మము లేనిచో శరీరస్థితికి హేతువగు కర్మముకూడ సంభవింపనందున నట్టివానికి శరీరస్థితి సంభవింపకపోవుటచే జీవన్ముక్తి సంభవింపదు. జీవన్ముక్తి లేనిచో నుపదేశము జేయువాడు సంభవింపకపోయెడిని. అట్లగుచో నుపదేశము లేమింజేసి జ్ఞానోదయ మెట్లు సంభవించునను శంకను తొలగించుచు శరీరస్థితికి కారణమగు కర్మముకంటె భిన్నమగు కర్మము సంభవించదని చెప్పుటవలనను, "నైవ కించిత్ తత్త్వవిత్" అనుదానిచే శరీరస్థితిమాత్ర ప్రయుక్తమగు దర్శనశ్రవణాదికర్మలయందాత్మజ్ఞాని సమాహితాంతఃకరణము కలవాడగుటచే నెల్లప్పుడు 'నేను జేయుచుంటిని' అనుజ్ఞానముచేయదగినది కాదని యుపదేశించుట వలనను, ఆత్మజ్ఞానికి సమ్యగ్దర్శనవిరుద్ధము, మిథ్యాజ్ఞాన కారణకము నగు కర్మయోగము స్వప్నమునందైనను తలచుటకు శక్యముకాదు. కాన, అనాత్మవిత్కర్తృక కర్మసంన్యాస, కర్మయోగములకు నిశ్శ్రేయసకరత్వమును చెప్పుటయు, కర్మైకదేశము విషయముగా కలిగినట్టియు, పూర్వోక్తమగునాత్మవిత్కర్తృక సర్వకర్మసంన్యాసముకంటె విలక్షణము నగు యనాత్మవిత్కర్తృకకర్మసంన్యాసము "ఆనృశంస్యం క్షమా సత్య మహింసా దమ ఆర్జవం।

యొక్కయు, తత్కార్యముయొక్కయు సంబంధము సంభవించదు. అట్టివాని కనాత్మతాదాత్మ్యతత్కార్య సంబంధమే యుండినచో కృతకృత్యతయే సంభవించకపోయెడిని అట్టివాడు "బ్రహ్మైవాహమస్మీతి కృతకృత్యోభవతి" అను మొదలగు శ్రుతిస్మృతులకు ప్రామాణ్య ప్రసక్తివలనను ప్రత్యక్షవిరోధమువలనను, తొరటలు కలదని తెలిసినవాని కాస్థాణువునందు తిరుగ చోరత్వబుద్ధి కలుగనటుల తనను బ్రహ్మస్వరూపముగ దెలిసికొని బ్రహ్మానందము ననుభవించునట్టియు, "సర్వము బ్రహ్మమే" అని తెలిసికొనిన బ్రహ్మవేత్త కనాత్మతాదాత్మ్యప్రతిపత్తియు కర్తృత్వబుద్ధియు, కామనయు, కర్మయందు ప్రవృత్తియు సంభవించదు. కాన ప్రథమమగు విద్వత్కర్తృకకర్మసంన్యాసకర్మయోగవిషయకప్రశ్న కానేరదు. విద్వత్త్వా౽విద్వత్త్వములుపరస్పరవిరుద్ధములగుట నొకనికి సంభవింపవు కాన విద్వదవిద్వత్కర్తృకవిషయకమగు తృతీయప్రశ్నముకూడ సంభవించదు. పరిశేషన్యాయమున అవిద్వత్కర్తృకకర్మసంన్యాస, కర్మయోగములు రెండును యొక కాలముననే కర్తవ్యములయి యుండ నారెడును పరస్పరవిరుద్ధములగుటచే కూడ చేయుటకు వీలుకానందున నారెంటిలో నేదో యొకటి ప్రశస్తతరమగుచో ముముక్షు నాచరించుటకు శక్యమగునని శ్రేష్ఠతరమైన దేదియని యర్జునుడు "సంన్యాసం కర్మణాం కృష్ణ" అని ప్రశ్నించెను.

శాంకరభాష్యమ్—

యస్మాత్తస్మా దనాత్మవిత్కర్తృకయో రేవ సంన్యాసకర్మయోగయో ర్నిశ్శ్రేయసకరత్వవచనం, తదీయాచ్చ కర్మసంన్యాసా త్పూర్వోక్తాత్మవిత్కర్తృక సర్వకర్మసంన్యాసవిలక్షణా త్సత్యేవ కర్తృత్వవిజ్ఞానే కర్మైకదేశవిషయా ద్యమనియమాదిసహితత్వేన చ దురనుష్ఠేయత్వా త్సుకరత్వేన చ కర్మయోగస్య విశిష్టత్వాభిధాన మిత్యేవం ప్రతివచనవాక్యార్థనిరూపణేనాపి పూర్వోక్తః ప్రష్టు రభిప్రాయో నిశ్చీయత ఇతి స్థితమ్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ప్రసాదో మాధుర్య మక్రోధశ్చ యమా దశ॥'' అను స్మృత్యుక్తమగు పదియమముల తోను, ''దాన, మిజ్యా, తపో, ధ్యానం, స్వాధ్యాయోపస్థనిగ్రహౌ । వ్రతోపవాసౌ, మౌనంచ, స్నానంచ, నియమా దశ॥'' అను స్మృత్యుక్తమగు, పదినియమములతో కూడినదగుటచే ననుష్ఠించుటకు శక్యముకాదు. కాన యట్టి యనాత్మవిత్కర్తృక కర్మసంన్యాసముకంటె యనాత్మవిత్తునకు కర్మయోగము సుకరము. అందుచే కర్మయోగమున కుత్కృష్టత్వము చెప్పటయున్నది. అవి పరస్పరవిరుద్ధములు, సముచ్చిత్య అనుష్ఠానము చేయుట కశక్యములు అగు సంన్యాసకర్మయోగములలో నేదో యొకటి కర్తవ్యమైయుండ ప్రశస్తతర మనుష్ఠేయమగుటవలన అట్టి ప్రశస్యతరము పూర్వగ్రంథముచే నిర్ధారణ చేయనందున తన్నిర్ధారణచేయునిచ్ఛచే ప్రశ్నము చేయవచ్చునని ప్రశ్నప్రతివచన వాక్యార్థపర్యాలోచనచే ప్రశ్నించువాని యభిప్రాయము అనగా అనాత్మవిత్కర్తృక కర్మసంన్యాసకర్మయోగములలో కర్మయోగముత్కృష్టమా ? యని ప్రశస్యతరబుభుత్సచే ప్రశ్నముపపన్నమే యని సిద్ధము.

సదానందరూపుడగుటవలన శ్రీకృష్ణుండు పరమాత్మయే. అతని సంబుద్ధి "హే శ్రీకృష్ణ" అని. ఓ శ్రీకృష్ణ ! పూర్వోక్త వాక్యములచే నిద్ధ్యుక్తముగ, అవశ్యమాచరించదగిన కర్మలపరిత్యాగమును జెప్పుచుంటివి. తిరిగి "కురు కర్మైవతస్మాత్త్వం" యోగమాతిష్ఠ " అను వాక్యములచే కర్మయోగమును దెల్పుచుంటివి. క్రియచేతను, అధికారముచేతను. సాధనసంపత్తిచేతను, ఆశ్రమముచేతను పరస్పరవిరుద్ధములు కర్మసంన్యాసకర్మయోగములు. అట్టికర్మసంన్యాస కర్మయోగము లేక కాలమున నొకడుజేయుట కశక్యములు. అట్టివానిని కర్తవ్యములుగ నాకొరకు విధించుచుంటివి. నాకివిషయమున కర్మయోగము కర్తవ్యమా ? కర్మసంన్యాసముకర్తవ్యమా ? అని సంశయము. ఆరెండును యాశ్రమాదిభేదముచే విరుద్ధములగుటవలన నొకనిచే నేక కాలమున నాచరించుటకు వీలు కానందున నారెంటిలో నేది శ్రేయస్సాధనమో అదియే ఆచరించదగినది. రెండును యాచరించదగినవి కావు. కాన నారెంటిలో మోక్షసాధనముగ నేది ప్రశస్తతరమో యట్టి యొకదానిని నీవు బాగుగ నిశ్చయించి నాకొరకు పకుపదేశింపుము,

భాష్యోత్కర్ష దీపిక:— నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః । శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్" "యదృచ్ఛాలాభసంతుష్టః" అనునవి మొదలగు గీతావాక్యములచే సర్వ కర్మ సంన్యాసమును, "ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత । " అనుదానిచే కర్మయోగమును యర్జునుండు విని యీ రెండును స్థితిగతులవలె పరస్పరవిరుద్ధములగుటచే నొకనిచే నొకపర్యాయ మనుష్ఠించుటకు శక్యముకానందున కాలభేదముచే విధింపబడనందున నర్థాత్తు యీ రెంటిలో నేదో యొకటి చేయదగియుండ నపరిశుద్ధమైన యంతఃకరణగల యజ్ఞునకు సంన్యాసకర్మయోగములలో నేది శ్రేయస్కరమో దానిని తెలిసికొనునిచ్ఛచే నర్జునుడు "సంన్యాసం కర్మణాం కృష్ణ ! " అని ప్రశ్నించు చుండెను.

శాంకరభాష్యమ్.—

(9) "జ్యాయసీ చే త్కర్మణస్తే" (గీ.3-1) ఇత్యత్ర జ్ఞానకర్మణోః స్సహాసంభవేన "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి" (గీ-5-1) ఇత్యేవం పృష్టోఽర్జునేన భగవా న్నాఖ్యాయ సంన్యాసినాం జ్ఞానయోగేన నిష్ఠా, పునః కర్మయోగేన యోగినాం నిష్ఠా ప్రోక్తేతి నిర్ణయం చకార। "న చ సంన్యసనా దేవ కేవలా త్సిద్ధిం సమధిగచ్ఛతి" (గీ.3-4) ఇతి వచనా జ్జ్ఞానసహితస్య సిద్ధసాధనత్వ మిష్టం కర్మయోగస్య చ విధానాత్ ।

శాంకరభాష్యతత్త్వబోధని:—

(9) విచారింప "జ్యాయసీ చే త్కర్మణస్తే" అని తృతీయాధ్యాయమునందే జ్ఞానకర్మములు ఏకపురుషానుష్ఠేయములు కానందున "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితం" ఈజ్ఞానకర్మములలో నేదియుత్కృష్టమో దానిని చెప్పుమని యర్జునునిచే ప్రశ్నింపబడ శ్రీకృష్ణపరమాత్మ "జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినాం" సాంఖ్యులగు సంన్యాసులకు జ్ఞానయోగముచే నిష్ఠయు, యోగులకు కర్మయోగముచే నిష్ఠయు చెప్పఁబడెనని నిర్ణయము చేసెను. కాన సాంఖ్యయోగములు భిన్నపురుషానుష్ఠేయములుగ తృతీయాధ్యాయమునందు నిర్ణయింపబడుటవలన తిరుగ నిచట నావిషయము ప్రశ్నింపదగినది కాదు. మరియు "నచ సంన్యసనా దేవ కేవలా త్సిద్ధిం సమధిగచ్ఛతి" అని జ్ఞానసహితమగు సంన్యాసమునకే మోక్షసాధనత్వము, జ్ఞానరహితమగు సంన్యాసమునకు మోక్షసాధనత్వము లేదని భగవంతుని యభిప్రాయము 'న చ సంన్యసనా దేవ' అను స్థలమునందుకల ఏవకారముచే నిశ్చయింపబడుచున్నది 'ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠ' అని కర్మయోగముయొక్క విధానమువలన కర్మయోగమునకుగూడ మోక్షసాధనత్వ మిష్టము. అని నిర్ణయించుటవలన నిచట కర్మసంన్యాస కర్మయోగములవిషయమై ప్రశ్నమే సంభవింపదు. అట్లగుచో నేయభిప్రాయముచే నిట ప్రశ్నము సంభవించు ననెదవా ?

అనుష్ఠానవిశేషరూపములగు శాస్త్రీయమైన కర్మల పరిత్యాగమును "ఏత మేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛన్తః ప్రవ్రజన్తి" అను శ్రుతి మూలకమగు గీతావాక్యములచే దెలుపుచుంటివి. తిరిగి యట్టిశాస్త్రీయమగు కర్మలయనుష్ఠానమును "తమేతం వేదానువచనేన" అను శ్రుతిమూలకము లగు గీతావాక్యములచే బోధించు చుంటివి. 'య స్త్వాత్మరతి రేవ స్యా దాత్మతృప్తశ్చ మానవః' 'సర్వం కర్మాఖిలం పార్థ।' అనునవి మొదలగు వాక్యములచే జ్ఞానికి కర్మసంన్యాసమును జెప్పుచుంటివి. "జ్ఞానాసినా సంశయం ఛిత్త్వా యోగ మాతిష్ఠ" (జ్ఞానఖడ్గముచే సంశయమును ఛేదించి కర్మయోగము నాచరించుము.) అని కర్మయోగమును బోధించుచుంటివి. విరుద్ధస్వరూపములగుట కర్మసంన్యాసము, కర్మయోగమొకని కొక కాలమున సంభవింపవు. కాన నీరెంటిలో నొకటియే యాచరింపదగియుండ నాకేది సునిశ్చితమో దానిని బోధించుము.

శ్రీధరీయము:— "నివార్యసంశయంజిష్ణోః కర్మసంన్యాసయోగయోః। జితేంద్రియస్య చ యతేః పంచమే ముక్తి రబ్రవీత్" కర్మ. కర్మసంన్యాసయోగములవిషయమై యర్జునునకు కలిగినసంశయము నీపంచమాధ్యాయమున నివారించి జితేంద్రియుఁడగు యతికి ముక్తిని శ్రీకృష్ణపరమాత్మ పంచమాధ్యాయమునందు జెప్పెను.

శాంకరభాష్యమ్:—

(10) జ్ఞానరహిత స్సంన్యాస శ్శ్రేయా న్కింవా కర్మయోగశ్శ్రేయా నిత్యేతయో ర్విశేషబుభుత్సయా- సంన్యాసం పరిత్యాగం కర్మణాం శాస్త్రీయాణా మనుష్ఠేయవిశేషాణాం శంససి కథయసీత్యేతత్ । పునర్యోగం చ తేషామేవానుష్ఠాన మవశ్యకర్తవ్యత్వం శంస స్యతో మే కతర చ్ఛ్రేయ ఇతి సంశయః కిం కర్మానుష్ఠానం శ్రేయః? కింవా తద్ధానం? ఇతి ప్రశస్య

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(10) జ్ఞానరహితమగు సంన్యాసము శ్రేయస్కరమా ? లేక కర్మయోగము శ్రేయస్కరమా ? అని అవిద్వత్కర్తృక కర్మసంన్యాసకర్మయోగములలో విశేషమును తెలిసికొనను నిచ్ఛచే ప్రశ్నము సంభవించును. ఓ శ్రీకృష్ణపరమాత్మ ! అనుష్ఠానవిశేషములగు శాస్త్రీయ కర్మముల పరిత్యాగమును తెలుపుచుంటివి, తిరిగి యాశాస్త్రీయమగు కర్మముల యవశ్య కర్తవ్యతను తెలుపుచుంటివి. కాన నీరెంటిలో నేది శ్రేయస్సాధనమని సంశయము. కర్మ

అజ్ఞానసంభూతమగు సంశయమును జ్ఞానమనెడి ఖడ్గముచే ఛేదించి కర్మయోగము నాచరించు మని యింతకు పూర్వమునందు జెప్పబడెను, అందున పూర్వాపరవిరోధమును దలచినవాడై యర్జునుడు "సంన్యాసం కర్మణాం కృష్ణ" అని ప్రశ్నించుచుండెను.

నీలకంఠీయము:— తృతీయాధ్యాయమున "లోకేఽస్మిన్ద్వివిధానిష్ఠా" అనువాక్యముచే విభిన్నాధికారికములగు జ్ఞాననిష్ఠా, కర్మనిష్ఠలను ప్రస్తుతముగ జేసికొని "నకర్మణామనారంభాన్నైష్కర్మ్యంపురుషో శ్నుతే" అను మొదలగు వాక్యములచే కర్మనిష్ఠను జ్ఞాననిష్ఠాంగముగ ననేక నిర్బంధములచే నమష్ఠేయ మని చెప్పెను. మఱియు "కర్మణ్యేవాధికారస్తే "అనునది మొదలగు వాక్యములచే కర్మయందే నీకధికారము కలదనియు చెప్పెను. చతుర్థాధ్యాయమందన్ననో జ్ఞానముచే కర్తృత్వము బాధిత మగుటవలన జ్ఞాననిష్ఠునిచే నాచరించబడిన కర్మము అకృతమే యగును కాన నట్టివారలు వృథాచేష్టవలె కర్మను చేయవలెను. లేక సంన్యాసమునైన నాచరించవలెనని యనాస్థచే జెప్పెను. ఈపంచమ షష్ఠాధ్యాయములయందు జ్ఞానార్థియగు యజ్ఞాని వైరాగ్యోత్పత్తికిబూర్వమునందు కర్మనే యాచరించవలయును. వైరాగ్యము కలిగినపిదప చూడబడు విక్షేపముల నివృత్తికొరకు కర్మసంన్యాసమును స్వీకరించి జ్ఞానోత్పత్తినిమిత్తము యోగమను ష్ఠేయమనిచెప్పుచుండెను. అందు చతుర్థాధ్యాయమునందు"త్యక్తసర్వపరిగ్రహః" అనుదానిచే సంన్యాసము "యోగమాతిష్ఠ" అనుదానిచే కర్మయోగము యొకనన్నుగూర్చియేవిహితములు. ఈరెండును స్థితిగతుల వలె పరస్పరవిరుద్ధములగుటచే యొకపర్యాయమే నాచే ననుష్ఠించుటకు శక్యములుకావు. అని తలచి యర్జునుడు "సంన్యాసం కర్మాణం కృష్ణ" అని ప్రశ్నించెను.

"హేకృష్ణ!" అనుసంబుద్ధిచే భక్తులపాపముల నశింపజేయువాడని సూచితమయ్యెను. ఓశ్రీకృష్ణ ! జ్ఞానమునుకోరెడి వాకొరకు సంన్యాసము కర్మయోగమనెడి పరస్పరవిరుద్ధములగు నీరెంటిని యెట్లుజెప్పుచుంటివి. "పునః" అనిగీతయందు జెప్పుటచే పూర్వమునందుకూడ వేదకర్తవగు నీచేయీరెండును విహితములనియే తోచుచున్నది. అట్లే "ఏతమేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛన్తః ప్రవ్రజన్తి" (ఈయాత్మలోకమునే సన్యాసులు కోరుచు సంన్యసించుచుండిరి.) "సంసారమేవ నిస్సారం దృష్ట్వా సారదిదృక్షయా! ప్రవ్రజన్త్యకృతోద్వాహాః పరం వైరాగ్యమాస్థితాః." (సంసారమును నిస్సారముగా దెలిసికొని సారమును దెలిసికొను నిచ్ఛచే పరమవైరాగ్యము నాశ్రయించి స్త్రీపరిగ్రహము చేయక సంన్యాసమును స్వీకరించు

శాంకరభాష్యమ్:—

తరం చానుష్ఠేయ మతశ్చ యచ్ఛ్రేయః ప్రశస్యతర మేకయోః కర్మసంన్యాసకర్మానుష్ఠానయో ర్యదనుష్ఠానా చ్ఛ్రేయోవాప్తి ర్మమ స్యాదితి మన్యసే తదేక మన్యతర త్సహైకపురుషానుష్ఠే యత్వాసంభవా న్మే బ్రూహి సునిశ్చిత మభిప్రేతం తవేతి । ॥౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నుష్ఠానము శ్రేయస్సాధనమా ? కర్మపరిత్యాగము శ్రేయస్సాధనమా ? అని (ఈరెంటిలో) ప్రశస్యతర మనుష్ఠేయము. కాన నీకర్మసంన్యాస కర్మయోగములలో నేది శ్రేయస్సాధనమో, ప్రశస్యతరమో, యేది యనుష్ఠించుటచే నాకు శ్రేయఃప్రాప్తి కలుగునని తలచెదవో కర్మసంన్యాసకర్మానుష్ఠానము లేకకాలమున నేకపురుషునిచే ననుష్ఠించుటకు శక్యముకానందున నారెంటిలో నీకభిప్రేతమగు నదేదోయట్టి యొకదానిని నాకు చెప్పుము. ॥౧॥

చుండిరి) ఈసంన్యాసమునే శ్రుతిస్మృతులు దెలుపుచున్నవి. అట్లె "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి! యజ్ఞేనదానేన తపసాఽనాశకేన" (బ్రాహ్మణులు వేదానువచనము, యజ్ఞ, దాన, తపోనిశనవ్రతములచేనీ యాత్మనే దెలిసికొనుటకిచ్ఛగించుచుండిరి.) మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చబ్రాహ్మీయం క్రియతే తనుః") పంచపాకయజ్ఞములచేతను, సోమయాగము మొదలగు మహాయజ్ఞములచేతను శరీరము బ్రహ్మజ్ఞానయోగ్యమైచేయబడును) అను శ్రుతిస్మృతులచే కర్మయుజెప్పబడెను. కాన కర్మ. కర్మసంన్యాసములు రెండును శ్రుతిస్మృతివిహితములగుటచే ప్రశస్తములు. అట్టి కర్మ కర్మసంన్యాసములలో నేది ప్రశస్తతరమో అట్టిదానిని నిశ్చితముగ జెప్పుము.

గీతా రహస్యవిమర్శనము:—"చతుర్థాధ్యాయమునందలి సిద్ధాంతముమీద సంన్యాసమార్గియులు చేయదగినశంక నర్జునునిచే నడిగించి దానికి స్పష్టముగ సమాధానమును భగవంతుడీయధ్యాయమునందు చెప్పుచున్నాడు. "అనిగీతారహస్యకారులు తమగీతారహస్యమునందు పంచమాధ్యాయ ప్రథమశ్లోకవ్యాఖ్యానప్రస్తావమున మొదటనే వ్రాసియుండిరి. యిచట కొంచెము విచారించెదము. గీతారహస్యకారుల దృష్టిలో చతుర్థాధ్యాయమునందు జ్ఞానికికూడ కర్మయోగమే జెప్పబడెననెయూహ. ఇట్లుగీతారహస్యకారులుభ్రమజెందుటకు "తస్మాదజ్ఞాన......ఆతిష్ఠోత్తిష్ఠ భారత!" అను చతుర్థాధ్యాయాంతిమశ్లోకమే కారణము. అందున యేమికలదనెదరా! జ్ఞానాశిచే, సంశయమును నశింపజేసుకొని కర్మయోగము నాచరింపుము. యుద్ధముకొరకు లెమ్మని అనుటచే జ్ఞానికికూడ కర్మయోగమే చెప్పబడెనని వారి యభిప్రాయము.

గీతారహస్యకారులు చతుర్థాధ్యాయోపక్రమోపసంహారములను జక్కగా గుర్తించిన నిట్లువ్రాయరు. ఉపక్రమమున "ఇమం వివస్వతే ...రిక్ష్వాకవేబ్రవీత్" అని కర్మయోగము నుపక్రమించి ఆకర్మయోగమునే చతుర్థాధ్యాయాంతిమ శ్లోకమున "ఆతిష్ఠోత్తిష్ఠ భారత! అనువాక్యముచే నుపసంహరించెను. ఇందు గీతాకారులదేమిపొరపాటు ఏమియు పొరపాటులేదు. ప్రథమమున నుపక్రాంతవిషయమును యంతిమభాగమున నుపసంహరించుట యుపన్యాసకునికి న్యాయమే. కాని యీ యుపన్యాసమువలన దేలినదేమి కర్మయోగమే. అట్టి కర్మయోగమునే జ్ఞానికూడ నవలంబించవలయునని చెప్ప గీతారహస్యకారులదేమి పొరపాటు ? అంతయుపొరపాటే ? అదియెట్లనిన? గీతాకారులుపక్రమించిన కర్మయోగమును కొంతవరకుపన్యసించి మధ్యమార్గమున "నిరాశీర్యతచిత్తాత్మా......నాప్నోతికిల్బిషమ్" అనుస్థానములయందు జ్ఞాని

విషయమును గీతారహస్యకారులు కప్పిపుచ్చుటయే వారిపొరపాటు. మరియు "శ్రేయాన్ ద్రవ్యమయాత్ ......జ్ఞానే పరిసమాప్యతే" అను నాల్గవయధ్యాయమునందు గల ముప్పదిమూడవశ్లోకము వీరిదృష్టిని ప్రవేశింపకయే అట్లు వ్రాసిరి. జ్ఞానికూడ తప్పక కర్మయోగమునే యనుసరించుట భగవన్మతమగుచో శ్రీకృష్ణపరమాత్మ "నిరాశీః" "సర్వం......పరిసమాప్యతే!" జ్ఞాననిష్ఠునకు తురీయాశ్రమము నుపపాదించి "అపిచే దసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః। సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి. యథైధాంసి" ఇత్యాదికముచేత జ్ఞానమును నుతించుట యెందులకు ? జ్ఞానమువలన నజ్ఞానముతొలగి తత్కార్యములగు నహంకారమమకారకర్తృత్వాదులు తొలగుననియేకదా? జ్ఞానమువలన నహంకారాదులు తొలగ నహంకారాదులవలన కలిగెడి ప్రవృత్తిలేమింజేసి జ్ఞాని కర్మల నెటులాచరించును ? ఆచరించడు. కనుకనే జ్ఞానికి కర్మలు సంభవములు కావనియే శ్రీకృష్ణపరమాత్మ "యోగసంన్యస్తకర్మాణం...నిబధ్నన్తి ధనంజయ?" (గీ-4-41) శ్లోకమునందు జ్ఞానికి సంన్యాసమునే జెప్పెను. అట్లగుచో "తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః । ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత।" అని చతుర్థాధ్యాయాంతిమశ్లోకమున జ్ఞానికికర్మయోగ ముపదేశించుటయెట్లు పొసగును? చెప్పెదవినుము. "ఇమంవివస్వతే యోగం" అను మొదలుకొని కొంతవరకు కర్మయోగమును చతుర్థాధ్యాయమునందు మొదట యుపక్రమించెను. ఆకర్మయోగోపక్రమము క్షత్రియపరంపరయందే యుండుట జూపఁబడెను. ఎందుకట్లుజూపబడె ననెదవా? క్షత్రియులకు సంన్యాసమునం దధికారము లేమిఁజేసి కనుకనే యా యధ్యాయాంతిమమునందుగూడ క్షత్రియుడగు యర్జుననిగూర్చియే జ్ఞానమనెడి ఖడ్గముచే నజ్ఞానసంభూతమగు సంశయమును ఛేదించి కర్మయోగము నాచరించుమని బోధించెను. కనుకనే "ఆతిష్ఠ, ఉత్తిష్ఠ" అని మధ్యమపురుషప్రయోగముచెసెను. ఇట్లుచెప్పుటలో నర్జునికే సంశయము కలుగవచ్చును. ఏమనిన ? ప్రథమమున అంతిమమున కర్మయోగమును చెప్పెను. మధ్యమమున జ్ఞానికి సంన్యాసముమ జెప్పెను. కాన కర్మయోగముకర్తవ్యమా? సంన్యాసము కర్తవ్యమా? అందున జ్ఞాని తత్త్వజ్ఞానప్రభావముచే కర్తృత్వాదులు తొలగ కర్మయందు బ్రవర్తించడు. ఇక యజ్ఞానియే ప్రవర్తించును। అట్టి యజ్ఞానియగు ముముక్షువు కర్మయోగము నాచరించుట శ్రేయస్కరమా ? లేక సంన్యాసము నవలంభించుట శ్రేయస్కరమా యని యర్జునుకే స్వతః యీ సంశయము జనించి ప్రశ్నించుచుండ సంన్యాసమార్గీయు లీసంశయమును యర్జుననిచే యడిగించిరని గీతారహస్యకారులువ్రాయుట యెంత సాహసమో పాఠకులే గ్రహింతురుగాక.

మఱియు పంచమాధ్యాయప్రథమశ్లోకవ్యాఖ్యానసమయమందే గీతారహస్యకారులు "జ్ఞానమునందే సర్వకర్మలకును ఫలముగాన (౪-౩౩) జ్ఞానముచేతనే సర్వకర్మలును భస్మమగుటయు (౪-౩౭) ద్రవ్యమయమగు యజ్ఞముకంటె జ్ఞానయజ్ఞమే శ్రేష్ఠమగుటయు (౪-౩౩) సత్యమయినచో రెండవయధ్యాయమునందు 'ధర్మ్యమగు యుద్ధము చేయుటయే క్షత్రియునకు శ్రేయస్కరము' అని చెప్పెను. (౨-౩౧) కాన నీవు కర్మయోగము నాశ్రయించి యుద్ధమునకు లెమ్ము (౪-౪౨) అని నాల్గవ యధ్యాయమున నేలయుపసంహారము చేసను." అని నుడివియుండిరి. ఇట్టిసంశయము సంన్యాసమార్గీయుల కెన్నడును కలుకదు. ఎందువలననిన? సంన్యాసమార్గీయులు భగవద్గీతోపక్రమమగు "అశోచ్యాన్......పండితాః" అను శ్లోకమును ఉపసంహారశ్లోకమగు "సర్వధర్మాన్పరిత్యజ్య......మాశుచ" అను శ్లోకమును జక్కగబరిశీలించినవారే. అట్టి యుపక్రమోపసంహారములను జక్కగబరిశీలించినసంన్యాసమార్గీయులు శ్రీభగవద్గీత జ్ఞానైకప్రధానమని యెరుగరా? ఎరిగియేయుందరు. అట్లు భగవద్గీత జ్ఞానప్రధానమైనచో నట్టిజ్ఞానముకలుగుటకు మధ్యన శ్రీకృష్ణపర

మాత్మ కర్మయోగము నుపక్రమించెనని యేల నిర్ణయించరు? నిర్ధారణజేసిన సంన్యాసపక్షీయులకేల నైనను డివిన సందేహము కలుగును! కలుగదనియే యొప్పుకొనవలయును మరిసందేహ మెవరలకు జనించెనె వా! గీతారహస్యకారులకే యని చెప్పకతప్పదు. ఏలయన-వీరు కర్మజ్ఞానసముచ్చయపక్షీయులనుకొను వారు వీరి కర్మజ్ఞానసముచ్చయ మెటులజూచినను సంభవించదని యిదివరకే మేము జెప్పియుంటిమి కర్మపక్షముగ జూపిన వీరి యుపక్రమోపసంహారములు కుదరవని యిదివరకే మాశ్రీభగవద్గీతా శాంకరభాష్యతత్త్వబోధిని యుపోద్ఘాతమునందే జూపియుంటిమి.

పై విధమున గలిగిన గీతారహస్యకారుల ప్రశ్నకు గీత యిట్లుత్తరమిచ్చుచున్నది. 'సర్వసంశయముల నశించి, మోక్షముగలుగుటకు జ్ఞానముయొక్కయు, మోక్షమునిమిత్తము గాకపోయినను నెప్పుడువదలు టకు సాధ్యము గాకపోవుటచే లోకసంగ్రహముకొరకు కర్మలయొక్కయు, సముచ్చము నెల్లప్పుడు నపే క్షింపబడుచునేయున్నది. (౪-౩౧) అనియుకూడ గీతారహస్యకారులునుడివిరి. ఇచటగూడ కొంచెము విచారింతము. పై వాక్యములలో కర్మములు మోక్షమునిమిత్తము గావని గీతారహస్యకారులే యొప్పు కొనిరి. ఇకకర్మలు జ్ఞానమునిమిత్తమనిన జ్ఞానముకలిగిన యారూఢున కదియుపొసగదు. ఇట్లు ఎట్లుజూచినను యారూఢునకు కర్మలు పొసగకపోయినను మాటిమాటికి కర్మజ్ఞానసముచ్చయ మనుచుండిరి. ఈకర్మజ్ఞాన సముచ్చయమెట్టిది. లోకమున నేరెంటికిసముచ్చము చెప్పెదరో ఆరెండు నేకకార్యమునకు కారణములని యర్థము. ఆరూఢునిచే చేయబడిన కర్మలు జ్ఞానసహభావులైనను జ్ఞానమువలనకలిగెడి మోక్షమునకు కార ణముకావని గీతారహస్యకారులె యొప్పుకొనియుండ సముచ్చయ మెట్లు పొసగునో వారికే గోచరము. కర్మలు యెప్పుడునువదలుటకు సాధ్యము కాకపోవుటచే లోకసంగ్రహముకొరకు కర్మలయొక్కయు సము చ్చయ మెల్లప్పుడు నపేక్షింపబడుచునే యున్నది (౪-౪౧) అనుచుండిరి. వీరి యభిప్రాయము కర్మలనగ శ్రౌతస్మార్త కర్మలా! లేక చలనాత్మకముగూడనా? శ్రౌతస్మార్త కర్మలేయన్నచో యని బ్రహ్మారణ్యు లా! కావు. యిపుడు యెంతమంది స్నానసంధ్యావందనాదిక కర్మలను వదలుటలేదు! ఈకర్మలను వద లినవారల నాకర్మల జేయమని యెవరుబాధించుచుండిరి. చలనాత్మకముకూడ కర్మయే. యదివదలుటకు శక్యముకాదందురా? "శారీరం......కిల్బిషమ్? అనువాక్యముచే భిక్షాటనాదికర్మలు యతి కభ్యనుజ్ఞాతము లైయుండ వాటిని మానమని యెవరు చెప్పిరి. ఈ చలనాదికర్మయా లోకసంగ్రహమునిమిత్తము జేయ దగినది. గీతలయందు బోధించబడుకర్మలు శ్రౌతస్మార్తకర్మలేగాని చలనాత్మకమగు ప్రతికర్మయు కాదు. చలనాత్మకకర్మస్వభావసిద్ధమే. మరియు "సంన్యాసం...సునిశ్చితం" అనువాక్యముచేయర్జునుడు కర్మ కర్మ సంన్యాసములలో నేది మోక్షదాయకమై శ్రేష్ఠమగునో దానిని జెప్పుమని ప్రశ్నించెను. యీప్రశ్నకర్థ మేమి? మోక్షమునిచ్చుట యందు కర్మశ్రేష్ఠమా! లేక కర్మసంన్యాసము శ్రేష్ఠమా? అనియేకదా! జ్ఞానికి కర్మమోక్షదాయకము కాదనిజెప్పు గీతారహస్యకారులీప్రశ్న మెవరివిషయమనెదరు! జ్ఞానివిషయము న్నచో అట్టివానికి మోక్షమును కూర్చి కర్మ కారణముకాదనిచెప్పుచు మోక్షమునుకూర్చి కర్మశ్రేష్ఠకార ణమా? సంన్యాసము శ్రేష్ఠకారణమా? యనుప్రశ్న మెట్లు పొసగును? యెటుజూచిన పొసగనేరదు. ఇక యజ్ఞానివిషయమేయని యొప్పుకొనవలయును. అట్లగుచో యజ్ఞానికి సాధనసంపత్తిలేక కేవల వేషమాత్రో చ్చారణమాత్రమగు సంన్యాసముకంటె శ్రద్ధచే నాచరించు కర్మయోగముశ్రేష్ఠమా. లేక యట్టిసంన్యా సము శ్రేష్ఠమా? యనియే యర్జునుని ప్రశ్న మనక తప్పదు. ఇందుకుదగినట్లు శ్రీకృష్ణపరమాత్మయు అట్టి యజ్ఞానివిషయముగనే కర్మ కర్మసంన్యాసములు రెండును మోక్షదాయకము లైనను యజ్ఞుడు సాధన చతుష్టయసంపత్తి లేమింజేసి యారూఢపతితు డగునని యోచించి సంన్యాసముకంటె కర్మయోగమే శ్రేష్ఠ మని జెప్పెను. కాన గీతారహస్యకారుల యభిప్రాయమెటుజూచినను పరిపడదనిగ్రహింతురుగాక. ॥౧॥

శ్రీభగవానువాచ:—

౹౹ సంన్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ।
తయోస్తు కర్మసంన్యాసాత్కర్మయోగో విశిష్యతే॥ ౹౹౨౹౹

పదవిభాగము:— శ్రీభగవాన్ - ఉవాచ - సంన్యాసః - కర్మయోగః - చ - నిశ్శ్రేయసకరౌ - ఉభౌ - తయోః - తు - కర్మసంన్యాసాత్ - కర్మయోగః - విశిష్యతే. ౹౹౨౹౹

ప్రతిపదార్థము:— శ్రీభగవాన్=శ్రీకృష్ణపరమాత్మ; ఉవాచ=సమాధానముచెప్పెను; సంన్యాసః =సంన్యాసము; కర్మయోగశ్చ=కర్మయోగమును; ఉభౌ=రెండును; నిశ్శ్రేయసకరౌ=మోక్షమును చేయునవి. తయోస్తు=ఆకర్మసంన్యాసకర్మయోగములలో; కర్మసంన్యాసాత్=జ్ఞానరహితమగు కర్మసంన్యాసముకంటె; కర్మయోగః=కర్మయోగము; విశిష్యతే=ఉత్కృష్టమైనది. ౹౹౨౹౹

— ♦ ౫ వ అధ్యాయము — ౨ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— పూర్వశ్లోకోపపాదితమైన యర్జునప్రశ్నమునకు సమాధానమును జెప్పుచుండెను— సంన్యాసము, కర్మయోగము నీరెండును జ్ఞానోత్పత్తి హేతువులగుటచే మోక్షోపయోగులు. అందును యనధికారికృతసంన్యాసముకంటె కర్మయోగము. అధికారసంపాదకమగుటచే శ్రేష్ఠమైనది ౹౹౨౹౹

శంకరానందీయము:— కర్మసంన్యాసము, కర్మయోగము నీరెంటిని యొకే కాలమున యొకే పురుషుడు యనుష్ఠించుట శక్యము కానందున నారెంటిలో నొక దానిని యుత్కృష్టమని నిర్ణయించుటకై "దేశకాలవయోఽవస్థాబుద్ధిశక్త్యనురూపతః । ధర్మోపదేశో భైషజ్యం వక్తవ్యం ధర్మపారగైః" అను న్యాయానుసారము అధికార్యనురూపముగ శ్రీకృష్ణపరమాత్మ వెంబడి యర్జునప్రశ్నమునకు ప్రత్యుత్తరమును జెప్పుచున్నాడు— "బ్రహ్మణి నితరాం ఆసః సంన్యాసః" చిత్తమును బాహ్యవిషయములయందు ప్రవణము గాకుండజేసి బ్రహ్మస్వరూపముగ నుండుట నిర్వికల్పకసమాధి యనబడును. ప్రత్యగ్దృష్టిచే ననాత్మప్రత్యయనిరాసము సవికల్పకసమాధియనబడును. ఈరెండును ముఖ్యసంన్యాసములు. ఇట్టి సమాధిద్వయమునకును శ్రవణమననములకు నంగభూతము వీటికి ప్రతికూలములగుకర్మలను పరిత్యజించుటరూపమునగు సంన్యాసము మూడవది ఇట్లు సంన్యాసశబ్దార్థము మూడువిధములుగ నిర్వచించబడెను. ఇటప్రధానములగు సంన్యాసములు రెండు నవివక్షితములు. ఇకనేమనిన నిట యంగభూతమగు సర్వకర్మసంన్యాసము వివక్షితము. అవిద్వత్కృతమగు సర్వకర్మసంన్యాసమే. (వివిదిషాసంన్యాసమే) శ్రవణాదిజన్యజ్ఞానద్వారమున మోక్షహేతువగును. ఇట్లే యవిద్వత్కృతమగు కర్మయోగము స్వానుష్ఠానప్రాప్తచిత్తశుద్ధిజన్యజ్ఞానద్వారమున మోక్షహేతువగును ఈవిధముగ సంన్యాసము. కర్మయోగము ఈరెండును మోక్షహేతువులేయైనను యవిద్వాంసునకు నొకేకాలమున కర్తవ్యములుగ నుపపన్నములైన నీరెంటిలో నేది యధికమని గుణదోషవిచారము చేసినచో సదసద్వివేకజన్యమగు తీవ్రవైరాగ్యము. తీవ్రమోక్షేచ్ఛ, యమ, నియమ, శమ, దమములు మొదలగు నంతరంగసాధనప్రాప్యమైన శూన్యము, కేవలవైరాగ్యమాత్రోచ్చారణరూపమునగు సంన్యాసముకంటె శ్రద్ధతో ననుష్ఠింపబడిన కర్మయోగము స్వానుష్ఠానజన్యములగు చిత్తశుద్ధ్యాది గుణములచే నుత్కృష్టమైనదగును. శ్రౌతస్మార్తాదిరూపమగు కర్మమునే అవిద్వాంసుడు పరమేశ్వరప్రీతిగ శ్రద్ధతో నాచరించినచో నతనికి ఋణత్రయవిముక్తియు, నందుచే నింద్రియదేవతాప్రసాదము, ఈశ్వరానుగ్రహము, ఇంద్రియనైర్మల్యము, చిత్తశుద్ధి మొదలగు జ్ఞానసాధనసంపత్తి సిద్ధించును. కాన తీవ్రవైరాగ్యాద్యంతరంగసాధనశూన్యమగు సంన్యాసముకంటె శ్రద్ధాకృతమగు కర్మయోగము శ్రేష్ఠతరము కాన జ్ఞానసాధనసంపత్తిశూన్యుడగు యవిద్వాంసుడు యవిచారితముగ తొందరపడి సంన్యసింపక శ్రద్ధతో నీశ్వరార్పణముగ కర్మనే చేయదగునని సిద్ధించుచున్నది.

శాంకరభాష్యమ్:—

స్వాభిప్రాయ మాచక్షాణో నిర్ణయాయ– సంన్యాసః కర్మణాం పరిత్యాగః కర్మయోగశ్చ తేషా మనుష్ఠానం తా వుభావపి నిశ్శ్రేయసకరౌ నిశ్శ్రేయసం మోక్షం కుర్వాతే జ్ఞానోత్పత్తి హేతుత్వే నోభౌ యద్యపి నిశ్శ్రేయసకరౌ తథాపి తయోస్తు నిశ్శ్రేయసహేత్వోః కర్మ సంన్యాసా త్కేవలా త్కర్మయోగో విశిష్యత ఇతి కర్మయోగం స్తౌతి। ॥౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

శ్రీకృష్ణపరమాత్మ తన యభిప్రాయమును జెప్పుచు పరుని సంశయవృత్తికొఱకునిర్ణయమును చేసెను. శాస్త్రీయకర్మలపరిత్యాగము, అట్టి కర్మములయనుష్ఠానము అను నీరెండును జ్ఞానోత్పత్తి హేతువులగుటచే విచారింప మోక్షమును కలుగజేయునవి అయినను మోక్షహేతువులగునట్టి యీయవిద్వత్కర్తృక కర్మసంన్యాసకర్మయోగములలో జ్ఞానరహిత కర్మసంన్యాసముకంటె కర్మయోగ ముత్కృష్టమైనదని కర్మయోగమును స్తుతించుచుండెను. ॥౨॥

"న్యాసమేషాం తపసా మతిరిక్త మాహుః" (తపస్సులలో సంన్యాసమునే యుత్కృష్టమైన దానినిగ జెప్పుచుండిరి) అనుశ్రుత్యనుసారము సంన్యాసమే యుత్కృష్టమని తెలియబడుచున్నను శ్రీకృష్ణపరమాత్మ తద్విరుద్ధముగ సంన్యాసమును ధిక్కరించి కర్మయోగమున కుత్కృష్టత్వమును జెప్పుటయుక్తముకాదు. అని శంకింపరాదు ఏమన భగవంతుని ప్రవృత్తి సర్వలోకముల ననుగ్రహించుటయే ప్రయోజనముగకలది. గాన పూర్వమునందు "నజాయతే మ్రియతేవా" అనుమొదలగు వాక్యములచే విద్వాంసులకు ఆత్మతత్త్వమును, తత్సాధనమగు సర్వకర్మసంన్యాసమును యుపదేశించి ప్రస్తుతము "అజ్ఞులు స్వీయమగు విద్యను ప్రజ్ఞను స్వభావమును, సంసారపారగమనశక్తిని తెలిసికొనకయే యేదోయొక స్వల్పకారణముచే త్వరపడి సంన్యసించి యనంతరము పతితులగుచుండిరి. అట్టివారిని యుద్ధరింపవలయు" నను నుద్దేశముతో నిట య ప్రకృతమైనను కర్మయోగమును ప్రకృతమగు దానినిగ జేసి యట్టిమూఢులకు కర్మయందే ప్రవృత్తి కలుగుటకై కర్మయోగమును "కర్మయోగోవిశిష్యతే" అని స్తుతి చేయుచుండెనేగాని సంన్యాసమును నిరాకరించుటలేదు. "న్యాసఇతి బ్రహ్మ బ్రహ్మాహిపరః" అనియు, "న్యాస ఏవాత్యరేచయత్" అనియు, శ్రుతులు సంన్యాసముబ్రహ్మస్వరూపమే యనియు, సర్వశ్రేష్ఠమనియు చెప్పుటవలన "కర్మయోగోవిశిష్యతే" అను వచనము కర్మయోగస్తుతిపరమేయని నిశ్చయింపదగును. ॥౨॥

శ్రీధరీయము:—శ్రీకృష్ణపరమాత్మ యర్జునప్రశ్నమునకు సమాధానము జెప్పుచున్నాడు. ఓయర్జునా! వేదాన్తవేద్యాత్మతత్త్వవేత్తకు కర్తవ్యముగ కర్మయోగమును నేను జెప్పుటలేదు. అట్లే చెప్పినచో బూర్వోక్తమగు కర్మసంన్యాసముతో విరోధము ప్రాప్తించెడిని. మరేమన? దేహాత్మాభిమానముకల నిన్నుజూచిబంధువధాదిశోకమోహాదికృతమగు నీసంశయమును దేహాత్మవివేకమనెడి కత్తిచే ఛేదించి పరమాత్మజ్ఞానోపాయభూతమగు కర్మయోగము నాచరింపుమని చెప్పుచుంటిని. కర్మయోగముచే చిత్తము శుద్ధమైయాత్మజ్ఞాన కలిగిన యనంతరము అట్టి జ్ఞానపరిపాకమునిమిత్తమై జ్ఞాననిష్ఠాంగముగ బూర్వము సంన్యాసము చెప్పంబడెను. ఇట్లగుటచే నంగప్రధానములకు వికల్పము సంభవింపదు. కాన సంన్యాసము కర్మయోగము నీరెండుభూమికాభేదముచే సముచ్చితములేయై నిశ్శ్రేయస్సును సాధించును. అట్లైనను యీరెండింటిలోను కర్మసంన్యాసము కంటె కర్మయోగ ముత్కృష్టమైనదని భావము. ॥౨॥

గీ॥ జ్ఞేయ స్స నిత్యసంన్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి ।
నిర్ద్వన్ద్వో హి మహాబాహో! సుఖం బన్ధా త్ప్రముచ్యతే ॥ ॥3॥

పదవిభాగము:— జ్ఞేయః- సః- నిత్యసంన్యాసీ యః- న- ద్వేష్టి- న- కాంక్షతి- నిర్ద్వన్ద్వః- హి- మహాబాహో!- సుఖం- బన్ధాత్- ప్రముచ్యతే ॥ ॥3॥

ప్రతిపదార్థము:— యః = ఎవడు; నద్వేష్టి = ద్వేషించడో; నకాంక్షతి = కోరడో; సః = అట్టి కర్మయోగి; నిత్యసంన్యాసీ = నిత్యసంన్యాసిగ; జ్ఞేయః = తెలిసికొనదగినవాడు; హి = ఏకారణమువలన; నిర్ద్వన్ద్వః = ద్వన్ద్వరహితుఁడు; హేమహాబాహో! = ఓ గొప్పబాహువులుకల యర్జునా!; సుఖం = అనాయాసముగ; బన్ధాత్ = సంసారమునుండి; ప్రముచ్యతే = విడువబడుచున్నాడో! ॥3॥

శాంకరభాష్యమ్:—

కస్మా దిత్యాహ— జ్ఞేయ ఇతి । జ్ఞేయో జ్ఞాతవ్య స్స కర్మయోగీ నిత్యసంన్యాసీతి యో న ద్వేష్టి కించి న్న కాంక్షతి సుఖదుఃఖే తత్సాధనే చైవంవిధో యః కర్మణివర్తమానోఽపి స నిత్యసంన్యాసీతి జ్ఞాతవ్య ఇత్యర్థః । నిర్ద్వన్ద్వో ద్వన్ద్వవర్జితో హి యస్మా న్మహాబాహో! సుఖం బన్ధా దనాయాసేన ప్రముచ్యతే ॥ ॥3॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కర్మ యనునది బంధకారణముగ ప్రసిద్ధము. అట్టికర్మ మేకారణమువలన మోక్షసాధన మగునసెదవా? ఎవడు దుఃఖమునందుకాని, తత్కారణమునందుకాని ద్వేషమును పొందడో, సుఖమునుకాని. తత్కారణమునుకాని కాంక్షింపడో అట్టి కర్మయోగి కర్మములయందు ప్రవర్తించుచున్నను నిత్యసంన్యాసిగ తెలిసికొనదగినవాడు, అనియర్థము. అట్టివాడు సుఖదుఃఖాత్మక ద్వంద్వరహితుడగుటవలన నోయర్జునా! యట్టిపురుషుఁ డనాయాసముగ సుఖదుఃఖమోహాత్మకమగు సంసార మనెడి బంధమునుండి విముక్తుఁ డగుచున్నాడు. ॥3॥

— ౫ వ అధ్యాయము — 3వ శ్లోకవ్యాఖ్యావిశేషములు —

మధుసూదనసరస్వతీయము:— ఆకర్మయోగమునే మూడుశ్లోకములచే స్తుతించుచుండెను. ఎవడు కర్మయందు ప్రవృత్తుడైనను భగవదర్పణబుద్ధితో జేయబడుకర్మలను నిష్ఫలములను యూహతో ద్వేషింపడో, స్వర్గాదిఫలమును కాంక్షింపడో, రాగద్వేషరహితు డగునో యతని నెల్లప్పుడు సంన్యాసిగనే తెలిసికొనదగును. ఓమహాబాహూ! అట్టివాడు అంతఃకరణశుద్ధిరూపమగు జ్ఞానప్రతిబంధమునుండి యనాయాసముగ విడువబడి నిత్యానిత్యవస్తువివేకాది ప్రకర్షచే ముక్తుడగును. ॥3॥

శంకరానందీయము:— కర్మయోగిని 'జ్ఞేయః' అను గీతచే స్తుతించుచుండెను—ఎవ డకుశలమగు కర్మను ద్వేషించడో. (అనగా యకుశలమగు కర్మయందప్రీతినిచేయడో మరేమనిన కుశలకర్మ అకుశలకర్మ ఈరెండును కర్మలేయను బుద్ధిచే నాచరించునో) లేక, 'నద్వేష్టి' (ద్వేషమనగ నప్రీతి) అట్టియప్రీతిని ఏప్రాణికొరకునుచేయడో (అనగా యేప్రాణివిషయమైనను యప్రీతినిపొందడో) కర్మవలన జనించెడి ఫలమును కొంచమైన కోరడో, లేక ప్రాప్తించిన యనర్థముయొక్క నివృత్తిని, అప్రాప్తమగు నర్థముయొక్క ప్రాప్తిని కోరడో, "నిర్ద్వంద్వః" శీతోష్ణములు, సుఖదుఃఖములు, లాభాలాభములు మానావమానములు మొదలగు ద్వంద్వములనుండి సమబుద్ధిచే నిర్గతుడో అట్టివాడు నిత్యసంన్యాసి. నిత్యముసంన్యాసముకలవాడు అని పండితులు తెలిసికొనదగినది. రాగాదిదోషరహితుడు, పరిపక్వచిత్తుడు, సమత్వబుద్ధ్యాదిగుణవిశిష్టుడు అగుటవలన నిట్టి గృహస్థుడు కర్మనిష్ఠుఁడైనను పరిగ్రహత్యాగ శీతవాతా ద్యుపద్రవ భిక్షాటనాది

గీ॥ సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పండితాః ।
ఏక మప్యాస్థిత స్సమ్య గుభయో ర్విన్దతే ఫలమ్ ॥ ॥౪॥

పదవిభాగము:— సాంఖ్యయోగౌ- పృథక్- బాలాః- ప్రవదన్తి- న- పండితాః- ఏకం- అపి- ఆస్థితః- సమ్యక్- ఉభయోః- విన్దతే- ఫలమ్ ॥ ॥౪॥

ప్రతిపదార్థము:— బాలాః= అజ్ఞానులు; సాంఖ్యయోగౌ=(సంఖ్యానమాత్మసమీక్షామర్హ తీతి సాంఖ్యం సంన్యాసః) కర్మసంన్యాస కర్మయోగములను; పృథక్=భిన్నఫలములుకలవిగ; ప్రవదన్తి = చెప్పుచున్నారు; పండితాః = జ్ఞానులు; తథా = (ఈపదమధ్యాహార్యము) అట్లు; నప్రవదన్తి = చెప్పరు; ఉభయోః = కర్మసంన్యాసకర్మయోగములలో; ఏకమపి = ఒకదానినైన; సమ్యక్ = లెస్సగ; ఆస్థితః = అనుష్ఠించువాడు; ఉభయోః = (ఈపదమావృత్తము) కర్మసంన్యాస కర్మయోగముల యొక్క; ఫలం = ఫలమగు మోక్షమును; విన్దతే = పొందుచున్నాడు. ॥౪॥

దుఃఖరహిత మగునటుల యనాయాసముగ సంసారమునుండి ముక్తుఁడగును. పూర్వమునందు జెప్పఁబడిన కర్మయోగానుష్ఠానముచే చిత్తశుద్ధిని జ్ఞానమునుపొంది కాలాంతరమున ముక్తుఁడగును. కాని యపక్వచిత్తుఁడగుయతి ముక్తుడుకాడు. ఈచెప్పుటవలన కర్మోపాసనలచే పరిపక్వమగుచిత్తముకలవానికే సంన్యాసమునందధికారమని సూచింపఁబడెను. ॥౩॥

శ్రీధరీయము:— ఎందువలన కర్మయోగ ముత్కృష్టమను శంకనుతొలగించుటకు కర్మయోగము కలవారిని సంన్యాసిగ స్తుతించుచు కర్మయోగమున కుత్కృష్టత్వమును "జ్ఞేయః" అనుగీతచే చూపుచుండెను. రాగద్వేషాదిరహితముగ పరమేశ్వరార్థము యెవడు కర్మలనాచరించునో అట్టివాడు కర్మానుష్ఠానకాలమునందుకూడ సంన్యాసియేయని దెలిసికొనదగినది. అందులకు హేతువేదనిన: అట్టివాడు రాగద్వేషాదిశూన్యుడై శుద్ధచిత్తుఁడై యనాయాసముగ సంసారమునుండి ముక్తుఁడగును. కనుకనే అట్టివాడు నిత్యసంన్యాసి యనిపించుకొనును. ॥౩॥

నీలకంఠీయము:— కర్మయోగులకు విశేషము ప్రత్యక్షసిద్ధమే. సంన్యాసులకైతే యట్టి విశేషశక్తి లేదు. కాన నెట్లు కర్మయోగముత్కృష్టమని చెప్పబడెను. అనుశంకను జ్ఞేయః అనుశ్లోకముచే తొలగించుచుండెను.

ఎవఁడు రాగద్వేషాదిరహితుఁడో అట్టివాడు కర్మలను స్వరూపతః పరిత్యజించినను, పరిత్యజించకున్నను నిత్యము సంన్యాసియేయని యనఁబడును. ఈచెప్పుటచే సాధనభూతములగు సాంఖ్యయోగములకు రాగద్వేషాది రాహిత్యము సామ్యమని చెప్పబడెను. ఫలభూతములకు సర్వవికల్పరాహిత్యరూపమగు సామ్యము ముందు రెండు శ్లోకములచేతను చెప్పుచుండెను. అల్లైనను చిత్తస్వభావమువలన నొకానొక సమయమున వివిదిషాసంన్యాసికిని రాగము జనించి పతనశంక కలుగవచ్చును. కర్మయోగి కట్టి పతనశంక జనించదు. కాన కర్మయోగియే వివిదిషాసంన్యాసికంటె శ్రేష్ఠమైనవాడని భావము.

అల్లైనను నిర్ద్వంద్వుడు (అనగానశ్యాన్యాన్యృతములు, ఆత్మానాత్మలమిథునీకరణము. (పరస్పరాధ్యాసము) ద్వంద్వశబ్దముచే చెప్పబడును. అట్టి పరస్పరాధ్యాసరహితుఁడగు సాంఖ్యుడు నిర్ద్వంద్వుడు) రాగద్వేషాదులు జనించుటకు హేతువగు నజ్ఞానము నశించుటచే కర్మల నాచరించుట యనెడి యాయాసము లేకుండగనే సంసారమునుండి కేవలజ్ఞానముచేతనే ముక్తుఁడగును. అట్టివాడు కర్మలనపేక్షింపడు. "హి" ఈవిషయము లోకవేదప్రసిద్ధమే.

లేక "ద్వంద్వం వై మిథునం తస్మా ద్ద్వంద్వా న్మిథునం ప్రజాయతే" అను శ్రుతిచే బోధితంబగు స్త్రీపురుషుల మిథునమే ద్వంద్వశబ్దవాచ్యము. అట్టి ద్వంద్వరహితుఁడగు (స్త్ర్యాదిపరిత్యాగియగు) సంన్యాసి యనాయాసముగ ముక్తుఁడగును. కర్మయోగికి, సంన్యాసికి రాగాదులను జయించుట సమానమైనను సంన్యాసికుటుంబపోషణవ్యగ్రుఁడు కాడు గాన ననాయాసముగ ముక్తుఁడగునని యర్థము.

శాంకరభాష్యమ్:—

(1) సంన్యాసకర్మయోగయో ర్భిన్నపురుషానుష్ఠేయయో ర్విరుద్ధయోః ఫలేపి విరోధో యుక్తో నతూభయో ర్నిశ్శ్రేయసకరత్వ మేవేతి ప్రాప్తే ఇద ముచ్యతే—సాంఖ్యయోగా వితి। సాంఖ్యయోగౌ పృథగ్విభిన్నఫలౌ బాలాః ప్రవదన్తి। న పండితాః। పండితాస్తు జ్ఞానినః ఏకం ఫల మవిరుద్ధ మిచ్ఛన్తి ఏక మేకమపి సాంఖ్యయోగయో స్సమ్యగాస్థిత స్సమ్య గనుష్ఠితవా నిత్యర్థః। ఉభయో ర్విన్దతే ఫల ముభయో స్తదేవ హి నిశ్శ్రేయసం ఫలమతో న ఫలే విరోధోస్తి।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కర్మసంన్యాసకర్మయోగములు భిన్న (వేరువేరు) పురుషానుష్ఠేయములు, విరుద్ధమయిన ఫలములుకలవి. (అనగా సంన్యాసమునకు నిశ్శ్రేయస్సుఫలము, కర్మయోగమున కభ్యుదయము ఫలము,) అట్టి సంన్యాసకర్మయోగములకు ఫలమునందుకూడ విరోధము యుక్తము. ఆరెంటికి మోక్షసాధనత్వ మెంతమాత్రము ప్రాప్తించదను శంక ప్రాప్తించ నట్టి శంకను తొలగించుటకు "సాంఖ్యయోగౌ" అని చెప్పబడుచుండెను

శాస్త్రార్థము తెలియనట్టి యవివేకులు కర్మసంన్యాస కర్మయోగములు భిన్నమగు ఫలములు కలవని చెప్పుచుండిరి. కాని, జ్ఞానులు, యోగులు కర్మసంన్యాసకర్మయోగములు భిన్న ఫలములు కలవని చెప్పరు. పండితులు (జ్ఞానులు, యోగులు,) కర్మసంన్యాస కర్మయోగముల కవిరుద్ధమగు ఫలమునే యిచ్ఛయించెదరు. అది యెట్లనిన ? కర్మసంన్యాస కర్మయోగములలో నేదో యొకదానిని లెస్సగ ననుష్ఠించినచో (అని యర్థము) ఆరెంటిలో నొకదానిననుష్ఠించినచో నొకదాని ఫలమునే పొందునుగాని, రెంటిఫలమునెట్లు పొందెదరనెదవా ? కర్మసంన్యాసకర్మయోగములు తత్త్వజ్ఞానద్వారమున మోక్షరూపఫల మొక్కటియే కలవగుటవలన నా రెంటియొక్క ఫలమగు మోక్షమునే పొందుదురు. కాన నారెంటికి ఫలమునందు విరోధము

—♦ ౫ వ అధ్యాయము — ౪ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:—కర్మసంన్యాసములకు స్వరూపములవలన విరోధము ప్రాప్తించుచుండ ఎవడు కర్మయందు ప్రవృత్తుడో వాడు సంన్యాసియని యెట్లుతెలిసికొనదగినది ? (తెలిసికొనుటకువీలులేదు) స్వరూపమువలన విరుద్ధములైనవాటికి ఫలమునందుకూడ విరోధమే యుచితమగుటచేత కర్మ కర్మసంన్యాసములకు ఫలమొకటియేగాన కర్మానుష్ఠానపరుడు సంన్యాసియేయని చెప్పుటకు వలనువడదు. కాన "నిశ్శ్రేయసకరావుభౌ" కర్మ కర్మసంన్యాసములు రెండును మోక్షదాయములేయని చెప్పుట యెట్లు పొసంగునను శంకను "సాంఖ్యయోగౌ" అనుగీతచే తొలగించుచుండెను.

"సాంఖ్యః" సంఖ్యయనగ లెస్సగజనించిన యాత్మవిషయకబుద్ధి, అట్టిదానిని జ్ఞానాంతరంగసాధనముగ వహించునదిగాన సంన్యాసము సాంఖ్యమనబడును. యోగమనగ కర్మయోగము. ఈరెండును విరుద్ధ ఫలములు కలవని శాస్త్రార్థ వివేకజ్ఞానశూన్యులు చెప్పెదరు. పండితులన్ననో అట్లుచెప్పరు. సంన్యాసకర్మయోగములు రెండింటిలో నేదోయొకదానిని స్వాధికారమునకు దగునటుల లెస్సగ యథాశాస్త్రముగ ననుష్ఠించువాడు సంన్యాసకర్మయోగములకు ఫలమగు మోక్షమును జ్ఞానోత్పత్తి ద్వారమున పొందుచున్నాడు.

॥౪॥

శాంకరభాష్యమ్:—

(2) నను సంన్యాసకర్మయోగశబ్దేన ప్రస్తుత్య సాంఖ్య, యోగయోః ఫలైకత్వం కథ మిహ ప్రకృతం బ్రవీతి? నైష దోషో యద్య ప్యర్జునేన సంన్యాసం కర్మయోగం చ కేవలమభి ప్రేత్య ప్రశ్నః కృతో భగవాంస్తు తదపరిత్యాగేనైవ స్వాభిప్రేతం చ విశేషం సంయోజ్య శబ్దాంతరవాచ్యతయా ప్రతివచనం దదౌ। సాంఖ్యయోగా వితి। తావేవ సంన్యాసకర్మయోగౌ జ్ఞానతదుపాయసమబుద్ధిత్వాదిసంయుక్తౌ సాంఖ్యయోగశబ్దవాచ్యా వితి భగవతో మత మతో నాప్రకృతప్రక్రియేతి ॥ ॥౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(2) "సంన్యాస, యోగశబ్దములచే కర్మసంన్యాస, కర్మయోగములను ప్రస్తుతముగ జేసు కొని సాంఖ్య, యోగములకు ఫలమొకటే యని యప్రకృతమగు ఫలైకత్వమును చెప్పుచుంటి వేమి" యని యనెదవా (ఇట్లప్రకృతార్థకథన మర్థాంతరదోష మనెడి నిగ్రహస్థానమనబడును.) అప్రకృతార్థకథనమనెడి దోషము ప్రాప్తించదు. విచారింప నర్జునిచే కర్మసంన్యాసమును, కర్మ యోగము నుద్దేశించియే "సంన్యాసం కర్మణాం కృష్ణ" అని ప్రశ్నము చేయబడెను. శ్రీకృష

శంకరానందియము:- "కర్మణా పితృలోకః" (కర్మచే పితృలోకము ప్రాప్తించును) అను శ్రుతి కర్మానుష్ఠానపరులకు పితృలోకము ప్రాప్తించునని బోధించుచుండ "సుఖం బంధా త్ప్రముచ్యతే" అని కర్మకు శాస్త్రవిరుద్ధమగు భవబంధమోక్షణము కర్మఫలముగ నెట్లుచెప్పబడెనని శంకి పఁజనదు. కామనచే కర్మల ననుష్ఠించువారలకేకర్మఫలము పితౄదిలోకము. నిష్కామ కర్మానుష్ఠానపరులకు కాదని విరుద్ధఫల వాదిమతతిరస్కార పురస్సరముగ సంన్యాస కర్మయోగములకు ఫలమొకటియే యని నిశ్చయించి యారెం డిటిలో నొకదాని నాశ్రయించినను రెంటిఫలము ప్రాప్తించునని "సాంఖ్యయోగౌ" అనుదానిచే చెప్పుచుండెను.

"సాంఖ్యయోగౌ" సమ్యక్త్వప్రరత్వేన ఖ్యాయతే ప్రతిపాద్యతఇతి సాంఖ్యం= లెస్సగా తెలుపుట చేయబడు పరబ్రహ్మము సాంఖ్యమనఁబడును, అట్టి పరబ్రహ్మప్రాప్తికి కారణ మగుటవలన జ్ఞాననిష్ఠాంగ మగు సంన్యాసముకూడ సాంఖ్యమనఁబడును. అట్టిసాంఖ్యము, కర్మయోగము క్రియచేతను, అధికారిభేదము చేతను యెట్లు భిన్నములో అట్లే ఫలముచేతకూడ భిన్నములని సాధనమువలన, ఫలమువలన భేదమును వేదాంతశాస్త్రార్థరహస్యమును తెలియని కొందరు విద్వాంసులు చెప్పుచుండిరి. "కర్మణా పితృలోకః స్వర్గం వా ఏతే లోకంయన్తి" (కర్మచే పితృలోకమును కాని స్వర్గలోకమును కాని పొందెదరు) అను వాక్య ములచే కర్మలకు పితృలోకప్రాప్తిని "సంన్యాసయోగాద్యతయశ్శుద్ధసత్త్వాః" నైష్కర్మ్యసిద్ధిం పరమాం సంన్యాసే నాధిగచ్ఛన్తి" సంన్యాసముచే నైష్కర్మ్య సిద్ధినిపొందుదురు.) అను శ్రుతివచనములచే సంన్యాస మునకు నైష్కర్మ్యసిద్ధిని ఫలముగ జెప్పుచు సంన్యాసకర్మయోగములకు సాధనభేదమును, ఫలభేదమును జెప్పుచుండిరని యర్థము. శ్రుతిస్మృతి ప్రామాణ్యమువలన సంన్యాసకర్మయోగములకు ఫలభేదము యుక్తమేయను పండితంమన్యమానుల శంకను "నపండితాః" అను వాక్యముచే తొలగించుచుండెను. వేదాంత శాస్త్రపారంగతులు తద్రహస్యవేదులు నగు బ్రహ్మవేత్తలు సంన్యాసకర్మయోగుల కొకేఫలమని చెప్పుచుండిరి. అదియెట్లనిన? తత్త్వమస్యాది మహావాక్యములు సాధకునకు చిత్తశుద్ధిలేనిచో బ్రహ్మతత్త్వ మును బోధించుటకు శక్యములు కానేరవు. అట్టిచిత్తశుద్ధియు కర్మోపాసనలు లేనిచో సిద్ధింపనేరదు. ఆకర్మో పాసనలయందు ప్రవృత్తియు కర్మయొక్కయు, ఈశ్వరునియొక్కయు, మహాత్మ్యమును స్తుతించినగాని సంభవింపనేరదు. కాన "పశ్యతిపుత్రం" "ఏషసర్వేశ్వర ఏష సర్వజ్ఞః" ఇత్యాది శ్రుతి వాక్యము

శాంకరభాష్యతత్త్వబోధిని:—
పరమాత్మయైతే యట్టి ప్రశ్నను విడువకుండగనే స్వాభిప్రేతమగు యొకానొక విశేషమును సమకూర్చియే శబ్దాంతరవాచ్యముగ సమాధానమును చెప్పెను. అట్టి శబ్దమేదనిన "సాంఖ్యయోగౌ" అనునదియే. ఇట సాంఖ్యశబ్దము 'సంఖ్యామాత్మసమీక్షామర్హతీతి సాంఖ్యః' ఆత్మసమీక్షకుతగిన కర్మసంన్యాసమే సాంఖ్యశబ్దముచే చెప్పబడును. కాన 'సాంఖ్యయోగౌ' అను శబ్దమునకు కర్మసంన్యాసకర్మయోగములే యర్థము. అట్టి కర్మసంన్యాసకర్మయోగములు జ్ఞాన, తదుపాయ,సమబుద్ధిత్వ శమదమాదులతో కూడి సాంఖ్యయోగశబ్దములచే చెప్పబడు నని శ్రీకృష్ణపరమాత్మయొక్క మతము. కాన నీయప్రకృతార్థకథనరూపమగు యప్రకృత ప్రక్రియ యను నిగ్రహస్థానరూపదోషమిందు సంభవింపదు. ॥4॥

లచే కర్మయొక్కయు, నీశ్వరునియొక్కయు, మహత్త్వము ప్రతిపాదింపబడినచో గర్మయందును యీశ్వరోపాసనయందును బ్రవృత్తుడై వాటిచే శుద్ధమైన చిత్తముకలవానికే యుపదిష్టమగు తత్త్వజ్ఞానము ఫలమును (మోక్షమును) చేకూర్చును. కానజ్ఞానసిద్ధికి చిత్తశుద్ధి కారణము. తత్కారణమగు కర్మకు మోక్షమే ఫలము. జ్ఞానసాధనమగుటచే సంన్యాసమునకుకూడ మోక్షమేఫలము. "విద్యాంచావిద్యాంచ యస్తద్వేదోభయగ్ంసహ అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే" అను శ్రుత్యుక్తరీతిని అవిద్యచే జ్ఞానప్రతిబంధము నతిక్రమించి జ్ఞానముచే మోక్షమును బొందును. కాన కర్మయోగము జ్ఞానమునకును జ్ఞానము సంన్యాసమునకును కారణములని తెలియబడుటచే జ్ఞానఫలమగు మోక్షమే కర్మయోగమునకుగూడ ఫలము కాన సాంఖ్యయోగములకు మోక్షమేఫలమని పండితులు తలచెదరు. అందుచే కారకాదులచే భేదముకాని సాంఖ్యయోగములకు ఫలమునుబట్టి భేదములేదని సిద్ధించుచున్నది. కనుక "ఏకమపి" అనుస్థలమునందుగల 'అపి' అనుపదమునకు 'వా' అనుశబ్దార్థమును గ్రహించి సాంఖ్యయోగములలో నేదో యొకటియగు సాంఖ్యయోగమునుగాని, కర్మయోగమునుగాని లెస్సగ ననుష్ఠించు ముముక్షువు సాంఖ్య, యోగములకు ఫలమగు మోక్షమును బొందుచుండెను. కాన సాంఖ్య, కర్మయోగములకు మోక్షమును గూర్చి యంతరంగ బహిరంగ భావమునుబట్టియు, కాలముచేనైన యల్పత్వానల్పత్వముల ననుసరించియు, సాధ్యసాధనభావమునుబట్టియు గజాశ్వములకువలె తారతమ్యమున్నను సమత్వప్రతిపాదనచే యనధికారి కర్మయే చేయదగును కాని సంన్యసింపరాదని సూచితమయ్యెను.

నీలకంఠీయము:— సంన్యాసము శ్రేష్ఠమనెదమా! ఎన్నడైన నొకానొకసమయమందు రాగాదులు జనించునేని పతనశంక, కర్మయోగము శ్రేష్ఠమనెదమా! అందు కర్మనాచరించుటవలన గలిగెడి శ్రమ. కాన కర్మసంన్యాసకర్మయోగములలో నేదిశ్రేష్ఠమైనది? యనుశంకమీద రెంటికి ఫలమొకక్కటేయగుట వలన సామ్యము కలదని "సాంఖ్యయోగౌ" అనుశ్లోకముచే చెప్పుచుండెను.

"సాంఖ్యం" (సమిత్యేకీభావే ఇతి యాస్కః "ఏకీభావే నాత్మానన్యత్వేన ఖ్యాయతే ప్రకాశ్యతేవస్తుస్వరూప మనయేతి సంఖ్యా" సం" అనుపద మేకీభావమునందు వర్తించునని యాస్కముని చెప్పెను. కాన ఆత్మానన్యత్వముచే వస్తుస్వరూపమును ప్రకాశింపజేయునట్టిది. "సంఖ్యా" అని చెప్పబడును. అదియే యనిసిక్ నిర్వికల్ప ప్రత్యగాత్మయందు స్థూలసూక్ష్మకారణప్రపంచముయొక్క ప్రవిలాపన ద్వారమున పుట్టిన చిత్తవృత్తి. తత్సాధనభూతమగునది సంన్యాసము. అట్టి సంన్యాసము సాంఖ్యమనబడును. ఆసంన్యాసమెట్టిదనిన భార్య మొదలు బుద్ధివరకగుపదార్థము లాత్మకంటె వేరుకావని భార్యమొదలు బుద్ధ్యంతపదార్థముల పరిత్యాగము (ప్రవిలాపనము) సంన్యాసమనబడును. యోగమనగ నగ్నిహోత్రము, సంధ్యోపాసన మొదలునిర్వికల్పసమాధ్యంత మనుష్ఠించుట. అందుముఖ్యమగు యోగలక్షణము 'యోగశ్చిత్తవృత్తినిరోధః' (యోగమనగచిత్తవృత్తినిరోధము) అనియోగసూత్రములయందువక్కాణింపబడెను. వృత్తులు ప్రమాణ,విపర్యయ,వికల్ప

శ్లో॥ యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే ।
ఏకం సాంఖ్యంచ యోగంచ యః పశ్యతి స పశ్యతి ॥ ॥౫॥

పదవిభాగము:— యత్-సాంఖ్యైః-ప్రాప్యతే- స్థానం-తత్-యోగైః- అపి- గమ్యతే- ఏకం-సాంఖ్యం-చ-యోగం-చ-యః-పశ్యతి-సః-పశ్యతి । ॥౫॥

ప్రతిపదార్థము:—సాంఖ్యైః=జ్ఞాననిష్ఠులగుసంన్యాసులచే; యత్=ఏ;స్థానం=మోక్షము; ప్రాప్యతే=పొందబడుచున్నదో; యోగైరపి=(ఇచట అర్శ ఆదిభ్యో అచ్) అను అచ్ప్రత్యయముచేయుటచే యోగు లను యర్థముకలది) ఫలనిరపేక్షులై యీశ్వరార్థము కర్మములనాచరించు కర్మయోగులచేతను; తత్=ఆ మోక్షము; గమ్యతే=పొందబడుచున్నది. యః=ఎవడు; సాఖ్యంచ=సంన్యాసమును; యోగంచ=కర్మయోగమును; ఏకం = ఒకమోక్షఫలమే కలవాటినిగ; పశ్యతి = తెలిసికొనునో; సః = వాడు పశ్యతి = లెస్సగ తెలిసికొనుచున్నాడు. ॥౫॥

నిద్రా, స్మృతయః" ప్రమాణమని, విపర్యయమని. వికల్పమని, నిద్రయని, స్మృతియని, నైదువిధములు. అందు ప్రత్యక్షమని, అనుమానమని, ఆగమమని, ప్రమాణములు మూడువిధములు. అందును (1) ప్రత్యక్షమనగ నింద్రియము. ఇంద్రియమువలనగలిగిన శుక్తిని చూచి యిదిశుక్తి (ముత్యపుచిప్ప) అని యథార్థజ్ఞానరూపమగువృత్తియు ప్రత్యక్ష మనఁబడును. (2) విపర్యయమనగ ముత్యపుచిప్పనుచూచి యిదిరజితమని కలిగిన భ్రమరూపవృత్తియే. సంశయమనగ నిది శుక్తియా ? రజితమా ? (వెండియా?) అని నిర్ధారణలేని జ్ఞానరూపవృత్తియే. ఇట్టిసంశయముకూడ విపర్యయమునందే యంతర్భవించును. (అనగా సంశయముకూడ విపర్యయమేయనఁబడును) (4) వికల్పమునగ వస్తుశూన్యము, శబ్దజ్ఞానానుపాతి. అది యెట్లనిన ? పురుషునకు చైతన్యము వంధ్యాపుత్రుడే అనునదియే వికల్పము. పురుషునకు. చైతన్యమునకు. తత్సంబంధమునకు- భేదములేదు. చైతన్యము మాత్రమే శబ్దత్రయముచే (పురుషుడు, సంబంధము, చైతన్యము అనెడి మూడు శబ్దములచే) చెప్పబడుచున్నది. వంధ్యాపుత్రునకు స్వరూపములేదు. అయినను వంధ్యాపుత్రుడు అనుశబ్దముచే చెప్పఁబడుచుండెను. ఈవికల్పమే శబ్దజ్ఞానానుపాతి వస్తుశూన్యమనబడును. ఒక దానియందనేకత్వబుద్ధియు, లేనిదానియందు సద్బుద్ధియు వికల్పమనఁబడును. నిద్రయు. స్మృతియు, లోకప్రసిద్ధములే. అట్టి యయిదువృత్తులను నిరోధించినచో నిర్వికల్పమగు ప్రత్యగాత్మయే మిగులును, ఈ చెప్పఁబడిన రెండును ఫలభూతములగు సాంఖ్యయోగములనఁబడును. సాధనభూతములగు సాంఖ్యయోగములు సంన్యాసకర్మయోగములు. అందు సాధనభూతములగు సాంఖ్యయోగములకు సామ్యము "జ్ఞేయస్సనిత్యసంన్యాసీ" అనుశ్లోకముచే సూచించబడెను. ఫలభూతములగు సాంఖ్యయోగముల కైక్య మిచట చెప్పఁబడెను. ఈరెంటిలో దేనిని యనుష్ఠించినను నిర్వికల్పాత్మస్వరూపముచే నవస్థానమును పొందును. అని చెప్పఁబడెను. ॥౪॥

— ౫వ అధ్యాయము — ౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు: —

మధుసూదనసరస్వతీయము:— సంన్యాసకర్మయోగములలో నేదో యొకదాని నాచరించిన రెంటి ఫల మెట్లు పొందునను శంకను "యత్సాంఖ్యైః" అనుగీతచే తొలగించుచుండెను.

జ్ఞాననిష్ఠులగు సంన్యాసులై విహితకర్మానుష్ఠానశూన్యులైనను సంన్యాసాశ్రమమునకు పూర్వమందాచరించబడిన కర్మలచే సంస్కృతమైన యంతఃకరణముకలవారై శ్రవణాదిపూర్వకమగు జ్ఞాననిష్ఠచే ప్రసిద్ధమైన మోక్షమనెడి యేస్థానమును పొందుచుండిరో (ఆపద లేమింజేసి పొందబడుచున్నదనలె మోక్షము నిత్యప్రాప్తమగుటవలనయని గ్రహింపనగును) భగవదర్పణబుద్ధిచే ఫలాభిసంధిరహితముగ నాచరింపబడిన శాస్త్రీయమగుకర్మలు యోగము లనబడును. అట్టి కర్మల నాచరించువారలుకూడ యోగశబ్దముచే జెప్పబడుదురు. యోగశబ్దము కర్మపరమైయుండ కర్మలనాచరించు వారుకూడ యోగశబ్దముచేనెట్లు జెప్పబడెదరని

శాంకరభాష్యమ్.—

ఏకస్యాపి సమ్యగనుష్ఠానాత్కథ ముభయోః ఫలం విన్దత ఇత్యుచ్యతే— యదితి। యత్సాంఖ్యైర్జ్ఞాననిష్ఠైస్సంన్యాసిభిః ప్రాప్యతే స్థానం మోక్షాఖ్యం తద్యోగైరపి జ్ఞాన ప్రాప్త్యుపాయత్వే నేశ్వరే సమర్ప్య కర్మాణ్యాత్మనః ఫల మనుతిష్ఠన్తి యే తే౾యోగినస్తైరపి పరమార్థజ్ఞానసంన్యాసప్రాప్తి ద్వారేణ గమ్యత ఇత్యభిప్రాయో౾త ఏకం సాంఖ్యం యోగంచ యః పశ్యతి ఫలైకత్వాత్స సమ్యక్పశ్యతీత్యర్థః। ॥౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కర్మసంన్యాసకర్మయోగములలో నేదో యొకదానియొక్క సమ్యగనుష్ఠానమువలన కర్మసంన్యాసకర్మయోగములనెడి రెంటియొక్క ఫలము నెట్లు పొందును ? అని శంకించెదవా ? వినుము చెప్పెద. జ్ఞాననిష్ఠులచే పొందబడెడి మోక్షమనెడి యేస్థానముకలదో జ్ఞానప్రాప్తి కుపాయమగుటచే నిఖిలకర్మలను యీశ్వరునియం దర్పించి యాత్మ కాకర్మముల ఫలమును కోరక యెవరు కర్మల నాచరించెదరో యట్టి యోగులచేతను పరమార్థజ్ఞానరూపమగు సంన్యాసముయొక్క ప్రాప్తి ద్వారమున నట్టి మోక్షమనెడి స్థానము పొందబడుచున్నదని యభిప్రాయము. కనుకనే కర్మసంన్యాసకర్మయోగములు రెండును మోక్షమనెడి ఫలమొక్కటియే కలవగుటవలన జ్ఞానమును, కర్మయోగమును నొక్కటిగ నెవడు తెలిసికొనునో యట్టివాడే లెస్సగ (నాత్మను) తెలిసికొనుచున్నాడు.

శంకింపఁజనదు, "అర్శఆదిభ్యో౾చ్" అనుసూత్రానుసారము యోగశబ్దము 'అచ్' అను ప్రత్యయ మంత మందుకలది. అచ్ ప్రత్యయము మత్బవర్థముకలది. అనగ యోగశబ్దముచేతనే నిష్కామకర్మానుష్ఠానపరులుకూడ జెప్పఁబడెదరు. కాన నిచటనుండు "యోగైః" అనుశబ్దమునకు నిష్కామకర్మానుష్ఠానపరు లర్థము. అట్టి యోగులచేగూడ సత్వశుద్ధిద్వారమున సంన్యాసపూర్వకశ్రవణాదిపురస్సరముగ వర్తమానజన్మమునందుగాని, భవిష్యత్ (రాబోవు) జన్మమునందుగాని జనించు జ్ఞాననిష్ఠచే యామోక్షమనెడి ఫలము పొందబడును. కాన సంన్యాసకర్మయోగములు రెండును యొకఫలమే కలవి. కనుకనే సంన్యాసము కర్మయోగ మొకఫలమే కలవని యెవడు తెలిసికొనునో వాడే లెస్సగ తెలిసికొనినవాడు.

యిచట యాశయమిది. ఎవరు సంన్యాసపూర్వకమగు జ్ఞాననిష్ఠయందుండిరో కార్యమనునది కారణము లేనిదే సంభవించనందున వారిజ్ఞాననిష్ఠకు కారణమగు భగవదర్పితకర్మనిష్ఠ వారిచే పూర్వజన్మమునందాచరించబడెనని యూహింపనగును. ఈవిషయమే "యాన్యతో౾న్యాని జన్మాని తేషు నూనం కృతం భవేత్। సత్కృత్యం పురుషేణేహ నాన్యథా బహ్మణి స్థితిః" ఎవడు బ్రహ్మనిష్ఠుడో వాడీజన్మమునకు పూర్వమైన జన్మములయందు సత్కృత్యముల నాచరించువాడే. అట్లాచరించనిచో బ్రహ్మమునందు స్థితియే సంభవించదని చెప్పఁబడెను. అట్లే యెవరీజన్మమునందు భగవదర్పితకర్మనిష్ఠాపరులై యుండెదరో కారణమనునది తప్పక కార్యమును పుట్టించునుగాన నట్టివారలకు తప్పక సంన్యాసపూర్వక జ్ఞాననిష్ఠ కలుగునని యూహింపనగును. కాన నజ్ఞానియగుముముక్షువు యంతఃకరణపరిశుద్ధికొరకు మొట్టమొదట కర్మయోగమాచరించవలయును. కాని సంన్యాసమును స్వీకరించరాదు. సంన్యాసమనునది తీవ్రమైనవైరాగ్యము కలిగినపిదప స్వయముగానే సంభవించును. ॥౫॥

శంకరానందీయము;— సాంఖ్య, కర్మయోగములు రెండును యొకే ఫలముకలవని పూర్వపునందు చెప్పఁబడిన విషయమునే యీ శ్లోకమున స్పష్టముజేయుచు సాంఖ్యయోగముల ఫలైకత్వ దర్శనస్తుతిచేయు

చున్నాడు:—సాంఖ్యమనగ పరబ్రహ్మము. దానిని యాత్మస్వరూపముగ తెలిసికొనువారు సాంఖ్యులు. బ్రహ్మనిష్ఠులగు యట్టియతులచే—"యత్ స్థానం సదైకరూపేణైవ తిష్ఠతి న క్వచిత్కించిదపి వికరోతీతి స్థానం" (ఎల్లప్పుడు నొకేవిధముగనుండి యొకప్పుడును కొంచమైన వికారము పొందని కేవలభావాత్మకమగు స్వరూపము స్థానమనబడుచుండును,) ఎట్టిస్థానము పొందబడుచుండునో (స్వరూపముగ తెలియబడునో) అట్టి మోక్షరూపమగు స్థానమే ఫలాభిసంధివర్జితముగ నీశ్వరప్రీత్యర్థము కర్మల జేయువారిచే పొందబడు చున్నది. (ఇట యోగశబ్దమునకు మతుబర్థము. "అచ్" ప్రత్యయముచే యోగు లను యర్థము సంభవించును.) కర్మయోగులు యెల్లప్పుడు సమనుష్ఠీయమానములగు కర్మలచే చిత్తశుద్ధి కలిగి దానిచే జ్ఞానము కలిగి స్వస్వరూపమును తెలిసికొనినవా రగుదురని భావము. "ఏష పంథా ఏతత్కర్మైతద్బ్రహ్మ" అను శ్రుతిచొప్పున సాంఖ్య, కర్మయోగములు యొకే ఫలముకలవగుట ప్రమాణసిద్ధము కాన జ్ఞానయోగమును, కర్మయోగమును యొక మోక్షమే ఫలము కలవగుటచే యొకటిగనే (ఏకార్థముగనే) యెవడు తెలిసికొనునో యతడే సమ్యగ్దర్శి యగునుగాని మరియొకడు కానేరడు.

భాష్యోత్కర్షదీపిక;— సంన్యాస కర్మయోగములలో నేదో యొకదాని నాచరించిన రెండిటి ఫలమును యెట్లు పొందుదురను శంకను "యత్సాంఖ్యైః" అను దానిచే తొలగించుచుండెను. విశుద్ధమైన యంతఃకరణముకల జ్ఞాననిష్ఠులగు సంన్యాసులచే తత్వసాక్షాత్కారమాత్రముచే మోక్షమనెడి యేస్థానము పొందబడునో (అనగా నదివరకు లేనిదానిని పొందుటయని యర్థముకాదు. మరేమనిన? కంఠమునందు ధరియించిన కంఠాభరణమును మరచినవాడు కాలాంతరమున మిత్రునిచే స్మరింపజేయబడి తిరిగి యాకంఠాభరణము దక్కిన దనుకొనినటుల లబ్ధమైన మోక్షము యొక్క లాభమని గ్రహింపవలెను.) అట్టిపరమార్థజ్ఞానరూపమగు మోక్షము జ్ఞానప్రాప్త్యుపాయములు,శాస్త్రీయములు, ఫలాభిసంధివర్జితములగు కర్మలచేగూడ సంన్యాసప్రాప్తిద్వారమున పొందబడును. "ఆయుర్వై ఘృతం" (ఘృతమాయుస్స్వరూపము) అనిచెప్పినటుల సాధ్యమగు మోక్షమునకు, సాధనమగుజ్ఞానమునకు భేదమునననుసరించి మొదట మోక్షమని, తరువాత పరమార్థజ్ఞానమని చెప్పబడెను.

సంన్యాసకర్మయోగములకు మోక్షమనెడి ఫలమొక్కటియే యగుగాక. ప్రాప్యమగు గ్రామమొక్కటియైనను పరస్పరసాపేక్షలేని మార్గములువలె సంన్యాసకర్మయోగములకు పరస్పరసాపేక్షయుక్తము కాదను శంకను "యత్సాంఖ్యైః" అనుదానిచే తొలగించుచుండెను. (1) సంన్యాసకర్మయోగములు వ్యక్తులచే భిన్నములగుటవలన పరస్పరనిరపేక్షత్వమును జెప్పెదవా? (2) లేక యుభయమునకు కోరదగినది మరేమియు లేనందున పరస్పరము నిరపేక్షత్వమును జెప్పెదవా? "సాంఖ్యైః" అనిబహువచనమువలన సంన్యాసము లని యర్థము. సంన్యాసమువలన తత్తత్కర్మపరిత్యాగములు. అట్టి కర్మపరిత్యాగరూపములగు సంన్యాసము లెట్లు పరస్పరసాపేక్షగలిగి మోక్షమును సాధించుచున్నవో అట్లే భిన్నములగు సంన్యాస కర్మయోగములుగూడ పరస్పరాపేక్షితములై సాధనములగునుగాన మొదటి యాశంక పొసగదు. పూర్వశ్లోకమునందు పరస్పరసాపేక్షత్వము జెప్పబడనందున ఈశ్లోకమునందుగలస్థానశబ్దముచే మోచకమగు జ్ఞానము జెప్పనొప్పదు. కర్మయోగసాధ్యమగు నిరపేక్షమైన జ్ఞానమువలననే మోక్షము ప్రాప్తించినటుల శమదమాదులతోగూడిన సంన్యాసము కర్మసాధ్యమైనను అట్టిసంన్యాసముచే జ్ఞానము కలుగదలచియుండ కర్మాపేక్ష లేనందున సంన్యాసకర్మయోగములకు సాపేక్షత్వము సిద్ధించదు. అట్టిసాపేక్షత్వము సిద్ధించినచో "ఏకం" అనుదానిస్థానమున "సాంఖ్యయోగంచ పరస్పరసాపేక్షం" అని గీతాకారులు చెప్పవలసివచ్చును. కాన సాక్షాత్తు గాని, పరంపరచే గాని యేకఫలజనకము లగుటచే "సాంఖ్యము, యోగము ఏకమే" అనియెవరు తెలిసికొనునో అట్టివారు లెస్సగ తెలిసినవారని యర్థమే రమణీయము. ॥౫॥

గీ॥ సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తు మయోగతః ।
యోగయుక్తో ముని ర్బ్రహ్మ నచిరేణాధిగచ్ఛతి ॥ ॥౬॥

పదవిభాగము:— సంన్యాసః-తు-మహాబాహో - దుఃఖం- అప్తుం- అయోగతః- యోగయుక్తః- మునిః-బ్రహ్మ-న-చిరేణ-అధిగచ్ఛతి. ॥౬॥

ప్రతిపదార్థము:— హేమహాబాహో? = ఓగొప్పబాహువులుకలయర్జునా! అయోగతః = ఫలనిరపేక్షము, ఈశ్వరసమర్పితము నగు కర్మయోగములేనిదే; సంన్యాసస్తు = పారమార్థికసంన్యాసము; ఆప్తుం = పొందుటకు; దుఃఖం = కష్టమైనది; యోగయుక్తః = ఫలనిరపేక్షము, ఈశ్వరసమర్పితము నగు వైదికకర్మయోగముకల; మునిః = పరమేశ్వరస్వరూపమును మననము జేయువాడు; నచిరేణ = శీఘ్రముగనే; బ్రహ్మ = జ్ఞాననిష్ఠారూపమగు పరమార్థసంన్యాసమును; అధిగచ్ఛతి = పొందుచున్నాడు. ॥౬॥

శాంకరభాష్యమ్:—

(1) ఏవం తర్హి యోగా త్సంన్యాస ఏవ విశిష్యతే । కథం తర్హీద ముక్తం తయోస్తు కర్మసంన్యాసా త్కర్మయోగో విశిష్యత ఇతి । శృణు తత్ర కారణం । త్వయా పృష్టం కేవలం కర్మసంన్యాసం కర్మయోగం చాభిప్రేత్య తయో రన్యతరః క శ్శ్రేయా న్ । తదనురూపం ప్రతివచనం మయోక్తం కర్మసంన్యాసా త్కర్మయోగో విశిష్యత ఇతి జ్ఞాన మనపేక్ష్య। జ్ఞానాపేక్షస్తు సంన్యాస స్సాంఖ్య మితి మయాభిప్రేతః । పరమార్థయోగశ్చ స ఏవ ।

యస్తు కర్మయోగో వైదికః స తాదర్థ్యాద్యోగ స్సంన్యాస ఇతి చోపచర్యతే । కథం తాదర్థ్యమిత్యుచ్యతే —

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(1) జ్ఞానపూర్వకసంన్యాసద్వారమున కర్మలు కూడ శ్రేయస్సాధనములగుచో కర్మయోగముకంటె దేనిని ద్వారముగ నపేక్షించని సంన్యాసమే యుత్కృష్టము. ఇట్లు సంన్యాసమే యుత్కృష్టమైయుండ "తయోస్తు కర్మసంన్యాసా త్కర్మయోగో విశిష్యతే" కర్మసంన్యాసముకంటె కర్మయోగమే యుత్కృష్టమైనదని చెప్పుటకు కారణమును చెప్పెద వినుము. ఓఅర్జునా ? నీవు జ్ఞానరహితకర్మసంన్యాసమును, కర్మయోగము నుద్దేశించి యీరెంటిలో నేది శ్రేయస్కరము ? అని ప్రశ్నించితివి. జ్ఞానము నపేక్షింపక (జ్ఞానరహిత) కర్మసంన్యాసముకంటె కర్మయోగ ముత్కృష్టమైనదని ప్రశ్నమునకు దగు ప్రతివచనమే (సమాధానమే) నాచేచెప్ప

— ♦ ౫ వ అధ్యాయము — ౬ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— "సంన్యాస మనునది జ్ఞాననిష్ఠకు హేతువగుటచే నత్యావశ్యకము. కానపరిశుద్ధముకాని యంతఃకరణకలవాడుకూడ మొట్టమొదటనే యట్టిసంన్యాసమును యెందుకు స్వీకరించడు ? " అనుయాశంకను "సంన్యాసస్తు" అను శ్లోకముచే దొలగించుచుండెను. "అయోగతః" యోగమనగ నంతఃకరణపరిశోధకము, శాస్త్రీయమునగు కర్మము. అట్టికర్మ నాచరింపకయే హఠాత్తుగ సంన్యాసమునే స్వీకరింపనిచో నట్టి సంన్యాసము దుఃఖముకొఱకే యగును. అనగానట్టి వాడపరిశుద్ధాంతఃకరణము కలవాడగుటచే తత్ఫలమగు జ్ఞాననిష్ఠ సంభవించనందున, చిత్తశోధక మగు కర్మయం దధికారి

శాంకరభాష్యమ్:—

(౭) సన్న్యాస స్తు పారమార్థికో దుఃఖ మాప్తుం ప్రాప్తు మయోగతో యోగేన వినా। యోగయుక్తో వైదికేన కర్మయోగేనేశ్వరసమర్పితరూపేణ, ఫలనిరపేక్షేణ యుక్తో ముని ర్మననా దీశ్వరస్వరూపస్య ముని ర్బ్రహ్మ పరమాత్మజ్ఞానలక్షణత్వా త్ప్రకృత స్సంన్యాసో బ్రహ్మ

శాంకరభాష్యతత్త్వబోధిని. —

బడెను. జ్ఞానసహితసంన్యాసమే సాంఖ్యమని నాయభిప్రాయము. అట్టి జ్ఞానసహితసంన్యాసమే పరమార్థయోగము. వైదికమగు కర్మయోగమే పరమార్థసంన్యాసయోగము నిమిత్తమగుటవలన సంన్యాసమనియు యోగమనియు నుపచరించబడును. జీవజ్ఞాపకకర్మసంన్యాసశబ్దముచే చెప్పబడని కర్మయోగమును బోధించుటకు సంన్యాసశబ్దము నుపయోగించుటే యౌపచారికప్రయోగమనబడును. కర్మయోగము పరమార్థసంన్యాసయోగనిమిత్త మెట్లగుననెదవా ?

(౭) కర్మానుష్ఠానము లేనిచో నంతఃకరణము శుద్ధము కానేరదు. అంతఃకరణపరిశుద్ధి లేనిచో సమ్యగ్జ్ఞానరూపమగు సంన్యాసమును పొందుట శక్యము కాదని 'సంన్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తు మయోగతః' అనుపూర్వార్ధముచే వ్యతిరేకము నుపన్యసించి 'యోగయుక్తః' అనుయుత్తరార్ధముచే అన్వయము నుపన్యసించుచుండెను. ఫలనిరపేక్షముగ నీశ్వరసమర్పితమగు వైదికకర్మయోగముతో గూడునట్టియు, ఈశ్వరస్వరూపముయొక్క మననమువలన ముని యనబడువాడు — పరమాత్మజ్ఞానరూపమగుటవలన ప్రకృతసంన్యాసము 'బ్రహ్మ' అని యనబడును. మరియు 'న్యాస ఇతి బ్రహ్మ బ్రహ్మ హి పరః' అను శ్రుతివలనగూడ పరమార్థ సంన్యాసము బ్రహ్మమనబడును. అట్టి పరమాత్మజ్ఞాననిష్ఠారూపమగు సంన్యాసమును శీఘ్రముగనే పొందుచున్నాడు. కాన నాచే "కర్మయోగో విశిష్యతే' కేవల కర్మసంన్యాసముకంటె కర్మయోగమే యుత్కృష్టమని చెప్పబడెను. ఇచట తత్త్వమిది. సంన్యాసము విద్వత్సంన్యాసమనియు, వివిదిషాసంన్యాసమనియు రెండువిధములు. అందు విద్వత్సంన్యాసము జ్ఞానికి సంభవించు పరమాత్మజ్ఞానరూపసంన్యాసము. కనుకనే 'జ్ఞానం సంన్యాసలక్షణం' అని చెప్పబడెను. జ్ఞానికి కర్మయోగము మంచిదా ? లేక కర్మసంన్యాసము మంచిదా ? యనిన కర్మయోగము

కానందునను, కర్మబ్రహ్మోభయభ్రష్టుడగుటచె పరమసంకటమునే పొందునని యాశయము. కర్మయోగముతో గూడినవాడు పరిశుద్ధాంతఃకరణము కలవాడగుటవలన మననశీలు డగు సంన్యాసియై ప్రతిబంధకము లేమిఁజేసి శీఘ్రముగనే సత్యజ్ఞానాదిలక్షణ మగు యాత్మను సాక్షాత్కరింపఁజేసికొనును. ఈవిషయమే "న కర్మణా మనారంభా న్నైష్కర్మ్యం పురుషోశ్నుతే, న చ సంన్యసనా దేవ సిద్ధిం సమధిగచ్ఛతి" అను గీతావాక్యమునం దింతకు పూర్వమునందే చెప్పబడెను. కానసాంఖ్యయోగములు (సంన్యాసకర్మయోగములు) రెండునుయేకఫలముకలవైనను కర్మసంన్యాసముకంటె కర్మయోగమేయుత్కృష్టమని పూర్వమునందు చెప్పబడినవిషయము సమంజసము. ॥౬॥

శంకరానందీయము :— సంన్యాసకర్మయోగములు రెండును పూర్వోక్తన్యాయముచే మోక్షఫలకములుకాన నపక్వమగు నంతఃకరణముకల మోక్షార్థి కర్మనే యాచరించవలయును. సంన్యాసము స్వీకరింపవలదు అట్టివానికి సంన్యాసము దుర్ఘటమని యుపదేశించుచు కర్మలచే పక్వమగు నంతఃకరణకలవాడు సంన్యాసమును స్వీకరించవలయునని "సంన్యాసస్తు" అను శ్లోకముచే నుపదేశించుచుండెను.

శాంకరభాష్యమ్:—

చ్యతే' 'న్యాస ఇతి బ్రహ్మా బ్రహ్మా హి పరః' ఇతి శ్రుతేః । బ్రహ్మ పరమార్థసంన్యాస రూపం పరమాత్మజ్ఞాననిష్ఠాలక్షణం న చిరేణ క్షిప్రమేవాధిగచ్ఛతి ప్రాప్నోత్యతో మయోక్తం కర్మయోగో విశిష్యత ఇతి ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

వలన ప్రాప్తించెడి చిత్తశుద్ధిని పొందియే జ్ఞాని యగుటవలన నట్టివిద్వాంసునకు కర్మయోగము వలన సాధింపదగినదేదియు లేనందున కర్మయోగమవసరములేదు. మరియుఁకర్తృత్వాభిమానము కలవాడే కర్మలయందు ప్రవృత్తుఁడగుటఁబట్టి విద్వాంసులకు కర్తృత్వాభిమానాదులు నష్టము లగుటచే కర్మమునందు ప్రవృత్తియే సంభవింపదు. ప్రారబ్ధకర్మశేషముచే బాధితమగు నవిద్యానువృత్తిచే కర్మముల నాచరించినను నవి - అహంకారాభిసంధ్యాదులు లేమిం జేసి కర్మాభాసములే యగును. అనగా జ్ఞానికృతమగు కర్మము కర్మమే కాదు, కర్మాభాసమే యగును. కాన నట్టికర్మ మజ్ఞానికి మోక్షము ప్రాప్తించుటయందు జ్ఞానమునకు సహకారి కానందున కర్మసహకృతజ్ఞానమే మోక్షమునకు కారణ మనెడి సముచ్చయవాది యగు తిలకమహాశయుని మతము నిరస్తము.

ఈయధ్యాయమునందు వివిదిషాసంన్యాసికే కర్మసంన్యాసము శ్రేష్ఠమా ? లేక కర్మయోగము శ్రేష్ఠమా ? యని వివిదిషాసంన్యాసివిషయముననే యర్జునునిచే ప్రశ్నింపఁబడెను. వివిదిషాసంన్యాసికి రాగాదులు సంపూర్ణముగ తొలగనందున నతడు కర్మసంన్యాసి యగుటకంటె కర్మయోగి యగుటయే శ్రేష్ఠమని శ్రీకృష్ణపరమాత్మ బోధించెను. ఎలయన ? వివిదిషాసంన్యాసి కర్మములనువదలినచో నతనికి విషయములందభిరుచి యవిద్యాసంబంధమువలన తప్పక కలుగును. అంతఃకరణము విషయాభిముఖమగుచో సంసారకూపపతనము తప్పదు. ఆశ్రమభ్రష్టమగుట తప్పక సంభవించునని యతనికి కర్మసంన్యాసముకంటె కర్మయోగము శ్రేష్ఠమని బోధించెనని గ్రహింపనగును. ఈవిషయమే ముందుశ్లోకములయందు స్పష్టమగును. ॥౬॥

"అయోగతః" కర్మయోగానుష్ఠానజన్యచిత్తశుద్ధి లేనిచో జ్ఞాననిష్ఠారూపమగు సంన్యాసము బొందుట దుర్లభము. ఎందువలననిన ? జ్ఞాననిష్ఠారూపమగు సంన్యాసము కేవలచిత్తశుద్ధిసాధ్యము కాన కారణము లేనిచో కార్యము సంభవింప దను న్యాయమున కర్మసంభావిత మగు చిత్తశుద్ధి లేనిచో కార్యమగు జ్ఞాననిష్ఠారూపమైన సంన్యాసము సంభవింపదు. ఇట్లు సంన్యాసము కర్మయోగానుష్ఠానమువలన ప్రాప్తించిన యొక చిత్తప్రసాదమువలననే లభ్యమని నిశ్చయించి కర్మయోగముచే పక్వమైన నంతఃకరణము కలముముక్షువు సంన్యాసమును స్వీకరింపవలయునని యాశయముచే 'యోగయుక్తః' అనిచెప్ప మొదలిడెను.

ఈశ్లోకముయొక్క యుత్తరార్థముచే వివిదిషాసంన్యాసము చెప్పబడెను కర్మయోగానుష్ఠానమువలన కలిగిన చిత్తప్రసాదముతోగూడిన ముని (గృహస్థుడు) "న్యాస ఇతి బ్రహ్మా బ్రహ్మా హి పరః" అనుశ్రుతి ననుసరించి యిచట బ్రహ్మశబ్దము సంన్యాసవాచకము. అనగా బ్రహ్మస్వరూపముగ నవస్థానరూపమగు ప్రధానసంన్యాసమును పరిపక్వాంతఃకరణముకలవాడె యగుటవలన ముముక్షువువై యధికారియై శీఘ్రముగనే పొందుచున్నాడు.

లేక "యోగయుక్తః" కర్మయోగసంభావితచిత్తశుద్ధియుక్తుడై స్వయముగ ముముక్షువై నిరుక్తలక్షణసంన్యాసియై తన్నిష్ఠచేతనే శీఘ్రముగ "బ్రహ్మైవాహం" నేను బ్రహ్మస్వరూపమేయనెడి యప్రతిబద్ధ

శ్లో॥ యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః।
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే॥

పదవిభాగము:- యోగయుక్తః-విశుద్ధాత్మా-విజితాత్మా-జితేన్ద్రియః- సర్వభూతాత్మభూతాత్మా-కుర్వన్-అపి-న లిప్యతే॥ ౭॥

ప్రతిపదార్థము:— యోగయుక్తః = కర్మయోగముతో గూడినట్టియు; విశుద్ధాత్మా=పరిశుద్ధాంతఃకరణము కలిగినట్టియు; విజితాత్మా = జయించబడిన శరీరముకలిగినట్టియు; జితేన్ద్రియః = జయించబడిన యింద్రియములు కలిగినట్టియు; సర్వభూతాత్మభూతాత్మా=సర్వభూత = బ్రహ్మాదిస్తంబపర్యంత భూతములకు; ఆత్మభూత = ఆత్మస్వరూపమగు; ఆత్మా = ప్రత్యగాత్మ కలవాడు; (సమ్యగ్జ్ఞానము కలవాడు) కర్మ-(ఈపదమధ్యాహార్యము) కర్మమును; కుర్వన్నపి = చేయువాడైనను; నలిప్యతే = కర్మలచేబంధింపబడడు ॥౭॥

వృత్తిచే తనను బ్రహ్మస్వరూపముగ దెలిసికొనును. ఈచెప్పుటవలన దేలిన యాశయమేమి? అపక్వాంతఃకరణము కలవాడు కర్మసంన్యాసమును స్వీకరించినను, ముఖ్యసంన్యాసము సిద్ధించదు. పరిపక్వాంతఃకరణము కలవానికి బాహ్యసంన్యాసము, అంతరసంన్యాసముకూడ సిద్ధించుటయేకాక తత్ఫలమగు సర్వాత్మత్వప్రతిపత్తికూడ సిద్ధించునని యీశ్లోకముచే సూచింపబడెను. ॥౬॥

శ్రీధరీయము:—కర్మయోగము లేనిదే సంన్యాసము స్వీకరించుట దుఃఖహేతువు. అనగా చిత్తశుద్ధి లేనందున జ్ఞాననిష్ఠ లేమిఁజేసియు దుఃఖహేతువు. అనగా నశక్యమని యర్థము కర్మయోగయుక్తుఁడన్నవో శుద్ధమైన చిత్తముకలవాడగుట సంన్యాసియై శీఘ్రముగ నపరోక్షరూపమగు బ్రహ్మమును దెలిసికొనుచున్నాడు. అందువలన చిత్తశుద్ధిలేనివానికి ప్రథమమున సంన్యాసముకంటె కర్మయోగమే యుత్కృష్ట మని "తయోస్తుకర్మ సంన్యాసా త్కర్మయోగో విశిష్యతే" అని శ్రీకృష్ణపరమాత్మ చెప్పినవిషయమే యిచటను సిద్ధము. ఈవిషయమునే "ప్రమాదినో బహిశ్చిత్తాః పిశునాః కలహోత్సుకాః। సంన్యాసినోఽపి దృశ్యన్తే దైవసందూషితాశయాః॥" కొందరు సన్యాసులు ప్రమాదముకలవారై అనగా భాష్యప్రవచనము మాయాధీనమే యని యహంకృతిచే భాష్యకారులగూడ లెక్కింపక అనుశయశబ్దాముల నన్యథా వ్యాఖ్యానించుచు నెవరైన భాష్యకారుల యాశయ మదియేనా యని శంకించినవారిని దూషించుటయే కాక భాష్యకారులెంత? నీగురువెంత? యని కోపావిష్టులై ప్రమాదమును బొందుచుందురు. మరియు నిషిద్ధమగు పాదరక్షలను యుద్ధభటులవలె స్వీకరించుచు కంచుకతాంబూలచర్వణాదులయందు చిత్తముకలవారై పరునియందు లేనిదోషములను సూచించుచు దైవసంపద్విశిష్టబ్రాహ్మణులయందు మఠాధీశ్వరులయందాంజాపత్రికాప్రేషణద్వారమున తనఖలరూపమును ప్రకటించుచు దైవదూషితాశయములు కలవారగు కొందరు సంన్యాసులు గలరని వార్తికకారు లీయనధికారిసంన్యాసులనే స్పష్టపరచిరి.

— ౫ వ అధ్యాయము — ౭ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు —

మధుసూదనసరస్వతీయము:— కర్మలు బంధహేతువులుకదా! అట్టి కర్మయోగముకలవా డచిరకాలముననే మోక్షము బొందునని చెప్పుట యెట్లు పొసగునను శంకను "యోగయుక్తః అను శ్లోకముచే తొలిగించుచుండెను.

భగవదర్పణము, ఫలాభిసంధిరాహిత్యము మొదలగు గుణములతోగూడిన శాస్త్రీయకర్మమే యోగమనుపించుకొనును. అట్టికర్మయోగముతో గూడినపురుషుడు ప్రథమమున "విశుద్ధాత్మా" రజస్తమనస్సులచే నకలుషితమైన యంతఃకరణ కలవాడై, యనంతరమున "విజితాత్మా "స్వాధీనమొనరించుకొనిన దేహము కలవాడై. "జితేంద్రియః" స్వాధీనమొనరించుకొనిన సర్వబాహ్యేంద్రియములుకలవాడై "వాగ్దండోథమనోదండః కాయదండ స్తథైవ చ। యస్యైతే నియతా దండాస్సత్రిదండీతి కథ్యతే" అని మనువుచెప్పిన రీతిని

శాంకరభాష్యమ్:—

యదా పున రయం సమ్యగ్దర్శనప్రాప్త్యుపాయత్వేన యోగేన యుక్తో యోగయుక్తో విశుద్ధాత్మా విశుద్ధసత్త్వో విజితాత్మా విజితదేహో జితేంద్రియశ్చ సర్వభూతాత్మభూతాత్మా సర్వేషాం బ్రహ్మాదీనాం స్తంబపర్యంతానాం భూతానా మాత్మభూత ఆత్మా ప్రత్యక్చేతనో యస్య స సర్వభూతాత్మభూతాత్మా సమ్యగ్దర్శీత్యర్థః। స తత్రైవం వర్తమానో లోకసంగ్రహాయ కర్మ కుర్వన్నపి న లిప్యతే న కర్మభి ర్బధ్యత ఇత్యర్థః। ॥౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సంన్యాసమును గ్రహించి శ్రవణమననిదిధ్యాసనరూపాదిసాధనముల ననేకసారు లనుష్ఠించి సమ్యగ్దర్శనమును పొందినవాడుగూడ పూర్వమునందువలె కర్మముల నాచరించుచునే యుండును. అట్టివాని కాకర్మములు బంధహేతువు లెందుకు కావు? అని శంకింపవలదు. ఎపుడు సమ్యగ్దర్శనప్రాప్త్యుపాయముగ నిత్యనైమిత్తికకర్మల నాచరించునో అట్టివాని యంతఃకరణము నిత్యకర్మముల నాచరించుటవలన రజస్తమస్సులచే కలుషితము కాదు. కనుక అట్టి పురుషుడు పరిశుద్ధమైన యంతఃకరణము కలవాడగును కనుకనే దేహమును జయించువాడగును. అనగా దేహాదులయందు మమత్వాద్యభిమానము లేనివాడగును. కనుకనే జితేంద్రియుడగును. కనుకనే బ్రహ్మాదిస్తంబపర్యంతమగు భూతముల కాత్మభూతుఁడగు పరమాత్మ కలవాడగును. అనగా సమ్యగ్దర్శియగు ననుట. అట్టి సమ్యగ్దర్శననిష్ఠుడగువాడు లోకసంగ్రహార్థము నిత్యనైమిత్తికకర్మముల నాచరించువాడైనను కర్మములచే వాడు బంధింపబడఁడని యర్థము. ॥౭॥

త్రిదండియై "సర్వభూతాత్మభూతాత్మా. సర్వభూత ఆత్మభూతశ్చ ఆత్మా స్వరూపం యస్యాసః" జడాజడాత్మకమగు నిఖిలమును ఆత్మమాత్రముగ చూచువాడై (ఇచట "సర్వేషాం భూతానామాత్మభూతః ఆత్మా" సర్వభూతముల కాత్మభూతమైన యాత్మకలవాడై యని కొందరు వ్యాఖ్యానించిరి. ఇట్టి వ్యాఖ్య నాదరించినచో "సర్వభూతాత్మా" అనునంతమాత్రముచేతనే పైయర్థము లభించుచుండ "ఆత్మభూత" అనుపద మధికము (వ్యర్థము) కావలసివచ్చును. సర్వపదము, ఆత్మపదము జడాజడపర మన్నచో సమంజసమగును) అనగా పరమార్థదర్శియై పరదృష్టిచే కర్మల నాచరించుచున్నను తనదృష్టిచే కర్మలు లేనందున వాకర్మలచే బంధింపబడడు. ॥౭॥

శంకరానందీయము:— సత్కార్మానుష్ఠానశుద్ధచిత్తుడు, సర్వాత్మభావాపన్నుడు నగు బ్రహ్మనిష్ఠ శారీరకమగు యత్కించిత్కర్మమును జేసినను లేపమును పొందనేరడని యీశ్లోకమున జెప్పుచున్నాడు— "యోగయుక్తః" చిరానుష్ఠితమగు కర్మయోగముకలవాడు లేక బ్రహ్మనిష్ఠారూపమగు సంన్యాసయోగముతో కూడినవాడు (అనగా చిరానుష్ఠితసమాధియోగుడని యర్థము.) కనుకనే "విశుద్ధాత్మా" రాగద్వేషాదిదోషములచే నిశ్శేషముగ వియుక్తమగు మనస్సుకలవాడు. కనుకనే "జితేంద్రియః" విషయగ్రహణమునందు విముఖములుగా జేయబడిన జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములుకలవాడు: ఇట్టి విశుద్ధాత్మత్వము, జితేంద్రియత్వము చిరకాలానుష్ఠితసమాధిలక్షణములు.) కనుకనే "విజితాత్మా" నిర్జితమైన బాహ్యవాసనారూపమగు స్వభావముకలవాడు; (సమాధిచే నిర్మూలితమగు అనాత్మవాసన కలవాడని యర్థము.) కనుకనే "సర్వభూతాత్మభూతాత్మా" బ్రహ్మాది స్తంబపర్యంతమగు సర్వభూతములకు స్వరూపభూతమగు ప్రత్యగ్రూప బ్రహ్మము స్వాత్మగ కలవాడు "ప్రాణోహ్యేష సర్వభూతైర్విభాతి" "అహమేవేదం సర్వం" ఇత్యాదిశ్రుత్యర్థానుభవముచేతను, స్వానుభవముచేతను సర్వాత్మత్వమును పొందినట్టియు పూర్వోక్తవిశేషణములతో గూడినవాడునగు బ్రహ్మవేత్త — "కుర్వన్నపి న లిప్యతే" విధివిహి

గీ॥ నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్॥ ॥౮॥
ప్రలపన్విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి ।
ఇన్ద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్ ॥ ॥౯॥

పదవిభాగము:— న- ఏవ- కిం- చిత్- కరోమి- ఇతి- యుక్తః- మన్యేత- తత్త్వవిత్- పశ్యన్- శృణ్వన్- స్పృశన్- జిఘ్రన్- అశ్నన్- గచ్ఛన్- స్వపన్- శ్వసన్ । ప్రలపన్- విసృజన్- గృహ్ణన్- ఉన్మిషన్- నిమిషన్- అపి- ఇన్ద్రియాణి-ఇన్ద్రియార్థేషు- వర్తన్తే-ఇతి- ధారయన్ । ॥౮।౯॥

ప్రతిపదార్థము:— యుక్తః = సమాహితాంతఃకరణముకల; తత్త్వవిత్ = ఆత్మయాథాత్మ్యము తెలిసికొనినవాడు; పశ్యన్ =చూచువాడైనను; శృణ్వన్ =వినుచుండినవాడైనను; స్పృశన్ =స్పృశించువాడైనను; జిఘ్రన్ = ఆఘ్రాణించువాడైనను; అశ్నన్ = భక్షించువాడైనను; గచ్ఛన్ = నడచువాడైనను; స్వపన్ = నిద్రించువాడైనను; శ్వసన్ =నిట్టూర్పువిడుచువాడైనను; ప్రలపన్ = మాట్లాడువాడైనను; విసృజన్ = విసర్జనచేయువాడైనను; గృహ్ణన్ = గ్రహించువాడైనను; ఉన్మిషన్ = కనురెప్పలను తెరచువాడైనను; నిమిషన్నపి = కనురెప్పలను మూయువాడైనను; ఇన్ద్రియాణి = ఇన్ద్రియములు; ఇన్ద్రియార్థేషు = విషయములయందు; వర్తన్తే = ప్రవర్తించుచున్నవి; ఇతి = ఈవిధమున; ధారయన్ = నిశ్చయము కలవాడై; కించిత్ =కొంచమైన; నైవకరోమీతి = చేయువాడనుకానని; మన్యేత = తలచును.

తమైనట్టిదికాని. విధివిహితముకానట్టిది కాని, యెట్టి కర్మను జేసినను కర్మమునందకర్మత్వజ్ఞానము కలవాడగుటచే బుణ్యకర్మచేగాని,పాపకర్మచేగాని లేపమును బొందడు.

"లోకసంగ్రహమేవాపి" అనువాక్యముచే కర్తవ్యములుగ బ్రాప్తములగు శాస్త్రీయకర్మములనే బ్రహ్మవేత్త చేయదగియుండ శరీర యాత్రార్థమగు కర్మనుజేసినను బ్రహ్మవేత్త లేపమును బొందనేరడని చెప్పుటశాస్త్రవిరుద్ధముకాదా' యని శంకింపవలదు. బ్రహ్మవేత్త— స్వీయమగు అవిక్రియబ్రహ్మాత్మజ్ఞానముచే నిశ్శేషవినష్టమిథ్యాజ్ఞానము కలవాడుకాన బ్రహ్మాత్మవిజ్ఞానమునకు విపరీతమగుయజ్ఞానమే కారణముగా కల కర్మయోగము బ్రహ్మవేత్తకు సంభవింపనేరదు. అధిష్ఠానమగు కూటస్థాసంగచిద్రూపమునే యాత్మనుగ తెలుసుకొనిన విద్వాంసునకు తద్విపరీతమగు అనాత్మతాదాత్మ్యము సంభవింపదు కాన యనాత్మతాదాత్మ్యాభినివేశనిష్పాద్యమగు కర్మయోగము స్వప్నమందునను సంభవింపనేరదు. మఱియు విధివాక్యము విధానము మొదలగు నన్నిటిని మిథ్యగా దెలిసికొనిన బ్రహ్మవేత్తకు విధేయమగు కర్మయోగము సంభవింపనేరదు; మరియు "యోగయుక్తో మునిర్బ్రహ్మాధిగచ్ఛతి" అను వాక్యముచే సర్వకర్మసంన్యాసమే యవగతమగుటచేగూడ కర్మయోగము బ్రహ్మవేత్తకు సంభవింపనేరదు. "పశ్యన్ శృణ్వన్" అనుస్థలమున కర్మక్రియ పదమూడు విధములుగ శ్రూయమాణమగుచున్నను దీనిని వైదికమనుటకు వీలులేదు. ఏలన వైదికకర్మ పదమూడువిధములుగ జేయుటకు సంభవింపదు. కాన "పశ్యన్ శృణ్వన్" అనుస్థలమున చెప్పబడినది వైదికము కానేరదు. ఇక బ్రహ్మవేత్తకు అహోరాదికమునందు అట్టి పదమూడువిధములైన కర్మ సంభవించునుగాని విధివిహితకర్మలేశముచే లేపము కల్గునని యూహించుటకు వీలులేదు. కనుకనే "తస్యకార్యం న విద్యతే" అని చెప్పబడెను. గాన నిట శాస్త్రవిరోధ మేమియు లేదు.

—♦ ౫ వ అధ్యాయము — ౮-౯ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:—

బ్రహ్మవేత్తకర్మలచే లేపమును బొందడనువిషయమునే రెండుశ్లోకములచే వివరించుచున్నాడు.—చక్షురాదిజ్ఞానేంద్రియములు, వాగాదికర్మేంద్రియములు, ప్రాణాదివాయువులు, అంతఃకరణచతుష్టయము వీటిచే నాయాచేష్టలు చేయబడుచుండగ "ఇంద్రియాణీంద్రియార్థేషు ఇంద్రియములు మొదలగునవన్నియు వాటివాటి విషయములయందు ప్రవర్తించుచున్నవి. గాని నేనుప్రవర్తించుట లేదని నిశ్చయించి

శాంకర భాష్యమ్:—

నచాసౌ పరమార్థతః కరో త్యతః — నైవ కించిత్కరోమీతి యుక్తః సమాహితస్సన్మన్యేత చింతయేత్ తత్త్వవిదాత్మనో యాథాత్మ్యం తత్త్వం వేత్తీతి తత్త్వవిత్పరమార్థదర్శీత్యర్థః। కదా కథం వా తత్త్వ మవధారయన్మన్యేతేత్యుచ్యతే — మన్యేతేతి పూర్వేణ సంబంధః। యస్యైవంతత్త్వవిదః సర్వకార్యకరణచేష్టాసు కర్మ స్వకర్మైవ పశ్యతః సమ్యగ్దర్శినస్తస్య సర్వకర్మసంన్యాస ఏవాధికారః కర్మణోఽభావదర్శనాత్ । నహి మృగతృష్ణికాయా ముదకబుద్ధ్యా పానాయ ప్రవృత్త ఉదకాభావజ్ఞానేపి తత్రైవ పానప్రయోజనాయ ప్రవర్తతే । ॥౮-౯॥

శాంకర భాష్యతత్త్వబోధిని.—

ఇంతకు పూర్వమునందు విద్వాంసునకు కర్మల నంగీకరించి యట్టికర్మములు విద్వాంసునకు బంధకములు కావని చెప్పబడెను. ఈశ్లోకమునందు వస్తుతః విద్వాంసునకు కర్మములే లేవని చెప్పబడుచుండెను.

సమాహితచిత్తముకల విద్వాంసుడుఆత్మయాథార్థ్యము తెలిసినవాడు. అనగా పరమార్థదర్శి. రూపమును చూచుచున్నను, శబ్దమును వినుచున్నను, వస్తువులను స్పృశించుచున్నను, గంధము నాఘ్రాణించుచున్నను, ఫలాదులనుభక్షించుచున్నను, నడచుచున్నను, నిద్రించుచున్నను, నిట్టూర్పువిడుచుచున్నను, మాటలాడుచున్నను, పాయ్వింద్రియాదులచే విసర్జనము చేయుచున్నను, హస్తములచే గ్రహించుచున్నను, ఉన్మేషనిమేషములను చేయుచున్నను, అనగా త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణరూప జ్ఞానేంద్రియపంచకము చేతను, వాక్పాదపాణిపాయూపస్థరూపమగు కర్మేంద్రియపంచకముచేతను, ప్రాణాపాన వ్యానోదానసమానములచేతను, తత్తచ్చేష్టలను చేయుకాలమందుకూడ నాయావిషయములయం దింద్రియాదులే ప్రవర్తించుచున్నవి అను నిశ్చయము కలవాడై నేనేమియు చేయుటలేదని తలచును. సర్వకార్యకరణచేష్టారూపమగు కర్మములయం దకర్మమును చూచునట్టి సమ్యగ్దర్శి యగు నట్టివానికి కర్మలయభావదర్శనమువలన సర్వకర్మసంన్యాసమునందే యధికారము. మృగతృష్ణికయందుదకబుద్ధిచే పానముకొఱకు ప్రవృత్తుడైనవా డుదకాభావజ్ఞానము కలిగినపిమ్మట నామృగతృష్ణికయందు పానప్రయోజనమునకు ప్రవర్తించడు. (సర్వజగము మిథ్యాభూతమను జ్ఞానము కలవానికి కర్మమునందు ప్రవృత్తిసంభవింపనందున సంన్యాసమునందే యధికారము నిశ్చితము. ॥౮-౯॥

"నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్" పరమార్థదర్శియగు సమాహితచిత్తుడు నేనేమియు చేయుట లేదని తలచును. లేక "యుక్తః" కర్మయోగయుక్తుడై యనంతర మంతఃకరణశుద్ధిద్వారమున తత్త్వవేత్తయై నేనేమియు చేయుటలేదని తలంచునని సంబంధము. ఇట దర్శనశ్రవణస్పర్శనాఘ్రాణాశనములు క్రమముగా చక్షుశ్శ్రోత్రత్వగ్ఘ్రాణరసరూపములగు పంచజ్ఞానేంద్రియముల యొక్క వ్యాపారములు. ఇట్టివ్యాపారములు "పశ్యన్ స్పృశన్ శృణ్వన్ జిఘ్రన్నశ్నన్" అనుపదములచే చెప్పబడెను. గమనము పాదముల యొక్కయు, ప్రలాపము వాగింద్రియము యొక్కయు, విసర్గము పాయూపస్థల యొక్కయు, గ్రహణము హస్తముల యొక్కయు వ్యాపారములు. వీటిని 'గచ్ఛన్ ప్రలప న్విసృజ న్గృహ్ణన్' అనుపదములచే చెప్పెను. "శ్వసన్" అనుపదముచే ప్రాణాదిపంచకవ్యాపారము ఉపలక్షణవిధముగ గ్రహింపవలెను.

గీ॥ బ్రహ్మ ణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః ।
లిప్యతే న స పాపేన పద్మపత్ర మివామ్భసా ॥ ॥౧౦॥

పదవిభాగము:— బ్రహ్మణి- ఆధాయ- కర్మాణి- సంగం- త్యక్త్వా- కరోతి- యః- లిప్యతే- న- సః- పాపేన- పద్మపత్రం- ఇవ- అమ్భసా । ॥౧౦॥

ప్రతిపదార్థము:— యః = ఏయజ్ఞాని; సంగం = ఫలమును; త్యక్త్వా = విడచి; కర్మాణి = సర్వ కర్మములను; బ్రహ్మణి = బ్రహ్మమునందు; ఆధాయ = ఉంచి; కర్మాణి = (ఈపదమావృత్తము) సర్వ కర్మములను; కరోతి = చేయునో; సః = అట్టివాడు; అమ్భసా = ఉదకముచే; పద్మపత్రమివ = తామరాకు వలె; పాపేన = ధర్మాధర్మరూపమగు పాపముచే; నలిప్యతే = బంధించబడఁడు. ॥౧౦॥

"ఉన్మిషన్నిమిషన్" అనుపదముచే నాగకూర్మాదిపంచవాయువుల యొక్కయు, "స్వపన్" అనుపదముచే అంతఃకరణచతుష్టయము యొక్కయు వ్యాపారము గ్రహింపనగును. ఈశ్లోకము అర్థక్రమమును బట్టి పాఠక్రమమును విడదీసి వ్యాఖ్యానింపబడెను. బ్రహ్మవేత్త సర్వవ్యాపారములయందును తన నకర్తనుగా తెలిసికొనును గాన శరీరనిర్వర్త్య కర్మను జేసినను నాకర్మచే లేపమును బొందడని భావము.

శంకరానందీయము:— యోగయుక్తత్వము మొదలగు నైదు విద్వల్లక్షణములతో గూడిన బ్రహ్మవేత్త యాహారాదికమునందు ప్రవృత్తుడైనను దర్శనాదీంద్రియవ్యాపారములయందు "నేను కర్తను గాను" అను బుద్ధితో నుండదగునని రెండుశ్లోకములచే చెప్పుచున్నాఁడు. "తత్త్వవిత్" ఆత్మయాథాత్మ్యజ్ఞుడగు బ్రహ్మవేత్త; "యుక్తః" తాను కూటస్థత్వాసంగత్వాంతర్బహిఃపూర్ణత్వజ్ఞానరూపమగు ప్రజ్ఞతో కూడినవాడై, స్వయముగ వ్యావహారికదృష్ట్యా "పశ్యన్— నిమిషన్నపి" చూచుచున్నను, భక్షించుచున్నను, నిద్రించుచున్నను, శ్వసించుచున్నను ఉన్మేషనిమేషముల జేయుచున్నను, "ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్" చక్షురాదీంద్రియములు తత్తద్విషయములయందు ప్రవర్తించు చున్నవిగాని 'నేనుద్రష్టను శ్రోతను, స్ప్రష్టను, ఘ్రాతను, కర్తను గా' నను యంతఃకరణవృత్తిని సర్వథా ధరించుచు "నైవ కించిత్కరోమీతి— మన్యేత" ఆయాకర్మల నాయా యింద్రియములే చేయు చున్నవిగాన నేను నిష్క్రియుడ నగుట నేమియు చేయుటలేదు ఇక నేమన— నాయాక్రియలకు సాక్షిమాత్రుడనై నిష్క్రియాత్మస్వరూపముగ నూరక యుందు నని తలచును. తనను ఆయాకర్మలయందు నిష్క్రియునిగనే జూచును. దేహేంద్రియవ్యాపారములయందు "నేను, నాది" యను భావనను విడచి బ్రహ్మవేత్త యుదాసీనుడుగ నుండవలయును. ఈవిధముగ తననుగూడ బ్రహ్మనుగ దెలిసికొనిన బ్రహ్మవేత్తకు దుష్టాదుష్టాన్నస్వీకారమువలన ప్రాప్తించెడు పాపపుణ్యలేపముండ దని భావము. ॥౯॥

—: ౫వ అధ్యాయము — ౧౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— నిరుక్తవిధమున బ్రహ్మవేత్త "కర్తృత్వాభిమానశూన్యుడగుటచే గర్మలేపమును బొందకుండునుగాని యవిద్వాంసుడు కర్తృత్వాభిమానము కలవాడగుటవలన కర్మలేపమును బొందునుకదా! అట్టివానికి సంన్యాసపూర్వకమగు జ్ఞాననిష్ఠ యెట్లు పొసగును?" అను నాశంకమీద చెప్పుచున్నాడు— భృత్యుడు ప్రభువునిమిత్త మాచరించినట్లు ఫలమునందుకోరికను వీడి పరమేశ్వరార్థ మెవడు లౌకికవైదికకర్మల నాచరించునో పద్మపత్రముయొక్క పైభాగమున కెంతమాత్ర ముదకమంటనట్లు యట్టివానిని యాపుణ్యపాపకర్మలు బంధించనేరవు. ఫలము నపేక్షించక ఈశ్వరార్పణబుద్ధిచే ననుష్ఠించిన కర్మలు బుద్ధిశుద్ధిని కలుగజేయును. ॥౧౦॥

శంకరానందీయము:— అవిక్రియమగు పరబ్రహ్మమును దెలిసికొనిన బ్రహ్మవేత్తకు కర్మసంబంధము లేకపోవుగాక, కర్మలయందు ప్రవృత్తుడు, ముముక్షువునగు యవిద్వాంసునకు కర్మబంధము సంభవించును. అట్టి వాని గతి యేమి? అను శంకను 'బ్రహ్మణ్యాధాయ' అను శ్లోకముచే దొలగించుచుండెను. ఆత్మజ్ఞాన శూన్యుడగు ముముక్షువు కర్మఫలమునందు దుఃఖము ప్రాప్తించినను దాని నివృత్తియందుకూడ కోరికను

శాంకరభాష్యమ్.—

యస్తు పున రతత్త్వవిత్ ప్రవృత్తశ్చ కర్మయోగే— బ్రహ్మణీశ్వర ఆధాయ నిక్షిప్య తదర్థం కరోమీతి భృత్య ఇవ స్వామ్యర్థం సర్వాణికర్మాణి మోక్షేపి ఫలే సంగం త్యక్త్వా కరోతి య స్సర్వకర్మాణి, లిప్యతే న స పాపేన న సంబధ్యతే పద్మపత్ర మివాంభసోదకేన । ॥౧౦॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అట్లగుచో 'విద్వాంసుడువలె నవిద్వాంసుడుకూడ పాపము సంభవించునని కర్మల యందు ప్రవర్తించకుండెడిని' అని శంకింపవలదు. ఎవడు కర్మల నీశ్వరునియందుంచి అనగా భృత్యుడెట్లు తనప్రభువునిమిత్తము కర్మలనాచరించుచు తత్ఫలమునుకోరడో అట్లే యేయజ్ఞాని మోక్షఫలమునందుకూడ సక్తినివదలి భగవదర్థమై సర్వకర్మముల నాచరించునో, అట్టివాడు పద్మపత్రముదకము చేతవలె ధర్మాధర్మాత్మకమగు పాపముచే లేపమునుపొందడు. అనగాధర్మాధర్మసంబంధ మట్టి వానికి సంభవింపదు. ॥౧౦॥

పరమేశ్వరుడను నగు నాయందు సర్వకర్మలనుంచి, అనగా కర్తృత్వమును, కారయితృత్వమును, భోక్తృత్వమును, భోజయితృత్వమును నాయందే స్థాపనజేసి పరమేశ్వరార్పణబుద్ధిచేతను, శ్రద్ధచేతను, భక్తిచేతను నిత్యనైమిత్తిక కర్మల నెవడాచరించునో అట్టి సాధకుడు— (పాపమెట్లు జన్మాదికారణమగునో అట్లే పుణ్యముకూడ జన్మాదులకు కారణమగుటచే బంధకము కాన వైదికకర్మరూపమగు పుణ్యముకూడ పాపమే యగును.) ఆపుణ్యపాపరూపమగు కర్మలచే బంధింపబడడు. ॥౧౦॥

పరమార్థప్రభా:— ఎవడు కర్తృత్వాభిమానము విడిచి దర్శనశ్రవణస్పర్శనాదికర్మల నర్థప్రతీతిరూపమగు బ్రహ్మయం దారోపించి (అనగా యీదర్శన శ్రవణస్పర్శనాదికర్మల నన్నిటిని పరబ్రహ్మమే జేయువాడని నిశ్చయించి) చేయువాడో యట్టివాడు బంధహేతువగు పాపపుణ్యాత్మకమైన కర్మలచే బంధింపబడడు. "వదన్వాక్, పశ్యం శ్చక్షుః శృణ్వ న్ఛ్రోత్రం, మన్వానో మనః తాన్యస్యైతాని కర్మ నామాని" అను శతపథబ్రాహ్మణముకూడ వదన దర్శన శ్రవణ మననాదు లాత్మకర్మలని స్పష్టపరచెను. మఱియు ఋగారణ్యకమునందుగూడ "కో௨యమాత్మేతి వయ ముపాస్మహే కతర స్స ఆత్మా యేన వా పశ్యతి యేన వా శృణోతి, యేన వా గంధా నాజిఘ్రతి, యేన వాచం వ్యాకరోతి, యేన వా స్వాదు చాస్వాదు విజానాతి, యదేత ద్ధృదయం మనశ్చైత త్సంజ్ఞాన మాజ్ఞానం ప్రజ్ఞానం మేధా ధృతి ర్మనీషా జూతి స్స్మృతి స్సంకల్పః క్రతు రసుః కామో వశ ఇతి సర్వా ణ్యేతాని ప్రజ్ఞానస్య నామధేయాని భవన్తి" ఈయాత్మ యెట్టిదని మన ముపాసించవలెను? ఆయాత్మయెట్టివాడు? అని ప్రశ్నించి దేనిచే చూచుచుండెనో, దేనిచే వినుచుండెనో, దేనిచే గంధముల నాఘ్రాణించుచుండునో, దేనిచే వాక్కును పలుకుచుండెనో, దేనిచే రుచికలదానిని రుచిలేని దానిని తెలుసుకొనుచుండెనో. అట్టిప్రజ్ఞానమునకు హృదయమని, మనస్సని, సంజ్ఞానమని, అజ్ఞానమని విజ్ఞానమని, ప్రజ్ఞానమని, ధృతియని, మనీష యని, జూతిస్సని, స్మృతియని, సంకల్పమని, క్రతువని, అసువని, కామమని, వశమనియు నామధేయములు. "పశ్య న్ఛృణ్వన్" అనుస్థలమున స్వాపమనగ మనస్సున కింద్రియరహితప్రదేశమందు స్థితియే. అట్టి స్థితి అకస్మాత్తుగ సంకల్పరహితముగనే సంభవించును. అట్లే శ్వాసయు, ఉచ్ఛ్వాసయు, నిమేషము. (రెప్పపాటు) ఉన్మేషము (కనురెప్పలతెరచుట) సంకల్పరహితముగనే అకస్మాత్తుగ సంభవించును. అట్లే దర్శనస్పర్శనాదులుగూడ సంకల్పరహితముగ నకస్మాత్తు సంభవించు నని తత్త్వవేత్త నిశ్చయించుకొనును. బుద్ధిపూర్వకకర్మ లచట కర్తృత్వాభిమానశూన్యత్వమునందు దృష్టాంతముగ జెప్పబడెను. కనుకనే "తత్త్వవిత్" అని విశేషణ మీయబడెను. కాన దర్శన శ్రవణాదిలౌకికకర్మలన్నియు నాత్మవే యని నిశ్చయించువానికి పద్మపత్రమునం దుదకముంచినను యాయుదకసంబంధ మాపద్మపత్రమునకంటనటుల కర్మసంబంధముండదు. అనగా నట్టివానికికర్మ బంధకము కానేరదని యాశయము. ॥౧౦॥

గీ॥ కాయేన మనసా బుద్ధ్యా కేవలై రింద్రియై రపి ।
యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే ॥ ॥౧౧॥

పదవిభాగము:— కాయేన-మనసా-బుద్ధ్యా-కేవలైః-ఇన్ద్రియైః-అపి-యోగినః-కర్మ-కుర్వన్తి-సఙ్గం-త్యక్త్వా-ఆత్మశుద్ధయే ॥ ౧౧

ప్రతిపదార్థము:— యోగినః=కర్మానుష్ఠానపరులు; కేవలేన = మమతాజ్ఞానశూన్యమగు; కాయేన=శరీరముచేతను; కేవలేన = మమతాజ్ఞానశూన్యమగు; మనసా = మనస్సుచేతను; కేవలయా = మమతాజ్ఞానశూన్యమగు; బుద్ధ్యా = నిశ్చయాత్మకజ్ఞానముచేతను; కేవలైః=మమతాజ్ఞానశూన్యములగు; ఇన్ద్రియైరపి=ఇంద్రియములచేతను; ఆత్మశుద్ధయే=అంతఃకరణపరిశుద్ధికొరకు; సఙ్గం = ఫలవిషయిక వాంఛను; త్యక్త్వా = విడిచి; కర్మ=కర్మను; కుర్వన్తి = చేయుచున్నారు. ॥౧౧॥

శాంకరభాష్యమ్:—

కేవలం సత్త్వశుద్ధిమాత్రఫలమేవ తస్య కర్మణ స్స్యాత్, యస్మాత్ — కాయేన దేహేన మనసా బుద్ధ్యాచ కేవలై ర్మమత్వవర్జితై రీశ్వరాయైవ కర్మ కరోమి న మమ ఫలాయేతిమమత్వబుద్ధిశూన్యై రింద్రియై రపి । కేవలశబ్దః కాయాదిభి రపి ప్రత్యేకం సంబధ్యతే । సర్వవ్యాపారేషు మమతావర్జనాయ । యోగినః కర్మిణః కర్మకుర్వంతి సంగం త్యక్త్వా ఫలవిషయ మాత్మశుద్ధయే సత్త్వశుద్ధయ ఇత్యర్థః । తస్మాత్తత్రైవ తవాధికార ఇతి కురు కర్మైవ । ॥౧౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఏకారణమువలన-కర్మానుష్ఠానతత్పరులు-మమతాబుద్ధిశూన్యమగు దేహముచేతను,మమతాబుద్ధిరహితంబగు మనస్సుచేతను, మమతాబుద్ధివిహీనమగు బుద్ధిచేతను, మమతాబుద్ధిశూన్యములగు నింద్రియములచేతను, అని యీశ్లోకమునందు కల కేవలశబ్దము "కాయేన, మనసా, బుద్ధ్యాచ, ఇంద్రియైరపి" అనుశబ్దములతో ప్రత్యేకప్రత్యేక మన్వయింపనగును. అట్లన్వయించుటచే సర్వవ్యాపారములయందు మమత్వమువర్జితమని చెప్పినట్లగును. అట్టిదేహాదులచే నీశ్వరునికొఱకే కర్మనాచరించుచుంటిని. నాదుఫలముకొఱకుకాదని ఫలవిషయక కామనను విడిచి యంతఃకరణశుద్ధికొఱకే కర్మను చేయుచుండిరో, అందుచే నజ్ఞానిచే నాచరించఁబడిన కర్మము కేవలసత్త్వశుద్ధికొఱకే యగును. అందువలన నోఅర్జునా! నీకాకర్మయందే యధికారము కలదు. కాన నీవు కర్మమునే చేయుము. ॥౧౧॥

—♦ ౫వ అధ్యాయము — ౧౧ వ శ్లోక వ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము;— కనుకనే కర్మయోగులుచిత్తశుద్ధికొరకు కేవలశరీరముచేతను, కేవలమనస్సుచేతను, కేవలబుద్ధిచేతను, కేవలఇంద్రియములచేత, (అనగా మమతాశూన్యమైన శరీరాదులచేతను) ఈశ్వరునికొరకే నేనీకర్మల నాచరించుచుంటిని. నానిమిత్తము కాదు.అనికర్మలఫమునందు సంగమునువదలి కర్మలను జేయుచుండిరి. "కేవలైః" అనుపదము 'కాయేన, మనసా, బుద్ధ్యా, ఇంద్రియైః' అనుపదములకు విశేషణమగుటచే నిట్టియర్థము ప్రాప్తించుచున్నది. ॥౧౧॥

శంకరానందీయము:- కామనారహితముగా గర్మల నాచరించువారల కేమి ఫలము ప్రాప్తించుననుశంకవైయట్టి వారలకాత్యంతికసంసారవిధ్వంసక విజ్ఞానమును జనింపఁజేయు చిత్తశుద్ధియే ఫలముగ ప్రాప్తించు నని జ్ఞాపనార్థ మీశ్లోకముచే ముముక్షువు చిత్తశుద్ధికై కర్మల నాచరించెదరని చెప్పుచుం

గీ॥ యుక్తః కర్మఫలం త్యక్త్వా శాన్తి మాప్నోతి నైష్ఠికీం ।
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే ॥ ॥౧౨॥

పదవిభాగము;—యుక్తః-కర్మఫలం-త్యక్త్వా-శాన్తిం- ఆప్నోతి- నైష్ఠికీం-అయుక్తః-కామకారేణ-ఫలే-సక్తః- నిబధ్యతే ॥ ॥౧౨॥

ప్రతిపదార్థము;—యుక్తః= "ఈశ్వరునికొఱకు కర్మలనాచరించుచుంటిని, నాకుఫలముకొఱకు కాదు" అని సమాహితాంతఃకరణము కలవాడు; కర్మఫలం = కర్మఫలమును; త్యక్త్వా = విడిచి; నైష్ఠికీం= నిష్ఠయందగు; శాన్తిం = మోక్షమనెడిశాంతిని; ఆప్నోతి = పొందుచున్నాడు; అయుక్తః = చిత్తసమాధానములేనివాడు; కామకారేణ = కామప్రేరితుడగుటచే; ఫలే = కర్మఫలమునందు; సక్తః = ఆసక్తుడై (కోరికకలవాడై) నిబధ్యతే=బంధింపబడుచున్నాడు. ॥౧౨॥

శాంకరభాష్యమ్.—

యస్మాచ్చ-యుక్త ఈశ్వరాయ కర్మాణి న మమ ఫలాయేత్యేవం సమాహితస్సన్కర్మఫలం త్యక్త్వా పరిత్యజ్య శాన్తిం మోక్షాఖ్యా మాప్నోతి నైష్ఠికీం నిష్ఠాయాంభవాం సత్త్వశుద్ధిజ్ఞానప్రాప్తిసర్వకర్మసంన్యాసజ్ఞాననిష్ఠాక్రమేణేతి వాక్యశేషః । యస్తుపున రయుక్తోఽసమాహితః కామకారేణ కరణం కారః కామస్యకారః కామకారస్తేన కామకారేణ కామప్రేరితతయేత్యర్థః। మమ ఫలాయేదం కరోమి కర్మేత్యేవం ఫలే సక్తోనిబధ్యతేతస్త్వంయుక్తోభవేత్యర్థః॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఏకారణమువలన 'నీశ్వరునికొఱకు కర్మములు ఫలముకై కావు' అని సమాహితుఁడై కర్మఫలములు పరిత్యజించి కర్మల నాచరించునో అట్టివాడు కర్మయోగమువలన సత్త్వబుద్ధిని పొంది తద్ద్వారమున జ్ఞానమును పొంది యటుపిమ్మట సర్వకర్మలను పరిత్యజించి జ్ఞాననిష్ఠాక్రమముచే మోక్షమనెడి శాంతిని పొందుచున్నాడు. ఎవడసమాహితచిత్తుడై కనుకనే కామప్రేరితుఁడు. అట్టివాడగుటచే నాయొక్క ఫలముకొఱ కీకర్మము నాచరించుచుంటినని ఫలమువందాసక్తుడగునో అట్టివాడు కర్మలచే బంధింపబడుచుండును. అందువలన నోఅర్జునా! నీవు యుక్తుడవగు మనియర్థము (అనగా ఫలమును కోరక నీశ్వరార్థ మీకర్మల నాచరిచుచుంటినని, కర్మల నాచరించుము అని భావము.) ॥౧౨॥

డెను. దేనిచే పురుషుఁడు కర్మఫలములయందు కట్టబడునో యట్టికామమే సంగ..మని..కొనును.కర్మయోగులగు ముముక్షువులు ఫలవిషయక కామమునువిడిచి పరమేశ్వరప్రీతికొఱకు శరీర మన ఇంద్రియములచేతను ఆత్మశుద్ధికొఱకు (సత్త్వశోధనకొఱకే) నియమముగ వైదికకర్మల నాచరించుచుండిరి.

లేక:- చేయదగిన కర్మను మనస్సుచే సంకల్పించి, దానినే రాగద్వేషవివర్జితములైన యింద్రియముల చేతను, శరీరముచేతను చేయుచుండిరి.

లేక— బుద్ధిచే నిశ్చయించబడిన విష్ణ్వాది దేవతలను మనస్సుచే ధ్యానించుట కేవలశ్రోత్రేన్ద్రియముచే విష్ణ్వాదుల కథాశ్రవణము, కేవలచక్షుస్సుచే మహాత్ముల దర్శనము, కేవలవాక్కుచే వేదపఠనము, పాదములచే తీర్థాటనాదికము మొదలగు వైదికకర్మలను పరమేశ్వరప్రీతినిమిత్త మాచరించుచుండిరి. ॥౧౧॥

పరమార్థప్రప:—"బ్రహ్మ ణ్యాధాయ కర్మాణి" అను శ్లోకమునందు కర్మయోగమునకు బంధకత్వము లేదనిచెప్పి సదాచారముచే మోక్షహేతుత్వము నీశ్లోకమునందు జెప్పుచుండెను.

శరీరముచే స్నానము, ఉపవాసాదులను, మనస్సుచే, ధ్యానాదులను, బుద్ధిచే తత్త్వనిశ్చయాదులను, కర్మలయం దభినివేశముతో శూన్యములైన యింద్రియములచే శ్రవణకీర్తనాదిరూపమగు కర్మను కర్మయోగులు ఫలమునందు కాంక్షను (కోరికను) విడిచి చిత్తశుద్ధికొఱకై చేయుచుండిరి. ॥౧౧॥

గీ॥ సర్వకర్మాణి మనసా సంన్యస్యాస్తే సుఖం వశీ ।
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్న కారయన్ ॥ ॥౧౩॥

పదవిభాగము:— సర్వకర్మాణి- మనసా- సంన్యస్య- ఆస్తే- సుఖం- వశీ- నవద్వారే- పురే- దేహీ- న- ఏవ- కుర్వన్- న- కారయన్ । ॥౧౩॥

ప్రతిపదార్థము:— వశీ = జితేంద్రియుడగు; దేహీ = శరీరసంబంధముకలజీవుడు; మనసా = కర్మాదులయందకర్మదర్శనమనెడి వివేకబుద్ధిచే; సర్వకర్మాణి = సకలకర్మలను; సంన్యస్య = పరిత్యజించి; నవద్వారే = తొమ్మిదిద్వారములుకల; పురే = పట్టణసదృశమగు నీదేహమునందు; నైవ కుర్వన్ = దేనిని చేయనివాడై ; న కారయన్ = దేనినిచేయించనివాడై : సుఖం = సుఖముగ; ఆస్తే = ఉంటున్నాడు. ॥౧౩॥

—♦ ౫వ అధ్యాయము — ౧౨ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ముముక్షువునకు, తదితరునకు కర్తృత్వాభిమానము సమానమైనను ముముక్షువు కర్మచే ముక్తుడగును; ఇతరుడు కర్మచే బద్ధుడగు ననుటయందేమి కారణ మనెదవా?

నేనాచరించు కర్మలు యీశ్వరార్థమే. నాకు ఫలముకొఱకు కావను యభిప్రాయముకలవాడు యుక్తు డనుపించుకొనును. అట్టి యుక్తుడు కర్మఫలమును వదలి కర్మాములనాచరించుచు సత్త్వశుద్ధి, దానివలన నిత్యానిత్యవస్తువివేకము, దానివలన సంన్యాసము, అనంతరమున జ్ఞాననిష్ఠ, దానివలన ప్రాప్తమగు మోక్షమనెడి శాంతిని పొందుచున్నాడు. ఎవడు "నేను చేయు కర్మలు యీశ్వరార్థమే, నాకు ఫలముకొఱకు కావను యభిప్రాయము లేనివాడో అట్టివాడయుక్తు డనుపించుకొనును. అట్టివాడు కామమువలన ప్రవృత్తిచే నాఫలముకొరకీకర్మనాచరించుచుంటి నని ఫలమునందు సక్తుడై కర్మచే బంధింపబడుచున్నాడు. అనగా శత్యంతము సంసారబంధమును పొందుచున్నాడు. కాన నోయర్జునా! నీవు కూడ యుక్తుడవై కర్మలనాచరింపుము. ॥౧౨॥

శంకరానందీయము:— శ్రద్ధచేతను, భక్తిచేతను, ఈశ్వరప్రీతికొరకే నిష్కామనచే కర్మల నాచరించువారలకు పైని జెప్పబడిన రీతికి వ్యతిరేకముగ కర్మల నాచరించువారలకు ఫలవిశేషమును 'యుక్తః' అనుశ్లోకముచే జెప్పుచుండెను. సదసద్వివేకముగల యెవఁడు మోక్షేచ్ఛచే తనచే నాచరించబడు కర్మల ఫలము నపేక్షించక యుక్తుడగునో అనగా లాభాలాభములయందు, సిద్ధ్యసిద్ధులయందు సముడై యెవఁడు పరమేశ్వరప్రీతికొఱకు కర్మల నాచరించునో; అట్టివాడే కర్మనిష్ఠవలన జనించిన చిత్తశుద్ధిని పొందుచున్నాడు. లేక- కర్మనిష్ఠవలన చిత్తశుద్ధియు, దానివలన జ్ఞానమును పొంది యట్టి జ్ఞానప్రకాశిత మగు ముక్తిని పొందుచున్నాడు. ఏయవివేకి కామనచే కర్మఫలమునందాసక్తుడై అయుక్తుడగునో అనగా పైన చెప్పిన విధమున కర్మల నాచరించడో అట్టివాడు జ్ఞానశూన్యుడగుటంజేసి జన్మమరణరూపమగు బంధమును పొందుచున్నాడు.

ఈచెప్పుటవలన దేలిన యాశయమేమి? కామన లేకుండగ నాచరించబడిన కర్మ మోక్షముకొఱకు సమర్థమగును. కామనచే నాచరించబడిన కర్మ బంధకమగును అని సూచించబడెను. ॥౧౨॥

—♦ ౫వ అధ్యాయము — ౧౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— పరిశుద్ధముకాని యంతఃకరణముకలవానికి కేవలకర్మసంన్యాసముకంటె కర్మయోగమే శ్రేయస్కరమని పూర్వమునందు చెప్పినదానినే విస్తారముగ జెప్పి ప్రస్తుతము పరిశుద్ధాంతఃకరణునకు సర్వకర్మసంన్యాసమే శ్రేయస్కరమని "సర్వకర్మాణి మనసా" అను శ్లోకముచే జెప్పుచుండెను.

ప్రవాసము వెళ్లువాడు పరగృహమునందు గృహపతిపూజామలచే సంతోషము, తిరస్కారాదులచే నవమానము లేనివాడై అహంకారమమకారశూన్యుడై యెట్లు కాలమును వెళ్లబుచ్చునో అట్లే దేహము

శాంకరభాష్యమ్:—

(1) యస్తు పరమార్థదర్శీ సః—సర్వాణి కర్మాణి సర్వకర్మాణి సంన్యస్య పరిత్యజ్య నిత్యం నైమిత్తికం కామ్యం ప్రతిషిద్ధం చ సర్వకర్మాణి తాని మనసా వివేకబుద్ధ్యా కర్మాదావకర్మ సందర్శనేన సంత్యజ్యేత్యర్థః। ఆస్తే తిష్ఠతి। సుఖం త్యక్తవాఙ్మనఃకాయచేష్టో నిరాయాసః ప్రసన్నచిత్త ఆత్మనోఽన్యత్ర నివృత్తబాహ్యసర్వప్రయోజన ఇతి సుఖమాస్త ఇత్యుచ్యతే। వశీ జితేన్ద్రియ ఇత్యర్థః। క్వ కథమాస్త ఇత్యుచ్యతే—విజితేన్ద్రియ ఇత్యర్థ। క్వ కథమాస్త ఇత్యాహ నవద్వారే పురే సప్తశీర్షణ్యాత్మన ఉపలబ్ధిద్వారాణ్యర్వాగ్ద్వే మూత్రపురీషవిసర్గార్థే తైర్ద్వారైర్నవద్వారం పురముచ్యతే, శరీరం పురమివ పురమాత్మైకస్వామికం తదర్థప్రయోజనైశ్చేన్ద్రియమనోబుద్ధివిషయైరనేకఫలవిజ్ఞానస్యోత్పాదకైః పౌరైరివాధిష్ఠితం తస్మిన్నవద్వారే పురే దేహే సర్వం కర్మ సంన్యస్యాస్తే।

శాంకరభాష్యతత్త్వబోధిని.—

(1) అట్లగుచో నెల్లరు ఫలమును పరిత్యజించి కర్మలనే యాచరించుగాక. సంన్యాసముతో నేమిప్రయోజనమని శంకింపజనదు. పరమార్థదర్శి (ఆత్మదర్శి) జితేంద్రియుడై కర్మాదులయం దకర్మదర్శనమనెడి వివేకబుద్ధిచే నిత్యనైమిత్తిక కామ్యప్రతిషిద్ధములగు నిఖిలకర్మలను పరిత్యజించి, వాఙ్మనఃకాయచేష్టలను పరిత్యజించి, ఆయాసరహితుడై, ప్రసన్నమైన చిత్తముకలవాడై, శిరమునందు యేడుద్వారములు, అధోభాగమునందు మూత్రపురీష విసర్జననిమిత్తమగు ద్వారములు రెండు మొత్తము తొమ్మిదిద్వారములుకల శరీరమనెడిది పురము. ఈపురము ఆత్మైకస్వామికము. తదర్థమగు ప్రయోజనములు గలిగినట్టియు అనేకఫలవిజ్ఞానోత్పాదకములైన యింద్రియమనోబుద్ధివిషయములచే పౌరులచేతను వలె నధిష్ఠించబడిన శరీరమునందు—ప్రవాసి పరగృహమునందువలె పూజాపరిభవాదులచే సంతోషవిషాదరహితుడై, వ్యామోహాదిశూన్యుడైయుండును.

కంటె నేను వేఱను జ్ఞానముకలవాడై స్వేచ్ఛగల కార్యకరణములనుస్వాధీన మొనరించుకొనినవాడగుటచే నాయాసహేతువగు కాయవాఙ్మనస్సులవ్యాపారముతో శూన్యుడగుటవలన ననాయాసముగ నవద్వారములు కలదేహమునందు —నిత్యనైమిత్తిక కామ్యప్రతిషిద్ధరూపములగు సర్వకర్మలను "కర్మణ్యకర్మ యః పశ్యేత్" అను స్థలమునందు జెప్పబడినతీరున నకర్త్రాత్మదర్శనముచే పరిత్యజించి యహంకారాదిశూన్యుడై, ప్రారబ్ధకర్మవశమున నుండును. అజ్ఞానియన్ననో దేహతాదాత్మ్యాభిమానమువలన దేహమునందే యుండును. కార్యకరణసంఘాతవ్యతిరిక్తాత్మదర్శియగు దేహి యట్లు కాదు. అజ్ఞుడు దేహతాదాత్మ్యాభిమానముకలవాడగుటవలన దేహాధికరణమే తనకు కూడ యధికరణమని తలచిదేహము గృహమునందుకాని; ఆసనమునందుకాని, యుండినచో "నేను గృహమునందుకాని, ఆసనమునందు కాని యుంటిని అని తలచును. కాని కార్యకరణసంఘాతాతిరిక్తాత్మ దర్శనము లేమింజేసి "దేహమునందుంటిని" అని మాత్రము తలపడు. సర్వకర్మసంన్యాసి యగు కార్యకరణసంఘాతవ్యతిరిక్తాత్మదర్శి యన్ననో కార్యమగు దేహముకంటెను కరణములగు నింద్రియాదులకన్నను నేను వేరని భేదజ్ఞానము కలవాడగుటవలన "నేను దేహమునందుంటిని" అని తెలిసికొనును. కనుకనే యక్రియమగు నాత్మయందవిద్యచే నారోపితములగు దేహాదివ్యాపారములకు విద్యచే బాధయే సర్వకర్మసంన్యాస మనబడును. ఇట్టియజ్ఞానివైలక్షణ్యముచే తొమ్మిదిద్వారములు కల పురమునందు దేహి యుండును. అను విశేషణము యుక్తమే యగును. నావ యందుండు వ్యాపారములు తీరస్థములగు వృక్షములయం దారోపించబడి విద్యచే వాటికి బాధకలిగి

శాంకరభాష్యమ్:—

(2) కిం విశేషణేన? సర్వో హి దేహీ సంన్యాస్యసంన్యాసీ వా దేహ ఏవాస్తే, తత్రానర్థకం విశేషణమితి । ఉచ్యతే, యస్త్వజ్ఞో దేహీ దేహేంద్రియసంఘాతమాత్రాత్మదర్శీ స సర్వో గేహే భూమా వాసనే వాఽఽస ఇతి మన్యతే । నహి దేహమాత్రాత్మదర్శినో గేహ ఇవ దేహ ఆస ఇతి ప్రత్యయ స్సంభవతి । దేహాదిసంఘాతవ్యతిరిక్తాత్మదర్శినస్తు దేహ ఆస ఇతి ప్రత్యయ ఉపపద్యతే । పరకర్మణాం చ పరస్మిన్నాత్మ న్యవిద్యయాఽధ్యారోపితానాం విద్యయా వివేకవిజ్ఞానేన మనసా సంన్యాస ఉపపద్యతే । ఉత్పన్నవివేక జ్ఞానస్య సర్వకర్మసంన్యాసినోఽపి గేహ ఇవ దేహ ఏవ నవద్వారే పుర ఆసనం ప్రారబ్ధఫలకర్మసంస్కారశేషానువృత్త్యా దేహ ఏవ విశేషః జ్ఞానోత్పత్తేర్దేహ ఏవాస్త ఇత్యస్యైవ విశేషణఫలం విద్వదవిద్వత్ప్రత్యయభేదాపేక్షత్వాత్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(2) సంన్యాసియగు దేహియు, అసంన్యాసియగు దేహియు, నందరు దేహమునందే యుండెదరు. కాన దేహమునందుండుట సర్వసాధారణమైయుండ 'విద్వాంసుఁడు సంన్యసించి దేహమునందుండును' అను విశేషణముచే నేమి ప్రయోజనము? అనిన చెప్పెద వినుము.

అజ్ఞానినిగూర్చి యీవిశేషణము వ్యర్థమనెదవా? లేక జ్ఞానినిగూర్చి వ్యర్థమనెదవా? అజ్ఞానియగు దేహి దేహేంద్రియసంఘాతము నాత్మగ దెలిసికొనువాఁడు. అట్టి సర్వులు గృహమునందుగాని, భూమియందుకాని, ఆసనమునందుకాని యుంటిమి అని తలచెదరు. కాన నజ్ఞానినిగూర్చి యీవిశేషణమును వ్యర్థమే, దేహేంద్రియాదులకంటె యాత్మ లేదను జ్ఞానము కలవానికైతే "నేను దేహమునందుంటిని" అను జ్ఞానము సంభవించును. శరీరేంద్రియాదుల యందు కల కర్మలు శరీరేంద్రియాదులకంటె భిన్నమగు నాత్మయం దవిద్యచే నధ్యారోపితములు. కర్మములకు వివేకవిజ్ఞానరూపమగు విద్యచే మనస్సుచే సంన్యాస ముపపన్నము. కలిగిన వివేకజ్ఞానముకల సర్వకర్మసంన్యాసికి గృహమునందువలె నవద్వారములుకల పురసదృశమగు దేహమునందు స్థితి ప్రారబ్ధఫలకర్మసంస్కారవిశేషానువృత్తిచే సంభవించును. దేహమునందే విశేషవిజ్ఞానము జనించుటవలన "విద్వాంసుఁడు దేహమునందే యుండెను." అను విశేషణము విద్వదవిద్వత్ప్రత్యయ భేదాపేక్షకలదగుటవలన విద్వాంసునిగూర్చి యర్థవత్తు అగును.

ఇటుల నవిద్యచే నాత్మయందారోపించబడిన దేహాది వ్యాపారములకు విద్యచే బాధప్రాప్తించినను యాత్మ వ్యాపారము నందాత్మకు కర్తృత్వము. దేహాది వ్యాపారములందు కారయితృత్వము తప్పదని శంకింపవలదు. దేహి దేహమునందు కర్తృత్వాదులు లేనివాడై సుఖముగనే ప్రారబ్ధకర్మవశమున నుండును.

శంకరానందీయము:—కామనారహితునకు కర్మయోగముచేతనే ముక్తి ప్రాప్తించుచో "సర్వులు కామనారహితులై కర్మమునే యాచరించుగాక" యని శంకింపవలదు. 'నిత్యనైమిత్తికై రేవ కుర్వాణో దురితక్షయం । జ్ఞానం చ విమలీకుర్వ న్నభ్యాసేన చ పాచయాత్ ॥ అభ్యాసాత్పక్వవిజ్ఞానః కైవల్యం లభతే నరః" (నిత్యనైమిత్తికములచే పాపక్షయమొనరించి తద్ద్వారమున చిత్తశుద్ధిని బొంది నద్దానివలన వైరాగ్యాదులను దృఢపరచి జ్ఞానమును పొందవలెను. అట్టిజ్ఞానమును అభ్యాసముచే విమలమొనరింపవలయును. అభ్యాసమువలన పక్వమైన విజ్ఞానముకలవాడై మోక్షమును పొందును) న్యాయముచే ననేక జన్మార్జిత సుకృత పరిపాక సంప్రాప్త చిత్తశుద్ధికలవానికి పరావరైకత్వవిజ్ఞానము ప్రాప్తించును. అట్టి సర్వాత్మదర్శియగు బ్రహ్మవిద్వర్యునకు కారణము లేమింజేసి ఈ సన్యాసత్రి

శాంకరభాష్యమ్:—

(౩) యద్యపి కార్యకరణకర్మాణ్యవిద్యయాత్మన్యధ్యారోపితాని సంన్యస్యాస్త ఇత్యుక్తం, తథా ప్యాత్మసమవాయి తు కర్తృత్వం కారయితృత్వం చ స్యా దిత్యాశంక్యాహ–నైవకుర్వన్స్వయం కార్యకరణాని కారయన్క్రియాసు ప్రవర్తయన్ । కింయత్త త్కర్తృత్వం కారయితృత్వంచ దేహిన స్స్వాత్మసమవాయి స త్సంన్యాసా న్న భవతి యథా గచ్ఛతో గతి ర్గమనవ్యాపారపరిత్యాగే న స్యాత్తద్వత్ । కింవా స్వతఏవాత్మనో నాస్తీతి? అత్రోచ్యతే–నాస్త్యాత్మన స్స్వతః కర్తృత్వం, కారయితృత్వంచ । ఉక్తంహి– 'అవికార్యోఽయముచ్యతే' గీ2-25 'శరీరస్థోపి కౌంతేయ ! కరోతి న లిప్యతే'' ఇతి గీ13-31 ధ్యాయతీవ లేలాయతీవ 'బృ4-3-7 ఇతి చ శ్రుతేః ॥౧౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(౩) విచారింప శరీరేంద్రియనిష్ఠకర్మ లవిద్యచే నాత్మయం దారోపితములు. అట్టి కర్మలను సంన్యసించి దేహమునం దుండును. అని చెప్పఁబడెను. అయినను ఆత్మసమవాయులగు కర్తృత్వము, కారయితృత్వము దేహికి సంభవించునను శంకను తొలగించుటకు "నైవ కుర్వ న్న కారయన్'' అని చెప్పెను. స్వయముగ తా నేకర్మయును చేయనివాడై, శరీరేంద్రియములను క్రియలయందు ప్రవర్తింపచేయనివాడై దేహమునందే సుఖముగ నుండును. అని యాశయము. నడచునట్టి పురుషునకు గమనవ్యాపారముయొక్క యుపరమమగుచో నాగమనము సంభవింపనట్లు దేహికి కర్తృత్వకారయితృత్వములు స్వాత్మసంబంధమై సంన్యాసమువలన సంభవింపవనియా? లేక స్వతః ఆత్మకు కర్తృత్వకారయితృత్వములు లేవనియా? ఈ విషయమున చెప్పెద వినుము. ఆత్మకు స్వతః కర్తృత్వకారయితృత్వములు లేవు. ఈవిషయమే యుపక్రమమునం దీగీతలయందే 'అవికార్యోఽయ ముచ్యతే' ఈ యాత్మ వికారి కాడని చెప్పబడుచుండెను. అని కర్తృత్వాదివికారము లాత్మయందు నిషేధింపఁబడెను. ఈవిషయమే యుపసంహారమునందుగూడ 'శరీరస్థోపి కౌన్తేయ! న కరోతి న లిప్యతే' ఆత్మ శరీరమునందుండినను దేనిని చేయఁడు, ఏకర్మవలన లేపమును పొందడని చెప్పఁబడెను. ఈవిషయ మీగీతయందే కాక బృహదారణ్యకశ్రుతియందుగూడ "ధ్యాయతీవ లేలాయతీవ'' అని ఇవ శబ్దములవలన కర్తృత్వాదిక మాత్మయందు నిషేధింపఁబడెను. ॥౧౩॥

మైనను కర్మ సంభవించదు. అట్టి బ్రహ్మవిద్వర్యుడు సర్వకర్మలను సంన్యసించియవిక్రియబ్రహ్మస్వరూపముచే నుదాసీనముగ నుండునని "సర్వ కర్మాణి మనసా" అను శ్లోకమున చెప్పుచుండెను. నిత్య నిరతంతరసమాధినిష్ఠచేనిర్మూలింపఁబడిన సర్వవాసనాపటలముగలవా డగుటచే సుప్రసన్నమగు బాహ్యాభ్యంతరకరణములు కలవాడు. అట్టివాడగుటవలననే "వశీ" కర్మాణి మనసా" స్వాధీనమొనరించుకొనిన సర్వేంద్రియములుకలవాడు అట్టిపరిశుద్ధమైన యంతఃకరణము గల బ్రహ్మవేత్త "సర్వకర్మాణి" నిత్యములు, నైమిత్తికములు, కామ్యములు. నిషిద్ధము లనెడి శాస్త్రీయా శాస్త్రీయము లగు సర్వకర్మలను "మనసా" అధిష్ఠానసందర్శనమున జనించిన యారోపిత నిఖలదృశ్యవస్తు మిథ్యాత్వజ్ఞానముతోగూడిన మనస్సుచే "సంన్యస్య" కర్మ. తత్కర్త, తత్సాధనము, తత్ఫలము, ఇదంతయు మిథ్యయే యను విజ్ఞానముచే పరిత్యజించి దేహమునందు సుఖముగ నుండును. ఇచట "సర్వకర్మాణి మనసా" అని చెప్పుటచే సర్వకర్మలకు మనస్సుచే పరిత్యాగమే కాని విహితములకు పరిత్యాగము సంభవింపందున బహిః క్రియలచే గర్మలకు పరిత్యాగములేదు. అనగా

మనస్సుచే కర్మలను బరిత్యజించియు బహిఃకరణములచే కర్మలను జేయుచునే యుండవలెనని శంకింపజనదు. "వికల్పో న హి వస్తునః" అను న్యాయమున మరుస్వరూపమును దెలిసికొనినవారికి మరుప్రదేశమునందు జనించిన జలజ్ఞానవిషయమగు జలము మిథ్యయగునట్లు జలపానవిధివాక్యముగూడ మిథ్యయేయగును. అట్లే "మాయామాత్ర మిదం ద్వైతం" అని సర్వమునందు మిథ్యాత్వజ్ఞానము గల విద్వాంసునకు- "అహ రహ స్సంధ్యా ముపాసీత "అను విధివాక్యము గూడ దృశ్యాంతర్గతంబగుటచేసి కర్మవలెనే కర్మవిధియు సంభవింపనేరదు. కాన బ్రహ్మవేత్త బహిఃకరణములచే కర్మలనాచరించునని జెప్పుటకు వీలులేదు.

మరియు అట్టిబ్రహ్మవేత్త సర్వము మిథ్యయే యని కర్మలయందు ప్రవర్తించుగాక, అనియుశంకింపజనదు, సర్వమిథ్యాత్వబుద్ధి,ప్రవృత్తులకు బరస్పరవిరోధమువలన యేపురుషునకు సర్వమిథ్యాత్వబుద్ధి జనించునో అట్టిబ్రహ్మవేత్తకు ప్రవృత్తి సంభవింపదు.

బ్రహ్మవేత్తయు నంతఃకరణమున సర్వము మిథ్యయే యని నిశ్చయముగలవాడైనను, బహిస్సత్యత్వజ్ఞానముచే కర్మలనాచరించుగాక యనియు శంకింపజనదు.

మరుప్రదేశమును జూచినవారికి జలమిథ్యాత్వ జలసత్యత్వజ్ఞానములుసంభవింపనట్లుసర్వదృశ్యమిథ్యాత్వజ్ఞానము, తత్సత్యత్వజ్ఞానము పరస్పరవిరోధమువలన నొకేపురుషునకు సంభవింపవు. కానసర్వపదార్థసత్యత్వజ్ఞానమువలన ప్రాప్తించెడి ప్రవృత్తి సర్వమిథ్యాత్వదర్శికి ప్రాప్తించదు "యద్ధి మనసా ధ్యాయతి తద్వాచా వదతి తత్కర్మణా కరోతీతి" వాగాదీంద్రియప్రవృత్తి మనోవ్యాపారపూర్వకమగుటచే మనస్సుచే కర్మలను పరిత్యజించినవానికి వాగాదీంద్రియములచే కర్మల నాచరించుటయు సంభవింపదు. కాన బ్రహ్మవిద్వర్యుడు సర్వదృశ్య మిథ్యాత్వనిశ్చయ పూర్వకముగ సర్వకర్మలను మనస్సుచే బరిత్యజించి తాను అవిక్రియ బ్రహ్మస్వరూపముచే నుండును. యెచటనుండును?"నవద్వారే పురే దేహే" రెండునేత్రములు, రెండుశ్రోత్రములు, రెండునాసికలు, ముఖము, పాయూపస్థలు అనెడివి తొమ్మిదిద్వారములు. ఈ తొమ్మిదిద్వారములు సూర్యాద్యధిదైవతములచే రక్షింపబడుచున్నవి. అట్టినవద్వారములు గలిగినట్టియు, ప్రత్యగాత్మయే రాజుగా గలిగినట్టియు, బుద్ధియే మంత్రిగా గలిగినట్టియు, పంచకర్మేంద్రియములు పంచజ్ఞానేంద్రియములు, మనస్సు అనెడిపరిచారకులతో గూడినట్టియు, ప్రాణాపానాదిపంచవాయువులనెడి గ్రామపాలకులతో గూడినట్టియు, బ్రహ్మవిష్ణ్వాదిసర్వదేవతాయతనంబగు యీదేహమునందు "సుఖమాస్తే" స్వసుఖావిర్భావ మగునట్లు సుఖస్వరూపమున నుండును.

విద్వాంసుడు, అవిద్వాంసుడు, యతియు, యతికానివాడును, "నేను దేహమునందుంటి"నను యనుభవమువలన దేహమునందే యుండ విద్వాంసుడే దేహమునందుండు నని జెప్పుట యెట్లు పొసగునని శంకింపజనదు.

యెవడు దేహమాత్రమునం దాత్మబుద్ధికలవాడో యట్టిమూఢతమునకు "నేను గేహమునందు, దేహళి (గడప) యందునుంటిని" అనుజ్ఞానము సంభవింపదు. బ్రహ్మవేత్తకన్ననో బ్రహ్మాండమునందు జంగమస్థావరాత్మకమగు నిఖిలప్రపంచమును తనతేజస్సుచేసూర్యునివలె ప్రకాశింపజేయుచున్నట్టియు, అనాత్మకంబగు బుద్ధ్యాదిసర్వదృశ్యమును తనకాంతిచే ప్రకాశింపజేయునట్టియు, స్వప్రకాశము, ఏకరసము, సర్వసాక్షి, అసంగము, ఉదాసీనము, నిత్యశుద్ధముక్తస్వభావము, ఆనందఘనము నగు ఆత్మను స్వాత్మరూపముగ "సాక్షాత్తు ఈయాత్మయే నేను" అని యెవడు తెలిసికొనునో వాడే దేహవ్యతిరిక్తాత్మదర్శియు, విద్వాంసుడు అనిపించుకొనును. అట్టివాడే-అజ్ఞాని యగు దేవదత్తుడు గృహమందుండునట్లు దేహమునందు నిష్క్రియబ్రహ్మస్వరూపముచే సుఖముగనుండును. ఇతరుడట్లుండజాలడు. కనుకనే శ్రీకృష్ణపరమాత్మచే "సర్వకర్మాణి మనసా సంన్యస్యాస్తే సుఖం వశీ । నవద్వారే పురేదేహే" అని చెప్పబడెను. లేక "వశీ" నిత్యనిరంతరబ్రహ్మనిష్ఠచేవశీకృతమగు బాహ్యాభ్యంతరకరణములుగల నిశ్చలబ్రహ్మవిద్వర్యుడు "సర్వకర్మా

ణి" శాస్త్రవిహితములు, శాస్త్రనిషిద్ధములు, తద్విలక్షణములు, దేహచేష్టారూపములు నగు సర్వకర్మలు అతీతానేక కల్పములయందును, వర్తమానమునందును, సర్వావస్థలయందు యెల్లపుడు దేహేంద్రియ వ్యాపారరూపముగ బరిణమించిన ప్రకృతిచేతనే చేయబడినవి. కూటస్థాసంగచిద్రూపమగు నాచే జేయబడ లేదు. అని ఆత్మానాత్మల స్వరూపవిజ్ఞానముగల మనస్సుచే స్థూలమగు పుర్యష్టకముచే "నవద్వారే" తొమ్మిది ద్వారములుగల "పురే" పూర్ణమగుటచే పురసదృశమగు "దేహే" కారణమునందు అనగా దేహశబ్దోపలక్షితమగు ప్రకృతియందే 'సంన్యస్య' జననమరణాది వికారములు, కర్తృత్వభోక్తృత్వసుఖిత్వదుఃఖిత్వాదులు, జాగ్రదాద్యవస్థావిశేషములు ప్రకృతిధర్మములే కాని కూటస్థాసంగచిద్రూపమగు నావి కావు అని తలచి అనాత్మాధ్యాసను లెస్సగ బరిత్యజించి తాను నిష్కలనిష్క్రియనిత్యశుద్ధబుద్ధనిరంతరానందైకరసాద్వితీయబ్రహ్మస్వరూపముచే స్వాత్మయందే తూష్ణీంభావముచే సుఖముగ నుండును. ఇంచుకేని వికారము ను పొందడు.

గృహమధ్యయందుండు ప్రదీపమునకు వాయువు మొదలగువాటివలన సంభవించెడి క్రియ సంభవింపకున్నను దీపము తైలమును స్వీకరించెడి క్రియ దీపమునకు సంభవించునట్లు గజము నధిష్ఠించి వెళ్లెడి ప్రభువునకు గజకర్తృక గమనక్రియ సంభవింపకున్నను ప్రభునిష్ఠమగు చలనాదిక్రియ గజప్రేరణాదిక్రియ సంభవించినట్లు, జపాకుసుమసాన్నిధ్యమువలన స్ఫటికమునందు రక్తిమ భాసించినట్లు అనాత్మసాన్నిధ్యము వలన ఆత్మయందు ప్రతీయమానములగు యనాత్మకర్తృకములగు నన్నిటిని ప్రకృతియే జేయుచున్నది. నేను జేయుటలేదు అనెడి విద్యచే స్వరూపముగ బ్రహ్మభావమును బొందె విద్వాంసుడుండుగాక, అయినను అట్టివిద్వాంసునకు అన్యకర్తృకక్రియ సంభవింపకున్నను స్వాశ్రయక్రియ సంభవించుటచే నిష్క్రియాత్మ స్వరూపముగ నుండుట సంభవింపదని శంకింపజనదు.

ప్రభువు సావయవుడగుటంజేసి స్వాశ్రయక్రియ సంభవింపవచ్చును. ఆత్మయన్ననో "నిష్కలం నిష్క్రియం శాంతం" ఇత్యాది శ్రుతులవలన పరమాత్మకు నిరవయవత్వనిష్క్రియత్వములు శ్రూయమాణము లగుటంజేసి యాత్మయందు క్రియ సంభవింపదు. అట్లు క్రియ సంభవించుననుట సర్వవాదివిరుద్ధము. అట్లు క్రియయే సంభవించు ననినచో శ్రుతివిరోధముగూడ ప్రాప్తించునుగాన నెట్టిక్రియయు నాత్మకు సంభవింపదని "నైవ కుర్వన్నకారయన్" అను వాక్యముచే బోధించుచుండెను.

సర్వగతము, నిరవయవము నగు ఆకాశమునందు క్రియ సంభవించనట్లు 'నిత్యస్సర్వగత స్థాణుః' ఇత్యాది శ్రుతులచే పరమాత్మకు నిత్యత్వము, సర్వగతత్వము జెప్పబడుటవలన నిరవయవము, పరిపూర్ణము నగు బరమాత్మయందు క్రియను కల్పించుట శక్యము కాదు. అట్లు కల్పించిన విరోధము ప్రాప్తించును. కాన పరమాత్మ దేని చేయడు; దేనిచేతను చేయించడు. అనగా పరమాత్మకు కర్తృత్వము, కారయితృత్వము లేదన్నమాట.

పరమాత్మకు కర్తృత్వకారయితృత్వములు లేనిచో "సర్వాధిపత్యం కురుతే మహాత్మా । ఏష ఏవ సాధుకర్మ కారయతి । ఏష త ఆత్మాఽన్తర్యామ్యమృతః" ఇత్యాది కర్తృత్వ కారయితృత్వబోధకము లగు శ్రుతుల కప్రామాణ్యము ప్రాప్తించునని శంకింపజనదు.

సూర్యునిసాన్నిధ్యమాత్రమున చీకటి నివర్తించుచుండ సూర్యుడు చీకటిని పొంగొట్టుచుండెను. అయస్కాంతసాన్నిధ్యమువలన అయస్సు (ఇనుము) చలించుచుండ నయస్కాంతము ఇనుమును చలింపజేయుచున్నదని సాన్నిధ్యమాత్రమువలననే కర్తృత్వకారయితృత్వము లారోపించినట్లు ఆత్మసాన్నిధ్యమాత్రమువలన ప్రకృతి విజృంభించుచుండ తద్విజృంభణము, సర్వాధిపత్యము "పరమాత్మ జేయుచున్నది, చేయించుచున్నది" అని అవికారియగు పరమాత్మయందౌపచారికముగ జెప్పబడుచున్నది. అట్లే ఆత్మ సాన్నిధ్యమువలన బుద్ధ్యాదులు ప్రవర్తించుచుండ బుద్ధ్యాదుల నాత్మ ప్రవర్తింపజేయుచుండెనని బుద్ధ్యాదుల ప్రవృత్తిని యపక్రియమగు నాత్మయందౌపచారికముగ బెట్టుచుండిరి. కాని పరమార్థముగ పర

మాత్మకు ఇట్టి ఔపచారికకర్తృత్వకారయితృత్వములేకాని, వాస్తవికములగు కర్తృత్వకారయితృత్వములు లేవు. ఇట్టి యారోపిత కర్తృత్వాదుల నవలంబించియే ప్రాణులకు స్వాతంత్ర్యము సిద్ధించియుండ పరమాత్మకు కర్తృత్వకారయితృత్వములను శ్రుతులు జెప్పుచుండెను. అందుచే నారోపితకర్తృత్వాదుల నవలంబించియే పరమాత్మకు సృష్ట్యాదిక్రియలను జెప్పెడి శ్రుతులకు ప్రామాణ్యము చెప్పనగును. అట్లు కాక వాస్తవికకర్తృత్వాదులే పరమాత్మ కున్న వన్నచో పరమాత్మకు నిర్వికారిత్వప్రతిపాదక మగు 'నిష్కలం నిష్క్రియం శాన్తం, న తదశ్నాతి కించ న, న తదశ్నాతి కశ్చన' ఇత్యాదిశ్రుతులకు వ్యాకోపము (అప్రామాణ్యము) ప్రాప్తించెడిని. కాన యాత్మ కర్తయుకాదు. కారయితయు కాదని స్పష్టము. ॥౧౩॥

భాష్యోత్కర్షదీపిక:— 'వశీ' వివేకవైరాగ్యసంపన్నుడు 'నవద్వారే పురే' మనుష్యదేహమునందు 'సుఖం ఆస్తే' సుఖముగ నుంటున్నాడు. అని యర్థము.

విచారింప శునకమార్జారాది దేహములుగూడ నవద్వారములు గలవి. అయినను ఇచట 'వశీ' అను శబ్దసంబంధమువలన మనుష్యశరీరము లక్ష్యమగుచున్నది. 'సుఖం' అనునది క్రియావిశేషణము, సుఖముగ నుంటున్నా డని యర్థము. ఈచెప్పుటచే నంతఃకరణకు హర్షశోకాదిపరిణామములు లేవని స్పష్టమగుచున్నది. 'వశీ' అను స్థలమున వైరాగ్యము చెప్పబడుటచే రాగాద్యపరపర్యాయమగు కామము, తదవస్థావిశేషమగు క్రోధరూపము నగు నంతఃకరణపరిణామములు నిరాకృతములు (లేవనిస్పష్టమగుచున్నది.) "వశీ" అను స్థలమునందే వివేకము చెప్పబడుటచే అహంకారాధ్యాస, తన్నిబంధనమగు మమకారాధ్యాస, చింతనాత్మకమగు చిత్తపరిణామము లేవని స్పష్టపరచుచు విశుద్ధచిదాకారస్వరూపముగ నుండుట చెప్పబడెను. దీనిచే నిష్కృష్టవిశుద్ధచిదాకారపరిణామము "వశీ" అను శబ్దముచే చెప్పబడెను. వివేకవైరాగ్యసంపన్ను డేమిచేసి సుఖముగనుండును? అనుశంకపై 'మనసా సహ సర్వకర్మాణి సంన్యస్య' అని చెప్పబడెను. ఇచట సంన్యాసశబ్దార్థమగు త్యాగముచే జ్ఞానముకూడ చెప్పబడుచుండెను. అందుచే సర్వకర్మలను సంన్యసించి ఆత్మను తెలిసికొని సుఖముగ నుండునని గ్రహింపనగును. వివేకవైరాగ్యసంపన్ను డెట్టివాడై యుండును? "అదేహీ" లింగదేహశూన్యుడై యుండును. అనగా షోడశకలలు కలవాడు పురుషుడు. అందు భూతేంద్రియప్రాణములు ప్రవర్త్యములు. అందు బుద్ధి సంకల్పించినచో నంతఃకరణము భూతేంద్రియప్రాణములకు ప్రవర్తకమగును. ప్రతివాడును బుద్ధిచే నిశ్చయించి మనస్సుచే సంకల్పించి ప్రవర్తించును. అందు మనస్సుతోకూడ సర్వకర్మలను సంన్యసించి" అని చెప్పుటచే మనస్త్యాగము చెప్పబడెను. అట్టి మనస్త్యాగముచే విజ్ఞానకర్మత్యాగము సంభవించుచున్నది. అందుచే లింగదేహలయము స్పష్టమగుచున్నది. శిరస్సును ఛేదించిన మిగిలిన కబంధము దేహరూపము కానేరదు. అట్లే లింగదేహమున బ్రధానమగు మనస్సుయొక్క త్యాగము చెప్పుటచే లింగదేహశూన్యత్వము స్పష్టమగునని "మనసా సహ" అని చెప్పబడెను. బుద్ధియైతే సర్వాకారపరిత్యాగపూర్వకముగ చిన్మాత్రమునం దుపసంక్రాంతము. వివేకముచే నహంకారాదుల మాట చాలదూరము త్రోసివేయబడెను. అని కొందరు యీశ్లోకమును వ్యాఖ్యానించిరి.

ఇచట కొంచము విచారింతము. "వశీ" అను శబ్దసంయోగము లేకున్నను "సర్వకర్మాణి" అను శబ్దసంయోగముచేతను, ప్రకరణమువలనను ఇచట "దేహే" అను శబ్దముచే మనుష్యశరీరమే లభించుచుండ "సర్వకర్మాణి సంన్యస్య" అనుదానివలన నిషిద్ధకర్మ మననరూప మానసకర్మత్యాగము లభింపనద్దానివలన మనస్త్యాగము సిద్ధించుచుండ "సంన్యస్య' సంన్యసించి, అని చెప్పుటచే దేనిచేతను? అను కరణాశంక జనింప తన్నివృత్తికొఱకు "మనసా" మనస్సుచే అని కరణమును జెప్పవలసియుండ "సహ" అను శబ్దము మూలయందు లేకున్నను యెట్లో క్లిష్టపడి "సహ" అనుశబ్దము నధ్యాహృతముచేసి 'మనసాసహ' మనస్సుతోకూడ సర్వకర్మలను బరిత్యజించి అనియర్థమును వర్ణించుట యసంగతము.

మఱియు మనస్త్యాగమనగ మనస్సు వివేకయుక్తమగుటయే కాన "వివేకయుక్తుడై సర్వకర్మలను బరిత్యజించి" అనునంతమాత్రమే సరిపడుచుండ "వశీ" అనుశబ్దమునకు "వివేకవైరాగ్యయుక్తుడు" అని యర్థమును వర్ణించుట యయుక్తము. మరియు "వశీ" అనుశబ్దము స్వాతంత్ర్యమును జెప్పునదగుటచే జితేంద్రియత్వము ప్రతీయమానమగుచుండ "వివేకవైరాగ్యసంపన్నుడై" అని యార్థికార్థమును జెప్పుటయు నసంగతమే.

మఱియు "దేహీ" అనునది దేహశబ్దముపై ఇనిప్రత్యయముకలది. దేహశబ్దమునకు దేహమర్థము. ఇని ప్రత్యయమునకు తత్సంబంధము కలవాడని యర్థము. ఈ "దేహీ" అనుశబ్దమువలన దేహముకంటె వేరగు నాత్మదర్శియను యర్థములభించును. ఇట్టి యర్థమును వర్ణించుటయే "నవద్వారే పురే ఆస్తే" అను వాక్యసంబంధముచే స్వారసికమైయుండ "నవద్వారేపురేదేహీ" అనుచోట "పురేఽదేహీ" అని అకార ప్రశ్లేషగర్తును జేర్చి క్లిష్టకల్పనచే యర్థమును వర్ణించుట యన్యాయము.ఇట్టి యస్వరసలనే మనస్సునందిడుకొని యీవ్యాఖ్యాత మరియొకవిధముగ యీ శ్లోకమున కర్థము వర్ణించెనని గ్రహింపనగును.

మఱియు:— "వశీ" జితచిత్తుడై సమాధిస్థుడైన యోగి "నవద్వారే" అయిదు జ్ఞానేంద్రియములు, ప్రాణములు బుద్ధి, అహంకారము, చిత్తము అనునీతొమ్మిదియు పురపతియగు జీవునకు భోగార్థము విషయప్రవేశస్థానములుగాన ద్వారములవంటివి. ఇచట పంచజ్ఞానేంద్రియములచేతనే తత్ప్రవర్త్యములగు కర్మేంద్రియములకు గ్రహణముగాన వేరుగ జెప్పబడలేదు. అట్టి ద్వారములు గల "పురే" విచిత్రవాసనాకల్పితానంత విషయములుగల కర్మలనెడి యనేక సచివులచే నధిష్ఠితమైనట్టియు, సుఖదుఃఖాదినానావణ్య వస్తువులతోగూడినట్టియు, శరీరమనెడి పట్టణమునందు సర్వద్వారోద్ఘాటనసమర్థకుంచికాస్వరూపమగు మనస్సుతోగూడపురపతి రాజ్యకర్మలను వదలి సుఖముగ కూర్చుండినట్లు సర్వకర్మలను సన్న్యసించి సుఖముగ నిర్వికల్పసంవిన్మాత్ర స్వరూపముగ నుండునని కొందరు వ్యాఖ్యానించిరి.

ఇట్టి వ్యాఖ్యానముగూడ యసంగతమే. 'వశీ' అనుశబ్దమునకు జితచిత్తుడగు సమాధిస్థుడైన యోగి యని యీ వ్యాఖ్యాత మొట్టమొదట వ్యాఖ్యానించి "మనసా సహకర్మాణి సంన్యస్య" మనస్సుతోగూడ కర్మలను బరిత్యజించి అని 'సహ' శబ్దాధ్యాహారపూర్వకముగ నర్థమును వర్ణించెను. ఇచట మనస్సును బరిత్యజించుట యనగానేమి? వస్త్రాదులనువలె బరిత్యజించి యనియా? లేక వృత్తినిరోధమా? వస్త్రాదులవలె మనస్సును బరిత్యజించుట సంభవించదు. కాన వృత్తినిరోధమే మనస్సును బరిత్యజించుట యని యర్థము జెప్పవలెను. యీ యర్థమును 'వశీ' అనుశబ్దమువద్ద జితచిత్తుడై అనగా వృత్తినిరోధముకలవాడై అని వర్ణించి తిరుగ "మనసాసహ సర్వకర్మాణి సంన్యస్య" అనుచోట వర్ణించుట పునరుక్తియగును. కాన నిట్టియర్థమును వర్ణించుట యసంగతమే. మృతశరీరరూపమగు పురముండినను యీ వ్యాఖ్యాతవర్ణించిన పంచజ్ఞానేంద్రియములు, ప్రాణము, బుద్ధ్యహంకార చిత్తమనెడి నవద్వారములు కాన్పింపనందున ద్వారశబ్దమునకు పైయర్థము వర్ణించుటయు నసంగతమే. మఱియు "వశీ" అనుచోట నిర్వికల్పసమాధినిష్ఠుడు అనియర్థము వర్ణించినపుడట్టి సమాధినిష్ఠునకు భోగప్రాప్తిద్వారము లయనుగుటంబట్టి "నేను దేహముకంటె భిన్నుడను" అనుభావముగూడ లేమింజేసి "నవద్వారే పురే ఆస్తే" అనిచెప్పుటయు వ్యర్థమగును. కాన నీవ్యాఖ్య యిన్ని దోషములతోగూడినది కాన గ్రహింపదగినదికాదు.

సిలకంఠీయము:— అవిద్వాంసుడు ఫలమునం దాసక్తికలవాడై కర్మల నాచరించినచో వాడట్టి కర్మలచే బద్ధుడగుననియు, ఫలమునం దాసక్తుడు కానిచో కర్మలచే బంధింపబడడనియు యింతవరకు చెప్పబడెను. విద్వాంసుడవిద్వాంసునికంటె విపరీతుడని "సర్వకర్మాణి" అను శ్లోకముచే చెప్పుచుండెను.

జయించబడినచిత్తముకల సమాధిస్థుడగు యోగి "నవద్వారే" పంచజ్ఞానేంద్రియములు, ఆరవది ప్రాణము, ప్రాణముచేతనే ప్రవర్తింపజేయబడు కర్మేంద్రియములు గ్రహింపబడుచుండ కర్మేంద్రియము

శ్లో॥ న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః ।
న కర్మఫలసంయోగం స్వభావ స్తు ప్రవర్తతే ॥ ౧౪॥

పదవిభాగము:— న-కర్తృత్వం-న-కర్మాణి-లోకస్య-సృజతి-ప్రభుః-న-కర్మఫలసంయోగం-స్వభావః-తు-ప్రవర్తతే । ॥౧౪॥

ప్రతిపదార్థము:— ప్రభుః = ఆత్మ; లోకస్య = లోకమునకు; కర్తృత్వం=స్వతః చేయుమనెడి కర్తృత్వమునుకాని; కర్మాణి = ఇష్టములగురథఘటప్రాసాదాదులనుకాని; నసృజతి=సృజింపడు; కర్మఫలసంయోగం = రథఘటప్రాసాదాదిరూపకర్మఫలసంబంధమునుకాని; నసృజతి = సృజింపడు. స్వభావస్తు = అవిద్యాస్వరూపమగు ప్రకృతియనబడుమాయయైతే; ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది. ౪౧

శాంకరభాష్యమ్—

న కర్తృత్వమితి । న కర్తృత్వం స్వతః కుర్వితి నాపి కర్మాణి రథఘటప్రాసాదాదీనీప్సితతమాని లోకస్య సృజ త్యుత్పాదయతి ప్రభురాత్మా, నాపి రథాది కృతవత స్తత్ఫలేన

శాంకరభాష్యతత్త్వబోధని:—

ఆత్మ, లోకమునకు స్వయముగ 'నీవు చేయుము' అని కర్తృత్వమునుకాని, ఈప్సితతమములగు రథఘటప్రాసాదాదులనుకాని సృజింపడు. రథఘటాదులను నిర్మించినవానికారథఘటాది

లను వేరుగ గ్రహింప నవసరము లేదు. బుద్ధ్యహంకారచిత్తములు మూడు మొత్త మివియే తొమ్మిది ద్వారములు వంటివి. శరీరముమనెడి పురమునకు ప్రభువగుజీవునకు భోగార్థము విషయప్రవేశస్థానములు. ఇట్టినవద్వారములుకల శరీరమనెడి పట్టణమునందు— మరియు యీపట్టణమెట్టిది? విచిత్రవాసనాకల్పితానంతవిషయములు కలది. అనేకకర్మలనెడి మంత్రులచే నధిష్ఠితము. సుఖదుఃఖాదులనెడి కొనదగిన పణ్యవస్తుపరిపూరితము. ఇట్టి దేహమునందు సర్వద్వారోద్ఘాటనసమర్థమగు తాళముచెవియగు మనస్సుచే పురపతి రాజకార్యములను వదలినటుల సర్వకర్మలను సన్యసించి సుఖముగ నిర్వికల్పసంవిన్మాత్రస్వరూపముచే నుండును. కర్మలు క్షేత్రసంబంధమైనధర్మములు. ఆత్మధర్మములుకావు. క్షేత్రమునందు సర్వకర్మలు విడుచుటకు శక్యమైనవి. ఈవిషయమునే "శరీరే పాప్మనో హిత్వా" (శరీరమునందు పాపములను విడిచి) అను శ్రుతియు బోధించుచున్నది. దేహియై యుండియు దేహాభిమానకాలమునందు వ్యుత్థానమునందుమంత్రులయందుంచబడిన భారముకలవాడై యుండినటుల క్షేత్రముతో నాత్మకు సంబంధాభావజ్ఞానముకలవాడగుటవలన కర్మలను చేయనివాడై చేయించనివాడై యుండును.

లేక "నవద్వారాణి" చక్షురింద్రియబిలములు రెండు, శ్రోత్రేంద్రియబిలములు రెండు, నాసికాబిలములు రెండు, మొత్తమారు, ముఖమొకటి, క్రిందనుండునవి రెండుబిలములు, మొత్తమీబిలములు తొమ్మిది ద్వారములు. ఈపక్షమున నింద్రియములు పరిచారకస్థానీయములు బుద్ధి మంత్రిస్థానీయుడు అహంకారము యువరాజు, ఇట్లేయూహింపనగును. విద్వాంసునకు కర్మసంబంధమే లేదు. తత్ఫలాసక్తి కానిసంబంధముగాని దూరతః నిరస్తములు. ॥౧౩॥

— ♦ ౫ వ అధ్యాయము — ౧౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— దేవదత్తుడు నడచునపుడు తనయందు గమనక్రియయుండి నడవనపుడాగమనక్రియ సంభవింపనట్లు యాత్మకుకూడ కర్తృత్వకారయితృత్వములుండి సన్యసించినపుడాకర్తృత్వకారయితృత్వములు సంభవింపవా? లేక వస్తుగతిచేతనే యాకాశమునందు తలములినతాదులు సంభవింప

శాంకరభాష్యమ్:—

సంయోగం న కర్మఫలసంయోగమ్ । యది కించిదపి స్వతో న కరోతి న కారయతి చ దేహీ క

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఫలసంబంధమును కూడ సృజింపడు. (రథఘటాదిఫలభోక్తృత్వముకూడ నాత్మకు లేదనుట) దేహి యగు నాత్మ దేనినికూడ చేయనిచో, చేయించనిచో మరేది చేయుచు, చేయించుచు

నెట్లాత్మకుకూడ కర్తృత్వకారయితృత్వములు సంభవింపవా ? అను సందేహమును 'నకర్తృత్వం' అను శ్లోకముచే దొలగించుచుండెను.

స్వామియగు ఆత్మ దేహాదులకు కర్తృత్వమును సృజింపడు. "నీవుచేయుము" అను నియోగముచే దేహాదులకు కారయితయుగాడు. లోకమున కత్యంతాభీష్టమగు ఘటాదులను సృజించడు. కర్మనాచరించిన వానికి ఆయా కర్మఫలసంబంధమును కలుగజేయడు. అనగా భోక్తయుకాడు. భోజయితయుగాడు. ఈవిషయమునే "సమానస్సన్నుభౌ లోకా ననుసంచరతి" "ధ్యాయతీవ లేలాయతీవ" అనునవి మొదలుగాగల శ్రుతులు బోధించుచున్నవి. "శరీరస్థోపి కౌన్తేయ న కరోతి న లిప్యతే" అనుచోటను. యిచటను "ఆత్మ కించిత్తయినను చేయడు. చేయించడు" అని చెప్పబడెను. ఇక యెవడు కర్త? యెవడు కారయిత? అను శంకను "స్వభావస్తు ప్రవర్తతే" అను వాక్యముచే దొలగించుచుండెను. అజ్ఞానాత్మకము దైవీమాయ యగు ప్రకృతియే యిట్టివిధమున ప్రవర్తించుచున్నది. ౧౪॥

శంకరానందీయము:—ఆత్మ నిరవయవమగుటచే క్రియ యాత్మయందు సంభవింపనందున కర్తృత్వమాత్మకు సంభవింపకున్నను అయస్కాంతమునకయశ్చాలకత్వమెట్లుకలదో అట్లే యాత్మకు కారయితృత్వమెందులకు సంభవింపదని శంకింపజనదు. అట్లు కారయితృత్వ మాత్మకున్నచో ప్రాణులకును, ఆత్మకు సాన్నిధ్యము నిత్యమగుటనెల్లపుడు సర్వులకు ప్రవృత్తియే సంభవించెడిని. అట్లు కాన్పించనందున నాత్మకు కారయితృత్వముకూడ యప్రామాణికమే యని "న కర్తృత్వం" అనుశ్లోకముచే బోధించుచుండెను.

"ప్రభుః" ప్రకర్షగ తానే సర్వస్థలములయందు భాసించువాడు గాన ప్రభువనిపించుకొనును. లేకసర్వమును ప్రకర్షగ భాసింపజేయువాడు గాన ప్రభువు. లేక సర్వాత్మగ తానే భాసించువాడు గాన ప్రభువు. అట్టియాత్మ "లోకస్య" ప్రాణికి కర్తృత్వమునుగాని, కర్మయందు ప్రవృత్తినిగాని సృజింపడు. అనగా యేప్రాణిని ప్రవర్తింపజేయడు. అట్లే "కర్మాణి" కర్మయనగా కర్త కత్యంతము క్రియచే బొందుట కిష్టతమమగునది. అట్టి ఘటపటాదిరూపమగు కర్మలను, అనగా యిష్టప్రదము, అనిష్టప్రదము క్రియచే బొందుటకు యోగ్యమగునట్టి వస్తువును సంపాదింపడు. ఆయా ప్రాణులచే శుభాశుభకర్మ ఫలమగు సుఖదుఃఖముల ననుభవింపజేయడు.

ఆత్మకు కారయితృత్వము, భోజయితృత్వములు లేనిచో నిక కారయిత, ప్రాపయిత, భోజయిత, యెవడను శంకను "స్వభావస్తు ప్రవర్తతే" అనువాక్యముచే దొలగించుచుండెను.

స్వయముగనే సర్వమును భావనచేయునది గాన స్వభావమనబడును. లేక తానే భావనచేయించునది గాన స్వభావమనిపించుకొనును. వాసనామయమగు ప్రకృతియే ప్రవర్తింపజేయును. అనగా కర్మరూపమగు ప్రకృతియే ఇష్టానిష్టములను సంపాదించి ప్రాణులచే సుఖదుఃఖముల ననుభవింపజేయును. ఆత్మయన్నవో స్వయముగ నవిక్రియుడై ప్రాణి ప్రకృతి తచ్చేష్టాతత్సుఖదుఃఖానుభూతులకు సాక్షియే యగును. ॥౧౪॥

శ్రీధరీయము:— "ఏష ఏవ సాధు కర్మ కారయతి తం యమేభ్యో లోకేభ్య ఉన్నినీషతే । ఏషఏవాసాధు కర్మకారయతి తం య మేభ్యో లోకేభ్యోఽధోనినీషతే" పరమేశ్వరు డీలోకమునుండి యెవరిని యూర్ధ్వముగ తీసుకువెళ్ళుట కిచ్ఛయించునో వానిచే పుణ్యకర్మలను చేయించును. యెవరినీలోకములనుండి క్రిందకు తీసుకువెళ్ళుట కిచ్ఛయించునో వానిచే పాపకర్మలను చేయించును, అనుశ్రుతిచే శుభాశుభకర్మలందు

శాంకరభాష్యమ్:—

ప్రవృత్తిం కుర్వన్ కారయంశ్చ ప్రవర్తత ఇత్యుచ్యతే—స్వభావస్తు స్వో భావస్స్వభావోఽవిద్యాలక్షణా ప్రకృతి ర్మాయా ప్రవర్తతే దైవీ హీత్యాదినా వక్ష్యమాణా । ॥౧౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ప్రవర్తించుచున్నది? అనెదవా? చెప్పెద వినుము. స్వభావము అనగా అవిద్యారూపము "దైవీహ్యేషా" అనిసప్తమాధ్యాయమున చెప్పబడు ప్రకృతి శబ్దవాచ్యమగు మాయయే కర్తృత్వ కారయితృత్వ రూపమున బ్రవర్తించుచున్నది. ॥౧౪॥

పరమేశ్వరునిచే కర్తగ ప్రయుక్తుడగు పురుషుస్వతంత్రుడు కాడు. అట్టి యస్వతంత్రుడగు వాడెట్లు శుభాశుభకర్మల బరిత్యజించును? పరిత్యజించలేడు. మఱియు పరమేశ్వరునిచేతనే జ్ఞానమార్గమునందు ప్రయుజ్యమానుడై శుభాశుభకర్మలను బరిత్యజించునెనెదవా? అట్లగుచో వైషమ్య నైర్ఘృణ్యములచే నీశ్వరుడు ప్రయోజకకర్త యగుటవలన నీశ్వరునకు కూడ పుణ్యపాపసంబంధముండవలసివచ్చునను శంకను "న కర్తృత్వం" అనునదిమొదలగు రెండు శ్లోకములచే దొలగించుచుండెను.

ఈశ్వరుడు జీవలోకమునకు కర్తృత్వాదికమును సృజింపడు. మరేమన జీవస్వభావమగు యవిద్యయే కర్తృత్వాదిరూపమున ప్రవర్తించును. అనాద్యవిద్యాకామవశమున బ్రవృత్తిస్వభావముగల జీవలోకమును యీశ్వరుడే కర్మలయందు నియోగించును. కానిస్వయముగ యీశ్వరుడే జీవునకు కర్తృత్వాదికమును పుట్టించడు. కాన యీశ్వరునకు వైషమ్యనైర్ఘృణ్యములు లేవు. కనుకనే ప్రయోజకకర్తృత్వముగూడ సంభవింపదు. కనుకనే పుణ్యపాపసంబంధము గూడ సంభవింపవలసివచ్చునను శంకయుతొలగింపబడెను ॥౧౪॥

భాష్యోత్కర్షదీపిక:— "స్వస్మిన్నేవ ఆరోపితా సత్తా అస్యేతి స్వభావః" తనయందారోపితమగు సత్తగల యంతఃకరణమే స్వభావము. అట్టి యంతఃకరణమే కృత్యములకొఱకు, ముక్తికొఱకు ప్రవర్తించుచున్నది. అని కొందరువ్యాఖ్యానించిరి. అంతఃకరణముగూడ ప్రకృత్యధీనమగు ప్రవృత్తిగలది కాన కాంక్షితమగు నిట్టి క్లిష్టకల్పన యన్యాయముగాన నిట్టివ్యాఖ్యానము గ్రహింపదగినది కాదు. ॥౧౪॥

పరమార్థప్రపా:— "జానామి ధర్మం నచ మే ప్రవృత్తిః జానా మ్యధర్మం. న చ మే నివృత్తిః" ధర్మము నెరుగుదును కాని నాకాధర్మమందు ప్రవృత్తిలేదు. అధర్మమును గూడ నేనెరుగుదును కాని నాకా యధర్మమునందు నివృత్తియు లేదు. అని చెప్పబడుటచే అస్వతంత్రుడగు పురుషునకు "నైవకుర్వన్న కారయన్" ఇత్యాదికముచే స్వాతంత్ర్యమెట్లు చెప్పబడెను. పురుషునకు స్వాతంత్ర్యములేదు. ఈశ్వరునకే ప్రయోజకకర్తృత్వమునెదవా? "ఈశ్వరుడు సదసత్కార్య ప్రవర్తకుడగుటచే నస్మదాదులకువలె నీశ్వరునకు కూడ విషమత్వము ప్రాప్తించెడిని" అనుశంకను తొలగించుటకు "నకర్తృత్వం" అని చెప్పబడెను.

ఈశ్వరుడును జీవలోకమునకు కర్తృత్వమును, కర్మలను, కర్మఫలసంయోగమును సమకూర్చడు. మఱేదనిన? అనాద్యవిద్యాగుణోత్పన్నసదసత్సంస్కార రూపమగు స్వభావమె లోకములందు ప్రవృత్తిజనకమగుచున్నది. అట్టిస్వభావమే యీశ్వరానుగ్రహ, నిగ్రహరూపమని కల్పింపబడుచున్నది. ॥౧౪॥

నీలకంఠీయము:— భృత్యునివలె నాత్మకు కర్తృత్వముకాని, ప్రభువువలె కారయితృత్వముకాని లేకుండుగాక, వికారములేని యయస్కాంతము లోహమునందు చలనాదులను కలుగజేయుటులను వికారియగు నాత్మ కర్త్రాది ధర్మములుగల యహంకారాదులకు ప్రవర్తకమగుగాక యను యాశంకను "నకర్తృత్వం"అను శ్లోకముచే తొలగించుచుండెను. కర్తృత్వమహంకారనిష్ఠము. వచనాదానవిసర్గాదులు శ్రవణదర్శనాదులు యింద్రియనిష్ఠధర్మములు. "లోక్యతే ప్రకాశ్యతే ఇతి లోకః" జడసర్గము. సూర్యుడెట్లస్మదాదులకు ప్రకాశకుండైనను కర్మాదులయందు ప్రవర్తకుడు కాడో, అట్లే చిదాత్మయు జడవర్గమునకు ప్రకాశకుడైనను ప్రవర్తకుడు కాడు. ఈలోకమునకు కర్మఫలసంయోగమునుకూడ సృజించడు. మరేమనిన? స్వభావానుగుణముగ వాడు ప్రవర్తించును. సూర్యోదయమయినచో కమలమునకు వికా

గీ॥ నాఽఽదత్తే కస్యచి త్పాపం నచైవ సుకృతం విభుః ।
అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః ॥ ౧౫॥

పదవిభాగము:— న- ఆదత్తే- కస్య- చిత్- పాపం- న- చ- ఏవ- సుకృతం- విభుః- అజ్ఞానేన- ఆవృతం- జ్ఞానం- తేన- ముహ్యన్తి- జన్తవః । ॥౧౫॥

ప్రతిపదార్థము:— విభుః = పరమేశ్వరుఁడు; కస్య చిత్ = ఏభక్తునియొక్కయు; పాపం = పాపమును; నాదత్తే = స్వీకరించడు; సుకృతం = (భక్తసమర్పితమగు) పూజాదికమును; నాదత్తే = (ఈశ్వరసమావృత్తము) స్వీకరించడు; అజ్ఞానేన = అజ్ఞానముచే; జ్ఞానం = వివేకవిజ్ఞానము; ఆవృతం = కప్పఁబడినది; తేన = ఆయజ్ఞానముచే; జన్తవః = సంసారులు; ముహ్యన్తి = నేను చేయుచుంటిని, నేను నడచుచుంటిని, నేను భోజనముసేయుచుంటిని" అని మోహమును పొందుచుండిరి ॥౧౫॥

శాంకరభాష్యమ్.—

పరమార్థతస్తు— నాదత్తే నచ గృహ్ణాతి భక్తస్యాపి కస్యచిత్పాపం న చైవాదత్తే సుకృతం భక్తైః ప్రయుక్తం విభుః । కిమర్థం తర్హి భక్తైః పూజాదిలక్షణం యాగదానహోమాదికం చ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కర్తృత్వభోక్తృత్వాదు లాత్మ కవిద్యాకృతములని చెప్పఁబడెను. ఇపుడు ఈశ్వరునియందు సంన్యస్తమగు సమస్తవ్యాపారములు కలిగినట్టియు, ఈశ్వరుఁడే శరణగా గలిగినట్టి భక్తునియొక్క దురితమునుకాని, సుకృతమునుకాని, భగవంతుడు మదేకశరణుడై మత్ప్రీతి

నయు కలుపుటకు ముకుళీభావము స్వభావము. అట్లే యాత్మ ప్రకాశించుచుండ ఘటాదులు చలించవు. మనుష్యాదులు చలించును ఆత్మయైతే దేనికిని ప్రవర్తకుడును కాదు నివర్తకుడు కాదు. అది యెట్లనిన? అయస్కాంత మప్రవర్తక మగును. ఆయస్కాంతసాన్నిధ్యముచే నయస్సు (ఇనుము) చలించును అట్లే ఆత్మానాత్మలకు సంబంధము లేనందున నాత్మ ప్రవర్తకము కాదు. ఆత్మ ప్రకాశించుచుండ జడములకు క్రియలేకుండుటయు, మనుష్యాదులు చలించుటయు స్వభావమని గ్రహింపవగును ॥౧౪॥

—: ౫వ అధ్యాయము— ౧౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— "ఏష ఉహ్యేవ సాధు కర్మ కారయతి తం య మున్నినీషతే । ఏష ఏవాసాధు కర్మ కారయతి తం య మధో నినీషతే । ఇత్యాదిశ్రుతులు, "అజ్ఞో జంతు రనీశోఽయ మాత్మనస్సుఖదుఃఖయోః । ఈశ్వరప్రేరితో గచ్ఛే త్స్వర్గంవా శ్వభ్ర మేవ వా" అజ్ఞుడగు జీవుడు తన సుఖదుఃఖములకసమర్థుడై యీశ్వరప్రేరితుడై స్వర్గమును కూర్చిగాని. నరకమును గూర్చిగాని వెళ్ళును. అనెడి స్మృతులు జీవేశ్వరులకు కర్తృత్వకారయితృత్వములను, భోక్తృత్వ భోజయితృత్వములను బోధించుచున్నవి. అట్టి కర్తృత్వకారయితృత్వములవలనను, భోక్తృత్వభోజయితృత్వములవలనను జీవేశ్వరులకు పాపపుణ్యలేపము సంభవించుచుండ "స్వభావస్తు ప్రవర్తతే" స్వభావము ప్రవర్తించుచున్నది. అని చెప్పుట యెట్లు సమంజసమగును అను శంకను "నాదత్తే" అను శ్లోకముచే తొలిగించుచుండెను.

పరమార్థమువలన జీవునకు కర్తృత్వము లేమింజేసి పరమేశ్వరునకు కారయితృత్వము లేమింజేసి పరమేశ్వరుఁడు పరమార్థముగ నేజీవులయొక్కయు పాపములను, పుణ్యములను స్వీకరించడు.

అట్లగుచో పైనుదహరించబడిన శ్రుతిస్మృతులు, వ్యవహారము లెట్లు ప్రమాణములగునను శంకను "అజ్ఞానేన" అను వాక్యముచే తొలిగించుచుండెను. ఆవరణవిక్షేపశక్తిగలిగినట్టియు, మాయ యను పేరుగల యనృతమగు తమస్సుచే జీవేశ్వర జగద్భేద భ్రమాధిష్ఠానము, నిత్యము, స్వప్రకాశము, సచ్చిదానందరూపము, అద్వితీయమువగు పరమార్థసత్యము కప్పబడనది. అట్టి స్వరూపావరణముచే జననశీలురగు వస్తు

శాంకరభాష్యమ్.—

సుకృతం ప్రియుజ్యత ఇత్యాహ— అజ్ఞానే నావృతం జ్ఞానం వివేకవిజ్ఞానం తేన ముహ్యంతి కరోమి కారయామి భోక్ష్యేభోజయామీత్యేవం మోహం గచ్ఛంత్యవివేకిన స్సంసారిణోజంతవః

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నిమిత్తము కర్మమును చేయుచున్నాడు కాన నీభక్తుఁడు నాచే యనుగ్రహింపదగినవా" డను జ్ఞానముకలవాడై భక్తానుగ్రహార్థము స్వీకరించును. అనిన పరమార్థమువలన నాపరమేశ్వరుఁడును యవిక్రియుడే యగుటవలన భక్తునియొక్క పాపమునూ గ్రహించడు. భక్తులచే నాచరింపఁబడినపూజాదికమునూ గ్రహింపడు.

అట్లగుచో భక్తులు పూజాదికమును, యాగదానహోమాదికము నెందుల కాచరించెదరు ? అనుశంకను "అజ్ఞానేన" అను యుత్తరార్థముచే దొలగించుచుండెను. వివేకజ్ఞానమజ్ఞానముచే గప్పబడెను. అందుచే సంసారులు నేను చేయుచుంటిని, నేనుచేయించుచుంటిని, నేనుభోజనముచేయగలను, నేనుభోజనముచేయుచుంటిని అని మోహమును పొందుచుండిరి.

స్వరూపజ్ఞానములేనట్టి జీవులు "ముహ్యన్తి"ప్రమాత, ప్రమేయము, ప్రమాణము, కర్త, కర్మ, కరణము, భోక్త, భోగ్యము, భోగము అనెడి నవవిధసంసారరూపమగు మోహమును (అది లేనిదానియందు తదవభాసరూపమగు విక్షేపమును) పొందుచుండిరి. అకర్త, అభోక్త, పరమానందరూపము, అద్వితీయము. నగు ఆత్మయొక్క స్వరూపాదర్శనమువలన జీవేశ్వరజగద్భేదభ్రమ మూఢులకు ప్రతీయమానమగుచున్నది. అట్టి యవస్థయందే మూఢప్రత్యయము ననువదించుచు పైశ్రుతిస్మృతులు వాస్తవాద్వైతబోధకవాక్యములకు శేషభూతములై ప్రమాణములగును. కాన నాశ్రుతిస్మృతుల కప్రామాణ్యము ప్రాప్తించదు. ॥౧౫॥

శంకరానందీయము:— "ఏషఏవసాధు కర్మకారయతి। సత్త్వస్యేషప్రవర్తకః । ఈశ్వరస్సర్వభూతానాంసర్వాధిపత్యంకురుతేమహాత్మా । ధర్మావహంపాపనుదంభగేశం। వరదం దేవమీడ్యం । ప్రభుఃప్రీణాతి విశ్వభుక్ ।" ఇత్యాదిశ్రుతిస్మృతులచే పరమాత్మకు కర్తృత్వ, కారయితృత్వ, ధర్మావహత్వ, పాపనోదకత్వము, పూజాదులచే సంతోషించుట చెప్పబడుచున్నవి. ఇట్లుపరమాత్మకు కర్తృత్వాదులు చెప్పబడుచుండ "నకర్తృత్వం నకర్మాణి" అనుశ్లోకముచే శ్రుతిస్మృత్యుక్తధర్మాభావ మెట్లు చెప్పబడెనని శంకింపజనదు. శ్రుతిస్మృతులచే ఆత్మయందుపాధికృతమగు కర్తృత్వాదికము నారోపించియే చెప్పబడెను. అట్లెందుకు చెప్పబడెనందువా: ముముక్షువులకు సత్వశుద్ధి నిమిత్తమై పరమేశ్వరోపాసనయందు ప్రవృత్తిసిద్ధించుటకై చెప్పబడెను. కాని పరమేశ్వర యాథార్థ్యము మాత్రము చెప్పబడలేదు. వస్తుగతినివిచారించినచో పరమాత్మ కూటస్థుడు, అసంగుడు, చిద్రూపుడు, నగుటవలన నతనియందు కర్తృత్వముకాని, కారయితృత్వముకాని, ఆదానము (స్వీకరించుట) కాని సంభవింపదు. ఈవిషయమునే "నాదత్తే" అను శ్లోకము స్పష్టపరచుచున్నది. పరమాత్మనిరవయవుడు, నిష్క్రియుడునగుటవలన సర్వవ్యాపకుడు. అట్టిపరమాత్మ భక్తునియొక్కగాని, యితరునియొక్కగాని, పాపమును బ్రాహ్మణుడు సాలగ్రామమును గ్రహించునట్లు గ్రహింపడు. "హరిర్హరతి పాపాని దుష్టచిత్తై రపి స్మృతః" అనేకజన్మార్జితపాపసంచయం హరత్యశేషం స్మృతమాత్రఏవ" ఇత్యాదివాక్యములు భక్తులచే చేయబడిన పాపములను భగవానుడు హరించునని బోధించుచుండ పరమేశ్వరు డెవనిపాపములనూ స్వీకరింపడని చెప్పుట యెట్లుపొసగును! సత్యమే పైనుదహరింపబడిన వాక్యములు నీవుచెప్పినట్లు బోధించుచున్నవి. కాని వాటిఅభిప్రాయము వేరు. అదేదనిన? పాపాత్ముడు పరమేశ్వరనామోచ్చారణము జేసిన అట్టి నామోచ్చారణమే వాడాచరించిన పాపములకు ప్రాయశ్చిత్తమై వానిచే నాచరించబడిన పాపములను తొలగించునని యభిప్రాయము. అంతియేకాని అట్టిపాపముల నన్నిటిని వికారియై పరమేశ్వరుడు స్వీకరించునని యాశయముకాదు. "తస్మాత్సంకీర్తనం శంభోర్జగన్మం

గలమంహసామ్ । మహతామపి కౌరవ్య విద్ధ్యైకాన్తికనిష్కృతిమ్" "ఏకా వినిష్కృతి శ్శంభో స్సకృదేవ హి కీర్తనమ్" ఇత్యాది వాక్యములచే పైజెప్పిన విషయము స్పష్టమగుచున్నది. అట్లుకాక పరమేశ్వరుడు భక్తుని పాపములనే గ్రహించుననిన పరమేశ్వరునకు నిర్వికారిత్వప్రతిపాదకానేకశ్రుతులకు విరోధము ప్రాప్తించెడిని. మఱియు భక్తిచే సమర్పింపడిన యేభక్తునియొక్కయు శ్రౌతస్మార్తకర్మానుష్ఠానజన్యమగు పుణ్యముగూడ అగ్నిహోత్రిడాహుతిని గ్రహించునట్లు పరమేశ్వరుడు గ్రహింపడు. "అట్లగుచో ధర్మావహం పాపనుదం వరదం దేవమీఢ్యమ్" ప్రభుం ప్రీణాతి" "పత్రం పుష్పం ఫలం తోయం యో మె భక్త్యా ప్రయచ్ఛతి । తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః" ఇత్యాదివాక్యముల కప్రామాణ్యము ప్రాప్తించెడినని శంకింపజనదు. సత్త్వశుద్ధిని కోరెడి ముముక్షువునకు పరమేశ్వరోపాసనయందు రుచినికలిగించుటయే ఆవాక్యములకు తాత్పర్యము. వాయవ్యపశ్వాలంభనమందు రుచిపుట్టించు "వాయుర్వై క్షేపిష్ఠా దేవతా" ఇత్యాద్యర్థవాద వాక్యములు వాయవ్యపశ్వాలంభనము శ్రేష్ఠమని విధేయప్రాశస్త్యప్రతీతిజనన ద్వారా ప్రమాణములగునట్లు పైనుదహరింపబడిన వాక్యములుగూడ పరమేశ్వరోపాస్తియందు తన్మహత్త్వప్రతిపాదనాద్వారా యభిరుచిని గలిగించుటవలన ప్రమాణములే యగును.

పరమేశ్వరుడే పుణ్యమును గ్రహింపనిచో విద్వాంసులు అవిద్వాంసులుగూడ తమచే నాచరించబడిన స్నానసంధ్యానుష్ఠానయజ్ఞదానాదికమువలనజనించిన ఫలమును పరమేశ్వరున కర్పించుచుండిరి. దానిని పరమేశ్వరుడు గ్రహించుచుండెను. అనువిషయమెట్లుపొసగుననని శంకింపజనదు. అట్టివారు వేదాన్తవిచారమువలన జనించెడి జ్ఞానములేనివారు. కనుకనే యట్లుచేయుచుండిరి. అనువిషయమును "అజ్ఞానే నావృతం జ్ఞానం" అనువాక్యముచే స్పష్టపరచుచుండెను.

"జ్ఞానం" "ఆత్మ దేహేంద్రియాదులకంటె భిన్నము, అవిక్రియము, చిద్రూపము, పరిపూర్ణము, అఖండానందైకరసస్వరూపము" అని తెలిసికొనుటయే జ్ఞానము. తద్విపరీతమజ్ఞానము. అట్టి యజ్ఞానముచే పైనిజెప్పబడిన జ్ఞానము రాహువుచే సూర్యబింబము కప్పబడినట్లు కప్పబడెను. కాన సర్వప్రాణులు పరమాత్మతత్త్వమును తెలిసికొనకపోవుటచేతనే "నేను" నాసంబంధమైనది." అను యహంకార మమకారములచే వేనొసగినదానిచే పరమేశ్వరుడు సంతోషించును; సంతోషించి నేను కోరినదానిని నాకిచ్చును. దానిని నేను భుజించగలను; భుజింపజేయగలను" అనిమోహమును జెందుచు పరతత్త్వము నెఱుంగనివారై సంసారసముద్రమునందు మునుగుచుండిరి.

శ్రీధరీయము:— భక్తుల ననుగ్రహించునట్టియు, అభక్తులను నిగ్రహించునట్టి పరమేశ్వరునకు వైషమ్యము సంభవించుచున్నది. అట్టి పరమేశ్వరున కాప్తకామత్వమెటుల ప్రాప్తించునను శంకను "అజ్ఞానేన" అనువాక్యముచే తొలగించుచుండెను.

"నిగ్రహముకూడ దండరూపమగు నీశ్వరానుగ్రహమే" అను యజ్ఞానముచేతను "పరమేశ్వరుడు సర్వసముడు" అను జ్ఞానమును కప్పిపుచ్చి యాహేతువుచేతనే జీవులు భగవంతునియందు వైషమ్యమును తలచుచుండిరి.

నీలకంఠీయము:—"ఏష హ్యేవ సాధుకర్మ కారయతి తం య మేభ్యో లోకేభ్య ఉన్నినీషతే ఏష హ్యేవాఽసాధు కర్మ కారయతి తం యమధో నినీషతే" (ఈయాత్మయే యెవరిని యూర్ధ్వలోకములను పొందించుయిచ్ఛకలవాడగునో అట్టివానిచే పాపకర్మలను చేయించును) అను శ్రుతి పరమేశ్వరునియందు కారయితృత్వము బోధించుచుండ "స్వభావస్తు ప్రవర్తతే" స్వభావమే ప్రవర్తించుచున్నదనిఎట్లు చెప్పెదవనుశంకను "నాదత్తే" అను శ్లోకముచే దొలగించుచుండెను.

పరమాత్మ విభువు నిష్క్రియుడగుటవలన కారయితృత్వము లేమింజేసి యెవనియొక్క పాపమును కాని, పుణ్యమునుకాని స్వీకరింపడు సక్రియుండే ప్రవర్తకుడగును. అట్టివాడే తదీయమగుపుణ్యముకాని పాపమును కాని పొందును. ఈయాత్మయట్టివాడుకాడు. సూర్యునివలె ప్రకాశించునుకాని

గీ॥ జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశిత మాత్మనః ।
తేషా మాదిత్యవ జ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥ ॥౧౬॥

పదవిభాగము:—జ్ఞానేన- తు- తత్- అజ్ఞానం- యేషాం- నాశితం- ఆత్మనః—తేషాం- ఆదిత్యవత్- జ్ఞానం- ప్రకాశయతి- తత్- పరమ్ ॥ ॥౧౬॥

ప్రతిపదార్థము:— యేషాం = యెవరియొక్క; ఆత్మనః = ఆత్మవిషయకమైన; తత్ = ఆ; అజ్ఞానం = అజ్ఞానము; జ్ఞానేన = ఆత్మజ్ఞానముచే; నాశితం = నశింపజేయబడెనో; తేషాం = వార్లకు; జ్ఞానం = ఆత్మజ్ఞానము; ఆదిత్యవత్ = సూర్యునివలె; తత్ = ఆ; పరం = పరమార్థతత్త్వమును; ప్రకాశయతి = ప్రకాశింపజేయుచున్నది ॥౧౬॥

తచే ప్రకాశింజేయబడు కర్త్రాదుల కర్మచే సంబంధించబడడని భావము. ఈయాత్మకు కారయితృత్వము కూడ సూర్యునివలె సత్తామాత్రముచేతనే యనిగ్రహింపవగును. (సూర్యుడుప్రకాశించుచుండ ప్రాణులు తమతమకృత్యములను నెరవేర్చుకొనెదరు, అట్టికర్మలయందు సూర్యునకు కారయితృత్వముకలదా ? లేదు. అయినను సూర్యప్రకాశ యున్నప్పుడే కర్మల నాచరించుటచే సూర్యునకు కారయితృత్వము కలదనెదరు. అది సూర్యుని సత్తామాత్రముచేతనే కాని వాస్తవికముగ సూర్యునికి కారయితృత్వము లేదు. అట్లే యాత్మకుకూడ స్వసత్తామాత్రముచేతనే కారయితృత్వమని గ్రహింపదగును. కాన శ్రుతికి విరోధములేదు.

అట్లగుచో యీశ్వరారాధనార్థము కర్మల నెందులకు చేసెదరు? ఈశ్వరారాధనార్థము కర్మల నాచరింపనిచో భయపడెదరు. అనుశంకను "అజ్ఞానే నావృతం" అనుదానిచే తొలగించుచుండెను.

సార్వభౌముడగు మహారాజునకు "నేనుసర్వేశ్వరుడను" అనుజ్ఞానము నిద్రాసంబంధమగు నజ్ఞానముచే నావరించబడు నపుడు అట్టిసార్వభౌముడు వివిధమగు పరరాజ్యములను గొప్ప సంకటశతములను చూచును. ఎంత ఆశ్చర్యము ! "నేను దీనుడనైతిని, దుఃఖితుడనైతిని" అనిమోహపడును, అట్లేయాజీవులును తనకు "అహంబ్రహ్మాస్మి"అను ప్రమాణముచే సిద్ధించెడిబ్రహ్మభావమునుయెరుంగనివారై యీశ్వరుని కంటెతనను వేరుగతలచువారై 'యీశ్వరుడు సేవ్యుడు, నేను సేవకుడను' అని యీశ్వరునకు తనకు సేవ్యసేవకభావమునుచూచుచు మోహపడుచుండిరి. ఈవిషయమునే "అథ యోఽన్యాందేవతా ముపాస్తేఽన్యోఽసావన్యోహమస్మీతిన సవేదయథా పశురేవ సదేవానాం "ఎవడు నేనువేరు దేవతవేరని యభిప్రాయము కలవాడై యన్యదేవత నుపాసించునో వాడాత్మతత్త్వమును తెలిసినవాడుకాడు. అట్టివాడు మనచే నొసగబడు తృణజలాదులను స్వీకరించి పశువెట్లు సంతసించునో అట్లేదేవాదులచే నివ్వబడు యాహారాదుల నుస్వీకరించి యంతమాత్రముచే తృప్తుడై సంతసించును. అనగా నట్టి యాత్మస్వరూపానభిజ్ఞుడుకూడ పశుతుల్యుడని శ్రుతియు బోధించుచున్నది. "ఏవహ్యేవ"అను శ్రుతియు భ్రాంతజనవ్యవహారవిషయమే. ॥౧౫॥

—♦ ౫వ అధ్యాయము — ౧౬వ శ్లోక వ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— అజ్ఞానముచే జ్ఞానమావరింపబడినచో సర్వులు అనాద్యజ్ఞానావృతులగుటంజేసి యెవరికిని సంసారనివృత్తి లేకపోయెడిననుశంకను"జ్ఞానేన"అనుశ్లోకముచే తొలగించుచుండెను

ఆవరణవిక్షేపశక్తులు కలది, అనాది, అనిర్వాచ్యము, అనృతము, అనర్థసమూహమునకు కారణము ఆత్మయే యాశ్రయముగాగలది. ఆత్మవిషయకము అజ్ఞానము. అట్టియజ్ఞానము అవిద్య, మాయా అనుశబ్దములచేజెప్పబడును. అట్టియజ్ఞానము జ్ఞానేన గురూపదిష్ట వేదాన్త మహావాక్యజన్యము, శ్రవణమననిదిధ్యాసనపరిపాకమువలన నిర్మలమైన యంతఃకరణవృత్తిరూపము. నిర్వికల్పకసాక్షాత్కారరూపముశోధితతత్త్వంపదార్థాభేదరూప శుద్ధసచ్చిదానందాఖండైకరసవస్తుమాత్రవిషయకమునగు జ్ఞానముచే "యేషాం" సాధనసంపన్నులు, భగవదనుగృహీతులునగు యేముముక్షువుల "తదజ్ఞానం" యాయజ్ఞానము శుక్తియందు రజ

శాంకరభాష్యమ్.—

జ్ఞానేనేతి । జ్ఞానేన తు యేనాజ్ఞానేనావృతా ముహ్యంతి జంతవ స్తదజ్ఞానం యేషాం జంతూనాం వివేకజ్ఞానే నాత్మవిషయేణ నాశిత మాత్మనో భవతి తేషా మాదిత్యవ ద్యథాదిత్య స్సమస్తం రూపజాత మవభాసయతి తద్వజ్జ్ఞానం జ్ఞేయం వస్తు సర్వం ప్రకాశయతి తత్పరం పరమార్థతత్త్వమ్ । ॥౧౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఏ యజ్ఞానముచే నావరింపఁబడినవారై సంసారులు మోహమును పొందుచుండిరో, అట్టి వారల యాత్మవిషయకాజ్ఞాన మాత్మజ్ఞానముచే నశింపచేయఁబడునో అట్టివారలకు సూర్యుఁడు నిఖిలరూపజాతమును ప్రకాశింపజేయునటుల యాత్మజ్ఞానము జ్ఞేయమగు నిఖిలవస్తువును, అనగా ప్రసిద్ధమగు పరమార్థతత్త్వమును ప్రకాశింపఁజేయును. ॥౧౬॥

శుక్తియందు రజతమువలె కాలత్రయమునం దసత్తయై, అసత్తగుటచే నధిష్ఠానచైతన్యమాత్రత్వమును పొందించఁబడి శుక్తిజ్ఞానముచే శుక్త్యజ్ఞానము నశించునో అట్లే నశించును. సూర్యుఁడు తానుదయించుట మాత్రముచేతనే నిరవశేషముగ తమస్సును నివర్తింపజేయును. ఏసహాయాంతరము నపేక్షింపడు. అట్లేశుద్ధ సత్త్వపరిణామరూపమగుటఁజేసి బ్రహ్మజ్ఞానముకూడ వ్యాపకప్రకాశరూపము, తానుదయించినంతమాత్రముననే సహకార్యంతరము నపేక్షింపకయే కార్యముతోగూడిన యజ్ఞానమును నివర్తింపఁజేయుచు సత్య జ్ఞానానందాదిరూపము, సజాతీయ విజాతీయ స్వగతభేదశూన్యము నగు పరమాత్మతత్త్వమును ప్రతిఛాయాగ్రహణమాత్రరూపమగు కర్మాంతరముచేతనే అభివ్యక్తము జేయుచున్నది.

ఇచట "అజ్ఞానం" అను శబ్దమునకు జ్ఞానాభావమని యర్థమా? లేక యజ్ఞానమనగా సవిషయకము, భావరూపము నగు నొకానొకపదార్థమని యర్థమా? అభావరూపమే యన్నచో నట్టి యభావము దేనిని యావరింపలేదు. మఱియు జ్ఞానాభావరూపమగు యజ్ఞానము స్వభావముచే నాశరూపమగుటంజేసి జ్ఞానముచే నశింపదు. కాన సవిషయకమగు భావరూపమే యజ్ఞానమని యొప్పుకొనవలయును. దీనినే "అజ్ఞానే నావృతం, జ్ఞానేన నాశితం" అనువాక్యద్వయచే స్పష్టపరచెను. అభావరూపమగునది దేనికిని ఆవరకము కాదు. జ్ఞానముచే నశించునదియు కాదు. "అజ్ఞానే నావృతం" అనిచెప్పుటవలన జ్ఞానమునకజ్ఞాన మావరకమని చెప్పుటచేతను "జ్ఞానేన నాశితం" అని చెప్పుటచే జ్ఞానముచే నశించునది యని చెప్పుటవలనను అజ్ఞానమభావరూపము కాదు. సవిషయకమగు భావపదార్థ మేయనిస్పష్టమగుచున్నది. ఇదియే భగవన్మతము. దీనిని విస్తారముగ దెలిసికొనతలచినవారు నాచే రచియింపబడిన యద్వైతసిద్ధిని గమనింపుడు.

"యేషాం" అని బహువచనముచే యట్టిజ్ఞానము సర్వులకు కలుగదు. యెవరికో కొందఱికే కలుగునను నియమము చూపబడెను. ఈవిషయమునే "తద్యో యో దేవానాం ప్రత్యబుధ్యత స ఏవ తదభవత్తథర్షీణాం తథా మనుష్యాణాం తదిద మప్యేతర్హి య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి స ఇదం సర్వం భవతి" ఈశ్రుతియు బోధించుచున్నది. మరియు నీశ్రుతియే యజ్ఞానము యద్విషయకము యేది యాశ్రయముగా కలదో తద్విషయకము తదాశ్రయకము నగు ప్రమాణజన్యజ్ఞానమువలన నట్టి యజ్ఞానము నశించునను న్యాయప్రాప్తమగు నియమమును సూచించుచున్నది.

అందజ్ఞానగతమగు యావరణము— సత్తున కసత్త్వాపాదకమనియు, భాసించుదానికభావాపాదకమనియు రెండువిధములు. ఆరెంటిలో సత్తునకసత్త్వాపాదకమగు యావరణము పరోక్షాపరోక్షసాధారణ ప్రమాణజ్ఞానమాత్రమువలన నివర్తించును. ధూమముచే పర్వతమునందు వహ్నినూహించుట యనుమితి యనఁబడును. అట్టి యనుమితి కలవానికి "పర్వతమునందువహ్నిలేద అను భ్రమ తొలగును. అట్లే "సత్యం

శాంకరభాష్యమ్—

జ్ఞానమనంతం బ్రహ్మాస్మి" అనుదానిచే పరోక్షజ్ఞానముండినను "బ్రహ్మలేదు" అను భ్రమ నివర్తించును బ్రహ్మము కలదు కాని భాసించుటలేదు అనెడి భ్రమజనకము రెండవదియగు అభానావరణము అదిబ్రహ్మ సాక్షాత్కారమువలననే నివర్తించును. అట్టి నిర్వికల్పకసాక్షాత్కారము వేదాన్తవాక్యములచేతనే జనించును. అను నిట్టివిషయముల నద్వైతసిద్ధియను గ్రంథమునందు దెలియనగును. ॥౧౬॥

శంకరానందీయము:— సర్వులు నజ్ఞానముచే నావరింపబడిన జ్ఞానము కలవారై యుండ ముముక్షువుల కాత్మజ్ఞానావిర్భావ మెట్లు సంభవించును? యెట్లు వారలకు ముక్తి సంభవించును? అని శంకింపజనదు. ఈశ్వర ప్రీతికొఱ కాచరించబడిన నిత్యనైమిత్తికకర్మల యనుష్ఠానముచే నెపుడు చిత్తపరిపాకము సంభవించునో అట్టితరి సమ్యజ్ఞ్జాన ముదయించును. ఆసమ్యగ్జ్ఞానమే యజ్ఞానమును నశింపజేసి పరతత్త్వమును ప్రకాశింపజేయును. అపుడు వారు ముక్తిని పొందుదురని "జ్ఞానేన తు" అనునది మొదలుగా గల రెండు శ్లోకములచే జెప్పుచుండెను.

జ్ఞానవ్యతిరిక్తమున కజ్ఞాననాశకత్వము సంభవింపదని సూచించుటకిచట "తు" అనిప్రయోగింపబడెను.

కర్మోపాసనలచే పరిపక్వమైన చిత్తముకలవారలకు శ్రవణాదులచే జనించిన యాత్మవిషయకజ్ఞానముచే "ఆత్మనః" జ్ఞానాజ్ఞానములు బుద్ధిధర్మములగుటవలన బుద్ధిసంబద్ధము, బుద్ధినిష్ఠము నగునది యజ్ఞానము. పటలముచే (పొంచే) ఆవృతి, అనావృతి చక్షుస్సుకేకాని ఘటమునకు కాదు. అట్లే జ్ఞానాజ్ఞానములు బుద్ధిధర్మములేకాని యాత్మధర్మములు కావు. అట్లగుచో "అహం" అనుప్రత్యయమే లేకపోయెడిని. యే యజ్ఞానముచే ప్రాణులు మోహపెట్టబడినవారై సంసారమును బొందుచునడిరో అట్టి బుద్ధిసంబంధి సర్వానర్థబీజము నగు యజ్ఞానము సూర్యోదయముచే చీకటివలె నశింపజేయబడునో అట్టి శుద్ధాత్మకు జనించిన యాయాత్మజ్ఞానము ఉదయించిన సూర్యుడు పదార్థములనెట్లు ప్రకాశింపజేయునో అట్లే సర్వవేదాన్తప్రసిద్ధము, సత్యజ్ఞానాదిస్వరూపము, ప్రత్యగభిన్నమునగు పరబ్రహ్మమును ప్రకాశింపజేయును. సూర్యప్రకాశచే నిది "స్థాణువే" అని జ్ఞానము కలిగినట్లు జ్ఞానప్రకాశచే "బ్రహ్మైవాహం" నేను బ్రహ్మస్వరూపుడనే అని తనను బ్రహ్మముగ దెలిసికొందురు. ॥౧౬॥

పరమార్థప్రప:— జ్ఞానులై మోహమును పొందరని 'జ్ఞానేనతు' అనుశ్లోకముదే బోధించుచుండెను.

పూర్వమునందు జ్ఞానావరక మజ్ఞానమని చెప్పబడెను. అట్టియజ్ఞానము యెవరికి పరమేశ్వరవిషయకమగు జ్ఞానముచే తేజస్సుచే తమస్సభిభూతమగున ట్లజ్ఞానము నశించునో వారల జ్ఞానము సూర్యుడువలె పరమేశ్వరుని ప్రకాశింపజేయును. ఎట్లాదిత్యతేజస్సు నిఖిలతమస్సును తిరస్కరించి ఆదిత్యుని ప్రకాశింపజేయునో అట్లే జ్ఞానము ఆవరకమగు యజ్ఞానమును తొలగించి పరమేశ్వరుని ప్రకాశింపజేయును.

లేక సూర్యకిరణములే మేఘరూపమై సూర్యునే కప్పివుచ్చును. కాని సూర్యునిచే నిచేయబడు దివసమున కుండు దినత్వమునుమాత్రము పొంగొట్టనేరవు. ఈవిషయమె "ఘనచ్ఛన్న దృష్టిర్ఘనచ్ఛన్న మర్కం యథా నిష్ప్రభం మన్యతే చాతిమూఢః" (మేఘచ్ఛన్నదృష్టిగల మూఢుడు మేఘచ్ఛన్నుడగు సూర్యుని కాంతిరహితునిగ తలచును) అని యీవాక్యమునందు జెప్పబడెను. పైవిషయమే యజ్ఞానమునందుండు నావరణశక్తికి యుదాహరణము. ఇట్లే యాత్మవిషయకమగు యజ్ఞాన మాత్మకే యావరకమగును. కాని యనుభూయమానమగు చిత్సంవిత్సుఖరూపత్వమునకుమాత్ర మభిభావకము కాదు. ఇదియే జ్ఞానోపాయము. వాజసనేయసంహితయందుండు "ఈశావాస్య మిదగ్ం సర్వం యత్కించ జగత్యాం జగత్ । తేన త్యక్తేన భుంజీథాః మాగృధః కస్య స్విద్ధనమ్ ॥ అను శ్రుతియు యీయర్థమునే స్పష్టపరచుచున్నది. ఈశ్రుతియందు శుక్తిరజతమువలె కాన్పించుచున్నట్టియు, నశ్వరము నగు నామరూపకర్మాత్మకమగు జగత్తును సత్యజ్ఞానాద్యైశ్వర్యములుగల పరమేశ్వరస్వరూపముచే నాచ్ఛాదింపవలెను. అనగా తిరస్కరింపవలెను. ఈశ్రుతియందు

శ్లో॥ తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః ।
గచ్ఛ న్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః ॥ ॥౧౭॥

పదవిభాగము:— తద్బుద్ధయః– తదాత్మానః– తన్నిష్ఠాః– తత్పరాయణాః– గచ్ఛన్తి– అపునరావృత్తిం– జ్ఞాననిర్ధూతకల్మషాః । ॥౧౭॥

ప్రతిపదార్థము:— తద్బుద్ధయః = ఆపరమాత్మవిషయకజ్ఞానముకలవారై; తదాత్మానః = ఆపరబ్రహ్మమే యాత్మగాగలవారై; తన్నిష్ఠాః=ఆబ్రహ్మమునందే యవస్థానముగలవారై; తత్పరాయణాః = ఆపరబ్రహ్మమెయుత్కృష్టమైనగతికలవారై యుండెదరో; తే = వారు; జ్ఞాననిర్ధూతకల్మషాః = జ్ఞాన = జ్ఞానముచే; నిర్ధూత= నశింపజేయబడిన; కల్మషాః = సంసారకారణమైన దోషముకలవారై; అపునరావృత్తిం = పునరావృత్తిరాహిత్యమును (మోక్షమును); గచ్ఛన్తి = పొందుచున్నారు. ॥౧౭॥

శాంకరభాష్యమ్:—

యత్పరం జ్ఞానం ప్రకాశితం తస్మిన్గతా బుద్ధిర్యేషాం తే తద్బుద్ధయ స్తదాత్మాన స్తదేవ పరం బ్రహ్మాత్మా యేషాం తే తదాత్మాన స్తన్నిష్ఠా నిష్ఠాభినివేశ స్తాత్పర్యం సర్వాణి కర్మాణి సంన్యస్య బ్రహ్మణ్యేవావస్థానం యేషాం తే తన్నిష్ఠా స్తత్పరాయణాశ్చ తదేవ పర మయనం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యత్పరమగు జ్ఞానము ప్రకాశితమో అట్టి బ్రహ్మమునందనేకసార్లనుష్ఠింపఁబడిన శ్రవణమననిధ్యాసనములచే ప్రవృత్తమగు సాక్షాత్కారముకలవారు. అట్లగుచో తెలిసికొనువాడొకడు, తెలియబడువాడొకడు అని చెప్పుటవలన జీవబ్రహ్మములకు భేదము సిద్ధించునుకాని, జీవబ్రహ్మాభేద మెట్లు సిద్ధించు నని శంకింపవలదు. జీవునియందుండు బోద్ధృత్వము, బ్రహ్మమునందుండు బోద్ధవ్యత్వము కల్పితములు. వస్తుతః భేదము లేదని చెప్పుటకే "తదాత్మానః" అని చెప్పఁబడెను. ఆపరబ్రహ్మమే ఆత్మగాకలవారు. దేహాదులయందాత్మాభిమానమును వదలి బ్రహ్మమునందే 'నేను బ్రహ్మస్వరూపమైతిని' అని యవస్థానము అనుష్ఠీయమానతత్త్వకర్మప్రతిబంధ

గల 'ఈశా' అనుశబ్దముచే తిరస్కారము ద్యోతితము. అదెట్లు తిరస్కరింపవలెననిన దీపముచే తమస్సు తిరస్కరింపబడును. కాని తమస్సుచే దీపము తిరస్కరింపబడదు. అట్లే యని గ్రహింపనగును. దూరముగ జారద్రోలిన జగదాభాసచేతను అనగా జగత్తును పరమేశ్వరరూపముచే నాచ్ఛాదన చేసినచో జగత్తు త్యక్తమగును. ఇట్టితీరున జగత్తునుచేసి యవశిష్టమగు "కస్య" పరబ్రహ్మముయొక్క "ధనం" సుఖమును "భుంజీథాః" అనుభవించుము. 'స్విత్' విషయసుఖమునుమాత్రము 'మాగృధః' కోరకుము అని యర్థము. ॥౧౬॥

—♦ ౫ వ అధ్యాయము — ౧౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— జ్ఞానముచే పరమాత్మతత్త్వప్రకాశ గలిగియుండ నట్టిజ్ఞానప్రకాశితము, పరమాత్మతత్త్వము నగు సచ్చిదానందఘనమునందె బాహ్యసర్వవిషయపరిత్యాగపూర్వకముగ సాధనపరిపాకమువలన పర్యవసితమగు సాక్షాత్కారస్వరూపమైనట్టి యంతఃకరణవృత్తిగలవారు "తద్బుద్ధయః" అని యనిపించుకొనెదరు. యెల్లపుడు నిర్బీజసమాధిని పొందినవారు.

తెలిసికొనెడివారు జీవులు, తెలియబడునది బ్రహ్మతత్త్వ మగుచో బోద్ధృబోద్ధవ్యరూపమగు భేదము కలదుకదా అను శంకను తొలిగించుటకు "తదాత్మానః" అని చెప్పబడెను. ఆపరబ్రహ్మమే యాత్మగా కలవారని యర్థము. ఈచెప్పుటచే బోద్ధృబోద్ధవ్యభావము మాయావిజృంభితము. అట్టిది వాస్తవికాభేదవిరోధి కావేరదని యాశయము.

శాంకరభాష్యమ్:—

పరా గతి ర్యేషాం భవతి తే తత్పరాయణాః కేవలాత్మరతయ ఇత్యర్థః। యేషాం జ్ఞానేన నాశిత మాత్మనోఽజ్ఞానం తే గచ్ఛన్త్యేవంవిధా అపునరావృత్తి మపునర్దేహసంబంధం జ్ఞాననిర్ధూతకల్మషా యథోక్తేన నిర్ధూతో నాశితః కల్మషః పాపాదిసంసారకారణదోషో యేషాం తే జ్ఞాననిర్ధూతకల్మషా యతయ ఇత్యర్థః। ॥౧౭॥

శాంకరభాష్యతత్త్వబోధినీ:—

మువలన సిద్ధింపదను శంకను తొలిగించుటకు ‘‘తన్నిష్ఠాః’ అని చెప్పఁబడెను. నిష్ఠయనగ నభినివేశము. అనగా తాత్పర్యము. సర్వకర్మలను సంన్యసించి బ్రహ్మమునందే స్థితి కలవారని యర్థము. అట్లైనను మరియొకపురుషార్థమునం దపేక్ష యనెడి ప్రతిబంధమువలన బ్రహ్మమునందే స్థితిని పొందుటకు సమర్థులు కారను శంకను తొలిగించుటకు ‘తత్పరాయణాః’ అని చెప్పఁబడెను. ఆ పరబ్రహ్మమే యుత్కృష్టమైన గతిగా కలవారు తత్పరాయణులనంబడుదురు. అనగా నొక యాత్మయందే రతి కలవారు అని యర్థము. తద్బుద్ధులు, తదాత్ములు, తన్నిష్ఠులు, తత్పరాయణులు అయినను ఇట్టివారల కీదేహపాతానంతరమున దేహాంతరపరిగ్రహావశ్యక్త లగుటచే ఎట్లు బ్రహ్మమునం దవస్థానము సంభవించు ననెదవా? ఎవరలకు జ్ఞానముచే నాత్మయొక్క యజ్ఞానము నశింపఁచేయబడెనో అట్టియతులు సన్న్యాసులు జ్ఞానముచే నశింపఁజేయఁబడిన పాపాదిరూపసంసారకారణము కలవారగుటచే (పునరావృత్తికి హేతువగు పాపాదికర్మము జ్ఞానముచే నష్టమగుటచే) అపునరావృత్తిని (తిరిగి దేహసంబంధములేమిని) అనగా మోక్షమును పొందుచున్నారు. ॥౧౭॥

"తదాత్మానః" అను విశేషణము రెండర్థములు గలది. అవిద్వద్వ్యావర్తకమగును. విద్వద్విశేషణమగును. అనగా అవిద్వాంసులు తదాత్ములు కారనియు, విద్వాంసులు తదాత్ములనియు బోధించును. వస్తుగతిని విచారించిన యవిద్వాంసులుగూడ బ్రహ్మమే యాత్మగగలవారై యుండ "తదాత్మానః" అనువిశేషణ మజ్ఞానులనెట్లు వ్యావర్తింపజేయునని శంకింపఁజనదు. ఈవిశేషణమున కితరాత్మత్వవ్యావృత్తియందు తాత్పర్యము. అనగా అజ్ఞులనాత్ములగు దేహాదులం దాత్మాభిమానము గలవారుకాన తదాత్మలు కారని గౌణీవృత్తిచే చెప్పబడెదరు. విజ్ఞులన్ననో దేహాద్యభిమానము లేనివారు) అట్లగుటచే 'తదాత్ములు' (ఆబ్రహ్మమే యాత్మగా గలవా) రని చెప్పబడుచుండిరి. అందుచే "తదాత్మానః" అను విశేషణము సరియైనదే యని గ్రహింపనగును.

కర్మానుష్ఠానమునందు విశేషశక్తి కలిగియుండ దేహాదులయం దభిమానమెట్లు నివర్తించునను శంకను తొలిగించుటకు "తన్నిష్ఠాః" అని చెప్పబడెను. సర్వకర్మానుష్ఠానవిశేషనివృత్తిపూర్వకముగ ఆపరబ్రహ్మమునందే స్థితిగలవారని యర్థము. అనగా సర్వకర్మసంన్యాసపూర్వకముగ బ్రహ్మైకవిచారపరులని యర్థము. ఫలమునందు కోరికయుండ యాఫలసాధనమగు కర్మలను బరిత్యజించుట యెట్లు పొసగును? అనుశంకను తొలిగించుటకు "తత్పరాయణాః" అనువిశేషణము చెప్పబడెను. "తదేవ" ఆపరబ్రహ్మమే పొందదగిన ముఖ్యస్థానముగా గల వారు తత్పరాయణు లనఁబడుదురు. అన్నిటియందు విరక్తులని యర్థము.

ఈశ్లోకమునందు "తద్బుద్ధయః అను పదముచే బ్రహ్మసాక్షాత్కారము చెప్పబడెను. 'తదాత్మానః' అను దానిచే అనాత్మాభిమానరూపవిపరీత భావనానివృత్తి ఫలముగా గలనిదిధ్యాసన పరిపాకము, తన్నిష్ఠాః' అనుదానిచే సర్వకర్మ సంన్యాసపూర్వకము, ప్రమాణప్రమేయగతాసంభావనానివృత్తి ఫలకమునగు శ్రవణ

మననపరిపాకరూపమగు వేదాన్తవిచారము చెప్పబడెను. "తత్పరాయణాః" అనుదానిచే వైరాగ్యప్రకర్ష చెప్పబడెను. ఇందుత్తరోత్తరము పూర్వపూర్వమునకు హేతువులు. అనగా తత్పరాయణులు కనుకనే తన్నిష్ఠులు, తన్నిష్ఠులు కనుకనే తదాత్మలు, తదాత్మలు కనుకనే తద్బుద్ధులు. అనగా వైరాగ్యముచే శ్రవణమనననపరిపాకరూపమగు వేదాంతవిచారము. అద్దానివలన నిదిధ్యాసనము, దానివలన బ్రహ్మసాక్షాత్కారము కలుగునని యాశయము. పైనచెప్పబడినవిశేషణములుగల యతులు పునర్దేహసంబంధాభావరూపమగు ముక్తిని పొందుచున్నారు.

నత్యముక్తులకు పునర్దేహ సంబంధ మేకారణములవలన సంభవింపదు? అను శంకను "జ్ఞాననిర్ధూతకల్మషాః" అనుపదముచే తొలిగించుచుండెను జ్ఞానముచే అనాద్యజ్ఞానమునివర్తింప అట్టియజ్ఞాన కార్యమగు పునర్దేహగ్రహణములకు కారణమగు పుణ్యపాపాత్మకకర్మ నశించును. అట్టి కర్మ నశింప తన్మూలకమగు పునర్దేహ గ్రహణమెట్లు సంభవించును? సంభవింపదని యాశయము. ॥౧౭॥

శంకరానందీయము:— "తేన త్యక్తేన భుంజీథాః మా గృధః కస్యస్విద్ధనమ్" అను శ్రుత్యుక్తరీతిని విదేహకైవల్యార్థులు తమకుకలిగిన యాత్మజ్ఞానమును రక్షింపవలయును. సదాత్మనిష్ఠతోనుండి బాహ్యమగు దేనిని తెలిసికొనరాదని "తద్బుద్ధయః" అను శ్లోకముచే బోధించుచుండెను.

"తద్బుద్ధయః" సూర్యునిచే రూపమును ప్రకాశింపజేసినట్లు శ్రవణాదిజన్యజ్ఞానముచే ప్రకాశించునట్టియు, సర్వవేదాన్తప్రసిద్ధము, సచ్చిదానందైకరసము, సర్వాత్మకము నగు పరబ్రహ్మమే విషయముగాగల జ్ఞానముకలవారు "తద్బుద్ధయః" అని చెప్పబడుదురు అనగా సర్వత్ర బ్రహ్మమునే చూచువారు. ముముక్షువులు కల్పితమగు భేదమును గ్రహింపక చక్షుస్సుచే రూపమును గ్రహింపనట్లు ప్రత్యగ్దృష్టిచే నెల్లపుడు అంతటను బ్రహ్మమునే తెలిసికొనవలయునని యర్థము.

'సర్వము బ్రహ్మమే' అని సర్వత్ర బ్రహ్మమే గ్రహింపబడుచున్నను గ్రహించువాడు, గ్రహింపబడునది అను భేదమే సంభవించెడిని. అట్లగుచో "తస్మిన్నుదరమన్తరం కురుతే। అథ తస్య భయం భవతి" అనుశ్రుతి భేదదృష్టకు భయమును బోధించుటచే అభేదముగనే బ్రహ్మమును తెలిసికొనవలయునని "తదాత్మానః" అనుపదముచే జెప్పుచుండెను. అపరబ్రహ్మమే అహంప్రత్యయార్థముగాగలవారు "తదాత్మానః" అనబడుదురు. "బ్రహ్మైవాహం" అని స్వాత్మచే సాక్షాత్కృతమగు బ్రహ్మమునందే "అహం" అను ప్రత్యయముగలవారు. కాని దేహమునందహంప్రత్యయముకలవారు కారని యర్థము.

బాహ్యధ్వనిచే నాదధ్వని నశించినట్లు విద్వాంసునకు సమాధిదశయందు "నేను బ్రహ్మనే" అనియహంప్రత్యయమున్నను సమాధివ్యుత్థానదశయందాహారాదులయందు, దేహమునందు యహంప్రత్యయముండును. అట్టి చిరకాలికము, ప్రబలము, స్థూలము నగు దేహాత్మప్రత్యయముచే బ్రహ్మాత్మప్రత్యయము నశించును. కాన బాహ్యసర్వకర్మలను సంన్యసించి సర్వావస్థలయందును దృశ్యమగు బాహ్యపదార్థము నవగహింపని బ్రహ్మాత్మబుద్ధిచేతనే యుండవలయునని "తన్నిష్ఠాః" అనుదానిచే బోధించుచుండెను. బ్రహ్మమునందాత్మాకారప్రత్యయకరణమే తన్నిష్ఠ. అనగా బ్రహ్మమునందహంబుద్ధికి నిశ్చలత్వము. అట్టిశ్చలత్వము కలవారు తన్నిష్ఠులనబడుదురు. తనకు బ్రహ్మాత్మచే నవస్థితత్వదర్శులగు స్థిరీభూతవృత్తులుకలవారు అని యర్థము.

బ్రహ్మాత్మత్వదర్శనమునందు స్థిరీభూతచిత్తవృత్తులు కలవారైనను యొకానొకదానియందు ప్రియోపాంతరాసక్త యుండినచో నద్దానిచే బ్రహ్మాత్మత్వదర్శననిష్ఠ ప్రతిబంధింపబడి బ్రహ్మాత్మత్వము సంభవించెడిని. కాన ముముక్షువు బాహ్యమగు నేకార్యము నపేక్షింపక నెల్లపుడు బ్రహ్మాత్మస్వదర్శనపరుడై యుండవలెనని "తత్పరాయణాః" అనుదానిచే బోధించుచుండెను. తనచే తెలియబడినట్టియు అద్వితీయము, చిదానందైకరసము నయిన చక్షుస్సునకు రూపమువలె లోపల వెలుపల బుద్ధివృత్తికి నియతమైన యాబ్రహ్మమే గతిగాగలవారు తత్పరాయణులనబడుదురు. చిదాకారవృత్తిచే నెల్లపు డాహారవిహారాదుల

గీ॥ విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః ॥ ॥౧౮॥

పదవిభాగము:— విద్యావినయసమ్పన్నే- బ్రాహ్మణే- గవి- హస్తిని- శుని- చ- ఏవ- శ్వపాకే- చ- పండితాః- సమదర్శినః । ॥౧౮॥

ప్రతిపదార్థము:—పండితాః = ఆత్మజ్ఞానులు; విద్యావినయసమ్పన్నే = విద్య (వేదార్థవిజ్ఞానముతో) ను, వినయము (నిరహంకారము) తోఁగూడిన; బ్రాహ్మణే = బ్రాహ్మణునియందును; గవి = గోవునందును; హస్తిని = గజమునందును; శునిచైవ = శునకమునందును; శ్వపాకేచ = పక్వుని (మాదిగవాని) యందును; సమదర్శినః = ఏకము, అవిక్రియము నగు బ్రహ్మమునే చూచు స్వభావము కలవారు. ॥౧౮॥

శాంకరభాష్యమ్:—

యేషాం జ్ఞానేన నాశిత మాత్మనోఽజ్ఞానం తే పండితాః కథం తత్త్వం పశ్యంతీత్యుచ్యతే- విద్యేతి । విద్యావినయసమ్పన్నే విద్యాచ వినయశ్చ విద్యావినయౌ, వినయ ఉపశమ స్తాభ్యాం విద్యావినయాభ్యాం సమ్పన్నో విద్యావినయసమ్పన్నో విద్వాన్ వినీతశ్చ యో బ్రాహ్మణ స్తస్మిన్ బ్రాహ్మణే గవి హస్తిని శునిచైవ శ్వపాకేచ పండితాః సమదర్శినో విద్యావినయసంపన్న ఉత్తమసంస్కారవతి బ్రాహ్మణే సాత్త్వికే మధ్యమాయాంచ రాజస్యాం గవి సంస్కారహీనాయా మత్యంతమేవ కేవలతామసే హస్త్యాదౌచ సత్త్వాదిగుణై స్తజ్జైశ్చ సంస్కారై స్తథా రాజసై స్తథా తామసైశ్చ సంస్కారై రత్యంత మేవాస్పృష్టం సమ మేక మవిక్రియంబ్రహ్మద్రష్టుం శీలం యేషాం తే పండితా స్సమదర్శినః ॥౧౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఎవరియొక్క యాత్మజ్ఞానముచే నజ్ఞానము నశింపజేయబడునో, అట్టిపండితులు తత్త్వము నెట్లు తెలిసికొనెదరు? వినుము చెప్పెద. విద్యయనగ, వేదార్థవిజ్ఞానము. వినయమనగ నిరహంకారము. అట్టి విద్యావినయములతోఁగూడిన బ్రాహ్మణునియందును, గోవునందును, గజమునందును, శునకమునందును, శ్వపాకునియందును, పండితులు సమదర్శులు. (అనగా) విద్యావినయసంపన్నుఁడు, ఉత్తమసంస్కారముకలవాడు, సాత్త్వికుఁడు నగు బ్రాహ్మణుని యందును, మధ్యమము, రాజసము, సంస్కారవిహీనమునగు గోవుయందును, అత్యంతము కేవల తామసమగుహస్త్యాదులయందును, సత్త్వ రజస్తమోగుణములచేతను సత్త్వాదిగుణజన్య సంస్కారములచేతను, అత్యంత మసంస్పృష్టము, అద్వితీయము, కూటస్థము, అసంగము నగు బ్రహ్మమును తెలిసికొనుస్వభావము కలవారు పండితులు. ॥౧౮॥

యందు బ్రహ్మాత్మదర్శనమును విడువనివారు. అనగా యెల్లపు డాత్మపరాయణులని యర్థము. ఇట్టిరీతిగ నంతటను బ్రహ్మదర్శనము, బ్రహ్మయందాత్మత్వదర్శనము, తన్నిష్ఠత్వము, తత్పరాయణత్వము అను నీ నాలుగింటిని యెవరనుష్ఠించెదరో అట్టి జ్ఞాననిర్ధూతకల్మషులు, అనగా పైనచెప్పబడిన యంతరంగసాధన చతుష్టయానుష్ఠానముచే నప్రతిబద్ధముగ పొందిన బ్రహ్మజ్ఞానముచే నిశ్శేషముగ తొలగించబడిన జగద్బ్రహ్మ భేదము, జీవబ్రహ్మభేదము కలవారగుదురు అట్టివారై పునః దేహసంబంధరాహిత్యరూపమగు ముక్తిని పొందెదరు. అనగా బ్రహ్మస్వరూపమగు స్థితిదశయందే వర్తమానదేహము పతితమైనను బ్రహ్మమునందు వృత్తి లీనమైయుండ బ్రహ్మాకారమగనే యుండెదరని యర్థము. ॥౧౭॥

—: ౫వ అధ్యాయము — ౧౮వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— జ్ఞానికి వర్తమానదేహపతనానంతరమున జ్ఞానఫలమగు విదేహ

గీ॥ ఇహైవ తైర్జిత స్సర్గో యేషాం సామ్యే స్థితం మనః।
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మా ద్బ్రహ్మణి తే స్థితాః॥ ॥౧౯॥

పదవిభాగము:—ఇహ-ఏవ-తైః-జితః-సర్గః-యేషాం-సామ్యే-స్థితం-మనః -నిర్దోషం-హి- సమం-బ్రహ్మ-తస్మాత్-బ్రహ్మణి-తే-స్థితాః॥ ॥౧౯॥

ప్రతిపదార్థము:—యేషాం=ఎవరియొక్క; మనః=మనస్సు; సామ్యే=సర్వభూతములయందు సమభావములకబ్రహ్మమునందు; స్థితం=ఉండినదో; ఇహైవ=ఈలోకమునందే, (జీవించియున్నట్టియే) తైః=ఆసమదర్శులగుపండితులచే; సర్గః=జన్మము;జితః=జయింపబడినది. హి=ఏకారణమువలన; బ్రహ్మ=బ్రహ్మము; నిర్దోషం=దోషరహితము; సమం=అద్వితీయమో; తస్మాత్=ఆకారణమువలన; తే=ఆసమదర్శులగుపండితులు; బ్రహ్మణి=బ్రహ్మనందు; స్థితాః=ఉండిరి. ॥౧౯॥

కైవల్యమువూర్వ శ్లోకముచేజెప్పి ప్రారబ్ధకర్మవశమున నీదేహమున్నను జీవన్ముక్తిప్రాప్తించునని "విద్యావినయసంపన్నే" అను శ్లోకముచే జెప్పుచుండెను.

వేదార్థపరిజ్ఞానముకాని, బ్రహ్మవిద్యకాని, "విద్యా" అనుశబ్దముచే చెప్పనొప్పును. వినయమనగనహంకారము లేకపోవుట. అనగా ఔద్ధత్యరాహిత్యము. అట్టివిద్యావినయములతో గూడినట్టియు, బ్రహ్మవేత్తయు, వినీతుడు, సాత్వికుడు, సర్వోత్తముడు అగునట్టి బ్రాహ్మణునియందును, సంస్కారవిహీనమైనట్టియు, రాజసమైనట్టియు, మధ్యమమగు గోవుయందును, అట్లేఅత్యంతతామసము. సర్వాధమము అగునట్టి గజమునందు, శునకమునందు, శ్వపాకుని (షష్ఠుని) యందును సత్వరజస్తమోగుణములచేతను, వాటివలన జనించెడి సంస్కారములచేతను స్పృశింపబడని బ్రహ్మమును చూచునట్టి స్వభావముకలవారు పండితులు. అనగా గంగోదకమునందు, తటాకోదకమునందు, మద్యమునందు, మూత్రమునందును, ప్రతిబింబించిన సూర్యునకు ఉపాధిభూత గంగోదకాది, గుణదోష సంబంధము లేనట్లు, చిదాభాసద్వారమున ప్రతిబింబించిన బ్రహ్మమునకును ఉపాధిసంబంధమగు గుణదోషములసంబంధము లేదని తెలిసికొనినవారై అంతటను బ్రహ్మమునే తెలిసికొని రాగద్వేషరహితులగుటచే పరమానందస్ఫూర్తిచే జీవన్ముక్తిని యనుభవించుచుండిరి. ॥౧౮॥

శంకరానందీయము:—"తద్బుద్ధయ స్తదాత్మానః" అనుశ్లోకముచే బ్రహ్మవేత్తలగు యతులు కల్పితమగు నామరూపాత్మక ప్రపంచకమును తెలిసికొనక యెల్లప్పుడు అంతట బ్రహ్మమునే చూచుచుండవలెనని విధించి అట్టి బ్రహ్మదర్శనమనే "విద్యావినయసంపన్నే" అను శ్లోకముచే స్పష్టపరచుచుండెను.

నిఖిలవేద శాస్త్రాధ్యయనము, లేక తదర్థ జ్ఞానముకాని, విద్యయనబడును. వినయమనగ నమ్రత్వము, లేక ఉపశాంతి. ఇట్టివిద్యావినయములచేతను, స్వధర్మపరత్వము, ప్రతిగ్రహవిముఖత్వము, సత్యము, శౌచము, దయామొదలగు సుగుణములచేతను, కూడినట్టి జగత్పూజ్యుడగు బ్రాహ్మణుని యందును, జాతిచేతను, గుణముచేతను, ధర్మముచేతను, పరమనికృష్టతచే బ్రతుకుటకు శునకమునైన పచనము చేయునట్టి లేక రేపటికైన ఆహారమునకుండునని వంటచేయునట్టి చండాలురయందును; జాతిచేతను, సంచారముచేతను, క్షీరాదులచేతను జగత్పావనియగు ధేనువులయందును, జాత్యాదులచే అతినికృష్టము తుచ్ఛపదార్థములను భుజించెడి శునకమునందును, రాజపూజ్యమగు భద్రగజమునందు, చకారప్రాప్తమగు లోష్టాశ్మకాంచనాదులయందును, అంతటను తత్తద్ద్రవ్యములచేతను, తత్తద్గుణములచేతను, తత్తద్ధర్మములచేతను, తత్తత్కర్మలచేతను, అసంస్పృష్టమైనట్టియు, ఎల్లప్పుడు ఆకాశమువలె నేకరూపమున సమరసముచేనుండు పరబ్రహ్మమును చూచు స్వభావముగలిగి ఆరోపితమగు నామరూపాదులను గ్రహింపకయేఅంతటను అధిష్ఠానభూతబ్రహ్మమాత్రదర్శనపరులు పండితులని యర్థము. పరావరైకత్వ విజ్ఞానముచే పుష్కలులగు పండితులు సర్వాదా సమదర్శులే యగుదురు. ఒకానొకప్పుడును విషమదర్శులుకారు. ॥౧౮॥

—• ౫వ అధ్యాయము — ౧౯ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:—సాత్విక, రాజస, తామస, రూపములైనట్టియు, స్వభావముచేక్లిష్టము

శాంకరభాష్యమ్:—

నన్వభోజ్యాన్నాస్తే దోషవంతః 'సమాసమాభ్యాం విషమసమే పూజాతః' ఇతి స్మృతే ర్నతే దోషవంతః। కథం–ఇహేతి। ఇహైవ జీవద్భి రేవ తైస్సమదర్శిభిః పండితై ర్జితో వశీకృత స్సర్గో జన్మ యేషాం సామ్యే సర్వభూతేషు బ్రహ్మణి సమభావే స్థితం నిశ్చలీభూతం మనోఽన్తఃకరణం నిర్దోషమ్। యద్యపి దోషవత్సు శ్వపాకాదిషు మూఢై స్తద్దోషై ర్దోషవదివ విభావ్యతే, తథా తద్దోషై రస్పృష్ట మితి నిర్దోషం దోషవర్జితం హి యస్మా న్నాపి స్వగుణభేదభిన్నం నిర్గుణత్వా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"సమాసమాభ్యాం విషమసమే పూజాతః" అని గౌతమసూత్రము. అధ్యయనాదులచే సమానధర్మము కలవారలకు అనగా నొకగృహస్థునియింటికి యొక వేదమును మాత్రము చదివిన ముగ్గురు పురుషులు వచ్చినపుడాపురుషులకు వస్త్రాలంకారాదిపూజచే హెచ్చు తగ్గుగ నా ముగ్గురిపురుషులను యజమాని గౌరవించినచో, లేక, అసమానధర్మములుకల యతిథులు ప్రాప్తించినపుడు అనగా బ్రహ్మవేత్త, షడంగాధ్యాయి, చతుర్వేదవిత్తు, త్రివేదవిత్తు, ద్వివేదవిత్తు, ఏకవేదవిత్తు ప్రాప్తించినపు డాయతిథులకు వస్త్రాలంకారాదిపూజచే సమానగౌరవము గావించినపుడా యజమాని ప్రత్యవాయము కలవాడగును. అందుచే నట్టి గృహస్థుని యన్నము నెవరును భుజింపరాదు. అనగా నట్టి యజమాని పంక్తిబాహ్యుడగుననుట. అని గౌతమసూత్రము బోధించు

లగు ప్రాణులయందు సమత్వదర్శనము ధర్మశాస్త్ర నిషిద్ధము. గౌతమస్మృతియందు "సమాసమాభ్యాం విషమ సమే పూజాతః" ఒక గృహస్థునియింటికి చతుర్వేదపారగులు, సదాచారసంపన్నులు యిద్దరు ప్రాప్తించినపుడు వారిరువురికి పూజచేయు సమయమున ఒకనికి అధికపూజ రెండవవానికి తక్కువపూజచేసినను, చతుర్వేద పారగుడగు సదాచారసంపన్నుడొకడు, ఒక వేదముమాత్రమే చదువుకున్న పురుషుడొకడు ప్రాప్తించిననాడు వారిరువురికి పూజచేయునపుడు ఒక వేదము చదువుకున్నవాని కధికపూజయు. చతుర్వేద పారగునకు తక్కువపూజయు చేసినచో అట్టిపూజ నొనరించిన యజమాని యన్నమును యెవరును భుజింపరాదు. అట్టియజమాని ధర్మహీనుడు, ధనహీనుడునగునని ఘోషించుచుండ నైననుడివిన సమత్వదర్శనము శాస్త్రనిషిద్ధమైయుండ యెట్లు సమంజసమగును? యతులకు తాము నిర్వర్తించుపాకము, ధనము లేదుకదా? వారలకీవిషయము అనగా సమదర్శనము సంభవింపవచ్చుననెదవా? వారలకు పాకము ధనములేకున్నను ధర్మహానిరూపమగు దోషము ప్రాప్తించునుకదా? మరియు అభోజ్యాన్నత్వమనగా అశుచిత్వము. అట్టి యశుచిత్వము, తపోధనులకు తపస్సేధనము. అట్టి తపోధనహానిత్వముకూడ యతులకు సమదర్శిత్వమున్నచో సంభవించునుకదా? ఇట్టిదోషములు ప్రాప్తించుచుండ "అంతటను సమదర్శులు పండితులు జీవన్ముక్తులు" అని చెప్పుటయెట్లు పొసగునను శంకను "ఇహైవ" అను శ్లోకముచే తొలిగించుచుండెను.

యెవరియొక్కమనస్సు విషమములగు సర్వభూతములయందుండునట్టి బ్రహ్మయొక్క సమభావమునందుండునో అట్టిసమదర్శులగు పండితులచే బ్రతికియుండగనే ద్వైతప్రపంచమతిక్రమింపబడెను. దేహపతనానంతరమతిక్రమింపబడును ద్వైతప్రపంచమని వేరుగ చెప్పనవసరలేదు. ఎందువలననిన? బ్రహ్మము సర్వవికారశూన్యము, కూటస్థనిత్యము, ఏకము. కాననట్టి బ్రహ్మము నుత్తమమధ్యమాధమరూపోపాధులయందు చూచు సమదర్శులు బ్రహ్మమునందేయుండిరి. అనగా బ్రహ్మనిష్ఠులేయయి జీవన్ముక్తు లగుదురనియర్థము.

ఈశ్లోకమునకు నిష్కృష్టాశయమేమన; అదుష్టమగుదానికి దుష్టసంబంధమువలన సంభవించెడి దుష్టత్వమొకటి. స్వభావముచేతనే దుష్టమగుట 2వవిధము. గంగోదకము స్వతఃపవిత్రమైనను మూత్రగర్తమునందు

శాంకరభాష్యమ్:—

చైతన్యస్య। వక్ష్యతిచ భగవానిచ్ఛాదీనాం క్షేత్రధర్మత్వ మనాదిత్వా న్నిర్గుణత్వా దితిచ। నాప్యంత్యా విశేషా ఆత్మనో భేదకా స్సంతి ప్రతిశరీరం తేషాం సత్త్వే ప్రమాణానుపపత్తే రత స్సమం బ్రహ్మైకం చ తస్మా ద్బ్రహ్మణ్యేవ తే స్థితా స్తస్మా న్న దోషగంధమాత్రమపి తా న్స్పృశతి దేహాదిసంఘాతాత్మదర్శనాభిమానాభావాత్ । దేహాదిసంఘాతాత్మదర్శనాభిమాన

శాంకరభాష్యతత్త్వబోధిని:—

చున్నది. కాన సాత్త్వికుడగు బ్రాహ్మణుని యందును, రాజస మగు గోవు నందును, తామస మగు గజ శునక శ్వపాకుల యందును సమదర్శులు దోషవంతులు కాన వారభోజ్యాన్నులు అని శంకింపవలదు. వారు దోషముకలవారు కారు. ఎందుల కట్టివారికి దోషము ప్రాప్తించ దనెదవా?

ఎవరి మనస్సు సర్వభూతములయందు సమానముగకల బ్రహ్మము నందుండునో జీవించి యున్నయట్టి సమదర్శులగు నట్టి పండితులచే జన్మము వశీకృతము. ఎందువలననిన, నద్వితీయము కూటస్థము నగు బ్రహ్మము దోషవర్జితము. కాన నట్టి బ్రహ్మనిష్ఠులు జన్మమును స్వాధీనమొనరించుకొనిరి. అనగా వారికి 'సమాసమాభ్యాం' అను స్మృత్యుక్తమగు ప్రత్యవాయము ప్రాప్తింపదనుట.

దోషవంతులగు శ్వపాకాదులయందుండు బ్రహ్మమునకు కూడ శ్వపాకాదిదోషము లుపలభ్యమానములగుటచే నిర్దోషము బ్రహ్మమని చెప్పుటయసంగతమనెదవా? దోషముకల శ్వపాకాదులయందు బ్రహ్మము మూఢులచే శ్వపాకాదిదోషములచే దోషము కలవాఁడుగ తలవబడుచుండెను. అయినను విచారింప బ్రహ్మము శ్వపాకాదిదోషములచే నసంస్పృష్టమే యగుటకనుకనే బ్రహ్మము దోషవర్జితమనఁబడును. దోషవత్త్వ మనగ స్వగుణ విశేషముచే భిన్నమగుటకదా! ఆత్మచైతన్యము నిర్గుణమగుటవలన తనయందు గుణ విశేషమే లేనందున స్వగుణవిశేషముచే వేరగుటయను దోషవత్త్వమాత్మకు ప్రాప్తింపనేరదు. ఈవిషయమునే శ్రీకృష్ణపరమాత్మయు ఆత్మ యనాదియు, నిర్గుణమగుట వలన నిచ్ఛాదులంతః కరణ ధర్మములని (క్షేత్రధర్మములని) మున్ముందు చెప్పగలడు.

నందు ప్రవేశించుటచే దుష్టమగును. మూత్రముస్వతఃదుష్టము. అందు దుష్టమగు శ్వపాకాదులయందున్న బ్రహ్మము శ్వపాకాది దోషములచే దుష్టమగునని మూఢులు తలచినను బ్రహ్మము ఆకాశమువలె అసంగ మగుటవలన ఏదోషములచేతను సంస్పృష్టము కాదు. ఈ విషయమునే "అసంగోహ్యయంపురుషః" ఆత్మ దేనితోటి సంబంధము లేనిది. "సూర్యోయథా సర్వలోకస్య చక్షు ర్నలిప్యతే చాక్షుషైః బాహ్యదోషైః ఏకస్తథాసర్వభూతాంతరాత్మా నలిప్యతే లోకదుఃఖేనబాహ్యః" సూర్యుడు సర్వలోకములకు చక్షువై ఎట్లస్మదాదిచక్షుస్సంబంధములైన బాహ్యదోషముల సంబంధములేనివాడగునో అట్లే ఒక పరమాత్మయే సర్వలోకంతరాత్మయై లోకదుఃఖముల సంబంధము లేనివాడగును. అని శ్రుతులు ఘోషించుచున్నవి. ఈచెప్పుటవలన యితరప్రయుక్తదోషము లాత్మకు సంభవించవని దేలినది. కామనాదిక మంతఃకరణధర్మ మని "కామ స్సంకల్పో విచికిత్సా" ఇత్యాదిశ్రుతులు బోధించుటచే స్వతఃదోషములుకూడ లేనందున మూత్రాదులవలె స్వతఃదుష్టముకాదు. ఇట్టి రెండువిధములగు దుష్టత్వము లాత్మకు లేనందున ఆత్మ

శాంకరభాష్యమ్:—

యద్విషయం తు తత్సూత్రం 'సమాసమాభ్యాం విషమసమే పూజాతః' ఇతి పూజావిషయత్వ విశేషణాత్ । దృశ్యతే హి బ్రహ్మవిత్షడంగవిచ్చతుర్వేదవిదితిపూజాదానాదౌ గుణవిశేషసంబంధః కారణం, బ్రహ్మతు సర్వగుణదోషసంబంధవర్జిత మిత్యతో బ్రహ్మణి తే స్థితా ఇతి యుక్తమ్ । కర్మవిషయంచ సమాసమాభ్యా మిత్యాదీదం తు సర్వకర్మసంన్యాసివిషయం ప్రస్తుతం సర్వకర్మాణి మనసేత్యారభ్యాఽఽధ్యాయపరిసమాప్తేః । ॥౧౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఆత్మకు స్వగుణ విశేషమువలన భేదము లేకున్నను, అంత్యవిశేషమువలన భేదము సిద్ధించునని శంకింపజనదు. ప్రతిశరీరమునం దాత్మభేదము సిద్ధించినచో తద్ధేతువులుగ నంత్యవిశేషములు సిద్ధించును. అంత్యవిశేషములు సిద్ధించినగాని ప్రతిశరీరమునం దాత్మభేదము సిద్ధించదు. పెండ్లి కుదిరినగాని పెండ్లి కాదు పెండ్లియైనగాని పెండ్లి కుదరదనునటుల యన్యోన్యాశ్రయ దోషము ప్రాప్తించును. కానఅట్టి అంత్యవిశేషములు ప్రతిదేహమునం దుండుటయందు ప్రమాణము లేమింజేసి ప్రతిదేహమునం దాత్మభేదసిద్ధికి హేతువగు నంత్యవిశేషములు సంభవింపవు. కాన బ్రాహ్మణాది నిఖిలోపాధులయం దద్వితీయకూటస్థబ్రహ్మదర్శు లగు పండితులను దేహాది సంఘాతమునం దాత్మదర్శన రూపమగు యభిమానము లేనందున దోషలేశమైన స్పృశింపదు.

సర్వజీవులయందు సమత్వదర్శనమే యిష్టమగుచో ''సమాసమాభ్యాం విషమసమే పూజాతః' అను గౌతమసూత్రము వ్యర్థమేయగునా? అని శంకింపఁజనదు. దేహాదిసంఘాతమే యాత్మయను జ్ఞానాభిమానము కలవారివిషయమై 'సమాసమాభ్యాం' అను గౌతమసూత్రము చెప్పఁబడెను. ఎందువలననిన? ఆసూత్రమునందు ''పూజాతః'' అని పూజావిషయత్వ విశేషణము కలదు. పూజాదానాదులయందు 'ఇతడు బ్రహ్మవేత్తయనియు, షడంగవేత్త యనియు, చతుర్వేదవేత్తయనియు గుణవిశేషసంబంధము కారణముగ చూడబడుచున్నది. అతిథులందరు చతుర్వేదులగుచో వారలకు పూజచే వైషమ్యము ప్రాప్తించినచో, లేక, చతుర్వేదులు, షడంగవేత్తలు, బ్రహ్మవేత్తలు ప్రాప్తించినపుడు వారలకు పూజచే సామ్యముండినను వారలలో నెవరి

'నిర్దోషం' అని చెప్పబడెను. అట్టినిర్దోష బ్రహ్మరూపమును తెలిసికొనిన యతులును నిర్దోషబ్రహ్మరూపులే. అట్టివారు కనుకనే జీవన్ముక్తులు. అట్టివారు "అభోజ్యాన్నాది దోషదుష్టులు" అనిచెప్పుట యసంగతము.

అట్లగుచో "సమాసమాభ్యాం విషమసమే పూజాతః" అనుస్మృతి గతి యేమగునెదవా? 'తస్యాన్న మభోజ్యం" అని మొదటను, "పూజాతః" అని మధ్యను, అట్టి విషమపూజచేసినవాడు 'ధనాద్ధర్మాచ్చహీయతే' అని యంతిమభాగమున దోషాంతరము శ్రూయమాణ మగుటచే యీ పూజాదికర్త గృహస్థుడే యని తేలుచున్నది. కానపైనుదహరించబడిన స్మృతిగృహస్థవిషయముకాని యతివిషయము కాదు. అని యాశయము.

శంకరానందీయము:— ఎల్లప్పుడు సర్వావస్థలయందును బ్రహ్మమునే చూచువారై బ్రహ్మస్వరూపముచేతనే యుండెదరో అట్టివారలకే విదేహముక్తి. ఇతరులకు విదేహముక్తి సంభవించదని సూచించుటకు బ్రహ్మనిష్ఠులగు యతులకు బ్రతికియున్నపుడే ముక్తి సంభవించునని "ఇహైవ" అనుశ్లోకముచే చెప్పుచుండెను.

పరావరైకత్వ విజ్ఞానము, తద్బుద్ధిత్వాద్యంతరంగసాధనములు గలిగినట్టి సర్వకర్మసంన్యాసులగు యే బ్రహ్మవేత్తల మనస్సుఎల్లప్పుడు "సామ్యే" సమరసమగు పరబ్రహ్మమునందే నిశ్చలముగ నుండునో, ఎవరు

శాంకరభాష్యతత్త్వబోధిని.—

కైన మనస్సు వికారమును పొందినయెడల పూజ చేయు గృహస్థు ప్రత్యవాయమును పొందునని యీసూత్ర మవిద్వద్విషయముగ సమన్వయించుకొనవలయును. బ్రహ్మము సర్వ గుణదోషవర్జితము. కాని గుణదోషములు లేని బ్రహ్మమునందు స్థితికలవారు సమదర్శులగు విద్వాంసులు. కాన బ్రహ్మాత్మదర్శనాభిమాన వంతులకు గుణదోష సంబంధము లేమిం జేసి "సమాసమాభ్యాం" అను సూత్రము జ్ఞాని విషయము కాదు. "సమాసమాభ్యాం" అను సూత్రము కర్మి విషయము. ఈప్రస్తుతమగు సమత్వ దర్శనమన్ననో 'సర్వకర్మాణి మనసా' అని యారంభించి యధ్యాయ పరిసమాప్తివరకు నచటచట సర్వకర్మమే చెప్పుటవలన సమత్వదర్శనము సర్వకర్మ సంన్యాస విషయము. కాన నిరహంకారి యగు సమదర్శివిషయమై "సమాసమాభ్యాం విషమసమే పూజాతః" అను సూత్రము నిరవకాశము.

సర్వత్ర బ్రహ్మమునే చూచెదరో; చూచియు తదాత్మత్వమునే బొంది బ్రహ్మమునందే నిష్ఠను చేయుదురో, అనగా తదాత్మతాపన్నమగు వృత్తిచే కాలమును వెళ్ళబుచ్చెదరో అట్టి లక్షణములుగల బ్రహ్మవేత్తలచే బ్రతికియుండగనే భవిష్యద్దేహసంబంధరూపమగు జన్మ పరిహరింపబడుచున్నది. అవిద్యాకామకర్మలు శరీరారంభకములు. అద్వితీయ బ్రహ్మమునందు జగద్బుద్ధిని, దేహాదులయందు అహంమమాభిమానబుద్ధిని సంపాదించు వాసనయే యవిద్య యనఁబడును. అట్టియవిద్యవలననే కామములు, అట్టి కామములవలననే కర్మములు సంభవించును. అట్టియవిద్యాకామకర్మలు నిత్యనిరంతరబ్రహ్మనిష్ఠచే నిశ్శేషముగ నశించుచుండ "కారణనాశముచే కార్యము నశించు" నను న్యాయముచే నవిద్యాకామకర్మల కార్యమగు భావిదేహసంబంధముకూడ నశించునని "ఇహైవ తైర్జితస్సర్గః" అనుదానిచే జెప్పుచుండెను. బ్రహ్మవేత్తలకు యేదోయొకచోట బాహ్యాలంబనము లేనిదే యెల్లపుడు బ్రహ్మనందే బ్రహ్మస్వరూపముచే నవస్థానమెట్లు సంభవించును? అని శకింపజనదు. వారల మనస్సు అతినిర్మలమగుటవలనను బ్రహ్మసుఖానుభూతిరసికమగుటవలనను, అట్టి బ్రహ్మనిష్ఠను సంపాదించు పుణ్యసంపత్తి కలదగుటవలనను, సదానందైకరసస్వరూపమగు బ్రహ్మమునందుస్థితి సంభవించునని సూచించుటకు బ్రహ్మకానందరూపత్వమును 'నిర్దోషంహి' అనుపదముచే జెప్పుచుండెను. ఇచట దోషశబ్దముచే దుఃఖముచెప్పబడును. ఏకారణమువలన బ్రహ్మము దుఃఖలేశముకూడ లేనిదో అనగా ఆనందరూపమోయని యర్థము. ఈఆనందరూపత్వమునే 'ఆనందో బ్రహ్మ విజ్ఞాన మానందం బ్రహ్మ!స్వప్రకాశమానందఘనం' ఇత్యాదిశ్రుతులు బోధించుచున్నవి.

బ్రహ్మ మానందరూపమైనను అనృతజడదుఃఖాత్మకమగు ప్రపంచసంబంధముకూడ సంభవించుటచే ఒకానొకప్రదేశమున బ్రహ్మమునకు దుఃఖలేశముకూడ సంభవించునని శంకింపజనదు. "మాయామాత్రమిదం ద్వైతం। అసత్త్వాదన్యస్య నహ్యస్తి ద్వైతసిద్ధిరాత్మైవసిద్ధోఽద్వితీయః। ఏకామేవాద్వితీయం। అద్వయో హ్యయమాత్మైకఏవ" ఇత్యాదిశ్రుతులచే జగత్తున కసత్త్వము, బహ్మమున కద్వితీయత్వము బోధింపబడుచున్నది. మరుప్రదేశమునకు జలసంబంధమువలె బ్రహ్మమునకు మిథ్యాభూతప్రపంచముసంభవించదు కాన (మిథ్యాప్రపంచరూపదుఃఖముయొక్క లేశముకూడ సంభవించదు) కాన యెల్లపుడు అంతటను బ్రహ్మమేకరసమేయని "సమం" అను పదముచే బోధించుచుండెను. "సద్ఘనోఽయంచిద్ఘన ఆనందఘన ఏకరసః" ఇత్యాదిశ్రుతులుచే నంతటను పరబ్రహ్మము ఎల్లపుడేకస్వభావమే యగుచున్నది. లవణపిండమువలె సమరసమగుటవలన సజాతీయ విజాతీయ స్వగతభేదశూన్యమై యగుచున్నది. కాన సదానందైకరసమే పరబ్రహ్మము. కాని అవిద్యాతత్కార్యతద్ధర్మ తత్కర్మలేశసంపృక్తముకాదు. కాన బ్రహ్మవేత్తలమనస్సు బ్రహ్మానందామృతరసాస్వాదాసక్తిచే బ్రహ్మముందే యుండును. యెల్లపుడు యేబ్రహ్మవేత్తలగు యతీశ్వరుల మనస్సు ఆనందఘనమగు బ్రహ్మమునందే యుండునో అట్టివారలే విదేహముక్తిని బొందుదురు ॥౧౯॥

శ్లో॥ న ప్రహృష్యే త్ప్రియం ప్రాప్య నోద్విజే త్ప్రాప్య చాప్రియం ।
స్థిరబుద్ధి రసంమూఢో బ్రహ్మవి ద్బ్రహ్మణి స్థితః ॥ ॥౨౦॥

పదవిభాగము:—న-ప్రహృష్యేత్-ప్రియం-ప్రాప్య-న-ఉద్విజేత్-ప్రాప్య-చ-అప్రియం-స్థిరబుద్ధిః-అసంమూఢః-బ్రహ్మవిత్-బ్రహ్మణి-స్థితః ॥ ॥౨౦॥

ప్రతిపదార్థము:—బ్రహ్మణి=బ్రహ్మమునందు; స్థితః=అవస్థానముకల; (బ్రహ్మనిష్ఠుడగు) బ్రహ్మవిత్ = బ్రహ్మజ్ఞానముకలయతి; స్థిరబుద్ధిః=స్థిర=సందేహరహితమైన; బుద్ధిః=నిశ్చయాత్మకజ్ఞానము కలవాడై; అసంమూఢః = సంమోహములేనివాడై; ప్రియం=ఇష్టమైనవస్తువును; ప్రాప్య=పొంది; నప్రహృష్యేత్;=సంతోషింపరాదు; అప్రియంచ = ఇష్టముకానివస్తువును; ప్రాప్య=పొంది; నోద్విజేత్ = ఖేదమును పొందరాదు. ॥౨౦॥

శాంకరభాష్యమ్:—

యస్మా న్నిర్దోషం సమం బ్రహ్మాత్మా తస్మాత్ —న ప్రహృష్యే న్న ప్రహర్షం కుర్యా త్ప్రియ మిష్టం ప్రాప్య లబ్ధ్వా నోద్విజే త్ప్రాప్యైవ చాప్రియ మనిష్టం లబ్ధ్వా దేహమాత్రాత్మదర్శినాం హి ప్రియాప్రియప్రాప్తీ హర్షవిషాదస్థానే, న కేవలాత్మదర్శిన స్తస్య ప్రియాప్రియప్రాప్త్యసంభవాత్ । కించ సర్వభూతే ష్వేకః సమో నిర్దోష ఆత్మేతి స్థిరా నిర్విచికిత్సా బుద్ధి ర్యస్యసః స్థిరబుద్ధిరసంమూఢస్స న్మోహవర్జిత శ్చ స్యా ద్యథోక్త బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితో ఽకర్మకృత్సర్వకర్మసంన్యాసీత్యర్థః॥ ॥౨౦॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇష్టప్రాప్తిచే హర్షమును, అనిష్టప్రాప్తిచే విషాదమును పొందుచున్న విద్వాంసుడుకూడ నెట్లుదోషరహితమగు బ్రహ్మమునందు స్థితినిపొందును? (పొందడని) శంకింపవలదు. పరమాత్మ దోషరహితము, అద్వితీయము. కాన అట్టి యాత్మజ్ఞాన నిష్ఠావంతుడు ప్రియమునుపొంది హర్షమునుచేయడు అప్రియమును పొంది యుద్వేగమును పొందడు. విద్వాంసునకుకూడ హర్ష

—♦ ౫ వ అధ్యాయము— ౨౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:—నిర్దోషము, సమము బ్రహ్మము. అట్టియాత్మను సాక్షాత్కరింపజేసుకొనువాడు 'దుఃఖములయందనుద్విగ్నమగుమనస్సుకలవాడై, సుఖములయందుకోరికలేనివాడై' అనుశ్లోకమునందే యీశ్లోకపూర్వార్థము వ్యాఖ్యానించబడెను. ప్రియము ప్రాప్తించినపుడుసంతోషపడకపోవుట, అప్రియము ప్రాప్తించినపు డుద్వేగమును పొందకపోవుట జీవన్ముక్తుల స్వాభావిక చరితమే. ఇక ముముక్షువులు ప్రయత్నపూర్వకముగ ప్రియము ప్రాప్తించునపుడు సంతోషపడకపోవుట. అప్రియము ప్రాప్తించినపు డుద్వేగమును పొందకపోవుట, నభ్యసింపవలెనని చెప్పుటకు "ప్రహృష్యేత్, ఉద్విజేత్" అని లిఙ్ ప్రత్యయములిచట ప్రయోగింపబడెను. అద్వితీయాత్మ దర్శనశీలునకువ్యతిరిక్తమగు ప్రియాప్రియములు ప్రాప్తించవందున తన్నిమిత్తములు హర్షవిషాదములుకావని యర్థము. అట్టి యద్వితీయాత్మ దర్శనమునే "స్థిరబుద్ధిః" అనుదానిచే వివరించుచుండెను.

"స్థిరబుద్ధిః" నిశ్చలమైనబుద్ధికలవాడు. అనగా సర్వకర్మసంన్యాసపూర్వక వేదాన్తవాక్య విచారపరిపాకముచే సర్వసంశయములు లేనివాడగుటచేత బ్రహ్మమునందు నిశ్చితమైననిర్విచికిత్సాత్మకమగు బుద్ధికలవాడు. పొందబడిన శ్రవణ మనన ఫలముకలవాడు అనినిష్కృష్టాశయము. అట్టివానికి శ్రవణమననములచే సంశయాసంభావనలు సంభవింపకున్నను విపరీత భావనారూపప్రతిబంధము వలన సాక్షాత్కారము సంభవించదు. కాన అట్టి ప్రతిబంధమును తొలగించుటకు నిదిధ్యాసనను "అసంమూఢః" అను పదముచే చెప్ప

శాంకరభాష్యతత్త్వబోధిని:—

విషాదప్రాప్తికి హేతువులగు ప్రియాప్రియములు ప్రాప్తించుచుండ హర్షవిషాదములను విద్వాంసుఁడు పొందడని చెప్పుట యెట్లు సమంజసమగునని శంకింపఁజనదు దేహమాత్రము నాత్మగ జూచువారలకే ప్రియాప్రియములు ప్రాప్తించును. అట్టి హర్షవిషాదములు దేహమాత్రాత్మదర్శికే హర్షవిషాదములకు హేతువు లగును. కేవలాత్మదర్శియగు బ్రహ్మనిష్ఠునకు ప్రియాప్రియ ప్రాప్తియే సంభవింపనందున నట్టిబ్రహ్మనిష్ఠుడు హర్షవిషాదములను పొందడు. అనగా నద్వితీయ బ్రహ్మజ్ఞానము కలవానికి బ్రహ్మముకంటె వేరుగ నేదియు లేనందున బ్రహ్మవ్యతిరిక్త ప్రియాప్రియ ప్రాప్తి సంభవింపదు. హేతువులగు ప్రియాప్రియములు సంభవించనిచో తత్కార్యములగు హర్షవిషాదములు శశవిషాణములే యగును.

మరియు సర్వభూతములయందు సముడు, అద్వితీయుడు, దోషరహితుడు బ్రహ్మమొక్కడే. అని నిర్దోష బ్రహ్మమునందు దృఢమగు జ్ఞానము కలిగినట్టియు, హర్షవిషాదములకు హేతువగు సంమోహము లేనట్టి విద్వాంసుఁడు అశేషదోషశూన్యమగునట్టి యాబ్రహ్మమునందే స్థితికలవాడై, బ్రహ్మస్థిత్యనురోధమువలన కర్మలను సహింపనివాడై సర్వకర్మసంన్యాసియైయుండ నట్టివానికి హర్షవిషాదములు తలచుటకైన శక్యములు కావు. ॥౨౦॥

చుండెను నిదిధ్యాసనమనగ విజాతీయ ప్రత్యయములు లేకుండగనుండు సజాతీయ ప్రత్యయప్రవాహము. అట్టి నిదిధ్యాసనయొక్క పరిపాకముచే విపరీతభావనయనెడి సమ్మోహములేనివాడు. అట్టి నిదిధ్యాసనము వలన సర్వప్రతిబంధములు తొలగుట వలన బ్రహ్మసాక్షాత్కారము కలవాడు. సమాధి పరిపాకముచే నిర్దోషము, సమమునగు బ్రహ్మమునందే స్థితుడై జీవన్ముక్తుడై స్థితప్రజ్ఞుడగును. అని యర్థము, ఇట్టివానికి ద్వైతదర్శనము లేనందున ప్రహర్షము, ఉద్వేగము సంభవించవు అనిచెప్పుట న్యాయమే. సాధకుడన్నచో ద్వైతదర్శనము సంభవించినను విషయములయందు దోషదర్శనాదులచే హర్షవిషాదములను విడువవలయునని భావము. ॥౨౦॥

శంకరానందీయము:— విదేహముక్తికాముఁడు. బ్రహ్మవేత్త సర్వమును సంన్యసించి యెల్లప్పుడు బ్రహ్మమునందే బ్రహ్మస్వరూపముచే నుండునట్టి యతికి భావిజన్మహేతువులు అనిష్టములు నగునవి సర్వకామములు, సర్వవాసనలు. వాటినివృత్తియే సర్వవాసనా సంక్షయము, సర్వకామపరిమోక (త్యాగ)ము సర్వకర్మప్రవిలయ మనెడి యీమూడును. ఇట్టే బ్రతికియున్న కాలమునందు దృష్టదుఃఖానుపలబ్ధియు, సదానందానుభూతియు, విదేహకైవల్య ప్రాప్తియనెడి ఇష్టముయొక్క ప్రాప్తి యిట్టిపురుషార్థము సిద్ధించును. కాన శ్రవణాదులచే లెస్సగ దెలియబడిన ఆత్మతత్త్వముగల ముముక్షువగు యతికి బ్రహ్మనిష్ఠ అవశ్య కర్తవ్యమని సూచించుటకు బ్రహ్మయోగము నాచరించువానికి కర్తవ్యమని 'నప్రహృష్యేత్ప్రియం' అను శ్లోకముచే బోధించుచుండెను.

"బ్రహ్మణి స్థితః" సర్వత్ర బ్రహ్మాత్మదర్శన మనెడి సమాధియందు ప్రవృత్తమైన బ్రహ్మవేత్తయగునట్టి యతి "ప్రియం ప్రాప్య" భిక్షాటనాదికమునందు యదృచ్ఛచేగాని, ప్రారబ్ధకర్మవశము వలనగాని ప్రాప్తమైన ఇష్టవస్తువును పొందిగాని, ఇష్టమగు వాక్యమును వినిగాని, పూజాదిరూపమగు ఇష్టకర్మను చూచిగాని, స్పృశించి కాని, ఇష్టమనెడి బుద్ధిచేగాని సంతోషమును పొందరాదు. ఎందువలననిన ప్రహర్షమనునది యనాత్మధర్మము. అట్టి యనాత్మధర్మమగు ప్రహర్షమును పొందిన తన కనాత్మతాదాత్మ్యము సంభవించును అట్టి యనాత్మతాదాత్మ్యము సంభవించిన అసదారోపణము సంభవించెడిని. వస్తువుయొక్క నామరూప గుణవిశేషముల విమర్శనలేనిదే సమీచీనత్వబుద్ధి ఇష్టతాబుద్ధి జనింపదు సమీచీనత్వబుద్ధి

గీ॥ బాహ్యస్పర్శే ష్వసక్తాత్మా విన్ద త్యాత్మని యత్సుఖమ్ ।
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖ మక్షయ మశ్నుతే ॥ ॥౨౧॥

పదవిభాగము:— బాహ్యస్పర్శేషు-అసక్తాత్మా- విన్దతి-ఆత్మని-యత్-సుఖం-సః- బ్రహ్మయోగయుక్తాత్మా-సుఖం-అక్షయం-అశ్నుతే॥ ॥౨౧॥

ప్రతిపదార్థము:—ఆత్మని = ఆత్మయందు; యత్=ఏ; సుఖం = సుఖము; వర్తతే= (ఈపదమధ్యాహార్యము) ఉంటున్నదో, తత్ = (ఈపదమధ్యాహార్యము) అసుఖము; బాహ్యస్పర్శేషు = బాహ్యములగు శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములందు; అసక్తాత్మా = అసక్త = తగులుకొననట్టి; ఆత్మా=అంతఃకరణముకలవాడు; విన్దతి = పొందుచున్నాడు. సః = అట్టి; బ్రహ్మయోగయుక్తాత్మా = బ్రహ్మ=బ్రహ్మమునందు; యోగ = సమాధిచే; యుక్త=కూడిన; ఆత్మా = అంతఃకరణముకలవాడు; అక్షయం=నాశరహితమగు; సుఖం = సుఖమును; అశ్నుతే = పొందుచున్నాడు ॥౨౧॥

లేనిదే ప్రహర్షము కూడ జనించదు. దర్శనయందు, భోక్తయందు ఆత్మత్వాభినివేశములేనిదే దేహారతణము సంభవించదు. కాన నిట్టితీరున పదార్థ విమర్శనము అనర్థమునకు కారణమగును. వస్తువునందు రమ్యతాబుద్ధియు, ఇష్టత్వబుద్ధియు జనించదు. కాన ప్రత్యగ్దృష్టిని విడచి పదార్థవిమర్శనము ను, రమ్యతాబుద్ధిని, ఇష్టత్వాదిబుద్ధిని, ప్రహర్షమును బ్రహ్మవేత్త చేయరాదు. మరేమనిన అంతటనుప్రత్యగ్దృష్టిచేతనే యుండవలయునని యర్థము.

మఱియు "అప్రియం ప్రాప్య నో ద్విజేత్" ఆధ్యాత్మికమగు జ్వరాదికారణములను, ఆధిభౌతికమగు సర్పచోరాదికారణములను, ఆధిదైవిక వర్షవాతాద్యనర్థకారణములను పొందియు అధైర్యమును, భయమును పొందరాదు. అనగా యోపాధికానర్థమునకు తాను విషయుడు కాకూడదని నిశ్చితార్థము.

మఱేమనిన? "భవితవ్యం భవత్యేవ" (కాదలచినది తప్పక యగును.) అను దృఢబుద్ధిచే ఉపాధిని ప్రారబ్ధమునకు సమర్పణచేసి తాను ఆధ్యాత్మికావ్యనార్థాఽవిషయకమగు నిర్విశేషబ్రహ్మాకారముతో నుండ వలయును. ఆత్మదృష్టితో నుండువానికి ముక్తికెన్నడు ప్రమాదములేదు. బాహ్యదృష్టిచేనుండు వానికి ఉపాధియు నశించదు. ముక్తియుసంభవింపదు. కాన ప్రత్యగ్దృష్టినివిడచి బాహ్యములను గ్రహించుటను, బాహ్యములయందు యిష్టతాబుద్ధిని, తనకనర్థవిషయత్వమును, ఉద్వేగమును విద్వాంసుడు చేయరాదని యర్థము.

ఇష్టానిష్టములు ప్రాప్తించినపుడు హర్షోద్వేగములను చేయక యెట్లుండవలయు నను శంకను "అసంమూఢః" అనుదానిచే తొలిగించుచుండెను. సంమూఢుడనగా విపరీతగ్రాహియని యర్థము. విపరీతగ్రాహికానివాడసంమూఢు డని గ్రహింపవలయును. అనగా ఆత్మసాక్షాత్కారముకలవాడే అసంమూఢుడు. బ్రహ్మమునందే ఆత్మప్రత్యయముకలవాడై "బ్రహ్మైవాహ మస్మి" అను ప్రత్యయముకలవాడై దానియందే స్థిరబుద్ధికలవాడై అనగా బ్రహ్మాకారత్వమును విడువని నిశ్చలమైన బుద్ధికలవాడై "బ్రహ్మైవాహమస్మి సర్వం ఖల్విదం బ్రహ్మ" అనెడి బ్రహ్మమాత్రదర్శనమునందే యుండవలెనని యర్థము. ॥౨౦॥

పరమార్థప్రః:— బ్రహ్మమునందు స్థిరీభూతునకు పరీక్షను "న ప్రహృష్యేత్" అను శ్లోకముచే బోధించుచుండెను. బ్రహ్మవిత్తయి బ్రహ్మమునందే యెవడుండునో అట్టివాడు ప్రియముప్రాప్తించిన హర్షమును పొందడు. అట్లే అప్రియము ప్రాప్తించినను ఉద్వేగమును పొందడు. కనుకనే స్థిరబుద్ధికలవాడు. అసంమూఢుడు. ప్రియాప్రియత్వములు లేనివాడు. ॥౨౦॥

—• ౫వ అధ్యాయము — ౨౧ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— బాహ్యములగు విషయములందు ప్రీతి అనేకజన్మానుభూతమగుటచే అతిప్రబలమగుటవలన తదాసక్తమగు చిత్తమునకు దృష్టసర్వసుఖరహితము అలౌకికమునగు బ్రహ్మమునందు స్థితి

శాంకరభాష్యమ్:—

కించ బ్రహ్మణి స్థితః— బాహ్యస్పర్శేషు బాహ్యాశ్చ తే స్పర్శాశ్చ బాహ్యస్పర్శాః స్పృశ్యంత ఇతి స్పర్శా శ్శబ్దాదయో విషయా స్తేషు బాహ్యస్పర్శే ష్వసక్త ఆత్మాంతఃకరణం యస్య సోఽయ మసక్తాత్మా విషయేషు ప్రీతివర్జితః సన్విందతి లభత ఆత్మని యత్సుఖం తద్విందతీ త్యేతత్ । స బ్రహ్మయోగయుక్తాత్మా బ్రహ్మణి యోగ స్సమాధి ర్బ్రహ్మయోగ స్తేన బ్రహ్మ యోగేభియుక్త స్సమాహిత స్తస్మి న్వ్యాపృత ఆత్మాంతఃకరణం యస్య స బ్రహ్మయోగ యుక్తాత్మా సుఖ.మక్షయ మశ్ను తే వ్యాప్నోతి । తస్మా ద్బాహ్యవిషయప్రీతేః క్షణికాయా ఇంద్రియాణి నివర్తయే దాత్మ న్యక్షయసుఖార్థీత్యర్థః । ॥౨౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

శబ్దాదివిషయములయందు ప్రీతియనెడి ప్రతిబంధమువలన నెవనికిని బ్రహ్మమునందు స్థితి సిద్ధింపదని శంకింపఁజనదు. కేవలము పూర్వోక్తమగు విధానముచేతనే బ్రహ్మమునందు స్థితికల వాడు హర్షవిషాదరహితుడు కాడు. మరేమనిన? మరియొక విధానముచేగూడ హర్షవిషాద రహితుఁడగును. అట్టి విధానమేది? అనిన బ్రహ్మనిష్ఠుడై బాహ్యములగు స్పర్శలయందు అ గా స్పృశింపఁబడునవి స్పర్శలనఁబడును. అట్టి బాహ్యస్పర్శలు శబ్దస్పర్శరూపరస గంధములు. అట్టి శబ్దాదివిషయముల యందసక్తమగు నంతఃకరణము కలవాడు. (అనగా) విషయములయందు ప్రీతివర్జితుఁడైన వాడాత్మయం దేసుఖముకలదో దానిని పొందుచున్నాడు. విషయముల యందెంతవరకు రాగరూపమగు యావరణము నివర్తించునో ఆత్మస్వరూపసుఖ మంతంత యావిర్భవించుననుట.

కేవలము విషయముల యందసక్తమగు నంతఃకరణము కలవాడై, శమమువలననే సుఖ మును పొందడు మరేమన బ్రహ్మమునందు సమాధి యనెడి యోగముచే వ్యాపృతమగు నంతః కరణముకలవాడక్షయమగు సుఖమును పొందుచున్నాడు. అనగా బ్రహ్మమునందు చిత్తసమా ధానాధీనమగు సమ్యగ్జ్ఞానద్వారా నిరతిశయ సుఖమును (మోక్షమును) పొందుచున్నాడనుట.

కాన నాత్మయం దక్షయసుఖమును కోరువాడు క్షణికమగు బాహ్యవిషయముల యందైన ప్రీతినుండి యింద్రియములను మరలింపవలయును. అనగా శబ్దాదివిముఖున కనంత సుఖము ప్రాప్తించుటవలన నట్టి సుఖార్థిచే ప్రయత్నపూర్వకముగ విషయవైముఖ్యము చేయదగినదని శిష్యశిక్షార్థము చెప్పఁబడెను. ॥౨౧॥

యెట్లు సంభవించును? పరమానందరూపముగాన సంభవించుననెదవా? అట్టి పరమానందము అననుభూత ప్రాయముగాన చిత్తస్థితికి హేతువుకానేరదు. ఈ విషయమే "అప్యానందశ్రుతస్వాఽఽత్మనే నావిషయీ కృతః । దృష్టానంతాభిలాషస్స న మన్దీకర్తుమవ్యలమ్" అను వార్తికముచే స్పష్టపరుపబడుచున్నది. అను యాశంకను "బాహ్యస్పర్శేషు" అను శ్లోకముచే దొలిగించుచుండెను.

ఇంద్రియములచే స్పృశింపబడు శబ్దస్పర్శరూపరసగంధములు స్పర్శలనఁబడును. అట్టి శబ్దాదులనాత్మ ధర్మములుగాన బాహ్యములు. అట్టి బాహ్యములగు శబ్దస్పర్శాదులయందు తృష్ణారహితుడగుటచే అనాసక్త మగు చిత్తముకలవాడై (విరక్తుడై) అంతఃకరణమునందే బాహ్యవిషయనిరపేక్షమైన ఉపశమనమనెడి సుఖమును నిర్మల సత్త్వవృత్తిచే బొందుచున్నాడు. ఈ విషయమే మహాభారతమున "యచ్చ కామసుఖం

లోకే యచ్చ దివ్యం మహత్సుఖమ్ । తృష్ణాక్షయసుఖస్యైతే నార్హతః షోడశీం కలామ్" (లోకమునందుండు కామసుఖము, స్వర్గమునందుండు మహత్సుఖమును ఈరెండున్ను తృష్ణాక్షయముచే ప్రాప్తించు సుఖము యొక్క పదునారవ కలనైన పొందుటకు తగవు) అని స్పష్టముగ జెప్పబడెను.

లేక, త్వంపదార్థమగు ప్రత్యగాత్మయందు స్వరూపభూతమగు యేసుఖము సుషుప్తి యందనుభూయమానమై బాహ్యవిషయాసక్తిప్రతిబంధమువలన అలభ్యమానమగుచున్నదో ఆసుఖమె బాహ్యవిషయప్రతిబంధము లేమివలన పొందబడుచున్నది. ఒకత్వంపదార్థసుఖమే పొందబడుటలేదు. మఱేమనిన? తత్పదార్థైక్యముచే సంపూర్ణసుఖము కూడ పొందబడుచున్నదని "స బ్రహ్మయోగయుక్తాత్మా" అను దానిచే చెప్పుచుండెను.

"సః" తృష్ణాశూన్యుడై "బ్రహ్మయోగయుక్తాత్మా" పరమాత్మయందు సమాధిచే వ్యాపృతమైన యంతఃకరణ కలవాడు. లేక, తత్పదార్థమునందు వాక్యార్థానుభవరూపమగు సమాధిచే నైక్యమును పొందిన త్వంపదార్థస్వరూపముకలవాడు అనంతము, స్వస్వరూపమునగు సుఖమును పొందుచున్నాడు. ఎల్లపుడు సుఖానుభవస్వరూపుడగుచున్నాడు. నిత్యమగు నాత్మయందు అవిద్యానివృత్త్యభిప్రాయముచే యఙ్ ధాత్వర్థ సంబధ మౌపచారికము. కాన ఆత్మయందక్షయ సుఖానుభవార్థియై మహానరకానుబంధియు, క్షణికము నగు బాహ్యవిషయ ప్రీతినుండి నింద్రియములను మరలించవలెను. ఇంతమాత్రముచేతనే బ్రహ్మమునందు స్థితి సంభవించునని యభిప్రాయము. ॥౨౧॥

శంకరానందీయము;— "న ప్రహృష్యే త్ప్రియం ప్రాప్య" అనిచెప్పుటచే విషయసుఖము పరిత్యజింపదగినదని సూచింపబడెను. అట్లు విషయసుఖమును పరిత్యజించినచో బ్రహ్మవేత్తకు సుఖమే లేనందున బ్రహ్మవేత్త యొక్క స్థితి పిచ్చివానిస్థితివంటిది కాదాయనిశంకింపజనదు 'రసగ్ హ్యేవాయం లబ్ధ్వాఽనందీ భవతి" అను శ్రుత్యుక్తరీతిని బ్రహ్మనిష్ఠయందున్న వానికి నిత్యనిరన్తరనిరతిశయ బ్రహ్మసుఖము కలదని "బాహ్యస్పర్శేషు" అను శ్లోకముచే జెప్పుచుండెను.

సమాధినిష్ఠుడు మూఢులచే నాత్మకంటె బాహ్యములుగ కల్పించబడినట్టియు, శ్రోత్రాదులచే గ్రహించబడునట్టి శబ్దస్పర్శరూపరసగంధాదులయందు తుచ్ఛత్వబుద్ధిచేతను, బంధకత్వబుద్ధిచేతను యసక్తమగునంతఃకరణకలవాడై తీవ్రవైరాగ్యముచేత మనస్సుచే విషయములను గ్రహింపక గుహాయందుకాని, మరియొక రహస్యస్థలమునందుగాని గూర్చుండి సమాహితుడై బుద్ధ్యాదిసాక్షియగు ప్రత్యగాత్మను సాక్షాత్కరింపజేసుకొని ఆత్మసాక్షాత్కారమువలన ప్రాప్తించెడి యేసుఖమును పొందునో బ్రహ్మవేత్త యట్టి పరిపూర్ణము, ఆనందైకరసమునగు బ్రహ్మమును చూచువాడై (బ్రహ్మమాత్రదర్శనపరుడై) సదానందుడై యగును.

అనగా గుహాదులయందు సమాధిని జేయువానికి సమాధికాలమునందే ఆత్మానందానుభవము. సర్వత్ర సర్వదా ఆత్మానందానుభవ మట్టివానికి లేదు. బ్రహ్మవేత్త కన్ననో సర్వదా సర్వత్ర బ్రహ్మానందానుభవము ప్రాప్తించునని యాశయము. ॥౨౧॥

భాష్యోత్కర్షదీపిక:— విషయసుఖము బ్రహ్మానందముకంటె, యతితుచ్ఛమగుటవలన బ్రహ్మనిష్ఠుడై శబ్దాది విషయములయందు ప్రీతిలేని యంతఃకరణకలవాడై త్వంపదలక్ష్యమునం దెట్టి సుఖమును పొందునో వాడె తత్పదలక్ష్యమగు పరమాత్మయందు- త్వం పదలక్ష్యమును తత్పదలక్ష్యముతో ఏకత్వాపాదనమును పొందిన యంతఃకరణగలవాడై అనగా అఖండ సాక్షాత్కారాంతఃకరణవృత్తికలవాడై అక్షయ్యమగు బ్రహ్మానందరూపసుఖమును పొందుచున్నాడు. కాన జీవించియుండగనే ఆత్మయందక్షయసుఖము నుగోరువాడు క్షణికమగు విషయప్రీతినుండి యింద్రియములను మరలింపవలయునని యాశయము. ॥౨౧॥

గీ॥ యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే ।
అద్యన్తవన్తః కౌన్తేయ! న తేషు రమతే బుధః ॥ ॥౨౨॥

పదవిభాగము:— యే- హి- సంస్పర్శజాః- భోగాః- దుఃఖయోనయః- ఏవ- తే- అద్యన్తవన్తః- కౌన్తేయ!- న- తేషు- రమతే- బుధః । ॥౨౨॥

ప్రతిపదార్థము:— హి = ఏకారణమువలన; యే = ఏ; సంస్పర్శజాః = విషయేంద్రియసంబంధము వలన జనించిన; భోగాః = భోగములు; (అనుభవములు) విద్యన్తే = (ఈపదమధ్యాహార్యము) కలవో; తే = అభోగములు; దుఃఖయోనయ ఏవ = దుఃఖములకు కారణములే యగుచున్నవి; హే కౌన్తేయ! = ఓ కున్తీపుత్రుడవగు యర్జునా!; తే = (ఈపదమధ్యాహార్యము) అవిషయేంద్రియసంయోగములు; ఆద్యన్తవన్తః = ఉత్పత్తి వినాశములు కలవి; తేషు = అట్టిభోగములయందు; బుధః = పరమార్థతత్త్వజ్ఞానము కలవాడు: న రమతే = ఆసక్తిని పొందడు. ॥౨౨॥

శాంకరభాష్యమ్:—

ఇతశ్చ నివర్తయేత్ — యేహి యస్మా త్సంస్పర్శజా విషయేంద్రియసంస్పర్శేభ్యో జాతా భోగా భుక్తయో దుఃఖయోనయ ఏవ తేఽవిద్యాకృతత్వాత్ । దృశ్యంతె హ్యాధ్యాత్మికాదీని దుఃఖాని తన్నిమిత్తాన్యేవ । యథేహ లోకే తథా పరలోకేపీతి గమ్యత ఏవశబ్దాత్ । న సంసారే సుఖస్య గంధమాత్ర మప్యస్తీతి బుద్ధ్వా విషయమృగతృష్ణికాయా ఇంద్రియాణి

శాంకరభాష్యతత్త్వబోధని:—

ఈ చెప్పబోవు కారణమువలనకూడ నింద్రియములను విషయములనుండి మరలింపవలెను. శబ్దస్పర్శరూపరసగంధముల నెడి విషయములకు, త్వక్చక్షు శ్శ్రోత్ర జిహ్వాఘ్రాణముల నెడి యింద్రియములకు నగు సంబంధమువలన కలిగెడివి భోగములు (విషయానుభవములు). అట్టి భోగము లవిద్యాకృతములుకాన దుఃఖమునకే కారణము లగుచున్నవి. (లోకమున) దుఃఖము లవివేకాత్మకములై యవివేకమువలననే జనించుచున్నటుల చూడబడుచునే యున్నవి. ఇహలోకమునందు భోగములు దుఃఖహేతువులైనను, పరలోకమునం దట్లు కానేరవని శంకింప వలదు. ఈలోకమునందెట్లు భోగములు విషయేంద్రియ సంపర్కజనితములై యవిద్యాత్మకము లగుటచే దుఃఖహేతువులో అట్లే పరలోకమునందుకూడ విషయ భోగములు విషయేంద్రియ సంబంధజనితములగుటచే దుఃఖహేతువులే యగును. ఈవిషయమును శ్రీకృష్ణపరమాత్మ ఈగీత యందే 'దుఃఖయోనయఏవ' అను స్థలమునందుగల నిశ్చయార్థకమగు 'ఏవ' అను పదముచే స్పష్టపరచెను. కాన సంసారమునందు సుఖముయొక్క లేశమైనలేదని తెలిసికొని విషయము

— : ౫వ అధ్యాయము — ౨౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు : —

మధుసూదనసరస్వతీయము:— బాహ్యమగు విషయములయందు ప్రీతి తొలగిన ఆత్మయందలి యసుఖము ప్రాప్తించును. ఆత్మయం దతయసుఖానుభవ మాత్మానుగ్రహమువలన ప్రాప్తించి బాహ్యవిషయములయందు ప్రీతి నివర్తించును. ఇట్లగుచో అన్యోన్యాశ్రయదోషము ప్రాప్తించుటచే పై రెంటిలో నొకటియు ప్రాప్తించకపోయెడిని? అనుయాశంకపై విషయదోషదర్శనాభ్యాసముచేతనే బాహ్యములగు విషయములయందు ప్రీతి నివర్తించునని "యే హి సంస్పర్శజా భోగాః" అను శ్లోకముచే జెప్పుచుండెను.

ఈలోకమునందు కాని, పరలోకమునందు కాని, విషయేంద్రియసంబంధమువలన జనించెడి క్షుద్రసుఖ లేశానుభవములెన్ని కలవో అవన్నియు రాగద్వేషాదిదోషవ్యాప్తములగుటచే బ్రహ్మలోకపర్యంతము దుఃఖ

శాంకరభాష్యమ్—

వివర్తయేత్ । కేవలం దుఃఖయోనయ ఆద్యంతవన్తశ్చాఽఽది ర్విషయేంద్రియసంయోగో భోగానా మన్తశ్చ తద్వియోగ ఏవాత ఆద్యంతవన్తోఽనిత్యా మధ్యక్షణభావిత్వా దిత్యర్థః । కౌన్తేయ! న తేషు రమతే బుధో భోగేషు వివేక్యవగతపరమార్థతత్త్వోఽత్యన్తమూఢానా మేవ హి విషయేషు రతి ర్దృశ్యతే యథా పశుప్రభృతీనామ్ । ॥౨౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నుండి యింద్రియములను మరల్చవలయును. విషయేంద్రియసంబంధమునలన జనించినభోగముల యందు జీవుల కభిరుచి కనపడుటవలన భోగములెట్లు దుఃఖకారణమగును? అని శంకింపజనదు. కేవలముభోగములు దుఃఖకారణములేకాదు. మరేమన విషయేంద్రియసంబంధములుకాని, భోగములుకాని ఆద్యంతవత్తులు. (ఉత్పత్తివినాశనములుకలవి.) అనగా మధ్యక్షణభావులు. కనుక నే యనిత్యములు. అట్టి ఆధివ్యాధిజరామరణాదులతోగూడినట్టియు, సమాగమాదిక్లేశముతోగూడినట్టి విషయేంద్రియసంబంధములవలన జనించెడిభోగములు సుఖలవానుభవరూపములై జనించును. కాన, అట్టిభోగములు దుఃఖహేతువులే యగును. కాన నోయర్జునా! పరమార్థతత్త్వమును తెలిసికొనిన విద్వాంసు డాభోగములయం దాసక్తి కలవాడుకాడు. పశువు మొదలగు తిర్యగ్జంతువులకు విషయములయం దాసక్తియున్నటుల మూఢులకే విషయములయం దాసక్తి గనుపట్టుచున్నది. ॥౨౨॥

హేతువులే యగును. ఈవిషయమే విష్ణుపురాణమునందు "యావతః కురుతే జంతు స్సంబంధాన్మనసః ప్రియాన్। తావన్తోఽస్య నిఖన్యన్తే హృదయే శోకశంకవః" (జీవుడు మనస్సునకిష్టమగు యెన్నిసంబంధములను సమకూర్చుకొనునో అన్నిదుఃఖశంకువులు హృదయమునందు నాటబడుచున్నవి.) అని జెప్పబడెను. భోగములిట్టివైనను స్థిరములు కానేరవు. మరేమనిన ఆద్యన్తవత్తులు (ఆదియనగ విషయేంద్రియసంయోగము, అన్తమనగతద్వియోగము యీరెండుకలవి) పూర్వాపరములయందు లేమి జేసి మధ్యయందు స్వప్నమువలె యావిర్భూతములు, క్షణికములు, మిథ్యాభూతములు. యీ విషయమే గౌడపాదాచార్యులవారిచే "ఆదా వన్తేచ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా" అను కారికచే స్పష్టపరుపబడెను. కాన నిట్టిభోగములయందు వివేకి భోగములు ప్రతికూలవేదనీయము లగుటచే ప్రీతిని పొందడు. ఈ విషయమునే పతంజలి పరిణామతాపసంస్కారదుఃఖై ర్గుణవృత్తివిరోధాద్దుఃఖమేవ సర్వం వివేకినః" (విద్వాంసుడు నేత్రేంద్రియగోళసదృశుడు. కనుకనే నేత్రేంద్రియగోళమున సాలిపురుగుచే నిర్మింపఁబడిన తంతువు తాకినను సహింపలేడు. అట్లే వివేకికి నిఖిలభోగసాధనములు కాలత్రయమునందు క్లేశానువిద్ధమగుటచే విషసంపృక్తాన్నభోజనమువలె దుఃఖరూపమే యగును. అనేకవిధములగు దుఃఖములను సహించు యజ్ఞానికి సాలెతంతువు యితరావయవములయందు లౌకిక దుఃఖప్రదము కానట్లు దుఃఖప్రదములు కానేరవు.) అని స్పష్టపరచెను.

అందు విషయసుఖము భూతభవిష్యద్వర్తమానకాలములయందున్న దుఃఖానువిద్ధమగుటఁజేసి యథార్థిక దుఃఖమనఁబడునని "పరిణామతాపసంస్కారదుఃఖైః" అను పదముచే జెప్పబడుచున్నది. "గుణవృత్తివిరోధాచ్చ" అను సూత్రశేషముచే విషయసుఖము స్వరూపముచేగూడ దుఃఖరూపమే యని చెప్పబడెను. ఈసూత్రమున "పరిణామశ్చ, తాపశ్చ, సంస్కారశ్చ 'పరిణామతాపసంస్కారాః, త ఏవ దుఃఖాని-పరిణామతాపసంస్కారదుఃఖాని' అనివిగ్రహము. ఈవిగ్రహమునకర్థ మేమనిన పరిణామము, తాపము

సంస్కారము లనెడి దుఃఖములు సూత్రస్థమగు "దుఃఖైః" అను తృతీయావిభక్తికి వైశిష్ట్య మర్థము. అనగా పరిణామతాపసంస్కారములనెడి దుఃఖముతోగూడిన సర్వము దుఃఖరూపమే యని విషయసుఖము నకు యౌపాధికదుఃఖరూపత్వము చెప్పఁబడెను. 'గుణవృత్తివిరోధాచ్చ' అను సూత్రపదముచే విషయ సుఖము స్వరూపముచే కూడ దుఃఖరూపమే యని చెప్పబడెను. అది యెట్లనిన? సర్వసుఖానుభవములురాగ ముతోగూడినవి. అట్టి సుఖానుభవములయందు రక్తుడే యగును. అట్టి సుఖానుభవములచే సుఖవంతుడును యగును. కాని రాగము మొట్టమొదట జనించినదై విషయ (గంధాది) ప్రాప్తిచే సుఖరూపమున బరిణ మించి ప్రతిక్షణము వృద్ధిని బొందె స్వ(రాగ) విషయముయొక్క యప్రాప్తిచే దుఃఖముప్రాప్తించి దుఃఖ రూపమే యగును. పరితృప్తివలన నింద్రియములకు భోగములయం దుపశాంతియే సుఖము. ఇంద్రియ లోలత్వముచే భోగములయం దుపశాంతి లేకపోవుటయే దుఃఖము, భోగాభ్యాసముచే యింద్రియములకు తృష్ణ లేకపోవుట సంభవించదు. భోగాభ్యాసము ననుసరించి రాగములు, కౌశల్యములు, స్మృతి యింద్రి యములకు వృద్ధినొందను. ఈవిషయమే "న జాతు కామః కామానా ముపభోగేన శామ్యతి" స్రక్చందన వనితాదిభోగము ననుభవించుటచే కాముడు శాంతించడు అని చెప్పబడెను. కాన దుఃఖస్వరూపరాగపరి ణామరూపమగుటంజేసి కార్యకారణముల కభేదమగుటంజేసి విషయసుఖమున్ను దుఃఖస్వరూపమే. అందుచే విషయసుఖమున్ను పరిణామదుఃఖమే. అట్లే సుఖానుభవకాలమున దానికి విరుద్ధమగు దుఃఖసాధనములను ద్వేషించును. భూతములను హింసించనిదే యుపభోగము సంభవించదని భూతములను హింసించును. దుఃఖసాధనము లన్నియు నాకు సంభవింపకుండు గాక యనెడి సంకల్పవిశేషమే ద్వేషము. దుఃఖసాధ నములన్నిటిని పరిహరించుకొనుట కెవడును సమర్థుడు కాడు. కాన సుఖానుభవకాలమునందుకూడ సుఖాను భవమునకు విరోధి యగుదానినిగూర్చి ద్వేషము సర్వదా ఉండుటచే తాపదుఃఖము అవశ్యంభావి. తాప మనగ ద్వేషమే. ఇట్టిదుఃఖసాధనములను పరిహరించుట కశక్తుడై మోహమును చెందును. దీనికే మోహ దుఃఖమనిపేరు. ఈవిషయమే యోగభాష్యకారులచే "సర్వస్య ద్వేషానువిద్ధశ్చేతనాచేతనసాధనాధీనస్తా పానుభవః" (చేతనాచేతనాధీనమగు తాపానుభవము సర్వులకు ద్వేషానువిద్ధమని) చెప్పబడెను. అందు ద్వేషమువలన గలిగెడి కర్మాశయ మొకటి. అట్టి కర్మాశయము సుఖసాధనములను ప్రార్థించుచు శరీరము చేతను, వాక్కుచేతను, మనస్సుచేతను చలించును. అట్టి చలనమువలన పరుని యనుగ్రహించును. మరియు పరుని హింసించును. అట్టి పరానుగ్రహపీడలచే ధర్మాధర్మములను వృద్ధినొందించును. అట్టి కర్మాశయము లోభమువలన, మోహమువలనను సంభవించును. కాన నిదియే తాపదుఃఖత యని యనుపించుకొనును.

ఇప్పుడు గలిగెడి సుఖానుభవము తాను నశించుకాలమున సుఖసంస్కారమును కలుగజేయును. అట్టి సంస్కారమువలన సుఖస్మరణ సంభవించును. దానివలన రాగము, రాగమువలన మనఃకాయవాక్చేష్టలు, వాటివలన పుణ్యపాపకర్మాశయములు, వాటివలన జన్మాదులు సంభవించును. దీనినే సంస్కారదుఃఖతయని యందురు. ఇట్లే తాపమోహములకుగూడ సంస్కారములు వ్యాఖ్యానించుకొనవలెను. ఇట్లు కాలత్రయము నందు దుఃఖానువిద్ధ మగుటచే విషయసుఖము దుఃఖస్వరూపమే యని చెప్పి విషయసుఖము స్వరూపము చేతనుగూడ దుఃఖస్వరూపమే యని "గుణవృత్తివిరోధాచ్చ" అను సూత్రశేషముచే జెప్పుచుండెను. సత్త్వ రజస్తమస్సులు గుణము లనఁబడును. అవి సుఖదుఃఖమోహాత్మకములు, పరస్పరవిరుద్ధ స్వభావములు కల వైనను తైలము, వర్తి, అగ్నులు దీపమునకు హేతువగునట్లుల పురుషభోగప్రయుక్తములగుటచే త్రిగు ణాత్మకమగు నేకకార్యము నారంభించును. ఆ మూటిలో నొకదానికి ప్రాధాన్యము, మిగిలిన రెండింటి కప్రాధాన్యము (గుణభావము) సంభవించుటచే ప్రధానగుణమునుబట్టి సాత్త్వికము, రాజసము, తామసము అని కార్యము త్రిగుణాత్మకమైనను ఒక్కొక్కగుణముచే వ్యవహరించబడును. అందు సుఖోపభోగరూప మైన ప్రత్యయము (అనుభవము) ఉద్భూతసత్త్వకార్యమైనను అనుద్భూతరజస్తమఃకార్య మగుటంజేసి

గీ॥ శక్నోతీహైవ యః సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్ ।
కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః ॥ 23॥

పదవిభాగము:— శక్నోతి – ఇహ – ఏవ – యః – సోఢుం – ప్రాక్ – శరీరవిమోక్షణాత్ – కామక్రోధోద్భవం – వేగం – సః – యుక్తః – సః – సుఖీ – నరః । ॥ 23॥

ప్రతిపదార్థము:—యః = ఎవడు; కామక్రోధోద్భవం = కామక్రోధములవలన జనించెడి; వేగం = వేగమును; శరీరవిమోక్షణాత్ = మరణముకంటె; ప్రాక్ = పూర్వమునందే; సోఢుం = సహించుటకు; ఇహైవ = బ్రతికియుండగనే; శక్నోతి = సమర్థుడగుచున్నాడో; సః = ఆ; నరః = మనుష్యుడు; యుక్తః = యోగియై; సుఖీ = సుఖవంతుడై; భవతి = (ఈపదము అధ్యాహార్యము) అగుచున్నాడు. ॥ 23॥

త్రిగుణాత్మకమే యగును. అందుచే సుఖానుభవము ఉద్భూతసత్త్వకార్య మగుటచే సుఖాత్మకమగునటుల యనుద్భూతరజస్తమఃకార్యమగుటచే దుఃఖాత్మకము, విషాదాత్మకము నగును. అందుచే జ్ఞానికి సర్వము దుఃఖస్వరూపమే. ఇట్టి జ్ఞానము (ప్రత్యయము) "చలంచ గుణవృత్తం" (త్రిపరిణామనిత్యమని చెప్ప బడుటచే) స్థిరము కాదు.

ఒక ప్రత్యయమే ఏకకులమునందు పరస్పరవిరుద్ధములగు సుఖదుఃఖమోహాత్మకత్వములను యెటుల బొందునని శంకింపఁజనదు. లబ్ధవృత్తికములగు ధర్మ, జ్ఞాన, వైరాగ్యైశ్వర్యములు, లబ్ధవృత్తికములగు యధర్మాజ్ఞానావైరాగ్యానైశ్వర్యములతో విరోధముకలవి కాన "ప్రధానము ప్రధానముతో విరోధించును కాని, యప్రధానముతో విరోధించదు "అను న్యాయమున గుణత్రయ ముద్భూతమైనపుడే విరుద్ధములగును కాని ఒకటి యుద్భూతము, మిగిలినరెండును యనుద్భూతములైనపుడు విరోధము లేమింజేసి ఒక ప్రత్యయముననే త్రిగుణకార్యములగు సుఖదుఃఖమోహాత్మకత్వములు సంభవించును. ఈ చెప్పుటవలన పరిణామ, తాప, సంస్కార, దుఃఖములకు యేకకాలమున గుణత్రయకార్యమగు రాగద్వేషమోహాత్మకత్వము జెప్ప బడెను. సూ॥ "అవిద్యాఽస్మితా రాగద్వేషాభినివేశాః పంచ క్లేశాః, అవిద్యాక్షేత్రముత్తరేషాం ప్రసుప్తతను విచ్ఛిన్నోదారాణాం, అనిత్యాశుచిదుఃఖానాత్మసు నిత్యశుచిసుఖాత్మఖ్యాతిరవిద్యా, దృగ్దర్శనశక్త్యో రేకాత్మతైవాస్మితా, సుఖానుశాయినీ రాగః, దుఃఖానుశాయినీ ద్వేషః, స్వరసవాహీ విదుషోపి తథా రూఢో ఽభినివేశః. తే ప్రతిప్రసవహేయాః సూక్ష్మాః. ధ్యానహేయాస్తద్వృత్తయః, క్లేశమూలః కర్మాశయో దృష్టాదృష్టజన్మవేదనీయః, సతిమూలే తద్విపాకో జాత్యాయుర్భోగాః" అని పతంజలి చెప్పియుండెను.

క్లేశములు— 1 ప్రసుప్తము, 2 తనువు, (సూక్ష్మము) 3 విచ్ఛిన్నము 4 ఉదారము అనెడి నాల్గు యవస్థలు కలవి. అది యెట్లనిన? 1 అవిద్య, 2 అస్మితము, 3 రాగము 4 ద్వేషము, 5 అభినివేశము, అని క్లేశములయిదువిధములు. అందవిద్య– ప్రసుప్త, తను విచ్ఛిన్న, ఉదారములకు క్షేత్రము. అవిద్యయనగ నదికాని దానియం దది యను బుద్ధి దీనినే విపర్యయమని, మిథ్యాజ్ఞానమనియు ననెదరు. అట్టి యవిద్యా విశేషమే సంసారకారణము. అందు అనిత్య మగు పృథివియందు (ధ్రువా పృథివీ) అని నిత్యత్వబుద్ధి (ధ్రువా స చంద్రతారకా ద్యౌః) చంద్రునితోను, నక్షత్రములతోను గూడియున్న యాకాశము నిత్యమనుబుద్ధి, దేవతలు మరణము లేనివారు అని యనిత్యులగు దేవతలయందు నిత్యత్వబుద్ధి యవిద్య, మరియు అపవిత్రము, అతిభీభత్సము నగు శరీరమునందు పవిత్రము అనుబుద్ధి. అది యెట్లనిన నూతనమైన చంద్రలేఖవలె సుందరమైన దీకన్యక అమృతావయవనిర్మితమువలె, చంద్రుని భేదించుకొని బయలువెడలినదివలె నున్నది. మరియు నల్లకలువరేకులవలె విశాలమైన నేత్రములుకలది. హావగర్భితమగు నేత్రములచే జీవలోకము నూరటించుచున్నదివలె నున్నది. అని. ఇచ్చట దేనికి దేనితో సంబంధమున్నది? దేనికిని దేనితోటియు సంబంధ ములేదనుట. ఏమనిన "స్థానా ద్బీజా దుపష్టంభా న్నిష్యందా న్నిధనా దపి । కాయ మాధేయశౌచత్వా త్పండితా హ్యశుచిం విదుః" పండితులు– శరీరమును స్థానమువలన, కారణమగు బీజమువలన, చలింపక

పోవుటవలన) వరణమువలన, చేయదగిన శుద్ధికలదగుటవలనను యపవిత్రమని దెలిసికొనుచున్నారు. అని వ్యాసమహర్షి జెప్పియుండెను. ఈచెప్పుటచే పాపమునందు పుణ్యబుద్ధియు, అనర్థమునం దర్థబుద్ధియు యవిద్యయే యని గ్రహింపనగును. దుఃఖమునందు సుఖఖ్యాతి "పరిణామతాపసంస్కారదుఃఖైః...దుఃఖమేవ సర్వం వివేకినః" అను పతంజలి సూత్రముచే నిదివరకే జూపఁబడెను. శరీరమునందు 'మనుష్యోఽహం' నేను మనుష్యుడను అనునది యవాత్మయం దాత్మఖ్యాతి యనిపించుకొనును. ఈచెప్పుటవలన దేలిన యాశయ మేమనిన! సర్వక్లేశములకు కారణమగు యవిద్యయే తమస్సని చెప్పనొప్పును. బుద్ధిపురుషులకభేదాభిమానమే యస్మిత మనఁబడును. సాధనసంపత్తి లేనివానికిహూడ "సర్వం సుఖజాతీయం మే భూయాత్" సర్వసుఖ జాతీయము నాకు సంభవించుగాక అనుఅనురాగమే మహామోహమనఁబడును. దుఃఖసాధన మున్నను యే దుఃఖము నాకు ప్రాప్తించకుండుగాక యను భ్రమ (విపర్యయ) విశేషమే ద్వేషము. అట్టి ద్వేషమే తామిస్రమనఁబడును. ఆయువు లేకున్నను శరీరేంద్రియాదు లనిత్యమైనను వీటితో వియోగము నాకు లేకుండుగాక అనెడి విద్వాంసులు మొదలు క్రిములు బాలురు పర్యంతము స్వాభావికమగు మరణత్రాస రూపమగు విపర్యయ (భ్రమ) విశేషరూపమైన యభినివేశము అన్ధతామిస్రము. ఈక్లేశము సుప్తావస్థ, తన్వవస్థ, విచ్ఛేదావస్థ, ఉదారావస్థ యనెడి నాలుగవస్థలు కలది. అందు అసత్తుయొక్క యనుత్పత్తివలన యనభివ్యక్తరూపముచే నవస్థానము సుప్తావస్థ. అభివ్యక్తమైనదానికి సహకారిలాభము లేమిఁజేసి కార్యాజనకత్వము తన్వవస్థ. జనితకార్యమునకు బలవంతమగు నొకానొకదానిచే యభిభవము విచ్ఛేదావస్థ అభివ్యక్తమైనదానికిఁ ప్రాప్తసహకారిసంపత్తివలన నప్రతిబంధముగ స్వకార్యకర్తృత్వము ఉదారావస్థ ఇట్టినాలుగవస్థలతోగూడిన విపర్యయరూపమగు నాలుగువిధములైన యస్మితాది క్లేశములకుప్రసవభూమి (క్షేత్రము) అవిద్యయే. అందుచే నవిద్య నివర్తించిన సర్వక్లేశములు నివర్తించును. అట్టి క్లేశములు ప్రకృతియందు విలీనమగువాటి క్లేశములవలె ప్రసుప్తము లనియు, యోగుల క్లేశములవలె ప్రతిపక్షభావముచే తనూకృతములై తనువులనియు చెప్పబడును. అట్టి రెండువిధములగు సూక్ష్మములైన క్లేశములు ప్రతిప్రసవమగు మనోనిరోధరూపమైన నిర్బీజసమాధిచే హేయములు. సూక్ష్మవృత్తులు, తత్కార్యములగు స్థూలములు విచ్ఛిన్నములనియు, ఉదారములనియు రెండువిధములు. విచ్ఛేదమును పొందిపొంది ఆయా స్వరూపముచే సముద్భవించుటవలన విచ్ఛిన్నము లనబడును. అది యెట్లనిన? అనురాగకాలమున క్రోధమున్నను యట్టి క్రోధము ప్రాదుర్భవించనందున విచ్ఛిన్న మనబడును. చైత్రు డొక స్త్రీయం దనురాగము కలవాడైనపు డితరస్త్రీలయందు విరాగుడు కాడు. మరేమనిన? ఒకస్త్రీయం దనురాగము పొందబడిన వృత్తికలది. ఇతర స్త్రీలయందు వృత్తి మున్ముందు జనించగలదు. కాన నట్టి రాగము విచ్ఛిన్నమనఁబడును. ఎపుడు యే రాగములు విషయములయందు పొందబడిన వృత్తులుకలవో అపుడారాగములు సర్వాత్మనా ప్రాదుర్భూతములు కాన యవి యుదారములనఁబడును. ఇట్టి రెండువిధములగు విచ్ఛిన్నోదారరూపములగు రెండు రాగము లతిస్థూలము లగుటవలన శుద్ధసత్త్వమయమగు భగవద్ధ్యానముచే హేయములు. మనోనిరోధముచే హేయములు (తొలిగింపదగినవి) కావు. మనోనిరోధముచే తొలగింపదగినవి సూక్ష్మములే. ఈచెప్పుటవలన దేలిన యాశయమేమనిన? సర్వక్లేశములు— పరిణామతాపసంస్కారములయందు ప్రసుప్త, తను, విచ్ఛిన్న రూపమున నెల్లపుడు కలవు. వాటిలో యొకానొకదానికే యుదారత్వము ప్రాప్తించును. ఇదియే విశేషము. ధర్మాధర్మములనెడి కర్మాశయము క్లేశమూలకమగుట. ఇవి బాధనరూపమగు దుఃఖమును కలుగజేయుచు క్లేశములనఁబడును. మూలభూతమగు క్లేశమున్నపు డట్టికర్మాశయవిపాకములగు ఫలభూతమైన జన్మ, ఆయువు, భోగము తప్పక సంభవించును. ఇట్టి కర్మాశయము ఇహలోకపరలోకములయందు తన ఫలము నారంభించునది యగుటచే దృష్టాదృష్ట జన్మలచే తెలిసికొనదగినది. ఇట్లే క్లేశసంతతి ఘటీయంత్రమువలె యెల్లపుడు తిరుగుచుండును కావ "యేహి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే" అని చెప్పగ

చెప్పఁబడెను. కాన సంస్పర్శవలన జనించెడి భోగములకు పరిణామాదులచేతను, గుణవృత్తివిరోధమువలన దుఃఖయోని (కారణ) త్వము, గుణవృత్తము చల మగుటవలన అద్యంతవత్త్వమని యోగిమతానుసార మిట్లీ శ్లోకము సమన్వయింపనగును.

వేదాన్తిమతానుసార మన్ననో అవిద్య యనునది యనాదిభావరూపము. అదియే యజ్ఞానమనబడును. అహంకారధర్మాధ్యాసమే యస్మిత యనఁబడును. రాగద్వేషాభినివేశములు యస్మితావృత్తివిశేషములు. కాన వీటియన్నిటికి నవిద్య మూలమగుటంజేసి యివన్నియు యవిద్యాత్మకములే. మిథ్యాభూతములే, రజ్జుసర్పాధ్యాసవలె మిథ్యాభూతములైననుదుఃఖయోను (కారణము) లే. స్వప్నమువలె దృష్టిసృష్టిమాత్రములగుటచే వాద్యన్తవతులు. ఇట్టివాటియందు అధిష్ఠానసాక్షాత్కారముచే నివృత్తమగు భ్రమ కల విద్వాంసుడు మృగతృష్ణికాస్వరూపజ్ఞానముకల యుదకార్థి మృగతృష్ణికలయందు ప్రవర్తించనట్లు ప్రవర్తింపడు. సంసారమునందు సుఖలేశమైన లేదని తెలిసికొని సంసారమునుండి సర్వేంద్రియములను విద్వాంసుడు మరలించునని యర్థము.

శంకరానందీయము:— బ్రహ్మవేత్తకు బ్రాహ్మసుఖము కలదు. ఒకానొకకాలమందు బాహ్యసుఖముకూడ సంభవించుగాక, కాన "బాహ్యస్పర్శే ష్వసక్తాత్మా" విషయములయం దసక్తమగు నట్టియంతఃకరణము కలవాడై యుండవలె నని చెప్పుట యసంగతమను శంకను తొలిగించుటకు విషయసుఖమాద్యంతవత్తగుట చేతను, తుచ్ఛమగుటచేతను తత్త్వజ్ఞాని దానియందు ప్రవర్తించడని "యే హి" అని చెప్పుచుండెను. విషయేంద్రియసంపర్కజన్య విషయసుఖములు ఉత్పత్తివినాశములు కలవి. కనుకనే క్షణికములు. ఇట విషయసుఖములు జన్యములు కనుకనే యనిత్యములని సిద్ధించుచుండ తిరిగి "ఆద్యంతవత్తులు" అని చెప్పుట నిరర్థకము కాదా యని శంకింపజనదు. తార్కికమతమున ప్రధ్వంసాభావము జన్యమైనను నిత్యము మీమాంసకమతమున చాతుర్మాస్యయాగజన్యమైన సుకృతము నిత్యము. అట్లే విషయేంద్రియజన్యసుఖముకూడ నిత్యమేల కాదను శంకను తొలగించుటకు వైషయికసుఖ మాద్యంతవత్తు అని చెప్పబడెను. విషయేంద్రియసంయోగమునకు పూర్వమునందును విషయేంద్రియసంయోగనాశానంతరమునందును అవి లేనందున భోగరూపములగు సుఖములు దుఃఖహేతువులే. కాన విషయసుఖము సాపేక్షము, క్షణికము, అల్పము, దుఃఖము నిచ్చునది అని తెలిసికొని విద్వాంసుడు బాహ్యసుఖములయందు ప్రీతిని పొందడు. భుక్తిదశయందు కూడ స్వయముగ తన దృష్టిచే బ్రహ్మానందామృతమునే పానము చేయును. బాహ్యసుఖము నెంతమాత్రము స్మరింపడు. ॥౨౨॥

శ్రీధరీయము:— మోక్షదశయందు యిష్టమైనవిషయభోగములుకూడ నివర్తించిన మోక్షముపురుషార్థ మెట్లగును? అను శంకను "యేహి" అనుశ్లోకముచే తొలగించుచుండెను.

విషయములవలన కలిగెడి సుఖములు తత్కాలమునందుకూడ స్పర్ధాసూయాదులచే వ్యాప్తమగుటంజేసి దుఃఖకారణములే యగుచున్నవి. మరియు ఆద్యంతవత్తులు. అందుచే వాటియందు వివేకముకలవాడు. క్రీడించడు. ॥౨౨॥

సదానందీయము:— బాహ్యరుచిత్యాగ ముండినకాని యాత్మసుఖానుభవము ప్రాప్తించదు. ఆత్మసుఖానుభవ ముండినకాని బాహ్యరుచిత్యాగము సంభవించదు. ఈ విషయము విచారించిన వెర్రికుదిరినకాని పెండ్లికానేరదు పెండ్లియయిన కాని వెర్రికుదరదను నట్లన్యోన్యాశ్రయదోషము ప్రాప్తించునని శంకింపఁజనదు, బాహ్యరుచిత్యాగమునందు దోషజ్ఞానము కారణము. ఇహలోకమున, పరలోకమున సంభవించెడి సుఖాంశానుభవరూపములగు భోగములు రాగద్వేషాదిదోషవిద్ధములగుటఁజేసి దుఃఖహేతువులు. విషయేంద్రియ సంయోగమువలన జనించుటచే ఆది కలవి. విషయేంద్రియవియోగమువలన అంతవత్తులు. స్వప్నమువలె మధ్యకాలమున ప్రదర్శితములు, మృషాత్మకములు. "ఆదావన్తే చ యన్నాస్తి వర్త

శాంకరభాష్యమ్:—

అయం చ శ్రేయోమార్గప్రతిపక్షీ కష్టతమో దోష స్సర్వానర్థప్రాప్తిహేతు ర్దుర్నివార్య శ్చేతి తత్పరిహారే యత్నాధిక్యం కర్తవ్య మిత్యాహ భగవాన్—శక్నో తీత్యత్రాహ ఇహైవ జీవన్నేవ యః సోఢుం ప్రసహితుం ప్రాక్పూర్వం శరీరవిమోక్షణా దామరణాత్। మరణసీమాకరణం జీవతోఽవశ్యంభావీ హి కామక్రోధోద్భవో వేగోఽనంతనిమిత్తవా నిహ స ఇతి। యావన్మరణం తావ న్న విస్రంభణీయ ఇత్యర్థః। కామ ఇన్ద్రియగోచరప్రాప్త ఇష్టే

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఏకామక్రోధములవలన జనించెడి వేగముచే తల్లినికూడ పరిభవించునో, తండ్రిని కూడ సంహరించునో అట్టి యీకామక్రోధోద్భవమగు వేగము మోక్షమార్గమునకు ప్రతిపక్షి, (శత్రువు) సర్వానర్థ ప్రాప్తికి హేతువు. కనుకనే కష్టతమమగు దోషమనంబడును. నివారించుటకుకూడ శక్యమైనదికాదు. అందుచే నట్టి కామక్రోధోద్భవవేగమును పరిహరించుట కధిక యత్నము చేయదగినదని శ్రీకృష్ణపరమాత్మ యీశ్లోకమునందు చెప్పుచుండెను.

మరణమునకంటె ప్రాక్కాలమునందే ఎవఁడు బ్రతికియుండగనే కామక్రోధోద్భవమగు వేగమును సహించుటకు సమర్థుడగుచున్నాడో, ఇట మరణమును హద్దుగచేయుట యెందులకనిన: కామక్రోధోద్భవమగు వేగము పుట్టుట కనేకకారణములు కలవు. కాననట్టి వేగము జీవించియున్నవాని కవశ్యము సంభవించును. అందుచే మరణమునకు ప్రాక్కాలమునందే యెవఁడా

మాసేఽపి తత్తథా" (ఆదియందు అంతమునందు యేది లేదో వర్తమానకాలమునందుకూడ యది లేనిదే) అను న్యాయమున మిథ్యాక్షణికానందకారులు. కాన నట్టి సుఖములయందు విద్వాంసుడు ప్రీతిని పొందడు. భోగములు రజ్జుసర్పమువలె యథ్యస్తములు, స్వప్నమువలె దృష్టిసృష్టిరూపములగుటఁజేసి మిథ్యాభ్రమాకారములు, అవిద్యామూలకములు. జడములు. అధిష్ఠానసాక్షాత్కారముచే నష్టమయిన యవిద్యాభ్రమ కల విద్వాంసుడు—మరుమరీచికల యాథార్థ్యము దెలిసినవాడు ఊషరవారియందు బ్రవర్తింపనట్లు వైషయికసుఖములయందు రతిని పొందడు. మరేమిచేయు ననెదవా ? బాహ్యసుఖములయందు పైనచెప్పిన విధమున దోషజ్ఞానముకలవాడై సంసారమునందు సుఖలేశమైనలేదని బాహ్యభోగములయందు రుచిని వదలి యాత్మసుఖానుభవము కలవాడగును. ॥౨౨॥

పరమార్థప్రపా:— "లోక ఏష విషయానురంజనం దుఃఖగర్భమపి మన్యతే సుఖమ్। ఆమిషం బడిశగర్భ మప్యహో ! మోహతో గ్రసతి యద్వ దండజః" గాలము గర్భమునందుగల మాంసఖండమును మోహమువలన మత్స్యము మ్రింగినటుల దుఃఖము గర్భమునందుగల విషయానురంజనమును సుఖరూపముగ నీలోకము తలచుచున్నది. అట్టి భోగములను దుఃఖకారణముగ, లేక దుఃఖము కారణముగాకలవాటినిగనో, అద్యంతవత్తులుగను తెలిసికొని విషసంపృక్తాన్నమునువలె విద్వాంసుడు పరిత్యజించును. ॥౨౨॥

—: ౫వ అధ్యాయము — ౨౩ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— సర్వానర్థప్రాప్తికి హేతువు, శ్రేయోమార్గప్రతిబంధకము నగు దోషము వారించుటకు శక్యము కానిది. అట్టి దోషమును ముముక్షువు గొప్ప ప్రయత్నముచే నివారింపవలయునని "శక్నోతి" అను శ్లోకముచే ప్రయత్నాధిక్యమును బోధించుచుండెను.

శాంకరభాష్యమ్:—

విషయే శ్రూయమాణే స్మర్యమాణే వాఽనుభూతే సుఖహేతౌ యా గర్ధిస్తృష్ణా స కామః, క్రోధశ్చాత్మనః ప్రతికూలేషు దుఃఖహేతుషు దృశ్యమానేషు, శ్రూయమాణేషు, స్మర్యమాణేషు వా యో ద్వేషస్స క్రోధస్తౌ కామక్రోధావుద్భవో యస్య వేగస్య స కామక్రోధోద్భవో వేగః, రోమాఞ్చనప్రహృష్టనేత్రవదనాదిలిఙ్గోఽన్తఃకరణప్రక్షోభరూపః కామోద్భవో

శాంకరభాష్యతత్త్వబోధినీ.—

వేగమును సహించునో అని మరణమును హద్దుగ చెప్పవలసిన యవసరము కలిగినది. అనగా మరణపర్యంతము కామక్రోధోద్భవమగు వేగము నమ్మదగినది కాదని యర్థము.

కామమనగ నింద్రియగోచరమై ప్రాప్తమైన యిష్టవిషయము శ్రూయమాణమైనను, స్మరింపఁబడినను, అనుభూతమైనను, అట్టి సుఖహేతువునం దేతృష్ణకలదో అది కామమనఁబడును. క్రోధమనగ తనకు ప్రతికూలమగు దుఃఖహేతువులు చూడబడుచుండినను, శ్రూయమాణములైనను స్మరింపఁబడుచుండినను అట్టి దుఃఖహేతువులయందు యేద్వేషము కలదో అదియే క్రోధమనఁబడును. అట్టి కామక్రోధములే కారణముగా కలది వేగము. (అనగా అట్టికామక్రోధముల వలన వేగము జనించుననుట) అందు కామోద్భవమగు వేగమెట్టిదనన: రోమాంచము (గగుర్పాటు) ప్రహృష్టమగు నేత్రవదనాదులే చిహ్నముగాకల యంతఃకరణ ప్రక్షోభము కామోద్భవవేగమనఁబడును. అనగా కామమువలన నంతఃకరణమునకు క్షోభ సంభవించును. అదియే వేగమనఁబడును. అట్టి వేగము ప్రాప్తించినపుడు గగుర్పాటు, నేత్రములు, ముఖము

ఆత్మకనుకూలమైన సుఖహేతువులు దృశ్యమానములైనను, శ్రూయమాణములైనను, స్మర్యమాణములైనను, తద్గతగుణానుసంధానాభ్యాసముచే రతిరూపము, గర్ధ్యమునగు అభిలాషరూపమైన తృష్ణాలోభము కామమనఁబడును. కామశబ్దము స్త్రీపురుషుల పరస్పరవ్యతికరాభిలాషయం దత్యంతరూఢము. ఈ యభిప్రాయముచేతనే "కామః క్రోధస్తథా లోభః" అనుస్థలమున ధనతృష్ణ లోభమనియు, స్త్రీపురుష వ్యతికరతృష్ణ కామమనియు కామలోభములు వేరుగ జెప్పబడెను. ఇచట తృష్ణాసామాన్యాభిప్రాయముచే కామశబ్దమే ప్రయోగింపబడెను. లోభము వేరుగ జెప్పబడలేదు. ఇట్లే తనకు ప్రతికూలమగు దుఃఖహేతువులు దృశ్యమానములైనను, శ్రూయమాణములైనను, స్మర్యమాణములైనను వాటి దోషానుసంధానాభ్యాసముచే ప్రజ్వలనాత్మకమగు ద్వేషరూపమైన యేమన్యువుకలుగునో అదియే క్రోధము. అట్టి కామక్రోధముల యుత్కటావస్థ లోకవేదవిరోధప్రతిసంధాన ప్రతిబంధకమగుటచే లోకవేదవిరుద్ధప్రవృత్త్యున్ముఖత్వరూపమై నదీవేగసామ్యముచే వేగమని చెప్పబడుచున్నది. ఎట్లు నదీవేగము వర్షకాలమునందు అతిప్రబలమగుటచే లోకవేదవిరోధప్రతిసంధానముచేయుచు అనగా ప్రబలముగ ప్రవహించుచున్న నదియందు దిగిన మునిగిపోవుదురు. అను జ్ఞానముకలవాడైనను, "వర్షాసు న నదీం ప్రవిశేత్" వర్షకాలమున నదిని ప్రవేశించరాదు. అను వేదవాక్యమును స్మరించుచున్నవాడైనను, మన గతికిపుడు విరుద్ధమైన గతికలది నదియని విరోధమును స్మరించువాడైనను నదిని ప్రవేశించుట కిచ్ఛగించనివాడైనను, నదిని ప్రవేశించినవానిని నదీవేగము సుడిలోపారవైచి ముంచివేయును. మఱియు అడుగుభాగమునకు లాగుకొనిపోవును.) అట్లే కామక్రోధముల వేగముకూడ వర్షాకాలస్థానీయమగు శబ్దస్పర్శరూపరసగంధరూపమగు విషయముల యభిధ్యానాభ్యాసముచే నతిప్రబలమైన లోకవేదవిరోధప్రతిసంధానముచే (అనగా కామక్రోధములు కలవాడు చెడిపోవును. అను లోకజ్ఞానము కలవాడైనను. కామక్రోధవశుడు కాకూడదను వేద

శాంకరభాష్యమ్—

వేగః, గాత్రప్రకంపప్రస్వేదసంహృష్టరోమపుటరక్తనేత్రాదిలింగః క్రోధోద్భవో వేగస్తం కామక్రోధోద్భవం వేగం య ఉత్సహతే ప్రసహతే సోఢుం ప్రసహితుం స యుక్తో యోగీ సుఖీ చేహ లోకే నరః। ॥౨౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మొదలగు నవయవములు ప్రహృష్టమైయుండుట సంభవించును. ఇట్టిప్రహృష్టనేత్రాదుల చేతను, గరిపాడుపుచేతను కామోద్భవమగు నంతఃకరణప్రక్షోభరూపవేగ మూహింపనగును.) క్రోధోద్భవవేగమన నేమి? అదియు నంతఃకరణ ప్రక్షోభరూపమే. అట్టి వేగము ప్రాప్తించి నపుడు శరీరము కంపించుట, శరీరమున బ్రికృష్టముగ చెమటపట్టుట, పెదిమలను కొరకుట, నేత్రములు యెర్రనగుట మొదలగునవి సంభవించును. ఇట్టిచిహ్నములు కల యంతఃకరణ ప్రక్షోభము క్రోధోద్భవవేగ మనబడును. అట్టికామోద్భవ వేగమును, క్రోధోద్భవవేగము నెవడు మరణమునకు పూర్వమునందే జీవించియుండగనే సహించుటకు సమర్థుడగునో వాడీ లోకమునందే యోగియు సుఖవంతుడును అగును. ॥౨౩॥

జ్ఞానము కలవాడైనను కామక్రోధములు పరాధికోటియందు ప్రవిష్టములు. అనివిరోధజ్ఞానముకలవాడైనను అట్టి జ్ఞానముచే కామక్రోధముల నిచ్ఛగించని వానినిగూడ విషయములనెడి గోతులయందు పాఁవైచి సంసార సముద్రమున ముంచివేయును. మరియు మహానరకములను బొందించును అని సూచించుటకు "వేగం" అనుపదము ప్రయోగించబడెను. ఈవిషయము "అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః" అనుచోట వివరింపబడెను.

స్తంబస్వేదాద్యనేకబాహ్యవికారములచే నూహింపదగినట్టియు, అంతఃకరణప్రక్షోభరూపము నగు నిట్టి కామక్రోధోద్భవమగు వేగమును "ఆశరీరవిమోక్షణాత్" శరీరవిమోక్షణపర్యన్తము అనేక నిమిత్తములవలన యెల్లప్పుడు సంభావ్యమానమగుటచే లోపల జనించినంతమాత్రముననే యీలోకమున బహిరింద్రియ వ్యాపారమును జనింపజేయును. అదియే గర్తపతనము. అట్టి గర్తపతనమునకు ముందుగనే ధీరుడగు యేయతి తిమింగిలము నదీవేగము నెదుర్కొనునట్లు విషయములయందు దోషదర్శనముయొక్క యభ్యాసముచే జనించిన వశీకరణమను పేరుగల వైరాగ్యముచే "సోఢుం" దానికనురూపమగు కార్యముల యసంపాదనచే కామక్రోధోద్భవ వేగమును నిరర్థకము చేయుటకు సమర్థుడగునో అట్టివాడే యోగి; వాడే సుఖి; వాడే పురుషార్థసంపాదనములవలన "పుమాన్" అని అనిపించుకొనును. ఇతడు ఆహారనిద్రాభయమైథునాది పశుధర్మమాత్రరతుడగుటచే మనుష్యాకారమగు పశువే యనబడును.

"ప్రాక్శరీరవిమోక్షణాత్" అనువాక్యము మరియొక తీరునగూడ వ్యాఖ్యానింపదగును. మరణించినపిమ్మట దుఃఖించుచున్న స్త్రీలచే యాలింగన చేసుకొనబడుచున్నను, పుత్రులచే తగులబెట్టబడుచున్నను, ప్రాణశూన్యుడగుటవలన కామక్రోధోద్భవ వేగము నెట్లు సహించునో అట్లేమరణమునకు పూర్వమునందున్ను జీవించియుండగనే యే యతి కామక్రోధోద్భవవేగమును సహించునో యాయతియే "యుక్తః" యోగి యనబడును. వాడే సుఖియు నగును. ॥౨౩॥

శంకరానందీయము:— నిఖిలప్రపంచమును బ్రహ్మస్వరూపముగ దెలిసికొనునట్టియు, బ్రహ్మనిష్ఠచే క్షాళన చేయబడిన నిఖిలపాపపుణ్యసంస్కారములు కలిగిన యాత్మారాముడగు సిద్ధునకు సుఖేచ్ఛ, విషయములయందు ప్రవృత్తి లేకుండుగాక, అభ్యాసము జేయు ముముక్షువునకు యిష్టమైన దానియందు కామము, దానివలన ప్రవృత్తి, అనిష్టమునందు ద్వేషము, దానివలన నివృత్తియు సంభవించుగాక యని యాశంకింపజనదు. అట్టిముముక్షువుగూడ ప్రయత్నపూర్వకముగ కామక్రోధములను పరిహరింపవలయును.

గీ॥ యోఽన్తస్సుఖోఽన్తరారామ స్తథాఽన్తర్జ్యోతి రేవ యః ।
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి ॥ ॥౨౪॥

పదవిభాగము:— యః– అన్తస్సుఖః–అన్తరారామః–తథా–అంతర్జ్యోతిః– ఏవ– యః– సః– యోగీ– బ్రహ్మనిర్వాణం– బ్రహ్మభూతః–అధిగచ్ఛతి ॥

ప్రతిపదార్థము:— యః = ఏపురుషుడు; అన్తస్సుఖః = ఆత్మయందేసుఖముకలవాడో; అన్తరారామః=ఆత్మయందే క్రీడకలవాడో; యః–ఎవఁడు; తథా = అట్లే; అన్తర్జ్యోతి రేవ=ఆత్మయే ప్రకాశముకలవాడో; సః=అట్టి; యోగీ = యోగి; బ్రహ్మనిర్వాణం = బ్రహ్మమునందు నిర్వృతినిఅనగా మోక్షమును; బ్రహ్మభూతః = బ్రహ్మస్వరూపుడై; అధిగచ్ఛతి = పొందుచున్నాడు. ॥౨౪॥

ఎందువలననిన? కామక్రోధముల జయించుటచే శమము మొదలగునవి ప్రాప్తించును. వానివలన వివిదిష, దానివలన శ్రవణము, మననము, నిదిధ్యాసము వీటివలన జ్ఞాననిష్ఠాగరిష్ఠత, దానిచే మోక్షము తత్సుఖము సిద్ధించును. మరియొకతీరున సిద్ధించదను యాశయముచే "శక్నోతి" అను శ్లోకముచే జెప్పుచుండెను.

భోగ్యపదార్థము స్మృతమైనను, శ్రుతమైనను, దృష్టమైనను, ప్రాప్తించినను తొందరతో కూడిన భోగేచ్ఛ కామ మనిపించుకొనును. అప్రియమగువస్తువు స్మృతమైనను శ్రుతమైనను దృష్టమైనను మనస్సును క్షోభపెట్టెడి ద్వేషపరిపాకము క్రోధమనిపించుకొనును. ఈద్వేషము సదాచారసంపన్నుని భ్రష్టునిగను, వృద్ధుని నింద్యునిగను, తాపములేనివానిని తాపముగలవానిగను జేయును. మరియు తన యాశ్రయమును యగ్నివలె దహింపజేయును. గురువును హింసింపజేయును. అట్టి కామక్రోధములచే జనించిన యుద్రేకమును యీదేహముండగనే అనగా యౌవనకాలమందే ముముక్షువు తీవ్రమోక్షేచ్ఛచే జనించిన తితిక్షచే సహించుటకు సమర్థుడగునో అట్టివాడు కామక్రోధములను జయించి శాంతుడు, దాంతుడు నగుటకు తగినవాడు. అట్టి మోక్షార్థి, శ్రవణాదులచే జ్ఞానమును సంపాదించి బ్రహ్మానందము కలవాడగుటకు సమర్థుడగును. ఈశ్లోకాభిప్రాయమేమనిన, "దుర్లభో మానుషో దేహో బ్రాహ్మో దేహస్సుదుర్లభః। బ్రాహ్మ్యదేహం సమాసాద్య యేన ముక్త్యై నయత్యతే, సుమేరో రగ్రమాసాద్య స్వదేహంపాతయత్యధః, తమేవ పతితం విద్యు ర్జాతిభ్రష్టం మహర్షయః" మనుష్యదేహము దుర్లభము. అందును బ్రాహ్మణదేహ మతిదుర్లభము. అట్టి బ్రాహ్మణదేహమును పొందియు నెవడు ముక్తికొఱకు ప్రయత్నించడో అట్టివాడు సుమేరువు యగ్రము నధిష్ఠించి యచట నిలువజాలక తనదేహమును క్రిందుకు పడవైచినవాడె యగును. అట్టివానిని మహర్షులు జాతిభ్రష్టుడని తెలిసికొనదరను న్యాయమున మోక్షసంపాదనకు యోగ్యమగు బ్రాహ్మణదేహమును పొందియు కామక్రోధ పరవశుడై పతితుడగుచో తిరిగియిట్టిబ్రాహ్మణదేహము ప్రాప్తించుట దుర్లభము. కాన ముముక్షువు వివేకవైరాగ్యములచే పూర్వవయస్సునందే కామక్రోధాది శత్రువులను జయించి ప్రయత్నపూర్వకముగ నీ దేహముండుండగనే మోక్షము సంపాందిపదగినది.

లేక యే ముముక్షువు మోక్షేచ్ఛచే గార్హస్థ్యమును విడవక గార్హస్థ్యమునందే (సంన్యాసమునకు పూర్వమునందే) వివేకవైరాగ్యములచే కామక్రోధములవలన జనించెడి వేగమును సంహించునోయట్టి ముముక్షువు శ్రవణమననములచే జ్ఞానమును సంపాదించి బ్రహ్మయోగయుక్తుడై, బ్రహ్మానందము కలవాడగుటకు తగినవాడగును. కామక్రోధములను జయింపనివాడు సన్యసించినను శ్రవణాదులచే జ్ఞానమును, తత్ఫలమగు బ్రహ్మాత్మభావమును, మోక్షసుఖమును పొందుటకు సమర్థుడు కాడు. ॥౨౩॥

శ్రీధరీయము:— కాన మోక్షమే పరమపురుషార్థము. అట్టి మోక్షమునకు కామక్రోధముల వేగము విరోధి. అందువలన కామక్రోధవేగములను సహించుటకు సమర్థుడే మోక్షమును పొందునని "శక్నోతి" అను శ్లోకముచే జెప్పుచుండెను. కామక్రోధములవలన జనించెడి మనోనేత్రాదిక్షోభరూపమగు వేగమును 'ఇహైవ' అట్టి వేగోద్భవసమకాలమునందే యేమనుష్యుడు సహించునో అంతియేకాదు. "శరీరవిమోక్షణాత్ప్రాక్" దేహపతనపర్యంతము సంహిచునో యట్టివాడే సమాహితుడు. సుఖియు యగును. ఇతరుడు కానేరడు.॥౨౩॥

శాంకరభాష్యమ్.—

కథంభూతశ్చ బ్రహ్మణి స్థితో బ్రహ్మ ప్రాప్నోతీత్యాహ— యోఽన్తస్సుఖోఽన్తరాత్మని సుఖం యస్య సోఽన్తస్సుఖ స్తథాఽన్తరేవాత్మన్యారామ ఆక్రీడా యస్య సోఽన్తరారామ స్తథైవాన్తరాత్మన్యేవ జ్యోతిః ప్రకాశో యస్య సోఽన్తర్జ్యోతిరేవ । య ఈదృశ స్స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మణి నిర్వృతిం మోక్ష మిహ జీవన్నేవ బ్రహ్మభూత స్సన్నధిగచ్ఛతి ప్రాప్నోతి । ॥ ౨౪ ॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

బ్రహ్మమాత్రనిరతుడై యుండుట జ్ఞానమున కత్యంత మంతరంగము అని యాశ్లోకమునందు చూపుచుండెను. ఎట్టివాడై బ్రహ్మమునందుండి బ్రహ్మమును పొందును? అను నా శంకమీద చెప్పుచుండెను. ఎవఁడాత్మయందే సుఖముకలవాఁడో, అనగా బాహ్యవిషయప్రయుక్తసుఖము లేనివాఁడో, స్త్రీలు మొదలగు విషయప్రయుక్త క్రీడానిరపేక్షుడై ఆత్మయందే క్రీడ కలవాఁడో, చక్షురింద్రియాది ప్రయుక్త ప్రకాశమునందు నిరపేక్షుడై ఆత్మయే ప్రకాశముగా కలవాడగునో అట్టి యోగి జీవించియుండగనే బ్రహ్మభూతుఁడై బ్రహ్మమునందు నిర్వృతిని (మోక్షమును) పొందుచున్నాడు. అనగా యథోక్తవిశేషణసంపన్నుఁడు జీవించియుండగనే సర్వానర్థనివృత్తితో గూడిన నిరతిశయానందావిర్భావ రూపమగు మోక్షమును పొందుచున్నాడు (జీవన్ముక్తుఁడగుననుట) ॥ ౨౪ ॥

—• ౫వ అధ్యాయము ౨౪ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— కామక్రోధముల వేగమును సహించుటమాత్రముచే ముక్తుఁడుకాఁడు. మరికొన్ని సాధనము లుండవలెను అవియేవి యనుశంకను "యోన్తః" అను శ్లోకముచే తొలిగించుచుండెను. బాహ్యవిషయముల యపేక్ష లేని తనస్వరూపమగు సుఖముకలవాఁడై (అనగా బాహ్యమగు శబ్దస్పర్శరూప రసగంధాత్మకమగు విషయములవలన జనించెడి సుఖములేనివాఁడై.) బాహ్యవిషయజనిత సుఖశూన్యుఁ డెట్లగుననిన? "అంతరారామః" బాహ్యసుఖసాధనములగు బాహ్యవిషయములందు ప్రీతి లేనివాడు కనుకనే యాత్మయందే క్రీడకలవాడు. అట్టివాడు విడచిపెట్టబడిన సర్వపరిగ్రహములు కలవాడగుటచే బాహ్యసుఖశూన్యుఁడై—విడిచిపెట్టబడిన సర్వపరిగ్రహములుకల యతికి. యాదృచ్ఛికముగ ప్రాప్తించిన యారణ్యకమగు కోకిలాది మధురశబ్దశ్రవణముచేతను, మందవాయుస్పర్శచేతను, చంద్రోదయ మయూరనృత్యాది దర్శనముచేతను, అతిమధురశీతలగంగోదక పానముచేతను, కేతకీ కుసుమ సౌరభాదుల యవఘ్రాణముల చేతను సుఖోత్పత్తికలుగుచుండ బాహ్యసుఖతత్సాధన శూన్యత్వమెటుల సంభవించును? అనుశంకను తొలగించుటకు "తథాన్తర్జ్యోతిరేవ" అని చెప్పెను. ఎట్లు ఆత్మయందే సుఖమో బాహ్యవిషయలచే సుఖము ప్రాప్తించదో అనగా శ్రోత్రాదింద్రియ జన్యశబ్దాదివిషయ విజ్ఞానరహితుడై ఆత్మవిజ్ఞాన మాత్రుడై యుండునో (అనగా సమాధికాలమున శబ్దాదిప్రతిభాసయే లేనందునను, సమాధివ్యుత్థానదశయందు శబ్దాదులయందు మిథ్యాత్వనిశ్చయమువలన, బాహ్యవిషయముల వలన సుఖోత్పత్తి సంభవముకాదనియాశయము.) అట్టివాడు యోగి (సమాహితుడు). "బ్రహ్మైవ సన్బ్రహ్మాప్యేతి" అను శ్రుత్యుక్తరీతిని బ్రహ్మభూతుడు. వాడే "బ్రహ్మనిర్వాణం" పరమానందరూపము, కల్పితద్వైతోపశమరూపమగుటచే నిర్వాణ (పరమసుఖ) రూపము. కల్పితముయొక్క యథావధిష్ఠానరూపమగుటవలన అవిద్యా నివృత్తిచే నిట్టి పరమ సుఖరూపమగు నిర్వాణమును పొందుచున్నాడు. నిత్యప్రాప్తమగు నట్టిబ్రహ్మనిర్వాణమును యవిద్యానివృత్తిచే పొందుటవలన వెల్లపుడట్టివాడు బ్రహ్మభూతుడే. ॥ ౨౪ ॥

గీ॥ లభన్తే బ్రహ్మనిర్వాణ మృషయః క్షీణకల్మషాః ।
ఛిన్నద్వైధా యతాత్మాన స్సర్వభూతహితే రతాః ॥ ॥౨౫॥

పదవిభాగము:— లభన్తే— బ్రహ్మనిర్వాణం— ఋషయః— క్షీణకల్మషాః— ఛిన్నద్వైధాః— యతాత్మానః— సర్వభూతహితే— రతాః ॥

ప్రతిపదార్థము:— క్షీణకల్మషాః = క్షీణ=నశించిన; కల్మషాః = పాపములుకలిగినట్టియు; ఛిన్నద్వైధాః = నశింపజేయబడిన సంశయములు కలిగినట్టియు; యతాత్మానః = సంయతమగు నింద్రియములు కలిగినట్టియు; సర్వభూతహితే = సర్వభూతముల యొక్క అనుకూల్యమునందు; రతాః = ఆసక్తిగల; ఋషయః = జ్ఞానులు; బ్రహ్మనిర్వాణం = బ్రహ్మమునందునివృత్తిని; (మోక్షమును) లభన్తే=పొందుచున్నారు.

శంకరానందీయము:— నిత్యానిత్యవస్తువివేకము, వైరాగ్యము తీవ్రముగా హెచ్చ వీటిచే సర్వమును సన్యసించి శమదమాది రూపమగు యంతరంగసాధన సంపత్తిచే "శ్రోతవ్యోమన్తవ్యః" అను శ్రుతిహిత శ్రవణమననములనాచరించి వాటిచే జనించిన యాత్మవిజ్ఞానముకల యతి విదేహకైవల్యార్థియై బ్రహ్మనిష్ఠతోనుండిన ముక్తినిపొందును. మరియొక విధమున ముక్తినిపొందనేరడని సూచించుటకు "యోఽన్తః" అని చెప్ప మొదలిడెను.

"యోగీ" శ్రవణమననములచే జనించినయాత్మజ్ఞానముయొక్క పరిపాకముకొఱకు సమాధినిష్ఠయందు ప్రవృత్తుడైన బ్రహ్మవేత్తయగు సంన్యాసి "అన్తర్జ్యోతిరేవ" ఆత్మయందే మనస్సుకలవాడై యుండవలెను ఇచట అంతః అనుశబ్దము "సర్వస్మాదన్తరతమం యదయమాత్మా" అనుశ్రుతిచే నాత్మవాచకము "జ్యోతిః" అను శబ్దము "మనో జ్యోతిః" అను శ్రుతిచే మనోవాచకమని తెలిసికొనదగును. ఎన్నడును బాహ్యములయందు మనస్సుకలవాడై యుండరాదు. అనగా సర్వదా యాత్మనే చూచుచుండవలెను. బాహ్యములనెన్నడు చూడరాదని యర్థము. "అన్తరారామః" ఆత్మయందే బుద్ధి క్రీడించుచుండవలెను. ఎన్నడును యనాత్మయందు బుద్ధిక్రీడించరాదు అనగా నెల్లపుడాత్మయందే యహంబుద్ధి కలవాడైయుండవలెను. "యోన్తస్సుఖః" యెల్లపుడాత్మయందే సాధనాపేక్షలేని సుఖముము కలవాడు. అనగా నెల్లపుడాత్మచేతనే సంతసించువాడు. అట్టియోగి స్వయముగనే నిత్యనిరంతర బ్రహ్మనిష్ఠచే బ్రహ్మభూతుడై నిశ్శేషముగ దేహాత్మభావమును పరిత్యజించి బ్రహ్మయందే యాత్మభావమును పొందినవాడై విదేహకైవల్యమును పొందుచున్నాడు. పైనజెప్పిన లక్షణములుకల యతియే విదేహ ముక్తిని పొందునని యర్థము. ॥౨౪॥

—♦ ౫వ అధ్యాయము — ౨౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ముక్తికి హేతువగు జ్ఞానమునకు మరికొన్ని సాధనములను వివరించుచు "లభన్తే" అనుశ్లోకముచే జెప్పుచుండెను.

మొట్టమొదట యజ్ఞాదులచే నశించిన పాపములు కలవారై యనంతరమున యంతఃకరణ పరిశుద్ధిచే మోక్షవస్తువివేచనచే సంన్యాసులై, యనంతరమున వేదాన్త శ్రవణాదుల పరిపాకముచే నివృత్తమైన సర్వసంశయములు కలవారై, యనంతరమున నిదిధ్యాసనపరిపాకముచే పరమాత్మయందేకాగ్రచిత్తముకల బ్రహ్మవేత్తలు ద్వైతజ్ఞానము లేమిజేసి సర్వభూతములయందు హింసారహితులై బ్రహ్మనిర్వాణమును పొందుచున్నారు. ఈవిషయమున "యస్మిన్సర్వాణి భూతాన్యాత్మైవా భూద్విజానతః తత్ర కో మోహః కశ్శోక ఏకత్వ మనుపశ్యతః" అను శ్రుతియె ప్రమాణము. ఇచట "ఋషయః" అనిబహువచనము "తద్యో దేవానాం ప్రత్యబుధ్యత" అను శ్రుత్యుక్తనియమ ప్రదర్శనార్థము. అనగా పైశ్రుతి దేవతలలో యెవడెవడాత్మజ్ఞానముకలవాడో వాడె ముక్తుడని బోధించుటచే నాత్మజ్ఞానియే ముక్తుడగును కాని ఇతరుడు కానేరడని నియమము ప్రదర్శింపబడెను. ॥౨౫॥

శాంకరభాష్యమ్ః—

కించ- లభన్తే బ్రహ్మనిర్వాణం మోక్షమ్ ఋషయః క్షీణకల్మషాః క్షీణపాపాదిదోషా శ్ఛిన్నద్వైధా శ్ఛిన్నసంశయా యతాత్మాన స్సంయతేన్ద్రియా స్సర్వభూతహితే రతా స్సర్వేషాం భూతానాం హిత అనుకూల్యే రతా అహింసకా ఇత్యర్థః। ॥ ౨౫ ॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ముక్తికిహేతువగు జ్ఞానమునకు సాధనాంతర మీశ్లోకమునం దుపదేశించుచుండెను. మఱియు పంచపాక యజ్ఞాది నిత్యకర్మానుష్ఠానమువలన పాపాదిరూప కల్మషమును నశింపఁజేసుకొని (వివిదిషవలన) వేదాన్త శ్రవణమనేకసారులాచరించి, అనేక పర్యాయములు మననని దిధ్యాసనముల నొనరించి పోయిన సంశయములు కలవాడై త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణము లనెడి యింద్రియములను శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములయందు ప్రవేశింపకుండగ నియమించుకొని సర్వభూతములయొక్క ఆనుకూల్యమునం దాసక్తి కలవారై అనగా అహింసకులైన ఋషులు మోక్షమును పొందుచున్నారు.

(అనగా మోక్షసాధనమగు జ్ఞానమునకుసాధనముశ్రవణాదులు. అట్టిశ్రవణాదులుసిద్ధింప వలెనవిన పాపక్షయమపేక్షితము. అట్టి పాపక్షయమునుకూర్చి నిత్యనైమిత్తిక కర్మానుష్ఠాన మవశ్య కర్తవ్యము. అట్టి కర్మానుష్ఠానము కర్మనాశద్వారా శ్రవణాదులను సిద్ధింపజేసి జ్ఞానమును కలుగజేయును. అట్లే శ్రవణాదులచే సంశయములు నివృత్తమై కార్యకరణ నియమన మొనరించి జయాళువై అహింసకుడగును. కాన, అహింసయు జ్ఞానప్రాప్తికి సాధనమే యని గ్రహింపనగును.) ॥ ౨౫ ॥

శంకరానందీయము:— ఎవరు నశించిన పాపముకలవారై ద్వైతభావమును వీడి, నియమితాంతఃకరణులయి యెల్లపు డాత్మయందే క్రీడ కలవారో యట్టివారే విదేహముక్తు లగుదురని ఈశ్లోకముచే చెప్పుచుండెను,

"యతాత్మానః" అన్నివిధములచేనిరోధించబడిన మనస్సుకలవాడై "తదేతత్ప్రేయః పుత్రాత్ప్రేయో విత్తాత్ప్రేయోఽన్యస్మాత్సర్వస్మాదన్తరతమం యదయమాత్మా" అనుశ్రుతివలన,ఆనన్దరూపమగుటవలన బ్రహ్మాదిస్తంబపర్యన్త మగు నిఖిలప్రాణులకు (భూతములకు) ఆత్మప్రియము. కాన సర్వభూతములకు హితమైనది, స్వాత్మభూతమునగుబ్రహ్మమునందే నిరతులై ఋషులు యెల్లప్పుడు సదాత్మయందే క్రీడింతురో అట్టివారు యెల్లపుడాత్మనిష్ఠులగుటచే "క్షీణకల్మషాః" నిశ్శేషముగ నశించిన వాసనాశబ్దితము, మనః కషాయరూపమునగు కల్మషముకలవారు. అనగా బ్రహ్మయోగనిష్ఠచే క్షాళితమయిన యంతఃకరణ దోషముకలవారు. కనుకనే జనించిన యాత్మయాథాత్మ్య విజ్ఞానముచే "ఛిన్నద్వైధాః" వస్తువుయొక్క ద్వైధాత్వ జ్ఞానము ననుసరించి పుట్టినవి. "ద్వైధాః" అని యనిపించుకొనును. అవి సంశయములు. అది యెట్లనిన చీకటియందు ఒకవస్తువునుచూచిన తోడనే స్థాణుత్వబుద్ధియు, పురుషత్వబుద్ధియు, తత్తద్ధర్మజ్ఞానమువలన జనించును. అటుపిమ్మట ఇదిస్థాణువా ? పురుషుడా ? యనిసంశయము కలుగును. అట్లే ఆత్మవిషయమున కూడ సంశయములు కలుగును. ఆత్మచిద్రూపమా ? అచిద్రూపమా ? చిద్రూపమైనను నిత్యమా యనిత్యమా? నిత్యమైనను దేహేంద్రియాదిభిన్నమా? అభిన్నమా? దేహేంద్రియభిన్నమైనను దేహాదులతోసంస్పృష్టమా? అసంస్పృష్టమా? దేహేంద్రియాద్యసంస్పృష్టమైనను స్వయంకర్తృత్వాది ధర్మవిశిష్టమా ? లేక కర్తృతాదిధర్మరహితమా ? కర్తృత్వాది ధర్మరహితమైనను యసంగమా కాదా ? అసంగమైనను దేహాదికృతకర్మసంబంధముకలదా ? కాదా ? కర్మలేపము లేకున్నను స్వయముగబ్రహ్మభిన్న

గీ॥ కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్।
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ॥ ॥౨౬॥

పదవిభాగము:— కామక్రోధ వియుక్తానాం- యతీనాం-యతచేతసాం-అభితః-బ్రహ్మనిర్వాణం-వర్తతే-విదితాత్మనామ్॥ ॥౨౬॥

ప్రతిపదార్థము:— కామక్రోధవియుక్తానాం = కామక్రోధములచే విడవబడినట్టియు: యతచేతసాం = సంయతమైనయంతఃకరణము కలిగినట్టియు; విదితాత్మనాం= తెలియబడినయాత్మస్వరూపము కలిగినట్టి; యతీనాం = సంన్యాసులకు; అభితః = అంతటను; (జీవించియున్నప్పుడు; సిద్ధినిపొంది (మరణించి)నపుడు;) బ్రహ్మనిర్వాణం = మోక్షము; వర్తతే= ఉంటున్నది. ॥౨౬॥

శాంకరభాష్యమ్:—

కించ- కామక్రోధవియుక్తానాం కామశ్చ క్రోధశ్చ కామక్రోధౌ తాభ్యాం వియుక్తానాం యతీనాం సంన్యాసినాం యతచేతసాం సంయతాన్తఃకరణానా మభిత ఉభయతో జీవతాం మృతానాం చ బ్రహ్మనిర్వాణం మోక్షో వర్తతే, విదితాత్మనాం విదితో జ్ఞాత ఆత్మా యేషాం తే విదితాత్మాన స్తేషాం విదితాత్మనాం సమ్యగ్దర్శినా మిత్యర్థః । ॥౨౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కామక్రోధములవలన జనించెడి వేగము సహింపదగినదని పూర్వశ్లోకమునందు చెప్పఁబడెను. అంతమాత్రమేకాదు, మఱేమనిన కామక్రోధములే విడువదగినవని యీశ్లోకమునందు చెప్పుచుండెను. కామక్రోధములచేవిడవబడినట్టియు, (కామక్రోధములను విడచినట్టి) (విషయపర్యాలోచనలేకుండగ) నియమింపఁబడిన యంతఃకరణము కలిగినట్టియు, తెలియబడిన యాత్మ కలిగినట్టి (ఆత్మజ్ఞాన సంపన్నులైన) సంన్యాసుల కంతటను అనగా జీవించియున్నవారలకు, మృతులైనవారలకు. (అనగా అట్టి సంన్యాసులు జీవించియున్నను మృతులైనను అట్టివారలకు) మోక్షము ప్రాప్తించుచున్నది. అనగా కామక్రోధరహితులై, విషయముల పారవశ్యమును పొందకుండగ నంతఃకరణమును నియమించిన బ్రహ్మజ్ఞానులగు సంన్యాసులు ప్రారబ్ధకర్మవశమున జీవించియున్నచో జీవన్ముక్తులగుదురు. ప్రారబ్ధకర్మ నశించి ప్రారబ్ధకర్మాయత్తమగు శారీరదేహము నశించిన విదేహకైవల్యమును పొందుదురు. ఉభయతః వారు ముక్తులగుదురని యాశయము. ॥౨౬॥

మా ? కాదా ? బ్రహ్మభిన్నమైనను బ్రహ్మాత్మైకత్వజ్ఞానము మనోజన్యమా ? కాదా ? మనోత్పన్నమైనను అజ్ఞానము యథార్థమా ? కాదా ? అట్టిజ్ఞానము యథార్థమైనను ముక్తికి సాధన మగునా ? కాదా ? ముక్తిసాధనమైనను నాకు జీవన్ముక్తి కలదా ? లేదా ? జీవన్ముక్తి యుండినను విదేహముక్తి సిద్ధించునా ? సిద్ధించదా ? ఇట్టిసంశయము లనేకములు కలవు. పూర్వోక్తాత్మయాథాత్మ్య జ్ఞానముచే నిట్టి సంశయము లన్నింటిని నశింపజేసుకొనినవారై విదేహకైవల్యమును పొందుచున్నారు. ॥౨౫॥

— ♦ ౫ వ అధ్యాయము — ౨౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦

మధుసూదనసరస్వతీయము:— పూర్వశ్లోకమున కామక్రోధములు జనించినను వాటి వేగము సహింపవలయునని చెప్పబడెను. ఇపుడు "కామక్రోధ వియుక్తానాం" అనుశ్లోకముచే కామక్రోధముల యుత్పత్తినే ప్రతిబంధింపవలయునని చెప్పుచుండెను.

గీ॥ స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాం శ్చక్షుశ్చైవాన్తరే భ్రువోః ।
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యన్తరచారిణౌ ॥ ॥౨౭॥

పదవిభాగము:—స్పర్శాన్– కృత్వా– బహిః– బాహ్యాన్– చక్షుః– చ– ఏవ– అన్తరే– భ్రువోః– ప్రాణాపానౌ– సమౌ– కృత్వా– నాసాభ్యన్తరచారిణౌ ॥ ॥౨౭॥

ప్రతిపదార్థము:—బాహ్యాన్ = వెలుపలివగు; స్పర్శాన్ = (స్పృశ్యన్త ఇతి స్పర్శాః శబ్దాదివిషయాః) శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములను; బహిః = వెలుపలివాటినిగ జేసి; చక్షుశ్చైవ–చక్షురింద్రియమునైతే; భ్రువోః = కనుబొమ్మలయొక్క; అన్తరే = మధ్యభాగమునందు; కృత్వా = (ఈపదమనువృత్తము) చేసి; ప్రాణాపానౌ = ప్రాణాపానములను; నాసాభ్యన్తరచారిణౌ = నాసికయొక్క మధ్యయందు సంచరించువాటినిగ; సమౌ = సమానముగ కృత్వా = చేసి ॥ ॥౨౭॥

శాంకరభాష్యమ్:—

సమ్యగ్దర్శననిష్ఠానాం సంన్యాసినాం సద్యోముక్తి రుక్తా, కర్మయోగ శ్చేశ్వరార్పితసర్వ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పూర్వగ్రంథమునం దాత్మజ్ఞాననిష్ఠులగు సంన్యాసులకు సద్యోముక్తి చెప్పబడెను. (మరియు) ఈశ్వరునియం దర్పించబడిన దేహేంద్రియమనస్సుల చేష్టావిశేషముచే ఈశ్వరుడగు బ్రహ్మమునం దర్పించి చేయబడు కర్మయోగము సత్త్వశుద్ధి, జ్ఞానప్రాప్తి, సర్వకర్మసంన్యాసము

కామక్రోధముల యుత్పత్తియే లేనట్టిన్ని, కనుకనే సంయతమైన చిత్తముకలవారై నట్టిన్ని సాక్షాత్కృత పరమాత్మకుల, యత్నశీలురగు సంన్యాసులకు "ఉభయతః" బ్రతికియున్నపుడు శరీరపరిత్యాగము చేసి నపుడున్ను మోక్షము సిద్ధమే. మోక్షము నిత్యమగుటవలనను, సాధింపదగినది కానందునను పుట్టునది కాదని యాశయము.

శంకరానందీయము:— కామక్రోధరహితులై సదా ఆత్మనిష్ఠచే నుండువారలకే జీవన్ముక్తి, విదేహముక్తియు ప్రాప్తించును. ఇతరులకు ప్రాప్తించదని "కామక్రోధ వియుక్తానాం" అను శ్లోకముచే చెప్పుచుండెను.

కామమనగ యిచ్ఛావిశేషము. అది వస్తువులయం దిష్టబుద్ధిచే మనస్సుయొక్క బహిఃప్రవృత్తికి హేతువు. కామమునకు వ్యాఘాతము (అడ్డు) ప్రాప్తించినపుడు వస్తువునందనిష్టబుద్ధిచే మనస్సుయొక్క బహిఃప్రవృత్తికి హేతువగు బుద్ధివిశేషము క్రోధ మనబడును. ఈ కామక్రోధములే శ్రవణమననసమాధుల విచ్ఛిత్తికి పరమకారణములు. ఈ కామక్రోధములు కలవారలకు జ్ఞానము, సమాధియు సిద్ధింపవు. ఇట్టి కామక్రోధములచే సమాధి విచ్ఛిన్నమగుచో ననేకసార్లు శ్రవణమొనరించినను సమ్యగ్జ్ఞానము సిద్ధించదు. సమ్యగ్జ్ఞానమే సిద్ధించనిచో మోక్షముసిద్ధించదు. అందువలన ముముక్షువగు; సమాధియందిచ్ఛగల యతి అవశ్యము కామక్రోధరహితుడై యుండవలెనని సూచించుటకు మాటిమాటికి కామక్రోధపరిత్యాగమును తద్విస్మరణకొఱకు "కామక్రోధవియుక్తానాం" అని స్మరింపజేయుచుండెను.

ఈచెప్పబడిన లక్షణములుగల కామక్రోధ వియుక్తులును, శాంతులును, సర్వాత్మయు, ప్రత్యగభిన్నమునగుబ్రహ్మమునందే స్థాపించబడిన చిత్తముకలవారును, కనుకనే "అయమహమస్మి" అని సాక్షాత్స్వాత్మగ సర్వాత్మకము, నిర్విశేషమే అగు పరమాత్మను తెలిసికొనిన బ్రహ్మవేత్తలు బ్రతికియుండగను, విదేహదశయందును కూడ బ్రహ్మానందానుభూతి కలవారగుదురు.

ఈ చెప్పుటచే విక్షేపకారణమగు కామక్రోధాదులను దూరముగ విడచి సమాధినిష్ఠయందే యుండిన యతికే సమ్యక్ జ్ఞానము, తత్ఫలము, మోక్షము సిద్ధించునని సూచింపబడెను. ॥౨౬॥

గీ॥ యతేన్ద్రియమనోబుద్ధి ర్మునిర్మోక్షపరాయణః ।
విగతేచ్ఛాభయక్రోధో యస్సదా ముక్త ఏవ సః ॥ ॥౨౮॥

పదవిభాగము:— యతేన్ద్రియమనోబుద్ధిః- మునిః- మోక్షపరాయణః- విగతేచ్ఛాభయక్రోధః- సదా- ముక్తః- ఏవ- సః ! ॥౨౮॥

ప్రతిపదార్థము:— యః = ఏ; మునిః = మననములవలన ముని యనఁబడును, అట్టిసంన్యాసి; సదా = ఎల్లపుడు; యతేంద్రియమనోబుద్ధిః = విషయములయందు ప్రవేశింపకుండ నియమింపఁబడిన యింద్రియములు బుద్ధి కలవాడై; మోక్షపరాయణః = మోక్షమే యుత్కృష్టమగు గతిగా కలవాడై; విగతేచ్ఛాభయక్రోధః= విగత = పోయిన; ఇచ్ఛా = కోరికయు; భయ = భయము; క్రోధః = క్రోధముకలవాడై; భవతి = అగుచున్నాడో; సః = అట్టిపురుషుఁడు; ముక్త ఏవ = ముక్తుడే యగుచున్నాడు. ॥౨౮॥

శాంకరభాష్యమ్:—

భావే నేశ్వరే బ్రహ్మణ్యాధాయ క్రియమాణ స్సత్త్వశుద్ధిజ్ఞానప్రాప్తి సర్వకర్మసంన్యాస క్రమేణ మోక్షో యేతి భగవా న్పదేపదేఽబ్రవీ ద్వక్ష్యతి చ । అథేదానీం ధ్యానయోగం సమ్యగ్దర్శన స్యాన్తరంగం విస్తరేణ వక్ష్యామీతి యస్య సూత్రస్థానీయాన్ శ్లోకా నుపదిశతిస్మ- స్పర్శాన్శబ్దాదీన్కృత్వా బహి ర్బాహ్యా శ్శ్రోత్రాద్ద్వారే ణాన్తర్బుద్ధౌ ప్రవేశితా శ్శబ్దాదయో విషయా స్తా నచిన్తయతో బాహ్యా బహి రేవ కృతా భవన్తి తానేవం బహిః కృత్వా చక్షుశ్చైవాన్తరే భ్రువోః కృత్వే త్యనుషజ్యతే । తథా ప్రాణాపానౌ నాసాభ్యన్తరచారిణౌ సమౌకృత్వా ॥ ॥౨౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అను నీక్రమముచే మోక్షముకొఱకు సమర్థ మగుచున్నాడని మాటిమాటికి శ్రీకృష్ణపరమాత్మ చెప్పెను. ఈ విషయమునే ముందుకూడ చెప్పగలడు. ఇట్లు చెప్పినపిమ్మట యిపుడుసమ్యగ్దర్శనమున కంతరంగమగు ధ్యానయోగమును విస్తారముగ చెప్పెదనని ఆ ధ్యానయోగమునకు సూత్రస్థానీయములగు మూడుశ్లోకముల నుపదేశించుచుండెను.

—: ౬వ అధ్యాయము — ౨౭ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— ఇంతకుపూర్వమునం దీశ్వరార్పిత సర్వభావములు కలవానికి కర్మయోగముచే నంతఃకరణపరిశుద్ధియు, దానివలన సర్వకర్మసంన్యాసము, దానివలన శ్రవణాదిపరుడగువానికి మోక్షసాధనమగు తత్త్వజ్ఞానము జనించునని చెప్పఁబడెను. ఇపుడు "సయోగీ బ్రహ్మనిర్వాణం" అనుచోట సూచింపఁబడిన సమ్యగ్దర్శనమున కంతరంగసాధనమైన ధ్యానయోగమును విస్తారముగ జెప్పుటకు సూత్రస్థానీయమగు మూడు శ్లోకములను శ్రీకృష్ణపరమాత్మ చెప్పుచుండెను. ఈ మూడుశ్లోకములకు వ్యాఖ్యాస్థానీయము ఆరవఅధ్యాయము. ఈ మూడుశ్లోకములలోను మొదటి రెండుశ్లోకములచేతను సంగ్రహముగ యోగము చెప్పబడెను. మూడవ శ్లోకముచే యోగఫలమగు పరమాత్మజ్ఞానము చెప్పఁబడెను.

"స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్" శబ్దాదివిషయములు బాహ్యములైనను శ్రోత్రాదిద్వారమున తత్తదాకారాంతఃకరణవృత్తులచే నంతఃప్రవిష్టము లగును. అట్టితీరున నంతఃప్రవిష్టములగు శబ్దాదులను తిరిగి బాహ్యములుగ జేయవలెను. అనగా పరమవైరాగ్యముచే శబ్దాద్యాకారవృత్తులను కలుగనీయకుండగ జేయవలెను. శబ్దాదులు అన్తరములే యగుచో నుపాయసహస్రముచేతనైన స్వభావభంగము ప్రాప్తించును కాన బాహ్యముల నొనర్చుటకు వీలుకాదు. బాహ్యములే యగుచో రాగవశమున నంతఃప్రవిష్టములు కావచ్చును అట్టివాటిని వైరాగ్యముచే బాహ్యముల నొనరించుటయు యుక్తమగునని చెప్పుటకిట "బాహ్యాన్" అను విశేషణమీయబడెను.

శాంకరభాష్యమ్—

యతేన్ద్రియ ఇతి । యతేన్ద్రియమనోబుద్ధి ర్యతాని సంయతా నీన్ద్రియాణి, మనో బుద్ధిశ్చ యస్య స యతేన్ద్రియమనోబుద్ధి ర్మననా న్ముని స్సంన్యాసీ మోక్షపరాయణ ఏవం దేహసంస్థానో మోక్షపరాయణో మోక్ష ఏవ పర మయనం పరా గతి ర్యస్య సోఽయం మోక్ష పరాయణో ముని ర్భవేత్ । విగతేచ్ఛాభయక్రోధ ఇచ్ఛా చ, భయంచ, క్రోధశ్చేచ్ఛాభయ క్రోధా స్తే విగతా యస్మా త్స విగతేచ్ఛాభయక్రోధః । య ఏవం వర్తతే సదా సంన్యాసీ ముక్త ఏవ స న తస్య మోక్షా దన్యః కర్తవ్యోఽస్తి । ॥౨౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

శ్రోత్రాదీంద్రియాంతర్ద్వారములచే లోపల నుండు బుద్ధియందు ప్రవేశపెట్టబడిన శబ్దాది విషయముల నాలోచించకపోవుటయే బాహ్యమగు విషయములను బహిష్కరణము చేయుట. అట్టి బాహ్యములగు శబ్దాదివిషయములను పైన చెప్పిన విధమున బహిఃకృతములుగ చేసి, చక్షుస్సును కనుబొమ్మలమధ్యనిలిపి, ప్రాణాపానములను నాసికాభ్యంతరమున సంచరించు వాటిగజేసి । ॥౨౭॥

విషయప్రవణతను పరిత్యజించి, విక్షేపపరిహారార్థము చక్షురింద్రియమును కనుబొమ్మల మధ్యయందు నిలిపి, ప్రాణాపానములను న్యూనాధికభావము లేకుండగ నాసికాభ్యంతరమున సంచరించునటుల చేసి అనగా కుంభకముచే ప్రాణాపానములను నిరోధించి, సర్వేంద్రియము లను విషయములయందు ప్రవేశింపకుండగ నిరోధించి ప్రాణాయామపరుడై యుండవలయు నని పూర్వశ్లోకమున చెప్పబడెను. అట్లు ప్రాణాయామపరుడై యేమి చేయవలె ననిన? విష యములయందు ప్రవేశింపకుండగ నింద్రియమనోబుద్ధులను నియమించినవాడై దేహము నందున్నవాడైనను, సర్వదా మోక్షమే యుత్కృష్టమగు గతిగా కలవాడై, ఎల్లపుడు కోరికను, భయమును, క్రోధమును విడిచినవాడై యేమునియగు సంన్యాసి యెల్లపు డిట్లుండునో అట్టి సంన్యాసి ముక్తుడే యగుచున్నాడు. అట్టివానికి మోక్షముకంటె యన్య మేదియు కర్తవ్యముగ సంభవింపదు. ॥౨౮॥

ఈశ్లోకప్రథమపాదముచే వైరాగ్యమునుచెప్పి యభ్యాసమును ముందుపాదములచే జెప్పుచుండెను. భ్రూమ ధ్యభాగమున దృష్టిని నిలుపవలెను. అత్యంతము నేత్రములను మూసివేసినచో నిద్రయనెడి లయాత్మకమగు వృత్తిజనించును. నేత్రములను బహిఃప్రచారణమొనరించిన 1 ప్రమాదము, 2 విపర్యయము, 3 వికల్పము 4 స్మృతి అనెడి విక్షేపాత్మకమగు వృత్తులు సంభవించెడిని. ఇట్టి యయిదువృత్తుల నరికట్టి అర్ధనిమీలనముచే భ్రూమధ్యయందు చక్షుస్సు నుంచి ప్రాణాపానములను సమానముగజేసి అనగా ఊర్ధ్వాధోగతి లేనివాటిగ నొనరించి నాసాభ్యంతరమున సంచరించువాటినిగజేసి కుంభకమనెడి ప్రాణాయామముచే నింద్రియమనో బుద్ధుల నరికట్టి మోక్షపరాయణుడై సర్వవిషయవిరక్తుడై విగతేచ్ఛాభయక్రోధుడై మననశీలుడు కావ లెను. ఇట్టి సంన్యాసి ఎల్లప్పుడు ముక్తుడే. వానికి మోక్షము కర్తవ్యము కాదు. లేక ఇట్టి సంన్యాసి జీవిం చియున్నపుడు కూడ ముక్తుడే. ॥౨౭॥ ॥౨౮॥

శంకరానందీయము:— "నియమితాంతఃకరణులకు" అని పూర్వమునందు జెప్పుటచే సమ్యగ్జ్ఞాన సిద్ధికి తత్ఫలసిద్ధికి సమాధిపరమకారణమని సూచింపబడెను. అట్టి సమాధినిసాధనములతోగూడ నుపదేశింప

తలచి దానికి సూత్రభూతములగు మూడుశ్లోకములను జెప్పుచుండెను. ఆమూడు శ్లోకములలోను మొదటి రెండుశ్లోకములచేతను నిదిధ్యాసచేయదలచినవానికి యంతరంగ సాధనములగు వానిని కర్తవ్యములుగ నుపదేశించుచుండెను. 1 భ్రాన్తిచే నాత్మకంటె వేరుగ కల్పింపబడినవి బాహ్యములనబడును అట్టి బాహ్యములగు శబ్దాదివిషయములను బహిఃప్రదేశమునందే స్థాపనజేసి అనగా శబ్దాదివిషయములలో దేనినైన మనస్సుచే స్మరింపకుండుట యొకసాధనము. 2 ఇటునటు దృష్టిప్రసరింపకుండగ భ్రూమధ్యయందు దృష్టిని నిలుపుట రెండవసాధనము. 3 ప్రాణాపానములను నాసాభ్యంతరమునందు సంచరించునట్లు జేసి సామ్యావస్థాపన్నముగ హృదయమునందుంచుట. అనగా మనోనైర్మల్యము నిమిత్తము పాపక్షయార్థము ముముక్షువున కవశ్యమాచరణీయమగుకుంభకము మూడవసాధనము. 4 ఇంద్రియములచే విషయములను గ్రహించకుండుట. మనస్సుచే విషయములను చింతించకుండ, బుద్ధిచే నావేశమువలన ప్రాప్తించిన అర్థమును గ్రహించకుండుట అయిదవసాధనము. 6 ఇచ్ఛాభయక్రోధములను బుద్ధినుండి పారద్రోలుట, ఇచ్ఛగలిగినచో సమాధి సిద్ధించదు. పగలుకాని, రాత్రికాని, అరణ్యమునందుకాని, గుహయందుకాని, ప్రాణులవలన భయముండినచో సమాధి సిద్ధించదు. అపకారులగు మశకపిపీలికాదులయందు హృదయమున క్రోధముండినచో సమాధి సిద్ధించదు. కాన నిదిధ్యాసన చేయదలచినవాడు ఇచ్ఛాభయక్రోధములను పరిత్యజింపవలెను. ఇట్టి యారు ధర్మములుకలవాడు, ప్రయత్నపూర్వకముగ కర్తవ్యమగు కార్యజాతమును పరిత్యజించి తీవ్రమోక్షేచ్ఛచే మోక్షసాధనైక నిష్ఠుడై ముముక్షువై, సర్వమును సంన్యసించి వస్తుధ్యానమును నియమముగ నాచరించు మునియే ముక్తుడగును. ఇతరుడు అన్యథాముక్తుడుకాజాలడని యీశ్లోకద్వయమున కర్థము ॥ ౨౭ ॥ ౨౮

భాష్యోత్కర్షదీపిక:—"స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్ ... మోక్షపరాయణః" అనుపదములచే వైరాగ్యవంతుడగు ముముక్షువే యధికారియనియు, "చక్షుశ్చైవాంతరే భ్రువోః" అను పదములచే ఆసనజయపూర్వకమగు లయవిక్షేపరాహిత్యము, "ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యన్తరచారిణౌ" అను వాక్యముచే ప్రాణాయామమును చెప్పబడెను. "స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్" అనుదానిచేతనే "అహింసాసత్యాస్తేయ బ్రహ్మచర్యాపరిగ్రహా యమాః" అను సూత్రోక్తమగు అహింస, సత్యము. అస్తేయము, (అపహరించకపోవుట) ప్రతిగ్రహములేకపోవుట అను యమములు, "శౌచసంతోష తపస్స్వాధ్యాయేశ్వర ప్రణిధానాని నియమాః" అను సూత్రోక్తమగు శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము అను నియమములు జెప్పబడెను. "యతేంద్రియమనోబుద్ధిః" అనుపదములచే ప్రత్యాహారము "యతమనాః" అనుదానిచే ధారణధ్యానములు, "యతబుద్ధిః" అనుదానిచే సమాధియు చెప్పబడెను. "విగతేచ్ఛాభయక్రోధః" అనుదానిచే మోక్షపరాయణుడగు యతియొక్క స్వరూపము చెప్పబడెను. ॥ ౨౭ ॥ ౨౮ ॥

పరమార్థప్రప:—"స్పర్శాన్" అను శ్లోకద్వయముచే పూర్వోక్తమగు యోగమునే జెప్పుచుండెను. రూపరసాది విషయములను స్మరింపక దూరముగ విసర్జించి భ్రూమధ్యమందు దృష్టిని నిలిపి నేత్రములను పూర్తిగమూసికొనిన నిద్రప్రాప్తించుననియు, పూర్తిగ చూచిన రూపాదివిషయములను గ్రహించుననియు, తలచి యట్టి యుభయ దోషములు ప్రాప్తించకుండగ నర్ధనిమీలనముచే భ్రూమధ్యయందు దృష్టిని యుంచవలెనని చెప్పెను. ఈవిషయమే "భ్రువోరన్తర్గతా దృష్టిర్ముద్రా భవతి ఖేచరీ । న రోగో మరణం తత్ర న నిద్రాక్షుత్తృడాదయః" దృష్టిని భ్రూమధ్యయందు నిలిపినచో అది ఖేచరీముద్ర యనుపించుకొనును. అట్టి ఖేచరీముద్రను వహించినవానికి నిద్రయు, ఆకలియు, దప్పికయు. రోగము, మరణము మొదలగునవి ప్రాప్తించవని యోగమార్తాండమునందు చెప్పబడెను. నాసాభ్యంతరములయందు సంచరించు ప్రాణాపానములను సమానముగ జేసి) ఈయుపాయముచేతనే క్రమముగ నింద్రియమనోబుద్ధులను నియమించిన

ముని మోక్షపరాయణుడు కావలెను. అట్టివాడు కనుకనే ఇచ్ఛాభయక్రోధములు లేనివాడై జీవించియున్నను. మృతుడైనను ఎల్లపుడును ముక్తుడే యగుచున్నాడు.

నీలకంఠీయము:—ఇట్లు సమ్యగ్దర్శననిష్ఠులకు సద్యోముక్తి చెప్పఁబడెను. కర్మయోగముకూడ ఫలపరిత్యాగ పూర్వకముగ నీశ్వరప్రీత్యర్థ మనుష్ఠింప బడినదై సత్త్వశుద్ధిద్వారమున మోక్షముకొఱకు సమర్థమగునని చెప్పఁబడెను. ఇపుడు సమ్యగ్దర్శనమునకంతరంగ సాధనమగు ధ్యానయోగమును విస్తారముగ చెప్పెదనని తత్సూత్రభూతములగు మూడు శ్లోకముల నుపదేశించుచుండెను.

ఈ శ్లోకముయొక్క యుత్తరార్ధముచే ప్రాణాయామము చెప్పఁబడెను. "స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్" అనుదానిచే ప్రత్యాహారము చెప్పఁబడెను. "భ్రువో రంతరే చక్షుః కృత్వా" అనుదానిచే ధారణ చెప్పబడెను. 'విగతేచ్ఛాభయ' అనుదానిచే సాధనభూతములు, ఫలభూతములగు రెండువిధములైన యమములు, నియమములు చెప్పఁబడెను. "యతేంద్రియః" అను దానిచే వితర్కమను పేరుగల సంప్రజ్ఞాతము చెప్పఁబడెను 'యతమనాః' అనుదానిచే విచారము సంప్రజ్ఞాతము జెప్పబడెను. "యతబుద్ధిః" అనుదానిచే సానందము అస్మితము, చెప్పఁబడెను "మోక్షపరాయణః" అనుదానిచే అసంప్రజ్ఞాత సమాధి చెప్పఁబడెను. మిగిలినదానిచే యోగఫలము చెప్పఁబడెను. విభాగము చూచుకొననగును. "పాఠక్రమాదర్థక్రమో బలీయాన్" (పాఠక్రమము కంటె నర్థక్రమము బలవత్తరమైనదను న్యాయమున నక్షరార్థము స్పష్టము చేయఁబడెను.

అందు "విగతేచ్ఛః, విగతభయః విగతక్రోధః" అని మూటికి సంబంధము. ఎవడు యిచ్ఛకలవాఁడో వాఁడు యిష్టసిద్ధి నిమిత్తము హింసను, అనృతమును, చౌర్యమును స్త్రీపరిగ్రహమును చేయ నిచ్ఛగించును. కావ "విగతేచ్ఛః" అనుపదముచే తద్విరుద్ధమగు నహింస సత్యము, అస్తేయము, (చౌర్యము లేకపోవుట) బ్రహ్మచర్యము, అపరిగ్రహములు యమములనెడి సూత్రోక్తమగు యమములు లక్షితమగుచున్నవి. అట్లేభయమనగ స్వోచ్ఛేదశంక. అట్టిభయముచే నుద్విగ్నుఁడు కానివాడు "శౌచ సంతోష తపస్స్వాధ్యాయేశ్వరప్రణిధానాని నియమాః" (శౌచము, సంతోషము తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము) అనెడి సూత్రోక్తనియమములను స్వీకరించుటకు యిచ్ఛగించును. కాన "విగతభయః" అను పదముచే పైనుదహరింపబడిన నియమములు గ్రహింపబడును. అట్లే క్రోధాక్రాంతుడు మైత్ర్యాదులను తలచుట కశక్తుఁడై చిత్తశాంతిని పొందుట కసమర్థుఁడు, "మైత్రీకరుణా ముదితో పేక్షాణాం సుఖ దుఃఖ పుణ్యాపుణ్య విషయాణాం భావనాతశ్చిత్తప్రసాధనమ్" అను సూత్రమువలన మైత్ర్యాదులు చెప్పబడెను. అందు క్రోధము లేనివాడు శాంతమగు ప్రకృతికలవాడగుటవలన సుఖము కలవారి యందు మైత్రిని పరుని యిష్టముచే నాకే యీయిష్టము సంప్రాప్తమైనదని తలచును. అట్లే దుఃఖము కలవారివిషయమై కరుణను. పుణ్యాత్ముల విషయమై సంతోషమును పాపాత్ములవిషయమై యుపేక్షను తలచును. ఇట్టి ప్రసాధనము లేనిదే చిత్తమనెడి యాదర్శమునకు నిర్మలత్వము సంభవింపదు. ఇట్లు సాధనావస్థయందు యమ నియమ చిత్తప్రసాధనముల సిద్ధినిమిత్తము విగతేచ్ఛాభయక్రోధత్వ మిష్టము. ఇట్లే ఫలావస్థయందుకూడ విగతేచ్ఛాభయ క్రోధత్వము యిష్టము. అది యెట్లనిన? సంప్రజ్ఞాతసమాధికి ఫలభూతమైనది మధుమతి యనుపేరుగల యోగభూమి. అట్టి యోగభూమియందుండిన యోగిని గూర్చి దివ్య కామములు సంప్రాప్తములగును అట్టి కామములయందు గూడ విగతేచ్ఛుఁడు కావలెను. అది యెట్లనిన? "స్థాన్యుపనిమంత్రణే సంగస్మయాకరణం పునరనిష్టప్రసంగాత్" మధుమతీ యోగభూమి యందుండిన యోగిని దేవతలు—ఓ యోగి వరేణ్యా! ఈ ఆసనమునందు కూర్చుండుము. ఇవిమంచి గృహములు, ఈ స్త్రీలు బహుసుందర మైనవారు. ఈరసాయనములు జరామరణముల నపహరించునవి. మే మందరము నీకింకరులమే, నీ [illegible]

ముచే నీస్థాన మార్జించ బడినది. ఈసర్వమును నీవనుభవించు మని ప్రార్థించెదరు. ఇట్లు దేవతలు ప్రార్థించి నను వాటియందెంతమాత్రము కోరిక చేయరాదు. సంగము, గర్వము భ్రంశకు హేతువులు కాన ఇట్టి భోగములు ప్రాప్తించుటవలన తనను గొప్ప వానినిగ తలువరాదు. దేవతలుకూడ నన్ను ప్రార్థించుచు౦డి రని గర్వమును పొందరాదు. అని పై యోగసూత్రము తెలుపుచున్నది. అట్లే భయము కూడ యోగాంత రాయజమని, వితర్కజమని రెండు విధములు. అందు యోగాంతరాయజమ్మగు భయము "వ్యాధి, స్త్యాన, సంశయ, ప్రమాదాలస్య, విరతి, భ్రాంతిదర్శ, నాలబ్ధభూమిక, త్వానవస్థితత్వాని చిత్తవిక్షేపాస్తేఽ న్తరాయాః" వ్యాధియు, కర్మలు చేయక పోవుట (అకర్మణ్యత్వము) సంశయము, ప్రమాదము, ఆలస్యము. వైరాగ్యము లేకపోవుట. భ్రాంతిదర్శము, భూమికనుపొందక పోవుట, ఒకదానియందును స్థితిలేకపోవుట ఇవి చిత్తవిక్షేపము లనియు, ఇవియే అంతరాయములని పై యోగసూత్రము బోధించుచున్నది. "దుఃఖ దౌర్మనస, స్యాంగమేజయత్వ, శ్వాస, ప్రశ్వాసా విక్షేపసహభువః" దుఃఖము, దుర్మనస్కత్వము. కంప వాయువు. శ్వాస, ప్రశ్వాసలు విక్షేపముతోగూడ సంభవించునని పైసూత్రమే బోధించుచున్నది ఇట్టి సూత్రద్వయముచే చెప్పఁబడిన భయము యోగాంతరాయజ మనఁబడును. వితర్కము హింస మొదలగు వాటివలన జనించిన భయము వితర్కజ మనఁబడును. మొదటిదగు యోగాంతరాయజభయ మీశ్వరప్రణి ధానము (ఈశ్వరసేవ)చే తొలగును. ఈవిషయమునే "తతః ప్రత్యక్చేతనాధిగమోఽన్తరాయాభావః" (ఈశ్వరసేవవలన పరమాత్మసాక్షాత్కారమగును. అంతరాయ (విఘ్న)ములు తొలగును) అని పై యోగ సూత్రమే బోధించుచున్నది. ద్వితీయమగు వితర్కజభయము వితర్కమునకు విరోధి యగుదానిని భావనచేయుటచే తొలగును. ఈవిషయమునే "వితర్కబాధనే ప్రతిపక్షభావనమ్" (వితర్కముపోవుట యందు ప్రతిపక్షభావనము సమర్థమైనది) అను యోగసూత్రమే తెలుపుచున్నది.

"వితర్కాహింసాదయః కృతకారితానుమోదితా లోభక్రోధమోహమూలా మృదుమధ్యాధిమాత్రాదుఃఖాజ్ఞానానన్తఫలదా ఇతి ప్రతిపక్షభావనమ్" ఈసూత్రమున "హింసాదయః" అను చోటగల ఆది పదమువలన యనృతమును, చౌర్యాదులను గ్రహింపనగును. హింసాదులు కృతకారితానుమోదితభేదముచే మూడువిధములు. అనగా 1 తనచే చేయబడిన హింస కృతహింసయనఁబడును. 2 పరునిచే చేయింపబడిన హింస, కారితహింస యనియు, 3 ఇతరుడు హింసనాచరించుచుండ దానినంగీకరించుట యనుమోదితహింసయని హింస మూడువిధములు. అట్లే తాననృతము పలుకుట 1 కృతానృతమనియు, 2 మరియొకనిచే నసత్యమును పలికించుట కారితానృతమనియు, 3 ఇతరు డనృతమును పలుకుచుండ దాని నంగీకరించుట యనుమోదితానృతమనియు అనృతము మూడు విధములు. తాను స్వయముగ చౌర్యమును చేయుట (1) కృత చౌర్యమనియు, యితరునిచే చౌర్యమును చేయించుట (2) కారితచౌర్యమనియు, ఇతరుడు చౌర్యమునునాచరించుచుండ దాని నంగీకరించుట (3) అనుమోదితచౌర్యమనియు, హింసయు, అనృతమును, చౌర్యము, మొదలగునవి కృతకారితానుమోదితభేదముచే నొక్కొక్కటి మూడు మూడువిధములు. అట్టి హింసానృత చౌర్యములు లోభక్రోధమోహములు కారణముగా కలవై ప్రత్యేకము మూడు మూడువిధములు. అది యెట్లనిన? లోభమువలన చేయబడిన హింస 1 లోభమూలకకృతహింస యనియు, లోభమువలనచేయించిన హింస 2 లోభమూలకకారితహింసయనియు, పరునిచే చేయబడుచున్న హింసను లోభముచే నంగీకరించిన నది 3 లోభమూలకానుమోదితహింస యనియు, లోభమూలకహింస మూడువిధములు. క్రోధమువలనతానాచరించు హింస 1 క్రోధమూలకకృతహింసయనియు, క్రోధమువల పరునిచే చేయించుహింస 2 క్రోధమూలక కారితహింసయనియు, పరుడు హింస నాచరించుచుండ క్రోధముచే నాహింసనంగీకరించిన 3 క్రోధమూలకానుమోదితహింస యనియు, క్రోధమూలకహింస మూడు విధములు. మోహమువలన తానాచరించు హింస 1 మోహమూలకకృతహింసయనియు, మోహమువలన పరునిచే హింసనుచేయించిననాహింస

(2) మోహమూలక కారితహింస యనియు, పరుడు హింసనాచరించుచుండ నద్దానిని మోహమువలన తానంగీకరించినచో నట్టిహింస (3) మోహమూలకానుమోదితహింస యనియు, మోహమూలకహింస మూడువిధములు. లోభములు. లోభమువలనపలుకు యనృతము (1) లోభమూలకకృతానృతమనియు, లోభమువలనపరునిచేననృతమును పలికించిన నట్టియనృతము (2) లోభమూలక కారితానృతమనియు పరుడనృతమునుపలుకుచుండ నద్దానిని లోభమువలన నంగీకరించినచో నది (3) లోభమూలకానుమోదితానృతమనియు, లోభమూలకానృతము మూడువిధములు. క్రోధమువలననసృతమును పలుకుట (1) క్రోధమూలకకృతానృతమనియు, క్రోధమువలన పరునిచే ననృతముపలికించుట (2) క్రోధమూలక కారితానృతమనియు, పరుడనృతమును పలుకుచుండ క్రోధమువలన నద్దానినంగీకరించుట (3) క్రోధమూలకానుమోదితానృతమనియు, క్రోధమూలకానృతము మూడువిధములు. క్రోధమువలన తానుస్వయముగ చౌర్యము నాచరించుట (1) క్రోధమూలకకృతచౌర్యమనియు క్రోధమువలన చౌర్యమును పరునిచే చేయించుట (2) క్రోధమూలక కారితచౌర్యమనియు, పరుడు చౌర్యమును చేయుచుండ నద్దానిని క్రోధమువలన నంగీకరించుట (3) క్రోధమూలకానుమోదితచౌర్యమనియు, క్రోధమూలక చౌర్యము మూడువిధములు. మోహమువలన చేయుహింస (1) మోహమూలకకృతహింస యనియు, మోహమువలన పరునిచే చేయించుహింస (2) మోహమూలక కారిత హింస యనియు. పరుడు హింసచేయుచుండ మోహమువలన నద్దానిని యంగీకరించుట (3) మోహమూలకానుమోదితహింస యనియు మోహమూలక హింసమూడు విధములు. అవియు మృదువులనియు, మధ్యములనియు, అతిమాత్రములనియు ప్రత్యేకము మూడు విధములు మూలభూతములగు వితర్కములు ఒకపక్షమున మూడువిధములు. ఒకపక్షమున నాల్గువిధములు. ఒకపక్షమున నయిదువిధములు. మరి యధికముకూడ నుండును. మూడుత్రిగుణితములై యెనుబదియొకటి, నూటయెనిమిది, ముప్పదిఅయిదుతోంబెనధికము, నూరు, అధికముగాని యగును. (ఈసంఖ్యానము యోగశాస్త్రమునందు చూడనగును) శాఖాప్రతిశాఖాభేదముచే ననంతమగును, ఇవన్నియు దుఃఖరూపములు, అజ్ఞానరూపములు, అనంతసంసారఫలకములనితలచుటయే విపరీతభావన. అట్టిభావనచే వితర్కబాధనమగును.

ఇట్లుయమముచేతను, నియమముచేతను, చిత్తప్రసాదనముచేతను, ప్రతిపక్షభావనచేతను, విఘ్నములు లేకుండగ మృదూకృతమగు చిత్తముకల యోగి జనరహితమగు రహస్యప్రదేశమునందు "ఆసీనస్సంభవాత్" అను బ్రహ్మసూత్రానుసారము స్థిరముగ సుఖకరమగు నాసనమునందు కూర్చుండవలెను. ఈవిషయమున ప్రదేశము, ఆసనము. "సమే శుచౌ శర్కరవహ్నివాలుకావివర్జితే శబ్దజలాశ్రయాదిభిః । మనోనుకూలే నతు నేత్రపీడనే గుహానివాతాశ్రయణే ప్రయోజయేత్ ॥ త్రిరున్నతం స్థాప్య సమం శరీరం హృదీంద్రియాణి మనసా సన్నిరుధ్య। బ్రహ్మోడుపేన ప్రతరేత విద్వాన్ స్రోతాంసి సర్వాణిభయావహాని॥ సమానమైనట్టియు, పవిత్రమైనట్టియు, గువ్వరాళ్లు దావాగ్ని మొదలగు వగ్నులు, ఇసుక మొదలగువి లేనట్టియు, శబ్దముచేతను, జలముచేతను, ఆశ్రయాదులచేతను, మనోనుకూలమైనట్టి గుహా మొదలగు పెద్దవాయురహితమగు ప్రదేశమునందు కూర్చుండవలయును. చక్షురింద్రియమునకు పీడగలుగ జేయు ప్రదేశమునందు కూర్చుండరాదు. ఎట్లు కూర్చుండవలెననిన? కటిప్రదేశమును, వక్షస్థ్సలమును, కంఠమును ఉన్నతమగునట్లు శరీరమును సమానముగ నిడువుగనుంచి సర్వేంద్రియములను మనస్సుచే హృదయమునందు లెస్సగనిరోధించినవాడై విద్వాంసుడు బ్రహ్మమనెడి నావచే భయంకరమగు సాంసారికమహాసముద్రప్రవాహముల నన్నిటినితరించ వలెను. (దాటవలెను) అనగా జితాసనుడై ప్రాణాయామము నభ్యసించవలెను. అట్టిప్రాణాయామముచే ప్రాణము మందమైనగమనముకలదగును. అట్లు ప్రాణము మందగమనముకలదైయుండ ప్రాణము ననుసరించి యుండు మనస్సుకూడ చాంచల్యమును బరిత్యజించును. అట్లుకానిచో ప్రాణవాయు విక్షేపముచే మనస్సుకూడ విక్షేపము కలదగును. అని శ్రుతియందే దేశవిశేషము, ఆసనవిశేషము చెప్పబడెను. అశ్రుతియందే ప్రాణజయ ప్రమాణముకూడ చెప్పబడెను. "ప్రాణాన్ప్రపీడ్యేహ సంయుక్తచేష్టః క్షీణే ప్రాణే నాసిక యోచ్ఛ్వసీత (స్థిరమైన యాసనమునందుండి ప్రాణములను పీడించవలెను.

"అనగా పూరకరేచకములచే ప్రాణాయామపరుఁడవవలెను. అట్లు ప్రాణాయామముచే ప్రాణము క్షీణించ నుచ్ఛ్వాసను మాత్రము విడువవలెను. అనునదికూడ శ్రుతిచే చెప్పబడినదానినే గ్రహించుచున్నది.

"ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యంతరచారిణౌ" ప్రాణాపానములను సమానముగ చేసి, అనగా నూర్ధ్వాధోచ్ఛ్వాసల నరికట్టి ప్రాణాపానములను నాసికయొక్క యభ్యంతరమున తిరుగునట్లుచేసి అనగా కుంభకమనెడి ప్రాణాయామపరాయణుఁడై యనంతరమున నిత్యము యింద్రియద్వారమున నంత ర్బుద్ధియందు సన్నిహితమునయినట్టి విషయసంబంధములను, యోగి యింద్రియములను విషయముల నుండి మరలించి వెలుపలనుండు వాటిగనే చేయవలెను. అనగా విషయసంబంధములు యింద్రియ ద్వారమున బుద్ధియందు ప్రవేశింపకుండగ నింద్రియములను విషయములనుండి మరలింపవలెను. అని యాశయము. అనంతరమున కరణముల (యింద్రియముల) ను విషయములనుండి మరలించి స్వప్న కాలమునందువలె యంతర్మనోమాత్రుఁడై యుండవలెను. ఇట్టి యింద్రియప్రత్యాహారమునుచేయుట కశక్తుఁడు, అవిరక్తుఁడు అగువానికి గతియేదైనకలదా? యనుశంకను తొలిగించుటకు "చక్షుశ్చైవాంతరే భ్రువోః" అని చెప్పెను. ఇచట నుండు "చ" అను శబ్దము వికల్పార్థకము. చక్షుస్సునైనను కనుబొమ్మల మధ్యనుంచవలెను, అనగా ఖేచరీముద్ర నభ్యసించవలెను. అని యర్థము, అట్టి ఖేచరీముద్ర యోగ సారమనెడి గ్రంథమునందు "లంబికోర్ధ్వస్థితే గర్తే జిహ్వాం వ్యావృత్య ధారయేత్ । దృఢాసన శ్చిరం తిష్ఠే న్మద్రైషా ఖేచరీ మతా । భ్రూమధ్యదృష్టిరప్యేషా మహాదేవేన కీర్తితా" లంబిక యనగ కొండనాలుక, దానియొక్క యూర్ధ్వభాగమునందుగల బొత్తయందు జిహ్వను (నాలుకను) మరలించి యుంచవలెను. అట్లు ధారణచేసి చిరకాలముదృఢమగు నాసనము కలవాడై యుండవలెను. ఇదియే ఖేచరీముద్ర యను పించుకొనును. లేక, కనుబొమ్మల మధ్యయందు దృష్టినినిలుపుటయు ఖేచరీముద్రయని మహాదేవునిచే చెప్ప బడెను. ఇంద్రియములను విషయములనుండి మరలించుట కశక్తులు ఖేచరీముద్ర నభ్యసింపవలయును. ॥ ౨౭॥

౨౮ శ్లో. నీలకంఠీయము:— ఏదోయొక స్థూలవిషయమునందు (ప్రతిమాదులయందు) కాని, సూర్యునియందుకాని, సూర్యకిరణములయందుకాని, విష్ణుప్రతిమయందుకాని, అనాహతధ్వనియందుకాని, లేక యేదోయొకదానియందుకాని చక్షురాదీంద్రియములలో నేదోయొక యింద్రియద్వారమున మనస్సును ధారణ చేయవలెను. అట్టి మనస్సు ఆవిషయాకారత్వమును పొంది యావిషయమునందే స్థిరా భ్యాసముచే విశ్రాంతమై తన దేహమునుకూడ గుర్తెరుగదు. ఇదియే మహావిదేహ మనెడి ధారణా యోగము. ఇట్టి మహావిదేహమనెడి ధారణ సిద్ధించిన యెడల యింద్రియసముదాయము తమ తమ విషయములగు శబ్దస్పర్శ రూపరసగంధములను గ్రహింపనేరవు. ఇది బహిర్విషయప్రత్యాహార మనఁబడును. పూర్వశ్లోకమున చెప్పబడిన దాంతరప్రత్యాహారము. ఇదియే యీరెంటికి కలభేదము. కనుకనే బహిర్వి షయ ప్రత్యాహారమునకు, ఆంతరవిషయప్రత్యాహారమునకు ఫలమునందు సామ్యము సూత్రమునందు చెప్పఁబడెను. "తతః క్షీయతే ప్రకాశావరణమ్" అభ్యంతరప్రత్యాహారమువలన మనోవృత్తి బహిర్విషయ ములయందకల్పితమై మహావిదేహ మను పేరుకలదై బహిర్విషయముల సంయమమువలన ప్రకాశావరణ క్షయమగు నని పైసూత్రార్థము. ఏసమయమున చిత్తము దేహమును మరువకయే హఠాత్తు ముందుండు మూర్త్యాకారము చేయబడునో అట్టి సమయమునందు చిత్తమునకు మూర్త్యాకారతావృత్తి కల్పిత మగును. ఎపుడు నిరవశేషముగ దేహమును మరచి చిత్తము ధ్యేయాకారమాత్రమగునో అపుడది మహావిదేహమనెడి ధారణ యనుపించుకొనును. ఇట్టి ధారణకుకూడ ఫలము ప్రకాశావరణక్షయమే యని గ్రహింపనగును. విషయసంయమమున్నను, ఇట్టి ధారణ యందు చిత్తముయొక్క నిగ్రహమువలనను ప్రకాశావరణ క్షయమగును. దీనినే బాహ్యవిషయ సమాధియని యందురు,

వితర్కమనెడి సమాధి సవితర్కమనియు. నిర్వితర్కమనియు రెండువిధములు. అందు సవితర్క సమాధికి 'శబ్దార్థజ్ఞానవికల్పైస్సంకీర్ణా సవితర్కా' (శబ్దార్థజ్ఞానవికల్పములచే సంకీర్ణమగు సమాధి సవితర్క

సమాధి) యని లక్షణము సూత్రముచేతనే చెప్పఁబడెను. ఎప్పుడు విష్ణుప్రతిమాదులయందు పూర్వాపరాను సంధానపురస్సరముగ "ఇది విష్ణుస్వరూపము" అని శబ్దార్థోల్లేఖనపూర్వకముగ భావన ప్రవర్తించునో అట్టి భావనయే సవితర్క సమాధియని యనిపించుకొనును. అట్టివిష్ణ్వాది ప్రతిమయందే పూర్వాపరానుసంధాన పురస్సరముగ శబ్దార్థోల్లేఖన లేకుండగనే భావన ప్రవర్తించినచో నట్టిభావన నిర్వితర్కమనెడి సమాధి యని పించుకొనును. ఈవిషయమునే "స్మృతిపరిశుద్ధౌ స్వరూపశూన్యేవార్థమాత్రనిర్భాసా నిర్వితర్కా" శబ్దార్థస్మరణలేకుండగనే భావనచేయువారికి "నేను దీనిని భావన చేయుచుంటిని" అనెడి యాకారముకల వృత్తియు భావనచేయువానికి లేనట్లువలె యంతఃకరణవృత్తి భాసించును. ఎందువలననిన? "అర్థమాత్ర నిర్భాసా" ధ్యేయమగు నర్థముమాత్రమే యావృత్తియందు భాసించును ఇతరమేదియు యా వృత్తి యందు భాసింపదు. అని సూత్రం బోధించుచున్నది. ఇట్టి వృత్తి సిద్ధించిన యోగి జితేంద్రియుడు.

అభ్యంతరవిషయ ప్రత్యాహారపూర్వకముగ నెప్పుడు మనఃకల్పితమగు సూక్ష్మవిషయమునందు పూర్వమువలె శబ్దార్థోల్లేఖనపూర్వకముగ మనస్సుయొక్క భావన ప్రవర్తించునో అట్టి సమయమునందు సమాధి సవిచారసమాధి యనుపించుకొనును. ఈభావనయే శబ్దార్థోల్లేఖనశూన్య మగుచో నిర్విచారసమాధి యనిపించుకొనును. ఈవిషయమునే "ఏతయైవ సవిచార, నిర్విచారా చ సూక్ష్మవిషయా వ్యాఖ్యాతా" ఇచట "సూక్ష్మవిషయా" అని చెప్పుటవలన పూర్వసమాధియందు స్థూలవిషయత్వ ముండునని స్పష్టమగు చున్నది. "ఏతయైవ" రెండువిధములగు వితర్కసమాధుఁచే సవిచారసమాధి, నిర్విచారసమాధియు, వ్యాఖ్యానింపబడెను. అను సూత్రమే బోధించుచున్నది. నిర్విచారసమాధి దృఢమైనచో అట్టియోగి జిత మనస్కుడనిపించుకొనును.

ఏసమయమున మనస్సు మూర్త్యాకారత్వమును విడిచి సత్త్వోద్రేకమువలన సమష్టిమనోమయవిషయకమై "నేనీసర్వస్వరూపమయితిని" అను నాకారముకల భావన ప్రవర్తించునో ఇదియే ఆనందమనెడి సమాధియని యనుపించుకొనును. ఎవుడట్టి భావననుకూడ పరిత్యజించి విషయవేదనను విడచియే 'అస్మి' ఇంత మాత్రమే యాకారముకల భావన ప్రవర్తించునో, అది అస్మితారూపసమాధియని యనుపించుకొనును. అస్మితకు అహంకారమునకు భేదము విషయవైముఖ్యవిషయాభిముఖ్యకృతము. అహంకారము విషయాభిముఖ్యముకలది. ఒకడే తూర్పుకభిముఖుడు. వాడే పశ్చిమాభిముఖుఁడు. అనుచోట ఒకనికేపూర్వాభిముఖత్వ పశ్చిమాభిముఖత్వమెట్టిదో అట్టి భేదమే అస్మితాహంకారములకు కలదని తెలిసికొననగును. అస్మితా రూపసమాధ్యవస్థయందు యోగిబుద్ధివలన వేరుపరుచబడిన త్వంపదార్థమును సాక్షాత్కరింప చేసుకొనినవాడగుటవలన "జితబుద్ధి" అని యనుపించుకొనును. ఈవిషయమే "జితేంద్రియమనోబుద్ధిః" అను నీ గీతావాక్యముచే చెప్పఁబడెను, ఈప్రసాధనములే గుణపర్వలని చెప్పఁబడెను. ఈవిషయమునే "విశేషావిశేష లింగమాత్రాలింగాని గుణపర్వాణి" (విశేషములనగ స్థూలభూతములు ఏకాదశేంద్రియములు. అవిశేషము లనగ పంచతన్మాత్రలు, అహంకారము. లింగమాత్రమనగ మహత్తత్త్వము. అలింగమన ప్రధానము. అందు విశేషము. (స్థూలభూతములు ఏకాదశేంద్రియములు) వలననవిశేషమును (పంచతన్మాత్రలను, అహంకారమును) వివక్షచేయదలచిన యోగికి ప్రతిదినము లయాభ్యాసమువలన మనస్సుతోగూడ నింద్రియములు లయమును పొందును. లేక, యింద్రియములు బహిర్ముఖములైనను కావచ్చును. ఇంద్రియములు బహిర్ముఖములగుటయే క్షేపము. ఇట్లే యవిశేషములగు పంచతన్మాత్రలు, అహంకారమువలన లింగమాత్ర (మహత్తత్త్వ) మును వివిక్షచేయునట్టి యోగికి పంచతన్మాత్రలు లయించును. లేక, విక్షేపమైన ప్రాప్తించును. (మహత్తత్త్వముకంటె పరమగు పురుషుని వివక్షచేయు యోగికిని లయవిక్షేపములుకలవు. అవి విడువదగినవని "లయవిక్షేపరహితం మనః కృత్వా సునిశ్చలమ్। యదాయాత్యమనీభావం తదాతత్పరమం పదమ్" (మనస్సును లయవిక్షేపరహితముగాను సునిశ్చలముగాను చేసి యెప్పుడున్మనీభావమును

గీ॥ భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్ ।
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తి మృచ్ఛతి ॥ ॥౨౯॥

ఇతి శ్రీమహాభారతే శతసాహస్ర్యాం సంహితాయాం వైయా
సిక్యాం భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున
సంవాదే సంన్యాసయోగో నామ
పఞ్చమోఽధ్యాయః ॥

పదవిభాగము:— భోక్తారం- యజ్ఞతపసాం- సర్వలోకమహేశ్వరం- సుహృదం- సర్వభూతానాం- జ్ఞాత్వా- మాం- శన్తిం- ఋచ్ఛతి । ॥౨౯॥

ప్రతిపదార్థము:— యజ్ఞతపసాం = యజ్ఞములను, తపస్సులను; భోక్తారం = కర్తృరూపముచే ననుభవించునట్టియు; సర్వలోకమహేశ్వరం = సమస్తలోకములకు గొప్ప యీశ్వరుడైనట్టియు; సర్వభూతానాం = సమస్తప్రాణులకు; సుహృదం = ప్రత్యుపకారమున పేక్షించక నుపకృతి నొనరించునట్టి; మాం = నన్నును; జ్ఞాత్వా = తెలిసికొని; శాన్తిం = సర్వసంసారోపరతిరూప మోక్షమును; ఋచ్ఛతి = పొందుచున్నాడు. ॥౨౯॥

పొందునో అట్టి సమయమునందే పరమపదమును (మోక్షమును) పొందును) అను శ్రుతియు చెప్పుచున్నది. పై మూటిలో లీనమైనవారలలో మొదటివాడు సుప్తుడనియు, రెండవవాడు విగత దేహాహంకారము కలవాడగుటవలన విదేహుడనియు, మూడవవాడు ప్రకృతిలయు డనియు నామములు కలవారు. ప్రథమ ద్వితీయుల (విదేహునియొక్కయు. ప్రకృతియందు లయముకలవానియొక్కయు) సమాధి గౌణము. కనుకనే "భవప్రత్యయో విదేహప్రకృతలయానాం" (విదేహునియొక్కయు. ప్రకృతి లయముకలవానియొక్కయు సమాధి జన్మాంతరమునకు హేతువగును) (లేక పక్షుల కాకాశగమనమెట్లు జన్మసిద్ధమో అట్లే విదేహులకు. ప్రకృతిలయులకు జన్మమాత్రముచేతనే సమాధి సిద్ధించును.) అను సూత్రముకూడ నీయర్థమునే దృఢపరచుచున్నది! ఎటు చూచినను వారలకు సద్యోముక్తి లేదనిసిద్ధమగుచున్నది.

ఎపుడస్మితామాత్రమునకు నిర్వికల్పమగు చిన్మాత్రమునందు లయము సంభవించునో, అపుడీవిద్వాంసుడు సమాధియను పేరుగల కైవల్యధర్మమునే యనుభవించుచున్నాడు. ఏవిద్వాంసు నుద్దేశించి "క్షణమేకం క్రతుశతస్య చతుస్సప్తత్యా యత్ఫలం తదవాప్నోతి" ఒకక్షణమాత్రముననే డెబ్బదినాలుగు క్రతుశతముల ఫలమేదికలదో, దానినే విద్వాంసు డనుభవించుచున్నాడు. అనగా ననంతక్రతుఫలముల నొకక్షణమాత్రమున ననుభవించును అనిశ్రుతి విద్వాంసున కనంతక్రతుఫలమును బోధించుచున్నది. ఇట్టి మోక్షమనెడి యుత్కృష్టమగు ప్రాప్యస్థానముకలముని మోక్షపరాయణుడని యనుపించుకొనును. ఈ యవస్థయందే యోగి జీవన్ముక్తుడని చెప్పనొప్పును. "విగతేచ్ఛాభయక్రోధః" అను పదమును పూర్వశ్లోకమునందే వ్యాఖ్యానించితిమి. ఏ యోగి యిట్టివాడో వాడు యెల్లపుడు ముక్తుడే. అనగా బంధప్రతీతికాలమునందు కూడ వాడు ముక్తుడైన వాడయియే యుంటున్నాడు. ముక్తి యజ్ఞానమాత్రవ్యవధానము కాని, ఎల్లపుడు ముక్తుడేయని యనదగును. ఈ చెప్పుటవలన నహంకారాది బంధము కాలత్రయమునందుండదని చెప్పుటవలన నహంకారాది బంధమునకు మిథ్యాత్వము చూపఁబడెను. ॥౨౮॥

—: ౫వ అధ్యాయము — ౨౯ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— ఇట్టి యోగముతో గూడినవాడు దేనిని తెలిసికొని ముక్తుడగును? అను ప్రశ్నను "భోక్తారం" అను శ్లోకముచే తొలగించుచుండెను.

సకలయజ్ఞములకు, తపస్సులకు కర్తృరూపముచేతను, దేవతారూపముచేతను భోక్తయయినట్టియు,

ఏవం సమాహితచిత్తేన కిం విజ్ఞేయ మిత్యుచ్యతే– భోక్తారం యజ్ఞానాం, తపసాం చ కర్తృరూపేణ చ సర్వలోకమహేశ్వరం సర్వేషాం లోకానాం మహాన్త మీశ్వరం సర్వలోక మహేశ్వరం సుహృదం సర్వభూతానాం సర్వప్రాణినాం ప్రత్యుపకారనిరపేక్షతయా ఉపకారిణం సర్వభూతానాం హృదయేశం సర్వకర్మఫలాధ్యక్షం సర్వప్రత్యయసాక్షిణం మాం నారాయణం జ్ఞాత్వా, శాన్తిం సర్వసంసారోపరతి మృచ్ఛతి ప్రాప్నోతి ‖ ‖౨౯‖

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్య గోవిన్ద
భగవత్పూజ్యపాదశిష్య శ్రీమచ్ఛంకరభగవతః
కృతౌ శ్రీమద్భగవద్గీతాభాష్యే
సంన్యాసయోగో నామ
పంచమోఽధ్యాయః ‖

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పూర్వమునందు చెప్పబడిన యధికారికి కర్తవ్యమేమియు [లేనిచో] నట్టి యధికారిచే తెలిసికొనదగినది మాత్రమేమి కలదు ? అనిశంకింపవలదు. అట్టిపురుషుడు యజ్ఞములను, తపస్సులను కర్తృరూపముచే ననుభవించునట్టియు, సర్వలోకములకు గొప్ప యీశ్వరుడై నట్టియు, సర్వప్రాణులకు ప్రత్యుపకారము నపేక్షింపక యుపకారము నొనర్చునట్టియు, సర్వభూతముల హృదయముల కీశ్వరుడైనట్టియు, సర్వకర్మ ఫలాధ్యక్షుడై నట్టియు, సర్వజ్ఞానసాక్షియగు నారాయణ స్వరూపుడనైన నన్ను తెలిసికొని సర్వసంసారోపరతిరూపానర్థనివృత్తి స్వరూపమగు మోక్షమును పొందుచున్నాడు.

(లేక పాలకుడైనట్టియు) సర్వలోకములకు మహేశ్వరుడైనట్టియు, అనగా హిరణ్యగర్భాదులకుకూడ నియామకుడైనట్టియు, సర్వప్రాణులకు ప్రత్యుపకారము నపేక్షింపక యుపకారమును చేయునట్టియు సర్వాంతర్యామియు, సర్వభాసకము,పరిపూర్ణ సచ్చిదానందైకరసస్వరూపము. పరమార్థతత్త్వము, సర్వాత్మయగు నారాయణస్వరూపమగు నన్ను ఆత్మగ సాక్షాత్కరింపజేసుకొని సర్వసంసారోపరతిరూపమగు ముక్తిని పొందును. అట్లగుచో యో శ్రీకృష్ణ! నిన్ను నేను చూచుచుంటినిగదా! నేనెందులకు ముక్తుడను కాలేదని యర్జునుని శంకకు సమాధానము పై విశేషములీయబడెను. ఓఅర్జున ! నీవునన్ను జూచుచున్నను. నీదృష్టి నేను బంధువుడను, దేవకీపుత్రుడను, గోగోపగోపికాసమేతుడననియేకాని పైశ్లోకమున జెప్పినతీరున నన్నాత్మగ నీవు దెలిసికొనుటలేదు. అందుచే నీవు ముక్తుడవు కాలేవు. ఇటుపైన పైశ్లోకమున జెప్పినతీరున నీవు తెలిసికొనుము, అట్లైన నీవు ముక్తుడ వగుదువని భావము. ‖౨౯‖

ఇట్లు శ్రీమధుసూదనసరస్వతీవిరచిత శ్రీమద్భగవద్గీతా పంచమాధ్యాయ
గూఢార్థదీపికకు "తర్కరత్న న్యాయవేదాన్తవిద్యాపారీణ, దర్శనాలంకార"
బులుసు అప్పన్న శాస్త్రి విరచిత తాత్పర్యబోధిని
సమాప్తము.

శంకరానందీయము:—పూర్వమందైన రెండు శ్లోకములచేతను ధ్యానించువానికిసాధనమున్ను, ధ్యాతనుచెప్పి "భోక్తారం" అను యీమూడవశ్లోకముచే ధ్యానించువానికి ధ్యేయమగు వస్తువును నిరూపించుచుండెను.

ఇట యజ్ఞములను, తపస్సులను కర్తృరూపముచే ననుభవించువాడు హిరణ్యగర్భుఁడేల కాఁడను శంకను తొలగించుటకు 'మహేశ్వరం' అనువిశేషణము విన్యసింపఁబడెను. ఈవిశేషణమున "మహాన్" అని ఈశ్వరునకు విశేషణము జూపఁబడెను. కాన ఈశ హిరణ్యగర్భవ్యావృత్తియగుచున్నది. తన పరివారమునకు ప్రత్యుపకారము నపేక్షించి యుపకార మొనరించు దేశప్రభువు వ్యావృత్త్యైకై 'సుహృదం' అను విశేషణము చెప్పఁబడెను. ప్రత్యుపకారము నపేక్షింపక యుపకృతిని చేయువాడని యర్థము. దేశప్రభువు ప్రత్యుపకారము నపేక్షించియే యుపకృతి నొనరించు వాడగుటచే యీవిశేషణముచే దేశప్రభువ్యావృత్తి సంభవించును. "సర్వభూతానాం హృదయేశం" అని చెప్పుటచే నీశ్వరునికి తాటస్థ్యము తొలగించబడెను. ఈశ్వరునకు తాటస్థ్యము లేనిచో నచ్చటచ్చటనుండు కర్మతత్ఫల సంబంధము సంభవించెకిని. అను శంకను తొలగించుటకు 'సర్వకర్మ ఫలాధ్యక్షుడు' అని చెప్పఁబడెను. పరమేశ్వరునకు బుద్ధి, తద్వృత్తి సంబంధముకూడ వస్తుతః లేదని చెప్పుటకు "సర్వప్రత్యయసాక్షి" అని చెప్పఁబడెను.

ఈయధ్యాయమునందవిద్వత్కర్తృక కర్మసంన్యాస మముఖ్యసంన్యాస మనియు దానికంటె కర్మయోగమే యవిద్వాంసునకు ప్రశస్తమైనదని మొదట నిరూపించి అట్టి కర్మయోగము కంటె విద్వత్కర్తృక కర్మసంన్యాసము ముఖ్యసంన్యాసమనియు అదియే అధికమైనదనియు, అట్టి సంన్యాసముతో కూడినట్టియు, అంతఃకరణ పరిశుద్ధ్యాదులతో కూడినట్టియు, జీవించియుండగనే కామక్రోధోద్భవ వేగములను సహించునట్టియు, శమదమాదిగుణ సంపత్తి గలిగినట్టియు, యోగాధికృతుడగునట్టియు త్వంపదార్థాభిజ్ఞుడైనట్టియు, పరమాత్మను ప్రత్యగ్రూపముగ దెలిసికొనునట్టి వానికి ముక్తి యవశ్యము బ్రతికియుండగనే ప్రాప్తించునని నిరూపింపఁబడెను. ॥ ౨౯॥

ఇట్లు నూరువేల సంఖ్యగలిగి, వ్యాసప్రోక్తము, సంహితారూపమునగు. మహాభారతమునందంతర్గతమైన భీష్మపర్వమందున్న యుపనిషద్రూపము, బ్రహ్మవిద్యారూపమును, యోగశాస్త్రమునగు భగవద్గీతలయం దున్న శ్రీకృష్ణార్జునసంవాదమునందుగల సంన్యాసయోగమను పేరి పంచమాధ్యాయమునకు గౌతమసగోత్రుడగు, 'తర్కరత్న న్యాయవేదాన్త విద్యాపారీణ దర్శనాలంకార' బులుసు అప్పన్నశాస్త్రిచే రచియింపబడిన యానందగిరీయ వ్యాఖ్యానుసృత శ్రీభగవద్గీతా శాంకరభాష్య తత్త్వబోధిని సమాప్తము. హరిః ఓం తత్సత్.

శ్రీః శ్రీః శ్రీః

పూర్వమునందు చెప్పబడిన సాధనసంపన్నుడగు నిదిధ్యాసమాచరించు యతి– శ్రౌతస్మార్తాది నిఖిల కర్మలయొక్క, సత్యశౌచశాన్త్యాది నిఖిలతపస్సులయొక్క ఫలముల ననుభవించునట్టియు, ఉపాధి తద్ధర్మరహితుడైనట్టిన్ని, బ్రహ్మాదిస్తంబపర్యన్తమగు సర్వభూతముల కాత్మస్వరూపమగుటవలన సర్వభూతములకు సుహృత్తముడైనట్టి లేక సర్వభూతముల హృదయములయందుండునట్టిన్ని, అవ్యక్తములగా యతు స్థూల పర్యన్తమగు వాటికంటె మహత్తమమున్ను అనగా తనసన్నిధిమాత్రముచే సర్వము చలించుచున్నదో

ఇట్టివాడుసర్వాత్మకము, సచ్చిదానందైకరసస్వరూపమునగు పరమాత్మరూపమైన నన్ను తెలిసికొని (తనను పరబ్రహ్మస్వరూపమగు నన్నుగను తెలిసికొని) ధ్యానించి సర్వసంసారోపశమరూపమగు పరబ్రహ్మభావమును పొందుచున్నాడు.

లేక "యజ్ఞతపసాం భోక్తారం" లింగదేహోపాధికుడగుత్వంపదార్థమును, "సర్వభూతానాం సుహృదం, సర్వలోకమహేశ్వరం" మాయోపాధికమగు తత్పదార్థమును, "అథాత ఆదేశో నేతినేతి" ఇత్యాది శ్రుతివలన యుపాధిద్వయమును నిరసించి పైనచెప్పబడిన వారిరువురిని చైతన్యమాత్రస్వరూపులుగను అట్టివారిని అధిష్ఠానభూతము, సర్వజ్ఞానానంతరూపము, చిదానందైకరసస్వరూపము, నిర్విశేషపరబ్రహ్మస్వరూపము నగు నన్నుగ "నేను పరబ్రహ్మస్వరూపుడను" అని తెలిసికొని (అనగా పరబ్రహ్మమునే తనయాత్మగ తెలిసికొని) ధ్యానించి విదేహముక్తిని పొందుచున్నాడు. ॥౨౯॥

ఇట్లు శ్రీశంకరానంద సరస్వతీ విరచిత శ్రీమద్భగవద్గీతా పంచమాధ్యాయ
తాత్పర్యబోధినికి "తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ దర్శనాలంకార"
బులుసు అప్పన్నశాస్త్రిచే రచియింపబడిన
తాత్పర్యబోధిని
సమాప్తము.

శ్రీధరీయము:—ఇంద్రియ సంయమముమాత్రముచేతనే ముక్తి ప్రాప్తింపదు. మరేమనిన? జ్ఞానద్వారమున ముక్తిప్రాప్తి చునని "భోక్తారం" అను శ్లోకముచే చెప్పుచుండెను.

నా భక్తులచే సమర్పించబడు యజ్ఞములను, తపస్సులను స్వేచ్ఛచే ననుభవించునట్టియు, లేక నాభక్తులచే నాచరించబడు యజ్ఞములకు తపస్సులకు పాలకుడైనట్టియు, సర్వలోకములను మహేశ్వరుడైనట్టియు, సర్వభూతములకు ప్రత్యుపకారము నపేక్షింపక నుపకార మొనర్చునట్టియు, అంతర్యామియగునన్ను తెలిసికొని నాయనుగ్రహముచే యతి మోక్షమును పొందుచున్నాడు. ॥౨౯॥

ఇట్లు శ్రీధరస్వామికృత శ్రీభగవద్గీతా పంచమాధ్యాయ సుబోధినికి "తర్కరత్న న్యాయ
వేదాన్త విద్యాపారీణ దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రి
విరచిత తాత్పర్యబోధిని
సమాప్తము.

సదానందీయము:—నిష్కామః కర్మయోగ స్సపది రతికరాయేఽస్య పాదారవిన్దే జ్ఞానం వైరాగ్యయుక్తం భవతి చ సులభం యస్య భక్త్యా నరాణాం। కామక్రోధా నిరస్య స్థిరమతి రమితే లభ్యతే యత్ప్రసాదాత్తం స్వారాజ్యైక హేతుం నవజలదరుచం కృష్ణమేవాసతోఽస్మి ॥

యెవ్వనియొక్క భక్తిచే మనుష్యులకు నిష్కామకర్మయోగము, యెవనిపాదారవిందములయందు ప్రీతికరమగు క్రియలు, వైరాగ్యయుక్తమగు జ్ఞానము సులభముగ గలుగుచున్నవో, యెవని యనుగ్రహమువలన కామక్రోధములు తొలిగి సర్వవ్యాపక పరమేశ్వరజ్ఞానము సంభవించుచున్నదో ముక్తికిహేతువగు నవమేఘ శ్యాముడగునట్టి శ్రీకృష్ణపరబ్రహ్మమునే నమస్కరించుచుంటిని. ॥౨౯॥

ఇట్లు శ్రీసదానందసరస్వతీ విరచిత పంచమాధ్యాయ భావప్రకాశకకు
"తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రి విరచిత
తాత్పర్యబోధిని
సమాప్తము.

భాష్యోత్కర్షదీపిక:—ఇట్లు రెండుశ్లోకములచేతను ధ్యానయోగమును సూచించి యిట్టిధ్యానయోగనిష్ఠుడే ముక్తుడనిచెప్పబడెను. ధ్యానయోగము జ్ఞానమునువిడిచి సాక్షాత్తు మోక్షసాధనమా? లేక జ్ఞానద్వారమున మోక్ష సాధనమా? అను సంశయనివృత్తికొఱకు "తమేవ విదిత్వాఽతిమృత్యుమేతినాన్యః పంథా

విద్యతేఽయనాయ, జ్ఞానాదేవతు కైవల్యం, ఋతే జ్ఞానాన్న మోక్షః" ఇత్యాది శ్రుతిబలమువలన జ్ఞానద్వారముననే ధ్యానయోగము మోక్షసాధనమను ద్వితీయపక్షమునే "భోక్తారం" అను తృతీయశ్లోకముచే సిద్ధాంత పరచుచుండెను.

యజ్ఞములకు, తపస్సులకు, కర్తృరూపమున దేవతారూపమున భోక్తయు, బ్రహ్మాదిస్తంబపర్యంతము సర్వులకు మహేశ్వరుడును, సర్వభూతములకు ప్రత్యుపకారము నపేక్షింపక నుపకారమొనరించునట్టిన్నీ సర్వభూతహృదయస్థుడును నారాయణుడగు నన్ను ఆత్మగ నెవడు తెలిసికొనునో వాడు సర్వసంసారోపరతిరూపమగు శాంతిని (మోక్షమును) పొందుచున్నాడు,

కొందఱు 25, 26 శ్లోకములలోనే ముక్తుఁడు చెప్పఁబడెను, ముముక్షువులు మూడువిధములు. 1 శ్రవణరతుడు, 2 మననరతుడు, 3 నిదిధ్యాసనరతుడు అని. అందు "లభంతే బ్రహ్మనిర్వాణ మృషయః...క్షీణకల్మషాః" అను శ్లోకముచే శ్రవణరతుండు చెప్పఁబడుచుండెను. "కామక్రోధ వియుక్తానాం యతీనాం యచేతసామ్। అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనాం" అను శ్లోకముచే మననరతుడు చెప్పబడెను. తరువాతయుండు రెండు (27, 28) శ్లోకములచే నిదిధ్యాసననిరతుడు చెప్పఁబడెను. అని చెప్పెదరు. ఈ విషయము విచారింపదగినది. 'లభన్తే బ్రహ్మనిర్వాణం' అను శ్లోకముచే శ్రవణనిరతునకు శ్రవణమాత్రముచే మోక్షము సంభవముకాదు. సాక్షాత్తు శ్రవణము మోక్షసాధనము కాదు. మరేమనిన శ్రవణము కించిద్ద్వారమున మోక్షసాధన మందుమేని ఆద్వారమునకే మోక్షసాధనత్వము సంభవించుచుండ శ్రవణమునకు గౌణత్వకల్పన యన్యాయము. 'విదితాత్మనాం' అనుదానికి షష్ఠాధ్యాయ సూత్రస్థానీయము, "ప్రాణాపానగతీః" ఇత్యాదికముచే ప్రతీయమానము నగు ధ్యానయోగమునకు బాధ ప్రాప్తించుటవలన సాక్షాత్తు శ్రవణము మోక్షసాధనముకాదు.

ఈపంచమాధ్యాయముచే- నపరిశుద్ధ చిత్తముకలవానిచే స్వీకరించబడిన జ్ఞాననిష్ఠారహితమగు సంన్యాసముకంటె చిత్తశుద్ధ్యాది సంపాదకమగు కర్మయోగమే శ్రేష్ఠమని చెప్పి శుద్ధమైన చిత్తముకలశమదమాదిసంపన్నుడగునట్టియు, కామాదులచే పుట్టిన వేగమును సహించుటకు శక్తుడైనట్టియు, యోగాధికృతుడైనట్టియు, త్వంపదార్థాభిజ్ఞుడైనట్టి పరమాత్మను ప్రత్యగ్రూపముగ తెలిసికొనునట్టి సంన్యాసికి ముక్తి చేకూరు నని చెప్పఁబడెను. ॥౨౯॥

ఇట్లు శ్రీధనపతి సూరివిరచిత శ్రీభగవద్గీతా పంచమాధ్యాయ భాష్యో
త్కర్షదీపికకు తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ,
దర్శనాలంకార బులుసు అప్పన్నశాస్త్రి విరచిత
తాత్పర్యబోధిని స మా ప్త ము.

పరమార్థప్రపా:— మహాత్కార్యవిషయమున విఘ్నము లనేకములు సంభవించును కావ మనోబుద్ధీంద్రియనిగ్రహమాశ్రయము లేనిదే చేయుట శక్యముకాదు. అని యట్టి యాశ్రయమును 'భోక్తారం' అను శ్లోకముచే చెప్పుచుండెను.

సర్వభూతములకు పరమప్రేమాస్పదమైనట్టిన్నీ, అంతర్యామియగు నన్ను తెలిసికొని మోక్షమును పొందుచున్నాడు.

శ్లో॥ జ్ఞానం సంపాద్య సమ్యక్ క్రమవిరమతో కర్మణోయా సమాప్తి స్సంన్యాసః కర్మయోగ స్సయనమ అధియః కర్మకౌసల్య మాభ్యామ్, బ్రహ్మా ణ్యాధీయతే యత్సుకృతశతజుషః కర్మ నర్వేన్ద్రి యోత్థం ప్రాణాయామేన చిత్తం వ్రజతి పరపదంపంచమే ప్రోక్త మేతత్॥" జ్ఞానమును సంపాదించి కర్మలను క్రమముగ

విరమించు వాని కర్మల సమాప్తియే సంన్యాసము. నిర్మలమైన బుద్ధికలవానియొక్క కర్మలయందుకల యేకౌశల్యము కలదో (అనగా యీశ్వరార్పణముగ ఫలనిరపేక్షతో కర్మల నాచరించుట) యదికర్మయోగ మనఁబడును. ఇట్టి కర్మసంన్యాసకర్మయోగములచే ననేక వేల సుకృతములు కలవానియొక్క సర్వేంద్రియములచే చేయబడినకర్మను ప్రాణాయామముచే చిత్తమును యెవడు బ్రహ్మమునందుంచునో యట్టివాడు మోక్షమును పొందుచున్నాడని యీపంచమాధ్యాయమునందు జెప్పబడెను. ॥ ౨౯ ॥

ఇట్లు పరమార్థప్రకు—

'తర్కరత్న, న్యాయవేదాన్తవిద్యాప్రవీణ, దర్శనాలంకార'

బులుసు అప్పన్నశాస్త్రి విరచిత తాత్పర్యబోధిని

సమాప్తము

నీలకంఠీయము;—ఇట్లు సమాహితచిత్తునిచే విజ్ఞేయము(తెలిసికొనదగినది)పరమశంకను "భోక్తారం" అను శ్లోకముచే తొలగించుచుండెను. సోపాధికరూపముచే యజ్ఞములను యనుభవించుచున్నట్టియు, కర్తృరూపముచేతను, దేవతారూపముచేతను. తపస్సుల ననుభవించుచున్నట్టియు, హిరణ్యగర్భాది సర్వభూతములకు వ్యాపకము, నియామకుడు, అంతర్యామియు, సర్వప్రాణులకు ప్రత్యుపకారము నపేక్షించక మహకారముచేయునట్టియు, సర్వప్రత్యయసాక్షియు నారాయణస్వరూపము అగునట్టి నన్నును ప్రత్యగాత్మస్వరూపముగ దెలిసికొని మద్భావమును పొంది నిరుపాఖ్యమను పేరుకల యనుపాఖ్యావస్థారూపమగుకైవల్యమును పొందుచున్నాడు

ఈచెప్పుటవలన సోపాధిక (సగుణ) బ్రహ్మప్రాప్తిపూర్వకముగనే నిరుపాధిక (నిర్గుణ) బ్రహ్మప్రాప్తి యని యూహింపనగును, ఈవిషయమే "సోపాధి ర్నిరుపాధిశ్చ ద్వేధా బ్రహ్మవిదుచ్యతే! సోపాధిస్స్యాత్స సర్వాత్మా నిరుపాఖ్యోఽనుపాధికః ॥ జక్షన్క్రీడన్ రతిం ప్రాప్త ఇతి సోపాధికస్యతు । ఛాందోగ్యే సర్వకామాప్తి స్సార్వాత్మ్యశ్చ త్వవిష్టమీరితా ॥ అహమన్నం తథాఽన్నాద శ్లోకకార్యప్యహో అహమ్ ॥ ఇతి తత్త్వవిద స్సామగానే సర్వాత్మతాశ్రితా ॥ అత్రాపి చక్రిదృష్టాంతా త్సోపాధి స్తత్త్వవిచ్ఛ్రుతః । అపూర్వా నపరాద్యుక్త్వా శ్రూయతే నిరుపాధికః ॥ (సోపాధికుడనియు, నిరుపాధికుడనియు బ్రహ్మవేత్త రెండువిధములు. సోపాధికుఁడు సర్వాత్మయని యనిపించుకొనును. నిరుపాధికుండు నిరూపాఖ్యుం(నిర్గుణుం) డని యనిపించుకొనను, ఛాందోగ్యమునందు సర్వకామప్రాప్తి సోపాధికుడు సర్వాత్మస్వరూపమగుటవలన ప్రాప్తించును. కనుకనే సోపాధికుడు భక్షణచేయుచు, క్రీడించుచురతిని పొందునని స్పష్టముగ జెప్పఁబడెను. తైత్తిరీయకమునందుకూడ "ఏతత్సామగాయన్నాస్తే" అనుస్థలమునందుగల సామగానమున "నేను అన్నస్వరూపుడను, నేను అన్నమును భక్షించువాడను, నేను శ్లోకకృత్తును (అనగా అన్నాన్నాదముల సంబంధకర్తను అని బ్రహ్మవేత్తయగు సోపాధికునకు సర్వాత్మత్వము చెప్పఁబడెను. ఈ స్థలమునందుకూడ చక్రిదృష్టాంతముచే తత్త్వవేత్త సోపాధికుఁడని చెప్పబడెను. కార్యకారణ విలక్షణుండని చెప్పుటచే బ్రహ్మవేత్త నిరుపాధిక స్వరూపుఁడనియు ముందు చెప్పబడును) అని వార్తికసారము నందు చెప్పఁబడెను. ॥ ౨౯ ॥

ఇట్లు శ్రీభగవద్గీతా పంచమాధ్యాయ నీలకంఠవ్యాఖ్యకు బులుసు

అప్పన్నశాస్త్రి తనూభవుఁడును, శ్రీ సత్యాంబాగర్భ

శుక్తిముక్తాఫలాయమానుడును, గౌతమసగోత్రు

డునగు బులుసు వెంకటశాస్త్రి విరచిత

తాత్పర్యబోధిని

సమాప్తము

శుభమస్తు.

శ్రీభగవద్గీతా
శాంకరభాష్యతత్త్వబోధిని

షష్ఠోఽధ్యాయః.

శ్రీభగవానువాచః—

గీ॥ అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సంన్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్న చాక్రియః ॥ ॥౧॥

పదవిభాగము:— శ్రీభగవాన్- ఉవాచ- అనాశ్రితః- కర్మఫలం- కార్యం- కర్మ- కరోతి- యః- సః- సంన్యాసీ- చ- యోగీ- చ- న- నిరగ్నిః- న- చ- అక్రియః ॥ ॥౧॥

ప్రతిపదార్థము:— శ్రీభగవాన్ = శ్రీకృష్ణపరమాత్మ; ఉవాచ = పలికెను; యః = ఎవడు; కర్మఫలం = కర్మఫలమును; అనాశ్రితః = ఆశ్రయించనివాడై; (కోరనివాడై) కార్యం = చేయదగిన; కర్మ = నిత్యనైమిత్తికకర్మలను; కరోతి = చేయునో; సః = వాడు; కేవలం = (ఈపదమధ్యాహార్యము) ఒక; నిరగ్నిః = కర్మసాధనమగుయగ్నులులేనివాడే; నచ = కాడు; అక్రియః = తపోదానాదిక్రియారహితుడే; నచ = కాడు; పరంతు = (ఈపదమధ్యాహార్యము) మరేమనిన; సంన్యాసీచ = పరిత్యాగియు; యోగీచ = చిత్తసమాధానముకలవాడు; భవతి = (ఈపదమధ్యాహార్యము) అగుచున్నాడు ॥౧॥

శాంకరభాష్యమ్—

(1) అతీతానన్తరాధ్యాయాన్తే ధ్యానయోగస్య సమ్యగ్దర్శనం ప్రత్యన్తరఙ్గస్య సూత్రభూతాః శ్లోకాః 'స్పర్శాన్కృత్వా బహిః' ఇత్యాదయ ఉపదిష్టాస్తేషాం వృత్తిస్థానీయోఽయం షష్ఠోఽధ్యాయ ఆరభ్యతే। తత్రధ్యానయోగస్య బహిరఙ్గం కర్మేతి యావద్ధ్యానయోగారోహణ

శాంకరభాష్యతత్త్వబోధని:—

(1) పంచమాధ్యాయాంతమున సమ్యగ్దర్శనమున కంతరంగమగు ధ్యానయోగమునకు సూత్రభూతములగు 'స్పర్శాన్కృత్వా బహిః' అనునది మొదలగు మూడుశ్లోకము లుపదేశింపబడెను. అట్టి సూత్రభూతములగు మూడుశ్లోకములకు వివరణస్థానీయముగ నీ యారవ యధ్యాయ మారంభింపబడుచుండెను. (వివిదిషాద్వారమున) సంన్యాసహేతువగు కర్మయోగ

— ♦ ౬వ అధ్యాయము — ౧వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— పంచమాధ్యాయాంతమున మూడుశ్లోకములచే యోగసూత్రము చెప్పబడెను. విస్తరముగ అట్టి యోగసూత్రవ్యాఖ్యానము కొఱకారవ యధ్యాయము ప్రారంభింపబడుచుండెను.

అందు సర్వకర్మపరిత్యాగముచే యోగమును చెప్పదలచెను. కర్మపరిత్యాజ్యమగుటచే హీనమైనదను శంకను తొలిగించుటకు 'అనాశ్రితః' అను శ్లోకము మొదలు రెండు శ్లోకములచే కర్మను స్తుతించుచుండెను.

శాంకరభాష్యమ్:—

సమర్థ స్తావ ద్గృహే సేవాధికృతేన కర్తవ్యం కర్మేత్యత స్తత్ స్తౌతి। నను కిమర్థం ధ్యానయోగారోహణసీమాకరణం యావతాఽనుష్ఠేయ మేవ విహితం కర్మ యావజ్జీవమ్। న, "ఆరురుక్షో ర్మునే ర్యోగం కర్మ కారణ ముచ్యతే' ఇతి విశేషణా దారూఢస్య చ శమేనైవ సమ్బన్ధకరణాత్। ఆరురుక్షో రారూఢస్య చ శమః, కర్మ చోభయం కర్తవ్యత్వేనాభిప్రేతం చేత్స్యా త్తదాఽఽరురుక్షో రారూఢస్య చేతి శమకర్మవిషయభేదేన విశేషణం విభాగకరణం చానర్థకం స్యాత్।

(2) తత్రాశ్రమిణాం కశ్చి ద్యోగ మారురుక్షు ర్భవ త్యారూఢశ్చ కశ్చి దన్యేఽనారురుక్షవో నచారూఢా స్తా నపేక్ష్యారురుక్షో రారూఢస్య చేతి విశేషణం విభాగకరణం చోపపద్యత

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మునకు హద్దును చూపించుటకును, అంగసహితముగ యోగమును విచారించుటకున్ను యీ యధ్యాయము ప్రవృత్తమై యుండ ధ్యానయోగమునకు కర్మ బహిరంగసాధనము కాన నెంతవరకు ధ్యానయోగారోహణమునం దసమర్థుడో అంతకాలమువరకు కర్మలయం దధికృతుం డగు పురుషుండు కర్మల నాచరింపవలయునని కర్మలను స్తుతించుచుండెను.

—♦ వృత్తికారపూర్వపక్షము ♦—

ధ్యానయోగారోహణపర్యంతము కర్మల ననుష్ఠింపవలయు నని ధ్యానయోగారోహణమును కర్మలకు హద్దుగా నేర్పరచుట యెందులకు. 'యావజ్జీవ మగ్నిహోత్రం జుహుయాత్' అను శ్రుతివిహితమగు నిత్యనైమిత్తిక కర్మములు యావజ్జీవ మనుష్ఠేయములే అని శంకింపవలదు.

—♦ శ్రీభగవత్పాదుల సిద్ధాంతము ♦—

"ఆరురుక్షో ర్మునే ర్యోగం కర్మ కారణ ముచ్యతే" జ్ఞానయోగమును పొంద నిచ్ఛగల మునికి కర్మమే కారణమని విశేషణమువలనను, ఆరూఢునకు శమముతోటి సంబంధముచేయుట వలనను కర్మలకు ధ్యానయోగారోహణము హద్దుగ చేయబడెను. ఆరురుక్షువునకు, ఆరూఢునకుకూడ శమము, కర్మము అనెడి రెండును కర్తవ్యములేయని శ్రీకృష్ణపరమాత్మ కభిప్రేత మగుచో అత్తరి ఆరురుక్షువునకు కర్మయని, ఆరూఢునకు శమమని శమకర్మవిషయభేదముచే విశేషణము, విభాగకరణమున్ను అనర్థకమయ్యెడిని.

—♦ వృత్తికారపూర్వపక్షము ♦—

(2) వ్యవహారావస్థయం దాశ్రములలో నొకడు యోగము నధిష్ఠించుట కిచ్ఛకలవాడు (ఆరురుక్షువు.) మరియొక డారూఢుడు. వీరిరువురికంటె భిన్నులగువా రారురుక్షువులు కారు. ఆరూఢులును కారు. అట్టి యనారురుక్షువులను అనారూఢులను అపేక్షించి యారురుక్షువునకు కర్మ కారణమనియు, ఆరూఢునకు (శమము) సంన్యాసము కారణ మనియు, విశేషణము, ఆరురుక్షువు, ఆరూఢుడు అని విభాగకరణ ముపపన్నమే యగు నని శంకింపవలదు.

ఫలాభిసంధిరహితుడై శాస్త్రముచే విధింపబడిన నిత్యమగు యగ్నిహోత్రాదికమును యెవ డాచరించునో యట్టివాడు కర్మియైనను సంన్యాసి యోగి యనబడునని స్తుతింపబడుచుండెను. సంన్యాస మనగ

శాంకరభాష్యమ్.—

ఏవేతి చేన్న, తస్యైవేతి వచనాత్। పునర్యోగగ్రహణాచ్చ యోగారూఢస్యేతియ ఆసీత్పూర్వం యోగ మారురుక్షు స్తస్యైవారూఢస్య శమ ఏవ కర్తవ్యం కారణం యోగఫలం ప్రత్యుచ్యత ఇతి। అతో న యావజ్జీవం కర్తవ్యత్వప్రాప్తిః కస్యచిదపి కర్మణః, యోగవిభ్రష్టత్వ వచనాచ్చ। గృహస్థస్య చేత్కర్మిణో యోగో విహిత షష్ఠేఽధ్యాయే స యోగవిభ్రష్టోఽపి కర్మగతిం

శాంకరభాష్యతత్త్వబోధిని.—

—: భగవత్పాద సిద్ధాంతము :—

"యోగారూఢస్య తస్యైవ అని "తస్యైవ" అను వచనమువలనను, యోగారూఢునకు తిరిగి యోగగ్రహణమువలనను పూర్వోక్తాశంక సంభవింపదు. (అనగా) పూర్వము నందెవ డారురుక్షుడై యుండెనో యోగారూఢుడైన వానికే యోగమును, యోగఫలమునుగూర్చి కారణముగ శమము కర్తవ్యమై చెప్పబడెను. అందుచే ఆరురుక్షువు వేరు, ఆరూఢుడు వేరనియు, ఆరూఢునకు శమము యోగఫలమునుకూర్చి కారణమైనను, ఆరురుక్షువునకు యోగమునుకూర్చి కర్మయే కారణ మగుటచే "యావజ్జీవ మగ్నిహోత్రము చేయవలయును" అను శ్రుతి యుపపన్నమే అను శంక ఆరురుక్షు, ఆరూఢుడు నొకడే అయినను ప్రథమమున ఆరురుక్షువు, అనంతరమున ఆరూఢుడు అగుటచే ఆరురుక్షువగు నపుడు కర్మ నాచరించినను ఆరూఢావస్థయందు సంన్యాసమే యగుటచేసి నిత్యనైమిత్తిక కర్మలలో దేనికైనను బ్రతికియున్నంతకాలము కర్తవ్యత్వము ప్రాప్తింపదు. కాన పూర్వమునందు చెప్పిన రీతిని కర్మకర్మసంన్యాసములకు విభాగ మునపన్న మగుచుండ "యావజ్జీవ మగ్నిహోత్రం జుహుయాత్" అను శ్రుతి యన్యవిషయ (తుతిప్రియాదివిషయ) మగుచుండ యోగారూఢుడగు ముముక్షునకు నిత్యనైమిత్తిక కర్మత్యాగమే సిద్ధించుచున్నది.

ఈముందు చెప్పబోవు కారణమువలనకూడ యావజ్జీవముకర్మకు కర్తవ్యత్వము ప్రాప్తింపదు. ఆకారణమేమన ? యోగవిభ్రష్టవచనమేయని చెప్పనగును. అనగా కర్మి యోగారోహణ యోగ్యుడైనను గృహస్థునకే యోగము విహితమగుచో షష్ఠాధ్యాయమునందు అట్టిగృహస్థుడు కర్మగతి యగు కర్మఫలమును పొందుచున్నాడు. కాన వానికి 'కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివనశ్యతి' అని నాశాశంక యుపపన్నము కాకపోయెడిని. ఎందువలననిన ? మోక్షము నిత్యగుటచే జన్యముకాదు. అందువలన కర్మవలన మోక్షము పుట్టనేరదు. కాన తనచే నాచరింపబడిన కర్మము కామ్యమైనను నిత్యమైనను తన ఫలము నవశ్యము జన్మింపచేయును. కాన తనచే నాచరింపబడిన కర్మవలన ఫలము జనించుచుండ 'కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివనశ్యతి' అని కర్తయగు గృహస్థునకు నాశము సంభవించునా ? సంభవింపదా? అని యర్జునుడు ప్రశ్నించుట యసంజసమే యగును. అందుచే కర్మలను యావజ్జీవము చేయుట సంభవింపదు. మరేమనిన ? ఆరురుక్షువైనపుడు యోగమునుకూర్చి కారణ మగు కర్మానుష్ఠాన మవశ్య

త్యాగము, చిత్త విక్షేపాభావము, ఫలత్యాగమువలన సంన్యాసము ఫలతృష్ణారాహిత్యచిత్తవిక్షేపాభావము వలన యోగము యెవనికి కలవో వాడు సన్యాసియోగి యని యనబడును. ఇటకర్మఫలత్యాగ

శాంకరభాష్యమ్:—

కర్మఫలం ప్రాప్నోతీతి తస్య నాశాశంకాఽనుపపన్నా స్యాత్। అవశ్యంహి కృతం కర్మకామ్యం నిత్యం వా మోక్షస్య నిత్యత్వా దనారభ్యత్వే స్వం ఫల మారభత ఏవ।

(౩) నిత్యస్య చ కర్మణో వేదప్రమాణావబుద్ధత్వా త్ఫలేన భవితవ్య మిత్యవోచా మాన్యథా వేద స్యానర్థార్థత్వ ప్రసఙ్గా దితి। నచ కర్మణి సత్యుభయవిభ్రష్టవచన మర్థవ త్కర్మణో విభ్రంశకారణానుపపత్తేః।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కర్తవ్యము. అట్టి పురుషుడే కర్మానుష్ఠానమువలన యోగారూఢుడైనచో అట్టి ఆరూఢునకు యోగఫలమగు జ్ఞానమునుగూర్చి శమము (సంన్యాసము) కారణము అనియే సిద్ధించుచున్నది. అట్లగుచో యోగమునుగూర్చి కర్మల నాచరించి యోగారూఢుడై శమము నాశ్రయించి యుండ అట్టివాడు యోగభ్రష్టుడైయుండ వానికి జ్ఞానము లేమింజేసి మోక్షము సిద్ధింప దనియు, కర్మలను పరిత్యజించుటచే కర్మఫలము సంభవింపదనియు, అట్టివాని నుద్దేశించి "కచ్చి న్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి" అని యర్జునుడు నుడివిన నాశాశంక యుపపన్నము.

(౩) ముముక్షువు కామ్యప్రతిషిద్ధకర్మల నాచరించడు. మరియు నిత్యనైమిత్తికకర్మలనే యాచరించును. అట్టి నిత్యనైమిత్తికకర్మలు ఫలమును పుట్టించవు. కాన యోగభ్రష్టునిచేనాచ రించబడిన కర్మలకు ఫలజనకత్వము లేమింజేసి యోగభ్రష్టుని విషయమై "ఛిన్నాభ్ర మివ నశ్యతి" అని నాశాశంక యుక్తమే యని శంకింపఁజనదు. నిత్యనైమిత్తికకర్మలు ఫలజనకములు కానిచో నిష్ప్రయోజన మగు నిత్యనైమిత్తికకర్మలను విధించెడి వేద మనర్థము నిమిత్తమగును. కాన వేదప్రమాణముచే నవబుద్ధ మగుటవలన నిత్యనైమిత్తికకర్మలకు ఫల మవశ్యమంగీకరింప వలయు నని మేము చెప్పియే యుంటిమి. కాన, అనుష్ఠింపబడిన కర్మకు ఫలజనకత్వము నిశ్చిత మగుటవలన గృహస్థు యోగభ్రష్టుఁడైనను వానిచే ననుష్ఠింపబడిన కర్మయొక్క గతిని పొందు చున్నాడు. అందువలన గృహస్థువిషయమై "కచ్చిన్నోభయ విభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి" అని నాశాశంక యుక్తము కాదు. కనుక, ఆరురుక్షువగు గృహస్థు యోగమునిమిత్తము నిత్య నైమిత్తికకర్మల నాచరించి యోగారూఢుడై శమమును (సంన్యాసమును) పొందియుండ, అట్టి వాడు యోగభ్రష్టుడయినచో ఇట్లు సంన్యసించుటచే కర్మదూరుడు. అట్టి యోగభ్రష్టుడు యగుటవలన "కచ్చిన్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివనశ్యతి" అనియుభయభ్రష్టత్వవచనము, అందువలననే నాశాశంకయు సమంజస మగును.

మరియు యావజ్జీము కర్మల నాచరించవలె నను పక్షమునను గృహస్థు కర్మకలవాడై యుండ యోగభ్రష్టుడైనను కర్మనాశనమునకు కారణము లేమింజేసి యుభయవిభ్రష్టవచన మర్థవత్తు కానేరదు.

తృష్ణాత్యాగములు గౌణీవృత్తిచే సంన్యాసయోగశబ్దములచే చెప్పబడుచున్నవి. ఈచెప్పుటవలనకోరికకలవారి కంటె యిట్టివాడు శ్రేష్ఠుడనితేలినయాశయము. నిష్కామకర్మానుష్ఠాతకు ముఖ్యమగు సంన్యాసయోగము లవశ్యంభావులని యీచెప్పుట సమంజసమే. విచారింపగ నిట్టివాడు అగ్నిసాధ్యశ్రౌతకర్మత్యాగియు కాడు.

శాంకరభాష్యమ్. —

(4) కర్మ కృత మీశ్వరే సంన్యస్యేత్యతః కర్తరి కర్మఫలం నారభత ఇతి చేత్ । నేశ్వరే సంన్యాసస్యాధికతరఫలహేతుత్వోపపత్తేః । మోక్షాయైవేతిచేత్సర్వకర్మణాం కృతానా మీశ్వరే న్యాసో మోక్షాయైవ న ఫలాన్తరాయ యోగసహితో, యోగశ్చ విభ్రష్ట ఇత్యతస్తం ప్రతి నాశాశంకా యుక్తైవేతిచేత్ న, "ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః, బ్రహ్మ

శాంకరభాష్యతత్త్వబోధిని. —

(4) ముముక్షువు తనచే నాచరింపఁబడిన కర్మను పరమేశ్వరార్పణము చేయును. కాన, కర్మ నాచరించు ముముక్షువునం దాకర్మము ఫలజనకము కానేరదు. అట్టి ముముక్షువు యోగభ్రష్టుడైనచో నత డుభయభ్రష్టుఁ డగునా? యని యర్జునుని శంక యుక్తమే యగునని శంకింపజనదు. కర్మము స్వతః ఫలజనకము. అట్టి కర్మమును పరమేశ్వరార్పణ మొనరించినచో నాకర్మము– ప్రభువు నారాధించు బుద్ధితో ధనధాన్యాదికమును ప్రభువునకు సమర్పించిన నధికఫలప్రాప్తి యైనటుల కర్మవలన పుట్టు ఫలముకంటె నధికఫలజనక మగును కాన పూర్వోక్త శంక సంభవింపదు. సత్యమే, పరమేశ్వరార్పణ మొనరించిన కర్మవలన నధికఫలము జనించును. అట్టి ఫలమును కర్మ పుట్టించుటకు సహకారికారణమును కూడ నపేక్షించును. అట్టి సహకారికారణము యోగమే. అనగా యోగసహితమై పరమేశ్వరార్పితమగు కర్మవలన నుత్కృష్టమగు మోక్షరూపఫలము సంభవించును. కాని యితరఫల మేదియు సంభవింపదు. ముముక్షువు తనచే నాచరింపబడిన కర్మమును పరమేశ్వరార్పణము చేసినను, మోక్షమును పుట్టించు యా కర్మమునకు సహకారికారణమగు యోగముతో యాముముక్షువు భ్రష్టుడైనచో మోక్షము సంభవింపదు. మోక్షమే ఫలముగా కల యీశ్వరార్పితమగు యాకర్మ మాముముక్షువునకు ఫలాంతరారంభకము కానేరదు. కాన నట్టి ముముక్షువు నుద్దేశించి "కచ్చిన్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్రమివ నశ్యతి?" అని యర్జునుఁడు శంకించుట యుక్తమే యని శంకింపవలదు.

యోగమనగ ధ్యానము. పరమేశ్వరునియందు కర్మసమర్పణము అట్టి ధ్యానసహితమగుచో మోక్షప్రయోజక మగు ననుటయందు ప్రమాణము లేమింజేసి పరమేశ్వరార్పణముగ కర్మలనాచరించు గృహస్థు యోగభ్రష్టుఁడు కానేరడు. మరియు "ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః, బ్రహ్మచారి వ్రతే స్థితః" అను నుత్తరగ్రంథములచే చెప్పబడునట్టి యేకాకిత్వ, నియమితాంతఃకరణత్వ, నిరాసిత్వ, అపరిగ్రహత్వ, బ్రహ్మచారివ్రతస్థత్వములనెడి విశేషణము లెన్నడును గృహస్థునకు సంభవింపవు. కాన గృహస్థు నుద్దేశించి ధ్యానము విధింపబడుట లేదు. అందుచే గృహస్థునకు ధ్యానయోగమే ప్రసక్తము కానందున గృహస్థు యోగభ్రష్టుడని చెప్పుట యప్రసక్తప్రతిషేధమగును. కాన గృహస్థు యోగభ్రష్టుడైన యోగి యని యనుట యనుచితమే యగును. ఏకాకియై యుండవలెనని చెప్పుట గృహస్థునకు కూడ

అగ్నినిరపేక్షమగు స్మార్తకర్మత్యాగియు కాడు. మరేమనిన సాగ్నికుడు, సక్రియుడు నగును. అట్టివాడు నిష్కామకర్మానుష్ఠాతయైనను స్తుతినిమిత్తము సంన్యాసి, యోగి యని తలపవలెను.

శాంకరభాష్యమ్:—

చారివ్రతే స్థితః'' ఇతి కర్మసంన్యాసవిధానాత్ । నచాత్ర ధ్యానకాలే స్త్రీసహాయత్వశంకా యేనైకాకిత్వం విధీయతే ।

(5) న చ గృహస్థస్య నిరాశీరపరిగ్రహః'' ఇత్యాది వచనమనుకూలం । ఉభయవిభ్రష్ట ప్రశ్నానుపపత్తేశ్చ । 'అనాశ్రితః' ఇత్యనేన కర్మిణ ఏవ సంన్యాసిత్వం యోగిత్వం చోక్తం, ప్రతిషిద్ధంచ । నిరగ్నే రక్రియస్యచ సంన్యాసిత్వం యోగిత్వం చేతి చేత్ న, ధ్యానయోగం ప్రతి బహిరంగస్య సతః కర్మణః ఫలాకాంక్షా సంన్యాసస్తుతిపరత్వాత్ । న కేవలం నిరగ్నిరక్రియ ఏవ సంన్యాసీ యోగీచ, కింతర్హి? కర్మ్యపి కర్మఫలాసంగం సంన్యస్య కర్మయోగ మనుతిష్ఠ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ధ్యానకాలమునందు స్త్రీసహాయత్వమును నిరాకరించుటయే యనియు శంకింపవలదు. అగ్నిహోత్రాదుల యందువలె ధ్యానము స్త్రీసహాయము నపేక్షింపనందున ధ్యానమునకు స్త్రీసహాయత్వశంకయే సంభవింపదు. కాన ధ్యానకాలమునం దప్రసక్తమగు స్త్రీసహాయత్వమును "ఏకాకీ" అను వాక్యముచే నిషేధించుట యప్రసక్తప్రతిషేధమే యగును. కాన "ఏకాకీ యతచిత్తాత్మా" అను స్థలమునందుకల "ఏకాకీ" అను పదముకూడ గృహస్థపరము కాదు.

(5) మరియు, నిరాశీస్త్వ, అపరిగ్రహత్వరూప విశేషణములు సుతరాం గృహస్థున కనుకూలములు కావు. కాన, 'ఏకాకీ' అనుశబ్దము గృహస్థపరము కానేరదు.

మరియు, గృహస్థునకే యేకాకిత్వాదికమును వివక్షచేసి గృహస్థునకే ధ్యానయోగము విధింపబడెననినచో గృహస్థు జ్ఞానమునుండి భ్రష్టుఁడైనను, అనుష్ఠీయమానకర్మభ్రంశ కలిగినను పూర్వమునం దనుష్ఠింపబడిన కర్మవశమున ఫలము ప్రాప్తించుచుండ గృహస్థునకు జ్ఞానమునుండి, కర్మనుండి భ్రష్టత్వ మంగీకరించి 'కచ్చి న్నో భయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి' అని నాశము నాశంకించుటయు యుపపన్నము కాదు. (సరిపడదు) కాన నర్జుని "కచ్చిన్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి" అను ప్రశ్నను పర్యాలోచన చేసినచో గృహస్థునకు ధ్యానయోగవిధానము సంభవింపదు.

'స సంన్యాసీ చ యోగీ చ' కర్మయోగనిష్ఠుడగు గృహస్థుడే సంన్యాసి యని, యోగి యని గృహస్థునకే సంన్యాసిత్వము, యోగిత్వము శ్రీకృష్ణపరమాత్మచే చెప్పఁబడెను. మరియు 'న నిరగ్ని ర్న చాక్రియః' నిరగ్నికుడు, కర్మయోగనిరతుడు కానివాడు 'న' సంన్యాసియు కాడు. యోగియు కాడని నిరగ్నికునకు అక్రియునకు సంన్యాసిత్వమును, యోగిత్వమును, శ్రీకృష్ణపరమాత్మయే నిషేధించుటచే గృహస్థునకే యోగము విధింపఁబడినది. అట్టి యోగము నుండి చలించిన గృహస్థుడే యోగభ్రష్టుడగునని శంకింపజనదు. ధ్యానయోగమును గూర్చి కర్మ బహిరంగసాధనమైయుండ అట్టి కర్మఫలము సందాసక్తిని పరిత్యజించుటయొక్క స్తుతిపరము.

ఇచట "అక్రియః" అను శబ్దము చేతనే సర్వకర్మసంన్యాసి యని లభించుచుండ "నిరగ్నిః" అని చెప్పుట వ్యర్థమని శంకింపజనదు. అగ్నిశబ్దముచే సర్వకర్మలను స్వీకరించి నిరగ్నిశబ్దముచే సంన్యాసియనియు, క్రియాశబ్దముచే చిత్తవృత్తులను స్వీకరించి "అక్రియః" అను శబ్దముచే నిరుద్ధచిత్తవృత్తులుకల యోగిని స్వీకరించిన పైశబ్దద్వయములో నొంటి వ్యర్థమను శంక తొలగును. దీనివలన తేలిన యాశయమేమి? 'నిరగ్నిః

శాంకర భాష్యమ్:—

న్సత్త్వశుద్ధ్యర్థం సంన్యాసీచ యోగీచ భవతీతి స్తూయతే। నచైకేన వాక్యేన కర్మఫలాసంగ సంన్యాసస్తుతి శ్చతుర్థాశ్రమప్రతిషేధ శ్చోపపద్యతే। నచ ప్రసిద్ధం నిరగ్నే రక్రియస్య పరమార్థ సంన్యాసిన శ్శ్రుతిస్మృతిపురాణేతిహాసయోగశాస్త్రవిహితం సంన్యాసిత్వం యోగిత్వం చ ప్రతిషేధతి భగవాన్ ।

శాంకర భాష్యతత్త్వబోధిని:—

"న సంన్యాసీచ యోగీచ న నిరగ్ని ర్నచాక్రియః" అను వాక్యము నిరగ్నికున కక్రియునకు సంన్యాసిత్వ యోగిత్వముల నిషేధపరముకాదు. అనగా కర్మఫలమును కోరక కర్మలనాచరించువాడు కేవలము నిరగ్నికుడు, అక్రియుఁడేకాడు. మరేమనిన? కర్మలనాచరించువాడైనను కర్మఫలమునందాసక్తిని వదలి అంతఃకరణ పరిశుద్ధినిమిత్తము కర్మయోగము నాచరించువాడు సంన్యాసి యనియు, యోగియనియు స్తుతింపబడుచుండెను. 'న సంన్యాసీచ యోగీచ న నిరగ్ని ర్నచాక్రియః" అనువాక్యముచేతనే కర్మఫలపరిత్యాగముయొక్క స్తుతియు, సంన్యాసాశ్రమప్రతిషేధము చేయబడెననినచో అదియు పొసగదు. అట్లగుచో నొకవాక్యముచేతనే కర్మఫలపరిత్యాగస్తుతి, సంన్యాసాశ్రమప్రతిషేధము అను రెండు విధింపబడుటవలన విధేయ భేదముచే వాక్యభేదమనుదోషము ప్రసక్తమగును. (కాన "న సంన్యాసీచ యోగీచ న నిరగ్ని ర్నచాక్రియః" అను వాక్యముచే కర్మఫలపరిత్యాగమే స్తుతింపబడెను. చతుర్థాశ్రమము నిషేధింపఁబడుటలేదని గ్రహింపనగును.) వాక్యభేదమనగ నొకవాక్యముచే రెండువిషయములను బోధించుట. ఇట్టి వాక్యభేదము శాస్త్రమునందు మహాదోషము. ఈ విషయమునే 'గుణానాంచ పరార్థత్వా దసంబంధ స్సమత్వాచ్చ" అను జైమినిసూత్రము స్పష్టపరచుచున్నది. మరియు, నిరగ్నికుడు, అక్రియుఁడునగు పరమార్థసంన్యాసికి శ్రుతిస్మృతిపురాణేతిహాసాదులచే ప్రసిద్ధమగు సంన్యాసిత్వ, యోగిత్వములను శ్రీకృష్ణపరమాత్మ యెన్నఁడును, ఎచ్చటను నిషేధింపడు

సంన్యాసీ మంతవ్యః" సంన్యాసి యని యతలవరాదు. "నచాక్రియః యోగీ మంతవ్యః" యోగి యని తలవరాదు. అని యథాసంఖ్యముగ నుభయవ్యతిరేకము చూడనగును ఇట్లు చెప్పుటచే నఞ్ ద్వయము పపన్నమగును. ॥౧॥

శంకరానందీయము:— పంచమాధ్యాయాంతమున "స్పర్శాన్కృత్వా బహి ర్బాహ్యాన్" అనునది మొదలు మూడు శ్లోకములచే నాత్మవేత్తయగు యతికి శ్రవణాది జన్య జ్ఞానమునకు ప్రతిబంధము లేకుండుటనిమిత్త మవశ్యకరణీయమగు ధ్యానయోగమును సూచించి, అంతరంగ బహిరంగసాధనములను, దానిఅధికరణమును, తల్లక్షణమును, తత్ఫలమును నిరూపించుటకు షష్ఠాధ్యాయము ప్రారంభింపబడుచుండెను.

ప్రథమమున చిత్తశుద్ధియున్నచో శ్రవణము, మననము, నిదిధ్యాసనము తజ్జన్యజ్ఞానము సిద్ధించును. అట్టి చిత్తశుద్ధికి కారణము కర్మయోగము కర్మయోగమున్నపుడే సత్త్వశుద్ధి కలుగును ఇట్టి సత్త్వశుద్ధిచేతనే శ్రవణాది కార్యము సిద్ధించును. కాన యమ నియమాదులవలె కర్మయోగముకూడ శ్రవణాదులకు బహిరంగసాధనము. అందుచే ముముక్షువు తప్పక వైదికకర్మను నియమముగ శ్రద్ధచేతను, యీశ్వర భక్తిచేతను చేయవలయునని కర్మయోగము కలవారిని, వాని కర్మయోగమును స్తుతించుటకు శ్రీకృష్ణపరమాత్మ "అనాశ్రితః" అని చెప్ప మొదలిడెను.

వేదవేదాంగాధ్యయన మొనరించి, వేదార్థమును తెలిసికొనిన ముముక్షువగు బ్రాహ్మణుడు 'స్వర్గకామో యజేత, పశుకామః, పశ్యతిపుత్రం' ఇత్యాదిశ్రుతి వాక్యములచే బోధింపఁబడు పుత్రపశు స్వర్గప్రాప్తి

శాంకరభాష్యమ్:—

(3) స్వవచనవిరోధాచ్చ । "సర్వకర్మాణి మనసా సంన్యస్య" "నైవ కుర్వన్న కారయన్" ఆస్తే మౌనీ సంతుష్టో యేన కేనచి దనికేతస్స్థిరమతిః" "విహాయ కామాన్యస్సర్వాన్పుమాం శ్చరతి నిస్పృహః" "సర్వారంభపరిత్యాగీ" ఇతిచ తత్రతత్రభగవతా స్వవచనాని దర్శితాని । తైర్విరుద్ధ్యేత చతుర్థాశ్రమప్రతిషేధః । తస్మా న్మునే రారురుక్షోః ప్రతిపన్నగార్హస్థ్య స్యాగ్నిహోత్రాదిఫలనిరపేక్ష మనుష్ఠీయమానం ధ్యానయోగారోహణసాధనత్వం సత్త్వశుద్ధిద్వారేణ ప్రతిపద్యత ఇతి సంన్యాసీ చ యోగీ చేతి స్తూయతే —

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(6) అట్లునిషేధించినచో స్వవచనవిరోధమే వాటిల్లును (అదియెట్లనిన?) "సర్వకర్మాణి మనసా సంన్యస్య" "నైవ కుర్వన్న కారయన్" "ఆస్తే మౌనీ సంతుష్టో యేన కేనచి దనికేతస్స్థిరమతిః" "విహాయ కామాన్యస్సర్వాన్పుమాంశ్చరతి నిస్పృహః" 'సర్వారంభపరిత్యాగీ అని అచ్చటచ్చట యీగీతలయందే శ్రీకృష్ణపరమాత్మ స్వవచనములతోనే పారమార్థిక సంన్యాసమును చెప్పియుండెను. అట్లు సంన్యాసమును చెప్పియు, ఇచట 'న నిరగ్ని ర్న చాక్రియః' అనువాక్యముచే సంన్యాసమును నిషేధించినచో శ్రీకృష్ణపరమాత్మవాక్యములకే విరోధము వాటిల్లును. కాన, "స సంన్యాసీ చ యోగీ చ న నిరగ్ని ర్న చాక్రియః" అను వాక్యము సంన్యాసనిషేధపరము కాదు. కాన, యోగారోహణేచ్ఛ కలిగి పొందబడిన గార్హస్థ్యము కలవానియొక్క యగ్నిహోత్రాదికము ఫలనిరపేక్షమై యనుష్ఠింపబడినచో అట్టి యగ్నిహోత్రాదికము సత్త్వశుద్ధిద్వారమున ధ్యానయోగారోహణసాధనత్వమును పొందుచున్న దని 'స సంన్యాసీ చ యోగీ' చ అని స్తుతింపబడుచుండెను.

రూపమగు కర్మఫలము నాశ్రయింపక క్రోధరహితుడై మోక్షైకకామనచే సర్వకర్మలను యీశ్వరార్పణ చేసి నిష్కాముడై యెవడు నియమముచే కర్తవ్యమగు నిత్యనైమిత్తికములను కామ్యవర్జితమగు అగ్నిహోత్రాదికర్మను శ్రద్ధచేతను, భక్తిచేతను, లెస్సగ ననుష్ఠించునో అట్టివాడు కర్మఫలకామనావరిత్యాగరూపసంన్యాసము కలవాడగుటం జేసి 'సంన్యాసి' అనియు, కర్మయోగమునందు చిత్తసమాధానము కలవాడగుటచే 'యోగి' అనియు చెప్పబడుచున్నాడు. ఇట "న నిరగ్ని ర్నచాక్రియః" అనుచోట అవధారణార్థకమగు "ఏవ" అనుపద మధ్యాహార్యము. అనగా 'నిరగ్ని రేవ న, అక్రియ ఏవన' అనిసమన్వయింపవలెను. దేలిన యాశయమేమి! 'నిరగ్ని రేవ న' అనగా సంన్యాసియేకాడు. మరేమనిన? ఫలకామసంకల్పత్యాగముచేతను, చిత్తనిశ్చలత్వము చేతను, మదేక (పరమేశ్వరైక) భక్తిచేతను యెవడు కర్మనాచరించునో గృహస్థుడగు యట్టివాడు సంన్యాసియే, యోగియే యని యర్థము.

"నిరగ్నిః" అను స్థలముగల అగ్నిశబ్దముచే అగ్నిపూర్వకమగు నిఖిలకర్మలు చెప్పబడును. అని చౌలోపనయనము మొదలు బ్రహ్మణునకు ప్రాప్తించు శ్రౌతస్మార్తాదికర్మలు. అట్టి శ్రౌతస్మార్తాదినిఖిల కర్మలను సాధనములతోకూడ నెవడువివిదిషచే పరిత్యజించునో వాడు 'నిరగ్నిః' సంన్యాసి, వాడే శ్రవణాదులచే సంప్రాప్తమగు విజ్ఞానముకలవాడై జ్ఞానయోగమునందు ప్రవృత్తుడై దేహేంద్రియాదిచేష్టారూపములగు సర్వచేష్టలను విడచువాడగుచో "యోగి" యోగియై యగుచున్నాడు. ॥1॥

శాంకరభాష్యమ్,—

(7) అనాశ్రితో నాశ్రితోఽనాశ్రితః కిం కర్మఫలం కర్మణః ఫలం యత్తదనాశ్రితః కర్మఫలతృష్ణారహిత ఇత్యర్థః। యో హి కర్మఫలతృష్ణావాన్ స కర్మఫల మాశ్రితో భవత్యయంతు తద్విపరీతోఽతోఽనాశ్రితః కర్మఫల మేవంభూత స్సన్ కార్యం కర్తవ్యం నిత్యం కామ్యవిపరీత మగ్నిహోత్రాదికం కరోతి నిర్వర్తయతి। యః కశ్చిదీదృశః కర్మీ స కర్మ్యన్తరేభ్యో విశిష్యత ఇత్యేవ మర్థ మాహ స సంన్యాసీ చ యోగీ చేతి। సంన్యాసః పరిత్యాగ స్స యస్యాస్తి స సంన్యాసీ చ యోగీ చ। యోగ శ్చిత్తసమాధానం స యస్యాస్తి స యోగీ చేత్యేవం గుణసమ్పన్నోఽయం మన్తవ్యో న కేవలం నిరగ్ని రక్రియ ఏవ సంన్యాసీ యోగీ చేతి మన్తవ్యః। నిర్గతా అగ్నయః కర్మాంగభూతా యస్మాత్స నిరగ్ని రక్రియ శ్చానగ్నిసాధనా అస్య విద్యమానాః క్రియా స్తపోదానాదికా యస్యాసా వక్రియః। ॥౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(7) కర్మఫలము నాశ్రయింపక, అనగా నెవఁడు కర్మఫలమునం దాసక్తి కలవాఁడో వాడు కర్మఫలము నాశ్రయించినవా డనిపించుకొనును. తద్విరుద్ధుడు, కర్మఫలతృష్ణారహితుఁడు కర్మఫలము నాశ్రయింపనివాఁడు. అట్టివాడై చేయదగిన కామ్యవ్యతిరిక్తమగు నిత్యనైమిత్తికమగు యగ్నిహోత్రాదికార్యముల నెవడు నెరవేర్చునో ఎవడిట్టి కర్మియో వాడితరకర్ములకంటె విశిష్టుడను యర్థమును "స సంన్యాసీ చ యోగీ చ" అను వాక్యముచే శ్రీకృష్ణపరమాత్మ చెప్పుచుండెను. సంన్యాస మనగ పరిత్యాగము. అట్టి పరిత్యాగముకలవాడు సంన్యాసి యని యనుపించుకొనును. యోగ మనగ చిత్తసమాధానము. అట్టి చిత్తసమాధానము కలవాడు యోగి యనిపించుకొనును. పూర్వోక్తవిధమున ఫలతృష్ణాపరిత్యాగపూర్వకముగ నిత్యనైమిత్తికకర్మల నాచరించువాడు అక్రియుడు, నిరగ్నికుడుమాత్రమే కాడు. మరేమనిన? సంన్యాసియు; యోగియు యని తలవగిదన వాడు. కర్మాంగభూతములగు ఆవహనీయ గార్హపత్య దక్షిణాగ్ను లెవరినుండి తొలగునో వాడు నిరగ్నికుడు. అగ్నిసాధనము కానట్టి తపోదానాదిక్రియ లెవనికి లేవో వాడ క్రియుండనిపించుకొనును. "అక్రియః" అను పదమునకు అగ్నిహోత్రసాధనసాధ్యమగు క్రియలకంటె భిన్నమగు క్రియులని యర్థము చెప్పుటవలన 'క్రియ లగ్నిసాధ్యములు కదా! అట్టి యగ్నియే లేనితరి అక్రియత్వము సిద్ధించుచుండ తిరిగి "అక్రియః" అని చెప్పుట పునరుక్తి కాదా' యను శంక తొలగింపబడెను. ॥౧॥

శ్రీధరీయము:— "చిత్తే శుద్ధేఽపి న ధ్యానం వినా సంన్యాసమాత్రతః। ముక్తి స్స్యా దతి షష్ఠేస్మిన్ ధ్యానయోగో వితన్యతే" చిత్తశుద్ధి కలిగినను సంన్యాసమాత్రమువలన ధ్యానము లేనిచో ముక్తి సంభవింపదని యీషష్ఠాధ్యాయమున ధ్యానయోగము విస్తారముగ జెప్పఁబడుచున్నది. "సర్వకర్మాణి మనసా" అనునది మొదలుకొని గ్రంథముచే సంన్యాసపూర్వకజ్ఞాననిష్ఠ తాత్పర్యముచే చెప్పుటవలనను కర్మ దుఃఖరూపమగుటవలనను ఒకానొకడు తొందరచే సంన్యాసమును స్వీకరించెడిని. అట్టివానిని నివారించుటకు సంన్యాసముకంటె కర్మయోగము శ్రేష్ఠమైనదని కర్మయోగమును "అనాశ్రితః" అనుదానిచే స్తుతించుచుండెను. ॥౧॥

పరమార్థప్రపా:— పంచమాధ్యాయమునందలి 'తయోస్తు కర్మసంన్యాసా త్కర్మయోగో విశిష్యతే' ఇత్యాదికముచే వర్ణాశ్రమోచితమగు కర్మయోగముచే పరిశుద్ధమైన యంతఃకరణకలవానికి ధ్యానయోగ

గీ॥ యం సంన్యాసమితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాణ్డవ ।
న హ్యసంన్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥ ౨॥

పదవిభాగము:— యం– సంన్యాసం– ఇతి– ప్రాహుః– యోగం– తం– విద్ధి– పాణ్డవ!– న– హి– అసంన్యస్తసంకల్పః– యోగీ– భవతి– కః– చ– న । ॥ ౨॥

ప్రతిపదార్థము:— హేపాణ్డవ! = ఓయర్జునా!; యం = ఏ సర్వకర్మతత్ఫలపరిత్యాగమును; సంన్యాసమితి = పరమార్థసంన్యాసముగ; పండితాః = (ఈపదము ధ్యాహార్యము) శ్రుతిస్మృతివేత్తలు; ప్రాహుః = చెప్పుచుండిరో; యోగం = నిత్యనైమిత్తికకర్మానుష్ఠానమును; తం = అపరమార్థసంన్యాసముగను; విద్ధి = తెలిసికొనుము; అసంన్యస్త = విడిచిపెట్టబడని; సంకల్పః = ఫలవిషయమగు సంకల్పముకల; కశ్చన = ఏ కర్మియు; యోగీ = చిత్తసమాధానముకలవాడై; న భవతి = కాడు. ॥ ౨॥

సాధనమగు వాయుధారణారూపమైన కర్మయోగమును నిరూపించు నిచ్ఛకలవాడై సింహావలోకనన్యాయముచే తిరిగి కర్మసంన్యాసకర్మయోగముల కుపపత్తిపూర్వకముగ సాహచర్యమును "అనాశ్రితః" అను శ్లోకము మొదలు రెండుశ్లోకములచే శ్రీకృష్ణపరమాత్మ చూపించుచుండెను.

కర్మఫలము నపేక్షింపక అవశ్యము కర్తవ్యముగ విహితమగు కర్మల నెవ డాచరించునో వాడె సంన్యాసి, యోగియు నని యనఁబడును. కర్మఫలము నపేక్షింపకపోవుటయే సంన్యాసము. విహితమగు కర్మలనాచరించుటయే కర్మయోగము. ఇట్టితీరుగ కర్మల నాచరింపకపోవుటను 'న నిరగ్ని ర్న చాక్రియః' అనువాక్యముచే నిషేధించుచుండెను.

దీని కర్థ మేమనిన? ఎవడు అపరిశుద్ధాంతఃకరణముకలవాడై "తత్త్వమసి" ఇత్యాదివాక్యముల మాత్రముచే కలిగిన శబ్దప్రతీతిమాత్రముచే "నేను ముక్తుడను" అనితలంచి యగ్నిహోత్రాదికమును పరిత్యజించునో, అదేవిధమున నెవడవశీకృతాంతఃకరణుడై కరచరణచేష్టారహితుడై, కపటముగ నేత్రములను మూసుకొని మిథ్యాచారుడై యుండునో అట్టివాడు సంన్యాసియు కాడు, యోగియు కాడు. ॥౧॥

—: ౬ వ అధ్యాయము — ౨ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— అసంన్యాసమునందు సంన్యాసపదప్రయోగము గౌణము. అట్టిగౌణప్రయోగమునకు కారణమగు గుణసంబంధమును చూపుటకు "యం సన్యాసం" అని చెప్ప మొదలిడెను.

"న్యాస ఏవాత్యరేచయత్. బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి" ఇత్యాదిశ్రుతులు యే సర్వకర్మతత్ఫలపరిత్యాగరూపసంన్యాసమును బోధించుచున్నవో ఓయర్జునా! ఫలతృష్ణాకర్తృత్వాభిమానముల పరిత్యాగముచే విహితకర్మానుష్ఠానమును అట్టి సంన్యాసముగ తెలిసికొనుము, "అబ్రహ్మదత్తుని బ్రహ్మదత్తునిగ జెప్పుచుండిరి అట్టి వాడు బ్రహ్మదత్తుడు కానందున బ్రహ్మదత్తసదృశునిగ మేముతలచెదము అనున్యాయమున యొకనిని బోధించు శబ్దము ఇతరునియందు ప్రయుజ్యమానమై గౌణీవృత్తిచేతనుకాని తద్భావారోపముచేతనుకాని సాదృశ్యమును బోధించును ప్రకృతమునందు ముఖ్యసంన్యాసమును బోధించు శబ్దమును కర్మయోగమునందు ప్రయోగించుటయందేమి సాదృశ్యము కలదో అట్టి సాదృశ్యమును చెప్పుచుండెను. పరిత్యజించని ఫలసంకల్పము కలవా డెవడును యోగి కాడు. ప్రతియోగియు పరిత్యక్తఫలసంకల్పము కలవాడే యగును. కాన సంన్యాసికి, యోగికి ఫలత్యాగసామ్యము వలనను తృష్ణారూపచిత్తవృత్తి నిరోధ సామ్యమువలనను, గౌణీవృత్తిచే కర్మియే సంన్యాసియు, యోగియు యగుచున్నాడు. అదియెట్లనిన? "యోగశ్చిత్తవృత్తినిరోధః" యోగ మనగ చిత్తవృత్తి నిరోధము. "ప్రమాణవిపర్యయవికల్పనిద్రాస్మృతయః" ప్రమాణము, విపర్యయము, నిద్ర, స్మృతి యని చిత్తవృత్తు లయిదు విధములు. అందు ప్రత్యక్షము, అనుమానము, ఆగమము, ఉపమానము, అర్థాపత్తి, అనుపలబ్ధియని ప్రమాణము లారు విధములని వైదికులు. ప్రత్యక్షము, అనుమానము, ఆగమము అని మూడువిధములే

శాంకరభాష్యమ్:—

(1) ననుచ నిరగ్నేరక్రియస్యైవ శ్రుతిస్మృతి యోగశాస్త్రేషు సంన్యాసిత్వం, యోగిత్వం చ ప్రసిద్ధం, కథమిహ సాగ్నే స్సక్రియస్య సంన్యాసిత్వం యోగిత్వం చాప్రసిద్ధముచ్యత ఇతి। నైష దోషః, కయాచి ద్గుణవృత్త్యోభయస్య సంపిపాదయిషితత్వాత్। తత్కథం? కర్మఫలసంకల్పసంన్యాసాత్ సంన్యాసిత్వం, యోగత్వేన చ కర్మానుష్ఠానాత్కర్మఫల సంకల్పస్య వా చిత విక్షేపహేతోః పరిత్యాగా ద్యోగిత్వం చేతి గౌణ ముభయం న పున ర్ముఖ్యం సంన్యాసిత్వం యోగిత్వం చాభిప్రేత మిత్యేత మర్థం దర్శయితుమాహ-యమితి।

శాంకరభాష్యార్థబోధిని:—

(1) శ్రుతిస్మృతి యోగశాస్త్రములయందు నిరగ్నికుడు, అక్రియుడు నగువానికే సంన్యాసిత్వము, యోగిత్వము ప్రసిద్ధము. అట్టి ప్రసిద్ధమును విడచి యిచట సాగ్నికుడు, సక్రియుడు నగువానికి శ్రుతిస్మృత్యాదులయం దప్రసిద్ధమగు సంన్యాసిత్వము, యోగిత్వ మెట్లు చెప్పఁబడుచుండె ననెదవా? ఇట్లు దోషము ప్రాప్తింపనేరదు.

ఏదో యొక గౌణీవృత్తి నవలంబించి యిచట సాగ్నికుడు సక్రియుఁడునగువానికి సంన్యాసిత్వము యోగిత్వము సంపిపాదయిషితము. అది యెట్లనిన? కర్మఫలసంన్యాసమువలన సంన్యాసిత్వము, యోగాంగమగు కర్మానుష్ఠానమువలన లేక చిత విక్షేపహేతువగుకర్మఫలము యొక్క పరిత్యాగమువలనకాని యోగిత్వము అని యిచట సంన్యాసిత్వయోగిత్వములు రెండును గౌణములు. ముఖ్యమగు సంన్యాసిత్వము, యోగిత్వమనభిప్రేతము కాదను యర్థమును చూపుటకు "యం సంన్యాసం" అని చెప్పుటకు మొదలిడెను.

ప్రమాణములని యోగులు చెప్పెదరు. ఇరువురకిట్టి భేదములెందులకనిన? వైదికులు ఉపమానము అర్థాపత్తి, అను శబ్దములు యోగులు చెప్పిన ప్రమాణత్రయముకంటె బహిర్భూతములని యారుప్రమాణములుగ చెప్పిరి. యోగులు ఉపమానము, అర్థాపత్తి, అనుశబ్దములు ప్రత్యక్షానుమానాగమములలో అంతర్భావములే యని చెప్పిరి. కనుకనే తార్కికాదులు మతభేదమునను సరించి ప్రత్యక్షానుమానోపమానశబ్దములు నాలుగే ప్రమాణము అనిరి. విపర్యయమనగ మిథ్యాజ్ఞానము. అది అవిద్య, అస్మిత, రాగ, ద్వేష, అభినివేశము అను అయిదు విధములు. ఈయయిదే పంచక్లేశము అనబడును. శబ్దజ్ఞానము ననుసరించి వస్తుశూన్యమై భ్రమ ప్రమావిలక్షణమైన అసదర్థవ్యవహారము వికల్పమనబడును. అదియెట్లనిన "శశవిషాణము, అసత్పురుషుని చైతన్యము" అనునవి మొదలగు అసదర్థవ్యవహారములు. అభావప్రత్యయయాలంబనముగా గల వృత్తియే నిద్రయనబడును. అనగా ప్రమాణవిపర్యయ వికల్పస్మృతి రూపములగు నాలుగు వృత్తులు యభావమునకు కారణము తమోగుణము. అట్టితమోగుణ మాలంబనముగా గల వృత్తియే నిద్ర యని యర్థము. జ్ఞానాద్యభావముమాత్రము నిద్ర కాదు. అనుభూతవిషయాసంప్రమోషమే స్మృతి యనబడును. అట్టి స్మృతి పూర్వానుభవసంస్కారజన్యజ్ఞానము. ఈస్మృతి సర్వవృత్తిజన్యమగుటంజేసి సూత్రమున చివర జెప్పబడెను. లజ్జాదివృత్తులు పై జెప్పబడిన అయిదువృత్తులలో నంతర్భవించుటచే వృత్తు లయిదువిధములే యని యోగి సిద్ధాంతము. ఇట్టి యయిదువిధములగు ప్రమాణ, విపర్యయ, వికల్ప నిద్రా, స్మృతిరూపవృత్తినిరోధమే యోగమని, సమాధియని చెప్పబడును. రాగమనెడి ఫలసంకల్పము మూడవది యగు విపర్యయవిశేషము. అట్టిరాగనిరోధముకూడ గౌణీవృత్తిచే యోగమనియు, సంన్యాసమనియు చెప్పబడును. కాన యోగము సంన్యాసమని చెప్పుటలో విరోధ మేమియు లేదు. ॥౧॥

శాంకరభాష్యమ్:—

(2) యం సర్వకర్మతత్ఫలపరిత్యాగలక్షణం పరమార్థసంన్యాస మితి ప్రాహుః శ్రుతిస్మృతివిదో యోగం కర్మానుష్ఠానలక్షణం తం పరమార్థసంన్యాసం విద్ధి జానీహి హే పాండవ! కర్మయోగస్య ప్రవృత్తిలక్షణస్య తద్విపరీతేన నివృత్తిలక్షణేన పరమార్థసంన్యాసేన కీదృశం సామాన్య మంగీకృత్య తద్భావ ఉచ్యత ఇత్యపేక్షాయా మిద ముచ్యతే । అస్తి పరమార్థసంన్యాసేన సాదృశ్యం కర్తృద్వారకం కర్మయోగస్య ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(2) శ్రుతిస్మృతియోగశాస్త్రవేత్తలు సర్వకర్మతత్ఫలపరిత్యాగమును యే పరమార్థసంన్యాసముగ చెప్పుచుండిరో సమాహితచిత్తము కలవాడగుటచే ఫలతృష్ణనువదలి యాచరించిన కర్మానుష్ఠానమును యోయర్జునా! ఆ పరమార్థసంన్యాసముగ దెలిసికొనుము. కర్మయోగము ప్రవృత్తిరూపము. అట్టి కర్మయోగమునకు నివృత్తిరూపము, కర్మయోగవిరుద్ధము నగు పరమార్థసంన్యాసముతో యెట్టి సాధారణధర్మము నంగీకరించి కర్మయోగము పరమార్థసంన్యాసరూపమగునని చెప్పబడుచుండె నను యపేక్షయం దీవిషయము చెప్పబడుచుండెను. కర్మయోగమునకు కర్తృద్వారమున పరమార్థసంన్యాసముతో సాదృశ్యము కలదు. అది యెట్లనిన?

శంకరానందీయము:— అనాత్మజ్ఞునిచే చేయబడు సర్వకర్మలపరిత్యాగరూపమే సంన్యాసిత్వయోగిత్వములు. అదియే సర్వశాస్త్రప్రసిద్ధమైన బ్రహ్మవిద్ధర్మము. అట్టి సంన్యాసిత్వయోగిత్వరూపమై బ్రహ్మవిద్ధర్మము– ప్రవృత్తిధర్మవంతుడు, అనాత్మజ్ఞుడు దారాగ్నిహోత్రాదిసాధనవంతుడు నగు గృహస్థున కెట్లుపొసగునని శంకింపజనదు. ధర్ములగు బ్రహ్మవిద్గృహస్థులకు తద్ధర్మములకుపరస్పర భేదమున్నను సంన్యాసకర్మయోగములకు ఫలము మోక్ష మొక్కటియే యగుటంజేసి ఫలము ననుసరించి భేదములేమింజేసి సంన్యాసి కేదిఫలమో ఆఫలమే కర్మయోగికికూడ ప్రాప్తించును కానునుభయులకు ఫలసామ్యముసంభవించునని సూచించుచు సంన్యాసమువలె కర్మ కూడ మోక్షమునకు పరమసాధనము కాన ముముక్షువునకు కర్మ యవశ్యము కర్తవ్యమని కర్మను స్తుతించుటకు సంన్యాసకర్మయోగములకు "యం సంన్యాసం" అనుదానిచే నభేదమును చెప్పుచుండెను.

బ్రహ్మవేత్తలు– కర్మత్యాగదర్శనమునే సంన్యాసముగ జెప్పుచుండిరి. ఓయర్జునా? నీవాసంన్యాసమునే కర్మయోగముగ దెలిసికొనుము. అదియెట్లనిన? "సర్వకర్మాణి మనసా సంన్యస్యాస్తే సుఖంవశీ" అను వాక్యముచే తనను కూటస్థాసంగచిద్రూపముగ దెలిసికొనుటచే తాను చేయదగిన కర్మలేవియు లేవని తెలిసికొనుటయే సంన్యాసము దానిఫలమగు మోక్షము. కర్మానుష్ఠానము వలన ప్రాప్తించు చిత్తశుద్ధివలన కలిగెడి జ్ఞానముచే ప్రాప్తించును. కాన సంన్యాసమునకు కర్మ అంగము. అంగాంగులగు కర్మయోగసంన్యాసము లేకకార్యాన్వయులగుటచే నేకమోక్షఫలకములగుటవలన సంన్యాసకర్మయోగముల కేకత్వము సంభవించును. అందుచే వారెంటి కభేదమును తెలిసికొనుము.

లేక, శ్రవణాదిజన్యజ్ఞానము లేమింజేసి "నేను కర్మిని" అనెడిజ్ఞానములేకున్నను అవిక్రియాత్మస్వరూపముగ నవస్థానరూపమగు మోక్ష మెట్లు సిద్ధింపదో యట్లే విహితకర్మల నాచరించనిచో చిత్తశుద్ధికలుగదు. చిత్తశుద్ధి లేనిదే యాత్మ స్వరూపజ్ఞానము కలుగదు. ఆత్మస్వరూపజ్ఞానము కలుగనిచో స్వస్వరూపముచే నవస్థానరూపమగు మోక్షము సిద్ధింపదు. కాన మోక్షమును గూర్చి సంన్యాసకర్మయోగము లసాధారణ కారణమగుటయందు విశేషము లేమింజేసి సంన్యాసకర్మయోగము లేక శక్తికము లగుటవలన, నేక కార్యఫలకము లగుట చేసి భేదము లేనందున వారెంటి కేకత్వ మువపన్నమే.

శాంకరభాష్యమ్.—

(3) యో హి పరమార్థసంన్యాసీ స త్యక్తసర్వకర్మసాధనతయా సర్వకర్మతత్ఫలవిషయం సంకల్పం ప్రవృత్తిహేతుకామకారణం సంన్యస్యతి, అయ మపి కర్మయోగీ కర్మ కుర్వాణ ఏవ ఫలవిషయం సంకల్పం సంన్యస్యతీత్యేత మర్థం దర్శయ న్నాహ—నహి యస్మా దసంన్యస్త సంకల్పోఽసంన్యస్తోఽపరిత్యక్తః ఫలవిషయ స్సంకల్పోఽభిసన్ధి ర్యేన సోఽసంన్యస్తసంకల్పః కశ్చన కశ్చి దపి కర్మయోగీ సమాధానవా న్భవతి న సమ్భవతీత్యర్థః। ఫలసంకల్పస్య చిత్త విక్షేపహేతుత్వాత్। తస్మా ద్యః కశ్చన కర్మీ సంన్యస్తఫలసంకల్పో భవే త్స యోగీ సమా ధానవా నవిక్షిప్తచిత్తో భవే చ్చిత్తవిక్షేపహేతోః ఫలసంకల్పస్య సంన్యస్తత్వా దిత్యభిప్రాయః। ఏవం పరమార్థసంన్యాసకర్మయోగయోః కర్తృద్వారకం సంన్యాససామాన్య మపేక్ష్య "యం సంన్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాణ్డవ!" ఇతి కర్మయోగస్య స్తుత్యర్థం సంన్యాసత్వ ముక్తమ్। ॥౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని.—

(3) ఎవఁడు పరమార్థసంన్యాసియో, వాఁడు విడిచిపెట్టబడిన సర్వకర్మ తత్సాధనములు కలవాఁడగుటచే ప్రవృత్తికి హేతువగునట్టి కామమునకు కారణమైన సర్వకర్మవిషయకమగు సంకల్పమును, సర్వకర్మఫలసంకల్పమును సంన్యసించును. ఈ కర్మయోగియు కర్మము నాచరించువాఁడైనను ఫలవిషయక మగు సంకల్పమును సంన్యసించును. అని ఇట్టి యర్థమును చూపుచు శ్రీకృష్ణపరమాత్మ చెప్పుచుండెను. ఫలవిషయక మగు సంకల్పము చిత్తవిక్షేపహేతువు. కాన నెవఁడైనను ఫలవిషయకసంకల్పమును విడవనిచో నట్టి కర్మి చిత్తసమాధానము కలవాఁడు కాఁడు. అందువలన యే కర్మి ఫలవిషయకసంకల్పమును పరిత్యజించునో వాఁడు చిత్తవిక్షేపము నకు హేతువగు ఫలసంకల్పముయొక్క పరిత్యాగమువలన యోగి (సమాధానముకలవాఁడు) విక్షేపములేనిచిత్తముకలవాఁ డగు నని యభిప్రాయము. పరమార్థసంన్యాసకర్మయోగములకు కర్తృద్వారకమగు ఇట్టి పరిత్యాగరూపసాధారణధర్మము నవలంబించుకొనియే "యం సం న్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాండవ" అని కర్మయోగముయొక్క స్తుతినిమిత్తము కర్మయోగమునకు సంన్యాసరూపత్వము చెప్పఁబడెను. ॥౨॥

లేక "సర్వసంకల్పసంన్యాసీ" అను వచనమునుబట్టి సంకల్పము లన్నిటిని వదలుటసంన్యాసము. అంతటను బ్రహ్మదృష్టినుంచి బాహ్యపదార్థభావనను విడచుట యతిధర్మము ఈలక్షణము ముఖ్యవృత్తిచే కర్మయోగమునకు సంభవింపకున్నను కర్మఫలసంకల్పసంన్యాసరూపలక్షణము సంభవించును గాన ఫలసంకల్పపరిత్యాగరూపగౌణీవృత్తిచే సంన్యాసకర్మయోగముల కేకత్వము సంభవించును కాన సంన్యాసమే కర్మయోగము అని యా రెంటికి నభేదమును తెలిసికొనుమని యర్థము. "యం సంన్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి" అని చెప్పుటచే కర్మఫలసంకల్పసంన్యాసోపలక్షితమగు కర్మయోగమే మోక్షసమర్థమగుటయు అనిసూచితమైనది. కర్మయోగము కర్మఫలసంకల్పసంన్యాసైకప్రధాన మగుటచే ముముక్షువగు గృహస్థువు కర్మఫలసంకల్పమును విడువదగునని బోధించుచున్నాడు. మోక్షైకకామనచే ఫలవిషయకకామనను విడచిన వాఁడు సంన్యస్తసంకల్పుఁ డనబడును. తద్విలక్షణుఁడగునట్టివాఁడు కర్మకు భూతభవిష్యద్వర్తమానములందు కర్మఫలమునే తలచుచు కర్మనుచేయును. అట్టివాఁడు బ్రాహ్మణుఁడుకాని, ఇతరుఁడుకాని యెట్టివాఁడైనను

గీ॥ ఆరురుక్షో ర్మునే ర్యోగం కర్మ కారణ ముచ్యతే।
యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే। ॥3॥

పదవిభాగము:— ఆరురుక్షోః- మునేః- యోగం- కర్మ- కారణం- ఉచ్యతే- యోగారూఢస్య- తస్య- ఏవ- శమః- కారణం- ఉచ్యతే। ॥1॥

ప్రతిపదార్థము:...— యోగం = ధ్యానయోగమును; ఆరురుక్షోః = పొందుటకిచ్ఛకల; మునేః = కర్మఫలసంన్యాసికి; కర్మ = నిత్యనైమిత్తికకర్మ; కారణం = సాధనమై; ఉచ్యతే = చెప్పబడుచున్నది; యోగారూఢస్య = ధ్యానయోగారూఢుడగు; తస్యైవ = ఆరురుక్షువునకే; శమః=ఉపశమము; (కర్మమండ-నివృత్తి) యోగారూఢత్వస్య = (ఈపదమధ్యాహార్యము; యోగారూఢత్వమునకు; కారణం = కారణమై; ఉచ్యతే = చెప్పబడుచున్నది. ॥4॥

యోగి కానేరడు. యోగమనగ కర్మఫలాపేక్షారాహిత్యపురస్సరముగ పొందబడిన చిత్తనైర్మల్యము. అదికలవాడు యోగి. ఎవడు కర్మఫలాశాసంభావితచిత్తవిశేషవంతుకోవాడు యోగికానేరడని యర్థము. లేక "యోఽసంన్యస్తసంకల్పః న యోగీ న" ఎవడు కర్మఫలసంకల్పమును విడువడో వాడు మోక్ష యోగార్హుడు కాడు. మరేమనిన: జన్మాదిదుఃఖయోగియే యగునని యర్థము. "కామాన్యః కామయతే మన్యమానః స కామభి ర్జాయతే తత్ర తత్ర" "ఉపాసతే పురుషం యే హ్యకామా స్తే శుక్ర మేత దతి వర్తన్తి ధీరాః" అనుశ్రుతి (ప్రసిద్ధార్థద్యోతకము "హి" శబ్దము) ॥2॥

భాష్యోత్కర్షదీపిక:— గౌణప్రయోగమున నిమిత్తభూతమగు గుణసంబంధము నీశ్లోకమునజూపుచున్నాడు— శ్రుతిస్మృతీతిహాసపురాణములు సర్వకర్మతత్ఫలత్యాగమును పరమార్థసంన్యాసమునుగ జెప్పుచున్నవి ఫలవిషయకసంకల్పత్యాగరూపమగు గుణసంబంధముకల దగుటచే ఫలాభిసంధిరహితకర్మానుష్ఠానమును గూడ నట్టి పరమార్థసంన్యాసముగ నీవు దెలిసికొనుము. నిజమునకు నీ విందప్రపుత్రుడవైనను పాండుక్షేత్రజాతుడవగుటచే పాండవశబ్దవాచ్యుడ వయితివి. అట్లే గుణసంబంధముచే ఫలాభిసంధిరహిత కర్మానుష్ఠానమును పరమార్థ సంన్యాసముగ దెలిసికొనుమని సూచించుటకై 'పాండవ' అని సంబోధించెను ॥3॥

పరమార్థప్రపా:— ఇట భగవదభిమతమగు సంన్యాసశబ్దార్థమేమనిన:— "సమ్యక్ప్రకారేణ న్యసనం చిత్తశుద్ధి ద్వారా జ్ఞాన ముత్పాద్య స్వత ఏవ కర్మోపరమః కర్మసంన్యాసో నతు కర్మత్యాగః" తెస్సగ చిత్తశుద్ధి ద్వారమున జ్ఞానమును కలుగజేసి స్వతః కర్మల యుపరమమే (కర్మసమాప్తి) కర్మసంన్యాసమనబడును కాని కర్మపరిత్యాగమాత్రము కర్మసంన్యాసశబ్దార్థము కానేరదు. ఈ విషయము అధ్యాత్మ మీమాంసయందు "సమజ్ఞాన్యస స్వమాప్తిర్విమలతరధియః కర్మణాం సంవిదాప్తౌ సంన్యాసో యదధ్వా స్వయ ముపరమతి గ్రామమప్రాప్య ప్రవేశ్య। రంభా తావ ద్వివృద్ధిం భజతి ఫలభరం యావదుచ్చైః ప్రసూతే హ్రాసం పశ్చా త్తథైవామృతమఖిలపతో జ్ఞానముత్పాద్య కర్మ" మార్గము పథికుని గ్రామద్వారమును ప్రవేశపెట్టి స్వయముగ నుపరమించును. (సమాప్తమగును) అంతియేకాని యోమార్గమా! నేను గ్రామమును పొందినాను నీవిక మరలిపొమ్మని మార్గము విడువబడదు. మరేమనిన మార్గము పథికునకు గ్రామద్వారమును చూపించి స్వయముగనే యుపరమించును (శాంతించును) అట్లే- మరియు అరటిచెట్టు గెలవేయునంతవరకు వృద్ధినిపొంది గెలవేసినపిమ్మట క్రమముగ తానే క్షీణించును. అట్లే మోక్షమును కోరెడివాని కర్మయు జ్ఞానమును కలుగజేసి స్వయముగనే శాంతించునని చెప్పబడెను. ॥2॥

— ♦ 6వ అధ్యాయము — 3వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ప్రశస్తమైనదగుటచే యావజ్జీవము కర్మయోగమే యనునపేక్షయమాత్రి యట్లు కాదని "ఆరురుక్షోః" అను శ్లోకముచే జెప్పుచుండెను.

అంతఃకరణపరిశుద్ధిరూపమగు వైరాగ్యమును పొంద నిచ్ఛగల భవిష్యన్మునికి అనగా కర్మఫలములయందాసక్తిని వదలిన వానికి భగవదర్పణబుద్ధిచే నాచరించబడిన శాస్త్రవిహితమగు నిత్యనైమిత్తికాది

శాంకరభాష్యమ్—

ధ్యానయోగస్య ఫలనిరపేక్షః కర్మయోగో బహిరంగసాధన మితి తం సంన్యాసత్వేన స్తుత్వాఽధునా కర్మయోగస్య ధ్యానయోగసాధనత్వం దర్శయతి- ఆరురుక్షో రారూఢ మిచ్ఛతోఽనారూఢస్య ధ్యానయోగేఽవస్థాతు మశక్తస్యైవేత్యర్థః । కస్యారురుక్షో ర్మునేః కర్మఫలసంన్యాసిన ఇత్యర్థః । కిమారురుక్షో ర్యోగం కర్మ కారణం సాధన ముచ్యతే । యోగారూఢస్యపున స్తస్యైవ శమ ఉపశమ స్సర్వకర్మభ్యో నివృత్తిః కారణం యోగారూఢస్య సాధన

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఫలము నపేక్షింపక చేయునట్టి కర్మయోగము ధ్యానయోగమునకు బహిరంగసాధనము. కాన, అట్టి కర్మయోగమును సంన్యాసముగ స్తుతించి యీశ్లోకమున కర్మయోగమునకు ధ్యానయోగసాధనత్వమును చూపించుచుండెను.

ధ్యానయోగము నధిష్ఠించు నిచ్ఛగలిగినట్టివానికి, కనుకనే ధ్యానయోగానారూఢుడు, ధ్యానయోగమునందుండుట కశక్తుడని యర్థము. అట్టి కర్మఫలసంన్యాసియగునట్టి యారురుక్షువునకు ఫలమును కోరక నాచరించునట్టి నిత్యనైమిత్తికకర్మము ధ్యానయోగారోహణము నకూర్చి సాధన మని యర్థము. ఆరురుక్షువే యోగారూఢుడైనచో అటివానికి సర్వకర్మల

కర్మ అంతఃకరణపరిశుద్ధి వైరాగ్యమనెడి యోగమును పొందుటకొఱకు సాధనముగా నమ్మేయమని నాచే వేదద్వారమున చెప్పబడెను. అంతఃకరణపరిశుద్ధిరూపమగు వైరాగ్యమును పొందినట్టియు పూర్వము కర్మల నాచరించినట్టివానికైతే సర్వకర్మసంన్యాసమే జ్ఞానపరిపాకసాధనముగ నమ్మేయమని చెప్పబడెను. ॥3॥

శంకరానందీయము:— పూర్వమునందు చెప్పబడిన రీతిని ముముక్షువులకు కర్మయోగముయొక్క అవశ్యకర్తవ్యత్వము సిద్ధించుటకొఱకు కర్మయోగమును సంన్యాసముతో సమానముగను, కర్మయోగానుష్ఠానపరుని సంన్యాసితో సమానముగను స్తుతించి ప్రస్తుతము కర్మయోగమును జ్ఞానసాధనముగ జెప్పుచు యట్టికర్మయోగ మెంతవర కాచరించవలెనో అట్టి హద్దును సూచించుచు ఆరూఢునకు విదేహముక్తికి కారణమును "ఆరురుక్షోః" అను శ్లోకముచే చెప్పుచుండెను. సమ్యగ్ధ్యాననిష్ఠను పొంద నిచ్ఛగలిగినట్టియు. ముక్తికొఱకు జ్ఞానమును పొందునిచ్ఛగల (ఇచట మునిశబ్దమునకు ముని యర్థముకాని భవిష్యన్ముని యని యర్థమెటుల పొసగుననెదరా "గృహస్థః స్త్రియముద్వహేత్" అనుస్థలమున వివాహానంతరముప్రాప్తించు గార్హస్థ్యమును పురస్కరించుకొని యుద్వాహపూర్వమునందే బ్రహ్మచారియందు గృహస్థశబ్దమును ప్రయోగించి గృహస్థువివాహమును చేసుకొనవలయు ననినటుల భవిష్యత్సంన్యాసము నవలంబించి మునిశబ్దప్రయోగము గౌణీవృత్తిచే నుపపన్నమే యగును.) భవిష్యన్మునికి—కర్మను విడిచి మరేమియు చిత్తశుద్ధికి కారణము లేనందున కర్మయే చిత్తశుద్ధిని సంపాదించి పురుషుని జ్ఞానయోగారూఢునిగ జేయును గాన కర్మయే జ్ఞానయోగప్రాప్తికి కారణమని మంత్రములయందు చెప్పబడుచున్నది. ఆమంత్రము లేవనిన? "కర్మాణి కవయో యాన్యపశ్యం స్తాని త్రేతాయాం బహుధా సంతతాని తా న్యాచరథ నియతం సత్యకామాః" ఇత్యాదిశ్రుతులే యని గ్రహింపనగును. ఎవరికి చిత్తశుద్ధికొఱకు కర్మయోగము విహితమో అట్టివానికి నిత్యనైమిత్తికకర్మానుష్ఠానమువలన చిత్తశుద్ధి ప్రాప్తింప జనించిన వివేకవైరాగ్యశమదమాది సాధనసంపత్తిచే సంభవించిన శ్రవణమననాదిజన్యజ్ఞానముచే జ్ఞానయోగారూఢుడు. విదేహకైవల్యార్హి యగునట్టి యతికి "శమ" బాహ్యకర్మోపరమమే వేదముచేతను స్మృతులచేతను చెప్పబడుచున్నది. ఆశ్రుతు లేవనిన? "తమేవైకం జానథ ఆత్మాన మన్యా వాచో విముంచథ। ఓ మిత్యేవం ధ్యాయథ ఆత్మానం తమేవ ధీరో విజ్ఞాయ। శాంతో దాంత ఉపరత స్తితిక్షు స్సమాహితో భూత్వాఽఽత్మన్యేవాత్మానం పశ్యేత్" "ఆత్మరతి రాత్మక్రీడః" ఇత్యాదిశ్రుతులును "నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తం యథైకతా

శాంకరభాష్యమ్:—

ముచ్యత ఇత్యర్థః । యావద్యావత్కర్మభ్య ఉపరమతే తావత్తావన్నిరాయాసస్య జితేన్ద్రియస్య చిత్తం సమాధీయతే । తథాసతి స ఝడితి యోగారూఢో భవతి । తథాచోక్తం వ్యాసేన— "నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తం యథైకతా సమతా సత్యతా చ । శీలం స్థితిర్దండనిధాన మార్జవం తతస్తతశ్చోపరమః క్రియాభ్య" ఇతి । ।3।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నుండి నివృత్తి యోగారూఢత్వమునకు సాధనమై చెప్పబడుచున్నదని యర్థము. ఎంతెంత కర్మల నుండి నివృత్తుడగునో అంతంత నిరయాసుడగును. అట్టి జితేంద్రియునకు చిత్తము సమాధానమునం దుంచబడును. అట్లగుచో నట్టివాడు శీఘ్రముగ యోగారూఢు డగును. ఈ విషయమే శ్రీవేదవ్యాసునిచే 'నైతాదృశం..................క్రియాభ్యః । "ఏకతా" సర్వభూతము లందు వస్తుతః ద్వైతాభావమే యని తెలిసికొనుట. "సమతా" సర్వభూతములయం దుపాధిప్రయుక్త విశేష ముండినను స్వతః విశేషము లేదను జ్ఞానము. "సత్యతా" సర్వభూతములకు హితమగు వాక్యములను పలుకుట. "శీలం" స్వభావసంపత్తియు, 'స్థితిః' స్థైర్యము, 'దండనిధానం' యేభూతమును హింసించకపోవుట, 'ఆర్జవం' ఏభూతములయందు కుటిలత్వము లేకపోవుట, "తతస్తతశ్చోపరమః క్రియాభ్యః" ఆయాక్రియలనుండి యుపరతియు అనెడి ధనముకంటె భిన్నముగ పురుషార్థసాధన మగు ధనము బ్రాహ్మణునకు లేదని వేదవ్యాసునిచే చెప్పబడెను. కాన బ్రాహ్మణునకు నిరతిశయము పురుషార్థసాధనము నగు ధనమా యాక్రియలనుండి యుపరతియే యని భావము. ।3।

"నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తం యథైకతా సమతా సత్యతా చ । శీలం స్థితి ర్దండనిధాన మార్జవం తతస్తతశ్చోపరమః క్రియాభ్యః ॥ నైవ ధర్మీ నచాధర్మీ నచైవ హి శుభాశుభీ ॥ యస్స్యాదేకాసనే లీన స్తూష్ణీం కించి దచింతయన్" ఇత్యాదిస్మృతులున్న యోగారూఢుడు విదేహకైవల్యార్థియగువానికి బ్రహ్మయందారోపితనామరూపద్వయగ్రహణరూపము శమశబ్దార్థము అట్టి శమరూపమగు సర్వకర్మసంన్యాసమే విదేహముక్తికి పరమకారణ మని బోధించుచున్నది. కాన ముముక్షువు అవశ్యము చిత్తశుద్ధికొఱకు వైదికమగు కర్మలనే యాచరించవలయును. అట్టి వైదికకర్మల నాచరించుటచే ప్రాప్తమైన చిత్తశుద్ధిచే తదేకపరత్వమువలన లెస్సగ నాచరించబడిన శ్రవణాదులవలన సంప్రాప్తమగు జ్ఞానము కలిగినట్టి సమాధినిష్ఠునకు సర్వకర్మసంన్యాసమే కర్తవ్యము అని యభిప్రాయము.

ఆరురుక్షువునకు కర్మకారణము, ఆరూఢుడైనవానికే శమము కారణ మని చెప్పుటచే ప్రయాణము చేయువానికి గమనము సమదర్శనంత మే. అటు పిమ్మట గమనమునకు పరిసమాప్తి యెట్లో అట్లే ముముక్షువునకు జ్ఞానము సిద్ధించువరకే కర్మకర్తవ్యము. జ్ఞానము సిద్ధించినపిమ్మట సర్వకర్మసంన్యాసమే కర్తవ్యమని సూచింపబడెను.

ఈచెప్పుటచే "యావజ్జీవ మగ్నిహోత్రం జుహోతి, కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగ్ం సమాః । ఇత్యాదిశ్రుతులు యావజ్జీవము కర్మలు కర్తవ్యము అని బోధించుట యజ్ఞానికేయనియు, జ్ఞానికి కాదని గ్రహింపనగును. జ్ఞానికి కూడ కర్మలు కర్తవ్యములే యగుచో "యదహరేవ విరజే త్తదహరేవ ప్రవ్రజేత్" "సశిఖం వపనం కృత్వా బహి స్సూత్రం త్యజే ద్బుధః । తే హ స్మ పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి" యదా తు విదితం తత్త్వం పరం బ్రహ్మ సనాతనమ్ । తదైకదండం సంగృహ్య సోపవీతాం శిఖాం త్యజేత్" జ్ఞానికి సంన్యాసబోధకములగు పై నుదహరించబడిన శ్రుతులకు విరోధము వాటిల్లును. కాన అజ్ఞాని యగు ముముక్షువునకు

గీ॥ యదా హి నేన్ద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే ।
సర్వసంకల్పసంన్యాసీ యోగారూఢ స్తదోచ్యతే ॥ ॥౪॥

పదవిభాగము:— యదా- హి- న- ఇంద్రియార్థేషు- న- కర్మసు- అనుషజ్జతే- సర్వసంకల్పసంన్యాసీ- యోగారూఢః- తదా- ఉచ్యతే ॥ ॥౪॥

ప్రతిపదార్థము:— యదాహి = ఏసమయమునందు; యోగీ = (ఈపదమధ్యాహార్యము) సమాహితాంతఃకరణముకల యోగి; ఇన్ద్రియార్థేషు = శబ్దస్పర్శరూపరసగంధరూపములగు విషయములయందు; నానుషజ్జతే = కర్తవ్యత్వబుద్ధిని చేయడో; కర్మసుచ=నిత్యనైమిత్తిక కామ్యప్రతిషిద్ధకర్మలయందు; నానుషజ్జతే = కర్తవ్యత్వబుద్ధినిచేయడో; తదా = అట్టిసమయమున; సర్వసంకల్పసంన్యాసీ = ఇహాముత్రార్థకామహేతువులగు నిఖిలసంకల్పములను సంన్యసించుస్వభావముకల; సః = (ఈపదమధ్యాహార్యము) అట్టియోగి; యోగారూఢః = పొందబడిన యోగముకలవాడని; ఉచ్యతే = చెప్పబడుచున్నాడు. ॥౪॥

కర్మలను బోధించునవి యావజ్జీవమగ్నిహోత్రమునుబోధించు శ్రుతులు. ఆరూఢునకు సంన్యాసమును బోధించునవి సంన్యాసబోధక శ్రుతులని వ్యవస్థ గ్రహింపనగును. 'యదహరేవవిరజేత్తదహరేవప్రవ్రజేత్' ఇత్యాదిశ్రుతివిహితసంన్యాసమునం దధికారులు వైదికకర్మానధికారులగు జడులు, జాత్యంధులు, మూగవారలు. వారల నుద్దేశించియే సంన్యాసమును పై శ్రుతులుబోధించుచున్నవి. విద్వాంసునకు సంన్యాసము నాశ్రుతులు బోధించుటలేదు- మరేమనిన? 'విద్వాన్యజతే' ఇత్యాదిశ్రుతులు విద్వాంసునకు కర్మలనే విధించుచున్నవి. కాన సంన్యాస విధాయక శ్రుతులు జడజాత్యంధమూకాది పరములు. "యావజ్జీవ మగ్నిహోత్రం జుహోతి" ఇత్యాది శ్రుతులు విద్వత్పరములుగ సమన్వయించిన యుభయ శ్రుతులకు విరోధమువాటిల్లనందున విద్వాంసునకు సంన్యాసము నంటకట్టుట యుక్తము కాదని శంకింపజనదు.

వేదశాస్త్రాధ్యయనము లేని జడజాత్యంధమూకాదులకు "పరీక్ష్య లోకా న్కర్మచితా న్బ్రాహ్మణో నిర్వేదమాయాత్" అను శ్రుత్యుక్తరీతిని లోకములు కర్మసంపాదితములు, అనిత్యములు, స్వల్పఫలములు కలవి. మిథ్యాభూతములు అను జ్ఞానము సంభవించనందున యిట్టి జ్ఞానము కల "బహి స్స్యాత్రం త్యజేద్బుధః" అని శ్రుత్యుక్తరీతిగ విద్వాంసునకే సంన్యాసమునం దధికారము గన్పట్టుచున్నందున సంన్యాస విధాయకశ్రుతులచే జెప్పబడు సంన్యాసము విద్వాంసునకే (బ్రహ్మవేత్తకే) యని యొప్పుకొనవలయును. అట్లగుటచే సంన్యాసము, కర్మయోగము ఉభయము విద్వాంసునకే యగుచో యారెండును యొకనికే పొసగనందున సంన్యాసకర్మయోగములను బోధించు శ్రుతులకు విరోధము తప్పదని శంకింపజనదు. "విద్వాన్యజతే" ఇత్యాది శ్రుతిబోధితవిద్వాంసుడు వేదశాస్త్రార్థతత్ప్రయోగప్రాయశ్చిత్తములు తెలిసినవాడు. అట్టివాడగు విద్వాంసునకే కర్మవిధి "జ్ఞాత్వా నైష్కర్మ్య మాచరేత్" తస్మా జ్జ్ఞానం పురస్కృత్య సంన్యసే దిహ బుద్ధిమాన్ । అహ మేవాక్షరం బ్రహ్మ వాసుదేవాఖ్య మవ్యయమ్ ॥ ఇతి భావో ధ్రువో యస్య తదా భవతి భైక్షభుక్ । యదా తు విదితం తత్త్వం" ఇత్యాది శ్రుతిస్మృతిశతముచే బ్రహ్మవేత్తకే సంన్యాసము కర్తవ్యమని సిద్ధమగుచున్నందున సంన్యాస, కర్మవిధాయక శ్రుతులు భిన్నపురుషాధికారికములగుటంజేసి యారెండుశ్రుతులకు విరోధము వాటిల్లదను యాశయముచేతనే శ్రీకృష్ణపరమాత్మ ఆరురుక్షువునకు కర్మయోగమును, ఆరూఢునకు సంన్యాసమును 'ఆరురుక్షో ర్మునే ర్యోగం కర్మ కారణ ముచ్యతే । యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే ॥ " అని బోధించెను. ॥౩॥

పరమార్థప్రపా:— శుద్ధముకాని చిత్తము విక్షేపజనకమగుటవలన కర్మవలన చిత్తశుద్ధి సంభవించుటచే యమనియమాది సోపానక్రమమున ఊర్ధ్వగతిని పొందనిచ్ఛయించిన పురుషునకు కర్మ చిత్తశుద్ధిజనకము. అట్టి వా డారూఢావస్థను పొందినచో ధ్యాననిష్ఠునకు జ్ఞానపరిపాకము నిమిత్తము శమము (విక్షేపోపరమము) కారణము. ॥౩॥

శాంకరభాష్యమ్:—

(1) అథేదానీం కదా యోగారూఢో భవతీత్యుచ్యతే । యదా సమాధీయమానచిత్తో యోగీ హీన్ద్రియార్థేషు ఇంద్రియాణా మర్థాశ్శబ్దాదయస్తే ష్వింద్రియార్థేషు కర్మసు చ నిత్యనైమిత్తికకామ్యప్రతిషిద్ధేషు ప్రయోజనాభావబుద్ధ్యా నానుషజ్జతేఽనుషంగం కర్తవ్యతాబుద్ధిం నకరోతీత్యర్థః । సర్వసంకల్పసంన్యాసీ సర్వా న్సంకల్పా నిహాముత్రార్థకామహేతూ న్సంన్యసితుం శీలమస్యేతి సర్వసంకల్పసంన్యాసీతి యోగారూఢః ప్రాప్తయోగ ఇత్యేత త్తదా తస్మిన్కాల ఉచ్యతే । సర్వసంకల్ప సంన్యాసీతివచనా త్సర్వాంశ్చ కామాన్సర్వాణిచ కర్మాణి సంన్యసే దిత్యర్థః ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(1) ఇంతకు పూర్వమందు యోగప్రాప్తి కుపాయము చెప్పబడెను. అనంతరమున నిపుడేసమయమున యోగారూఢుడగు నను శంకను తొలిగించుటకు శ్రీకృష్ణపరమాత్మ చెప్ప మొదలిడెను. ఏసమయమున యోగి సమాహితాంతఃకరణుడై శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములయందును, నిత్యనైమిత్తిక కామ్యప్రతిషిద్ధ కర్మలయందును, ప్రయోజనము లేదు. అను బుద్ధిచే కర్తవ్యతాబుద్ధిని పొందడో అనగా శబ్దాదివిషయములు ప్రయోజనకారులు కావనియు,నిత్యనైమిత్తికాదికర్మలవలన ప్రయోజనములేదనియు, జ్ఞానమున్నచో నాకర్మములు చేయదగినవనియు, శబ్దాదివిషయములు తెలిసికొనదగినవనియును జ్ఞానము కలుగదు. అట్టి జ్ఞానము లేనివాడై (యుండునో) అట్టిసమయమున నిహాముత్రార్థకామములకు హేతువులగు సర్వసంకల్పములను సంన్యసించు స్వభావముకలవాడై యోగారూఢు డని (పొందబడినయోగముకలవాడని) చెప్పబడుచున్నాడు. ఈ శ్లోకమున "సర్వసంకల్పసంన్యాసీ" అని చెప్పుటవలన అన్ని కోరికలను, సర్వకర్మలను సంన్యసింప (పరిత్యజింప) వలెనని యర్థము సిద్ధించుచున్నది. అనగా సర్వకార్యములకు కారణము కామము. అట్టికామమునకు మూలము సంకల్పము. అట్టి మూలమగు సంకల్పమును ఛేదించినచో కాముడు జనించడు. కాముడుజనించినచో కామకార్యమగు కర్మప్రవృత్త్యాదు లప్రయత్నముగనే సిద్ధించునని భావము.

— ♦ ౬వ అధ్యాయము — ౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ఎపుడు యోగారూఢుడగునను శంకను తొలగించుటకు 'యదాహి' అని చెప్ప మొదలిడెను.

ఏచిత్తసమాధానకాలమున శబ్దస్పర్శరూపరసగంధాములయందు, నిత్యనైమిత్తికకామ్యలౌకికప్రతిషిద్ధ కర్మలయందు "నానుషజ్జతే" అభినివేశమును పొందడో, అనగా శబ్దాదులు.నిత్యనైమిత్తికాది కర్మలు మిథ్యయను జ్ఞానముచేతను, ఆత్మ అకర్త, అభోక్త, పరమానందాద్వయస్వరూపము అను జ్ఞానముచేతను శబ్దాదులయందు, నిత్యనైమిత్తికాదికర్మలప్రయోజనము లేదను బుద్ధిచే "నేను నిత్యనైమిత్తికాదికర్మలకు కర్తను, నాకు శబ్దాదులు భోగ్యములు" అను యభినివేశమును పొందడో అట్టి సమయమున శబ్దాదులందు నిత్యనైమిత్తికాదికర్మలయం దభినివేశము లేమింజేసి "ఈకర్మ నాచే జేయదగినది. ఈఫలము నాచే ననుభవింపదగినది." అనెడి సంకల్పరూపమగు మనోవృత్తులను త్యజించువాడగును. అట్టి సమయమున యట్టి త్యాగి సమాధ్యారూఢుడని చెప్పబడును.

శంకరానందీయము;— బాహ్యోపరమణ మనెడి యొక శమమునే సాధనముగ గైకొని యోగారోహణ

శాంకరభాష్యమ్.—

(2) సంకల్పమూలా హి సర్వే కామాః- 'సంకల్పమూలః కామో వై యజ్ఞాస్సంకల్పసమ్భవాః । కామ ! జానామి తే మూలం సంకల్పాత్త్వం హి జాయసే ॥ నత్వాం సంకల్పయిష్యామి తేన మే న భవిష్యసి' ఇత్యాదిస్మృతేః । సర్వకామపరిత్యాగే చ సర్వకర్మసంన్యాసస్సిద్ధో భవతి 'స యథాకామో భవతి తత్క్రతుర్భవతి యత్క్రతుర్భవతి తత్కర్మ కురుతే' ఇత్యాది శ్రుతిభ్యః, 'యద్యద్ధి కురుతే కర్మ తత్తత్కామస్య చేష్టితమ్' ఇత్యాది స్మృతిభ్యశ్చ న్యాయాచ్చ. న హి సర్వసంకల్పసంన్యాసే కశ్చి త్స్పన్దితుమపి శక్తః । తస్మాత్సర్వసంకల్పసంన్యాసీతి వచనా త్సర్వా న్కామా న్సర్వాణి కర్మాణి చ త్యాజయతి భగవాన్ ॥ ॥౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"సంకల్పమూలః కామో వై యజ్ఞా స్సంకల్పసంభవాః । కామ! జానామి తే మూలం సంకల్పా త్త్వం హి జాయసే । నత్వాం సంకల్పయిష్యామి తేన మే న భవిష్యసి" కాముడు సంకల్పమువలన జనించును. యజ్ఞములు సంకల్పమువలన జనించును. ఓకాముడా । నీవు జనించుటకు కారణము నేనెరుగుదును. నీవు సంకల్పమువలననే జనించెదవు. నిన్ను నేను సంకల్పించను. అందుచే నీవు(నాకు) జనింపవు. అనెడి స్మృతివలన కాముడు సంకల్పమువలనజనించునని స్పష్టమగుచున్నది. సర్వకామములను పరిత్యజించినచో సర్వకర్మసంన్యాసము సిద్ధించును. "స యథాకామో భవతి తత్క్రతుర్భవతి యత్క్రతు ర్భవతి తత్కర్మ కురుతే"అజ్ఞానియెట్టి కోరిక కలవాడగునో అట్టి కోరిక కనుగుణమగు సంకల్పముకలవాడగును. ఎట్టి సంకల్పము కలవాడగునో అట్టికర్మల నాచరించునని బోధించు శ్రుతివలనను, "యద్యద్ధి కురుతే కర్మ తత్తత్కామస్య చేష్టితమ్" ఏ యే కర్మల నాచరించునో అదంతయు కాముని చేష్టితమే అనుస్మృతివలన కామమువలననే కర్మలను చేయునని సిద్ధించుచున్నది. సుషుప్తియం దేసంకల్పము లేకుండేసి యెవడును చలించుటకు సమర్థుడుకాడు. కాన లౌకిక, వైదిక, కర్మాభావము సిద్ధింపవలయునవిన సర్వసంకల్పసంన్యాసమే హేతువు. అను న్యాయమున కర్మమాత్రము కామచేష్టిత మనుట యందు ప్రమాణము. కాన, శ్రీకృష్ణపరమాత్మ 'సర్వసంకల్పసంన్యాసీ' అను వాక్యమువలన సర్వకామములను, సర్వకర్మలను విడిపించుచుండెను. అనగా యోగారూఢు డేకామములు, ఏకర్మలు లేనివాడై యుండవలెనని యాశయము. ॥౪॥

..మ జేయు యతికి యెపుడు యోగారూఢత్వము సిద్ధించును? అను శంకను 'యదాహి' అను శ్లోకముచే తొలగించుచుండెను. 'ద్రవ్యగుణకర్మాదులు మంచివి' అను బుద్ధులనెడి సత్వవిషయకసంకల్పములను పరిత్యజించుస్వభావముకలవాడు "సర్వసంకల్పసంన్యాసీ" అని యనిపించుకొనును. అనగా "సంకల్పమూలాః కామా వై యజ్ఞాస్సంకల్పసంభవాః" కామములు సంకల్పమువలన జనించును. (యజ్ఞములు సంకల్పసంభవములు) అను స్మృతివలన యే సంకల్పములవలన వైషయికకామములు జనించునో అధిష్ఠానమగు యాత్మ యాథాత్మ్యజ్ఞానముచే ఆరోపితము కనుకనే మిథ్యాభూతములు శుక్తిరజతాదులవలె యవభాసనములగు ద్రవ్యాదులయందు సమీచీనత్వబుద్ధు లనెడి అట్టిసంకల్పములు జనింపవు. అట్టివాడు ప్రత్యగ్దృష్టిచే-సర్వము బ్రహ్మమాత్రస్వరూపమగుటవలన ఆశ్రయరహితమగు సర్వసంకల్పములను సన్యసించును. అట్టి "సర్వంబ్రహ్మ" అను సర్వత్ర బ్రహ్మదర్శనశీలుడు, బ్రహ్మవేత్త యగు యతి యేకాలముసందు ఇంద్రియార్థములగు భిక్షాటనాదులయందు, దృష్ట మగు శబ్దస్పర్శరూపాదులందు, ఒకానొక పూర్వసంస్కారముచే.

గీ॥ ఉద్ధరే దాత్మనాఽఽత్మానం నాత్మాన మవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః॥ ॥౫॥

పదవిభాగము:— ఉద్ధరేత్ - ఆత్మనా - ఆత్మానం - న - ఆత్మానం అవసాదయేత్ - ఆత్మా - ఏవ - హి - ఆత్మనః - బంధుః - ఆత్మా - ఏవ - రిపుః - ఆత్మనః । ॥౫॥

ప్రతిపదార్థము:— సంసారసాగరే నిమగ్నం = (ఈపదము అధ్యాహార్యములు) సంసారసముద్రము నందు మునిగియున్న; ఆత్మానం = ఆత్మను; ఆత్మనా = ఆత్మచేతనే; (తనచేతనే) ఉద్ధరేత్ ఉత్ హరేత్ = మీదుగ లేవతీయవలెను.) అనగా యోగారూఢమైనదానినిగ చేయవలెను; ఆత్మానం = ఆత్మను; నావసాదయేత్ = (సంసారసాగరమునందు) మునుగుదానినిగ చేయరాదు; హి = ఏకారణమువలన; ఆత్మైవ = ఆత్మయే; ఆత్మనః = ఆత్మకు (తనకు); బంధుః = బంధువు; ఆత్మైవ = ఆత్మయే; ఆత్మనః = తనకు; రిపుః = శత్రువు. ॥౫॥

కర్తవ్యముగ ప్రాప్తమైన స్నానశౌచాదికర్మలయందు "భోక్తృభోగ్యభోజనములు, కర్తృకారణకార్యములు మిథ్య" అను బుద్ధిచే ఆసక్తిని చేయఁడు. అనగా నేను భుజించుచుంటిని, నేనుచేయుచుంటిని అనెడి భోక్తృకర్తృతాదాత్మ్యప్రతిపత్తిని చేయఁడు. మరేమి చేయు ననిన: అసంగుడై, ఉదాసీనుడై, అంతట సాక్షిభూతుడై యుండును.

లేక ప్రాచీనసంస్కారానురూపప్రవృత్తిరూపానుషక్తిని చేయఁడు. అనగా ప్రవృత్తి కామమువలన జనించును. కామము సంకల్పమువలన జనించును. శబ్దాద్యాశ్రయములయందు మిథ్యాత్వదర్శనముచే సర్వసంకల్పములు సంన్యస్తమగుటవలన కారణములేనిచో కార్యము సంభవింపదను న్యాయముచే విద్వాంసునకు శబ్దస్పర్శరూపరసగంధములయందు, కర్మలయందున్ను అనుషంగము లేకుండుటయుక్తమే.

లేక - అధిష్ఠానాజ్ఞానదోషముచే శుక్తియందు రజతజ్ఞానమువలె నిర్విశేషము అద్వితీయము నగుపరబ్రహ్మమందు ఆత్మాజ్ఞానముచే ఘటపటాదివిపరీతప్రత్యయములు సంభవించును. అట్టి విపరీతప్రత్యయముల నన్నిటిని చిద్వృత్తిచే బ్రహ్మమునందు లయింపచేసికొనుటకు తగు స్వభావముకల బ్రహ్మవేత్త "సర్వసంకల్పసంన్యాసీ" అని యనుపించుకొనును. అనగా విజాతీయప్రత్యయములను ప్రవిలాపన జేయుచు సజాతీయప్రత్యయావృత్తిని చేయు బ్రహ్మవేత్త "సర్వసంకల్పసంన్యాసీ" అని యనుపించుకొనునని యర్థము.

సర్వత్ర బ్రహ్మమాత్రగ్రహణస్వభావముకల బుద్ధివృత్తియొక్క స్థిరీభావదశయందు ఆభాసమాత్రమువలన ప్రతీయమానము లగు విషయములయందు, కర్మలయందు, చక్షురాదీంద్రియములచే ఆయావిషయగ్రహణ కర్మలయం దనుషక్తిని చేయడో, (అనుషక్తి యనగ అకస్మాత్తుగ దృష్టార్థానురూపముగ తిరిగి వృత్తియొక్క పరిణతియే) దానిని చక్షురాదీంద్రియములచే గ్రహింపకుండ దృష్టవిషయములను, తద్వృత్తిద్రష్టను త్రిప్పి బ్రహ్మమునందు ప్రవిలాపనచేయుచు ద్రష్టృదర్శనదృశ్యభేదభిన్నమగు సర్వప్రపంచమును బ్రహ్మమాత్రముగ నెపుడుచూచునో అపుడు యోగారూఢుడని చెప్పబడును. సర్వమునకు, తనకును నప్రతిబద్ధమగు బ్రహ్మమాత్రాకారవృత్తి యోగమనఁబడును. అట్టి యోగమునం దారూఢుడు యోగారూఢు డనఁబడును. ఇట్టివాడే స్థితప్రజ్ఞుడు. జీవన్ముక్తుడు అని పండితులు పరస్పరము చెప్పుకొనెదరు. "విజాన న్విద్వాన్ భవేత నాతివాదీ ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియావాన్" అను శ్రుతిప్రసిద్ధుడీ స్థితప్రజ్ఞుడే యని సూచించుట కీశ్లోకమున "హి" అను శబ్దము ప్రయోగింపబడెను. ॥౪॥

పరమార్థప్రపా:— "యదా హి" అను శ్లోకముచే యోగారూఢుని స్వరూపమును జెప్పుచుండెను. ఏకాలమున శబ్దాదివిషయములయందు, కర్మలయందును అప్రయత్నముగ ననుషక్తిని పొందడో కేవలము కర్మేంద్రియనిరోధమాత్రమే కాక సర్వవిషయభోగములకు కారణమగు సర్వసంకల్పములను ఎవడు పరిత్యజించునో అట్టిసమయమున వాడు యోగారూఢు డని చెప్పబడును. ఇతరుడు యోగారూఢుడు కాడు. ॥౪॥

శాంకరభాష్యమ్:—

యదైవం యోగారూఢస్తదా తేనాత్మాఽఽత్మనోద్ధృతో భవతి సంసారా దనర్థజాతా దతః— ఉద్ధరే త్సంసారసాగరే నిమగ్న మాత్మనాఽఽత్మానం తత ఉత్ ఊర్ధ్వం హరే దుద్ధరే ద్యోగారూఢతా మాపాదయే దిత్యర్థః । నాత్మాన మవసాదయే న్నాధో నయే న్నాధో గమ యేత్ । ఆత్మైవ హి యస్మా దాత్మనో బన్ధుః । నహ్యన్యః కశ్చి ద్బన్ధు ర్య స్సంసారముక్తయే

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పూర్వోక్తవిధముగ నెపుడు యోగారూఢుడగునో యపుడు అనర్థసంకులమగు సంసారము నుండి తనచేదానుద్ధరింపబడును. కానసంసారసాగరమగ్నుడగుతనను తానే యుద్ధరించుకొనవలెను. (అనగా దనకు యోగారూఢత్వమును సంపాదించుకొనవలెనని యర్థము.) ఆత్మావసాదనము చేయరాదు. (అనగా యాత్మను అధోగతిపాలుచేయరా దని యర్థము.) సంసారమునుండి విని

—: ౬వ అధ్యాయము — ౫ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

ఎవ దేసమయమున యోగారూఢు డగునో అట్టి సమయమున నట్టివానిచే యాత్మ సంసారానర్థ సముదాయమునుండి నుద్ధృతమగును. కాన వివేకయుక్తమగు మనస్సుచే సంసారసముద్రమునందు మునిగిన జీవన రూపమగు తననుసంసారసముద్రమునుండి యుద్ధరించుకొనవలెను. అనగా విషయాసక్తిపరిత్యాగ పూర్వకముగా యోగారూఢత్వమును పొందించవలెను, కాని విషయాసక్తిచే జీవస్వరూపమును తనను సంసార సముద్రమున మునుగునటులు జేయరాదు. మనస్సే సంసారబంధనమునుండి మోచకమగుటచే తనకు బంధువు. ఇతరుడుకానేరడు లౌకికబంధువు స్నేహానుబంధముచే బంధహేతువేకాని బంధమోచకుడు కాడు పట్టుకాయయందు ప్రవేశించి యచటనే యుండి బంధింపబడు పట్టుపురుగువలె మనస్సే విషయబంధక మగుటంజేసి తనకు శత్రువు. బాహ్యశత్రువుకూడ మనఃప్రయుక్తుడగుటచే మనస్సే జీవునకు శత్రువు ॥౫॥

శంకరానందీయము:— ముముక్షువు దుర్లభమగు మనుష్యదేహమునుపొంది, మరియు సదసద్వివేక యోగ్యమగు దుర్లభమైన బ్రాహ్మణదేహమునుపొంది తన యభిప్రాయానుసారమనుష్ఠింపబడిన శ్రౌతస్మార్తాది సత్కర్మలచేతను, భక్తిచేతను, ప్రసన్నునిగ జేసికొనిన పరమేశ్వరుని యొక్క యనుగ్రహముతో గూడి, శమదమాదిసాధనసంపత్తిచే సద్గురువువలన శ్రవణమననములనాచరించి "బ్రహ్మైవాహం" అని స్వానుభవముచే బ్రహ్మస్వరూపమును దెలిసికొని యోగారూఢుడైనవాడై చిదేకరసబ్రహ్మస్వరూపముచే నెప్పుడుండునో అపుడతడు సంసారదుఃఖసముద్రమున మునిగిన తనను తానే యుద్ధరించి మోక్షసామ్రాజ్యము నందు తనను స్థాపన జేయనవాడగును కాన బ్రాహ్మణాదులకు తమకుగల మనుష్యత్వము యొక్కయు, బ్రాహ్మణత్వముయొక్కయు, వివేకముయొక్కయు, సాఫల్యముకొరకు సర్వమును సంన్యసించి ప్రయత్నపూర్వకముగ సంసారసాగరనిమగ్నమగు ఆత్మయొక్క సముద్ధరణ మవశ్యము కర్తవ్యమని 'ఉద్ధరే దాత్మ నాత్మానం" అను శ్లోకముచే జెప్పుచుండెను. పుత్రమిత్రకళత్రాదివిషయకమహా మోహమను వడి యావర్త శతములతో వ్యాకులమైనట్టియు, కామక్రోధలోభాహంకారాది చిత్తవికారము లనెడి మహా గ్రాహముల (మొసళ్ల)తో సముజ్జృంభితమైనట్టిన్ని, అనేక విధములగు మహారోగములనెడి తిమితిమింగిలములకోట్లచే విరాజిల్లునట్టిన్ని, అశనాపిపాసలనెడి మహా గాలునిచే నుద్వేల్లితమైనట్టిన్ని, ఆధ్యాత్మికాధిదైవికాధిభౌతికము లనెడి తాపత్రయరూపంబైన నిబిడబడబానలముయొక్క జ్వాలామాలికలచే చుట్టువారుకొనబడినట్టిన్ని, స్వేష్టజననాశముచే బయలువెడలిన ప్రలాపములనెడి మహాధ్వనిచే విఘూర్ణితంబైనట్టిన్ని, నిత్యనిరంతరము వాసనాశైవాలపటలముచే వ్యాప్తమైనట్టిన్ని విషయములనెడి విషముచేపరిపూర్ణమైన సంసారార్ణవమందు "నిమగ్నం" జన్మమృత్యుజరాదిదుఃఖముచే "హతోఽస్మి" అని ఆక్రోశనము జేయుచున్న తనను శ్రద్ధా భక్తులచే సమారాధితమైన పరమేశ్వరుని యొక్క యనుగ్రహము కలిగినట్టిన్ని, సద వది

శాంకరభాష్యమ్—

భవతి । బన్ధురపి తావన్మోక్షం ప్రతి ప్రతికూల ఏవ స్నేహాదిబన్ధనాయతనత్వాత్తస్మాద్యుక్త మవధారణ మాత్మైవ హ్యాత్మనో బన్ధురితి । ఆత్మైవ రిపుశ్శత్రు ర్యోఽన్యోఽపకారీ బాహ్య శ్శత్రుస్సోఽప్యాత్మప్రయుక్త ఏవేతి యుక్తమేవావధారణ మాత్మైవ రిపు రాత్మన ఇతి ॥౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ర్ముక్తుడగుటకై తనకు తానే బంధువగును. కాని యితరుడెవడును బంధువు కానేరడు. లౌకిక బంధువు కూడ స్నేహాదిబంధనమునకు కారణమగుటవలన మోక్షమువిషయమై ప్రతికూలుడే యగును. కాన "ఆత్మైవ హ్యాత్మనో బంధుః" అను స్థలమున యవధారణార్థకమగు "ఏవ"

వేకము శమము దమము మొదలైన సాధనములు గలిగినట్టివాని. శ్రవణాదులచే జనించిన యాత్మజ్ఞానముకల తనచేతనే ఉద్ధరింపబడును. ఆనయుద్ధరణయందు పైజెప్పబడిన లక్షణములుగల తానే యుత్తమమైన సాధనము. మరి యితరసాధన మేమియు లేదు. పైజెప్పబడిన సాధకతమము సిద్ధించినపుడే సాధనాంతరము, కార్యము సిద్ధించును. సాధకతమమే సిద్ధించనిచో సాధనాంతరము కార్యము సుతరాం సిద్ధింపదు. కాన నేర్పరి యగు ముముక్షువు పైనజెప్పబడిన లక్షణముగల తనచేతనే స్వోద్ధరణము చేయనగును. మహాజ్వరాదిప్రచండరోగదుఃఖమునందుమునిగిన తనను ప్రతికూలమైన యపథ్యాదులను విడిచి దివ్యౌషధపథ్యసేవననిరతుడై స్వయముగ తానే ప్రయత్నపూర్వకముగ రోగమునుండి ఎట్లు యుద్ధరించుకొనునో అట్లే ఆపస్తంబమహర్షిచే జెప్పబడిన క్రోధాదిదుర్గుణములను తత్కార్యములను వదలి ప్రతికూలసర్వకర్మలను సన్యసించి, అమానిత్వాదాంభికత్వాద్యాత్మగుణముల సేవచే సద్గురుసన్నిధియందు శ్రవణాదుల నాచరించి దానిచే నాత్మజ్ఞానమునుపొంది యోగారూఢుడుడై తనను తానే సంసారసాగరమునుండి యుద్ధరించుకొనవలెను.

ఆత్మోద్ధరణమనగ అవిద్యాతత్కార్యసంబంధలేశరహితమగు సచ్చిదానందైకరసస్వరూపముచే నవస్థానమే. ఇదియే స్వస్వరూపముచే నవస్థానరూపమగు యాత్మయొక్క మోక్షము. అట్టిస్వస్వరూపేణా స్థానరూపమగు మోక్షమునే నిరంతరబ్రహ్మయోగనిష్ఠచే ముముక్షువు సంపాదింపవలయును. అట్లు కాక అనాద్యవిద్యావాసనావశవర్తియై బహిర్ముఖుడై రోగి జిహ్వాదోషవేగవశవర్తియై తన యారోగ్యమునకు విరుద్ధమగునట్టి యపథ్యవస్తువులను సేవించి తనను తానే నశింపజేసుకొనునట్లు బాహ్యవాసనలచే ఆత్మతరణప్రతికూలమగు బహిఃప్రవృత్తి నవలంబించి తనను తానే నశింపజేసుకొనును. అట్లు నశింపజేసుకొనక "వాచం యచ్ఛ మనో యచ్ఛ యచ్ఛ ప్రాణేన్ద్రియాణి చ । ఆత్మాన మాత్మనా యచ్ఛ నభూయః కల్పసేఽధ్వనః" అను న్యాయముచే వాగాదిసర్వేంద్రియములను, మనస్సును, ప్రాణమును నియమనముచేసి అనగా వాగాదీంద్రియములు శబ్దాదిబహిర్విషయములయందు ప్రవేశింపకుండగ జేసి స్వోద్ధరణమునే జేయవలయును.

బురదయందు దిగబడిన గజము మొదలగు పశువులను యితరగజాదు లుద్ధరించినటుల తన భార్యపుత్రాదిబంధువులే కన్యాదానము, శ్రాద్ధాదులు మొదలగువాటిచేతనే యుద్ధరించెదరు. తనకు ప్రయాసమెందులకు ? అను శంకను "ఆత్మైవ" అను దానిచే తొలిగించుచుండెను.

తన యజ్ఞానముచే జననమరణదుఃఖప్రవాహమునందు మునిగి యాధ్యాత్మికాదితాపత్రయాగ్నిచే సంతప్యమానమైన తనకు (ఆత్మకు) తానే (ఆత్మయే) "బంధుః" "అనగా బధ్నాతీతిబంధుః" సంసారదుఃఖమునుండి విడిపించి నిరతిశయమోక్షసుఖముచే బంధించునది గాన ఆత్మయే "బంధుః" అని యనుపించుకొనును. ఆత్మయే సంసారదుఃఖసముద్రతారకమని యాశయము. రోగి తాను పథ్యాదిసేవచేయక యితరకృతపథ్యౌషధసేవచే తనరోగ మెటుల నివర్తింపదో అట్లే పుత్రాదికృతకన్యాదానాదుల కవిషయుడు కాన

శాంకరభాష్యతత్త్వబోధిని:—
కారముతగును. అపకారియగు బాహ్యశత్రువుగూడ యాత్మప్రయుక్తుడే గాన తననుద్ధరించు కొనని చో తానే తనకు శత్రువగునని "ఆత్మైవ రిపురాత్మనః" అను స్థలమునం దవధారణార్థక మగు "ఏవ" కారమును యుక్తమే. ॥౫॥

తాను స్వయముగ శ్రవణమనననిదిధ్యాసనలనాచరింపనిచో పుత్రాదికృతకర్మలచే తాను తరింపడు. తాను తరింపకపోవుటయే కాక పుత్రాదులు స్నేహాస్పదులగుటచే బంధహేతువులే యగుదురు ముక్తిహేతువులు కారు. కనుకనే గీతయందు "ఆత్మైవ హ్యాత్మనో బంధుః" అనుచోట "ఆత్మైవ" అని అవధారణార్థకముగ "ఏవ" అను శబ్దము ప్రయోగింపబడెను. ఇట్లు ఏవకార మవధారణార్థ మగుటవలన ఆత్మయే (తానే) ఆత్మకు (తనకు) బంధువు. ఇతరుడెవడును కాడని తేలిన యాశయము. తన క్షుత్పిపాసాదులు యితరుల భక్షణోదకపానాదులచే నివర్తింపక తనచే నాచరింపబడిన భక్షణోదకపానాదులచే నివర్తించినటుల తనచే నాచరింపబడిన శ్రవణాదులచేతనే తాను తరించునుకాని, యితరులచే నాచరింపబడిన సుకృత విశేషములచే తాను తరింపడని యాశయము. కనుకనే "ఏతై రుపాయై ర్యతతే యస్తు విద్వాంస్తస్యైష ఆత్మా విశతే బ్రహ్మధామ" శ్రవణమననాద్యుపాయములచే నెవడు ఆత్మస్వరూపమును తెలిసికొనునో వాడే ముక్తుడగునని యీ గీతయందుండు "హి" అను శబ్దము ద్యోతన చేయుచున్నది.

ఆత్మనుగూర్చి యాత్మయే బంధువగుచో తనకంటె నితరమగు వారందరు శత్రువులే యనియు ఆత్మ యెపుడను బంధువే యనియు సిద్ధమగుచున్నది. అట్లగుచో బంధువగు తాను తనకెన్నడు నపకారి కాడు. అట్లయిన యందరికి ముక్తి సిద్ధమే యని శంకింపజనదు. తన యుద్ధరణకొఱకు యత్నమును జేయని బహిర్ముఖుడు తనకు తానే శత్రువగు నని "ఆత్మైవ రిపు రాత్మనః" అని చెప్పుచుండెను.

'శాన్తో దాన్తః' ఇత్యాదిశ్రుతివిహితమగు శాంత్యాదులచే ఆత్మోద్ధరణకొఱకేయతి సమాధినిష్ఠ ననుసరింపడో జిహ్వాదోషముచే నపథ్యమును జేయు రోగి తనకు తానే శత్రు వగునటుల ఆయతి కూడ తనకు తానే శత్రువు. అనగా శమదమాదిసాధనసామగ్రి నవలంబింపక స్వోద్ధరణసాధనమగు బ్రహ్మయోగనిష్ఠయందుండక అనాద్యవిద్యావాసనావేగమువలన విదేహముక్తిహేతువగు జ్ఞానమును నశింపజేయు బాహ్యమునే యెవ డవలంబించునో అట్టి యతి తనకు తానే మారకు డగును. పరుడు బాహ్యకార్యములను కూర్చియే యపకారకుడు కాని ముక్తిని కూర్చి యపకారకుడుకాడు. కనుకనే 'ఆత్మైవరిపురాత్మనః' అనుచోట నిశ్చయార్థముగ "ఏవ" అనునది ప్రయోగింపబడెను, ముక్తికిహేతువగు సర్వాత్మత్వసిద్ధికిబాహ్యాలంబనత్వము విరోధి. అపథ్యమును సేవించు రోగి తనకు తానే నాశకుడైనటుల బాహ్యాలంబన కలవాడు తనకు తానే శత్రువు. యిది ప్రసిద్ధమే యని ద్యోతన చేయుట కిట "హి" అనుపదము ప్రయోగింపబడెను.

శ్రీధరీయము:—విషయములం దాసక్తిని విడచినచో మోక్షము ప్రాప్తించును. విషయములం దాసక్తుడగుచో బంధము ప్రాప్తించును. కాన నీరెంటువిషయములను జక్కగ బరిశీలించి రాగాదిస్వభావమును బరిత్యజింపవలెనని "ఉద్ధరేత్" అను శ్లోకముచే జెప్పుచుండెను.

వివేకయుక్తమగు నాత్మచేతనే తను సంసారమునుండి యుద్ధరించుకొనవలెను. క్రిందికి త్రొక్కవేయరాదు. ఎందువలననిన! మనస్సాంగత్యమును త్యజించిన యాత్మయే ఆత్మకు (తనకు) బంధువు. మనస్సాంగత్యముగల యాత్మయే తనకు శత్రువు. ॥౫॥

పరమార్థప్రపా:—విషయములను పరిత్యజించిన మోక్షము. విషయములయం దాసక్తి యున్నచో బంధము కాన యీరెంటిని లెస్సగ నాలోచించి రాగాదిస్వభావమును త్యజింపవలెనని 'ఉద్ధరేత్' అనుశ్లోకముచే జెప్పుచుండెను. వివేకయుక్తమగు మనస్సుచేజీవరూపన్నుడగు తనను సంసారమునుండి యుద్ధరింపవలెను

గీ॥ బంధు రాత్మాఽఽత్మన స్తస్య యేనాత్మై వాత్మనా జితః।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తే తాత్మైవ శత్రువత్ ॥ ॥౬॥

పదవిభాగము:— బంధుః- ఆత్మా- ఆత్మనః- తస్య- యేన- ఆత్మా- ఏవ- ఆత్మనా- జితః- అనాత్మనః- తు- శత్రుత్వే- వర్తేత- ఆత్మా- ఏవ- శత్రువత్ ॥ ॥౬॥

ప్రతిపదార్థము:— యేన = యే; ఆత్మనా = ఆత్మచే; ఆత్మా = కార్యకరణసంఘాతము; జితః = వశీకృతమో. సః = అట్టి; ఆత్మా = ఆత్మ; ఆత్మనః = తనకు; బంధుః = బంధువు: అనాత్మనస్తు = కార్యకరణసంఘాతమును వశీకరణ మొనరించుకొనని వానికి; ఆత్మైవ = తానే; శత్రువత్ = బహిశ్శత్రువువలె; శత్రుత్వే = శత్రుభావమునందు; వర్తేత = ఉండెడిని. ॥౬॥

శాంకరభాష్యమ్—

ఆత్మైవ బంధు రాత్మైవ రిపు రాత్మన ఇత్యుక్తం, తత్ర కిం లక్షణ ఆత్మనో బంధుః కిం లక్షణో వాత్మనో రిపు రిత్యుచ్యతే— బంధు రాత్మాత్మన స్తస్య తస్యాత్మనః స ఆత్మా బంధుర్యేనాత్మనాత్మైవ జిత ఆత్మా కార్యకరణసంఘాతో యేన వశీకృతో జితేంద్రియ ఇత్యర్థః।అనాత్మన స్త్వజితాత్మనస్తు శత్రుత్వే శత్రుభావే వర్తేతాత్మైవ శత్రువద్యథానాత్మా శత్రురాత్మనోపకారీ తథాత్మాత్మనోఽపకారే వర్తే తేత్యర్థః। ॥౬॥

శాంకరభాష్యతత్త్వబోధని:—

ఆత్మయే బంధువు, ఆత్మయే తనకు శత్రువు అని చెప్పఁబడెను. అందు యేలక్షణములు కలయాత్మ యాత్మకు బంధువు? యే లక్షణములుకలయాత్మ యాత్మకు శత్రువు'' అను శంకను తొలగించుటకు "బంధుః' అని చెప్ప మొదలిడెను.

యెవడు శరీరేంద్రియసముదాయమును స్వాధీన మొనరించుకొనునో అట్టి తానే తనకు బంధువు. శరీరేంద్రియసంఘాతము నెవడు స్వాధీన మొనరించుకొనడో అనగా నెవడజితేంద్రియుడో అట్టివానికి ప్రసిద్ధశత్రువువలె తానే శత్రుభావము నందుండును.

ఇంతియేకాని యిచ్ఛానుసారముగా నాచరింపరాదు. ఎందువలననిన 'మనఏవ మనుష్యాణాం కారణంబన్ధమోక్షయోః' అనున్యాయమున మనస్సే వివేకయుక్తమగుచో మోక్షదాయకమై బంధువగును. మనస్సే రాగాదిస్వభావము కలదగుచో బంధదాయకమై శత్రువగును. ॥౫॥

— ♦ ౬వ అధ్యాయము — ౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ఎట్టిలక్షణములుకల యాత్మ తనకు బంధువు? ఎట్టిలక్షణములుకలయాత్మ తనకు శత్రువు? అను శంకను "బంధుః" అను శ్లోకముచే తొలగించుచున్నాడెను.

వివేకయుక్తమగు మనస్సుచే నెవనిచేత కార్యకరణసంఘాతము జయింపబడెనో అనగా శస్త్రాదులచే కార్యకరణసంఘాతమును జయించినను అట్టి జయము అనర్థదాయకమేకాని మోక్షదాయకము కాదు. కాన నట్లుకాక వివేకయుక్తమగు మనస్సుచే నెవడు కార్యకరణసంఘాతమును జయించునో వాని స్వరూపము ఉచ్ఛృంఖలప్రవృత్తినిరోధకమై తనకు హితవును సమకూర్చునది యగుటచే బంధు వనబడును. యెవని మనస్సుచే కార్యకరణసంఘాతము జయింపబడదో వాని స్వరూపము బాహ్యశత్రువువలె ఉచ్ఛృంఖల ప్రవృత్తిచే తనచేతనే తన కనిష్ట మాచరింపబడుటవలన శత్రు వనఁబడును ॥౬॥

శంకరానందీయము:— పూర్వశ్లోకమునందు తనకు తానే బంధువనియు, శత్రువనియు చెప్పఁబడెను. ఆ విషయమునే "బంధుః" అను యీ శ్లోకమునందు స్పష్టపరచుచుండెను.

ఎవడు బంధకగుణములగు అనాద్యవిద్యావాసనలచేతను, రాగద్వేషాదులచేతను ఇంద్రియపరవశుడై దేహేంద్రియాది ప్రవృత్తినే స్వాభావికమైనదానినిగను, తన కిష్టమైనదానినిగను తలచి సంసారనిమగ్నుడగునో అట్టివానికి-సదసద్వివేకము కలిగినట్టిన్ని, తీవ్రవైరాగ్యము కలిగినట్టిన్ని, మోక్షేచ్ఛచే శ్రవణాదుల నాచరించినట్టిన్ని, తెలియబడినయాత్మ తత్త్వముకలిగినట్టిన్ని, అమానిత్వాదిగుణములతోకూడిన తనచే రాగద్వేషాదులను తిరస్కరించి 'కార్యకరణసంఘాతము (శరీరేంద్రియాదులు) జయింపబడినదైన తనకు తానే బంధువగును. కార్యకరణసంఘాతజయము కార్యకరణప్రవృత్తికి విరోధి యగు గుణముల నాశ్రయించియే చేయనగును. అదియెట్లనిన

(1) దేహము, శిరస్సు కంఠము వీటిని సమానముగ ధరించుటచేతను, ధైర్యముచేతను దేహప్రవృత్తి జయింపబడును.

(2) ప్రాణాయామముచేతను, శాంతిచేతను, ప్రాణప్రవృత్తి జయింపబడును.

(3) వైరాగ్యముచేతను, శాంతిచేతను, ఇంద్రియప్రవృత్తియు, మనఃప్రవృత్తియు, జయింపబడును

(4) సదసద్వివేకవిజ్ఞానము చేతను, తీవ్రమోక్షేచ్ఛచేతను, బుద్ధిప్రవృత్తి జయింపబడును.

(5) బ్రహ్మమునందాత్మభావముచే నహంకారప్రవృత్తి జయింపబడును. ఇట్టి తీరుని దేహేంద్రియాది సంఘాతరూపమగు యాత్మ యెవనిచే వశీకృతమో అట్టివాడుకార్యకరణసంఘాతమును జయించినయాత్మ యనబడును. ఇట్టియాత్మ-పూర్వమునందు చెప్పబడిన నహంకారమమకారావిష్టుడై సంసరణశీలుడైన యాత్మకు (బంధువు) (తారకుడు). యెటుల తారకుడనిన? తనతరణమునకుసాధనమైన జ్ఞానమునకు ప్రతిబంధకము లేకుండునటుల తనచే నాచరింపబడు సమాధినిష్ఠకు ప్రతికూలమైన పూర్వవాసనాకృతమగు కార్యకరణసంఘాతప్రవృత్తిని నిరోధించి సమాధియందే ప్రవర్తించుటవలన బంధువు అనబడును.

ఈచెప్పుటవలన దేహేంద్రియమనోబుద్ధ్యాదు లనుకూలమగుచో సమాధి, జ్ఞానము, మోక్షము సిద్ధించును. ప్రతికూలమగుచో సమాధి జ్ఞానము మోక్షము సిద్ధింపవు కాన దేహేంద్రియమనోబుద్ధ్యాదుల ప్రవృత్తికి నిరోధియగు వైగుణముల నాశ్రయించి ముముక్షువగు యతి యవశ్యము దేహేంద్రియాదిజయము చేయనగునని సూచింపబడెను.

ఎవడు దేహేంద్రియాదులను జయింపడో అట్టివాడు తనకు తానే శత్రువగునని "అనాత్మ స్తుశత్రుత్వే" అను యత్తరార్ధముచే జెప్పుచుండెను.

రోగముకలవాడు రోగమునకు విరోధియగు యపథ్యమును జేసిన తనకు తానే శత్రువగునటుల దేహేంద్రియాదులు తమతమవాసనానురూపమగు ప్రవృత్తిచే సమాధినిష్ఠకు ప్రతికూలమగుచో నిందియప్రవృత్త్యనుసార్యాత్మయు స్వోద్ధరణక్రియకు ప్రతికూలమగు దేహాద్యనుసారియగుటవలనతనకుతానేశత్రువువలెయగును. అనగా అట్టివాడు "నావిరతో దుశ్చరితాత్. యచ్ఛే ద్వాఙ్మనసీ ప్రాజ్ఞః వాచం యచ్ఛ" ఇత్యాదిశ్రుతిస్మృత్యాద్యుక్త మోక్షమార్గమును తిరస్కరించి వాసనానురూపముగ స్వముక్తికి విరోధియగు బహిఃప్రవృత్తి నాశ్రయించుటవలన తనకుతానే శత్రువగుట యుక్తమే. కాన శ్రవణాదిజన్యజ్ఞానముకల ముముక్షువగు యతి విదేహకైవల్యసిద్ధికొఱకు "కర్తృకరణభోక్తృభోగ్యాదిసర్వదృశ్యములు మిథ్య" అను బుద్ధిచేతను, తీవ్రవైరాగ్యముచేతను బంధకారియగుమిథ్యావిషయకమగు బాహ్యప్రవృత్తిని యరికట్టి బ్రహ్మయోగనిష్ఠనే యనుసరించి ప్రయత్నపూర్వకముగ ఆత్మోద్ధరణ మవశ్యము చేయదగును.

"ఉద్ధరే దాత్మనాఽఽత్మానం" అని తనను తానే యుద్ధరింపవలెనని చెప్పుటచే తనకే కర్తృత్వము తనకే కర్మత్వము చెప్పినట్లగును. ఇట్లు చెప్పుట లోకశాస్త్రవిరుద్ధము. ఎవడైన తనభుజములపై తానే యెక్కునా! ఇది విరుద్ధముకాదా? యని శంకింపజనదు. గుణభేదమునాశ్రయించి యొకనికే కర్తృత్వము, కర్మత్వము సంభవించును. అదియెట్లనిన? అజ్ఞానముచే నిర్జనారణ్యమునందు కాని హ్రదమునందుకాని, బురదయందుకాని దిగబడిన తన్ను వివేకియు, చతురుడు యగు తానే స్వయముగ తరుశాఖాదులను

యుపాయముచే పట్టుకొని వాటినుండి యుద్ధరించుకొనునటుల స్వాజ్ఞానముచే సంసారమునందు నిమగ్నమైన తనను తానే శమదమసంన్యాసాదిసాధనసంపత్తిచే శ్రవణమనననిదిధ్యాసనాదుల నాచరించి వాటివలన కలిగిన కూటస్థాసంగచిద్రూపత్వవిజ్ఞానముచే దేహేంద్రియాదిసంబంధరహితునిగ తనను తెలిసికొని తనను కర్తృత్వభోక్తృత్వాది బంధమునుండి విడిపించుకొనును. కాన ఇట్లు ఒకనికే కర్తృత్వకర్మత్వములు గుణభేదముచే ప్రాప్తించుచుండ విరోధ మేమున్నది ? ఏమియు లేదనియే స్పష్టమగుచున్నది. ౬

భాష్యోత్కృష్టదీపిక:— ఆత్మయే ఆత్మకు బంధువు. ఆత్మయే ఆత్మకు శత్రువు అని చెప్పబడెను. యెట్టి లక్షణములుకల ఆత్మ బంధువు? యెట్టిలక్షణములుకల యాత్మ శత్రువు అనుశంకపై 'బంధు.' అని చెప్ప మొదలిడెను. "యే నాత్మనాఽఽత్మైవ జితః, తస్యాత్మన స్స ఆత్మా బంధుః" యెవనిచే కార్యకరణసంఘాతము జయింపబడునో అనగా జితేంద్రియుడై యెవడు శ్రేయోభిముఖుడో యట్టి తానే తనకు బంధువు. "అనాత్మన స్తు" కార్యకరణసంఘాతము నెవడు జయింపడో అట్టివానికి "ఆత్మైవ" తానే తనకంటె యితరుడు తనకెట్లపకారియో యట్లే "శత్రుత్వే వర్తేత" శత్రుభావమునందుండును. ఇట్టి యభిప్రాయముచేతనే మాటిమాటికి యాత్మశబ్దస్వారస్యము వలనను "ఉద్ధరే దాత్మనాఽఽత్మానం" అనుచోట గూడ తనకు తానే బంధువు. తనకు తానే శత్రువు అగుటవలన తానే తనముద్ధరించుకొనవలెనని బోధించెను.

కొంద ఱీరెండుశ్లోకముల కన్యథా వ్యాఖ్యానము వ్రాసియుండిరి. అది యెట్లనిన?

ఇంద్రియార్థములయం దాసక్తి లేనిచో అట్టి సర్వసంకల్పసంన్యాసి కేమి ప్రయోజన మను శంకపై "ఉద్ధరేత్" అని చెప్ప మొదలిడెను.

ఇట యుత్తరార్ధమునందుండు "ఆత్మా" అను పదమును పూర్వార్ధసమన్వయముకొఱ కనుషంగము చేయవలెను. అట్లగుచో "ఆత్మా" పూర్వపూర్వానేకజన్మోపార్జితపుణ్యపుంజపరిపూర్ణ మగు యంతఃకరణము "ఆత్మానం" అంతఃకరణ మనెడి జడాశయమున నిమగ్న మగుటచే సర్వానర్థకారియగు కర్ణమ 'ఆత్మనా' వివేకవైరాగ్యాదిసంపన్నునిచే 'ఉద్ధరేత్' జడాశయమునుండి వేరుపరచవలెను. కాని స్వధర్మములగు కర్తృత్వాదులచే తిరస్కారము చేయరాదు తనయొక్కయు, తనధర్మములయొక్కయు స్థితి ప్రత్యగధీనమగుటవలన తనజీవనభూతము, ఇట్టి యుపకారము నాచరించెడి యంతఃకరణ యుద్ధరణము, తిరస్కారాకరణము న్యాయమే ఇంద్రియార్థములయం దాసక్తుడగుచో "హవిషా కృష్ణవర్త్మేవ" (అగ్ని హవిస్సుచే తృప్తిపడనటుల) కామములు శాంతించనందున ఆయాకామములకు విఘ్నము ప్రాప్తించినచో నాకాముమే క్రోధరూపమును దాల్చుచుండుటచే నెన్నడును సంసారనివృత్తి కాజాలదు. కాన 'ఇంద్రియార్థే ష్వనాసక్తః' ఇంద్రియార్థములయం దనాసక్తుడై అని చెప్పుట యుక్తమే.

లేక 'ఆత్మా' ప్రత్యగాత్మయగు యంతర్యామి "ఆత్మనా" వివేకాదిగుణసంపన్నమైన యంతఃకరణముచే 'ఆత్మానం' పాదమునందు తగులుకొనిన కంటకమును కంటకముచేతనే యుద్ధరించినటుల కర్తృత్వాద్యభిమానకలుషితమైన యంతఃకరణను "ఉద్ధరేత్" కర్తృత్వాద్యభిమానకాలుష్యరహితముగ జేయవలెను. యెందుల కిటుల చేయవలె నను శంకను తొలగించుటకు 'నాత్మాన మవసాదయేత్' అని చెప్పెను. యెంతవరకంతఃకరణమును కర్తృత్వాద్యభిమానకాలుష్యరహితముగ జేయడో అంతవరకు తాను పరమాత్మతో విభక్తమయియే గోచరించును. యెపుడు యంతఃకరణమును కర్తృత్వాద్యభిమానకాలుష్యరహిత మొనరించునో అపుడే తనను పరమాత్మకంటె వేరుగ నీయనివాడగును. కాన పరమాత్మకంటె తనను వేరుచేయరాదు. అంతఃకరణమును కర్తృత్వాద్యభిమానకాలుష్యరహితముగ జేయవలెననియాశయము. అట్లగుచో నొకయంతఃకరణమే యాత్మ కుపకారకము, అపకారక మెట్లగునని శంకింపజనదు. ఒక విషమే (నాభియే) స్వభావమువలన మరణకారియు, గోమూత్రాదివిశేషములచే శుద్ధిజేయబడి యితరపదార్థములతో సమకూర్చబడి యౌషధరూపమై జీవనహేతు వెట్లగుచున్నదో అట్లే యొకమనస్సే స్వభావసహకార

సంపన్నమై వేరగుచు నుపకారకము, అపకారకమునగును. ఈవిషయమునే "ఆత్మైవ హ్యాత్మనో బంధుః" అను యుత్తరార్ధముచే స్పష్టపరచెను. "ఆత్మైవ" అంతఃకరణమే వివేకాదిగుణసంపన్నమై "ఆత్మనః" జీవునకు "బంధుః" బంధధ్వంసము చేయును. అట్లే "ఆత్మైవ రిపు రాత్మనః" వివేకాదిగుణశూన్యమగు యంతఃకరణమే స్వభావము వలన జీవునకు సర్వానర్థబంధహేతు వగుటవలన "రిపుః" శత్రువు అగుచున్నది. 'ఆత్మైవ' బంధుః, "ఆత్మైవ రిపుః" అను రెండుస్థలములందు ఏవకారములను బ్రయోగించు భగవంతుని ఆశయమేమన! యెచట దేవదత్తునకు యజ్ఞదత్తుడు బంధువని చెప్పబడునో, యెచట చైత్రునకు మైత్రుడు వైరియని చెప్పబడునో అచట మిత్రత్వ శత్రుత్వములు చైతన్యమునకా ? లేక అంతఃకరణముకా ? చైతన్యమపరిణామిగాన చైతన్యమునకు బంధుత్వము, రిపుత్వము సంభవింపవు. కాన నారెండును యంతఃకరణమునకే యని చెప్పవలయును. యెందులకనిన: అంతఃకరణము రాగమనెడి వృత్తిరూపమునపరిణమించినపుడు బంధుత్వము, ద్వేషమనెడి వృత్తిరూపమున పరిణమించినపుడు శత్రుత్వము, కాన నంతఃకరణమునకే బంధుత్వమును శత్రుత్వమును, 'బంధుః' అనుశ్లోకముచే స్పష్టపరచుచుండెను.

"తస్యాత్మనః" అట్టిజీవునకు "ఆత్మా" ఏజీవునిచే పూర్వమందు చెప్పబడిన సహాయసంపత్తితోగూడిన యంతఃకరణద్వారా ఇంద్రియములతోగూడిన శరీరము "జితః" స్వాధీన మొనరించుకొనబడెనో యట్టి జీవుని యంతఃకరణము వానికి బంధువు. ఎవు డంతఃకరణము రిపు వనుపించుకొనును అను శంకను తొలగించుటకే 'అనాత్మనస్తు' అని చెప్పమొదలిడెను. పూర్వము నందాత్మశబ్దముచే జెప్పబడిన దేహము యెవుడు స్వాధీనము కాదో అవు డంతఃకరణమే శత్రువువలె నుండునని తెలియనగును. అని కొందరు యీరెండు శ్లోకములను వ్యాఖ్యానించిరి. ఈశ్లోకములయందు మాటిమాటికి ఆత్మపరమగు వాత్మశబ్దప్రయోగస్వారస్యము ననుసరించి ఆత్మశబ్దమును దేహాదిపరముగ జెప్పినపైవ్యాఖ్య యుపేక్షణీయము. అట్లుకానిచో ఆత్మశబ్దము ముఖ్యాముఖ్యవృత్తులు కలదగుటచే మరియొక తీరునకూడ ననేకార్థముల నిట కల్పించుటకు శక్యమగును. అదియెట్లనిన ; 'ఆత్మనా' ఈశ్వరునిచే "ఆత్మానం" జీవుని "ఉద్ధరేత్" సంసారమునుండి యుద్ధరింపవలెను. "నాత్మానమవసాదయేత్" జీవుని సంసారపంకనిమగ్ననిగ చేయరాదు. "ఆత్మైవ" ఈశ్వరుడే 'ఆత్మనః' జీవునకు "బంధుః" బంధువు. "ఆత్మైవ" ఈశ్వరుడే 'ఆత్మనః' జీవునకు "రిపుః" శత్రువు. ఈశ్వరునికే బంధుత్వము, శత్రుత్వము. "బంధు రాత్మాఽఽత్మన స్తస్య" అను శ్లోకముచే స్పష్టపరచుచుండెను. "తస్య" ఆజీవునకు "ఆత్మా" పరమేశ్వరుండే "బంధుః" ఉద్ధారకుడు. "యేనాత్మనా" భక్తియుక్తమగు యేమనస్సుచే "ఆత్మా" ఈశ్వరుడు "జితః" వశీకృతుడో స్వాధీన మొనరించుకొనబడెనో "అనాత్మనస్తు" స్వాధీన మొనరించువానికి యీశ్వరుడే, "శత్రుత్వే వర్తేత" శత్రువువలె నుండును. అనగా ఎవడు భక్తియుక్తమగు మనస్సుచే నీశ్వరుని స్వాధీనమొనరించుకొనునో వానికి భవబంధనాశకు డీశ్వరుడే యగును. యెవడట్టి మనస్సుచే నీశ్వరుని స్వాధీనమొనరించుకొనడో అట్టివాని కీశ్వరుడు భవబంధదాయి యగును.

లేదా మరియొక తీరున గూడ వ్యాఖ్యానింపనగును. అది యెట్లనిన: "ఆత్మనా" అనేక జన్మార్జిత పుణ్యపుంజముచే ప్రాప్తించిన మనుష్యదేహముచేతనే "ఆత్మాన ముద్ధరేత్" తనను ద్ధరింపవలెను. ఎందువలననిని? మనుష్యదేహమే తనకు బంధువు. మనుష్యదేహమే తనకు శత్రువు. మనుష్యదేహమున మనకుంగల బంధుత్వమును, శత్రుత్వమును "బంధు" అను శ్లోకముచే స్పష్టపరచుచుండెను. యెవనిచే వివేకయుక్తమగు మనోద్వారమున దేహము జయింపబడునో అట్టివానికి మనుష్యదేహమే బంధువు. ఎవడు దేహమును వివేకయుక్తమగు మనస్సుచే జయింపడో అట్టివానికి దేహమే శత్రువువలె నుండును.

లేదా యీశ్లోకములను మఱియొక విధమునకూడ వ్యాఖ్యానింపనగును. అదియెట్లనిన? అఖండాకారబుద్ధిరూపముచే నహంకారమును "ఉద్ధరేత్" దేహమునందహంకారమును తొలగించి బ్రహ్మమునందే

గీ॥ జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః ॥ ॥౭॥

గీ॥ జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః ॥ ॥౮॥

పదవిభాగము:— జితాత్మనః– ప్రశాన్తస్య– పరమాత్మా– సమాహితః– శీతోష్ణసుఖదుఃఖేషు– తథా– మానావమానయోః । ।౭।

ప్రతిపదార్థము:— జితాత్మనః = జయించబడిన కార్యకరణసంఘాతముకల; ప్రశాన్తస్య=ప్రసన్నమగునంతఃకరణముకల సంన్యాసికి; పరమాత్మా = పరబ్రహ్మము; సమాహితః = సాక్షాత్తు ఆత్మభావముచే నున్నాడు; కించ = (ఈపదమధ్యాహార్యము) మరియు; శీతోష్ణసుఖదుఃఖేషు = శీతోష్ణసుఖదుఃఖముల యందును; తథా=అట్లే; మానావమానయోః = మానావమానముల యందును; సమస్స్యాత్ = (ఈపదమధ్యాహార్యము) సముడై యగును. ।౭।

పదవిభాగము:— జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా– కూటస్థః– విజితేన్ద్రియః– యుక్తః– ఇతి– ఉచ్యతే– యోగీ– సమలోష్టాశ్మకాంచనః । ॥౮॥

ప్రతిపదార్థము:—జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా=జ్ఞాన = శాస్త్రజన్యపరోక్షజ్ఞానముచేతను; విజ్ఞాన = శాస్త్రము వలన తెలియబడిన పదార్థముల తత్త్వముయొక్క స్వానుభవము (అపరోక్షము) చేతను; తృప్త = జనించిన అలంప్రత్యయము (చాలును అనెడివృత్తి) కల; ఆత్మా = అంతఃకరణకలిగినట్టియు; కూటస్థః = కంపింపజేయుటకు శక్యము కానట్టియు; (అనగా హర్ష విషాద కామక్రోధాది రహితుఁడు) విజితేన్ద్రియః = జయింపబడిన ఇన్ద్రియములు కలిగినట్టియు; సమలోష్టాశ్మకాంచనః = సమానమగు లోష్టాశ్మ కాంచనములు కల; యోగీ = యోగి; యుక్త ఇతి = యుక్తుఁడని; (సమాహితుడని) ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.॥౮॥

"అహం బ్రహ్మాస్మి" అని యోజన చేయవలెను. "నాత్మాన మవసాదయేత్" పరిచ్ఛిన్న మగు దేహమును దేహాభిమానముచే నిండించరాదు. యెందువలన ననిన? అహంకారమే బ్రహ్మమునందు 'అహం బ్రహ్మాస్మి' అని నియోజితమై జీవునకు బ్రహ్మాభేదసంపాదనద్వారా బంధనివర్తక మగుటవలన బంధు వగుచున్నది. ఆయహంకారమే పరిచ్ఛిన్నమగు దేహాదులయందు పీడితమై జన్మమరణాద్యనర్థసముదాయము నిచ్చునదగుటవలన శత్రువు. అహంకారమునకు బంధుత్వమును, శత్రుత్వమును "బంధుః" అను శ్లోకముచే స్పష్టపరచుచుండెను. యెవనిచే నఖండాకారబుద్ధిరూపముచే నహంకారము జయించబడునో అనగా స్వాధీనమొనరించుకొనబడి బ్రహ్మాకారత్వమును పొందించబడెనో అట్టివాని కహంకారము బంధనివర్తక మగుటవలన బంధువు. యెవనిచే నహంకారము స్వాధీనమొనరించు కొనబడలేదో అట్టివాని కహంకారము శత్రుభావమునం దుండును. యెటులైనను అనాసక్తిచే సంసారనివృత్తి సంపాదింపదగినదని యర్థము. కాన ఆత్మ శబ్దమునకు గౌణముఖ్యార్థముల నాశ్రయించిన యనేకవిధముల వ్యాఖ్యానింపవచ్చును. ఇట్టి యప్రకృతవ్యాఖ్య లెటుల యుపేక్షణీయములో అట్లే కొందరు పైవిధమున వ్రాసిన వ్యాఖ్యయు యుపేక్షణీయమే. ప్రకృతానుసారియగు భాష్యకారులచే జెప్పబడిన వ్యాఖ్యానమే శరణ్యము. ॥౬॥

స్వాభిప్రాయము:— శ్రీ భాష్యకారులవ్యాఖ్య ప్రకృతానుసారి కాన యదియే శరణ యని భాష్యోత్కర్షదీపికాకారుల వ్రాతవలన మరికొందరివ్రాతలపై తాము వ్రాసిన యాపత్తివ్రాతలుకూడ మరికొందరి వ్రాతలువలె ప్రకృతానుసారములు కావనియు, తమ యాపత్తివ్యాఖ్య లుపాదేయములు కానటులమరికొందరి వ్రాతలుకూడ యుపాదేయములు కావనియు స్పష్టమగుచున్నది. భాష్యోత్కర్షదీపికాకారుల కింతయసూయ యెందులకో తెలియకున్నది. భాష్యకారులవ్యాఖ్య ప్రకృతానుసారము కాదని యెవరన్నది? భాష్యకారులవ్యాఖ్యవలె కొందరి వ్యాఖ్యలు, తాము వ్రాసిన వ్రాతలు యెందులకు ప్రకృతానుసారులు కావు? ప్రకృత మాత్మోద్ధరణముకదా! అట్టి యాత్మోద్ధరణ కుపాయము లనేకులు ముఖ్యగౌణ

శాంకరభాష్యమ్:—

జితాత్మన ఇతి। జితాత్మనః కార్యకరణసంఘాత ఆత్మా జితో యేన స జితాత్మా తస్య జితాత్మనః ప్రశాన్తస్య ప్రసన్నాంతఃకరణస్య సతః సంన్యాసినః పరమాత్మా సమాహిత స్సాక్షాదాత్మభావేన వర్తత ఇత్యర్థః। కించ శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానేఽవమానే చ మానావమానయోః పూజాపరిభవయోః ॥ ।7।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

శరీరేంద్రియ సంఘాతమును జయించినట్టి ప్రసన్నమైన యంతఃకరణముకల సంన్యాసికి పరమాత్మ సాక్షాదాత్మభావముచే నుండును. అనగా విక్షేపములచే మాటిమాటికి కనబడు భూతుండై యెల్లప్పుడు చిత్తమునందు సాక్షాత్కరించును. మఱియు నీయది శీతోష్ణములయందు, సుఖదుఃఖములయందు, మానావమానములయందును సముండగును. అనగా నట్టి సంన్యాసి శీతోష్ణాదిద్వంద్వములచే చలింపఁజేయబడడని భావము. ।7।

భేదము ననుసరించి ... విద్వారణ్యమువలన వర్ణించుటలో తప్పేమి యున్నది? తాను ముఖ్యగౌణభేదముచే వ్యాఖ్యానించిన పద్ధతులన్నియు ప్రక్రియానుసారులే యగుచుండ తన వ్యాఖ్యలన్నియు ప్రక్రియానుసారములు కావని చెప్పుట తనకుఁగల యసూయనే ప్రకటించుచున్నది. కాన కొందరివ్యాఖ్యలు, భాష్యోత్కర్ష దీపికాకారుల వ్యాఖ్యలును యుపాదేయములేయని మాయాశయము. ।6।

— ♦ 6వ అధ్యాయము — 7-వ శ్లోక వ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— యెవడు జితాత్మయో వాడు తనకు తానే బంధువని పూర్వమునందు జెప్పబడెను. అట్టి తనకు గల బంధుత్వమును "జితాత్మనః" అను రెండుశ్లోకములచేతను స్పష్టపరచుచుండెను. చిత్తవిక్షేపమును కలుగజేయు శీతోష్ణసుఖదుఃఖములు ప్రాప్తించినను, అట్లే చిత్తవిక్షేపములకు హేతువులగు పూజాపరిభవములు ప్రాప్తించినను వాటియందు సమత్వముచే జితేంద్రియుడైనట్టిన్ని, అంతట సమబుద్ధిచే రాగద్వేషములు లేనట్టివాడు స్వప్రకాశజ్ఞానస్వభావముకల యాత్మసమాధివిషయు డగును. యోగారూఢు డగును. లేదా "పరమాత్మా" అనుచోట "పరం ఆత్మా" అని పదవిభాగము జేయనగును. జితేంద్రియుడైన ప్రశాంతునకే కేవలము ఆత్మ యోగవిషయు డగును. ఇతరునికి కాడనియు యాశయము వర్ణింప నగును. కాన జితేంద్రియుడు ప్రశాంతుడు కావలయు నని యర్థము. ।7।

మరియు "జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా" జ్ఞాన మనగ గురూపదేశమువలన ప్రాప్తించిన శాస్త్రోక్తపదార్థ జ్ఞానము. విజ్ఞాన మనగ నట్టి జ్ఞానము యథార్థమా? అయథార్థమా? అను సంశయమును తొలగించు విచారముచే గలుగు శాస్త్రోక్తపదార్థముల యపరోక్షీకరణము. అట్టి జ్ఞానవిజ్ఞానములచే జనించిన "అలం" చాలును. అను జ్ఞానముకల యంతఃకరణముతో గూడినవాడై శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయముల సాన్నిధ్య ముండినను యేమనోవికారములులేనివాడై, కనుకనే రాగద్వేషపూర్వకమైన విషయగ్రహణము నుండి మరలించిన ఇంద్రియములు కలవాడు కనుకనే "ఇది స్వీకరింపదగినది. ఇది పరిత్యజింపదగినది" అను జ్ఞానము లేనివాడగుటచే మృత్పిండపాషాణకాంచనములు సమానముగాకల పరమహంసపరివ్రాజకుండు తీవ్రవైరాగ్యయుక్తుడై యోగారూఢు డని చెప్పబడును. ।8।

శంకరానందీయము:— సమాధికి ప్రతికూలమగు దేహేంద్రియాదివ్యాప్రవృత్తి నరికట్టి సమాధినిష్ఠ నాచరించు యతికి ఫలము 'అహ మేవేదం సర్వం' (సర్వము నేనే) అను యప్రతిబద్ధాత్మాపరోక్ష్యమే యని సూచించుచు, చెప్పబోవు లక్షణములుకలవాడై యెవడు సమాధినిష్ఠచే సంపాదించిన విజ్ఞానబలముచే విపరీత

శాంకరభాష్యమ్:—

జ్ఞానేతి । జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా జ్ఞానం శాస్త్రోక్తపదార్థానాం పరిజ్ఞానం, విజ్ఞానం తు శాస్త్రతో జ్ఞాతానాం తథైవ స్వానుభవకరణం, తాభ్యాం జ్ఞానవిజ్ఞానాభ్యాం తృప్తః సంజాతాలంప్రత్యయ ఆత్మాఽన్తఃకరణం యస్య స జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థోఽప్రకమ్ప్యో భవతీత్యర్థః । విజితేన్ద్రియశ్చ । య ఈదృశో యుక్తః సమాహిత ఇతి స ఉచ్యతే కథ్యతే । స యోగీ సమలోష్టాశ్మకాంచనో లోష్టాశ్మకాంచనాని సమాని యస్య స సమలోష్టాశ్మకాంచనః ॥౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

చిత్తసమాధానమేట్టివిశేషఫలమగుచో నెట్టివాడు సమాహితుఁడని వ్యవహరింపబడును. అను శంకను "జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా" అను శ్లోకముచే తొలిగించుచుండెను. జ్ఞానమనగ శాస్త్రోక్తపదార్థముల పరిజ్ఞానము. అది పరోక్షరూపము. విజ్ఞానమనగ శాస్త్రమువలన తెలియబడిన పదార్థముల యథార్థస్థితిగ స్వానుభవమొనరించుకొనుట. ఇది యపరోక్షరూపము. అట్టి పరోక్షాపరోక్షరూప జ్ఞానవిజ్ఞానములచే అలంప్రత్యయముకలవాడు (దేనియందు కోరికలేనివాడు) అప్రకంప్యుడు. అనగా హర్షవిషాద కామక్రోధాదిరహితుడు, ఇంద్రియములను జయించినట్టియు, మట్టిని, పాషాణమును, బంగారమును, సమానముగ చూచునట్టి పరమహంసపరివ్రాజకుఁడు సమాహితుఁడని చెప్పఁబడును. ॥౮॥

(విరుద్ధ జ్ఞానములచే) చలించకుండునో యట్టివాడు యోగారూఢుడని "జితాత్మనః" అనునది మొదలగు రెండు శ్లోకములచే బోధించుచుండెను.

వివేకవైరాగ్యములచేతను తీవ్రమోక్షేచ్ఛచేతను. ఈశ్వరానుగ్రహమువలనను. గుర్వనుగ్రహమువలనను శ్రవణమననము లాచరించి యాత్మను లెస్సగ దెలిసికొని శరీరేంద్రియసంఘాతమును స్వాధీనమొనరించుకొని యెవడు సమాధినిష్ఠుడగునో అట్టి జితాత్మకు అనగా సమాధిచే సర్వవాసనాపటలము నశింప విపరీతజ్ఞానము కలుగకుండునటుల విపరీతజ్ఞానవైముఖ్యమును పొందింపబడిన మనస్సుకల నిర్వికల్పయతికి "పరమాత్మా" పరమశ్చాసా వాత్మా చ పరమాత్మా" అని విగ్రహము. అనగా నిరతిశయానందస్వరూప మగుటవలనను, నిరవధికమహిమకలవాడగుటవలనను పరమాత్మ యనబడి సమాహితుడగును. అనగా చక్షురింద్రియమునకు రూపము ప్రత్యక్షవిషయ మగునటుల విపరీత (విరుద్ధ) ప్రత్యయ (జ్ఞాన) వినిర్ముక్తుడై బుద్ధివృత్తికి బహిఃప్రదేశమున లోపల విషయు డగును. "నేను కర్తను, భోక్తను, సుఖదుఃఖితుడను" అనునట్టి విపరీతజ్ఞానములచే సంసారియగు యాత్మకు సమాధినిష్ఠచే జనించిన విజ్ఞానబలముచే యా యా విపరీతజ్ఞానసంబంధము లేకుండ జేయుటయే సముద్ధరణ మనిపించుకొనునని "పరమాత్మా సమాహితః" అను పదములచే సూచింపబడెను.

'ఉద్ధరే దాత్మనాత్మానం' అనుదానిచే ఆత్మోద్ధరణప్రకారమును నిరూపించి యట్టి లక్షణములు కల యోగారూఢుడు జీవన్ముక్తుడని యోగికి యోగారూఢత్వమును సూచించుచు "శీతోష్ణసుఖదుఃఖేషు" అని చెప్ప మొదలిడెను. అట్టివానికి యోగనిష్ఠాసిద్ధి కసాధారణకారణమును "విజితేన్ద్రియః" అనుదానిచే చెప్పుచుండెను. సదసద్వివేచనముచే జనించిన తీవ్రమోక్షేచ్ఛచేతను విశేషముగ విషయగ్రహణవైముఖ్యమును పొందించబడిన బాహ్యాభ్యంతరములుకలవాడై యోగనిష్ఠయందు ప్రవృత్తుడైన బ్రహ్మవేత్తయగు యతి– "జ్ఞాన విజ్ఞానతృప్తాత్మా" జ్ఞానమనగ–జ్యోతిశ్శాస్త్రముచే కలిగిన సూర్యగ్రహణనిశ్చయమువలె సర్వజగత్తునకు నామరూపప్రక్రియనిరాసపూర్వకముగ నియమముగ బ్రహ్మమాత్రత్వమును బోధించు "సర్వం ఖల్విదం బ్రహ్మ, తజ్జలాని, అయ మాత్మా బ్రహ్మ, తత్త్వమసి, బ్రహ్మైవేదం సర్వం"

స్మృతివాక్యబలమువలన నప్రతిహతముగ సర్వము బ్రహ్మమాత్రస్వరూపము అను నిశ్చయము. విజ్ఞాన మనగా— చతురింద్రియములచే రాహుగ్రస్తసూర్యబింబమును ప్రత్యక్షముచేసికొనినట్లు శ్రుతిస్మృతులచే నిర్ధారితమైనట్టి నిర్విశేషాత్మచే సర్వత్ర పరిపూర్ణమైన పరబ్రహ్మమును చిదేకమే విషయముగా గల బుద్ధివృత్తిచే "నేను, ఈజగత్తు బ్రహ్మస్వరూపమే" యని సాక్షాత్తు ప్రత్యక్షముచేసుకొనుట. ఇట్టి జ్ఞానవిజ్ఞానములు సర్వత్ర (అంతట) సర్వమునకు బ్రహ్మమాత్రస్వరూపావగాహులు. అప్రతిబద్ధము లగు జ్ఞానవిజ్ఞానములచే 'తృప్తాత్మా' వికల్పాంతరముల యవకాశములేని యంతఃకరణముకలవాడు. కనుకనే 'సమలోష్టాశ్మ కాంచనః' చిదాకారవృత్తిచే లోష్టాశ్మకాంచనములను బ్రహ్మమాత్రస్వరూపముగ సమానముగ చూచువాడు. అనగ సర్వమును బ్రహ్మమాత్రముగ చూచువాడు (తెలిసికొనువాడు) ఈ చెప్పుటచే బాహ్యపదార్థజ్ఞానరాహిత్యము; హేయోపాదేయత్వబుద్ధిశూన్యత్వము సూచింపబడెను.

ఆధిభౌతికాద్యుపద్రవములు ప్రాప్తించినచో వాటిని చూచుట, వాటి ననుసంధానము చేయుటవలన యోగారూఢుడగు బ్రహ్మవేత్తకు బ్రహ్మదర్శనవ్యాఘాతము సంభవించుచుండ సర్వదా సర్వత్ర బ్రహ్మదర్శనము బ్రహ్మవేత్తకు సంభవించదని శంకింపజనదు. బ్రహ్మవేత్త జితేంద్రియుడగుటవలనను నిశ్శేషముగ నశించిన బాహ్యవాసనలు కలవాడగుటవలన ఆధ్యాత్మికాధిభౌతికాద్యుపద్రవములు ప్రాప్తించినను బ్రహ్మదృష్టి కలవాడయియే యుండును. యెన్నడును బ్రహ్మదృష్టినుండి చలించడని "శీతోష్ణసుఖదుఃఖేషు" అనుదానిచే బోధించుచుండెను.

స్తుతిపూజోపచారములుకాని, నిందాతిరస్కారాదులు కాని ప్రాప్తించినను, అట్లే "శీతోష్ణసుఖదుఃఖేషు" ఇచట శీతోష్ణపదము ఆధిభౌతికాధిదైవికముల కుపలక్షణము. అనగా శీతోష్ణపదముచేతనే శీతోష్ణములు ఆధిభౌతికములు ఆధిదైవికములు గ్రహింపవలయుననుట. సుఖదుఃఖపదము ఆధ్యాత్మికముల కుపలక్షణము. ఉపలక్షణమనగ జెప్పదగినవిషయములలో నేకదేశమును చెప్పుట. అనగా అచటనుండు పదముచేతనే చెప్పదగిన విషయములన్నిటిని గ్రహింపవలయుననుట. కాన "సుఖదుఃఖ" అనుపదముచే సుఖదుఃఖాత్మకములను. అట్లు గ్రహించిన శీతోష్ణాధిభౌతికాధిదైవికసుఖదుఃఖాద్యాధ్యాత్మికములు ప్రాప్తించినను అనగా శీతోష్ణవ్యాఘ్రసర్పదావాగ్న్యాదులు, వృష్టియు, అశనిపాతాదులు జ్వరాదులు, మృష్టాన్నాదులు ప్రాప్తించినను బ్రహ్మవేత్త సమదర్శియే యగును. నామరూపక్రియాతత్ఫలములు బ్రహ్మయందు ప్రవిలాపితములు కాన ప్రవిలాపితనామరూపక్రియాదులు తిరిగి యంతఃకరణవృత్తివిషయములు కానందున ఆరోపితనామరూపక్రియాతత్ఫలానుసంధానపరుడు కాడు. బ్రహ్మదృష్టి కలవాడయియే యుండును. యెన్నడును బ్రహ్మదృష్టి నుండి చలించడు.

ఈవిషయమునే "మహత్పదం జ్ఞాత్వా వృక్షమూలే వసేత్ । కుచేలోఽసహాయ ఏకాకీ సమాధిస్థ ఆత్మకామ ఆప్తకామో నిష్కామో జీర్ణకామో వ్యాఘ్రే హస్తిని సింహే దంశే నకులే సర్పే యక్షే రాక్షసే గన్ధర్వే మృత్యో రూపాణి విదిత్వా న బిభేతి కుతశ్చన" "వృక్ష ఇవ తిష్ఠాసేత్ ఛిద్యమానో న కుప్యేత న కమ్పేత । ఉపల ఇవ తిష్ఠాసేత్ ఛిద్యమానో న కుప్యేత న కమ్పేత । ఆకాశమివ తిష్ఠాసేత్" బ్రహ్మవేత్త పరమపదమును తెలిసికొని కుచేలుడై, ఏకాకియై సమాధిస్థుడై ఆత్మకాముడై. కనుకనే ఆప్తకాముడై, కనుకనే నిష్కాముడై, కనుకనే జీర్ణకాముడై వ్యాఘ్రము, గజము, సింహము, దంశము, మశకము, నకులము, సర్పము, యక్షుడు, రాక్షసుడు, గంధర్వుడు, మొదలగు నవి ప్రాప్తించినపుడు మృత్యువుయొక్క రూపములని తెలిసికొని దేనివలను భయపడడు. ఛేదింపబడుచున్నను వృక్షమువలెను, రాయివలెను, ఆకాశమువలెను యుండవలెను. కోపింపరాదు. కంపింపరాదు. సత్యరూపముచే నుండవలెనని శ్రుతులు బోధించుచున్నవి. విపరీత ప్రత్యయహేతువులు ప్రాప్తించినను బ్రహ్మవేత్త కూటమువలె నిర్వికారుడై విపరీత ప్రత్యయములచే నకమ్ప్యుడై యెపుడగునో అపుడట్టివాడు పండితులచే యోగారూఢుడనంబడును.

శ్లో॥ సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థద్వేష్యబన్ధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే । ।౯।

పదవిభాగము:— సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థద్వేష్యబంధుషు-సాధుషు-అపి- చ-పాపేషు-సమబుద్ధిః-విశిష్యతే ।
।౯।

ప్రతిపదార్థము:—సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థద్వేష్యబంధుషు = సుహృత్; ప్రత్యుపకారము నపేక్షింపక నుపకృతిచేయునట్టి వారలయందును; మిత్ర = స్నేహముకలవారలయందును; అరి = శత్రువుల యందును; ఉదాసీన = వాదిప్రతివాదులలో నేపక్షమునవలంబించనివారియందును; మధ్యస్థ = విరోధముకల యుభయులకుహితమునుకోరెడి వారలయందును; ద్వేష్య = తనకప్రియులయందును; బంధుషు = తనస బంధులయందును; సాధుష్వపిచ=శాస్త్రానుసారము వర్తించువారలందును; పాపేషు=శాస్త్రనిషిద్ధకర్మలనాచరించువారలయందును; సమబుద్ధిః = వీడేజాతికలవాడు, ఏగోత్రముకలవాడు, ఏవ్యాపార కర్మముకలవాడను విషయమునందువ్యాపృతము (సంబంధము)కాని బుద్ధికలవాడు; విశిష్యతే =సర్వులకంటెనుత్కృష్టుడగుచున్నాడు; (ఇట"విశిష్యతే" అనుచోట "విముచ్యతే" అని కొన్నిగ్రంధములయందు పాఠాంతరము కలదు. ఈపాఠమున "విముచ్యతే" = సర్వపాపములనుండి విముక్తుడగుచున్నాడు అని యర్థము) ।౯।

శాంకరభాష్యమ్:—

కించ-సుహృదిత్యాదిశ్లోకార్ధ మేకం పదమ్। సుహృదితి ప్రత్యుపకారమనపేక్ష్యోపకర్తా। మిత్రం స్నేహవాన్। అరిః శత్రుః। ఉదాసీనో న కస్యచి త్పక్షం భజతే। మధ్యస్థో యో విరుద్ధయో రుభయో ర్హితైషీ। ద్వేష్య ఆత్మనోఽప్రియః। బన్ధు స్సంబంధీ త్యేతేషు సాధుషు

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యోగారూఢునకు ప్రశస్తత్వము నంగీకరించి యోగమునకు మరియొక యంగమును "సుహృత్" అను శ్లోకముచే చెప్పుచుండెను. ప్రత్యుపకారము నపేక్షింపక నుపకారము చేయువాడు సుహృత్తని యనబడును. అట్టి సుహృత్తులయందును, స్నేహముకలవారలయందును, పరోక్షమున నపకృతి నొనరించువాడరి యనుపించుకొనును. అట్టి యరులయందును, విరోధముకలవారిలో యెవరి పక్షము నాశ్రయింపకుండువాడుదాసీనుడు, అట్టి యుదాసీనులయందును, విరోధము కల యిరువురి హితమును కోరెడివాడు మధ్యస్థుడు. అట్టి మధ్యస్థులయం

—: ౬వ అధ్యాయము — ౯వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— సుహృన్మిత్రాదులయందు సమబుద్ధి సర్వయోగులకు శ్రేష్ఠమైనదని "సుహృన్మిత్ర" అను శ్లోకముచే చెప్పుచుండెను.

ఉపకారము నపేక్షింపక పూర్వస్నేహము, సంబంధము లేనిదే యుపకారము చేయువాడు "సుహృత్తు" అని చెప్పబడును. స్నేహముతో నుపకారము చేయువాడు "మిత్రః" అని చెప్పబడును. తనచేచేయబడిన యపకారమేదియు లేనిదే స్వభావక్రౌర్యముచేనపకారమాచరించువాడు "అరిః" అనిచెప్పబడును. ఇరువురు వివాదపడుచుండ యెవరిపక్షముకూడ నాశ్రయింపనివాడు 'ఉదాసీనః' అనిపించుకొనును. వివాదపడుచుండెడి యుభయుల హితమును కోరువాడు "మధ్యస్థః" అని పిలువబడును. తనచేచేయబడిన యపకారము నాశ్రయించి తిరిగి ప్రత్యపకారము నాచరించువాడు "ద్వేష్యః" అని పిలువబడును. తన సంబంధముచే తన కుపకారమాచరించువాడు "బంధుః" అనిపిలువబడును. ఇట్టి వారలయందు శాస్త్రవిహిత కర్మల నాచరించు సాధువులయందు, మరి వీరలకంటె యితరులయందు "వీడెవడు, వీనికర్మ యెట్టిది" అని వారలయందు, వారి కర్మలయందు వ్యాపృతమైన (ఆసక్తమైన) బుద్ధిని వదలినవాడు అనగా పై యెవరి

శాంకరభాష్యమ్:—

శాస్త్రానువర్తిష్వపిచ, పాపేషు ప్రతిషిద్ధకారిషు సర్వేష్వేతేషు సమబుద్ధిః కః? కిం? కర్మేత్యవ్యాపృతబుద్ధి రిత్యర్థః । విశిష్యతే విముచ్యత ఇతివా పాఠాన్తరం । యోగారూఢానాం సర్వేషామయ ముత్తమ ఇత్యర్థః । ॥౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దును, ఆత్మ (తన) కప్రియులయందును, తనబంధువులయందును, శాస్త్రానుసారముప్రవర్తించువారలయందును, శాస్త్రప్రతిషిద్ధమగు కార్యముల నొనరించువారలయందును, సమబుద్ధికలవాడు అనగా ‘వీడేజాతిగోత్రములుకలవాడు. వీడే మేమికర్మలు చేయుచుండె’నను విషయములందు ప్రసక్తముకాని బుద్ధికలవాడు యోగారూఢు లగువారల యందరిలో నుత్కృష్టుఁడగుచున్నాఁడు. ఈశ్లోకమున ‘విశిష్యతే’ అనుచోట ‘విముచ్యతే’ అని పాఠాంతరము కలదు. అట్టి పాఠమున సమబుద్ధికలవాడు ముక్తుఁ డగుచున్నాఁడని యర్థము చూచుకొనవలయును. ॥౯॥

ములు లేనివా డన్నివిధముల యుత్కృష్టుడు; ఈశ్లోకమున "విశిష్యతే" అను స్థలమున "విముచ్యతే". అని పాఠాన్తరము కలదు. అట్టి పాఠాన్తరమున పైనచెప్పిన సమబుద్ధికలవాడు; ముక్తుడగు నని యర్థము వర్ణింపనగును. ॥౯॥

శంకరానందీయము:—జ్ఞానవిజ్ఞానపూర్ణత్వము, బాహ్యపదార్థవివేకరాహిత్యము, హేయోపాదేయబుద్ధిశూన్యత్వము విపరీతజ్ఞానముచే చలింపకుండుట యివి యోగారూఢుని లక్షణములని చెప్పి యిపుడు కూడ నంతట సమదర్శనము బ్రహ్మవేత్త. యోగారూఢుడు నగు జీవన్ముక్తుని లక్షణమని చెప్పిన జీవన్ముక్తుని లక్షణమునే "సుహృత్" అను శ్లోకముచే దృఢపరచుచుండెను.

ప్రత్యుపకారము నపేక్షింపకయే యుపకార మాచరించువాడు "సుహృత్" అని చెప్పబడును. "దదాతి ప్రతిగృహ్ణాతి" అను న్యాయానుసారము ప్రత్యుపకారము నపేక్షించి యుపకారమును చేయువాడు "మిత్రం" అని పిలువబడును. పరోక్షాపరోక్షములయం దపకార మొనరించెడివాడు. ‘అరిః’ అనిపించు కొనును. అప్రియములను పలుకువా డగుటవలన ద్వేషించుటకు దగినవాడు. "ద్వేష్యః" అని యనుపించుకొనును వాది ప్రతివాదులయెడ సమానముగ సంచరించువాడు. "మధ్యస్థః" అనియనిపించుకొనును. వాదిప్రతివాదుల విషయమై సర్వవిషయముల నుపేక్ష కలవాడు. "ఉదాసీనః" అని చెప్పబడును. తన బంధువులే "బాంధవాః" అని చెప్పబడుదురు, ప్రాణము పోవుసమయమునందుకూడ యెవరు స్వధర్మమును వదలక శాస్త్రమార్గముననే యనుసరించెదరో అట్టివారు "సాధవః" అని యనుపించుకొనెదరు. శాస్త్రనిషిద్ధకర్మల నాచరించు దురాచారరతులు "పాపాః" అని పిలువబడెదరు. సంన్యాసికిసంన్యాసమునకు పూర్వమునందు -ఆపాతతః (తత్త్వవిచారణకు పూర్వమునందు) మృత్తుయందు ఘటబుద్ధి జనించునటుల సుహృదాదుల యందు "వీడు సుహృత్తు వీడు మిత్రుడు, వీడు శత్రువు" అనునట్టిబుద్ధులు జనించునను తత్త్వవిచారణానంతరము ఘటమునందు మృద్బుద్ధి జనించునటుల సుహృదాది పాపాన్తజనులయందు తత్త్వవిచారణానంతరము సుహృదాదిపాపాంతజీవులయందుదయించిన సుహృదాదిబుద్ధిని బాధించి సర్వత్ర బ్రహ్మబుద్ధియే యుత్కృష్టమై స్థిరమగుచున్నది "సమబుద్ధి ర్విముచ్యతే" అను పాఠాంతరమున "సమా" సమాకారమును పొందబడిన అనగా నెల్లప్పుడు అంతటను. బ్రహ్మమాత్రమును గ్రహించుబుద్ధికలవాడు. సుహృదాదిపాపాన్తజనులయందు సర్వత్ర యెల్లవుడు బ్రహ్మమునే తెలిసికొనువాడు ముక్తుడగునని యర్థము.

గీ॥ యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః ॥౧౦॥

పదవిభాగము:— యోగీ-యుంజీత-సతతం-ఆత్మానం-రహసి-స్థితః-ఏకాకీ-యతచిత్తాత్మా-నిరాశీః-అపరిగ్రహః ॥ ॥౧౦॥

ప్రతిపదార్థము:— యోగీ=ధ్యానముచేయువాడు; రహసి = రహస్యమునందు; (పర్వతగుహాదుల యందు) స్థితః=కూర్చుండినవాడై; ఏకాకీ=అసహాయుడై; యతచిత్తాత్మా=నియమింపబడినట్టి యంతఃకరణము, శరీరముకలవాడై; నిరాశీః=తృష్ణ లేనివాడై: అపరిగ్రహః=ప్రతిగ్రహములేనివాడై; సతతం = ఎల్లపుడు; ఆత్మానం = అంతఃకరణమును యుంజీత = సమాధానముచేయవలెను. అనగా చిత్తసమాధాన మొనరింప వలయుననుట. ॥౧౦॥

శాంకరభాష్యమ్:—

అత ఏవ ముత్తమఫలావాప్తయే యోగీ ధ్యాయీ యుంజీత సమాదధ్యా త్సతతం సర్వదాఽఽత్మాన మన్తఃకరణం రహ స్యేకాన్తే గిరిగుహాదౌ స్థితః స్సన్నేకా క్యసహాయః। రహసి స్థిత ఏకాకీ చేతి విశేషణా త్సంన్యాసం కృత్వే త్యర్థః। యతచిత్తాత్మా చిత్త మన్తః కరణ మాత్మా దేహశ్చ సంయతౌ యస్య స యతచిత్తాత్మా నిరాశీ ర్వీతతృష్ణోఽపరిగ్రహశ్చ పరిగ్రహరహిత ఇత్యర్థః। సంన్యాసిత్వేఽపి త్యక్త సర్వపరిగ్రహ స్స న్యుంజీతేత్యర్థః ॥౧౦॥

శాంకరభాష్యతత్త్వబోధని:—

'జితాత్మనః' అను శ్లోకము మొదలుకొని యింతవరకు చెప్పిన విశేషణములుకలవాడు యోగారూఢులలో నుత్తముఁడైనచో యోగానుష్ఠానమువిషయమై ప్రయత్నము చేయవలసినది. కాన యోగాంగములను చెప్పినపిదప ప్రధానమగు యోగానుష్ఠానమును చెప్పుచుండెను.

శ్రీధరీయము:—సుహృదాది పాపాన్త జీవులయందు "సమబుద్ధిః" సమా-రాగద్వేషాదిశూన్యా బుద్ధిః యస్య సః" రాగద్వేషాదులు లేనిబుద్ధి కలవా డుత్కృష్టుడు ॥౯॥

—: ౬వ అధ్యాయము — ౧౦ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— యోగారూఢునకు లక్షణమును ఫలమును చెప్పి యాయోగారూఢునకే సాంగముగయోగమును "యోగీ" అను శ్లోకము మొదలుకొని "స యోగీ పరమో మతః" అను ముప్పదిరెండవ శ్లోకమువరకుగల ౨౩ శ్లోకములచేత విధించుచున్నాడు.

ఉత్తమఫలప్రాప్తికొఱకు యోగారూఢుడు యోగమునకు ప్రతిబంధకమైన దుర్జనాదిరహితమైన గిరిగుహాదులయందుండి. ఏకాకియై (విడచిన సర్వగృహపరిజనములు కలవాడై) అనగా సంన్యాసియై అంతఃకరణమును శరీరమును యోగప్రతిబంధకవ్యాపారశూన్య మొనరించినవాడై వైరాగ్యదార్ఢ్యముచే తృష్ణాపరిత్యాగియై, శాస్త్రాభ్యనుజ్ఞాతపరిగ్రహము యోగప్రతిబంధక మగుచో దానినికూడ పరిత్యజించినవాడై చిత్తము నెల్లపుడు క్షిప్తమూఢభూములబరిత్యజించి ఏకాగ్రనిరోధభూమికలచే సమాహిత మొనరింపవలయును.

శంకరానందీయము:— యోగారూఢునకే యప్రతిబంధకమగుజ్ఞానము, సర్వత్ర బ్రహ్మదర్శనము, ముక్తియు ప్రాప్తించును. యితరునకు ప్రాప్తింపదు. కాన శ్రవణమననములచే నాత్మతత్త్వమును తెలిసికొనిన ముముక్షువగు యతి ఇంతమాత్రముచే నేను కృతార్థుడ నైతినను అస్మితను (అహంభావమును) వదలి తనకు కలిగిన జ్ఞానమునకు ప్రతిబంధకము లేకుండుటకొఱకు సమాధి యవశ్య మాచరింపవలయును. కాన సమాధి నాచరించు వానికి సమాధ్యంగములను సూచించు అట్టి యతికి సమాధిని "యోగీ" అను దానిచే విధించుచున్నాడు.

"సంన్యాసయోగాద్యతయ శ్శుద్ధసత్త్వాః" అను శ్రుత్యనుసారము సంన్యాసి లేక బ్రహ్మమునందు

శాంకరభాష్యతత్త్వబోధని:—

యోగి రహస్యమునందు (గిరిగుహాదులయందు) కూర్చుండినవాడై, ఇతరసహాయము లేనివాడై, సంన్యసించి నియమింపబడినట్టి యంతఃకరణము, శరీరము కలవాడై, తృష్ణారహితుడై (కోరికలేనివాడై) దేనినిగ్రహింపనివాడై (ప్రతిగ్రహములేనివాడై) యెల్లప్పుడు నంతఃకరణమును సమాధాన మొనరించుకొనవలెను. చిత్తసమాధానముకలవాడై యోగాభ్యాసమునే యొనరింపవలెను. ఇట 'రహసి స్థితః' అని చెప్పుటవలన యోగమునకు నైరంతర్యము, 'సతతం' అని చెప్పుటవలన యోగమునకు దీర్ఘకాలమనుష్ఠానము, 'ఏకాకీ' అని చెప్పుటవలన యోగమునందాదరము సూచింపబడెను. గిరిగుహాదులయం దని వ్యాఖ్యానించుటవలన యోగప్రతిబంధకదుర్జనశూన్యదేశమనియు సూచింపబడెను. సంన్యాసియై యని చెప్పినంతమాత్రముననే పరిగ్రహము లేనివాడై యని యర్థము ప్రాప్తించుచుండ తిరిగి "అపరిగ్రహః" అని చెప్పుటచే అర్థమువలన పునరుక్తి ప్రాప్తించునని శంకింపవలదు. సంన్యాసియైనను కౌపీనాచ్ఛాదనాదులయందు కూడ నాసక్తిలేనివాడై యుండవలెనని విశేషమును చెప్పుటకు "అపరిగ్రహః" అని చెప్పబడెను. కాన పునరుక్తిదోషము ప్రాప్తింపదు. ౹౧౦౹

చిత్తమును స్థాపించు స్వభావముకల యోగి అనగా యోగాభ్యాసశీలుడు ఒంటరియై, యీ చెప్పుటవలన "ఏక స్తపో ద్విరధ్యాయీ" అను న్యాయముచే నిదిధ్యాసువు తనకంటె యితరులగు జనులసంబంధముండరాదని వివక్షచేయబడెను. జనాంతర ముండినచో వాగ్వ్యాపారాదులు సంభవించిన ధ్యాననిష్ఠాభంగమగును. కాన నొంటరియై యుండవలెను. మరియు తీవ్రమోక్షేచ్ఛా వైరాగ్యములచే విషయభోగాశలనుండి నిర్గతుడై, (అనగా విషయభోగాశలను వదలినవాడై "ఏకాన్తవాసో లఘుభోజనాది మౌనం నిరాశా కరణావరోధః। మునే రసో స్సంయమనం షడేతే చిత్తప్రసాదం జనయన్తి శీఘ్రమ్" 1 ఏకాన్తవాసము 2 లఘుభోజనాదికము, 3 మౌనము, 4 నిరాశ, 5 ఇంద్రియనియమము, 6 ప్రాణవాయువు బంధించుట. (ప్రాణాయామము) ఈయారును శీఘ్రముగ చిత్తప్రసాదమును కలుగజేయు నను న్యాయముచే నిదిధ్యాసువు దేహజీవనాదులయందుకూడ యాశను వదలవలయు నని సూచింపబడెను. మఱియు కౌపీనము, కంథ (బొంత)లకంటె వేఱగు పరిగ్రహమును వదలిన వాడై, యితరపరిగ్రహముండినచో యతికికూడ చోరాదిభయము తద్రక్షణప్రసక్తియు కలిగెడిని. అట్లగుచో సమాధి సిద్ధింపకపోయెడిని. కాన యతి కౌపీనకంథాదులను మాత్రమే స్వీకరించుచు తదితరములను పరిగ్రహింపకుండ నుండవలెను

ఇట్లు యోగబహిరంగసాధనసంపత్తి కలవాడైనను అంతరంగసాధనసంపత్తి లేనిచో యోగముసిద్ధింపదు. కాన నంతరంగసాధనసంపన్నుడు యోగి కావలయు నని "యతచిత్తాత్మా" అను దానిచే బోధించుచుండెను.

పూర్వసంస్కారవశమున ప్రాప్తించిన ఆయా యింద్రియవ్యాపారములవలన నరికట్టబడినదేహేంద్రియ మనోబుద్ధిచిత్తములు కలవాడై ముముక్షువు (నిదిధ్యాసువు.) పర్వతగుహాదులందుండి అజ్ఞానతత్కార్యములయందు మనస్సు పోనీయక నెల్లప్పుడు నిత్యశుద్ధబుద్ధముక్తసత్యపరమానంద రూపమగు స్వాత్మయందే తన మనస్సు ననుసంధింపవలెను "బ్రహ్మైవాహం" అని యనుసంధానము చేయవలెను.

భాష్యోత్కర్షదీపిక:—

ఈశ్లోకమున 'ఏకాకీ 'అను విశేషణమువలన సంన్యాసమును స్వీకరించిశిష్యాదిసహాయరహితుడై యని యర్థము. "యతచిత్తాత్మా" చిత్తమునకు అను భూతార్థచింతన లేకుండుట. దేహమునకు యతత్వ

గీ॥ శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిర మాసన మాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥ ॥౧౧॥

పదవిభాగము:— శుచౌ- దేశే- ప్రతిష్ఠాప్య- స్థిరం- ఆసనం- ఆత్మనః- న- అత్యుచ్ఛ్రితం- న- అతినీచం- చేలాజినకుశోత్తరమ్ । ॥౧౧॥

ప్రతిపదార్థము:— శుచౌ = (స్వభావమువలన కాని, సంస్కారమువలనకాని), పరిశుద్ధము రహస్యమునగు; దేశే = స్థానమునందు; స్థిరం = స్థిరమగునట్టియు; నాత్యుచ్ఛ్రితం = అత్యంతమున్నతము కానట్టియు నాతినీచం = అత్యంతముపల్లముకానట్టియు; చేలాజినకుశోత్తరం = చిత్రాసనము, కృష్ణాజినము, దర్భాసనము మీదుకలుగునట్టి ఆత్మనః = తనకు; ఆసనం = ఆసనమును; ప్రతిష్ఠాప్య = స్థాపనజేసి. ॥౧౧॥

మనగ ఏ.తీకాదంశపిపీలికాదులవలన బాధ ప్రాప్తించినను చలింపకుండ చిరకాలము పద్మాసనాదులయందుండుటచే ప్రాప్తించెడి బాధ లేకుండుట "నిరాశీః" ఫలతృష్ణారహితుడు "అపరిగ్రహః" సంన్యాసియైనను చోరభయజనకవస్త్రాదులనుకూడ గ్రహించనివాడై ముముక్షువగు యతి యంతఃకరణమును వృత్తినిరోధముచే నరికట్టవలయును. అది "ప్రమాణవిపర్యయవికల్పనిద్రాస్మృతయః" అను సూత్రోక్తప్రకారమయిదు విధములు. ప్రత్యక్షానుమానాగమములని ప్రమాణములు మూడువిధములని సాంఖ్యాదులు. ప్రత్యక్షానుమానోపమానాగమములని గౌతమీయులు తార్కికులు, ప్రత్యక్షానుమానోపమానాగమార్థాపత్త్యనుపలబ్ధు లనెడి యారుప్రమాణము లని పూర్వమీమాంసకులు, ఉత్తరమీమాంసకులు (వేదాంతులు) చెప్పెదరు. ప్రత్యక్షానుమానోపమానాగమార్థాపత్త్యనుపలబ్ధు లనెడి యారున్ను. సంభవము, ఐతిహ్యము అనెడి రెండున్ను మొత్తము ప్రమాణము లెనిమిది యని పౌరాణికుల యభిప్రాయము.

అది కాని దాని యందదియే యను బుద్ధి (శుక్తి రజితమనెడి బుద్ధి) విపర్యయ మనబడును.

ప్రమాభ్రమలవిలక్షణమగుబుద్ధి వికల్పము. నిద్రాస్మృతులు లోకప్రసిద్ధములే. ఇంకను యితరమగు వృత్తు లున్నచో నవి యన్నియు పైని చెప్పిన వృత్తులలోనే యంతర్భావమును చూచుకొనుడు. ఇట్టి యన్నియంతఃకరణవృత్తులను నిరోధించి చిత్తమును సమాధియందు నిలుపవలెను. ॥౧౦॥

పరమార్థప్రప:— యోగశాస్త్రమున ప్రాణాపానయోగమని, మనఃపవనయోగమని, జీవబ్రహ్మయోగమని యోగత్రయ ముపదిష్టము. ఇట్టియోగత్రయమును క్రమముగ, పొందుటకు యిచ్ఛగలవాడు యెల్లప్పుడు మనస్సును సమాహితముగ జేయవలెను. ॥౧౦॥

— ౬వ అధ్యాయము — ౧౧వ శ్లోక వ్యాఖ్యావిశేషములు —

మధుసూదనసరస్వతీయము:— "శుచౌ దేశే" అను శ్లోకము మొదలుకొని రెండుశ్లోకములచే యోగమును కుపయోగించు ఆసననియమమును చెప్పుచుండెను.

స్వభావమువలనకాని, సంస్కారమువలనకాని పరిశుద్ధమైనట్టియు, జనసముదాయము లేనట్టియు, భయరహితమైనట్టియు, గంగాతటగిరిగుహాదులయందు గల సమమైన ప్రదేశమునందు మృదువస్త్రము, మృదు వగు వ్యాఘ్రచర్మము, కుశాసనముపై నుండునటుల అనగా ముందు దర్భాసనము, దానిపై వ్యాఘ్రాసనము, దానిపై మృదువస్త్రము నమర్చబడిన తన యాసనమును అదియు యెత్తుగాక పల్లము గాక మధ్యభాగమునం దమర్చవలెను.

ఇచట పరుని యాసనముకాదని చెప్పుటకు "ఆత్మనః ఆసనం" (తన యాసనమని చెప్పబడెను. పరుని యిచ్ఛ నియమము లేనందున పరాసనముకూడ విక్షేపకారియే యగును. కాన అట్లు చెప్పుట సమంజసమే)

శంకరానందీయము:— పూర్వమునందు యోగమునకు బహిరంగసాధనమును, అంతరంగ సాధనమును సంక్షేపముగ జెప్పి యిపుడు యోగమునకు బహిరంగసాధనములగు దేశము, ఆసనము. శరీరధారణ మొదలగువాటిని, అంతరంగసాధనములను విశేషరూపముగ బోధించుటకు మొదలిడి మొట్టమొదట ఆసన లక్షణమును "శుచౌ దేశే" అను దానిచే చెప్పుచుండెను.

శాంకరభాష్యమ్:—

అథేదానీం యోగం యుంజత ఆసనాహారవిహారాదీనాం యోగసాధనత్వేన నియమో వక్తవ్యః, ప్రాప్తయోగలక్షణం తత్ఫలాది చేత్యత ఆరభ్యతే । తత్రాసనమేవ తావ త్ప్రథమ ముచ్యతే-శుచౌ శుద్ధే వివిక్తే స్వభావత స్సంస్కారతో వా దేశే స్థానే ప్రతిష్ఠాప్య స్థిర మచల మాత్మన ఆసనం నాత్యుచ్ఛ్రితం నాతీవోచ్ఛ్రితం నాప్యతినీచం తచ్చ చైలాజినకుశోత్తరం చైల మజినం కుశా శ్చోత్తరే యస్మి న్నాసనే తదాసనం చైలాజినకుశోత్తరం పాఠక్రమా ద్విపరీతోఽత్ర క్రమ శ్చైలాదీనామ్ । ॥౧౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యోగస్వరూపమును, కొన్ని యోగాంగములను చూపి (చెప్పి) యోగాభ్యాస మొనరించువారికి ఆసనము, ఆహారము, విహారములు, యోగసాధనములుగ నియమము చెప్ప దగియున్నది. మఱియు పొందబడిన యోగముకలవాని లక్షణము, యోగఫలమగు సమ్యగ్జ్ఞానము. సమ్యగ్జ్ఞానఫలమగు మోక్షము, యోగభ్రష్టున కత్యంతము వినాశము లేకపోవుట చెప్పదగియున్నది. కాన నందునిమిత్త ముత్తరగ్రంథ మారంభింప బడుచుండెను. ఇదియిట్లుండ యోగానుష్ఠానమునకు ప్రధానమైన యాసనమును "ఆసీన స్సంభవాత్" అను సూత్రానుసా రముగ ముందుగ చెప్పుచుండెను. ఈచెప్పుటవలన యోగాభ్యాసము కూర్చుండి చేయవలెనా? పరుండియా? నిలుచుండియా? నడచుచుండియా? ఏదియైన కార్యమును చేయుచుండియా? అను శంక తొలగింపబడెను. స్వభావమువలనకాని, గోమయాదిసంస్కారమువలనకాని, పరిశుద్ధ మైన రహస్యప్రదేశమునందు అత్యున్నతముకానట్టియు, అతినీచము (పల్లము) కానట్టియు. "చిత్రాసనము, కృష్ణాజినము. దర్భాసనము ఉత్తరోత్తరమునందు గల" అను పాఠక్రమమునకు విపరీతముగ గ్రహించిన దర్భాసనమును ముందుగ నమర్చి దానియందు కృష్ణాజినమును దాని యందు చిత్రాసనమునుకాని, పట్టువస్త్రముకాని, యుంచి చలనరహితమగు నాసనమును తనకు యేర్పరచుకొని, ఈశ్లోకమునందు 'ఆత్మనః' అని చెప్పుటవలన యోగాభ్యాస మొనరించు చువానికింకొయితరున కీయాసనము కాదని స్పష్టపరచబడెను. "నాత్యుచ్ఛ్రితం" అని చెప్పుట వలన పతనశంక తొలగింపబడెను. "నాతినీచం" అని చెప్పుటవలన భూతములనందుండు పాషా ణాదుల స్పర్శకలిగినచో వాతక్షోభవలన నగ్నిమాంద్యము సంభవించు నను శంక తొలగింప బడెను. "స్థిరం" అని చెప్పుటవలన ఆసనము స్థిరముకానిచో నచట కూర్చుండి యోగాను ష్ఠాతకు సమాధానము సంభవింపనందున యోగముసిద్ధింపదను శంకతొలగింపబడెను. ॥౧౧॥

మార్జనప్రోక్షణాదిక్రియలచేగాని, స్వభావమువలనగాని, శుద్ధమైనట్టియు; జనశూన్యమైన ప్రదేశము నందు, అనగా నదీతీరగిరిగృహాదులయందు అత్యున్నతము కానట్టియు, అతినిమ్నము కానట్టియు. (అత్యు న్నత మగుచో నొకానొకసమయమున పారవశ్యముచే చలనపతనాదవిఘ్నముప్రాప్తించెడిని. అట్లుకాకుండు టకు "నాత్యుచ్ఛ్రితం" అని చెప్పబడెను. అతినిమ్నమగుచో శైత్యోష్ణపాషాణాదిఘర్షణచే క్లేశముప్రాప్తిం చెడిని. అట్లు క్లేశప్రాప్తి కాకుండుటకు "నాతినీచం" అని చెప్పబడెను. చేలాజినకుశోత్తరం" మొదటదర్భా సనము, దానియందు వ్యాఘ్రాసముకాని కృష్ణాజినమునుకాని దానిపైన మృదువస్త్రమును కల యాసన మును తనకు

గీ॥ తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః ।
ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగ మాత్మవిశుద్ధయే ॥ ॥౧౨॥

పదవిభాగము:— తత్ర- ఏకాగ్రం- మనః- కృత్వా- యతచిత్తేన్ద్రియక్రియః- ఉపవిశ్య- ఆసనే- యుంజ్యాత్- యోగం- ఆత్మవిశుద్ధయే । ॥౧౨॥

ప్రతిపదార్థము:— తత్ర = అట్టి; ఆసనే = ఆసనమునందు; ఉపవిశ్య = కూర్చుండి; మనః = మనసును; ఏకాగ్రం = ఏకాగ్రమైనదానినిగ; కృత్వా = చేసి; యతచిత్తేన్ద్రియక్రియః = యత = నియమము చేయబడిన; చిత్త = చిత్తముయొక్కయు; ఇన్ద్రియ = ఇంద్రియములయొక్కయు; క్రియః = వ్యాపారము కలవాడై; ఆత్మవిశుద్ధయే = ఆత్మ = అంతఃకరణముయొక్క; విశుద్ధయే = పరిశుద్ధికొఱకు; యోగం = యోగమును; యుంజ్యాత్ = అభ్యసింపవలెను. ॥౧౨॥

శాంకరభాష్యమ్:—

ప్రతిష్ఠాప్య కిమ్?— తత్ర తస్మిన్నాసన ఉపవిశ్య యోగం యుంజ్యాత్ । కథం? సర్వవిషయేభ్య ఉపసంహృత్యైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః, చిత్తం చేన్ద్రియాణి చ చిత్తేన్ద్రియాణి తేషాం క్రియాః సంయతా యస్య స యతచిత్తేన్ద్రియక్రియః । స కిమర్థం యోగం యుంజ్యాదిత్యాహ— ఆత్మవిశుద్ధయేఽన్తఃకరణస్య విశుద్ధ్యర్థ మిత్యేతత్ । ॥౧౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పూర్వోక్తమగు నాసనమును సంపాదించి యేమి చేయవలె ననెదవా? అట్టి యాసనమునందు కూర్చుండి యోగాభ్యాసమును చేయవలెను. ఎట్లు యోగము నాచరింపవలెను? శబ్దస్పర్శరూపరసగంధాది సర్వవిషయములనుండి మనస్సును మరలించి యొక్క ధ్యేయవస్తువందే మనస్సును నిలిపి, చిత్తముయొక్క, యింద్రియములయొక్క బాహ్యక్రియల సంయమనమును జేసినవాడై, అనగా చిత్తమును, ఇంద్రియములను బాహ్యక్రియలయందు ప్రవర్తింపకుండగ జేసినవాడై యోగానుష్ఠానపరుడు కావలెను. పూర్వమునందు చెప్పఁబడిన యాసనమునందు కూర్చుండి పైన చెప్పిన విధమున యోగము ననుష్ఠించిన నేమిఫలము ప్రాప్తించును? అని ప్రశ్నించెదవ? వినుము. చెప్పెద. అంతఃకరణపరిశుద్ధికొఱకు పూర్వమునందు చెప్పఁబడిన విధమున నాసనము నేర్పరచుకొని అందు కూర్చుండి పైనచెప్పిన విధమున యోగము ననుష్ఠించిన నంతఃకరణము పరిశుద్ధ మగునని యాశయము. ॥౧౨॥

యేర్పరచవలెను. "వస్త్రం దారిద్ర్యదుఃఖాయ దారు రోగాయ చోపలః" వస్త్రముపై కూర్చుండి ధ్యానించిన దారిద్ర్యదుఃఖము, దారుమయమగు పీటయందు కాని, రాయియందు కాని కూర్చుని ధ్యానించిన (జపించిన) రోగము ప్రాప్తించునని స్మృతి బోధించుచుండ ఆసననియమములో వస్త్రమును చెప్పుట యసంగతముకాదా యని శంకింపజనదు. పైస్మృతివాక్యము గృహస్థునకు వస్త్రము పనికిరాదని బోధించును కాని యతివిషయము కాదు. ధ్యానించు యతి పైన చెప్పిన విధమున యాసనమును నిశ్చలమగునటుల కల్పించుకొని, ఇట పైశ్లోకముతో నన్వయము ॥౧౧॥

— ౬వ అధ్యాయము ౧౨ శ్లోకవ్యాఖ్యావిశేషములు. —

మధుసూదనసరస్వతీయము:— ఇట్టి యాసనమును ప్రతిష్ఠచేసి యేమిచేయవలయు నను శంకపై కర్తవ్యమును 'తత్ర' అను శ్లోకముచే చెప్పుచుండెను. అట్టి యాసనమున నిలుచుండి ధ్యానముచేయరాదు. అట్లగుచో శరీరము పడిపోవునేమో యని మనస్సు విక్షిప్త మగును. పరుండియు ధ్యానింపవలదు. అట్లగుచో నిద్ర ప్రాప్తించి ధ్యానచ్యుతుడగును. మఱిమిచేయవలె ననఁ? 'ఉపవిశ్యైవ' అట్టి యాసనముపై

గీ॥ సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః ।
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥ ॥౧౩॥

పదవిభాగము:—సమం-కాయశిరోగ్రీవం-ధారయన్-అచలం-స్థిరః-సంప్రేక్ష్య-నాసికాగ్రం-స్వం-దిశః-చ-అనవలోకయన్ ॥ ॥౧౩॥

ప్రతిపదార్థము:-కాయశిరోగ్రీవం = శరీరమును; శిరస్సును, కంఠమును; సమం-సమానమగునట్లు అచలం=చలనములేకుండునటు; ధారయన్ = ధరించువాడై; స్థిరః = స్థిరుడై; స్వం = తనసంబంధమగు; నాసికాగ్రం = నాసికయొక్కయగ్రభాగమును; సంప్రేక్ష్య= లెస్సగ చూచువాడునలెను డి; అంతరా=(ఈపదమధ్యాహార్యము) మధ్యమధ్య; దిశః = దిక్కులను: అనవలోకయంశ్చ = చూడనివాడై; ॥౧౩॥

శాంకరభాష్యమ్:—

బాహ్యమాసన ముక్త మధునా శరీరధారణం కథ మిత్యుచ్యతే-సమం కాయశిరోగ్రీవం కాయ శ్చ శిర శ్చ గ్రీవాచ కాయశిరోగ్రీవం తత్సమం ధారయ న్నచలం చ సమం ధారయత శ్చలనం సంభవ త్యతో విశిన ష్ట్యచల మితి । స్థిరో భూత్వేత్యర్థః। స్వం నాసికాగ్రం సంప్రేక్ష్య సమ్య క్ప్రేక్షణం దర్శనం కృత్వే వేతీవశబ్దో లుప్తో ద్రష్టవ్యః నహి స్వనాసికాగ్రసం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇంతకు పూర్వమునందు బాహ్యమగు నాసనమును చెప్పి యిపుడు శరీరధారణ మెట్లు చేయవలె ననుశంకకు సమాధానమును 'సమం' అను శ్లోకముచే చెప్పుచుండెను. శరీరమధ్యభాగమును, శిరస్సును, కంఠమును, ఋజువుగ (తిన్నగను) చలనములేనిదానినిగ ధరించువాడై, ఇటశరీరమును శిరస్సును, కంఠమును సమానముగ ధరించునపుడు శరీరమునకు చలనము

గూర్చుండి (కూర్చుండవలయునను ఈవిషయమునే "ఆసీన స్సంభవాత్" అను బ్రహ్మసూత్రముకూడబోధించున్నది) "దృశ్యతే త్వగ్ర్యయాబుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః" అను శ్రుత్యనుసారము అంతఃకరణము సర్వవిశేషరహితమగుచో నది సూక్ష్మమగును. అట్టి తీరునయతిసూక్ష్మమైన యంతఃకరణమే బ్రహ్మసాక్షాత్కారయోగ్యమగును. అట్టి తీరున బ్రహ్మసాక్షాత్కారయోగ్యతయే యాత్మవిశుద్ధి అట్టి యంతఃకరణవిశుద్ధికొఱకు చిత్తముయొక్కయు, ఇంద్రియములయొక్కయు, క్రియావృత్తులు బయలవెడలకుండగ జేసినవాడై రాజసతామసవృత్త్యాసము లనెడి భూమికాత్రయ పరిత్యాగపురస్సరముగ నేకవిషయకధారావాహికానేకవృత్తులు కలదానినిగను, అతిశయించిన సత్త్వగుణము కలదానినిగను మనస్సును దృఢభూమికాపురస్సరముగ ప్రయత్నపూర్వకముగజేసి ఏకాగ్రతవృద్ధిపొందునిమిత్తము సంప్రజ్ఞాతసమాధి నభ్యసింపవలయును. 'బ్రహ్మాకారమనోవృత్తిప్రవాహోఽహంకృతిం వినా । సంప్రజ్ఞాతసమాధి స్స్యాద్ధ్యానాభ్యాసప్రకర్షతః" ధ్యానాభ్యాస ముత్కృష్టమైనచో నహంకృతినివిడచి బ్రహ్మాకారమనోవృత్తిప్రవాహము బయలుదేరును. అదియే సంప్రజ్ఞాతసమాధి యనబడును. ఇట్టి యభిప్రాయముచేతనే శ్రీకృష్ణపరమాత్మ "యోగీ యుంజీత సతతం, యుంజ్యా ద్యోగ మాత్మవిశుద్ధయే యుక్త ఆసీత మత్పరః" అని యనేకసార్లు ధ్యానాభ్యాసప్రకర్షనే విధించుచుండెను. ॥౧౨॥

శంకరానందీయము:— పై లక్షణములు కల యతికి అవిద్యాతత్కార్యదేహేంద్రియాదుల గూర్చు "నేను, ఇదినాది' అనునట్టివి మొదలుగాగల యస్మత్ప్రత్యయములు తత్కార్యవాసనలు నిశ్శేషముగనశించుటయే యంతఃకరణముయొక్క విశుద్ధి. అట్టి విశుద్ధికొఱకు బ్రహ్మమునం దాత్మభావముచే పురుషుని యోజనముచేయును గాన యోగమనబడును. అదియే సమాధి. అట్టి యోగరూపమగు ప్రత్యక్ప్రత్యయ సంతానమును చేయవలయును. ॥౧౨॥

శాంకరభాష్యమ్—

ప్రేక్షణ మిహ విధిత్సితం, కిం తర్హి ? చక్షుషో ర్దృష్టిసన్నిపాతః । సచాంతఃకరణసమాధానాపేక్షో వివక్షితః స్వనాసికాగ్రసంప్రేక్షణమేవ చే ద్వివక్షితం మన స్తత్రైవ సమాధీయేత నాత్మని । ఆత్మని హి మనస స్సమాధానం వక్ష్యతి 'ఆత్మసంస్థం మనః కృత్వా' ఇతి । తస్మా దివశబ్దలోపేనాక్ష్ణో ర్దృష్టిసంనిపాత ఏవ సంప్రేక్ష్యేత్యుచ్యతే । దిశశ్చానవలోకయ న్దిశాం చావలోకన మన్తరా౽కుర్వ న్నిత్యేతత్ । ॥౧౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సంభవించును. కాన నట్టిచలనము కలదని "అచలం" అని చెప్పఁబడెను. స్థిరుడై (శరీరేంద్రియములను విషయపారవశ్యమును పొందనివాటిగ జేసినవాడై,) తననాసికాగ్రమును చూచుచున్నవానివలె ఇట "సంప్రేక్ష్య" అనియే యున్నది కాని "ఇవ" అను శబ్దము కానరాదే. 'చూచువానివలె'' అను యర్థ మెట్లు ప్రాప్తించు నని శంకింపజనదు. ఇవశబ్దము లుప్తము. లుప్తమగు 'ఇవ' అనుశబ్దమును స్మరించుకొని తదర్థగ్రహణ మావశ్యకము అంతియే కాని స్వనాసికాగ్రసంప్రేక్షణ మిట విధింపబడుటలేదు. మరేమనిన చక్షురింద్రియముయొక్క సన్నిపాతము చక్షురింద్రియమునకు రూపాదివిషయప్రవృత్తిరాహిత్యము వివక్షితము (అదియే విధింపబడుచున్నది) సమాధాన మిచట ప్రధానముగ వివక్షచేయబడుటవలన చక్షురింద్రియము బహిర్విషయముకలదగుటచే చిత్తసమాధానము భంగమునొందవలసివచ్చునని చక్షురింద్రియమును విషయములనుండి మరలించి యాత్మయందే సంన్నిపాతము వివక్షితము. అట్లు కాక స్వనాసికాగ్రసంప్రేక్షణమే వివక్షితమగుచో మనస్సు స్వనాసికాగ్రమునందే సమాధానమును పొందెడిని. ఆత్మయందు చిత్తసమాధానము లేకపోయెడిని. అట్లగుచో "ఆత్మసంస్థం" మనః కృత్వా'' అని ఆత్మయందు చిత్తసమాధానమును చెప్పుచుండెను. దానికి విరోధము ప్రాప్తించెడిని. కాన నీ శ్లోకమునందు ఇవశబ్దలోపముచే దక్షిణోత్తరచక్షుస్సుల యేదృష్టికలదో ఆదృష్టికి బాహ్యవిషయవైముఖ్యముచే నాత్మయందే సంన్నిపాతము "స్వం నాసికాగ్రం సంప్రేక్ష్య'' అను దానిచే వివక్షితము. అని చెప్పబడుచుండెను. యోగానుష్ఠానమధ్యయందు దిక్కుల నవలోకించనివాడై. ॥౧౩॥

— ♦ ౬వ అధ్యాయము — ౧౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦

మధుసూదనసరస్వతీయము:— యోగమునిమిత్తము బాహ్యమైన యాసనమును చెప్పిశరీరధారణ మెట్లు చేయవలయు నను విషయమును "సమం కాయశిరోగ్రీవం" అను దానిచే బోధించుచు౦డెను.

శరీర మధ్యభాగమును, శిరస్సును, కంఠమును, మూలాధారము మొదలు మూర్ధాతీతపర్యంతము వంకరలేకుండగ, ధరించి అనగా నేకతత్త్వాభ్యాసముచేత విక్షేపమునకు సహభావి (కూడయుండెడి) యంగచలనాదులు లేకుండగ జేసి, దృఢప్రయత్నముకలవాడై తన నాసికాగ్రమును చూచువానివలె అనగా విషయ విక్షేపరాహిత్యముకొరకు విషయప్రవృత్తిరహితుడై యర్ధనిమీలితనేత్రుడై ధ్యాననిష్ఠాకాలమున మధ్యమధ్య యోగప్రతిబంధకమగు దిక్కులను చూచుటను వదలి. ॥౧౩॥

శంకరానందీయము:— తిరిగి యాంతరంగికమగు యోగాంగములనే యుపదేశించుచు నిష్టిక్షణములు గల యతి సమాధిని చేయవలెనని "సమం" అను రెండుశ్లోకములచే బోధించుచుండెను.

శ్లో॥ ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః ।
మన స్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥ ॥౧౪॥

పదవిభాగము:—ప్రశాన్తాత్మా-విగతభీః- బ్రహ్మచారివ్రతే- స్థితః-మనః- సంయమ్య- మచ్చిత్తః-యుక్తః-ఆసీత-మత్పరః ॥ ॥౧౪॥

ప్రతిపదార్థము:—ప్రశాన్తాత్మా = ప్రశాన్త=ప్రకర్షగ శాంతమైన, ఆత్మా = అంతఃకరణము కలవాడై = విగతభీః = విగత = పోయిన, భీః = భయముకలవాడై; బ్రహ్మచారివ్రతే = బ్రహ్మచారి=బ్రహ్మచారియొక్క, వ్రతే = వ్రతమగు బ్రహ్మచర్యమువందు; (గురుశుశ్రూష, భిక్షాన్నభోజనము, మూడు కాలములయందు స్నానముచేయుట, శౌచాచమనము మొదలగు వ్రతములయందు) స్థితః = ఉండినవాడై; మనః = మనస్సును; సంయమ్య = నియమించి (అనగా మనోవృత్తులను నిరోధించి) యోగనిష్ఠః = (ఈపద మధ్యాహార్యము) యోగనిష్ఠుడై; భవేత్=(ఈపదమధ్యాహార్యము) కావలయును; మచ్చిత్తః=పరమేశ్వరునియందు చిత్తముకలవాడై; యుక్తః=సమాహితుడై; మత్పరః = పరమేశ్వరునే పరునిగా కలవాడై; ఆసీత = కూర్చుండవలయును. ॥౧౪॥

కటి పై భాగము శిరస్సు కంఠము వీటిని ఋజువుగా (తిన్నగ) నుండునటుల ధరియించినవాడై, కాయశిరోగ్రీవములను ఋజువుగా ధరియించిన పార్శ్వములయందు వెనుకభాగమునందు చూచుటకుస్పృశించుటకు శక్యముకాదు అయినను మశకపిపీలికాదుల యుపద్రవము ప్రాప్తించిన చలనము ప్రాప్తించును. అందునిమిత్తము "అచలం" అని చెప్పెను అనగా చలింపకుండగ కాయశిరోగ్రీవములను ధరించినవాడై, యని యర్థము. స్థాణువువలె నిశ్చలుడై తన నాశికాగ్రమును చూచుచున్నవాడై "చక్షుషా నాశికాగ్రం సంప్రేక్ష్య" అనిచెప్పుట చక్షురింద్రియముచే రూపము గ్రహింపరాదని నియమమునిమిత్తమని గ్రహింపనగును; ఇంతేయేకాని నాశికాగ్రదర్శనార్థము కాదని గ్రహింపవలెను. ఇచట నాశికాగ్రదర్శనమే వివక్షితమగునో మనస్సు నాశికాగ్రకాలమున యచటనే యుండును. అందుచే చిత్తమునకు బ్రహ్మయందవస్థానము సంభవింపదు. బ్రహ్మమునందు చిత్తము యొక్క స్థాపననిమిత్తముకదా సమాధి. అందులకే 'ఆత్మసంస్థం మనః కృత్వా' అని చెప్పబడుచున్నది. అందుచే చక్షుస్సుచే నాశికాగ్రదర్శనవిధి రూపాగ్రహణసూచననిమిత్తమై చక్షుస్సుయొక్కయచాంచల్యము నిమిత్తము. దీనివలన దేలినయాశయిమేమి? చక్షుస్సు యెటుల రూపమును గ్రహింపకుండునో అట్లే శ్రోత్రాదీంద్రియములు కూడ శబ్దాదులను గ్రహింపకుండగ జేయవలెనని వివక్షితము. చక్షుస్సునకు రూపాగ్రహణ విధివలననే "దిశశ్చానవలోకయన్" అని నిదిధ్యాసువును నియమించుచున్నాడు. విచారింప నాశికాగ్రదర్శనవిధిచేతనే దానికన్న వ్యతిరిక్తమగు దర్శనము లన్నియు, నిషేధింపబడుచున్నవి. అయినను క్వచిత్ ముందువెనుక పార్శ్వములయందు విపరీతశబ్దములు బయలువెడలినను ప్రాచ్యాదిదిక్కులను, తనశరీరము చూడనివాడై యుక్తుడై కూర్చుండవలెనని యుత్తరశ్లోకముతో యీశ్లోకమునకు సంబంధము. ॥౧౩॥

పరమార్థప్రవ:—యోగశాస్త్రప్రకార మాసనమున కూర్చుండినచో గుదలింగమధ్యనున్న ఆధారచక్రమువలన మూలబంధాది బంధత్రయము సిద్ధించి ఆధివ్యాధిమనోవేగము లుపశమించును. దానివలన కాయగ్రీవశిరస్సులకు ఋజుత్వము స్థాణువు వలె సంభవించును. ॥౧౩॥

— ♦ ౬వ అధ్యాయము — ౧౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:—నిదాన (కారణ) నివృత్తిప్రకర్షచే శాంతించిన రోగాదిదోషములు కల యంతఃకరణము కలవాడై, శాస్త్రీయదార్ఢ్యముచే నశించిన యుక్తాయుక్తత్వశంక (సంశయము) కలవాడై, బ్రహ్మచర్యగురుశుశ్రూషాభిక్షాభోజనాదులుకలవాడై: మనస్సును విషయాకారవృత్తిశూన్యముగ నొనరించి ప్రత్యగూపమగు పరమేశ్వరునియందు అనగాసగుణమునందుకాని నిర్గుణమునందుకాని చిత్తమునునిలిపి, పరమేశ్వరవిషయికధారావాహిక చిత్తవృత్తికలవాడైయనియర్థము. ప్రియమైన పుత్రపౌత్రాదులు

శాంకరభాష్యమ్:—

కించ— ప్రశాన్తాత్మా ప్రకర్షేణ శాన్త ఆత్మాఽన్తఃకరణం యస్య సోఽయం ప్రశాన్తాత్మా విగతభీ ర్విగతభయో బ్రహ్మచారివ్రతే స్థితో బ్రహ్మచారిణో వ్రతం బ్రహ్మచర్యం గురుశుశ్రూషాభిక్షాభుక్త్యాది తస్మిన్స్థిత స్తదనుష్ఠాతా భవే దిత్యర్థః । కించ మన స్సంయమ్య మనసో వృత్తీ రుపసంహృత్యే త్యేత న్మచ్చిత్తో మయి పరమేశ్వరే చిత్తం యస్య సోఽయం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మఱియు రాగద్వేషాదిదోషములు తత్కారణము లేనట్టి యంతఃకరణముకలవాఁడై పోయిన భయముకలవాఁడై (సర్వకర్మపరిత్యాగమునందు శాస్త్రీయనిశ్చయవశమున నిస్సందిగ్ధమగు బుద్ధికలవాఁడై) బ్రహ్మచారివ్రతములగు గురుశుశ్రూష, భిక్షాన్నాశనము, మూఁడుకాలములయందు స్నానముచేయుట, శౌచాచమనము మొదలగు వాటి నాచరించువాఁడై, మనోవృత్తుల నరికట్టినవాఁడై యోగనిష్ఠుఁడై యుండవలెను.

ఉన్ననీయులై యుండ పరమేశ్వరునిచింతింపదగినవాఁడని చెప్పుట యెట్లు పొసఁగునను శంకపై 'మత్పరః' అని చెప్పుచుండెను. పరమానందరూపమగుటవలన నేనేపురుషార్థము (ప్రియము) గా కలవాఁడై. ఈ విషయమునే 'తదేతత్ప్రేయః పుత్రాత్ప్రేయో విత్తాత్ప్రేయోఽన్యస్మాత్సర్వస్మా దాన్తరం యదయ మాత్మా' ఈ యాత్మ యనునది యన్నిటికంటె యాంతరమగుటవలన ప్రేయోరూపము (ప్రియము) పుత్రునికంటె విత్తముకంటె యితరములన్నిటికంటెప్రియమని శ్రుతియే ఘోషించుచున్నది. ఈప్రకారమున విషయాకార సర్వవృత్తి నిరోధపురస్సరముగ భగవదేకాకారచిత్తవృత్తికలవాఁడై సంప్రజ్ఞాతసమాధికలవాఁడై పూర్వోక్తమగు యాసనమున శక్తినతిక్రమించకుండగ కూర్చుండవలెను. ఆసనమునుండి స్వేచ్ఛచే లేవరాదు.

లోకమున ఒకానొక రాగి స్త్రీచిత్తుఁడగును. కాని వాఁడు స్త్రీనే పురుషార్థముగను, ఆరాధనచేయదగిన దానినిగను గ్రహింపఁడు. మరేమి చేయుననిన రాజునుగాని, దేవునిగాని పరుని ఉత్కృష్టునిగను ఆరాధ్యునిగను గ్రహించును. యోగి యన్ననో మచ్చిత్తుఁడై మత్పరుఁడై పరమేశ్వరుఁడనగు నన్నే సర్వారాధ్యునిగఁ దలచును. అనునది శ్రీశంకరభగవత్పాదుల భాష్యము. "వ్యాఖ్యాతృత్వేఽపి మే నాత్ర భాష్యకారేణ తుల్యతా। గుంజాయాః కిం ను హేమ్నైక తులారోహేఽపి తుల్యతా ॥" గురువిందగింజలను బంగారముతో కూడ త్రాసునందు తూచుటనిమిత్తముంచినను గురివిందగింజలకు బంగారముతోసామ్యము సంభవింపదు. అట్లే నేను వ్యాఖ్యాతనైనను ఈ విషయమై శ్రీభగవత్పాదులతో సామ్యములేదు. ॥౧౪॥

శంకరానందీయము:— శరీరము, శిరస్సు, కంఠములను సమానముగనుంచుట, స్థిరముగ (చలింపకుండగ) నుండుట. నాసికాగ్రమునందు దృష్టినిలుపుట ఇవి యోగికి యోగసిద్ధినిమిత్తము అంగములని సూచించి, వీటికంటె యోగసిద్ధి కంతరంగములగు అసాధారణకారణములను సూచించుచు యీ చెప్పబడిన సాధనములతోఁగూడిన యతి సమాధిని చేయవలెనని "ప్రశాన్తాత్మా". అను శ్లోకముచే చెప్పుచుండెను.

ప్రకర్షగ శాంతమైన మనస్సుకలవాఁడై, (అంతఃకరణకు శాంతియనగ రాగద్వేషాదులు పుట్టకుండుటయే, అట్టి శాంతికి ప్రకర్ష యనగ రాగద్వేషాద్యుత్పత్తికి హేతువులగునట్టి విషయములయందు సమీచీనతావమీచీనత్వ ప్రీత్యప్రీతిష్టసాధనత్వానిష్టసాధనత్వ బుద్ధుల నివృత్తియే.) ప్రశాంతమైన యంతఃకరణము కలవాఁడై "విగతభీః" అన్నము సేకరించుట దానిని భక్షించి మలరూపమున విసర్జించుట కాక "యితరమగు శాస్త్రీయమైన దంతధావన ముఖప్రక్షాళనాది కర్మలను విడచుటచే శిష్టులు నిందించెదరు" అను భీతివదలినవాఁడై స్వాధ్యాయమును. సర్వకర్మలను "వేదా నిమం లోక మముం చ పరిత్యజ్యాత్మాన మన్విచ్ఛేత్" "త్యజ ధర్మ మధర్మం చ. నైవ ధర్మీ న చాధర్మీ న చైవ హి శుభాశుభీ" ఇత్యాది శ్రుత్యుక్తప్రకారము పరిత్యజించి నిర్భికుఁడై "బ్రహ్మచారివ్రతే స్థితః" ఇచట 'బ్రహ్మచారివ్రతమనగ భిక్షామాత్రమే గ్రహింపనగును. బ్రహ్మచారిధర్మములగు త్రిషవణస్నానాదికమును గ్రహింపరాదు. ఎందువలననిన? త్రిష

శాంకరభాష్యమ్:—

మచ్చిత్తో యుక్త స్సమాహిత స్సన్నాసీతోపవిశే న్మత్పరోఽహం పరో యస్య సోఽయం మత్పరః । భవతి కశ్చి ద్రాగీ స్త్రీచిత్తో నతు స్త్రియ మేవ పర్వ తీన గృహ్ణాతి, కిం? తర్హి రాజానం మహాదేవం వా, అయం తు మచ్చిత్తో మత్పరశ్చ । ॥౧౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ధ్యానమనగ మనోవృత్త్యావృత్తియే కదా. అట్టి మనోవృత్తుల నరికట్టినచో ధ్యానమే సంభవింప దను శంకను తొలిగించుటకు 'మచ్చిత్తః' అని చెప్పెను. విషయాంతరములువిషయముగాగల మనోవృత్తుల నరికట్టి నాయందే యుంచబడిన చిత్తముకలవాడై యుండవలెనని దాని యర్థము పరమాత్మయే పరుడుగా కలవాడై కూర్చుండవలెను. పరమేశ్వరునియందు చిత్తము

వణస్నానాదికము సమాధిచే సంభావితమైన యుక్తిక్రియఃబ్రహ్మభిన్నత్వజ్ఞానధ్వంసకమగుటవలనను "యోగం యుంజీత సతతం" అనుస్మృతివలన నిత్యనిరంతర కర్తవ్యముగ ప్రాప్తమైన సమాధ్యనుష్ఠానమునకు విరోధియగుటవలనను బ్రహ్మచారివ్రతములగు త్రిషవణస్నానాదికమును త్యజించి యితరమైన భిక్షాటనమాత్రము బ్రహ్మచారివ్రతపదముచే గ్రహింపనగును. అట్టి బ్రహ్మచారివ్రతమగు మధుకరభక్షణమునే యతి చేయవలెను. కాని ప్రాక్ప్రణీతాదులనవలంబింపరాదు. ఎందువలననిన ప్రాక్ప్రణీతమనగ తాను భిక్షాటనకు బయలుదేరుటకు ముందుగనే యితరులచే తీసుకురాబడిన యన్నము. అయాచితమనగ తాను యాచింపకుండగ తీసుకురాబడిన యన్నము. తాత్కాలికమనగ భోజనసమయములకు ప్రాప్తమైన యన్నము. ఈ మూడురకములు ద్రవ్యగురుత్వము. అకాలికత్వము, న్యూనాతిరిక్తత్వము ప్రతీక్షాయనెడి దోషములు కలవగుటచే సమాధివిఘ్నకారులగును. కాన నిట్టి యన్నమును గ్రహింపక భిక్షాశనమునే చేయువాడై విషయసంబంధము లేకుండునటుల మనస్సునునిగ్రహించి బుద్ధితద్వృత్తిసాక్షియు, చిదేకరసము, ప్రత్యగ్రూపమునగు బ్రహ్మమునందు చిత్తమును నిలిపినవాడై, ఇచట "మచ్చిత్తః" అనుటచే అస్మచ్ఛబ్దార్థము చిత్తస్థాపనాధికరణమగు బ్రహ్మము. చిత్తమను బ్రహ్మమునందు స్థాపించువాడు తదితరుడు. కాన వారిరువురికి భేదము ప్రాప్తించుచున్నది. అట్లగుచో "ఉదరమంతరం కురుతే అథ తస్యభయం భవతి" అను శ్రుత్యనుసారము భేదదర్శికి మోక్షము సంభవింపదని "మత్పరః" అని చెప్పెను. "అహ మేవ పరం ఆత్మా యస్యసః" అని విగ్రహము. "బ్రహ్మైవాహ మస్మి" అని తనకు బ్రహ్మభావమును గ్రహించు వృత్తిచే కూడుకొనినవాడై "ఆసీత" తనను బ్రహ్మమునుగ భావన చేయుచు నుండవలెను. ॥౧౪॥

పరమార్థప్రపా:— "ప్రశాన్తాత్మా" అను శ్లోకముచే మనోధారణను చెప్పుచుండెను. సంకల్పరహితమైన యంతఃకరణ కలవాడై, భయమును విడిచినవాడై, నిర్జనమైన ప్రదేశమున యెటుల భయశూన్యుడై యుండవలెను? అను శంకను తొలిగించుట "విగతభీః" అనుపద ముపలక్షణమని గ్రహింపనగును. ఉపలక్షణమనగ జెప్పదగిన విషయములలో కొంతయే చెప్పుట. దీనివలన తేలిన యాశయమేమి? "హ్రీర్ధీరిత్యేవం సర్వం మనఏవ" అను శ్రుతిచెప్పిన మనోధర్మములన్నిటిని విడచి, సంన్యాసమును గ్రహించుటకు పూర్వము అవసరమగు బ్రహ్మచారుల వ్రతమును గ్రహించి ఆశ్రమవ్యతిరేకముగ నిట్టి మహాకార్యమునందు ప్రవృత్తమైనవానికి విఘ్ననాశన మెటులగుననిన? నిరంతరము నన్నే స్మరించువాడై నన్నే స్మరించుటే నాప్రయోజనము కాదు. మరేమనిన? నేనే పొందదగిన స్థానముగకలవాడై, యుక్తుడై కూరుచుండవలెను. ఈవిషయమే అకులాగమమునందు చెప్పబడెను.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కలవాడు పరమేశ్వరుడే పరుడుగా కలవాడుకదా తిరిగి 'మత్పరః' అని చెప్పుట యెందులకనిన? ఒకానొక యనురాగి స్త్రీయందే చిత్తముకలవాడై యుండును. కాని ఆస్త్రీనిమాత్రమేపరముగ గ్రహింపడు. మరి యెవరిని పరునిగ గ్రహించును? రాజునుగాని, మహాదేవునికాని పరునిగ గ్రహించును. ఈయోగి యైతే నాయందే చిత్తముకలవాడై, నన్నే పరునిగ గ్రహించునని చెప్పుటకు 'మత్పరః' అని చెప్పబడెను. ॥౧౪॥

"సుఖాసనే సమాసీన స్తత్త్వాభ్యాసం సమాచరన్ । సదాభ్యాసేన తత్కార్యాత్పరతత్త్వప్రకాశనమ్ ॥" సుఖాసనమున కూర్చుండి తత్త్వాభ్యాసము నాచరించుచు నెల్లప్పటి యభ్యాసముచే పరతత్త్వప్రకాశన మొనరింపవలయును. "ఆసనం ప్రాణసంరోధః ప్రత్యాహారోఽథ ధారణా । ధ్యానం సమాధి రేతాని యోగాంగాని వరాననే! ॥౨॥ ఓపార్వతి! ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి యీయారును యోగాంగములు.

"ఏకాన్తే విజనే రమ్యే గుహాయాం పుణ్యభూమికే । రహితే మశకై ర్దంశై ర్దేవాయతనకేఽపి వా ॥౩॥ సిద్ధక్షేత్రే మహాతీర్థే ధ్యానసిద్ధిః ప్రజాయతే । తత్ర సిద్ధాసనం బద్ధ్వా ఋజుకాయం తు కారయేత్ ॥౪॥ రహస్యమైన, జనరహితమైన గుహాయందుకాని, పుణ్యభూమియందుకాని, ఈగలు, దోమలు మొదలైనవి లేని దేవాలయమునందు కాని, సిద్ధక్షేత్రమునందు కాని, మహాతీర్థమునందు కాని ధ్యానించిన ధ్యానసిద్ధి కలుగును. పైని జెప్పిన యేదో యొకస్థలమున సిద్ధాసనమును బంధించి ఋజువుగ (తిన్నగ) శరీరమును ధరింపవలెను. ౩, ౪॥ "ఊర్ధ్వం మేఢ్రా దధో నాభేః కన్దో గ్రంథి రివ స్థితః । తత్ర నాడ్యః సముత్పన్నా స్సహస్రాణి ద్విసప్తతిః ॥౫॥ మేఢ్రమునకు పైన నాభికి యధఃప్రదేశమున గ్రంథివలె 'కన్దః' దుంపకలదు. దానినుండి డెబ్బదిరెండువేల నాడులు బయలువెడలినవి. ఈవిషయమునే "హితానామ నాడ్యో ద్వాసప్తతి స్సహస్రాణి హృదయా త్పురీతత మభిప్రతిష్ఠన్తే" అనుశతపథబ్రాహ్మణశ్రుతియు బోధించుచున్నది. పురీతతమనగ హృదయాకాశమునందునాడులచే నిర్మింపబడిన స్థానము ఇడా, పింగళా, సుషుమ్నా సినీవాలీ, అనుమతి పూషా, యశస్వినీ, అలంబుకా, కుహూ, శంఖినీ, అనిప్రాణమునువహించుప్రధాననాడులు పది కలవు ఇది నాడీచక్రము. అందు ప్రాణవాహికలగు ఇడా పింగళా, సుషుమ్నా అను మూడునాడుల లోను "ఇడా" అనునాడి వామ (ఎడమ) భాగమునందును "పింగళా" అనునాడి దక్షిణ (కుడి) భాగమునందును, "సుషుమ్నా" అనునాడి రెండిటిమధ్యప్రదేశమునందును యుండి యీమూడును ప్రాణమార్గములని చెప్పబడుచున్నవి. ఎడమభాగమునందుండు "ఇడా" అను నాడిచే వాయువును పూరించి, కుడిభాగమునందుండు "పింగళా" అను నాడిచే పూరింపబడిన వాయువును రేచన చేయవలెను. (వెలుపలికి విడువవలెను.) ఇట్లే ఇడచే వాయువును పూరించుచు పింగళచే నావాయువును వెలుపలికి విడుచుచుండిన నాడీశుద్ధి యగును. శరీరమున ఎడమభాగము చంద్రాంగము, కుడిభాగము సూర్యాంగము అని చెప్పబడును. కాన చంద్రాంగమున "ఇడా" అను నాడీద్వారమున ప్రాణవాయువును పూరించి, సూర్యాంగమున "పింగళా" అను నాడీద్వారమున అపానము నభ్యసింపవలయును. పింగళాద్వారమున వాయువును బయటకు విడవవలెను. అనగా ఎడమముక్కుద్వారా వాయువును పూరించికుడిముక్కుద్వారా వాయువును విడువవలెను. దీనినే "పూరకము రేచకము" అనిఅందురు. ఈఇడచంద్రనాడి యనియు, పింగళసూర్యనాడి

యనియు పిలువబడును. చంద్రనాడిద్వారా వాయువును పూరించి ఇడాపింగళ మధ్యయందున్న సుషుమ్నా నాడీమధ్యగతంబైన చిద్రూపమగు పరమేశ్వరుని ధ్యానింపవలెను యోగులు సుషుమ్నా నాడీమధ్యగతంబగు ప్రణవరూపంబైన తారకబ్రహ్మమును నిత్యము ధ్యానించెదరు.

సుషుమ్నానాడీమధ్యగతముగ తారకబ్రహ్మమును ధ్యానించినయెడల తత్క్షణమే సిద్ధి కలుగును. సంశయ మెంతమాత్రము లేదు, ప్రణవాభ్యాసమువలన నాతో సమానుడభ్యాసకుడగును. యని శ్రీశంకరుడు గౌరికి బోధించెను.

యోగమార్తాండమునందు:—యోనిస్థానమును కాలిమడమచే గట్టిగా నొక్కిపెట్టి మేఢ్రమునందు పాదమునుంచి నొక్కిపెట్టి శరీరమును తిన్నగ నిలిపి స్థాణువువలె చలింపకుండగ నుండి యింద్రియములనరికట్టి చలింపని దృష్టిచే భ్రూమధ్యభాగమును చూచుచుండిన యిది సిద్ధాసన మనిపించుకొనును. ఇట్టిసిద్ధాసనము మోక్షకవాటభేదకమని చెప్పబడెను.

ఎడమతొడయందు దక్షిణ (కుడి) పాదమును కుడితొడయందెడమపాదమును యుంచి రెండుహస్తములచేతను పాదముల రెండు బొటనవేళ్ళను పట్టుకుని చుబుకమును (గడ్డమును) హృదయమునందుంచి నాశికాగ్రమును చూచువానివలె యుండిన యిది పద్మాసన మనిపించుకొనును. యీపద్మాసనము యోగులకు సర్వవ్యాధివికారములను నశింపజేయును.

1 ఆధారచక్రము, 2 స్వాధిష్ఠానచక్రము, ఈరెండిటిమధ్యయందు కామస్వరూపమైన యోనిస్థానము ప్రాణాపానముల కైక్యము చేసినచో మూత్రపురీషములు నశించును. మూలబంధమువలన వృద్ధుడు కూడ యెల్లపుడు పడుచువాడగును. మూలబంధనముగ కాలిమడమచే యోనిని నొక్కిపెట్టి గుదభాగము ముడుచుకొనునట్లు చేసి అపానమూలమును ఆకర్షించి గుదభాగము ముడుచుకొనునట్లు చేసిన నది మూలబంధ మనిపించుకొనును. ఉదరముయొక్క పశ్చిమ (ఎడమ)భాగమునందు నాభికి ఊర్ధ్వమునందు యీ బంధము చెప్పబడుచున్నది. దీనికి "ఉడ్డియానబంధ" మనిపేరు. ఈ యుడ్డియానబంధము కంఠమునందు ప్రాప్తించు దుఃఖసముదాయమును నశింపజేయును.

శిరస్సునందుగల జలసమూహమును బంధించిన నభోజలము క్రిందుగ ప్రసరించును ఇది జాలంధరబంధ మనిపించుకొనును, ఇది కంఠసంకోచము స్వభావముగా గలది. ఇట్టి కంఠసంకోచరూపమగు జాలాంధర బంధమువలన అమృతము జాఠరాగ్నియందు పడదు. వాయుప్రకోపము సంభవించదు.

తల్లకిందుగ కపాలకుహరమునందు జిహ్వను ప్రవేశపెట్టి భ్రూ (కనుబొమ్మల) మధ్యభాగమున దృష్టిని నిలిపిన ఖేచరిముద్రయనిపించుకొనును.

ఏకాన్తమున తగిన యాసనముకలవాడై, శిరస్సును శరీరమును సమముగ నుంచి నాసాగ్రదృష్టికలవాడై సోమసూర్యాగ్నులు దేవతలుగాకల భూలోక, భువర్లోక సువర్లోకములు యే ఓంకారముయొక్క మాత్రలగు అకార ఉకారమకారముల యందుండెనో యట్టి ఓంకారమును పరంజ్యోతిరూపముగజపింపవలెను.

ఆసనముచే రోగమును పోగొట్టుకొనును. ప్రాణాయామముచే పాపమును నశింపజేసుకొనును. ప్రత్యాహారముచే యోగి మానసవికారమును త్యజించును. మనోధైర్యమును ధరించుటకొరకు నిశ్చలమైన ధ్యానము చెప్పబడెను. సమాధివలన పుణ్యపాపకర్మలనుత్యజించి మోక్షమును పొందును. పదిరెండు ప్రాణాయామములు ప్రత్యాహార మనబడును. పదిరెండు ప్రత్యాహారములు శుభమగు ధారణయగును పదిరెండు ధారణలు ధ్యానమనుపించుకొనును. పదిరెండు ధ్యానములు సమాధి యనబడును ॥౧౪॥

గీ॥ యుంజ న్నేవం సదాఽఽత్మానం యోగీ నియతమానసః ।
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి । ॥౧౫॥

పదవిభాగము:— యుంజన్-ఏవం-సదా-ఆత్మానం-యోగీ-నియతమానసః-శాన్తిం-నిర్వాణపరమాం-మత్సంస్థాం-అధిగచ్ఛతి ॥ ॥౧౫॥

ప్రతిపదార్థము:— యోగీ = యోగి (సంన్యాసి); ఏవం పూర్వమునందు చెప్పబడినవిధమున; ఆత్మానం = మనస్సును; సదా = ఎల్లపుడు; యుంజన్ = సమాధానమునుచేయుచు; నియతమానసః = నియత = సంయతమైన (విషయములయందు ప్రవేశింపకుండగ నరికట్టబడిన); మానసః = మనస్సు కలవాడై; మత్సంస్థాం = నాయధీనమైన; నిర్వాణపరమాం = మోక్షమే యుత్కృష్టమైన నిష్ఠగాకల; శాంతిం = ఉపరతిని; అధిగచ్ఛతి = పొందుచున్నాడు. ॥౧౫॥

— ౬వ అధ్యాయము ౧౫ శ్లోకవ్యాఖ్యావిశేషములు —

మధుసూదనసరస్వతీయము:— ఇట్లు సంప్రజ్ఞాతసమాధినిష్ఠుని కేమిఫలము ప్రాప్తించునను శంకపై "యుంజన్నేవం" అని చెప్పుచుండెను.

యెల్లపుడు యోగి రహోవస్థానాదిరూపమగు పూర్వోక్తనియమానుసారము అభ్యాసవైరాగ్యములచే మనస్సును సమాహితం మొనరించి యెల్లపుడు యోగాభ్యాసపరుడై అభ్యాసాతిశయముచే నిరుద్ధమైన మనోవృత్తిరూపమగు వికారముకలవాడై సర్వవృత్త్యుపరతిరూపమైన ప్రశాన్తవాహితమైన తత్త్వసాక్షాత్కారోత్పత్తిద్వారమున సకారాఽవిద్యానివృత్తరూప ముక్తిపర్యవసాయము, మత్స్వరూపపరమానందరూపనిష్ఠను పొందుచున్నాడు. అనాత్మవిషయసమాధి ఫలములగు సాంసారిక మగునట్టి యైశ్వర్యములను పొందడు. ఇట్టి సాంసారికైశ్వర్యములు మోక్షోపయోగిసమాధికి విఘ్నకరములు కాన నట్టి యైశ్వర్యములను పొందడని భావము.

ఈవిషయమునే భగవత్స్వరూపుడగు పతంజలి "తే సమాధా వుపసర్గావ్యుత్థానే సిద్ధయః, స్థాన్యుపనిమన్త్రణే సంగస్మయాకరణం పున రనిష్టప్రసంగాత్" అను సూత్రముచే స్పష్టపరచెను. ఈ విషయమునే వశిష్టమహర్షి ఉద్దాలకుడు దేవతలచే పిలవబడి దేవతలయందును గర్వమునందున్ను యాదరముంచక దేవతలను తిరస్కరించి తిరిగి యనిష్టప్రసక్తినివారణకొఱకు నిర్వికల్పసమాధినిష్ఠు డాయెనని స్పష్టముగ జెప్పెను.

ముముక్షువులు విడవదగిన సమాధి పతంజలియీక్రిందిసూత్రములచే స్పష్టపరచెను. "వితర్కవిచారానందాస్మితానుగమా సంప్రజ్ఞాతః" యే సమాధిచే సంశయవిపర్యయానధ్యవసాయరహితముగ భావ్యస్వరూపము విశేషరూపముగ తెలియబడునో యాసమాధి సంప్రజ్ఞాతసమాధి యనబడును. (భావనావిశేషము) భావన యనగ విషయాంతరపరిహారపురస్సరముగ చిత్తమునందు తిరిగి తిరిగి భావ్యమును స్థాపించుటయే భావ్యమని, గ్రహణమని; గ్రహీతయని భావ్యము మూడువిధములు. అందుస్థూలమని సూక్ష్మమనిగ్రాహ్యం రెండువిధములు. ఈ విషయమునే "క్షీణవృత్తే రభిజాతస్యేవ మణే ర్గ్రహీతృగ్రహణగ్రాహ్యేషు తత్స్థతదంజనతాసమాపత్తిః" అను సూత్రముచే స్పష్టపరచెను. క్షీణమైన రాజస తామసవృత్తులుకల చిత్తమునకు ఆత్మేంద్రియ విషయములయందు "తత్స్థతా" వాటియందే తదేకాగ్రత, "తదంజనతా" తన్మయత్వము అనగా న్యగ్భూతమై చిత్తమునందు భావ్యమానము యొక్క యుత్కర్షముగల 'సమాపత్తిః' తద్రూపమగు పరిణామము చిత్తమునకు సంభవించును. ఎట్లనిన? నిర్మలమైన స్ఫటికమునకు ఆయావస్తువు నాశ్రయించుటవలన యా యావస్తుస్వరూపాపత్తి యెట్లు సంభవించునో అట్లే నిర్మలమగు చిత్తమునకుభావింపబడిన తత్తద్వస్తూపరాగమువలనతత్తద్రూపాపత్తి అనగా

శాంకరభాష్యమ్:—

అథేదానీం యోగఫల ముచ్యతే— యుంజ న్సమాధానం కుర్వ న్నేవం యథోక్తేన విధానేన సదాఽఽత్మానం యోగీ నియతమానసో నియతం సంయతం మనో యస్య సోఽయం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యోగస్వరూపమును, యోగాంగము లగునట్టి యాసనద్వయమును, యోగానుష్ఠానపరున కుండవలసిన విశేషణములను చెప్పి, యిపుడు యోగఫలమును చెప్పుచుండెను. సంన్యాసి పూర్వమునందు చెప్పఁబడిన యాసనాదివిధానపురస్సరముగ నెల్లపుడు పూర్వోపదర్శిత విశేషణత్రయము కలవాడై, యోగాభ్యాసరతుడగుచు, నియతమగు మనస్సు కలవాడై (విష

సమాపత్తి (సమాధి) సంభవించును. సమాపత్తియన్నను సమాధియన్నను రెండును ఏకార్థకములు. మొట్టమొదట సమాధి గ్రాహ్యనిష్ఠము, అనంతరము గ్రహణనిష్ఠము, అటుపిమ్మట గ్రహీతృనిష్ఠము కాన ప్రథమ భూమిక గ్రాహ్యము. రెండవ భూమిక గ్రహణము. మూడవభూమిక గ్రహీతయై యుండినందున సూత్రమున "గ్రహీతృ గ్రహణ గ్రాహ్యేషు" అని భూమికాక్రమము నతిక్రమించి ఎల్లక్రిందులుగ చెప్పినను భూమికాక్రమానుసారము గ్రాహ్యము మొదట. రెండు గ్రహణము, 3 గ్రాహకమనియె గ్రహింపవలెను. ఇంతవరకు తేలిన యాశయమేమి? 1 సవితర్క, 2 సవిచార, 3 సానంద, యని 4 సాస్మిత సంప్రజ్ఞాతసమాధులు నాలుగువిధములనియు అందు సవితర్కసమాధియనగ నెపుడు స్థూలము పంచమహాభూతములు పంచకర్మేంద్రియములు పంచజ్ఞానేంద్రియము లను పదునారువికారరూపములగు విషయముల ననుసరించి పూర్వాపరానుసంధానపురస్సరముగ శబ్దార్థోల్లేఖనముగ భావన చేయునో అపుడు సవితర్కసమాధి యనఁబడుకొనును.

పూర్వమునందు చెప్పబడిన పదునారువికారరూపములైన విషయముల ననుసరించి పూర్వాపరానుసంధానము, శబ్దార్థోల్లేఖనము లేకుండ నెపుడు భావన ప్రవర్తించునో అపుడు నిర్వితర్కసమాధి యనుపించుకొనును. ఈరెండుసమాధులు వితర్కసమాధు లనుపించుకొనును.

తన్మాత్రాంతఃకరణము, సూక్ష్మము అయిన విషయమున నవలంబనముగ జేసుకొని అట్టి విషయమునకు దేశకాలము లవచ్ఛేదకములు. అనగా ఒకదేశమునందు ఒకకాలమునందు అది కలదనియెపుడు భావన ప్రవర్తించునో అపుడు సవిచారసమాధి తన్మాత్రాంతఃకరణరూపము. సూక్ష్మము నగు విషయము నవలంబనము జేసుకొని దేశకాలములనెడి యవచ్ఛేదమును విడిచి యెపుడు ధర్మమాత్రమును భాసింపజేయుభావన ప్రవర్తించునో అపుడు నిర్విచారసమాధి. ఈరెంటిని విచారసమాధులందురు. ఈవిచారసమాధులే గ్రాహ్యసమాధులు. అనిపించుకొనును.

యెపుడు అంతఃకరణము సత్త్వరజస్తమోలేశానువిద్ధమై భావన చేయబడునో అపుడు చిచ్ఛక్తి గుణభావనమును పొందుటవలన భావనావిషయమైన సుఖప్రకాశమయమైన సత్త్వముయొక్క యుద్రేకము వలన సానందసమాధి ప్రాప్తించును.

ఈసమాధియందే యెవరు ధైర్యముకలవారై ప్రధానపురుషరూపమగు తత్త్వాంతరమును చూడరో అట్టివారుదేహమునం దహంకారములేనివారగుటవలన విదేహు లనిపించుకుందురు. ఇదియే గ్రహణసమాధి.

అటుపిమ్మట రజస్తమోలేశముచే నభిభూతముకానట్టి శుద్ధసత్త్వము నవలంబనముగ జేసుకొనియేభావన ప్రవర్తించునో ఆభావనయందు గ్రాహ్యమగు సత్త్వముయొక్క న్యగ్భావము (తిరోధానము) వలన చిచ్ఛక్తియొక్క యుద్రేకమువలనను సత్తామాత్రమున శేషించి దగుటచేతను అది సాస్మితసమాధి యనిబడును; ఎచట నంతఃకరణము "అహం" అను యుల్లేఖనముచే విషయములను తెలిసికొనునో యది యహంకార మనబడును. ఎచట యంతర్ముఖు డగుటచే ప్రతిలోమపరిణామముచేత చిత్తముప్రకృతియందు

శాంకరభాష్యమ్—

వియతమానస శ్శాంతి ముపరతిం నిర్వాణపరమాం నిర్వాణం మోక్ష స్తత్పరమా నిష్ఠా యస్యా శ్శాన్తే స్సా నిర్వాణపరమా తాం నిర్వాణపరమాం మత్సంస్థాం మదధీనా మధిగచ్ఛతి ప్రాప్నోతి॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యములయందు మనస్సు ప్రవేశింపకుండగ నరికట్టినవాడై) నాస్వరూపమగునట్టియు, బ్రహ్మస్వరూపముచే నవస్థానరూపమగు మోక్షమే యుత్కృష్టముగా కల శాన్తిని పొందుచున్నాడు.

లీనమై సత్తామాత్రమును భాసింపజేయునో అపుడు "సాస్మిత" అని యనుపించుకొనును. కాన నహంకారాస్మితలకు భేదమని శంకింపజనదు. ఈసమాధియందే యెవరు సంతోషముకలవారో అట్టివారు పరమపురుషుని చూడనివారై ప్రకృతియందు లీనులగుటవలన "ప్రకృతిలయులు" అని చెప్పబడుదురు. ఈసమాధి అస్మితామాత్రరూపమగు గ్రహీతయందే యున్నదగుటచే గ్రహీతృసమాపత్తి యనుపించుకొనును.

యెవరు కేవలపరమపురుషుని వివేచన చేసి భావనయందు ప్రవర్తించెదరో వారల వివేకఖ్యాతి కేవలపురుషవిషయక మగుటచే యాసమాధి గృహీతసమాధి యనుపించుకొనును. వివేకముచే నస్మితాత్యాగమువలన సాస్మితసమాధి కాదు. అందు గ్రహీతృభానపూర్వకమే గ్రహణభావము గ్రహణభానపూర్వకమే సూక్ష్మగ్రాహ్యభావము. సూక్ష్మగ్రాహ్యభానపూర్వకమే స్థూలగ్రాహ్యభానము. కాన స్థూలవిషయక మగు రెండు విధములగు వితర్కము గ్రహీత. గ్రహణము. సూక్ష్మము, స్థూలమునవెడి నాలిగింటి ననుసరించినది

రెండవది యగు సవిచారసమాధి వితర్కము లేనిదగుటచే త్రితయానుగతము. సానందసమాధి వితర్కవిచారములు లేనిదగుటచే ద్వితయానుగతము. సాస్మితసమాధి వితర్కవిచారానందవికలమై అస్మితామాత్రమగును. కాన ఇటు సంప్రజ్ఞాతసమాధి నాలుగుయవస్థలు కలదై యగుచున్నది.

ఇట్లు, సవితర్క, సవిచార, సానంద, సాస్మిత రూపమగు నాలుగువిధములగు సంప్రజ్ఞాతసమాధులు అంతర్ధానాదిసిద్ధిహేతువు లగుటచే ముక్తికి హేతువగు సమాధికి విరోధులగుటవలన ముముక్షువులచే విడువదగినవి. గ్రహీతృగ్రహణములు చిత్తవృత్తివిషయములైనకాలమున ఆరెండును గ్రాహ్యకోటియందే ప్రవిష్టములగుటచే హేయోపాదేయకథనముకొరకు గ్రాహ్యసమాపత్తియే సూత్రకారులుచే వివరింపబడెను.

ఇట్లు నాల్గువిధములగు గ్రాహ్యసమాపత్తి స్థూలగ్రాహ్యగోచరమై సవితర్కసమాధియని. నిర్వితర్కసమాధి యని రెండువిధములు. సూక్ష్మగ్రాహ్యగోచరమై సవిచారసమాధియని, నిర్విచారసమాధియని రెండు విధములు. అందు శబ్దార్థజ్ఞానవికల్పములచే సంకీర్ణ, సవితర్కమై శబ్దార్థజ్ఞానవికల్పములతో గూడి స్థూలార్థావభాసరూపమై, సవితర్కసమాధి స్థూలము విషయముగాగల సవికల్పవృత్తి యనుపించుకొనును. స్మృతి పరిశుద్ధి యైనచో స్వరూపము లేనిదివలె యర్థమాత్రనిర్భాసనమై నిర్వితర్కసమాధి యనిపించుకొనును. ఈస్థూలాలంబనమందు శబ్దార్థస్మృతి ప్రవిలయమగుచో తిరిగి జనించిన స్పష్టగ్రాహ్యాకారప్రతిభాసి యగుటచే న్యగ్భూతజ్ఞానాంశ కలదగుటచే స్వరూపము లేనిదివలె నిర్వితర్కసమాధి స్థూలగోచరమై నిర్వికల్పకవృత్తి యగును. ఈచెప్పుటచే సూక్ష్మవిషయమైన సవిచార నిర్విచారసమాధులువివృతములు.

శబ్దార్థజ్ఞానవికల్పసహితముగ దేశకాలధర్మాద్యవచ్ఛిన్నమై సూక్ష్మార్థము దేనియందు భాసించునో యది సవిచారసమాధి యనబడును. శబ్దార్థజ్ఞానవికల్పరహితమై సూక్ష్మార్థముదేనియందు భాసించునో అది నిర్విచారసమాధి యనబడును. సవిచారనిర్విచారసమాధులు సూక్ష్మవిషయత్వవిశేషణములు కలవగుటవలన, సవితర్క నిర్వితర్కసమాధులు స్థూలవిషయకము లగుటవలన భిన్నములని స్పష్టమగుచున్నది. "సూక్ష్మవిషయత్వం చాఽఽలింగపర్యవసానం" అనుయోగసూత్రము సవిచారసమాధికి నిర్విచారసమాధికి సూక్ష్మవిషయత్వమునే బోధించుచున్నది. ఈవిషయము ఆలింగపర్యంతము చూడనగును. ఈచెప్పుటచే సానందసమాధి, సాస్మితసమాధిరూపములైన గ్రహీతృగ్రహణసమాధులు రెండున్ను గ్రాహ్యసమాధియందే యంతర్భావ

చున్నది. అది యెట్లనిన: పార్థివాణువునకు గంధతన్మాత్రము సూక్ష్మము. జలాణువునకు రసతన్మాత్రము సూక్ష్మము, తైజసాణువునకు రూపతన్మాత్రము సూక్ష్మము. వాయవీయాణువునకు స్పర్శతన్మాత్రము సూక్ష్మము. ఆకాశమునకు శబ్దతన్మాత్రము సూక్ష్మము. ఈసూక్ష్మముల కన్నిటికి అహంకారము సూక్ష్మము. అహంకారమునకు లింగమాత్రమగు మహత్తత్త్వము సూక్ష్మము. మహత్తత్త్వమున కలింగమగు ప్రధానము సూక్ష్మమగు విషయము. శబ్దస్పర్శరూపరసగంధాత్మకమగు పంచతన్మాత్రలు, అహంకారము. మహత్తత్త్వము అనెడి యేడు ప్రకృతులకు ప్రధానమునందే సూక్ష్మత్వ విశ్రాంతివలన శబ్దాది పంచ తన్మాత్రలు, అహంకారము, మహత్తత్త్వము, ప్రధానము ఇవి సూక్ష్మములనఁబడును. విచారింప ప్రధానముకన్నను పురుషుడు సూక్ష్మమే అయినను పైవాటికి పురుషు డన్వయికారణము కాకపోవుటవలనను, ప్రధానము సర్వమున కన్వయికారణ మగుటవలనను ప్రధానమే నిరతిశయసూక్ష్మముగ వ్యాఖ్యానింప బడెను. పురుషుడు నిమిత్తకారణమైనను అన్వయికారణత్వముచే సూక్ష్మత్వమునకు తగడు. యేదో యొక కారణత్వమాత్రముచే సూక్ష్మత్వమును వివక్ష జేయుచో ప్రధానము కన్నను పురుషుడు సూక్ష్మరూపమే యగును. ఈనాలుగు సమాధులు గ్రాహ్యరూపమగు బీజము నవలంబనముగ జేసుకొని ప్రవర్తించునవి కాన సబీజసమాధులనఁబడును. వితర్కము, విచారము, ఆనందము, అస్మితముల ననుసరించుటవలన సంప్రజ్ఞాత సమాధు లనికూడ చెప్పనొప్పునని స్థూలవిషయమునందు సవితర్కమని, నిర్వితర్కమని సూక్ష్మవిషయము నందు సవిచారమని, నిర్విచారమని పూర్వమునందే జెప్పఁబడెను. అందు చిరవది (నాల్గవది) యగు నిర్విచార సంప్రజ్ఞాతసమాధికి ఫలమేమనిన? "నిర్విచారవైశారద్యేఽధ్యాత్మప్రసాదః" సవితర్క నిర్వితర్క సమాధులు స్థూలవిషయక మగుటలో సమానమైనను సవితర్కసమాధి శబ్దార్థజ్ఞానవికల్పసంకీర్ణము. కాన దానికంటె శబ్దార్థవికల్పరహితమగు నిర్వితర్కసమాధి ప్రధానము. అట్టి నిర్వితర్కసమాధికన్నను సూక్ష్మ విషయకము, సవికల్పకప్రతిభాసరూపము నగు సవిచారసమాధి ప్రధానము. అట్టి సవిచారసమాధికన్నను సూక్ష్మవిషయకము నిర్వికల్పకప్రతిభాసరూపము నగు నిర్విచారసమాధి ప్రధానము. ఈనాలిగింటిలో మొదటివగు సవితర్క నిర్వితర్క సవిచారసమాధులు మూడున్ను నిర్విచారసమాధినిమిత్త మగుటవలన నిర్విచారసమాధిఫలముచేతనే ఫలవత్తులు. నిర్విచారసమాధికి ఫలమేమనిన? నిర్విచారసమాధిని యుత్కృష్ట ముగ నభ్యసించుటవలన దానిబలముచే వైశారద్యము ప్రాప్తించును. వైశారద్యమువలన సత్త్వము రజస్తమస్సుల నభిభూతములుగాజేసి యుద్రిక్త మగును. సత్త్వోద్రేకమువలన నధ్యాత్మప్రసాదము దానివలన క్లేశ వాసనారహితమైన చిత్తమునకు భూతార్థవిషయకము, క్రమానురోధి యగు స్ఫుటమైన ప్రజ్ఞాలోకము ప్రాదుర్భవించును. ఈవిషయమునే "ప్రజ్ఞాప్రాసాద మారుహ్యాశోచ్య శ్శోచతో జనాన్ । భూమిష్ఠా నివ శైలస్థ స్సర్వా న్ప్రాజ్ఞోఽనుపశ్యతి" పర్వతమునందున్నవాడు భూమి యందున్నవారలనుగూర్చినటె ప్రజ్ఞా ప్రాసాదము నధిష్ఠించినవాడు యజ్ఞానమువలన దుఃఖించుచున్న జనులను జూచి దుఃఖింపదగినవాడు కాడు. (దుఃఖింపడు) అని భాష్యము స్పష్టపరచుచున్నది. ప్రజ్ఞాప్రాసాదము ప్రాప్తింప సమాహితచిత్తముకల యోగికి యేప్రజ్ఞ జనించునో యాప్రజ్ఞ "ఋతంభరా" అని యనుపించుకొనును. "ఋతంభరా" అనగా 'ఋతం=సత్యం; బిభర్తీతి ఋతంభరా' అని విగ్రహము. సత్యమునే భరించునది. ఆప్రజ్ఞయందు విపర్యాస లేశమైన యుండదుకనుక "ఋతంభరా" అని యౌగికార్థమే సంభవించును. ఈ ఋతంభరా ప్రజ్ఞా యోగమే యుత్తమమైనది. ఈ విషయమే "ఆగమేనానుమానేన ధ్యానాభ్యాసరసేనచ । త్రిధా ప్రకల్పయన్ ప్రజ్ఞాం లభతే యోగ ముత్తమమ్" శ్రవణముచేతను, మననముచేతను, నిదిధ్యాసచేతను, మూడు విధములుగ ప్రజ్ఞను కల్పనచేయువాడై యుత్తమమైన యోగమును పొందుచున్నాడని భాష్యము స్పష్ట పరచుచున్నది. ఆ ఋతంభరాప్రజ్ఞ విశేషార్థ విషయకమగుటవలన శ్రుతానుమాన ప్రజ్ఞలకన్న భిన్నమైన విషయము కలది. శ్రుతమనగ ఆగమిక విజ్ఞానము. అనగా శ్రుత్యర్థపరిశీలనచే జనించు విజ్ఞానము. అది

విషయకమే. ఏశబ్దమునకు విశేషముతో కూడ సంబంధము గ్రహించుటకు శక్యముకాదు. అట్లే అనుమాన ప్రమాణముకూడ సామాన్యవిషయకమే. విశేషముతోగూడ దేనికిని వ్యాప్తిని గ్రహించుటకు శక్యము కాదు. కాన శ్రుతానుమాన విషయము విశేష మెన్నటికిని కాదు. సూక్ష్మవ్యవహితవిప్రకృష్టవస్తువులోక ప్రత్యక్షముచే గ్రహించుటకు శక్యముకాదు, మరేమనిః? సమాధి ప్రజ్ఞచేతనే గ్రాహ్యమై భూతసూక్ష్మ గతమై కాని, పురుషగతమై కాని సవిశేషమగును. కాన శ్రుతానుమానవిలక్షణమైనట్టియు, సూక్ష్మవ్యవహిత విప్రకృష్ట సర్వవిశేషవిషయక మైనట్టియు, నిర్విచార వైశారద్యముచే జనించు ఋతంభరాప్రజ్ఞావిషయమై యోగి గొప్ప ప్రయత్నము చేయవలయును.

క్షిప్త మూఢవిక్షిప్తములనెడి వ్యుత్థాన సంస్కారముల యొక్క యేకాగ్రత యుండినను సవితర్క నిర్వితర్క సవిచారసమాధులవలన జనించెడి సంస్కారములుండిన నట్టి సంస్కారములచే చలింపజేయబడుచున్న చిత్తమునకు నిర్విచారవైశారద్యపూర్వకమైన నధ్యాత్మ ప్రసాదమువలన లభించెడి ఋతంభరాప్రజ్ఞ యెట్లు సుస్థిరమగునని శంకింపజనదు. ఋతంభరాప్రజ్ఞవలన జనించినసంస్కారము తత్త్వవిషయకమగు ప్రజ్ఞచే జనించినదగుటచే ప్రబలమైనది. వ్యుత్థానము వలన, సవితర్క నిర్వితర్క సవిచారరూపసంప్రజ్ఞాత సమాధులవలన జనించిన సంస్కారములు అతత్త్వవిషయ ప్రజ్ఞాజనితములగుటచే దుర్బలములు. ప్రబలములు దుర్బలములను ప్రతిబంధించును కాన ఋతంభరాప్రజ్ఞాజన్యసంస్కారము దుర్బలమగు వ్యుత్థానజన్యములు సంప్రజ్ఞాతసమాధిజన్యములు నగు సంస్కారములను ప్రతిబంధించుటచే ఋతంభరాప్రజ్ఞయే సుప్రతిష్ఠిత మగును. అనగా నట్టి దుర్బలసంస్కారముల తిరోభావమువలన వాటివలనజనించు ప్రత్యయములు జనింపవు. అందుచే సమాధి సంభవించును. దానిచే ఋతంభరాప్రజ్ఞయు, దానివలన సంస్కారములు ఈదేవిధమున నూతనసంస్కారాశయములు వృద్ధిపొందును. దానివలన ప్రజ్ఞయు, దానివలన సంస్కారములు జనించును.

అతత్త్వ విషయప్రజ్ఞవలన జనించిన వ్యుత్థానసంస్కారములకు తత్త్వమాత్రవిషయ సంప్రజ్ఞాత సమాధిప్రజ్ఞవలన జనించిన సంస్కారములచే ప్రతిబంధముండుగాక. తత్త్వమాత్రవిషయసంప్రజ్ఞాతసమాధి ప్రజ్ఞాజన్యసంస్కారములకు ప్రతిబంధకము లేమిం జేసి ఏకాగ్రభూమియందే సబీజసమాధియే సంభవించుగాక. నిరోధభూమియందు నిర్బీజసమాధి సంభవించకపోయెడి నని శంకింపజనదు "తస్యాపి నిరోధే సర్వనిరోధాన్నిర్బీజః సమాధిః" ఏకాగ్రభూమిజన్యమైన సంప్రజ్ఞాతసమాధి క్షిప్తమూఢవిక్షిప్తములు యోగ ప్రయత్న విశేషముచే లయముపొందించిన సర్వనిరోధమువలన సమాధియొక్కయు, సమాధిజన్య సంస్కారము యొక్కయు నిరోధమువలన నిరాలంబమైన అసంప్రజ్ఞాతసమాధి ప్రాప్తించును. అట్టి యసంప్రజ్ఞాతసమాధి సోపాయముగ పూర్వమునందే సూత్రముచే జెప్పబడెను. ఆసూత్ర మేదియన "విరామప్రత్యయాభ్యాస పూర్వః సంస్కారవిశేషోఽన్యః" "విరామప్రత్యయాభ్యాసపూర్వః" "విరమ్యతే-అనేనేతివిరామః, తస్య ప్రత్యయః కారణం పరం వైరాగ్యం" వితర్కవిచారానందాస్మితాది రూపచింతాపరిత్యాగమునకు కారణము పరమవైరాగ్యము. అట్టివైరాగ్యాభ్యాసము అనగా ఆవైరాగ్యమును మాటిమాటికి చిత్తమునందు నెలకొల్పుట. అట్టి యభ్యాసమే కారణముగకలిగినట్టిన్ని, అట్లే సంస్కారమాత్రవిశేషరూప మగుపూర్వము నందు చెప్పబడిన సబీజముకంటె విలక్షణమైన నిర్బీజమైనది అసంప్రజ్ఞాతసమాధి అని పైసూత్రార్థము. అసంప్రజ్ఞాతసమాధి ప్రాప్తించుటకు అభ్యాసము, వైరాగ్యము అనెడి రెండు ఉపాయములు చెప్పబడినవి. అందు అభ్యాసము సాలంబనముకాన నిరాలంబనసమాధికి హేతువు కానందున నిరాలంబనమగు పరమవైరాగ్యమే నిరాలంబనమగు అసంప్రజ్ఞాతసమాధికి హేతువుగ జెప్పబడుచున్నది. అభ్యాసమన్ననో సంప్రజ్ఞాత సమాధిద్వారా "ప్రణాఢ్యా" ఉపయోగపడును. ఈ విషయమే "త్రయమంతరంగంపూర్వేభ్యః" ధారణాధ్యానసమాధులనెడి మూడుసాధనములున్ను యమనియమాసన ప్రాణాయామప్రత్యాహారరూపసాధనముల

కంటె బీజసంప్రజ్ఞాతసమాధి కంతరంగసాధనములు. యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణసమాధులనెడి వాక్యమునందుగల సమాధిశబ్దముచే అభ్యాసమే చెప్పబడుచున్నది. ముఖ్యమగు సమాధి సాధ్యమగుటవలన యీ సాధనకోటి యందు ప్రవిష్టమైన సమాధిశబ్దమునకు అభ్యాసమే యర్థమని గ్రహింపవలెను. "తదపి బహిరంగం నిర్బీజస్య" ధ్యానధారణసమాధిరూపములగు మూడున్ను నిర్బీజ సమాధికి (అసంప్రజ్ఞాతసమాధికి) బహిరంగసాధనములు. అనగా అసంప్రజ్ఞాతసమాధికి పరంపరయా కారణములు. పరమవైరాగ్యముమాత్రము నిర్బీజసమాధికి (అసంప్రజ్ఞాతసమాధికి) అంతరంగసాధనము. అనగా సాక్షాత్తు కారణము. ఈ సమాధియు భవప్రత్యయమని, ఉపాయప్రత్యయమని రెండువిధములు. "భవప్రత్యయో విదేహప్రకృతిలయానాం" సానందులకు పూర్వమునందు చెప్పబడిన ప్రకృతిలయములకు సాస్మితులగు దేవతలకు జన్మవిశేషము వలన కాని, ఓషధివిశేషమువలనకాని, మంత్రవిశేషమువలనకాని తపోవిశేషమువలనకాని ఆత్మానాత్మవివేకాన్యరూపమైన భవమును కారణముగ జేసుకొని యేసమాధి ప్రాప్తించునో ఆసమాధి భవప్రత్యయ మనబడును. ఈ భవప్రత్యయరూపసంప్రజ్ఞాతసమాధి పక్షుల కాకాశగమనమువలె మాటిమాటికి జన్మమాత్రమునకు హేతువగుటవలన దీనిని ముముక్షువులు విడువవలెను "శ్రద్ధావీర్యస్మృతిసమాధిప్రజ్ఞాపూర్వక ఇతరేషాం" జన్మౌషధిమంత్రతపస్సిద్ధులకంటె వేరైనట్టి యాత్మానాత్మవివేకజ్ఞానముకలవారలకు ప్రాప్తించెడి సమాధి శ్రద్ధాదిపూర్వకమైనది. అనగా శ్రద్ధాము లుపాయముగా కలది. శ్రద్ధయనగా యోగవిషయమైన చిత్తముయొక్క ప్రసాదమే. ఈశ్రద్ధ తల్లివలె యోగిని రక్షించును. శ్రద్ధకలవాని కుత్సాహము కలుగును. ఉత్సాహము కలవానికి యనంతరభూమికలయందు స్మృతి జనించును. అట్టి స్మరణమువలన చిత్తము వ్యాకులతను పొందక యేకాగ్రతను పొందును. సమాహితచిత్తునకు జ్ఞాతవ్యవిషయమైన ప్రజ్ఞ వివేకముచే జనించును. దాని యభ్యాసమువలనను పరమవైరాగ్యమువలనను ముముక్షువుల కసంప్రజ్ఞాతసమాధి ప్రాప్తించును. "ప్రతిక్షణపరిణామినో హి భావా ఋతే చితి శక్తేః" ఎట్లు సమిత్తులు, ఆజ్యము, హవిస్సు మొదలగువాటి నగ్నియందుంచినపు డాయగ్ని ప్రజ్వలించి వాటిని మానినపుడాయగ్ని క్రమక్రమముగ శాంతించునో అట్లే నిరుద్ధమైన చిత్తముకలవాని కుత్తరోత్తరాధికమైన ప్రశమము (శాంతి) కలుగును (ప్రవహించును) అందు పూర్వపూర్వప్రశమజనితసంస్కార ముత్తరోత్తర ప్రశమమునకు కారణము. ఇట్టి చిత్తము నిరింధనాగ్నివలె క్రమముగ నుపశమించును. ఉత్థానసమాధి నిరోధసంస్కారములతో గూడ తనప్రకృతియందు లీనమగును. అపుడు సమాధిపరిపాకమువలన, వేదాన్త వాక్యశ్రవణమువలన జనించిన సమ్యగ్దర్శనముచే యవిద్య తొలగ నవిద్య కారణముగాగల దృగ్దృశ్య సంయోగము నశింప అయిదువిధములైన వృత్తులు నివర్తింప స్వరూపప్రతిష్ఠారూపమగు పురుషుడు కేవల ముక్తుడగునని చెప్పబడుచున్నాడు. ఈవిషయమే "తదా ద్రష్టుః స్వరూపేఽవస్థానం" సర్వవృత్తినిరోధమైయుండ ద్రష్టకు స్వరూపమునందే యవస్థానము సంభవించునని పైసూత్రము చెప్పుచున్నది. వృత్తిదశయందు నిత్యాపరిణామిచైతన్యరూపమగుటచే నది సర్వదా శుద్ధమైనను అనాదియు అవిద్యాకము నగు దృశ్యసంయోగముచే నంతఃకరణతాదాత్మ్యాధ్యాసమువలన నంతఃకరణవృత్తి సారూప్యమును పొందుచు అభోక్తయైనను దుఃఖముల ననుభవించువాడువలె నగును. ఈవిషయమే "వృత్తిసారూప్యమితరత్ర" అను సూత్రముచే స్పష్టపరచెను. చిత్తము ద్రష్టృదృశ్యోపరక్తమైసర్వార్థస్వరూపమై విషయివిషయనిర్భాసరూపమై చేతనాచేతనస్వరూపాపన్నమై విషయాత్మకమైనను అవిషయాత్మకమువలె అచేతనమైనను చేతనమువలె స్ఫటికమణిసమానమై సర్వార్థరూపమగునని చెప్పబడుచున్నది. ఈచిత్తసారూప్యముచే కొందరు భ్రాంతులై చేతనమే యని పలుకుచుండిరి. అసంఖ్యేయవాసనలచే చిత్తముకూడ పరార్థము సంహత్యకారి యగుటవలన యెవని భోగాపవర్గార్థము చిత్తమో వాడు పరమైన చేతనుడు, వాడసంహతుడు, పురుషుడు. ఘటాదులవలె సంహత్యకారి యగు చిత్తము చేతనము కాదు. విశేషదర్శికి ఆత్మభావ భావనానివృత్తి

యగును. అట్లే యెవడంతఃకరణపురుషుల విశేషమును తెలిసికొనునో వానికి పూర్వము నందంతఃకరణము యందు గలిగిన యేయాత్మభావన కలదో యది నివర్తించును. భేదదర్శనము కలిగిన యభేదభ్రమ తొలగుట న్యాయమే. సత్త్వపురుషుల భేదదర్శనము భగదర్పిత నిష్కామకర్మవలన సిద్ధించును. ఇట్టివాని లింగము యోగభాష్యమునందు చెప్పబడెను. వర్షాకాలమున తృణాంకురములు పుట్టుటచే తద్బీజసత్త యెట్లూహింపబడుచున్నదో యట్లే మోక్షమార్గశ్రవణముచే సిద్ధాంతరుచివశమున నెవనికి రోమహర్షము అశ్రుపాతము సంభవించునో (చూడబడునో) వానియందు కర్మాభినివర్తితమగు మోక్షమార్గీయమగు విశేషదర్శన బీజముకలదు. అని యూహింపనగును, యెవని కట్టి కర్మబీజము లేదో యట్టివానికి మోక్షమార్గశ్రవణము నందు పూర్వపక్షయుక్తులయందభిరుచి కలుగును. సిద్ధాంతయుక్తులయం దభిరుచియు జనించును. అట్టివానికి "నేనెవడను, నేనెట్లయితిని" అనునది మొదలగు స్వాభావికమైన యాత్మభావన ప్రవర్తించును. ఇట్టి యాత్మభావన విశేషదర్శికి (ఆత్మతత్త్వము తెలిసినవానికివర్తించును) అపుడుచిత్తము వివేకనిమ్నమై కైవల్య ప్రాగ్భారమై (ప్రాగ్భారమనగ నీచదేశము.) నిమ్నమై జలప్రవహణయోగ్యమై సర్వదా వర్తమానవృత్తి ప్రవాహముచేత ప్రవహించు జలతుల్యమై పూర్వమునందాత్మానాత్మావివేకరూప విమార్గవాహివిషయ భోగపర్యన్తము యిట్టివానికయి యిపుడాత్మానాత్మ వివేకమార్గవాహి కైవల్యపర్యన్తము యగుచున్నది. ఈవివేకవాహియగు చిత్తమునం దేయంతరాయములు (విఘ్నములు) కలవో యట్టియంతరాయములన్నియు సకారణముగ దొలగింపదగినవని "తచ్ఛిద్రేషు ప్రత్యయాంతరాణి సంస్కారేభ్యః" "హాన మేషాం క్లేశవదుక్తం" అను రెండుసూత్రములచేతను బోధించుచుండెను. వివేకవాహియగు చిత్తమునందు ఛిద్రముల యందు (మధ్యమధ్యన) వ్యుత్థానరూపమగు "అహం, మమ" అనెడి ప్రత్యయములు వ్యుత్థానానుభవజన్యమగు సంస్కారములవలన యట్టిసంస్కారములు క్షీయమాణములైనను పుట్టుచుండును, ఈ సంస్కారములు క్లేశములు వలె పరిత్యజింపదగినవి. అవిద్య మొదలగు క్లేశములు జ్ఞానాగ్నిచే దగ్ధబీజభావములుకలవై తిరిగి చిత్తభూమియందు మొలకలెత్తనేరవు. జ్ఞానాగ్నిచేదగ్ధబీజముభావముకల సంస్కారము ప్రత్యయాంతరములను మొలిపించుటకు సమర్థములు కావు. జ్ఞానాగ్నిసంస్కారములన్నవో చిత్తమున్నంతపర్యంత మనుసరించియే యుండును.

అట్లగుచో ప్రత్యయాంతరము జనింపకపోవుటచే వివేకవాహియగు చిత్తము స్థిరమై యుండ "ప్రసంఖ్యానేఽప్యకుసీదస్య సర్వథావివేకఖ్యాతే ర్ధర్మమేఘ స్సమాధిః" ప్రసంఖ్యానమనగ శుద్ధాత్మవిజ్ఞానము. అట్టి విజ్ఞానమునందు బుద్ధికిసాత్త్విక పరిణామమై యుండ సంయమము చేయువారికి నిఖిలగుణపరిణామము యొక్క ఆక్రమణము అనగా సర్వాధిష్ఠాతృత్వమునై శాంతోదితావ్యపదేశ్యధర్మి యుండుటచే యథావద్వివేకవిజ్ఞానము, సర్వజ్ఞత్వము, వివేకమనెడిసిద్ధి యనుఫలము, వైరాగ్యమువలన కైవల్యము ప్రాప్తించును. ఈవిషయమునే "సత్త్వపురుషాన్యథాఖ్యాతిమాత్రస్య సర్వభావాధిష్ఠాతృత్వం సర్వజ్ఞాతృత్వం చ" "తద్వైరాగ్యాదపి దోషబీజక్షయే కైవల్యమ్" అను సూత్రములచే స్పష్టపరచెను, అనగా ప్రసంఖ్యానముప్రాప్తింప ఫలమును కోరనివానికి ప్రత్యయాంతరములు జనింపనందున సర్వవిధముల వివేకఖ్యాతివలన పరిశేషన్యాయమున ధర్మమేఘమను సమాధి సంభవించును. "ఇజ్యాచారదమాహింసాదానస్వాధ్యాయకర్మణాం। అయం తు పరమో ధర్మో యద్యోగే నాత్మదర్శనమ్॥" యాగము, ఆచారము, అహింస, దానము, స్వాధ్యాయము అను కర్మలలో యోగముచే నాత్మదర్శనమను ధర్మ ముత్కృష్టధర్మమని స్మృతి బోధించుచున్నది. (1) ధర్మమేఘః—ధర్మం ప్రత్యగ్బ్రహ్మైక్యసాక్షాత్కారం మేహతి సించతీతిధర్మమేఘః" ధర్మమేఘము తత్త్వసాక్షాత్కారమునకు హేతువనియర్థము. ధర్మమేఘమనెడి సమాధివలనకాని ధర్మమువలన కాని క్లేశముయొక్క అవిద్యాస్మితరాగద్వేషాభినివేశము అనెడి అయిదువిధము లగు కర్మలయొక్కయు, అవిద్యామూలకమైన రక్తశుక్లములనెడి మూడింటియొక్క యాత్యంతికనివృత్తి అవిద్యాక్షయమగుచో

బీజక్షయమువలన ఆత్యంతికనివృత్తిరూపకైవల్యము ప్రాప్తించును. కారణనివృత్తివలన నాత్యంతికకార్యనివృత్తి యుచితమే. ఇది యిట్లుండ "యుంజన్నేవం సదాత్మానం" అనుదానిచే నేకాగ్రభూమియందు సంప్రజ్ఞాతసమాధి చెప్పబడెను. "నియతమానసః" అనుదానిచే సంప్రజ్ఞాతసమాధికి ఫలభూతమైన యసంప్రజ్ఞాతసమాధి నిరోధభూమియందు చెప్పబడెను, "శాన్తిం" అనుదానిచే నిరోధసమాధివలన జనించు సంస్కారమునకు ఫలభూతమైన ప్రశాంతవాహికయు "నిర్వాణపరమాం" అనుదానిచే ధర్మమేఘరూపసమాధికి తత్త్వజ్ఞానద్వారా కైవల్యహేతుత్వము, "మత్సంస్థాం" అనుదానిచే ఔపనిషదభిమతకైవల్యము చెప్పబడెను. యోగము మహాఫలము కలదగుటవలన నట్టి యోగమును గొప్పప్రయత్నముచే సంపాదింపవలయునని యభిప్రాయము. ॥౧౫॥

శంకరానందీయము;— "యోగ మాత్మవిశుద్ధయే" అను వచనమువలన యోగానుష్ఠానమునకు ఫల మాత్మవిశుద్ధి, ఆత్మవిశుద్ధికి ఫల మప్రతిబద్ధజ్ఞానసిద్ధిద్వారా బ్రహ్మనిర్వాణమే యని సూచించుటకు యోగియగు బ్రహ్మవేత్తకు జీవించియుండగనే ముక్తిఫలము ప్రాప్తించునని "యుంజన్" అను శ్లోకముచే చెప్పుచుండెను,

యోగనిష్ఠాపరుడగు యతి యేకాకిత్వ, నిరాశీస్త్వ, అపరిగ్రహత్వ. సమకాయశిరోగ్రీవత్వ, స్థిరత్వ నాసికాదృష్టిత్వ, దిగనవేక్షితృత్వ, విగతభయత్వ, బ్రహ్మచారివ్రతస్థత్వ ప్రశాన్తత్వాది విశేషణ విశిష్టుడై పూర్వమునందు చెప్పబడిన యాసనమునం దుపవిష్టుడై యంతఃకరణను బ్రహ్మమునందే యనుసంధానము చేయువాడై శ్రద్ధచేతను తీవ్రముముక్షచేతను చిరకాలము నిత్యనిరంతర సమనుష్ఠిత సమాధ్యభ్యాస బలముచే బాహ్యవాసనలన్నియు నిశ్శేషముగ నశించుటవలన విపరీతప్రత్యయములు పుట్టనందున నిర్వికారాత్మనాస్థితమైన మనస్సు కలవాడై అనగా "మనసైవానుద్రష్టవ్యం" అను శ్రుతివలన "ఇదమేవాహమస్మి" అని స్వాత్మచే బ్రహ్మము దేనిచే సాక్షాత్కరింపజేయుబడెనో యది మనస్సు మనస్సే. మానసము అని చెప్పనొప్పును. అనగా నప్రతిబద్ధాత్మవిజ్ఞానముకలవాడై శరీరసంబంధరహితమగు పరమపురుషార్థలక్షణమగు కైవల్యమును పొందించు శాంతిని పొందుచున్నాడు.

లేక మోక్షరూపమగు నిరతిశయసుఖము దేనియందు కలదో యట్టి నాసంబంధమగు స్థితి కలశాంతిని పొందుచున్నాడు.

లేక నాస్వరూపముగ స్థితిని పొందించు శాంతిని పొందుచున్నాడు.

లేక మద్భావాపత్తిరూపమగు బ్రహ్మాత్మనాస్థితిరూపమైన శాంతిని (సర్వోపరతిని) పొందుచున్నాడు. అనగా నాత్యంతికసంసారనివృత్తిరూపమగు శాంతిని పొందుచున్నాడు. ఈచెప్పుటచే యోగముయొక్క ఫలము భోజనమునకు తృప్తివలె స్వప్రత్యక్షము కావ ముముక్షువగు యతి శ్రవణమాత్రసంభావిత ముక్తత్వభ్రాంతిని విడచి యవశ్యము విదేహముక్తికొరకు సమాధిని చేయవలెను. అని సూచింపబడెను. ॥౧౫॥

పరమార్థప్రపా:— 'యుంజన్' అనుశ్లోకముచే యోగాభ్యాసఫలమును చెప్పుచుండెను. పూర్వమునందు చెప్పబడినరీతిని యోగాభ్యాసరతుడై మనస్సును సమాహితమొనరించి స్వాధీనమైన మనస్సు కలవాడై, సంసారోపరమమును పొందుచున్నాడు. పరమసుఖ ప్రాప్తిస్థానముగా కలదియు, మదాకారసంస్థానమగునట్టి శాంతిని పొందును. ఈవిషయమే తైత్తిరీయమునందు గల "యుంజానః ప్రథమ మనంతత్త్వాయ సవితాధియః" ప్రారంభమున మనస్సును స్వాధీనమొనరించుకొని అనంతరమున యాత్మప్రాప్తికొఱకు బుద్ధులను వినియోగించు పురుషుడు "సవితా" స్వామిగ యాత్మయే యగుచున్నాడు. అని చెప్పబడెను. ॥౧౫॥

గీ॥ నాత్యశ్నత స్తు యోగోఽస్తి న చైకాన్త మనశ్నతః ।
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున! ॥ ౧౬॥

పదవిభాగము:— న- అత్యశ్నతః- తు- యోగః- అస్తి- న- చ- ఏకాన్తం- అనశ్నతః- న- చ- అతిస్వప్నశీలస్య- జాగ్రతః- న- ఏవ- చ- అర్జున! । ౧౬॥

ప్రతిపదార్థము:— అత్యశ్నతః = శరీరపరిమితమగు నన్నముకంటె నధికముగ నన్నమును భక్షించువానికి; యోగః=యోగము; నాస్తి = సంభవింపదు; ఏకాన్తం = అత్యంతము; అనశ్నతః = భక్షింపనివానికి; యోగః=(ఈపదమనువృత్తము) యోగము; నాస్తి=సంభవింపదు; అతిస్వప్నశీలస్య=అత్యంతము నిద్రపోవువానికి; యోగః = (ఈపదమనువృత్తము) యోగము; నచ = సంభవింపదు; హే అర్జున! = ఓయర్జునుడా!; జాగ్రతః = నిద్రనుమాని మేలుకొనువానికి; యోగః = యోగము; నచ = సంభవింపదు. ॥౧౬॥

శాంకరభాష్యమ్:—

ఇదానీం యోగిన ఆహారాదినియమ ఉచ్యతే— నాత్యశ్నత ఆత్మసంమిత మన్నపరిమాణ మతీత్యాశ్నతోఽత్యశ్నతో న యోగోఽస్తి, న చైకాన్త మనశ్నతో యోగోఽస్తి. "యదు హ వా ఆత్మసంమిత మన్నం తదవతి త న్న హినస్తి, యద్భూయో హినస్తి త ద్య

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈశ్లోకమున యోగికి ఆహారాదినియమమును చెప్పుచుండెను. ఉదరసంమితమగు యన్నముకంటె నధికముగ భక్షించువానికి యోగము సంభవింపదు. అత్యంత మన్నమును భక్షింపనివానికిని యోగము సంభవింపదు. ఈవిషయమే శతపథబ్రాహ్మణమునందు "యదు హ వా ఆత్మసంమిత మన్నం త దవతి త న్న హినస్తి, యద్భూయో హినస్తి తద్య త్కనీయో న తదవతి" ఉదరమునకు సరిపడిన యన్నమును భక్షించినచో నది రక్షించును. (మనుష్యుని) చంపనే

—॥ ౬వ అధ్యాయము ౧౬ శ్లోకవ్యాఖ్యావిశేషములు॥—

మధుసూదనసరస్వతీయము:— "నాత్యశ్నతస్తు" అను శ్లోకము మొదలుకొని రెండుశ్లోకములచే యోగాభ్యాసనిష్ఠున కాహారనియమము ను చెప్పుచుండెను

ఎంతయన్నము భుక్తమై జీర్ణమైనదగుచు శరీరమునకు కార్యక్షమత్వమును సంపాదించునో యాయన్నమాత్మసమ్మితమైన యన్నము. అపరిమాణమునుదాటి లోభముచే యధికాన్నమును భుజించినచో యజీర్ణాదిరోగము లు జనించి శరీరము పీడితమగుటవలన నతనికి యోగమునసంభవింపదు. ఆహారము ను భుజింపకున్నను, అల్పాహారము ను భుజించినను రసపోషణలేమింజేసి శరీరము కార్యక్షమము కానేరనందున నతనికి యోగము సంభవింపనేరదు. ఈ విషయము నే "యదుహవా ఆత్మసమ్మితమన్నం తదవతి తన్న హినస్తి యద్భూయో హినస్తి తద్యత్కనీయో న తదవతి" అను శతపథశ్రుతియు బోధించుచున్నది. కాన యోగి యాత్మసమ్మితమగు యన్నముకంటె నధికమగు యన్నమునుకాని తక్కువయన్నమునుకాని భుజింపరాదు.

లేక "పూరయే దశనేనార్థం తృతీయ ముదకేనతు । వాయోః సంచరణార్థంతు చతుర్థ మవశేషయేత్" ఉదరమున సగముభాగమును అన్నముచేత పూరింపవలెను. మూడవభాగము నుదకముచేని డింపవలెను. నాల్గవభాగము వాయుసంచరణార్థము మిగల్చవలెను. యోగశాస్త్రోక్తపరిమాణముకన్న యధికముకాని, తక్కువకాని భుజించువానికి యోగము సంభవింపదు అని యర్థము.

శాంకరభాష్యమ్:—

త్కనీయో న త దవతి" ఇతి శ్రుతేః । తస్మాద్యోగీ నాత్మసంమితా దన్నా దధికం న్యూనం వాఽశ్నీయాత్ । అథవా యోగినో యోగశాస్త్రే పరిపఠితా దన్నపరిమాణా దతిమాత్ర మశ్నతో యోగో నాస్తి । ఉక్తం హి "అర్ధ మశనస్య సవ్యంజనస్య తృతీయ ముదకస్య తు । వాయో స్సంచరణార్థం తు చతుర్థ మవశేషయేత్ ॥" ఇత్యాది పరిమాణమ్। తథా న చాతిస్వ ప్నశీలస్య యోగో భవతి, నైవ చాతిమాత్రం జాగ్రతో యోగో భవతి చార్జున ! ॥౧౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

రదు. ఉదరమున కధికముగ భక్షించినచో యట్టియన్నము మానవుని చంపుచున్నది. ఉదర పరిమాణమునకు తక్కువగ నన్నమును భక్షించినను అట్టియన్నము మానవుని రక్షింపనేరదు. అని చెప్పఁబడెను. కాన యోగి యుదరపరిమాణమునకు తగునటులనే భక్షింపవలయును కాని యధికముగకాని, తక్కువగకాని భక్షింపరాదు.

లేక, యోగశాస్త్రమునందు చెప్పబడిన యన్నపరిమాణముకంటె నధికముగ, న్యూన ముగ భక్షించు యోగికి యోగము సంభవింపదు. అది యెట్లనిన? ఈవిషయమే యోగశాస్త్ర మునందు "అర్ధ మశనస్య సవ్యంజనస్య తృతీయ ముదకస్య తు । వాయో స్సంచరణార్థం తు చతుర్థ మవశేషయేత్" (శాకాది వ్యంజనములతో గూడిన యన్నముచే నుదరమున సగముభాగ మును, మూడవభాగమును జలముచేతను పూరించి నాల్గవభాగమును ప్రాణవాయుసంచారము నిమిత్తము మిగల్చవలయును) అని చెప్పఁబడెను. మరియు స్థలాంతరమునందుగూడ "పూరయే దశనేనార్థం తృతీయ ముదకేన తు । వాయో సంచరణార్థాయ చతుర్థ మవశేషయేత్" అని చెప్పఁబడెను. (ఈశ్లోకముకూడ పైయర్థమునే చెప్పుచున్నది) ఇదియే పరిమాణము. అట్లే యతినిద్రపోవువానికి, అతిగ మేలుకొనువానికి నిద్రపోవుకాలమునందు నిద్రింపక మేలుకొను వానికిని యో యర్జునా! యోగము సంభవింపనేరదు. నిద్రించుకాలము, మేల్కొనుకాలము ధర్మశాస్త్రమునందు స్పష్టముగ చెప్పఁబడెను. ॥౧౬॥

అట్లే ఓ యర్జున! అతినిద్రాశీలునకు, అతిగ మేలుకొనువానికి యోగము సంభవింపదు ఈ శ్లోకమున రెండు చకారములు కలవు. అందొక చకారము చెప్పబడిన యాహారాతిక్రమసముచ్చాయకము. రెండవ చకారము దోషసముచ్చాయకము. మార్కండేయపురాణమునందు "నాధ్మాతః క్షుధిత శ్శ్రాన్తో నచ వ్యాకులచేతనః । యుంజీత యోగం రాజేంద్ర యోగీ సిద్ధ్యర్థమాత్మనః ॥ నాతిశీతే నచైవోష్ణే న ద్వంద్వే నానిలాన్వితే । కాలేష్వేతేషు యుంజీత న యోగం ధ్యానతత్పరః" ఆధాత్ముడు శ్రాంతుడు, వ్యాకుల మనస్కుడు అగు యోగి తనయోగసిద్ధినిమిత్తము యోగాభ్యాసమును చేయరాదు. అతిశీతమునందు. ఉష్ణ మునందు, ద్వంద్వప్రాప్తియందు, వాయువుతోకూడిన కాలమునందు యోగాభ్యాసము కూడదు. ధ్యాన తత్పరుడగు యోగి పైకాలములయందు యోగాభ్యాసమును చేయరాదని చెప్పబడెను.

శంకరానందీయము;—"యోగీ యుంజీత సతతం" అను శ్లోకము మొదలుకొని "యుంజన్నేవం సదాత్మానం" అను శ్లోకాంతగ్రంథముచే యోగమును, యోగాంగములను, యోగాసనమును, యోగి యొక్క యోగమునకు ఫలమును చెప్పి "నాత్యశ్నతస్తు" అనుశ్లోకముచే యోగాభ్యాసమాచరించువాని కాహారాది బహిరంగసాధనమును, యోగానందమును చెప్పుచున్నాడు.

గీ॥ యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥ ॥౧౭॥

పదవిభాగము:— యుక్తాహారవిహారస్య– యుక్తచేష్టస్య– కర్మసు– యుక్తస్వప్నావబోధస్య– యోగః– భవతి– దుఃఖహా । ॥౧౭॥

ప్రతిపదార్థము:— యుక్తాహారవిహారస్య=యుక్తమగు నాహారవిహారములు కలిగినట్టియు; కర్మసు=కర్మలయందు; యుక్తచేష్టస్య=తగినచేష్టకలిగినట్టియు; యుక్తస్వప్నావబోధస్య=యుక్తమగు నిద్రయు; మెలుకువయు కలిగినట్టివానికి; యోగః= యోగము; దుఃఖహా = దుఃఖమును పోగొట్టునది; భవతి=అగుచున్నది. ॥౧౭॥

"యదాత్మసంమిత మన్నం తదవతి న హినస్తి యద్భూయో హినస్తి తద్యత్కనీయో న తదవతి" స్వోదరపరిమాణమగు యన్నమును భుజించిన యాయన్నమును రక్షించును. ధర్మమాచరించుటకొఱకు సమర్థమగును. భోక్తను నశింపజేయదు. అనగా ధాతువైషమ్యమును కలుగజేసి భోక్తను బాధింపదు. స్వోదరపరిమాణముకన్న యధికమగు యన్నమును భక్షించిన యది శూలాదికమును పుట్టించి పురుషుని బాధించును. ధర్మమును నశింపజేయును. అత్యల్పముగ నన్నమును భక్షించిన నాయన్నము పురుషుని రక్షింపదు. అనగా క్షున్నివృత్తికొఱకు, ధర్మమాచరించుటకొఱకు సమర్థముకాదు. కాన స్వోదరపరిమితమగు నన్నమునే భక్షింపవలయును. అని శ్రుతిచే బోధింపబడుచున్న యర్థమునే శ్రీకృష్ణపరమాత్మయు "నాత్యశ్నతః" అను శ్లోకముచే బోధించుచుండెను

స్వోదరపరిమాణము నతిక్రమించి జీర్ణింపజేసుకొనుటకు శక్యముకాని యన్నమును భక్షించు యతికి యోగనిష్ఠ సిద్ధింపదు. అట్టిశుశ్రూషువగు యతికి శ్రవణ, మనన బ్రహ్మచర్యములు సిద్ధింపవు. నియమముగ భుజింపని వానికి, అత్యల్పముగ భుజించు యతికి శ్రవణము, మననము సిద్ధింపవు. స్వోదరపరిమితము, మేధోవృద్ధికరము కానట్టి యన్నమును భుజించు యతికి యోగము, శ్రవణము, మననము, బ్రహ్మచర్యము, దివాస్వాపాదిదోషరాహిత్యమున్ను సిద్ధించును.

లేక "పూరయేదశనేనార్థం తృతీయముదకేన తు । వాయోస్సంచరణార్థాయ చతుర్థమవశేషయేత్" అను శాస్త్రపరిమాణము నతిక్రమించి భుజించువానికి నిరశనము కలవానికి యెట్లు యోగము సిద్ధింపదో అట్లే అతినిద్రాలువునకు, సర్వదా మేలుకొనువానికి యోగము సిద్ధింపదు. ॥౧౬॥

— ♦ ౬వ అధ్యాయము — ౧౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము :— ఇట్లాహారాది నియమములు లేనివానికి యోగము సంభవింపదని చెప్పి, యాహారాది నియమముకలవానికి యోగము సంభవించునని 'యుక్తాహారవిహారస్య' అనుశ్లోకముచే జెప్పుచుండెను.

"ఆహ్రియత ఇత్యాహారః" అను వ్యుత్పత్తిచే ఆహారశబ్దముచే నన్నము జెప్పబడును. అన్నము, "విహారః" పాదక్రమ (నడచుట) యీ రెంటియందు నియతపరిమాణముకలవాడైనట్టియు, అట్లే నియతకాలమునందు ప్రణవమును జపించునట్టియు, నియతకాలమునందుపనిషత్పారాయణచేయునట్టియు నియతకాలమునందు నిద్రించునట్టియు, నియతకాలమున మెలుకువగాంచునట్టివానికి సాధనపాటవమువలన యోగము (సమాధి) సిద్ధించును. యితరునకు సిద్ధింపదు. ఇట్టి ప్రయత్నవిశేషమువలన సంపాదింపబడిన యోగమునకు ఫలమేమనిన ? ఇట్టి సాధనవిశేషమువలన సమాధివలన సర్వసంసారదుఃఖకారణమగు యవిద్య యొక్క యున్మూలనకు హేతువగు బ్రహ్మవిద్యజనించినదానివలన సమూల సర్వదుఃఖనివృత్తియగును. ఇచట యాహారమునకు "అర్ధమశనస్య సవ్యంజనస్య ద్వితీయముదకస్య తు । వాయోస్సంచరణార్థం తు చతుర్థమవశేషయేత్" అని పూర్వశ్లోక వ్యాఖ్యానావసరమున చెప్పిన విధమేయని గ్రహింపనగును. నియత విహారమనగ "యోజనాన్న పరం గచ్ఛేత్" యోజనముకన్న యధికము నడవరాదను వాక్యబోధిత విహారమే,

శాంకరభాష్యమ్.—

కథం పున ర్యోగో భవతీత్యుచ్యతే—యుక్తాహారవిహారస్యాహ్రియత ఇత్యాహారోఽన్నం, విహరణం విహారః పాదక్రమస్తౌ యుక్తౌ నియతపరిమాణౌ యస్య, తథా, యుక్తచేష్టస్య యుక్తా నియతా చేష్టా యస్య కర్మసు, తథా, యుక్తస్వప్నావబోధస్య యుక్తౌ స్వప్నశ్చావబోధశ్చ తౌ నియతకాలౌ యస్య తస్య, యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు యుక్తస్వప్నావబోధస్య యోగినో యోగో భవతి దుఃఖహా సర్వసంసారదుఃఖక్షయకృద్యోగో భవతీత్యర్థః ॥ ॥౧౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఆహారమునకు నియతత్వ మనగ నుదరమున సర్థాంశము నన్నముచే పూరించుట. విహారమునకు నియతత్వ మనగ యోజనము (ఆమడ) కంటె నెక్కువ నడవకుండుట. కర్మల యందు (చేయుటకు) నియతత్వమనగ వాఙ్నియమాదులు నిద్రకు, మేల్కొనుటకు నియత కాలమనగ రాత్రిని మూడుభాగములు చేసిన నొక్కొక్క భాగమునకు పదిపదిఘటికలు ప్రాప్తించును. అందు మొదటిఘటికలు మేల్కొనుట, మధ్య పదిఘటికలయందు నిద్రించుట, అంత్యమగు పదిఘటికలయందు జాగరణము సేయుట. ఇట్లు యుక్తాహారవిహారములు కలిగినట్టియు, కర్మలయందు నియతమగు చేష్ట కలిగినట్టి, నియతకాలములయందు స్వప్నప్రబోధములు కలిగినట్టి (సంన్యాసికి) వానికి యోగమాధ్యాత్మికాదిదుఃఖములను పోంగొట్టునదగును. నిద్రయందు కూడా నాధ్యాత్మికాదిదుఃఖములు ప్రాప్తింపవుకదా ! యోగమునకు నిద్రకంటె విశేషమేమి కలననదవా? ఇట్టివానియొక్క యోగము సర్వసంసారదుఃఖములను నశింపజేయున దగును. నిద్ర యట్టిది కానేరదని యర్థము. ॥౧౭॥

కర్మలయందు చేష్టకు నియతత్వమనగ వాగాదీంద్రియముల చాపలపరిత్యాగమే. నిద్రకు మెలుకువకు నియతకాలమనగ "రాత్రే స్త్రిభాగత్రయం కృత్వా ప్రథమాన్త్యయో ర్జాగరణం మధ్యే స్వపనం" రాత్రిని మూడుభాగములుచేసి మొదటిభాగమునందు చివరిభాగమునందు మేలుకొనుట. మధ్యభాగమునందు నిద్రించుట యని గ్రహింపనగును. ఇట్లే ఇతరములగు యోగశాస్త్రోక్తనియమములు గ్రహింపనగును. ॥౧౭॥

శంకరానందీయము:— అట్లగుచో నట్టివానికి యోగము సిద్ధించునను యాశంకను "యుక్తాహారవిహారస్య" అను శ్లోకముచే తొలగించుచుండెను.

"పూరయే దశనేనార్ధం" ఉదరమున సగముభాగము నన్నముచే నింపవలయును. "న గవ్యూతేః పరంగచ్ఛే న్నగ్రామే నగరే వసేత్" గవ్యూతియనగ రెండుక్రోసులు. యతి రెండుక్రోసులదూరముకన్న యధికదూరము నడవరాదు గ్రామమందు పట్టణమునందు నివసింరాను. అను శాస్త్రముచే చెప్పబడిన నియమములతో గూడినట్టియు అన్నాదాన విసర్గక్రియలయందు యుక్తమైన చేష్ట కలిగినట్టియు అనగా యెట్టి చేష్టచే కార్యసిద్ధి యగునో విశృంఖలవృత్తిని విడిచి అంతమాత్రమున చేష్టకలిగినట్టియు, "జాగృయాద్దశనాడ్యస్తు నిద్రాతు దశనాడికాః । పశ్చాజ్జాగరణం తత్వద్దశనాడ్యస్తు యోగినః" (యోగికి రాత్రిభాగమున మొదటి పదిఘటికలు జాగరణము తరువాత పదిఘటికలు, నిద్ర, తరువాత పదిఘటికలు జాగరణము చెప్పబడుచున్నది.) అను శాస్త్రోక్తరీతిని నియతమగు నిద్రాజాగరణలుకల యతికి అనగా పైన చెప్పబడిన యన్నిలక్షణములుగల యతికి సమాధి ఆధ్యాత్మికాదిదుఃఖత్రయమును, జన్మాదిసర్వదుఃఖములను సమాధ్యనుష్ఠానముచే జనించిన యప్రతిబద్ధప్రబోధముచే నశింపజేయునది యగును అనగా నట్టిసమాధి విదేహముక్తిని సంపాదించునని యర్థము. ॥౧౭॥

గీ॥ యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।
నిస్పృహః సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥ ॥౧౮॥

పదవిభాగము:— యదా-వినియతం-చిత్తం-ఆత్మని-ఏవ-అవతిష్ఠతే- నిస్పృహః- సర్వకామేభ్యః- యుక్తః-ఇతి-ఉచ్యతే-తదా॥ ॥౧౮॥

ప్రతిపదార్థము:—యదా= ఏకాలమున; చిత్తం=చిత్తము; వినియతం=లెస్సగ నియమింపబడినదై; ఆత్మన్యేవ=కేవలాత్మయందే; అవతిష్ఠతే=ఉంటున్నదో; తదా=ఆకాలమునందు; సర్వకామేభ్యః=దృష్టాదృష్ట విషయములనుండి; నిస్పృహః= నిర్గతమైన తృష్ణకలవాడైన; యోగీ= (ఈపదమధ్యాహార్యము) సంన్యాసి; యుక్త ఇతి=సమాహితుడని; ఉచ్యతే=చెప్పబడుచున్నాడు. ॥౧౮॥

శాంకరభాష్యమ్:—

అథాధునా కదా యుక్తో భవతీత్యుచ్యతే—యదా వినియతం చిత్తం విశేషేణ నియతం సంయతమేకాగ్రతామాపన్నం చిత్తం హిత్వా బాహ్యచింతామాత్మన్యేవ కేవలే ఽవతిష్ఠతే స్వాత్మని స్థితిం లభత ఇత్యర్థః। నిస్పృహః సర్వకామేభ్యో నిర్గతా దృష్టాదృష్టవిషయేభ్యః స్పృహా తృష్ణా యస్య యోగిన స్స యుక్త స్సమాహిత ఇత్యుచ్యతే తదా తస్మిన్కాలే । ॥౧౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యోగి యేసమయమున యుక్తుడగునో చెప్పుచున్నాడు. ఏ సమయమున యోగి యొక్క చిత్తము లెస్సగ నియమింపబడినదై యన్యచింతను విడిచి కేవలాత్మయందే సంస్థితమై యుండునో ఆసమయమున యోగి సమస్తమగు దృష్టాదృష్ట విషయములనుండి నివృత్తమైన తృష్ణకలవాడై యుక్తు (సమాహితు) డని పిలువబడును. ॥౧౮॥

—◆ ౬వ అధ్యాయము — ౧౮వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ◆—

మధుసూదనసరస్వతీయము:— ఇట్లేకాగ్రభూమియందు సంప్రజ్ఞాతసమాధిని చెప్పి నిరోధభూమియందసంప్రజ్ఞాతసమాధిని చెప్పుటకు "యదా వినియతం" అను శ్లోకముచే నుపక్రమించుచుండెను.

ఏసమయమందు పరమవైరాగ్యమువలన సర్వవృత్తిశూన్యత్వమును పొందించబడిన చిత్తము (తొలగిపోయిన రజస్తమస్సులు కల యంతఃకరణసత్త్వము) స్వచ్ఛమైనదగుటవలన సర్వవిషయాకారగ్రహణసమర్థమైనను అంతట వరిఃట్టబడిన వృత్తి కలదగుటవలన నాత్మరూపము, అనాత్మానుపరక్తము అగు ప్రత్యగ్బ్రహ్మమునందే వృత్తిరహితమైనను స్వతస్సిద్ధమైన ఆత్మాకారవృత్తిని వారించుట కశక్యమగుటవలన చిత్తే ప్రధానమగుటవలన న్యగ్భూతమైయుండునో (నిశ్చలమైయుండునో) అట్టి సర్వవృత్తినిరోధకాలమునందట్టివాడుసమాహితుడని చెప్పబడును. అట్టివాడెవడనిన? ఎవనికి దోషదర్శనముచే నిఖిలదృష్టాదృష్టవిషయములమండిస్పృహతొలగునోవాడు నిస్పృహుడు. ఈచెప్పుటచే అసంప్రజ్ఞాతసమాధికంతరంగసాధనమగు పరమవైరాగ్యము చెప్పబడెను. పూర్వశ్లోకములయందు పరమవైరాగ్యమసంప్రజ్ఞాతసమాధికంతరంగసాధనమనియే. వ్యాఖ్యానింపబడెను. ॥౧౮॥

శంకరానందీయము:— "యదాహి నేన్ద్రియార్థేషు" "కూటస్థో విజితేంద్రియః" అనుచోటయోగికి యోగారూఢత్వము లెస్సగ నిరూపింపబడెను. అయినను బ్రహ్మవేత్తలక్షణము తెలియబడినచో ముముక్షువులు దానిని యారాధించి, దానిని నాశ్రయించి జ్ఞానమును, ముక్తిని పొందుటకు శక్యమగు నని ఆబ్రహ్మవేత్తలక్షణమునే తిరిగి "యదా" అను శ్లోకముచే స్పష్టపరచుచుండెను.

పూర్వమునందు చెప్పబడిన బహిరంగాంతరంగసాధనసంపత్తిచేతను తీవ్రమోక్షేచ్ఛచేతను, వైరాగ్యముచేతను నిత్యముయోగము నభ్యసించుయతికి ఏకాలమునందువిషయసంబంధము లేకుండగ నిరంతరాభ్యాస

గీ॥ యథా దీపో నివాతస్థో నేంగతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుంజతో యోగమాత్మనః ॥ ౧౯ ॥

పదవిభాగము:— యథా– దీపః– నివాతస్థః– న– ఇంగతే– సా– ఉపమా– స్మృతా– యోగినః– యతచిత్తస్య– యుంజతః– యోగం– ఆత్మనః । ॥౧౯॥

ప్రతిపదార్థము:— ఆత్మనః = పరమాత్మయొక్క; యోగం = సమాధిని; యుంజతః = అనుష్ఠించుచున్నట్టియు; యతచిత్తస్య = సంయతమైన యంతఃకరణముకల; యోగినః = యోగియొక్క; చిత్తస్థైర్యస్య = (ఈపదమధ్యాహార్యము) చిత్తస్థైర్యమునకు; యథా = ఎట్లు; దీపః = ప్రదీపము; నివాతస్థః= వాయురహితమైన ప్రదేశమునందున్నదై; నేంగతే = చలింపదో; తథైవేతి = (ఈ పదమధ్యాహార్యము) అట్లే అని; సా = అట్లుచలింపకపోవుట; ఉపమా–ఉదాహరణసాధనముగ; యోగజ్ఞైః = చిత్తప్రసాదదర్శులచేః స్మృతా = తలపబడెను. ॥౧౯॥

శాంకరభాష్యమ్:—

తస్య యోగినస్సమాహితం యచ్చిత్తం తస్యోపమోచ్యతే — యథా దీపః ప్రదీపో నివాతస్థో నివాతే వాతవర్జితే దేశే స్థితో నేంగతే న చలతి సోపమోపమీయతేఽనయేత్యుపమా యోగజ్ఞైశ్చిత్తప్రచారదర్శిభిః స్మృతా చింతితా । యోగినో యతచిత్తస్య సంయతాన్తఃకరణస్య యుంజతో యోగమనుతిష్ఠత ఆత్మనస్సమాధి మనుతిష్ఠత ఇత్యర్థః । ॥౧౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఆత్మానుసంధానము జేయుటకై నియమితాంతఃకరణుడైన యోగియొక్క చిత్తము వాయురహితమైన ప్రదేశమునందుండు దీపమువలె చలనరహితమై స్థిరమైయుండును.

బలముచే నేకాగ్రతను పొందించబడిన చిత్తము నిత్యానందైకరసము, ప్రత్యగభిన్నము అగు బ్రహ్మమునందే యుండునో అనగా సర్వవాసనాక్షయముచేతను, సర్వకామములు నశించుటచేతను స్వయముగ సిద్ధాపనావసితమై సర్వదా స్వరూపమునందే యుండునో ప్రయత్నము చేతగూడ బాహ్యము నవలంబింపదో ఈ విషయమునే "నిస్పృహః" అనుదానిచే స్పష్టపంచుచుండెను. ప్రయత్నమువలనకాని, అప్రయత్నమువలన కాని శబ్దాదిసర్వవిషయములయెడ నిస్పృహుడై అనగా శబ్దాదిసర్వవిషయములందు మిథ్యాత్వబుద్ధిచే నింద్రియాదులను ప్రవర్తింపజేయడో అట్టి సమయమున పండితులచే యితడు యోగారూఢుడని చెప్పబడును

నీలకంఠీయము:— మోక్షమే యుత్కృష్టముగా కల శాంతిని పొందినవానిలక్షణములను 'యదా' అను శ్లోకము మొదలు ఆరుశ్లోకములచే బోధించుచుండెను. విశేషముగ నేకాగ్రతాభూమినుండి గూడ నిరుద్ధమై మనస్సు ప్రత్యగాత్మయందే యుండునో. అస్మితారూపముచేగూడ నుద్రేకమును పొందకుండునో, అట్టి సమయమున యోగి జాగ్రత్తునందును స్వప్నమునందును, సబీజసమాధులందు యుపస్థిత (స. ప్రా) ములైనట్టి విషయములయెడ నిస్పృహుడై నిర్వికల్పుడని చెప్పబడును. ॥౧౮॥

— • ౬వ అధ్యాయము ౧౯ శ్లోకవ్యాఖ్యావిశేషములు • —

మధుసూదనసరస్వతీయము:— సమాధియందు వృత్తిరహితమైన చిత్తమున కుపమానమును 'యథా' అను శ్లోకముచే జెప్పుచుండెను.

దీపచలనమునకు కారణమైన వాయువులేని ప్రదేశమున నున్న దీపమెట్లుచలనకారణము లేమింజేసి చలింపదో అట్టి దీపమే వృత్తిరహితచిత్తమున కుపమాన మని యోగజ్ఞులచే యూహింపబడెను. ఏకాగ్రభూమియందు సంప్రజ్ఞాతసమాధికలవాని కభ్యాసపాటవమువలన నరికట్టబడిన సర్వవృత్తులు కలిగినట్టియు యసంప్రజ్ఞాతసమాధిరూపమగు యోగమును నిరోధభూమియం దనుష్ఠించువాని యంతఃకరణమునకు నిశ్చలత్వము చేయను సత్త్వోద్రేకముచేతను ప్రకాశక మగుటచేతను నిశ్చలదీపము దృష్టాంతము.

గీ॥ యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాత్మానం పశ్య న్నాత్మని తుష్యతి ॥ ॥౨౦॥

పదవిభాగము:— యత్ర- ఉపరమతే- చిత్తం- నిరుద్ధం- యోగసేవయా- యత్ర- చ- ఏవ- ఆత్మనా- ఆత్మానం- పశ్యన్- ఆత్మని- తుష్యతి । ॥౨౦॥

ప్రతిపదార్థము:— యత్ర = ఏకాలమున; చిత్తం = చిత్తము; ఉపరమతే = ఉపశమమును పొందు చున్నదో; నిరుద్ధం = అంతటనుండి నివారింపబడిన ప్రచారముకలదై; యోగసేవయా = యోగానుష్ఠానముచే; యత్రచైవ = ఏకాలమునందు; ఆత్మనా = సమాధి పరిశుద్ధమగు నంతఃకరణముచే; ఆత్మానం = చైతన్యజ్యోతిస్స్వరూపమగు పరమాత్మను; పశ్యన్ = చూచుచున్నవాడై; ఆత్మని = ఆత్మయందే; యోగీ = యోగి; తుష్యతి=ఆనందమును పొందుచున్నాడో; తస్మిన్కాలే సిద్ధిర్భవతి=(ఈ పదమధ్యాహార్యము) ఆ కాలమున సిద్ధి యగుచున్నది. ॥౨౦॥

శాంకరభాష్యమ్:—

ఏవం యోగాభ్యాసబలా దేకాగ్రీభూతం నివాతప్రదీపకల్పం సత్ — యత్ర యస్మి న్కాల ఉపరమతే చిత్త ముపరతిం గచ్ఛతి, నిరుద్ధం సర్వతో నివారితప్రచారం యోగసేవయా యోగానుష్ఠానేన యత్ర చైవ యస్మింశ్చ కాల ఆత్మనా సమాధిపరిశుద్ధేనాంతఃకరణేనాఽఽత్మానం పరం చైతన్యజ్యోతిస్స్వరూపం పశ్య న్నుపలభమాన స్స్వ ఏవాత్మని తుష్యతి తుష్టిం భజతే । ॥౨౦॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పైన జెప్పిన విధముగ యోగాభ్యాసబలముచే చిత్తము వాయురహితప్రదేశమునందుం డెడి దీపమువలె నిశ్చలమైనదై (ఏకాగ్రీభూతమై) ఏకాలమున సర్వమునుండి యోగసేవచే నుపరమమును పొందునో, ఏకాలమున సమాధిపరిశుద్ధమగు నంతఃకరణముచే జ్యోతిస్స్వరూపమగు బరమాత్మను చూచువాడై యోగి స్వరూపాత్మయందు సంతోషమును పొందునో ఆకాలమున యోగము సిద్ధించును. ॥౨౦॥

"ఆత్మనో యోగం యుంజతః" అను వ్యాఖ్యానమునందు దార్ష్టాంతికము లభింపదు. మరియు సర్వావస్థమైన చిత్తము సర్వదా ఆత్మాకార మగుటచే ఆత్మపదమునకు వైయర్థ్యము ప్రాప్తించును. యోగముచే చిత్తమున కాత్మాకారత్వము సంపాదింపబడదు. మరేమనిన? స్వతః ఆత్మాకారమయిన చిత్తమునకుఅనాత్మాకారత్వము నివర్తింపజేయబడును కానదార్ష్టాంతికసంపాదనార్థ మేఆత్మపదమునిగ్రహింపవగును. 'యతచిత్తస్య' అనునది భావప్రధాననిర్దేశము. లేక 'యతస్య చిత్తస్య' అని కర్మధారయము ॥౧౯॥

శంకరానందీయము:— యోగము నధిష్ఠించిన యోగియొక్క చిత్తమెటులుండు నను శంకయందు యోగి చిత్తస్థితికి— తదనుష్ఠితయోగమున కసంప్రజ్ఞాతసమాధిత్వమును సూచించుటకొఱ కుపమానమును "యదా" అను శ్లోకముచే జెప్పుచుండెను.

'ఆత్మనః' అనునది 'కర్మణి షష్ఠి' ఆత్మను విషయముగా జేసుకొని ప్రవర్తితమైనదియోగము లేక ఆత్మసంబంధమైన సర్వోపలబ్ధిసిద్ధిసాధనమగు సమాధిని సాదరముగ నిత్యము నిరంతర మనుష్ఠించునట్టియు బ్రహ్మమునందే బ్రహ్మాకారముగ నిశ్చలముగ స్థాపింపబడిన చిత్తముకల అనగా బ్రహ్మమునందే స్థిరీభూతమైన మనస్సుకలపరమహంసునకు వాయురహితమైన గృహమధ్యమున్న ప్రదీపము దృష్టాంతము. అనగా గృహమధ్యస్థ మగు దీపము యెట్లు చలించదో అట్లే బ్రహ్మయందు స్థాపితమైన బ్రహ్మవేత్త చిత్తము

చలింపదు. బ్రహ్మమునందే బ్రహ్మస్వరూపముచే నిశ్చలమై యుండును. ఇదియే యసంప్రజ్ఞాతసమాధ్యవస్థ యని యనబడును. ఈవిషయమే "మనసో వృత్తిశూన్యస్య నిర్వికారాత్మనా స్థితిః । అసంప్రజ్ఞాతనామాసౌ సమాధి ర్యోగినాం ప్రియః" వృత్తిశూన్యమగు మనస్సుయొక్క నిర్వికారస్వరూపముతో స్థితియే యోగులకు ప్రియమైన యసంప్రజ్ఞాతసమాధి యనబడును. ॥౧౯॥

—: ౬వ అధ్యాయము — ౨౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— ఇట్లు సామాన్యముగ సమాధిని చెప్పి నిరోధసమాధిని విస్తారముగ వివరించుటకొఱకు "యత్రోపరమతే" అని ప్రారంభించుచుండెను.

ఏపరిణామవిశేషము యోగాభ్యాసపాటవముచే జనించినదై యుండ చిత్తము— ఏకవిషయకవృత్తిప్రవాహరూపమగు యేకాగ్రతను విడచి నిరింధనాగ్నివలె నుపశమించుచు నిర్వృత్తికమగుటచే సర్వవృత్తినిరోధరూపముగ పరిణమించునో, ఏపరిణామను సంభవించియుండ రజస్తమస్సులచే నభిభూతముకానట్టి శుద్ధసత్త్వమాత్రమగు యంతఃకరణముచే తనను సచ్చిదానందఘనము, అనంతము, అద్వితీయమునగు పరమాత్మతో నభిన్నముగ చూచుచు వేదాన్తప్రమాణజన్యమైన వృత్తిచే సాక్షాత్కార మొనరించుకొనుచు దేహేంద్రియాదిసంఘాతమునందుకాని, తద్భోగ్యమునందుకాని తుష్టిని పొందక పరమానందఘనమైన యాత్మయందే తుష్టినిపొందునో, పరమాత్మసాక్షాత్కార మగుచో తుష్టిహేతువే లేనందున సంతోషించువానివలె యుండునో, అట్టి యంతఃకరణ పరిణామమును సర్వచిత్తవృత్తినిరోధరూపమగు యోగముగ దెలిసికొనవలయును. "యత్ర" అను పదమునకు ఏకకాలమునందు అని వ్యాఖ్యానించుట "తం విద్యాత్" అను యత్తరత్ర యుండు తచ్ఛబ్దార్థముతో నన్వయింపనందున యసంగతము. ॥౨౦॥

శంకరానందీయము:— ఇట్టి లక్షణములతో గూడిన యే చిత్తపరిపాకవిశేషముకలదో అదియే యోగమని తెలిసికొనవలయునని చెప్పుటకు యోగలక్షణములను "యత్రోపరమతే" అను శ్లోకము మొదలు మూడు శ్లోకములచే చెప్పుచుండెను.

బహిరంగసాధనసిద్ధిచేతను, తీవ్రమోక్షేచ్ఛచేతను విజృంభితమైన యోగసేవచేతను యోగాంగసవికల్పసమాధి- విజాతీయ ప్రత్యయరహితముగ కేవలచిత్ప్రత్యయరూపముగ నుదయించును. అట్టి సవికల్పసమాధియొక్క సేవచే నిరంతరావృత్తిచే విపరీతవృత్తి జనింపకుండగ నిరుద్ధమైనట్టిన్ని, చిరకాలము బ్రహ్మప్రత్యయావృత్తియందే స్థాపితమైన చిత్తము- స్వయముగ నిశ్శేషవినష్టసర్వబాహ్యవాసనాసముదాయము కలదై తనకు కేవలశుద్ధసత్త్వాంశ మాత్రావశేషరూపమగు దశ ప్రాప్తించియుండ యుపశమమును పొందునో అనగా వృత్త్యంతరపరిణామమును విడచి ధ్యేయస్వరూపముగ నివాతస్థప్రదీపమువలె నిష్కంపముగ నుండునో.

మరియు "యత్ర" యే చిత్తపరిపాక దశయందు యీ బ్రహ్మవిదుత్తముడు నిర్మలాంతఃకరణమునందు "ఆకాశమునందు రాకాచంద్రబింబమువలె ప్రకాశమానమైన వృత్త్యారూఢమైన చిదానందైకరసస్వరూపమైన పరబ్రహ్మమును స్వాత్మచే (తనయంతఃకరణముచే) "బ్రహ్మైవాహం" అని స్వస్వరూపముగ సాక్షాత్కరింపజేసుకొనుచు ముక్తుడగును. "కృతార్థోస్మి" అని సంతోషించును. ఈ విషయమునే "న మోదతే మోదనీయగ్ం హి లబ్ధ్వా" అను శ్రుతియు బోధించుచున్నది. ఈ చెప్పబడిన యోగారోహణమును చేసిన మహానుభావునకు ఆత్మసంసారమోక్షణము, తత్ఫలము ప్రత్యక్షమగుటవలన శ్రవణాదులచే తెలియబడిన యాత్మతత్త్వము కల యతికి యోగారోహణముచేతనే ఆత్మోద్ధరణము సిద్ధించును. అదియే యవశ్యకర్తవ్యమని సూచింపబడెను. ॥౨౦॥

సుఖ మాత్యంతికం యత్త ద్బుద్ధిగ్రాహ్య మతీంద్రియం ।
వేత్తి యత్ర న చైవాయం స్థిత శ్చలతి తత్త్వతః ॥ ౨౧ ॥

పదవిభాగము:— సుఖం– ఆత్యన్తికం– యత్– తత్– బుద్ధిగ్రాహ్యం– అతీంద్రియం– వేత్తి– యత్ర– న– చ– ఏవ– అయం– స్థితః– చలతి– తత్త్వతః ॥ ౨౧ ॥

ప్రతిపదార్థము:— ఆత్యంతికం=అనంతమైనది; యత్=ఏ; సుఖం = సుఖమో; యత్ = ఏసుఖము; బుద్ధిగ్రాహ్యం = స్వానుభవగ్రాహ్యమో; అతీంద్రియం = ఇంద్రియగోచరమో; తత్ = అట్టి సుఖమును; యోగీ=యోగి; వేత్తి=అనుభవించుచున్నాడో; యత్ర = ఏకాలమున; ఆత్మస్వరూపేచ = (ఈపదమధ్యా) ఆత్మస్వరూపమునందు; స్థితః=ఉన్నవాడై; నైవ చలతి=చలింపడో; తస్మిన్ కాలే = ఆకాలమున– ॥ ౨౧ ॥

శాంకరభాష్యమ్:—

కించ—సుఖ మాత్యంతిక మత్యంత మేవ భవతీత్యాత్యంతిక మనంత మిత్యర్థః । యత్త ద్బుద్ధిగ్రాహ్యం బుద్ధ్యైవ వేన్ద్రియనిరపేక్షయా గృహ్యత ఇతి బుద్ధిగ్రాహ్య మతీంద్రియ మింద్రియగోచరాతీత మవిషయజనిత మిత్యర్థః । వేత్తి తదీదృశం సుఖ మనుభవతి యత్ర యస్మిన్కాలే నచైవాఽయం విద్వా నాత్మస్వరూపే స్థిత స్త స్మా న్నైవ చలతి తత్త్వతః తత్త్వస్వరూపా న్న ప్రచ్యవత ఇత్యర్థః ॥ ౨౧ ॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఏసుఖము అనంతమో అట్టిసుఖము స్వానుభవైకవేద్యము, ఇంద్రియగోచర మగుదాని కంటె యతీతమునగును. (విషయజనితము కాని దని యర్థము.) యోగి ఇట్టి సుఖము నేకాలమున యనుభవించునో, యాత్మస్వరూపమునందె యున్నవాడై తత్త్వస్వరూపమునుండి చ్యుతిని పొందడో ఆకాలమున యోగసిద్ధి యగునని ముందుగ్రంథముతో సంబంధము. ॥ ౨౧ ॥

— ♦ ౬వ అధ్యాయము — ౨౧ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ఆత్మయందే సంతోషము ప్రాప్తించుటయందు హేతువును 'సుఖం' అను శ్లోకముచే చెప్పుచుండెను.

ఏ యవస్థావిశేషమునందు "ఆత్యంతికం" అనంతము, నిరతిశయము, బ్రహ్మస్వరూపము అయినట్టియు, "అతీంద్రియం" విషయేంద్రియసంయోగముచే నభివ్యక్తము కానట్టియు "బుద్ధిగ్రాహ్యం" రజస్తమోమలరహితమైన సత్త్వమాత్రవాహియగు బుద్ధిచేతనే గ్రాహ్యమగు సుఖమును యోగి యనుభవించునో, దేనియందున్నవాడై విద్వాంసుడు 'తత్త్వతః' ఆత్మస్వరూపమునుండి చలింపడో దానినే యోగముగ తెలిసికొనవలయును. అని యుత్తరవాక్యముతో నన్వయము.

ఈ శ్లోకమున "ఆత్యంతికం" అను పదముచే బ్రహ్మసుఖస్వరూపము చెప్పబడుచున్నది. "అతీంద్రియం" అనుపదముచే విషయసుఖము విషయేంద్రియసంయోగజమగుటచే విషయసుఖము వ్యావర్తించబడెను. 'బుద్ధిగ్రాహ్యం' అని చెప్పుటచే సుషుప్తియందు బుద్ధిలయమగుటవలన సౌషుప్తసుఖము వ్యావర్తించబడెను. సమాధియందు నిర్వృత్తికమైన బుద్ధి యుండుటవలన నాత్మసుఖము బుద్ధిగ్రాహ్యమగును. ఈవిషయమే 'లీయతేతు సుషుప్తౌ తన్నిగృహీతం నిలీయతే' అని గౌడపాదాచార్యులవారిచే చెప్పబడెను. 'సమాధినిర్ధూతమలస్య చేతసో నివేశిత స్యాత్మని య త్సుఖం భవేత్ । న శక్యతే వర్ణయితుం గిరా తదా య దేత దంతఃకరణేన గృహ్యతే' సమాధిచే క్షాళితమైన రజస్తమస్సులు కలిగి యాత్మయందులగ్నమైన చిత్తమున (అంతఃకరణమున) కేసుఖము ప్రాప్తించునో, యేసుఖ మంతఃకరణముచే గ్రహింపబడునో యాసుఖము వాగింద్రియముచే వర్ణింప నలవికాదు. అని శ్రుతియు బోధించుచున్నది. ఇచట అంతఃకరణ మనగ నిరుద్ధసర్వవృత్తులు కల

శ్లో॥ యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః ।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ॥ ౨౨

పదవిభాగము:—యం-లబ్ధ్వా-చ-అపరం-లాభం-మన్యతే-న-అధికం-తతః-యస్మిన్-స్థితః-న-దుఃఖేన-గురుణా-అపి-న విచాల్యతే ॥ ౨౨

ప్రతిపదార్థము:-యోగీ = జ్ఞానయోగి: (ఈపదమధ్యాహ్య)యం = ఏ ఆత్మలాభమును; లబ్ధ్వా చ = పొంది; అపరం = మరియొకటగు లాభాంతరమును; తతః = ఆ యాత్మలాభముకంటె; అధికం = శ్రేష్ఠమైనది; అస్తి ఇతి = కలదని; (ఈపదమధ్యాహ్య)న మన్యతే = తలవడో; యస్మిన్ = ఏ యాత్మతత్త్వమునందు; స్థితః = ఉన్నవాడై; గురుణాపి = గొప్పదైనను; దుఃఖేన = శస్త్రనిపాతాదిదుఃఖముచే; నవిచాల్యతే = చలింపచేయబడడో; తం యోగం విద్యాత్ = (ఈపదమధ్యాహ్య) దానిని యోగముగ దెలిసికొనదగును. ౨౨

చిత్తమని గ్రహింపనగును. వృత్తిచే సుఖాస్వాదన మట్టిదశయందు సంభవింపదని గౌడపాదాచార్యులవారు చెప్పియుండిరి. "నేను సమాధియందీసుఖము ననుభవించుచుంటిని" అని సవికల్పవృత్తిరూపమగు ప్రజ్ఞయే సుఖాస్వాదము వ్యుత్థానరూపమగుటచే సమాధినిరోధియగుటవలన దానిని యోగి చేయరాదు. కనుకనే యిట్టి ప్రజ్ఞతోగూడ సంగమును త్యజింపవలెను. అట్టి ప్రజ్ఞను నిరోధించవలెనని యర్థము. నిర్వృత్తికమగు చిత్తముచే స్వరూపసుఖానుభవము "స్వస్థం శాన్తం స నిర్వాణ మకథ్యం సుఖముత్తమం" అని గౌడపాదాచార్యులవారిచే చెప్పబడెను. మున్ముందీవిషయమును స్పష్టపరచెదము. ౨౧

శంకరానందీయము:—బుద్ధికి కేవలశుద్ధసత్త్వభావము ప్రాప్తించిన యేదశయందు బ్రహ్మనిష్ఠుడైన బ్రహ్మవేత్తయగు యతి—సద్బుద్ధ్యైకగమ్యము కనుకనే ఇంద్రియవిషయసంబంధరహితముఅనగా నజన్యము కనుకనే యాత్యంతంహితము. కనుకనే "ఏషోఽస్య పరమానందః" ఇత్యాదిశ్రుతిప్రసిద్ధము నగు ఆనందరూపమును "సదానందోఽహ మస్మి" అని యాత్మానందము ననుభవించుచుండెనో ఏదశయందు యోగి స్వయముగ చిదేకవృత్తిచే స్వస్వరూపము, సచ్చిదానందైకరసము, నగు బ్రహ్మమునందున్నవాడై పరమార్థస్వరూపము నుండి చలించడో అనగా శతధాభావాభ్యంతరపక్షేరములు ప్రాప్తించినను కొంచమైన విపరీతభావనను పొందడో అట్టిదానిని అని "తం విద్యాత్" అను యిరువదిమూడవశ్లోకముతో సమన్వయము

పరమార్థప్రపా:—ఆత్మసుఖము విషయసుఖాతిరిక్తము సత్తు. ఉత్కృష్టము అని "సుఖం" అను శ్లోకముచే జెప్పుచుండెను.

ఈయోగి యేసమయమున సర్వోత్కృష్టమగు సుఖము ననుభవించుచుండెనో ఆసుఖము బుద్ధిగ్రాహ్యము. అనగా కేవలాత్మాకారమైన బుద్ధిచేతనే యనుభవింపదగినది. కాని విషయేంద్రియసంయోగజన్యవృత్తిగ్రాహ్యమువంటిది కాదనియాశయము. అట్లే యవిద్యావృత్తిచే సుషుప్తియందనుభవింపబడు సుఖమువంటిది కూడ కాదని "బుద్ధిగ్రాహ్యం" అను పదముచే స్పష్టపరుపబడెను. "అత్యన్తికం" అను పదముచే సర్వోత్కృష్టమని స్పష్టపరుపబడెను. అట్టి సర్వోత్కృష్టత్వమునే యతేత్యాది గ్రంథముచే స్పష్టపరచుచుండెను. పరమానందమునందు క్షుద్రానందములందంతర్భూతము లగుటవలననే సుఖమునందు నిశ్చయముగ స్థిరీభూతుడై మరియొక సుఖము నపేక్షింపడో ఈ విషయమే అధ్యాత్మమీమాంసయందు "జాగ్రత్యాపన్త రాత్మా విషయసుఖకృతేఽనేకయత్నాంశ్చ కుర్వ న్నాశ్రమ్య త్సర్వేంద్రియేభ్యోఽధిగతమపి సుఖం విస్మర న్యాతి నిద్రామ్। విశ్రామా యాత్మరూపే త్వతితరసులభం తేన చాతీంద్రియం హి సౌఖ్యం సర్వోత్తమం స్యాత్పరిణతివిరసా దింద్రియోత్థా త్సుఖా చ్చ॥" జాగ్రదవస్థయందంతరాత్మ విషయసుఖములనిమిత్త మనేకప్రయత్నముల జేయుచు శ్రమనొంది సర్వేంద్రియములవలనను పొందబడిన సుఖమును మరచిపోయి పొందు విశ్రాంతికొరకు ఆత్మస్వరూపమునందే నిద్రించును, దానిచే పరిణతివిరసమైన యింద్రియజన్యసుఖముకన్న సర్వోత్తమమైనట్టి యతీంద్రియమైన సుఖమును పొందుచున్నాడని స్పష్టముగ జెప్పబడెను.

శాంకరభాష్యమ్—

కించ—యం లబ్ధ్వా య మాత్మలాభం లబ్ధ్వా ప్రాప్య చాపర మన్య ల్లాభాంతరం తతో౽ధిక మస్తీతి న మన్యతే న చింతయతి। కించ యస్మి న్నాత్మతత్త్వే స్థితో దుఃఖేన శస్త్రనిపాతాదిలక్షణేన గురుణా మహతాపి న విచాల్యతే। ॥౨౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జ్ఞానయోగి యేయాత్మలాభమును పొంది దానికంటె నధికమగునది మరియొక లాభము కలదని తలపడో, మరియు నేయాత్మతత్త్వమునం దున్నవాడై దుర్భరమగు శస్త్రనిపాతాదిదుఃఖముచేగూడ చలింపడో యట్టి దానిని యోగముగ తెలిసికొనదగును. ॥౨౨॥

—◆ ౬వ అధ్యాయము— ౨౨ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ◆—

మధుసూదనసరస్వతీయము:— "యత్ర న చైవాయం స్థిత శ్చలతి తత్త్వతః" అని పూర్వశ్లోకముచే చెప్పబడినదానినే విశేషముగ "యం లబ్ధ్వా" అను శ్లోకముచే చెప్పుచుండెను.

ఏ నిరతిశయాత్మక సుఖాభివ్యంజకమగు నిర్వృత్తిక చిత్తావస్థా విశేషమును పొంది (సంతతాభ్యాస పరిపాకముచే సంపాదించి) దానికంటె వేరుగ నితరమైన యధికసుఖము కలదని తలపడో "కృతం కృత్యం ప్రాప్తం ప్రాపణీయ మిత్యాత్మలాభాన్న పరం విద్యతే" చేయదగినది చేయబడెను. పొందదగినది పొందబడెను. అని ఆత్మలాభముకంటె వేరులేదు. అను స్మృత్యనుసారము ప్రవర్తించువాడో, ఇట్లే విషయభోగ వాసనచే సమాధివలన చలనము లేదనిచెప్పి శీతవాతమశకాద్యుపద్రవ నివారణార్థము కూడ చలనము లేదని "యస్మిన్" అను నుత్తరార్ధముచే జెప్పుచున్నాడు.

పరమాత్మసుఖమయమగు నిర్వృత్తికచిత్తావస్థావిశేషమునం దుండిన యోగి శస్త్రనిపాతాదికము కారణముగాకల గొప్ప దుఃఖముచేతను చలింపజేయబడడని చెప్పవలెనా? చెప్పనవసరములేదు. ॥౨౨॥

శంకరానందీయము:— ఆత్మసాక్షాత్కారమే పరమలాభము. ఆత్మసాక్షాత్కారమున కసాధారణకారణమగు యోగసిద్ధికూడ పరమలాభమే యని తలచి కార్యమగు నాత్మసాక్షాత్కారముకు, తదసాధారణ కారణమగు యోగసిద్ధికిన్ని "యం" అను శబ్దముచే యభేదముగ నిర్దేశము చేయబడెను. సదానందైకరస స్వరూపమగు నాత్మయొక్క సాక్షాత్కారమునకు పరమకారణమగు యే నిర్వికల్పకసమాధిని, తత్కార్యమగు నాత్మలాభమును పొంది యోగారూఢుడగు యతి క్వచిత్ప్రాప్తము. అనాత్మవిషయకమగు లాభమును సర్వము బ్రహ్మమాత్రస్వరూపము అనెడి యుపలబ్ధిని కలుగజేయు నిర్వికల్పసమాధి కంటెను, అట్టి సమాధికి ఫలమగు నాత్మలాభముకంటెను యుత్కృష్టమనితలపడు. ఆత్మవ్యతిరిక్తమైన సర్వపదార్థములు మాయికములగుటచే యసత్తులు, తుచ్ఛములు, సోపద్రవములు, దుఃఖబీజములు, మిథ్యాభూతములు కనుకనే ధర్మాదుల లాభమును సత్పురుషులు లాభమని తలపరు.

విద్వాంసునకు బ్రహ్మవిష్ణ్వాదిలోక ప్రాప్తిలాభమే కదా యని శంకింపజనదు. బ్రహ్మవిష్ణ్వాదిలోకములుకూడ (సత్యవైకుంఠాదిలోకములు) కూడ మాయికములగుటవలన చెప్పబడిన దోషములు కలవే. అందుచేతనవియు మిథ్యాభూతములే కాన నాలోకములు లభించుట, ఆలోకములకు ప్రభుత్వలాభము యలాభమే కాని లాభము కాదు. "ఆత్మలాభాన్న పరం విద్యతే" అను స్మృతిచేతనే యాత్మలాభాతిరిక్తలాభమునకు లాభత్వము నిషేధించుటవలన నిత్యనిరతిశయానందరూపమగు నాత్మలాభమే లాభమగును. కాన బ్రహ్మవేత్త ఆత్మసాక్షాత్కారకారణమువలన నీయోగమునే పరమలాభముగ తలచును. దీనికంటె నితరమైనదానిలాభమును లాభముగ తలపడు.

గీ॥ తం విద్యా ద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితం।
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా। ॥౨౩॥

పదవిభాగము:— తం–విద్యాత్–దుఃఖసంయోగవియోగం–యోగసంజ్ఞితం–సః–నిశ్చయేన–యోక్తవ్యః–యోగః–అనిర్విణ్ణచేతసా ॥౨౩॥

ప్రతిపదార్థము:—దుఃఖసంయోగవియోగం–దుఃఖ = దుఃఖములతో నైన; సంయోగ = సంయోగముయొక్క; వియోగం=వియోగమును; తం = అట్టి; యోగసంజ్ఞితం = యోగ మను పేరుగలదిగ; విద్యాత్ = తెలిసికొనదగును; సః = ఆయోగము; నిశ్చయేన = నిశ్చయముతోటి; అనిర్విణ్ణచేతసా = నిర్వేద రహితమగు మనస్సుతోటి; యోక్తవ్యః=సమకూర్పదగును. ॥౨౩॥

శాంకరభాష్యమ్—

యతోఽపరమత ఇత్యాద్యారభ్య యావద్భి ర్విశేషణై ర్విశిష్ట ఆత్మావస్థావిశేషో యోగ ఉక్తః – తం విద్యా ద్విజానీయా ద్దుఃఖసంయోగవియోగం దుఃఖై స్సంయోగో దుఃఖసంయోగ స్తేన వియోగో దుఃఖసంయోగవియోగ స్తం దుఃఖసంయోగవియోగం యోగ ఇత్యేవ సంజ్ఞితం విపరీతలక్షణేన విద్యా ద్విజానీయా దిత్యర్థః। యోగఫల ముపసంహృత్య పున

శాంకరభాష్యతత్త్వబోధని:—

"యతోఽపరమతే" అనునది మొదలుకొని యింతవరకగు గ్రంథభాగముచే చెప్పబడిన యన్నివిశేషములతో గూడిన యాత్మావస్థావిశేషము యోగమనబడును. దుఃఖములతో నైన సంయోగముయొక్క వియోగముచే (లేమిచే) యోగమను సంజ్ఞకల ఆయాత్మావస్థావిశేషము నుగ తెలిసికొనదగును. (ఈయోగావస్థా సముత్థాతనిఖిలదుఃఖభేదముకలదికాన దుఃఖసంయోగ

మరియు నేయంతఃకరణపరిపాకవిశేషమునందు– బాహ్యాభ్యంతరములను మరచి సద్భావాపన్నమైన వృత్తిచే పూర్ణానందైకరసబ్రహ్మరూపముచే నున్న యతి ఖడ్గపాతాదిజనితము, యికరబాధాత్మకము నగుదుఃఖముచే స్వరూపమునుండి చలింపజేయుటకు శక్యముకాడో, అనగా బాహ్యాభ్యంతరవిక్షేపశతములచే విపరీతభావమును పొందుటకు శక్యముకాడో, అని యర్థము. ॥౨౨॥

పరమార్థప్రప:—యేసుఖమునుపొంది అదియు నిరతిశయమగుటవలన దానికంటె యితరమైనలాభ మధికమని తలవడో, యెట్లన; సుషుప్తిసుఖమును పొందినవాడు ప్రత్యవాయము ప్రాప్తించుటవలన భోజనము నిమిత్తములేపదగినవాడుకాడు. ఈవిషయమునే "తస్మా దాయతం న బోధయేత్ దుర్భిషజం హాస్య భవతి" భాష్యం—యస్మా త్సుషుప్తౌ నిరతిశయసుఖం భవతి తస్మా త్కారణా దాయతం విస్తృత హస్తపాదనిద్రితంపురుషం న బోధయే జ్జాగరం నప్రాపయేత్" సుషుప్తియందు నిరతిశయసుఖముప్రాప్తించును. కాన పాదములను, హస్తములను చాచుకుని నిద్రించువానిని మెలుకవ కలవానినిగ జేయరాదని శ్రుతియు బోధించుచున్నది. "భాష్యం– హి యతోఽస్య జాగరం ప్రాపితస్య దుర్భిషజ మప్రతీకారం దుఃఖం భవతి" మెలుకువను పొందింపబడిన యితనికి ప్రతీకారము లేని దుఃఖము ప్రాప్తించును.

మరియు యేసుఖమునందుండినవాడై స్థిరీభూతుడైనవాడై గొప్పదగు రోగశోకాది దుఃఖములచే తన యవస్థను పొందింపబడడో, ॥౨౨॥

—• ౬వ అధ్యాయము ౨౩ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— "యతోఽపరమతే" అనునది మొదలుకొని యనేక విశేషములచే నివృత్తికము, పరమానందాభివ్యంజకము అగునట్టి యే చిత్తావస్థావిశేషము చెప్పబడెనో అట్టి చిత్తవృత్తి మయసర్వదుఃఖములను నిరోధించున దగుటచే దుఃఖవియోగరూపమై యుండినను వియోగపదవా

శాంకరభాష్యమ్:—

రన్వారంభేణ యోగస్య కర్తవ్యతోచ్యతే నిశ్చయానిర్వేదయో ర్యోగసాధనత్వవిధానార్థం । స యథోక్తఫలో యోగో నిశ్చయేనాధ్యవసాయేన యోక్తవ్యోఽనిర్విణ్ణచేతసా న నిర్విణ్ణ మనిర్విణ్ణం కిం తచ్చేత స్తేన నిర్వేదరహితేన చేతసా చిత్తేనేత్యర్థః ॥ ॥౨౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

రాహిత్యమే యోగసంజ్ఞ కర్హ మగు నని యర్థము.) పైవిధముగ యోగఫలము నుపసంహరించి నిశ్చయాఽనిర్వేదములు యోగసాధనములని చెప్పుటకై ప్రకారాంతరముగకర్తవ్యతోపదేశ

వ్యార్హమైనను విరోధలక్షణముచే యోగపదవాచ్యమని తెలిసికొనవలెను. యోగశబ్దానుబోధమువలన యత్కించిత్సంబంధమును తెలుపుడు చేయనేరదు. ఈవిషయము షడ్గుణైశ్వర్యసంపన్నుడగు పతంజలి "యోగశ్చిత్తవృత్తినిరోధః" చిత్తవృత్తినిరోధము యోగశబ్దవాచ్యమని చెప్పియుండెను. "యోగో భవతి దుఃఖహా" అని పూర్వమునందు చెప్పబడిన యోగమిచట "యోగసంజ్ఞితం"అను దానిచే నుపసంహరింపబడెను. ఇట్టి యోగమునందు నిశ్చయము, అనిర్వేదము అను రెండుసాధనములుగ విధించుట నిమిత్తము "సః" అని చెప్పమొదలిడెను, పూర్వమునందు చెప్పబడిన లక్షణములు కల యోగము "శాస్త్రాచార్యవచన తాత్పర్యవిషయమగు నట్టి యర్థము సత్యమే" అను నిశ్చయముచేత నభ్యసింపదగినది. యింతకాలము యోగ మభ్యసింబడెను. యింతకాల మభ్యసించినను యోగము సిద్ధింపలేదు. ఇంతకన్న కష్టమేమున్నది. యను అనుతాపము నిర్వేదము. అట్టి నిర్వేదములేని మనస్సుచే ఈజన్మమునందుకాని, జన్మాంతరమునకాని, యోగము సిద్ధించును. తొందరపడనేల అను ధైర్యయుక్తమగు మనస్సుచే నభ్యసింపదగినది. ఈవిషయమునే గౌడాపాదాచార్యులవారు "ఉత్సేక ఉదధే ర్యద్వ త్కుశాగ్రైకబిందునా। మనసో నిగ్రహ స్తద్వ ద్భవే దపరిఖేదతః" ఒకజలబిందువుమాత్రమునే ధరిచుటకు వీలగు కుశాగ్రముచే సముద్రముయొక్క ఉత్సేకమువలె అనగా కుశాగ్రముచే సముద్రగత జలమును తీసివేసి సముద్రమును యెండింపజేసెద నను నిశ్చయముచే సముద్రజలమును కుశాగ్రముచే మెకకు చిమ్మినటుల ఖేదములేకుండ మనస్సును నిగ్రహింపవలెనని చెప్పిరి.

ఈవిషయమై సంప్రదాయవేత్త లొక యాఖ్యాయికను జెప్పుచుండిరి. ఒకానొక పక్షి సముద్రతీరమున గుడ్లుపెట్టుచుండ నాగుడ్లను తరంగములద్వారమున సముద్రుడపహరించెను. అంతట యాపక్షి "సముద్రుడు నాగుడ్ల నపహరించుటా నేను యూరకుండుటా" అని క్రోధావేశమున యీసముద్రుని శోషింపజేసెద నని తనముక్కుతో సముద్రజలబిందువు నొక్కొకదానిని తీసుకువచ్చి యొడ్డునచిమ్ముచుండగా యితరపక్షులా విషయమును చూచి యోవెర్రిదానా! యీసముద్రశోషణ మిట్లగునా? చాలించుమీయుద్యమమును యని బోధించినను పట్టుదలతో యట్లే చేయుచుండెను. అంతట నారదమహర్షి యచటకేగి యోపక్షిరాజమా ! నీవీసముద్రము నెంతకాలమున కిట్లు చేసి శోషింపజేయగలవు? నీశక్యముకాదు. నీవీయుద్యమమును విరమింపుము. అనిన నావాక్యములను విని యాపక్షి ఓనారదమహర్షి! యీజన్మమునకాని మరియొకజన్మమునకాని యిట్లే చేయుచు మరియొక యుపాయముచే కాని సముద్రమును శోషింపజేసెద. నాప్రతిజ్ఞ యిదియే యని పలుక దైవానుకూల్యమువలన దయావంతుడగు నారదుండు గరుడుని కడకేగి ఓపక్షిరాజమా! సముద్రుడు నీజ్ఞాతిద్రోహముచే నిన్నవమానించుచుండె నని పలుక తక్షణమే గరుత్మంతుడు తనరెక్కలచే వాయువును ప్రేరణచేయ నావాయువువలన సముద్రుడు యెండిపోవుచు భీతుడై గుడ్లను పక్షికిచ్చెను; ఇట్లే ఖేదము లేకుండగ పరమధర్మమైన మనోనిరోధమునందు ప్రవర్తించు యోగిని పరమేశ్వరుడనుగ్రహించును. అందువలన పక్షికివలె నట్టి యోగికి యభిమతము సిద్ధించును. ॥౨౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దేశమును జేయుచుండెను. యథోక్తఫలముకల యోగము ఈజన్మమునందుకాని, లేకజన్మాంతరమునందుగాని తప్పక సిద్ధించు నను నిశ్చయముతో, నిర్వేదరహితమగు మనస్సుతో ననుష్ఠింపదగును. ॥౨౩॥

శంకరానందీయము:— ఇంతకు పూర్వమునందు యోగమునకు లక్షణములను చెప్పి యిపుడు "తం విద్యాత్" అనుదానిచే. పూర్వోక్తలక్షణలక్షితమునే యోగముగ దెలిసికొనవలయునని చెప్పుచుండెను.

బాహ్యోపరతత్వాదిచిత్తపరిపాకవిశేషవిశిష్టమైన యే యంతఃకరణావస్థావిశేషముకలదో దానినే యోగశబ్దవాచ్యముగ గ్రహింపవలయును. చెప్పబడిన యోగలక్షణమునే విస్పష్టార్థమై "దుఃఖసంయోగవియోగం" అను పదముచే తిరిగి చెప్పుచుండెను. ఇచట దుఃఖపదముచే దుఃఖానుబంధియగు వైషయిక సుఖమును కూడ గ్రహింపవలయును. ఆధ్యాత్మికదుఃఖములయొక్కయు, వైషయికసుఖములయొక్కయు సంసర్గతో వియోగము కల యభిభూతబాహ్యసుఖదుఃఖప్రత్యయము కల యంతఃకరణస్థితివిశేషమునే యోగముగ దెలిసికొనవలయును.

ఇట్టి యోగలక్షణమును, యోగమును యాత్మయందు చూచుచు యోగి సంతోషించును. అని యోగఫలమును చెప్పి సంసారనిమగ్నుని యుద్ధరణము యోగమును విడచి యితరమైనదానిచే చేయుట శక్యముకాదని (సిద్ధించదని) విజ్ఞాతమైన యాత్మతత్త్వము కల యతికి విదేహముక్తికొఱకు సమాధి యవశ్యకర్తవ్య మని సూచించుటకు తిరిగి "సః" అనుదానిచే చెప్పుచుండెను.

ఆత్మసముద్ధరణమునందు పరమసాధనమైనది చెప్పబడినలక్షణములు కల యీ యోగమే ఈ యోగముచేతనే యాత్మ యుద్ధరింపబడును. ఇది శాస్త్రప్రసిద్ధము. అను నిశ్చయముచే చిత్తదార్ఢ్యముచేతను, "నాసాగ్రదర్శనము, ఇంద్రియనిరోధము, సామ్యేనకాయస్థాపనము, మనోనిగ్రహము క్లేశదాయకములు నేను చేయుటకు సమర్థుడను కాను" అని సమాధికరణమునం దేయలసత్వము కలదో అదియే దోషము. అట్టి దోషముతోగూడిన చిత్తము నిర్విణ్ణమని చెప్పబడును. తీవ్రమోక్షేచ్ఛచే నట్టి దోషరహితమైన చిత్తము నిర్విణ్ణ మనబడును. అట్టి యనిర్విణ్ణచిత్తముచే ముముక్షువగు యతికిచెప్పబడినలక్షణములు గల యోగము (సమాధి) విదేహముక్తికొఱకు లెస్సగ చేయదగినది. ॥౨౩॥

నీలకంఠీయము:— "యత్రోపరమతే చిత్తం" ఇత్యాది శ్లోకముచే చెప్పబడిన లక్షణములు కలదానిని అంతఃకరణసంబంధముయొక్క వియోగము కలదైనను విరుద్ధలక్షణముచే యోగమనెడిపేరు కలదానినిగ దెలిసికొనవలెను. యోగఫలము నుపసంహరించి తిరిగి "శతకృత్వోఽపి పథ్యం వదితవ్యం" అనేక సార్లు పథ్యమగు దానిని చెప్పవలె నను న్యాయమున నిశ్చయానిర్వేదములకు సాధనత్వవిధానపూర్వకముగ "స నిశ్చయేన" అనుదానిచే విధించుచుండెను.

ఆయోగము నిశ్చయముచే నిర్వేదరహితమగు చిత్తముచే నభ్యసింపదగినది లేక, "శాంతో దాంత ఉపరత స్తితిక్షు స్సమాహితో భూత్వాఽఽత్మ న్యేవాత్మానం పశ్యేత్" అనెడి శ్రుతివిహితము శ్రుత్యంతరదృష్టము, శ్రద్ధాచిత్తపదోపేతము నగు శమాదిషట్క మిచట క్రమముగ విధింపబడుచుండెను. అందు "నిశ్చయేన" అను పదముచే గురువేదవాక్యాదులయందు ఫలావశ్యంభావనిశ్చయరూపమగు శ్రద్ధ గ్రహింపవగును. అట్లే "అనిర్విణ్ణచేతసా" అనుదానిచే వైరాగ్యముచే ద్వంద్వసహిష్ణుత్వరూపమగు తితిక్ష విధింపబడెను. అని తెలిసికొననగును. ॥౨౩॥

గీ॥ సంకల్పప్రభవా న్కామాం స్త్యక్త్వా సర్వా నశేషతః ।
మనసై వేంద్రియగ్రామం వినియమ్య సమంతతః ॥
గీ॥ శనై శ్శనై రుపరమే ద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మనః కృత్వా న కించదపి చింతయేత్ ॥

పదవిభాగము:— సంకల్పప్రభవాన్- కామాన్- త్యక్త్వా- సర్వాన్- అశేషతః- మనసా- ఏవ- ఇంద్రియగ్రామం- వినియమ్య- సమంతతః । ॥౨౪॥

ప్రతిపదార్థము:— సంకల్పప్రభవాన్- సంకల్ప=శోభనాధ్యాసరూపమగు సంకల్పము; ప్రభవాన్ = కారణముగాకల; సర్వాన్=సమస్తములగు; కామాన్ = కోరికలను; అశేషతః=(నిర్లేపముతో) శేషము లేకుండగ; త్యక్త్వా = విడచి; మనసైవ = (వివేకయుక్తమగు) మనస్సుతోటియే; ఇంద్రియగ్రామం = ఇంద్రియసముదాయమును; సమంతతః = అన్నివిషయములనుండి; సంనియమ్య = నియమనమును జేసి (నివర్తింపజేసి.) ॥౨౪॥

పదవిభాగము:— శనైః- శనైః- ఉపరమేత్- బుద్ధ్యా- ధృతిగృహీతయా- ఆత్మసంస్థం- మనః- కృత్వా- న- కించిత్- అపి- చింతయేత్ । ॥౨౫॥

ప్రతిపదార్థము:— ధృతిగృహీతయా- ధృతి=ధైర్యముచే; గృహీతయా=గ్రహింపబడిన; బుద్ధ్యా= బుద్ధిచే; శనైశ్శనైః = మెల్లిమెల్లిగా; ఉపరమేత్ = ఉపరమమును చేయదగును; మనః = మనస్సును; ఆత్మసంస్థం = ఆత్మయందున్న దానినిగ; కృత్వా = చేసి; కించిదపి = దేనినీ; న చింతయేత్ = చింతింపరాదు.

—: ౬వ అధ్యాయము— ౨౪, ౨౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— ఏమిచే యోగ మభ్యసింపదగినది యను యాశంకపై "సంకల్ప ప్రభవాన్" అను శ్లోకముచే చెప్పుచుండెను.

సంకల్పమనగ దృష్టమగు విషయములయం దశోభనాదర్శనముచే శోభనాధ్యాసయే సంకల్పమన బడును. అట్టి యధ్యాసాత్మక మగు సంకల్పమువలన "ఇదం మే స్యా దిదం మే స్యాత్" అనెడి కోటికలు జనించును. అట్టి శోభనాధ్యాసజన్యమైన విషయాభిలాషలను విచారమువలన జనించిన నశోభనత్వనిశ్చయ ముచే శోభనాధ్యాసబాధవలన దృష్టమగు స్రక్చందనవనితాదులయందు, అదృష్టములగు యిందలోకపారి జాతాప్సరఃప్రభృతులందు-శునకవాంతపాయసమునందువలె యశోభనత్వనిశ్చయముచే బ్రహ్మలోకపర్యంత ముండు వాసనాసహితమై యన్నిటిని విడచి. కనుకనే యింద్రియప్రవృత్తి కామపూర్వకమగుటవలన కోరిక నివర్తించినచో వివేకయుక్తమగు మనస్సుచేతనే చక్షురాదికరణసమూహమును సర్వవిషయములనుండి మరలించి మెల్లిమెల్లిగ నుపరమింపవలెను. అని ముందు శ్లోకముతో నన్వయింపనగును. ॥౨౪॥

ధైర్యముచే గృహీతమైన యవశ్యకర్తవ్యతానిశ్చయరూపమైన బుద్ధిచే (యెపుడో యొకప్పు డవ శ్యము యోగము (సమాధి) కాగలదు. తొందరచే నేమిప్రయోజన మను బుద్ధిచే) మెల్లిమెల్లిగ గురూప దిష్టమార్గముచే మనస్సును యరికట్టవలెను. ఈ చెప్పుటచే పూర్వమునందు చెప్పబడిన యనిర్వేద, నిశ్చయ ములు చెప్పబడెను. ఈవిషయమునే 'యచ్ఛే ద్వాఙ్మనసీ ప్రాజ్ఞః...ద్యచ్ఛే చ్ఛాంత ఆత్మని' అను శ్రుతియు బోధించుచున్నది. లౌకికవాక్కును, వైదికవాక్కును వ్యాపారముకల మనస్సునందు నియమింపవలెను. "నానుధ్యాయా ద్బహూం శ్ఛబ్దా. న్వాచోవిగ్లాపనం హి తత్" అనేకశబ్దముల నుచ్చరింపరాదు. అటుల నుచ్చరించుట వాగింద్రియవిగ్లాపనమే యగు నను శ్రుతియు యీవిషయమునే బోధించుచున్నది. వాగ్వృత్తినిరోధముచే మనోవృత్తిమాత్రముకలవాడై యుండవలె నని యర్థము. ఈ భూమికయందు చక్షురాదీంద్రియనిరోధము చేయవలయు నని తెలిసికొననగును.

శాంకరభాష్యమ్:—

కించ— సంకల్పప్రభవా న్సంకల్పః ప్రభవో యేషాం కామానాం తే సంకల్పప్రభవాః కామా స్తాం స్త్యక్త్వా పరిత్యజ్య సర్వా నశేషతో నిర్లేపేన । కించ మనసైవ వివేకయుక్తేనేంద్రియగ్రామ మింద్రియసముదాయం వినియమ్య నియమనం కృత్వా సమన్తత స్సమన్తాత్ ॥ ౨౪ ॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మరియు శోభనాధ్యాస రూపమగు సంకల్పమువలన కల్గు సమస్త కామములను నిర్లేపముతో నిరవశేషముగ విడిచిపెట్టి మఱియు వివేకయుక్తమగు మనస్సుచే నింద్రియసముదాయమును నియమించి, (ముందుశ్లోకముతో నన్వయము) ॥ ౨౪ ॥

కర్మేంద్రియజ్ఞానేంద్రియసహకారియు, నానావిధవికల్పసాధనము నగునట్టి యామనస్సును "జ్ఞానే-నానాతీతి జ్ఞానం" అను వ్యుత్పత్తిచే జ్ఞాతయగు యాత్మయందు అనగా జ్ఞాతృత్వోపాధియగు యహంకారమునందు నియమింపవలెను. అనగా మనోవ్యాపారములను పరిత్యజించి యహంకారమాత్రమును మిగల్చవలయును. అజ్ఞాతృత్వోపాధియగు యహంకారమును "ఆత్మని మహతి" సర్వవ్యాపకమగు మహత్తత్త్వమునందు నియమింపవలెను. అహంకారము–విశేషరూపమని, సామాన్యరూపమని రెండువిధములు, "అయ మహ మేతస్య పుత్రః" ఈ నేను యితనియొక్క పుత్రుడను అని వ్యక్తముగ యభిమన్యమాన విశేషరూపము వ్యష్ట్యహంకారము. 'అస్మి' అని యేతావన్మాత్ర మభిమన్యమానసామాన్యరూపము సమష్ట్యహంకారము. ఈసమష్ట్యహంకారమే హిరణ్యగర్భుడని, మహదాత్మయని సర్వానుస్యూత మగుటవలన చెప్పబడును. అట్టి వ్యష్ట్యహంకారసమష్ట్యహంకారములకంటె భిన్నమగు నిరుపాధికమైన శాంతాత్మ సర్వాంతరము. చిదేకరసము. దానియందు సమష్టిబుద్ధిరూపమగు హిరణ్యగర్భుని నియమింపవలెను. అనంతరమున నిరుపాధికము, త్వంపదలక్ష్యము, శుద్ధము నగు యాత్మ సాక్షాత్కృత మగును.

శుద్ధము, చిదేకరసము నగు ప్రత్యగాత్మయందు జడశక్తిరూపము. అనిర్వాచ్యము, అవ్యక్తమునగు ప్రకృతి యుపాధి, ఆప్రకృతియే మొదట సామాన్యాహంకారరూపమై మహత్తత్త్వ మనెడి నామమును పొంది వ్యక్తమగుచున్నది. అనంతరమున బహిర్విశేష మహంకారరూపముచే వ్యక్త మగుచున్నది. పిదప బహిర్మనోరూపముచే వ్యక్తమగుచున్నది. అనంతరమున బహిః వాగాదీంద్రియరూపమున వ్యక్తమగుచున్నది. ఈవిషయమే "ఇంద్రియాణి పరా ణ్యాహు రింద్రియేభ్యః పరం మనః। మనస స్తు పరా బుద్ధి ర్బుద్ధే రాత్మా మహాన్పరః ॥ మహతః పర మవ్యక్త మవ్యక్తా త్పురుషః పరః। పురుషా న్న పరం కించి త్సా కాష్ఠా సా పరా గతిః" అను శ్రుతి బోధించుచున్నది. అందు గవాదులయందువలె వాఙ్నిరోధము ప్రథమభూమిక. బాలముగ్ధాదులవలె నిర్మనస్త్వము రెండవభూమిక, అలసునియందు గల యలసత్వమునందువలె యహంకారరాహిత్యము మూడవభూమిక. సుషుప్తియందువలె మహత్తత్త్వరాహిత్యము నాల్గవభూమిక. ఈ నాల్గుభూమికల ననుసరించి మెల్లిమెల్లిగ నుపరమింపవలెనని చెప్పబడెను.

విచారింప మహత్తత్త్వశుద్ధాత్మలమధ్య మహత్తత్త్వోపాదానమగు అవ్యాకృతమనెడి తత్త్వము శ్రుతిచే చెప్పబడెను. అయినను యామహత్తత్త్వమునకు నుపాదానమగు యవ్యాకృత మనెడి తత్త్వమునందు నియమనము శ్రుతిచే చెప్పబడలేదు. ఎందులకుచెప్పబడలేదని శంకింపజనదు. మహత్తత్త్వమునకు సుషుప్తియందువలె స్వరూపలయప్రసక్తివలన కర్మక్షయమగుచో పురుషప్రయత్నము లేకుండగనే మహత్తత్త్వమునకు లయము స్వతస్సిద్ధమగుటవలన లయము తత్త్వదర్శనమున కుపయోగము కానందునను అట్టిలయము చెప్పబడలేదు "దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః" అని పూర్వమునందు

శాంకరభాష్యమ్:—

శనైః శనై ర్న సహసోపరమే దుపరతిం కుర్యాత్ । కయా బుద్ధ్యా । కిం విశిష్టయా— ధృతిగృహీతయా ధృత్యా ధైర్యేణ గృహీతయా ధృతిగృహీతయా ధైర్యేణ యుక్తయే త్యర్థః । ఆత్మసంస్థ మాత్మని సంస్థిత మాత్మైవ సర్వం న తతోఽన్యత్కించి దస్తీ త్యేవ మాత్మసంస్థం మనః కృత్వా న కించదపి చింతయేత్ । ఏష యోగస్య పరమో విధిః । ॥ ౨౫ ॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ధైర్యయుక్తమగు బుద్ధిచే శీఘ్రముగ గాకుండ నెమ్మదిగ విషయములనుండి నుపరమమును సంపాదింపవలెను. (అట్లుగాక శీఘ్రముగనే విషయములనుండి మనస్సున కుపరమ మగుచో స్వాస్థ్యము సంభవింప దను అభిప్రాయముతో "శనైః శ్శనైః" అనుపదము విన్యస్తము) ఇట బుద్ధియొక్క యుపరమ మనగ భూమిమొదలుకొని ప్రకృతిపర్యంతమగు యెనిమిదింటిలో పూర్వపూర్వమునందు ధారణము జేసి, యుత్తరోత్తరక్రమముగ ప్రవిలాపనము చేయవలెనని భావము. అవ్యక్తమును ఆత్మయందు ప్రవిలాపనము జేసి, మనస్సును ఆత్మమాత్రమునందున్న దానిగ జేసి చింతింపదగిన దేదియు లేదుగాన అత్యంతము స్వస్థుడు కాదగునని చెప్పుచున్నాడు. మనస్సును ఆత్మసంస్థమగు దానిగ జేసి (సర్వము ఆత్మస్వరూపమే, ఆత్మకంటె వేరేదియు లేదని తలచి) వేరొకదానిని చింతింపరాదు. ఇదియే (మనోనైశ్చల్యమే) యోగముయొక్క పరమవిధానము. ॥ ౨౫ ॥

చెప్పి సూక్ష్మత్వసిద్ధికొఱకు నిరోధసమాధియొక్క చెప్పడమువలన యా నిరోధసమాధి తత్త్వవిదన్యునకు దర్శనసాధనమగుటచేతను, దృష్టతత్త్వముకలవానికి జీవన్ముక్తికి ప్రతిబంధకమగు క్లేశముల క్షయమునిమిత్తమపేక్షితము. కద్దాత్మయందవరుద్ధమైన చిత్తము వృత్తిరహితమగుటచే సుషుప్తియందువలె దర్శనహేతువు కానేరదని శంకింపజనదు.

దర్శనము స్వతస్సిద్ధ మగుటచే నివారించుట కశక్యము. ఈవిషయమే 'ఆత్మా నాత్మాకారం స్వభావతో వస్థితం సదా చిత్తమ్ । ఆత్మైకాకారతయా తిరస్కృతానాత్మదృష్టింవిదధీత" ఘట ముత్పద్యమానమై స్వతః ఆకాశముచే నిండింపబడియే జనించును. ఉత్పన్నమైనపిదప పురుషప్రయత్నముచే జలతండులాదులచే నిండింపబడిన దగును. అందుండు జలతండులాదులు నిస్సారితమైనను యాకాశముమాత్రము నిస్సారితముగ జేయుటకు శక్యముకాదు. ఘటముయొక్క ముఖమును మూసివేసినను లోన నాకాశ మట్లే యుండును. కాని నిస్సారితము కాదు. అట్లే చిత్తము జనించుచు చైతన్యపూర్ణమయియే జనించును. చిత్తముట్టి తీరున జనించినపిదప మూషాసిక్త ద్రుతతామ్రమువలె (అనగా తామ్రముకరగి మూసయం దుంచిన యాతామ్రమెట్లుల మూసయొక్క ఆకారమును పొందునో) అట్లే భోగహేతు వగు ధర్మాధర్మసహకృతసామగ్రివలన సుఖదుఃఖాదిరూప మగును. అందు విరామప్రత్యయము (అసంప్రజ్ఞాతసమాధి) యొక్క యభ్యాసముచే ఘట సుఖ దుఃఖాద్యనాత్మాకారము తొలగింప నిర్నిమిత్త మగు చిదాకాశము నివారించుటకు శక్యముకాదు. కాని నిరోధసమాధి కల నిర్వృత్తిక మగు చిత్తముచే సంస్కారమాత్ర మవశిష్టమగుటవలన నతిసూక్ష్మ మగుటచే నిరుపాధికచిదాత్మమాత్రాభిముఖమగుటవలన వృత్తి లేకయే నిర్విఘ్నముగ యాత్మయనుభవింపబడును. ఈవిషయమునే "ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్" అని కృష్ణభగవానుడు చెప్పెను. ప్రత్యగ్రూపమగు నిరుపాధికాత్మయందు సమాప్తికలదానినిగ, సర్వాకారనివృత్తిశూన్యముగ, స్వభావసిద్ధాత్మాకారమాత్రావశిష్టముగ మనస్సునుచేసి అసంప్రజ్ఞాతసమాధిస్థుడై అనాత్మనుకాని, ఆత్మనుకాని వృత్తివిషయము చేయరాదు. అనాత్మాకారవృత్తి జనించిన సమాధివ్యుత్థానమే ప్రాప్తిం

చును. అయాత్మాకారవృత్తి జనించిన సంప్రజ్ఞాతసమాధియే యగును. కాన యసంప్రజ్ఞాతసమాధిస్థైర్యముకొరకు యేవృత్తిని పుట్టింపరాదు.

శంకరానందీయము— సమాధి నెటుల నాచరింపవలయునో యారీతినే "సంకల్పప్రభవాన్" అను రెండుశ్లోకములచే బోధించుచుండెను.

పదార్థములయందు సమీచీనత్వకల్పనమే సంకల్పమనబడును. దానివలన జనించెడి సర్వపదార్థాభిలాషలను పరిత్యజించి, తైలపాత్రియందుండు తైలమంతను పరిత్యజించినను యాపాత్రియందు తైలవిశేషముండునటుల సర్వకామములను పరిత్యజించినను విషయములయందు రంజనారూపముగ కామశేష ముండును. అట్టికామశేషముకూడ లేనటుల సర్వకామములను పరిత్యజింపవలయునని యాశయము. కామశేషమున్నచో నట్టి కామశేషముచే యాకృష్టమైన మనస్సు సమాధియందుండనేరదు. కాన యోగి దేహజీవనాదికమునందుకూడ నిరపేక్షుడై యుండవలెను

యోగసిద్ధి కంతరంగమైన బలవత్సాధనముచెప్పి "మనసా"అనుదానిచే సాధనాంతరము చెప్పుచుండెను. సమాధి చేయబడినచో సమ్యగ్జ్ఞానము జనించును. దానిచేతనే మోక్షముసంభవించును. మరియొకవిధమున మోక్షప్రాప్తి కానేరదను నిశ్చయము కలవానిచే కామసంకల్పములకు దూరముగానుండు మనస్సుచేతనే చక్షురాదిజ్ఞానేంద్రియముల వాగాదికర్మేంద్రియముల యొక్కయు ప్రవృత్తిని నిగ్రహించి యింద్రియమనస్సులకు సంయోగము లేకుండగ జేయుటయే ఇంద్రియనియమనమని 'మనసా' అనుపదముచే సూచింపబడెను ఇంద్రియమనస్సులకు సంయోగము లేకుండునటుల యుండవలెనని యభిప్రాయము. ॥౨౪॥

బ్రహ్మవేత్త చెప్పబడిన లక్షణములుకల యాసనమున లెస్సగ కూర్చుండి శరీరమును ఋజువుగా స్థాపించి దిక్కులను చూడక, నాసాగ్రమున దృష్టిని విడిచి, సర్వకామసంకల్పపరిత్యాగ పూర్వకముగ సర్వేంద్రియముల నరికట్టి మెల్లిగ నుపరమించవలెను. అని 'శనైః' అను వాక్యముచే జెప్పుచుండెను.

క్రమముగ బాహ్యవిషయములనుండియు, అనంతరము యింద్రియములనుండియు, అనంతరము లోపల జనించు విపరీతప్రత్యయములనుండియు, మెల్లిమెల్లిగ నంతఃకరణము నుపరతముగ జేయవలెను. అనగా మోక్షైకకామనచే విషయములతోటి, ఇంద్రియములతోటి, అసత్ప్రత్యయములతోటి సంబంధము లేకుండునటుల మనస్సుయొక్క బహిఃప్రవృత్తిని నిరోధింపవలయును. "యచ్ఛేద్వాఙ్మనసీ ప్రాజ్ఞ స్తద్యచ్ఛే జ్జ్ఞాన ఆత్మని। జ్ఞాన మాత్మని మహతి నియచ్ఛేత్త ద్యచ్ఛే చ్ఛాంత ఆత్మని" అనుశ్రుత్యుక్తరీతిని వాక్పదలక్షితమగు సర్వేంద్రియములను తత్తద్విషయములతో గూడ మనస్సునందు ప్రవిలాపన చేయవలెను, ప్రపంచకారణమగునట్టి మనస్సును అహమాత్మికమగు బుద్ధియందు ప్రవిలాపనము చేయవలెను. అహమాత్మికబుద్ధిని మహత్తత్త్వమునందు ప్రవిలాప మొనరింపవలయును. ఆమహత్తత్త్వమును అవ్యాకృతమునందు అవ్యాకృతము, సర్వప్రపంచోపశమము, నిర్విశేషమునగు పరబ్రహ్మమందు ప్రవిలాపనమొనరింపవలయును.

ఇట్లు సర్వమును బ్రహ్మమునందు ప్రవిలాపన మొనరించి 'బ్రహ్మైవేదం సర్వం' ఇత్యాదిశ్రుత్యర్థావష్టంబముచే జనించిన నిశ్చయముకల దృఢస్మృతియే ధృతి. అదియే ధైర్యమనబడును అట్టిధైర్యముచే నిగృహీతమైన బుద్ధిచే అనగా పూర్వోక్తప్రవిలాపముచే నంతట బ్రహ్మమాత్రావశేషత్వ సంస్కారబలముచే సర్వము ఆత్మయే, అంతకంటె వేరుగ నేదియు లేదను ప్రత్యయముకల బుద్ధిచే మనస్సును చైతన్యరూపమగునట్టి యాత్మయందే నిశ్చలముగ నొనరించి సర్వమాత్మస్వరూపముగనే చూచుచు విద్వాంసుడు స్వయముగ బాహ్యవస్తువునుగాని, ఆంతరవస్తువునుగాని తలపరాదు. మరేమనిన? సర్వమును బ్రహ్మముగనే భావన చేయవలెను. ఈ చెప్పుటచే బ్రహ్మాకారవృత్తిచేత మనస్సునకన్యభావన లేకపోవుటయే యోగమని సూచింపబడెను. ॥౨౫॥

పరమార్థప్రప:— పూర్వమునందు చెప్పబడినరీతిని యభ్యాసయోగమును చెప్పి 'సంకల్పప్రభవాన్' అను దానిచే రాజయోగమును చెప్ప నారంభించుచుండెను.

సంకల్పమువలన జనించెడి సర్వకామనలను వాటికి మూలమగు వాసనలతోగూడ పరిత్యజించి, వాటిని పరిత్యజించుటకు కారణమును "మనసా" అనుదానిచే చెప్పుచుండెను. అంతటను ప్రసరించుచుండిన జ్ఞానేంద్రియ కర్మేంద్రియ సమూహమును మనస్సుతోగూడ నియమనముచేసి, ఇంతియే కాని వాయుధారణాది ప్రయాసములచేమాత్రము మనస్సును నిగ్రహింపరాదు. యీవిషయమే "న యాహి చేత స్త్వ మిత స్తతోఽపి దేహేంద్రియాద్యైర్న కురుష్వ కర్మ । త్వం యత్ర కుత్రాప్యుపవిశ్య నిత్యం విచారయస్వ స్వనిదాన మన్తః" ఓ చిత్తమా! నీవు యిటునటు పరుగులిడకుము, దేహేంద్రియాదులచే కర్మను చేయకుము. నీ వెచటనో యొకచోట కూరుచుండి నిత్యము లోలోపల నీనిదానమును విచారింపుము. అని చెప్పబడెను.

"శనైః శనైః" అనుదానిచే యీరాజయోగనిర్వాహమును జెప్పుచుండెను. ధైర్యనియమితబుద్ధిచే సంకల్పరూపమనస్సును బలాత్కారముగ నాత్మసంస్థ మొనరించి, యాత్మాతిరిక్తమైనదేనినిగూడ చింతింపవలదు. ఇట్లే మెల్లిమెల్లిగ నభ్యాసక్రమముచే బాహ్యప్రపంచమునుండి యుపరతిని బొందవలయును. హఠాత్తుగమాత్ర ముపరతిని బొందవలదు. దీనినే యోగసారావళియందు "అసమర్థో యదాఽభ్యాసే రాజయోగం తదాచరేత్ । యేన స్యాత్తురీయావస్థా సపక్వైవో న్మనీభవేత్ । ప్రసహ్య సంకల్పపరంపరాణాం సంఛేదనే సంతతసావధానః । ఆలంబనాశా దపచీయమానం శనైశ్శనైశ్శాన్తి ముపైతి చేతసః ప్రకాశమానే పరమాత్మభానౌ నశ్యత్యవిద్యాతిమిరే సమస్తే । అహో బుధా నిర్మలదృష్టయోఽపి కించిన్న పశ్యన్తి జగత్స్వరూపమ్" ఎపుడసంప్రజ్ఞాత సమాధ్యభ్యాసమునం దసమర్థుడో అపుడురాజయోగము నాచరింపవలయును. రాజయోగముచే తురీయావస్థ ప్రాప్తించి యదియే పక్వమై ఉన్మని యగును. బలాత్కారముగ సంకల్పపరంపరలయొక్క సంఛేదమునందు యెలపుడు సావధానుడైన ఆలంబనాశమువలన క్షీణించుచున్న మనస్సు శాంతిని పొందును. పరమాత్మ యనెడి సూర్యుడు ప్రకాశించుచుండ నిఖిలావిద్యారూపతిమిరము నశించుచుండ నిర్మలమైన దృష్టికల విద్వాంసులు జగత్స్వరూపమును కొంచమైన చూడరు.

నీలకంఠీయము:— ఈశ్లోకము మొదలు రెండుశ్లోకములచే శమదమోపరమసమాధానములను విధించుచుండెను. సంకల్పమనగ "ఇది నాకు ప్రాప్తించుగాక" అనెడి చిత్తవృత్తి. అట్టి చిత్తవృత్తివలన కలిగెడి కోరికలలో విషయములగు స్రక్చందనవనితాదినిఖిలవిషయములను వాసనాపరిత్యాగపూర్వకముగ విడచి, (ఈచెప్పుటవలన యంతరింద్రియనిగ్రహరూపమగు శమము చెప్పబడెను) "మనసైవ" అను నుత్తరార్ధముచే బాహ్యేంద్రియనిగ్రహరూపమగు దమమును చెప్పుచుండెను. స్రక్చందనవనితాదులయందు దోషమును గ్రహించుచుండెడి మనస్సుచే సన్నివిధముల శ్రోత్రాదీంద్రియసముదాయమును సర్వవిషయములనుండి నియమము చేసి, యుపరతిని పొందవలయునని యుత్తరశ్లోకముతో నన్వయము. ॥౨౪॥

నీలకంఠీయము:— భూమికాజయక్రమద్వారమున దివ్యాదివ్యవిషయములనుండి నివృత్తుడు కావలెను. అది యెట్లనిన? ధృతిగృహీతమగు బుద్ధిచేతను (ధృతియనగ ప్రయత్నవిశేషము) "ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేంద్రియక్రియాః । యోగే నావ్యభిచారిణ్యా ధృతి స్సా పార్థ సాత్వికీ" (యోగముచే నవ్యభిచారియగు నేప్రయత్నముచే మనస్సుయొక్కయు, ప్రాణములయొక్కయు, యింద్రియములయొక్కయు వ్యాపారము లరికట్టబడునో. ఓయర్జునా యాధృతి (ప్రయత్నము) సాత్విక మనబడును.

ఇది పదునెనిమిదవ యధ్యాయమునందున ముప్పదిమూడవశ్లోకముచే చెప్పబడు సాత్వికీధృతియే. అట్టి సాత్వికీధృతిచే వశీకృతమగు బుద్ధిచే మెల్లి మెల్లిగ నుపరతిని పొందవలెను ఇట్లుపరతిని పొందినమనస్సును స్వరూపమునందుస్థితి కలదానినిగ నొనరింపవలెను. దృశ్యమునందుకాని, ద్రష్టయందుకాని, స్థితికలదానినిగ నొనరింపరాదు. అనగా ఆత్మైకాకారముగ (ఏకాగ్రముగ) నొనరింపవలెను. "ద్రష్టృదృశ్యోపరక్తం చిత్తం సర్వార్థం" "సర్వార్థతైకాగ్రతయోః క్షయోదయౌ చిత్తస్యైకాగ్రతా పరిణామః" సర్వార్థమనగ "అహ మిదం పశ్యామి" (నేను దీనిని చూచుచుంటిని) అను అనుభవమునందు ద్రష్టయు, దృశ్యము దర్శనము ఈమూడును భాసించును. అందు దర్శనాభావము తప్పనిదే. అట్టియనుభవము ద్రష్టృదృశ్యవిషయక మగుటచే నట్టి చిత్తము సర్వార్థ మనుపించుకొనును.

గీ॥ యతో యతో నిశ్చరతి మన శ్చంచల మస్థిరమ్ ।
తత స్తతో నియమ్యైత దాత్మ న్యేవ వశం నయేత్ ॥ ॥౨౬॥

పదవిభాగము:— యతః- యతః- నిశ్చరతి- మనః- చంచలం- అస్థిరం- తతః- తతః- నియమ్య- ఏతత్- ఆత్మని- ఏవ- వశం- నయేత్ । ॥౨౬॥

ప్రతిపదార్థము:— యోగీ = యోగాభ్యాసి; (ఈ పదమధ్యాహార్యము) చంచలం = చంచలమైనదియు; అస్థిరం = స్థైర్యములేనిదియునగు; మనః = మనస్సు; యతో యతః = నిమిత్తభూతములగు ఏయే విషయములవలన; నిశ్చరతి—బయల్వెడలునో; తతస్తతః—ఆయావిషయములనుండి; ఏతత్—ఈమనస్సునే; నియమ్య = నియమించి: ఆత్మన్యేవ = ఆత్మయందే; వశం = స్వాధీనత్వమును; నయేత్ = పొందింపవలెను.

యము. కేవల దర్శనము భాసించినపుడుకూడ నాచిత్తము సర్వార్థమని చెప్పుటకు వీలుకాదు. అట్లగుచో వశాగ్రిమనగ దర్శనము కూడ భాసించనిదని యర్థము చెప్పవలెను. దర్శనము కూడ భాసింపనపుడు చిత్తమునకు నాశమే సంభవించును. కాన ద్రష్టృదృశ్యదర్శనత్రయము భాసించినపుడే సర్వార్థమని చెప్పవలెను. ద్రష్టయు, దృశ్యము భాసించనపుడు యేకార్థము చిత్తమనఁబడును. అదియెట్లనిన? స్వప్నమునందు దృశ్యము లేదని పామరులకు కూడ దెలిసినవిషయమే "ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తే త్యాహుర్మనీషిణః" అను శ్రుత్యనుసారము ఇంద్రియ మనస్సులతో గూడిన యాత్మయే భోక్త యనుపించుకొనునని పై శ్రుతి బోధించుచున్నది, స్వప్నమునం దింద్రియములు లేమిఁజేసి భోక్తయు లేడు. మరే మున్నదనిన? ద్రష్టృదృశ్యవాసనావాసితము చిత్రపటసదృశము నగు నొక మనస్సుమాత్రమే కలదు. అట్టి మనస్సు స్వయంజ్యోతీరూపమగు నాత్మచే ప్రకాశింపఁబడి జాగ్రదవస్థయందువలె స్వప్నమందును ద్రష్టృదృశ్యవాసనావాసితమగుటవలన ద్రష్టను, దృశ్యమును ప్రకాశింపజేయుచుండెను. పర్యవసిత మే మనిన? ఎప్పుడు సర్వార్థత్వముపశించి యేకార్థత్వముదయించునో అపుడు చిత్తమున కేకాగ్రతసంభవించును. 'ఆత్మసంస్థం" అనుదానిచే సంప్రజ్ఞాత సమాధి చెప్పబడెను. అందును పూర్వాభ్యాసవశమున చిత్తమునకు ద్రష్టృదృశ్యోపరక్తత్వము సంభవించును. అట్టి ద్రష్టృదృశ్యోపరక్తత్వనివారణపురస్సరముగ నసంప్రజ్ఞాతసమాధ్యవస్థను "నకించిదపి చింతయేత్" అను వాక్యముచే జెప్పుచుండెను. ధ్యాతృధ్యానధ్యేయవిభాగమునుకూడ స్మరింపరాదు. అఖండైకరససంవిత్స్వరూపముగ సుషుప్త్యవస్థయందువలె నుండవలెను. అని యర్థము ॥౨౬॥

—◆ ౬వ అధ్యాయము ౨౬ శ్లోకవ్యాఖ్యావిశేషములు ◆—

మధుసూదనసరస్వతీయము:— ఇట్లు నిరోధసమాధి నాచరించు యోగి చిత్తవిక్షేపహేతువులగు శబ్దాదులలో నేదో యొకటగు నిమిత్తమువలన అనగా శబ్దాదివిషయములవలన గాని, రాగమువలన గాని, ద్వేషమువలనగాని విక్షేపాభిముఖమైనదై మనస్సు విషయాభిముఖమైన ప్రమాణవిపర్యయవికల్పస్మృతులలో సమాధివిరోధి యగు యేదో యొక వృత్తిని పుట్టించును. అట్లగుచో లయహేతువగు నిద్రాశేషబహ్వాశన శ్రమాదులలో నేదోయొక కారణమువలన లయాభిముఖమై మనస్సు లీనమైన సమాధివిరోధి యగు నిద్ర యను వృత్తిని పుట్టించును ఆయా విక్షేప నిమిత్తమువలన లయనిమిత్తమునుండి నియమనముచేసి యీ మనస్సును నిర్వృత్తిక మొనరించి స్వప్రకాశ పరమానందఘనమగు యాత్మయందే యెట్లు విక్షేపలయములను పొందదో అట్లు యరికట్టవలెను. ఇందుగల ఏవకారముచే సమాధి యనాత్మవిషయకము కాకూడదని స్పష్టపరుపబడెను, ఈవిషయమే గౌడపాదాచార్యులచేనీక్రిందివిధమునచెప్పబడెను.

"ఉపాయేన నిగృహ్ణీయా ద్విక్షిప్తం కామభోగయోః । సుప్రసన్నం లయే చైవ యథా కామో లయ స్తథా ॥ ఎట్లు కామము విషయగోచరప్రమాణాదివృత్త్యుత్పాదనద్వారమున సమాధివిరోధియో అట్లే సుషుప్తమునందు మన స్సాయాసవర్జితమైనను సుషుప్తము (లయమందు) కూడ నిద్ర యనెడి వృత్త్యుత్పాదనద్వారమున సమాధివిరోధి యగును. కాన కామభోగములందు ప్రమాణ విపర్యయవికల్పస్మృతులలో నేదోయొక వృత్తిచే పరిణతమైన మనస్సును, లయమునం దాయాసవర్జితమైనను సమాధివిరోధిని గా ఖ్యా

శాంకరభాష్యమ్:—

తత్రైవ మాత్మసంస్థం మనః కర్తుం ప్రవృత్తో యోగీ— యతో యతో యస్మా ద్యస్మా న్నిమిత్తా చ్ఛబ్దాదే ర్నిశ్చరతి నిర్గచ్ఛతి స్వభావదోషా న్మన శ్చంచల మత్యర్థం మత ఏవాస్థిరం తత స్తత స్తస్మా చ్ఛబ్దాదే ర్నిమిత్తా న్నియమ్య తత్తన్నిమిత్తయాథాత్మ్యనిరూపణేనాఽఽభాసీకృత్య వైరాగ్యభావనయా చైత న్మన ఆత్మన్యేవ వశం నయే దాత్మవశ్యతా మాపాదయేత్ । ఏవం యోగాభ్యాసబలా ద్యోగిన ఆత్మన్యేవ ప్రశామ్యతి మనః । ॥౨౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యోగప్రారంభసమయమునపైన జెప్పిన విధముగ మనస్సును ఆత్మసంస్థముగ జేసుకొనుటకై ప్రవర్తించిన యోగి—స్వభావదోషముచే నత్యంతము, చంచలము, కనుకనే యస్థిరము నగు మనస్సును నిమిత్తభూతమైన శబ్దాదులనుండి శబ్దాదిరూపమగు నేయే విషయములకై బయల్వెడలునో ఆయావిషయములనుండి నియమించి ఆవిషయములను యాథాత్మ్య నిరూపణముచే వైరాగ్యభావనచే నాభాసములుగ జేసి ఆత్మయందే వశముగ జేయవలెను; ఆత్మవశ్యతను పొందింపవలెను. ఇట్లు యోగాభ్యాసబలమువలన యోగియొక్క మనస్సు ఆత్మయందే ప్రశమించును. ॥౨౬॥

వృత్తిని పుట్టించున దగుటవలన లయమునను మనస్సును చెప్పబోవు వైరాగ్యాభ్యాసరూపమగు యుపాయముచే యాత్మయందే యరికట్టవలెను. ఇట "లీయతేఽస్మిన్నితి లయః" అను విగ్రహముచే లయపదముచే సుషుప్తము చెప్పబడును.

"దుఃఖం సర్వ మనుస్మృత్య కామభోగా న్నివర్తయేత్ । అజం సర్వ మనుస్మృత్య జాతం నైవ తు పశ్యతి ॥" ఏ యుపాయముచే మనోనిగ్రహ మాచరింపవలయు ననె శంకను తొలగించుటకు 'దుఃఖం' అని చెప్ప మొదలిడెను. "యో వై భూమా త త్సుఖం. నాల్పే సుఖ మస్తి అథ యదల్పం తన్మర్త్యం తద్దుఃఖం" ఏది భూమయో (సర్వవ్యాపకమో) అది సుఖము. అల్పమునందు సుఖము లేదు. యేది యల్పమో అది నశించునది. అది దుఃఖరూపము అనెడి శ్రుత్యర్థమును గురూపదేశానంతరము పర్యాలోచన చేసి సర్వ ద్వైత ప్రపంచము అవిద్యావిజృంభితము, దుఃఖరూపమే యని తలచి చింత్యమానావస్థాపన్న విషయములనుండియు, భుజ్యమానావస్థాపన్న విషయములనుండియు మనస్సును మరలింపవలయును. "కామశ్చ భోగశ్చ కామభోగం తస్మాత్" అని విగ్రహము ననుసరించియైన చింత్యమానావస్థాపన్న విషయములనుండియు, భుజ్యమానావస్థాపన్న విషయములనుండియు, మనస్సును మరలింపవలయును.. అను యర్థమైన సమంజసమే. ఇట్లు ద్వైతస్మరణకాలమున వైరాగ్యభావన యుపాయమగును ద్వైతవిస్మరణము పరమోపాయమని "అజం" ఇత్యాదివాక్యముచే చెప్పుచుండెను. సర్వము బ్రహ్మమే. బ్రహ్మముకంటె వేరుగ నేదియు లేదు. అను శాస్త్రాచార్యోపదేశానంతరము స్మరించుచుండిన అధిష్ఠానము జ్ఞాతమగుచో కల్పితము లేమిం జేసి బ్రహ్మవ్యతిరిక్తముగ ద్వైతజాతమును చూడదు. ఈ ద్వైతవిస్మరణము వైరాగ్య భావనరూపమగు యుపాయముకంటె యుత్కృష్టమైన యుపాయ మని 'తు' అనెడిశబ్దముచే ద్యోతితము.

"లయే సంబోధయే చ్చిత్తం విక్షిప్తం శమయే త్పునః । సకషాయం విజానీయా త్సమప్రాప్తం న చాలయేత్" ఇట్లు వైరాగ్యాభ్యాసముచేతను, తత్త్వదర్శనముచేతను విషయములనుండి మరలింపబడుచుండు చిత్తము ప్రతిదినము లయా (సుషుప్త్యా) భ్యాసమువలన లయాభిముఖమగుచో లయకారణమగు నిద్రాశేషము యొక్క, అజీర్ణముయొక్క, బహ్వాశనశ్రమలయొక్క నిరోధముచే చిత్తమును ఉత్థానప్రయత్నద్వారా మెలుకవ గాంచునట్లు చేయవలెను. ఇట్లు చిత్తము ప్రబుధ్యమానమైనను దైనందినప్రబోధాభ్యాసమువలన కామ భోగములయందు విక్షిప్తమగుచో వైరాగ్యభావనచేతను, తత్త్వసాక్షాత్కారముచేతను, తిరిగి శమింప జేయవలెను. ఇట్లు మాటిమాటికి యభ్యాసము చేయువాడైనను వానికి లయమువలన సంబోధితమైనను

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పణముచే (విషయములు నశించెడి స్వభావము కలవి; దుఃఖసంమిశ్రితములు. అను మొదలగు ఆలోచనలచేతను వైరాగ్యభావనచేతను) ఆభాసమాత్రములుగ జేసి, ఈమనస్సును ఆత్మ వశ్యము జేయవలెను. ఇట్లు యోగాభ్యాసబలముచే యోగి మనస్సు తన (ఆత్మ)యందే యుప శమించును. ॥౨౬॥

విషయములనుండి వ్యావర్తితమైనను చిత్తము సమ (బ్రహ్మ) ప్రాప్తముకానిచో రాగద్వేషాది ప్రబలవాసనా వశముచే స్తబ్ధీభావ మనెడి కషాయరూపమగు దోషముచే చిత్తము కూడుకొనినదని సమాహితచిత్తమువలన తెలిసికొనవలయును. అనంతరమున చిత్తము సమాహితము కాలేదని తెలిసికొని లయవిక్షేపములనుండి యరికట్టినట్లే కషాయమునుండి గూడ చిత్తమును యరికట్టవలెను. లయవిక్షేపకషాయములు పరిహృతము లగుచో పరిశేషన్యాయమువలన చిత్తముచే బ్రహ్మము పొందబడును. అట్టి బ్రహ్మప్రాప్తమగు చిత్తమును కషాయిలయభ్రాంతిచే విషయాభిముఖము చేయరాదు. మరేమి చేయవలెననిన ధృతిగృహీతమగు బుద్ధిచే లయకషాయప్రాప్తినుండి వేరుపరచి యా బ్రహ్మప్రాప్తియందే స్థాపింపవలయును.

"నాస్వాదయే త్సుఖం తత్ర నిస్సంగః ప్రజ్ఞయా భవేత్ । నిశ్చలం నిశ్చర చ్చిత్త మేకీకుర్యా త్ప్రయత్నతః ॥౪౫॥ అట్టి నిర్వృత్తిక (అసంప్రజ్ఞాత) సమాధి పరమసుఖాభివ్యంజకమైనను "ఇంతకాలము నేను సుఖవంతుడను" అని సుఖాస్వాదరూపమగు వృత్తిని సమాధిభంగప్రసంగమువలన కలుగచేయరాదు. (అని పూర్వమునందే వ్యాఖ్యానింపబడెను.) ప్రజ్ఞచే నుపలక్ష్యమానమగు సుఖముకూడ నవిద్యాపరికల్పితము. 'మృషయే' అను భావనచే సర్వసుఖములయందు నిస్పృహుడై యుండవలెను. లేక సవికల్పసుఖాకార వృత్తితో గూడ సంగమును పరిత్యజింపవలెను. కాని స్వభావప్రాప్తమగు స్వరూపసుఖము వారించుటకు శక్యముకానందున, నిర్వృత్తికచిత్తముచే స్వరూపసుఖము ననుభవింపరాదని కాదు. ఇట్లన్నింటినుండి మరలించి ప్రయత్నబలముచే నిశ్చలమై చేయబడిన చిత్తము స్వభావచాంచల్యమువలన విషయాభిముఖముగ బయలువెడలినచో నట్టి చిత్తమును ప్రయత్నముతో నిరోధప్రయత్నముచే బ్రహ్మమునం దేకత్వమును పొందింపవలయును. ॥౪౫॥

"యదా న లీయతే చిత్తం న చ విక్షిప్యతే పునః । అనింగన మనాభాసం నిష్పన్నం బ్రహ్మ త త్తదా" ॥౪౬॥ బ్రహ్మప్రాప్తమైన చిత్త మెట్టిదిరుగ నుండు ననిన? సుషుప్తియందున చిత్తము స్తంభీభావ మును పొందదో (ఇట లయశబ్దము తామసత్వసామ్యముచే స్తబ్ధీభావమున కుపలక్షకము) "న చ విక్షిప్యతే పునః" శబ్దాద్యాకారవృత్తిని యనుభవింపదో, సుఖము నాస్వాదింపదో (ఇట విక్షేపశబ్దము రాజసత్వసామ్య ముచే సుఖాస్వాదన కుపలక్షకము) పూర్వముసంద భేదనిర్దేశము పృథక్ప్రత్యయకరణముకొఱకే యని గ్రహింపనగును. ఇట్లు లయకషాయములతోటి, విక్షేపసుఖాస్వాదనములతోటిశూన్యమై నివాతప్రదీపము వలె చలనరహితమై (లయాభిముఖ్యరహితమై) నివాతప్రదీపసమానమై అనాభాసమై అనగా యేవిషయా కారముచే నాభాస్యము కానట్టిదై, బ్రహ్మమును పొందినదై యగుచున్నది. కషాయసుఖాస్వాదముల కుభయాంతర్భావము యుక్తమే. ఎపుడట్టి దోషచతుష్టయరహితము చిత్తమగునో అపుడే యాచిత్తము బ్రహ్మమును పొందిన దగును. ॥౪౬॥

ఇట్టి యోగమునే "యదా పంచావతిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ । బుద్ధి శ్చ న విచేష్టేత తామాహుః పరమాం గతిమ్ ॥ తాం యోగ మితి మన్యన్తే స్థిరా మిన్ద్రియధారణామ్ । అప్రమత్త స్తదా భవతి యోగో హి ప్రభవాప్యయౌ" అను శ్రుతియు బోధించుచున్నది. ఈశ్రుతిమూలకమే "యోగ శ్చిత్త వృత్తినిరోధః" అను సూత్రము. కనుకనే "తత స్తతో నియమ్యైత దాత్మన్యేవ వశం నయేత్" అను నదియు యుక్తమే. ॥౨౬॥

శంకరానందీయము:— విషయవాసనలచేతను, రాగాదులచేతను మనస్సు విషయప్రవృత్త్యేకస్వభావము కలదగుటవలన విషయలంపటమైన మనస్సున కాత్మయందు సంస్థితి సంభవింపదు. "స్వభావో దురతిక్రమః" అను న్యాయముచే స్వభావమువలన ప్రాప్తమైన ప్రవృత్తియొక్క నిరోధము సిద్ధింపదు. వృత్తినిరోధము సిద్ధింపనిచో యాత్మయందు సంస్థితి యెటుల యని శంకింపఁబనదు. విషయములయందు సత్యత్వసమీచీనత్వేష్టసాధనత్వ బుద్ధ్యైకబలమువలన మనస్సునకు ప్రవృత్తి కలుగును. సత్యత్వసమీచీనత్వేష్టసాధనత్వబుద్ధికి హేతువులు రాగాదులు "వికల్పో న హి వస్తు । మాయామాత్రమిదం ద్వైతమ్ । త్రయమేతత్సుషుప్తం స్వప్నం మాయామాత్రమ్" ఇత్యాదిశ్రుతులచేతను శుక్తిరజతమువలె యీ సర్వప్రపంచము కల్పితము గాన మిథ్యయను యుక్తులచేతను విషయములకు మిథ్యాత్వము సిద్ధింప విషయముల యందు సత్యత్వసమీచీనత్వేష్టసాధనత్వబుద్ధులు, రాగాదులు నశించును. అట్టివి నశింప మనస్సునకు ప్రవృత్తి నశించును. ఒకానొక స్థలమున పూర్వసంస్కారముచే మనస్సునకు ప్రవృత్తి జనించినచో విషయమిథ్యాత్వబుద్ధిచే యాప్రవృత్తిని మరలించి స్వరూపమునందే మనస్సును స్థాపింపవలయు నని "యతో యతః" అను వాక్యముచే చెప్పుచుండెను.

వాసనావేగమువలన చపలము, రాగాదిదోషగ్రస్తమగుటవలన నవ్యవస్థము నగు మనస్సు స్వవిషయమగు యాత్మ నాదరణచేసి వాసనచేతనుకాని, రాగాదికముచేకాని, హఠాత్తుగాకాని, జ్ఞాతము యజ్ఞాతము నైయయే యేవిషయము నుద్దేశించి బయలువెడలునో ఆయావిషయమునుండి నియమనముచేసి యాయా విషయములయందు మిథ్యాత్వమును, దుఃఖప్రదత్వమును, బంధకత్వమును, ఆత్మవ్యతిరేకముగ నసత్త్వమును యుద్ఘాటనచేసి (ప్రకటించి) వైరాగ్యమును బొందించియే యీ మనస్సును తిరిగి యాకర్షించి చిద్భావమును బొందించి యాత్మయందు నిత్యత్వచిద్రూపత్వాఖండానందైకరసస్వరూపత్వాదిగుణప్రకాశనద్వారా రుచిని సంపాదించి నియమముగ నాత్మసంస్థముగ చేయవలెను ॥౨౬॥

పరమార్థప్రప:— ఇంతమాత్రముచేగూడ రజోగుణప్రచురమైన మనస్సు యాత్మప్రవణము కానిచో ప్రత్యాహారముచే స్వాధీన మొనరించుకొనవలయునని "యతో యతః" అను శ్లోకముచే చెప్పుచుండెను. స్వభావముచే చపలము, జలనిక్షిప్తమైనతుంబిక (అనపకాయబుర్ర) వలె బలాత్కారముగ ధరించుచున్నను యస్థిరమగు మనస్సు యే యే విషయమునుగూర్చి బయలువెడలునో ఆయావిషయము నుండి నియమనము చేసి (ప్రత్యాహారముచేసి) ఆత్మయందే వశమును బొందింపవలయును. ఈ విషయము "హస్తం హస్తేన సంపీడ్య దన్తైర్దంతాన్విచూర్ణ్య చ । అంగాన్యంగైస్సమాక్రమ్య జయేదాదౌ స్వకం మనః ॥ చిత్తమేకం న శక్నోతి జేతుం స్వాతన్త్ర్యవర్జితమ్ । ధ్యానవార్తాం వద న్మూఢస్స కిం లోకే న లజ్జతే ॥ మనస్సు స్వాధీనమున లేనితరి ఒక హస్తమును మరియొక హస్తముచే నలిపి (పీడించి) దంతములచే దంతములను పటపటకొఱికి, (చూర్ణముగనొనరించి) శరీరావయవములచే నవయవముల నాకర్షించి మొట్టమొదట తన మనస్సును జయింపవలెను. స్వాతంత్ర్యము లేని యొక చిత్తమునువే జయించుటకు సమర్థుడు కాడు. అట్టి మూఢుడు ధ్యాన మనగ యిటువంటిది. దాని నభ్యసింపవలయు నని పలుకుచు లోకమున యెందుకు లజ్జ బొందడు? అని వాసిష్ఠమున చెప్పబడెను.

ఈ విషయమే "విషయేభ్యస్సమాహృత్య విజ్ఞానాత్మా మనో మునిః । చిన్తయేన్ముక్తయే తేన బ్రహ్మభూతం పరేశ్వరమ్" ఆత్మభావం నయత్యేనం తద్బ్రహ్మధ్యాయినం మునే । వికార్య మాత్మనశ్శక్త్యా లోహ మాకర్షకో యథా" తెలియబడిన యాత్మకల యోగి మనస్సును విషయములనుండి యాకర్షించి అట్టి మనస్సుచే ముక్తికొఱకు బ్రహ్మస్వరూపమగు పరమేశ్వరుని చింతింపవలయును. వికార్యమగు లోహమును యాత్మశక్తిచే అకర్షకు డెట్లు స్వాధీన మొనరించుకొనునో అట్లే యామనస్సు బ్రహ్మమును ధ్యానించువానిని యాత్మభావమును బొందించును. అని విష్ణుపురాణమునందు చెప్పబడెను. ॥౨౬॥

గీ॥ ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖ ముత్తమమ్ ।
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూత మకల్మషమ్ ॥ ౨౭॥

పదవిభాగము:— ప్రశాంతమనసం- హి- ఏనం- యోగినం- సుఖం- ఉత్తమం- ఉపైతి- శాంతరజసం- బ్రహ్మభూతం- అకల్మషమ్ । ॥౨౭॥

ప్రతిపదార్థము:— ప్రశాంతమనసం = అత్యంతము ఆత్మయందే లీనమైన మనస్సు కలిగినట్టియు; శాంతరజసం = శాంతించిన మోహాదిక్లేశములు కలిగినట్టియు; బ్రహ్మభూతం = జీవన్ముక్తుడైనట్టియు; అకల్మషం = ధర్మాధర్మ వివర్జితుడైన; ఏనం = ఈ; యోగినం = యోగిని; ఉత్తమం సుఖం = నిరతిశయ సుఖము; స్వయం = స్వయముగనే; ఉపైతి = పొందుచున్నది. ॥౨౭॥

శాంకరభాష్యమ్:—

ప్రశాంతమనసం ప్రశాంతం మనో యస్య స ప్రశాంతమనా స్తం ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖ ముత్తమం నిరతిశయ ముపైత్యుపగచ్ఛతి । శాంతరజసం ప్రక్షీణమోహాదిక్లేశరజస మిత్యర్థః । బ్రహ్మభూతం జీవన్ముక్తం బ్రహ్మైవ సర్వ మిత్యేవం నిశ్చయవంతం బ్రహ్మభూత మకల్మష మధర్మాదివర్జితమ్ ॥ ౨౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

లెస్సగ శాంతించిన మనస్సుకలిగినట్టియు, కనుకనే నశించిన మోహాదిక్లేశములు కలిగినట్టియు, కనుకనే "ఈసర్వము బ్రహ్మస్వరూపమే" అను నిశ్చయము కలిగినట్టియు, కనుకనే జీవన్ముక్తుడైనట్టియు కనుకనే ధర్మాధర్మవివర్జితుడు నగు యీయోగిని ఆత్మానందరూపమగు నిరతిశయసుఖము స్వయముగనే పొందును. ॥౨౭॥

—♦ ౬వ అధ్యాయము — ౨౭ వ శ్లోక వ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— యోగియొక్క మనస్సు యిట్లు యోగాభ్యాసమువలన నాత్మయందే శాంతిని పొందును. అనంతరము నిర్వృత్తికముగ నిరుద్ధమైన సంస్కారమాత్రావశిష్టమైన మనస్సు కలిగినట్టిన్ని అనగా వృత్తిశూన్యమగుటచే నిర్మనస్కుడైనట్టిన్ని, "శాంతరజసం, అకల్మషం" అను విశేషణ ద్వయము నిర్మనస్కత్వమునందు హేతుగర్భితము. అనగా శాన్తరజస్కుడు, అకల్మషుడై కనుకనే యమనస్కుడని భావము. విక్షేపకరమైన రజోగుణశూన్యుడు అనగా విక్షేపశూన్యుడై, అట్లే లయహేతువగు తమోగుణశూన్యుడు. ఇచట శ్రీధరస్వామి "శాన్తరజసం" అను పదము ఉపలక్షణము. కాన నట్టి పదము చేతనే తమోగుణశూన్యుడని యర్థము లభించుచుండ "అకల్మషం" అను పదమునకు సంసారహేతువగు ధర్మాధర్మాదులచే వర్జితుడు అని వ్యాఖ్యానించిరి. సర్వము బ్రహ్మమే యను నిశ్చయముచే బ్రహ్మమును పొందినవాడై జీవన్ముక్తుడై నిరతిశయసుఖమును పొందుచున్నాడు. మనస్సు, తద్వృత్తి లేనందున సుషుప్తియందు స్వరూపసుఖావిర్భావమును "హి" అనుపది ద్యోతన చేయుచున్నది. అట్లే "సుఖ మాత్యంతికం" అనుచోట వ్యాఖ్యానింపబడెను.

శంకరానందీయము:— మాటిమాటికి విషయగతదోషోద్ఘాటనపురస్సరముగ విషయములనుండి మనస్సును యాకర్షించి యాత్మయందే నిలిపి యత్యన్తశ్రద్ధచే చిరకాలము నిత్యనిరంతరము చిత్ప్రత్యయావృత్తినే చేయు యతికి విషయవాసనలు, విషయప్రత్యయములు, నిశ్శేషముగ నశించిపోయియుండ ఎపుడు బ్రహ్మమునందు మనస్సు ప్రశాంతిని పొందునో యపుడు బ్రాహ్మ్యము, అనుత్తమము (శ్రేష్ఠము) అగు సుఖ మావిర్భవించును. అని "ప్రశాన్తమనసం" అను శ్లోకముచే తెప్పుచుండెను.

గీ॥ యుంజన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః ।
సుఖేన బ్రహ్మసంస్పర్శ మత్యంతం సుఖ మశ్నుతే ॥ ॥౨౮॥

పదవిభాగము:— "యుంజన్- ఏవం- సదా- ఆత్మానం- యోగీ- విగతకల్మషః- సుఖేన- బ్రహ్మసంస్పర్శం- అత్యంతం- సుఖం- అశ్నుతే । ॥౨౮॥

ప్రతిపదార్థము:— యోగీ = యోగాభ్యాసకుడు; ఏవం = పైవిధముగ; ఆత్మానం- పరమాత్మను; యుంజన్ = సమాధిచే కలుసుకొన్నవాడై; విగతకల్మషః = విగత = పోయిన; కల్మషః = పుణ్యపాపములు కలవాడై; సుఖేన = అనాయసముగ; బ్రహ్మసంస్పర్శం = బ్రహ్మతోనైన తాదాత్మ్యముకల; అత్యంతం = నిరతిశయరూపమైన; సుఖం = సుఖమును; అశ్నుతే = పొందుచున్నాడు. ॥౨౮॥

"ప్రశాంతరజసం" అనుచోట నుండు రజశ్శబ్దము తమోగుణమున కుపలక్షణము. ఉపలక్షణమనగ చెప్పదగినదానియందేక దేశమునే చెప్పుట. అనగా రజశ్శబ్దముచేతనే రజోగుణము, తమోగుణముకూడ చెప్పబడుననుట) నశించిన రజోగుణము, తమోగుణకార్యము లగు కామక్రోధలోభమోహాహంకారమమకారాదులతోగూడ నశించిన తమోగుణము కలిగినట్టిన్ని, కనుకనే "అకల్మషం" సత్త్వమిశ్రీభూత భౌతికరాజసతామసభేదవాసనలు లేనట్టి చిత్తముకలవాడై, కనుకనే "ప్రశాన్తమనసం" విక్షేప విపరీత భావములకు కారణమగునట్టి. కార్యసహితమైన రజస్తమోగుణములు నిశ్శేషముగ నశించుటవలన వృత్తిశూన్యమగుటచే విషయాకారమును పొందని మనస్సుకలవాడై, కనుకనే 'బ్రహ్మైవాహం' అనెడి యుపాధికృతపరిచ్ఛిత్తిని పరిత్యజించి పూర్ణాత్మగ నుండిన యీ బ్రహ్మవేత్తను- దేనికంటె యుత్తమము లేదో యది యనుత్తమమనబడును. అట్టిదియు నిత్యము, సాధనాపేక్షలేనట్టియు, అయత్నసిద్ధము, అక్షయ్యము, ఆత్మభూతము ఆత్మైకవేద్యము నగు బ్రాహ్మ్యసుఖము నపుడు పొందుచున్నాడు. సుషుప్తియందు సాధన నిరపేక్షాపారసుఖావిర్భావము సర్వప్రత్యక్షమే "ఏషోఽస్యపరమానందః" అనుశ్రుతి ప్రసిద్ధము అని ప్రసిద్ధిద్యోతనార్థము "హి" అను శబ్దము ప్రయోగింపబడెను. ॥౨౭॥

నీలకంఠీయము:— ఇట్లామనస్సు ఆత్మవశమైయుండ నేమిఫలము ప్రాప్తించునను శంకను "ప్రశాంతమనసం" అను శ్లోకముచే తొలిగించుచుండెను. ప్రకర్షగ నుపరతమగు మనస్సుకల యోగిని యేకాగ్రతాభూమియందు సంప్రజ్ఞాతసమాధిఫలభూతమగు నుత్తమసుఖము పొందును. (అనగా నట్టియోగి సంప్రజ్ఞాత సమాధి ఫలమగు నుత్తమసుఖమును పొందునని యాశయము.) అట్టి యోగి భౌతికము, బాహ్యము కోరబడెడి విషయములను, అంతరంగికమగు సుఖాదివిషయములను పరిత్యజించుటవలన శాంతరజస్కుడు. మరియు నశించిన మోహాది సర్వక్లేశములు కలవాడు కాన బ్రహ్మభూతమగు సద్వస్తుస్వరూపము, ధర్మాధర్మాదివర్జితుడు నగును. ఈవిషయమే యోగభాష్యమునందు "య స్త్వేకాగ్రే చేతసి సద్భూత మర్థం ప్రద్యోతయతి కర్మబంధనాని శ్లథయతి నిరోధమభిముఖీకరోతి క్షిణోతి చ క్లేశా న్స సంప్రజ్ఞాతో యోగ ఇత్యాఖ్యాయతే" ఎవడు చిత్తము నేకాగ్రత పొందించి యాత్మరూపమును ప్రకాశింపజేయునో అట్టివాడు కర్మలనెడి బంధనములను తెగించి యాత్మ నభిముఖముగ జేసుకొనును. సర్వక్లేశములను నశింపజేసుకొనును. అదియే సంప్రజ్ఞాతయోగమనబడునని చెప్పబడెను. ఈచెప్పుటచే "ఆత్మ సంస్థం మనః కృత్వా" అను వాక్యము వ్యాఖ్యానింపబడెను. ॥౨౭॥

—♦ ౬వఅధ్యాయము— ౨౮వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— చెప్పబడిన సుఖమును యోగికి "యుంజన్నేవం" అను శ్లోకముచే స్పష్టపరచుచుండెను.

"శనైశ్శనైరుపరమేత్" ఇత్యాద్యుక్తక్రమముచే మనస్సును యెల్లప్పుడు సమయుక్తముగజేయు యోగి (యోగము తోనిత్యసంబంధి) సంసారహేతువగు ధర్మాధర్మరహితుడై యనాయాసపూర్వక

శాంకరభాష్యమ్—

యుంజన్నితి । యుంజ న్నేవం యథోక్తేన క్రమేణ యోగీ యోగాంతరాయవర్జిత స్సదాఽఽత్మానం విగతకల్మషో విగతపాప స్సుఖేనానాయాసేన బ్రహ్మసంస్పర్శం బ్రహ్మణా పరేణ సంస్పర్శో యస్య తద్బ్రహ్మసంస్పర్శం సుఖ మత్యంత మంత మతీత్య వర్తత ఇత్యత్యంత ముత్కృష్టం నిరతిశయ మశ్నుతే వ్యాప్నోతి । ॥ ౨౮ ॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పైన జెప్పిన విధముగ యోగాభ్యాసకుడు యోగాంతరాయవర్జితుడై యెల్లపుడు ఆత్మానుసంధానము చేయువాడై, ధర్మాధర్మవివర్జితుడై బ్రహ్మతాదాత్మ్యము (బ్రహ్మైకత్వము) కల విషయాసంస్పృష్టమగు నిరతిశయసుఖమును పొందుచున్నాడు. ॥ ౨౮ ॥

పూర్వోక్తముగ ఈశ్వరప్రణిధానమువలన నిఖిలవిఘ్ననివృత్తిచే "బ్రహ్మసంస్పర్శం" విషయసంస్పర్శ లేని బ్రహ్మస్వరూపమును నిరతిశయసుఖరూపానందమును నిర్వృత్తికచిత్తముచే చలనిక్షేపవిలక్షణమగు యానందమను యనుభవించుచున్నాడు. విక్షేపమునందు వృత్తియుండుటవలన లయమునందు మనస్సు స్వరూపముచే నుండకపోవుటవలన సర్వవృత్తిశూన్యమైన సూక్ష్మబుద్ధిచే సమాధియందే సుఖానుభవము ప్రాప్తించును.

ఈశ్లోకమున "సుఖేన" అనుపదమున కనాయాసముగ అని వ్యాఖ్యానించుటచే అంతరాయనివృత్తి చెప్పబడెను. ఆఅంతరాయములు యీక్రింది యోగసూత్రముచే చెప్పబడెను.

"వ్యాధి స్త్యాన సంశయ ప్రమా దాల స్యావిరతి భ్రాన్తిదర్శ నాలబ్ధభూమికత్వానవ స్థితత్వాని చిత్తవిక్షేపా స్తేఽన్తరాయాః"

వ్యాధి, స్త్యానము, సంశయము, ప్రమాదము, ఆలస్యము, అవిరతి, భ్రాన్తిదర్శనము, అలబ్ధభూమికత్వము, అనవస్థితత్వము అనెడి తొమ్మిదియు చిత్తవిక్షేకరములగు అంతరాయములు యోగవిరోధులు. అందు సంశయము, భ్రాన్తిదర్శనము అను రెండున్ను వృత్తిరూపమగుటవలన వృత్తినిరోధరూపయోగమునకు సాక్షాత్తు విరోధులు. వ్యాధ్యాదులు యేడున్ను వృత్తిసహచరితములగుటచే యోగవిరోధులు. వ్యాధి యనగ ధాతువైషమ్యము కారణముగాగల జ్వరాదులు. స్త్యానమనగ అకర్మణ్యత్వము. అనగా గురువుచేత శిక్షింపబడుచున్నను అసనాదికర్మానర్హత్వము. సంశయమనగ—యోగము సాధనీయమా? అసాధనీయమా? అను సాధనీయత్వ, అసాధనీయత్వ రూపకోటిద్వయవిషయకవిజ్ఞానము. ఏకధర్మ (కోటి) ప్రతిష్ఠ కానిదగుటచే విపర్యాంతర్గతమైనను విపర్యయము మేకకోటిస్పర్శియగుటవలన సంశయ ముభయకోటిస్పర్శియగుటవలనను యట్టి యవాంతరవిశేషవివక్షచే విపర్యయముకంటె వేరుగ చెప్పబడెను. ప్రమాద మనగ— సమాధిసాధనానుష్ఠానసామర్థ్య మున్నను వాని ననుష్ఠింపకపోవు స్వభావము. అనగా విషయాంతరములయందు వ్యాపృతుడగుటచే యోగసాధనములయం దౌదాసీన్యము. ఆలస్యమనగ ఔదాసీన్యప్రచ్యుతి యున్నను కఫాదులచేతను, తమస్సుచేతను శరీరచిత్తములకు గురుత్వము. అట్టి యాలస్యము వ్యాధి యని ప్రసిద్ధము కాకున్నను యోగవిషయమునందు ప్రవృత్తివిరోధి యగును. అవిరతి యనగ విషయవిశేషమునందు చిత్తమునకు ఐకాంతికమయిన యభిలాష. భ్రాంతిదర్శన మనగ — యోగసాధనమునందు యోగసాధనత్వబుద్ధి. అట్లే యోగసాధనమం దసాధనత్వబుద్ధియు భ్రాంతిదర్శనము లనంబడును. అలబ్ధభూమికత్వ మనగ — సమాధిభూమిక యొక్కయు, ఏకాగ్రత యొక్కయు యలాభము. క్షిప్తమూఢవిక్షిప్తరూపత్వ మనిశ్చితము. అనవస్థితత్వమనగ — సమాధిభూమిక పొందబడినను ప్రయత్నశైథిల్యమువలన నచట చిత్తము ప్రతిష్ఠితము కాకపోవుట. ఇవి చిత్తవిక్షేపకరములు, యోగమలములు, యోగాంతరాయము లని యనబడును.

'దుఃఖదౌర్మనస్యాంగమేజయత్వశ్వాసప్రశ్వాసావిక్షేపసహభువః' దుఃఖము, దౌర్మనస్యము, అంగమేజయత్వము, శ్వాస, ప్రశ్వాస యీ అయిదున్ను విక్షిప్తచిత్తునకు కలుగును. దుఃఖమనగ— చిత్తము యొక్క

సాధనాలక్షణములుకల రాజసపరిణామము. అది ఆధ్యాత్మికమని, ఆధిభౌతికమని, ఆధిదైవికమని మూడు విధములు. ఆధ్యాత్మికము శారీరమని, మానసికమని రెండు విధములు. అందు శారీరము వ్యాధ్యాదుల వలనను, మానసము కామాదులవలనను సంభవించును. ఆధిభౌతికమనగ వ్యాఘ్రాదిజనితము. ఆధిదైవికమనగ గ్రహపీడాదిజనితము. ఇట్టి దుఃఖములు ద్వేష మనెడి విఘ్నోపాయహేతువులగుటవలన సమాధివిరోధులు. దౌర్మనస్యమనగ— ఇచ్ఛావిఘాతాదిబలవద్దుఃఖానుభవజనితమైన చిత్తముయొక్క తామసపరిణామవిశేషము. దీనికే క్షోభము అని, స్తబ్ధీభావమని పేరు. ఇది కషాయస్వరూపమగుటవలన లయమువలె సమాధికి విరోధి యగుచున్నది. అంగమేజయత్వమనగ— అంగచలనము. ఇది ఆసనస్థైర్యవిరోధి యగును. ప్రాణముచే బాహ్యవాయువునకు శరీరములోపల ప్రవేశనమే శ్వాస యనబడును. ఈశ్వాస సమాధ్యంగమగు రేచకమునకు విరోధి. ప్రశ్వాసయన— ప్రాణముచే లోనయున్న వాయువునకు బహిర్నిస్సరణము. ఇట్టి ప్రశ్వాససమాధికంగమగు పూరకమునకు విరోధి. సమాహితచిత్తముకలవానికివి సంభవింపవు. విక్షిప్తచిత్తునకే సంభవించును. కాన విక్షేపసహభువములని చెప్పబడుచున్నవి. ఈయంతరాయములు అభ్యాసవైరాగ్యములచే నిరోధింపదగినవి. ఈశ్వరప్రణిధానముచేగాని నిరోధింపవలయును. తీవ్రవేగముకలవారలకు ప్రస్తుతసమాధిలాభ మాసన్నమైయుండ "ఈశ్వరప్రణిధానాద్వా" అని చెప్పి ప్రణిధేయమగు నీశ్వరుని 'క్లేశకర్మవిపాకాశయై రపరామృష్టపురుషవిశేష ఈశ్వరః' క్లేశకర్మవిపాకాశయములచే స్పృశింపబడని పురుషవిశేషమే యీశ్వరుడు. "తత్ర నిరతిశయం సర్వజ్ఞబీజం" అతనియందు నిరతిశయసర్వజ్ఞబీజము కలదు. "స ఏషపూర్వేషామపి గురుః కాలేనానవచ్ఛేదాత్" అతడు కాలపరిచ్ఛిన్నుడు కాకుండుట నందరికి గురువు. అని మూడు సూత్రములచే చెప్పి తత్ప్రణిధానమును "తస్య వాచకః ప్రణవః" అతనిని చెప్పునది ప్రణవము. "తజ్జపస్తదర్థభావనమ్" ప్రణవజపము, తదర్థభావనము ప్రణిధానమని రెండుసూత్రములచేతను చెప్పెను. "తతః ప్రత్యక్చేతనాధిగమోఽప్యన్తరాయాభావశ్చ" ప్రణవజపమువలన, ప్రణవార్థధ్యానమువలనను ఈశ్వరప్రణిధానము, దానివలన ప్రత్యక్చేతనుడగుపురుషునియొక్క ప్రకృతివివేకపురస్సరముగ నధిగమము (నిశ్చయము) అనగా సాక్షాత్కారము సంభవించును. చెప్పబడిన యంతరాయములు సంభవింపవు. అభ్యాసవైరాగ్యాభ్యాసములచే యంతరాయములు నివర్తింపచేయవలసియుండ యభ్యాసదార్ఢ్యమునిమిత్తము చెప్పుచుండెను. "తత్ప్రతిషేధార్థ మేకతత్త్వాభ్యాసః" అట్టి యంతరాయములను తొలగించుటనిమిత్తము తన కభిమతమగు నేదోయొక తత్త్వమునందు చిత్తమును మాటి మాటికి నిలుపుట నాచరింపవలెను. అట్లే "మైత్రీకరుణాముదితోపేక్షాణాం సుఖదుఃఖపుణ్యాపుణ్యవిషయాణాం భావనాత శ్చిత్తప్రసాదనమ్" మైత్రీ = సౌహార్ద్రము; కరుణా = కృప; ముదితా = హర్షము; ఉపేక్షా = ఔదాసీన్యము; సుఖాదిశబ్దములచే సుఖాదులు కలవారు చెప్పబడుదురు. సర్వప్రాణులు సుఖసంభోగాపన్నులై యుండ నామిత్రులు సుఖముకలవారు. ఇది బాగున్నది అని మైత్రిని తలపవలయును. ఈర్ష్యనుమాత్రము తలపరాదు. సర్వప్రాణులు దుఃఖితులైయుండ యెట్లు వీరలకు దుఃఖనివృత్తి యగును. అని కృపనే భావనచేయవలెను. ఉపేక్షను కాని ఈర్ష్యను కాని తలపరాదు. పుణ్యవంతులవిషయమే పుణ్యానుమోదముచే హర్షమును చేయవలెను, ద్వేషమును చేయరాదు. ఉపేక్షను చేయరాదు. అపుణ్యవంతులవిషయమై ఔదాసీన్యమునే భావింపవలయును. అనుమోదమును కాని, ద్వేషమును కాని భావింపరాదు. ఇట్లు భావింపువానికి శుద్ధధర్మము జనించును. దానివలన రాగద్వేషములు తొలగి చిత్తము ప్రసన్నమైనదై యేకాగ్రతాయోగ్యమగును. మైత్ర్యాది చతుష్టయము అభయసత్త్వసంశుద్ధ్యాదులకు, అమానిత్వాదంభిత్వాదుల కుపలక్షణము. అనగా వీటినికూడ గ్రహింపనగునట. ఈ ధర్మములన్నియు శుభవాసనారూపములు కాన మలినవాసనానివర్తకము లగుటవలన వీటినన్నిటిని గ్రహింపనగును. రాగద్వేషములు రెండునూ మహాశత్రువులు, సర్వపురుషార్థ ప్రతిబంధకములు; గొప్పప్రయత్నముచే పరిహరింపదగినవని యీ సూత్రార్థము. ఇట్లే యితరమగు ప్రాణాయామాదులు చిత్తప్రసాదముకొఱకు ఉపాయములుగ యోగశాస్త్రమున ప్రదర్శింపబడెను. ఇట్టి చిత్తప్రసాదము భగవదనుగ్రహముచే నెవనికి జనించునో అట్టివానిని గూర్చియే యీ "ప్రసాదే" అను భగవద్వచనము. మరియొక తీవ్ర మనఃప్రశమమే సంభవింపదు.

శ్లో॥ సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని ।
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ॥ ॥ ౨౯ ॥

పదవిభాగము:— సర్వభూతస్థం- ఆత్మానం- సర్వభూతాని- చ- ఆత్మని- ఈక్షతే- యోగయుక్తాత్మా- సర్వత్ర- సమదర్శనః । ॥ ౨౯ ॥

ప్రతిపదార్థము:— యోగయుక్తాత్మా = సమాహితాంతఃకరణము కలవాడై; సర్వత్ర = బ్రహ్మాది స్థావరాంతవిషయములయందును, సర్వభూతములయందును; సమదర్శనః = నిర్విశేషబ్రహ్మైకత్వజ్ఞానము కలవాడై; యోగీ = (ఈపదమధ్యాహార్యము) యోగి; ఆత్మానం = తనను; సర్వభూతస్థం = సర్వభూతములయందున్న వానిగను; సర్వభూతాని = సర్వభూతములను; ఆత్మని = తనయందు; స్థితాని = (ఈపదమధ్యాహార్యము) ఉన్నవాటినిగను; ఈక్షతే = చూచుచున్నాడు. ॥ ౨౯ ॥

శంకరానందీయము:— ముముక్షు వవశ్యము ముక్తిసుఖలాభముకొఱకు యోగమువేయభ్యసింపవలయును. అని సూచించుటకు యోగమున నుష్ఠించియే యోగి కృతార్థుడగును. యెల్లపుడు బ్రాహ్మ్యము, అక్షయ్యము నగు సుఖమునే పొందును. దుఃఖలేశములైన పొందడని చెప్పబడిన యోగఫలమగు యోగియొక్క సుఖలాభమునే "యుంజన్" అను శ్లోకముచే ప్రశంసించుచుండెను.

"దృశ్యం సర్వం మిథ్యైవ" అని దృశ్యమిథ్యాత్వమును దృఢముగ నిశ్చయించి, అంతట కామసంకల్పపరిత్యాగపూర్వకముగ సర్వేంద్రియములను నిగ్రహించి, బహిరంగాంతరంగసాధనసంపన్నుడై, సమాధినిష్ఠయందు ప్రవృత్తుడైన యతి యథాశాస్త్రముగ చెప్పబడిన లక్షణములు కలిగినట్టి, చిదానందైకరసము, పరిపూర్ణము, అద్వితీయము నగు పరబ్రహ్మమును యనుసంధానమొనరించువాడై "ఈసర్వము, నేను బ్రహ్మమే" అను యఖండవృత్తిచే సర్వమును బ్రహ్మముగనే చూచువాడై, నిశ్శేషముగ వినష్టమైన కల్మషము కలవాడై అనగా వాసనాకృతభేదదర్శనము లేనివాడై అప్రయత్నసిద్ధము, సాధననిరపేక్షము, అకృత్రిమము నగు బ్రహ్మసంస్పర్శను అనగా బ్రహ్మస్వరూపముచే తెలియబడునది బ్రహ్మసంస్పర్శ మనబడును. బ్రహ్మాభిన్నమగు చిదేకరసమును అనుభవించుచున్నాడు. లేక— "సంస్పృశ్యన్తే గృహ్యన్తే అనేనేతి సంస్పర్శః" స్వరూపమగు బ్రహ్మము దేనికో యది బ్రహ్మసంస్పర్శమనబడును. బ్రహ్మాత్మకము. కనుకనే పరిణామము నతిక్రమించియుండునది. అపారము, అక్షయము, నిత్యము, శాశ్వతము. నగు బ్రాహ్మ్యసుఖము ననుభవించుచున్నాడు. జీవించియుండగనే ముక్తుడై ముక్తి సుఖము ననుభవించుచున్నాడు. ॥ ౨౮ ॥

నీలకంఠీయము:— యోగబలమును "యుంజన్" అను శ్లోకముచే చెప్పుచుండెను. ఈచెప్పిన విధమున యోగి మనస్సును సమకూర్చువాడై తొలగింపబడిన నవిద్యాప్రయుక్తక్లేశములు కలవాడై (అవిద్యవలన కలిగెడి సర్వక్లేశములు లేనివాడై) యనాయాసముగ స్థూలసూక్ష్మకారణరూపమగు త్రివిధోపాధులలయమువలన బ్రహ్మముతోగూడ నైక్యరూపమగు నిర్విశేషత్వమును పొందుచున్నాడు. ఎట్టి బ్రహ్మసంస్పర్శమును పొందుచున్నాడు? ద్రష్టృదృశ్యభావముచే సంభవించెడి యేపరిచ్ఛేదము కలదో దాని నతిక్రమించినది. అనగా ద్రష్టృదృశ్యభావరహితమని యర్థము. అట్టి నిర్విశేషమగు పరమానందైకరసస్వరూపమగు సుఖమును పొందుచున్నాడు. ఈచెప్పుటచే "న కించి దపి చింతయేత్" అను చతుర్థపాదము వ్యాఖ్యానింపబడెను ॥ ౨౮ ॥

— ౬వ అధ్యాయము ౨౯ శ్లోకవ్యాఖ్యావిశేషములు —

మధుసూదనసరస్వతీయము:— ఇట్లు నిరోధసమాధిచే తత్త్వంపదలక్ష్యము, తత్పదలక్ష్యమునగు శుద్ధచిద్రూపము సాక్షాత్కృతమైయుండ త్వంపదలక్ష్య తత్పదలక్ష్యముల యైక్యమువిషయముగాగల "తత్త్వమసి" అను వేదాంతవాక్యజన్య నిర్వికల్పకసాక్షాత్కారరూపమగు వృత్తి బ్రహ్మవిద్యయనే పేరుగలది జనించును.

శాంకరభాష్యమ్:—

ఇదానీం యోగస్య యత్ఫలం బ్రహ్మైకత్వదర్శనం సర్వసంసారవిచ్ఛేదకారణం తత్ప్రదర్శ్యతే— సర్వభూతస్థం సర్వేషు భూతేషు స్థితం స్వమాత్మానం సర్వభూతాని చాఽఽత్మని బ్రహ్మాదీని స్తంబపర్యంతాని చ సర్వభూతాన్యాత్మన్యేకతాం గతాని ఈక్షతే పశ్యతి యోగ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇపుడు సర్వసంసారనివృత్తికారణము, బ్రహ్మాత్మైక్యదర్శనరూపము, ఉత్కృష్టము నగు నిరతిశయఫలము యోగమునకు కలదని చెప్పుచున్నాడు.

యోగి— సమాహితాంతఃకరణముకలవాడై బ్రహ్మాదిస్థావరాంతము నగు విషయదానివలన నవిద్య, యవిద్యాకార్యముతోగూడ నివర్తింప అత్యంతము బ్రహ్మసుఖము ననుభవించునని మూడు శ్లోకములచే చెప్పుచుండెను. అందు మొదటిదగు "సర్వభూతస్థం" అను శ్లోకముచే త్వంపదలక్ష్యస్థితిని చెప్పుచుండెను.

స్థావరజంగమాత్మక సర్వశరీరములయందు భోక్తగనుండిన ఒకనాడు నిత్యుడు, విభువు, ప్రత్యక్చేతనము, సాక్షి, పరమార్థసత్యము, ఒకడు, ఆనందఘనము నగువాత్మను అన్యతజడపరిచ్ఛిన్నదుఃఖరూపము లగు సాక్షులకంటె వేరగ చూచునో, (సాక్షాత్కరింప చేసుకొనునో) అట్టి యాత్మరూపమగు సాక్షియందు సాక్ష్యరూపమగు సర్వభూతములు– సాక్షిసాక్ష్యములకు సంబంధాంతరము సంభవింపనందున యాధ్యాసిక సంబంధముచే భోగ్యములుగ కల్పితములు అనగా మిథ్యాభూతములు. పరిచ్ఛిన్నములు, జడములు, దుఃఖరూపములు అగు సర్వభూతములు సాక్షియొక్క యవివేకముచే కల్పితములు అని తెలుసుకొనునో నిర్విచారవైశారద్యరూపము యోగముతో గూడినట్టి యంతఃకరణము కలిగినట్టిన్ని ఈ విషయమే "నిర్విచారవైశారద్యేఽధ్యాత్మప్రసాదః" "ఋతంభరా తత్ర ప్రజ్ఞా" శ్రుతానుమాన ప్రజ్ఞాభ్యా మన్యవిషయా విశేషార్థత్వాత్" నిర్విచారవైశారద్యము ప్రాప్తించుచో చిత్తప్రసాదము ప్రాప్తించును. అట్టిది ప్రాప్తించిన ఋతంభరాప్రజ్ఞ సంభవించును. యీ ఋతంభరాప్రజ్ఞ శ్రుతానుమానప్రజ్ఞలకంటె విశేషవిషయకముగాన నన్యవిషయము. కాన, శబ్దానుగోచరమగు యథార్థవిశేషవస్తువు విషయముగాగల ఋతంభరయను పేరుగల యోగప్రత్యక్షముచేతనే యొక్కమారుగ సూక్ష్మము. వ్యవహితము, విప్రకృష్టము నగు సర్వమును సమానముగనే చూచును. కాన "సర్వత్ర సమం దర్శనం యస్య" అను విగ్రహమునను సరించి యంతట సమమగు దర్శనముకలవాడై యోగముతోగూడిన యంతఃకరణ కలవాడై ఆత్మను, అనాత్మను యథావస్థితముగ చూచును.

లేక, ఎవడు యోగయుక్తాత్మయో, ఎవడు సర్వత్ర సమదర్శియో వారిరువు రాత్మను చూచెదరు. కాన యోగియు, సమదర్శియు యిరువురు యాత్మేక్షణమునం దధికారులు. ఎట్లు చిత్తవృత్తినిరోధము సాక్షిసాక్షాత్కారహేతువో అట్లే జడవివేకముచే సర్వానుస్యూతచైతన్య పృథక్కరణముకూడ సాక్షిసాక్షాత్కారహేతు వగును. అవశ్యము సాక్షి సాక్షాత్కారమునుగూర్చి యోగమే యపేక్షితము కాదు. కనుకనే వసిష్ఠమహర్షి శ్రీరామునిగూర్చి యిట్లు చెప్పెను.

"ద్వౌ క్రమౌ చిత్తనాశస్య యోగో జ్ఞానంచ రాఘవ। యోగో వృత్తినిరోధో హి జ్ఞానం సమ్యగవేక్షణమ్॥ అసాధ్యః కస్యచిద్యోగః కస్యచి త్తత్త్వ నిశ్చయః। ప్రకారౌ ద్వౌ తతో దేవో జగాద పరమః శివః॥" ఓ రామచంద్ర! సాక్షియొక్క సమీపమునుండి సాక్షి కుపాధియగు చిత్తముయొక్క పృథక్కరణమువలన చిత్తాదర్శనమున కుపాయ మొకటి యసంప్రజ్ఞాతసమాధి. సంప్రజ్ఞాతసమాధియందాత్మాకారవృత్తి ప్రవాహముతోగూడిన యంతఃకరణసత్వము సాక్షిచే యనుభవింపబడును. అసంప్రజ్ఞాతసమాధి

శాంకరభాష్యమ్—

యస్తాత్మా సమాహితాంతఃకరణ స్సర్వత్ర సమదర్శన స్సర్వేషు బ్రహ్మాదిస్థావరాంతేషు విషమేషు సర్వభూతేషు సమం నిర్విశేషం బ్రహ్మాత్మైకత్వవిశేషం దర్శనం జ్ఞానం యస్య స సర్వత్ర సమదర్శనః ।
।౨౯।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ములయందును, సర్వభూతములయందును నిర్విశేషబ్రహ్మాత్మైకత్వదర్శియై, తనను (ఆత్మను) సర్వభూతములయం దున్న దానినిగను, సర్వభూతములను తనయందు (ఆత్మయందు) ఉన్నవాటినిగను చూచుచున్నాడు.
।౨౯।

యున్నచో నిరుద్ధసర్వవృత్తికమై యంతఃకరణసత్త్వ ముపశాంతమగుటవలన సమభవింపదు. ఇదియే సంప్రజ్ఞాతాసంప్రజ్ఞాతసమాధులకు గల విశేషము. సాక్షియందు కల్పితము. సాక్ష్యము, అనృతము కాన సాక్ష్యము లేదు. కేవల సాక్షియే పరమార్థసత్యము కలదు. అనునదియే విచారము. రెండవయుపాయము. ఆ రెంటిలో యోగమనెడి యుపాయమును ప్రపంచపరమార్థతావాదులగు హైరణ్యగర్భులు పొందిరి. వారలకు పరమార్థమగు చిత్తము యొక్క యదర్శనముచే సాక్షి దర్శనమునందు నిరోధముకంటె యతిరిక్తమగు యుపాయము సంభవింపనందున హైరణ్యగర్భాదులు ప్రథమోపాయమునే పొందిరి. శ్రీమచ్ఛంకరభగవత్పూజ్యపాదమతోపజీవులు, ఔపనిషదులు అగు ప్రపంచానృతత్వవాదులు రెండవయుపాయమునే పొందిరి. వారల కధిష్ఠానదార్ఢ్య మున్నచో యధిష్ఠానమునందు కల్పితము బాధితము నగు చిత్తదృశ్యము యొక్కయు, యదర్శన మనాయాసముగనే యుపపన్నమగుననియు, కనుకనే భగవత్పూజ్యపాదులు యెచటను బ్రహ్మవేత్తలకు యోగాపేక్షను చెప్పియుండలేదు. కాన ఔపనిషదులగు పరమహంసలు శ్రితమగు వేదాంతవిచారమునందే గురుసమీపమున కేగి బ్రహ్మ సాక్షాత్కారముకొరకె ప్రవర్తించుచుండిరి. విచారముచేతనే చిత్తదోషము నిరాకృతమగుటచే యోగమన్యథాసిద్ధము (వ్యర్థము) అని యోగమునందు ప్రవర్తించుట లేదు. ఇక యధికముగ చెప్పుట చాలును.
।౨౯।

శంకరానందీయము:— యోగమునకు ఫలము ప్రతిబద్ధముకాని ఆత్మైకత్వదర్శనము, ఆత్మానందానుభూతియు అనునవి రెండు. అందు క్రమము వివక్షచేయక రెంటికి ఆత్మానందానుభూతియే ఫలముగ చూపబడెను. ఇపుడు సర్వసంసారదుఃఖనిర్మూలన కారణమగు ఆత్మైకత్వదర్శనము "సర్వభూతస్థం" అను శ్లోకముచే చెప్పబడుచుండెను. పురుషుని పరమపురుషార్థముతో సమకూర్చునది యోగ మన బడును. బహుజన్మకృతపుణ్యపుంజపరిపాకమువలన జనించిన ప్రత్యగ్దర్శనము, యేది యుండిన పురుషునకు మోక్షము సంభవించునో అట్టి సమ్యగ్దర్శనముచేతనే కూడికొనిన యంతఃకరణము కలవాడు. బ్రహ్మాకారాకారితాంతఃకరణము కలవాడు కనుకనే "సమదర్శనః" సమభావాపన్నము. విశేషగ్రహణనిర్ముక్తము చిరకాల యోగాభ్యాసవశము నంతట సన్మాత్రగ్రహణశీలమయిన దర్శనముకల బ్రహ్మవిత్తముడు అధిష్ఠానాగ్రహణదోషముచే పృథక్సత్త కలవిగ ప్రతీయమానములైన యవ్యాకృతాదులు, బ్రహ్మాదిస్తంబ పర్యంతముకలవో అట్టి సర్వభూతములయందు బ్రహ్మాండమునందు సూర్యునివలె గృహమునందు దీపమువలె, ఘటాదులయందాకాశమువలె అవికారస్వరూపముగ నుండువాడు కాన సర్వభూతస్థుడు. అట్టి యాత్మను ఈ కార్యకరణసంఘాతమునందు దేహేంద్రియ ప్రాణమనోబుద్ధ్యాదులకు తద్ధర్మతత్కార్యత దవస్థలకున్ను సర్వప్రకాశకముగ అహమర్థముగ నిరభిమానముచే నేను యుంటిని. అట్లే సర్వభూతములయందును భూత తదవస్థా తద్ధర్మ తత్కార్యములకు ప్రకాశకముగ, అహమర్థముగ [illegible] నేనే ఏకరూపముగు చైతన్యస్వరూపముచే యున్నాను. అను అంతట [illegible] యమభూతిచే [illegible] తనస్థితిని యంతట నిశ్చయించి

సర్వభూతములయందు ప్రత్యగ్రూపముచే నుండునట్టి యొక్కటియే యగు స్వరూపమగు యాత్మను చూచును. (లెస్సగ యనుభవించును.) ఇట్లు సర్వభూతములయందాత్మైకత్వమును తెలిసికొని బాహ్యనిర్వికల్పసమాధినిష్ఠచే నిష్పన్నమైన యధిష్ఠాన యాథాత్మ్య విజ్ఞానము యొక్క బలముచే పరిపూర్ణము, సచ్చిదానందైకరసము, నిర్వికల్పము, నిరాకారము, నిర్విశేషము నగు స్వస్వరూపమునందు అవ్యాకృతము మొదలు స్థూలాంతమగు కార్యములతోగూడిన సర్వభూతములను యాత్మమాత్రములుగనే చూచును. యెట్లధిష్ఠాన వివేకవిజ్ఞానముచే ఘటశరావాదులను మృణ్మాత్రములుగను, జలతరంగఫేనబుద్బుదాదులను మరుప్రదేశముగను, సర్పశిరఉరఃపుచ్ఛాదులను, రజ్జుమాత్రములుగను వివేకముకల పురుషుడు చూచునో అట్లే బ్రహ్మవేత్తయు యోగానుష్ఠానముచే జనించిన యప్రతిబద్ధాద్వైతాత్మవిజ్ఞానబలముచే అధిష్ఠానాజ్ఞానమువలన కల్పితమైన సర్వభూతములను "అహమేవేదం సర్వం" అని సర్వము నాత్మస్వరూపముగనే సాక్షాత్తు యనుభవించుచున్నాడు. ఆ భూతములకు తనకంటె వేరుసత్తను చూడడు. ఇట్లాధారాధేయోభయస్వరూపముగ ప్రతీతము నిత్యశుద్ధబుద్ధ ముక్తస్వభావము, అద్వితీయము, నిష్కలము, నిష్క్రియము, శాంతము, అనంతము, అపారసుఖస్వరూపము, సర్వసంసారదుఃఖనిర్ముక్తము నగు నాత్మను చూచుచున్నాడు కాన "నీ దర్శనమే ముక్తికి పరమకారణము, అని సూచించబడెను. యోగముకాని, సాంఖ్యముకాని, కర్మకాని, స్తోత్రమంత్ర జపాదికముకాని ముక్తికి పరమకారణములు కావు. ఈవిషయమునే "సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని । సంపశ్యన్ బ్రహ్మ పరమం యాతి నాన్యేన హేతునా" అను శ్రుతియు బోధించుచున్నది. ఈ చెప్పుటచే సంసారసాగర నిమగ్నాత్మోద్ధరణనిమిత్తము విదేహకైవల్యార్థి యగు ముముక్షువు అవశ్యము సమాధి నాశ్రయింపవలెను. ॥౨౯॥

నీలకంఠీయము:— సంప్రజ్ఞాతసమాధియని, అసంప్రజ్ఞాతసమాధియని యోగము రెండువిధములు. అట్టి రెండువిధములగు యోగములకు 'సర్వభూతస్థం' అను శ్లోకముచే ఫలమును చెప్పుచుండెను. 'సోపాధిర్నిరుపాధిశ్చ ద్వేధా బ్రహ్మవిదుచ్యతే । సోపాధికస్స్యాత్సర్వాత్మా నిరుపాఖ్యోఽనుపాధికః' సోపాధియని (సంప్రజ్ఞాతమని) నిరుపాధియని (అసంప్రజ్ఞాతమనియు) రెండువిధములు. అట్టి రెండువిధములగు సమాధులభేదముచే బ్రహ్మవేత్తలుగూడ రెండువిధములు. సంప్రజ్ఞాతసమాధినిష్ఠుడగు బ్రహ్మవేత్త సర్వాత్మ యగును. అసంప్రజ్ఞాతసమాధినిష్ఠుడగు బ్రహ్మవేత్త నిరుపాఖ్య శుద్ధబ్రహ్మస్వరూపుడు అని వార్తికమునందు చెప్పబడిన విధమున సంప్రజ్ఞాతసమాధియందు యోగి సర్వాత్మస్వరూపము ననుభవించువాడై సర్వభూతములయం దుపాదానస్వరూపముచే నిమిడియున్న యాత్మస్వరూపమును చూచును. అట్లే యసంప్రజ్ఞాత సమాధియందు యోగి యోగముచే సమాహితమైన యాత్మకలవాడై రజ్జువు నందధ్యస్తమైన సర్పాదికము రజ్జువునం దేకత్వమును పొందినట్లు తెలిసికొనినవిధమున బ్రహ్మాదిస్తంబ పర్యంత నిఖిల భూతము లాత్మయం దధ్యస్తమై యాత్మయందే యేకత్వమును పొందినవాటినిగ దెలిసికొనును. ఇట్టి యోగి సమాధినుండి లేచిన యవస్థను "సర్వత్రసమదర్శనః" అను వాక్యముచే చెప్పుచుండెను. బ్రహ్మాదిస్తంబపర్యంతభూతములయందునిర్విశేషబ్రహ్మాత్మైకత్వమును చూచునట్టివాడు. ఈవిషయమునే "యస్తు సర్వాణిభూతా న్యాత్మ న్యేవానుపశ్యతి । సర్వభూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే ॥ సర్వ స్యాత్మా భవతి ॥ బ్రహ్మదాశా బ్రహ్మదాసా బ్రహ్మే మే కితవా ఉత ।" ఇత్యాది శ్రుతులు బోధించుచున్నవి.

—• పూర్వపక్షము •—

ఎవడు యోగము కలవాడో, లేక అంతటను బ్రహ్మాత్మైక్యమును చూచువాడో అట్టి వారిరువు రాత్మను తెలిసికొనెదరు కాన యోగియు సమదర్శియు యాత్మను తెలిసికొనుటయం దధికారులు. ఎట్లు చిత్తవృత్తినిరోధరూపమగు యోగ మాత్మసాక్షాత్కారహేతువో అట్లే జడప్రపంచవివేకపూర్వకముగ సర్వానుస్యూతచైతన్యపృథక్కరణము కూడ స్వతంత్రముగనే ఆత్మసాక్షాత్కారహేతువుకాని యోగము నపేక్షింపదు. అని కొందరు చెప్పెదరు.

గీ॥ యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ।
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ॥ ॥30॥

పదవిభాగము:— యః - మాం - పశ్యతి - సర్వత్ర - సర్వం - చ - మయి - పశ్యతి - తస్య - అహం - న - ప్రణశ్యామి - సః - చ - మే - న - ప్రణశ్యతి । ॥30॥

ప్రతిపదార్థము:— యః = ఎవడు; సర్వత్ర = సర్వభూతములయందు; మాం = సర్వాత్మనగు నన్నును; (వాసుదేవుని) పశ్యతి = చూచుచున్నాడో; సర్వం చ = బ్రహ్మాదిసర్వభూతజాలమును; మయి = సర్వాత్మనగు నాయందు; పశ్యతి = చూచుచున్నాడో; తస్య = అట్టి యాత్మైకత్వదర్శియగు వానికి; అహం = ఈశ్వరరూపుడనగు నేను; న ప్రణశ్యామి = నశింపను; (పరోక్షభావమును పొందను) స చ = అట్టి విద్వాంసుడును; మే = నాకు; న ప్రణశ్యతి = ప్రణాశమును పొందడు. (పరోక్షభావమును పొందడు.) ॥30॥

—• సిద్ధాంతము •—

"సమాహితో భూత్వాఽత్మన్యే వాత్మానం పశ్యతి" తతస్తు తం పశ్యతి నిష్కలం ధ్యాయమానః" ఇత్యాదిశ్రుతులు సమాధి, ధ్యానముల కపరపర్యాయమగు యోగమే యాత్మదర్శనమునందు కారణమని బోధించుచున్నవి. మఱియు "తత్కారణం సాంఖ్యయోగాభిపన్నం విజ్ఞాయ మేతాం యోగవిధిం చ కృత్స్నం" అను స్థలమున "సాంఖ్యయోగాభిపన్నం" అనియు "యోగవిధిం" అనియు చెప్పుట స్పష్టముగ చెప్పుటవలన లింగమనెడి ప్రమాణమువలన జ్ఞానయోగములకు సముచ్చయ మవగతము. కాన నెవడు యోగియో, ఎవఁడు సమదర్శియో వారిరువు రాత్మను తెలిసికొనుట కధికారులు కాన నాత్మసాక్షాత్కారమును కూర్చి యోగము, సమదర్శిత్వము స్వతంత్రముగనే కారణము లనెడి మతము తొలిగింపబడెను.

సోపాధికమగు భ్రమ యుపాయనివృత్తి కానిదే నివర్తింపదు. కాన యుక్తివలన కలిగెడి వివేకమాత్రమువలన దృగ్జడరూపమగు దేహాత్మలయొక్క శ్రుతిసిద్ధమగు పృథక్కరణము సంభవింపదు. అట్లగుచో నుపాధిభూతమగు దర్పణాదుల నివృత్తి లేకున్నను ప్రతిబింబాముల భ్రమనివర్తించెడిని అట్లు నివర్తించుట లేదని యాశయము. యోగములేనిదే యధిష్ఠాన జ్ఞానము సంభవించనందున యధిష్ఠానజ్ఞానము దృఢముగ నుండిన నధిష్ఠానమునందు కల్పితమగు చిత్తముయొక్కయు, చిత్తదృశ్యములయొక్కయు యదర్శనమనాయాసముగ సంభవించును. అనెడి మతము తొలగింపబడెను. స్త్రీ స్త్రీసుఖమును తెలిసికొనునట్లు బ్రహ్మము స్వసంవేద్యము. జాత్యంధుడు ఘటాదులను తెలిసికొననట్లు యోగరహితుఁడట్టి బ్రహ్మమును తెలిసికొనలేడని దక్షుఁడు "స్వసంవేద్యం హి తద్బ్రహ్మ కుమారీ స్త్రీసుఖం యథా । అయోగీ నైవ జానాతి జాత్యంధో హి యథా ఘటమ్" అను వాక్యముచే స్పష్టముగ జెప్పియుండెను.

భగవద్భాష్యమునందెచటను బ్రహ్మవేత్తకు యోగాపేక్ష కలదని చెప్పియుండలేదని కొందరు ప్రశ్నించెదరు. "అథాతో బ్రహ్మ జిజ్ఞాసా" అను సూత్రమునందుగల "అథ" అను శబ్దముచే సూచితమగు ముముక్షువునకు విశేషణమగు సాధనచతుష్టయమునం దంతర్గతమగు శమాద్యుపేత సమాధిని గుర్తెరుగక నటుల చెప్పుచుండిరి కాని మఱియేమియు కాదని తెలిసికొనెదరు గాక "ద్వౌక్రమౌ" ఆత్మను తెలిసికొనుట యందు రెండు మార్గములని బోధించు వసిష్ఠవాక్యము పరస్పరమపేక్షలేనిదే సమదర్శిత్వము, యోగము అను రెండు మార్గములని వ్యాఖ్యానించినచో "నాన్యః పంథా విద్యతేఽయనాయ" మోక్షమునకు ఆత్మజ్ఞానముకన్న మఱియొక మార్గము లేదను శ్రుతికి విరోధము ప్రాప్తించును కాన నా వసిష్ఠవాక్యము ప్రవృత్తిక్రమభేదపరమని (జ్ఞానక్రమభేదము బోధించునని) పూర్వమునందే మాచే వ్యాఖ్యానింపబడెను. మఱియు యోగప్రకరణమునందు యోగానపేక్షమార్గాంతర ప్రతిపాదన మసంగతము. అట్టి మార్గాంతర సూచకమగు శబ్దమేదియు యిచట కానరాదు. అట్టి శబ్దము "సమదర్శనః" అనునది కలదన్నను 'యో వా సమదర్శనః' అని లేని "వా" అనుశబ్దము నధ్యాహారముచేయుటయు నసంగతమే.

శాంకరభాష్యమ్.—

ఏతస్యాత్మైకత్వదర్శనస్య ఫలముచ్యతే—యో మాం పశ్యతి వాసుదేవం సర్వస్యాత్మానం సర్వత్ర సర్వేషు భూతేషు సర్వం చ బ్రహ్మాదిభూతజాతం మయి సర్వాత్మని పశ్యతి తస్యైవ మాత్మైకత్వ దర్శినోఽహ మీశ్వరో న ప్రణశ్యామి నపరోక్షతాం గమిష్యామి। స చ మే న ప్రణశ్యతి స చ విద్వాన్మమ వాసుదేవస్య న ప్రణశ్యతి నపరోక్షీభవతి। తస్య చ మమ చైకాత్మకత్వాత్ స్వాత్మా హి నామాత్మనః ప్రియ ఏవ భవతి యస్మాచ్చాహమేవ సర్వాత్మైకత్వదర్శీ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈ యాత్మైకత్వదర్శనమునకు ఫలమును జెప్పుచున్నాడు — ఎవడు సర్వమునకు నాత్మస్వరూపుడ నగు నన్ను (వాసుదేవుని) సర్వభూతములయందుచూచునో, మరియు బ్రహ్మాదిస్తంబపర్యంతమగు సర్వమును సర్వాత్మ నగు నాయందు జూచునో అట్టి బ్రహ్మవేత్త నాకు పరోక్షుడు కాడు. వానికి నేనును పరోక్షుడను కాను. ఏమన: అట్టి బ్రహ్మవేత్తకును నాకును ఆత్మైకత్వమే యందులకు కారణము. తన యాత్మ తనకు ప్రియముకదా! ।30।

—. ౬వ అధ్యాయము 30 శ్లోకవ్యాఖ్యావిశేషములు .—

మధుసూదనసరస్వతీయము:—ఇట్లు శుద్ధమగు త్వం పదార్థమును నిరూపించి శుద్ధమగు తత్పదార్థమును "యోమాం" అను శ్లోకముచే నిరూపించుచుండెను.

ఏ యోగి— ఈశ్వరుడు, అశేషప్రపంచకారణ మాయోపాధికుడ నగు నన్ను ఉపాధివివేకముచే నిఖిలప్రపంచమునందు సద్రూపముచేతను, స్ఫురణరూపముచేతను అనుస్యూతుడనుగను, సర్వోపాధివినిర్ముక్తునిగను, పరమార్థసత్యముగను, ఆనందఘనునిగను, అనంతునిగను, యోగజప్రత్యక్షముచే సాక్షాత్కరింప జేసుకొనునో, అట్లే సర్వప్రపంచమును మాయచే నాయందు దారోపితమై నాకంటె వేరుగ మృషాత్వముచే చూచునో అట్టి వివేకదర్శికి తత్పదార్థము భగవంతుడ నగు నేను "న ప్రణశ్యామి" "ఈశ్వరుడనువాడు నాకంటె వేరుగ కలడు" అను పరోక్షజ్ఞానవిషయుడను కాను. మరేమనిన యోగజాపరోక్ష విషయుడ నగుదును. విచారింప తత్త్వమస్యాదివాక్యజన్యాపరోక్షజ్ఞాన విషయత్వము త్వం పదార్థాభేదముగనే సంభవించును. అయినను కేవల తత్పదార్థమునకు యోగజన్యాపరోక్షజ్ఞానవిషయత్వ ముపపన్నమే యగును. ఇట్లు యోగజప్రత్యక్షముచే నన్ను పరోక్షముగ జేసుకొను యోగియు "మే న ప్రణశ్యతి" నాకు పరోక్షుడు కాడు. అట్టి విద్వాంసుడు నాయాత్మస్వరూపుడై నా కతిప్రియు డగుటవలన "యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజా మ్యహం" అను భగవదుక్తి వలన యెల్లప్పుడు నా యపరోక్షజ్ఞానగోచరుడగును. అట్లే శరశయ్యాస్థ భీష్మధ్యానము ధర్మరాజును కూర్చి శ్రీకృష్ణపరమాత్మచే చెప్పబడెను.

అవిద్వాంసుడన్నవో సా త్మస్వరూపమైయున్నను భగవంతుని చూడడు. అందువలన భగవంతుడును [illegible] ను యట్టి యవిద్వాంసుని చూడడు. "స ఏన మవిదితో న భునక్తి" అను శ్రుతియు నై విషయ [illegible] చుచున్నది [illegible] డన్నవో యెల్లప్పుడు సన్నిహితుడై భగవదనుగ్రహ ప్రాప్తు డగును ।30।

శంకరానందీయము:— చెప్పినవిధమున స్వాత్మకు సర్వభూతస్థత్వమును, సర్వభూతాధారత్వమును బ్రహ్మవేత్తకు, తనకు స్వరూపముచే నైకట్యమును బోధించుటకొరకు తనకును సర్వభూతస్థత్వమును, సర్వభూతాధివాసత్వమును సూచించు నట్లే యీశ్వరునికి తనకు స్వరూపముచే నేకత్వమునే యవిచ్ఛిన్న వృత్తిచే చూచుచున్న బ్రహ్మవిద్వరునకు యట్టి దర్శనమునకు ఫలము 'యః' అను శ్లోకముచే బోధించుచుండెను.

చెప్పబడిన సాధనసంపత్తిచే యే యోగారూఢుడగు బ్రహ్మవిద్వతి సచ్చిదానందైకరసస్వరూపమగు పరబ్రహ్మమును బ్రహ్మాదిస్తంబపర్యంత భూతములయందు ప్రత్యగాత్మస్వరూపముగ నుండిన వానినిగ తెలుసుకొనునో అట్లే చెప్పబడిన లక్షణములుకల పరబ్రహ్మస్వరూపుడగు నాయందే అవ్యాకృతాది స్థూలాంత నిఖిలజగత్తు యాకాశమునందు గంధర్వనగరమువలె యాభాసమాత్రము, సత్తారహితము, అని చూచునో అట్టివానికి నాకు నియతమగు సర్వభూతస్థత్వ సర్వాధారత్వ లక్షణములచేతను, శ్రుతి యుక్తిబలమువలనను స్వరూపముచే నేకత్వమునే యెల్లప్పుడు చూచు బ్రహ్మవిత్తమునకు సచ్చిదానందైకరసమగు పరబ్రహ్మస్వరూపమైన నేను "న ప్రణశ్యామి" వృత్తి కవిషయుడను కాను. మరేమనిన? అట్టివాడు నిలుచుండినను, నడచుచుండినను, కూర్చుండినను, పరుండినను, నేత్రములు తెరచినను, మూసినను, భుజించుచుండినను యథేచ్ఛగనుండినను అట్టివాని బుద్ధివృత్తికి యెల్లప్పుడు చక్షుస్సునకు రూపమువలె పరమానందమును సమకూర్చువాడనై విషయుడ నగుదును.

ఎట్లు ఘటము తనను చూచువానికి స్వయముగ, వేరయియే విషయమగునో అట్లే బ్రహ్మయు యంతటను బ్రహ్మమునే చూచు బ్రహ్మవేత్తకు స్వయముగ భిన్నమయియే విషయ మగునా? అట్లగుచో "ఉదర మంతరం కురుతే అథ తస్య భయం భవతి" అను శ్రుతివలన భేదదృష్టికలవానికి మోక్షము లేక పోవలయును. కాన భేదదృష్టిని వదలివేయుటకు "న చ" అని చెప్పుచుండెను.

ఆ బ్రహ్మవేత్తయు చిదేకరసము, నిర్విశేషము, బ్రహ్మస్వరూపము అగు నాకు "న ప్రణశ్యతి" విద్వాంసునకు ప్రణాశమనగ అనాత్మతాదాత్మ్యాపత్తియే. ఎట్లు పురుషునకు వైధర్మ్యాపత్తి నరకాద్యనర్థ హేతువగునో అట్లే బ్రహ్మవేత్తకు విపరీతభావనాపత్తియే జన్మాద్యనర్థమునందు హేతువు. కాన నిట్టి బ్రహ్మవేత్తయే యనాత్మ యందాత్మభావమును చేయడు. మరేమనిన? దేవదత్తుడు స్వదేహమునందువలె బ్రహ్మవేత్త "బ్రహ్మైవాహం" అని స్వస్వరూపముచే విషయ మొనరించుకొనిన నిర్విశేషపరబ్రహ్మము నందే యెల్లప్పుడు "అహం" అను వృత్తిచే నుండును. ॥30॥

పీలకంఠీయము:— ఈయాత్మైకత్వదర్శనమునకు కూడ ఫలమును "యోమాం" అనుశ్లోకముచే చెప్పుచుండెను. ఈశ్లోకమునందుగల అస్మచ్ఛబ్దము ప్రత్యగాత్మపరము. ఏ యోగి బ్రహ్మాదిస్తంబపర్యంత భూతములయం దాత్మస్వరూపమును చూచునో బ్రహ్మాదిస్తంబపర్యంత భూతముల నాత్మయందు చూచునో అట్టి యోగికి సకృత్తు నష్టమైన మూలాజ్ఞానము తిరిగి సంభవించనందున జ్ఞాతమగు నాత్మతిరిగి తిరోహితుడు కాడు. బుద్ధితత్త్వ పక్షపాతి యగుటవలన శుక్తిరూప్యమువలె బ్రహ్మమునం దధ్యస్తమైన కార్య కరణ సంఘాతాభిమానిచే తదభిమాన పరిత్యాగపూర్వకముగ జ్ఞాతము, స్వాధిష్ఠానము అగు బ్రహ్మము తిరోహితము కాకుండు గాక. బ్రహ్మదృష్టిచే ముక్తజీవునకు నిరన్వయోచ్ఛేదము సంభవించునను శంకను "సచ మే న ప్రణశ్యతి" అను వాక్యముచే తొలిగించుచుండెను. ఆ విద్వాంసుడు నా స్వరూపుడే కాన నాకును తిరోహితుండా విద్వాంసుడు కాడు. విద్వాంసుడు నాయం దధ్యస్తమైనను, నావికారమైనను నిరన్వయోచ్ఛేదము (స్వరూపదర్శనము, లేక స్వరూపానాశము సంభవించెడిని. అట్లు కాక విద్వాంసుడు నా స్వరూపుండే. ఈ విషయమునే "తత్త్వమసి" "అహంబ్రహ్మాస్మి" "అయమాత్మా బ్రహ్మ" ఇత్యాది మహావాక్యములు బోధించుచున్నవి. విద్వాంసుడు నా స్వరూపుడే యగుటవలన నిరన్వయోచ్ఛేదము ప్రాప్తింపదు. "సచమే నప్రణశ్యతి" అని చెప్పుట యుక్తమే. ॥30॥

గీ॥ సర్వభూతస్థితం యో మాం భజ త్యేకత్వ మాస్థితః ।
సర్వథా వర్తమానోపి స యోగీ మయి వర్తతే ॥ ॥౩౧॥

పదవిభాగము:— సర్వభూతస్థితం– యః– మాం– భజతి– ఏకత్వం– ఆస్థితః– సర్వథా– వర్తమానః– అపి– సః– యోగీ– మయి– వర్తతే । ॥౩౧॥

ప్రతిపదార్థము:— యః = ఎవడు; ఏకత్వం = స్వాత్మాభేదమును; ఆస్థితః = పొందినవాడై; సర్వభూతస్థితం = సర్వభూతములయం దున్న; మాం = నన్ను; భజతి = పొందుచున్నాడో; (చూచుచున్నాడో) సః = అట్టి; యోగీ = యోగి; సర్వథావర్తమానోపి = స్వైరప్రవృత్తితోనేవిధముగనున్నవాడైనను; మయి = నాయందు; వర్తతే = ఉంటున్నాడు. ॥౩౧॥

— ♦ ౬వ అధ్యాయము — ౩౧ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ఇట్లు త్వంపదార్థము, తత్పదార్థము అను శుద్ధమును నిరూపించి "తత్త్వమసి" అను వాక్యార్థమును "సర్వభూతస్థితం" అనుదానిచే నిరూపించుచుండెను.

సర్వభూతములయం దధిష్ఠానరూపముగ నున్నట్టి అనగా సర్వానుస్యూతసన్మాత్రస్వరూపము, తత్పదలక్ష్యము ఈశ్వరుడు అగు నన్ను త్వంపదలక్ష్యమగు తనతోకూడ నత్యంతాభేదమును పొందించినవాడై అనగా ఘటాకాశము ఉపాధియగు ఘటనిరాకరణమొనర్చి మహాకాశమే యని నిశ్చయించినటుల తత్త్వంపదార్థోపాధి నిరాకరణముచే నిశ్చయించుచు "అహం బ్రహ్మాస్మి" అని వేదాంతవాక్యజన్య తత్త్వసాక్షాత్కారముచే నెవడు నన్నపరోక్షముగ జేసుకొనునో యట్టివా డవిద్యాతత్కార్యనివృత్తిచే జీవన్ముక్తుడై కృతకృత్యుడే యగును.

ఎంతవరకట్టివానికి బాధితానువృత్తిచే శరీరాది దర్శన మనువర్తించునో యంతవరకు ప్రారబ్ధకర్మప్రాబల్యమున యాజ్ఞవల్క్యాదులవలె సర్వకర్మత్యాగముచేతగాని, జనకాదులవలె విహితకర్మచేతగాని, దత్తాత్రేయాదులవలె ప్రతిషిద్ధ కర్మచేగాని, యేదోయొక రూపముచే నుండినను (వ్యవహరించుచుండినను) ఆ యోగి "బ్రహ్మాహ మస్మి" అను జ్ఞానముకలవాడు పరమాత్మయందే యభేదముగ నుంటున్నవాడు. ఏవిధముగనైన యతికి మోక్షమును గూర్చి సంశయము లేదు. "తస్య హ న దేవాశ్చ నాభూత్యా ఈశత ఆత్మా హ్యేషాం సంభవతి" మహాప్రభావముగల దేవతలుగూడ యట్టి యాత్మదర్శికి మోక్షము ప్రాప్తింపకుండగ జేయుటకు సమర్థులు కారు. ఇతర క్షుద్రులు సమర్థులు కారని చెప్పనవసరము లేదు. అను శ్రుతియు బోధించుచున్నది. నిషిద్ధకర్మయందు ప్రవర్తకమగు రాగద్వేషములు బ్రహ్మవేత్తకు సంభవింపవందున బ్రహ్మవేత్త నిషిద్ధకర్మల నెంతమాత్రము చేయడు. అయినను దత్తాత్రేయాది దృష్టాంతము ననుసరించి కొందరు బ్రహ్మవేత్తకు కూడ నిషిద్ధకర్మాచరణము సంభవించునను వాదమును "తుష్యతు దుర్జనః" అను న్యాయముచే నంగీకరించి జ్ఞానస్తుత్యర్థమై "సర్వథావర్తమానోఽపి" "హత్వాపి స ఇమాం ల్లోకాన్నహన్తి న నిబధ్యతే" అనువాక్యమువలె ఇదికూడ చెప్పబడెను.

శంకరానందీయము:— అంతట బ్రహ్మమాత్రత్వము నవగహించునట్టిన్ని యోగానుష్ఠానమువలన జనించు సమ్యగ్దర్శనమునకు ఫలమును, యెల్లపుడు సర్వత్ర బ్రహ్మదర్శనమును బ్రహ్మమునందే యాత్మత్వదర్శనమును యెల్లపుడు బ్రహ్మానందానుభూతిని సూచించి యిపుడట్టి లక్షణములుకల బ్రహ్మవిత్తముడు తన ప్రారబ్ధానురూపముగ దేహము నానావిధ ధర్మములు కలదైనను తాను తన జ్ఞాననిష్ఠచేతనే యున్నవాడై ముక్తిని పొందగలడని "సర్వభూతస్థితం" అను శ్లోకముచే చెప్పుచుండెను.

"ఏకమేవాద్వితీయం బ్రహ్మ నేహ నానాస్తి కించన । సర్వం హ్యేతద్బ్రహ్మ । అయమాత్మా బ్రహ్మ । అహం బ్రహ్మాస్మి" ఇత్యాది శ్రుత్యర్థ విచారసముత్థ జ్ఞానబలముచేతను, యోగానుష్ఠానసముత్పన్న ధ్యానభూతిబలముచేతను యేకత్వము పొందినవాడై 'సర్వమిదమహంచ బ్రహ్మైవ' (ఈసర్వప్రపంచము నేనే

శాంకరభాష్యమ్:—

ఇత్యేతత్పూర్వశ్లోకార్థం సమ్యగ్దర్శన మనూద్య తత్ఫలం మోక్షోఽభిధీయతే। సర్వథా సర్వప్రకారై ర్వర్తమానోపి సమ్యగ్దర్శీ యోగీ మయి వైష్ణవే పరమే పదే వర్తతే నిత్యముక్త ఏవ స న మోక్షం ప్రతి కేనచిత్ప్రతిబధ్యత ఇత్యర్థః ॥ ॥౩౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పూర్వశ్లోకార్థమైన సమ్యగ్దర్శనము నీశ్లోకపూర్వార్ధముచే ననువదించి, ఆసమ్యగ్దర్శన ఫలమగు మోక్షమును చెప్పుచున్నాడు— ఎవడు స్వాత్మాభేదముతో నన్ను పొందుచున్నాడో అట్టియోగి— రాగాదిరహితుడు, యమనియమాదిసంస్కారవంతుడు నగును. గాన వానికి స్వైరప్రవృత్తి సంభవింపనే సంభవింపదు. ఒకవేళ స్వైరప్రవృత్తి యథాప్రారబ్ధముగ సంభవించినను జ్ఞానోత్పత్తిపర్యంతమే శాస్త్రనియమము గాన అట్టివాడేవిధముగ నున్నను, సర్వవ్యాపకమగు పరమపదము నందుచున్నాడు. (అనగానట్టి సమ్యగ్దర్శి నిత్యముక్తుడే యగును. మోక్షవిషయమై దేనిచేతను ప్రతిబంధింపబడడని యర్థము) ॥౩౧॥

బ్రహ్మస్వరూపమే) అని యెల్లవు డేకత్వమును పొందినవాడై "సర్వం బ్రహ్మైవ" అను దృఢనిశ్చయయుక్తుడై యేబ్రహ్మవేత్తయగు యతి— అయఃపిండమున అంతర్బహిః ప్రదేశములయందు వ్యాపించియున్న యగ్నివలె మహదాది స్థూలపర్యన్త సర్వభూతజాతమును బహిరంతఃప్రదేశములయందు యెల్లవు డేకరూపముగ నుండువాడు సర్వభూతస్థుడని యనుపించుకొనును. అట్టి నిర్విశేషము, పరబ్రహ్మము నగు నన్ను "శ్రుతి" "బ్రహ్మైవాహ మస్మి" అను ప్రత్యగ్దృష్టిచే దనను నన్నుగ సాక్షాత్తు తెలిసికొని నా భావము నెవడు పొందునో అట్టిమద్భావమును పొంది బ్రహ్మవేత్త యన్నివిధములచే నుండువాడైనను అనగా స్వప్రారబ్ధానుసారముగ వివిధచేష్టావత్తగు దేహచేష్టచేత లోకదృష్టిచే బాలునివలె, మూఢునివలె, ఉన్మత్తునివలె, శిష్టునివలె, అశిష్టునివలె కనబడుచున్నను తవదృష్టిచే నిర్వికార బ్రహ్మస్వరూపముగ నున్న బ్రహ్మవిత్తముడు యీశరీరము పతితమైయుండ (నశించినదైయుండ) నాస్వరూపముగ నాయందే యుండును. లేక "మయి" అనునది తృతీయార్థము ప్రయుక్తము. బ్రహ్మస్వరూపముగ నుండును. విదేహముక్తిని పొందునని యర్థము. ॥౪౦॥

పరమార్థప్రప:— అనంతరము సర్వదృశ్యజాతమును ఆత్మాకారముగ చూచునని "సర్వభూతస్థితం" అను దానిచే చెప్పుచుండెను.

ఎవడు సర్వభూతాకారముగ నున్న నన్ను ఏకత్వమును పొందినవాడై యనువర్తించునో అట్టివాడు నామరూపాకారముగ నున్నవాడైనను "మయివర్తతే" నాయాకారుడగుచున్నాడు. ఈవిషయమునే "యస్మిన్సర్వాణి భూతా న్యాత్మైవాభూ ద్విజానతః తత్ర కో మోహః క శ్శోక ఏకత్వ మనుపశ్యతః" భాష్యమ్— విజ్ఞానముకల ఏపురుషునకు పంచభూతాత్మకమగు నిఖిలప్రపంచము ఆత్మస్వరూపమే యయ్యెనో, అనగా భూతభావన లేకపోవుటచే యాత్మాకారమే యయ్యెనో, అట్టి యద్వైతజ్ఞానము కలవానికి మాయావిలాసరూపమగు యజ్ఞాన మెచ్చట? అట్లే మాయావిలాసరూపమగు యజ్ఞానమువలన ప్రాప్తించెడి శోకము దేనివలన? దేనివలనను యట్టి యజ్ఞానము, అట్టి యజ్ఞానమువలన ప్రాప్తించు శోకము ప్రాప్తింపదని యర్థము. ॥౪౦॥

పీఠకంఠీయము:— సర్వాత్మైకత్వదర్శి నారూపమే. కాన వానికి మోక్షము ప్రాప్తించుటయం దేప్రతిబంధకమూ సంభవింపదని "సర్వభూతస్థితం" అనుశ్లోకముచే చెప్పుచుండెను.

సర్వో··· ···రూపముచే బ్రహ్మాదిస్తంబపర్యంత సర్వభూతములయందు సత్తాస్వరూపముచేతను, మృగ··· ···చే ను యు డిన నన్ను (పరమాత్మను) జీవబ్రహ్మైకత్వము నాశ్రయించినవాడై నిర్వికల్ప

కాదు. కాన ద్వేషము యెల్లపుడు హృదయమును దహింపజేయును యేసమయమున "తనకువలె యితరు లందరికిని దుఃఖము సంభవింపకపోవుగాక" అని కరుణగాను దుఃఖము కలవారల విషయమై భావనచేయునో యట్టి సమయమున వైరాదిద్వేషము నివర్తించును. ద్వేషము నివర్తింప చిత్తము ప్రసన్న మగును. ఈ విషయమే "ప్రాణా యథాఽఽత్మనోఽభీష్టా భూతానా మపితే తథా । ఆత్మౌపమ్యేన భూతేషు దయాం కుర్వన్తి సాధవః" అను స్మృతియు బోధించుచున్నది. "ఆత్మౌపమ్యేన సర్వత్ర" అనుశ్లోకముచే శ్రీకృష్ణ పరమాత్మయు నైవిషయమునే బోధించెను. అట్లే ప్రాణులు స్వభావమువలననే పుణ్యము నమష్ఠింపరు. పాపమునైతే యనుష్ఠించెదరు. ఈ షయమునే "పుణ్యస్య ఫల మిచ్ఛన్తి పుణ్యం నేచ్ఛన్తి మానవాః । న పాపఫల మిచ్ఛన్తి పాపం కుర్వన్తి యత్నతః" (మానవులు పుణ్యముఫలమును మాత్రము కోరెదరు. పుణ్యమునుమాత్రము కోరరు. పాపఫలముమాత్రము కోరరు. ప్రయత్నముతో పాపమునుచేయుదురు) అను స్మృతియు బోధించుచున్నది. పుణ్యమాచరింపబడనిదై, పాపమాచరింపబడినదై పశ్చాత్తాపమును జనింపజేయును. ఈవిషయమునే "కిం మహగ్ం సాధు నాకరవమ్ । కి మహం పాప మకరవమ్" అను శ్రుతి బోధించుచున్నది పుణ్యపురుషులయందు ముదితను భావించినచో యా వాసనావంతుడు స్వయముగనే యప్రమత్తుడై పుణ్యకర్మయందు ప్రవర్తించును. ఈవిషయమే 'కర్మాశుక్లకృష్ణం యోగిన స్త్రివిధ మితరేషాం' ఆయోగులకు శుభకర్మమని, యశుభకర్మమని, శుభాశుభకర్మమని కర్మము మూడువిధములు. అట్లే పాప పురుషులయం దుపేక్షను భావించుచు స్వయముగ తానుకూడ యట్టి వాసన కలవాడై పాపములనుండి నివర్తించును. దానివలన పుణ్యాకరణ పాపకరణములవలన జనించు పశ్చాత్తాపము సంభవింపదు. పశ్చాత్తాపము లేమింజేసి చిత్తము ప్రసన్న మగును. ఇట్లే సుఖవంతులయందు మైత్రిని భావించు వానికి రాగమే నివర్తింపదు మరేమనిన? అసూయేర్ష్యాదులుకూడ నివర్తించును. పరగుణములయందు దోషావిష్కరణ మసూయ యనఁబడును. పరగుణములను సహింపలేకపోవుట యీర్ష్య యని యనబడును. యెపుడు మైత్రీవశమున పరసుఖము స్వీయసుఖ మగునో అపుడు పరగుణముల యందసూయాదిక మెట్లు సంభవించును? సంభవము కాదు. అట్లే దుఃఖవంతులయందు కరుణను భావించువానికి శత్రువధాదుల నాచరించు ద్వేష మెపుడు నివర్తించునో యపుడే దుఃఖత్వవిరోధియగు స్వసుఖత్వ ప్రయుక్త దర్పముకూడ నివర్తించును. ఇట్లే దోషాంతరవృత్తికూడ యూహింపనగును. వాసిష్ఠరామాయణాదులయం దీ విషయము స్పష్టముగ జెప్పబడెను. ఇట్టి తత్త్వజ్ఞానము, మనోనాశనము, వాసనాక్షయమనెడి మూడున్ను యభ్యసింపదగినవి. అందు యేదోయొక ద్వారముచే మాటిమాటికి తత్త్వానుస్మరణము తత్త్వజ్ఞానాభ్యాస మనబడును. ఈ విషయమే "తచ్చిన్తనం తత్కథన మన్యోన్యం తత్ప్రబోధనమ్ । ఏతదేకపరత్వంచ బ్రహ్మాభ్యాసం విదుర్బుధాః ॥ సర్గాదావేవ నోత్పన్నం దృశ్యం నాస్త్యేవ సర్వదా । ఇదం జగ దహం చేతి బోధాభ్యాసం విదుఃపరమ్" (తత్త్వచింతనము అన్యోన్యము తత్త్వకథనము, అన్యోన్య తత్త్వప్రబోధనము యనెడి తదేకపరత్వమునే బ్రహ్మాభ్యాసమునుగ విద్వాంసులు తెలుసుకొనుచున్నారు స్వర్గాదియందే యుత్పన్నము కాదు. యెల్లపుడు దృశ్యములేదు. ఈజగత్తు నేనే అని దానిని యుత్కృష్టమైన బోధాభ్యాసమునుగ తెలిసికొనుచున్నారు. అని చెప్పబడెను. మనోనిరోధాభ్యాసము దృశ్యాభ్యాసవిరోధి యోగాభ్యాసమే యని "అత్యన్తాభావసంపత్తౌ జ్ఞాతుర్జ్ఞేయస్య వస్తునః । యుక్త్యా శాస్త్రైర్యతన్తే యే తే ప్రత్యాభ్యాసి స్థితాః" జ్ఞాతృజ్ఞేయములయందు మిథ్యాత్వబుద్ధియే యభావసంపత్తి యనబడును. సర్వస్వరూపముచే గూడ [illegible]ప్రతీతి అత్యంతాభావసంపత్తి యనబడును. దానినిమిత్తము యోగముచేతను, శాస్త్రములచేతను యెవరు యత్నించెదరో వారును యభ్యాసులు అని చెప్పబడెను. "దృశ్యాసంభవ బోధేన రాగద్వేషాది [illegible]వీ । వృత్తి (రతి) ర్ఘనోదితా యాఽసౌ బ్రహ్మాభ్యాస స్స ఉచ్యతే" దీనిచే రాగద్వేషా[illegible] క్షీణతారూప [illegible]వాసనాక్షయాభ్యాసము చెప్పబడెను. కాన నేత తత్త్వజ్ఞానముచేతను, మనోనాశవాసనాక్షయాభ్యాసముచేత [illegible] రాగద్వేషశూన్యుడగుటచే యెవడు స్వపరదుఃఖాదులయందు సమదృష్టికలవాడో యట్టి [illegible]పరము యోగి, [illegible] [illegible]డు విషమదృష్టికలవాడో యట్టివాడు తత్త్వజ్ఞానవంతుడైనను [illegible]మ యోగియనబడును.

గీ॥ యోఽయం యోగ స్త్వయా ప్రోక్త స్సామ్యేన మధుసూదన ।
ఏతస్యాహం న పశ్యామి చంచలత్వాత్ స్థితిం స్థిరామ్ ॥ ॥33॥

పదవిభాగము:— యః - అయం - యోగః - త్వయా - ప్రోక్తః - సామ్యేన - మధుసూదన - ఏతస్య - అహం - న - పశ్యామి - చంచలత్వాత్ - స్థితిం - స్థిరామ్ । ॥33॥

ప్రతిపదార్థము:— హేమధుసూదన = ఓ శ్రీకృష్ణ; త్వయా = నీచే; యోఽయం = ఏ ఈ; యోగః = యోగము; సామ్యేన = సామ్యము తోకూడ; ఉక్తః = చెప్పబడెనో; ఏతస్య = అయీయోగమునకు; స్థిరాం = స్థిరమైన; స్థితిం = ఉనికిని; మనసః = (ఈపదమధ్యాహార్యము) మనస్సు; చంచలత్వాత్ = చంచలమైనదగుటవలన; అహం = నేను; న పశ్యామి = చూడను. ॥33॥

శాంకరభాష్యమ్:—

ఏతస్య యథోక్తస్య సమ్యగ్దర్శనలక్షణస్య యోగస్య దుఃఖసంపాద్యతా మాలక్ష్య శుశ్రూషు ర్ధ్రువం తత్ప్రాప్త్యుపాయమ్ — యోఽయం యోగం స్త్వయా ప్రోక్త స్సామ్యేన సమత్వేన హే మధుసూదన! ఏతస్య యోగస్యాహం న పశ్యామి నోపలభే చంచలత్వా న్మనసః కిం స్థిరా మచలాం స్థితిం ప్రసిద్ధ మేతత్ । ॥33॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సమ్యగ్దర్శనరూపము, పూర్వోక్తము నగు యీయోగము దుస్సంపాద్యమని యూహించి, తత్ప్రాప్త్యుపాయమును వినగోరినవాడై యర్జునుడు యిట్లు పలికెను— ఓమధుసూదనా! సమ్యక్దర్శనరూపమగు యోగమును నీవుపదేశించితివి. కాని మనస్సు స్వభావముచే చంచలమైన దగుటచే నీయోగమునకు స్థిరమైన స్థితి సంభవింప దని యూహించుచుంటిని. ॥33॥

శంకరానందీయము:— "సర్వభూతసుహృచ్ఛాంత, జ్ఞాన ముత్పద్యతే పుంసాం క్షయా త్పాపస్య కర్మణః" అనుస్మృతివలన సర్వభూత సుహృత్తుగనుండి మనోవాక్కాయకర్మల నేప్రాణులకు పీడచేయని వానికే శ్రవణము, మననము, తజ్జన్యజ్ఞానము, జ్ఞానఫలమగు మోక్షము సిద్ధించును. మరియొకనికి సిద్ధింపదు. కాన శ్రవణాదినిష్ఠుడైన ముముక్షువగు యతి- తనసామ్యముచే సర్వప్రాణుల సుఖదుఃఖములను తెలిసికొని వారల కుపద్రవ మెటులను చేయరాదని బోధించుటకు "ఆత్మౌపమ్యేన" అని చెప్పుచుండెను.

సర్వప్రాణి సుఖదుఃఖవేదన కర్మలయందు తనసామ్యముచే సర్వప్రాణులయందుకల సుఖదుఃఖములను సమముగ నెవడు చూచునో అనగా యెట్లు తనకు సుఖమిష్టము, దుఃఖమనిష్టము యగునో యట్లే సర్వ ప్రాణులకు సుఖమిష్టము, దుఃఖమనిష్టమని తెలిసికొని వాఙ్మనఃక్రియలచే పరులకు కొంచమైన యెపుడైన యెటులైన విక్షేపము చేయడో, ఇట్టి లక్షణములుకల యా యతియుత్కృష్టుడని సమ్మతుడు.

లేక, నిత్యముక్తస్వరూపముచేతనే యెటుల నేను దేహతద్ధర్మకర్మసుఖదుఃఖాది సంబంధరహితుడనో అట్లే యీసర్వదేహులు దేహతద్ధర్మకర్మ సుఖదుఃఖాది సంబంధరహితులే యని యాత్మ సామ్యముచే విచారింప నందరకు నిత్యముక్తత్వమును పరిత్యగ్దృష్టిచే తెలిసికొనినవాడైనను బాహ్యదృష్టిచే సుఖమును, దుఃఖమును తనతో సమముగ యే బ్రహ్మవేత్త సర్వభూతములయందు చూచునో "కీటవద్విచరే న్మహీం" కీటకమువలె భూమిని (యందు) సంచరింపవలెను. అనునది మొదలగు స్మృతిప్రామాణ్యమువలన నేను ముక్తుడను; కాన నాకు పాపలేశ మెంతమాత్రము లేదను యభిమానమును విడచి యంతట యాత్మబుద్ధిచే ప్రాణిమాత్రమునకు విక్షేపము నెవడు చేయడో ఇట్లు సర్వప్రాణులయందు స్వబుద్ధిచే యనుకూలవర్తియగు యాయోగి (యోగనిష్ఠుడు) అను బ్రహ్మవిత్తగు యతి సర్వజ్ఞానులలో యుత్తముడని యభిమతము. ॥32॥

శాంకరభాష్యమ్:—

మనిష్టం యథా తథా సర్వప్రాణినాం దుఃఖ మనిష్టం ప్రతికూల మిత్యేవ మాత్మౌపమ్యేన సుఖదుఃఖే అనుకూలప్రతికూలే తుల్యతయా సర్వభూతేషు సమం పశ్యతి న కస్యచిత్ప్రతికూల మాచరత్యహింసక ఇత్యర్థః। య ఏవ మహింసకః సమ్యగ్దర్శననిష్ఠః స యోగీ పరమ ఉత్కృష్టో మతోఽభిప్రేత స్సర్వయోగినాం మధ్యే। ॥౩౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యనిష్టము అను యీవిధముగా స్వాత్మసాదృశ్యముతో సుఖదుఃఖములను అనుకూలప్రతికూలములుగా సమముగ సర్వభూతములయందు నెవడు చూచునో అట్టి యోగి యెవనికిని ప్రతికూల మాచరింపడుగాన యహింసకుడని యర్థము అహింసకుడును, సమ్యగ్దర్శననిష్ఠుడు నగు యట్టియోగి యోగు లందరిలో శ్రేష్ఠుడుగా జెప్పబడును. ॥౩౨॥

బ్రహ్మ। యో వేదనిహితం గుహాయాం పరమే వ్యోమన్। సోఽశ్నుతే సర్వాన్కామాన్సహ। బ్రహ్మణా విపశ్చితేతి। తమేవ విదిత్వాఽతి మృత్యుమేతి। యస్తు విజ్ఞానవాన్భవతి సమనస్కస్సదా శుచిః। స తు తత్పద మాప్నోతి యస్మాద్భూయో న జాయతే। య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి స ఇదగ్ సర్వం భవతి" ఇత్యాది శ్రుతులు జ్ఞాని సర్వజ్ఞత్వనివృత్తిఫలమును బోధించుచున్నవి. ఈవిదేహముక్తి దేహమున్నను జ్ఞానము జనించిన కాలమునందే సంభవించు నని తెలిసికొనవలయును బ్రహ్మయం దవిద్యాధ్యారోపిత మగు యీబంధములు యవిద్యతో వెంటనే తిరిగి జనింపనందున నివర్తించి శైథిల్యహేతువు లేనందున తత్త్వజ్ఞాన మతనికి యనువర్తించును. మనోనాశవాసనాక్షయములున్ననో దృఢాభ్యాసము లేనందున భోగప్రదమగు ప్రారబ్ధకర్మచే బాధ్యమానము అగుటవలన పరాతప్రదేశప్రదీపమువలె సహసా నివర్తించును. కాన యిదావింతమడగు తత్త్వజ్ఞానికి తత్త్వజ్ఞానము మొట్టమొదట సిద్ధించు సాక్షిస్వరతత్త్వజ్ఞానవిషయమై ప్రయత్నాపేక్ష లేదు. మరి యేమనిన మనోలయవాసనాక్షయములే యతనికి ప్రయత్నసాధ్యములు. అందుమనోనాశ మసంప్రజ్ఞాతసమాధినిరూపణముచే పూర్వమునందే నిరూపింపబడెను. ఇపుడు వాసనాక్షయము నిరూపింపబడుచుండెను. అందు వాసనాక్షయమును వసిష్ఠుడు "దృఢభావనయా త్యక్తపూర్వాపరవిచారణమ్। యదాదానం పదార్థస్య వాసనా సా ప్రకీర్తితా" దృఢభావనచే పూర్వాపరవిచారణము వదలి పదార్థముయొక్క యాదానమే (స్వీకారమే) వాసన యని చెప్పెను. ఈవిషయమై తమతమ దేశాచార, కులధర్మ, స్వభావభేద, తద్గతాపశబ్దాదులయందు ప్రాణులు కలిగినవేశమే సామాన్యముగ వాసన కుదాహరణము. ఆవాసన మలినమనియు శుద్ధమనియు రెండు విధములు. శుద్ధవాసనవై వీవంశత్తు శాస్త్రసంస్కారప్రాబల్యమువలన తత్త్వజ్ఞాన సాధన మగుటచే నేకరూపమే. బాహ్యాభ్యన్తరభేదముచే మలినవాసన రెండువిధములు. బాహ్యమలినవాసన, లోకవాసన, శాస్త్రవాసన, దేహవాసన యని మూడు విధములు. "సర్వజనులు యెట్లు నన్ను నిందించరో యటుల నడచుకొనెదను" అను శక్యము కాని విషయమునందభినివేశము లోకవాసన "కో లోక మారాధయితుం సమర్థః" ఎవడు లోకమునంత నారాధించుటకు సమర్థుడు? ఎవడును కాడు అను న్యాయముచే యిట్టి సర్వలోకారాధన యెవనికి నాచరించుటకు శక్యము కానందున, పరమపురుషార్థమున కుపయోగము కానందున యీ లోకవాసన మలినమని చెప్పబడుచున్నది.

శాస్త్రవాసన— పాఠవ్యసనమని, బహుశాస్త్రవ్యసనమని, అనుష్ఠానవ్యసనమని మూడు విధములు. అందు మొదట దగు పాఠవ్యసనము భరద్వాజునకు, రెండవది యగు బహుశాస్త్రవ్యసనము దూర్వాసునకు మూడవది యగు అనుష్ఠానవ్యసనము నిదాఘునకు కలదని తెలిసికొనవలయును. ఈ మూడువిధములగు శాస్త్రవాసనలు క్లేశకారులగుటవలనను, పురుషార్థానుపయోగు లగుట వలనను, దర్పహేతువు లగుట వలనను జన్మహేతువు లగుటవలనను మలినవాసన లనంబడును.

దేహవాసనయు:- ఆత్మత్వభ్రాంతియనియు, గుణాధానభ్రాంతి యనియు, దోషాపనయ భ్రాంతి యనియు మూడువిధములు. అందు దేహమున సార్వలౌకికమై యాత్మత్వభ్రాంతి విరోచనాదులయందు ప్రసిద్ధము. గుణాధానము లౌకిక మని, శాస్త్రీయ మని రెండువిధములు. మంచిశబ్దాదివిషయసంపాదనము లౌకికము. గంగాస్నానసాలగ్రామాదితీర్థాదిసంపాదనము శాస్త్రీయము. దోషాపనయనము గూడ లౌకిక మని శాస్త్రీయమని రెండువిధములు. వైద్యునిచే చెప్పబడిన యౌషధములచే వ్యాధ్యాద్యపనయనము లౌకికము. వైదికస్నానాచమనాదులచే ఆశౌచాద్యపనయనము శాస్త్రీయ మని యనబడును. ఇన్నివిధము లగు దేహవాసనలు అప్రామాణికములగుటవలనను, అశక్యము లగుటవలనను, పురుషార్థమున కుపయోగ ములు కాకపోవుటవలనను, జన్మహేతువులగుటవలనను మలినములే యని శాస్త్రమునందు ప్రసిద్ధములు

కాన యీలోకవాసన, శాస్త్రవాసన, దేహవాసన అను వాసనాత్రయము యవివేకుల కుపాదే యములగుటచే ప్రతిభాసమానమైనను వివిదిషువునకు జ్ఞానోత్పత్తివిరోధి యగుటవలనను విద్వాంసునకు జ్ఞాననిష్ఠావిరోధియగుటవలనను వివేకులు యీలోకశాస్త్రదేహవాసనాత్రయమును పరిత్యజింపవలయును. ఇట్లు మూడు విధములగు బాహ్యవాసన నిరూపింపబడెను.

అభ్యంతరవాసన యన్ననో కామక్రోధ దంభదర్పాద్యాసురసంపద్రూపము, సకలానర్థమూలము, "మానసీవాసనా" అని చెప్పబడుచున్నది. ఇట్లు బాహ్యాభ్యంతరవాసనాచతుష్టయమునకు త్యాగము శుద్ధ వాసనచే సంపాదింపనగును. ఈవిషయమే వసిష్ఠమహర్షి "మానసీవాసనాః పూర్వం త్యక్త్వా విషయ వాసనాః। మైత్ర్యాదివాసనా రామ గృహాణామలవాసనాః॥" అని మున్నెన్నడో చెప్పెను. ఈశ్లోక మునందు గల విషయవాసనాశబ్దముచే పూర్వమునందు చెప్పబడిన లోకవాసన, శాస్త్రవాసన, దేహవాసన అనెడి మూడువాసనలను గ్రహింపనగును. మానసవాసనాశబ్దముచే కామక్రోధదంభదర్పాద్యాసురసంప త్తును గ్రహింపనగును. లేక శబ్దస్పర్శరూపరసగంధములు, విషయములు, వాట్లయొక్క భుజ్యమానత్వ దశవలన జనించు సంస్కారము విషయవాసన యని యనబడును. శబ్దస్పర్శరూపరసగంధములయొక్క కామ్యమానత్వదశవలన జనించిన సంస్కారము మానసవాసన యనబడును. ఈ పక్షమున పూర్వమునందు చెప్పబడిన లోకవాసన, శాస్త్రవాసన, దేహవాసన, అభ్యంతరవాసన అనెడి నాలుగువాసనలు బాహ్యా భ్యంతరవాసనలకంటె వేరే వాసనలు లేనందున పైన చెప్పబడిన "విషయవాసన, మానసవాసన" అను రెండు వాసనలలోనే యంతర్భవించుచున్నది. అట్టివాసనల పరిత్యాగమనగ నట్టి వాసనలకు విరుద్ధమైన మైత్ర్యాదివాసనలను పుట్టించుటయే. ఆ మైత్ర్యాదివాసనలు భగవంతుడగు పతంజలిచే సూత్రితములు. పూర్వమునందు సంక్షేపముగ నాచే వ్యాఖ్యాతమైనను తిరిగి యిచట వ్యాఖ్యానించుచుంటిని.

చిత్తము రాగద్వేషపుణ్యపాపములచే కలుషమై చేయబడును. మోహమువలన ననుభవింపబడు చుండిన సుఖము ననుసరించి బయలువెడలు "సర్వం సుఖజాతీయం మే భూయాత్" (నిఖిలమిసుఖజాతీయము నాకు సంభవించుగాక) అను రాజసమగు వొకానొక వృత్తివిశేషమే రాగము. అది సుఖానుశాయి. అట్టి సుఖము దృష్టాదృష్టసామగ్రి లేమించేసి సంపాదించుటకు శక్యముకానందున నారాగము చిత్తమును కలుష ముగ జేయును. ఎపుడు సుఖవంతులగు ప్రాణులయందు "సర్వే ప్యేతే సుఖినో మదీయాః" (సుఖవంతులగు ఈసర్వులు నావారలే "అని మైత్రిని భావన చేయునో అపుడు వారల సుఖములు స్వకీయములుగనే సంపన్న ములు అనిభావించువానికి- తనకు రాజ్యము నివర్తించినను పుత్రాదుల రాజ్యమును స్వకీయముగ భావించువానికి రాజ్యమునందు రాగము నివృత్తమైనటుల సుఖమునందు రాగము నివృత్తమగును. రాగము నివృత్తమైయుండ చిత్తము నిర్మల మగును. "ఇట్టి దుఃఖ మెపుడు నాకు ప్రాప్తింపకుండు గాక" అనెడి తమోమగత రజః పరిణామ మగు దుఃఖమునమసరించి బయలు వెడలిన యొకానొక ధీవృత్తివిశేషమే ద్వేష మనబడును. అది దుఃఖానుశాయి. ఆ దుఃఖము శత్రువ్యాఘ్రాదులుండు తరి నివా రించుటకు శక్యము కాదు. దుఃఖహేతువులగు శత్రువ్యాఘ్రాదులన్నిటిని సంహరించుట యెవరికిని శక్యము

శ్లో॥ ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున! ।
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥ ॥౩౨॥

పదవిభాగము:— ఆత్మౌపమ్యేన- సర్వత్ర- సమం- పశ్యతి- యః- అర్జున!- సుఖం- వా- యది- వా- దుఃఖం- సః- యోగీ- పరమః- మతః । ॥౩౨॥

ప్రతిపదార్థము:— హే అర్జున = ఓ అర్జునుడా; యః = ఎవడు; సర్వత్ర = అంతట; ఆత్మౌపమ్యేన = ఆత్మసాదృశ్యముతో; సుఖంవా = సుఖమునుగాని; దుఃఖంవా = దుఃఖమునుగాని; సమం = తుల్యముగా; పశ్యతి = చూచునో; సః = అట్టి యోగి; సర్వయోగినాం మధ్యే = సర్వయోగులలోను; (ఈపదమధ్యాహార్యము) పరమః = ఉత్కృష్టుడుగా; మతః = అభిప్రేతుడు. ॥౩౨॥

సమాధిచే సేవించునో, ఆయోగి సమాధివ్యుత్థానదశయందు (సమాధినుండి లేచినకాలమునందు) బాధితమగు నవిద్యయొక్క యనువృత్తిచే దేహారూఢుడై యాజ్ఞవల్క్యాదులవలె కర్మపరిత్యాగముచే కాని, వసిష్ఠ జనకాదులవలె విహిత కర్మచేకాని, దత్తాత్రేయాదులువలె నిషిద్ధకర్మచే కాని వ్యవహరించినను నాయందే యుండినవా డగుచున్నాడు. అనగా నానుండిచ్యుతుడు కాడు. "యతో దేవేభ్యోఽపి నాస్య భయం" (అట్టి యోగికి దేవతలవలనగూడ భయములేదు.) అని శ్రుతిబోధించుచున్నది. "తస్యా హ న దేవా శ్చ నాభూత్యా ఈశత ఆత్మా హ్యేషాం స భవతి" ఈశ్రుతియందు "తస్య హ న" అను స్థలమునందుగల "చ" అను అవ్యయము "అపి" అను అవ్యయముయొక్క యర్థము కలది. దేవతలుకూడనట్టి బ్రహ్మవేత్తల నైశ్వర్యముకొరకు సమర్థులుకారు. ఎందువలననిన? ఈబ్రహ్మవేత్త దేవతలకుకూడ నాత్మస్వరూపమే. అనగ పూర్వమునందువలె బ్రహ్మవేత్త తిరిగి సంసారికాడని యర్థము. ॥౪౦॥

— ♦ ౬వ అధ్యాయము — ౩౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— ఇట్లు తత్త్వజ్ఞాన ముత్పన్నమైనను ఒకానొకడు మనోనాశవాసనాక్షయములు లేనందున జీవన్ముక్తి సుఖము ననుభవింపడు. చిత్తవిక్షేపముచే దృష్టదుఃఖము ననుభవించుచున్నాడు. అట్టి యోగి దేహపాతానంతరము కైవల్యమును పొందువాడగుటవలన దేహముండువరకు దృష్టదుఃఖానుభవమువలన, తత్త్వజ్ఞాన మనోనాశవాసనాక్షయములయొక్క యుగపదభ్యాసములవలన, దృష్టదుఃఖనివృత్తిపూర్వకముగ జీవన్ముక్తిసుఖమునుభవించుచు ప్రారబ్ధకర్మవశమున సమాధివ్యుత్థానకాలమున నాత్మదృష్టాంతముచే సర్వప్రాణులయందు సుఖమును కాని, దుఃఖమును కాని సమముగ నెవడు చూచునో అట్టివాడు నిర్వాసన కలవాడగుటచే నుపశాంతమనస్కుడై బ్రహ్మవేత్తయై అపర యోగికంటె శ్రేష్ఠుడై సమ్మతమగును. కాన నో యర్జునా! తత్త్వజ్ఞాన మనోనాశవాసనాక్షయముల యొక్క యభ్యాసముకొరకు గొప్ప ప్రయత్నము చేయదగును.

అందు నీద్వైతజాతమంతయు అద్వితీయమగు చిదానందాత్మయందు మాయచే కల్పితమగుటవలన మృషయే. ఒకయాత్మయే పరమార్థసత్యము. అట్టి 'సచ్చిదానందాద్వయ స్వరూపుడను నేను అయితిని' అనుజ్ఞానముతత్త్వజ్ఞానము. ప్రదీపజ్వాలాసంతతివలె వృత్తి సంతానరూపముగ పరిణమించు అంతఃకరణ ద్రవ్యము మననాత్మకమగుటవలన "మనస్సు" అని చెప్పబడుచున్నది. అట్టి మనస్సుయొక్క నాశనమనగ వృత్తి రూప పరిణామమును పరిత్యజించి సర్వవృత్తి విరోధియగు నిరోధాకారముగ పరిణామము పూర్వాపర పరామర్శ లేకుండగ శీఘ్రముగ జనించు క్రోధాదివృత్తివిశేషమునకు హేతువగు చిత్తగతమగు సంస్కారవిశేషము పూర్వపూర్వాభ్యాసముచే చిత్తమునందు వాస్యమగుటవలన వాసనయన బడును. అట్టి వాసనయొక్క క్షయమనగ వివేకజన్యచిత్తప్రశమవాసన దృఢమైయుండ బాహ్యనిమిత్తము ప్రాప్తించి

శాంకరభాష్యమ్:—

కిం చాన్యత్ — ఆత్మౌపమ్యేనాత్మా స్వయ మేవోపమీయతే అనయా ఇత్యుపమా తస్యా ఉపమాయా భావ ఔపమ్యం తేనాత్మౌపమ్యేన సర్వత్ర సర్వభూతేషు సమం తుల్యం పశ్యతి యోఽర్జున సచ కిం సమం పశ్యతీత్యుచ్యతే యథా మమ సుఖ మిష్టం తథా సర్వ ప్రాణినాం సుఖ మనుకూలమ్। వాశబ్ద శ్చార్థే। యది వా యచ్చ దుఃఖం మమ ప్రతికూల

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మరియు నింకొక విషయమేమనఁ ఓయర్జునా! ఏయోగి యాత్మసాదృశ్యముతో సర్వ భూతములయందు సుఖమునుగాని, దుఃఖమునుగాని తుల్యముగాఁ జూచునో అనగా "ఎట్లునాకు సుఖము అనుకూలమై యిష్టమో యట్లే సర్వప్రాణులకుగూడసుఖము అనుకూలమై యిష్టము. ఎట్లు నాకు దుఃఖము ప్రతికూలమై యనిష్టమో అట్లే యందరకును దుఃఖము ప్రతికూలమై

వను క్రోధాద్యుత్పత్తియే. తత్త్వజ్ఞానముండిన మిథ్యాభూతమగు జగత్తునందు నరవిషాణమునందువలె ధీవృత్తి జనించకపోవుటవలన ఆత్మదృష్టమగుటచే తిరిగి వృత్త్యుపయోగము లేనందున నిరింధనాగ్నివలె మనస్సునశించును. మనస్సునశించినదైయుండ సంసారోద్బోధకమగు బాహ్యనిమిత్తము ప్రాప్తింపనందున వాసన క్షీణించును. వాసనక్షీణించినదైయుండ హేతువు లేమింజేసి క్రోధాదిప్రవృత్తి జనింపనందున మనస్సు నశించును అందుచేశమదమాదిసంపత్తిచే తత్త్వజ్ఞానము జనించును. ఇట్లు తత్త్వజ్ఞానము జనించిన రాగద్వేషాదిరూపమగు వాసనక్షీణించును. వాసనక్షీణించిన ప్రతిబంధకము లేమిం జేసి తత్త్వజ్ఞానము జనించును. ఇట్లు తత్త్వజ్ఞాన మనోనాశవాసనాక్షయములకు పరస్పరకారణత్వము చూడనగును. కనుకనే వసిష్ఠుడిట్లు చెప్పెను. "తత్త్వజ్ఞానం మనోనాశో వాసనాక్షయ ఏవచ। మిథః కారణతాం గత్వా దుస్సాధ్యాని స్థితాని హి॥ తస్మాద్రాఘవ యత్నేన పౌరుషేణ వివేకినా। భోగేచ్ఛాం దూరతస్త్యక్త్వా త్రయమేత త్సమాచర॥" అని మున్నెవ్వడో పై విషయమునే చెప్పియుండెను. పౌరుషమనగా యత్నము. అనగా "యేదో యొక యుపాయముచే నవశ్యము సంపాదింపగలను" అనునట్టి యుత్సాహ రూపమైన నిర్బంధము. వివేక మనగా- వేరుపరచెడి నిశ్చయము. తత్త్వజ్ఞానమునకు శ్రవణాదికము సాధనము. మనోనాశనమునకు యోగము సాధనము. వాసనాక్షయమునకు ప్రతికూల వాసనోత్పాదనము సాధనము. ఇట్లు వివేకయుక్తమగు ప్రయత్నముచే "హవిషా కృష్ణవర్త్మేవ" హవిస్సుచే యగ్నిహోత్రుడు తృప్తి పడనటుల స్వల్పమైన భోగేచ్ఛకూడ వాసనావృద్ధి హేతువగుటవలనను దూరముగ దానిని విడువవలెను. అని చెప్పబడెను.

విద్యాధికారి- కృతోపాసనుడు అకృతోపాసనుడు అని రెండువిధములు. అందు ధ్యేయసాక్షాత్కార పర్యంత ముపాసనను చేసి తత్త్వజ్ఞానము కొరకెవడు ప్రవృత్తుడో అట్టివానికి వాసనాక్షయమనోనాశనములు దృఢతరమగుటచే జ్ఞానము కలిగినపిమ్మట జీవన్ముక్తి స్వయముగనే సిద్ధించును. ఇప్పటివాడన్ననో తరచుగ యుపాసన చేయనివాడే అయినను ముముక్షువై ఔత్సుక్య మాత్రమునవలన సహసా విద్యయందు ప్రవర్తించుచున్నాడు. మరియు యోగమును విడచియే చిజ్జడవివేకమాత్రముచేతనే మనోనాశవాసనాక్షయములను తాత్కాలికముగ సంపాదించి శమదమాదిసంపత్తిచే శ్రవణమనననిదిధ్యాసనలను సంపాదించుచున్నాడు. దృఢముగ నభ్యసింపబడిన శ్రవణమనననిదిధ్యాసనలచే సర్వబంధములను విశేషముగ ఛేదించునట్టి తత్త్వజ్ఞానము కలుగును. అట్టి జ్ఞానమువలన నవిద్యాగ్రంథియు, అబ్రహ్మత్వము, హృదయగ్రంథి, సంశయములు, కర్మలు, అసర్వకామత్వము, మృత్యువు, పునర్జన్మము అనెడి అనేకవిధములైన బంధములు నివర్తించును ఈవిషయమునే "యో వేద నిహితం గుహాయాం సోఽవిద్యాగ్రంథిం వికిరతీహ సోమ్య బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి। భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే॥

గీ॥ చంచలం హి మనః కృష్ణ ! ప్రమాథి బలవద్దృఢం ।
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ॥ ౩౪॥

పదవిభాగము:— చంచలం– హి– మనః– కృష్ణ– ప్రమాథి– బలవత్– దృఢం– తస్య– అహం– నిగ్రహం– మన్యే– వాయోః– ఇవ– సుదుష్కరం.

ప్రతిపదార్థము:— హే కృష్ణ = ఓ కృష్ణభగవానుడా; మనః = మనస్సు; చంచలం = చంచలమైనదియు; ప్రమాథి = మంథిచెడిస్వభావముకలదియు; బలవత్ = బలము కలదియు; దృఢం = దృఢమైనదియు; భవతి (ఈపదమధ్యాహార్యము) అగుచున్నది; అహం = నేను; వాయోరివ = వాయువుకంటెకూడ (ఇట ఇవశబ్దము అవ్యర్థకము) తస్య = ఆమనస్సుయొక్క; నిగ్రహం = నిగ్రహమును; సుదుష్కరం = చేయుటకశక్యమైనదిగ; మన్యే = తలచుచుంటిని. ॥౩౪॥

— ౬ వ అధ్యాయము — ౩౩ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు —

మధుసూదనసరస్వతీయము:— చెప్పినయర్థము నాక్షేపించుచు యర్జునుడు 'యోఽయం యోగః' అని చెప్పుచుండెను.

సర్వత్రసమదృష్టి స్వరూపమగు యే యీయోగము పరమయోగమో అనగా సమత్వముచే–విషమదృష్టిహేతువులగు చిత్తగతమైన రాగద్వేషాదుల నిరాకరణపూర్వకమైన యేయోగము సర్వజ్ఞుడవగు నీచే చెప్పబడెనో సర్వవైదికకర్మ పరివర్తకుడవైన యో శ్రీకృష్ణ ! నీచే చెప్పబడిన సర్వవృత్తినిరోధరూపమగు యోగముయొక్క దీర్ఘకాలానువర్తియగు స్థితినితలగను. నేను కాని, నావంటివాడు కాని యోగాభ్యాసనిపుణుడు తలవడు. యెందునిమిత్తము స్థితినితలపకపోవా? మనస్సు చంచలమగుటవలన నట్టి యోగమునకు స్థితినితలవడు. ॥౩౩॥

శంకరానందీయము:— 'ఆత్మసంస్థం మనఃకృత్వా నకించిదపి చింతయేత్' "యథాదీపో నివాతస్థో నేఙ్గతే సోపమాస్మృతా" ఇత్యాది శ్లోకములచే మనస్సునకాత్మ సంస్థత్వము, నివాతస్థ ప్రదీపమువలె నిశ్చలత్వము యోగులచే యోగసిద్ధికొరకు సంపాదింప దగినదని యంతఃకరణ కాత్మసంస్థితత్వ స్థిరత్వముల సిద్ధికుపాయజిజ్ఞాసచే "యః" అను దానిచే యర్జునుడు చెప్పుచుండెను,

"యోగీ యుంజీత సతతం" ఇత్యాదికముచే చెప్పబడిన ముముక్షువు కైవల్యార్థియగు యతికి కర్తవ్యముగ యే ధ్యానయోగము నీచే చెప్పబడెనో అట్టి ధ్యానయోగము మనోనిరోధ సాధననిరూపణపురస్సరముగ నీచే చెప్పబడలేదు. కాన మనస్సు చంచలమైనదగుటచే యీప్రతిపాదితమైన యోగముయొక్క స్థితిని అనగా బ్రహ్మమునందంతఃకరణ స్థిరీభావమునకు హేతువును (సాధనమును) నేనుయెరుగను.

—: ౬ వ అధ్యాయము ౩౪ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— సర్వలోకప్రసిద్ధమగుటచే మనస్సుయొక్క చాంచల్యమునే 'చంచలంహి' అను శ్లోకముచే నుపపాదనము చేయుచుండెను.

మనస్సు యెల్లప్పుడు చలనస్వభావము కలదని ప్రసిద్ధమే. ఇట "హి" అనుపదము ప్రసిద్ధార్థకము. "భక్తానాం పాపాదిదోషా న్సర్వథా నివారయితుం కృషతి=నివారయతి తేషామేవసర్వథా ప్రాప్తుమశక్యానపి పురుషార్థానాకర్షతి=ప్రాపయతీతివా కృష్ణః" ఎన్నివిధములచేతను నివారించుట కశక్యమైన భక్తులపాపాదిదోషములను నివారించువాడు కాన "కృష్ణః" అని చెప్పుచున్నాడు లేక, యెన్నివిధములచేతనైన పొందుటకు శక్యముకాని పురుషార్థములను భక్తులకు పొందించువాడు కాన "కృష్ణః" అని చెప్పబడుచున్నాడు. అట్టి కృష్ణపదముచే సంబోధించుటవలన చిత్తచాంచల్యము దుర్నివార్యమైనను అట్టి చిత్తచాంచల్యమును నివారించి పొందుట కశక్యమైనను సమాధిసుఖమును నీవేపొందుటకు సమర్థుడవని సూచించెను మనస్సు కేవలము చంచలమేకాదు. మరేమనిన ? "ప్రమాథి" శరీరమును ఇంద్రియములను క్షోభపెట్టు స్వభావము కలది. క్షోభకమగుటచే శరీరేంద్రియ సంఘాతమునకు వివశతాహేతువు. మరియు 'బలవత్' చే మైన విషయమునుండి యే యుపాయముచేతనుకూడ నివారించుటకశక్యమైనది. మరియు 'దృఢం

శాంకరభాష్యమ్.—

చంచల మితి । చంచలం హి మనః కృష్ణేతి కృష తే ర్విలేఖనార్థస్య రూపమ్ । భక్తజనపాపాదిదోషాకర్షణా త్కృష్ణః। న కేవల మత్యర్థం చంచలం,ప్రమాథి చ ప్రమథనశీలం ప్రమథ్నాతి శరీర మిన్ద్రియాణిచ విక్షిపతి పరవశీకరోతి । కించ బలవ న్న కేనచి న్నియంతుం శక్యమ్ । కించ దృఢం తంతునాగవ దచ్ఛేద్యం తస్యైవంభూతస్య మనసోఽహం నిగ్రహం నిరోధం మన్యే వాయో రివ। యథా వాయోః దుష్కరో నిగ్రహస్తతోఽపి మనసో దుష్కరం మన్య ఇత్యభిప్రాయః । ॥3౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

భక్తుల పాపాదిదోషముల నాకర్షించు యో కృష్ణా! మనస్సు చంచలమైనది. మరియు శరీరమును, ఇంద్రియములను క్షోభింపజేయును. ఎవనిచేతను నియమింపబడునట్టిది కాదు. కాన బలిష్ఠమైనది. (అభిప్రేతవిషయమునుండి మరలించుటకు శక్యముకానిది.) మరియు దృఢమైనది. అనగా తంతునాగము (వరుణపాశ మనెడి జలచరము) వలె దృఢమైనదగుటచే ఛేదించుట కశక్యమైనది. కాన యట్టి మనస్సును నిగ్రహించుట వాయువును నిగ్రహించుటకంటె గూడ దుష్కరమైనదిగ నేను తలంచెదను. ॥3౮॥

విషయవాసనా సహస్రానుస్యూతమగుటచే ఛేదించుట కశక్యము. శ్రీమద్భాష్యకారులు "తంతునాగవ దచ్ఛేద్యం" అని దృష్టాంతమొసగిరి. తంతునాగమనగ నాగపాశము. నాగపాశమువలె దృఢమైనదని గ్రహింపనగును. లేక తంతునాగమనగ మహాహ్రద నివాసియగు జంతు విశేషము. (అగుడు) అది అతి దృఢమగుటచే బలముకలది. అట్టి బలము కలదానికంటె బలము కలదగుటచే ప్రమథనశీలముకలవాటిని కూడ పరిమార్చున దగుటచే నతిచంచలము. మహామత్త వనగజమును బంధించుట యెటుల శక్యముకాదో అట్లే ఇట్టిమనస్సుయొక్క నిగ్రహము (నిర్వృత్తికముగ స్థాపనము) సర్వథా చేయుటకశక్యము. అని తలచెదను? ఆకాశమున దోధూయమానమైన వాయువునకు నిశ్చలత్వమును సంపాదించి నిరోధించుట యెట్లశక్యమో యట్లే మనోనిగ్రహమశక్య మని యర్థము.

తత్త్వజ్ఞానము కలిగినను ప్రారబ్ధకర్మభోగముకొఱకు జీవించియున్న పురుషునియొక్క కర్తృత్వ భోక్తృత్వసుఖదుఃఖరాగద్వేషాది స్వరూపమగు చిత్తధర్మము క్లేశహేతువగుటవలన బాధితానువృత్తిచేత బంధ మగును. చిత్తవృత్తినిరోధరూపమగు యోగముచే యాబంధనివారణమే జీవన్ముక్తి యనబడును. యే జీవన్ముక్తి సంపాదనచే "స యోగీ పరమో మతః" అని చెప్పబడెనో యట్టి జీవన్ముక్తి యోగముచే బంధనివారణమే. ఇచట యొకవిషయము ప్రశ్నింపవలసియున్నది. అదియేమనిన? యోగముచే బంధము సాక్షివలన నివారింపబడునా? చిత్తమువలన నివారింపబడునా? తత్త్వజ్ఞానముచేతనే సాక్షివలన బంధము నివారింపబడియుండ యోగముచేసాక్షివలన బంధము నివారింపబడునని చెప్పుటసంభవము కాదు. స్వభావ విపర్యయము సంభవింపనందునను, బంధనివృత్తికి విరోధియగు ప్రారబ్ధకర్మ యుండుటవలనను బంధము చిత్తమునుండి నివర్తించు నను రెండవపక్షము సంభవము కాదు. జలమునుండి ఆర్ద్రత్వమును, అగ్నినుండి యుష్ణత్వమును నివారించుట యెవనికిని శక్యము కాదు. "ప్రతిక్షణపరిణామినో హి భావా ఋతే చితి శక్తేః" అను న్యాయముచే చిత్తము ప్రతిక్షణము పరిణామస్వభావము కలదగుటవలన ప్రారబ్ధ భోగముకల కర్మచే నిఖిలావిద్యాతత్కార్యనాశ మగుచుండ ప్రవృత్తమైన తత్త్వజ్ఞానమునకు కూడ ప్రతిబంధమునుచేసి (స్వప్రారబ్ధకర్మ) ఫలదానముకొఱకు దేహేంద్రియాదిక మవస్థాపితము. కర్మచే స్వఫల సుఖదుఃఖాదిభోగము చిత్తవృత్తులు లేనిచే సంపాదించుటకు శక్యము కాదు కాన, విచారింప స్వాభావిక

శ్రీభగవానువాచ:—

గీ॥ అసంశయం మహాబాహో! మనో దుర్నిగ్రహం చలమ్ ।
అభ్యాసేన తు కౌంతేయ! వైరాగ్యేణ చ గృహ్యతే ॥ ॥౩౫॥

పదవిభాగము:— అసంశయం- మహాబాహో!- మనః- దుర్నిగ్రహం- చలం- అభ్యాసేన- తు- కౌన్తేయ! వైరాగ్యేణ- చ- గృహ్యతే । ॥౩౫॥

ప్రతిపదార్థము:— హేమహాబాహో! = దీర్ఘబాహువులుకలయోఅర్జునుడా!; చలం=చంచలమైన; మనః = మనస్సు; దుర్నిగ్రహం = నిరోధించుటకుశక్యముకానిది; ఇత్యత్ర = (ఈపదమధ్యాహార్యము) ఈ విషయమునందు; అసంశయం = సంశయములేదు; హేకౌన్తేయ = కుంతీపుత్రుడవగు నోయర్జునా!; తత్ = (ఈపదమధ్యాహార్యము) ఆమనస్సు; అభ్యాసేనతు = అభ్యాసముచేతను; వైరాగ్యేణచ = వైరాగ్యము చేతను; గృహ్యతే = నిగ్రహింపబడుచున్నది. (నిరోధింపబడుచున్నది) ॥౩౫॥

మైనను చిత్తవృత్తుల యభిభవ మతికష్టముగ యోగముచే శక్యమయ్యెడిని. కాని తత్త్వజ్ఞానమువలె యోగముకంటెకూడ ప్రారబ్ధఫలముకల కర్మయొక్క ప్రాబల్యమువలన చిత్తమునకు చాంచల్య మవశ్యం భావియై యుండ యోగముచే చిత్తచాంచల్యనివారణ మశక్యమని నాబుద్ధ్యనుసారము నేను తలచెదను. కాన "ఆత్మౌపమ్యేన సర్వత్ర సమదర్శీ పరమో యోగీ మతః" అని చెప్పుట మంచిదికాదని యర్జునుని యాక్షేపము. ॥౩౪॥

శంకరానందీయము:— పూర్వోక్తమునందు చెప్పినవిషయమునే సవిశేషముగ "చంచలం" అను శ్లోకముచే జెప్పుచుండెను.

"కృషి ర్భూవాచక శ్శబ్దో ణశ్చ నిర్వృత్తివాచకః । తయోరైక్యం పరం బ్రహ్మ కృష్ణ ఇత్యభిధీయతే" కృష్ ధాతువు భూవాచకము. ణకారము నిర్వృత్తివాచకము. భూనిర్వృత్తులకైక్యమే పరం బ్రహ్మ. అట్టిపరంబ్రహ్మయే "కృష్ణ" అని చెప్పబడును. సదానందరూపమగుటవలన పరమాత్మ శ్రీకృష్ణుడని చెప్పనొప్పును. అతనికి సంబుద్ధి "హేకృష్ణ!" అనునది. ఓకృష్ణపరమాత్మ! మనస్సు చంచలమైనది. విచారింప కనురెప్పలు చపలమైనదే కాని వానివలన ననర్థమేమియులేదు. మనస్సట్టిదికాదు. మరేమనిన? "ప్రమాథి" తత్తద్విషయవాసనలచేతను, తత్కార్యములగు రాగద్వేషలోభాదిదోషములచేతను, ధీరపురుషునిగూడ విక్షోభము కలవానినిగ జేయును. ఏమిచెప్పవలయును? పండితునిగూడ పరవశునిగ జేయునది. విచారింప సర్పవిషాదికము గూడ ప్రమథనస్వభావముకలదే అయినను మంత్రములచే వానివిషము నిగ్రహించుటకు శక్యమగును. అట్టి మనస్సు బలవత్తగుటవలన, పారవశ్యగుటవలన. మహావేగముకలదగుటవలన స్వశక్తిచే వేగముకలదగుటవలన మంత్రాదులచే యరికట్టుటకు సాధ్యము కాదు. యెట్లు మహావేగముకల బాణములు సాధనాంతరముచే ఛేదించుట కశక్యములో అట్లు మనస్సును ఛేదించుటకు వీలుపడదు. ఎందువలననిన "దృఢం" వజ్రసారము కలది, సూక్ష్మమైనది. కాన ఛేదించుటకు వీలుపడదు. ఇట్టి లక్షణములు కలది మనస్సు. కాన, యీమనస్సుయొక్క నిగ్రహము- ఆకాశమున మహావేగముకల వాయువుయొక్క నిగ్రహమువలె కోటి యుపాయములచే గూడ సుతరాం శక్యముకాదు "అప్యబ్ధిపానా న్మహతః సుమేరూన్మూలనా దపి । అపి వహ్న్యశనా త్సాధో! విషమ శ్చిత్తనిగ్రహః" సముద్రమును మ్రింగుటకంటెను, గొప్పదగు మేరుపర్వతమును పెల్లగించుటకంటెను, వహ్నిని మ్రింగుటకంటెను చిత్తనిగ్రహము విషమమైనది. (కష్టమైనది) అను శాస్త్రప్రసిద్ధిని "హి" అనుశబ్దము ద్యోతన చేయుచున్నది. ॥౩౪॥

—♦ ౬వ అధ్యాయము — ౩౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— అర్జునుని యాక్షేపమును పరిహరించుచు శ్రీకృష్ణపరమాత్మ "అసం

శాంకరభాష్యమ్‌:—

ఏవ మేతత్యథా బ్రవీషి— అసంశయం నాస్తి సంశయో మనో దుర్నిగ్రహం చల మిత్యత్ర హేమహాబాహో! కింత్వభ్యాసేన త్వభ్యాసోనామ చిత్తభూమౌ కస్యాం చిత్సమాన ప్రత్యయావృత్తి శ్చిత్తస్య। వైరాగ్యం నామ దృష్టాదృష్టేష్టభోగేషు దోషదర్శనాభ్యాసా ద్వైతృష్ణ్యం, తేనచ వైరాగ్యేణ గృహ్యతే విక్షేపరూపః ప్రచార శ్చిత్తస్యైవం తన్మనో గృహ్యతే నిగృహ్యతే నిరుధ్యత ఇత్యర్థః। ॥౩౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దీర్ఘబాహువులుకలయోయర్జునా! చంచలమైన మనస్సును నిగ్రహించుట కష్టసాధ్యము. నీవు చెప్పినమాటనిజమే. ఇట సందేహములేదు. కాని ఈచిత్తభూమియందు సమాన ప్రత్యయావృత్తిరూపమైన యభ్యాసముచేతను, దృష్టములు, అదృష్టములునైన ఇష్ట భోగముల యందు దోషదర్శనాభ్యాసముచే గలిగిన తృష్ణారాహిత్యము వైరాగ్యమనబడును. అట్టివైరాగ్యముచేతను విక్షేపరూపమగు చిత్తప్రచారము నిరోధింపబడును. ఈవిధముగ మనస్సు నిరోధింపబడును. ॥౩౫॥

శయం" అని చెప్పుచుండెను. నీయొక్క చిత్తచేష్టితము లెస్సగ తెలియబడెను. కాని చిత్తము నిగ్రహించుటకు నీవు సమర్థుడవు కాగలవు. అను సంతోషముచే "హేమహాబాహో!" అని అర్జునుని సంబోధించుచుండెను. సాక్షాన్మహాదేవునిచే గూడ చేయబడిన ప్రహారణములు కల బాహువులుకల యోఅర్జునా! అని నిరతిశయమగు యుత్కర్ష యర్జునకు సూచింపబడెను. ప్రారబ్ధకర్మప్రాబల్యమువలన యసంయతాత్మచే దుఃఖముచేగూడ మనస్సు నిగ్రహించుటకు శక్యముకానిది. అను "ప్రమాథి, బలవత్, దృఢం" అని విశేషణ త్రయము కలిపిచెప్పబడెను. స్వభావముచే చంచలమైనది మనస్సు అని యనుటయందు సంశయము లేదు ఈవిషయమై సత్యమునే పలుకుచుంటివి. ఇట్టిదైనను సమాధిమాత్రాయముకల యోగిచే యభ్యాసముచేతను. వైరాగ్యముచేతను. ఇట్టి మనస్సు సర్వవృత్తిశూన్యముగ చేయబడును. ఇచట "తు" అను శబ్దము నిగ్రహములేని యసంయతాత్మకంటె నిగ్రహముకల సంయతాత్మకు విశేషము కలదని సూచించుటకు ప్రయోగింపండెను. కేవల వైరాగ్యముచేతను కాని. లేదా యభ్యాసముచేతను కాని మనో నిగ్రహముసాధ్యముకాదు. మరేమనిన? వైరాగ్యము,అభ్యాసము యీరెండును "సముచ్చిత్య" (కలసియే) మనోనిగ్రహమునకు సాధనములని సూచించుటకు సముచ్చయార్థక మగు "చ" అను శబ్దము ప్రయోగింపబడెను. "హేకౌన్తేయ" అను సంబుద్ధిచే నీవు నాతండ్రి తోబుట్టువగు కుంతికుమారుడవు. అవశ్యము నాచే నీవు సుఖవంతుడవుగ జేయదగినవాడవని స్నేహసంబంధసూచనచే యూరడించుచుండెను.

ఈశ్లోకపూర్వార్ధముచే చిత్తమునకు హఠనిగ్రహము సంభవింపదని, ఉత్తరార్ధముచే క్రమనిగ్రహము సంభవించునని చెప్పబడెను. మనోనిగ్రహము— హఠనిగ్రహమని. క్రమనిగ్రహమని రెండువిధములు. అందుచక్షుశ్శ్రోత్రాది జ్ఞానేంద్రియములు, వాక్పాణ్యాది కర్మేంద్రియములున్ను వాటి గోలకమాత్ర పిధానముచే హఠాత్తు నిగ్రహింపబడును. ఆదృష్టాంతముచే మనస్సునుకూడ నిగ్రహించెదనని మూఢునికిభ్రాంతి కలుగును. మనోగోలకమైన హృదయకమలము నిరోధించుటకశక్యముకాన గోలకనిరోధద్వారా జ్ఞానేంద్రియకర్మేంద్రియములను నిగ్రహించునటుల మనస్సు నిగ్రహించుటకు శక్యము కాదు. కనుకనే క్రమనిగ్రహము యుక్తము. ఈవిషయమునే వసిష్ఠుడు క్రిందివిధముగ జెప్పెను. "ఉపవిశ్యోపవిశ్యైవ చిత్తజ్ఞేన ముహుర్ముహుః। శక్యతే న మనో జేతుం వినా యుక్తి మనిన్దితామ్॥ అంకుశేన వినా మత్తో

యథా దుష్టమతంగజః । అధ్యాత్మవిద్యాధిగమః సాధుసంగమ ఏవచ ॥ వాసనాసంపరిత్యాగః ప్రాణస్పన్దనిరోధనమ్। ఏతా స్తా యుక్తయః పుష్టా స్సన్తి చిత్తజయేకిల॥ సతీషుయుక్తిష్వేతాసు హఠాన్నియమయన్తియే । చేత స్తే దీప ముత్సృజ్య వినిఘ్నన్తి తమోఞ్జనైః" అంకుశమును విడిచి దుష్టమతంగజమును జయించుట కెట్లు వీలుపడదో యట్లే చిత్తస్వభావమును దెలిసినవారిచే మాటిమాటికి కూర్చుని కూర్చుని యనిందితమగు యుక్తిని విడచి మనస్సును జయించుటకు శక్యము కాదు అధ్యాత్మవిద్యను పొందుట, (తెలిసికొనుట) సాధుసాంగత్యము, వాసనాపరిత్యాగము ప్రాణచలననిరోధము అను యీ నాలుగును పరిపుష్టమై చిత్తజయమునందు సాధనము లగుచున్నవి. ఈనాలుగు యుక్తులుండ వీటిని విడచి యెవరు హఠాత్తు చిత్తమును నిగ్రహించుటకు యత్నించెదరో వారు దీపమును విడచి యంజనములచే (కాటుకచే) చీకటిని తొలగించువారే యగుదురు. అనగా చీకటిని తొలగించు ప్రదీపమును విడిచి యంజనముచే చీకటిని తొలగించెదనను వాడెట్లు హాస్యాస్పదుడో అట్లే చిత్తనిగ్రహమునకు తగు సాధనములు, అధ్యాత్మవిద్యాధిగమము, సాధుసాంగత్యము, వాసనాపరిత్యాగము, ప్రాణస్పందనిరోధము, అను నాలుగు ముఖ్యసాధనము లుండ వాటిని విడిచి హఠాత్తు మనస్సును నిగ్రహించెద నని మాటిమాటికి కూర్చుండిన చిత్తజ్ఞుడు హాస్యాస్పదు డగును.

క్రమనిగ్రహమునం దధ్యాత్మవిద్యాధిగమ మొక్కటియే యుపాయము. ఆ యధ్యాత్మవిద్య యన్ననో దృశ్యమునకు మిథ్యాత్వమును, దృగ్వస్తువునకు పరమార్థసత్యపరమానందస్వప్రకాశత్వమును బోధించును. అట్లగుచో యీమనస్సు మనోగోచరములగు దృశ్యములయందు మిథ్యాత్వముచే ప్రయోజనాభావమును, ప్రయోజనముకల పరమార్థసత్యపరమానందరూపమగు దృగ్వస్తువునందు స్వాగోచరత్వమును (మనస్సున కవిషయమగుటను) తెలిసికొని నిరింధనాగ్నివలె స్వయముగనే యుపశమించును. ఎవడు తత్త్వము బోధితమైనను లెస్సగ దెలిసికొనలేడో, ఎవడు తెలిసికొనినను తత్త్వమును మరచునోవారిరువురకు సాధుసంగతియేయుపాయము. సత్పురుషులన్ననోమాటిమాటికి బోధించెదరు. మాటిమాటికిస్మరింపజేసెదరు.

ఎవడు విద్యామదాది దుర్వాసనచే పీడింపబడి, సాధువుల ననుసరించుట కుత్సాహమును పొందడో అట్టివానికి పూర్వమునందు చెప్పబడిన వివేకముచే వాసనాపరిత్యాగమే చిత్తనిరోధమునం దుపాయము. ఎవడు వాసన లతిప్రబలమగుటవలన వాటిని త్యజించుటకు సమర్థుడు కాడో యట్టివానికి ప్రాణస్పందనిరోధమే మనోనిగ్రహమునం దుపాయము. ప్రాణస్పందము, వాసన యీరెండున్ను చిత్తప్రేరకము లగుటవలన వారెంటి నిరోధముండినచో చిత్తనిరోధము (చిత్తశాంతి) సంభవించును. ఈవిషయమునే వసిష్ఠమహర్షి యీక్రిందివిధమున చెప్పెను.

'ద్వే బీజే చిత్తవృక్షస్య ప్రాణస్పన్దన వాసనే, ఏకస్మింశ్చ తయోః క్షీణే క్షిప్రం ద్వే అపి నశ్యతః ॥' చిత్తమనెడి వృక్షమునకు ప్రాణస్పందమని, వాసన యని రెండుబీజములు కలవు. ఆరెంటిలో నేదో యొకటి నశించిన రెండును శీఘ్రముగ నశించును. "ప్రాణాయామ దృఢాభ్యాసై ర్యుక్త్యాచ గురుదత్తయా । ఆసనాశనయోగేన ప్రాణస్పందో నిరుధ్యతే ॥ ప్రాణాయామమును దృఢముగ నభ్యసించుట చేతను, గురుప్రసాదిత యుక్తిచేతను, సిద్ధాసనాది యోగములచేతను, "అర్ధమోదనేన" అనురీతిని యశనాది సంబంధముచేతను ప్రాణస్పందము నిరోధింపబడును.

"అసంగవ్యవహారిత్వా ద్భవభావనవర్జనాత్ । శరీరనాశదర్శిత్వా ద్వాసనా న ప్రవర్తతే ॥" వ్యవహారములతో సాంగత్యములేనివాడగుటవలనను, సంసారభావనను వర్జించుటవలను, శరీరము నశించునదే యని తెలిసికొనుటవలనను వాసన ప్రవర్తింపదు.

"వాసనాసంపరిత్యాగా చ్చిత్తం గచ్ఛ త్యచిత్తతామ్ ॥ ప్రాణస్పన్దనిరోధాచ్చ యథేచ్ఛసి తథా కురు ॥ వాసనను లెస్సగ విసర్జించుటవలన చిత్త మచిత్తత్వమును పొందును. ప్రాణస్పన్దనిరోధమువలనను

చిత్త మచిత్త్వమును పొందును. ఓరామచంద్ర! వాసనా పరిత్యాగప్రాణస్పంద పరిత్యాగములనెడి రెండిం టిలో దేనిని నీవు కోరెదవో దానిని యాచరింపుము.

"ఏతావన్మాత్రకం మన్యే రూపం చిత్తస్య రాఘవ। యద్భావనం వస్తునోఽన్తర్వస్తుత్వేన రసేన చ॥ యదా న భావ్యతే కించిద్ధేయోపాదేయరూపి యత్। స్థీయతే సకలం త్యక్త్వా తదాచిత్తం న జాయతే। అవాసనత్వాత్సతతం యదా న మనుతే మనః॥ అమనస్తా తదోదేతి పరమాత్మ పదప్రదా" వస్తువు యంతర్వస్తువుగను, రసస్వరూపముగను యే భానముకలదో, దేనిని హేయోపాదేయ రూపము కలదానినిగ తలవదో చిత్తముయొక్క రూపమింతమాత్రమే యని నేను తలచెదను. ఎట్టిసమయమున సకలమును విడచియుండునో అట్టి సమయమున చిత్తము జనింపదు. యెల్లపుడు వాసనలేనిదగుటచే మనస్సు యెపుడు దేనిని తలవదో యపుడు పరమాత్మపదము నిచ్చు యమనస్కత జనించును.

ఇచట ప్రాణస్పందనిరోధార్థము యభ్యాసము, వాసనాపరిత్యాగార్థము వైరాగ్యము అను రెండు యుపాయములే పర్యవసితములు. సాధుసంగతి, యధ్యాత్మ విద్యాయోగము మన్ననో అభ్యాస వైరాగ్యోపపాదకములగుటచే యన్యథాసిద్ధములై అభ్యాసవైరాగ్యములలోనే యంతర్భవించుచున్నవి. కనుకనే శ్రీకృష్ణపరమాత్మచే "అభ్యాసేన వైరాగ్యేణ" అని అభ్యాసవైరాగ్యములు రెండే చెప్పబడెను. కనుకనే పతంజలియు "అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః" అభ్యాస వైరాగ్యములచేతనేమనోనిరోధము సంభవించునని పైసూత్రముచే చెప్పెను. పూర్వమునందు చెప్పబడిన ప్రమాణ, విపర్యయ, వికల్ప నిద్రా, స్మృతులనెడి యయిదు విధములగు వృత్తులయొక్కయు, ఆసురములగుటచే క్లిష్టమగు యనంతవృత్తులయొక్కయు, దైవములగుటచే యక్లిష్టములగు సర్వవృత్తులయొక్కయు, నిరోధము నిరింధనాగ్నివలె యుపశమమనెడు పరిణామము అభ్యాసవైరాగ్యములనెడి రెంటిచేతనే కలుగును. యీరెండును సముచ్చిత్యకారణములు. ఈవిషయమే యోగభాష్యమునందు "చిత్తమను నది యుభయతఃప్రవాహములుకలదై ప్రవహించుచున్నది. కల్యాణముకొఱకు ప్రవహించుచున్నది. పాపముకొఱకును ప్రవహించుచున్నది అందు యే చిత్తనదీప్రవాహము కైవల్యప్రాగ్భారమై, వివేకనిమ్నమై, ప్రవహించునో ఆచిత్తనదీప్రవాహము కల్యాణవహమగును. ఏది యవివేకనిమ్నమై సంసార ప్రాగ్భారమగునో యది పాపవహము. అందు వైరాగ్యముచే విషయస్రోతస్సు ఖిలముగ చేయబడును. వివేకదర్శనాభ్యాసముచే కల్యాణస్రోతస్సు ఉద్ఘాటన చేయబడును. (తెరువబడును) ఆరెంటియధీనమే చిత్తవృత్తినిరోధము. అభ్యాసవైరాగ్యాధీనమే చిత్తవృత్తినిరోధమనుట అని చెప్పబడెను. ప్రాగ్భార నిమ్న పదములు "తదా వివేకనిమ్నం కైవల్యప్రాగ్భారం చిత్తం" అను సూత్రమువద్ద వ్యాఖ్యానింపబడెను. యెట్లు తీవ్రవేగముతోగూడిన నదీప్రవాహమును సేతుబంధముచే (ఆనకట్టచే) మరలించి చిన్న కాలవలు త్రవ్వి వాటిద్వారమున క్షేత్రాభిముఖముగ తిర్యక్ ప్రవాహాంతర్ముఖముగ కల్పింపబడునో అట్లే వైరాగ్యముచే చిత్తనదీప్రవాహమును మరల్చి సమాధ్యభ్యాసముచే ప్రశాంత వాహిత సంపాదింపబడును. కాన ద్వారభేదముచే యభ్యాసవైరాగ్యములకు సముచ్చయమే.

అభ్యాసవైరాగ్యములలో నేదోయొకటియే చిత్తనిరోధమునకు ద్వారమన్నచో వ్రీహియవలవలె వికల్పము ప్రాప్తించును. "అనగా వ్రీహిభిర్జుహోతియవైర్వా" అనుచోట వ్రీహులచేతను కాని, లేదా యవలచేతను కాని హోమముచేయవలెను. అనుస్థలమున వ్రీహియవలకు హోమమును కూర్చి వికల్పము ప్రాప్తించినటు లచటను యభ్యాసవైరాగ్యములకు వికల్పము ప్రాప్తించెడిని. అట్లగుచో క్రియారూపము అగు మంత్రజప, దేవతాధ్యానముల కావృత్తిరూపమగు యభ్యాసము సంభవించును. సర్వవ్యాపారోపరమమగు సమాధియొక్క యభ్యాసమననేమి? అను శంకను నివారించుటకు అభ్యాసమనెట్టిదో సూత్రముచే చెప్పుచుండెను. "తత్రస్థితౌ యత్నోఽభ్యాసః" అని స్వరూపావస్థితము, దృష్ట, శుద్ధము, అప చిదాత్మ

యందు అవృత్తికచిత్తముయొక్క ప్రశాంతవాహితారూప నిశ్చలత్వమే స్థితి. అట్టి స్థితినిమిత్తము మానసికోత్సాహము స్వభావచాంచల్యమువలన బహిఃప్రవాహస్వభావముకల చిత్తమును అన్నివ్యాపారముల చేతను నిరోధింపగలనను యుత్సాహము యావర్త్యమానమై యభ్యాస మనబడును. "సతుదీర్ఘకాల నైరన్తర్య సత్కారాసేవితో దృఢభూమిః" ఆ యభ్యాసమును దీర్ఘకాలము భేదములేకుండగ సేవించిన విచ్ఛేదముండదు. విచ్ఛేదము లేమిఁజేసి నిరన్తరము ఆసేవితమగును. శ్రద్ధాతిశయముచే సేవింపబడిన దృఢభూమియై విషయవాసనచే చలింపజేయుటకు శక్యముకాదు. అదీర్ఘకాలమయినను "విచ్ఛిద్య విచ్ఛిద్య" అవి సేవించినచో శ్రద్ధాతిశయము లేకుండుటవలన యవిశేషనకషాయ సుఖాస్వాదనములు పరిహరించుటకు శక్యముకావు. అట్లగుచో వ్యుత్థానసంస్కారప్రాబల్యమువలన యభ్యాసము అదృఢభూమియై ఫలము కొరకు సమర్థముకాదు. అందుచేదీర్ఘకాలము నైరన్తర్యము సత్కారము అని మూడునుచెప్పబడెను. వైరాగ్యము —అపరమని, పరమని రెండువిధములు అందు అపరవైరాగ్యము యతమానసంజ్ఞా. వ్యతిరేకసంజ్ఞా ఏకేంద్రియసంజ్ఞా వశీకారసంజ్ఞా, అను భేదములచేనాలుగువిధములు. అందుపూర్వపూర్వభూమి కాఽయముచే నుత్తరోత్తర భూమికా సంపాదన విషతచేనాల్గవదియగు వశీకారసంజ్ఞావైరాగ్యము నే సూత్రముచే సూత్రకారులు చూపిరి. "దృష్టానుశ్రవిక విషయ వితృష్ణస్య వశీకారసంజ్ఞా వైరాగ్యమ్" స్త్రీలు; అన్నపానములు, ఐశ్వర్యము, మొదలగునవి దృష్టమైన విషయములు మూడు. స్వర్గము విదేహత, ప్రకృతిలయము, మొదలగునవి వైదికములుగ అనుశ్రవికవిషయములు. అట్టి యుభయ విధములగు దృష్టానుశ్రవిక విషయములందు తృష్ణయున్నచో వివేకతారతమ్యముచే యతమానసంజ్ఞా వైరాగ్యము, వ్యతిరేకసంజ్ఞా వైరాగ్యము, ఏకేంద్రియసంజ్ఞావైరాగ్యము సంభవించును. ఈజగత్తునందు ఏదిసారవత్తు ఏది యసారము అని గురుశాస్త్రములచే తెలిసికొనగలనను యుద్యోగమే. యతమానసంజ్ఞా వైరాగ్యము. తన చిత్తమునందు పూర్వమునందుండిన దోషములలో యభ్యస్యమాన వివేకముచే యీదోషము లుడిపినములు, ఈదోషములు మిగిలియున్నవి. అని వైద్యునివలె వివేచనము వ్యతిరేకసంజ్ఞా వైరాగ్యము. దృష్టానుశ్రవిక విషయ ప్రవృత్తి దుఃఖాత్మకము అను జ్ఞానముచే తృష్ణ బహిరింద్రియ ప్రవృత్తిని పుట్టింపక పోయినను ఔత్సుక్యమాత్రముచే తృష్ణ మనస్సునందుండుటయే ఏకేంద్రియసంజ్ఞా వైరాగ్యమని యనబడును మనస్సునందు తృష్ణలేమిఁజేసి యన్నివిధములచేతను వైతృష్ణ్యము అనగా జ్ఞానప్రసాదరూపము తృష్ణావిరోధియగు చిత్తవృత్తి వశీకారసంజ్ఞా వైరాగ్యమనబడును. ఇట్టి వశీకారసంజ్ఞా వైరాగ్యము సంప్రజ్ఞాతసమాధి కంతరంగసాధనము. అసంప్రజ్ఞాతసమాధికి బహిరంగసాధనము. అసంప్రజ్ఞాతసమాధి కంతరంగసాధనము పరమవైరాగ్యమే యని గ్రహింపనగును. ఈవిషయమునే సూత్రకారులు "తత్పరం పురుషఖ్యాతే ర్గుణవైతృష్ణ్యమ్" సంప్రజ్ఞాతసమాధిపాటవముచే సత్త్వరజస్తమోగుణత్రయాత్మకమగు ప్రధానమునుండి వేరుపరుపబడిన పురుషునికి సాక్షాత్కారత్వము జనించును. దానివలన నిఖిలగుణత్రయ వ్యవహారములయందు వైతృష్ణ్యము కలుగును. అట్టి వైతృష్ణ్యమే ఫలభూతమైన పరమవైరాగ్య మనబడును. దానిపరిపాకమువలన చిత్తోపశమపరిపాకము, దానివలనశీఘ్రముగ కైవల్యము సిద్ధించును. ॥౩౫॥

శంకరానందీయము :— మనోనిగ్రహసాధనములను బోధించుచుండెను. విచారింప మనస్సు చంచలమగుటవలనను, ప్రమాథియగుటవలనను, బలవత్తమగుటవలనను, దృఢమగుటవలనను, దుర్నిగ్రహమనుటయందు సందియములేదు. అయినను తన్నిగ్రహోపాయమును చెప్పెద వినుము. శ్రుతిస్మృతియుక్తులచే పూర్వమునందు చెప్పిన రీతిని నిఖిల ప్రపంచమునకు మిథ్యాత్వము తెలిసికొనిన వానికి విషయములయందసత్త్వ తుచ్ఛత్వ బంధకత్వబుద్ధి లెస్సగ జనించును. అట్టి వైరాగ్యముచే మనోనిగ్రహము సంభవించును. పదార్థ మిథ్యాత్వజ్ఞానముచే రాగద్వేషాది దోషములు, రాగద్వేషవేగహేతువులు మరలిపోవును. వానినివృత్తిచే మనస్సు వశవర్తియై నిశ్చలమగును.

రాగద్వేషాదులులేని బాలాదులయందు మనశ్చాంచల్యమే చూడబడుచున్నదే యెట్లు రాగద్వేషాదులు లేకపోవుటచేతను, వైరాగ్యమాత్రముచేతను మనస్సునకు నిశ్చలత్వముసిద్ధించును? అని యాశంకింపఁజనదు. బాలురకు పదార్థ మిథ్యాత్వజ్ఞానము, రాగాద్యభావము సంభవింపదు. కాన మనోనైశ్చల్యము సంభవింపదు. అయినను అంగి లేమింజేసి అంగమాత్రముచే కార్యము సిద్ధింపదు. కాన అంగిని ప్రధానముగ సంపాదింప వలయునను యాశయముచే శ్రీకృష్ణపరమాత్మ "అభ్యాసేన" అని చెప్పుచుండెను.

అభ్యాసమనగ విజాతీయ ప్రత్యయ తిరస్కారపూర్వకముగ సజాతీయ ప్రత్యయావృత్తియే అట్టియభ్యాసముచేఅనగా తీవ్రమోక్షేచ్ఛా తీవ్రవైరాగ్యమాత్రసాధనముచే చిరకాలము నిత్యనిరంతరభావియగు "బ్రహ్మైవాహం" అను బ్రహ్మప్రత్యయాభ్యాసముచే విజాతీయ ప్రత్యయములు నిశ్శేషముగ నశింప తద్వాసనలు నిశ్శేషముగ నశించుటవలన "నిమిత్తాపాయె నైమిత్తిక స్యాప్యపాయః" కారణములేనిచో (నశించినచో) కార్యముకూడ నశించినను న్యాయముచే మనశ్చలననిమిత్తములగు వాసనలు నశింప మనస్సు స్వయముగనే నిశ్చలమగును. కాన తీవ్రమోక్షేచ్ఛావైరాగ్యములతో గూడిన సత్ప్రత్యయాభ్యాసమే మనోనిగ్రహమునందు, మనోనైశ్చల్యమునందు పరమకారణము. లెస్సగ ననుష్ఠితమగు యభ్యాసముచేతనే మనస్సు నిశ్చలమగునని యర్థము. ॥౩౫॥

పరమార్థప్రప:—రెండువిధములగు మనోనిగ్రహోపాయముల నుపదేశింపదలచి "అసంశయం" అని చెప్పుచుండెను.చాంచల్యాదిస్వభావముకల మనస్సు నిరోధించుటకు శక్యముకానిదని నీవు చెప్పిన విషయము సందేహము లేనిదే. అయినను యభ్యాసముచేతను వైరాగ్యముచేతను స్వాధీనముచేసుకొనబడును.

అందు అభ్యాసమనగ నిరంతర మాత్మానుసంధానము. వైరాగ్యమనగ విషయవైరస్యము. ఈ మనస్సు నిగ్రహింపబడినచో అభ్యాసముకాని, వైరాగ్యముకాని సిద్ధించును. అట్లే యభ్యాసవైరాగ్యము చేతనే మనోనిగ్రహముసిద్ధించును. కానపిచ్చికుదిరిన పెండ్లియగును. పెండ్లిఅయిన పిచ్చికుదురును అనునట్లుల అన్యోన్యాశ్రయము సంభవించును. అభ్యాసవైరాగ్యములు విచారాధీనములగుట అన్యోన్యాశ్రయము సంభవింపదు. అట్టి ప్రశ్నకుత్తరము "శనైశ్శనై రుపరమేత్" అనిపూర్వమునందే శ్రీకృష్ణపరమాత్మచేచెప్ప బడెను "అభ్యాసేనచ కౌన్తేయ వైరాగ్యేణచ గృహ్యతే" అను దానిచే స్మారితము. అది యెట్లనిన? పరమార్థప్రాప్తియందు ఆత్మవిచారమే శరణమని "ద్రష్టవ్య శ్శ్రోతవ్యో నిదిధ్యాసితవ్యః" అనుశ్రుతియే బోధించుచున్నది. "వేదాహమేతం" ఇత్యాదిశ్రుతులు యీవిషయమునే బోధించుచున్నవి. అందు నాత్మ దేహేంద్రియాదిద్రష్టయగుటవలన ఘటద్రష్ట ఘటము కానటుల దేహేంద్రియాదులకంటె వేరు. అట్టి యాత్మ యెట్టిదని విచారింప రూపరసాది గ్రాహకత్వమునందు ప్రతిక్షణము యన్వేషింపదగినది. అట్టి యన్వేషణమే ప్రస్తుతమగు యభ్యాసము. అట్లే యుత్పత్త్యనంతరము ననంతకాలము నాచే సుఖములలో నేది యధికముగ ననుభూతము? అని పరామర్శింప బాల్య, పౌగండ, కైశోర, యౌవన, వార్ధకాద్యవస్థలయందు విస్తారముగ దుఃఖమే యనుభూతముగ స్మరింపబడుచున్నది. అట్లే విషయలాభార్థము గొప్ప ప్రయత్నము ప్రాణాంతకమగునది చేయబడెను. కాన అది దుఃఖరూపమే. భోగసమయ మున్ననో నిమేష మాత్రమే. అట్టి సుఖముకూడ మత్స్యామిషన్యాయమున పరిణతియందు విరసమగుటవలన దుఃఖపర్యవసాయియే. అని విచారముచే వైరాగ్యముయొక్క రీతి సంభవించును.

మఱియు మనస్సు విషయలోలుపమైనను అభ్యాసము, విరాగముసంభవించును. ఈవిషయమే యోగ శాస్త్రమందు "యత్రైవ యాతి చపలం నను చిత్తమేత, త్తత్రైవ భాతి పరమేశ్వర ఏవ సాక్షాత్ । ప్రాగ్దుఃఖదోఽథ విరమే విరసః పదార్థ, స్త్వాత్మా చిరం సుఖద ఇత్యనిశం విచింత్య ॥" చపలమగు చిత్తమెచట కేగునో యచటనే సాక్షాత్తు పరమేశ్వరుడే భాసించుచుండెను. పదార్థము మొట్టమొదట దుఃఖప్రదమైనను అనంతరమున విరమమునందువిరసమే యగును. కాన "ఆత్మ యొక్కటియే చిరకాలముసుఖప్రదమని యెల్లపుడు విచారించి" అని చెప్పబడెను.

గీ॥ అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః।
వశ్యాత్మనాతు యతతా శక్యోఽవాప్తు ముపాయతః॥ ॥౩౬॥

పదవిభాగము:— అసంయతాత్మనా- యోగః- దుష్ప్రాపః- ఇతి- మే- మతిః- వశ్యాత్మనా-తు- యతతా- శక్యః- అవాప్తుం- ఉపాయతః। ॥౩౬॥

ప్రతిపదార్థము:— అసంయతాత్మనా= అసంయత = నియమింపబడని; ఆత్మనా = అంతఃకరణము కలవానిచే; యోగః = యోగము; దుష్ప్రాపః = పొందుటకు శక్యముకానిది; ఇతి = ఇట్లని; మే = నా యొక్క; మతిః = అభిప్రాయము; వశ్యాత్మనాతు = వశ్యమైనయంతఃకరణకలవాడును; యతతా = ప్రయత్నముచేయువాడును అగు యోగిచే; ఉపాయతః = ఉపాయముచే; అవాప్తుం = పొందుటకు; శక్యః = శక్యమైనది ॥౩౬॥

కనుకనె 'కౌన్తేయ! మహాబాహో!' అని సంబుద్ధిచే వివేకత్యాగములు గ్రహింపవలెను. మేమన్ననో స్వాత్మభావమునందుండినవారలమైన నీకు సాహాయ్యమును చేయగలము. అని యర్థము. ॥౩౫॥

నీలకంఠీయము:-మనస్సునకుదుర్నిగ్రహత్వము (విషయములందు పోకుండగనరికట్టుటశక్యముకాకపోవుట) నంగీకరించి శ్రీకృష్ణపరమాత్మ ముందు విధమున చెప్పుచుండెను. విచారింప మనస్సు విషయములయందు ప్రవేశింపకుండగ నరికట్టుట శక్యమైనది కాదు. అయినను సముచ్చితములగు నభ్యాసవైరాగ్యములచే నిగ్రహము నశక్యమగు మనస్సును నిగ్రహింపవచ్చును. అభ్యాసమనగ నొకానొకచిత్త మనెడి భూమియందు సమానమగు ప్రత్యయావృత్తి. అది యెట్లనిన ఇతరవృత్తిలేక తైలధారవలె "బ్రహ్మైవాహ మస్మి" అను చిత్తవృత్తియొక్క యావృత్తి. వైరాగ్య మనగ దృష్టభోగములగు స్రక్చందనవనితాదులయందు అదృష్టములగు స్వర్గాదిభోగములయందును, తత్సాధనములయందును దోషజ్ఞానపురస్సరముగతృష్ణలేకుండుట. వ్యవసాయము. (కృషి) చేయువాడు క్షేత్రమునందు కాల్వనీరును పెట్టుచు ఒకక్షేత్రముయొక్క ద్వారమును మూసివేసి రెండవక్షేత్రము యొక్క ద్వారమును తెరచును. అట్లే వైరాగ్యముచే విషయప్రవాహము నరికట్టి యభ్యాసముచే కల్యాణప్రవాహము తెరవబడును. కాన నభ్యాసవైరాగ్యములు రెండును యావశ్యకములు. ఈవిషయమునే"అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః" అను యోగసూత్రముకూడ బోధించుచున్నది

— ♦ ౬వ అధ్యాయము — ౩౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము - ప్రారబ్ధభోగముకలిగినట్టిన్ని తత్త్వజ్ఞానముకన్న ప్రబలమైన కర్మచేత స్వఫలదానముకై మనస్సుయొక్కవృత్తులు జనించుచుండ నావృత్తుల నిరోధించుట యెటుల శక్యమగును. అనినీవు పలికిన విషయమై చెప్పెదవినుము. అని "అసంయతాత్మనా" అని శ్రీకృష్ణపరమాత్మ చెప్ప మొదలిడెను.

తత్త్వసాక్షాత్కారము జనించినను వేదాంతవ్యాఖ్యావాది వ్యాసంగమువలన కాని, అలస్యాది. దోషమువలన కాని, అభ్యాసవైరాగ్యములచే నిరుద్ధముకాని మనస్సు కలవాడు "అసంయతాత్మా" అని చెప్పబడును. తత్త్వసాక్షాత్కారము కల యట్టివానిచే మనోవృత్తి నిరోధము ప్రారబ్ధకర్మకృతచిత్తచాంచల్యమువలనదుఃఖము (కష్టము) చేకూడ పొందుటకు శక్యము కాదు. అని నీవు పలికెదవు. అందు విషయమై నాయభిప్రాయముకూడ నదియే.

అట్లగుచో యే యుపాయముచే మనోవృత్తినిరోధము ప్రాప్తించును? అని ప్రశ్నించెదవా? చెప్పెద వినుము. వైరాగ్యపరిపాకముచే వాసనాక్షయమైయుండ విషయపారతన్త్ర్యశూన్య మంతఃకరణమగును. అట్టివాడు వశ్యాత్మ అనగా స్వాధీనమొనరించుకొనిన యంతఃకరణకలవాడు. ఇట "తు" అనుశబ్దము అసంయతాత్మవైలక్షణ్యద్యోతనార్థము. అనగా అసంయతాత్మకంటె సంయతాత్మ విలక్షణుడని యాశయము. లేదా "తు"అను శబ్దము అవధారణార్థకము. అనగా సంయతాత్మయే యని భావము. అట్టి ప్రయత్నించువానిచే విషయప్రోతస్సు ఖిలీకృతమైనమ అత్మస్రోతస్సుయొక్క యుద్ఘాటనార్థము ప్రాగుక్తమగు

శాంకరభాష్యమ్:—

యః పున రసంయతాత్మా తేన— అసంయతాత్మనాఽభ్యాసవైరాగ్యాభ్యా మసంయత ఆత్మాన్తఃకరణం యస్య సోఽయ మసంయతాత్మా తేనాసంయతాత్మనా యోగో దుష్ప్రాపో దుఃఖేన ప్రాప్యత ఇతి మే మతిః । యస్తు పునర్వశ్యాత్మాఽభ్యాసవైరాగ్యాభ్యాం వశ్యత్వమాపాదిత ఆత్మా మనో యస్య సోఽయం వశ్యాత్మా తేన వశ్యాత్మనాతు యతతా భూయోపి ప్రయత్నం కుర్వతా శక్యోఽవాప్తుం యోగ ఉపాయతో యథోక్తాదుపాయాత్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అభ్యాస వైరాగ్యములతో నంతఃకరణమును స్వాధీన మొనరించుకొననివానికి యోగము పొందశక్యము కానిదని నాఅభిప్రాయము. అట్లు కాక యెవ డంతఃకరణమును అభ్యాసవైరాగ్యములచే స్వాధీనమొనరించుకొనునో వాడు వైరాగ్యపూర్వకమగు మనోనిరోధముచే యోగమును పొందుటకు సమర్థుడగును. ॥౩౬॥

యభ్యాస మొనరించువానిచే సర్వచిత్తవృత్తినిరోధము చిత్తచాంచల్యకారణమగు ప్రారబ్ధకర్మలను తిరస్కరించి పొందుటకు శక్యమైనది.

అతిబలవంతమగు ప్రారబ్ధకర్మల యభిభవమెటుల సంభవించు ననిన ఉపాయమువలన ప్రాప్తించును. అనగా పురుషకారమున ప్రాప్తించును. లౌకికము కాని, వైదికము కాని, యుపాయము ప్రారబ్ధకర్మాపేక్షచే ప్రబలమగుటవలన పురుషకారరూపోపాయమే యోగప్రాప్తికి సాధనము. అట్లు కానిచో లౌకికుల కృష్యాది ప్రయత్నమునకు వైదికుల జ్యోతిష్టోమాది ప్రయత్నమునకు వైయర్థ్యము ప్రాప్తించెడిని. ప్రారబ్ధకర్మ యున్నచో దానివలననే ఫలముప్రాప్తించుచుండ ప్రయత్నముచే నేమి ప్రయోజనము? ప్రారబ్ధకర్మలేనిచో యెన్నివిధములైనను ఫలముప్రాప్తింపనందున పురుషకారముచే నేమి ప్రయోజనము? అను ప్రారబ్ధకర్మకు సదసత్త్వవికల్పన ప్రాప్తింప పురుషకారము వ్యర్థము కావలసివచ్చును.

స్వయముగ నదృష్టరూపమగుకర్మ దృష్టసాధనసంపత్తి లేనిదే ఫలమును పుట్టించుటయం దసమర్థమగుటవలన కృష్యాదులయందు పురుషప్రయత్నమపేక్షితమే యనరాదా? యోగాభ్యాసమునందును, యోగాభ్యాసముచే సాధింపదగిన జీవన్ముక్తికిన్ని సుఖాతిశయరూపమగుటచే ప్రారబ్ధకర్మ ఫలాంతర్భూతమగుటవలన పునఃప్రయత్నము నపేక్షించునదియే యగుటంజేసి శమాధానము సమానమే.

లేక, ప్రారబ్ధఫలకమగు కర్మ దుష్టమగుటవలన తత్త్వజ్ఞానముకంటె ప్రబలమని కల్పించుచో అట్లే శాస్త్రీయమగు ప్రయత్నము యంతటను ప్రారబ్ధకర్మకంటె ప్రబలమై చూడబడుటవలన ప్రారబ్ధకర్మకంటెను యోగాభ్యాసము ప్రబలము. ఈవిషయమునే వసిష్ఠమహర్షి యీక్రిందివిధమున పేర్కొనెను.

'సర్వమేవేహ హి సదా సంసారే రఘునందన । సమ్యక్ప్రయుక్తా త్సర్వేణ పౌరుషా త్సమవాప్యతే' ఓరామచంద్ర! ఈసంసారమునం దెల్లపుడు సర్వము- లెస్సగ ప్రయోగింపబడిన పౌరుషమువలన నందరిచే పొందబడుచున్నది.

'ఉచ్ఛాస్త్రం శాస్త్రితం చేతి పౌరుషం ద్వివిధం స్మృతం । తత్రోచ్ఛాస్త్ర మనర్థాయ పరమార్థాయ శాస్త్రితమ్ ॥" పౌరుషము ఉచ్ఛాస్త్రమని, శాస్త్రితమని రెండువిధములు. ఉచ్ఛాస్త్రితమనగ శాస్త్రనిషిద్ధమని యర్థము. శాస్త్రితమనగ శాస్త్రవిహితమని యర్థము. శాస్త్రనిషిద్ధపౌరుషము నరకాది ప్రాప్తికి హేతువు. శాస్త్రవిహితము- ధర్మార్థకామమోక్షము లనెడి నాల్గు పురుషార్థములలో సర్వోత్కృష్టమగు మోక్షమునుగూర్చి యంతఃకరణశుద్ధిద్వారా హేతువగును.

"శుభాశుభాభ్యాం మార్గాభ్యాం వహన్తీ వాసనాసరిత్ । పౌరుషేణ ప్రయత్నేన యోజనీయా శుభే పథి" వాసనయనెడి నది శుభాశుభమునెడి మార్గముల ప్రవహించుచున్నది. అట్టిదానిని పౌరుష రూప మగు ప్రయత్నముచే శుభమార్గమున సమకూర్పవలెను.

"అశుభేషు సమావిష్టం శుభే ష్వేవావతారయ । స్వమనః పురుషార్థేన బలేన బలినాం వర॥" బలవం తులలో శ్రేష్ఠుడవగు యోరామచంద్ర! అశుభములయందు కూరుచుండిన నీమనస్సును బలమైన పురుషార్థ ముచే శుభములయందే ప్రవేశపెట్టుము. "ద్రాగభ్యాసవశా ద్యాతి యదా తే వాసనోదయమ్ । తదాఽ భ్యాసస్య సాఫల్యం విద్ధి త్వ మరిమర్దన!" శత్రుసంహారకుడవగు ఓ రామచంద్రప్రభు! అభ్యాసవశమున నీమనస్సు శీఘ్రముగ నెప్పుడు వాసనోదయమును పొందునో అపుడే నీవు అభ్యాసము సఫలమని తెలిసి కొనుము. ఇచటవాసన యనగ శుభవాసన యని యర్థము.

"సందిగ్ధాయామపి భృశం శుభామేవ సమాహర । శుభాయాం వాసనావృద్ధౌ తాత! దోషో న కశ్చన ॥" సందగ్ధమైనదానివిషయమైకూడ నత్యంతము శుభవాసనే సమకూర్పుము. వాసనావృద్ధి శుభ మగుచో దోష మేమియు లేదు

"అవ్యుత్పన్నమనా యావ ద్భవా నజ్ఞాతతత్పరః । గురుశాస్త్రప్రమాణై స్త్వం నిర్ణీతం తావ దాచర ॥" ఓ రామచంద్ర! నీవవ్యుత్పన్నమనస్కుడవై పరమతత్త్వమును తెలిసికొననివాడవగుచో గురుశాస్త్రప్రమాణములచే నిర్ణీతమునే యాచరింపుము.

"తతః పక్వకషాయేణ నూనం విజ్ఞాతవస్తునా । శుభోప్యసౌ త్వయా త్యాజ్యో వాసనౌఘో నిరో ధినా ॥" అనంతరము పక్వకషాయమును, తెలియబడిన యాత్మతత్త్వముకల నీచే శుభమగునట్టి యీవాసనా సమూహము కూడ నిరోధసమాధిచే విడువనగును. అని చెప్పెను. కాన నవివేక నిబంధనమైన సాక్షిగతమగు సంసారము వివేకసాక్షాత్కారమువలన తొలగినను ప్రారబ్ధకర్మపర్యవస్థాపితములగు చిత్తముయొక్క స్వాభావికమగు వృత్తులు యోగాభ్యాసప్రయత్నముచే తొలగ జీవన్ముక్తుడై పరమయోగి యగును. చిత్తవృత్తినిరోధము లేనిచో తత్త్వజ్ఞానవంతుడైనను అవరమయోగియే యని సిద్ధము. మిగిలినట్టి యధిక విషయములు జీవన్ముక్తివివేకమున సవిస్తరముగ చూడనగును. ॥౩౬॥

శంకరానందీయము:— మరియు తీవ్రమోక్షేచ్ఛా వైరాగ్యములు లేనట్టియు, ఆత్మతత్త్వము జ్ఞాతమైనను తత్త ద్విషయ వాసనలచే విషయములయందే ప్రవృత్తి కాన చిరకాలము నిత్యము, నిరంతరము; అత్యంతాస్థచే బ్రహ్మమునందు స్థాపింపబడని చిత్తముకల అనగా సమాధియోగము ననుష్ఠింపని యతిచే జ్ఞానయోగము అనగా శుక్తికాదర్శనముచే శుక్తిప్రత్యయమువలె బ్రహ్మమాత్రదర్శనలక్షణము. అప్రతి బద్ధము అగు అధిష్ఠాన (బ్రహ్మదర్శన సముత్పన్న సన్తత బ్రహ్మప్రత్యయము) నిత్యనిరన్తరాభ్యాస దుఃఖములేనిదే పొందుటకు శక్యము కాదు. అని పరమేశ్వరుడనగు నానిశ్చయము. కోటి శ్రవణములు చేసినను యతికి సమాధి లేనిదే సమ్యగ్దర్శనము సిద్ధించదని యర్థము.

ముముక్షువగు యతికి సమాధిచేతనే సమ్యగ్జ్ఞానము, మోక్షము సిద్ధించును. కాన సమాధియేచేయ దగినదని సూచించుటకు "వశ్యాత్మనా" అని చెప్పెను. అసంయతాత్మకంటె వశ్యాత్మకు వైలక్షణ్య ద్యోతనార్థము "తు" అనుశబ్దము ప్రయోగింపబడెను. తీవ్రమోక్షేచ్ఛాతీవ్రవైరాగ్యములచే సుతరాం విషయములయం దప్రవృత్తమైన యంతఃకరణము, ఇంద్రియములుకల వానిచేతనైతే అత్యంతశ్రద్ధచే యథాకాలము, యథాలక్షణము యోగసిద్ధికొఱకు యత్నముచేయు యోగిచేతనే చెప్పబడిన లక్షణములు కల యోగ మీయుపాయముచేతనే పొందుటకు శక్యమగును. మరి యితర యేయుపాయములచేతను పొందుటకు శక్యము కాదు. ॥౩౬॥

అర్జున ఉవాచ:—

గీ॥ అయతి శ్శ్రద్ధయోపేతో యోగా చ్చలితమానసః ।
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ॥ ॥32॥

పదవిభాగము:— అయతిః- శ్రద్ధయా- ఉపేతః- యోగాత్- చలితమానసః- అప్రాప్య- యోగసంసిద్ధిం- కాం- గతిం- కృష్ణ- గచ్ఛతి । ॥32॥

ప్రతిపదార్థము:— అర్జునః = అర్జునుడు; ఉవాచ = పలికెను; అయతిః = ప్రయత్నములేనట్టియు; శ్రద్ధయా = యోగమార్గమునందు ఆస్తిక్యబుద్ధితో; ఉపేతః = కూడినట్టియు; యోగాత్ = యోగమార్గమునుండి; చలితమానసః- చలిత = చలించిన; మానసః = మనస్సుకలసాధకుడు; యోగసంసిద్ధిం = సమ్యగ్దర్శనరూపమగు యోగఫలమును; అప్రాప్య = పొందక; హేకృష్ణ = ఓకృష్ణభగవానుడా?; కాం = ఎట్టి; గతిం = గతిని; గచ్ఛతి = పొందును? ॥32॥

—♦ 6వ అధ్యాయము — 32వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ఇంతవరకగు గ్రంథముచే ఉత్పన్నతత్త్వజ్ఞానియై యనుత్పన్న జీవన్ముక్తికలవాడు పరమయోగి యనియు ఉత్పన్నతత్త్వజ్ఞానియై యుత్పన్నజీవన్ముక్తికలవాడు పరమయోగి యని సమ్మతమని చెప్పబడెను. వారిరువురికి జ్ఞానమువలన నజ్ఞానము నశించినను యెంతవరకు ప్రారబ్ధభోగము కల కర్మ యుండునో యంతవరకు దేహేంద్రియసంఘాత ముండుటవలన ప్రారబ్ధభోగకర్మ నశింప వర్తమానదేహేంద్రియ సంఘాతము పోవుటవలన, తిరిగి శరీరేంద్రియోత్పాదకము లేనందున యట్టి యిరువురికి విదేహకైవల్యము ప్రాప్తించుటయందు యేసంశయము లేదు.

ఎవడు ప్రాక్కృత కర్మలచే పొందబడిన వివిదిషావర్గ్రస్త చిత్తశుద్ధికలవాడై కృతకార్యుడగుటవలన సర్వకర్మలను పరిత్యజించి పొందబడిన పరమహంసపరివ్రాజక భావముకలవాడై ఆత్మసాక్షాత్కారముచే జీవన్ముక్తుడు, పరప్రబోధనరతుడు, పరమహంసపరివ్రాజకుడు నగు గురువుయొక్క సమీపమున కేగి వాని వలన వేదాన్తమహావాక్యోపదేశమును పొంది యా యుపదేశమునం దసంభావనా విపరీతభావనలనెడి ప్రతిబంధములను తొలగించుటకు "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అను సూత్రముమొదలుకొని "అనావృత్తి శ్శబ్దా దనావృత్తి శ్శబ్దాత్" అను సూత్రమువరకు నాలుగధ్యాయములు కల యుత్తరమీమాంసా శాస్త్రముచే శ్రవణమనననిధిధ్యాసనలను గురుప్రసాదమువలన చేయుట కారంభించునో వాడు శ్రద్ధాళువైనను ఆయువల్పమగుటచే నల్పప్రయత్నముకలవా డగుటవలన నప్రాప్తజ్ఞానపరిపాకముకలవాడై శ్రవణమనననిదిధ్యాసనలు చేయుచుండగనే మధ్యయందు మృతిని పొందుచో, అట్టివాడు కర్మలను యుపాసనలను విడచుట వలన జ్ఞానపరిపాకశూన్యుడు కాన నజ్ఞానము నశింపనివాడై ముక్తిని పొందడు. ఉపాసనాసహితకర్మఫలమగు దేవలోకమును యర్చిరాది మార్గముచే ననుభవింపడు. కేవల కర్మఫలమగు పితృలోకమును ధూమాది మార్గముచే ననుభవింపడు. కనుకనే యిట్టి యోగభ్రష్టుడు అజ్ఞుడగుటంజేసి దేవయాన పితృయాన సంబంధములేనివాడగుటవలన వర్ణాశ్రమాచారభ్రష్టునివలె కీటకాదిభావముచే కష్టదశను పొందునా? లేక శాస్త్రనిందితకర్మ శూన్యుడుగాన వామదేవునివలె కష్టదశను పొందడా? ఇట్లు సంశయపర్యాకులమనస్కుడై యర్జునుడు "అయతిః" అని చెప్పుచుండెను.

"అయతిః" న యతిః, అయతిః, అల్పార్థే నఞ్" "అయతిః" అనుచోట యల్పార్థమున నఞ్ ప్రయుక్తము. అల్పప్రయత్నముకలవాడై గురువేదాన్త వాక్యములయందు విశ్వాసబుద్ధిరూపమగు శ్రద్ధతో గూడినవాడై ఇచట "శ్రద్ధయా" అను పదము శమదమాదుల కుపలక్షణము. అనగా శ్రద్ధతోటి, శమదమాదులతోకూడినవాడై దానిచే నిత్యానిత్యవస్తువివేకము, ఇహాముత్రఫలభోగవిరాగము,

శాంకరభాష్యమ్—

తత్ర యోగాభ్యాసాంగీకరణేన పరలోకేహలోక ప్రాప్తినిమిత్తాని కర్మాణి సంన్యస్తాని యోగసిద్ధిఫలంచ మోక్షసాధనం సమ్యగ్దర్శనం న ప్రాప్తమితి యోగీ యోగ మార్గాన్మరణకాలే చలితచిత్త ఇతి తస్య నాశ మాశంక్య — అయతి రప్రయత్నవా న్యోగ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇట సాధకుడు యోగము నభ్యసించుచుండుటచే నిహలోకపరలోకప్రాప్తిసాధనములగు కర్మలను సన్యసించును. మరియు నట్టిసమయమున నింకను యోగసిద్ధికి ఫలము, మోక్షసాధనమునగు సమ్యగ్దర్శనము కలుగలేదనుకొనుము. అట్టి మరణసమయమున యోగి యోగమార్గమునుండి చలించిన మనస్సు కలవాడగుచో వాని కధోగతి (ఉభయభ్రష్టత్వము)కదా! యని

శమదమోపరతి తితిక్షా శ్రద్ధాదిసంపత్తి, ముముక్షుత్వము అనెడి సాధనచతుష్టయసంపన్నుడు అయి గురుసన్నిధి కేగి వేదాన్త వాక్యశ్రవణాదులను చేయువాడైనను తన యాయువు అల్పమగుటచే మరణకాలమందు యింద్రియములు వ్యాకులమగుటచే సాధనానుష్ఠానము సంభవింపనందున శ్రవణాది పరిపాకమునుండి పొందబడిన తత్త్వసాక్షాత్కారమునుండి చలిత మనస్కుడై, అనగా తత్ఫలమును పొందని మనస్సు కలవాడు. యోగనివృత్తి లేకపోవుటచే యోగసిద్ధిని పొందక తత్త్వజ్ఞానము కారణముగాగల యజ్ఞానతత్కార్యనివృత్తిని అపునరావృత్తిసహితమైన దానిని పొందక తత్త్వజ్ఞుడు కాకయే మృతుడై ఓ కృష్ణా! ఏగతిని పొందును. అనగా కర్మపరిత్యాగమువలన, జ్ఞానము జనింపనందున శాస్త్రోక్త మోక్షసాధనముల ననుష్ఠింపనందున, శాస్త్రనిందితకర్మల నాచరింపని వాడగుటవలన అట్టివాడు సుగతిని పొందునా? లేక దుర్గతిని పొందునా? ॥౩౭॥

శంకరానందీయము:— ఇట్లు యోగ ప్రాప్త్యుపాయమును తెలిసికొని తిరిగి ఇహపరలోకములయందు సుఖకారణములైన శ్రౌతస్మార్తకర్మలను సంన్యసించి యోగనిష్ఠయందు ప్రవృత్తుడై యోగసిద్ధి సంభవింపకుండగనే మృతుడై స్వర్గాపవర్గసాధనములులేని యతికి యేగతి ప్రాప్తింపగలదు? అను శంకచే యాగతిని తెలుసుకొనగోరి యర్జునుడు "అయతిః" అను దానిచే ప్రశ్నించుచుండెను.

యోగానుష్ఠానముచేతనే సమ్యగ్దర్శనము. దానిచేతనే మోక్షము ప్రాప్తించును. అను నిశ్చయపూర్వకమగు యాస్తిక్యబుద్ధిచే కూడుకొనినవాడైనను, 'అయతిః' యోగసిద్ధికొఱకు యత్నమును చేయనివాడై, అనగా "శ్రేయాంసి బహువిఘ్నాని భవన్తి మహతా మపి" అను న్యాయముచే ప్రతిబంధకర్మవశమున సంప్రాప్తవిచిత్ర విఘ్నవిశేషములచే సమాధిప్రమత్తుడు. కనుకనే "యోగా చ్చలితమానసః" "బ్రహ్మైవాహం" అని బ్రహ్మమునందే యాత్మచే ధీనైశ్చల్యము యోగ మనబడును. అట్టియోగమునుండి యంతకాలమునందు బాహ్యవాసనచేతను దుష్కర్మచేతను విపరీతభావమును పొందిన మానసము కలవాడై నశించిన స్మృతికల యతి- విదేహముక్తితో పురుషుని కూర్చునది కాన సమ్యగ్దర్శనము యోగ మనబడును. అట్టిసమ్యగ్జ్ఞానముయొక్క సంసిద్ధి యనగ నిరంతరసమాధ్యనుష్ఠానముచే యప్రతిబద్ధత్వము. 'సర్వమిద మహం చ బ్రహ్మైవ" అను యప్రతిబద్ధబ్రహ్మజ్ఞానమే యోగసంసిద్ధి యనబడును. సమాధిఫలమగు నట్టి దానిని పొందకయే వ్యయముగ మరణించి యేగతిని పొందును? అని యర్జునుడు ప్రశ్నించెను. ఇచట "కాం" అను కింశబ్దము అవిజ్ఞాతపదార్థజ్ఞానార్థకముకాని, యాక్షేపార్థకము మాత్రము కాదు. "గమ్యత ఇతి గతిః" అట్టి వానిచే పొందదగిన యర్థమేది? అని యర్థము.

అట్టి యతికి స్వర్గసంపాదకమగు కర్మానుష్ఠానము లేనందున స్వర్గప్రాప్తి లేదు. విష్ణ్వాదిదేవతోపాసన లేనందున వైకుంఠప్రాప్తియు లేదు. సమాధిసంభావితతత్త్వసాక్షాత్కారము లేనందున ముక్తియు ప్రాప్తిం

శాంకరభాష్యమ్:—

మార్గే శ్రద్ధయాఽఽస్తిక్యబుద్ధ్యా చోపేతో యోగా దంతకాలేపి చలితం మానసం మనో యస్య చలితమానసో భ్రష్టస్మృతిస్సోఽప్రాప్య యోగసంసిద్ధిం యోగఫలం సమ్యగ్దర్శనం కాం గతిం హే కృష్ణ గచ్ఛతి ॥ ॥౩౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యాశంకించుకొని యర్జునుడు పలుకుచున్నాడు— యోగి ప్రయత్నరహితుడైనచో నాతడెంత శ్రద్ధా (ఆస్తిక్య) వంతుడైనను మరణకాలమున యోగమునుండి విచలితమైన చిత్తము కలవాడై యగును. అందుచే యోగఫలమగు సమ్యగ్దర్శనమాతనికి సంభవింపనేరదు. ఓ శ్రీకృష్ణా! అట్టియెడ నాతడేగతిని (పురుషార్థము) పొందును. ॥౩౭॥

పము. పాపాచరణ లేనందున దుర్యోని, దుర్గతియు ప్రాప్తింపదు. కాన నప్రాప్తయోగసంసిద్ధుడగు యతికి యేగతి పట్టగలదో దానిని చెప్పుమని "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అను యర్జునవాక్యమున కాశయము

యోగసంసిద్ధిని పొందకపోయినను ఇట్టి యతికి పూర్వజన్మములయం దాచరితపుణ్యకర్మ యుండుట వలన నాయతికి యాకర్మచే స్వర్గాదిలోకప్రాప్తి కలుగుచుండ "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అని యర్జుని ప్రశ్నయే యసంగత మని శంకింపజనదు.

అట్టి పూర్వజన్మకృతపుణ్యకర్మలు చిత్తశుద్ధిని కలుగజేసి నశించుటవలన స్వర్గాదిప్రాపకకర్మ లేమింజేసి యర్జునుని "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అను ప్రశ్న యుపపన్నమే యగును. అనగా "జన్మాంతర సహస్రేషు యజ్ఞదానతపోధ్వరైః । నరాణాం క్షీణపాపానాం కృష్ణే భక్తిః ప్రజాయతే ॥ జన్మాంతర సహస్రములయం దాచరించిన యజ్ఞదానతపోధ్వరములచే నశింపజేయబడిన పాపముకల మనుష్యులకే శ్రీకృష్ణపరమాత్మయందు భక్తి జనించును. "స్వవర్ణాశ్రమధర్మేణ తపసా హరితోషణాత్ । సాధనం ప్రభవేత్పుంసాం వైరాగ్యాది చతుష్టయమ్" స్వవర్ణాశ్రమవిహితధర్మముచేతను, తపస్సుచేతను శ్రీహరి సంతసించును. అట్టి హరితోషణమువలన పురుషులకు వైరాగ్యాదిసాధనచతుష్టయసంపత్తి ప్రాప్తించును.

'నిత్యనైమిత్తికై రేవ నియమే నేశ్వరార్పితైః । బహుజన్మకృతైర్విప్రస్సత్త్వశుద్ధిం సమశ్నుతే' నియమముచే యీశ్వరార్పితములు, అనేకజన్మకృతములు నగు నిత్యనైమిత్తికకర్మలచేతనే బ్రాహ్మణుడు సత్త్వశుద్ధిని పొందుచున్నాడు. "స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః" మనుష్యుడు తన వర్ణాశ్రమవిహితకర్మచే పరమేశ్వరుని పూజించి యంతఃకరణపరిశుద్ధిని పొందుచున్నాడు. అని చెప్పుటవలన నీశ్వరార్పితమగు పూర్వజన్మోపార్జితపుణ్యకర్మలకు చిత్తశుద్ధియే ప్రయోజన మగుటవలన చిత్తశుద్ధికల ఆయతికిని, యోగచలితమనస్కుడగు యతికి స్వర్గప్రాప్తికి హేతు వగు కర్మ లేమింజేసి యర్జునుని "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అను ప్రశ్న ముపపన్నమే.

అట్లగుచో సంన్యాసమునుమాత్రము స్వీకరించిన యతికి "సంన్యాసా ద్బ్రహ్మణ స్థానం" అను స్మృతిప్రసిద్ధసంన్యాసక్రియామాత్రమువలన బ్రహ్మలోకప్రాప్తి సంభవించుచుండ యర్జునుని "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అను ప్రశ్న యసంగతమే యని శంకింపవలదు. అట్టివాని సంన్యాసమన్యథాసిద్ధ మగుటవలన యర్జునుని "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అను ప్రశ్న ముపపన్నమే. అనగా "ఏతమేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛన్తః ప్రవ్రజన్తి" "సంన్యస్య శ్రవణం కుర్యాత్" ఇత్యాదిశ్రుతిస్మృతివిహితసంన్యాసము శ్రుత్యంగ మగుటచే శ్రవణాదిరూపార్థసిద్ధియందే యుపక్షీణ మగు శక్తికల దగుటవలన సంన్యాసమునకు బ్రహ్మలోక ప్రాపకత్వ ముపపన్నము. కాన యర్జునుని "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అను ప్రశ్న ముపపన్నమే. ఎట్లనగా? 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' అను శ్రుతివిహితజ్యోతిష్టోమయాగము స్వర్గమును పొందించుటయందే

క్లుప్తసంకల్పముకలదగుటవలన స్వర్గమును బొందించుటయందే యాయాగమునకు సామర్థ్యము. ఫలాంతరమును బొందించుటయందు సామర్థ్యము లేదు. ఇందుకు "స యథాకామో భవతి తత్క్రతుర్భవతి యత్క్రతుర్భవతి తత్కర్మ కురుతే తదభిసంపద్యతే" అను శ్రుతియే ప్రమాణము. కాన శ్రవణాంగముగ స్వీకరించిన వివిదిషాసంన్యాసము శ్రవణాదులయందే యుపక్షీణమగుటవలన యతికి దానికంటె వేరగు పుణ్యకర్మ కనపించనందునను యర్జునిని "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అను ప్రశ్న సమంజసమే.

అట్లగుచో "సంన్యాసాద్బ్రహ్మణ స్థానం" అను స్మృతివాక్యములకానర్థక్యమని శంకింపవలదు. "సన్యాసాద్బ్రహ్మణ స్థానం" అను స్మృతి సంన్యాసమువలన బ్రహ్మలోకము ప్రాప్తించునని చెప్పుచున్నది సత్యమే. యేసంన్యాసమువలన బ్రహ్మలోకము ప్రాప్తించునని చెప్పుచున్నది? అనగా విద్వత్సంన్యాసమువలన బ్రహ్మలోకప్రాప్తి యనియా? వివిదిషాసంన్యాసమువలన బ్రహ్మలోకప్రాప్తి యనియా? ఆపత్సంన్యాసమువలన బ్రహ్మలోకప్రాప్తియనియా? "న తస్య ప్రాణా ఉత్క్రామన్తి" విద్వత్సంన్యాసికి ప్రాణోత్క్రమణమే లేదని బోధించుచుండ విద్వత్సంన్యాసమునకు బ్రహ్మలోకప్రాప్తి ఫలము కానందున ప్రథమపక్షము సంభవింపదు.

వివిదిషాసంన్యాసము శ్రవణమననాదిసిద్ధియే ఫలము కలదగుటవలన బ్రహ్మలోకప్రాప్తిరూపఫలాంతరము కల్పించుటకు సంభవింపదు. కాన "సంన్యాసాద్బ్రహ్మణ స్థానం" అను స్మృతి వివిదిషాసంన్యాసవిషయము కానందున రెండవపక్షము కూడ సంభవించదు. విద్వత్సంన్యాస వివిదిషాసంన్యాసపక్షములు సంభవింపనందున పరిశేషన్యాయమున 'సంన్యాసాద్బ్రహ్మణఃస్థానం' అను స్మృతిచే బోధింపబడు బ్రహ్మలోకప్రాప్తి ఆపత్సంన్యాసవిషయమే యగుటవలన సార్థకమగుటచే యేయనుపపత్తియు సంభవింపదు. ఈవిషయమునే "ఆపద్యపి చ కుర్వీత సంన్యాసం బ్రాహ్మణోత్తమః। యదనుష్ఠానమాత్రేణ ప్రయాతి బ్రహ్మణః పదమ్" ఏ సంన్యాసస్వీకారమాత్రముచే బ్రహ్మపదమును పొందునో అట్టి సంన్యాసమును ఆపత్తునందైనను బ్రాహ్మణుడు స్వీకరింపవలయును. అని బోధించుచున్నది.

ఆపత్తునందు సంన్యసించినను తిరిగి జీవించి వివేకి శ్రవణమననాదులచే జ్ఞానమును పొంది ముక్తుడగును. కాన నాపత్సంన్యాసమునకు బ్రహ్మలోకైకఫలమెట్లు సంభవించు ననెదవా? వినుము- జన్మాంతరమున మోక్షేచ్ఛచే సంన్యసించి శ్రవణాదుల నొనరించినవానికి ప్రతిబంధవశమున జ్ఞానము కలుగకుండినచో తిరిగి యీజన్మమునందు ఆపద్యుపదేశమున పూర్వసంస్కారమువలనను సంన్యసించి శ్రవణమననములచే జ్ఞానమునుపొంది ముక్తుడగును. అని యీయర్థమునే శ్రీకృష్ణపరమాత్మయు "శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే" అని చెప్పగలడు. కాన విరోధ మేమియు ప్రాప్తింపదు.

పొందబడని యోగసంసిద్ధి కల యతియొక్క సంన్యాసము శ్రవణాదిమాత్రఫలక మగుటచే నుపక్షీణమైనను ఇట్టి యతి "భిక్షాటనం జప శ్శౌచం స్నానం ధ్యానం సురార్చనమ్। కర్తవ్యాని షడేతాని యతీనాం నృపదండవత్" భిక్షాటనము, జపము, శౌచము, స్నానము, ధ్యానము, సురార్చనము అను నీయారును నృపదండమువలె నాచరింపవలయు నని స్మృతి బోధించుటచే నట్టి వాటి నాచరించు యతికి స్వర్గాదిప్రాపకమగు మంత్రజపాదులవలన స్వర్గము ప్రాప్తించుచుండ యర్జునిని ప్రశ్న యెట్లు పొసగునని శంకింపజనదు. స్తోత్రమంత్రజపాదికము భేదప్రత్యయ ఘటితమగుటచే విపరీతహేతుభావనాహేతువగుటవలన బ్రహ్మవిద్విషయము కానేరదు. "నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తం" "ఉపరతిః క్రియాభ్యః" నైవ ధర్మీ నచాధర్మీ తూష్ణీం కించి దచిన్తయేత్" అని యతికి సర్వకర్మోపరమము స్మరింపబడెను. "ధ్యానయోగపరో నిత్యం" అను స్థలమున నిదిధ్యాసువునకు క్రియాంతరానవకాశము నిమిత్తము 'నిత్యం' అను పదమిచట నివేశింపబడెనని శ్రీభాష్యకారులచేతనే వ్యాఖ్యానింపబడెను. నిరంతరయోగనిష్ఠాపరుడగు యతికి మంత్రజపాది పుణ్యకర్మానుష్ఠానము సంభవింపనందున తన్మూలక మగు పుణ్యలోకము సంభవింపదు. కాన నర్జునుడు "కాం గతిం కృష్ణ గచ్ఛతి" అని ప్రశ్నించుట సమంజసమే యగును. ॥౩౭॥

గీ॥ కచ్చిన్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్రమివ నశ్యతి ।
అప్రతిష్ఠో మహాబాహో! విమూఢో బ్రహ్మణః పథి ॥ ౩౮॥

పదవిభాగము:— కచ్చిత్ – న – ఉభయవిభ్రష్టః – ఛిన్నాభ్రం – ఇవ – నశ్యతి – అప్రతిష్ఠః – మహాబాహో! – విమూఢః – బ్రహ్మణః – పథి । ॥౩౮॥

ప్రతిపదార్థము:— హేమహాబాహో! = గొప్పబాహువులుకల యో అర్జునా!; యోగీ = పూర్వోక్త యోగి; (ఈపదమధ్యాహార్యము) అప్రతిష్ఠః = నిరాశ్రయుడై; బ్రహ్మణఃపథి = బ్రహ్మప్రాప్తి మార్గమునందు; విమూఢస్సన్ = విమూఢుడై; ఉభయవిభ్రష్టస్సన్ = కర్మమార్గ, యోగమార్గములనుండి భ్రష్టుడై; ఛిన్నాభ్రమివ = ఛిన్న = విడిపోయిన; అభ్రమివ = మేఘమువలె; ననశ్యతికచ్చిత్ = నశింపడా ఏమి. ॥౩౮॥

శాంకరభాష్యమ్:—

కచ్చిదితి। కచ్చిత్కిం నోభయవిభ్రష్టః కర్మమార్గా ద్యోగమార్గాచ్చ విభ్రష్టః సంఛిన్నాభ్రమివ నశ్యతి కిం వా న నశ్య త్యప్రతిష్ఠో నిరాశ్రయో హే మహాబాహో! విమూఢస్సన్బ్రహ్మణః పథి బ్రహ్మప్రాప్తిమార్గే । ॥౩౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

గొప్పబాహువులుకల యో శ్రీకృష్ణా! యోగి కర్మమార్గమునుండియు, యోగమార్గమునుండియు భ్రంశమును పొందినచో నిరాశ్రయుడై, బ్రహ్మప్రాప్తిమార్గమునందు విమూఢుడై విడిపోయిన మేఘమువలె నశింపడుకదా? ॥౩౮॥

—: ౬వ అధ్యాయము ౩౮ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:— ఈసంశయబీజము (కారణము) నే "కచ్చిత్" అను దానిచే వివరించుచుండెను. ఇచట "కచ్చిత్" అను శబ్దము సాభిలాషప్రశ్నార్థకము. "హే మహాబాహో!" సర్వభక్తుల సర్వోపద్రవనివారణ సమర్థములు, లేక పురుషార్థ చతుష్టయ దానసమర్థములగు నాలుగుబాహువులుకల యో శ్రీకృష్ణ! ఈచెప్పుటచే వీడిట్లు నన్ను ప్రశ్నించునా? అని ప్రశ్నమిత్తకమగు క్రోధము శ్రీకృష్ణునకు లేదనియు, అట్టి ప్రశ్నకు సమాధాన మిచ్చుటయందు సహిష్ణుత్వము కలదనియు సూచింపబడెను. 'బ్రహ్మణః పథి'' బ్రహ్మప్రాప్తిమార్గమగు జ్ఞానమునందు చిత్తభ్రంశముకలవాడు, అనగా బ్రహ్మాత్మైక్యసాక్షాత్కారము జనింపనివాడు, ఉపాసనలతోగూడిన సర్వకర్మలను పరిత్యజించుటవలన దేవయాన పితృయానమార్గగమనహేతువులగు నుపాసనాకర్మలనెడి సాధనములులేనివాడై. కర్మమార్గమునుండి, జ్ఞానమార్గమునుండి, విభ్రష్టుడై వాయువుచేపూర్వమేఘమునుండి విశకలితమై యుత్తరమేఘముతో కలిసికొనని మేఘ మెటుల వర్షమునకు యోగ్యము కాక యంతరాళమున నశించునో యట్లే పూర్వకర్మమార్గమునుండి విచ్ఛిన్నుడై యుత్తరజ్ఞానమార్గమును పొందక యంతరాళమునందు కర్మఫలముగాని, జ్ఞానఫలముకాని, పొందుటకయోగ్యుడై నశించునా? లేక నశింపడా? యని యర్జునుని ప్రశ్న. ఈ చెప్పుటచే జ్ఞానకర్మసముచ్చయపక్షమున ఇట్టివానికి జ్ఞానఫలము సంభవింపకున్నను. కర్మఫలము సంభవించుటవలన నుభయభ్రష్టత్వము సంభవింపనందున జ్ఞానకర్మసముచ్చయము సంభవింపదు. అట్టి వానికి కర్మఫలము సంభవించినను కర్మఫలకామనా పరిత్యాగమువలన తత్ఫలభ్రంశ కలుగునా? కలుగదా? యని ప్రశ్నించుట సమంజసమే యని శంకింపజనదు. నిష్కామకర్మలకు కూడ ఫలము కలదని యాపస్తంబవచనాదుల నిదివరకే చాలచోట్ల మే ముదహరించియే యుంటిమి. కాన యనర్థప్రాప్తిశంక జనించుటవలన సర్వకర్మత్యాగివిషయమే యీ యర్జునుని ప్రశ్నయనియే నిర్ధారణ చేయనగును. ॥౩౮॥

గీ॥ ఏతం మే సంశయం కృష్ణ! ఛేత్తు మర్హ స్యశేషతః।
త్వదన్య స్సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥ ॥౩౯॥

పదవిభాగము:— ఏతం- మే- సంశయం- కృష్ణ- ఛేత్తుం- అర్హసి- అశేషతః- త్వదన్యః- సంశయస్య- అస్య- ఛేత్తా- న- హి- ఉపపద్యతే। ॥౩౯॥

ప్రతిపదార్థము:— హేకృష్ణ = ఓశ్రీకృష్ణభగవానుడా; ఏతం = పూర్వోక్తమగు; మే = నాయొక్క; సంశయం = ఉభయభ్రష్టత్వ ప్రయుక్తమగునాశసత్త్వాఽసత్త్వోభయకోటికమగు సంశయమును: అశేషతః = నిశ్శేషముగ; ఛేత్తుం = ఛేదించుటకు; త్వం= నీవు; (ఈపదమధ్యాహార్యము) అర్హసి =తగుదువు; అస్య = ఈ; సంశయస్య = సంశయమును; త్వదన్యః = నీకంటెనితరుడగువాడు; ఛేత్తా = ఛేదించెడివాడు; నహ్యుపపద్యతే = లేడు. ॥౩౯॥

శాంకరభాష్యమ్:—

ఏతమితి। ఏతం మే మమ సంశయం కృష్ణ! ఛేత్తు మపనేతు మర్హ స్యశేషత స్త్వదన్య స్త్వత్తోఽన్య ఋషి ర్దేవో వా ఛేత్తా నాశయితా సంశయస్యాస్య నహి యస్మాదుపపద్యతే సంభవ త్యత స్త్వమేవ ఛేత్తు మర్హసీత్యర్థః। ॥౩౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఓ కృష్ణప్రభూ! పూర్వోక్తమగుయతివిషయకమగు యుభయభ్రష్టత్వ ప్రయుక్త నాశాసత్త్వసత్త్వరూపమగు సంశయమును నీవే నిశ్శేషముగ తొలగించుట కర్హుడవు. నీకంటె నితరుడగు దేవుడుగాని, ఋషిగాని, వేరొకడు యీసంశయమును తొలగించుటకు సమర్థుడు లేడు. కాన సర్వజ్ఞుడవగు నీవే యీసంశయనివారణార్హుడవని యర్థము. ॥౩౯॥

గీతారహస్యవిమర్శనము:— శ్రీబాలగంగాధరతిలక్మహాశయులు కర్మజ్ఞానసముచ్చయమును విహంగమన్యాయము ననుసరించి యంగీకరించిరి. అట్లు కర్మజ్ఞాన సముచ్చయమే యంగీకరించినచో యోగభ్రష్టునకు అగస్త్యబాబె మహర్షులు మొదలగువారిచే నంగీకరింపబడిన నిష్కామకర్మఫలము ప్రాప్తించుచుండ "కచ్చిన్నోభయ విభ్రష్ట శ్ఛిన్నాభ్రమివ నశ్యతి" అను యుభయభ్రష్టత్వప్రశ్న యనుపపన్నమగును. కాన తిలక్మహాశయుల కర్మజ్ఞానసముచ్చయ మీ గీతావచనమునకు విరుద్ధమగును. కాన కర్మజ్ఞానసముచ్చయ మెటుల చూచినను పొసగదు. ॥౪౦॥

— ♦ ౬వ అధ్యాయము — ౩౯వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— వెనుకచూపబడిన సంశయమును తొలగించుట కర్జునుడు శ్రీకృష్ణపరమాత్మను "ఏతం మే" అను శ్లోకముచే ప్రార్థించుచుండెను.

ఓ కృష్ణపరమాత్మ! నీవు నిశ్శేషముగ సంశయమూలమగు యధర్మమును నశింపచేయుట ద్వారమున నీసంశయమును తొలగించుటకు తగుదువు. నాకంటె యితరుడగు ఋషికాని, దేవుడుకాని, నీసంశయమును తొలగించకలడనెదవా? పరమేశ్వరుడు, వేదకర్త, పరమగురువు. కారుణికుడు అగు నీకంటె యితరుడు అగువాడనీశ్వరుడగుటచే అసర్వజ్ఞుడు, అట్టి ఋషికాని, దేవుడుకాని, యోగభ్రష్టుని పరలోకగతి విషయమగు సంశయమును తెప్పగ మంచి సమాధాన ప్రదానపూర్వకముగ తొలగించువాడు సంభవింపడు. కాన, ప్రత్యక్షదర్శివి, పరమగురుడవు నగునీవే యీసంశయమును ఛేదించుటకు తగుదువు. ॥౩౯॥

శంకరానందీయము:— ఓశ్రీకృష్ణ! సదానందస్వరూప! పరమాత్మ! సర్వజ్ఞుడవు, పరమేశ్వరుడవు అగు నీవే నా యీసంశయమును నిశ్శేషముగ శ్రుతి స్మృతియుక్తులచే ఛేదించుటకు సమర్థుడవు. యీసంశయము తొలగించినచో ముముక్షువులు భయములేనివారై సర్వకర్మలను సంన్యసించి యోగనిష్ఠయందు ప్రవర్తించెదరు. సర్వజ్ఞులు, మహానుభావులు అగు దేవతలుకాని, ఋషులుకాని నీసంశయమును తొలగించ

శ్రీభగవానువాచ—

గీ॥ పార్థ! నై వేహ నాముత్ర వినాశ స్తస్య విద్యతే ।
న హి కల్యాణకృ త్కశ్చి ద్దుర్గతిం తాత! గచ్ఛతి ॥ ॥౪౦॥

పదవిభాగము:— పార్థ!- న- ఏవ- ఇహ- న- అముత్ర- వినాశః- తస్య- విద్యతే- న- హి- కల్యాణకృత్- కశ్చిత్- దుర్గతిం- తాత- గచ్ఛతి । ॥౪౦॥

ప్రతిపదార్థము:— హే పార్థ! = కుంతీపుత్రుడవగు నో అర్జునా!; తస్య = అట్టి యోగభ్రష్టునకు; ఇహ = ఈలోకమునందుకాని; అముత్ర = పరలోకమందుకాని; వినాశః = హీనజన్మప్రాప్తిరూపమగు వినాశము; నవిద్యతే = లేదు; తాత! = ఓ తండ్రీ!; కల్యాణకృత్ = యోగరూపమగు పరమశుభమును జేయువాడగు; కశ్చిత్ = ఒకానొకడును; దుర్గతిం = చెడుఫలితమును; నగచ్ఛతి = పొందడు ॥౪౦॥

దరు. వారలనడుగుమనెదవా? దేవతలకు, ఋషులకు నీవే ఆదిపురుషుడవు, సర్వజ్ఞుడవు. కాన నీకంటెనితరుడగు, దేవతకాని, ఋషికాని యీసంశయమును నివర్తింపజేయువాడు లేడు. "మేధావీ ఛిన్నసంశయః" అని నీకే సర్వసంశయచ్ఛేత్తృత్వము శాస్త్రప్రసిద్ధము. అని ప్రసిద్ధిద్యోతనార్థము "హి" శబ్దమిచట నివేశింపబడెను. ॥౩౯॥

—♦ ౬వ అధ్యాయము — ౪౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ఇట్లు యర్జునునిచే చేయబడిన "యోగభ్రష్టుడు నశించునా? నశింపడా? యను యాశంకను తొలగించుటకు శ్రీకృష్ణపరమాత్మ "పార్థ" అను శ్లోకముచే చెప్పుచుండెను.

"ఉభయభ్రష్టుడగు యోగి నశించును" అనుదాని కర్థ మేమి? ఉచ్ఛృంఖలవృత్తి కలవాడువలె వేదవిహిత కర్మపరిత్యాగమువలన శిష్టులచే నిందింపదగిన వాడగు ననియా? లేక శరీరపాతానంతరమున నికృష్టగతినిపొందుననియా? అనగా "అథైతయోః పథో ర్న కతరేణ చ న తే కీటాః పతంగా య దిదం దందశూకమ్" అను శ్రుత్యుక్తరీతిని కీటపతంగదందశూకాదిజన్మలను, "వాన్తాశ్యుల్కాముఖః ప్రేతో విప్రో ధర్మా త్స్వకర్మణాచ్చ్యుతః" అని మనువుచెప్పినరీతిని బ్రాహ్మణుడు స్వధర్మమును పరిత్యజించినచో మరణించినపిమ్మట ఉల్కాముఖుడై వాంతాశియై జన్మించునా?

ఓ యర్జునా! యథాశాస్త్రముగ సర్వకర్మల సన్న్యసించునట్టిన్ని, సర్వతః విరక్తుడై నట్టిన్ని, గురుసన్నిధికేగి శ్రవణాదుల నాచరించినట్టిన్ని, యోగము సిద్ధింపకుండగ మధ్యనే మరణించిన యోగభ్రష్టునకిహలోకమున పరలోకమున వినాశము లేదు. ఎందువలననిన? శాస్త్రవిహితకారి యెవడైనను యీ లోకమున యపఖ్యాతినిగాని, మరణించినపిదప కీటకాదిజన్మములనుకాని పొందడు. ఈ యోగభ్రష్టుడన్ననో సర్వోత్కృష్టుడు కనుక దుర్గతిని పొందడని చెప్పనవసరములేదు. యెంతమాత్రము దుర్గతిని పొందడనియే యాశయము. "తనోత్యాత్మానం పుత్రరూపేణేతి పితా తత ఉచ్యతే స్వార్థకేఽణి తత ఏవ తాతః" తండ్రి తన స్వరూపమునే పుత్రరూపముగ జేయునుగాన తండ్రియే "తాత' అని పిలువబడును. తండ్రియే పుత్రరూపమున నుండుటచే కుమారునకు కూడ "తాత!" అను శబ్దము వర్తించును. శిష్యుడుకూడ పుత్రస్థానీయుడగుటంజేసి శిష్యుడగు యర్జునునియందలి కృపాతిశయమును తెలుపుడుచేయుటకు యర్జునుని "తాత" అని శ్రీకృష్ణపరమాత్మ యిచట సంబోధించెను.

స్వధర్మభ్రష్టునివలె యోగభ్రష్టుడు దేవయాన, పితృయాన సంబంధము లేనివాడగుటవలన కష్టగతిని పొందును. అను అనుమానమునం దీయబడిన దేవయాన పితృయాన సంబంధము లేనివాడగుటవలన అను హేతువసిద్ధము. ఎందువలననిన? పంచాగ్నివిద్యయందు "య ఇత్థం విదు ర్యేచామీ అరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే తేఽర్చి రభిసంభవన్తి" అను శ్రుతి పంచాగ్నివిద్యోపాసకులవలె పంచాగ్నివిద్యోపాసకులు కాని శ్రద్ధాసత్యవంతులగు ముముక్షువులకు దేవయానమార్గముద్వారా బ్రహ్మలోకప్రాప్తిని బోధించుట

శాంకరభాష్యమ్:—

పార్థేతి । హే పార్థ నైవేహ లోకే నాముత్ర పరస్మిన్వా లోకే వినాశస్తస్య విద్యతే నాస్తి । నాశో నామ పూర్వస్మాద్ధీనజన్మ ప్రాప్తిః । స యోగభ్రష్టస్య నాస్తి । నహి యస్మా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఓకౌన్తేయా! అట్టి యోగభ్రష్టుడగు యోగి ఇహలోకమున హీనజన్మప్రాప్తిరూపము, పరలోకమున నారకాది ప్రాప్తిరూపము నగు వినాశమును పొందనేరడు. ఓతండ్రీ! అట్టివాడు శ్రద్ధ, ఇంద్రియసంయమము, కొంతవరకు నాచరించి, శ్రవణాదికము కలవాడు గాన

వలనయాహేతు వసిద్ధమే యగును. శ్రవణాదిపరాయణుడు అగు యోగభ్రష్టునకు "శ్రద్ధాన్వితో భూత్వా" అనుశ్రుతిబోధిత మగు శ్రద్ధయు, "శాన్తో దాంతః" అనుశ్రుతి బోధితమగుఅనృతభాషణరూపవాగ్వ్యాపార నిరోధరూపమగు సత్యము ప్రాప్తములు. దమమనగ బహిరింద్రియముల యుచ్ఛృంఖలవ్యాపార నిరోధమే యోగశాస్త్రమున "అహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యాపరిగ్రహా యమాః" అహింస, సత్యము, చౌర్యము లేకుండుట, బ్రహ్మచర్యము, పరిగ్రహము లేకుండుట యమములు. ఈయమములు యోగాంగముగ జెప్పబడెను సత్యశబ్దముచే బ్రహ్మమే చెప్పబడినను వేదాంతశ్రవణాదికము సత్యబ్రహ్మచింతనరూపమగుటవలన యోగులు పంచాగ్నివిద్యోపాసకులుకాకున్నను వారికి పంచాగ్నివిద్యోపాసకులకువలె బ్రహ్మలోకముప్రాప్తించుట నిస్సంశయమే. ఈవిషయమునే "సంన్యాసాద్బ్రహ్మణస్థానమ్" అను స్మృతియు బోధించుచున్నది. అట్లే ప్రతిదివసము వేదాంతవాక్యవిచారము చేయువానికి యెనుబది కృచ్ఛ్రవ్రతములు జేయువాని ఫలము ప్రాప్తించునని స్మృతి బోధించుచున్నది. ఈ చెప్పుటవలన దేలిన యాశయమేమనిన? సంన్యాస, శ్రద్ధా, సత్య, బ్రహ్మవిచారములలో నేదో యొకదాని నవలంబించినను బ్రహ్మలోకము ప్రాప్తించునని దేలిన యాశయము నాలిగింటి నవలంబించినవానికి బ్రహ్మలోకము ప్రాప్తించుటలో చిత్రమేమున్నది. చిత్రమేమియు లేదు కనుకనే యోగిచరితము సర్వసుకృతరూపమని "తస్య హ వా ఏవం విదుషో యజ్ఞస్య" అను శ్రుతిచే తైత్తిరీయులు చెప్పుచుండిరి. ఈవిషయమునే స్మృతియు "స్నానం తేన సమస్తతీర్థసలిలే సర్వాఽపి దత్తాఽవనిః యజ్ఞానాం చ కృతం సహస్రమఖిలా దేవాశ్చ సంపూజితాః । సంసారాచ్చ సముద్ధృతాః స్వపితరస్త్రైలోక్యపూజ్యోఽప్యసౌ, యస్య బ్రహ్మవిచారణే క్షణమపి స్థైర్యం మనః ప్రాప్నుయాత్" ఎవని మనస్సు క్షణకాలమైనను బ్రహ్మవిచారణయందు స్థిరత్వము పొందునో వాడు సమస్తపుణ్యనదులయందు స్నానమాచరించినవాడు ఆసేతుహిమాచలమధ్యమందు నిఖిలభూమిని దానము చేసినవాడు, సహస్రయజ్ఞము లాచరించినవాడు నిఖిలదేవతలను పూజించినవాడు యగును. వాని పితృదేవతలు సంసారమునుండి యుద్ధరింపబడినవారగుదురు. వేయేల అట్టివాడు ముల్లోకములయందుండువారలచే పూజ్యుడని బోధించుచున్నది. ॥౪౦॥

శంకరానందీయము:— "న్యాస ఇతి బ్రహ్మ బ్రహ్మ హి పరః పరో హి బ్రహ్మ తాని వా ఏతాన్యవరాణి తపాంసి న్యాస ఏవాత్యరేచయత్" అను శ్రుతి సంన్యాసమునకు బ్రహ్మస్వరూపత్వమును. సర్వతపస్సుకంటె యుత్కృష్టత్వమును బోధించుచున్నది. అట్లే 'వేదాన్తవిజ్ఞానసునిశ్చితార్థాః సంన్యాసయోగాద్యతయశ్శుద్ధసత్త్వాః' అను శ్రుతియు సంన్యాసయోగముగలయతులకు శుద్ధసత్త్వమును, వేదాంతార్థవిజ్ఞాతృత్వమును బోధించుచున్నది. 'ఋతం తపస్సత్యం తపశ్శ్రుతం తపశ్శాన్తం తపః' 'శమేన శాన్తాః శ్శివమాచరన్తి శమేన నాకం మునయోఽన్వవిన్దన్ । తస్మాచ్ఛమం పరమం వదన్తి దమేన దాన్తాః కిల్బిష మవధూన్వన్తి దమేన బ్రహ్మచారిణస్సువరగచ్ఛన్ । దమో భూతానాం దురాధర్షమ్ । సత్యం పరం పరం సత్యం సత్యేన న సువర్గాల్లోకాచ్చ్యవన్తే కదాచన సతాం హి సత్యం" ఇత్యాది శ్రుతివాక్యములచే ముముక్షు

శాంకరభాష్యమ్:—

కల్యాణకృచ్ఛుభకృత్కశ్చిద్దుర్గతిం కుత్సితాం గతిం హే తాత! తనోత్యాత్మానం పుత్రరూపేణేతి పితా తాత ఉచ్యతే పితైవ పుత్ర ఇతి పుత్రోఽపి తాత ఉచ్యతే। శిష్యోఽపి పుత్ర ఉచ్యతే గచ్ఛతి ।

॥౪౦॥

శాంకరభాష్యతత్త్వబోధని:—

శుభకృత్తు (మంచినిచేసినవాడు) అగును అట్టివాడు దుర్గతిని పొందనేరడు. (ఇట తాత అను శబ్దము కేవలము తండ్రినే చెప్పునది యైనను "ఆత్మావై పుత్రనామాసి" అనుశ్రుతిచొప్పున తాత శబ్దముచే బుత్రుడుకూడ జెప్పబడును. కనుక పుత్రసానీయుడగు శిష్యునిగూడ "తాత" అనుశబ్దముచే బిలుచుట యవిరుద్ధము.

॥౪౦॥

ధర్మములగుబుతసత్యశుద్ధత్వాద్యాదులకు తపస్త్వముచెప్పబడుచున్నది 'మానసవై ప్రాజాపత్యం' "మనసశ్చేన్ద్రియాణాంచ హైకాగ్ర్యంపరమంతపః ॥ అశ్వమేధసహస్రాణి వాజపేయశతానిచ, ఏకస్యధ్యానయోగస్య కలాం నార్హన్తి షోడశీం" అను శ్రుతిస్మృతులు సమాధికి పరమతపస్త్వమును బోధించుచున్నవి. "అథ యద్యజ్ఞ ఇత్యాచక్షతే । బ్రహ్మచర్యమేవ బ్రహ్మలోకం నిచ్ఛతి బ్రహ్మనిర్వైకనిష్ఠ యా అహి సాపరమో ధర్మో య యా యాతి త్రివిష్టపమ్" తపసామపి సర్వేషాం వైరాగ్యం పరమం తపః" "సత్యతీర్థం క్షమాతీర్థం తీర్థమిన్ద్రియనిగ్రహః సర్వభూతదయాతీర్థ తీర్థమార్జవ మేవచ" ఇత్యాది శ్రుతిస్మృతులు ముముక్షుధర్మములగు బ్రహ్మచర్యాదులకు పరమమహత్త్వమును బోధించుచున్నవి. విఘ్నముచే విహతమైన యోగముకల జడభరతవీతహవ్యాదులకు జన్మాంతరమున యోగపారంగతత్త్వము విష్ణుపురాణమునందు, వాసిష్ఠాదులయందు ప్రసిద్ధమే. ఇట్లు నిరుక్తలక్షణముచేతను సంన్యాస బుతసత్య శమదమాద్యుత్తమ తపస్సులచేతను. బ్రహ్మచర్యాద్యుత్తమ ధర్మములచేతను కూడుకొనిన యతికి యొకానొక దుష్కర్మవశమున యోగభ్రంశ సంభవించినను అట్టి బ్రహ్మవేత్తకు యిహలోకముకాని, పరలోకముకాని యే యనర్థము కాని లేదని "పార్థ" అను శ్లోకముచే శ్రీకృష్ణపరమాత్మ చెప్పమొదలిడెను.

తనచే సమర్పించబడిన బ్రహ్మవిద్యను శిష్యప్రశిష్యద్వారమున వివరింపజేయువాడగుటవలన యర్జునుని "హేతాత" అని సంబోధించెను. ఓ యర్జునా! సమాధినిష్ఠయందు ప్రవృత్తమైన సంన్యాసబుతసత్యశమదమాద్యుత్తమతపోవిశిష్టుడైన, బ్రహ్మచర్యాహింసాదివిశేషధర్మములు కల యతికి దుష్కర్మవశమున బ్రహ్మమార్గప్రచ్యుతి సంభవించినను యీ భూలోకమున "వినాశః" శిష్టగర్హణ ప్రాప్తమైన ప్రతిష్ఠాభంగరూపవినాశము "నైవాస్తి" లేదు. అంగా అట్టి యతి బ్రహ్మవిద్యయందు శ్రద్ధా మొదలగు విశేషగుణములు కలవాడగుటవలనను. బ్రహ్మచర్యాద్యుత్తమధర్మములు కలవాడగుటవలనను శిష్టులు నిందించుట సంభవింపనందున నాశము లేదని యాశయము. శాస్త్రము నతిక్రమింపకుండగ సంకల్పపూర్వకముగయజ్ఞశాలను ప్రవేశించి యగ్నిష్టోమియాంతక్రతువుల నాచరించి దైవవశమున మిగిలిన క్రత్వాశనమునకువిఘ్నముప్రాప్తింప శ్రద్ధావంతుడగునట్టి యజమానుని శ్రోత్రియులు నిందింపనటుల వైజెప్పబడిన యతికి యీ లోకమున ప్రతిష్ఠాభంగరూపముగు వినాశము సంభవింపదు. అట్లే పరలోకమునను యీ యతి కల్యాణకృత్తగుటవలన దుర్యోని దుర్గతి ప్రాప్తిరూపముగు వినాశము ప్రాప్తింపదు. శుభము నాచరించువాడెవడును దుర్గతిని పొందడు. సద్గతినే పొందును. ఈవిషయమునే "తద్య ఇహ రమణీయచరణా అభ్యాసో హ యత్తే రమణీయాం యోని మాపద్యేరన్ బ్రాహ్మణ యోనిం వా క్షత్రియయోనిం వా వైశ్యయోనిం వా" అను శ్రుతియు బోధించుచున్నది.

లేక, 'అతికల్యాణరూపత్వాన్నిత్యకల్యాణసంశ్రయాత్ । స్మర్తౄణాం వరదత్వాచ్చ బ్రహ్మతన్మంగలంవిదుః', 'మంగలానాంచ మంగలమ్' "పవిత్రం మంగలం పరమ్" ఇత్యాది వాక్యములు పరబ్రహ్మమునకు మంగలస్వరూపత్వమును బోధించుటవల మంగళస్వరూపమగు బ్రహ్మమును స్వస్వరూపముగ సాక్షాత్తు తెలిసికొనువాడు కల్యాణకృత్తు. అట్టి బ్రహ్మవిత్తగు బ్రాహ్మణుడుకాని, క్షత్రియుండుకాని యితరుడు కాని యోగభ్రంశమును పొంది నరకమును పొందడు. జడభరతాదుల యందీవిషయము ప్రసిద్ధమే యని "హి" అను శబ్దము ద్యోతనచేయుచున్నది.

ధ్యానయోగమునందు ప్రవృత్తమైన యతి బ్రహ్మవేత్త కాడు. బ్రహ్మవేత్తయే యగుచో ధ్యానాభ్యాసక్రియయే సంభవింపదు. ధ్యానయోగాభ్యాసముకూడ స్వాధ్యాయాభ్యాసమువలె క్రియయే యగును. "అస్య కార్యం న విద్యతే" "నైవాస్తి కించి త్కర్తవ్యం" అను వాక్యములు బ్రహ్మవేత్తకు కర్తవ్యాభావమును బోధించుచున్నవి అని యనెదవా? సత్యమే. బ్రహ్మవేత్తకు కర్తవ్యము లేదు. వాడు కృతకృత్యుడు, వానికి చక్షురింద్రియమునకు రూపమువలె ఐహికంతః బ్రహ్మోపలబ్ధియే అయినను యీవిషయమున నిన్నొకటి యడుగదగియున్నది. "ఆత్మా వా౽రే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" అను శ్రుత్యుక్తనిదిధ్యాస శ్రవణ మొనరింపనివాని కనెదవా? లేక శ్రవణ మొనరించినవాని కనెదవా? ప్రథమపక్షమున వేదాన్తార్థశూన్యున కాత్మానాత్మవివేకవిభాగజ్ఞానము లేమింజేసి అట్టివానికి నిదిధ్యాసయే యుపపన్నము కాదు. శ్రవణ మొనరించువానికే నిదిధ్యాస యని యనెదవా? అట్లగుచో శ్రవణాదులచే తెలియబడిన యాత్మతత్త్వముకలవానికి నిదిధ్యాస యనెదవా? శ్రవణాదులచే నాత్మతత్త్వము తెలియబడనివానికే నిదిధ్యాసయనెదవా? శ్రవణాదులచే నవిదితాత్మతత్త్వముకలవానికి నిదిధ్యాసయే సంభవింపనందున రెండవ పక్షము సంభవింపదు. నిదిధ్యాసయనగ విజాతీయప్రత్యయతిరస్కారపూర్వకముగ సజాతీయప్రత్యయావృత్తియే కదా. అట్టి నిదిధ్యాస లెస్సగ తెలియబడిన యాత్మతత్త్వము కలవానికే సిద్ధించుచున్నది. ఎట్లనిన? "ఘటప్రత్యయమునకు విజాతీయము పటప్రత్యయము" అను జ్ఞానము ఘటపటముల స్వరూపలక్షణజ్ఞానానంతరమే కలుగును. ఘటపటముల సందర్శనముకలవానికే ఘటపటవిజ్ఞానము సిద్ధించును. యితరునకు సిద్ధించనట్లు ఆత్మానాత్మప్రత్యయములువిజాతీయములు అను జ్ఞాన మాత్మానాత్మలస్వరూపమును, లక్షణములు తెలిసినవానికే సిద్ధించును. తత్సాక్షాత్కారము కలవానికే యట్టి విజ్ఞానము కలుగును. యితరునకు కలుగదు. లోకమున యెవడును గండభేరండమును చూడనివాడు దృష్టమగు గరడాదులవలె భావించుటకు శక్యుడు కాడు. అట్లే యవిజ్ఞాతమైన యాత్మతత్త్వము కల తదనుభవశూన్యుడు స్వానుభవము లేనందున యనాత్మనువలె యాత్మను భావన చేయుటకు సమర్థుడు కాడు. కాన అనాత్మవలె తద్విలక్షణముగ నాత్మస్వరూపమును లెస్సగ తెలిసినవానికే నిదిధ్యాసరూపమగు సమాధి కర్తవ్యమగును. "తమేవ ధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః" "త మేవైకం జానథ ఆత్మాన మన్యా వాచో విముంచథ" అని చెప్పి నిరుక్తలక్షణములుకల యాత్మ తెలిసినవానికే "ఓమిత్యేవం ధ్యాయథ ఆత్మానమ్" అను శ్రుతి యాత్మధ్యానమును విధించుచుండెను.

ఆత్మజ్ఞానికి ధ్యానముతోగాని, సమాధితోగాని యేమి ప్రయోజనమని తలపవలదు, ధ్యానసమాధులాత్మజ్ఞానాప్రతిబంధహేతువులు. "సర్వమిద మహం చ బ్రహ్మైవ" అని సర్వమునకు తనకు బ్రహ్మమాత్రత్వ విజ్ఞానము బ్రహ్మమునందే యాత్మత్వజ్ఞానమున్ను యప్రతిబద్ధమై శ్రుతిమాత్రముచే ధ్యానసమాధులు లేనిదే సిద్ధింపదు. "సమాహితో భూత్వా౽౽త్మ న్యేవాత్మానం పశ్యతి సర్వ మాత్మానం పశ్యతి" అని బ్రహ్మవేత్తకు బ్రహ్మమునందే యాత్మత్వవిజ్ఞానము సిద్ధించుటకు నిదిధ్యాసాదిక మవశ్యము కర్తవ్యమని పర్యవసితము. ॥౪౦॥

గీ॥ ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీ స్సమాః।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ॥ ॥౪౧॥

పదవిభాగము:— ప్రాప్య– పుణ్యకృతాం– లోకాన్– ఉషిత్వా– శాశ్వతీః– సమాః– శుచీనాం– శ్రీమతాం– గేహే– యోగభ్రష్టః– అభిజాయతే । ॥౪౧॥

ప్రతిపదార్థము:— యోగభ్రష్టః = యోగమునుండి భ్రంశము పొందినవాడు; పుణ్యకృతాం = అశ్వమేధాది పుణ్యకర్మల జేసినవారి యొక్క; లోకాన్ = పుణ్యలోకములను; ప్రాప్య = పొంది; శాశ్వతీః = అనేకములైన; సమాః = సంవత్సరములు; ఉషిత్వా = నివసించి; శుచీనాం = వేదోక్తకర్మకారులగు; శ్రీమతాం = ఐశ్వర్యవంతుల; గేహే = గృహమునందు; అభిజాయతే = పుట్టుచున్నాడు. ॥౪౧॥

శాంకరభాష్యమ్:—

కిం త్వస్య భవతి— యోగమార్గే ప్రవృత్తః సంన్యాసీ సామర్థ్యాత్ ప్రాప్య గత్వా పుణ్యకృతా మశ్వమేధాదియాజినాం లోకాం స్తత్ర చోషిత్వా వాస మనుభూయ శాశ్వతీ ర్నిత్యా స్సమా స్సంవత్సరాం స్తద్భోగక్షయే శుచీనాం యథోక్తకారిణాం శ్రీమతాం విభూతిమతాం గృహే యోగభ్రష్టోఽభిజాయతే । ॥౪౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యోగమార్గమునందు ప్రవర్తించుయతి యోగమార్గము నుండి భ్రష్టుడగునో నాతడు అశ్వమేధాది యాగముల ననుష్ఠించినవారలు లోకములను పొందెదరో యాలోకములనే పొంది యట యనేకసంవత్సరములు నివసించి యాభోగక్షయము కాగానే యథాశాస్త్రోక్త కర్మకారులగు శ్రీమంతుల ఇంటిలో బుట్టును. ॥౪౧॥

—♦ ౬వ అధ్యాయము ౪౧ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— యోగభ్రష్టుడు శుభమునాచరించువాడగుటచే లోకద్వయమునందునికి నాశములేనిచో నేమి ప్రాప్తించును. అను శంకపై "ప్రాప్య" అని చెప్పుచుండెను.

సర్వకర్మసంన్యాసి యోగమార్గప్రవృత్తుడై వేదాన్తశ్రవణాదికము చేయుచుండగ నంతరాళమున మరణించి యొకానొకడు పూర్వోపచితభోగవాసనాప్రాదుర్భావమువలన విషయములను కోరును. మరి యొకడు వైరాగ్యభావనాబాహుళ్యమువలన విషయములను కోరడు. వారిరువురిలో మొదటివాడగు విషయములను కోరువాడు అశ్వమేధ క్రతువులను జేసినవారలు పొందు పుణ్యలోకములను యర్చిరాది మార్గముచే పొంది (ఇట "లోకాన్" అని బహువచనము భోగభూమి భేదముల ననుసరించి ప్రయోగింపబడెను) బ్రహ్మపరిమాణముచే నక్షయమగు సంవత్సరములు నివసించి తదంతమున (కల్పాంతమున) ఐశ్వర సంపన్నులైన పరమశుద్ధులైన మహారాజ చక్రవర్తుల కులమునందు భోగవాసనా శేషము నుండుటవలన సజాతశత్రుజనకాదులవలె యోగభ్రష్టుడు జనించును. అనగా భోగవాసనా ప్రాబల్యమున బ్రహ్మలోకాన్తమునందు సర్వకర్మ సంన్యాసయోగ్యుడై మహారాజై జనించును. ॥౪౧॥

శంకరానందీయము:— పూర్వమునందు చెప్పిన విధమున సమాధి నాచరించు బ్రహ్మవేత్తకు దుష్కర్మవశమున సమాధివిఘ్నము ప్రాప్తించి మధ్య మరణము ప్రాప్తించినచో నాయతికి దుర్గతి లేదు. మరియు సద్గతియే ప్రాప్తించునని "ప్రాప్య" అను శ్లోకముచే జెప్పుచుండెను.

యోగమార్గమునందు ప్రవృత్తుడైన బ్రహ్మవేత్తయగు యతి యోగసిద్ధిని పొందనివాడై మరణించి "వాజిమేధ సహస్రాణి రాజసూయశతానిచ । వాజపేయసహస్రాణ్యశ్వమేధశతాని చ । ఏకస్య జ్ఞానయోగస్య కలాం నార్హన్తి షోడశీమ్' అనేకవేల వాజిమేధములు, అనేక రాజసూయ యాగములు, వాజపేయ

గీ॥ అథవా యోగినా మేవ కులే భవతి ధీమతామ్ ।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ ॥ ॥౪౨॥

పదవిభాగము :— అథ– వా– యోగినాం– ఏవ– కులే– భవతి– ధీమతాం–ఏతత్–హి– దుర్లభతరం– లోకే– జన్మ– యత్– ఈదృశమ్ । ॥౪౨॥

ప్రతిపదార్థము:— అథవా = అట్లుకానిచో; ధీమతాం = బ్రహ్మవిద్యావేత్తలగు; యోగినాం = యోగులగు దరిద్రులయొక్క; కులేఏవ = కులమునందే; జన్మ = పుట్టుక; భవతి = యగుచున్నది; లోకే = లోకమునందు; ఏతద్ధి = ఈ; జన్మ = పుట్టువు; ఈదృశం = యిట్టిదై; దుర్లభతరం = దుర్లభమైనదికదా. ॥౪౨॥

సహస్రములు అశ్వమేధ శతములు ఒక జ్ఞానయోగముయొక్క పదునారవకళకు సరిపడవు "మనసశ్చేంద్రియాణాంచ హ్యైకాగ్ర్యం పరమంతపః" మనస్సునకు యింద్రియముల కేకాగ్రత పరమతపస్సు అని యశ్వమేధాది క్రతుకోటులకంటె ధ్యానయోగము మహత్తరపుణ్యకర్మయనియు, పరమతపస్సనియు స్మృతి బోధించుటవలన యట్టి పుణ్యకర్మ మహిమచేతనే స్వయముగ నశ్వమేధాది మహాక్రతువుల నాచరించిన వారల మహాలోకములను పొంది యనేకసంవత్సరములు యచట భోగముల ననుభవించి యనంతరమున యీ లోకమున యోగబీజ కర్మాదులచే శుద్ధులైన భాగ్యవంతులగు గృహస్థులవంశమునందు యోగభ్రష్టుడు జనించును. కర్మభ్రష్టుడై మాత్రము జనింపడు. కర్మల నాచరించువానికిమాత్రము కర్మభ్రంశ ప్రాప్తించినచో తైలపాకమువలె సాంగకర్మలవలననే ఫలమవశ్యంభావి యగుటవలన పుణ్యలోకప్రాప్తియు, శుచిశ్రీమంతుల వంశమున జనించుట సంభవింపదు. అట్లు కాక, యోగికి దేవతాదర్శనమువలె నెంతెంత యోగానుష్ఠానమో అంత తఫలము ప్రాప్తించును. కనుకనే యోగభ్రంశప్రాప్తించినను యోగికి పుణ్యలోకప్రాప్తి, శుచిశ్రీమంతుల వంశమున ప్రసూతి సంభవించునని యర్థము. ॥౪౧॥

— ♦ ౬వ అధ్యాయము — ౪౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీయము:— వైరాగ్యభావనాదార్ఢ్యమువలన నెవడు విషయములను కోరడో యట్టి వానిగూర్చి "అథవా" అను శ్లోకముచే జెప్పుచుండెను.

శ్రద్ధావైరాగ్యాది కల్యాణగుణము లధికమైయుండ భోగవాసన లేమింజేసి పుణ్యమాచరించువారలలోకమును పొందక దరిద్రులు, బ్రహ్మవిద్యావంతులు నగు బ్రాహ్మణకులమునందే యోగభ్రష్టుడగు యోగి జనించును. శ్రీమంతులగు క్షత్రియులకులమున జన్మింపడు. "యోగినాం" అని చెప్పుటచేత కర్ముల గృహమున కాదని స్పష్టపరుపబడెను. పవిత్రులైన శ్రీమంతులగు క్షత్రియుల గృహమునందు జన్మముకూడ ననేక సుకృతసాధ్యమగుటవలనను మోక్షపర్యవసాయి యగుటవలనను దుర్లభమే.

పవిత్రులు, దరిద్రులు, బ్రహ్మవిద్యావంతులు నగు బ్రాహ్మణుల కులమునందు జన్మించుట దుర్లభమైనదానికంటె దుర్లభము. సర్వప్రమాద కారణశూన్యమైన యట్టి జన్మము దుర్లభము. అని రెండవవాడు భోగవాసన శూన్యుడగుటచే సర్వకర్మ సంన్యాసార్హుడగుటవలన స్తుతింపబడుచుండెను. ॥౪౨॥

శంకరానందీయము:— "మనోహరాణాం భోజ్యానాం యువతీనాంచ వాససామ్ । విత్తరస్యాపిచ సాన్నిధ్యాచ్చలేచ్చిత్తం సతామపి। తస్మాన్నిత్యం తతస్త్యక్త్వా ముముక్షుర్దూరతో వసేత్" మనోహరమగు భోజ్యములైన స్త్రీలయొక్కయు, వస్త్రములయొక్కయు, ధనముయొక్కయు, సాన్నిధ్యమువలన సత్పురుషులయొక్కయు చిత్తము చలించును. కాన, నిత్యము వాటిసాన్నిధ్యమును విడచి ముముక్షువు దూరమున నుండవలెనను న్యాయముచే విషయసాన్నిధ్యమే విక్షేపకరమైయుండ శ్రీమంతుని గృహమునందు జన్మించిన యుత్తమ భక్తుడగు యోగికి విషయభోగానుషక్తిచే రాగద్వేషాదులచే మనస్సుయొక్క క్షోభను విడచి తిరిగి వివేకవైరాగ్యాది విజ్ఞాన యోగము శీఘ్రముగ సంభవింపదని యోగసిద్ధికి కాలవ్యవధానమును సహింపనివాడై శ్రీకృష్ణపరమాత్మ "అథవా" అని పక్షాంతరమును చెప్పుచుండెను.

శాంకరభాష్యమ్:—

అథేతి । అథవా శ్రీమతాం కులాదన్యస్మిన్ యోగినామేవ దరిద్రాణాం కులే భవతి జాయతే ధీమతాం బుద్ధిమతామ్ । ఏతద్ధి జన్మ యద్దరిద్రాణాం యోగినాం కులే దుర్లభతరం దుఃఖలభ్యతరం పూర్వమపేక్ష్య లోకే జన్మ యదీదృశం యథోక్తవిశేషణే కులే ॥౪౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఓ అర్జునా! పూర్వోక్తవిధముగా గానిచో నట్టి యోగభ్రష్టుడు బ్రహ్మవిద్యావేత్తలు దరిద్రులునగు వారివంశముననే జన్మించును. లోకమున యిట్టి యోగభ్రష్టుడు శ్రీమంతులవంశమున బుట్టుటకంటె బ్రహ్మవిద్యావేత్తలగు దరిద్రులయింద్లలో జన్మించుట దుర్లభము ॥౪౨॥

శ్రీమంతులకంటె విలక్షణులగు దరిద్రులు, పవిత్రులు, ధీమంతులు అగు యోగులకులమునందు అట్టి యోగభ్రష్టు జన్మించును. లేక. బ్రహ్మవేత్త! మరణకాలమున ప్రాచీనకర్మవశమున హృదయమునందు విషయభోగేచ్ఛావేగముకలవాడైనచో పుణ్యాత్ముల లోకముల ననుభవించి శేషానుభూతి కొఱకు శ్రీమంతుల గృహమునందు జన్మించును. హృదయమునందు చిత్తశోధక సత్కర్మ విశేషవశమున తీవ్రమోక్షేచ్ఛా వైరాగ్య ముండినచో అట్టి సమయమున నా యోగి "అథవా" ఇట "అథవా" అని పదద్వయము. వాశబ్దమవధారణార్థకము. దేహపాతానంతరమునందే జ్ఞానులు అందునను జ్ఞానయోగనిష్ఠులగు వారల కులమునందే జన్మించును. ఇట్టి వైరాగ్య మోక్షేచ్ఛా వేగమున కనురూపమగు బ్రహ్మనిష్ఠులై జ్ఞానుల కులమునందు యీశరీరపాతానంతరమునందే జన్మమే దుర్లభతరము గృహస్థులకు జ్ఞానమే దుర్లభము. అందట్టి బ్రహ్మనిష్ఠ కలవారల కులమునందు లోకాంతరమును, యోన్యంతరమును, పొందక కాలవ్యవధానము లేకుండగనే జన్మించుట దుర్లభతరము. అట్టి జన్మము గొప్పతపస్సుచే లభ్యము కాదు. కనుకనే యట్టి జన్మము దుర్లభతరమని చెప్పబడుచున్నది.

శమదమవైరాగ్యసంన్యాసాద్యంతరంగసాధనములులేని బహిర్ముఖులగు గృహస్థులకు జ్ఞానోత్పత్తి కథ కారమే సంభవింపనందున శ్రవణాదులచే వారల కపరోక్షజ్ఞానమే సంభవింపదు. అపరోక్షజ్ఞానము పరమహంసలకే ప్రాప్తించును కదా. కాన జ్ఞానులగు గృహస్థులకులమునందు యోగభ్రష్టుడు జన్మించునని చెప్పుట యెట్లు పొసగునని శంకింపజనదు.

ముఖ్యాధికారియగు పరమహంసకే వేదాంతశ్రవణాదులచే బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానము జనించును. ఆశ్రమాంతరనిష్ఠునకు జనించదు. కాన గృహస్థులకు జ్ఞానమే లేనిచో వారలకు జ్ఞాననిష్ఠ యెక్కడ? అని యందువా? అట్లగుచో "ధీమతాం" కర్మశాస్త్రార్థజ్ఞానవంతులగు "యోగినాం" కర్మయోగుల కులమునందు యోగభ్రష్టుడు జన్మించును. అని చెప్పెదవా? అట్లగుచో శ్రోత్రియులకులమున జన్మించుట సత్కర్మ కలవారికికూడ సాధారణమగుటవలన నెవరెవరు సత్కర్మవంతులో వారందరు రమణీయ చరణాః" అను శ్రుతివలన శ్రోత్రియకులమునందే జన్మించెదరు. యోగభ్రష్టున కట్టి జన్మమునకు దుర్లభతరత్వామపపత్తి వరిమాతార్థాపత్తిచే నీశ్వరానుగ్రహముకల కొందరుగృహస్థులకు కూడ శుద్ధాత్ములగువారలకు జ్ఞానము, జ్ఞానయోగిత్వము యంగీకరించవలయును. అట్లంగీకరించనిచో ప్రాచీనులగు వసిష్ఠాగస్త్యాదులకు, జనకాశ్వపత్యాదులకు, ఆధునికులగు వాచస్పతిఖండన కారాదులకు అనాత్మజ్ఞత్వము సంభవించెడిని. అట్లగుచో "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అను సూత్రస్థమగు "అథ" అనుశబ్దముచే సూచితమైన శ్రవణసాధనమగు సాధనచతుష్టయసంపత్తి లేకున్నను శ్రవణాదులచే జ్ఞానము సిద్ధించుచో "అథ" అనుశబ్దమునకానర్థక్యము సంభవించు నని శంకింపజనదు. అట్టి గృహస్థులకు కూడ యీ జన్మమున జనించిన జ్ఞానముచే జన్మానంతరమునందు శమదమసంన్యాసాదిసాధనములుకలవని యూహించుటవలన 'అథ' అను శబ్ద మర్థవత్తే యగును. అట్లగుచో శమదమసంన్యాసాద్యుత్తమసాధనములు కలవారల శ్రవణాదులచేజనించిన జ్ఞానముచే

గీ॥ తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికం।
యతతే చ తతో భూయ స్సంసిద్ధౌ కురునందన ॥౪౩॥

పదవిభాగము:— తత్ర-తం-బుద్ధిసంయోగం-లభతే-పౌర్వదైహికం-యతతే- చ-తతః- భూయః- సంసిద్ధౌ- కురునందన ॥౪౩॥

ప్రతిపదార్థము:— తత్ర = బ్రహ్మవేత్తలగు దరిద్రుల వంశమునందు; పౌర్వదైహికం=పూర్వదేహసంబంధమగు; తం = ఆ; బుద్ధిసంయోగం = ఆత్మవిషయకబుద్ధితో సంబంధమును; సః = ఆయోగభ్రష్టుడు; (ఈపదమధ్యాహార్యము) లభతే = పొందుచున్నాడు; తతః = ఆ పూర్వకర్మసంస్కారము వలన; భూయః = ఎక్కువగా; సంసిద్ధౌ = మోక్షవిషయమై; యతతే = ప్రయత్నించుచున్నాడు. ॥౪౩॥

వారల కాజన్మమందే ముక్తి సిద్ధించుచుండ తిరిగి జనించుట యట్టివారల కెటుల పొసగునవెవా? వారల కట్టిసాధనసంపత్తి పూర్వజన్మమందున్నను ప్రతిబంధకవశమున సమ్యగ్జ్ఞానము జనింపలేదు. కనుకనే పూర్వజన్మమందట్టివారలకు మోక్షము సంభవము కాదు. జన్మాంతరమునందు ప్రతిబంధము నివర్తింప సమ్యగ్జ్ఞానము, యోగనిష్ఠ, పరమోపశాంతియు సంభవించును. "క్రమాత్తస్యాపి జాయతే" అను స్మృతివాక్యవిశేషమువలన "క్రమాత్" ఆశ్రమక్రమమున లేక జన్మక్రమమున లేక చిత్తపరిపాకక్రమమున "తస్యాపి" ఆశ్రమాంతరునకు కూడ జ్ఞానము జనించును. అట్టి గృహస్థులకు-నిష యానను భావకకర్మచే సమాధివ్యుత్థాననిరోధము సంభవించుటవలన సమాధివ్యుత్థానము సంభవించుననుశంకయు తొలగింపబడెను. కావునట్టి నిరంతర బ్రహ్మనిష్ఠులు, నిత్యానందామృతపాయులు అగునట్టి గృహస్థులకు సంన్యాసముచే సాధింపదగిన దేదియు లేదు. అట్టివానిదృష్టిచే విషయానుభూతి యాభాసరూపమగుటవలన స్వప్నపదార్థమువలె మిథ్యయగుటంజేసి విషయానుభూతి, బ్రహ్మమభూతు లోకనికి సంభవము కావను శంక తొలగింపబడెను అట్టివారలగు సర్వమిథ్యాత్వదర్శులకు ప్రత్యవాయానర్థము లేనందున ఒకానొక సమయమునందు వానిచే కర్మ చేయబడును. ఒకానొకసమయమునందు కర్మచేయబడదు. కాన నట్టివానికి వ్యవహారలోపము ప్రాప్తించునను శంకయు సంభవింపదు. "శౌచమాచమనం స్నానం నతు చోదనయాచరేత్ । అన్యాంశ్చ నియమాన్ జ్ఞానీ యథాహం లీలయేశ్వరః॥" పరమేశ్వరుడ నగు నేను లీలచే యెటులజేయుచుంటినో యట్లేజ్ఞానియు లీలచేతనే శౌచము, ఆచమనము, స్నానము మరి యితరకర్మలను యాదరించును. విధివిహితమని మాత్రమాచరింపడు. అని యీశ్వరునికివలె జ్ఞానికిని విధి, తన్నియమభంగమువలన దోషములేదని స్మృతి బోధించుచున్నది.

—: ౬వ అధ్యాయము ౪౩ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు:—

మధుసూదనసరస్వతీయము:— ఏకారణమువలన నిట్టి జన్మద్వయము దుర్లభమను శంకపై 'తత్ర'' అని చెప్పుచుండెను.

పూర్వదేహమునందైన-సర్వకర్మసంన్యాస, గురూపసదన, శ్రవణ, మనన, నిదిధ్యాసలలో నేదేది యనుష్ఠింపబడెనో అంతవరకగు బ్రహ్మైక్య విషయకమగు బుద్ధిచే తత్సాధనకలాపమును యీరెండు విధములగు జన్మమందు పొందుచున్నాడు. అంతమాత్రమే కాదు. అట్టి సాధనకలాపముచే తిరిగి యిదివరకు ప్రాపింపబడిన భూమికకంటె నధికమగుభూమికను సంపాదించుటకు మోక్షమునిమిత్తము ప్రయత్నించుచున్నాడు, అనగా మోక్షము ప్రాప్తించువరకు భూమికలను సంపాదించుచున్నాడు. ఓకురునందన! నీకుమహాత్ములగు శ్రీమంతులకులమునందు యోగభ్రష్టజన్మ ప్రాప్తించినది. పూర్వవాసనావశమున వనాయాసముగనే నీకు జ్ఞానలాభము కాకలదని సూచించుటకు మహాప్రభావముకల కురువుయొక్క కీర్తనము "కురునందన" అని చేయబడెను. ఈవిషయమే భగవద్వసిష్ఠవచనమునందు "శ్రీరామో వాచ. ఏకా మథ ద్వితీయాం వా తృతీయాం భూమికా ముత । ఆరూఢస్య మృతస్యాథ కీదృశీ భగవ న్గతిః" పూర్వమునందేడుభూమికలు వ్యాఖ్యానింపబడెను. అందు నిత్యానిత్య వస్తువివేకమువలన నిహాముత్రార్థభోగవైరా

శాంకరభాష్యమ్:—

యస్మాత్— తత్ర యోగినాం కులే తం బుద్ధిసంయోగం బుద్ధ్యా సంయోగం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికం పూర్వస్మిన్దేహే భవం పౌర్వదైహికంయతతే చ ప్రయత్నం కరోతి తతస్తస్మాత్పూర్వకృతా త్సంస్కారా ద్భూయోబహుతరం సంసిద్ధౌసంసిద్ధినిమిత్తం హే కురునందన ! ॥౪౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యోగభ్రష్టుడు యథోక్తకర్మకారులు, శ్రీమంతులునగువారి కులమునబుట్టుటకంటె దరిద్రులగు బ్రహ్మజ్ఞానుల కులమున బుట్టుటలో శ్రైష్ఠ్యము నీశ్లోకమున చెప్పుచున్నాడు. కురువంశోద్భవుడవగు నోయర్జునా! యోగభ్రష్టుడు దరిద్రులు, బ్రహ్మజ్ఞానులునగువారికులమున బుట్టిన పూర్వదేహసంబంధమగు జ్ఞానముకలవాడగును. అందుచే నాతడు పూర్వజన్మసంస్కారముచే లెస్సగ మోక్షవిషయమై శ్రవణాద్యనుష్ఠానరూపముగ ప్రయత్నించును. ॥౪౩॥

గ్యము. దానివలన శమదమాద్యనుష్ఠానపూర్వకకర్మ సంన్యాసాది పురస్సరముగ ముముక్షు జనించును. యీ ముముక్షయే శుభేచ్ఛ. ఇదియే సాధనచతుష్టయ సంపత్తిరూపమగు ప్రథమభూమిక. దానివలన గురుసన్నిధి కేగి చేయు వేదాంతవాక్యవిచారణయే రెండవ భూమిక (శ్రవణమనన సంపత్తు). అనంతరమున శ్రవణ మనన పరినిష్పన్నమై తత్త్వజ్ఞానమునకు నిర్విచికిత్సతారూపమే "తనుమానసా" అను మూడవభూమిక (నిదిధ్యాసనసంపత్తు). తత్త్వసాక్షాత్కారమే నాల్గవభూమిక యనంబడును. అయిదు ఆరు యేనుభూమికలు జీవన్ముక్తియొక్క యవాంతరభేదములు అని తృతీయాధ్యాయమున వివరింపబడెను. ఆమె నాల్గవభూమి కను పొందిమరణించినవానికి జీవన్ముక్తి లేకున్నను విదేహకైవల్యము తప్పక ప్రాప్తించును. సంశయము లేదు. అయిదు, ఆరు, యేను భూమికలను పొందినవాడు జీవించియున్నను ముక్తుడే. చతుర్థభూమికయందు విదేహుడా? అను సంశయము లేదు. సాధనభూత భూమికాత్రయమునందు కర్మత్యాగమువలన జ్ఞానము లభింపనందున శంక సంభవించును. ప్రశ్నయు సాధనభూత భూమికాత్రయమునందే. ఈ విషయమునందే వశిష్ఠమహర్షిచే "యోగభూమిక యోత్క్రాంతజీవితస్య శరీరిణః । భూమికాంశానుసారేణ క్షీయతే పూర్వదుష్కృతమ్ । తతస్సురవిమానేషు లోకపాలపురేషు చ । మేరూపవనకుంజేషు రమతే రమణీసఖః ॥ తప స్సుకృతసంభారే దుష్కృతేచ పరాకృతే । భోగక్షయా త్పరిక్షీణే జాయన్తే యోగినో భువి ॥ శుచీనాం శ్రీమతాం గేహే గుప్తే గుణవతాం సతామ్ । జనిత్వా యోగమేవైతే సేవన్తే యోగవాసితాః ॥ తత్ర ప్రాగ్భావనాభ్యస్తం యోగభూమిక్రమం బుధాః । దృష్ట్వా పరిపతం త్యుచ్చై రుత్తరం భూమికాత్రయమ్" అని ప్రారుపచిత భోగవాసనా ప్రాబల్యమున నల్పకాలాభ్యస్త వైరాగ్యవాసనా దౌర్బల్యముచే ప్రాణో త్క్రాంతి సమయమున ప్రాదుర్భూత భోగస్పృహాకలవాడైన సర్వకర్మసంన్యాసియే చెప్పబడెను. మరియు [illegible] సమయమున ప్రాదుర్భూత భోగస్పృహాకల సంన్యాసి భోగవ్యవధానము లేకుండగనే బ్రహ్మవిద్బ్రాహ్మణు లయొక్క కులమునందెవడు సముత్పన్నుడో అట్టివానికి ప్రాచీన సంస్కారాభివ్యక్తి వలన అనాయాసము గనే మోక్షములభించుటచే వెనుకటివానివలె మోక్షమునుగూర్చి యాశంక లేదు. అని చెప్పెను. పరమకారు ణికుడైన భగవంతునిచే నైతే "అథవా" అని పక్షాంతరము నవలంబించి చెప్పబడెను. ॥౪౪॥

శంకరానందీయము:—శిలోంఛవృత్త్యాపరితుష్టచిత్తో, ధర్మంమహాన్తం విరజంజుషాణః । మయ్యర్పి తాత్మా గృహ ఏవ తిష్ఠ, న్నాతిప్రసక్తస్సముపైతిశాన్తిమ్" (శిలావృత్తిచేతను, ఉంఛవృత్తిచేతను సంతో షించినయంతఃకరణముకలవాడై శ్రేష్ఠమగు గొప్పధర్మము నాచరించువాడై పరమేశ్వరునియందే యర్పి

గీ॥ పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః।
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ॥ ॥౪౪॥

పదవిభాగము:— పూర్వాభ్యాసేన- తేన- ఏవ- హ్రియతే- హి- అవశః- అపి- సః- జిజ్ఞాసుః- అపి- యోగస్య- శబ్దబ్రహ్మ- అతివర్తతే। ॥౪౪॥

ప్రతిపదార్థము:— సః = దరిద్రయోగికులమునందు బుట్టిన యోగభ్రష్టుడు; అవశోఽపి = అశక్తుడైనను; తేనైవ = అట్టి; (బలవత్తరమైన) పూర్వాభ్యాసేన = పూర్వజన్మకృతాభ్యాసముచేతనే; హ్రియతే = యోగాభ్యాసముగూర్చి తీసుకువెళ్ళబడును; సః = అట్టివాడు; యోగస్య = యోగమును; జిజ్ఞాసురపి = తెలిసికొనునిచ్ఛకలవాడైనను; శబ్దబ్రహ్మ = వేదప్రతిపాదితకర్మను; అతివర్తతే = అతిక్రమించుచున్నాడు.

తమైన యంతఃకరణము కలవాడై యెవడు గృహమునందే యుండి విషయములయం దతిప్రసక్తుడుకాడో యట్టివాడు శాంతిని తెప్పగ పొందుచున్నాడు. అను వచనప్రామాణ్యమువలన లక్షకోటి గృహస్థులలో యొకానొక గృహస్థుడు యీశ్వరానుగ్రహమునకు పాత్రుడై జ్ఞానియు, జ్ఞానయోగియునై జనించును. కాన జ్ఞానులు, జ్ఞానయోగులు నగు గృహస్థుల గృహమునందు యోగభ్రష్టునకు శీఘ్రముగ యోగసిద్ధి కొఱకు జన్మ మంగీకరింపవలయును. ఈ విషయమునే స్పష్టపరుచుటకు "తత్ర" అని చెప్పుచుండెను.

జ్ఞానవంతులగు యోగుల కులమునందు జన్మమును పొంది యా యోగి పూర్వజన్మానుష్ఠిత శ్రవణాదులచే ప్రాప్తమైనట్టియు జ్ఞానులు, యోగులు నగు పితృాదులచే నుపదిష్టమైన "తం బుద్ధిసంయోగం" తండ్రి యేధర్మముకలవాడో యాధర్మమునే కొమరునికొఱకుపదేశించును. ఇది లోకప్రసిద్ధమే. ప్రాగ్జన్మయం దనుష్ఠితమగుటవలన నగ్నివలె నంతర్లీనమై బ్రహ్మవేత్తయగు తండ్రిచే వేదాన్తవాక్యములచేత వ్యక్తీకృతమగు పరావరైకత్వ ప్రవేదనరూపము ముక్తిసిద్ధికి పరమోపాయమునగు జ్ఞానయోగమును పూర్వజన్మము నందే నాటబడిన దగుటవలన స్వల్పోపదేశముచేతనే యల్పకాలముననే పొందుచున్నాడు. జ్ఞానమునకు సమ్యక్త్వమను సంపాదింపనిదే యింతమాత్రముచే పురుషుడు కృతార్థుడుకాడు. కాని ముముక్షు వవశ్యము జ్ఞానసమ్యక్త్వమును సంపాదింపవలయునని సూచించుటకు 'యతతే' అని చెప్పుచుండెను. పితృాదులవలన జ్ఞానయోగమును పొందినపిమ్మట జ్ఞానముయొక్క సమ్యక్త్వసిద్ధికొరకు తిరిగి యీజన్మమునందు కూడ యత్నించును. లేక, ఆ సంస్కారవేగమువలననే తిరిగి అధికతరముగ జ్ఞానముయొక్క యప్రతిబద్ధత్వసిద్ధి కొరకు పూర్వమువలె నియమముగ గురూపదిష్టరీతిచే నిత్యము నిరంతరము సమాధి నాచరించును. ॥౪౩॥

— ♦ ౬వ అధ్యాయము — ౪౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦ —

మధుసూదనసరస్వతీ మతము:— ఏ యోగభ్రష్టు బ్రహ్మవేత్తలగు బ్రాహ్మణుల కులమునందు పుట్టునో అట్టివానికి మధ్యయందు విషయభోగవ్యవధానము లేనందున నవ్యవహితప్రాగ్జన్మయం దగు సంస్కారముయొక్క యుద్బోధవలన తిరిగి సర్వకర్మసంన్యాసపూర్వకమగు జ్ఞానసాధనలాభము సంభవించుగాక. ఏ యోగభ్రష్టు శ్రీమంతులగు మహారాజచక్రవర్తుల గృహమునందు (కులమునందు) యనేకవిధములగు విషయభోగముల వ్యవధానముచే జన్మించునో అట్టివానికి విషయభోగవాసనాప్రాబల్యమున ప్రమాద కారణములు సంభవించుటవలన యవ్యవహితజ్ఞానసంస్కారోద్బోధము యెటుల సంభవించును? క్షత్రియుడు కాన సర్వకర్మసంన్యాసానర్హుడగువానికి జ్ఞానసాధనలాభమెటుల సంభవించును? అనుశంకను "పూర్వాభ్యాసేన" అను శ్లోకముచే తొలగించుచుండెను.

అతిచిరవ్యవహితజన్మోపచితమైన ప్రాగ్జన్మార్జితజ్ఞానసంస్కారముచేతనే- మోక్షసాధనకొరకు యత్నింపనివాడును హఠాత్తుగ భోగవాసనలను వదలి మోక్షసాధనోన్ముఖుడై చేయబడును. ఎందువలననిన స్వల్పకాలాభ్యస్తజ్ఞానవాసన వస్తువిషయక మగుటచే తదవస్తువిషయకములగు భోగవాసనలకంటె ప్రబలమగుటచేనని గ్రహింపనగును. అది యెట్లనిన? ఓయర్జునా? యుద్ధమునందు ప్రవృత్తమైన నీవే జ్ఞానముకొఱకు ప్రయత్నింపనివాడవైనను పూర్వసంస్కారప్రాబల్యమున హఠాత్తుగ రణభూమియందు జ్ఞానో

శాంకరభాష్యమ్—

కథం పూర్వదేహబుద్ధిసంయోగ ఇతి, తదుచ్యతే-యః పూర్వజన్మని కృతోఽభ్యాసస్సపూర్వాభ్యాస స్తేనైవ బలవతా హ్రియతే హి యస్మా దవశోఽపి స యోగభ్రష్టో న కృతం చే ద్యోగాభ్యాససంస్కారా ద్బలవత్తర మధర్మాదిలక్షణం కర్మ తదా యోగాభ్యాసజనితేన సంస్కారేణ హ్రియతే। అధర్మశ్చేద్బలవత్తరః కృతస్తేన యోగజోఽపిసంస్కారోఽభిభూయతఏవ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దరిద్రులు. యోగులు నగువారి కులమున బుట్టిన యోగభ్రష్టుడనకుడైనను బలవత్తరమగు పూర్వజన్మకృత యోగాభ్యాసపాటవముచేతనే యాకర్షింపబడును. (అనగా నట్టివాడు పూర్వజన్మమునం దాచరించిన యోగాభ్యాసము వల్ల బుట్టిన సంస్కారముకంటె బలవత్తరమగు యధర్మరూపమగు కర్మనాచరింపనిచో నపుడు యోగాభ్యాస జనిత సంస్కారమాతనిని తిరిగి యోగమార్గమునందు ప్రవర్తింపజేయును, ఒకవేళ యధర్మమే బలవత్తరమైనచో నాయధర్మముచే యోగజమగు సంస్కార మభిభూతమానమై యుండును. కాని నశింపదు.)

న్ముఖుడువైన నీవే యీవిషయమున యాయితికి దృష్టాంతము. కనుకనే "నేహాభిక్రమనాశోఽస్తి" అని పూర్వమువందు చెప్పబడెను. అనేక జన్మసహస్ర వ్యవహితమైనను జ్ఞానసంస్కారము సర్వవిరోధినాశద్వారమున తనకార్యము నవశ్యము నెరవేర్చునదియే యని యభిప్రాయము.

క్షత్రియునకు సర్వకర్మ సంన్యాసము లేకున్నను జ్ఞానాధికారముమాత్రము కలదు. అది యెట్లనిన? అనేకరక్షకుల మధ్యనున్నను యశ్వాదివస్తువు దొంగవానిచే స్వయముగ నిచ్ఛయింపకున్నను రక్షకులందరిని తిరస్కరించి తనసామర్థ్యవిశేషమువలన నపహరింపబడును. అనంతరమున వాచోయులకు యీయశ్వాదికమెపుడపహరింపబడెనని విమర్శ సంభవించును. అట్లే యనేక జ్ఞానప్రతిబంధకముల మధ్యయందు యోగభ్రష్టుడుండినను తాను స్వయముగ నిచ్ఛగించనివాడైనను ప్రబలమగు బలవత్తరమయిన జ్ఞానసంస్కారముచే స్వసామర్థ్యవిశేషము వలననే నిఖిలప్రతిబంధకములను తిరస్కరించి యాత్మవశము చేసుకొనబడును. అని "హ్రియ్" ధతుప్రయోగముచే సూచించుచుండెను.

కనుకనే సంస్కార ప్రాబల్యమువలన జిజ్ఞాసువుకూడ మోక్షసాధనజ్ఞానమునకు విషయమైన ప్రథమభూమికయందున్న సంన్యాసియు యీ ప్రథమభూమికయందే మృతుడై మర్త్యకాలము నందనేకవత్సరముల ననుభవించిమహారాజచక్రవర్తికులమువందు జన్మించినవాడైనను అట్టియోగభ్రష్టుడు పూర్వమునందు సంపాదింపబడిన జ్ఞానసంస్కార ప్రాబల్యమువలన నాజన్మమునందే కర్మప్రతిపాదకమగు వేదము నతిక్రమించుచున్నాడు. అనగా కర్మాధికారాతిక్రమముచే జ్ఞానాధికారియగునని యర్థము. ఈచెప్పుటచే జ్ఞానకర్మ సముచ్చయపక్షమున జ్ఞానికి కర్మకాండాతిక్రమము సంభవింపనందున కర్మజ్ఞానసముచ్చయవాదము నిరాకృతమని తెలిసికొనదగును. ॥౪౪॥

శంకరానందీయము:—యెల్లప్పుడు సమాధ్యనుష్ఠానమునందు కారణమును "పూర్వాభ్యాసేన" అను శ్లోకముచే జెప్పుచుండెను.

పూర్వజన్మమునందు శ్రద్ధచేతను, తీవ్రమోక్షేచ్ఛచేతను, అత్యంతవైరాగ్యముచేతను; చిరకాలము నిత్యము నిరంతర నియమముచే చేయబడిన సమాధ్యావృత్తిచేతనే సంస్కారరూపముగబుద్ధిస్థమైన యభ్యాసవేగముచేసర్వకర్మలను యథాశాస్త్రముగవిడిచిపెట్టిన యోగభ్రష్టుడగు యతి స్వయముగనవశుడైననుబలా

శాంకరభాష్యమ్.—

తత్క్షయే తు యోగజస్సంస్కార స్స్వయమేవ కార్య మారభతే। న దీర్ఘకాలస్థస్యాపి వినాశ స్తస్యాస్తీ త్యర్థః। జిజ్ఞాసురపి యోగస్య స్వరూపం జ్ఞాతుమిచ్ఛన్యోగమార్గే ప్రవృత్త స్సంన్యాసీ యోగభ్రష్టస్సామర్థ్యా త్సోఽపి శబ్దబ్రహ్మ వేదోక్తకర్మానుష్ఠానఫల మతివర్తతేఽపాక రిష్యతి। కిముత బుద్ధ్వా యో యోగం తన్నిష్ఠో అభ్యాసం కుర్యాత్ ॥౪౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఆయధర్మము నశింపగనే యోగజమగు సంస్కారము స్వయముగ కార్యము నారంభించును. కాన యోగస్వరూపమును తెలిసికొనగోరినవాడైనను (ఇదివరకు యోగమును తెలిసికొననివాడైనను ప్రస్తుతము యోగమార్గమున బ్రవృత్తుడగు సంన్యాసి వేదోక్తకర్మానుష్ఠానఫలము నతిక్రమించుచున్నాడు. అనగా వేదోక్తకర్మఫలమును నశ్వరమగు దానినిగ నెంచి యంతకంటె నుత్కృష్టమగు మోక్షమును పొందుచున్నాడని యర్థము. ఇక యోగమును దెలిసికొని తన్నిష్ఠుడై యభ్యాసము జేయువాని విషయమేమి చెప్పవలెను. ॥౪౪॥

త్యాగంముగ యోగనిష్ఠయందె స్థాపబడును. కర్మనిష్ఠయందు స్థాపింపబడడు. విషయభోగనిష్ఠ యందు స్థాపింపబడును. కాన సంసిద్ధినిమిత్తము తిరిగి పూర్వముకంటె నధికతరముగ యత్నించును. అని పూర్వముతో నన్వయింపనగును.

"అహరహ స్సంధ్యాముపాసీత" "ఉదితే సూర్యే ప్రాత ర్జుహోతి" "దర్శపూర్ణమాసాభ్యాం యజేత" "యావజ్జీవ మగ్నిహోత్రం జుహోతి" అను మొదలగు శ్రుతులయుపదేశమును, "శ్రౌతంచాపి తథా స్మార్తం కర్మాలంబ్య వసేద్ద్విజః। తద్విహీనః పతత్యేవ హ్యాలంబరహితాంధవత్" ఆలంబనములేని యంధునివలె శ్రౌతస్మార్తాది కర్మరహితుడగు ద్విజుడు పతితుడగును. కాన ద్విజుడు శ్రౌతస్మార్తాది కర్మలనాచరించుచునే యుండవలనను స్మృత్యుపదేశమును తిరస్కరించి బ్రాహ్మణుడై శ్రౌతస్మార్త కర్మల నన్నిటిని సంన్యసించిన యోగభ్రష్టుడు యెటుల యోగనిష్ఠయందే ప్రవర్తించును? అని శంకింపజనదు. "జన్మాంతర సహస్రేషు బుద్ధిర్యా భావితా పురా। తామేవభజతే జంతు రుపదేశో నిరర్థకః" అను న్యాయముచే జన్మాంతరమున కర్మియగుచో కర్మరతుడు, ధర్మియగుచో ధర్మరతుడు, పాపియగుచో పాపరతుడు. భక్తుడగుచో భక్తిరతుడు. జ్ఞానియగుచో జ్ఞానరతుడు. యోగియగుచో యోగరతుడు తత్సంస్కారానురూపముగ నగును. సంస్కారము లేనిదే యెవడును యుపదేశతత్పరుడు కాడు. అట్లే యీ యోగభ్రష్టుడను నిఖిలవేదశాస్త్రాదికము నధ్యయన మొనరించి "నకర్మణా న ప్రజయా" ఇత్యాది శ్రుతివాక్యములచే కర్మలు మోక్షసాధనములు కావని నిశ్చయించి ప్రాచీనమగు జ్ఞానయోగాభ్యాససంస్కార వేగమువలన వైదికములగు నిఖిలకర్మలను సంన్యసించి బ్రహ్మనిష్ఠయందే యుండుననని చెప్పవలెను ముముక్షువు కూడ సర్వకర్మలను త్యజించి శ్రవణాదులయందే యుండునని "జిజ్ఞాసుః" అను శ్లోకముచే చెప్పుచుండెను.

"యోగస్య శ్రవణాది సంజాత విజ్ఞానవన్తం యోగినం స్వభావం బ్రహ్మభావం యోజయతి గమయతీతి యోగో నిర్విశేషః పరమాత్మా" శ్రవణాదులవలన జనించిన విజ్ఞానముకల యోగినిబ్రహ్మభావమును పొందించు నిర్విశేషపరమాత్మయే యోగమనబడును. అట్టి బ్రహ్మమును దెలిసికొనునిచ్ఛగల ముముక్షువు మోక్షైకకామనచే వేదమును, తదుపదేశమును తత్ప్రతిపాద్యకర్మలను— "ఏతమేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛన్తః। వేదానిమం లోక మముంచ పరిత్యజ్యాత్మాన మన్విచ్ఛేత్" ఇత్యాది శ్రుతిస్మృతిబలమువలన పరిత్యజించి శ్రవణాదులయందే ప్రవర్తించునని యర్థము. ॥౪౪॥

గీ॥ ప్రియత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాం గతిమ్ ॥ ॥౪౫॥

పదవిభాగము:— ప్రియత్నాత్- యతమానః- తు- యోగీ- సంశుద్ధకిల్బిషః- అనేకజన్మసంసిద్ధః- తతః- యాతి- పరాం- గతిమ్ । ॥౪౫॥

ప్రతిపదార్థము:— ప్రియత్నాత్ = గొప్పప్రియత్నమువలన; యతమానః = ప్రయత్నము చేయుచున్న; యోగీ=బ్రహ్మజ్ఞాని; సంశుద్ధకిల్బిషః = నశించినపాపములు కలవాడై; (ఇట సంశుద్ధి యనగ పూర్తిగ నశించుటయే) అనేకజన్మసంసిద్ధః = అనేకజన్మకృతముచే గల్గిన సంసిద్ధికలవాడై; తతః = దానివలన; పరాం = ఉత్కృష్టమగు; గతిం = మోక్షరూపగమనమును; యాతి = పొందుచున్నాడు .౪౫।

శాంకంభాష్యమ్:—

కుతశ్చ యోగిత్వం శ్రేయ ఇతి— ప్రయత్నా ద్యతమానోధికం యతమాన ఇత్యర్థః । తత్ర యోగీ విద్వా న్సంశుద్ధకిల్బిషో విశుద్ధకిల్బిషస్సంశుద్ధపాపోఽనేకేషు జన్మసు కించిత్కించి త్సంస్కారజాత ముపచిత్య తేనోపచితే నానేకజన్మకృతేన సంసిద్ధోఽనేకజన్మసంసిద్ధ స్తతో లబ్ధసమ్యగ్దర్శన స్స న్యాతి పరాం ప్రకృష్టాం గతిమ్ ॥ ॥౪౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈయాత్మసంయమయోగము శ్రేష్ఠమనుటకు కారణాన్తరము నీశ్లోకమున జెప్పుచున్నాడు- యోగవిషయమై యధికముగ ప్రియత్నము చేయు బ్రహ్మజ్ఞాని నిర్ధూతనిఖిల పాపుడై యనేకజన్మములనుండి కొద్ది కొద్దిగ సంపాదింపబడిన యోగవిషయమున సంస్కారముల సముదాయము నభివృద్ధి నొందించుచుయట్టి జన్మార్జితసంస్కారజాతముచే సంసిద్ధుడై అందుచే గలిగిన సర్వోత్కృష్టమగు మోక్షరూపపరమపురుషార్థమును పొందుచున్నాడు. ॥౪౫॥

—♦ ౬వ అధ్యాయము— ౪౫వ శ్లోక వ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము:— ప్రథమభూమికయందు మృతుడైనవాడైనను అనేక ప్రమాద కారణములుకల మహారాజకులమున యనేకభోగవాసనావ్యవహితమైన జన్మము పొందియు యోగభ్రష్టుడు పూర్వమునందు సంపాదింపబడిన జ్ఞానముయొక్క సంస్కారప్రాబల్యముచే కర్మాధికారము నతిక్రమించి జ్ఞానాధికారి యగును. ఇక రెండవభూమికయందుకాని మూడవభూమికయందుకాని మృతుడై విషయ భోగాన్తమున మహారాజకులమున జన్మించినవాడై లేక భోగము ననుభవింపకయే బ్రహ్మవిద్యాసంపన్నుడగు బ్రాహ్మణుని కులమునందు జన్మించినయోగభ్రష్టుడు కర్మాధికారము నతిక్రమించి జ్ఞానాధికారియై జ్ఞానసాధనములను సంపాదించి జ్ఞానఫలలాభముచే సంసారబంధమునుండి ముక్తుడగునని చెప్పవలయునా? తప్పక ముక్తుడే యగును. ఈ విషయమునే "ప్రియత్నాత్" అను శ్లోకముచే చెప్పుచుండెను.

పూర్వమునందు చేయబడిన ప్రియత్నముకంటె నధికప్రయత్నమును చేయువాడై యోగి పూర్వమునందు సంపాదింపబడిన సంస్కారముకలవాడై యా యోగప్రియత్నపుణ్యముచేతనే జ్ఞానప్రతిబంధక నిఖిలపాపములను క్షాళనచేసుకొని, కనుకనే సంస్కారాభివృద్ధివలనను పుణ్యాభివృద్ధివలనను యనేకజన్మలచే సంసిద్ధుడై సంస్కారాతిశయముచేతను, పుణ్యాతిశయముచేతను, చివరజన్మమునుపొంది దానినుండి సాధన పరిపాకమువలన మోక్షమును పొందుచున్నాడు. ఈ విషయమున సందియము లేదు. ॥౪౫॥

శంకరానందీయము:— తీవ్రమోక్షేచ్ఛావైరాగ్యబలముచే యోగవిషయమై యధికతరప్రయత్నముచేసిన యతికి ఫలమును "ప్రియత్నాత్" అను శ్లోకముచే చెప్పుచుండెను.

గీ॥ తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః ।
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ॥ ॥౪౬॥

పదవిభాగము:— తపస్విభ్యః – అధికః – యోగీ – జ్ఞానిభ్యః – అపి – మతః – అధికః – కర్మిభ్యః – చ – అధికః – యోగీ – తస్మాత్ – యోగీ – భవ – అర్జున । ॥౪౬॥

ప్రతిపదార్థము:— యోగీ = ఆత్మసంయమయోగి; తపస్విభ్యః = తపశ్శాలురకంటె; అధికః = శ్రేష్ఠుడు; జ్ఞానిభ్యః = శాస్త్రార్థపాండిత్యము కలవారికంటె; అధికః = శ్రేష్ఠుడని; మతః = తలపబడెను; కర్మిభ్యశ్చ = అగ్నిహోత్రాది కర్మకారులకంటెను; అధికః = శ్రేష్ఠుడు; తస్మాత్ = ఆకారణమువలన; త్వం = (ఈపదమధ్యాహార్యము) నీవు; యోగీ = యోగివై; భవ = అగుము. ॥౪౬॥

ఉత్కృష్టమగు ప్రయత్నమువలన సంసిద్ధికొఱకు యతమానుడై అనగా తత్పరత్వముగ నిత్యము నిరన్తరము నియమముగ సమాధినిష్ఠ నాచరించువాడై కాలాంతరఫలసిద్ధికల మందప్రయత్నముకల భిక్షువుకంటె యితడు వేరని చెప్పుటకు "తు" అను శబ్దము ప్రయోగింపబడెను. ప్రకృష్టప్రయత్నము కలిగినట్టి తీవ్రమోక్షేచ్ఛకల బ్రహ్మవేత్త యగు యతి "సంశుద్ధకిల్బిషః" నిత్యనిరన్తరసమాధినిష్ఠచే లెస్సగ నిర్వాపితమైన (పోఁగొట్టబడిన) అజ్ఞానతత్కార్యములు కలవాడై, అనగా నిశ్శేషముగ వినష్టమైనబాహ్యవాసనాతత్కార్యకామకర్మఫలములు కలవాడై "అనేకజన్మసంసిద్ధః" కపింజలాధికరణన్యాయమున యొకటికాని దనేకము, మూటియందు కూడ బహువచనము పర్యవసానాయి కావ యొకటి రెండు మూఁడు జన్మలందు సమ్యగ్దర్శనము కలవాడై అనగా యప్రతిబద్ధవిజ్ఞానము కలవాడై వినష్టాఖిలభేదప్రత్యయుడై పరమపురుషార్థమగు "గతిం" తనచే పొందబడునది గతి యనిపించుకొనును. స్వస్వరూపమగు పరమావస్థారూపమైన విదేహముక్తిని "యాతి" పొందుచున్నాడు. అనగా నిర్విశేషనిత్యశుద్ధబుద్ధముక్త సత్యపరమానందాద్వితీయ బ్రహ్మస్వరూపమగు స్వస్వరూపముచే నుండునని యర్థము.

ఈ చెప్పుటచే తీవ్రమోక్షేచ్ఛగల యతి శ్రవణమనన నిదిధ్యాసన సమాధులయందు క్రియాంతరమున కవకాశము లేకుండునటుల యధికప్రయత్నముచే నుండవలయును. అల్పప్రయత్నము కలవానికి మాత్రము చిరకాలమునకే ముక్తి సంభవించునని సూచింపబడెను. ॥౪౫॥

నీలకంఠీయము:— ఇట్లు యోగభ్రష్టునకు గతిని చెప్పి యెవడు శబ్దస్పర్శరూపరసగంధము లనెడి విషయములచే లాగపడుచుండినను ప్రయత్నముచే యోగమునే యభ్యసించుటకు ప్రవర్తించునో అట్టివాని గతిని "ప్రయత్నాత్" అను శ్లోకముచే చెప్పుచుండెను. వాయునిరోధాదిరూపమగు హఠయోగమువలన, ఖేచర్యాది ముద్రాభ్యాసమున నెవడు ప్రయత్నము చేయుచు పాపరహితు డగునో, (ఈవిషయమునే "ప్రాణాయామైర్దహే దేనః" ప్రాణాయామముచే పాపమును దహింపజేయవలెను అని మనువు చెప్పెను.) నిఖిలహఠయోగములు పాపనివృత్త్యుపాయములే కాని తత్త్వసాక్షాత్కారమునందు సాక్షాత్సాధనములు కావు. కనుకనే అట్టి యోగి యనేకజన్మలచే ప్రాప్తమైన యోగము కలవాడై యనంతరమున మోక్షమును పొందును. ఈచెప్పుటచే "చతుశ్శైచ్ఛాంతరే భ్రువోః" అని పంచమాధ్యాయాంత సూత్రిత విషయము వ్యాఖ్యానింపబడెను. ॥౪౫॥

—• ౬వ అధ్యాయము ౪౬ శ్లోకవ్యాఖ్యావిశేషములు •—

మధుసూదనసరస్వతీయము:— అర్జునునిగూర్చి శ్రద్ధాతిశయోత్పాదనపూర్వకముగ యోగమును విధించుటకొఱకు యిపుడు యోగి "తపస్విభ్యః" అను శ్లోకముచే స్తుతింపబడుచుండెను.

యోగి కృచ్ఛ్రచాంద్రాయణాది తపః పరాయణులకంటెను యుత్కృష్టుడు. ఎందువలననిన? తత్త్వజ్ఞానానంతరము మనోనాశవాసనాక్షయకారియగుటవలన యని గ్రహింపవగును. మరియు "విద్యయా తదారోహన్తి యత్ర కామాః పరాగతాః, న తత్ర దక్షిణా యాన్తి నావిద్వాంస స్తపస్వినః" యేస్థానమున నిఖిలకామములు పరాగతములో యాస్థానమును జ్ఞానను విద్యచే నధిష్ఠించుచుండిరి. కానికర్ములు మొదలగు

శాంకరభాష్యమ్:—

యస్మాదేవం తస్మాత్ - తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి జ్ఞానమత్ర శాస్త్రపాండిత్యం తద్వద్భ్యోఽపి మతో జ్ఞాతోఽధికః శ్రేష్ఠ ఇతి కర్మిభ్యోఽగ్నిహోత్రాదికర్మ తద్వద్భ్యోఽధికో యోగీ విశిష్టో యస్మాత్తస్మాద్యోగీ భవార్జున! ॥౪౬॥

శాంకరభాష్యతత్త్వబోధినీ:—

ఈయోగము పరమపురుషార్థప్రాపకము గాన యీయోగి తపశ్శాలురకంటె నధికుడు, శాస్త్రార్థపరిజ్ఞానము కలవారికంటె నధికుడుగా తలవబడుచున్నాడు. మరియు నగ్నిహోత్రాది కర్మకారులకంటె నధికుడు. ఓ యర్జునా! నీవట్టి యోగివి కమ్ము. ॥౪౬॥

వారు పొందరు. అను శ్రుతివలనను యోగి యుత్కృష్టుడని చెప్పనొప్పును. కనుక నే దక్షిణాసహితజ్యోతిష్టోమాది కర్మానుష్ఠాతలకంటెను యోగి యుత్కృష్టుడు. ఎందువలననిన? కర్మములు తపస్సులు అజ్ఞానులగుటచే మోక్షానర్హులు కాన. యని గ్రహింపనగును. పరోక్షజ్ఞానవంతులకంటెను యపరోక్షజ్ఞానముకలవా డధికుడు. ఇట్లే మనోనాశవాసనాక్షయములు లేమింజేసి జీవన్ముక్తుడుకాని యపరోక్షజ్ఞానము కలవానికన్నను మనోనాశవాసనాక్షయములుకల జీవన్ముక్తుడగు యోగి యధికుడు కాన నోయర్జునా! యోగశ్రేష్ఠుడవగు నీవును యిపుడధి ప్రయత్నబలముపలన యుగపత్సంపాదిత తత్త్వజ్ఞానమనోనాశవాసనక్షయములచే సాధన పరిపాకమువలన జీవన్ముక్తుడవగుము. ఇచట "అర్జున" అను సంబుద్ధిచే శుద్ధుడవని సూచింపబడెను. ॥౪౬॥

శంకరానందీయము:— శమదమసంన్యాసామ్యత్త్వమసాధనసంపత్తి కలిగినట్టియు అధికతరప్రయత్నసవ స్థితసమాధినిష్ఠాసంభావితాద్వైతవిజ్ఞానవంతుడ అగునట్టి యోగిచే పొందదగినది మోక్షము కాన అద్వైతవిజ్ఞానముకల యోగికి అన్యసాధనానుష్ఠానము కలవారలకంటెను యాధిక్యమును "తపస్విభ్యః" అను శ్లోకముచే చెప్పుచుచుండెను.

కృచ్ఛ్రచాంద్రాయణాదిపంచాగ్నిమధ్యస్థత్వాది తపోనిరతులైన ముముక్షువులకంటె పైనచెప్పబడిన లక్షణములుకల బ్రహ్మవేత్తయగు యతి యధికుడు. అనగా 'తపసా కల్మషం హన్తి' తపస్సుచే కల్మషమును (పాపమును) నశింపజేయుచున్నాడు అను స్మృతివలన వారి తపస్సు పాపనివృత్తియే ప్రయోజనముగా కలదగుటచే నల్పఫలము కలదగుటవలన స్వర్గప్రయోజనముకల ప్రాజాపత్యాది లోకగాములగు తపశ్శీలురకంటె జ్ఞాననిష్ఠచే పునరావృత్తిరహితపదేహముక్తిపథగామియగు బ్రహ్మవేత్తయుత్తముడని యాశయము. మీమాంసాదిశాస్త్రార్థజ్ఞానము ధర్మానుష్ఠానానుష్ఠానైకప్రయోజనము కలదగుటచే నల్పఫలముకలది. కాన నట్టివారలకంటె బ్రహ్మవేత్త యధికుడని భావము.

విచారింప "యస్తు వ్యాకురుతే యస్తు మీమాంసతే గిరం। తావుభౌ పుణ్యకర్మాణౌ పంక్తిపావనపావనౌ" ఎవడు వాక్కును వ్యాఖ్యానించునో యెవడు వాక్కును విచారణచేయునో అనగా మీమాంసాది శాస్త్రముల నధ్యయనముచేయునో ఎవడు వాటిని విచారణ చేయునో వారిరువురు పుణ్యకర్మ కలవారలు; పంక్తిపావన పావను లని యాశయము. అట్టివారలైనను దానిచే పుణ్యలోక ప్రాప్తియు, పునరావృత్తియు సంభవించును. కాన వారలకంటెను పైన చెప్పబడిన యోగి యధికుడు

మరియు నగ్నిహోత్రాది వైదికకర్మనిష్ఠులకంటెను యోగి యధికుడును విచారింప "అపామసోమమమృతా అభూమ" "అక్షయ్యం హ వై చాతుర్మాస్యయాజిన స్సుకృతం భవతి" అను శ్రుతులు కర్మల కమృతత్వమును, సుకృతమున కక్షయ్యత్వమును బోధించుచున్నవి. అయినను చాతుర్మాస్యాది కర్మల వలన జనించుపుణ్యమున కగ్నిహోత్రాది జనిత పుణ్యాపేక్షచే నక్షయ్యత్వము కాని, యాయక్షయ్యత్వము స్వాభావికముకాదు. అట్టివారల కమరత్వము మర్త్యాపేక్షచే మరణరాహిత్యమే. "నాకస్యపృష్ఠే తే సుకృ

గీ॥ యోగినామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా ।
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ॥ ౪౭॥

ఇతి శ్రీమహాభారతే శతసాహస్ర్యాం సంహితాయాం వైయాసిక్యాం
భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
ధ్యానయోగో నామ
షష్ఠోఽధ్యాయః ॥౬॥

— —

పదవిభాగము:— యోగినాం-అపి-సర్వేషాం-మద్గతేన-అంతరాత్మనా-శ్రద్ధావాన్-భజతే- యః-మాం-సః-మే-యుక్తతమః-మతః ॥౪౭

ప్రతిపదార్థము:— యః = ఎవడు; శ్రద్ధావాన్ = శ్రద్ధకలవాడై; మద్గతేన; నా (వాసుదేవుని) యందు ఏర్పడిన; అంతరాత్మనా = మనస్సుతో; మాం = నన్ను; భజతే = సేవించుచున్నాడో; సః = అట్టివాడు; మే = నాకు; సర్వేషాం = సమస్తములగు; యోగినాం = రుద్రాదిత్యాదిపరాయణులగు యోగులలో; యుక్తతమః = అత్యంతముయుక్తుడుగ; మతః = అభిప్రేతుడు; ॥౪౭॥

తేనుభూత్వేమంలోకం హీనతరం వా విశన్తి" అనుశ్రుతి కర్మలకు పునరావృత్తిని బోధించుచున్నది. కాన కర్మలకంటెను నిరుక్తలక్షణముకల యోగి యధికుడు. ఇట "చ" అను పదమువలన ఉక్తానుక్తములగు సాంఖ్యయోగాది మతనిష్ఠులకంటెను జ్ఞాననిష్ఠుడగు బ్రహ్మవేత్తయే శ్రేష్ఠుడని జ్ఞాపనచేయవలెను. కాన ఓ యర్జునా! నీవు ముముక్షువగుచో యోగివగుము. యోగనిష్ఠాజనితసమ్యగ్జ్ఞాననిష్ఠాబలముచే పునరావృత్తిరహితమగు విదేహకైవల్యమును పొందగలవు ॥౪౬॥

—: ౬వ అధ్యాయము ౪౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు: —

మధుసూదనసరస్వతీయము:— సర్వయోగిశ్రేష్ఠుడైన యోగిని చెప్పుచు "యోగినాం" అను శ్లోకముచే యీయధ్యాయము నుపసంహరించుచుండెను.

వసురుద్రాదిత్యాది క్షుద్రదేవతాభక్తులలో నెవడు భగవంతుడను, వాసుదేవుడను, అగు నాయందు పుణ్యపరిపాక విశేషముచే ప్రీతివిశేషమువలన నివిష్టమైన యంతఃకరణచే ప్రాగ్జన్మమందైన సంస్కారపాటవము వలనను సాధుసంగతివలనను నన్ను సేవించుటయందతిశయముగ శ్రద్ధకలవాడై "యీవాసుదేవుడు మనుష్యుడు. యీశ్వరాంతరసాధారణుడు" అను యభిప్రాయమును వదలి నన్ను సగుణుడైన నారాయణునిగనో, యీశ్వరునిగనో, లేక నిర్గుణునిగనో, చింతించునో అట్టివాడే నాభక్తుడు. మరియు సమాహితచిత్తులగు యుక్తు (యోగు) లలో శ్రేష్ఠుడు అని పరమేశ్వరుండను సర్వజ్ఞుడను అగు నాయొక్కనిశ్చితము. యోగాభ్యాసక్లేశము సమానమైనను భజనాయాసము సమానమైనను మద్భక్తిశూన్యులకంటె మద్భక్తుడై శ్రేష్ఠుడగుటవలన నీవు నాభక్తుడవు. యుక్తతముడవు అనాయాసముగ యగుటకు సమర్థుడవు అనిభావము.

యీయధ్యాయముచే నంతఃకరణశుద్ధికి హేతువగు కర్మయోగులయొక్క మర్యాదయు, అనంతరమున సర్వకర్మసంన్యాసికి సాంగముగ యోగమును వివరించియు, ఆక్షేపసమాధాన పూర్వకముగ

శాంకరభాష్యమ్.—

యోగినా మితి । యోగినా మపి సర్వేషాం రుద్రాదిత్యాదిధ్యానపరాయణానాం మధ్యే మద్గతేన మయి వాసుదేవే సమాహితే నాంతరాత్మనాఽన్తఃకరణేన శ్రద్ధావా న్ఛ్రద్దధాన స్సన్ భజతే సేవతే యో మాం స మే మమ యుక్తతమోఽతిశయేన యుక్తో మతోఽభిప్రేత ఇతి । ॥౪౭॥

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్య గోవిన్దభగవత్పూజ్య
పాదశిష్య శ్రీమచ్ఛఙ్కరభగవతఃకృతౌ
శ్రీభగవద్గీతాభాష్యేఽభ్యాసయో
గోనామ షష్ఠోఽధ్యాయః ।
హరిః ఓమ్ తత్సత్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఎవడు శ్రద్ధావంతుడై నా (వాసుదేవుని) యందు సమహితాంతఃకరణముకలవాడై, నన్ను సేవించునో యట్టియోగి రుద్రాదిత్యాదిపరాయణులగు యోగులందరిలో అతిశయించిన యోగము కలవాడుగ నాకు అభిమతుడు. ॥౪౭॥

ఇట్లు నూరువేల సంఖ్యకలిగి, వ్యాసప్రోక్తము, సంహితారూపము నగు మహాభారత
మునం దంతర్గతమైన భీష్మపర్వమునందున్న యుపనిషద్రూపము, బ్రహ్మవిద్యా
రూపమును, యోగశాస్త్రమును, నగు భగవద్గీతలయందున్న శ్రీకృష్ణార్జునసంవా
దమునందు గల ఆత్మసంయమయోగ మను పేరి షష్ఠాధ్యాయనకు గౌత
మసగోత్రుడగు 'తర్కరత్న, న్యాయవేదాన్తవిద్యాపారీణ, దర్శనాలంకార" బిరుదు
అప్పన్న శాస్త్రిచే రచింపబడిన, ఆనందగిరీయవ్యాఖ్యానుసృత
శ్రీభగవద్గీతాశాంకరభాష్యతత్త్వబోధిని
స మా ప్త ము.
హరిః ఓమ్, తత్సత్.

మనోనిగ్రహోపాయము నుపదేశించియు, యోగభ్రష్టునకు పురుషార్థశూన్యతాశంకను తొలగించియు, శ్రీకృష్ణపరమాత్మ కర్మకాండను, త్వంపదార్థ నిరూపణమును సమాప్తిని పొందించెను. అటుపిమ్మట "శ్రద్ధావాన్భజతేయోమాం" అనుదానిచే సూచింపబడిన భక్తియోగమును, భజనీయుడు, భగవంతుడు, వాసుదేవరూపము అగు తత్పదార్థమును నిరూపించుటకొఱకు ముందుదియగు యధ్యాయషట్క మారంభించు చుండెను. "ఇతి శివమ్" ॥౪౭॥

ఇట్లు మధుసూదన సరస్వతీ విరచిత శ్రీభగవద్గీతా
షష్ఠాధ్యాయ గూఢార్థ దీపికకు "తర్కరత్న,
న్యాయవేదాన్తవిద్యాపారీణ, దర్శనాలంకార" బిరుదు
అప్పన్నశాస్త్రి విరచిత తాత్పర్యబోధిని
స మా ప్త ము.

శంకరానందీయము:— విదేహముక్తికసాధారణకారణమగు సమ్యగ్దర్శనముయొక్క సిద్ధికొఱకు సమాధి నధిష్ఠించిన యోగి పరమపురుషార్థసాధకుడగుటవలన వాని కితరతాపసులకంటె యధికత్వమును చెప్పి, యెల్లపుడు సమాధిననుష్ఠించనిచో శ్రవణశ్రవణ కోటులచేగూడ సమ్యగ్దర్శనము సిద్ధింపదు. సమ్యగ్దర్శనములేనిచో విదేహముక్తియు సిద్ధింపదు. కాన ముముక్షువగు యతి కవశ్యము సమాధి కర్తవ్యమని జ్ఞాపకము చేయుటకు వానికి సమాధిశ్రమకంటె యితరమైన బాహ్యమగు దేశ, కాల మూలబన్ధ, ఆసననియమాది శ్రమరహితమగు సమాధిని సూచించుటకు స్వేచ్ఛచే సమాధినిష్ఠను శ్రీకృష్ణపరమాత్మ "యోగినాం" అను శ్లోకముచే స్తుతించుచుండెను.

"సర్వం ఖల్విదం బ్రహ్మ। సర్వం హ్యేతద్బ్రహ్మ। బ్రహ్మైవేదం సర్వమ్" ఇత్యాది శ్రుతిశతముల చేతను "సోఽహం సచ త్వం సచ సర్వమేతత్" "భూతాని విష్ణుర్భువనాని విష్ణుః" "వాసుదేవస్సర్వం" ఇత్యాదిస్మృతిసహస్రములచేతను, "ప్రపంచమంతయు మరుజలమువలె బ్రహ్మవివర్తముగాన బ్రహ్మస్వరూపమే" అను యుక్తికోటులచేతను అర్థము నిర్ధారితమైయుండ సర్వము బ్రహ్మమాత్రమగుటయందు శ్రద్ధకలవాడై (శ్రద్ధ యనగ విపరీతభావనలేకుండగ నిశ్చితార్థానువృత్తబుద్ధివృత్తివిశేషము.) యే ముముక్షువగు బ్రహ్మవిద్యతి "మద్గతేన" శ్రుతము, స్పృష్టము, మతము, విజ్ఞాతము సర్వము బ్రహ్మమే" అని పూర్వోక్త శ్రుతిస్మృతియుక్తులచే నిర్ధారితమైన సచ్చిదానందైకరసస్వరూపుడను అద్వితీయుడను అగు నాయందు స్థాపితమైనట్టిన్ని, బహిరంతస్సర్వత్ర మత్స్వత్వానువర్తియగు యంతరాత్మస్వరూపమైన చిత్తముచే నిరస్తలక్షణములు కల నన్ను సేవించునో, అనగా "సర్వమిదమహంచ బ్రహ్మైవ" "నేను యీ జగత్తు సర్వము బ్రహ్మమే" అని చూచునో అనగా ఆహారవిహార శయ్యాసనాదులయందు సర్వావస్థలయందును సర్వదా వృత్త్యంతరము లేకుండగ పరమాత్మ స్వరూపమగు నన్ను తన యాత్మగ ననుసంధానమొనరించునో అట్టివాడు విరాడ్ఢిరణ్యగర్భేశ్వరాద్యుపాసకులగు సర్వయోగులకంటెను యుక్తతముడు. విరాడాద్యుపాసకులగు యోగులు అవిద్యాపటలవ్యవహితదృష్టిచే యుపాస్యోపాసకాదిభేదము నవలంబించి విరాడాదుల నుపాసించెదరు. యీ యోగియన్ననో శ్రవణాదిజన్యజ్ఞానాగ్నినిర్దగ్ధద్వైతభ్రమపటలుడై తనను, నిఖిలజగత్తును బ్రహ్మమాత్రముగనే చూచుచున్నాడు. కాన నితడుత్తమయోగి యనబడును. అని పరమేశ్వరుడనగు నా యభిమతము.

ఈచెప్పుటచే నెవడు బ్రహ్మవేత్తయో వాడు యెల్లపుడు బ్రహ్మనిష్ఠకలవాడయియే యుండవలెను. అని బోధింపబడెను. వృత్త్యంతరము లేకుండగ ప్రత్యగ్దృష్టిచే "సర్వము బ్రహ్మమాత్రమే" అను దర్శనమే సుకరమగు సమాధి అని సూచితము. ॥౪౭॥

ఇట్లు శ్రీశంకరానందసరస్వతీ విరచిత శ్రీమద్భగవద్గీతా షష్ఠాధ్యాయవాక్య
తాత్పర్యబోధినికి "తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ, దర్శ
నాలంకార" బులుసు అప్పన్నశాస్త్రిచే రచియింపబడిన తాత్పర్య
బోధిని సమాప్తము.

శ్రీధరీయము:— యమనియమాదిపరులగు యోగులమధ్య నాభక్తుడే శ్రేష్ఠుడని "యోగినాం" అను శ్లోకముచే చెప్పుచుండెను

నాయందాసక్తమైన మనస్సుచే నెవడు పరమేశ్వరస్వరూపుడను వాసుదేవుడను అగునన్ను శ్రద్ధాయుక్తుడై సేవించునో అట్టివాడు యోగయుక్తులలో శ్రేష్ఠుడని నాకు సమ్మతము. కాన నో యర్జున! నీవు కూడ నాభక్తుడ వగుమని భావము.

ఆత్మయోగ మవోచద్యో భక్తియోగ శిరోమణిమ్ ।
తం వన్దే పరమానన్దం మాధవం భక్తిశేవధిమ్ ॥ ॥౪౭॥

ఇట్లు శ్రీధరస్వామివిరచిత శ్రీభగవద్గీతా షష్ఠాధ్యాయ టీకకు "తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ, దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రి విరచిత తాత్పర్యబోధిని

స మా ప్త ము

భాష్యోత్కర్ష దీపిక:— యీ యారవయధ్యాయముచే సంన్యాసహేతువగు కర్మయోగము యొక్క యాథార్థ్యరూపము, మనోనిగ్రహోపాయమునగు అంగముతోగూడిన ధ్యానయోగమును, యోగభ్రష్టునకు దుర్గతి లేకపోవుటచే సుగతిచేత మోక్షప్రాప్తిని, వాసుదేవభజనకు శ్రేష్ఠత్వమును బోధించుచున్న యీ సాధనముచే శుద్ధతత్వంపదార్థాభిజ్ఞునకు వాక్యార్థజ్ఞానమువలన మోక్షమని ప్రసాధితము.

ఇట్లు ధనపతి సూరివిరచిత శ్రీ భగవద్గీతా షష్ఠాధ్యాయ భాష్యోత్కర్ష దీపికకు "తర్కరత్న. న్యాయవేదాన్త విద్యాపారీణ, దర్శనాలంకార" బులుసు అప్పన్నశాస్త్రి విరచిత తాత్పర్యబోధిని

స మా ప్త ము

—o—

పరమార్థప్రప:— యమనియమపరాయణులగు యోగులలో నా భక్తుడు శ్రేష్ఠుడని "యోగినాం" అను శ్లోకముచే చెప్పుచుండెను.

నాయందాసక్తమగు మనస్సుచే నెవడు పరమేశ్వరుడనగు నన్ను శ్రద్ధాయుక్తుడై సేవించునో వాడు యోగయుక్తులలో శ్రేష్ఠుడు అని నామతము. కాన నో అర్జునా! నీవు నాభక్తుడవగుమని భావము. నాభక్తుడు నాయనుగ్రహముచే సకలసాధనములతో స్వయముగనే యొక్కసారియే కూడుకొనినవాడై యగును. ఈవిషయమునే "యోగే యోగే తవస్తరం వాజే వాజే హవామహే" ప్రాణాపానముల యోగము, మనఃపతనముల యోగము దుస్సాధ్యమైయుండ విఘ్నకర్తలగు కామక్రోధాదులతో మాటిమాటికి సంగ్రామము ప్రాప్తించుచుండ మేము పరమాత్మ నాహ్వానించుచుంటిమి. ఎందునిమిత్తమనిన? "ఊతయే" రక్షణనిమిత్తము. పరమాత్మ యెట్టివాడు "తవస్తరం" రక్షించువాడు. మేమెట్టివారలము "సఖాయః" పరమేశ్వర ప్రేమాస్పదులమగుటచే యనుగ్రాహ్యులము అని శ్రుతియు, బోధించుచున్నది.

ఎహ్యేహి బుద్ధే భవభీతిశాంత్యై గచ్ఛావ గోవిన్దపదారవిందమ్ । యద్యన్తరా త్వాం విషయా నిహన్యుః క్రోశ త్వ మన్భోరుహలోచనేతి "హెబుద్ధే! సంసారభీతిశాంతికొరకు గోవిన్దపదారవిందములు గూర్చి రమ్మ రమ్మ, మధ్యమార్గమున విషయములు నిన్ను బాధించినచో ఓ యంభోరుహలోచన శ్రీకృష్ణ! అని గోలపెట్టుము. అని యీయార్యోక్తియు నైవిషయమునే బోధించుచున్నది. ॥౪౭॥

—• షష్ఠాధ్యాయతాత్పర్యము •—

"ప్రోక్తో విజ్ఞానయోగ స్థిరమనసి సదాత్మానుసంధానరూపో; నోచే దభ్యాసయోగో బహిరుపవిశతే చాసనాదిక్రమేణ । అన్తర్యోగానువృత్త్యా స్వయ ముపరమతే దృశ్యతః ప్రాప్య తోషం, వైరాగ్యాభ్యాసయోగా త్పరిహరతి శనై ర్వేగ మిత్యాహ షష్ఠే ॥"

యీయారవయధ్యాయమునందు స్థిరమైనమనస్సుకలవాని విషయమై సదాత్మానుసంధానరూపమగు విజ్ఞానయోగము చెప్పబడెను. లేదా బహిరింద్రియములచే చలించు వానివిషయమై యాసనాది క్రమముచే

యభ్యాసయోగము చెప్పబడెను. కేవలయోగానువృత్తి సంభవింప సంతోషమును పొంది దృశ్యముమండి స్వయముగ నుపరతుడగును. వైరాగ్యాభ్యాస యోగమువలన మెల్లిమెల్లిగ వేగమును పరిహరించుచున్నాడని చెప్పెను. ॥౪౭॥

ఇట్లు దైవజ్ఞ పండితసూరి విరచిత శ్రీభగవద్గీతా షష్ఠాధ్యాయ పరమార్థప్రపకు
తర్కరత్న, న్యాయవేదాన్త విద్యాపారీణ, దర్శనాలంకార,
బులుసు అప్పన్నశాస్త్రి విరచిత (అగతార్థ గ్రహణరూప
మగు) తాత్పర్యబోధిని
స మా ప్త ము.

నీలకంఠీయము:— కర్మప్రధానమగు త్వంపదార్థవివేకము సమాప్తము. ఇటుపైన ఉపాసనా ప్రాధాన్యముచే తత్పదార్థమును నిరూపణ చేయదలచినవాడై తదుపాసనను మహాఫలమును కలదానినిగ "యోగినాం" అను శ్లోకముచే స్తుతించుచుండెను.

"దైవ మేవాపరే యజ్ఞం" ఇత్యాదిశ్లోకములచే చతుర్థాధ్యాయమునందు చెప్పబడిన పన్నెండు యోగములలో నెవడు వాసుదేవస్వరూపమగు నాయందు పొందిన (సమర్పితమగు) చిత్తముచే శ్రద్ధ కలవాడై నన్ను సేవించునో వాడు మిక్కిలి శ్లాఘ్యుడై యభిప్రేతుడగును. కాన నో అర్జునా! నీవు నా భక్తుడవగుమని యాశయము.

ఇట్లు నీలకంఠాచార్యవిరచిత శ్రీమద్భగవద్గీతాషష్ఠాధ్యాయ భారత భావదీపమునకు
బులుసు వెంకటశాస్త్రిచే రచియింపబడిన తాత్పర్యబోధిని

స మా ప్త ము.
